వేదాంగాలు

విద్యార్థి కల్పతరువు-2



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఆర్కైవ్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఆర్కైవ్ వారి వెబ్ సైట్: https://archive.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో ఆర్కైవ్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

ఆర్కైవ్ వారి వెబ్ సైట్:

https://archive.org/



అతి విశిష్టం ఈ దానం!

"దా"నాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ రస్తు

శ్రీ [illegible] పతయే నమః

పరిచయ వాక్యములు

శ్రీ [illegible] పీఠాధిపతుల పరిపూర్ణకృపా పాత్రంబుల్, పెద్దలవలన ఆశీర్వాద బలంబుల్, నుతిజేసిన అదృశ్యశక్తులవల్ల విద్యార్థికల్పతరువు స్వల్ప కుటుంబ ముద్రణము పూర్తిచేసి పాఠకమహాశయులు సమక్షంబులోకి తెచ్చుటకు సమయమాసన్నమైనది.

మా విద్యార్థికల్పతరువు ఆధిమూలమునకు మూలకారణులు శ్రీ. పెద్దలు ప్రకరణా లన్నిటను మీ సంతరించిన పరిచయవాక్యములు చదువుకొనగలవు. కొన్ని మాటలు ప్రసంగాత్మకంథాలను పరిశోధించడం లక్షించిన పారాలనేలను ఏర్చి, కూర్చి, కూర్చటయే నేను చేసినది. పెద్దలే మహా ఉపకారములు చదివించుకొనుట అని నా స్వార్థంకొద్దిగానుండవల్ల [illegible] మరి మీదుమిక్కిలి ప్రేమ మానవి.

విద్యార్థి కల్పతరువు ప్రకరణాలు [illegible] ముద్రణకర్తలు ప్రకాశకులు, [illegible] ప్రకాశకులవలన కేవలం ఎంతమాత్రమును ఆశింపక [illegible] వారు ప్రోత్సాహించి ప్రకాశకులుగా [illegible] పండితోత్తంసులు [illegible] ప్రకాశకులకు నిజమైన విజ్ఞానమును లాభమొందించి, ప్రోత్సహించడమే కాని, పైన మీకు చెప్పలేదు. విద్యార్థులు [illegible] ఉపయోగించుకొంటారో నా కిష్టము ఫలమైనట్లు, జన్మ ధన్యమైనట్లు తలుస్తాను.

ఈ కల్పతరువు విషయమున పూర్వము పెద్దల ఆశీర్వాదములోనికి ప్రాసిన లాంఛనము నా కుటుంబకొంత. [illegible] గురువులకొక్కటో లేదని దా! ఇదిగో ప్రతి ప్రకరణమునుచూచి [illegible] ప్రోత్సహించుటకు ప్రకాశకులకు ఎంతో ఆనందమయ్యేను. ఎంతో ఆనందమైన ప్రకరణాలమును చూచి ఎన్నిసార్లైనా ప్రసంగాలు చేయుచుండి ప్రాణాపని మాటిమాటికి చెప్పుకొనడం అవసరమనుట ఆశీర్వాదమేనని.

వేంకటాచలము ముద్రణాలయము చేసినట్లు చేయుటలంటి ప్రూఫ్‌రీడర్లను [illegible] ఎంతోమంది ఎన్ని పాట్లు పడిపెట్టినవారిని చెప్పను, కొన్ని అనివార్యకారణములు కొలిక్కుండజేయుచున్నవి. నా ప్రకాశకులకు [illegible] ప్రముఖులకు, అజ్ఞాతకృతకులు మను లందరకు వందనములు చేయుచుండుచున్నాను. ప్రకరణములు అనుక్రమణులు కూర్చుచున్నాను. చేర్చవలసినవి విడువబడినవి చేయుటకు సంభవించవచ్చును. వీటి దోషాలు తరిగినను విశేషమునకు మా పాఠకులు [illegible] ప్రకాశకులు [illegible] దోషాలను పరిహరిస్తారని నా దృష్టి వుంచాను.

ఈ గ్రంథనిర్మాణమునకై వివిధవిషయసేకరణమునకై మొక్కు లక్షణగ్రంథాలు, శ్రుతి స్మృతి పురాణేతిహాసాలు, సాహిత్యగ్రంథాలు, నీతికావ్యాలు, కవుల చరిత్రలు, సంస్కృతనిఘంటువులు మొదలగు ప్రమాణగ్రంథాలు ఎంతగానో సాయపడినవి. లెక్కకు మిక్కిలియగు గ్రంథముల పేర్లు, రచయితల పేర్లు చెప్పుటవల్ల పిండ సుద్దిగ్రంథమగునని యెంచి వాని నిట పొందుపఱుచఁజాలక, ఆ యా గ్రంథకర్తలపట్ల కృతజ్ఞతాపూర్వకముగా నా కృతజ్ఞతను వెల్లడించుకొనుచున్నాఁడను.

తెలుఁగు లోకోక్తులు, తెలుఁగుకవుల సంగ్రహచరిత్ర, తెలుఁగుసామెతలు, నీతులు – హితోపదేశములు అను ప్రకరణనూల విషయసేకరణమంతను, చిత్తుప్రతులను సాపుగా వ్రాయుటయందును నాకు చేదోడుగా పనిచేయుమవచ్చిన నా చతుర్థపుత్రుఁడు కళాశాలావిద్యార్థి చి. సుబ్బారావునకు వాణి సర్వదా జిహ్వాగ్రమున నుండి వానికి సర్వతోముఖాభివృద్ధి నొసఁగుగాక యని దీవింతును.

విద్యార్థికల్పతరువుయొక్క గ్రంథభాగములలో 38 ప్రకరణములు మిక్కిలి సంగ్రహముగా నిమిడ్చి వ్రాయఁబడినవి. సమగ్రముగా వ్రాయవలసిన్న 38 గ్రంథములుగా తయారుచేయవలసి యున్నదిగదా! కాబట్టి పుస్తకముయొక్క అభివృద్ధి నభిలషించెడు శ్రీ పంతులుగారు ఇంకను అవసరమునుబట్టి కొంత విషయమును చేర్చుమరావలెను.

విద్యార్థికల్పతరువు ఆష్టాక్షర పరిమితము కాన శ్రేయఃపథికి అభిమాన పాత్రమగుట నిశ్చయము. విద్యార్థికల్పతరువు మొక్కనాటినది శ్రీ వేంకటశాస్త్రి. వళపఱుచుకొన్నవారు శ్రీ వేంకటరావు పంతులుగారు. విరివిగా ఎరువులు సరఫరాచేసి ఆల్లారుముద్దుగా పెంచుకొనుచున్నవారు శ్రీ వేంకట రామయ్యపంతులుగారు. మువ్వురము వేంకటేశ్వరస్వామి భక్తులమేకదా!

భాషాపోషణయే పరమావధిగాఁ బెట్టుకొన్న శ్రీ వేంకటరామయ్య పంతులుగారిని, వారి ఆత్మీయులను, శ్రీ పాలంకయ్యగారు, శ్రీ వేంకట శేషయ్యగారు, శ్రీ వేంకటాచార్యులుగారు వగైరా ప్రధానాశ్రితకోటిని ఇతోధికాయురారోగ్యైశ్వర్యములతో వర్ధిల్లునట్లు దీవింపుమని శ్రీ తిరుపతి వేంకటేశ్వర సమవరలకు ప్రార్థింతును.

ఇట్లు

బుధజన విధేయుఁడు.

ర చ యి త.

అనుక్రమణిక

1.	అలంకారములు	...	...	1
2.	కావ్యగుణదోష ప్రకరణము	...	...	57
3.	తర్క-సంగ్రహము	...	...	79
4.	తత్సమములు – వానిహాపాంతరములు	...	...	110
5.	సంస్కృత న్యాయములు	...	...	157
6.	సుభాషితములు	...	...	222
7.	తెనుఁగు సామెతలు	...	...	329
8.	తెనుఁగు లోకోక్తులు	...	...	385
9.	నీతులు – ఉపదేశాలు	...	...	484
10.	సంస్కృత కవులు	...	...	498
11.	తెనుఁగు కవుల సంగ్రహ చరిత్ర	...	...	587
12.	అధునికాంధ్ర రచయితల (కవుల) సంగ్రహచరిత్ర	...	...	708

"రాజేవ సుకవి ర్భాతి
పూర్ణ కోశ సమాశ్రయః"

నిద్యార్థి కోట్సలోరువు

ద్వితీయ సంపుటము

అలంకారములు
(Figures of Speech)

హారములు మున్నగు నలంకారములు (నగలు) మనుజులకు నందము గూర్చునట్లే కావ్యసరస్వతికి అలంకారములు శోభను గూర్చును.

అలంకారములు రెండువిధములు: (1) శబ్దాలంకారములు, (2) అర్థాలంకారములు. శబ్దము నాశ్రయించి యుండునవి శబ్దాలంకారములు. అర్థము నాశ్రయించి యుండునవి అర్థాలంకారములు.

శబ్దాలంకారములు

1. వృత్త్యనుప్రాసము, 2. ఛేకానుప్రాసము, 3. లాటానుప్రాసము, 4. అంత్యప్రాసము, 5. యమకము, 6. ముక్తపదగ్రస్తము. వీనికి కొందఱు శబ్ద చిత్రములని వాడుదురు.

1. వృత్త్యనుప్రాసము:— ఒకటిగాని, అంతకుమించిగాని హల్లులు పెక్కు మార్లు వచ్చుట వృత్త్యనుప్రాస మనంబడును.

ఉ. [illegible]

[ఇందు డ, డి, డు, [illegible] సంబడినవి.]

2. ఛేకానుప్రాసము:— రెండేసి హల్లుల వంటలు అర్థభేదముతో వెంటవెంట వచ్చినయెడల ఛేకానుప్రాస మగును.

ఉ. కౌనం గానమునకు ఘనము ఘనము.

ఉ. కందర్ప దర్పము.

[ఇ పాఠ్యములలో కౌన, ఘనము, దర్ప అనునవి యుడలికి మరల మరల వచ్చినవి కావున ఛేకానుప్రాస మయ్యెను.]

3. లాటానుప్రాసము:—ఒకేఅర్థముగలపదములను తాత్పర్యభేదము గలుగునట్లు మరల మరలఁ జెప్పినచో లాటానుప్రాస మగును.

ఉ. సురరత్నకుని జూచు చూడ్కులు చూడ్కులు
శేషాయికి మ్రొక్కు శిరము శిరము.

[ఇచ్చట చూడ్కులు, శిరము అను పదములు రెండేసి మార్లు ప్రయోగింపఁబడినవి. అర్థములో భేదము లేకున్నను, భావమున మార్పు కల్గినది. మొదటిసారి వచ్చినపుడు చూపులు, తల అను నర్థము బోధయగును. రెండవసారి వచ్చినపుడు ధన్యములగు చూపులు, ధన్యమైన తల అనెడు భావభేదము కల్గినది. కావ లాటానుప్రాస మయ్యెను.]

4. అంత్యప్రాసము:—పాదాంతమునఁగాని, సమాసాంతమునఁగాని వరుసగా ప్రాసాక్షరములున్నచో నంత్యప్రాస మగును.

ఉ. .....కాంచె దండకా
రణ్యము సిద్ధసంయమి విరాజిత చారు తపోసుజాత సం
పుణ్యము నిర్మలాంబు వర పుష్కర పూర్ణ సరోవరేణ్యమున్.

5. యమకము:—వచ్చిన పదములనే అర్థభేదముతో మరల మరలఁ బ్రయోగించుట యమక మనఁబడును.

ఉ. ఆ సైనిక నికాయములోఁ గాయంబు గాయంబు గానివాఁడు లేఁడు.

[ఇచ్చట 'కాయంబు' అను పదము అర్థభేదముతో మరల మరల వాడఁబడినది. ఛేకానుప్రాసమునకును, యమకమునకును కొలదిభేదము మాత్రము కలదు. యమకము నందుగల ఆవృత్తుల సమూహము మరల మరల వచ్చుటలో వ్యవధానము ఉండవచ్చును. ఛేకానుప్రాసమునకు అట్టి వ్యవధానము పనికిరాదు.]

6. ముక్తపదగ్రస్తము:— ఒక పాదము చివరఁగాని, వాక్యము చివరఁగాని ఉచ్చరించి విడిచిన పదమునే అవ్యవధానముగా రెండవ పాదము లేక వాక్యము మొదటఁ బ్రయోగించినచో ముక్తపదగ్రస్త మగును.

ఉ. శ్రీరాజ స్మృఖ సారస । సారస భవ ముఖ్యదేవ సన్నుత చరణా.

ఉ. ఆమె ముఖము చంద్రుని అందము చూవు. చూవు తూపులను మించును.
మించును శరీరకాంతి తిరస్కరించును.

[ఇచ్చట వాక్యము, చూపులు, మిగుమిను అను పదములు ఒకే సామాన్యతను (వాక్యంతిను) విడువదనుటచే గుండవ పొడగుచున్నను (వాక్యాంధినను) అవ్యవ ధానముగా నుండ ప్రయోగించబడినది.]

అర్థాలంకారములు

1. ఉపమాలంకారము:— ఉపమానమునకును, ఉపమేయమునకును మనోహరమగును సాధర్మ్యము చెప్పబడినయెడల అది ఉపమా అలంకారమగును.

[ఉపమేయము, ఉపమానము, సమానధర్మము, ఉపమావాచకము అను వాక్యమును ఉపమాలంకారమునకు ముఖ్యమైన అంగములు. ఈ వాక్యంటిని విడువక చెప్పినచో పూర్ణోపమ యగును. వీనిలో వాక్యంటిలోగాని నొకటి లుప్తోపమ యగును (1) వర్ణింపదగినవాని, ప్రస్తుతమైనదాని ఉపమేయమును. (2) వర్ణింపబడుటకొరకై సమాన మైనది, అప్రస్తుతమైనదాని ఉపమానమును. (3) ఉపమేయోపమానములయందుగల సామాన్యమును సాధారణధర్మము. (4) వలెను, పలెను, పోలెను, ప్రమితిని, పిగ్గులను మొదలగు పదములలో దేనినొక్కటిగాని నుండిన దది ఉపమావాచకము. ఉపమేయమునకే ప్రాముఖ్యము, ప్రస్తుతియును, వర్ణ్యమా, విషయమును అను నామాంతరములు కలవు. ఈ క్రింది ఉదాహరణములలో ప్రస్తుతించును, అప్రకృతమే, వర్ణ్యమును, విషయము అను మాటలు చేర్చి కలపవలెను.]

(1) పూర్ణోపమ:— ఉ. మందగమన ముఖము చంద్రబింబమువలె నందముగానున్నది.

[ఇందు మందగమన ముఖము వర్ణింపబడినదిగాన ఉపమేయము. పోల్చి చెప్పబడిన చంద్రుని బింబము ఉపమానము. ఉపమానోపమేయములందుండు గల సమానగుణమైన అందము సమానధర్మము. పోలిక అను అర్థము 'వలె' అను పదము ఉపమావాచకము. వాక్యమును చెప్పబడినది గాన పూర్ణోపమ యయ్యెను.]

ఉ. శ్రీకృష్ణా! నీకీర్తి పండువలె అకళంకగుణయుతమై మనుచుచున్నది.

[ఇచ్చట వాక్యము లుపమానము. కీర్తి యుపమేయము. ఈ రెండింటియందును గల సమానధర్మము అత్రసంగాపగాలాపను. వలె ఉపమావాచకము.]

(2) లుప్తోపమ:— ఉ. మందగమన ముఖము చంద్రునివలె నున్నది.

[పైవాక్యమునందు ఉపమానము, ఉపమేయము, ఉపమావాచకము అను మూడును చెప్పబడినవి. గుణప్రధానము, అప్రస్తుతత్వము, అందము మొదలగు సాధారణధర్మము లేమియుం బెప్పబడలేదుగాన ఇది లుప్తోపమ యయ్యెను. వీనిని కొందఱు పూర్ణలుప్త

యందురు. ఇట్లే వాచకలుప్త, ధర్మవాచకలుప్త, వాచకోపమేయలుప్త, ఉపమానలుప్త, వాచకోపమానలుప్త, ధర్మోపమానలుప్త, ధర్మోపమానవాచకలుప్త అనువానిని ఊహించుకొనవలెను.]

2. అనన్వయాలంకారము:— ఒక వస్తువునే ఉపమానముగాను, ఉపమేయముగాను చెప్పుట అనన్వయము.

ఉ. వారిధికి వారిధియే సాటి. మేరునగమునకు మేరునగమే సాటి. చంద్రుఁడే చంద్రునివలెఁ గాంతిమంతుఁడు.

[ఇచ్చట వర్ణింపఁదగిన సముద్రము, మేరుపర్వతము, చంద్రుఁడు అనువానికి సముద్రము, మేరుపర్వతము, చంద్రుఁడు సాటిగాఁ జెప్పఁబడినవి. సముద్రము ఉపమానముగాను, ఉపమేయముగాను జెప్పఁబడెను. మేరునగమునఁదు, చంద్రుని యందు ఉపమానత్వము, ఉపమేయత్వము కూడ నిరూపింపఁబడినవి. సముద్రము తోడను, మేరుపర్వతముతోడను, చంద్రునితోడను పోల్చఁదగినంత గొప్పవస్తువులు లేనందున వానికి అవే సాటియని చెప్పఁబడెను. వర్ణింపవలసిన వస్తువును దానితోడనే పోల్చుట అన్వయింపదు కాన అనన్వయమను పేరు ఈ యలంకారమునకు తగియున్నది.]

3. ఉపమేయోపమాలంకారము:— రెండు పదార్థములలో మొదటిది దానిని ఉపమేయముగాను, రెండవదానిని ఉపమానముగాను వర్ణించి, వానినే మరల మార్చి ఉపమేయమును ఉపమానముగాను, ఉపమానమును ఉపమేయముగాను జెప్పుటను ఉపమేయోపమ యనఁదగును.

ఉ. ఆమె ముఖమునకు చంద్రుఁడు సాటి. చంద్రునకు ఆమెముఖము సాటి. ఆకాశము జలమువలె నున్నది. జలము ఆకాశమువలె నున్నది.

[పైవాక్యములలో మొదటిదానియందు ముఖమును బోల్చుటకు చంద్రుఁడు, చంద్రుని బోల్చుటకు ముఖము ఉపమానముగా గ్రహింపఁబడెను. చంద్రునితోఁ బోల్చఁబడిన ముఖము, ముఖముచేఁ బోల్చఁబడిన చంద్రుఁడు ఉపమేయములయ్యెను. ఈ విధముగాఁ బరస్పరము ఉపమానోపమేయము లయ్యెను. వీనిని బోల్చి చెప్పఁదగిన మూఁడవపదార్థము లేదని బోధపడును. అట్లే ఆకాశమునకు జలము సాటి, జలమునకు ఆకాశము సాటి అని చెప్పుటచే ఉపమానము ఉపమేయముగాను, ఉపమేయము ఉపమానముగాను మార్చి చెప్పఁబడినట్లు తేలును.]

ప్రతీపాలంకారము:— ఇది అయిదు విధములు.

(1) లోకమునఁ బ్రసిద్ధమైయున్న యుపమానమును ఉపమేయముగఁ జెప్పుట.

ఉ. ఆమె మొగమునకో చంద్రుడు సమానుడు. ఆమె కనుగవతో నల్లకలువ, నడకతో హంసగమనము మాత్రమున్నవి.

[ఇచ్చట ఉపమోపమానములు ప్రపత్తిగనుగొన చంద్రుడు, నల్లకలువ, హంస గమనము ఉపమేయములులకు చెప్పబడినవి. ఉపమేయములు గాని చెప్పదగిన ముఖము, కనుగవ, నడకలు ఉపమోపమానములు గాని చెప్పబడినవి. ఇది మొదటి ప్రతీపము.]

(2) ఉపమానోపమానము ఉపమేయమునగు ప్రసిద్ధి ఉపమేయమును పరస్కరించుట.

ఉ. ఓ ముఖమా! నిన్నుపమింతును. నీతో సాటివచ్చు వస్తువు మున్నాలోనే. ఓ కొంతా! నీ సోకనుగవ చూచుకొని గర్వింపకు. నల్లకలువలు పరున్ను అంగుడు కలవులే.

[ఇచ్చట ప్రసిద్ధోపమానమగు చంద్రుడు లభించుటచేత ఉపమేయమగు ముఖము తిరస్కరింపబడినది. ఆ స్థలి నల్లకలువలచే సోకనుగవ తిరస్కరింపబడినది. ఇది రెండవ ప్రతీపము.]

(3) ఉపమేయస్తోత్ర స్థానమునుబట్టి ఉపమానమును నిరసించుట.

ఉ. ఓ చంద్రుడా! నీవే శోభాశాలివని గర్వింపకు. నిన్ను మించినది కొంతి ముఖ మున్నది లోకమ్మున.

ఓ కొలకొలుపు విమలా! నీ రేలు యీ గర్వము! పాథుజనులను హింస చేయుగల ఖలవాక్యము నీకు తీసిపోదు లోకమ్మున.

[ఈ శ్లోకాక్యములలో ఉపమేయమునుగొన ముఖము, ఖలవాక్యము ఆనువాని యుత్కృష్టస్తోత్రమునుబట్టి ఉపమానములగు చంద్రుడు, కొలకొలుపువిమము తిరస్కరింపబడిను. ఇది మూడవ ప్రతీపము.]

(4) ఉపమానమువలన గలిగెడు ప్రయోజనము ఉపమేయము వల్లనే కలుగుటచేత నుపమానముతో బనిలేదని చెప్పుట.

ఉ. ఓ కొంతా! నీ ముఖచర్యన మగు మండగా చంద్రోదయమునుతో బనియేమి?

[ఇచ్చట ఉపమోపమానము చంద్రోదయమునుతలని యుపమోపమగు ఉపమేయమగు కొంతీముఖదర్శనమువల్లనే కలుగుటచే చంద్రోదయముతో పనిలేదని చెప్పబడి నందున మాల్గవ ప్రతీప మయినది.]

(5) ఉపమేయమునకు ఉపమానము సాటి కాదనుట.

ఉ. ఓ రమణీ! నీ ముఖముతో చంద్రుడు సాటివచ్చునని చెప్పుట లేదయని తమకే కాని తలుకాడు.

[ఇచ్చట సుప్రసిద్ధమైన (ఉపమేయముతో) కాంతా ముఖముతో (ఉపమానమునకు) చంద్రునకు సామ్యమే కుదురలేదని చెప్పినందున అయిదవ ప్రతీపమైనది.]

5. రూపకాలంకారము:— ఉపమేయమునందు ఉపమానముయొక్క రూపము నారోపించుట.

ఉ. ముఖచంద్రుఁడు మందహాసచంద్రికలను గాయుచున్నాఁడు.

[ఇచ్చట ఉపమేయములగు ముఖము, మందహాసము అనువానియందు ఉపమానములగు చంద్రుఁడు, చంద్రిక అనునవి క్రమమున ఆరోపింపఁబడినవిగాన రూపక మయ్యెను.]

రూపకము రెండు విధములు:- (1) అభేదరూపకము (2) తాద్రూప్య రూపకము.

అభేదరూపకము మూఁడు విధములు:—(1) న్యూనాభేదరూపకము. (2) అధికాభేద రూపకము (3) అనుభయాభేద రూపకము.

తాద్రూప్య రూపకము మూఁడువిధములు:—(1) న్యూనతాద్రూప్య రూపకము (2) అధికతాద్రూప్య రూపకము (3) అనుభయ తాద్రూప్యరూపకము.

(1) న్యూనాభేద రూపకము— ఉపమానముకంటె నుపమేయము నందు న్యూనత చెప్పుట.

ఉ. కాంతయందు కనకమందు కోరిక విడిచినవాఁడు, మనుజరూపము తాల్చిన పరమశివుఁడు.

[ఇందు పరమశివునకును, మనుజునకు భేదములేనట్లు వర్ణింపఁబడినది. కాని మానవాకృతి తాల్చియుండుట యొక్కటే న్యూనతగాఁ జెప్పఁబడినది.]

(2) అధికాభేద రూపకము:—ఉపమానముకంటె నుపమేయమునం దధికత చెప్పుట.

ఉ. ఈ రాజు నిండు పౌరుషముగల యీశ్వరుఁడు.

[ఇచ్చట ఉపమానమగు ఈశ్వరుఁడు అర్ధనారీశ్వరుఁడగుట నిండు పౌరుషము లేనివాఁడనియు, రాజు నిండు (మగతనము) పౌరుషముకలవాఁడనియు ఉపమేయమునం దాధిక్యము చెప్పఁబడుటచే నధికాభేదరూపక మయ్యెను.

(3) అనుభయాభేద రూపకము (సమానాభేదరూపకము):— ఉపమానముకంటె నుపమేయమునందు హెచ్చుతగ్గులను

జెప్పక సమత్వమును జెప్పుట. [అనుభయము = ఉపమానోపమేయములందు హెచ్చుతగ్గులు లేకుండుట.]

ఉ. ఈ రాజు పురసంహారకుఁడగు నీశ్వరుఁడు.

[పై వాక్యమున ఉపమేయమగు రాజునందును, ఉపమానమగు ఈశ్వరునందును పురసంహారకత్వధర్మమున హెచ్చుతగ్గులు లేవని చెప్పుటచే సమానాభేద రూపక మయ్యెను.]

(4) న్యూనతాద్రూప్య రూపకము:— ఉపమానముకంటె నుపమేయమునందు న్యూనతను జెప్పుట.

ఉ. వ్యాసుఁడు ఫాలమున కన్నులేని రెండవ పరమేశ్వరుఁడు.

[ఇచట వ్యాసునియందు పరమేశ్వరత్వము ఆరోపింపఁబడినది. వ్యాసుఁడు పరమేశ్వరస్వరూపుఁడనుటచే తాద్రూప్యము సిద్ధించినది. కాని మూఁడవకన్ను లేదని చెప్పుటచే తాద్రూప్యమునందు న్యూనతఁ జెల్లఁడియయ్యెను గావ న్యూనతాద్రూప్య రూపక మయ్యెను.]

(5) అధికతాద్రూప్యరూపకము:— తాద్రూప్యరూపకమునందు ఉపమానముకంటె నుపమేయమునందు ఆధిక్యము చెప్పుట.

ఉ. నల్లనికొంటె నీను హాలాహలవిషముకంటె చండ్రవిషము మించును.

[రాహువును చండ్రవిషమును (మింగినయెడ విషమును నిలువుచొనఁజాలక ప్రక్కి-వేసెను. వాయుఁడు హాలాహలమును (మ్రుంగినయెడ వలుకఁడు ప్రక్కి-ఁడాయెను. ఇందు ఉపమానమైన హాలాహలముకంటె ఉపమేయమగు చండ్రవిషము మించునని ఆధిక్యము చెప్పుటచే అధికతాద్రూప్యరూపక మయ్యెను.]

(5) అనుభయతాద్రూప్యరూపకము(సమానతాద్రూప్యరూపకము):— ఉపమానోపమేయములకు హెచ్చుతగ్గులు చెప్పక సమత్వ మును జెప్పినచో సమానతాద్రూప్యరూపక మగును.

ఉ. ఓ శుకమా! నవమన్మథుని శ్రీకృష్ణుని జూచితివా?

[ఇచ్చట శ్రీకృష్ణునకు మన్మథునకు భేదమున్నను, నవమన్మథుఁడని పేర్కొ-నఁ బడుటచే శ్రీకృష్ణునందు మన్మథత్వము ఆరోపింపఁబడినది. ఉపమేయమైన కృష్ణుని యందుఁగాని, ఉపమానమగు మన్మథునందుఁగాని న్యూనాధిక్యములు నిర్ణయింపఁబడ లేదు గావున ఉభయ (సమాన) తాద్రూప్యరూపక మయ్యెను.]

6. పరిణామాలంకారము:—ఉపమానము స్వతంత్రముగాఁ గార్య సాధకము గాఁజాలక ఉపమేయముగా మాఱి ఫలసిద్ధి పొంది నట్లు వర్ణించుట పరిణామాలంకారమగును.

[ఉపమేయము ఉపమానముగా మాఱినట్లు వర్ణించుట రూపకము. ఉపమానము ఉపమేయముగా మాఱినట్లు వర్ణించుట పరిణామము.]

ఉ. లతాంగి వికసించిన నేత్రపద్మములతో భూసురుని జూచెను.

[ఇచ్చట పద్మమనెడి యుపమానము స్వయముగఁ జూడఁజాలనందున నేత్ర రూపమైన ఉపమేయముతోఁ జేరి కన్నులు చేయవలసిన వీక్షణకార్యమును పద్మములే చేసినట్లు వర్ణింపఁబడుటచే పరిణామాలంకారమయ్యెను.]

7. ఉల్లేఖాలంకారము:—పెక్కు-ధర్మములు గల వస్తువును ఆ యా ధర్మముల ననుసరించి పలువురు పలురీతులుగాఁ దలఁచుటయు, ఒకఁడే యనేకరీతులుగా నుల్లేఖించుటయు నుల్లేఖాలంకార మగును.

ఉ. (1) ఆ రాజును స్త్రీలు మన్మథునిగాను, యాచకులు కల్పవృక్షమును గాను తలఁచిరి.

(2) ఆ రాజును దానమునఁ గర్ణునిగాను, బుద్ధియందు బృహస్పతినిగాను తలఁచితిని.

[మొదటివాక్యమున అందము, ఈవి అను గుణములనుబట్టి రాజును స్త్రీలు, యాచకులు (పలువురు) పలువిధముగాఁ దలఁచుటచేతను, రెండవవాక్యమున రాజును తానొక్కఁడే దానశీలము, బుద్ధివిశేషము అను వానినిబట్టి పెక్కువిధములుగాఁ దలఁచుటచేతను ఉల్లేఖాలంకార మయ్యెను.]

స్మృతిమదలంకారము:—ఉపమానోపమేయములలో నొకదానిని జూడఁగానే సాదృశ్యమువలన మఱియొకటి స్మృతికి వచ్చుట స్మృతిమదలంకారము.

ఉ. చంద్రబింబమును జూచినపుడెల్ల ప్రియురాలిముఖము స్మరణకు వచ్చు చున్నది.

ఇచ్చట ఉపమానమైన చంద్రబింబమును జూచినపుడు పోలికను బట్టి ఉప మేయమగు ప్రియురాలి మొగము తలఁపునకు వచ్చినట్లు వర్ణించుట స్మృతిమదలంకార మయ్యెను.

9. భ్రాంతిమదలంకారము:— ఒకవస్తువును జూచినప్పుడు సాదృశ్యముచే దానియందు మఱియొక వస్తువను భ్రమ కలిగెనేని భ్రాంతిమదలంకార మగును.

ఉ. తుమ్మెదలు పద్మమనుకొని ఆమె ముఖముపై వ్రాలఁజొచ్చినవి.

[ఇచ్చట ఉపమేయమైన ముఖమునుజూచి దానియందు పద్మభ్రాంతి చెందినట్లు వర్ణింపఁబడినందున భ్రాంతిమదలంకార మయ్యెను.]

10. సందేహాలంకారము:— ఒక వస్తువును జూచినప్పుడు సామ్యమును బట్టి యది రెండుమూఁడు వస్తువులలో నేదై యుండునో యను సందేహము కల్గుచో నది సందేహాలంకార మగును.

ఉ. అతఁడు వసంతుఁడో! కంతుఁడో!

[తాను జూచిన పురుషుఁడు మిక్కిలి సుందరుఁడగుటచే వసంతుఁడో, కంతుఁడో యను సందియము కలిగినందున సందేహాలంకార మయ్యెను.]

11. అపహ్నుత్యలంకారము:— ఇది యీఱు విధములు:

(1) శుద్ధాపహ్నుతి:— వర్ణింపఁదగిన వస్తువును మఱుఁగుపఱిచి దానిని మఱియొక వస్తువుగా నిశ్చయించుట అపహ్నవ మగును.

ఉ. ఆకసంబదువది కొంతయొక్కనుఖముకొదు, శరత్పూర్ణిమాచంద్రబింబము.

[ఇచట వర్ణింపఁదగిన ముఖమువంటి ధర్మమును గప్పివైచి తత్సదృశమైన శరత్కాలమందలి పూర్ణిమనాటి చంద్రబింబము అచ్చట ఆరోపింపఁబడిను గాన శుద్ధాపహ్నుతి యయ్యెను. ఈ క్రింది ఉదాహరణములు చూడుము.]

ఉ. ఆ ప్రకాశించువది చంద్రబింబము కాదు – ఆకాశగంగలోని సువర్ణకమలము.

ఇది కొమ్మకాదు – బంగారుబొమ్మ.

[వీని వివరణము పైతము పైవానివలెనే చూచుకొన వగును.]

(2) హేత్వపహ్నుతి:— వర్ణింపఁదగిన వస్తువునందలి ధర్మమును హేతుపూర్వకముగా మఱుఁగుపఱిచి దానియందు వేఱొక వస్తుధర్మమును ఆరోపించుట హేత్వపహ్నుతి యగును.

ఉ. వేడిమి కలదు గాన నిది చంద్రబింబము కాదు. రాత్రియందు వెలుఁగు చున్నది గాన సూర్యబింబమును గాదు. విరహిణులను బాధించుటకై సముద్రమునఁ బుట్టిన బడబానలము.

[వేఁడిమి చూపుట, రాత్రి వెలుఁగుట అను యుక్తులు కారణముగాఁగొని వర్ణింపఁ దగిన చంద్రబింబమునందు చంద్రత్వమును మఱగు పఱచి బడబానలత్వము ఆరోపింపఁ బడెను గాన హేత్వపహ్నుతి యయ్యెను.]

(3) పర్యస్తాపహ్నుతి:— ఒక వస్తువుయొక్క ధర్మమును గప్పి వైచి, అప్రస్తుతమైన వేఱొక వస్తువునందు ఆరోపించుట పర్యస్తాపహ్నుతి యగును.

ఉ. గరళము విషము కాదు - విషము లక్ష్మియే. గరళము మ్రింగిన శివుఁడు ఏ కీడును పొందలేదు. లక్ష్మిని తాఁకినంతనే విష్ణువు మూర్ఛ పొందు చున్నాఁడు.

[ఇచ్చట గరళమునందుఁ గల విషత్వధర్మమును గప్పివైచుటే గాక ప్రస్తుతము నకు సంబంధించని లక్ష్మియం దున్నట్లు ఆరోపింపఁబడెను గాన పర్యస్తాపహ్నుతి యయ్యెను.]

(4) భ్రాంతాపహ్నుతి:— పరుఁడు శంకించినప్పుడు నిజము చెప్పి భ్రాంతిని బోఁగొట్టినయెడల భ్రాంతాపహ్నుతి యగును.

ఉ. ఓ మిత్రుఁడా ! నాశరీరమునకు కంపము, తాపము కలుగుచున్నవి. జ్వరముచేతనా ? కాదు. మన్మథుని చేత.

[ఇచ్చట తన చెలికాని కంప తాపములకు జ్వరము కారణమా యని శంకించి యడుగఁగాఁ గాదు మన్మథుని వలన అని యథార్థము చెప్పి భ్రాంతిని నివారించెను గాన భ్రాంతాపహ్నుత్యలంకార మయ్యెను.]

(5) ఛేకాపహ్నుతి:— పరులు అనుమానించునప్పుడు నిజము దాఁచి, నేర్పుతో మాయమాటలు చెప్పుట ఛేకాపహ్నుతి యగును.

ఉ. "ఓ సఖీ ! అంతట రొదచేయుచు నాపదములయందుఁ బడెను." ఇట్లు నాయిక తన చెలితోఁ జెప్పుచుండఁగా మఱియొక స్త్రీ విని "ఎవరు ? సఖీ ! నీ ప్రియుఁడా యేమి ?" అని యడిగినప్పుడు "ప్రియుఁడు కాఁడు. అందియ" అని బదులు చెప్పెను.

[నాయిక తన రహస్య వృత్తాంతము వినఁదగని మఱియొక స్త్రీ 'నీ ప్రియుఁడా' యని అడిగినప్పుడు నిజమును గప్పివుచ్చుటకై చప్పుడు చేయుచు నా పదములందు దగులు కొన్నది అందె యని నేర్పుగా బొంకి తప్పుకొనుటచేత ఛేకాపహ్నుతి యయ్యెను. (ఛేకము = నేర్పు)

(6) కైతవాపహ్నుతి:— వ్యాజము, కైతవము, ఛలము, ఛద్మము, నిన్నవము, నెపము, మిష మొదలగు పదములచే సత్యమును మఱుగుపఱచినయెడల కైతవాపహ్నుతి యగును.

ఉ. స్త్రీల చూపు లను నెపమున మన్మథుని బాణములు వెలువడుచున్నవి.

[స్త్రీల చూపులయందు 'నెపమున' అను శబ్దముచేత మన్మథబాణత్వము ఆరోపింపఁబడుట, వీక్షణత్వము మఱుగుపఱచఁబడుట జరిగెనుగాన కైతవాపహ్నుతి యయ్యెను.]

12. ఉత్ప్రేక్షాలంకారము:— ఉపమానమునకు (విషయికి) ఉన్న ధర్మములు ఉపమేయము (విషయము) నందు ఉండుటకు వీలైనప్పుడు అట్టిధర్మముల ననుసరించి యుపమేయము ఉపమానముగా నూహింపఁబడుట యుత్ప్రేక్ష యగును. ఇది ఆఱువిధములు.

(1) ఉక్తవిషయ వస్తూత్ప్రేక్ష:—

ఉ. ఈచీఁకటిని జక్రవాకియొక్క విరహాగ్నినుండి పుట్టిన పొగయని తలఁచెదను.

[ఉపమానమయిన (విషయి) పొగకు అంతట నిండియుండుట, నల్లఁదనము, దృష్టికి ఆటంకము కలిగించుట అను ధర్మములు కలవు. ఉపమేయము (విషయము) అయిన చీఁకటియందు నైతము వ్యాపకత్వము, నైల్యము, దృష్టి ప్రతిబంధకత్వము అను సమానధర్మములు కలిగియున్నవి. కాబట్టి ఉపమేయమగు చీఁకటి ఉపమానమైన చక్రవాకవిరహానల ధూమముగా నూహింపఁబడినది. చీఁకటికి ధూమతాదాత్మ్యము చెప్పఁబడినన్నమాట. చక్రవాకీవియోగానల ధూమమను ఉదాహరణములో విషయమైన చీఁకటి ఉక్తమయ్యెను గాన దీనికి ఉక్తవిషయ వస్తూత్ప్రేక్ష అను పేరు తగియున్నది.]

(2) అనుక్త విషయవస్తూత్ప్రేక్ష:— విషయము (ఉపమేయము) చెప్పఁబడని ఉత్ప్రేక్ష అనుక్త విషయ వస్తూత్ప్రేక్ష యగును.

ఉ. ఇప్పుడు ఆకాశము నీలిమైపూఁత పూసికొన్న దేమోయని యూహించెదను.

[ఇందు ఆకాశము నల్లగానుండుటకు విషయమగు చీఁకటి కారణమని చెప్పఁబడందున అనుక్తవిషయ వస్తూత్ప్రేక్ష యయ్యెను.]

(3) సిద్ధవిషయ హేతూత్ప్రేక్ష:— హేతువు గానిదానిని హేతువుగా నూహించినచో హేతూత్ప్రేక్ష. అందును బ్రసిద్ధమైన

(విషయము) హేతువు గలిగినేని సిద్ధవిషయ హేత్వాభాసము హేత్వాభాస మగును.

ఉ. ఓ కాంతా! నీ మృదుపదములు నేలపై మోపుటవలన [illegible] తలఁచెదను.

[కాంతయొక్క మృదుపదములు ఎట్లుగా నుండుట విషయము. అట్టి మృదు పాదములకు స్వతస్సిద్ధ ధర్మము. కాని ఇచ్చట పాదములు ఎట్లుండుటను హేతువు నేలపై మోపుటగా వర్ణింపఁబడినది. నిజమునకు అది కారణము కాదు. కారణము కాని దానిని కారణముగా చెప్పినందునను, పాదములు నేలపైమోపినపుడు [illegible] కలిగి యుండుట ప్రసిద్ధవిషయ మగుటవల్లను సిద్ధవిషయ హేత్వాభాస మయ్యెను.]

(4) అసిద్ధవిషయ హేత్వాభాసము :— హేత్వాభాసయందు విషయ మప్రసిద్ధ మగునేని అసిద్ధ విషయ హేత్వాభాస మగును.

ఉ. ఓ రమణీ! నీ ముఖకాంతిని బొందఁగోరి చంద్రుఁడు పద్మములలో నైనము పెట్టుకొనెనని తలఁచెదను.

[చంద్రుఁడు పద్మములు సహజవైరము కలిగియున్నప్పటికి ఇచ్చట నాయికా ముఖకాంతిని గోరి వైరము వూనినట్లు లేని హేతువును గల్పించుట జరిగెను. హెచ్చు గుణసమన్వితమగల చంద్రుఁడు నాయికా ముఖకాంతిని గోరుట అప్రసిద్ధము కాన నిది అసిద్ధవిషయ హేత్వాభాస మయ్యెను.]

(5) సిద్ధవిషయ ఫలాభాసము:— ఫలము గానిదానిని ఫలముగా నూహించుట ఫలాభాసము. అందును ప్రసిద్ధ విషయము కలిగినేని సిద్ధవిషయ ఫలాభాసము యగును.

ఉ. కుచభారమును వహించుటకో యన కాంతనడుము బంగరు మొలనూలిచేఁ గట్టఁబడినది.

[నడుముయొక్క కుచభారణము బంగరు మొలనూలుకట్టుటను ఫలముకానప్పటికి ఫలమని యూహించుట ఫలాభాసము. అంతేకాక నడుము కుచభారమును ధరించుట స్వభావసిద్ధము, సుప్రసిద్ధము అగుటచేత నిది సిద్ధవిషయ ఫలాభాసము యయ్యెను.]

(6) అసిద్ధవిషయ ఫలాభాసము:—ఫలాభాసయందు విషయము అప్రసిద్ధమగునేని అసిద్ధవిషయ ఫలాభాసము యనఁబడును.

ఉ. ఓ కాంతా! పద్మము నీ చరణైక్యము పొందుటకో యన నీటఁ దపము చేయుచున్నది.

[సద్మము నీటియందుండుటకు కామినీ చరణైక్యము ఫలముకాక పోయినను ఫలముగాఁ జెప్పఁబడినందున ఫలోత్ప్రేక్ష. సద్మము కామినీ చరణైక్యమును గోరుటయు, అట్టి ఫలము దానికి సిద్ధించుటయు అప్రసిద్ధ విషయము గాన నిది అసిద్ధవిషయ ఫలోత్ప్రేక్ష యయ్యెను.]

నలె, నిజముగా, శంకించెదను, తలఁచెదను, ఊహించెదను మొదలగు పదములు తఱచుగా ఉత్ప్రేక్షయందుఁ గానవచ్చును. అవి లేని యుత్ప్రేక్ష గమ్యోత్ప్రేక్ష యనఁబడును.

13. అతిశయోక్త్యలంకారము:—

(1) రూపకాతిశయోక్తి:— ఉపమానము మాత్రము చెప్పి, వర్ణ్యమగు నుపమేయమును మఱగుపఱచిరేని రూపకాతిశయోక్తి యనఁబడును.

ఉ. నల్లకలువల జత నుండి వాఁడి బాణములెట్లు వెలువడుచున్నవో చూడు.

[ఇందు నల్లకలువలజత, వాఁడిబాణములు ఉపమానములు. కామినీ నేత్రద్వయము, కలికిచూపులు ఉపమేయములు. ఉపమేయములు చెప్పఁబడకపోయినను ఉపమానములనుబట్టి గ్రహింపవలసియున్నది. ఉపమేయములకు ఉపమానతాద్రూప్యము చెప్పఁబడినది. ఇది రూపకాతిశయోక్త్యలంకారము.]

(2) సాపహ్నవాతిశయోక్తి:—రూపకాతిశయోక్తి అపహ్నుతితోఁ గూడి యుండినచో సాపహ్నవరూపకాతిశయోక్తి యగును.

ఉ. అమృతము నీ మృదువచనములయందుండఁగా మూర్ఖులు భ్రాంతులయి చంద్రునియందున్న దందురు.

[ఇచట మృదూక్తి మాధుర్యమే అమృతమని అతిశయోక్తిని చెప్పి చంద్రుని యందలిది అమృతముకాదని మఱుఁగుపఱచుటచే సాపహ్నవ రూపకాతిశయోక్తి యైనది.]

(3) భేదకాతిశయోక్తి:— ఆ జాతి వస్తువునకే అన్యత్వవర్ణనము చేయుచో భేదకాతిశయోక్తి యగును.

ఉ. ఆకాంతయొక్క రూపసంపద, చాతుర్యగరిమ చూడఁగా సామాన్య చతుర్ముఖుని సృష్టియని తలఁచేను.

[ఇందు కాంతయొక్క సృష్టి సామాన్య బ్రహ్మయొక్క సృష్టిలోఁ జేరినప్పటికి పూర్వసృష్టికంటె లోకోత్తర లక్షణములు గలిగినట్లు భేదము వర్ణింపఁబడెను గాన నిది భేదకాతిశయోక్తి యగును.]

(4) సంబంధాతిశయోక్తి:— సంబంధము లేనిదానియందు సంబంధమున్నట్లు కల్పించి చెప్పినచో సంబంధాతిశయోక్తి యగును

ఉ. ఈ నగరముయొక్క సౌధాగ్రములు చంద్రబింబమును దాఁకుచున్నవి.

[నిజము చెప్పవలసివచ్చినచో మేడల కొనలకును, చంద్రమండలమునకును సంబంధము లేకున్నప్పటికి సంబంధమున్నట్లు (తాఁకుచున్నట్లు) చెప్పఁబడినగాన సంబంధాతిశయోక్తి యయ్యెను.]

(5) అసంబంధాతిశయోక్తి:— సంబంధ మున్నను లేనట్లు చెప్పినచో నసంబంధాతిశయోక్తి యగును.

ఉ. ఓ రాజా! నీవు దాతవయి యుండఁగాఁ గల్పవృక్షము నెవ్వరును ఆదరించుటలేదు.

[యాచకులు సహజముగ కల్పవృక్షముపై నాదరము కలిగియుండుట స్వభావ సిద్ధము. ఆ విధముగా కల్పవృక్షము నాదరించు సంబంధము ఉన్నప్పటికి లేదని చెప్పినందున అసంబంధాతిశయోక్తి యగును.]

(6) అక్రమాతిశయోక్తి:—కార్యకారణము లొక్కమాఱే సంభవించినట్లు చెప్పినచో నక్రమాతిశయోక్తి యగును.

ఉ. ఓ రాజా! నీ బాణములు వింటిని జేరుటయు, శత్రువుల తలలు భూమిని జేరుటయు ఒక్కమాఱే కలుగుచున్నవి.

[కారణమయిన బాణసంధానము, బాణప్రయోగము జరిగినపిమ్మటనే శత్రువుల శిరస్సులు పడుట అనెడు కార్యము కలుగవలసి యున్నది. అట్లుగాక రెండును ఏక కాలమందే జరిగెనని చెప్పుట (క్రమవిరుద్ధముగాన) అక్రమాతిశయోక్తి యయ్యెను.]

(7) చపలాతిశయోక్తి:—కారణ ప్రసక్తి మాత్రముననే కార్యము కలిగినట్లు వర్ణించుట చపలాతిశయోక్తి యగును.

ఉ. పెనిమిటి గ్రామాంతర మేగెదనని చెప్పగానే పెండ్లామునకు ఉంగరము కడియ మాయెను.

[పెనిమిటియొక్క గ్రామాంతరప్రయాణవార్త వినినంతనే (కారణము జరుగకయే కార్యమైన) కార్శ్యముకలిగినది. విరహబాధచే అవయవములు సన్నగిల్లుట, వ్రేలియుంగరము దండచేతికి సరిపోవుట అను కార్యము కలిగెనుగాన చపలాతిశయోక్తియయ్యెను.]

(8) అత్యంతాతిశయోక్తి:- వెనుక జరుగవలసిన కార్యోత్పత్తిని ముందుగను, ముందు చెప్పవలసిన కారణమును వెనుకను జెప్పుట అత్యంతాతిశయోక్తి యగును.

ఉ. నాయికయొక్క కోసము తగ్గెను. పిదప నాయకుఁడు వచ్చి నాయికను బుజ్జగించెను.

[ఇందు కారణమైన నాయకుఁడు బుజ్జగించుట అనునది ముందు చెప్పవలసి యున్నది. (కారణములేక కార్యము పుట్టదుగదా!) అట్లుగాక నాయకుఁడు ఊరడింపక మునుపే నాయిక కోసము తగ్గుట అను కార్యము ముందు చెప్పఁబడెనుగాన అత్యంతాతిశయోక్తి అయ్యెను.]

14. తుల్యయోగితాలంకారము:— ప్రకృతములకుఁగాని, అప్రకృతములకుఁగాని ఒకే ధర్మమును నిరూపించుట తుల్యయోగిత యనఁబడును. ప్రస్తుతా ప్రస్తుతములకు ఒకే ధర్మమును నిరూపించుట తుల్యయోగిత అనబఁడును.

ఇది ప్రకృతతుల్యయోగిత, అప్రకృత తుల్యయోగిత, తుల్యయోగిత అను భేదములచే మూఁడు విధములు.

(1) ప్రకృతతుల్యయోగిత:—కేవలము ప్రకృతములకు ఒకే ధర్మమును నిరూపించుట ప్రకృతతుల్యయోగిత యగును.

ఉ. ఓ రాజా! నీవు శత్రువులకును, మిత్రులకును అరిష్టమిచ్చితివి.
(అరిష్టము = శుభము, అశుభము.)

[శత్రువులయందును, మిత్రులయందును రాజు సమానముగాఁ బ్రవర్తించెననుటలో శబ్దసామ్యమేగాని నిజమైనసామ్యము కానరాదు.]

ఉ. చంద్రుఁ డుదయింపఁగానే పద్మములును. జారస్త్రీల ముఖకమలములును ముడుచుకొని పోవుచున్నవి.

[చంద్రోదయ కాలమున వర్ణింపఁదగిన పద్మములు ప్రకృతములు, జారస్త్రీల ముఖవర్ణనము అప్రకృతము. ఈ రెంటికిని ముడుచుకొనిపోవుట యను నేకధర్మము చెప్పఁబడినందున ప్రకృతి తుల్యయోగితాలంకార మయ్యెను.]

(2) అప్రకృతతుల్యయోగిత:— కేవలము అప్రకృతములయందు సమానధర్మము నిరూపించుట.

ఉ. ఆమె శరీరమార్దవమును జూడఁగా మాలతీ పుష్పములందును తియ్యమామిడి చిగుళ్లయందును గాఠిన్యము తోఁచుచున్నది.

[ఇచ్చట కామినీ శరీరవర్ణనము ప్రకృతము. అప్రకృతములయిన మాలతీ కుసుమములకును తియ్యమామిడి చిగుళ్లకును గఠినత్వమను సమానధర్మము చెప్పఁబడినందున అప్రకృత తుల్యయోగిత అయ్యెను.]

(3) ఉత్కృష్టగుణములు గలవారిలో సామ్యమును వివరించి చెప్పుట మూడవ తుల్యయోగిత యగును.

ఉ. ఓ రాజా ! ఇంద్రుడు లోకపాలుడు. నీవును లోకపాలుడవు.
[ఇంద్రునితో రాజునకు సామ్యము చెప్పబడినందున తుల్యయోగిత.]

15. దీపకాలంకారము:—ప్రస్తుతా ప్రస్తుతములకు (ప్రకృతాప్రకృతములకు) ధర్మ సామ్యమును జెప్పినచో దీపకాలంకారమగును.

ఉ. (1) ఓ రాజా ! తాపముచే సూర్యుడును, పరోక్షమునచే నీవును దుర్నిరీక్ష్యులు.
(2) ఓ రాజా ! మదముచే ఏనుఁగును, ప్రతాపముచే నీవును ప్రకాశింతురు.

[పై వాక్యములయందు అప్రస్తుతములు సూర్యుడు, ఏనుగు అనునవి. ప్రస్తుతము (ప్రకృతము - వర్ణ్యము) రాజు. మొదటి వాక్యమునందు సూర్యునియందును, రాజు వందును దుర్నిరీక్ష్యత అను సామాన్యధర్మము చెప్పబడినది. అట్లే రెండవ వాక్యమున ఏనుఁగునందును, రాజునందును ప్రకాశకత్వ మనెడు ఏకధర్మసామ్యము కలిగినది.]

16. ఆవృత్తి దీపకాలంకారము:—

(1) పదావృత్తి దీపకము:— దీపకమునకు ఆవృత్తి కలిగినచో ఆవృత్తిదీపక మగును.

[వచ్చిన పదము తిరిగి వచ్చుట యావృత్తి యగును. దీపము మనకు గోరిన వస్తువునే గాక యితరమునుగూడఁ ప్రకాశింపఁ జేయునట్లే పదము లావృత్తిఁ బొంది యప్రకృతమును గూడ సమన్వయించుట. వెలుతురుకొఱకు మేడపైఁ బెట్టిన దీపము వీధికిఁ గూడ దీపమగును గదా!]

ఉ. (1) కామినియు వలపు గొలుపుచున్నది. పూవులును వలపు గొలుపుచున్నవి.
(2) తృప్తిపడిన చాతకములు మదించుచున్నవి. మెఱుఁగును మదించుచున్నవి.

[పై వాక్యములలో వలపుగొలుపుచున్నది, మదించుచున్నవి అను పదములు రెండు మార్లు ఆవృత్తి పొందినవి. అర్థము వేఱైనను పదములు మఱల ప్రయోగింపఁబడెను గాన ఆవృత్తిదీపక మయ్యెను.

(2) అర్థావృత్తి దీపకము:— వచ్చిన యర్థమే మరల వచ్చునట్లు చెప్పినచో నర్థావృత్తిదీపక మగును.

ఉ. మల్లికలును పూచుచున్నవి. కడిమిపూలును పుష్పించుచున్నవి.

[ఇందు పూచు, పుష్పించుఅను పదములు వేఱైనను అర్థము ఒక్కటే యగుటచేతను, వచ్చిన యర్థమే మరల వచ్చినందునను అర్థావృత్తిదీపక మయ్యెను.]

(3) కొన్ని ధర్మములకు వస్తువు లొక్కటే అయినను, అర్థములు వేరుగా నున్నప్పుడు ఆ ధర్మములకు భిన్నత్వము కలుగును.

ఉ. నీ కాంతా ! నీ నెత్తమ్మునందు మీది, వస్త్రంబే వక్త్రంబులు నీవు గనవిగి వ;
నునునవు మోమే మాన్యులలో నాయకనగా.

వ్యాఖ్యానము మొదటి వాక్యము నందు వస్తువు ఒక్కటే అయినను, ధర్మములు వేరుగా నున్నవి.

[ఇందులో మొదటి వాక్యము నందు వస్త్రమునకు ముఖమునకు అభేదము చెప్పబడినది. ఆ ప్రకారము ముఖమునకు వస్త్రమునకు ఏకత్వము కలిగినప్పటికీ వస్త్రమునకు ముఖమునకు ధర్మములు వేరుగా నున్నవి. వస్త్రమునకు ముఖమునకు ఏకత్వము చెప్పుటలో ఉద్దేశ్యము ఏమనగా, ముఖమునకు వస్త్రమునకు ఉన్న సామాన్యధర్మమును ఆధారముగా చేసుకొని ముఖమునకు వస్త్రమునకు అభేదాధ్యవసాయము చేయుటయే. ఈ అభేదాధ్యవసాయమే ఈ అలంకారమునకు ప్రాణము.]

17. ప్రతివస్తూపమాలంకారము: — రెండు వాక్యములు సామ్యములు అయినప్పుడు ఒక వాక్యములోని ఉపమేయోపమానములు మరొక వాక్యములో ఉపమానోపమేయములుగా ఉండుట ప్రతివస్తూపమాలంకారము.

ఉ. (1) మాన్యుండైన వాడుఁ బేదరికమున్ మానంబుఁ దానంబుచే ప్రాభవ్యంబును.
(2) అబ్ధిన్ రత్నమ్ము రత్నమ్మున శోభ; నిండారిన మంచిమి సమీపింపఁగను.

[మొదటి వాక్యమునందలి ధర్మమునకు, రెండవ వాక్యము నందలి ధర్మమునకు భిన్నపదములతోనున్నూ ప్రకాశింపఁజేయు అనే వాచ్యార్థమున అన్వయించినది. ధర్మములు ఒకటే అయినను, పదములు అన్ని పదములు వేర్వేరుగా చెప్పుటను దృష్టించియే ధర్మమును పట్టినగాని ప్రతివస్తూపమాలంకారము రాదు.]

18. దృష్టాంతాలంకారము: — ఉపమానోపమేయ వాక్యములకు వేర్వేరుగా ధర్మములను బింబ ప్రతిబింబ భావముచే చెప్పుట దృష్టాంతాలంకార మగును.

ఉ. రాజా ! నీ లోకమున నీవే కీర్తిమంతుఁడవు; చంద్రుఁడే కౌంతిమంతుఁడు.

[ఇచ్చట మొదటి వాక్యములకు ఉపమానోపమేయభావము కలదు. రాజునందు కీర్తిమత్త్వము, చంద్రునందు కౌంతిమత్త్వము అను వేర్వేరు ధర్మములు బింబ ప్రతిబింబ భావము చేఁ జెప్పఁబడినంగాన దృష్టాంతి యగుచున్నది. (బింబ ప్రతిబింబ భావము = ఉపమానోపమేయముల ధర్మములను భిన్నవాక్యములలోఁ వేఱువేఱుగా చెప్పినను, రెండింటి యందును పరస్పరసాదృశ్యము సంబంధమై యుండుట.)]

19. నిదర్శనాలంకారము:— సదృశములైన ఉపమాన వాక్యార్థము నకును, ఉపమేయ వాక్యార్థమునకును (సదృశపదార్థములకు) పరస్పరము భేదములేనట్లు చెప్పుట నిదర్శనాలంకారమగును.

అది వాక్యార్థవృత్తి నిదర్శన, పదార్థవృత్తి నిదర్శన, సదర్థ బోధన రూప నిదర్శన, అసదర్థ బోధనరూప నిదర్శన అని నాల్గు విధములు.

(1) వాక్యార్థవృత్తి నిదర్శన:— సమాన వాక్యార్థములకు అభేదము నారోపించి చెప్పుట వాక్యార్థవృత్తి నిదర్శన యగును.

ఉ. దాతకు పారుష్యము లేకపోవుట పూర్ణచంద్రునకుఁ గళంకరాహిత్యము లేకపోవుటీ.

[ఇందు దాతయొక్క పారుష్యాభావము ఉపమేయవాక్యముయొక్క అర్థము. పూర్ణచంద్రుని కళంకరాహిత్యము ఉపమానవాక్యముయొక్క అర్థము. పోలికగల యీ రెండిటికిని అభేదము చేసి అదే యిది యని చెప్పఁబడెను. దాతయొక్క పారుష్యాభావము చంద్రుని కళంకరాహిత్యమే యని అర్థైక్య మారోపింపఁబడుచేసిటి వాక్యార్థవృత్తి నిదర్శన యైనది.]

(2) పదార్థవృత్తి నిదర్శన:—సమానములైన ఉపమానోపమేయ పదముల యర్థములకు భేదములేనట్లు చెప్పుట పదార్థవృత్తి నిదర్శన యగును.

ఉ. ఓ లలనా! నీ కన్నుఁగవ నల్లకలువల లీలను దాల్చినది.

[ఇచ్చట కన్నుఁగవయనెడు పదముయొక్క అర్థమునందు నల్లకలువలయందున్న లీలాపదార్థము (శోభ) ఆరోపింపఁబడినది. కన్నుగవ ఉపమేయము నల్లకలువలు ఉపమానము. ఉపమేయమగు కనుఁగవయందు నల్లగలువల విలాసమనెడి యన్యధర్మము నారోపించుచు అభేదత్వ కల్పనము చేయఁబడెను గాన పదార్థవృత్తి నిదర్శనాలంకారమగును.]

(3) సదర్థబోధనరూప నిదర్శన:— ఒక రొక కార్యమును జేసి, దృష్టాంతభూతమగు నా కార్యముచే నితరులకు సదర్థమును బోధించినచో సదర్థబోధనరూప నిదర్శన యగును.

ఉ. సిరులకు సుహృదనుగ్రహము ఫలమని బోధించుచు సూర్యుఁడుదయించుచునే పద్మములకు శ్రీ నిచ్చుచున్నాఁడు.

[పై వాక్యమున తన ఉదయముచే పద్మములకు శోభనిచ్చుచున్న సూర్యుఁడు తనవలెనే యితరులును తమ యభ్యుదయకాలమున స్నేహితులకు సంపద లిచ్చవలెనను సదర్థమును (మంచి నడవడిని) బోధించుచున్నట్లు వర్ణింపఁబడినందున సదర్థబోధన రూప నిదర్శనాలంకార మయ్యెను.

(4) అసమానబోధకరూప నివర్తన:— ఒక రొక కార్యమును జేసి, వ్యస్తం తిథమాత్రమైన యీ కార్యముచే నితరుల కనర్థమును బోధించిన వసమర్థబోధకరూప నివర్తన యయును.

ఉ. దానవనాథ్ని వధించుమని వేలుపులుం జుట్టుపోయి మ్రొక్కుడ వీరకటి వధించు మిన్నటి.

[ఇచ్చట ఈ జుట్టుపోయి మ్రొక్కుట (మంత్రాంగపు శత్రుపరాభవమునకే) వసమర్థమయినను వీరకటి తన వానియి వేలు కొన్నయంచే నాబలిబోధ యెవరికి నే వసమర్థమని సూచించు (వస్తుధ్వనిన) అసమర్థమును బోధించుటవల్ల వర్తించుచున్నందున అసమర్థబోధకరూప నివర్తన యయ్యెను.]

21. వ్యతిరేకాలంకారము:— ఉపమానోపమేయములకు సమాన ధర్మము చెప్పక గెండింటిలో దేనికైన నొకదానికి అసాధ్యము చెప్పినయెడల వ్యతిరేకాలంకార మగును.

ఉ. పుట్టలు గొండలై పడుచున్నతులున్ కొని బాము స్వభావముచే గోములులు కావు!

[భట్ట కొండలు ఉదాహరణము. పుట్టలు ఉపమేయములు. ఉపమానోపమేయ ములు గెండింటి యందును వర్తమాన క్రియలు సామాన్యమయినను కొండలుకాకుండుట రూపాంతరమున్నది. పుట్టలు కొండలగుట (ఉపమేయధర్మము) చెప్పబడినందున వ్యతిరేకాలంకారమై మ్రొక్కుచున్నది.]

21. సహోక్తి అలంకారము:—సహార్థకమును (తోడు) న్యూనతా పాదినమునకు మిగుల చెప్పినచో, ఉపమానమున కాధిక్యము చెప్పినవోలె సహోక్తి యగును.

(ప్రసిద్ధమగుటచేత వాడదానికి అన్వయము కలుగుచుండుటచే అప్రసిద్ధమైన మఱియొకదానికి వసాధారణధర్మముచేత చమత్కారజనకముగాను, మనోరంజకముగాను అన్వయము కలుగుటను చెప్పవలెను.)

ఉ. ఓ రాజా! నీ కీర్తి నీ శత్రువులతోడనూడ దిగంతముల కేగినది.

[అతని ధాటి కాఁగలేక పాఱిపోయి దిగంతముల వాశ్రయించిన శత్రువులతోడ నూడ అను పదమునచేఁ దిగంతములవఱకును వ్యాపించిన కీర్తి చెప్పుటచే సహోక్తి యయ్యెను. ఇంగు కీర్తి దిగంతములకేగుట ప్రసిద్ధవిషయము. తో అనెడు సహార్థబలము చేత శత్రువులు పాఱిపోయిరను విషయము చమత్కరింపఁబడుటచే సహోక్త్య లంకార మయ్యెను.]

22. వినోక్త్యలంకారము:— కొల్పకొనవచ్చిన లేని చెప్పబడిన ప్రస్తుతమునకు హీనతగాని, రమ్యతగాని కిలుగుచుని వ్యంగ్యమైన వినోక్తి యగును.

అది రమ్యస్వరూప వినోక్తి, హేయస్వరూప వినోక్తి యని రెండు విధములు.

(1) రమ్యస్వరూప వినోక్తి:— [illegible] రమ్యముగుచుని వర్ణించినచో రమ్యస్వరూప [illegible]

ఉ. ఓ రాజా! [illegible]

[ఇచ్చట మన్ను అను పదార్థము [illegible] ముగా మన్నవని వర్ణించుటచే రమ్యస్వరూప [illegible]

(2) హేయస్వరూప వినోక్తి:— ఒక వస్తువు [illegible] వర్ణ్యము అరమ్యమనుగునని వర్ణించినచో హేయస్వరూప వినోక్తి యగును.

ఉ. (1) విద్య [illegible]
(2) నలరాజా! నీసౌందర్యవిభవము [illegible]

[పై వాక్యములలో విమతులకేకే విద్యలు, ధనము [illegible] సౌందర్యవిభవమును అరమ్యమనియని వర్ణించుటచే హేయస్వరూప [illegible] తీసినచో కొందలు చూపకావినోక్తి యనియు, ఆచాటుపాటుచో [illegible]

23. సమాసోక్త్యలంకారము:— ప్రస్తుతవృత్తాంతమును వర్ణించుచుండగా అప్రస్తుతవృత్తాంతము స్ఫురించునేని సమాసోక్తి యగును.

[సమాసము సంక్షేపము. ప్రకృతాప్రకృత వృత్తాంతములు సంక్షేపముగా నిందు చెప్పబడునగాన దీనికి సమాసోక్తి యను సన్వర్థనామము కలదు.]

ఉ. చంద్రుడు రక్తుడై ప్రాచీముఖము నానుచున్నాడు.

[ఇచ్చట చంద్రుడను పుంలింగపదము ఉండుటచేతను, ప్రాచీ యను స్త్రీలింగపదము వాడుటచేతను, రక్తుడై ముఖము నానుట అను పదములు వాడుటచేతను ఒకానొక కామికుడు అనురక్తుడై ప్రియురాలి మొగమును చుంబించుచున్నాడని అప్రస్తుత వృత్తాంతము ఇచ్చట స్ఫురించుటచేత సమాసోక్తి యయ్యెను.]

24. పరికరాలంకారము --- విశేషణములు అభిప్రాయగర్భితములై ప్రయోగింపబడినచో పరికరాలంకార మగును.

ఉ. చంద్రుని కిరణము పరిచిన విధము చూ తాపసుని భోగమ్మున్ గా..

[ఇచ్చట చంద్రుని కిరణమ్ము పరిచిన విధము అను విశేషణము తాపసుని నిద్రాభంగము చేయుటలో సమర్థతలభించుట అభిప్రాయగర్భితమై విన్యసించుట వలన పరికరాలంకార మయ్యెను.]

25. పరికరాంకురాలంకారము:— విశేష్యము సాభిప్రాయముగ చెప్పబడినచో పరికరాంకురాలంకార మగును.

ఉ. చనుగ్రుమ్మలు మీసు చన్నోస్పర్శపుపుష్పగుల నిచ్చెగాపుత.

[చనుగ్రుమ్మలు మీద చన్నోస్పర్శపుపుష్పగుల నిచ్చెగాపుత అనుచోట చన్నోస్పర్శపుపుష్పగులు (స్తన్యస్పర్శకొమ్మపిల్లలు) ఇచ్చుటలో సమర్థతయు అభిప్రాయగర్భిత విశేష్యము ప్రయోగింపబడినందున పరికరాంకురాలంకార మయ్యెను.]

26. శ్లేషాలంకారము:— అనేకార్థములు గల శబ్దముల నుపయోగించి చెప్పితిమని శ్లేష యగును.

శ్లేషాలంకారము మూడు విధములు (1) ప్రకృతశ్లేషము (2) అప్రకృతశ్లేషము (3) ప్రకృతాప్రకృత శ్లేషము.

ఉ. గాగా కిరణాలు భూమిని తాకి ప్రకాశిస్తూ ఉంటాయి.

[ఇట గాగా అనగా చంద్రుడు, గంగ. కిరణాలు అనగా భూమి, కాంతి పూను. చంద్రుడు గంగలో కలిసిపోతూ తన కాంతిని భూమిపై ప్రసరింపజేస్తూ ఉంటాడు. గాగా భూమిపై ప్రవహిస్తూ ఉంటుంది అనే సంతోషము కూడా కలిగిస్తూ ఉండటం వలన శ్లేషాలంకార మయ్యెను.]

(1) ప్రకృతశ్లేషము:— కేవల ప్రకృతములయందే అనేకార్థము లుండినచో ప్రకృతశ్లేష మనబడును.

[ప్రకృతము=ప్రస్తుతము, వర్ణ్యము, ఉపమేయము, ప్రధానము.]

ఉ. శంకరుడు మోదభరము మాకు నిజము మిచ్చుగాక.

[ఇచ్చట సుఖము నిచ్చుటలో ఉమ్మడివాడుతనము విష్ణుభగవానుడు సుఖమిచ్చువాడు (శుమోదభగవానుడు) అగుటయితో కూడి శివుడనుకూడా, "శంకరుడు" మోదభగవానుడు అను ప్రకృతములయందే శ్లేషచే స్ఫురించినందున ప్రకృతశ్లేషమైనది.]

(2) అ ప్రకృతాక్షేపము:—ఒక యర్థము ప్రకృతము అయినప్పుడు
ప్రకృతార్థమున వేఱొకటి కాదనిపించుటచే నప్రకృతమైన
యుండును.

ఉ. ఓ చిలుకా! నీమొగము కలువరేకులతో అందమైనది.

[ఇచ్చట నిజమునకు కాకున్నను ప్రకృతమైన వేఱొక విషయమును నిషేధించి
డని యొక యర్థమును, నీవేని పొలుకు పలుకవని మరియొక అర్థమును
ఈ విధముగా రెండర్థములు కలిగియున్నను ఆప్రకృతము ప్రకృతమునకు మా
ను.]

(3) ప్రకృతాప్రకృతాక్షేపము:—ఒక యర్థము ప్రకృతమైనను కాని,
వేఱొకటియర్థము అప్రకృతమగునుగాని వేఱ్వేఱనిపించుట
ప్రకృతాప్రకృత క్షేపమయినను.

ఉ. పద్మాకరము ఊర్మిళకొ కిసలయాంగులచే కోపిష్ఠమయ్యె.

[పై వాక్యమున ప్రకృతార్థము – కొలను తనయంగములచేతను జలకాలాడుచేతను
ప్రకాశించుచున్నది. అప్రకృతార్థము-లక్ష్మియొక్క చేయి యంగనలచేతను, కనిపిం
మలచేతను విలసిల్లుచున్నది. ప్రకృతమును సమాసోక్తమును పరుగుగాను, అప్రకృతమును
లక్ష్మీహస్తపరముగాను అర్థధ్వనియు చెప్పఁబడినందున ప్రకృతాప్రకృతాక్షేపాలం
కార మయ్యెను.]

27. అప్రస్తుత ప్రశంసాలంకారము:—ప్రస్తుతము లోఁచునట్లుగా
నప్రస్తుతము వర్ణింపఁబడినయెడల అప్రస్తుతప్రశంస యగును.

ఉ. చంద్రునిఁదప్ప వేఱొకని యూహింపని చకోరపక్షియే పక్షులలో నెల్ల
సుకృతి.

[చంద్రునిఁదక్క మఱియొక్కని చకోరపక్షి వేఁడుకొనదని అప్రస్తుతవిషయమును
వర్ణించుటవలన అల్పుల నాశ్రయింపక గొప్పవారినుండఁ బేరువాఁడే ధన్యుఁడను
ప్రస్తుతాంశము స్ఫురించుచున్నది గాన అప్రస్తుత ప్రశంసాలంకార మయ్యెను.

28. ప్రస్తుతాంకురాలంకారము:—ఒక ప్రకృతవిషయమును ప్రశం
సించుటచే నది ప్రకృతమైన వేఱొక్క విషయప్రశంసయందు
పర్యవసించుచో ప్రస్తుతాంకురాలంకార మగును. దీనినే
కొందఱు అన్యాపదేశ మందురు.

ఉ. ఓ తుమ్మెదా! చక్కని మాఱుని ఉండగా మండ్లతోఁ గూడిన మొగలి
పూవు నేల కోరెదవు?

29. పర్యాయోక్తాలంకారము:— ఏ విషయమును సూటిగా చెప్పకుండా వక్రోక్తిగా, వేరొకదానిపై నారోపించి చెప్పినచో పర్యాయోక్తాలంకారమగును.

ఉ. గాఢానురాగమున భర్తవశమందిన దేవుని గొలిచెదనన.

[భర్తకు అత్యధికమైన ప్రేమ లభించుటకు (సమస్తదేవతలనూ చేసే స్త్రీ మహాలక్ష్మినన్ను చూచి గారవించుగాక, నా భర్తయందు నీకు ప్రేమ కలిగించినందుకు నీకు నమస్కారములు. లేనిచో భార్య యొక్క ప్రేమను పొందడానికి నా కేమి, నీవు పతియొక్క ప్రేమను పొందడానికి నీకేమి (ఏకొరతలేనివారమో వర్ణించుటకు మా పొగడుగా, స్పష్టముగా భర్తయందు నిర్లక్ష్యము చూపుటచే పర్యాయోక్తాలంకారమైనది.]

30. వ్యాజస్తుత్యలంకారము:—నిందచేత స్తుతిగాని, స్తుతిచేత నిందగాని తోచునట్లు చెప్పినచో వ్యాజస్తుతి యగును.

ఉ. ఓ నిందగా! నీ పాపాత్ములను శిక్షించుటలో నీకు వివేక మక్కరలేదు కి

[ఎవరికి నిందవలన నష్టము కలుగుచున్నదో గాని నిందాదేవి తన ప్రభావాతిశయముచే తన్నాశ్రయించిన పాపుల పాపములు కడిగివేసి స్వర్గమిచ్చుచున్నదను స్తోత్రమే యిందు కొనసాగుచున్నది. ఇంగు పాపాత్ములకు స్వర్గప్రాప్తి యుచ్చట అవివేకమని నైక నిందయను నిజమే స్తోత్రమే చేయబడినది గావ వ్యాజస్తుతి యగును]

ఉ. ఓ దూతికా! నా పనిమీదిని నా నిమిత్తము పిలువబంపితివి, ఆతని దంతక్షతములకు, నఖక్షతములకు గోనయి, పాప మెంతో శ్రమపడితివి కదా! నీకింత మంచిదానవు!

[నాయిక తన నాయకుని వద్దకు దూతికను బంపగా నామె యాతనితోడ గీడించి వచ్చినది. ఆమెను జూచి నాయిక పలికిన నిందాగర్భమగు మాట లివి. వెంటి స్తుతిపరమే కనబడుచున్నను "ఓసీ! దూతికా! నా నిమిత్తమని పోయి, దొడ్డ వాడవై నా పతితో రమించి వచ్చితివా?" యను నింద తోచుచుండుటచే వ్యాజస్తుతి యయ్యెను.]

31. వ్యాజనిందాలంకారము :—ఒక వస్తువును నిందించుటవలన వేఱొక నింద తోఁచినయెడల వ్యాజనింద యగును.

ఉ. ఒక్కతల త్రుంచివేసిన శివుఁడు నింద్యుఁడు గాని జీవులకు దుఃఖము లనుభవించునట్లు విధించిన బ్రహ్మ నింద్యుఁడు కాఁడు.

[తప్పుపనులుచేసెడి బ్రహ్మదేవుని శిర మొక్కటి మాత్రమే ఖండించి విడిచిన శివుఁడు దూష్యుఁడు. ఎందుచేత ? అయిదు తలలను ఖండించక ఒక తలను మాత్రమే ఛేదించినందులకు. శివదూషణ ప్రస్తుతము. దుఃఖభూయిష్ఠమయిన ప్రపంచమును, జీవులను సృజించునట్టి బ్రహ్మయొక్క అయిదు తలలను ఖండించియున్నచో ఇట్టి బాధాకరమైనసృష్టియే లేకపోయెడిదని బ్రహ్మదేవుని నింద ఇచట స్ఫురించినది గాన వ్యాజనింద యయ్యెను.]

32. ఆక్షేపాలంకారము:— ఇది ఉక్తప్రతిషేధరూపము, నిషేధాభాసరూపము అని రెండు విధములు.

(1) ఉక్తప్రతిషేధరూపము:— ఒక వస్తువును ముందుగాఁ జెప్పి పిమ్మట విచారణచేత దానికిఁ బ్రతిషేధము చెప్పినచో నుక్త ప్రతిషేధరూప మగు ఆక్షేపాలంకార మగును.

ఉ. ఓయీ! చంద్రుఁడా! ఒక్కసారి నీ దర్శన మిమ్ము. నీ కంత శ్రమ యెందులకు ? నా ప్రియురాలి ముఖబింబ మున్నదిలే.

[ముందుగాఁ జంద్రబింబమును గోరి పిదప మనోహరమైన కాంతాముఖబింబము చాలువని చంద్రబింబమును నిషేధించుట (వలదనుట) చేత ఉక్తప్రతిషేధరూపమగు ఆక్షేపాలంకారము సిద్ధించెను.]

(2) నిషేధాభాస రూపము:—నిషేధము బాధింపఁబడి యర్థాంతరమునఁ బర్యవసించుచు నొక విశేషమును దెలుపుట నిషేధాభాసరూపాక్షేప మగును.

ఉ. ఓ రాజా! నేను దూతినిగాను. కాలాగ్నివలె దహించుచున్న నీ ప్రియురాలి విరహతాపము చూడలేక వచ్చినదానను.

[ఇక్కడ ఒక దూతి వచ్చి నాయకునితో ఇట్లు పల్కినది. "ఓ నాయకుఁడా! నీ ప్రియురాలు మిక్కుటమైన మన్మథతాపముచే బాధపడుచుండుట చూచి సహింపలేక వచ్చితిని. నీ ప్రియురాలి ప్రాణములు రక్షించుకొమ్ము. దూతికలు సామాన్యముగా ఉన్నవి, లేనివి కల్పించి చెప్పి వంచనచే నాయకులను నాయికలవద్దకుఁ గొనిపోవుదురు. అట్టిదూతికనుగా నన్ను దలంపవలదు." అని చెప్పుటచే దూతియైయుండియు దూతిని

గానని ని మీమాంసము చేస్తినను. ఈ సమాసంలో కారణాన్ని ని మీమాంసతో అన్వయము చెప్పినను. ని మీమాంసవల్ల ఏమన్నా మిగుల్చాల్లి ని మీమాంస కావని తోటివారి ని మీమాంసా ప్రామాణ్యమును అంగీకరించుకొని మాట్లాడినను.]

33. విరోధాభాసాలంకారము:—రెండు వాక్యములు ఒకే అనుభవ్య విషయాలయములు ఎలాగో ఎవరికిని కనబడునున్నను ఆ వాక్యాంతరములచే విరోధమునను (అసంగతియు) పరిహారపడ్డాయి వాటి విరోధాభాసమనను. (అనగా విరోధముగానున్నట్లు అనిపించుటే కాని నిజముగా విరోధము లేకపోవుట.)

ఉ. ఆ దనుజ నీతిమంతుండయ్యును వసీతని ప్రాణాపహరము చేసెను.

[ఇప్పుడు దానవ నీతిమంతుడైనను నీతిహీనుడు (ప్రజలను చాలా దనన్న విరోధము వైకి కన్పించుచున్నను అనితరాసాధ్యమైన పరోపకారమును ఈతడు చేసినందువలన విరోధాభాసమయ్యెను. అట్టాంటి రామచే హతిరోధము పరిహరింపబడుచున్నందున విరోధాభాసమయ్యెను.]

ఉ. నీ కొండా! నీ మనసులో మాకొండబ్బయ్యలు చూచి మరులుగొనే యున్నవి.

[ఇందులో మాకొండబ్బయ్యలు చూచినట్లే మరులుగొనుట విరోధము. అయినను మరులుగొనుట అనేది మనస్సులో ఉన్నదే కాని బయట కాదు. కనుక అట్లు మనస్సునందు మరులుగొనుటకు ఆ మరులు బయటకు కనబడకపోవుట పరిహారమయ్యెను. కనుక విరోధాభాసమయ్యెను. ఇందులో విరోధము కన్పించినను వాస్తవానికి విరోధము లేకపోవుట వల్ల విరోధాభాసమయ్యెను.]

34. విభావనాలంకారము:—ఇది రెండు విధములు

(1) కారణము లేకుండా కార్యోత్పత్తి జరుగుట చెప్పినచో విభావనాలంకారమగును.

ఉ. ఓ తిమ్మరాజా! అప్పటికి పిట్టకొంచుకును నీ చనిపోవుటలు రెండు కలిగియున్నవి.

[పాదములనే ఎల్లలుగను (అవధిగను) పుట్టుకు కారణము. పాదమే లెల్లవగుట కార్యము. ఎల్లలుగను పూర్వకాలమే (కారణము లేకుండా) చాలామంది ఎల్లవగుట (కార్యము పుట్టుట) కల్పించబడినందున విభావన అయ్యింది. ఎందుచేతనంటే పూర్వకాలమే చరణము పెల్లలగుటకు సంబంధించు కారణం ఏమీ లేకుండా ఎలా వచ్చినదో స్వభావముచేతనే ఆ తరుణిపాదములు అరుణాబ్జములవని జవాబు చెప్పుకొనవలసిన.]

(2) సంపూర్ణమైన కారణము లేకయే కార్యము కలిగినట్లు చెప్పినను విభావన యగును.

ఉ. తీవ్రనులు కిన్న శేషులుకొని యుర్వ్రనులచేఁ బాఁపరిఁ గ్రమ
గాకులను బాలు మాసువాఁడు.

[ఇందు అస్వాభావికములు కొన్ని, జనులను కొన్నిని, వాని వాని కీ
తీవ్రతలు అనగా ఎప్పుడు ఏ ఫలమును ఇచ్చునో అనుకూలతలు కొన్ని
గానున్నను అన్నిటిని కలుపుకొన్నయెడల వీనివలన ఏ ప్రయోజనము
యయ్యెను.]

(3) ప్రతిబంధకాభావమును కార్యమునకు నిమిత్తకారణమని చెప్పువారి
మతమును విభావనము యగును.

ఉ. ఓ గాంధర్వులారా! నీకు నాలోని ప్రాణములు నిలుపుటకు ప్రాణదాతలు
వచ్చిరి.

[వివరణము = రాజు గాంధర్వులను కొనిపోవుచుండగా వారు రాజుతో
తండ్రిగారు పోవుచు మిమ్ములను ప్రాణములతో విడిచిపోయిరి (మాలలు వీ
కటి చుచున్నదని చెప్పుటయును విభావనమయ్యెను.]

(4) కారణము కాసిదానివలనఁ గాని కార్యోత్పత్తి యుండుటను చెప్పు
సమో నాల్గవ విభావన యగును.

ఉ. ఆహా! శంఖమునుండి వీణారవము కలుగుచున్నది. ఎంతవిచిత్రము!

[ఇందు వీణానినాదము పుట్టుటకు ఎట్టి సంబంధము కనిపోయినను శంఖమును
కారణముగాఁ జెప్పఁబడినది. శంఖమునుండి పుట్టెడిది శంఖారవమేగాని వీణారవ మట్లు
గును? కారణముగాని శంఖము కారణముగాఁ జెప్పినయెడల నాల్గవవిభావన పుట్టును.
శంఖమునుండి వీణారవ మాత్పన్నమగుట యట్లు పొసఁగునని ప్రశ్న రాఁగా దట్లు
సమర్థింపఁగలము. సుందరమైన కొమ్మనీకంఠమును శంఖముగాను, స్త్రీకంఠస్వరమును
వీణానినాదముగాను ఉద్దేశించి కారణముగాని శంఖమునుండి వీణానినాదముకార్యము
పుట్టినట్లు చెప్పఁబడెనని జవాబు చెప్పుకొనవచ్చును.]

(5) విరుద్ధమయిన కారణమువలనఁ గార్యము పుట్టినట్లు చెప్పినయో
నయిదవ విభావన యగును.

ఉ. ప్రియుఁడెడఁబాసిన ఆ రమణిని శీతాంశుకిరణములు తపింపఁజేయుచున్నవి.

[చంద్రకిరణములు స్వభావముచే చల్లగానుండునేగాని వానికి తాపము కలుగఁ
జేయు గుణము ఉండదు. చల్లనికిరణములు తాపము కలుగఁజేయుననుట విరుద్ధము. అట్టి
దానిచే (కారణమునైన చంద్రకిరణములచే) తాపోత్పత్తి కార్యము కలిగెనని చెప్పుట
విభావనయయ్యెను. చంద్రకిరణములు నిజముగా తాపకారణములయ్యెనాఁ యను ప్రశ్న
కలుగవచ్చును. చంద్రకిరణములు విరహిణులకుఁ దాపము కలుగఁజేయునని చెప్పుట కవి
సమయసిద్ధమగుట ఆటు చెప్పెనని సమాధానము చెప్పుకొనవచ్చును.]

35. విశేషోక్త్యలంకారము:— [పసిద్ధమయిన కారణ సమూహ మున్నప్పుడు కార్యము నిలుగలేదని చెప్పించుట విశేషోక్తి యగును.

ఉ. కోపమె మ్యావకుమున మన్మథదీపము పూర్ణముగా కాగడుచున్నను
స్నేహజలంబులు కోలనే.

[సహజముగా దీపము వెలుగుచున్నప్పుడు(స్నేహము) నూనె లేకపోవుట. దీపము వెలుగుటకు కారణం – నూనెను పీల్చుట – కార్యము. కోపమనే దీపము వెలుగుచున్నను కార్యమును సాధించుటకై నూనె వంటి స్నేహజలములు లేవు. దీపము వెలుగు చుండగా నూనె ఎట్లు లేకుండ పోవునో ప్రశ్న రూపమున్నది. కోపి స్నేహపూర్ణ చోటు [పేమ లభించిన కార్యము సాధించుకొన్నచో మన్మథదీపము ఎలికొలదుల వలెనుండు (స్నేహము) [పేమ తగ్గిపోదని జవాబు చెప్పుకొనవలసిన.]

36. అసంభవాలంకారము:— అట్లు జరుగునని యెన్నరి కైనను ఊహింప శక్యముకాని కార్యము జరిగినట్లు వర్ణించినచో అసంభవాలంకారము.

ఉ. ఒక గొల్లపిల్ల వాడి పిల్లు గోపన్నగరి పెట్టుడు చుర్వ్వ డసుకొనునా ?

[ఇట్టిదనుకు ఎవ్వరుచేకూర్చి, సంభవమునకు మిక్కిలి దూరమైనది యగు కార్యము గోచరింపచేసినది. అందువల కీర్తి కొంచెము సొంపుగా ఆసంభవము. ఇట్టి ఆసంభవ కార్యమును సంభవమనయ్యెనని వర్ణించుటచే అసంభవాలంకారమయ్యెను.

అసంభవము సంభవ మెట్లగును ? అను [పశ్నకాదుగా బాలుడు అవతార పురుషుడు సీతామోహనుడని గహనుడు వగు శ్రీ మనోవిజ్ఞుడే యగుట అట్లొవర్చగలిగె నని జవాబు చెప్పుకొన వగును.]

37. అసంగత్యలంకారము:— ఇది మూడు విధములు.

(1) కారణ మొక చోట నుండగా గార్య మొక చోట గలిగినట్లు వర్ణించుట మొదటి అసంగతి యగును.

ఉ. దుష్టులం రాజుచెవి కొందుకగా భృత్యజనంబు బాధపడుచున్నారు.

[చెవికొందుకుట అను కారణము రాజునందు జరుగగా బాధపడుట అను కార్యము భృత్యజనులయందు జరిగెనని వర్ణించినందున అసంగతి యయ్యెను. కారణ మున్నచోట కార్యము పుట్టక వేఱుచోట పుట్టుట ఎట్లు సంభవించునను [పశ్నరూపమున దుష్టులు అను పదమునకు కొండెగాండ్రు రాజుయొక్క చెవిలో భృత్యజనుల్ని చాడీలు చెప్పుట అర్థము జవాబుగా చెప్పుకొనవలెను.]

(2) ఒకచోటఁ జేయఁదగినపని మఱొకచోటఁ జేసినట్లు చెప్పినచో రెండవ యసంగతి యగును.

ఉ. ఓ! కాంతా! కరములందుఁ దాల్పఁదగిన కంకణములను కన్నులందుఁ ధరింతువేల?

[కంకణములను చేతులందు ధరింపఁదగునేగాని కన్నులయందు ధరింపఁదగుపని కాదు. అయినను ఆ విధముగాఁజెప్పినట్లు చెప్పఁబడుటచే నసంగతి యయ్యెను. అనియట్లు సంభవించని ప్రశ్న రూపముగా కంకణములను వేఱు అవయవమున ధరించుటలాంటి అసంభవాభిప్రాయము తీసికొని జవాబు చెప్పుకొనవలెను.]

(3) ఒక కార్యమును జేయఁబూని తెచ్చినగుర్తును కార్యాంతరమును జేసినట్లు చెప్పినచో మూఁడవ యసంగతి యగును.

ఉ. దానవారిని మనస్సున నిలుపఁదలఁచి యతిథిఁ గాంచి వారిని పూజింపఁ.

[మనస్సున నిలుపఁదలఁచినదియుఁ దానవారియే, విడిచిపెట్టఁబడునది గాఁబట్టి వారిని విముక్తులఁగాఁజేయుము బరిగించినట్లు వర్ణింపఁబడినందున నసంగతి యయ్యెను. ఇట్లు చెప్పుటకు కారణము నకు సంభవించిన పెట్లు? అని ప్రశ్న రూపముగా (దానవ + అతిథి=దానవారి) అనుటఁ జేసి దానవనియు, (దాన + వారి) దానము ఇచ్చినపుడు ధారాపూర్వకముగా జలమును విడిచిపెట్టుట పద్ధతి చెప్పుకొన్నచో అన్వయముగూడ కుదురును. దానప్రతిగ్రహీతను విష్ణువుగా భావించి దానజలము చేతిలో విడిచెనని భావము.]

లక్ష. విషమాలంకారము:- ఇది అననురూప ఘటనారూపము, నిరూప కార్యోత్పత్తి రూపము, అనిష్టావాప్తి రూపము లని మూఁడు విధములు.

(1) అననురూప ఘటనారూప విషమాలంకారము:— అననురూపము లైనవానికి ఘటన చెప్పఁబడినేని విషమాలంకార మగును.

ఉ. దిరిసెనపూవులకే కోమలమైన శరీరముగల యీ సుకుమారి కెక్కడ? మన్మథ జ్వరపరితాప మెక్కడ?

[మిక్కిలి మృదువైన శరీరముగల స్త్రీకిని, దుర్భర మదనజ్వరతాపమునకును ఘటన వర్ణింపఁబడెను గావ అననురూప ఘటనారూప విషమాలంకార మయ్యెను. స్త్రీశరీరము అతిసుకుమారము. మన్మథజ్వరము దుర్భరవేదనాభరితము. రెండును అననురూపములు.]

(2) నిరూప కార్యోత్పత్తిరూప విషమాలంకారము:— కారణ విరుద్ధమైన కార్యము ఉత్పత్తి యైనట్లు వర్ణించినచో నిరూప కార్యోత్పత్తిరూప విషమాలంకార మగును.

ఉ. ఓ రాజా! నల్లని కత్తి తెల్లని కీర్తి నీనుచున్నది.

[నల్లని కత్తి నల్లని కీర్తినే ఇచ్చుచుండినన్న నిరూపకార్యోత్పత్తి కాకుండెడిది. అట్లుగాక నల్లని కత్తినుండి తెల్లని కీర్తి కలుగుట నిరూపకార్యోత్పత్తి కాన విషమాలంకారమైనది.]

(3) అనిష్టావాప్తిరూప విషమాలంకారము:— ఇష్టకార్యసిద్ధికై యత్నించినప్పుడు ఇష్టసిద్ధి కలుగకపోవుటకాక అనిష్టముకూడ ప్రాప్తించినట్లు చెప్పినచో అనిష్టావాప్తిరూప విషమాలంకార మగును.

ఉ. ఎలుక భక్ష్యములబుట్ట యనుకొని పామున్న పెట్టెను గొఱికి పాముచేఁ గినఁబడెను.

[ఇచ్చట ఎలుక ఆహారము నిమిత్తము పెట్టెను గొఱికెను. అందు ఇష్టసిద్ధి కలుగక పోఁగాఁ దన ప్రాణములుకూడఁ గోల్పోయెను. ఇష్టసిద్ధికి మాలు అనిష్టసిద్ధికూడ ప్రాప్తించినందున అనిష్టావాప్తిరూపవిషమాలంకార మయ్యెను.]

39. సమాలంకారము:—ఇది మూఁడు విధములు (1) అనురూప వర్ణనరూపము (2) కారణసారూప్య వర్ణనరూపము (3) అక్లేశ కార్యసిద్ధి వర్ణనరూపము.

ఉ. ఓ లక్ష్మీ! ఏట జనించిన నీవు ఏచాందస్థిత సహజుడీ కంటా!

[నీవమ్మ నీవంటివారిని కొంటారి నీవు ఏచాందస్థితముతో [illegible] కంటా! ఏమనవచ్చు నీ [illegible] (విష్ణువులను) [illegible] నీవు [illegible]. ఈ చుట్టిన నీవు నీమీద ఈ పలుపున ఆపద్ధతిని [illegible] ! [illegible] గారణకొర్యములకు పొంతన్యము చెప్పబడియున్నాడ [illegible] సమాలంకారము.]

(3) అప్రస్తుతవిశేషణ రూపసమాలంకారము.—ప్రస్తుతవిశేషణ సారంపను పేరు సుందరముగా నిర్ణయించుటకు ఉప్పొసగు ఇట్టి సమాలంకారమును మనము.

ఉ. ఓ రాజా! బాలులలో [illegible] నీవు [illegible] [illegible] కొనియెదవు గదా!

[ఇందు బాలులలోనున్న (వీరులను) పొందుటకు [illegible] [illegible] రాజన్యులను [illegible] వారిని చేసి. [illegible] పరిపోషణమునకై వారిని కోరియుండగా వారలు మీ లభించవని చెప్పెను. [illegible] సిద్ధి ఎట్లయ్యునని ప్రశ్నరూపంగా రాజద్వారమున రాజన్యులు [illegible] స్నేహపూర్వక హారణంబమునట్టిది, అటుపై కార్యసిద్ధిక ఆవశ్యకత [illegible] భంగమును వహించును.]

40. చిత్రాలంకారము:— ఒక ఫలమును గోరి దానికి విరుద్ధమైన యత్నము చేయఁబడినని చిత్రాలంకార మగును.

ఉ. సుజనుఁడు బొన్నత్యమును బొందఁగోరి సద్గుణము వహించుఁ.

[ఇచట సుజనుఁడు కోరినది బొన్నత్యము; యత్నము సద్గుణ. ప్రయత్నమునకు విరుద్ధమయిన ఫలమేకీఁంచినట్లు వర్ణింపఁబడినందున చిత్రాలంకారము.]

41. అధికాలంకారము:— (1) విస్తారమైన ఆధారమునకుఁ జు నాధేయ మునకు అధిక్యము చెప్పినచో నధికాలంకార మగును.

ఉ. ఓ రాజా! బ్రహ్మాండములను బుడగలవలె తాల్చిన యీమహాజలమువంటి నీ గుణము లిమిడికున్నవి.

[ఇందు బ్రహ్మాండములను బుడగలవలె తాల్చిన జలమని చెప్పుటచే ఆధారమైన జలము చాలవిశాలమైనదని బోధపడును. అందు నీ గుణజాల మిమిడిపోలేదని చెప్పుటచే ఆధేయమయిన గుణసమూహమునకు ఆధారమగు ఆధిక్యము చెప్పఁబడినందున ఆధికాలంకార మయ్యెను.]

(2) నిష్పాద్యమగు అర్థాభేదమునకన్న ఆధారమునందు ఆధేయ సంబంధము చేసినచో రెండవ యుత్ప్రేక్షాలంకార మగును.

ఉ. ఓ నగరాజా! నీ కాంతులకు మబ్బులు విచ్చిపోయి చుక్కలు పుట్టుచోట బాలసూర్యుడు ఉదయించుచున్నాడు.

[ఇట్లు నగరాజు మొదలగు ఆధారములకు మబ్బులు మొదలగు ఆధేయములకు ప్రాపక సంబంధ నిష్పాద్యమగు అర్థాభేదమునకన్న ఆధారమునందు ఆధేయ సంబంధము చేసినందున ఇది రెండవ ఉత్ప్రేక్షాలంకార మగుచున్నది.]

12. అల్పాలంకారము:—అల్పమైన అధేయమునకంటె ఆధారము అల్పత్వమును ఇష్టుల్ వర్ణించినచో అల్పాలంకార మగును.

ఉ. ఘన్యు డీ నాయకుడు పుణ్యకర్ణంబిరవు జనులు వ్రయ్యలు.

[ఘనుడు నాయకుడు ఆధేయము. చేయు ఆధారము. ప్రాపక ఘనుపలమివ మొదలగు మూడు సంబంధములలో ప్రాపకత్వ సంబంధమున చేయు కంటెను నాయకుడు గొప్పవాడగుటచే ప్రాపక సంబంధమున నాయకుడు ఆధేయమును చేయు ఆధారమును అగుచున్నవి. ఇట్లు ఆధేయము (నాయకుడు) కంటె ఆధారము (చేయు) మహత్త్వశాలియగుటచే ఇది అల్పాలంకార మగుచున్నది.]

13. అన్యోన్యాలంకారము:—రంగువస్తువులకు అన్యోన్యోపకారము కీలుచుపన్నట్లు వర్ణించినచో అన్యోన్యాలంకార మగును.

ఉ. 1. కొలనులోపలి కిరణమున్, గిరిమీది నగణనయము శోభన మొందుచున్నది.
2. రాత్రికి చంద్రుడు శోభిల్లుచున్నాడు; చంద్రునికి రాత్రి శోభిల్లుచున్నది.

[పై వాక్యములలో మొదటిదానియందు గగనకిరణములు జలరాశివలన శోభిల్లుచున్నట్లు చెప్పబడినది. ఆ రీతి రెండవవాక్యమునందు రాత్రివలన చంద్రుడును, చంద్రునివలన రాత్రియు వెలయుచున్నట్లు వర్ణింపబడినందున ఇది అన్యోన్యాలంకార మగుచున్నది.]

14. విశేషాలంకారము:—ఇది మూడువిధములు :

(1) ఆధార రహితాధేయరూపము (2) ఏకానేక గోచరత్వ వర్ణనరూపము (3) అశక్యక్రియాంతర విరోధివర్ణనరూపము.

(1) ఆధారరహితాధేయరూపము :— ప్రసిద్ధమగు ఆశ్రయమును లేకున్నను ఆశ్రయిని వర్ణించుట.

[అవడంగా ఆధారములేని ఆధేయమునుచెప్పి కార్యము కలుగుచున్నట్లు వర్ణించుట మొదటివిశేషము.]

ఉ. సూర్యుఁడు దిగ్వనించిన ఆతని కిరణజాలము గాత్రియందు (వీపుపై) చీఁకటిని వెడలించుచున్నది.

[ఇచ్చట ఆధేయము సూర్యకిరణజాలము. ఆధారము సూర్యుఁడు. ప్రపంచాధారమైన సూర్యుఁడు లేకపోయినను ఆధేయమగు కిరణసమూహమును ఉండి తీరును (చీకట్లు కలుగుట) చేయుచున్నట్లు వర్ణించడమున్నది. ఇట్లు ఆధారమును లేదని నిరూపించుటను వ్యతిరేకాలంకారమందురు. సూర్యుఁడు లేడని నిరూపించుటను వ్యతిరేకాలంకారమందురు. సూర్యుఁడు అస్తమించినపుడు ఈ లోజనమును అన్నియుండగుంచి విశ్రమించుట [ప్రసిద్ధము.]

(2) ఏకాసేకి సోచనత్వ వర్ణనరూపము:—ఒకే వస్తువు వీరి కాలమున అనేక స్థలములయం దున్నట్లు వర్ణించబడినచో రెండవ విశేషము.

ఉ. 1. ఈశుఁడు సముద్రమందును, ఆకాశమందును, భూమియందును, అగ్నియందును, దిశలయందును, పాతాళలోకమందు అన్ని చోటులందుఁ గలఁడు.

2. వాత్సల్యములాలు లోపలను, వెలుపలను, ఎగుటను, వెనుకను, ఇంటియేలో అంతటను గాన వచ్చుచున్నది.

[పై మొదటి వాక్యమాలో ఈశుఁడును, రెండవ వాక్యమున వాత్సల్యములను అన్నిచోటులందుఁ గానపచ్చినట్లు వర్ణింపబడినందున ఏకాసేకి సోచనత్వవర్ణనమనెడి విశేషాలంకారమయ్యెను.]

(3) అశక్యశక్యార్థాంతర విశ్రుతినర్ణన రూపము:— అల్ప ప్రయత్నముచే అసాధ్యస్వాంతరము ప్రాప్తించినట్లు వర్ణింపబడినచో మూఁడవ విశేషమగును.

ఉ. ఓ రాజా! నిన్ను జూచుచున్న వాకు కల్పవృక్షదర్శనభాగ్యము కలిగినది.

[ఇచ్చట యాచకుఁడు రాజును జూచుట అనెడు అల్పప్రయత్నముచే అశక్యమగు కల్పవృక్షదర్శనభాగ్యమును లభించినట్లు వర్ణింపబడినందున మూఁడవ విశేషము.

శ్లోకాలను దీర్ఘపటలో కల్పవృక్షముతో సమానుఁడుగాన రాజును జూచినచో కల్పవృక్షమును జూచినట్లే యగునని అనుమానవృత్తి చేసికొనవలెను.]

46. వ్యాఘాతాలంకారము:— ఇది రెండు విధములు :

(1) కార్యవ్యతిఘాతకారిత్వక్రియ. (2) కారణనిబద్ధకార్యవిరోధక్రియ.

(1) తథాకార్యతథాకారిత్వ క్రియ:— ఒక కార్యమునకు సాధనమగు వస్తువు తద్విరుద్ధకార్యమునకు సాధనమైనట్లు చెప్పఁబడెనేని మొదటి వ్యాఘాతమగును.

ఉ. లోకానందకరములైన పుష్పములతో మన్మథుఁడు లోకములను బాధించుచున్నాఁడు.

[ప్రజల యానందమునకు సాధనమయిన పుష్పములను సాధనముగాఁ జేసికొని (తద్విరుద్ధఫలితము) ప్రజలను బాధపెట్టుచున్నట్లు వర్ణింపఁబడెనుగాన నిచ్చట వ్యాఘాత మయ్యెను.]

(2) సౌకర్యవిబద్ధకార్యవిరోధి క్రియ:— ఏ సాధనముచే నొక కార్యము నిశ్చయింపఁబడునో ఆ సాధనముచేతనే దానికి విరుద్ధమైన కార్యము సులభముగా సమర్థింపఁబడినచో రెండవ వ్యాఘాత మగును.

ఉ. ఓ బాలకా! పిన్నవాఁడ వగు నిన్ను రాజ్యమున నిల్పెదను.
తండ్రీ! బాలుఁడ నగు నన్ను రాజ్యమున నిలుపవలదని వేఁడుకొందును.

[ఇచ్చట తండ్రి కొడుకును పడుచువాఁడను కారణముచే రాజ్యమున నిలుపఁదలఁపఁగా, అనుభవము చాలని పడుచువాఁడను అనెడు హేతువుచేతనే విరుద్ధకార్యమగు రాజ్యానర్హతను సులభముగా సాధించినట్లు చెప్పఁబడినందున రెండవ వ్యాఘాత మయ్యెను.]

46. కారణమాలాలంకారము:—ఉత్తరోత్తరములకు వరుసగా పూర్వపూర్వములు కారణములయినట్లు గాని, పూర్వపూర్వములకు ఉత్తరోత్తరములు కారణములయినట్లుగాని రచనచేసినచో కారణమాల యగును.

ఉ. నీతిచే ధనము, ధనముచే దానము, దానముచే కీర్తి, కీర్తిచే స్వర్గము కలుగును.

[ఇందు పూర్వమైన నీతి ఉత్తరమైన ధనమునకును, పూర్వమైన ధనము ఉత్తరమైన దానమునకును, పూర్వమైన దానము ఉత్తరమైన కీర్తికిని, పూర్వమైన కీర్తి ఉత్తరమైన స్వర్గమునకును కారణములైనవి. ఉత్తరోత్తరములకుఁ బూర్వ పూర్వములు వరుసగా కారణము లయినందున మొదటి కారణమాలాలంకార మయ్యెను.]

ఉ. నరకము పాపముచేతను, పాపము దారిద్ర్యముచేతను, దారిద్ర్యము అదానదోషముచేతను సంభవించునుగాన దానకీలుఁడవు కమ్ము.

[ఇందు ఉత్తరవస్తువైన పాపము పూర్వవస్తువైన నరకమునకును, ఉత్తరవస్తువైన దారిద్ర్యము పూర్వవస్తువైన పాపమునకును, ఉత్తరవస్తువైన దుఃఖము పూర్వవస్తువైన దారిద్ర్యమునకును కారణమయినవిగా వర్ణింపబడినవి. ఇవి దానికి కొంచెము చొప్పున కారణములుగా పుష్పమాలలోని పుష్పములవలెఁ గూర్చబడెను గాన రెండవ పాదాంతాలంకారమందుఁ జేర్చితిని.]

47. ఏకావళ్యలంకారము:—ఉత్తరోత్తర పదమునకు పూర్వపూర్వ పదము విశేషణమగునట్లుగాఁ గాని, పూర్వపూర్వపదమునకు ఉత్తరోత్తరపదము విశేషణమగునట్లుగాఁగాని చెప్పినచో ఏకావళి యగును.

ఉ. ఆ గాఢా కన్నులు నల్లిన కన్నులు, కన్నులు బాహుపుల వ్యాపించినవి. బాహువులు మోకొళ్ళవఱకు ప్రవేశించినవి.

[ఇందు 'కన్నులు' పూర్వము. 'ఆగ్ని విస్తారములు' ఉత్తరము. పూర్వమునకు ఉత్తరము విశేషణమయ్యెను; 'కన్నులు' విశేష్యము, 'బాహువులవఱకు వ్యాపించినవి' విశేషణము. 'బాహువులు' విశేష్యము, 'మోకొళ్ళవఱకు ప్రవేశించినవి'యను పదములు విశేషణము. ఈ విధముగా పూర్వపూర్వ పదమునకు ఉత్తరోత్తర పదము విశేషణమగుచు వచ్చెను గాన ఏకావళ్యలంకార మయ్యెను.]

48. మాలాదీపకాలంకారము:— దీపకాలంకారమును, ఏకావళ్యలంకారమును ఒక్కచోఁగలిపిచెప్పినచో మాలాదీపక మగును.

ఉ. మన్మథుఁ డా కాంతిహృదయమునందును ఆ కాంతిహృదయము వీహృద యమునందును వసించెను.

[ఇందు వసించెనను క్రియ యొక్కటే స్త్రీ పురుష చిత్తములయందుఁ జెప్పఁబడుటచే దీపకమయ్యెను. ఉత్తరోత్తరము పూర్వపూర్వమునకు విశేషణమగుటచే ఏకావళియు నయ్యెను. రెండు అలంకారము లిందు పుట్టినందున దీనిని మాలాదీపక మనఁబగును.]

49. సారాలంకారము:—పూర్వ పూర్వమునకంటె ఉత్తరోత్తరము గొప్పదైనట్లు వర్ణింపఁబడినచో సారాలంకారమగును.

ఉ. తేనె మధురము; చానికంటె సన్నుతము మధురము; చానికంటెఁ గవి వాక్కు మధురము.

ఉ. నూతికంటె బావి గొప్పది. బావికంటె ప్రతువు గొప్పది. ప్రతువుకంటె సుతుఁడు గొప్పవాఁడు. సుతునికంటె సత్యభాష్యము గొప్పది.

[పై ఉదాహరణ వాక్యములలోని 1. లోకె, అమృతము, కవినాహ్వ్యలు. 2. నాయి, రాని. క్రమంపు, మనుజుడు, సత్యవాహ్వ్య అనువానిలో పూర్వ పూర్వమున కంటె మరి తర్వాత తర్వాతనున గుణోత్కృష్టము వర్ణింపబడెనుగాన సారాలంకారమయ్యెను.]

50. యథాసంఖ్యాలంకారము:— క్రమసంఖ్యగలవానిని వరుసగా క్రమసంఖ్యవానితో నన్వయము పొందునట్లు చెప్పినచో యథాసంఖ్య మగును.

ఉ. ఓ రాజా! నీవు పుణ్యులను, మిత్రులను, శత్రులను లోపింపుము, భూమింపుము, విడిచింపుము.

[ఇందు యథాసంఖ్యముగా క్రమమునన్వయించి ముందటి మొదటిదానితోను (పుణ్యులను లోపింపుము), రెండవది రెండవదానితోడను (మిత్రులను భూమింపుము), మూడవది మూడవదానితోను (శత్రులను విడిచింపుము) అన్వయమునట్లు వర్ణింపబడెను గాన యథాసంఖ్య మయినది. క్రమోన్వయము కలుగుటనుబట్టి దీనిని క్రమాలంకార మనగాగూడదు విలువపెచ్చునని కొంద రందురు.]

51. పర్యాయాలంకారము:—ఇది రెండు తెఱంగులు. (1) ఏకానేకాశ్రయరూపము (2) అనేకైకాశ్రయరూపము.

(1) ఏకానేకాశ్రయ రూపము:— ఒకవస్తువునకు క్రమముగా నానేకాధానములను వర్ణించుచో (ఒకటి క్రమక్రమముగా నెక్కి యుంటని ఆశ్రయించినట్లు చెప్పినచో) మొదటి పర్యాయ మగును.

ఉ. ఆ మానుని ముఖకాంతి కమలమును వీడి చంద్రుని ఆశ్రయించినది.

[ముఖము నాశ్రయించియున్న ముఖకాంతి పగలు పద్మమును నాశ్రయించినది. రాత్రి వనితయొక్క ముఖకాంతి పద్మమును విడిచిపెట్టినదని చెప్పుటచే పద్మములు మరుచుచున్నవని భావము. పద్మమును వీడి చంద్రు నాశ్రయించుటచే అంతకుఁ బూర్వము అనగా పగలు ప్రకాశించునని నాయర్థము ప్రకాశించెనని చెప్పబడెను. వనితాముఖ కాంతికి మొదట పద్మాశ్రయము, పిమ్మట పద్మము, అటు పిమ్మట చంద్రుడను ఆధానములుండుటఁ జెప్పబడినది. అనఁగా ఒక్క ముఖకాంతికి పెక్కు ఆశ్రయములు చెప్పఁబడినందున పర్యాయాలంకార మయ్యెను.]

(2) అనేకైకాశ్రయ రూపము:— ఒక వస్తువునే పర్యాయమున అనేక వస్తువు లాశ్రయించినట్లు వర్ణించినచో నది రెండవ పర్యాయాలంకార మగును.

ఉ. చెనకిన ప్రవాహ మున్నచోట నిప్పు దీసుకతిన్నె కాసనమ్మచున్నది

[ఇందు ఆధారమయిన ఒక స్థలమునందే పూర్వము ప్రవాహము ఉండుటయు, కాలక్రమమున నచ్చట ఇసుకతిన్నె ఏర్పడుటయు చెప్పుటచేత ఒక ఆధారమునందు కాలభేదముచే అనేకాధేయము లున్నట్లు బోధయయ్యెను గాన రెండవ పర్యాయాలంకార మగును.]

52. పరివృత్త్యలంకారము:— కొలఁది వస్తువు నిచ్చి గొప్ప వస్తువును బుచ్చుకొనుట గాని, గొప్పవస్తువు నిచ్చి కొద్ది వస్తువును బుచ్చుకొనుటగాని వర్ణింపఁబడినచోఁ బరివృత్తి యగును ఒక్కొక్కచోట సమవస్తువు నిచ్చి వినిమయముగా సమవస్తువును గ్రహించుటయుఁ బరివృత్తి యగును.

(1) కొలఁది వస్తువునిచ్చి గొప్పవస్తువును బుచ్చుకొనుట మొదటి పరివృత్తి యగును.

ఉ. రాజు తానొక్క బాణమును విడిచి శత్రురాజుల యనంతరాజ్య సంపదలను గ్రహించుచున్నాఁడు.

[ఇచ్చట రాజు బాణమనెడు అల్పవస్తువు నిచ్చి శత్రురాజుల యపారసంపదను గొనెనని చెప్పుటచే మొదటి పరివృత్తి యయ్యెను.]

(2) గొప్పవస్తువు నిచ్చి కొద్దివస్తువును గ్రహించుట రెండవ పరివృత్తి యగును.

ఉ. వేఁటకై పోయిన రాజు దప్పిక నివారించుకొనుటకై హారమిచ్చి బోయల వద్ద పండ్లు, జలములు గ్రహించెను.

[ఇందు అమూల్యమైన హారమిచ్చి ఆహారాదికమును (గొప్పవస్తువు నిచ్చి కొద్ది విలువగల వస్తువును) గ్రహించినట్లు చెప్పఁబడెను గాన రెండవ పరివృత్తి యయ్యెను.]

(3) సమానవస్తువునిచ్చి అంతేవిలువగలవస్తువును గ్రహించినట్లు చెప్పినచో మూడవ పరివృత్తి యగును.

ఉ. హరిణాక్షి తన కటాక్షమును ప్రసాదించి ప్రియుని హృదయమును గ్రహించెను.

[నాయికయొక్క కటాక్షమున కెంత విలువగలచో ప్రియుని హృదయమునకును అంతయే విలువగలదగుట సమవస్తువుల వినిమయగ్రహణము చెప్పఁబడెనుగాన మూడవ పరివృత్తియయ్యెను. పైవస్తువులు ఇచ్చి పుచ్చుకొనుట యెట్లుసంభవించునని శంకరాగా నాయిక నాయకునిపై గడగంటిచూపును బ్రసరింపఁజేసినతోడనే. నాయకుని హృదయము నాయికకు వశమయ్యెనని తలఁపనగును.]

53. పరిసంఖ్యాలంకారము:— ఒక వస్తువు నొకచోట విధించి వేఱొక్కచోట నిషేధించినయెడల పరిసంఖ్య యగును.

ఉ. స్నేహక్షయము దీపములయందుఁ గలుగవలెనే కాని కామినులచిత్తములందుఁ గూడదు.

[ఇచ్చట స్నేహక్షయము (చమురు తగ్గుట) దీపములయందే గలుగవలెనని విధించి స్నేహక్షయము (ప్రేమ తగ్గుట) కామినుల చిత్తమునఁ గలుగరాదను నిషేధము చెప్పఁబడినందున పరిసంఖ్యాలంకార మయ్యెను.]

54. వికల్పాలంకారము:— సమానబలముకల రెండు విరోధ కార్యములలో నొకదానిని మాత్రమే చేయవలెనని చెప్పుట వికల్పాలంకారము.

[ఒకపని చేసినచో రెండవపని చేయుట సంభవించనప్పుడును రెండు పనులకు పూర్తివిరోధమున్నప్పుడును ఆరెండింటిలో నేదోయొక పనినే చేయనగునని చెప్పుట వికల్పము = అది కొనిచో నిది యను భావము స్ఫురించును.]

ఉ. ఓ రాజా! నీవు శిరస్సునుగాని, ధనుస్సునుగాని వంచి శత్రున కభిముఖముగాఁ బొమ్ము.

[ఇచ్చట తలవంచుట, విల్లువంచుట అను రెండు కార్యములును తుల్యబలము కలవి. ప్రకృతమున రెండును సమప్రాధాన్యము కలిగియున్నవి. తలవంచినచో విల్లువంచుటకును, విల్లువంచినచో తలవంచుటకును వీలులేని పరస్పరవిరోధ కార్యములై యున్నవి. (సంధి కొడంబడఁదలఁచినచో తలవంచుము. లేదా పోరుచేయఁదలఁచినచో విల్లువంచుము.) వీనిలో నేదోయొకటిచేయుమని వికల్పమును జెప్పుటచే వికల్పాలంకారమయ్యెను.]

55 సముచ్చయాలంకారము:— ఇది రెండు విధములు.

(1) పరస్పర విరోధములేని కార్యములు ఏకకాలమందు జరిగినట్లు వర్ణించుచో సముచ్చయ మనఁదగును.

ఉ. ఓ రాజా! యుద్ధరంగమున నీ శత్రువులు నొచ్చియు, విచ్చియుఁ, జచ్చియుఁ బెక్కుగతులు పొందిరి.

ఉ. ఓ రాజా! నీ వైరులు నీచేఁ దరుమఁబడి పరుగిడుదురు. వెనుఁదిరిగి చూతురు. జారి పడుదురు.

[పై వానిలో మొదటివాక్యమున నొచ్చుట, విచ్చుట, చచ్చుటయను కార్యములును, రెండవ వాక్యమున పరుగిడుట, వెనుదిరిగిచూచుట, జారిపడుట అను కార్యములును ఏకకాలమునందే సంప్రాప్తమయినట్లు వర్ణింపఁబడినందున సముచ్చయాలంకారమయ్యెను.]

(2) ఒక కార్యమునకు ఒక్క-కారణమే చాలియున్నను అనేక కారణములను జెప్పినచో రెండవ సముచ్చయ మగును.

ఉ. ఆతని గర్వమునకు రూపమును, కులమును, యౌవనమును, ధనమును, విద్యయు కారణములైనవి.

[పైవానిలో గర్వమను కార్యమునకు పైనఁ జెప్పఁబడినవానిలో ఒక్కొక్క కారణమే చాలియుండఁగా రూపము, కులము, యౌవనము, ధనము, విద్య అను పెక్కు కారణములు చెప్పినందున సముచ్చయాలంకార మయ్యెను.]

56. కారకదీపాలంకారము:— ఒకే కర్త పెక్కు క్రియలతో అన్వయించినట్లు వర్ణింపఁబడినచో కారకదీపాలంకార మగును.

ఉ. పాంథుఁడు పోవును. మరల వచ్చును. చూచును. నిట్టూర్పు పుచ్చును.

[పైవాక్యమున కర్తయగు పాంథుఁడు అనెడుపదము పోవుట, తిరిగివచ్చుట, చూచుట, నిట్టూర్పుపుచ్చుట అను పెక్కు క్రియలతో అన్వయించెను గాన కారకదీపాలంకారమయ్యెను. పోవుట, వచ్చుట, చూచుట, నిట్టూర్పువిడుచుట అనెడు పనులన్నియు నేకకాలమున జరుగలేదుగాన సముచ్చయాలంకారము కాదనుట.]

57. సమాధ్యలంకారము:—ఒక కారణముచే కార్యారంభమగుచున్నను వేఱొక కారణమువలన నా కార్యమునకు సౌలభ్య మేర్పడునట్లు చెప్పినచో సమాధ్యలంకార మగును.

ఉ. జారస్త్రీ ప్రియుని గలిసికొనఁగోరినది. సూర్యుఁ డస్తమించెను.

[ప్రియురాలికి నాయకుని సంకేతస్థలమునకుఁ బోవలెనను కోరిక మాత్రమే యుదయించెను. సూర్యుఁడు అస్తమించవలెననియుఁ, జీఁకటిపడవలెననియు నాయిక కోరలేదు. ఆమెకోరిక ప్రియుని గలిసికొనుటకై చేయు కార్యారంభమునకు చాలియున్నను అంతలో సూర్యుడస్తమయముకాఁగా చీఁకటిపడుట అను కారణాంతరము కాకతాళీయముగా నేర్పడి ప్రియుని గలిసికొనుట యను కార్యమునకు సౌకర్యము కలిగించునట్లు వర్ణింపఁబడెను గాన సమాధ్యలంకార మయ్యెను.]

58. ప్రత్యనీకాలంకారము:—బలవంతుఁడగు వైరిని జయింపలేక యతని పక్షమువారికిఁ బరాభవము చేసినట్లు వర్ణించినచోఁ బ్రత్యనీలంకార మగును.

ఉ. నల్లగలువ తన్ను మించిన కన్నులను గెలువఁజాలక చెంతనుచు గ్రిందుపఱచెను.

[ఇందుఁగలువ తన్ను జయించిన కన్నులపై ప్రతీకారము చేయఁజాలక వాని ననుసరించియుండు చెవులను గ్రిందుపఱచెననఁగా నేమన ఇట్లు జవాబు చెప్పుకొనవలెను. ప్రజలు పుష్పములను చెవులయందుఁ దాల్చుట ఆచారము. ఇచ్చట కలువలు చెవులను గ్రిందుపఱచెననఁగా చెవులపైఁదాల్చుటచే కలువలకు దిగువను చెవులున్నవని భావము. శత్రువుపై అనీకమును (సైన్యమును) బంపఁజాలనివాఁడు శత్రువు మిత్రునకు పరాభవముచేసి శత్రువును పరాభవించినట్లే సంతుష్టిపడుట ప్రత్యనీకము కాన ప్రత్యనీకాలంకారమగును.]

59. కావ్యార్థాపత్త్యలంకారము:— ఒక యుత్కృష్టవస్తువే సాధింపఁబడుచున్నప్పుడు తక్కువవస్తువు సాధింపఁబడుట యేమంత గొప్ప యని వర్ణించినచోఁ గావ్యార్థాపత్తి యగును.

ఉ. ఓ ప్రేయసీ! నీముఖముచే నా చంద్రుఁడే జయింపఁబడుచుండఁగాఁ బద్మములమాట వేఱుగఁ జెప్పవలెనా?

[ఆ చంద్రుఁడు అనఁగాఁ బద్మములను ముకుళింపజేసిన చంద్రుఁడు అనిభావము జయింపరాని చంద్రుఁడే జయింపఁబడఁగా అంతకంటెఁ దక్కువ వగు పద్మములు జయింపఁబడునని వేఱుగా జెప్పనక్కఱలేదు. మిక్కిలి సులభముగా జయింపఁబడుననుట. ఇచ్చట దండాపూపికాన్యాయముచే పద్మజయమును ప్రయోజనము సిద్ధించుచున్నది. ఎలుక దండెమును గొఱికినదని చెప్పినపుడు దానికి గట్టియున్న అప్పమును సైతము ఎలుకయే తినియుండునని చెప్పకయే బోధమగుటచేఁ గావ్యార్థాపత్తి యగును.]

60. కావ్యలింగాలంకారము:— సమర్థింపవలసిన యర్థమునకు సాధనమును జెప్పి సమర్థించితిమేనిఁ గావ్యలింగ మగును.

ఉ. ఓయీ! మదనా! నేను నిన్ను జయింపఁగలను. నా చిత్తమున ఫాలాక్షుఁడున్నాఁడు.

[దుస్సాధమయిన మన్మథజయ మెట్లుచేయఁగలవని ప్రశ్నింతువేమో, పూర్వము నిన్ను తన మూడవనేత్రముచేఁ గాల్చివేసిన ఫాలాక్షుఁడు నా హృదయమున నున్నాఁడని సమర్థింపవలసిన మన్మథజయమునకు సాధనముచెప్పి సమర్థింపఁబడినది గాన కావ్యలింగ మయ్యెను.]

61. అర్థాంతరన్యాసాలంకారము:— ఇది రెండువిధములు.

(1) ప్రస్తుతమయిన విశేషమును సమర్థించుటకై యప్రస్తుతమయిన సామాన్యమును జెప్పినచో మొదటి అర్థాంతరన్యాసమగును.

ఉ. ఆంజనేయుఁడు వారిధిని దాఁటెను. మహాత్ములకు దుష్కరమన్నది లేదు గదా!

[ఆంజనేయుఁడు సముద్రమును దాటుట ప్రస్తుతమైన విశేషము, దానిని సమర్థించుటకై 'మహాత్ములు చేయఁజాలని పని లేదుగదా' అన్న సామాన్య వాక్యము చెప్పఁబడెను గాన అర్థాంతరన్యాస మయ్యెను.]

(2) సామాన్యమును జెప్పి విశేషముచే సమర్థించుట రెండవ యర్థాంతరన్యాస మగును.

ఉ. మహాత్ములను జేరిన యల్పులును గౌరవింపఁబడుదురు. పూలతోఁగూడి యుండుటవలన దారముకూడ తలపైఁ దాల్పఁబడుచున్నది.

[గొప్పవస్తువుతోఁగూడిన యల్పవస్తువునకు గౌరవము కలుగుననుట సామాన్య విషయము. అల్పవస్తువగు దారము యోగ్యలక్షణములుగల పుష్పములతోఁగూడి తలపైఁ దాల్పఁబడుచున్నదను విశేషాంశముచే సమర్థింపఁబడినందున రెండవ యర్థాంతరన్యాసాలంకార మయ్యెను.

62. వికస్వరాలంకారము:— ఒక విశేషమును జెప్పి దానిని సామాన్యముచే సమర్థించియుఁ జాలదను నసంతృప్తికలిగి మఱి యొక విశేషమును ఉపమాన మూలమునఁగాని, యర్థాంతర న్యాసమూలమునఁగాని చెప్పుట వికస్వరమగును.

ఉ. 1. లెక్కకు నిక్కిలి రత్నములు పుట్టుచోటగు హిమాలయమునకు మంచు సౌందర్యఘాతుకము కాదు. చంద్రకిరణములందుఁ గళంకమువోలెఁ బెక్కుగుణములున్నచోట నొక దోషము కానరాదుగదా!

2. గుణనిధియగు నా రాజు నెవ్వరును జయింపలేరు. మహాత్ములు సముద్రమువలె నసాధ్యులు సుమా!

[పైవాక్యములలోఁ బెక్కురత్నములకు ఆకరమైన హిమాలయమునకు మంచు శోభను తగ్గించఁజాలదు అనునదియు, గుణనిధియగు రాజును ఎవ్వరును జయింపఁ జాలరను వాక్యమును (రెండును) విశేషవిషయములు. అవి (1) గుణసమూహమునందు ఒకదోషము కానరాదను సామాన్యవిషయముచేతను, (2) మహాత్ము లసాధ్యులను సామాన్యముచేతను సమర్థింపఁబడినవి. అట్టి సామాన్యములు చాలవను నసంతృప్తితో ఉపమాన మూలకముగ (1) చంద్రకిరణములయందుఁ గళంకము లీనమై యుండుననియు, (2) సముద్రమువలె నసాధ్యులనియు నుపమాన రూపమైన విశేషములచేఁ దిరిగి సాధింపఁ బడినవి. అట్లేల చేయవలసివచ్చెననఁగా: పెక్కు గుణములనడుమ నొక దోషమున్నను గన్పింపదను సామాన్యవిషయమును, మహాత్ము లసాధ్యులను సామాన్యవిషయమును బుద్ధిగోచరములు కాకపోవచ్చునని శంకించి (1) చంద్రకిరణములందు మచ్చవలె (2) అసాధ్యమైన సముద్రమువలె అను వేఱు విశేషములను ఉపమానరీతిగాఁ జెప్పి సమర్థింపఁబడినది గాన వికస్వరమయ్యెను.]

63. ప్రౌఢోక్త్యలంకారము:— ఒక కార్యముయొక్క— యుత్కర్ష కొఱకు హేతువు కానిదానియందు హేతుత్వమును వర్ణించుట ప్రౌఢోక్తియగును.

ఉ. కాంతరిరోజసులు యమునానదీతీర తమాల లతికలవలె నల్లగా నున్నవి.

[తమాలవృక్షము అనగా జీడగటి నెట్టు. అదిస్వభావముచేతనే నల్లగానుండును. నల్లనైన ఉదకమునకల యమునానదీతీరమును మొలచినదగుట ఇంకను నల్లగా నుండెనని చెప్పినాడు. చీడకటి నెట్టుయొక్క— నలుపునకు కారణము కొనకున్నను యమునాతీరస్థత్వము కారణముగా గల్పించుటచే ప్రౌఢోక్తి యయ్యెను.]

64. సంభావనాలంకారము:— ప్రకృత కార్యసిద్ధి కొఱకు ఈ రీతిగ నున్న చో నది యట్లగునని యూహించుట సంభావనయగును. (సంభావన = ఊహ)

ఉ. ఓ రాజా! వర్ణించువాడు ఆదిశేషుడగుచో నీగుణములను పూర్తిగా వర్ణింపగలిగి యుండును.

[ప్రకృతకార్యమైన అసంఖ్యాక గుణవర్ణనల పూర్తిని సామాన్యుడు చాలనంగుచు ఆదిశేషు డేమన్నను తెన వీ యు నుభయులతో వర్ణింపగలిగి యుండు నని భావించినందున సంభావన యయ్యెను.]

65. మిథ్యాధ్యవసిత్యలంకారము:—మిథ్యయగు నొకవిషయమును సాధించుటకై వేరొక మిథ్యార్థమును గల్పించుట మిథ్యాధ్యవసితి యనంబడును. (మిథ్య = బొంకు)

ఉ. వంధ్యాపుత్రుండు గగనకుసుమములను చాల్చుచో వేశ్యను వశ్యనుగా జేసితి నెను.

[వంధ్యకు పుత్రుండట్లు కలుగునుకి ఆకాశపుష్పమునకే మిథ్యయనగా వానిమాల యెట్లు మిథ్యగాకుండునుకి దానిని తొల్చుటయు మిథ్యయే. వెలయాలికి వలపులేకున్యము. ఆది యున్నదు వశ్యకాకేరదని నిరూపించుటకై కవి ఆకాశకుసుమ మాలా ధారణము సాధనముగా జెప్పినాడు. సారాంశ మేమనగా ఆకాశకుసుమమాలా ధారణము మిథ్యయే. వేశ్యను వశ్యనుగా జేసికొనుటయు మిథ్యయే యని తేలును. మిథ్యను సాధించుటకై వేరొక మిథ్యార్థము గల్పింపబడినది గాన నిది మిథ్యాధ్యవసిత్యలంకార మయ్యెను.]

66. లలితాలంకారము:—ప్రస్తుతమైన విశేష్యమున దాని కనురూప వృత్తాంతమును వర్ణింపక ప్రతిబింబమైన యొక యప్రస్తుత వృత్తాంతమును వర్ణించినచో లలితాలంకార మగును.

ఉ. ఆ కాంత నీరుపోయినపిదప గట్టువేయఁ దలఁచుచున్నది.

[సైవాక్యము నాయికనుగూర్చి యామె చెలికత్తె పలికినదిగా నున్నది. నాయిక తన్ను బ్రతిమాలవచ్చిన నాయకుని దిరస్కరించి యాతఁడుపోయి మఱియొక కాంతయం దాసక్తుఁడైనపిదప దూతికద్వారా స్రార్థించి తిరిగి రప్పించుకొనఁ జూచుచున్న దను ప్రస్తుతమును వర్ణింపక దానికి ప్రతిబింబమైన గతజలసేతుబంధన వృత్తాంతమును వర్ణించి నందున లలితాలంకార మయ్యెను.]

67. ప్రహర్షణాలంకారము:—ఇది మూఁడు విధములు.

(1) ప్రయత్నము లేకయే హర్షప్రదమైన యర్థము సిద్ధించినట్లు వర్ణించినచోఁ బ్రహర్షణ మగును

ఉ. ఒక దూతికను నాయికయొద్దకుఁ బంపఁగోరి నాయకుఁడు ధ్యానించు చుండఁగా నా దూతికయే తనయొద్దకు నాయికచేఁ బంపఁబడెను.

[నాయికయొద్దకు ఒకానొక సరిచితియగు దూతికను బంపఁదలఁచి నాయకుఁడు ధ్యానించుచుండెను. ఇంతలో దైవవశమున ప్రయత్నములేకయే నాయికచే నా దూతికయే తనయొద్దకుఁ బంపఁబడుటచేఁ గోరిక సిద్ధించెను గాన ప్రహర్షణాలంకార మయ్యెను.]

(2) కోరినదానికంటె నధికముగఁ గార్యసిద్ధియైనట్లు వర్ణింపఁ బడుచో రెండవ ప్రహర్షణ మగును.

ఉ. వెలుతురుకై దీప మెగఁద్రోసినంతనే సూర్యోదయ మయ్యెను.

[ఇచ్చట వస్తుప్రకాశనమునకై దీప మెగఁద్రోయఁగా దీపముకంటె అధికమైన వెలుతురునిచ్చు సూర్యుఁడు దైవవశమున ఉదయించెనని చెప్పుటచేత రెండవ ప్రహర్షణ మయ్యెను.]

(3) ఫలసిద్ధికై యత్నముచేయుచుండఁగనే ఫలము లభించెనని చెప్పినచో మూఁడవ ప్రహర్షణమగును.

ఉ. అతఁడు నిధ్యంజనౌషధీమూలమును ద్రవ్వుచుండఁగాఁ బెన్నిధియే దొరకెను.

[ఇచ్చట ఫలమైననిధిని సాధించునది అంజనము. అంజనసిద్ధికొఱకు ఓషధియొక్క వేరుత్రవ్వుట యత్నము. అట్టియత్న చేయుచుండఁగానే నిధిదొరకుట అనెడు ఫలము లభించెనుగాన మూఁడవ ప్రహర్షణ మయ్యెను.]

68. విషాదనాలంకారము:— ఇష్టసిద్ధికొఱకు యత్నము చేయుచుండఁగా దైవవశమున అనిషము ప్రాప్తించుట విషాదన మగును.

ఉ. చమురుపోసి దీపము నెగసనఁద్రోయ యత్నింపఁగా దీప మాఱిపోయెను.

[దీపము నెగసనఁ ద్రోచి యెక్కువ వెలుతురు కలుగఁజేయ యత్నింపఁగా చమురుచే వత్తి తడిసి దీప మాఱిపోవుటయేగాక, అంతకు ముందున్న వెలుతురుకూడ పోయి అనిష్ట ప్రాప్తియైనట్లు వర్ణింపఁబడెను గాన విషాదనాలంకార మయ్యెను.]

69. ఉల్లాసాలంకారము:—ఇది నాలుగు విధములు.

(1) ఒకరి గుణముచేత వేఱొకరికి గుణము ప్రాప్తించినట్లు వర్ణించుట మొదటి యుల్లాసము.

ఉ. ఆ సాధ్వి తనజలములందు స్నానముచేసి తన్ను బవిత్రచరిత్రనుగాఁ జేయునని గంగానది అశించుచున్నది.

[ఇచ్చట పతివ్రతయొక్క గుణమహిమచే గంగకుఁ బవిత్రతాగుణము కలుగునని చెప్పఁబడినందున మొదటి యుల్లాసమయ్యెను.]

(2) ఒకరి దోషముచే వేఱొక్కరికి దోషము సంక్రమించినట్లు వర్ణించుట రెండవ యుల్లాస మగును.

ఉ. ఓ రాజా! అరణ్యమార్గములందు నడిచెడు నీ శత్రుకాంతలు తమ స్తనములయందుంచిన కాఠిన్యమును తమ చరణములందుంచినందులకు బ్రహ్మను దూషింతురు.

[ఇచ్చట రాజు యుద్ధయాత్రలు చేసినప్పుడు వైరికాంతలు అడవులుపట్టి పాఱిపోవలసివచ్చెను. స్త్రీల పాదములు సహజముగాఁ గోమలములై యుండును. కాన వారు "ఓయీ! విధాతా! మా పలాయమునకు అనుకూలమగునట్లు పాదములయందుఁ గాఠిన్యము ఉంచక అక్కఱమాలిన స్తనములయందుఁ గాఠిన్యమొసంగితివి. ఛీ! నీకు ఔచిత్యజ్ఞానము లేదుగదా" అని నిందింతురని భావము తమ చరణములయందుఁ గాఠిన్యము సృజింపలేదనెడి దోషముచేత బ్రహ్మకు ఔచిత్యమునుబట్టి సృజించెడు జ్ఞానము లేదనెడి దోషము వర్ణింపఁబడెను గాన రెండవ యుల్లాస మయ్యెను.]

(3) ఒకరి గుణముచేత దోషము కలుగుట మూఁడవ యుల్లాస మగును.

ఉ. వితరణశాలి యగు సజ్జనుని బొందకుండుట ధనముయొక్క అభాగ్యము కాని సజ్జనునిదోషము కాదు.

[ఇచ్చట ధనము సుజనుల నాశ్రయించినయంతట వాని అభాగ్య [illegible] సుజనుని దోషము కాదని చెప్పబడినది. గుణవంతులగు సుజనుల నాశ్రయించిన యభాగ్యదోషము ధనముదేయని చెప్పబడినది గాన మూఁడవయుల్లాస మయ్యెను.]

(4) ఒకరి దోషముచేత వేఱొకనికి గుణము కలుగునట్లు వర్ణించుటో నాల్గవ యుల్లాస మగును.

ఉ. ఆ దుష్టభూపాలుఁడు సేవకులను జంపనుండుటయే వారికిఁ బ్రమాదకరమైనది.

[ఇచ్చట రాజునందుగల క్రూరత్వ దోషముచే సేవకులను జంపుట వారి ప్రాణములు దక్కినప్పటికూడ ఒక గుణముగానే చెప్పబడినది. ఇట్లు దోషముచే గుణము కలిగినట్లు వర్ణింపఁబడినది గాన నాల్గవ యుల్లాసాలంకారమయ్యెను.]

70. అవజ్ఞాలంకారము:—ఇది రెండు విధములు.

(1) ఒక వస్తువుయొక్క- గుణముచే వేఱొక వస్తువునకు గుణము కలుగనియెడల మొదటి అవజ్ఞాలంకార మగును. అట్టి వస్తువు యోగ్యతను పొందినను అధికఫలములు రాలేదని చెప్పుట.

ఉ. బొక్కిన సముద్రమున మునిగినను గుండెనిటినే ప్రహ్లాదుఁడన్నది.

[ఆధార జలసమృద్ధమైన సముద్రము నాశ్రయించినను బొక్కినను లాల్పు మరిమాఱుఁగుల జలమే లభించెనని చెప్పుటచే మొదటి అవజ్ఞ యగుచున్నది. సముద్రము అసారజలమును కలిగి యుండుట గుణము. దానిగుణము బొక్కినను రాదేను.]

(2) ఒక వస్తుప్రయోక్త- దోషముచే వేఱొక వస్తుప్రయుక్తి దోషము కలుగనియెడల రెండవ అవజ్ఞాలంకార మగును.

ఉ. తామరలు ముడుచుకొన్నంత మాత్రమునఁ బూర్ణిమా చంద్రునకు హాని యేమి?

[ఇచ్చట తామరలు ముడుచుకొనిపోవుట వాని దోషము. అట్టి దోషముచేతనఁ బూర్ణచంద్రున కేదోషము కలుగలేదు గాన రెండవ యవజ్ఞాలంకార మయ్యెను.]

71. అనుజ్ఞాలంకారము:—దోషమునందు గుణమును జూచి అట్టి దోషమే కావలయునని కోరినచో ననుజ్ఞాలంకార మగును.

ఉ. ఆపదలందు దేవుని స్మరింతును. మాకు సతతము ఆపదలే కలుగుఁగాక.

[కష్టములు కలుగుట దోషము. అట్టి దోషమున దేవుని స్మరించుట యనెడు గుణము కలదుగాన ఎల్లప్పుడు ఆపదలు ఉండవలెనని కోరఁబడెను గాన అనుజ్ఞాలంకార మయ్యెను.]

72. లేశాలంకారము:—అనుకూల్యమునుబట్టి దోషమును గుణముగాఁ జెప్పినను, ప్రాతికూల్యమునుబట్టి గుణమును దోషముగాఁ జెప్పినను లేశాలంకార మగును.

ఉ. నీ చిలుకో! స్వేచ్ఛగా విహరించెడు పుణ్యులన్నటికిన్ నిను పుట్టఁ బుట్టఁగు కొనుటకు హేతువు నీ మాట వాఁడ్రి ఫలము గదా!

[ప్రస్తుతానికి సుఖమునవాఁడ్రి అని చేసిన పోషణము దోషము. ఒక్క దోషమాత్రమే ఫలితముగా ఎంచుటకు స్వేచ్ఛావిహారాదిగుణము అనుకూలముగా వర్ణింపఁబడినది. చిలుక మధురవాక్కు లాడుటకు గుణమేయయ్యు దానికి ఫలితముగా పంజరబంధనము దోషము చెప్పఁబడినది. ప్రతివిధముగా నుదాహరణవాక్యమునందు దోషమునకుగుణమును, గుణము దోషమును వచ్చుటచే లేశాలంకారము మయ్యెను.]

73. ముద్రాలంకారము:— ప్రకృతార్థముల నిచ్చు పదములచేతనే ప్రకృతమైనట్టి సూచ్యార్థసూచనమును వర్ణించుచో ముద్రాలంకార మగును.

ఉ. ఆటవెలఁదిగీత మందంబుగాఁ జేసె। మృదుపదాళితోడ మచ్చుపట్టఁ.
(ఆటవెలఁది = భోజ్య, ఆటవెలఁది యను గీతపద్యము)

ఆటవెలఁది (భోజ్య) మృదుపదములతో (సొంటను) గీతమును (మిఠాయిని) అందముగాఁ జేసినది. అనఁగా భోజ్యము చిక్కనిపదములతోఁగూడిన పొటసొడి మిఠాయిగా జేసినది ప్రకృతార్థమును జెప్పుచూ పదములచేతనే ప్రకృతముగాని సూచింపఁబడిన ఆటవెలఁది యనెడి గీతపద్యమును మృదుపదములచే మెత్తకిలుంగుపట్లు అందముగా రచించి వర్ణించుటచే సూచనకుఁడా చెప్పఁబడెను గాన నిది ముద్రాలంకారమని యెఱుఁగవలయును.

74. రత్నావళ్యలంకారము:— వరుసను దప్పింపఁ బ్రకృతార్థములను గూర్చినచో రత్నావళ్యలంకార మగును.

ఉ. ఓరాజా! నీవు చతురాననుఁడవు; పురుషోత్తముఁడవు; సర్వజ్ఞుఁడవు.

[చతురాననుఁడవు = చతుర్ముఖుఁడైన బ్రహ్మ, పురుషోత్తముఁడవు = పురుషులలో నుత్తముఁడవు = విష్ణువు; సర్వజ్ఞుఁడవు = సర్వమును దెలిసినవాఁడవు = శివుఁడు.) చతురుఁడైన బ్రహ్మ, పురుషులలో శ్రేష్ఠుఁడవు, సర్వము దెలిసినవాఁడవు అని వర్ణనలు చ్చి పదములచేతనే ప్రముఖుఁడైన బ్రహ్మ విష్ణు మహేశ్వరు లనెడి ప్రకృతార్థము నిర్దేశింపఁబడినందున రత్నావళ్యలంకారమయ్యెను.]

75. తద్గుణాలంకారము:— స్వగుణములను విడచి యన్యగుణమును గ్రహించుట తద్గుణ మగును.

ఉ. ఓ కాంతా ! నీ పెదవియొక్క కాంతిచే ముక్కు ముత్యము పద్మరాగమ
యగుచున్నది.

[ఇచ్చట ముక్కునకుఁ బెట్టుకొన్న ముత్యము తన తెలుపును వీడి అన్యమైన పెదవియొక్క గుణమైన రక్తిమను పొందినట్లు వర్ణింపఁబడినందునఁ దద్గుణాలంకారమయ్యెను.]

76. పూర్వరూపాలంకారము:—తన గుణమును విడిచి యన్యగుణమును గ్రహించిన వస్తువుమరల తన గుణమును స్వీకరించినట్లు వర్ణించుచోఁ బూర్వరూపాలంకార మగును.

ఉ. ఓ రాజా ! శివుని కంఠకాంతిచే నల్లఁబడిన శేషుఁడు మరల నీ శుద్ధకీర్తిచే దెల్లపడుచున్నాఁడు.

[ఇచ్చట శేషుఁడు తన (తెలుపును) గుణమును విడచి శివుని కంఠనీలము (అన్యగుణమును) పొందినవాఁడై తిరిగి రాజుయొక్క యశఃకాంతిచే ధవళమును (తన గుణమును) పొందినట్లు చెప్పఁబడినందున పూర్వరూప మయినది.]

77. అతద్గుణాలంకారము:—ఇతరవస్తు సంసర్గమున్నను దానిగుణము సంక్రమింపకుండుట యతద్గుణ మనఁబడును.

[ఇతరవస్తువుయొక్క గుణమును పొందఁదగిన కారణ ముండియుఁ బొందనట్లు వర్ణించుట యని యర్థము.]

ఉ. ఓ రాజా ! నీకీర్తియొక్క తెల్లదనముచే శివునికంఠమైనను దెల్లనగునుగాని నీవైరుల యపకీర్తి తెలుపు గాదు.

[ఇచ్చట రాజుయొక్క తెల్లనికీర్తిని జేరి శత్రురాజుల దుష్కీర్తి తెల్లపడదగియున్నట్లు, తద్గుణమును పొందనట్లు వర్ణించినందున నతద్గుణమయ్యెను.]

ఉ. ఓ ప్రియా ! రాగభరితమైన నా హృదయమున నీవు చిరకాలమున్నప్పటికి రక్తుఁడవు కాలేదు.

[ఎఱ్ఱనివస్తువుయొక్క పూర్తి సంపర్కమున్నవాఁడు ఎఱ్ఱనివాఁడు కావలసి యుండెను. (రాగము = ఎఱుపు, అనురాగము) అట్లుగాక రాగసహితమైన చిత్తమున చాలకాలము ఉన్నను రక్తుఁడు కాలేదని (తద్గుణమును స్వీకరింపలేదని) చెప్పఁబడెను గాన అతద్గుణాలంకార మయ్యెను. నిన్ను చాల కాలమునుండి ప్రేమించుచున్నను నాపై నీ కనురాగము కలుగలేదని భావము.]

78. అనుగుణాలంకారము:— పూర్వము స్వభావసిద్ధముగాఁ గలిగియున్న గుణమునకు మఱియొక వస్తువుయొక్క సంసర్గమువలన గుణాధిక్యము కలిగినట్లు వర్ణించుట అనుగుణాలంకార మగును.

ఉ. చెప్పులకుఁ జెట్లుకొన్న నల్లకలువలు కోమని కటాక్ష నిరీక్షణములచే మఱియొక నల్లఁబడినవి.

[ఇచ్చట చెప్పులఁగుఁదాల్చిన కలువలు స్వభావసిద్ధముగా నల్లనివై యున్నవి. అట్టి నీలము వానికి ఆమె కడకంటి చూపుల సంసర్గమువలన, కోమని వేఁటినాన్నిధ్యము వలన, ఎఱ్ఱఁదనపు కలిగినట్లు వర్ణింపఁబడిన గాన అనుగుణాలంకార మయ్యెను.]

79. మీలితాలంకారము:—పరస్పరము సోలికగలిగియుండుటచే భేదము తెలియరానియున్నచో మీలితాలంకార మగును.

ఉ. ఆ కోమలియొక్క— పాపజాబిమ్బముల చిరుఁదములందు లత్తుకపూఁత కోనవచ్చుట లేదు.

[ఇచ్చట పాదములకుఁదును, లత్తుకపూఁతియందును ఆగుణగుణము సామాన్యధర్మము. పాదములను స్వభావసిద్ధముగా నెఱుపుగుణము కలిగియుండుటచేతను వానికిఁ బూయఁబడిన లత్తుకపూఁత ఎఱ్ఱఁగానేయుండుటచేతను ఎఱుపులో నెఱుపు గలసిపోయి భేదము వీమాత్రము తెలియఁబడుట లేదని చెప్పఁబడినందున మీలితమయ్యెను.]

(మీలిత మనుట = కలిసిపోవుట.)

80. సామాన్యాలంకారము:— సమానధర్మములగల రెండు వస్తువులలో నేది యేవస్తువో తెలిసికొనఁదగిన భేదము లేనట్లు చెప్పఁబడినచో సామాన్యాలంకార మగును.

ఉ. తామరపూలకును బ్రబోధించిన యుగపల మొగములు తెలియరాకున్నవి.

[ఇచ్చట వస్తులక్షణాది సమానధర్మమునుబట్టి ఉపమానమైన తామరపూలకును, ఉపమేయమానులయిన మొగములకును భేదము కానరాలేదని చెప్పినందున సామాన్య మయ్యెను.]

[పైఁజెప్పఁబడిన మీలితాలంకారమునకును దీనికిని భేదము కొంచెముగా మాత్రమే కానవచ్చును. అంగు ఒక వస్తుసంసర్గముచే రెండవవస్తువుకు భేదము తెలియరానిదగుట మీలితము. ఇంగు వస్తువులు వేర్వేఱుగా గానవచ్చుచున్నను సామ్యకల్పనముచే నేది యేవస్తువో తెలియరానట్లు వర్ణింపఁబడును.]

81. తన్మీలితాలంకారము:—రెండు వస్తువులకు సామ్యమువలన భేదము లేకున్నను కారణాంతరములచే భేదమున్నట్లు వర్ణించినచో నున్మీలిత మగును.

ఉ. ఓరాజా! నీ కీర్తియందునుండిగల హిమగిరిని దేవతలు శైత్యముచేనే స్తుతింతురు.

[జగమంతట నిండియున్న రాజయొక్క తెల్లనికీర్తిచే సమస్తవస్తుజాలము తెల్లపడుటచే హిమవత్పర్వతము పోల్చ శక్యముకాదయ్యెను. ప్రపంచము తెల్లనైనది. హిమగిరి తెల్లనిది. రెండు వస్తుజాలమును యుట్టిచూచి అందు శైత్యము లేమిచేఁబట్టి

హిమగిరి కొదనియు, చల్లనిదే హిమాద్రియనియు గుప్తసంజ్ఞలతోనిరి. ధాత్వర్థము (తెల్లదనము) అనెడు సమానధర్మమున్నను హిమాద్రియందు మాత్రమే వైశిష్ట్యము ఉండుట యనెడు భేదము చెప్పబడెనుగాన ఉన్మీలితాలంకారమగును.]

82. **విశేషాలంకారము:**— సమానధర్మములగు రెండు వస్తువులలోనో గొండొక కారణమున విశేషమున్నట్లు వర్ణించినచో విశేషాలంకార మగును.

ఉ. పద్మాకరమున నోలలాడు కమలములు, స్త్రీలముఖములు చంద్రోదయమున కొడగానే తెలియబడెను.

[రాత్రిభాగమున రెండింటిలో సమానధర్మము కలవగుట వీనిముఖమో వీని కమలమో తెలియకపోయెను. చంద్రోదయము కొడగానే పద్మములు ముకుళించుటయు, ముఖము లెప్పటియట్ల వికాసముతో నుండుటయు అనెడు విశేషము (చంద్రోదయమనెడు కారణముచే) కల్గెనుగాన విశేషాలంకారమగును.]

83. **గూఢోత్తరాలంకారము:**— ఒక రడిగిన ప్రశ్నకు అభిప్రాయ గర్భితమగు జవాబు చెప్పినచో గూఢోత్తర మగును.

ఉ. ప్ర. ఓ రమణీ! ఈ నది నిక్కడ దాటవచ్చునా?

జ. ఓ పాంథుడా! ఇచ్చట గాను. ప్రబ్బపాదయున్నచోటికిం బొమ్ము. నే నచ్చట జూపెదను.

[ఇచ్చట నది యే స్థలమున దాటవచ్చునని బాటసారి యడుగగా మన సంగమాసుహాలస్థలము ప్రబ్బపాద యను నభిప్రాయము గర్భితమగునట్లుగా ప్రబ్బపాదవద్ద దాటవచ్చునని జవాబిచ్చినట్లు వర్ణింపబడెనుగాన గూఢోత్తరమయ్యెను.]

84. **చిత్రోత్తరాలంకారము:**— ఇది రెండువిధములు.

(1) ఒక రడిగిన ప్రశ్నకు ఆ ప్రశ్నరూప వాక్యముచేతనే జవాబు చెప్పినట్లు వర్ణించుట ప్రశ్నాభినోత్తరరూప చిత్రాలంకార మగును.

ఉ. ప్ర. నాతి! దూరమే యిల్లు? అడుగు లాఁతె. (ఓ కాంతా! ఇల్లు దూరమున ఉన్నదా? కాళ్లు కాలుచున్నవి.)

జ. నాతిదూరమే యిల్లు. అడుగులాఁతె. (ఇల్లు మిక్కిలిదూరము కాదు. ఆఱుఅడుగుల దూరమే.)

[ఇందు ప్రశ్నగా నిచ్చిన వాక్యమే జవాబుగా నియ్యఁబడెను.]

ఉ. ప్ర. ఎడ్డిశున కెళ్ళంబగు (శివునకు వాహనము ఏది?)

జ. ఎడ్డిశున్న కెళ్ళంబగు (శివునకు ఎద్దు వాహనము.)

(2) భిన్నవిషయములుగల రెండు ప్రశ్నలకు ఒక్క– వాక్యము (పదము) చేతనే జవాబు చెప్పినట్లు వర్ణించుచో ఉత్తరాంతరా భిన్న త్తిరరూప చిత్రో త్తరాలంకార మగును.

ఉ. ప్ర. గైతులు సర్వదా జేసిని గోరుదురు? }
ప్ర. తిములనును నుండు దేతోడగొలుకును? } జవాబు – పంటన్.

[పై రెండు వాక్యములకు సమాధానమైన పంటన్ అను పదమునకు ఫలసాయమును, దంతిమూలో అను నర్థములతో జవాబు చెప్పుకొన నగును.]

ఉ. ప్ర. పార్వతి దేహకాంతి యట్టిది? }
ప్ర. ఇంటిక ముఖ్యాంగి మెట్టిది? } జవాబు – కప్పు.

[పై వాక్యములకు జవాబైన కప్పునకు (1) నలుపనియు (2) ఇంటి పైకప్పు అనియు సమాధానములు చెప్పుకొన నగును.]

ఉ. ప్ర. సోమగూజి స్వర్గమున కెవ్వతెను గవయఁగోరునుా? }
ప్ర. మంగళకావ్యములందు స్తంధినుల కేమి కట్టగురుా? } జవాబు-రంధను.

[పై వాక్యములకు సమాధానముగా నియ్యఁబడిన రంధను అను పదమునకు ఒకొ కొక దేవతోకి శేష్య యనియు, అరటిచెట్టనియు అర్థములు చెప్పుకొన్నచో జవాబు పరిపోవును.]

85. సూత్మాలంకారము:— నేత్రాద్యవయవ చేష్టలచే దవ యభిప్రాయను దెలిపిన యొకరికిఁ దనయభిప్రాయమును దిరిగి చేష్టలచేసినే దెల్లడించుట సూత్మాలంకార మగును.

ఉ. కామునకు డొక సుందరిపై సాభిప్రాయమైన చూడ్కి– పతిపఁగా నామె తన సీమంతమణిని కుములచే మాటుపఱచెను.

[ఇచ్చట కామునకుఁ డొకఁడు తనను గవయఁ గోరుచున్నట్లు వాని సాభిప్రాయ వీక్షణము వల్ల కామిని గ్రహించినది. సూర్యా స్తమయమునకుఁబిమ్మట చీఁకటి యావరిం చును గాన అది సంకేతకాలమని నాయకునితో జెప్పఁదలఁచి తన తలపైనున్న మణిని కుములచే గప్పి నటించెను మణి సూర్యుఁడనియు, కుములు చీఁకటియనియు సూర్యకాంతిని గప్పి చీఁకటి యావరించినవెనుక అనుకూలమగునని చెప్పఁదలఁచి కామిని తన యభి మతమును పై చేష్టచే సూచించెనని వర్ణించుటచే సూత్మాలంకార మయ్యెను.]

86. పిహితాలంకారము:— పరుని వ్యాపారమును వానిలక్షణము లను బట్టి తెలిసికొని మాటలచేఁ గాక సాభిప్రాయమగు చేష్టచేఁ దాని నటించినట్లు తెలుపుట పిహితాలంకార మగును.

ఉ. ధర్త ప్రాకృతకామున నింటికిరాఁగానే భయంభయుఁడై భార్య చూచుచేనను.

[ఇచ్చట భర్త రాత్రియంతయుఁ బరస్త్రీతోఁ గ్రీడించి వచ్చెనని వాని శరీరమందలి కుంకుమాది చిహ్నములనుబట్టి గుర్తించి ఆ విషయమును మాటలచేఁ దెలుపలేదు. పాపము రాత్రియంతయు నిద్రలేక రతిశ్రమవల్ల అలసియుంటివి గాన సుఖముగా నిద్రపొమ్మను నభిప్రాయము వెల్లడియగునట్లు ప్రక్కవేసి భర్త చేష్టితము తనకుఁ దెలిసినని చేష్టలచే వెల్లడించెను గాన పిహితాలంకార మయ్యెను.]

సూక్ష్మాలంకారమునందుఁ బరేంగితము నెఱిఁగి దానికి నాభిప్రాయ చేష్టలచే జవాబు చెప్పఁబడును. పిహితాలంకారమున నెనుటివాని రహస్యము తనకుఁ దెలిసెనని మాటలచేఁ జెప్పక చేష్టలచే వెల్లడించుట మాత్రమే యగును.

87. వ్యాజోక్త్యలంకారము:— కారణాంతరమును జెప్పి యాకార గోపనము చేయుట వ్యాజోక్తి యనబడును. (నిజమును దాచుటకై యసత్యహేతువు చెప్పుట.)

ఉ. ఓ సఖీ! గృహోద్యానమునఁ దిరుగుటచే నాదేహమునిండఁ బుప్పొడి యెట్లు పడెనో చూచితివా ?

[ఇచ్చట నొక జారస్త్రీ విటునితోఁగూడి భూమిపైఁ బొర్లాడుటవలన ఒడలిపై దుమ్మంటుకొనఁగా నా కారణమును గప్పివుచ్చి పూలతోఁటలోఁ దిరుగాడుటవలన పుష్పరజము మీఁద పడెనని కారణాంతరమును గల్పించిచెప్పి నిజమైన కారణమును మఱుఁగుపఱిచి అసత్యహేతువును గల్పించి చెప్పినందున వ్యాజోక్తి యయ్యెను.]

88. గూఢోక్త్యలంకారము:—ఒక విషయ మొకరికిఁ జెప్పఁదలఁచి యిరుగు పొరుగువారికిఁ దెలియకుండునట్లు పరునిగూర్చి సంబోధించి నిగూఢముగాఁ బల్కుట.

ఉ. ఓ వృషభమా! క్షేత్రపతి వచ్చుచున్నాఁడు. ఈ క్షేత్రమును విడిచి త్వరిగాఁ బొమ్ము.

[ఇచ్చట పొలములో పరకాంతతోఁ గ్రీడించుచున్న పురుషునిగూర్చి కావలికాచుచున్న మాతిక పల్కిన పల్కు లివి. సమీపముననే పరుల పొలములో మేయుచున్న ఒక యెద్దునుగూర్చి చెప్పుచున్నట్లున్న యీ మాతికయొక్క హెచ్చరిక నాయకుని నిమిత్తమే యైయున్నది. (క్షేత్రపతి = పొలము యజమాని, జారిణి యొక్క భర్త. క్షేత్రము = పొలము, భార్య). ఓ వృషభమా! పొలము యజమాని వచ్చుచున్నాఁడు గాన పొమ్మని హెచ్చరించినట్లు పైకిఁ గానవచ్చును. ఓయీ! నీవు భోగించుచున్న విటకత్తెయొక్క భర్త వచ్చుచున్నాఁడు గాన శీఘ్రమే వెడలిపొమ్మని గూఢముగాఁ జెప్పెను గాన గూఢోక్త్యలంకార మయ్యెను.]

89. యుక్త్యలంకారము:—మర్మమును మఱుఁగుపఱచుటకై యొకానొక క్రియచే భ్రాంతికలుగఁజేసి వచించుట యుక్తియనఁబడును.

ఉ. నాయకుని చిత్తరువును వ్రాయుచున్న ప్రియురాలు పరస్త్రీ రాఁగానే యాతని హస్తమునఁ జెఱుకువిల్లు లిఖించెను.

[నాయిక తన ప్రియుని ప్రతిమను జిత్రించుచుండఁగా నొక క్రొత్త యామె వచ్చి చూచుట తటస్థించెను. తన రహస్యము బయటపడునేమో యని వెంటనే చేతిలో పుష్పధనుస్సు వ్రాసి మన్మథుఁ డనుకొనునట్లు చేసెను. పైవిధముగాఁ దన యనురాగమును గుప్తముచేయుటకై చెఱుకువిల్లు వ్రాయుట అనెడు క్రియచే వంచించెనుగాన యుక్త్యలంకారమయ్యెను]

90. వివృతోక్త్యలంకారము :—శేషచే గుప్తమైన గూఢార్థమును కవి బయల్పఱచెనేని వివృతోక్తి యనఁబడును.

ఉ. "ఓ వృషభమా ! పరక్షేత్రమును వేగ విడచి పొమ్ము" అని చెలికాఁడు తన సఖునకు సూచనగాఁ జెప్పెను.

[ఇచ్చట పరక్షేత్రమును విడువుము అను చోటఁగల శ్లేషగుప్తమయిన గూఢార్థమును కవి సూచనగాఁ జెప్పెను. సూచనగాఁ జెప్పిననుటచే లోనిగుట్టు వెల్లడియగుచున్నదిగాన వివృతోక్తి యయ్యెను.]

91. లోకోక్త్యలంకారము:— లోకోక్తుల నమర్చి విషయమును జెప్పినచో లోకోక్త్యలంకార మగును.

ఉ. సభలో నసభ్యముగా మాట్లాడినచో చకారపుగుడులు సిద్ధమగును.

(చకారపుగుడులు = చివాట్లు, చీకొట్టుటలు)

[పైవాక్యమున విషయమును లోకోక్తితో నమర్చి చెప్పెనుగాన లోకోక్తి యయ్యెను.]

ఉ. మంచిపనులు చేయునప్పుడు మీన మేషాలు లెక్కపెట్టరాదు.

(మంచిచెడ్డల విచారమునకై వృథాకాలయాపనము చేయరాదనుట.)

92. ఛేకోక్త్యలంకారము:— లోకోక్తి నర్థాంతరగర్భిత మగునట్లుగాఁగూర్చి వర్ణించినచో ఛేకోక్తియ గును. (లోకోక్తికి వేఱొకరీతిగా నర్థము చెప్పుట.)

ఉ. పాముకాళ్ళు పామునకే తెలియును.

[ఈ లోకోక్తి నాయికచే బ్రియునిగూర్చి పలుకఁబడినది. ఇంగ్లీషు నీమోగుఱు వీకే లేలియనుగాని యితరులకు బోధపడదను నర్థాంతరము గర్భితమై యున్నది గావ వేకోక్తి యయ్యెను.]

93. వక్రోక్త్యలంకారము:— శ్లేషచే గాని కాకుస్వరముచే గాని యర్థాంతరమును గల్పించి వంకిరిమాట లాడినట్లు వర్ణించుట వక్రోక్తి యగును.

ఉ. ఓ కాంతా! కోపములు మాయముచున్నవి. ఇప్పుడు వసంతమగుట సుమీ!
ఓనాథా! కొయిలనోములు నోచిన నాకుఁ బుట్టినవా వేసవి మొట్టుకును?

[శ్లేషవాక్యమున నాయకుఁడు పగలనుమాటను దివాభాగమును నర్థించుచు ప్రసాదించెను. కోపములోనున్న నాయిక ఆపదమొదలు వసంతములను వేసవిమొట్టుకును గల్పించి వక్రసమాధానమిచ్చినట్లు వర్ణింపఁబడినుగాన వక్రోక్తి యయ్యెను.]

94. స్వభావోక్త్యలంకారము:— జాతిగుణాదులందలి స్వాభావికధర్మములను రసికజన మనోరంజకముగా వర్ణించుట స్వభావోక్తి యగును.

ఉ. ఆ లేడి చెవులు నిక్కించి బెదరిబెదరి చూచుచు చెంగు చెంగునఁ బరుగిడుచున్నది.

[ఇచ్చట లేడియొక్క స్వాభావికచేష్టలు యథాతథముగా వర్ణింపఁబడినుగాన స్వభావోక్త్యలంకార మయ్యెను.]

95. భావికాలంకారము:— మొనుక జరిగినవి, ముందు జరుగఁబోవునవి యిప్పుడు జరుగుచున్నట్లు వర్ణించుట భావికాలంకార మగును.

ఉ. దేవాసురయుద్ధ మిప్పుడు నా కన్నులయెదుట జరుగుచున్నది.

[చాలకాలము క్రిందటనే సురాసురయుద్ధము జరిగినప్పటికిని ఇప్పుడు జరుగుచున్నట్లు చెప్పినందున భావికాలంకార మయ్యెను.]

96. ఉదాత్తాలంకారము:— సమృద్ధిని వర్ణించినను, వర్ణ్యమునకు శౌర్యాది సంపత్సమృద్ధిని అనవాలుగాఁ జెప్పినను ఉదాత్తాలంకార మగును.

ఉ. హనుమంతుఁడు రత్నస్తంభములందుఁ బ్రాప్తములైన ప్రతిబింబములచే నావరింపఁబడియున్న రావణుని అతిక్లిష్టముగా నరింపఁగలిగెను.

[భగవద్ధ్యానము రత్నస్తంభములలో రామునిప్రతిబింబ మేమో, గాఢాంధకారమువంటి జీవుడో తాపసోత్తమునకు కన్పడుచున్నదని చెప్పుటచే వాతిని పుంపత్నిమిథ్యాధ్యాస వర్ణింపబడుటవలన ఇది భ్రాంతిమత్తా సంకీర్ణమైనది.]

ఉ. ధీరుడు రాజనీతిబలదుర్జయుడైనను రాజపుత్రుడా
ధారుడు రాజ్యభారమున కాతడు రాజకులాగ్రణీయుడా
ధారుడు రాజ్యభారమున కాతడు రాజకులాగ్రణీయుడా
ధారుడు రాజ్యభారమున కాతడు రాజకులాగ్రణీయుడా
ధారుడు రాజ్యభారమున కాతడు రాజకులాగ్రణీయుడా

[ఇట్టి రాజపుత్రుని రాజ్యభారవహనసమర్థుని గూర్చి ఉదాహరణము. ఇట్టి రాజపుత్రుల గుణాధిక్యము కొండొకచోట్ల మిక్కిలి ప్రశంసింపబడియుండుట ఉదాత్తమయ్యెను. వర్ణనము ప్రబంధస్థాయినిది. కొందరిలక్షణముల యందిది చేరదు.]

97. అత్యుక్త్యలంకారము:— అత్యద్భుతమును, మిథ్యారూపమునను శౌర్యాదార్యాది వర్ణనము అత్యుక్తి యనఁబరఁగును.

ఉ. ఓ రాజా! నీ దాతృత్వమహిమచే యాచకులు కల్పవృక్షము లగుచున్నారు.

[ఇందు రాజిచ్చిన యపరిమితధనమాచేత యాచకు లెల్లరు మహోచ్చస్థాయిలై తోరివారికెల్లఁ గొక్కులు తీర్చెడు కల్పతరుసమూహములే వోలెకొచ్చుచున్నారని వర్ణింపఁబడినది. రాజు అంతిగొప్పగా దానముఁజేయుటలేదు. యాచకులు నిజముగా కల్పవృక్షములవంటివారును గాదు. ఇచ్చట రాజాయిక్క దాతృత్వవర్ణనము అత్యద్భుతమగను, మిథ్యాధ్యాసితమగను గావఁబడుటచే నత్యుక్త్యలంకార మయ్యెను.]

98. నిరుక్త్యలంకారము:— యుగ్మికార్థముగల పదములకు అవయవార్థమువలన మతిమొగి యర్థమునుగల్పించి చెప్పినచో నిరుక్తి యగును.

ఉ. ఓ చంద్రుఁడా! మావంటివారి నిట్లు ఖేదించుచుండుటచే నీకు దోషాకరుఁడను పేరు సార్థకమే గలిగినది.

[ఇచ్చట నొక విరహిణి వెన్నెలకాఁగకుండ చాలఁజాలక చంద్రుని దూషించుచున్నది. (దోషాకరుఁడు – రాత్రిని జేయువాఁడు అను యుగ్మికార్థముచేఁ జంద్రుఁడగును) ఇట్లుగాక అవయవార్థమునుబట్టి నీవు నిజముగా దోషములకు స్థానధూరుఁడవే యను నర్థాంతరమును గల్పించి దూషించినట్లు వర్ణింపఁబడెను గాన నిరుక్త్యలంకార మయ్యెను.]

99. ప్రతిషేధాలంకారము:— చెప్పకుండఁగనే ప్రసిద్ధమయియున్న నిషేధమును అర్థాంతరగర్భితముగా తిరిగిచెప్పుట ప్రతిషేధాలంకార మగును.

ఉ. ఓ శకుని! ఇది బాణము నీవు బాదిరితో వాడిన బాణము కాదు. వాడి బాణముల యాట యిని గ్రహింపుము.

[ఇచ్చట యుద్ధము వాదము కాదన్న నిషేధము ప్రసిద్ధమే. శిష్యునికి వాదమందేగాని యుద్ధమున నేర్పు లేదను వర్థాంతరమును సూచించుటకై నిరూపించే చెప్పబడి నిషేధింపబడెనుగాన ప్రతిషేధాలంకార మయ్యెను.]

100. విధ్యలంకారము:— ఒకదానివిధి ప్రసిద్ధమైయున్నను అనర్థాంతర గర్భీకరణముచే దానిని చమత్కారజనకముగా తిరిగి విధించుట విధ్యలంకార మగును.

ఉ. వసంతకాలమునఁ బంచమస్థాయిని గానముచేసిన కోకిల కోకిల గ్రామణి.

[ఇచ్చట కోకిలయందుఁ గోకిలత్వము ప్రతిపాదించుటకై యిండఁగా వేయుఁగ కొప్పు లెందులకు? అనఁగాఁ గోకిల పంచమస్వరమున గాన మొనర్చినప్పుడే కోకిలగ్రామణి యని యర్థము చేసికొనఁదగును. అంతేకాక వసంతకాలమునఁ గోకిల కోకిల గానమును తిరిగి విధించుట. ఇట్లు విధించుటవలనఁ గోకిలయందు సర్వజన హృదయాహ్లాదకత్వము కలదను నర్థము గర్భీకృతమయి చమత్కారజనక మయ్యెను గాన విధ్యలంకార మయ్యెను.]

101. హేత్వలంకారము:— ఇది రెండు విధములు.

(1) హేతువుతో హేతుమంతమునకు సంబంధమును వర్ణించుట హేత్వలంకార మగును.

ఉ. విరహిణుల మానచ్ఛేదము చేయుటకే చంద్రుఁ డుదయించుచున్నాఁడు.

[హేతువు = కారణము, హేతుమంతము = కారణసాధ్యము = కార్యము. ఇందు హేతువైన చంద్రోదయము, దానివలనఁ గలిగెడు విరహిణీ మానచ్ఛేదము అనెడు కార్యకారణములు రెండును ఒకే వాక్యమునఁ జెప్పబడినవి. ఇచ్చట విరహిణీ మానచ్ఛేదమునకు చంద్రోదయము హేతువుగాఁ జెప్పఁబడెనుగాన హేత్వలంకార మయ్యెను.]

(2) హేతువునకును హేతుమంతమునకును అభేదము చెప్పినచో రెండవ హేత్వలంకార మయ్యెను.

ఉ. ఓ భోజరాజా! నీ కడకంటి చూపులు కవులకు లక్ష్మీవిలాసములఁ.

[హేతువు = కారణము, హేతుమంతము = కారణమువల్లఁ గలిగెడు పని. ఇచ్చట భోజరాజు జూపెక్కు కడకంటి చూపు మాత్రము చేతనే కవులకు భాగ్యమబ్బు చుండెను. కాన హేతువగు కటాక్షమునకును హేతుమంతమగు లక్ష్మీవిలాసమునకును అభేదము చెప్పఁబడి రెండవ హేత్వలంకార మయ్యెను.]

విద్యార్థికల్పతరువు

ద్వితీయ సంపుటము

కావ్య గుణదోష ప్రకరణము

కావ్యమునకు రసము జీవితము వంటిది. రసమునకు పుష్టినిచ్చునవి గుణములు. అట్టి గుణముల సులభబోధకై ముందుగా కావ్యగత దోషములు తెలుపఁబడును.

దోషములు

దోష సామాన్య లక్షణము :— కావ్య గౌరవమును జెఱచునట్టి శబ్దార్థాదులవలని లోపము దోషము.

[రసమునకు అపకర్షను గలిగించునది దోషము. కావ్యమున రసమే ప్రధానము గాన రసాపకర్షను బుట్టించు దోషము కావ్యమునొక్క అపకర్షకును కారణమగును. అనఁగా దోషము రసాపకర్షద్వారా కావ్యాపకర్షకు హేతువగును సుమీ.]

శబ్దార్థాన్వయములగు దోషములు శబ్దగతములు, అర్థగతములు అని రెండు విధములు. శబ్దగతదోషములు పదగతములనియు వాక్యగతములనియు తిరిగి రెండువిధములు. కాఁగా దోషములు (1) పదగతములు (2) వాక్యగతములు (3) అర్థగతములు అని మూఁడు విధములు.

[పదములను పొందెడు దోషములు పదగతదోషములు. వాక్యములను పొందెడు దోషములు వాక్యగతదోషములు. అర్థములను పొందెడు దోషములు అర్థగతదోషములు]

I. పదగత దోషము లప్రయుక్తాదులు పదునేడు పదగతదోషములు :
(1) అప్రయుక్తము (2) అపుష్టార్థము (3) నేయార్థము (4) అసమర్థకము (5) నిరర్థకము (6) గ్రామ్యము (7) చ్యుత సంస్కారము (8) గూఢార్థము (9) అన్యార్థము (10) ఎక్లి

లము (11) అప్రతీతము (12) అప్రయోజనము (13) కిష్టము (14) సందిగ్ధము (15) విపరీతధీప్రదము (16) అపిమృష్ట విధేయాంశము (17) పరుషము.

1. అప్రయుక్తము:—"కవులు ప్రయోగింపని పద మనంగ నప్రయుక్తమగు."

[నిఘంట్వాదులందు కనఁబడుచున్నను కవులు ప్రయోగింపనిపద మప్రయుక్తము.]

ఉ. ద్రవిణైలబిలుండల దుశ్చ్యవన మహాభోగి ఖేట సంస్తుతుఁ డనఁగన్.

[పైపాదమున విలబిలుఁడు, దుశ్చ్యవనుఁడు, ఖేటులు అను పదములకు కుబేరుఁడు, ఇంద్రుఁడు, దేవతలు అను నర్థము నిఘంటువులందున్నను కవు లెన్నడును బ్రయోగింపని పదము లగుట అప్రయుక్తము.]

2. అపుష్టార్థము:—"ఏనయఁ బ్రకృతోపయోగంబును జెందకయున్న పద మపుష్టార్థంబౌ"

[ప్రకృతమున కుపయోగింపనిది అర్థపుష్టినీయఁజాలనిది యగుపద మపుష్టార్థము.]

ఉ. తునిమెను వింశత్యర్థానను వింశత్యర్థరథునినందనుఁ డనఁగన్.

[ఇందు దశరథనందనుఁడు దశాననుని జంపెనని చెప్పఁదలఁచి వింశత్యర్థరథుని నందనుఁడు (రాముఁడు) వింశత్యర్థాననుని (రావణుని) జంపెనని ప్రస్తుతమున కుపయోగింపని డొంకతిరుగుడు మాటలచేఁ జెప్పినందున నపుష్టార్థమయ్యెను. (1) వింశత్యర్థరథుని నందనుఁడు = ఇరువదిలో సగమగు పది దిశలయందు రథగమనము గలవాని కొడుకగు రాముఁడు (2) వింశత్యర్థాననుడు = ఇరువదిలో సగమగు పదిమొగములుగల రావణుఁడు]

3. నేయార్థము:—"ఇలఁ దన సంకేతంబున నిలిపిన పద మెంచిచూడ నేయార్థంబౌ."

[తనలోఁ దా నొక యర్థమును సంకేతముగా నెంచుకొని కూర్చిన పదము నేయార్థము.]

ఉ. బలుతేనెతిండిగమి నగు నల సాగరకర్ణయాన యలక లనంగన్.

[ఇందు తుమ్మెద యనుటకు బదులు తేనెతిండి యనియు, ఏనుఁగనుటకు బదులు సాగరకర్ణమనియు వ్రాసెనుగాన నేయార్థము. సాగరమను పేరుగల మదము చెవుల యందు బుట్టును గాన ఏనుఁగునకు సాగరకర్ణమని కవి పేరు పెట్టుకొని యిట్లు వ్రాసెను. కాని సామాన్యు లెల్లరకు సుబోధక మగునట్టి పదము కాదు.]

4. అసమర్థము:—"ధర నప్రసిద్ధయోగం బరసి ప్రయోగించు పదమ యసమర్థంబౌ."

[యోగమాత్ర ప్రసిద్ధమైన పద మసమర్థము. అనఁగా సులభబోధకు సమర్థము కాని దనుట]

ఉ. శరధరరాజనికేతను గురు పంకజచక్రహస్తు గొలుతు నటన్నన్.

[ఇందు (కేవలవ్యుత్పత్తిమాత్రముచేతనే) కేవలయోగముచేతనే శరధర పంకజ శబ్దములను సముద్ర శంఖపరములుగాఁ బ్రయోగించుట యసమర్థము. పైవాక్యమున వాడిన శరధర పంకజ శబ్దములకు సముద్రము శంఖము అనునర్థములు యౌగికముగా రావచ్చునుగాని వానికట్టి వాచకశక్తి లేదు. శరధర శబ్దమునకు నలుకాఁడు అనునర్థము స్ఫురించును. లేదా శివుఁడు అను నర్థము స్ఫురించును. కాని సముద్రుఁడను నర్థము స్ఫురింపదు. అట్లే పంకజ శబ్దమునకు పద్మము, నత్తగుల్ల, నాచు మొదలగు అర్థములు త్వరగా బోధయగును శంఖము అను నర్థము త్వరగా స్ఫురింపదు కదా. ప్రకృతమునకు సరియైన అర్థము సులభముగా బోధపడ నందునను, ప్రకరణమునుబట్టి యౌగికముగా అప్రసిద్ధార్థమును గ్రహింపవలసివచ్చినందునను అసమర్థ మను దోషము కలిగెను.)

5. నిరర్థకము:—"ఇలఁ బాద పూరణార్థం బలవడిన పదంబు కృతి నిరర్థక మయ్యెన్"

[కేవల పాదపూరణమునకై యుపయుక్తమగు పదము నిరర్థకము]

ఉ. తలఁపగ వెలయుచు లలి ను । జ్వలమగు నీతని విలాససౌషవ మనఁగన్.

[పై పాదమున లలిన్, తలఁపఁగన్, వెలయుచున్ అను పదములు ఏ పదార్థము తోడను అన్వయింపక కేవల పాదపూరణమే ప్రయోజనముగా కలిగినందున నిరర్థకమను పదదోష మేర్పడెను.]

6. గ్రామ్యము:—"పామరులభాష గ్రామ్యంబు."

[అక్షరజ్ఞానశూన్యుల వ్యవహారమందుమాత్రము ప్రసిద్ధమైనపదము గ్రామ్యము.]

ఉ. కోమలి చన్నులు గన్నులు కాముని పండువులొనర్చఁ గడువడి ననఁగన్;
భామిని కటిగల్లములు విభాసిల్లు ననన్.

[మొదటి వాక్యమునఁగల పదములకు పరస్పరాన్వయము కుదురుటలేదు. రెండవ వాక్యమున గల్లము అను పదమునకు చెంప అను నర్థము పామ వ్యవహారమునందే కలదు. శిష్టులు వ్యవహరింప రనుట.]

7. చ్యుతసంస్కారము:—"వ్యాకరణదుష్టమగు పద మేకడఁ జ్యుత సంస్కృతాఖ్యము."

[శబ్దశాస్త్ర విరుద్ధము పదము చ్యుతసంస్కారము వాడగా వ్యాకరణ లక్షణ మనకు విరుద్ధమని పదప్రయోగ మనుట.]

ఉ. శ్రీమల కొంతపద సే । వా కిన్నిందు డుదయ మెరుగ్గక యుండెన్ .

[ఇందు కమలకొంత, కిసుగవాధి యనుచు వ్యాకరణవిరుద్ధ ప్రయోగములు. ఆకొలాంతిమములగు కిమలా కిసుగ శబ్దములు ద్రావిడ్యాతీతములగుటచే వ్యాకరణసంస్కారము గోపము కలిగెను.]

8, 9. గూఢార్థము - లున్యార్థము:— "స్ఫటి నళ్యాగమ మూహింప, బలిశ మరూఢి న్యసేతి మన్యార్థంబె."

[అప్రసిద్ధార్థము ప్రయోగి పదమునందు గూఢార్థము. భిన్న పదమునందార్థ. ఆర్థమునందు రూఢియైన పద మన్యార్థము.]

ఉ. తీవిదగు శోణితమ్ము నుదితి డెందము; పయోవాహిని డిమిస్ఫోటకరణి.

[ఇచట నెత్తురను నర్థము వచ్చు శోణితశబ్దమును పాటల కన్నెగూడ ప్రయోగించినందున గూఢార్థము. పయోవాహశబ్దమునకు తుల్యార్థము ప్రసిద్ధమైనను గూడ మానసమీతుడు అను నర్థమందుదే ప్రయోగించినందున అన్యార్థము చోటుచేసికొనెను.]

10. అశ్లీలము:—"వ్రీడ జుగుప్సామంగళ శీలములను పదము లొకటఁ జేర్చి నవి యశ్లీలము లగున్."

[సిగ్గు, హేయత, అమంగళము కలుగునట్లు చెప్పఁబడు పద మశ్లీలము. ఇది పై మూఁడుఁ గుణులకును ఉండును.]

ఉ. వసుదేవయోని గోప్రీవిసర మహాపీనకుచ నవినాశ్లే ష్లోల్లసితుండవఁ గాలిందీ రస విహారణకరణ నిత్యరసికుం డగున్.

[(1) వసుదేవయోని:— సిగ్గుపుట్టించుపదము. (2) గోపీ మహాపీన కుచవిశా శ్లేషము - రతిపుట్టించును. (3) కాలిందీరసవిహరణ నిత్యరసికుడు - అమంగళ ప్రయోగము. యోని, పీ, కాలిందీరసము.]

11. అప్రతీతము:— "అలశాస్త్ర పురాణములనె కలశబ్దం బప్రతీతకం బగుఁ గృతులన్."

[కేవశాస్త్రపురాణములందుఁ బ్రసిద్ధమై కావ్యములం దుపయుక్తమౌనటి అప్రతీతము.]

ఉ. కలఁతు వృషాకపి ర్జిజగము నెలమి కళావృతముఁజేయు నిశ్వాస మనఁగన్.

[ఇందు వాడఁబడిన 'వృషాకపి' 'అజా' శబ్దములు విష్ణువునందును, మాయ అను నర్థమందును శాస్త్రపురాణమాత్ర ప్రసిద్ధములగాన కావ్యములందుఁ బ్రయోగింపఁ బడినది యీ పదము అప్రతీతములు.]

12. అప్రయోజనము:—"అవిశేషవిధాయకమై కవిసిన పద మప్రయోజకము."

[అర్థవిశేషమును దెలుపని పద మప్రయోజకము. (పొల్లుమాట)]

ఉ. సమీరణాశనారాతి భూతివిభాధవళిత నవనలినహార ద్విపాస్యు నయముగ ననఁగన్.

[ఇట భూతివిభాధవళితత్వవిశేషణముచే హరునకుఁగాని, నవనలినహారణత్వవిశేషణముచే ద్విపాస్యునకుఁగాని అర్థవిశేషమును విధించలేదుగాన నవి యప్రయోజకములయ్యెను.]

13. క్లిష్టము:—"దూరార్థము క్లిష్టంబగు."

[శ్లేషముచేఁ దెలియఁదగిన యర్థముగల దూరస్థపదము క్లిష్టము.]

ఉ. పవనాశనేంద్రధర మకుటాలంకారమణిజనక వరపుత్త్రీరమణ కుమార రూప దీపితుఁ డనఁగన్.

[పై దీర్ఘసమాసము నన్వయించి మన్మథుఁ డను నర్థము చెప్పఁగల్గుట చాల కష్టమగుట క్లిష్టమను దోషము కలిగెను.]

[పవన + అశనము = పవనాశనము = పాము, పవనాశనేంద్రుఁడు = పాముల రాజయిన వాసుకి. పవనాశనేంద్రధరుఁడు = వాసుకిని తాల్చినవాఁడు = శివుఁడు, పవనాశనేంద్రధర + మకుటాలంకారమణి = శివునిశిరస్సుపై మణివంటివాఁడు = చంద్రుఁడు,...మణి జనకుఁడు = చంద్రునకు తండ్రియైనవాఁడు-పాలసముద్రము,... మణి జనకవరపుత్త్రి = క్షీరసాగరకన్యకయగు లక్ష్మి,...పుత్త్రీరమణ = లక్ష్మిమగఁడు = విష్ణువు,...పుత్త్రీరమణకుమారుఁడు = వెన్నునికొడుకు, మన్మథుడు.]

14. సందిగ్ధము:—"సందిగ్ధమనఁగఁ జెలఁగును సందేహాస్పద పదంబు."

[సంశయింపఁదగిన యర్థముగల పదము సందిగ్ధము.]

ఉ. సమరధరిత్రీ సందీపిత జయశాలి పురందరనుత విక్రముండు రాముం డనఁగన్.

[పై వాక్యమున రాముఁ డనుచో దశరథరాముఁడో, జమదగ్నికొడుకగు పరశురాముఁడో యను సందేహము కలిగినఁదున సందిగ్ధ మను దోషము.]

15. విపరీతధీప్రదము (విరుద్ధభాషణము):—"జగతి న్విరుద్ధమతికరమగునది విపరీతధీప్రదాఖ్యం బనఁగాఁ దగు."

[విరుద్ధార్థము తోఁపఁజేయు పదము విపరీతధీప్రదము.]

ఉ. అకులహీనుం డగు నితఁ డన నంబికావిటాసక్తుఁ డనన్.

[కులహీనుడు = శివుడు కులంతెలియక్కవాడు, అకులహీనుడు = కులము తెలుక్కవారికంటెను హీనుడు అను విపరీతార్థము కలిగినది. ఈ శ్లో॥ ఎందుకొరకయినను అనుటచే పార్వతీపతియను సామాన్యార్థమునకొక శ్లోకమున భర్గాగా చేసుకొన్నవాడు వర్ణమూడ స్మరించుటచే విపరీతధ్వని మగ్యున. ఇచ్చట కులహీన, వినుశ్లో॥ లలోను వైపరీత్యముకూడ కలదు ఊహ్యము.

16. అవిమృష్టవిధేయము:— "అవిమృష్టనిధేయం బగుచు నానిలిన నర్థాన్వయంబె మ్ముఖ్యానంబై నన్"

[వర్ణ్యంతో మాప్రధానమునగా గూర్చబడు పద మవిమృష్టవిధేయమగును.]

ఉ. నవనవ సంపుల్ల లతాంత వసంతము వచ్చె నిపుడు ధూర్జటి కనంగసే.

[వాక్యమునందు విశేషమును దెలిపెడు విధేయమును ముఖ్యముగాను, ఉద్దేశ్యము అముఖ్యముగాను ఉండవలెను. ఇందు వసంతము నుద్దేశించి నవనవ సంపుల్ల లతాంతత్వము విధింపబడుచున్నది. లతాంతమునకును వసంతమునకు సమాసమునుగూర్చి చెప్పుటచే విధేయము అముఖ్యమగునున్నది. అందుచే నిది యవిమృష్టవిధేయ మగుచున్నది. నవనవ సంపుల్ల లతాంతము వసంతమువచ్చెనని చెప్పినచో దైగోషమా లేకుండెడిది.]

17. వరుషము:—"శ్రుతికటువులైన పదములు కృతిం బరుషము లనంగ జెల్లఁగు.

[వివ నింపుగాని కఠినాక్షరములఁగల పదము పరుషము.]

ఉ. కుర్భేధ్రాపతి మూర్ధ ధృతాగ్ధోద్యధిపతిఁ గొల్వు.

[ఇందు కుర్భేట్టు = పర్వతరాజను హిమవంతుండు, కుర్భేధ్ర = హిమవంతుని కుమార్తె పార్వతి, కుర్భేధ్రాపతి = శివుడు, మూర్ధధృతి = శివుని తలపై కొల్చఁ బడిన (అగ్ధోద్యధిపతి) అర్ధ + ఉడు + అధిపతి = అర్ధ నెలగ్రుడు గల వాడు = పగను శివుడు. ఇంతటి కఠినాక్షరములతోఁ గూర్చినచో బరుష మనరలెను.]

వాక్యదోషము లక్రమాదు లిరువదిరెండు: (1) అక్రమము (2) విసంధి (3) ప్రక్రమభంగము (4) పునరుక్తియుతము (5) అపూర్ణము (6) వాక్యసంకీర్ణము (7) వ్యాకీర్ణము (8) అధికపదము (9) వాచ్యవివర్జితము (10) అరీతి (11) న్యూనోపమను (12) అధికోపమము (13) సమాప్తపునరాత్తము (14) అస్థానసమాసము (15) ఛందోభంగము (16) యతిభంగము (17) పతత్ప్రకర్షము (18) భిన్నలింగము (19) భిన్నవచనము (20) అశరీరము (21) సుబంధవర్జితము (22) వాక్యగర్భితము.

1. అక్రమము - క్రమభ్రష్టము:—"క్రమహీన మక్రమం బగు."

[క్రమము తప్పిన శబ్దములుగాని అర్థములుగాని కల వాక్య మక్రమము.]

ఉ. సమధికమగు నితనికీర్తి శౌర్యచ్ఛాయలు సనుదయ మునకున్ దివాకర
హిమకర కిరణోత్కరంబు లెనయే యనఁగన్.

[పైవాక్యము రాజుయొక్కకీర్తిని సూర్యునితోడను, శౌర్యమును చంద్రకిరణములతోడను బోల్చుటచే క్రమభంగమయ్యెను. కీర్తిని చంద్రునితోడను, శౌర్యమును సూర్యునితోడను బోల్చుట క్రమము.]

2. విసంధి:—"అపగత లక్షణమును, గ్రామ్యంపు సంధియుఁ దగ విసంధి యనఁదగు."

[లక్షణవిరుద్ధమును, గ్రామ్యంపు సంధియుఁగల వాక్యము విసంధికము.]

ఉ. అరిగె న్నపరగిరి కినుఁ డనంగా నృపులొప్పగు గధికగుణ వినిద్ర తనంగన్.

[పైవాక్యములో 'అరిగెనపరగిరికి' 'వినిద్రతమనఁగన్' అను పాదయుగ్మముల నతిక్రమించి గ్రామ్యంపుసంధి చేయఁబడెను.]

3. ప్రక్రమభంగము:—"ప్రక్రమంబు విడుఁద బ్రక్రమభంగంబు."

[అనుక్రమములేని వాక్యము ప్రక్రమభగము కిలసి.]

ఉ. శౌరి దానవారిఁ జక్రధారి । సభవు నమితుఁభవు ననవద్య చారిత్రు
విష్ణుఁ గొల్తు జిష్ణుఁ గృష్ణు సనఁగ.

[ఇందుప్రశంభించిన యత్యంత నియమమునను ఆవనవద్యచారిత్రుననుచో భంగము కలిగెనుగాన (అనుప్రాసము చెడుటచే) ప్రక్రమభంగ మయ్యెను.]

4. పునరుక్తియుతము :— "ఎనయఁగ శబ్దార్థంబులు పునరుక్తము లైన నదియె పునరుక్తియుతం బగుఁ దగు."

[చెప్పిన శబ్దార్థములే మఱలఁ జెప్పఁబడు వాక్యము పునరుక్తియుతము.]

ఉ. చక్రాంచలతుష దనుజావలి గ్రుంచుఁ జక్రధుఁ డిఁక డనఁగన్.

ఉ. చక్రి చక్రాయుధుఁడు పోసపుంపులోల శార్ఙ్గచాపాస్త్రుఁడాకి నెపుంగొన.

[ఇందు చక్రాంచలతుఁ, చక్రధుఁడు, చక్రి, చక్రాయుధుఁడు, శార్ఙ్గచాపాస్త్రుఁడు అనునవి పునరుక్తములు.]

5. అపూర్ణము:—"ధరలోఁ గ్రియాన్వయంబుల సరిపోవి యపూర్ణ మనఁగ సన్నుతి కెక్కున్."

[క్రియాన్వయము సంపూర్ణము కొనిచో అపూర్ణము]

ఉ. మనుపతి యిచ్చగించు ద్రవ్యము వరంగ నౌదార్యశాలి బహుళోత్సము వనఁ క్రియాసమన్వయము సంపూర్ణముగ లేదు. విశేషణములయిన ఔదార్యశాలి బహుళోత్సము నను రెండు పదములకు 'అగు' అనెడు పదములు చేర్చినఁగాని క్రియాన్వయము సరిపోవదు గాన నిచ్చట అపూర్ణమను వాక్యదోషము కలిగెను.]

6. వాక్యసంకీర్ణము:— "ఏకఁడ వాక్యాంతరిత పదాకీర్ణము వాక్య కీర్ణ మగు."

[ఒక వాక్యములోని పదము లింకొక వాక్యమునఁ గలియుట వాక్యసంకీర్ణమగు.]

ఉ. పొగడుదు రీ భూకాంతుఁడు జనులెల్ల నసేక గుణాన్వితుఁడటంచు నిలలో ననఁగన్.

[ఇందు 'ఈ భూకాంతుఁడు అసేకగుణాన్వితుఁడటంచు నిలలో జనులెల్లఁ బొగడుదురు' అనుచోఁడు వాక్యముల పదములు ముందు వెనుకలుగాఁ గలియఁబడి నందున (వాక్యసాంకర్యమని) వాక్యసంకీర్ణమని చెప్పఁదగిన వాక్యదోషము కలిగెను.]

7. వ్యాకీర్ణము:—"భ్రాంతికరం బగు నన్వయ మెంతయు వ్యాకీర్ణ మయ్యె."

[అన్వయమున భ్రమకలుగునట్లు కూర్చెడు వాక్యము (అన్వయించుటకు వీలు కలుగనట్లు పదములు సంకీర్ణముఁ గాఁబడు) వ్యాకీర్ణము. వాక్యసంకీర్ణమున ఒక వాక్యములోని పదములు వాక్యాంతరమున ముందు వెనుకలుగాఁ గలసియుండును. వ్యాకీర్ణమున ఒకవాక్యమునందు మాత్రమే పదములు సందర్భశుద్ధి లేనట్లు కలసియుండును.]

ఉ. ఇతఁడు తిలకము గుంతలములఁగాంతికిను లతాంతంబులు వెరువ్వఁ దీర్చు డంగన లనఁగన్.

[ఇందు పదములు వ్యుత్క్రమములుగా అన్వయమునకు అనుకూలముగాఁ గూర్చఁ బడియున్నవిగాన వ్యాకీర్ణము. 'అంగన లిచ్ఛవాఁడు కొంతికను గుంతలముల లతాంతములు వెరువ్వఁడు, తిలకము దీర్చుఁడు.' – ఇట్లుండఁ దగును]

8. అధికపదము:—"తలఁపగ మిక్కిలి పదములు గలిసినయది యధికపదము."

[ఉండఁబలసినవానికంటె నెక్కువ పదముల చేరికగల వాక్య మధికపదము. అక్కఱలేకపోయినను అధికపదములు చేర్చి చెప్పుట.]

మూగెను. సింహము అరణ్యమున కేగెను. కన్య సిగ్గున తల వాల్చెను. త్రాసు (తుల) బరువెక్కి ఒక్కప్రక్క కొరిగిపోయెను. తేలు (వృశ్చికము) విషము ప్రహించెను. విల్లు (ధనుస్సు) వగిచిపోయెను. మొసలి (మకరము) జలములందు మునింగెను. కుండ (కుంభము) కుమ్మరి సారె పై గిరగిర తిరిగెను.

ఈ పద్యములోని పదములన్నియు సులభోచ్చారణము గలిగి ప్రతి పదము యొక్క సాభిప్రాయికమును బట్టి ఆయా వస్తువులను చెలియొగొనుట కనువుగా సరసముగా చెప్పబడియున్నవి గాన మాధుర్యగుణ మిచ్చు. మాధుర్యగుణముచే శృంగార హాస్య శాంత కరుణాదిరసములను ప్రతిపాదించవచ్చును.]

4. సౌకుమార్యము:—"అరయంగ బొల్లు పిఱుందల నరుదగునది సౌకుమార్యము."

[మిక్కిలి కోమలములగు వర్ణములకు ముందు బిందువులుచేర్చి హల్చెడి కూర్పు సౌకుమార్యము.]

ఉ. చెందొవ వింగు మందువలెఁ జిందు రుచిం దగఁ జందనంబు వె
చ్చందన మొంగు నిందుముఖి చందము డెందమునం దలంప నీ
యందము నంగె నందనమునందగు మిలిందము పొంగు పొందికం
బొ ట్ట న్నసింహా ! కోదగిటను జేర్చుము ముందుగ మందగామినిన్.

[ఓ నారసింహా ! నీ పొందుగోరిన నాయిక విరహముచే తపించుచున్నది. మందుఁ జల్లినట్లు వ్యాపించు చెన్నులు, నందనపు మైపూఁత అనునవి యామెకు తాపకారణములైనవి గాన నామెను గూడగిటఁ జేర్చుము.

ఈ పద్యమున మొదటినుండి తుదివఱకును చెన్నుల కిందుగుణ్ణి యుచ్చారణము కలుగునట్లు దగ్గరగా ముందు బిందువులుగల పదములు కూర్పఁబడెను గాన సౌకుమార్య మయ్యెను.]

5. సమత:—"లలితార్థభంగిఁ బాదంబులు నాల్గిట నేకసరణిఁ బూదువ సమత యయ్యా."

[నాలుగు పాదములు అక్షరీతి జతపడునట్లు ఎచ్చుతెగ్గులు లేక సమముగా పడుచు అర్థమును స్పష్టపఱుచుట సమత యగును.]

ఉ. సీ. శరదిందుకిరణాలు లేవె చలయంత్ర పాతీన । పాటవక్రియాపు శిల్పడపు గాశ;
చాతుర్యగుణాలు లేవె కారదా భండార । చోరకారశ్రీకిఁ జోరపు గాశ;
విశిరణంబులు లేవె విధయాదకన్యాలక కంతదప్పుడు భ్యాపు గాశ;
సౌనర్థ్యగుణాలు లేవె సరిదవ్యపథమాన । కావనప్రౌఢికిఁ జతపు గాశ;

కే. లోలతతో నడి గర్భముల నన్ని దొనల లోన
మహిమము కిమ్మడిక్కడ నదన గూర్చెద నపాద
పారి కష్టంబు వాణులం లేను గాక;
వరసుతాత్మరోపు! యోబయ వరంధూప!

[ఎందు ప్రజ పాదమందును ఒకటిలిన నే అక్షము జతలొకట్లు నమ్మిము హాస్యం బడెను గాన సమతి మార్చ్యను.]

6. అర్థ(వ్య క్తి) చీవనము:—"ఇట్లు వర్ధమా వ్య నిర్ణయ్ పూట లోపునకు వచ్చి చీవనము బోల్చెన్నన్."

[(క్రీ శాకాల్ని గాలు మాంసమొకొలు గాక లాక్షము లేపుపడుపట్లు (క్రమాలుగా గూర్చెదు సూచ్చు లక్ష్మీపడుటు)]

ఉ. సీ. వనపర్వంబు వసుధ్రగు మాటలు పాటిగా ! పాలాంగముల నొక్క పుణ్యుడి
కళ్యాణి రక్ష వ వలియాగ పాలిగా ! క్షీరధార బాల నవాసి
మహిమ మించిన మిత్రోపుల పాటిగా ! భూమి బాల నల్ల [illegible]
వన్న కిర్క్ష వ జీవన పీఠ పూటిగా ! నిల కొల్ల ఏమాంగ వా వాసి

తే. స్వర్గ వ్యక్తికి ప్రతిష్టిక సలుపుటీ ! వసుధ్రగ గాళ్ళ నోర్చి పాలనాడ్డి వ
నీకి తిరుగాక మాంగి యాశ్యపుల కిరుపకో వరవరు చూపా ! చీవన వా ధీ !

[illegible]

74 విద్యార్థి కల్పవృక్షము

కే. లోలతతో నడి గర్భముల నన్ని దొనల లోన
మహిమము కిమ్మడిక్కడ నదన గూర్చెద నపాద
పారి కష్టంబు వాణులం లేను గాక;
వరసుతాత్మరోపు! యోబయ వరంధూప!

[ఎందు ప్రజ పాదమందును ఒకటిలిన నే అక్షము జతలొకట్లు నమ్మిము హాస్యం బడెను గాన సమతి మార్చ్యను.]

6. అర్థ(వ్య క్తి) చీవనము:—"ఇట్లు వర్ధమా వ్య నిర్ణయ్ పూట లోపునకు వచ్చి చీవనము బోల్చెన్నన్."

[(క్రీ శాకాల్ని గాలు మాంసమొకొలు గాక లాక్షము లేపుపడుపట్లు (క్రమాలుగా గూర్చెదు సూచ్చు లక్ష్మీపడుటు)]

ఉ. సీ. వనపర్వంబు వసుధ్రగు మాటలు పాటిగా ! పాలాంగముల నొక్క పుణ్యుడి
కళ్యాణి రక్ష వ వలియాగ పాలిగా ! క్షీరధార బాల నవాసి
మహిమ మించిన మిత్రోపుల పాటిగా ! భూమి బాల నల్ల [illegible]
వన్న కిర్క్ష వ జీవన పీఠ పూటిగా ! నిల కొల్ల ఏమాంగ వా వాసి

వెండికొండగాను వెల్లగా నుండెనని భావము. ఇందు కీర్తికిక్కు ప్రకాశమునకు శ్లాఘ్యుండగుటం జేసి సుశబ్దార్థముల కూర్చుకిలదు. ద్వితాక్షరములచేగాని పంచాక్షరములచేగాని సమసంఖ్యాకపు వీలులేనట్టి కూర్పు ఇందులేదు మృదుమధుర పదముల తోడనే పద్యము రచింపబడిన దగుట చౌదార్య మనబడెను.]

8. కాంతి:— "అయత వర్ణావృత్తులు గల యతి మైత్రిని బంధంబు కాంతి యగును."

[విచిత్రములను వర్ణావృత్తులు గల మైత్రిని బంధము కాంతి. అట్టి కాంతిని సైవ యిట్టి పంపదచే నవ్యమై ప్రపుష్టమై యుప్పొంగు నాయత వర్ణావృత్తిగల మైత్రిని పదముల కూర్పు కాంతి.]

ఉ. సీ. నెలవంక తోడి పెన్నెలవంక గల మేటి । నెల వంకరహారాళి నిగుతిం జొచ్చి
నవ మన్మథానిం గన్న మయమ్మ గలయింతి । వనమయూర నాట్యాభి వన్నె జెంది
కడలేక తిరిగొండ కడ లేకడలం ద్రోయు । కడ లేక మైన మీఁదకడల గెల్చి
కిపురాల వన్నెచొక్కపు పురాల మగు మేని । కపురాలపొడిను బింకంబు వణఁచి

తే. తనరు మురు మోహనాలనిడుద మాయ । మూటఁ గొనఁబోటి లంగా లలాట భూగ
మలయు నుల్లాస నీరు నిర్మలయగాఁబు । లమిలి గెలుచుసొంపు! ఆహా! మహీతలంబ!

[నెలవంక తో డి పెన్నెలవంక వంటి నెలవు గల మేటి నెలవు లైన వంకర హారాళి గుంపులలో జొచ్చి నవ మన్మథుని గన్న మయమ్మ వంటి యామె, ఆంగ సహజాకృతిని నిర్మలమైన వర్ణచ్ఛాయ కొంతయు మనోహరమగుచే,

తే. రాజమాత్రుండె వసుధాధిరాజమకుట । నికట వికట మహానీల నికర సుకర
మధుకర కరంభితాంఘ్రిపద్మద్వయుండు । సరసగుణహారి యోబయనరసశౌరి.

[ఇందు ఒక్కొక్క పాద మొక్కొక్క సమాసముగాను, వృత్తిని ప్రాస ఘటితముగాను గూర్చఁబడినదిగాన నిది ఓజోగుణ మగును. ఓజోగుణముచేత శీఘ్రత్వాద్భుత రౌద్ర నీర భయానక రసములను ప్రతిపాదింప నగును.]

10. సమాధి:—"అన్యగుణంబులు మఱి వేఱొక్కటిన్ నలరింప సమాధి యయ్యె."

[స్థావరజంగమ ధర్మబోధకములయిన యన్యగుణముల నన్యములందుఁ బొందుగాఁ గూర్చుట సమాధి. ఒకదాని ధర్మములను వేఱొకదానియం దారోపించుట.]

ఉ. సీ. అలబలీంద్రునిచేత నడుగుపెట్టగ నేర్చి । ధారాధరముచేత నీరు మోచి
కానీనుచేఁ గంచుకముఁ బూనఁగా నేర్చి । యలమి దధీచిచే నెమ్ము బలిపి
క్షీరాంబురాశి ద్రచ్చినవెన్న నీడేఱి । నైలింపగవి చన్నుఁబాలఁ బెరఁగి
కల్పపాదపఫలోత్కరములఁ జవిగాంచి । వనజారి నెమ్మేన ననఁగి పెనఁగి

తే. ధరణిఁ బ్రోది వహించిన దానకన్య । సకల యాచక బాంధవు ల్సంతసిల్ల
నీ కరగ్రహణావాప్తి నెరసె నౌర । వైరిగజసింహ ! యోబయనారసింహ !

[ఇందు దానమనుకన్య లోకప్రసిద్ధులగు దాతలవద్ద శిక్షణపొందినట్లు వర్ణితము.

బలి తన తలపై వామనునిచేత అడుగుపెట్టనిచ్చెను. జలధరము నీరిచ్చెను. కర్ణుఁడు కవచమిచ్చెను. దధీచి వెన్నెముక నిచ్చెను. పాలకడలి అమృతము నిచ్చెను. కామధేనువు పాలిచ్చెను. కల్పవృక్షము కోరినఫలముల నిచ్చెను. చంద్రుఁడు తన దేహమును దేవతలకు ఆహారముగా నిచ్చెను. ఇందు బలీంద్రాదుల ధర్మమును బోధించునట్టి యన్యగుణములను అన్యమయిన దానకన్యయందుఁ బొందుగాఁ గూర్చుటంబట్టి యిది సమాధి యను గుణ మయ్యెను.]

కావ్యగుణదోషసూచిక

[ఇందలి గుణదోషనామముల చివరి యంకెలు పుట సంఖ్యలు.]

పదగత దోషములు

1. అప్రసిద్ధత్వము, 58
2. అపుష్టార్థము, 58
3. నేయార్థము, 58
4. అసమర్థము, 59
5. నిరర్థకము, 59
6. గ్రామ్యము, 59
7. చ్యుతి సంస్కారము, 59
8. గూఢార్థము, 60
9. అవ్యాహతము, 60
10. అశ్లీలము, 60
11. అప్రతీతత్వము, 60
12. అప్రయోజనము, 61
13. క్లిష్టము, 61
14. సందిగ్ధము, 61
15. విపరీత ధీప్రదము, 61
16. అవిమృష్ట విధేయాంశము, 62
17. పునరుక్తము, 62

వాక్యగత దోషములు

18. అక్రమము, 63
19. విసంధి, 63
20. ప్రక్రమ భంగము, 63
21. పునరుక్తిమంతము, 63
22. అపూర్ణము, 63
23. వాక్యసంకీర్ణము, 64
24. వ్యాకీర్ణము, 64
25. అధికపదము, 64
26. వాచ్య వినర్జితము, 65
27. అరీతి, 65
28. న్యూనోపమము, 65
29. అధికోపమము, 65
30. సమాప్త పునరాత్తము, 66
31. అస్థాన సమాసము, 66
32. ఛంద్రోభంగము, 66
33. యతిభంగము, 66
34. పతత్ప్రకర్షము, 66
35. భిన్నవృత్తము, 67
36. భిన్నరుచిత్వము, 67
37. అకారితము, 67
38. సంబంధ వర్జితము, 67
39. వాక్య గర్భితము, 68

అర్థగతదోషములు

40. అపార్థము, 68
41. హీనోపమము, 68
42. అధికోపమము, 68
43. అసమోపమము, 68
44. అఖ్యాతోపమము, 68
45. పరుషము, 69
46. వ్యర్థము, 69
47. ఏకార్థము, 69
48. సంశయము, 69

49. విరుద్ధము, 70
50. విరసము, 70
51. అతిమాత్రము, 70
52. హేతురహితము, 70
53. నిరలంకృతి, 70
54. అశ్లీలము, 71
55. సహాచరచ్యుతము, 71
56. భిన్నము, 71

కావ్యగుణములు

1. శ్లేషము, 71
2. ప్రసాదము, 72
3. మాధుర్యము, 72
4. సౌకుమార్యము, 73
5. సమత, 73
6. ఉదారదీపనము, 74
7. ఔదార్యము, 74
8. కాంతి, 75
9. ఓజము, 75
10. సమాధి, 76

విద్యార్థికల్పతరువు

ద్వితీయ సంపుటము

తర్కసంగ్రహము

పదార్థములు సప్తవిధములు.

సప్తవిధ పదార్థములు:—(1) ద్రవ్యము (Substance), (2) గుణము (Quality), (3) కర్మము (Action), (4) సామాన్యము (Class), (5) విశేషము (Difference), (6) సమవాయము (Inseparable Connection), (7) అభావము (Non-existence).

[శక్తి, సాదృశ్యము అనునవి అదనపు పదార్థములుగాఁ బరిగణింపఁబడవలెనని కొందఱందురు. ఒక కట్టెయందు నిప్పు ఉన్నను కట్టెను కాలకుండఁజేయుటకై దాహ ప్రతిబంధకశక్తిగల యొక విధమైన మణిని అందుంచినప్పుడు కట్టె కాలుటలేదు. అది లేనప్పుడు కట్టె కాలుచుండెను. కాన శక్తి యొక పదార్థమనిరి. కాని శక్తి గుణమందు కూడ ఉన్నది గాన అది ఎన్నడును ద్రవ్యము కానేరదు. గుణమందు ద్రవ్యము ఉండు ననుట పొసఁగదు గదా!

ఈ విధముగనే సాదృశ్యముకూడ వేఱుపదార్థమని చెప్పుటకు వీలులేదు. అది వస్తుభిన్నమై వస్తువునందున్న సమానధర్మ మగుటచేఁ బదార్థము కానేరదు. కనుక పైనఁ చెప్పఁబడిన సప్తపదార్థములయందు మాత్రమే పదార్థత్వరూప ధర్మము ఉండు నని సారాంశము.]

ఈ దిగువను వరుసగాఁ బ్రత్యేకముగా ఒక్కొక్క పదార్థము యొక్క వివరణము తెలుపఁబడును.

సప్తపదార్థములలో ద్రవ్యము మొదటిది. ద్రవ్యములు తొమ్మిది.

1. నవద్రవ్యము లు:—(1) పృథ్వి (Earth), (2) అప్పు (నీరు– Water), (3) తేజస్సు (Light), (4) వాయువు (గాలి – Air), (5) ఆకాశము (Ether), (6) కాలము (Time), (7) దిక్కు (Place), (8) ఆత్మ (Soul), (9) మనస్సు (Mind).

[చీకటి ద్రవ్యమని కొందరు వాదము. వెల్లని చీకటి కిరణమున్నది మేము వాదుకి మాట మారి వాదముసకు ఆధారము. వెల్లని సూర్యకిరణము [illegible] కలిగియుండుట అనిదము కొరణములచే చీకటిదాని వాక ద్రవ్యము మారి [illegible]. కొని దీపపాహ్యాన్యుని జూచినప్పుడు ఆ వెల్లని చీకటి దీపమునకి [illegible] మైనచో కిటికీలలోనే జూచినప్పుడు కినుపడకలదా? దీపము మాపినప్పుడు చీకటి లోలగిపోవు మున్నట్లును, దీపము తీసివైచినప్పుడు తిరిగి చీకటి కమ్ముకొన్నట్లును తలంచుట వట్టి భ్రమ తప్ప వేరుకాదు. కొవున అది యింతమాత్రము [illegible] కొదు అని చెప్పనగును.]

సప్తపదార్థములలో గుణము రెండవది. గుణములు ఇరువది నాలుగు.

2. చతుర్వింశతిగుణములు : (1) రూపము (Colour), (2) రసము (Savour), (3) గంధము (Flavour), (4) స్పర్శము (Touch), (5) సంఖ్య (Number), (6) పరిమాణము (Dimension), (7) పృథక్త్వము (Severalty), (8) సంయోగము (Union), (9) విభాగము (Disunion), (10) పరత్వము (Priority–దూరత్వము–పూర్వత్వము), (11) అపరత్వము (Posteriority–అనంతరత్వము – సమీపత్వము), (12) గురుత్వము (Weight–బరువు), (13) ద్రవత్వము (Fluidity), (14) స్నేహము (Viscosity–జిడ్డు), (15) శబ్దము (Sound), (16) బుద్ధి (Intelligence), (17) సుఖము (Comfort), (18) దుఃఖము (Sorrow), (19) ఇచ్ఛ (Disire), (20) ద్వేషము (Dislike), (21) ప్రయత్నము (Effort), (22) ధర్మము (Merit), (24) అధర్మము (Demerit), (24) సంస్కారము (Faculty).

ఈ పైవానిలో రూప రస గంధ స్పర్శ స్నేహ శబ్దములు, సాంసిద్ధికద్రవము, బుద్ధి సుఖ దుఃఖేచ్ఛా ద్వేష ప్రయత్న ధర్మాధర్మములు విశేషగుణములు.

విశేషగుణములు : ద్రవ్యములలో నొకదాని భేదమును వేఱొకదాని యందు సాధించుటకు నీలు కలుగజేయునవి.

ఉ. పృథ్వి గంధగుణముకలది కాన జలముకంటె వేఱు.

[జలాద్భేదమును సాధించుటకు భూమియందు గంధమను విశేషగుణము ఉన్నట్లు తేలుచున్నది.]

సప్తపదార్థములలో మూఁడవది కర్మము. అది అయిదు విధములు.

3. పంచకర్మములు :

(1) ఉత్క్షేపణము : (పైకి విసరుట, ఎత్తుట – Throwing upwards)

(2) అవక్షేపణము : (క్రిందికిఁ ద్రోయుట, దింపుట– Throwing downwards)

(3) ఆకుంచనము : (ముడుచుకొనునట్లు చేయుట– Contraction)

(4) ప్రసారణము : (వ్యాపించుట, చాచుట – Expansion)

(5) గమనము: (నడచుట, ఎగురుట, తిరుగుట–Going, Walking)

సప్తపదార్థములలో సామాన్యము నాల్గవది. దీనిని జాతి యందురు.

4. సామాన్యము:—ఇది మూఁడువిధములు.

(1) పరము : (Higher – గొప్పది) – ఎక్కువచోట్ల ఉండునది. ఇది నిత్యమగుచు ద్రవ్య గుణ కర్మములందు సమవాయ సంబంధముతో నుండును.

(2) అపరము : (Lower–తక్కువది) –తక్కువచోటున ఉండునది.

(3) పరాపరము : కొన్నిటికంటె ఎక్కువచోట్లను, కొన్నిటి కంటె తక్కువచోట్లను ఉండునది.

ఉ. ద్రౌపదికి పాండురాజపుత్రులు పతులు, మఱఁదగులు, బావలు లగుదురు. ధర్మరాజు మఱఁది కాఁడు. సహదేవుఁడు బావ కాఁడు. భీమార్జున నకులులు మున్నగు భర్తలు, మఱఁదగులు, బావలు లగుదురు.

[దీనినిబట్టి పర, అపర, పరాపర సామాన్యము నూహింపఁ బడ్డాను.]

5. విశేషములు:—నిత్యద్రవ్యములయిన పరమాణువులయం దుండు విశేషములు అనంతములు. ఇవి జాతి లేనివి. సమవాయ సంబంధముతో నుండునవి.

[ఇది సప్తపదార్థములలో ఆఱవది. ఇవి నిత్యద్రవ్యములకు సమవాయసంబంధులగు దుండును. ఇవి అసంఖ్యాకములై పరమాణువులయందలి విశేషములను పేరుగాన వీనికి విశేషము లను పేరు కల్పించ్చాను.]

పరమాణువు లనఁగా నేమి?

[ఆకాశ, కాల, దిగ్ధనులనుండి ఘటాదులోనికిఁ బనిచేయు సూక్ష్మకారణముల వలెను ఘటాదులో గానవచ్చు నూత్నమైన కార్యమునకుఁ బ్రధానకారణమును, గ్రహణమునకు అనుకూలమైన కలవు. దానిలో నాఱవభాగమునకుఁ బరమాణు వని పేరు.]

6. సమవాయము:— అవయవమునకు అవయవికిని, గుణమునకు గుణికిని, క్రియకు క్రియావత్తునకును, జాతికి వ్యక్తికిని, విశేషము లకు నిత్యద్రవ్యములకును గల నిత్యసంబంధము సమవాయము. ఇది ఏకవిధము.

7. అభావము — భావముకానిది అభావము. ఇది సప్తపదార్థము లలో నేడవది. ఇది నాల్గువిధములు.

చతుర్విధాభావములు :

(1) ప్రాగభావము:— పూర్వమున లేకుండుట, పుట్టకుండుట. (Antecedent Non-existance) కార్యము పుట్టకముందు ఉండినదియు, కార్యము పుట్టఁగానే నశించునదియు.

(2) ప్రధ్వంసాభావము:—నష్టమగుటచే లేకుండుట—(Destruction) ఘటము నశించినది మొదలుకొని యీ ధ్వంస మెంత కాల ముండునో యెవ్వరికిని దెలియరా దనుట.

(3) అత్యంతాభావము:—అసలు లేకుండుట – (Absolute Non-existance) కార్యము పుట్టకమునుపు ప్రాగభావము, కార్యము నశించినపిదప ప్రధ్వంసాభావము ఉండును. అసలు కార్యము పుట్టను లేదు, నశింపను లేదు. కావున అత్యంతాభావము మూడు కాలములయందు నుండెడి సంసర్గాభావమన్నమాట.

(4) అన్యోన్యాభావము:—(భేదము–Mutual Non – existance) ఘటము పటము కాదు, పటము ఘటముకాదు. (భేద మనుట. ఘట తాదాత్మ్యము పటమందు లేదు. ఘటతాదాత్మ్యాభావమే పటమందు ఉన్నదనుట.)

[ప్రాగభావ ప్రధ్వంసాభావాత్యంతాభావములకు సంసర్గాభావ మని పేరు. అన్యోన్యాభావమునకు భేద మని పేరు.]

సూచన:—సప్తపదార్థములకు వేర్వేఱుగా లక్షణములుచెప్పి స్వల్పవివరణములు ఇచ్చుట జరిగినది ఇప్పుడు లక్షణము ఎట్లుండవలెనను విషయము చెప్పఁబడుచున్నది.

లక్షణము ఎట్లుండవలెను ? : అతివ్యాప్తి, అవ్యాప్తి, అసంభవము అను మూఁడు దోషములు లేని ముఖ్యధర్మమును సూత్రప్రాయముగాఁ జెప్పుట లక్షణ మగును.

(1) అతివ్యాప్తి యనగా నేమి? లక్ష్యము నతిక్రమించి వ్యాపించుట అతివ్యాప్తి యనఁబడును.

ఉ. కొమ్ములు గలది గోవు.

[పైనఁ జెప్పిన గోలక్షణమగు కొమ్ములు కలిగియుండుట యనెడు ధర్మము దున్నపోతునందును పట్టుటచే అచ్చట నతివ్యాప్తి కలుగును.]

(2) అవ్యాప్తి : చెప్పిన లక్షణము లక్ష్యమునఁ గొంతచోట వ్యాపింపకుండుట అవ్యాప్తి యనఁబడును.

ఉ గోవు నల్లగా నుండును.

[పై లక్షణము సరిపడలేదుగాన తెల్లావునందు అవ్యాప్తి కలిగెను.]

(3) అసంభవము : చెప్పిన లక్షణము లక్ష్యమందు ఎచ్చటను లేకపోవుట యసంభవ మగును.

ఉ. కుందేటికిఁ గొమ్ము లుండును.

[నిండేటికి ఎచ్చటను గొమ్మ లుండకపోవుటవలన పైనఁ జెప్పిన లక్షణము అసంభవ మగుచున్నది.]

పై మూఁడుదోషములు పట్టని యసాధారణ ధర్మమే లక్షణ మనఁబడును. నవద్రవ్యములలో మొదటిదగు పృథ్వికి లక్షణము చెప్పఁబడు చున్నది.

1. పృథివి:—గంధ గుణము గలది పృథ్వి.

[గంధవత్త్వము లక్షణము. పృథ్వి లక్ష్యము. గంధము గుణము. పృథ్వి గుణి. కాఁబట్టి గుణము గుణియందు సమవాయ సంబంధముతో నుండును. సమవాయ సంబంధ మంటే గంధమున కాధారమగుట పృథ్వీలక్షణ మని భావము.]

పృథ్వి నిత్యము (Eternal), అనిత్యము (Uneternal) అని రెండువిధములు.

నిత్యము : పరమాణు రూపముగ నున్న పృథివి నిత్యము.

అనిత్యము : కార్యరూపమున నున్న ద్వ్యణుకాది పృథివి అనిత్యము.

అనిత్యపృథివి శరీరము, ఇంద్రియము, విషయము అను భేదములచే మూఁడు రీతులు

శరీరము (Body) : పరమాణురూపమున నున్నంతవఱకే శరీరము నిత్యము. అట్టి పరమాణువుల సమ్మేళనము వలన కార్యరూపము దాల్చిన శరీరాదికము అనిత్యము. అది మనుష్యాదులది.

ఇంద్రియము (Organ of sense) : నాసాగ్రమున నుండి పరిమళమును గ్రహించునది ఘ్రాణేంద్రియము.

విషయము (Mass) : మృత్పాషాణాదికము.

[పృథివియందు రూప రస గంధ స్పర్శ సంఖ్యా పరిమాణ పృథక్త్వ సంయోగ విభాగ పరత్వాపరత్వ గురుత్వ ద్రవత్వ వేగములు అను పదునాల్గు గుణము లుండును.]

పృథివియందు గంధవత్త్వగుణమే కాక రూపము, గురుత్వము కూడ కలవని యూరపు ఖండ వాస్తవ్యులగు రాసాయనిక శాస్త్ర వేత్తలు తెలిపిరి.

2. అప్పు (జలము Water):—శీతస్పర్శము గలది జలము.

[శీతస్పర్శము లక్షణము. జలము లక్ష్యము. సమవాయ సంబంధము గలది.]

అది నిత్యము, అనిత్యము అని రెండువిధములు. పరమాణు రూప జలము నిత్యము. పరమాణు సంయోగ రూప ద్వ్యణుకాదిక జలము అనిత్యము.

అనిత్యజలము శరీరేంద్రియ విషయభేదములచేఁ ద్రివిధము.

[జలసంబంధ శరీరము వరుణలోకవర్తి. జిహ్వాగ్రమునసుండి రసమును గ్రహించునది రసనేంద్రియము. నదీ నద సముద్రాదిక జలమును విషయజల మందురు. స్పర్శాదులెనిమిది. వేగము, గురుత్వ ద్రవత్వములు, రూప రస స్నేహములు అను 14 గుణములు జలమం దుండును. సాంసిద్ధిక ద్రవత్వము దీని విశేషగుణము.]

రాసాయనిక శాస్త్ర నిపుణులగు యూరపుఖండ వాస్తవ్యులు కొందఱు రెండు రకముల గాలుల సమ్మేళనమువలన జలము ఏర్పడు నందురు. హైందవ విజ్ఞానశాస్త్రవేత్తలు అట్లుగాక నీటిని సమ్మిశ్రము గాని పదార్థముగాఁ జెప్పిరి.

3. తేజస్సు:—ఉష్ణ స్పర్శము గలది తేజస్సు.

[ఉష్ణస్పర్శము కలుగుట లక్షణము. తేజస్సు లక్ష్యము.]

అది నిత్యము, అనిత్యము అను భేదముచే రెండు విధములు. నిత్యము పరమాణు రూపము. అనిత్యము కార్యరూపము.

అనిత్య తేజము తిరిగి శరీరేంద్రియ విషయ భేదములచేఁ ద్రివిధము. శరీరము ఆదిత్యలోకవర్తి. ఇంద్రియము కృష్ణశారాగ్రవర్తియై (కంటిలోని నల్లగుడ్లు కొన నున్నదై) రూపమును గ్రహించు నట్టి చక్షువు.

విషయము:—భౌమము, దివ్యము, ఔదర్యము, ఆకరజము అను భేదములచే తేజస్సు నాల్గురీతులు.

(1) భౌమము: భూమిపై నుత్పత్తి యగు పచ్యాదిక మగు తేజము.

(2) దివ్యము : ఆకసముపై నీటిచే ప్రకాశించు మెఱుపు మొదలగు తేజము.

(3) ఔదర్యము : తిన్న పదార్థమును జీర్ణముచేయుచు నుదరమున నుండు జఠర తేజము.

(4) ఆకరజము : గనినుండి పుట్టిన సువర్ణాది తేజము.

[స్పర్శాదు లెనిమిది, రూప వేగములు, ద్రవత్వము అను పదునొకండు గుణములు తేజస్సునఁ గలవు.]

యూరపుఖండ వాస్తవ్యులగు విజ్ఞానశాస్త్ర వేత్తలు జఠరాగ్ని యొక్క శక్తివలన పదార్థములు జీర్ణమగుట లేదనియు, భుజించిన పదార్థముల యుష్ణానుష్ణతలను బట్టి జీర్ణశక్తి హెచ్చుట, తగ్గుట జరుగునని చెప్పిరిగాని అది యెంతమాత్రము విశ్వసనీయముగా తోఁచదు.

4. వాయువు:—స్పర్శము కలిగియు రూపరహితమైనది వాయువు.

అది నిత్యము, అనిత్యము అని ద్వివిధము. పరమాణురూపమైనది నిత్యము కార్యరూపమైనది అనిత్యము. అనిత్యము శరీరేంద్రియ విషయభేదములచేఁ ద్వివిధము శరీరము వాయులోకవర్తి. స్పర్శగ్రాహకమై సమస్తదేహములయందును ఉండెడు త్వక్కే ఇంద్రియము వృక్షాదులను గదల్చుటకు కారణమగు వాయువు విషయ వాయువు శరీరమున సంచరించు ప్రాణవాయువు అదే. అది ఒక్కటియు స్థానభేదముచే తిరిగి అయిదు విధములుగా విభజింపఁబడును.

పంచవాయువులు :

(1) ప్రాణము : శరీరమున సంచరించుచు హృదయమునుండియు, నాసికనుండియు వెలువడుచుండునది ప్రాణవాయువు.

(2) అపానము : పొత్తికడుపునకు దిగువనుండి మల మూత్రాదులను బయలువెడలింపఁ జేయునట్టిది అపానవాయువు.

(3) వ్యానము : శరీర మంతటను వ్యాపించి యుండునట్టిది వ్యానవాయువు.

(4) ఉదానము : కంఠమున నుండి మాటాడ వీలు గలిగించునట్టిది ఉదాన వాయువు.

(5) సమానము : అన్నాశయమున జఠరాగ్నికి సమీపమున నుండునట్టిది సమాన వాయువు.

[రూపములేనిదిగాన వాయువు కంటి కగపడదు అని కొందఱు, అది నీలవర్ణము కలదని కొందఱు చెప్పుదురు. దుమ్ముతో గలిసిన గాలిని చాచి భ్రమపడినవారు గాలికి రంగున్నదని చెప్పుదురేమో కాని స్వచ్ఛమైన గాలికి రూపము లేదనియే చెప్పనగును. వాయువునందు స్పర్శాదు లెనిమిదియు, వేగము అను గుణము లున్నవి.]

5. ఆకాశము:—శబ్దము విశేషగుణముగాఁ గలది ఆకాశము.

[సమవాయ సంబంధముతో శబ్దమునకు అధారమగుట ఆకాశ లక్షణము. అది ఒక్కటియై సర్వత్ర వ్యాపించియుండుటే గాక నిత్యమై యుండును. అది పృథివ్యాది పంచ భూతములలో చివరిది. ఘటాకాశము మఠాకాశము అనువాని వాడుక ఉపాధిని బట్టి వచ్చినదే గాని ఆకాశము ఒక్కటే. సంఖ్య, పరిమాణము, పృథక్త్వము, సంయోగ విభాగములు, శబ్దము ఆకాశమందలి గుణములు.]

6. కాలము:— భూత భవిష్య ద్వర్తమానముల వాడుకకు హేతువైనది కాలము.

[జరిగినది, జరుగుచున్నది, జరుగఁబోవునది అనెడు వ్యవహారమునకు కారణ మని లక్షణము. కాలము లక్ష్యము. అది ఒక్కటియై సర్వత్ర వ్యాపించి నిత్యమైయుండును.]

7. దిక్కు — దశ దిశల వ్యవహారమునకును, దగ్గర దూరముల వాడుకకును కారణమైనది దిక్కు.

[ఉపాధి భేదములచే పెక్కు దిక్కులపేర్లు వ్యవహారములో నున్నను దిక్కు ఒక్కటే. ఇది సర్వత్ర వ్యాపించి శాశ్వతమై యుండును.]

8. ఆత్మ:— సమవాయ సంబంధముతో జ్ఞానమునకు ఆధారమైనది ఆత్మ

[ఆత్మ మనస్సుతోడను, మనస్సు ఇంద్రియముతోడను, ఇంద్రియములు వస్తు జాలముతోడను సంయోగము పొందినప్పుడే చైతన్యము కలుగుచున్నది. జ్ఞానసాధనము లైన కన్ను లున్నను చూచువాఁడు లేకున్నచో అనఁగా ఆత్మయొక్క కర్తృత్వము లేనిచో వస్తుసాక్షాత్కారసిద్ధి కలుగనేరదు గదా!]

ఆత్మ రెండు విధములు:— 1. పరమాత్మ, 2. జీవాత్మ.

పరమాత్మ (The Supreme Soul): సుఖదుఃఖాది ద్వంద్వముల కతీతుఁడు, నిత్యజ్ఞానమునకు ఆధారభూతుఁడు, సర్వజ్ఞుఁడు, పరమేశ్వరుఁడు నగు పరమాత్మ యొక్కఁడే.

జీవాత్మ (The Animal Soul): సమస్తప్రాణుల జీవనమునకు భిన్నభిన్న రూపములుగా వ్యాపించి, సుఖదుఃఖముల కాధారభూతుఁడై దేహేంద్రియముల నితరిస్తుఁడై నిత్యుఁడై యుండెడు జీవాత్మయు ఒక్కఁడే.

9. మనస్సు:—సుఖదుఃఖాదులను తెలిసికొనుటకు సాధనమైనయింద్రియము మనస్సు. (అది స్పర్శము లేనిది, క్రియ కలది యైయున్నది.)

[నేను సుఖపడుచున్నాను, నేను దుఃఖపడుచున్నాను అని యెఱుంగుటకు మనస్సనెడు జ్ఞానేంద్రియమే సాధన మగుచున్నది. ప్రతిప్రాణియొక్క జీవాత్మ యందును పరమాణురూపమున నిత్యమై ఉపాధిభేదమున అనంతమై యసంఖ్యాకమై యుండును.]

నవ ద్రవ్యముల సంగ్రహ వివరణ మింతతో ముగిసెనుగాన ఇంక చతుర్వింశతి గుణముల లక్షణములు దిగువను చూపఁబడును.

చతుర్వింశతి గుణములు: గుణసామాన్య లక్షణము:— గుణత్వజాతికి ఆశ్రయమగుట గుణలక్షణము. (గుణము లన్నిటియందు గుణత్వజాతి సమవాయ సంబంధముతో నుండు నట.)

(1) రూపము : చక్షురింద్రియముచే మాత్రము తెలిసికొనఁదగిన గుణము రూపము.

[అనఁగా కంటికంటె వేఱయిన యింద్రియములచేఁ జూడరాని దనుట.]

రూపములు ఆఱునొక్కవిధము:— (1) తెలుపు (White), (2) నలుపు (Blue), (3) పసుపు (Yellow), (4) ఎఱుపు (Red), (5) ఆకుపచ్చ (Green), (6) (గోధుమన్నె) బూడిదరంగు Brown). (7) చిత్రవర్ణము (Variegated).

[రూపము పృథివి, జలము, తేజస్సు అను మూఁడు ద్రవ్యములందు మాత్రమే కానవచ్చును. వాయువు, ఆకాశము, కాలము, దిక్కు, ఆత్మ, మనస్సు అను నాఱు ద్రవ్యములందును రూపము లేదు. పృథివియందు సప్తవిధ రూపములు (7 రంగులు) కాననగును. జల తేజస్సులందుఁ గల పరమాణు రూపము నిత్యము.]

ఈనాటి యూరపుఖండ వేదాంతులు వెలుతురులో చిత్రవర్ణము ఉన్నదనియు, మూఁడు పలకల గాజుకడ్డీతోఁ జూచినచో రంగులన్నియు స్పష్టముగాఁ గానవచ్చుననియు రుజువుచేసి యున్నారు.

(2) రసము : రసనేంద్రియము (నాలుక) చేఁ దెలిసికొనఁ దగిన గుణము రసము.

[ఇది 1. తీపి (Sweet) 2. పులుపు (Sour) 3. ఉప్పన (Salin) 4. కారము (Bitter) 5. ఒగరు (Astringent) 6. చేఁదు (Pungent) అని ఆఱు విధములు. భూమియందు పై ఆఱు రసములు ఉండును. నీటియందు మాధుర్యగుణము మాత్రమే ఉండును. జలపరమాణురూప రసము నిత్యము. తక్కిన రస మనిత్యము.]

ఆధునిక యూరపుఖండ వేదాంతులు స్వచ్ఛమైన నీటిలో పైనఁ జెప్పఁబడిన రసములలో నే యొక్కటియు లేదనిన్ని, ఒకవేళ ఏదైన రసము కనఁబడినచో నది భూమియొక్క సంపర్కమువలనఁ గలిగినదే గాని, జలమునకు సంబంధించినది కాదనియు సిద్ధాంతము చేసిరి.

(3) గంధము : ఘ్రాణేంద్రియముచేఁ దెలిసికొనఁదగిన గుణము గంధము.

[ముక్కుచే మాత్రమే గ్రహింపఁదగిన గంధత్వజాతికి ఆశ్రయము గంధమనుట. అది సుగంధము, దుర్గంధము అని రెండు విధములు. అట్టి గంధములు పృథివియందును, తద్వికారములయిన వస్తుజాలమందును పాక జనితములై అనిత్యముగా నుండును. పాకజనిత మనఁగా తేజస్సుతోఁ జేరుట. రకరకములయిన తేజస్సంయోగముల వలన పదార్థములకుఁ గ్రొత్తవైన రూప రస గంధ స్పర్శము లుదయించును. మాడుడు - మామిడి కాయలను గాలిచొరనిగదిలో నుంచి గడ్డికప్పి కాపు వేయుదురు. మఱికొందఱు పొగపెట్టి ఊఁదరిగొట్టుదురు దానివల్ల గలిగిన వేడిమి యనెడు తేజోగుణసంపర్కము వలన కాయలయందుఁ గల అకుపచ్చరంగు పోయి పసిమిరంగు వచ్చుట, పులుపుగుణము పోయి తియ్యఁదనము కలుగుట, గట్టితనము పోయి మెత్తనగుట, పచ్చివాసన పోయి మంచి పరిమళము వచ్చుట ఎల్లరకుఁ దెలిసినదే దా ! అందుచేతనే పాకజనితములగు పృథివియొక్క రూప రస గంధ స్పర్శములు తాత్కాలికములే గాని నిత్యములు కావని చెప్పఁబడెను.]

(4) స్పర్శము : త్వగింద్రియముచే మాత్రము తెలిసికొనఁ దగిన గుణము స్పర్శము.

[ఈ స్పర్శగుణము చర్మముకంటె వేఱగు నితరేంద్రియములనుఁ గనఁబడక త్వగింద్రియమునకు మాత్రమే తెలియఁబడునని భావము.]

అది శీతము, ఉష్ణము, సమశీతోష్ణము అని మూఁడు విధము లు.

[భూమి, జలము, తేజస్సు, వాయువు అను వాటిలోనియుంగు స్పర్శగుణము కలదు. జలమున (శీతస్పర్శము) శైత్యము, తేజమున (ఉష్ణస్పర్శము) ఉష్ణత, పృథివి వాయువుల యందు (సమస్పర్శము) సమశీతోష్ణము ఉండును. పృథివియుంగు పాకజనిత్వమునఁబట్టి రూప రస గంధ స్పర్శములు కిలుగుచు నుండును. అది ఆపాకజనిత్వమై నిత్యానిత్య భేదము కిలిగియుండును. పరమాణురూపమైన పృథివి నిత్యము. కార్యరూపమైనది అనిత్యము.]

(5) సంఖ్య : ఏకాది వ్యవహారమునకు సాధనమైనది సంఖ్య.

[ఒకటి, రెండు అను వాడుకకు కారణమైన గుణము సంఖ్య యనఁబడును. ఈ సంఖ్యకు ఒకటి మొదలు, పరార్ధము తుదియు నగును. పరమాణ్వాద్యణుద్రవ్యములందలి ఏకత్వము నిత్యము. ద్వ్యణుక త్ర్యణుకాదులం దుండెడు ఏకత్వము అనిత్యము. ఇది నవద్రవ్యములయందును నుండును.]

(6) పరిమాణము : మానవ్యవహారమునకు ముఖ్యకారణమైనది పరిమాణము.

[కొలతయొక్క వాడుకకు ప్రధాన సాధనమైనది. ఇది అణువు, ఇది మహత్తు, ఇది దీర్ఘము, ఇది హ్రస్వము అనెడు వాడుకలోని విషయమును నిర్ణయించెడు ముఖ్య సాధనము ఇదే. ఈ పరిమాణము నవద్రవ్యములందును ఉండును.]

(7) పృథక్త్వము : పృథగ్వ్యవహారమునకు ముఖ్యకారణమైన గుణము పృథక్త్వము.

[ఇది దీనికంటె వేఱు అని తేడాను చెప్పుటలో ప్రధానకారణమైనది. పుస్తకమునకంటె పలక వేఱు అని వాడుకలో చెప్పినప్పుడు పుస్తకము వేఱు, పలక వేఱు అనెడు పృథగ్భావము బోధపడును. ఈ పృథక్త్వగుణము నవద్రవ్యములందు నుండును.]

(8) సంయోగము : సంయుక్త వ్యవహారమునకు ముఖ్యకారణమైన గుణము సంయోగము.

['దానితో నిది కలిసియున్నది, ఈ రెండును కలిసియున్నవి' అనెడు వాడుకకు హేతువైన గుణమని భావము. అది పృథివ్యాది నవద్రవ్యములయందును ఉండును.]

(9) విభాగము : సంయోగ నాశమునకుఁ గారణమైన గుణము విభాగము.

[ఈ విభాగము అన్ని ద్రవ్యములయందును ఉండును. ఇది కర్మజ విభాగమనియు, విభాగజ విభాగ మనియు రెండు విధములు.]

1 కర్మజ విభాగము : కరము, కంకణము వేఱుగుట వలన నేర్పడును.

2 విభాగజ విభాగము : కరకంకణముల వేఱుపాటు వలన శరీరము కంకణము విభక్తమయ్యెననుట రెండవ విభాగము.

(10) పరత్వము : పరవ్యవహారమునకు అసాధారణ కారణమైన గుణము పరత్వము.

[ఇది పరము అనుచు వాడుకకు అసాధారణమగు కారణము. అనగా వీడు పెద్ద, ఇది దూరము అను వాడుకలో విషయమగునది పరిత్వము. దిక్కృతమైన పరత్వము (దూరత్వము) దూరస్థవస్తువునందును, కాలకృతమైన పరత్వము (పెద్దతనము) జ్యేష్ఠ వస్తువునందును ఉండును. కాలమునుబట్టి వీడు పెద్ద, వేరొకనుబట్టి యిది దూరము అనెడు వ్యవహారమును గలిగించునదే పరత్వమని సారాంశము. పరత్వము పృథ్వి, అప్పు, తేజస్సు, వాయువు, మనస్సు అను ద్రవ్యములయందుండును.]

(11) అపరత్వము : అపరమను వ్యవహారమునకు అసాధారణ కారణమైన గుణము అపరత్వము.

[వీడు చిన్న, ఇది దగ్గర అను వాడుకలో విషయమగునది అపరత్వము.

అది పృథివ్యాది చతుష్టయము, మనస్సు అనువానియందుండును. అది దిక్కృతము, కాలకృతము అని రెండు విధములు. దిక్కృతమైన యపరత్వము (ఇది దగ్గర) సమీపవస్తువునందును, కాలకృతమైన యపరత్వము (ఇది చిన్న) కనిష్ఠవస్తువు నందును ఉండును.]

(12) గురుత్వము : ఆద్యపతనమునకు అసమవాయి కారణమగు గుణము గురుత్వము.

[ఆట్టి గురుత్వగుణము భూమియందును, జలమునందును ఉండును. కాటిపండు నందు మొదట కలిగెడి పతనక్రియకు బరువు అసమవాయి కారణమగును. ఆద్యపతన క్రియయును, బరువున్న పండునందు సమవాయసంబంధముతోనే యుండును.]

(13) ద్రవత్వము : ఆద్యస్యందనమునకు అసమవాయి కారణమైన గుణము ద్రవత్వము.

[మొదటిపాఱుదలకు (మెరకనుండి పల్లమునకు పడుట) ద్రవత్వమే అసమవాయి కారణము. ద్రవత్వగుణము భూమి, జలము, తేజము అనువానియందుండును. జలమునందు ద్రవత్వము స్వభావసిద్ధము. పృథివీ తేజములందు ద్రవత్వము నిమిత్తకము. పృథ్వీవికారములగు ఘృతాదులయందును, తేజస్సంబంధముగల స్వర్ణాదులందును ద్రవత్వగుణము అగ్నిసంయోగమువల్లఁ గలిగెను గాన నిమిత్తసిద్ధ మనఁదగును.]

(14) స్నేహము:— చూర్ణాదులు ముద్ద యగుటకు అసాధారణ కారణమైన గుణము స్నేహము.

[అట్టి ఆర్ద్రతాగుణము కేవలము జలమునందేగాని కరగిన బంగారమందును, జలవికారమైన వడగండ్లయందును లేదనుట. లోకమున మానవులు మున్నగువారు ఒకరిపై నొకరు చూపెడు స్నేహము (మనస్సు ద్రవించుట) కూడ ఇట్టిదేయని చెప్పవచ్చును.]

(15) శబ్దము : శ్రోత్రేంద్రియముచే మాత్రమే గ్రహింపఁదగిన గుణము శబ్దము.

[చెవికి వినఁబడు గుణమే శబ్దము. అట్టి శబ్దగుణము ఆకాశమున మాత్రమే యుండును. అది ధ్వనిరూపము, వర్ణరూపము అని రెండువిధములు. ధ్వనిరూపము వాద్యాదులందును, వర్ణరూపము భాషాదులందును ఉండును. సంయోగము, విభాగము, శబ్దము అను మూఁడిఁటివల్లను ధ్వని కలుగుచున్నది.]

సంయోగజధ్వని : (చేతుల కలయికవల్ల) చప్పట్లు, తాళములు అనువాని వల్ల ధ్వని కలుగుచున్నది.

విభాగజ ధ్వని : వెదుళ్లు విఱచుట, చీల్చుట అనువానివల్ల కలిగెడు ధ్వని.

శబ్దజ ధ్వని : శబ్దము పుట్టిన స్థలమునుండి చెవికిఁ జేరువఱకు మధ్య పుట్టిన శబ్దము లన్నియు శబ్దజన్యములే.

[భాషాదిక మంతయు వర్ణాత్మక శబ్దమే. శబ్దజన్య శబ్దములలో మొదటిశబ్దము సిమ్మటి శబ్దమునకు అసమవాయి కారణము. వాయువు నిమిత్తకారణము అగును.]

(16) బుద్ధి : సర్వవ్యహారములకు సాధనమైన జ్ఞానము బుద్ధి.

[ప్రస్తావము ననుసరించి సందర్భశుద్ధిగా శబ్దములను ప్రయోగించుటకు కారణమైనది బుద్ధి. నా కీ విషయము లెస్సగాఁ దెలియును అనెడు నిశ్చయాత్మక జ్ఞానము బుద్ధికి లక్షణము.]

స్మృతి, అనుభవము అని బుద్ధి రెండు విధములు.

స్మృతి : భావన యనెడు సంస్కారమాత్రము (పూర్వపు తెలుపు) వల్లనే కలిగెడు జ్ఞానము స్మృతి.

[సంస్కారోత్పత్తికి బహిరింద్రియములనుండి పుట్టనిది, భావన యనెడు సంస్కార మాత్రమునుండి పుట్టునది యగు జ్ఞానము స్మృతి.]

ఈ. ఆ దేవదత్తుడి రెండే యను ప్రత్యభిజ్ఞ.

అనుభవము : స్మృతి కంటె వేఱుగు (తెలివి) జ్ఞానము అనుభవము.

[బుద్ధి ద్వివిధమే గావున స్మృతికాని రెండవది అనుభవమేయని చెప్పవలెను.]

అట్టి యనుభవజ్ఞానము యథార్థమనియు, అయథార్థమనియు ద్వివిధము.

యథార్థానుభవము : సహజ ధర్మము కల (విశేష్యమునందు) వస్తువునందు ఏర్పడిన ప్రత్యక్ష జ్ఞానమునెయొక్క అనుభవము యథార్థము.

[ఘటమునందు ఘటత్వజ్ఞానము యథార్థానుభవము. (ఘటమును జూచినప్పుడు ఇది ఘటము అనుజ్ఞానము కలుగుచున్నది.) ఇది ఘటమను తెలివిలో విశేష్యము ఘటము. దానియందుండు ధర్మమైన ఘటత్వము విశేషణము. ఘట ఘటత్వముల సంబంధము సమవాయము. రజతమునందు (వెండియందు) రజతత్వ జ్ఞానము యథార్థము. దీనికి ప్రమ (Right notion) యని తార్కికుల నామకరణము. శుక్తి (ముత్యపుచిప్ప) యందు రజతజ్ఞానము అయథార్థ జ్ఞానము. దీనికి అప్రమ (Wrong notion) అని పేరు.]

అయథార్థానుభవము : ఒక వస్తువునందు తానెరుగని ధర్మము లేకున్నను అట్టి ధర్మమున్నట్లు తలంచెడి జ్ఞానము అయథార్థము. దీనిని తార్కికులు అప్రమ యని, భ్రమ యని చెప్పుదురు.

శుక్తి రజతభ్రాంతి: శుక్తిని జూచి రజత మనుకొనుట తెలివి. } అయథార్థ జ్ఞానము.
రజ్జుసర్పభ్రాంతి: రజ్జువును జూచి సర్ప మనుకొనుట తెలివి. } అప్రమ, భ్రమ.
(Wrong notion)

యథార్థానుభవము నాల్గు విధములు:—(1) ప్రత్యక్షము (2) అనుమితి (3) ఉపమితి (4) శాబ్దము.

[ఈ నాల్గింటిని ప్రమ లందురు. వీనికి (1) ప్రత్యక్షము (2) అనుమానము, (3) ఉపమానము, (4) శబ్దము అనునవి నాల్గును ప్రమాణములు. నాలుగు ప్రమలకు ఇవి కరణములు. ప్రమకు కరణము ప్రమాణము.]

కరణము : వ్యాపారవంతమైన యసాధారణ (విశేష) కారణమే కరణము.

[కార్యమునకు ముఖ్యకారణమగుచు వ్యాపారముతోఁ గూడినచో కరణమగును.]

అసాధారణకారణము : కార్యత్వముకన్న తక్కువ ధర్మములగు ఘటత్వాది ధర్మములతోఁగూడిన ఘటాదులకు కారణమగుటయే యసాధారణకారణము. దీనిని విశేషకారణ మనియు, ముఖ్యకారణ మనియుఁ గూడ వ్యవహరింతురు

(1) ఘటమునకు దండము విశేష కారణము. ఎట్లనఁగా దండమువల్ల చక్రము తిరుగుట, చక్రపు తిరుగుడువల్ల ఘటోత్పత్తి మగుట జరుగుచున్నది అందుచే దండము చక్రభ్రమణము ద్వారా ఘటమును పుట్టించుచున్నదనుట.

[దీనిద్వారా కార్యము పుట్టునో అది వ్యాపారము.]

మఱికొన్ని ఉదాహరణములు: —

(2) తాతనుండి తండ్రి పుట్టినాడు. తండ్రికి మనుమడు కలిగినాడు. తాత (తండ్రి ద్వారా) మనుమడు కలుగుటకు కారణమైనాఁడన్నమాట.

(3) కోడిపెట్ట గ్రుడ్డునుండి వచ్చినది. కోడిపెట్టనుండి గ్రుడ్డు కలిగినది. కాఁబట్టి గ్రుడ్డు పుట్టుటకు గ్రుడ్డు కారణమైన దన్నమాట.

(4) ప్రిన్సిపాలుగారి భార్య ప్రిన్సిపాలుగారికి సలహాయిచ్చును. ప్రిన్సిపాలుగారు ఉపాధ్యాయులకు సలహా లిత్తురు. కాఁబట్టి ప్రిన్సిపాలుగారి భార్య తన భర్తద్వారా ఉపాధ్యాయులకు సలహాలు ఇచ్చుచున్నది.

(5) దేవుఁడు మానవుని సృజించినాఁడు. మానవుఁడు పాపమును సృజించినాఁడు. అందుచేత దేవుఁడే పాపమును సృజించినాఁడు.

కారణము : అన్యథా సిద్ధముగాని కార్యమునకు (కార్యోత్పత్తికి) నియతముగా పూర్వమున నుండునది కారణము.

[కార్యమైన ఘటము పుట్టకపూర్వము కారణమైన దండము విధిగా నచ్చట ఉండియుండు ననుట. కార్యోత్పత్తి గల ప్రతిస్థలమునందును కార్యమునకు ముందుండునది, అన్యథాసిద్ధముగానిది కారణ మని తెలియవలెను.]

కార్యము : ప్రాగభావ ప్రతియోగి కార్యము. (మొదట లేనిదై పిమ్మట కలిగినది.)

[ప్రాగభావము – ఇఁకముందు కార్యము పుట్టఁగలదను జ్ఞానములో విషయమగునది. దానికి ప్రతియోగి (విరోధి) కార్యోత్పత్తి. అనగా ఘటప్రాగభావమునకు ప్రతియోగి ఘటమగును.]

కారణము:— ఇది మూఁడు విధములు :

(1) సమవాయికారణము: దేనినుండి వేఱుచేయరాని సంబంధము గల కార్యము పుట్టునో అది సమవాయికారణము.

[తాదాత్మ్యసంబంధ మన్నను, అభేదసంబంధ మన్నను సమవాయ సంబంధమునకే పేరు. పటమునకు తంతువులు సమవాయికారణము. తంతువులు అభేదముతోఁ గలసి తంతువులందుండి సమవాయిసంబంధముతో పటమును బుట్టించును. పటము పటమందు అభేదముతో నుండి సమవాయిసంబంధముతో పటరూపమును బుట్టించుచున్నది.]

(2) అసమవాయికారణము :

(1) కార్యముతోఁగూడ నొకచోట సమవాయసంబంధముతో నుండి కారణ మగుట

ఉ. పటమునకు తంతుసంయోగము.
ఘటమునకు కపాలసంయోగము. } అసమవాయికారణము.

[జన్యవస్తువునకు అవయవసంయోగ మన్ననూట]

(2) కారణముతోఁ గూడ నొక వస్తువునందు సమవాయ సంబంధముతోఁ గలియుచు కారణ మగునది రెండవ యసమవాయి కారణ మగును.

ఉ. పటరూపమునకు తంతురూపము
ఘటరూపమునకు కపాలరూపము. } అసమవాయికారణము.

(3) నిమిత్తకారణము: సమవాయి అసమవాయి కారణములకంటె భిన్నమైన కారణము నిమిత్తకారణము.

ఉ. పటమునకు తురీ నేమాదికము (పలక, నాడె మొదలగునవి) నిమిత్తకారణములు.

ప్రత్యక్ష పరిచ్ఛేదము

ప్రత్యక్షము:— ప్రత్యక్షమయిన యథార్థ జ్ఞానమునకు వ్యాపారముతో గూడిన విశేషకారణము ప్రత్యక్ష ప్రమాణము.

[ఇంద్రియమునకు, వస్తువునకుఁ గలిగిన (సంయోగము వలన) సన్నికర్షమువలన పుట్టిన జ్ఞానమే ప్రత్యక్షము. (ఆత్మకు మనస్సుతోడను, మనస్సునకు ఇంద్రియముతోడను, ఇంద్రియమునకు వస్తువుతోడను కలయికవల్ల పుట్టిన 'ఇది ఘటము, ఇది పటము' అనెడు జ్ఞానమే ప్రత్యక్షప్రమ. ప్రత్యక్షమునకు ఇంద్రియములే కారణములు గాని జ్ఞానము కరణము (ప్రధాన కారణము) కాదు. అది నిర్వికల్పక సవికల్పక భేదముచే రెండు విధములు.]

నిర్వికల్పకము:—విశేష మెఱుఁగరాని జ్ఞానము నిర్వికల్పకము. ఇది యేదో యొకటి కావచ్చుననెడి నిరాకారజ్ఞానము నిర్వికల్పకము.

ఉ. "అటుపోయినది రంగడా?" అని యడుగగా "ఏవరో వెళ్ళినట్లున్నది" అని చెప్పెడు గుర్తు తెలియని జ్ఞానము నిర్వికల్పకము.

సవికల్పకము:—విశేషములను (గుర్తులను) బాగుగా నెఱింగిన సప్రకారకమయిన జ్ఞానము సవికల్పకము.

[ఇతఁడు కృష్ణుఁడు, వసుదేవ పుత్రుఁడు, లీలామానుష విగ్రహుఁడు మున్నగు విశేషములతోఁ గూడిన జ్ఞానము సవికల్పకము.]

ప్రత్యక్షజ్ఞానమునకు కారణమైన యింద్రియవస్తు సంయోగములు ఆఱువిధములు. (1) సంయోగము (2) సంయుక్తసమవాయము (3) సంయుక్త సమవేతసమవాయము (4) సమవాయము (5) సమవేత సమవాయము (6) విశేషణ విశేష్యభావము.

(1) సంయోగసన్నికర్షము: పదార్థము కనఁబడుటకు కారణమైనది సంయోగము. అనఁగా ఇంద్రియార్థ సన్నికర్షము.

[ఆత్మ మనస్సుతోడను, మనస్సు ఇంద్రియముతోడను, ఇంద్రియము ద్రవ్యముతోడను కలిసినప్పుడే వస్తుప్రత్యక్షజ్ఞానము కలుగునని భావము. దీనికే చక్షుస్సంయోగ సన్నికర్ష మని పేరు.]

(2) సంయుక్త సమవాయసన్నికర్షము : చక్షుస్సంయుక్త మనఁగా కంటికి ఘటరూపము కనఁబడుట.

[ఘటరూపము ఘటమునందు సమవాయ సంబంధముతో నుండుటగాన ఘట రూప ప్రత్యక్షజ్ఞానమునకు చక్షుస్సంయుక్త సమవాయ సన్నికర్షము కారణమైనది.]

(3) సంయుక్త సమవేత సమవాయ సన్నికర్షము : చక్షురింద్రియ సంయోగమునందున ఘటమునందు సమవేతమైన రూపము రూపత్వమునకు సమవాయ సంబంధము గలదగుట వలన ఘటరూపత్వ నిష్ఠమగు సామాన్య ప్రత్యక్షమందు సంయుక్త సమవేత సమవాయము సన్నికర్ష మగును.

[కంటిచూపులో కలిసిన ఘటమునందు సమవాయ సంబంధముతో నున్నది ఘటరూపము. అట్టి ఘటరూపసమూహమునందు సమవాయ సంబంధముతోనున్న ఘటరూప త్వము యొక్క ప్రత్యక్షజ్ఞాన మన్నమాట.]

(4) సమవాయ సన్నికర్షము : శ్రవణేంద్రియము ఆకాశరూప మగుటవల్లను, శబ్దము ఆకాశగుణ మగుటవల్లను, గుణి గుణముల సమవాయమువల్లను శ్రోత్రశబ్దములయందు సమ వాయ సన్నికర్షము.

[శబ్దము వినఁబడుటకు శ్రోత్రసమవాయము కారణ మని సారాంశము.]

(5) సమవేత సమవాయ సన్నికర్షము : శ్రోత్ర సమవేతమైన శబ్దమువందు శబ్దత్వముయొక్క సమవాయమువలనఁ గలిగెడు శబ్దత్వ సామాన్యాకారమందు సమవేత సమవాయ సన్ని కర్షము.

[శబ్దత్వమును చెవి గ్రహించుటకు శ్రోత్రసమవేత సమవాయము కారణ మని భావము.]

(6) విశేషణ విశేష్యభావ సన్నికర్షము : భూమిపై ఘటా భావము ఉన్నది అన్నప్పుడు చక్షుస్సంయోగముగల భూమి యందు (విశేష్యమందు) ఘటములేదు అనెడు విశేషణత్వము వలన అభావ ప్రత్యక్ష జ్ఞానమందు విశేషణ విశేష్యభావ సన్నికర్ష మగును.

[ఘటములేనిది భూమి. ఘటాభావము విశేషణము. భూమి విశేష్యము. భూమిపై ఘటము లేమి కనబడుటకు విశేషణ విశేష్యభావము కారణము.

ఈ విధముగా నైనచెప్పఁబడిన ఆఱువిధములయిన పన్నిక్కొన్నులలవఁ గలిగిన జ్ఞానమునకు ప్రత్యక్షప్రమ యనియు, ప్రత్యక్షప్రమితి యనియు పేరు కలవు. అట్టి ప్రత్యక్ష ప్రమితికి ఇంద్రియమే (ముఖ్యకారణము) కారణము. అందుచే వస్తుపాండిత్యజ్ఞానమునకు ఇంద్రియమే ప్రత్యక్షప్రమాణ మని తేలినది.]

అనుమాన పరిచ్ఛేదము

అనుమానము:—అనుమితి కరణము అనుమానము.

[కరణ మనఁగా వ్యాపారముతోఁ గూడిన విశేషకారణము. వ్యాపారమనఁగా ద్వారము. దేనిద్వారా కార్యమును కలుగునో అది. కార్యమునకు ముఖ్యకారణమై వ్యాపారముతోఁ గూడినచో కరణమగును.]

ఉ. 'పర్వతము వహ్నిమంతము, ధూమము కలది కావున' అను పక్షోపపత్తులను
పర్వతము – పక్షము, వహ్ని – సాధ్యము, ధూమము – హేతువు అగును.

అనుమితి:—పరామర్శమువల్లఁ గలిగిన 'పర్వతము వహ్నిమంతము' అనెడు జ్ఞానము అనుమితి.

పరామర్శము:– వ్యాప్తివిశిష్టమైన పక్షధర్మతాజ్ఞానము పరామర్శము.

[ఆ పర్వతము వహ్నివ్యాప్యమైన ధూమము గలది అను పరామర్శమువలన పర్వతము వహ్నిమత్తు అనెడు అనుమితి పుట్టును.]

వ్యాప్తి:—ఎచ్చట ధూమము ఉండునో అచ్చట వహ్ని యుండు నటిది సాహచర్య నియమము వ్యాప్తి.

వ్యాప్యము:—వ్యాప్తి విశిష్టము వ్యాప్యము.

పక్షధర్మత:—వ్యాప్యముయొక్క పర్వతాది వృత్తిత్వము పక్షధర్మత.

వ్యాప్తిజ్ఞానము:—వహ్ని వ్యాప్యము ధూమము.

అనుమానము స్వార్థ పరార్థ భేదములచే రెండు విధములు.

స్వార్థానుమానము:— తనయొక్క అనుమితికి హేతువైనది స్వార్థము

[స్వయముగా పెక్కు పర్యాయములు చూచుటచే వంటయిండ్లు మున్నగువాని యందు వ్యాప్తిని గ్రహించి (ఎక్కడెక్కడ పొగయుండునో అక్కడక్కడ నిప్పు ఉండునని తెలిసికొని) పర్వతప్రాంతమునకు పోయినవాఁడై పర్వతమందలి పొగ చూచి

ముదట అచ్చట నిప్పు ఉండునా యనెడు సందేహము కలవాఁడై పిమ్మట ఎచ్చట ధూమము ఉండునో అచ్చట వహ్ని యుండు నను వ్యాప్తిని స్మరించుకొన్నాఁడు. అటుపిమ్మట పర్వతము వహ్నివాస్యధూమవంతము అనెడు జ్ఞానము కలుగుచున్నది. దీనికే లింగపరామర్శ మని పేరు. దాని వలన పర్వతము వహ్నిమంతము అనెడు అనుమితి కలుగుచున్నది. పైనఁ జెప్పఁబడినది స్వార్థానుమానము.]

పరార్థానుమానమానము:—స్వార్థానుమానమును ఇతరునకుఁ దెల్పుటకై పంచావయవ వాక్యము నుపయోగించుట.

(1) పర్వతము వహ్నిమంతము – (పక్షమును దెలుపునది) – ఇది ప్రతిజ్ఞ.

(2) ధూమవత్త్వము వలన (అనుమాపకము) – ఇది హేతువు.

(3) వంటయిల్లువలెనే యేది ధూమవంతమో అది యగ్నిమంతము (జ్ఞానవ్యాప్తిని దెలుపును) – ఇది ఉదాహరణము.

(4) ఈ పర్వతమున్ను నిప్పును వీడని పొగ కలదే – (పక్షమునకు హేతువునకు గల సంబంధము) – ఇది ఉపనయము.

(5) పొగకలది కావున నిప్పున్నది – (సాధ్యహేతు సమన్వయము)– ఇది నిగమనము

ఈ వాక్యముచేఁ బ్రతిపాదింపఁబడిన లింగమువలన (రెండవది కూడ) పరార్థానుమానము కూడ అగ్నిని ప్రతిపాదించుచున్నది. స్వార్థానుమితియందును, పరార్థానుమితియందును లింగపరామర్శమే కరణము. కాఁబట్టి లింగపరామర్శము అనుమానము.

లింగము:—ఇది అన్వయవ్యతిరేకి, కేవలాన్వయి, కేవలవ్యతిరేకి యని మూఁడువిధములు. అన్వయవ్యతిరేకి అన్వయవ్యాప్తిని, వ్యతిరేకవ్యాప్తిని కలిగియుండును.

అన్వయవ్యాప్తి : హేతువు ఉన్నచోటునం దెల్ల సాధ్యము ఉండు ననుట అన్వయవ్యాప్తి.

ఉ. వంటయింటవలె ఎచ్చట పొగ యుండునో అచ్చట నిప్పు ఉండును.

వ్యతిరేక వ్యాప్తి : సాధ్యము లేని చోటున హేతువు ఉండదను నది వ్యతిరేక వ్యాప్తి. (సాధ్యాభావమునకు, హేత్వభావమునకు అయిన వ్యాప్తి)

ఉ. మహాప్రాదము వలె ఎచ్చట నిప్పు లేదో అచ్చట పొగ [illegible].

[అన్వయవ్యాప్తిలో హేతువు ముందు, సాధ్యము [illegible]. వ్యతిరేక వ్యాప్తిలో సాధ్యాభావము ముందు, హేత్వభావము [illegible].]

(1) అన్వయవ్యతిరేకి : అన్వయ వ్యతిరేక [illegible] కలుగుట అన్వయవ్యతిరేకి [illegible].

ఉ. పర్వతము వహ్నిమంతము. ధూమవత్త్వమువలన.

[పొగయున్న చోటున నల్ల నిప్పు [illegible] అన్వయవ్యాప్తి. నిప్పు లేని చోటున పొగయు లేదు. [illegible] వ్యాప్తి. ఉండువ్యాప్తులు ఉండుటచే నిచ్చట అన్వయవ్యతిరేకి యయ్యెను.]

(2) కేవలాన్వయి : అన్వయమాత్ర వ్యాప్తిని గలది కేవలాన్వయి హేతువు.

ఉ. ఘటము వస్తువు. ప్రమేయము కనుక. పటమువలెనే.

[ఇందు అన్నివస్తువులు ఈశ్వర జ్ఞానవిషయములు గాన ప్రమేయత్వమునకును వస్తుత్వమునకును వ్యతిరేక వ్యాప్తిలేదు.]

(3) కేవలవ్యతిరేకి : వ్యతిరేక మాత్ర వ్యాప్తిగలది.

1. పృథివి ఇతరద్రవ్యములగు జలాదులకంటె వేఱైనది. — ప్రతిజ్ఞ.
2. గంధవత్త్వము (వాసన కలిగియుండుట) వలన — హేతువు.
3. ఏది పృథివీతరములకంటె వేఱుకాదో అది గంధవత్తుకాదు. జలమువలెనే — ఉదాహరణము.
4. పృథివి ఆ రీతిగా (గంధము లేనిదిగా) లేదు — ఉపనయము.
5. కావున పృథివి జలాదులవంటిది కాదు. నిగమనము.

[గ్రంధవత్త్వము పృథివీ ద్రవ్యమాత్ర నిష్ఠ మగుటచే ఏది గంధవత్తో అది తదితర ద్రవ్యభిన్నమయిన దనుచో అన్వయ దృష్టాంతములేక వ్యతిరేకమాత్ర వ్యాప్తిని కలిగియున్నదిగాన కేవల వ్యతిరేకి యయ్యెను.]

పక్షము:—అగ్ని [illegible] ధూమవత్త్వము హేతు వయినప్పుడు పర్వతమువలె సందిగ్ధ సాధ్యవంతము పక్షము.

[[illegible] పర్వతము [illegible] పక్షము. పర్వతము [illegible] పర్వతము [illegible] మగును.]

సపక్షము:— [illegible] నిశ్చయములో విషయ మగు సాధ్యము కలది సపక్షము. మహానసము వలెనే నిశ్చిత సాధ్య వంతము.

[పర్వతము వహ్నిమంతమా కాదా యను సందేహము కలిగినప్పుడు వంట యింటి దృష్టాంతముచే నిశ్చయము చేసికొనుట సపక్షము.]

విపక్షము:—మహాహ్రదమువలె నిశ్చిత సాధ్యాభావ వంతము విపక్షము.

[సాధ్యము [illegible] చోటు విపక్షము. మడువులో (నీరుండు చేరి గాని) [illegible] నిశ్చయములో విషయమగు సాధ్యాభావము మడువు నందున్నది గాన అది విపక్షము.]

ఇంతవరకుఁ చెప్పఁబడినవి సద్ధేతువులు. ఇఁకముందు అసద్ధేతువులు చెప్పఁబడును.

హేత్వాభాసములు అయిదు విధములు:— (1) సవ్యభిచారము (2) విరుద్ధము (3) సత్ప్రతిపక్షము (4) అసిద్ధము (5) బాధితము. ఇవి హేతువులవలెఁ గనఁబడునుగాని విమర్శింపఁగా అసద్ధేతువులగును. వ్యభిచారము, విరోధము, సత్ప్రతిపక్షము, అసిద్ధి, బాధ అనెడు దోషములతోఁగూడిన హేతువులు దోషయుక్తములు.

1. సవ్యభిచారము:—ఒక చోటనే యుండవలె నను నియమము లేని దియు లక్ష్యము కాని చోటునందు సయితము ప్రవర్తించు నదియు సవ్యభిచారమగును.

[ఇది సాధారణము, అసాధారణము, అనుపసంహారి అని మూఁడు విధములు.]

సాధారణము : సాధ్యాభావ సద్వృత్తి సాధారణము. సాధ్యము లేనిచోట కూడ ఉండెడు హేతువు సాధారణము.

ఉ. పర్వతము వహ్నిమంతము ప్రమేయము కనుక.

[ఇందు హేతుసాధ్యములకు వ్యాప్తిలేక పోవుటచే నీ హేతువును ఆధారముగా గ్రహించి పర్వతమున వహ్నిని సాధింపరాదు.]

ఉ. పర్వతము ధూమవత్తు. వహ్ని కలదు గనుక.

[వహ్నియున్న చోటులనెల్ల పొగయుండవలెనను నియమము లేదుగాన ఇది యసద్ధేతువు. ఎట్లనఁగా వహ్నియున్న ఇనుపగుండునందు పొగలేదు. నిప్పుగప్పిన నిప్పునందు పొగ లేదు.]

అసాధారణ హేతువు: సర్వ సపక్ష విపక్ష వ్యావృత్తము. అన్ని సపక్షములందును విపక్షములందును కూడ ఉండని హేతువు.

[నిశ్చయముగ సాధ్యమున్న చోటునందును, నిశ్చయముగ సాధ్యము లేనిచోటునందును కూడ ఉండని హేతువు అసాధారణ హేతువు.]

ఉ. శబ్దము నిత్యము. శబ్దమగుటవలన.

[ఇచ్చట శబ్దము పక్షము, నిత్యత్వము సాధ్యము. శబ్దత్వము హేతువు. ఈశబ్దత్వ హేతువు నిత్యములగు ఆకాశాదులందు (సపక్షములందు) ను లేదు. అనిత్యములయిన ఘటాదు (విపక్షము) లందును లేదు. ఒక శబ్దమందు మాత్రమే యుండును. సాధ్యమున్నచోట ఉండని హేతు వని భావము.]

అనుపసంహారి : అన్వయదృష్టాంతము గాని వ్యతిరేకదృష్టాంతము గాని లేనిది.

[అన్వయవ్యాప్తికిగాని వ్యతిరేక వ్యాప్తికిగాని రెంటికిని దృష్టాంతములు లేనిది.]

ఉ. సర్వము అనిత్యము - ప్రమేయము గనుక.

[సర్వమునకు పక్షత్వము కలుగుటవలన దృష్టాంతమే లేదు. ప్రమేయత్వ మున్నచోటనెల్ల అనిత్యత్వమున్నదను అన్వయవ్యాప్తికి అనిత్యత్వము లేనిచోట ప్రమేయత్వము లేదన్న వ్యతిరేక వ్యాప్తికి కూడ దృష్టాంతము లేదనుట.]

2. విరుద్ధము:— సాధ్యాభావ వ్యాప్యమయిన హేతువు విరుద్ధము.

ఉ. శబ్దము నిత్యము. కార్యము కనుక.

[కార్యత్వము నిత్యత్వాభావ మగుటచే అనిత్యత్వమందు వ్యాప్తి కలుగును. అనిత్యత్వమును సాధించు హేతువును నిత్యత్వము సాధించుటకై హేతువుగాఁ చెప్పుట విరుద్ధహేతు లక్షణ మయ్యెను.]

3. సత్ప్రతిపక్షము:— సాధ్యహేతువులకు సాధ్యాభావ సాధకమగు హేత్వంతరము ఎచ్చట నుండునో అది సత్ప్రతిపక్షము.

ఉ. (1) శబ్దము నిత్యము. చెవులకు వినఁబడును గాన. (సత్ప్రతిపక్షహేతువు).
(2) శబ్దము అనిత్యము. కార్యము కనుక.

(1) మొదటి యనుమానవాక్యములో శబ్దము నిత్యము. నిత్యత్వము సాధ్యము. చెవులకు వినఁబడుట హేతువు.

(2) శబ్దము పుట్టును. అనిత్యత్వము సాధ్యము. కార్యత్వము హేతువు.

[మొదటి వాక్యములో శ్రావణత్వ హేతువుచే నిత్యత్వము సాధ్యమగుచుండగా కార్యత్వరూప హేత్వంతరముచే సాధ్యాభావమగు అనిత్యత్వము సాధింపఁబడును. పై విధముగా కార్యత్వరూపహేత్వంతరము ఉండుటచే శ్రావణత్వరూప హేతువు సత్ప్రతిపక్ష హేతువయ్యెను. (పక్షము = ఆశ్రయము.)]

4. అసిద్ధహేతువు:—ఆశ్రయాసిద్ధము, స్వరూపాసిద్ధము, వ్యాప్యత్వాసిద్ధము అని అసిద్ధహేతువు మూఁడు విధములు.

ఆశ్రయాసిద్ధము:— ఆశ్రయము ప్రసిద్ధముగాని హేతువు ఆశ్రయాసిద్ధము.

ఉ. గగనారవిందము పరిమళము గలది. అగవిందమగుటవలన. సరోజార విందము వలెనే.

[ఇచట గగనారవింద మనెడు ఆశ్రయమునందు గగనసంబంధిత్వము అప్రసిద్ధము. ఆకాశమున అరవిందమనుండుటయే అసంభవమైనప్పుడు పరిమళము ఉండును గాన ఆశ్రయాసిద్ధ మయ్యెను.]

స్వరూపాసిద్ధము : అప్రసిద్ధమైన హేతువుచే సాధింపఁజూచుట.

ఉ. శబ్దము గుణము – చాక్షుషమగుకనుక. రూపమువలెనే.

[ఇచ్చట శబ్దము ఆశ్రయము. గుణత్వము సాధ్యము. చాక్షుషత్వము హేతువు. శబ్దము కంటికి అగపడినని హేతుకల్పనము చేయుట అసంభవము, అప్రసిద్ధము అగును గావున నిది స్వరూపాసిద్ధహేతు వగును.]

వ్యాప్యత్వాసిద్ధము : వ్యాప్యత్వము ఏ హేతువునకు సరిపడదో అది వ్యాప్యత్వాసిద్ధ హేతు వనఁబడును. (సోపాధికమైన హేతువు.) సాధ్యమున్న చోటులందెల్ల నుండునది, సాధన

మున్న చోటులలచేల ఉండినిది వ్యాప్యత్వాసిద్ధము. సాధ్య వ్యాపకత్వము [illegible] లేకుండుట యుపాధి.

ఉ. పర్వతము ధూమవంతము – అగ్నిసంబంధము.

[ఇచ్చట పర్వతము పొగ అలు [illegible] స్థలముల పట్టి [illegible] ఉపాధి. ఎక్కడపొగయుండునో అక్కడ తడికట్టలసంయోగము అనుట వ్యాప్యత్వాసిద్ధము. కాల్చిన ఇనుపగుండు [illegible] తడికట్టలసంయోగము లేకపోయినచో ఎక్కడ పొగ యుండునో అక్కడ తడికట్టల సంయోగము ఉపాధి. (అగ్నిచేత కాల్చిన ప్రతి స్థలమునందు తడికట్టలసంయోగము లేదనుట.) ధూమమే పర్వతమున్నప్పుడు నిప్పులగుండు గిడి యుండదు, తడికట్టలసంయోగము ఉండదు. ఇచ్చట వహ్నిమాత్రము సాధ్యము కర్తవ్యమువలన వ్యాప్యత్వాసిద్ధహేతు వవుచున్నది.]

5. బాధితహేతువు:— దేనికి సాధ్యాభావము ప్రమాణాంతరములచే బాధితమగునో అది బాధితహేతువు. (సాధ్యమును బాధించునది యని భావము).

ఉ. అగ్నిచల్లనిది. ద్రవ్యమగుటనుక. జలమువలెనే.

[ఇచ్చట అగ్నియందు చల్లదనమును అనుమానప్రమాణముచే [illegible] ప్రత్యక్షప్రమాణముచే మట్టుపొని చూచినప్పుడు సాధ్యాభావమైన వేడిమిని [illegible] చుటచే నిద్రవ్యత్వగూఢ హేతువు బాధితహేతు వవుచున్నది.]

ఉపమాన పరిచ్ఛేదము

1. ఉపమితి కరణము ఉపమానము: ఉపమితికి వ్యాపారముతో గూడిన అసాధారణకారణము ఉపమానము. పదపదార్థములకుం గల సంబంధము ఉపమితి. సాదృశ్యజ్ఞానము ఉపమానప్రమాణము. సాదృశ్యజ్ఞానము దాని కరణము. ఒకచోఁ జెప్పఁబడిన దాని సాదృశ్యముచు బట్టి మఱియొకచోట స్మరించుట అవాంతర వ్యాపారము.

ఒకఁడు ఒక యాటవికునివలన గవయమృగము గోవువలెనుండు నని విని అడవికేగినప్పుడు ఆటవికునిమాటను స్మరించుకొనుచు తిరిగి గోవువంటి జంతువు నొకదానిని జూచును. వెంటనే యిది గవయ మృగము, గవయశబ్దవాచ్యము అనెడు ఉపమితి పుట్టుచున్నది.

శబ్దపరిచ్ఛేదము

ఆప్తుని వాక్యము (ప్రమాణ) శబ్దము. యథార్థములకు వాఁడు ఆప్తుఁడు

ఆకాంక్ష, యోగ్యత, సన్నిధియుఁగల పదసమూహము వాక్యము.

ఉ. శ్రీరాముఁడు ఏకపత్నీవ్రతమును సాలించిన మహాత్ముఁడు.

ఆకాంక్షలేని పదములవాక్యము : రాముఁడు, లక్ష్మణుడు, సీత, అడవి.

యోగ్యతలేకపోవుట : వాఁడు ఇంటిని నిప్పుతోతడుపుచున్నాడు.

సన్నిధిలేకపోవుట : వాఁడు...ఇంటిని...పూర్తిగా...తగులఁబెట్టుచున్నాడు. (మధ్యమధ్య ఆపివేయుట.)

పదము : శక్తికలది పదము.

[ఈ పదమువలన నీ యర్థము బోధకావలెనని ఈశ్వరుఁ డేర్పాటుచేసిన సంకేతము శక్తి. అంతేకాక వ్యాకరణము, ఉపమానము, ఆప్తవాక్యము, వ్యవహారము, వివరణము, నిఘంటువులు, వాక్యశేషము, సిద్ధపదసాన్నిధ్యము అనువాని ద్వారా శబ్దశక్తిని గ్రహింపవలెను.]

శబ్దము : వైదికము, లౌకికము అని శబ్దము రెండు విధములు.

వైదికశబ్దము : ఈశ్వరోక్తము కారణముగా వైదికము సర్వమును ప్రమాణము.

లౌకికశబ్దము : లౌకికమైన యాప్తవాక్యము ప్రమాణము. ఇతర మప్రమాణము.

వాక్యార్థజ్ఞానము శాబ్దజ్ఞానము. అదే ప్రమ. దానికి అసాధారణ కారణ మగు శబ్దమే ప్రమాణము.

మీమాంసకులు అర్థాపత్తి యను ప్రమాణమును అంగీకరింతురు. (అర్థముయొక్క ఆపత్తి దేనివలనఁ గలుగునో అది అర్థాపత్తి.)

ఉ. బలీయుఁడు దేవదత్తుఁడు పగలు భుజింపఁడు.

[పైవాక్యమున రాత్రిభాగమందైన భుజించనిచో బలిసియుండుట జరుగదు గనుక రాత్రి భోజనము అర్థాపత్తిచేఁ గల్పింపఁబడుచున్నది.]

తార్కికులు శబ్దమునకు ప్రామాణ్యమును అంగీకరింపరు; వాక్యమునకువలెనే. అర్థాపత్తిని అనుమాన ప్రమాణమునం గలిపి వేయుదురు. ఎట్లన :

ఉ. జీవదస్తుండు రాత్రి భుజించును. } అనుమాన ప్రమాణము.
పగలు భుజింపకయే బలిసియున్నంగున. }

ఉ. నూఱున్నవాఁడు ఏబది కలవాఁడగును. } వాగర్థిక ప్రమాణము.
అంతకంటె తక్కువసంఖ్య యగుటవలన. } సంభవ ప్రమాణము.

ఉ. నూఱున్నవాఁడు ఏబది కలవాఁడగును. } అనుమాన ప్రమాణము.
నూటికంటె తక్కువ కనుక.

ఉ. పట్టణము అపరిశుద్ధముగా నున్నది. }
అచ్చటనున్న మా స్నేహితుఁడు ముగ్గురు }
అనారోగ్యవంతులు గనుక.

ఉ. వాఁడు గట్టిగా మాట్లాడు చున్నాఁడు. }
చెవిటివాఁడు గనుక. }

ఉ. నిరుద్యోగము ఎక్కువగా పెరిగినది. }
మద్యనిషేధము ప్రవేశపెట్టినారు గనుక. }

ఉ. ఇతఁడు గొప్ప వేదాంతి. }
హిందువు లందఱు వేదాంతులే గనుక. }

[చేష్టలకు భావము అర్థసంకేతము కలదు కాబట్టి చేష్టకు ప్రమాణత్వము అంగీకరించవలెనని కొందఱందురు. ఆట్టి చేష్ట శబ్దముద్వారాగాని అనుమాన ప్రమాణము ద్వారాగాని తెలియపరఁబడునుగాన వేఱైన ప్రమాణముగా అంగీకరింపరు. తార్కికులు పై విధముగా ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము అను వాటిలోనే ప్రమాణములుగా అంగీకరింతురు. ఇవి యథార్థానుభవమునందలి విభాగములు.]

అయథార్థానుభవము

ఇఁకముందు అయథార్థానుభవము నిరూపింపఁబడును.

అయథార్థానుభవము : (1) సంశయము (2) విపర్యయము (3) తర్కము అను భేదములచే అయథార్థానుభవము మూఁడు విధములు.

సంశయము: ఒక వస్తువునందు ఇతరవస్తు ధర్మ మున్నట్లు తలఁచుట వలనఁ గలిగినది సంశయము. (ఒక ధర్మియందు గల విరుద్ధమైన నానాధర్మముల విశిష్టజ్ఞానము.)

ఉ. ఒక స్వరూపమును జూచి, "ఇది ముళ్ళూ? పద్మమూ?" అనెడు సందేహాత్మకబుద్ధి కలుగుట.

[ఇందు ముళ్ళూ కాదా? పద్మమా కాదా? అనెడు సందేహము కలిగినప్పుడు నాలుగు విశేషణముల సంశయ మందురు. ఒకేస్వరూపమునందు కొన్ని ముళ్ళలక్షణములు, కొన్ని పద్మలక్షణములు కనబడుచుండుటచే నట్టి సంశయాత్మకబుద్ధి కలిగెనని భావము.]

విపర్యయము:— దీనికి భ్రమ యనియు మిథ్యాజ్ఞాన మనియు, భ్రాంతి యనియు, అప్రమయనియు నామాంతరములు.

(1) మృత్యువుచిప్పను జూచి వెండి యనుకొనుట.

(2) త్రాడును జూచి పాము అనుకొనుట.

(3) ఎట్టగురాబి పున్నమను జూచి నిప్పనుకొనుట.

తర్కము:— వ్యాప్యము నారోపించుట మూలముగ వ్యాపకము నారోపించుట తర్కము.

ఉ. నిప్పు లేకపోయినచో పొగయు లేకపోవును.

[ఇచ్చట నిప్పు లేకపోవుట వ్యాప్యము. పొగ లేకపోవుట వ్యాపకము. అనగా నిచ్చట నిప్పుఉన్నది, పొగ ఉన్నదను భావము సిద్ధము.]

పొగ ఉన్నచోటున నిప్పు ఉండును. - ఇది సహచార జ్ఞానము.

నిప్పు లేనిచోటున పొగ ఉండదు. - ఇది వ్యాప్తిజ్ఞానము.

నిప్పు లేనిచోటున పొగ ఉండగూడదా? అను శంక కలిగినచో కారణమైన నిప్పు లేనప్పుడు కార్యమైన పొగ పుట్టగుగాదా అని శంకానివారణ చేసికొన నగును.

ఉ. కష్టపడి చదువకపోయినచో పరీక్షలో విజయము లేకపోయేది. (కష్టించి చదివినాను గనుక విజయము లభించిన దన్నమాట.)

స్మృతి:— అనుభవమువలెనే ఇది యథార్థము, అయథార్థము అని రెండువిధములు. ప్రమాజన్యమైనది యథార్థము. అప్రమాజన్యమైనది అయథార్థము.

17. సుఖము:— ప్రతిజీవి కోరునదియు మఱియొక కోరికకు లోబడని కోరికలో విషయమగునదియు సుఖము.

ఉ. "నేను సుఖపడుచున్నాను" అనెడు అనుభవమువలన గలిగెడు సుఖత్వమే సుఖలక్షణము.

18. దుఃఖము:— ప్రతిజీవి ప్రతిక్షణముగాఁ [illegible] [illegible]. [illegible] ద్వేషించునదియు [illegible] మరుగు.

ఉ. "నేను దుఃఖపడుచున్నాను" [illegible] [illegible] దుఃఖత్వమే [illegible].

19. ఇచ్ఛ:— [illegible] వస్తువునందలి కోరిక. ఇచ్ఛ [illegible] :
1. ఫలేచ్ఛ 2. ఉపాయేచ్ఛ.

ఫలేచ్ఛ:—తాను సుఖపడవలె నను కోరిక.

ఉపాయేచ్ఛ:—ఆలుబిడ్డలు ధనధాన్యాది సంపదలు మున్నగు [illegible] మీఁది కోరిక.

20. ద్వేషము:—శత్రువుపై పగసాధింపవలె ననెడి తలంపు (క్రోధము).

21. ప్రయత్నము:—ఒక కార్యసాధనకై చేసెడు కృషి.

22. ధర్మము:—ఉత్తమగతులకు సాధనమైన వేదవిహిత సర్వకర్మానుష్ఠానము.

23. అధర్మము:— నరకప్రాప్తి కారణమైన వేదనిషిద్ధ దుష్ట కర్మాచరణము.

ఆత్మమాత్రవిశేషగుణములు:— బుద్ధి, సుఖము, దుఃఖము, ఇచ్ఛ, క్రోధము, ప్రయత్నము, ధర్మము, అధర్మము— ఇవి ఎనిమిది.

బుద్ధీచ్ఛా ప్రయత్నములు ద్వివిధములు—నిత్యములు, అనిత్యములు. నిత్యములు ఈశ్వరునివి, అనిత్యములు జీవునివి.

24. సంస్కారము:— ఇది వేగము, భావన, స్థితస్థాపకము అని మూఁడు విధములు.

వేగము:— మనసున సమవాయ సంబంధముతో నుండెడు సంస్కారమునకు వేగ మని పేరు. (ఇది మనస్సునందేకాక

పృథివి, అప్పు, తేజస్సు, వాయువు అనువానియందును ఉండును.)

భావన:—ఇది అనుభవమునుండి పుట్టుచు స్మృతిని బుట్టించునది. ఇది ఆత్మయందు మాత్రమే యుండును.

స్థితస్థాపకము:—ఎన్ని పర్యాయములు మార్పుఁ బ్రయత్నించినను పూర్వపు స్థితికే వచ్చునది స్థితస్థాపకము.

ఉ. చుట్టిన యింతవాస, కుక్క తోక మున్నగునానియందు స్థితస్థాపకత్వ ధర్మము కలదు.

ఎన్నిపార్లు ఎగదీసినను ఎప్పటివుల్ల చుట్టుకొనిపోవు ధర్మము వానియందు కలదనుట.

చతుర్వింశతి గుణముల వివరణమునకుఁ బిమ్మట పంచ కర్మముల వివరణము లోగడ ఇవ్వఁబడెను

కర్మము:—చలనాత్మకమయినది కర్మము. కదలికరూపమైన దనుట.

(సంచరిత్మల వివరణములు చతుర్విధాభావములు ప్రత్యక్ష ఖండమున వివరింపఁబడెను గాన పునరుక్తి యగునని విరమింపఁబడినది. ఎందఱెన్ని పదార్థములు క్రొత్తవి కల్పనచేసి చెప్పినను, సమస్త పదార్థములు పైన వివరించినవానిలోఁ జేరియున్నందున పదార్థములు ఏడే యని స్థిరపడినది.)

విద్యార్థికల్పతరువు

ద్వితీయ సంపుటము

తత్సమములు - వాని రూపాంతరములు

అంకణము - అంకనము - అంగనము-అంగణము = నడిమిచోటు

అంకపాళి- అంగపాళి-అంకపాలి - అంగపాలి = అొమ్ము, కాఁగిలి

అంకురము - అంకూరము - అంకూర్యము = మొలక

అంకోటము- అంకోఠము - అంకోడము-అంకోరము- అంకోలము- కంకరోలము = ఊడుగుచెట్టు

అంగజుఁడు - అంగజన్ముఁడు - అంగభవుఁడు - అంగభువు = మన్మథుఁడు

అంగసంస్కృతి - అంగసంస్కరణ (స్కార)ము = నలుఁగు బెట్టుట

అంగారపా(లి)ళి - అంగారపోణి - అంగారపోళి = అంగరొల్లె యను భక్ష్యవిశేషము

అంగిరస-అంగిరసము-అంగిరస్సు - ఆంగీరస = ఒకానొక సంవత్సరము

అంగిరసుఁడు - ఆంగీరసుఁడు - ఆంగిరసుఁడు - ఆంగీరుఁడు = బృహస్పతి

అంఘము-అఘము - అంఘస్సు - అంహస్సు = పాపము

అంజిష్ఠుఁడు - అంజిష్ఠుఁడు - అంజిష్ఠువు = మార్యుఁడు

అంతము - అంత్యము = కడపటిది

అంతరిక్షము - అంతరీక్షము = ఆకాశము

అంతర్ధ - అంతర్ధి - అంత్రము - ఆంత్రము = ప్రేగు

అంత్రకూజము - అంత్రకూజనము = ప్రేగు లార్చుట

అందుకము - అందూకము = అందె

అంధతమసము - అంధతామిస్రము అంధాతమసము = చిమ్మచీఁకటి

అంబుధి-అంబునిధి-అంబురాశి = సముద్రము

అంబుదము - అంబుముక్కు - అంబుముచము = మబ్బు

అకరాకరభము-అకారకరభము - అకరాంభకము = అక్కలకఱ్ఱ

అకించనత - ఆకించనత - ఆకించన్యము = పేదఱికము

అకూపా(వా)రము – కూపారము – పారావారము = సముద్రము

అక్షదృక్కు – అక్షదృక్కుడు – అక్షిదర్శకుడు = వ్యాఖ్యాధికారి

అక్షదేవి – అక్షద్యూపు – అక్షధూర్తము = జూదరి

అక్షధూర్తలము – అక్షధూర్తిలము = ఎద్దు, ఆబోతు

అక్షరచణుడు–అక్షరచుంచువు = లేకి

అక్షోహిణి – అక్షౌహిణి = 21870 రథములు, అన్నిఏనుగులు, 65610 గుఱ్ఱములు, 109350 కాల్బలముగల సేన

అఖోటము – అఖోడము – ఆఖోట (డ)ము = కొండగోగు †

అగరువు – అగురువు = అగలు–ఒకొనాక సుగంధద్రవ్యము

అగస్త్యుడు – అగస్తి = ఒకానొక ఋషి, శివుడు

అగ్రజుడు – అగ్రజాతుడు–అగ్రజన్ముడు– అగ్ర(భవుడు)భువు– అగ్రేయుడు – అగ్రియుడు – అగ్ర్యుడు = అన్న

అగ్రియము – అగ్రీయము – ఆగ్రేయము – అగ్ర్యము = మొదటిది, ముఖ్యము

అగ్రేసరుడు – అగ్రపుడు–అగ్రతస్సరుడు = ముందు పోవువాడు

అజగర్దము – అలగర్దము = నీరుపాము

అజగవము – అజగావము – అజీగనము – అజిగవము – అజీగావము = శివుని విల్లు

అజజీవికుడు – అజజీవుడు – అజాజీవుడు – అజావికుడు – అజాపాలుడు = గొల్లవాడు

అజినము – ఆజినము = తోలు, చర్మము

అటనము – అతనము = ఎల్లప్పుడు తిరుగుట

అటరూపము – అటరూపము – ఆటరు (రూ) పము – ఆటరూపకము = అడ్డగింపు

అట్టహాసితము – అట్టహాసము – అట్టహాస్యము– అపహాసము –ఉపహాసము – అతిహాసము = నికటహాసము

అడపము – హాడపము = పక్కలాకుల ఇల్లై

అడ్డాణము – అడ్డణము – ఒడ్డణము = డాలు

అతిక్రమణీయము – అతిక్రమితవ్యము – అతిక్రమ్యము = అతిక్రమింపదగినది

అతిసారకి – అతిసారి = అతిసారరోగి

అతిసారము – అతీసారము – అతిసారకము = గ్రహణి

అధఃకరణము – అధఃకారము–అధఃక్రియ = క్రిందు పఱచుట

అధమర్ణుఁడు – అధమర్ణి – అధమర్ణికుఁడు – ఋణి (కుఁడు) = అప్పులసినొన్నవాఁడు

అధరోష్ఠము – అధరౌష్ఠము = క్రింది పెదవి

అధిదేవత – అధిదేవుఁడు – అధిష్ఠాన(సత) ము = అధిష్ఠానదేవత

అధిపతి – అధీశ్వరుఁడు – అధిభువు = ప్రభువు

అధ్యయ (ష్టము) మితము – అధ్యేమ (ము) = అధిక ప్రాప్తికము

అధ్వగుఁడు – అధ్వన్యుఁడు – అధ్వనీనుఁడు = బాటసారి, దారివాడు

అనధ్యయనము–అనధ్యాయము = విద్యార్థుల సెలవుదినము

అనవరతము – అనారతము = ఎల్లప్పుడు

అనాగుఁడు – అనాగసుఁడు – అనఘుఁడు = పాపము లేనివాఁడు

అనిమిషులు – అనిమేషులు = దేవతలు

అనుగమనము – అనుగమము – అనుగతి = అనుసరించుట

అనుచరిక–అనుచారిక–పరిచారిక = దాసి

అనుచింతి – అనుచింతన – అనుచింతనము = ధ్యానించుట

అనుపము–అనూపము = [illegible] గల దేశము

అనుబంధము – అనుబంధనము = సంబంధము

అనురాధ – అనూరాధ [illegible] నక్షత్రము

అనుశాసి – అనుశాసము – అనుశాసనము – అనుశాసకుఁడు – అనుశాసనుఁడు = [illegible] బోధకుఁడు

అన్వయము – [illegible] = పొందిక

అన్వయసతిము – అన్వీప్సము – అన్వీప్సతము – అన్వీప్సితము = ఎదిగిన బిడినది

అన్వీక్ష – అన్వీక్షణము – అన్వీక్షణము = ఆలోచన, పరీక్ష చేయుట.

అన్వీక్షికి–అన్వీక్షికీ = తర్కశాస్త్రము.

అన్వేషణ – అన్వేషణము – అన్వేషము = వెదకుట

అన్వే(ష్ట)మితవ్యము–అన్వేష్యము అన్వేషణీయము = వెదకఁదగినది

అప(కారము)కృతి–అపకృత్య(ము) –అపక్రియ = పరులకు కీడుచేయుట

అపక్రమము – అపక్రమణము = వెనుకకు తిరుగుట

అపక్షేపము – అపక్షేపణము = తోలఁగించుట

అపగ – అపగ = నది

అపథ్యము – అవపథ్యము = అహిత పదార్థము

అపపాత్రితుఁడు – అపపాత్రుఁడు – అపాత్రుఁడు = నిందితుఁడు

అపరాహ్ణము – పరాహ్ణము – పరాహ్ణము = పగటి చివరి భాగము

అపవాదము–ఉపవాదము = నింద

అపశదుఁడు–అపసదుఁడు = నీచుఁడు

అపసరము–అపసరణము – అపసర్ప(ణ)ము–అపసారము= తొలఁగుట.

అపాంక్తు(క్త్య)ఁడు – అపాంక్తేయుఁడు = వెలివేయఁబడినవాఁడు

అపహ్నవిహ్నము–అనహ్నవిహ్నము = ఎగ్గు

అపాంగము – అపాంగకము = కడకన్ను

అపారము – అవారము = ఈవలి దరి

అపార్థము – అపార్థకము=వ్యర్థము, అర్థము లేనిది

అపిధానము – పిధానము = కప్పుట

అపినద్ధము – పినద్ధము = కటబడినది

అపిహితము – పిహితము = మూయబడినది,

అపూపము – పూపము = అప్పము

అపేక్ష – అపేక్షణము = కోరిక

అపోదిక – అపోదికి – ఉపోదిక = ముట్టుబచ్చలి

అపౌరుషము–అపౌరుషేయము = ఆమానుషశక్తి

అప్రతికారము – అప్రతిక్రియ = మాఱు సేయుమి

అప్సర – అప్సరస = స్వర్గవేశ్య

అఫిని–అహిఫేనము – అహిఫేనము= నల్లమందు

అభయదాయి – అభయదుఁడు – అభయప్రదుఁడు = అభయమిచ్చువాఁడు

అభికుఁడు – అభీకుఁడు = కోరువాఁడు

అభిక్రమము – అభిక్రమణము – అభిక్రాంతి = ఆరంభము, మీఁదికొనుట

అభిగమనము – అభిగమము = సమీపించుట, పొందుట

అభిగ్రహము – అభిగ్రహణము = దొంగిలించుట, కలహము

అభిభూతము–అభీభూతము– అభ్యభూతము = దెబ్బ

అభిసారము – అభిసారణము = సేయి కొద్దిగా చేయుట

అభిచారము – అభిచారణము = శత్రుపీడాచారుల మారణతంత్రము

అభిచారి – అభిచారకుఁడు = గారడి చేయువాఁడు

అభిద్రవము – అభిద్రవణము – అభిద్రావము = ముట్టడి

అభినందము – అభినందనము = సంతోషము, పొగడుట

అభిభావకుఁడు – అభిభావికుఁడు – అభిభావుకుఁడు = అవమానించువాఁడు

అభివంత్రణము–అభిమంత్రము = పిలుపు

అభిమర్శనము – అభిమర్శము = చెఱచుట

అభియాచనము–అభియాచ్ఞము = వేఁడికోలు

అభియాత – అభియాయి = ఎదురుగా పోవువాఁడు

అభిరక్ష–అభిరక్షణము = కాపాడుట

అభిలాష – అభిలాషము = కోరిక

అభిలాషి – అభిలాషికుఁడు – అభిలాషుకుఁడు – అభిలషిత = కోరువాఁడు

అభివాదము – అభివాదనము – అభివందనము = నమస్కరించుట

అభిశస్తి – అభిశస్తము = యాచన, నింద

అభిశీనము – అభిశ్యానము = గడ్డకట్టినది

అభిశోకము – అభిశోచ(న)ము = ఎక్కువ దుఃఖము కలిగించునది

అభిసంగము – అభిసంజనము = ఆసక్తి

అభిసవము–అభిసవణము=పిండుట, సోమరసము త్రాగుట

అభిసేకము – అభిసేచనము = నీళ్లుచిలకరించుట

అభిసంధానము – అభిసంధాయము = సూచిక

అభిసాంత్వనము–అభిసాంత్వము= బతిమాలుట

అభీక్ష్ణము–అభీక్ష్ణము = అనుదినమైనది, ఎడతెగనిది

అభీక్షు – అభీక్షువు – అభీక్షువు = కనుబొమ్ము, కప్పుపత్రాకు

అభీరుకుఁడు– అభీలుకుఁడు–అభీరువు =భీతిలేనివాఁడు

అభ్యంగము – అభ్యంజనము = తైలంటు

అభ్యమిత్రీణ(యు)ఁడు – అభ్యమిత్రుఁడు = శత్రువు నిడుదగా కొనువాఁడు

అభ్యర్చ – అభ్యర్చన – అభ్యర్చనము – అర్చనము = పూజ

అభ్యర్థన – అభ్యర్థనము – అర్థన(ము) = కోరిక, ప్రార్థనము

అభ్యసనము – అభ్యాసము – అభ్యాశము = అలవాటు

అభ్యాఖ్యానము – అధ్యాభ్యానము = కల్లకోడము

అభ్యుపము – అభ్యుపమము – అభ్యోపము – అభ్యోపము = సుగ్గిళ్లు – పాళి

అభ్రేషము – అభ్రేషణము = న్యాయము

అమంగల(ళ)ము – అమండము – ఆమండము – ఏరండము = అనుబంధపుచెట్టు

అమస్సు – ఆమస్సు = కోపము

అమావసి (సి) – అమా(మూ)సి – ఆమావాస్య (స్య) – అమూమాంస్య = కృష్ణపక్షము చివరిరోజు

అమిశ్ఛము – అమిశ్ఛురము = పొగాకు, మేషము

అమాదృశుఁడు – అమూదృశుఁడు = ఇట్టివాఁడు–ఈదృశుఁడు

అమృతాంధుఁడు – అమృతాంధసుఁడు – అమృతాశసుఁడు = పెలుపు

అరగ్వధము – ఆరగ్వధము – ఆర్గ్వధము = శేలశెట్టు †

అరాతి – ఆరాతి – అరి = శత్రువు

అరాలము – అరాళము = మదపుశేనుఁగు

అర్గల – అర్గళ – అర్గల(ళ)ము – ఆర్గళి (ళము) = తలుపు గడియ

అర్గ (లి) ళి – అర్గ (లిక) ళిక = చిన్న గడియ

అర్చి – అర్చిస్సు = కాంతి, గోచిస్సు

అర్ఘణీయము – అర్ఘ్యము–అర్ఘిత వ్యము = ఇయ్యఁదగిన

అర్జకము – ఆర్జకము = తెల్ల గగ్గెర †

అలవాలము–ఆలవాలము = పాదు

అలి(లీ)గర్దము – అలగర్ద (ర్ధ)ము – అళి(ళీ)గర్దము – ఆలగర్దము = నీటిపాము, పల్లత్రాచు

అలి (లీ) కము – అ(ళి)ళీకము = పొసలు, అసత్యము

అవకుంఠ (న) ము – అవగుంఠ(న)ము = మేలిముసుఁగు

అవక్లేద(న)ము – ఆక్లేద(న)ము = తడియుట

అవగాహము – వగాహము – గాహము – అవగాహనము – గాహనము – విగాహ(న)ము = స్నానము

అవగ్రహము – వగ్రహము = వాన, కలవు

అవఘట్టన (ము) – ఆఘట్టన(ము) – ఘట్టన (ము) = బరగుక, రాపిడి

అవఘూర్ణన(ము) – ఆఘూర్ణన (ము) – ఘూర్ణన (ము) – ఘూర్ణము = తిరుగుడు

అవఘోష (ము) – అవఘోషణ (ము) – ఆ ఘోష (ణ) ము – ఆఘోష – ఘోష = చాటుట

అవఘ్రాతము – ఆఘ్రాతము = వాసన చూడఁబడినది

అవచయము – అవచాయము – అపచయము = పూలుకోయుట

అవచూడము - అవచూలము = సిగ, టెక్కెపు కుచ్చు

అవచ్ఛ(చ్ఛా)దము - ఆచ్ఛదము - ఆచ్ఛాద(న)ము = కప్పు, ముసుఁగు

అవటీటము - అవభ్రటము = చప్పిడిముక్కు కలిగి యుండుట

అవతంసము - వతంసము - ఉత్తంసము = కర్ణ (శిరో) భూషణము

అవతరణి (కి) - అవ (తరణము) తారిక - అవతారము - అవతరము = పీఠిక

అవధానము - వధానము = ఏకాగ్రత

అవధారణ (ము) - అవధారము - = నిర్ణయము

అవధూత - అవధూతుఁడు = దిగంబర సన్న్యాసి

అవని (నీ) ధరము - అవనీధ్రము = కొండ = పుడమి తాల్పు

అవపీడన (ము) - అపీడన (ము) - అవ (ఆ) పీడము = పీడించుట

అవభంగము - అవభంజనము - ఆభంజనము = విఱుచుట

అవమర్యాద - అమర్యాద = గౌరవము (హద్దు) లేమి

అవమానము - అపమానము = పరాభవము

అవహేల - అవహేలనము = తిరస్కారము

అవగంధక (ధక) - అవిగంధి(ని) = వాయింట †

అవాలము - ఆవాలము - ఆలవాలము = పాదు

అవిదుగ్ధము - అవిదూనము - అవిమరీసము = మేకపాలు

అవసే(చన)కము - ఆసే(చన)కము = చల్లుట, తడుపుట

అవస్తార (స్తరణ) ము - ఆస్తారము - ఆస్తరణము = వాస

అశ్మంతము - అస్వంతము - అశ్మంతకము = ప్రాయ్యి

అశ్రువు - అస్రువు - ఆశ్రము = కన్నీటి బిందువు

అశ్మగర్భము - అశ్మగర్భజము = మరకతమణి

అశ్రేష - ఆశ్రేష - ఆశ్లేష = అసిలేరు, ఒక నక్షత్రము

అశ్వయుజము - ఆశ్వయుజము = ఒకానొక మాసము

అశ్వసాది - అశ్వసాదుఁడు - అశ్వవారు (వాసు)ఁడు = గుఱ్ఱపుదొడు

అశ్విని - అశ్వకిని - అశ్వయువు = గుఱ్ఱపుతల చుక్క

అష్టపదము - అష్టాపదము = బంగారము

అష్టశ్రవసుఁడు - అష్టశ్రవుఁడు - అష్టశ్రవణుఁడు = బ్రహ్మ - అష్టకర్ణుఁడు

అసిధేనుక - అసిధేనువు - అసి తాంగము - అసి = కత్తి

అస్తంగతుఁడు - అస్తగతుఁడు - అస్తమితుఁడు = [illegible]

అస్వస్థము - అసుస్థము = జబ్బుగా నున్నది

అహం (కారము) కృతి - అహం (క్రియ) భావము - హంకారము = గర్వము

అహం (పూర్విక) ప్రథమిక - అహ (మగ్రిక) మహామిక = అహంకారము

అహఃపతి - అహర్పతి - అహ (ర్మణి) స్కరుఁడు = సూర్యుఁడు

అహేతుకము - అహైతుకము = కారణము లేనిది

అహోపురుషిక - ఆహోపురుషిక = గర్వము

ఆకర్ణనీయము - ఆకర్ణితవ్యము - ఆకర్ణ్యము = వినఁదగినది

ఆకూతము - ఆకూతి = సంకేతము, సందేహము

ఆక్రమణము - ఆక్రమము - ఆక్రాంతి = ఆక్రమించుట

ఆక్రోశకుఁడు - ఆక్రోశి - ఆక్రోష్ట = బిగ్గఱగా మొఱపెట్టువాఁడు

ఆక్షారణ - ఆక్షారము - ఆక్షారణము = బూతులు తిట్టుట

ఆఖ (ఖా) నము - ఆఖ (ఖర) ము - ఆఖ నిక (కనక) ము = గడ్డపాఱ

ఆఖేటము - ఆఖేటకము - ఖేటము = వేఁట

ఆగతము - ఆగతి - ఆగమ (న) ము = రాక

ఆగంతువు - ఆగంతుకుఁడు = అతిథి

ఆఘ్రా(ణీయ-తవ్య)ము - ఆఘ్రేయము = వాసన చూడఁదగినది

ఆచమనకము - ఆచామనకము = ఉమిసెడు పాత్ర

ఆచార్యాణి (ని) = గురువు గారిభార్య

ఆచ్ఛాద (న)కము - ఆచ్ఛాదము = కప్పుట

ఆజిగమిష - ఆంజిహిష = రావలెన నెడి కోరిక

ఆడంబరము - డంబ(ర) ము = డాబు

ఆఢ్యం(భవిష్ణువు) భావుకుఁడు = ధనికుఁడు కాఁబోవువాఁడు

ఆణకుఁడు - ఆణుకుఁడు = అల్పుడు

ఆతారము - ఆతరము = ఓడకేవు

ఆత్మఘాత(తు)కుఁడు - ఆత్మఘాతి = ఆత్మహత్య చేసికొనువాఁడు

ఆదత్తము - దత్తము = ఇవ్వబడినది

ఆది (తేయులు) త్యులు = వేల్పులు

ఆధు(ధూ)తము - అవధూతము = కదల్పఁబడినది

ఆనుపూర్వి - ఆనుపూర్వ్యము = పరిపాటి

ఆపత్తు-ఆపత్తి-ఆపద = విపత్తు

ఆపృచ్ఛ(న)ము-ఆప్రచ్ఛనము = కుశల ప్రశ్నము

ఆపోశనము - ఆపోశానము = ఆచమనము

ఆప్లవ (న) ము-ఆప్లావము = మునుక, నీళ్లు చల్లుట

ఆఫీనము-ఆఫీని-ఆఫూకము- అహిఫేనము-హాఫువు = నల్లమందు

ఆభిచరణికము - ఆభిచారికము = శత్రుమారణ తంత్రము

ఆభిషువు - ఆభీషువు = కిరణము

ఆమంత్రణ(ము) - ఆమంత్రము - అభిమంత్ర(ణ)ము = పిలువు

ఆమి(మీ) క్ష-ఆమిక్ష (క్షీయ)ము = పెరుగు, పాలవిరుగుడు

ఆమ్ల (క) - ఆమ్లి(క) - ఆమ్లీక = చింతచెట్టు

ఆయతితము - ఆయత్తము = అధీనము

ఆయవారము - యాయ(యా)వరము = భిక్షాటనము

ఆయుధీకు(యు)ఁడు = ఆయుధజీవి

ఆయు (వు) స్సు - ఆయుష (రాయ)ము = జీవిత పరిమాణము

ఆరంభ(ణ)ము - ప్రారంభము = పని మొదలు పెట్టుట

ఆరభటము-ఆర్భ (ర్భా) టము = చిన్నపాటు, ధైర్యము

ఆరాతి - అరాతి-అరి = పగవాఁడు

ఆరా(ర) వము-సం(వి) రావము - రా (ర) వము = ధ్వని

ఆరోపణీయము - ఆరోపితవ్యము- ఆరోప్యము = ఆరోపింపఁదగినది

ఆరోహకుఁడు-ఆరో(హి)హుఁడు = ఎక్కువాఁడు

ఆర్ద్ర (క)ము - ఆర్ద్ర జ(జాతక - శాక) ము = అల్లము

ఆర్షము - ఆర్షేయము - ఋషి సంబంధి = వేదాదికము

ఆలంభ (న) ము - అవలంభ (న) ము = చంపుట

ఆలవాలము - ఆవాలము = పాదు

ఆలానము - ఆలానికము = ఏన్గును గటెడు (త్రాడు) కంబము

ఆలాపకుఁడు - ఆలాపయిత - ఆలాపి = రాగమును విస్తరించి పాడువాఁడు

ఆలింద (క) ము - ఆళింద (క) ము = తలవాకిటిగది

ఆలోకకుఁడు - ఆలోకి (త) = చూచువాఁడు

ఆ వ ర ణీ య ము - ఆ వ రి (రీ) తవ్యము = చుట్టుముట్టఁదగినది

ఆవాహ్య (హనీయ) ము - ఆవాహితవ్యము = పిలువఁదగినది

అవి ష్కరణ (ష్కార) ము-అవి (ష్కృతి) ష్క్రియ = వెల్లడి చేయుట

ఆశంసకుఁడు - ఆ శ ం సి (త) = కోరువాఁడు, చెప్పువాఁడు

ఆశ్రమి - ఆశ్రమికుఁడు = ఆశ్రమ గ్రహీత

ఆసేవ (నము) - సంసేవ(నము) = లెస్సగాసేవించుట

ఆస్థ - ఆస్థితి = మిగుల ఆసక్తి కలిగి యుండుట

ఆస్ఫాలి (కుఁడు)-ఆస్ఫోటకుఁడు = బాహువులు చఱచుకొనువాఁడు

ఆస్మాకీనుఁడు - ఆ స్మా కు ఁ డు - అస్మదీయుఁడు = మనవాఁడు

ఆస్వాదన (ము) - ఆస్వాదము - ఆస్వదన (ము) = రుచిచూచుట

ఆహోపు (పూ) రుషిక-అహోపు (పూ) రుషిక = గర్వము

ఇంది - ఇందిర = లక్ష్మి

ఇందివరము - ఇందీవరము - ఇంది రావరము = నల్లకలువ

ఇందురము - ఇందూరము = ఏలుక

ఇక్షుశాకట(కిన)ము - ఐక్షుకము= చెఱకు పొలము

ఇక్షువాలిక - ఇక్ష్వారి (లి)క = రెల్లుగడ్డి

ఇభ్యకుఁడు - ఇభ్యుఁడు = రాజు, ధనికుఁడు

ఇరిణము - ఈరిణము = మైదానము

ఇర్గల (ము) - ఇర్గళ (ము) = తలుపు గడియ

ఇలీశము - ఇల్లీశము = చేఁప

ఇషిక (ము) - ఇషీక (ము)-ఈషి (షీ) క=రెల్లు, కుంచె

ఇష్టక - ఇష్టిక = ఇటుక

ఇష్వసనము - ఇష్వాసము = విల్లు, అమ్ములపొది

ఈడ(ల)కుఁడు - ఈడ(ల)యిత - ఈ డి (లి) త = పొగడువాఁడు

ఈదృక్షము - ఈదృ(శము) క్షువు = ఇట్టిది

ఈర (కుఁడు) యిత - ఈ రి (త) = పురికొల్పువాఁడు

ఈర్ష్యాలు(ళు)వు- ఈర్ష్యు(వు)ఁడు- ఈర్ష్యకుఁడు = అసూయా పరుఁడు

ఈహ - ఈహనము-ఈహితము = కోరిక

ఈహామృగము - ఈహావృకము = తోఁడేలు

ఉంద (ను) గువు – ఉంటుగము = ఎలుక

ఉంగుణము – ఉంగ్కుణము – మంగ్కుణము = [illegible]

ఉచ్చాటనము – ఉచ్చాటనము = భూతాదులను వదలగొట్టుట

ఉచ్చూడము – ఉచ్చూలము = పెండాపరమ్చు

ఉచ్చ (యచ్చా) సు – ఉచ్చ (యచ్చా) సు = పాపము

ఉచ్చ్వాసనము – ఉచ్చ్వాసనము – ఉచ్ఛ్వాసితము = [illegible]

ఉచ్చ్వసి (త్త) – ఉచ్ఛ్వసించుడము – ఉచ్ఛ్వసయిత = [illegible]

ఉజ్జృంభ (ణము) – ఉజ్జృంభ (భిత) ము – జృంభ – జృంభ (భిత) ము = ఆవులింత

ఉడీనము – ఉడయనము = పక్షి

ఉత్క – ఉత్క-ల = తీలుగు

ఉత్క-మ (ణ) ము – ఉ (శ్వాంతి) శామము = మీఁదికిఁబోవుట

ఉత్లేక-శ (క) ము – ఉత్లేశకము = విచారము కలిగించునది

ఉత్తమ (ర్ణుడు) ర్ణికుడు = అప్పిచ్చువాడు

ఉత్తర (ఫల్గుని) – ఉత్తరఫాల్గుని = [illegible]

ఉత్పల (ము) ము – ఉత్పలము = [illegible]

ఉత్పాత (ము) ము – ఉత్పాతము = [illegible]

ఉత్ప్రేక్ష (ము) ము – ఉత్ప్రేక్షాలంకార = [illegible]

ఉత్ప్లవ (ము) ము – ఉత్ప్లవము = [illegible]

ఉత్సన్న (ము) ము – ఉత్సన్నము = [illegible]

ఉదక (కుంభము – కలశము) = కుండ

ఉదగ్ర (ము) ము – ఉదగ్రత (వ్యాధి) = [illegible]

ఉదీర్ణ (వ్యాధి) దీనము = [illegible]

ఉద్గ్ర (ద్ధ)రణము – ఉద్గ్రహణము – ఉ (ద్ధ్వాంతి) ధ్వనించుట = [illegible]

ఉద్ఘట (ను) ము – ఉద్ఘాట (ను)ము = [illegible]

ఉద్ఘు (ద్ఘో)షితము – ఉద్ఘుష్టము = ధ్వనించునది

ఉద్బంధ (న) ము = ఉరితీయుట

ఉద్భిద(జ్జ)ము = రత్నసుల్ఫాశాది

ఉద్రవ్యము (ణ) ము = శత్రురసాటు

ఉద్వాహ (న) ము – ఉ (ద్వా) హ (న) ము = పెండ్లి

ఉద్వాచ(ద)నము = మొలి

ఉన్నతము – ఉత్తము = తడిసినది

ఉన్మత్త (దితు) డము – ఉన్మ దిష్ణువు = పిచ్చి యత్తినవాడు

ఉన్మనసు(స్కు)డు – ఉన్మనుడు = అన్యమనస్కుడు

ఉన్మాదము – ఉన్మదము = పిచ్చి – ఉన్మాదము

ఉన్నిద్ర(నిత)ము – ఉన్నీల (నీత)ము – ఉన్నిలితము = బాగా విచినది

ఉన్నేత్ర (ణ) ము – ఉన్నేత = నన్ను వెలుపటి

ఉపకారకుడు (క) – ఉపకారము = మిత్రు

ఉపది (క)–ఉపనీక–ఉపాటి– ఉప జేహ్వా(జిహ్వా)క = నెవళ్ళుగు

ఉపదేశి (శకుడు) – ఉపదేష్ట = బోధకుడు

ఉపయమ(న)ము–ఉపయామము = పెండ్లి

ఉప స్తంభ (న) ము – ఉప ష్టంభ (న) ము = తోడ్పాటు – ఊత

ఉపాకర్మ(రణ)ము – ఉపాకృతము = వేదాధ్యయన ప్రారంభకర్మ

ఉపాలంభ(న)ము = మర్మమును దూజి తూలనాడుట

ఉరగము – ఉరంగము = పాము

ఉరచ్ఛ(శ్చ)దము = కవచము

ఉర్వర – ఊర్వర = పంట నేల

ఉలూకము – ఊలూకము = గ్రున్నగూబ

ఉలూ (నూ) ఖలము– ఉలూఖల (లి) కము = రోలు

ఉల్ము (ల్మూ) కము–ఉల్క (ము) = మండెడు గొఱివి

ఉల్బంత (స) ము = దుప్పటి

ఊఢనవ్య (వ్య) ము = పొ దుగునం బుట్టిన పాలు

ఊ (ఉ) ర్ణనాభము – ఊర్ణనాభి– ఊర్ణపటము – ఊర్ణాయువు = పాలపురుగు

ఊరీకృ (తి) తము – ఊరరీ (కృతి– నీతము – క్రియా) కారము = అంగీకారము

ఊష్మ (ము) – ఊష్మాగమము – ఊష్మోపగమము = వేసంగి

ఊహాని – ఊహిని = చీపురు

ఋ జి మ – ఋ జు త (త్వము) = తిన్నన

ఋతము – సూనృతము = సత్యము

ఋత్విక్(జుడు)క్కు = యాజకుడు

ఋష్య (ము) – ఋష్మ (ము) – ఋష్మకము = మనుబోతు

ఋష (పి) గంధ – ఋషగంధిక – ఋష్యగంధ(ధి–ధిక) = పాల గుమ్మడి

ఔడుం(దుం)బరము– ఉడుం(దుం) బరము = మేడి† రాగి†

కంకట (క) ము = కవచము

కంకే (లి) ళి – కంగేలి = అశోకము

కంచు (లి) ళి – కంచులి (ళి) క – కంచుకము – కంచూలము = అవిక

కంట (క – కి – కీ) ఫలము = పనస † పల్లేరు

కండు(దు) కము – గేందుకము = బంతి

కండూయ – కండూతి – కండువు – కచ్చువు = తీఁట, దురద

కండూర(ల)ము – కండూలకము = కంద

కంధరి – కంధారి = ముండ్లచెట్టు

కంపల (క్ష్మము) క్ష్మి = గాలి

కంబళ(క)ము – కంబ (లము)లిక = ఉన్నిబట్ట

కకు (త్తు) దము = ఎద్దుమూఁపురము

కక్ష (చ్చ) పము = తాఁబేలు

కక్ష శా (యము) యువు = కుక్క

కచ పక్ష (పాశ) ము – కబరి = కొప్పు

కట(క)ము – కటి = పిఱుఁదు

కటిల్లకము – కఠిల్ల(క)ము = కప్ప

కడంక(గ)రము = పెసరమున్నగువాని పొట్టు, పొల్లు మొ॥

కడ(ల–ళ) త్రము = భార్య, క్షేత్రము

కణాటీన(ర)ము = కాటుక పెట్టె

కథ – కథాని (లి) = చిన్నకథ

కనీని(క)–కామనిక = కంటినల్లగ్రుడ్డు

కని (ష) ష్ఠిక – కనీని (క) = చిటికెన వ్రేలు

కపటి(కుఁడు) – కపటుఁడు – కాపటికుఁడు = మోసగాఁడు

కపర్ద (క) ము – కపర్దిక = గవ్వ, జటాజూటము

కపి(వి)లము = గోగోజనపురంగు

కఫణి – కఫోణి = మోచేయి

కబరము – కవరము = కొప్పు, ఉప్పు

కమండ (లము) లువు = సన్న్యాసుల జలపాత్ర

క(కా) మనుఁడు – కామయా (యమా) నుఁడు–కామ (యిత) లుఁడు– కాముకుఁడు = కామించుచున్నవాఁడు

కర్పసి – క (కా) ర్పాసము = ప్రత్తిచెట్టు†

కర్బూ(ర్వూ)రము = పసుపు, బంగారము, హరిదళము

కలికా(హా)రి = నీరుపిప్పలి †

కలిమార (క) ము – కలిమాల (క) ము = దుర్గంధకానుగ†

కవా (పా) టము – కువాటము = తలుపు

కొసుమునుము – సుమనము = పూవు

కూలి (లీ) చరము = ఏస్సు, చమరీ మృగము

కృంసనము–కర్తనము = కత్తిరించుట

కృకిలాశ (స) ము – కృకసూలాశ (స) ము – కృకవాసిసు = తొసుపుల్లి

కృత్తివా (స) సుడు = కిరాతుడు

కృపి– కృపి – కృపణుడు = పిసినిగొట్టు

కృమ (మి) కుడు – కృమిహాడు – కృమీవలుడు – కర్మకుడు = పేద్దగాడు

కృ స్నే ధ (ధు) స్తో ర ము = కృతఘ్నుడు మ్మర్తత్తే †

కేశ (స) రము = పూలలోనాగము వలె నుండునది, బాలం

కేశ (స) రాస్లము = మామిడిపలము

కేశ (స) రి = పింజము, సుగ్గిము

కైచార(రి)కము–కైచార్యము = పరిమడుల సమూహము

కైలాటి – కైలాటి (క)ము = వంచన

కైవర్తము – కైవర్తి = తుంగముస్తె

కోటరి – కోటవి = దొసమొలగల స్త్రీ

కోటి (టీ) రము = కిరీటము

కోటి (టీ) వర్ష = తిక్క

కోపనకుడు – కోపనుడు = కోపిలుండు

కోశ (ష) కారము = చట్టుపురుగు

కోశ (చ – స) ల [illegible]

కోశ (శ) మి = పొగుడు

కోమ (శ) ము = [illegible]

కోష్ణము – కో(సుష్ణ)మ్మము = వెచ్చనిది

[illegible] (శ)ము – [illegible]ము = గాల్యము

కొలసీ(మీ) ము [illegible] గాసుగ

కొలసేగ (కేము) డు – [illegible] పుట్టుర్తిగ

[illegible]మ్మ (స్థ)కుడు – [illegible] = పుట్టి, [illegible]

[illegible]ంచము – [illegible]

[illegible]ంస్థుడు – [illegible]

[illegible]ంధ(ను)డు – [illegible] = గోపనుండు

[illegible]మ (థ) ము – [illegible] = బడలిక

[illegible]శకుడు – [illegible]తుడు – [illegible] = బాధించువాడు

క్వణ (న) ము – (ని) క్వాణము – నిక్వణము = ధ్వని

క్షత్త్రి (య) – క్షత్రి(యక)యాణి = రాచస్త్రీ

క్షీర(ని)ధి – క్షీరాబ్ధి = పాలసముద్రము

క్షురకుడు – క్షురి–క్షౌరి(రుడు) = మంగలి

క్షేమ (ం) కరము - క్షేమ (క) కారము = మేలుచేయునది

ఖంజఖేట(ల)ము - ఖంజరీట(క)ము - ఖంజనము = కాటుకపిట్ట

ఖచరము - ఖేచరము = పక్షి

ఖజ (ము) - ఖజ (జా) కము = చల్లకవ్వము

ఖట్టాశ (స) ము = పునుగుపిల్లి

ఖ (ట్ట) ట్వ - ఖట్టి(ట్వి)క - ఖట్వ (ట్వా) క = మంచము

ఖరకో(ర్వా) ణము=తీతువుపిట్ట

ఖరాలి(ళి)కుఁడు = మంగళి

ఖరింధము (యు) ఁడు = గాడిద పాలు త్రాగువాఁడు

ఖరూలిక - ఖురలిక =శస్త్రాభ్యాసము

ఖలి (లీ) నము = కళ్లము

ఖల్లా (ల్లి - ల్లీ - ల్వా)టుఁడు = బట్టతలవాఁడు

ఖస్క- (స్కా) సము =గసగసాలు

ఖాట (ము)-ఖాటి (క) - ఖట్టిక= శవవాహనము

ఖారి (రీ) కము - ఖారీవాపము = పెద్దయీడె చెట్టు

ఖిఖి (డ్ఖి) రము = సక్క, కురువేరు

ఖిలి (లే) శము = ఒక రకము చేఁప

గంగా (గాంగ) టేయము=ఒకచేఁప

గంగక - గంగాక - గంగిక=గంగ

గంధకా (హా) రిక = సైరంధ్రి

గంధకే (చే) లిక =కస్తూరి

గంధ (ఫలి) మేదిని - గంధమోది (హి) ని = సంపెంగ †

గంధో (ధౌ) తువు = పునుగు పిల్లి

గజాద (శ) నము = రావిచెట్టు

గడు (డ్డు - డ్డూ) కము= బంగారు గిన్నె

గడురు (లు) ఁడు = పొట్టివాఁడు

గడోర (ల) ము = బెల్లము, కబళము

గదాభృ (త్తు) తుఁడు - గదాధరుఁడు-గది=విష్ణువు

గరాధి (యి-షి) క - గవాధి (షి) క=లక్క

గరము-గరళము=సర్పవిషము

గర్ధనుఁడు - గృధ్రువు =పేరాసగలవాఁడు.

గలదము - గల్దము=వాక్కు

గలవ్రతము-గరవ్రతము=నెమలి

గలస్తని - గలే (ళే) స్తని = ఆఁడు మేక

గలాని (వి) లము-గలాలికము = గండుచేఁప

గవ్య - గవ్యూ(తి)తము = రెండు క్రోసుల దూరము

గాంగాయని - గాంగుఁడు-గాంగేయుఁడు = భీష్ముఁడు

గాండి (డీ) వము = అర్జునుని విల్లు

గిరిశు(శయు)ఁడు - గిరీశుఁడు = శివుఁడు

గీర్బా(ర్వా)ణుఁడు = వేలుపు

గీఃపతి-గీర్పతి-గీష్పతి = బృహస్పతి

గుంఫి (ఫి) తము = కూర్చఁబడినది

గుగ్గు (లము) లువు = దేవధూపము

గుచ్ఛ(త్స)దంతిక = ఆరఁటి †

గు(లు)చ్ఛము - గుళుంఛ(ళుచ్ఛ)ము = పూలగుత్తి

గుడతృ(త్రి)ణము = చెఱకు

గుడత్వక్కు - గుడత్వచ(ము) = దాల్చినచెక్క

గు డు (డూ) చి = తిప్పతీఁగె † - సోమిద †

గు ప్తము - గూఢము - గోపాయితము - గోపితము = దాచఁబడినది

గుల్ఫ (ల్భ) ము - గులోరిక = చీలమండ

గువాకము-గూవాకము = పోఁక†

గృహ (పతి) మేధి - గృ హ స్థు (ఁడు) - గృహి = గృహయజమాని

గృహా (హో) లిక = బల్లి

గేండు(డూ-దు) కము - కందుకము = చెండు

గోకి(కీ)లము = తోఁకలి, నాఁగలి

గోకులాష్టమి- గోపాష్టమి - గోష్ఠాష్టమి = కార్తిక శుద్ధ అష్టమి

గోధ (ము) - గోధి (క) - గాధార (ధీర - ధీయ) ము = ఉడుము

గో న (నా) సము = కొండచిలువ

గోపకుఁడు - గోపాల(యు)కుఁడు - గో పా లు (పి లు - పు)ఁడు = గొల్ల

గోల(ళ)ము - గోల (ళ)కము = గోళీ, ఆచ్చనగాయ

గోలాంగు (గూ) లము = కొండముచ్చు

గోష్ఠము-గోష్ఠీనము-గోష్ఠీనము = గోశాల, గొల్లసల్లె

గౌరి(రీ)జము - గౌరీ కేశ (తేజ)ము = అభ్రకము

గ్రంథన (ము) - గ్రథన (ము) = గ్రంథరచనము, కూర్పు

గ్ర స్తము-గ్ల స్తము = తొందరమాట

గ్రామ (మ్య) కర్మ (ము) - గ్రామ (మ్య) ధర్మము = మైథునము

గ్ల (గ్ర) ప్సుఁడు (వు) = స్తుతించువాఁడు

గ్రామీణు(యకు)ఁడు-గ్రామ్యుఁడు = పల్లెటూరివాఁడు

గ్రైవేయ (క) ము - గ్రైవము = మెడనగ

గ్లానుఁడు-గ్లాస్నువు= తెపులుగొంటు

ఘంటా(టిసీ)బీజము = నేపాళము †

ఘట(టీ) కారుఁడు = కుమ్మరి

ఘనతాళ (తోల) ము - ఘనజీవ నము-ఘనారావము= చాతకపక్షి

ఘనము - ఘనాఘనము = మబ్బు

ఘర్ఘర (క) ము - ఘర్పరకము - ఘూకము = గ్రుడ్లగూబ

ఘుంట (క) ము-ఘుటిక(ము)-ఘు (టము) టి = చీలమండ

ఘుర్ఘుర(ము)-ఘుర్ఘురి = పందికూఁత

ఘాత (తు) కుఁడు-ఘాతనుఁడు = హంతకుఁడు

ఘుష్ట (షిత) ము-ఘోషితము = చాటింపఁబడినది

ఘృతప(పూ)ర్ణకము = నేతి కానుగు †

ఘోణ (న) సము - గోనసము = కొండచిలువ

ఘ్రాణము - ఘ్రాతి = ముక్కు, మూర్కొనుట

చంద్రరే (లే) ఖ = చంద్రకళ

చంపకోల (ష) ము-చంపా(లము) లువు = పనస †

చక్రవాల (ళ) ము = చుట్టుకొండ

చటక (ము) - చటకక (ము) - చటాకము = పిచ్చుక

చటువు-చాటువు = ప్రియవాక్యము

చతురుఁడు - చాతురుఁడు = నేర్పరి

చతుష్పద (ము) - చతు (ష్పది) ష్పాత్తు = నాల్గుకాళ్ళ జంతువు

చపలము-చాపలము-చంచలము - చలము = నిలుకడలేనిది

చపేట (క) ము - చపేట(టిక) = చెంపకాయ

చమత్కార (త్కరణ) ము-చమ (త్కృతి) త్క్రియ = నేర్పు

చరంటి-చిరంటి-చరింటి-చిరింటి= పేరంటాలు

చరిత్ర (ము)-చారిత్ర (త్ర్య)ము= నడవడి

చర్మరువు -చర్మకారుఁడు-చర్మా రుఁడు - చర్మావక (ర్త) ర్తి = మాదిగ

చలచం (చ్చం)చువు= చకోరపక్షి, వెన్నెలవులుగు

చవిక(ము)-చవ్యము=గంధద్రవ్యము

చాటు (టూ) లోలుఁడు - చాటు ల్లోలుఁడు = చాటుకవిత్వము చెప్పు వాఁడు

చిత - చితి - చిత్య = సొద

చిత్రక(కా)రుఁడు-చిత్రకు (కర్ము) ఁడు = చిత్రలేఖకుఁడు

చిత్రలేఖ(ఖ)ని= చిత్తరువు వ్రాసెడు కుంచె

చిత్రవాజ (ల)ము = పాలపిట్ట
చిత్రాయ (ప) సము = ఉక్కు
చిపిటకము - చిపుట (క) ము = అటుకులు
చి (చీ) బుకము - చుబుకము = గడ్డము
చిర(ం)జీవి - చిర (ం) జీవుఁడు = చాలకాలము జీవించువాఁడు (కాకి)
చిర(ంతన)త్నము = చాలకాలము నాటిది
చిర సూ(త)తిక - చిరప్రసూత = చిరకాలముక్రిందట ఈనిన యావు
చిరి (లి) చిమము - చి(లీచి)లిచీమము - చేలి (చీ)మము - చిల్లిమము = తేలుమీను
చిలమి(మీ)లిక = మెలవు
చిల్లక (ము)-చీరి (రు) క - చీలిక - ఝిల్లిక = చిమ్మట
చీ(ర్ణ)రణము = చిన్న యులి
చుందరి - చు చుంద (రి) రము - చు చువు = కంపెలుక
చుక్ర - చుక్రామ్ల - చుక్రిక = పులిచింత †
చుల్లి - చూల్లి = ప్రొయ్యి
చూచు (చూ) కము = చను మొన
చేట (డ) కుఁడు = బంటు, కుంటెన కాఁడు
చేలము - చోలము = బట్ట

చైత్ర (క) ము = చైత్రమాసము
చైలధావు(కు)ఁడు = చాకలి
చైత్రి (కము) - చైత్రము-చైత్రావళి = చైత్రపార్ణమి
చోలం (లోం) డుకము = తలసాగ
ఛ (ఛీ) మండుఁడు = తల్లిదండ్రులు లేని శిశువు
ఛర్ద (న) ము-ఛర్ది (క) = వాంతి, కక్కు
ఛాగము-ఛాగలము = మేఁక (పాలు)
ఛిక్క - ఛిక్కని - ఛిక్కిక = తుమ్ము
ఛితము - ఛిన్నము - ఛాతము - ఛేదితము = నలుకఁబడినది
ఛిత్వ (ద్వ) రుఁడు = వంచకుఁడు
ఛుచ్ఛుంద (రము) రి-ఛుచ్ఛు (వు) క = చుంచెలుక, చూచుందరి
ఛుర - ఛురి (క) - ఛురి (క) = చూరకత్తి
ఛేకా(కి)లుఁడు = నగరవాసి
జంఘాకరు(రికు)ఁడు - జంఘా (ఘి) లుఁడు - జాంఘికుఁడు = వడిగా నడచువాఁడు
జంబీర(క)ము - జంబి (భ) రము - జంభీర (భల) ము = నిమ్మ
జంబు(బూ)కము = నక్క
జటా (చీ-టీ) రుఁడు = శివుఁడు
జటా(టి) లుఁడు-జటి = సన్యాసి

జటు(డు)లము = పుట్టుమచ్చ

జఠరము - జరఠము = గట్టిది

జతు (తూ) క - జతుని (వు) = గబ్బిలము

జన (కుఁడు)యిత - జన్మ (కృత్తు) కారకుఁడు - జన్యు (ఁడు) వు = తండ్రి

జన (నే-నో) వాదము = కింవదంతి

జలరం(రుం)డము = నీటిసుడి

జలశయు (యను)ఁడు - జలేశయుఁడు - జలశాయి = విష్ణువు

జలాండు(ణు)కము = చేఁపపిల్లలగుంపు

జలా (లి-లూ-లో-లౌ) క-జలాత్మి (యు-లు-సు) క - జలోరగ = జలగ

జల్ప (ల్పా) కుఁడు = వదరుబోతు

జాగ (ర్తి) ర్య - జా (గ్ర ము) గ్రియ-జాగర(ణ)ము=జాగ్రదవస్థ

జా (జి) పత్రి - జాతి (తీ) పత్రి - జాతి (తీ) కోశము - జాతి (తీ) ఫలము - జాతి (కము) - జాతి సారము = జాజికాయ

జాలకీట (కారక) ము - జాలిక (ము) = సాలెవురుగు

జితు(త్తు)మము = మిథునరాశి

జిష్ణు (వు) ఁడు = శ్రీవిష్ణువు

జీరక (ణ) ము - జీర్ణ (ము) - జరణము - జారణి - జీరక హాయము = జీలకఱ్ఱ

జీమూతకు(కూ)టము = కొండ

జీవ (ం) జీవము - జివాజివము = చకోరపక్షి

జృంభ(ము)-జృంభణ (భిత)ము= ఆవులింత

జోషణ (ము) - జోషము = ప్రీతి

జ్యోతిష (ష్క)ము-జ్యోతిషము = ఒక శాస్త్రము

జ్యోతిషు (షికు - ష్కు) ఁడు - జ్యోతిషికు (ష్కు) ఁడు = దైవజ్ఞుఁడు

ఝగ (గి) తి - ఝటి (డి) తి = త్వరగా

ఝల్ల (ల్లీ) కంఠము = పెంపుడు పావురము

ఝరము-ఝర-ఝరి= కొండనాలుక

ఝల్లము-ఝల్ల (ల్లా) రి -ఝల్లి= ఒక దినుసు మద్దెల

ఝింఝి-ఝిల్లి (ల్లీ) క - ఝిరి(రీ) క - ఝీరి (రు) క - ఝిల్లి-ఝిల్లీకము = చిమ్మట, ఈలపురుగు

ఝింటి (క) - ఝింటీక - ఝంటి= ములుగోరింట †

టంకణ (న) ము-టంగ (గర)ము-టంగ (గా) ణము = వెలిగారము

డంగ (గా) రి – డాంగరి = పొడుము చోసన †

డమరుక(గ)ము – డమరూ (మ్మ – మ్మా) రము – డమరువు = డుబుడక్కె

డిండి(ణీ)రము = నుంగు

డీన(క) ము – డయితము = పిసి గమనము

డో (ల) లి – డో (ల) లి – డో (దో) లిక – డో (దో) లము = ఊయల

తంచురీ(పీ)ణము = పురుగు

తండు (ండు – ద్దు) వు = క్రొవ్వు కొయ్య

తంతు కీట (నాభ–వాప–వాయ) ము – తం త్ర (ద్ర) వాపము = పాలెపురుగు

తంద్ర – తంద్రి = పనికిపాటు

తంథి – తస్థి = అంగీకారము

తటా (డా) కము – తటా (డా) గము – తటగము = చెఱువు

తటి(డి)త్వంతము = మేఘము

తను(నూ)రుట్టు – తను (నూ) రుహము = కొండ్రుక

తను (నూ) జుడు – తను (నూ) భవుడు – తనూద్భవుడు = కొడుకు

తపశ్చ (రణ) ర్య = తపము చేయుట

తమ(స్వతి)స్విని = రాత్రి, నిసుపు

తమిటి (ద–ది) – తారటి (ద–ది) = నుండ్లకొట్టు

తమండ (ము) – తరండి – తరి = పీడ తొడ్డు

తరుణుడు – తరుణుడు = పసుచు వాడు

తనుమం (ళిన) డిము = పల్లనుపు

తనుగుమా – తనుగుభా = బవనిక

తాటం (డం) కము = పవుకమ్మ

తాపించ (చ్చ)ము – తాపిం (పీ) బము = గోడగట్టిమానె

తామ్రకారుడు – తామ్రకు (ట్టు) ట్టకుడు = రాగిపనివాడు

తామ్రమూ(ల) లి– తామ్రమూలిక = అగ్గిపత్తిడగ

తార – తారక = నక్షత్రము

తార్క్ష్య – తార్క్ష్యము = దృష్టాంతము

తాలి(ళి) దము = తాలింపు, పొగపు

తా (దా) రీకుడు = కార్యసాధకుడు

తావక (కీన) ము – త్వదీయము = నీకు సంబంధించినది

తింతిడి (లి)క – తింత్రిణి – తింత్రిణీకము = చింతచెట్టు

తిందుకము– తిందుకి = రుమకి †

తి క్తక – తి క్తిక = చేదిసార †

తి త్తరము – తి త్తిరి = తీతువుపిట్ట

తిగ్మకరుఁడు-తిగ్మాంశుఁడు (వు) = సూర్యుఁడు

తిర (స్కృతి) స్క్రియ - తిరస్కారము = అనాదరము

తిరో(భావ)ధానము-తిరోహితి = మాయమగుట

తిలంతుదుఁడు - తిల కార (ఘాత-ఘాతు) కుఁడు - తిలపీడుఁడు = తెలికవాఁడు

తిష్య - తిష్య (పుష్ప) ఫల = ఉసిరిక †

తీర్థ (ం) కరుఁడు = ఋషి, బుద్ధుడు

తుంగము - ఉత్తుంగము = ఎత్తు

తుండ(డి) కేశి = దొండ †

తుగ-తుగాక్షీరి - తవ (వా)క్షీరి - త్వక్ క్షీరి = అడవి కచూరము

తుణ (క) ము-తుణి (కము) = నంది వృక్షము

తురగ (ంగ)ము - తురంగమము = గుఱ్ఱము

తురాషా (సా) ట్టు = ఇంద్రుఁడు

తురీయ(క)ము-తుర్యము = నాల్గవది

తులిని-తూలిని-తు (తూ)లి ఫల = బూరుగుచెట్టు

తులాదండ (ధట - ధార - మాన) ము - తులా (కోటి) యష్టి = త్రాసుదండె

తువరిక - తూవరిక = ఎఱ్ఱమన్ను

తూబరుఁడు-తూవ(రు)రకుఁడు = పేడి, షండుఁడు

తృ (ష) ట్టు - తృ (ష్ణ)షతి = దప్పి, కోరిక

తృణ(స)కీయము - తృణిలము = పచ్చికబీడు

తృతీయ(యా)ప్రకృతి = నపుంసకుఁడు

తృ(ప్తు)పితుఁడు - తర్పితుఁడు = సంతుష్టుఁడు

తృఫలము - తృపలము - త్రిఫల-త్రిఫలి = కరక తాడి ఉసిరికలు

తృ(ష్టు)షితుఁడు = దప్పిగొన్నవాఁడు

తైలచో(చౌ)రిక - తైలప - తైలపాయిక - తైలాంబుక = బొద్దీఁక, గబ్బిలము

తైషము - తిష్యము = పుష్యమాసము

తోయ(శూక-వృక్ష)కుంభము = నాచు

త్రపు ల (ష) ము - త్రపు (సము) వు - త్రాపుషము = తగరము, సత్తు

త్రయము - త్రితయి(యము) - త్రయి = మూఁడింటి సమూహము

త్రివృత (త్త-త్తి-త్తు)-త్రివత్తిక-త్రివే (ల) లి = తెగడ †

త్రు (త్రో) టనము = తెగుట, ఖండించుట

త్రైయం (త్రి-మయ) బహుమతి = విశ్వాసం, ముక్కంటి

త్వాన్వ్య (త్వరడు – త్వుడు) కర్త = నీకంటివాడు

త్విష్టి (ఇష – ఇ) = కాంతి

థు (శ్వాస) శ్వాస గణము – థూ (శ్వాస)శ్వ శ్వాసము–థూ(శ్వి శ్వి)యు) తక్-శ్వతి = కొండ్రింపు

దండి(ణ్డా-ణ్డీ) ధరించినవాడు – దండపా (ణ్డ) లుడు = సేనాపతి

దంతక (హ)స్తము = నిమ్మ

దంతి – దంతిక (జ – ని) – దంత మయాలిక = సేపాళము †

దం (ఙం)శతులు–చాయా పతులు= భార్యాభర్తలు

దంభ (డాంభి) కుడు – డాంబి కుడు = మోసగాడు

దంశనము – దశనము = కఱచుట

దంష్ట్ర(త్రా)యుధము = పంది

దడిమము–ద (త) లిమము=పన్నిది

దద్రు (ద్రూ) ఘ్నము = తంగేడు చెట్టు

దద్రు (ద్రు) ణుడు = కుష్ఠువ్యాధి గలవాడు

దధి (జ–స్థ–భవ) సారము = వెన్న

దగ్ధిష్య–దధ్యస్య–దధీచ్చ= వెదుగుట పోవుట

ద (దు–దుం) పుట్టుట = ప్రసవించు, బిడ్డ

దప్పి (పి)నా – దాహ్యము – దగి [illegible] = పీడించు

దమ్మి (ర్మి)ము – [illegible]

దమ్య (ర్య) – [illegible]

[illegible] (ర్శ) [illegible]

[illegible] (ర్శ) ది [illegible]

దవము– [illegible]

[illegible]–[illegible] (ర్వం) దుష్ట

దా(జీవన) జీవనము – దాపిచ్చి – దాపిము – దాపిచ్చుకొనగము = దాపమ్మ †

దా(ది)పుకాడు – దాపకాడు = [illegible]

దాక్ష్యుడు–దాని – దాదిక్కుడు– దాని–దాపు = [illegible]

దాన (ఖది) కొనుడు – దాన సోము(శ్రోత్రి)డగు = దాత

దార (క్రియ – గ్రహణము – పరిగ్రహము) కర్మము = పెండ్లి

దాశపు (పూ) రము – దాసపు (పూ) రము = కవడిమంత్రి

దాసేయ (రు) డు =దాసీపుత్రుడు

దిధి(ధీ)షువు = అక్కచెల్లెలు మొదలు పెండ్లిచేసికొన్న పెండ్లాం

చివపతి (ప్రాణి–కూటి – రక్షించువాడు) – చివాముఖి (ముఖము – ముఖంగా) – చివి (శు – శ్వసించు) ధాతు – చివస ముఖము = ముఖ్యమగు

చివో (మంగళ) శివుడు – చివో (మంగళ) కరుడు – శివుడు = పేరు

చివి (ష్టు) స్తుతించుట – శస్యమున (స) శ్రు–శ్యమున (స)చువాడు – శ్యోమ (స) చూడదగు = వేలుపు

చీర్ఘ్ర (భూతిక–జంఘ) ము – చీఘ్రాధ్వగము–శూఘ్రశోకము = ఒంటె

చీర్ఘ్ర జిహ్వ (పృష్ఠ–రసన) ము = పాము

సుందభము – దుందుభము – సుందుభి = భేరి

దు (దూ) షణము = నింద

దుర్మ (ర్మ) యము = అనీతి

దుష్మ–ర్మ (ము)–దుష్ప్రతి(తిమ) – దుష్మ్రి–య = చెడ్డపని

దుష్కృ (లజా–లజాతు) లీనుడు – దాష్కృ (లేయు) లుడు = చెడుకులమునం బుట్టినవాడు

దూతి – దూతిక–చూతీక = కార్పు కత్తె

దూర దృష్టి (క్కు) – దూర ద (ర్శి) ర్శనుడు = దూరదృష్టి గల వాడు, గెడ్డ

దృప్తు (ప్తు) డు–వర్షితుడు = గర్వించుడు

దృశ్ (ప్రే) ద్యతి = చూచుట, చిలవది

దోగిణ(ము)–దోరిజ్ (ము) = పుట్టుచీర

దేవతేయము – దైత్య (ర్త్య) ము – సైన్యము = దేవసంబంధ్యమైనది

దేవగంధిక – దేవజగ్ధ (ది) ము – దేవజగ్ధిక = నిమ్మగడ్డి

దేవత–దేవత్వము – దైవతము = దేవభావము

దైత్యనిషూ (సూ) దనుడు = శ్రీవిష్ణువు

దైత్యుడు – దైతేయుడు – దితి జుడు = వేలుపు

దోర్గడువు – దోర్గంతు వు = శుచిపోయిన చేతులుకలవాడు

దో(దౌ)నాదము–దౌహృదము = వేవిళ్లు, ఎగువు

దౌ (దూ) త్యము – దూతకర్మ (కృత్య)ము = రాయబారము

దౌ(ర్హృద)ర్హార్దము–దౌర్హృదయ (త)ము–దుర్హృదయత = బిరోధము

ద్యుమ (స)దుడు–ద్యోమదుడు = వేలుపు

ద్యూత(కృత్తు)కరుడు–ద్యూతశా రు (రకు) డు = జూదరి

ద్ర (ద్రా) ప్తము = నిద్ర కలిసిన పొద్దు

ద్ర (ద్రా) విడులు - ద్ర (ద్రా) మిళులు = అఱవలు

ద్రు(ద్రూ-ద్రో) ణము = తేలు

ద్రు (మ) నఖము = ముల్లు

ద్రేక్కా (ష్కా)ణము = రాశియొక్క మూఁడవభాగము

ద్వయము - ద్వయి - ద్వి - ద్వితయము - ద్వికము = రెండు

ద్వంద్వ (చర) గము - ద్వంద్వచారి = బంటగాలిరిగెడు చక్రవాకపక్షి

ద్వార పాలకు (పాలు - పు) ఁడు - ద్వారి (కుఁడు)-ద్వాస్థితు(స్థ్ను) ఁడు = కంచుకి

ద్విజబంధువు - ద్విజబ్రువుఁడు = జాతిమాత్ర బ్రాహ్మణుఁడు

ద్విధా - ద్వేధా - ద్వైధము - ద్వైవిధ్యము = రెండువిధములు

ద్విపము-ద్విపాయి - ద్విరదము - ద్విరాపము = ఏనుఁగు

ద్విముసలి-ద్విమూషలి = రోకళ్ళతో జేనెడి పోరు

ద్విస (సా) హస్రము = రెండువేలు

ధట-ధటకము - ధటము = త్రాసు

ధనుర్యాసము-ధన్వయా (యవా) సము = తీఁటకసింద †

ధమ్మ (మ్మి)లము-ధమ్మిల్లము = జుట్టుముడి. సిగ

ధన్యాకము - ధనీ (నే) యకము - ధాన్య (న్యా)కము = కొత్తిమిరి †

ధర(ణి)-ధారి (రు)ణి - ధృత్వరి = భూమి

ధరణి (ణీ) జాని - ధరణి (ణీ) ధరుఁడు - ధరణి (ణీ)పతి - ధరణి (ణీ) భృత్తు - ధరణీశు (శ్వరు) ఁడు = రాజు, శేషుఁడు

ధరణి (ణీ)జుఁడు - ధరాత్మజుఁడు = కుజుఁడు

ధరణి (ణీ) సురుఁడు - ధరామరు (సురు) ఁడు = బ్రాహ్మణుఁడు

ధరాకదంబము-ధారాకదంబము = నీరుకడిమి †

ధర్షణి - ధర్షిణి = జారిణి, కులట

ధానిక-ధనకము - ధాన్య (న్యా) కము - ధాన్యబీజము = ధనియాలు

ధిక్ష - ధుక్ష = కలుగు, బ్రదుకు

ధు (ధూ) తము - ధూన (నిత) ము = కంపింపఁబడినది

ధు (ధ) త్తూరము - ధూర్తకృత్తు - ధూస్తూరము = ఉమ్మెత్త †

ధు(ర్ధ)రంధము - ధు (ర్య)రీణము - ధూర్వహము - ధౌరేయము = ఎద్దు

ధూఃపతి - ధూర్ప (ష్ప) తి = బరువు మోయువాఁడు

ధూపాయి(పి)తము = పొగ పెట్టఁబడినది

ధూమ్యా(మ్రా)టము = కూఁకటి మూఁగ పిట్ట

ధూమకేతువు (తనము) - ధూమధ్వజుఁడు - ధూమి = అగ్ని

ధోరిత (క) ము-ధౌరిత (క) ము = గుఱ్ఱపు పరుగు

ధ్వనము - ధ్వానము-నిధ్వానము - ధ్వని = చప్పుడు

ధ్వా (ధ్మా) ంక్ష జంఘ(తుండి - దంతి - నఖి - నాస - వల్లి) = కాకిదొండ †

ధ్వాం (ధ్మాం)క్షము= మీల వల్లంకి పిట్ట

నందా (ద్యా) వర్తము-నందివర్ధ (ని) నము - నంది (కము) = ఒక పూలచెట్టు

నంది-నందకుఁడు- నందికేశుఁడు - నందికేశ్వరుఁడు-నందీశ్వరుఁడు = శివుని సేవకుఁడు

నందివృక్షము - నందీవృక్షము = అశ్వత్థవృక్షము

నకుటము - నకుటకము - నాస - నాసిక - నాసిక్యము = ముక్కు

నక్తంచరుఁడు - నక్తచరుఁడు - నక్తంచారి - నక్తచారి= దొంగ, రాక్షసుఁడు

నఖము - నఖరము = గోరు

నగపతి - నగాధి (పతి) రాజము = మంచుకొండ

నగరము - నగరి = పట్టణము

నగౌకము - నగౌకసము = పక్షి

ననంద - ననాంద - ననందిని = ఆడుపడుచు

నమసితుఁడు - నమస్యితుఁడు = నమస్కరింపఁబడినవాఁడు

నరం (రాం) గము - నాగరము - నాగరంగము - నాగరుకము = నారింజ †

న (నా) రకము - నిరయము = మరణించినపిదప పాపులుశిక్షింపఁబడెడు లోకము

నలి (లి) నము -నాలీ (లీ)కము = తామరపూవు

నవని - నవనీత (క) ము = వెన్న

నవము-నవీనము-నవ్యము=క్రొత్తది

ననమల్లిక - నవమాలిక-నవాలి= విఁజాజి † సప్తల †

నస్తితము - నస్తోతము - నస్యోతము = ముక్కుత్రాడు తగిల్చిన యెద్దు మొ.

నస్య - నాస- నాసిక (ము) - నక్ర (ము) = ముక్కు

నాడీ (లీ) వ్రణము = నారి కుఱువు

నాడి (డీ) కేరము-నారి(రీ)కేళము- నాళి(ళీ-రి) కేరము

నాడి(డీ)కేలము = కొబ్బరి †

నాభి కంట (గుడ) కము - నాభి గోలకము = ఎత్తుబొడ్డు

నింబుకము - నింబూకము = నిమ్మ

నికుంజము - కుంజము = ఏందరలు

నికురంబము - నికురుంబము = గుంపు

నికేతము - నికేతనము = ఇల్లు

నికోచకము - నికోఠకము = ఊడుగు † అంకోలము †

నిక్వణము - నిక్వాణము = పీఠి మున్నగువాని ధ్వని

నిగద (న) ము - నిగాదము = చెప్పుట

నిగదము - నిగాదము-నినదము - నినాదము-నాదము - నదము = ధ్వని

నిగ(గా)రము - నిగరణము - నిగల (గాల) ము = భక్షించుట

నిగళము - నిగడము = సంకెల

నిగ్రహము - నిగ్రాహము = అణఁచుట, శాపము

నిఘంటు (వు) - నైఘంటికము = (శబ్దార్థ) కోశము

నిట (టా) లము - నిటిలము = నుదురు - నొసలు

నిది (ర్ద - ర్ది) గ్ధిక = వాఁకుడు † - బృహస్పతి †

నిధ (ర్ద) నుఁడు - అధనుఁడు = పేదవాఁడు

నిప (పా) తము - నిపతనము - పతనము = పాకము చదువుట

నిమి (మీ) మము = ఆప్పుపాటు కాలము

నియంత - నియామ (మి) కుండు-యంత = నియమించువాఁడు

నియమ(న)ము - నియామము = ఏర్పాటు

నిరుపద్ర(ప్ల)వము = ఆపదలేమి

నిర్మంథనము - నిర్మథనము = మిక్కిలి మథించుట

నిర్ఝరము-నిర్ఝరి (ణి) - ఝరము-ఝరి = సెలయేఱు

నిర్హాదము - నిర్హ్రాదము = సఱులు మున్నగువాని ధ్వని

నివే (ద్య) దనీయము - నివేద్యము = నివేదింపఁదగినది

నిశ్రేణి - నిశ్రేణి = నిచ్చన

నిష్యందము - నిస్యందము - నిస్ర (స్రా) వము = కాలుట

నిష్ఠీవ (న) ము - నిష్ఠీవ (న) ము - నిష్ఠ్యూతి = ఉమిఁకుట

నిష్కాశితము - నిష్కాసితము - నిష్కుశితము = తొలగింపఁబడినది

నిసంపాతము - నిస్సంపాతము = నడిరేయి

నిస్వనము - నిస్వానము - స్వా (స్వ) నము - స్వనితము = ధ్వని

నిహారము – ని (నీ) హా రము = మంచుపొగ

నీరజము – నీరజము = నీరుపిట్ట

నుత్తము – నున్నము = తొలగింపబడినది

నూతనము–నవీనము–నవీకము – నవ్యము = క్రొత్తది

నృత్యము – నర్త్యము–నర్తనము–నాట్యము = నాట్యము

నైమిశము – నైమిషము – నైమిమము = పవిత్రమైన ఒక అరణ్యము

పంకజము – పంకేజము – పంకేజాతము – పంకగ (ట్ల) హము – పంకేరుహము = పద్మము

పంగణము– పక్కణము=బోయపల్లె, గూడెము

పగంజము – పరాంజము = కతి

పటోలము–పటోలి (ళ) = పొట్ల †

పట్టాలిక–పట్టోలిక = పట్టా, వ్యవస్థాపత్రము

పణాంగన–పణ్యాంగన = వెలగూలు

పణి (ని) తము – పణా(నా) యితము = పందెముగాఁజేయబడినది

పణ్యవీథి – పణ్యగ్రంథి – పణ్యాజిరము = అంగడివీథి

పత (తం) గము – పతంగమము – పతత్రి – పతత్త్రి = పక్షి

పట్టశేము – పట్టీశేము = రోగకారి, అడ్డకత్తి

పత్త్రోత్తము – పత్త్రము – పత్రము = ఆకు

పతివ్రత (నై) నత – పతివ్రత = పాధ్వి

పతిప (ప) త్ని = మగనాలు

పత్తంగము – పత్త్రంగము – పట్ట (త) రంగము = ఎట్టి చందనము†

పత్తనము – పట్టణము – పురము = నగరము

పథము – పంథ – పథి = మార్గము, త్రోవ

పథికుఁడు – పాంథుఁడు = తెరువరి, బాటసారి

పదాతి – పదాతి – పదికుఁడు = కాల్బంటు

పద్మ గ (గ్భి) ర్భుఁడు – పద్మనాభుఁడు = విష్ణువు

పద్మబంధువు – పద్మినీవల్లభుఁడు–పద్మపాణి = సూర్యుఁడు

పయోధి – పయోనిధి – పయోరాశి = సముద్రము

పరంపదము – పర (మ) పదము= వైకుంఠము

పరమాత్మ – పరమాత్ముఁడు – పరబ్రహ్మము = పరమహంస

పరశువు – పర్శువు – పరశ్వ (స్వ) ధము = గండ్రగొడ్డలి

పరాణస – పరానస = వైద్యము

పరిఖ–పరిఘ–పరిఘము = అగడిత

పరిధావి – పరీధావి – పరివారి = ఒక సంవత్సరము

పరిపాకము– పరీపాకము = పగువము

పరిభ (రీభా – రిభా – రీభ – రాభ) వము = అవమానము

పరిభావ్యము – పారిభ (భా) వ్యము = సంగల్యోత్సవ †

పరిమళము – పరీమళము = తావి, సుగంధము

పరిమాణ (మిత)ము – పరిమితి = కొలత, కొలది

పరిభ్రమ(ణ)ము – భ్రమణము = తిరుగుట

పరి (రీ) యోగము = అన్నిప్రకారముల యోగము

పరిరంభ(ణ)ము–పరీరంభ(ణ)ము= కౌగిలింత

పరివసథము – పరీవసథము – ప్రతివసథము = గ్రామము

పరివాపము–పరీవాపము = విస్తట, నాటుట, గొయ్యిట, పరివారము

పరివారము – పరీవారము – పరిజనము = బలగము

పరి (రీ) వాహము=తూము, జలదారి

పరి (రీ) వేశము–పరి (రీ) వేషము–పరివేషణము = గాలిగుడి

పరివ్రాజకుడు – పరివ్రాటు = సన్న్యాసి

పరిమృ–రణము – పరిమృతి = చక్కఁ–బెట్టుట

పరి (రీ) సారము – పరిసరణము – పరిసర్య = చుట్టితిరుగుట

పరి (రీ) హాసము – పరిహాసనము = ఎగతాలి – పరియాచకము

పరి (రీ) హారము– పరిహరణము – పరిహృతి = విడువు

పర్ణ (ర్ణి) లము = ఆకులఁగల చెట్టు

పర్య్యం (రియం – ల్యం) కము – పల్యంకిక – పర్య్యస్తిక = మంచము, పల్లకి

పలలాశి – పలలుఁడు – పలాశి – పలాసుఁడు = రాక్షసుఁడు, పొలదిండి

పాంక్తేయుఁడు – పాంక్త్యుఁడు = పంక్తియందు భుజింపఁదగినవాఁడు

పాంచలిక – పాంచాలిక = బొమ్మ

పాంశవము–పాంసవము = శోటుప్పు

పాండవులు – పాండవేయులు = పాండుపుత్రులు

పాంశుక – పాంశుల – పాంసుల = రజస్వల

పాంశు(సు)రాగిణి = ముతోడ †

పాంశనుఁడు-పాంసనుఁడు = దూషించువాఁడు

పాంశు (సు) కులి = రాజవీథి

పాంశు(సు)రుఁడు = కుంటివాఁడు

పాంశు (సు) చందనుఁడు - పాంశు (సు) లుఁడు = శివుఁడు

పాంశు(సు)జము = చౌటుప్పు

పాంశు (సు) వు - పరాగము = దుమ్ము

పాచకుఁడు- పాచ (చా)లుఁడు = వంటవాఁడు

పాణిగ్రహణము-పాణౌకరణము - పాణిబంధము = వివాహము

పారం (ర) గతుఁడు - పారగుఁడు-పారీణుఁడు = ఒడ్డు చేరినవాఁడు

పారజాయి (దారి) కుఁడు = పరస్త్రీలను గూడువాడు

పారా (ర) వతము-పారావతము= పావురము

పారాశర్యు (రు) ఁడు-పారాశరి = వ్యాసుఁడు

పారిప్లవము-పరిప్లవము = చలించునది

పారిషదు (ద్యు)ఁడు-పార్షదుఁడు= శివభటుఁడు

పిచం (చిం) డము = పొట్ట, పశువు

పింఛము - పిచ్ఛము = నెమలిపురి

పింజటము - పింజేటము = పుసి

పిట (క)ము - పీ (పే) టకము - పేటాకము = పుండు, చిన్నపెట్టె

పిత్ర్యము - పైతృకము = తండ్రిది

పిలుపర్ణి-పీలుపర్ణి = దొండ † చాగ †

పీన(వ - వర)ము = బలిసినది

పుత్రంజీవ (క) ము - పుత్రజీవ (క) ము - పుత్రజీవి = గర్భోత్పత్తిని కలుగఁజేసెడు విత్తులుగల చెట్టు

పునరా(స్సం)ధానము = అగ్నిని రెండవసారి ఆరాధించుట

పురుభూ (హూ) తుఁడు = దేవేంద్రుఁడు

పు (పూ) రుషుఁడు = మనుష్యుఁడు

పురుషోత్తముఁడు - పు రు స త్త ముఁడు = శ్రీకృష్ణుఁడు, శ్రీవిష్ణువు

పుష్క- (ష్య) లకము = గుంజ, పునుగుపిల్లి

పుష్కరా (లా) వర్తకము = ఒక మేఘరాజము

పుష్ప (ష్య) రథము = విహారయోగ్యమైన రథము

పుస్త(క)ము - పుస్తిక = పొత్తము

పూగ (గీ) ఫలము = పోకకాయ

పూతము - పునీతము = పవిత్రము, కల్మషములేనిది

పూతిక - పోతిక - పోతకి = మట్టు బచ్చలి †

పూర్వాహ్ణ(ణ్ణ)ము – పూర్వాహ్ణ (ణ్ణ) ము – పూర్వాహ్ణము = పూర్వాహ్ణ (ణ్ణ) ము = ఉదయము మొదలు మధ్యాహ్నము వరకును †

పూష (ఉ) ణి – పూషన్ (ఉ) ణి – పూషణి (ణి) ణ్ = పూషణి = పూషణి

పూష్ణిక – పూష్ణిక = పూర్వాహ్ణ మనుష్య సంబంధము

పూర్ణ (ర్ణి) మి – పూర్ణిమ – పూర్ణిమ – పూర్ణిమా (ని) స్త్రీ = పున్నమ 15 వ తిథి

పూషా ను (త్మ) జుఁడు = ఇంద్రుడు

పృథక్ (శ్ని) పర్ణి = రొలిపాన్న; † నక్కతోక పాన్న †

పృ(థ్వి) థ్వి = నేల, భూమి

పృ (పూ) మభాస – పూమభాస = అనురావతి, ఇంద్రపురి

పృశ్ని – పృష్ణి = కిరణము

పేట (టా) కము – పి ట క ము – పేటిక = పెట్టె

పేర (రో) జము = విషాది దోషమును విఱిచెడు రత్నవిశేషము

పేశ(మ–స)లుఁడు = శివుఁడు, విష్ణువు

పోటలకము – పోటలిక–పోట్టలిక = పొట్టము, మూట

పౌష్క–రమూలము – పు ష్క– ర మూలము = పెంగల్వ కోట్టు †

ప్రక్వ(క్వా)ణము – క్వ (క్వా) ణము = వీణావాదనము

ప్రక్ష్వేళ (ఎ) నము – [illegible]

ప్రఖ్య (ఖ్యా–ఖ్యా) ప్రసిద్ధి – ప్రఖ్యాతి = ప్రసిద్ధి

ప్రగతి(తీయ) గృతి – ప్రతి (తీ) కారము – ప్రతి (తీ) యత్నము = ప్రయత్నము

ప్రథమాహి(ఖి)ని = మూల స్థానము అస్తమించెడు దిక్కు–

ప్రపునా (న్నా – న్న) చిము – ప్రపనాడము = తగిలిన †

ప్రణిపత్తి – ప్రణిపాతము – ప్రణామము = అభివాదనము

ప్రతిగ్ర(గ్రా)హము – ప్రతిగ్రహీ హము = తిమ్మపడిగము

ప్రతి(తీ) రోధము = అటంకము

ప్రతి (హా) వసథము = గ్రామము

ప్రతి (తీ) హారము = వాకిలి, ద్వారము

ప్రతిహా(రి)రుఁడు – ప్రతీహా(రి) రుఁడు–పణిహారి = ద్వారపాలకుఁడు

ప్రత్యవసాన(య)ము = భోజనము

ప్రత్యూ (ర్యూ)షము = ప్రభాతము

ప్రథ (ధితి - ధిమ - ధిమము) = ప్రఖ్యాతి

ప్రద్ర (ద్రా) వము - ప్రధావనము = పలాయనము

ప్రఫున్నట (న్నాట-న్నాల)ము = తగిరిన †

ప్రదేశ(శి)ని-తిర్జసి = చూపుడు వ్రేలు

ప్రమద(దా)వనము - ప్రమద (దా) కానము = స్త్రీలు విహరించుతోఁట

ప్రశ (స) లము = హేమంతుఋతువు

ప్రసరణము - ప్రసారము - ప్రసరము = వ్యాపించుట

ప్రస్కంద (న)ము - ప్రస్కందిక = అతిసారవిరేచనము

ప్రస్రవణము - ప్రస్రావము = మూత్రము

ప్రహర (ణ) ము - ప్రహారము = దెబ్బ

ప్రహేణ (ల) కము = ఒక పిండివంట

ప్రహ్లాత్తి-పహ్లాదము-ప్రహర్షము = అధిక సంతోషము

ప్రాఘుణుఁడు - ప్రాఘూర్ణుఁడు - ప్రాఘూణికుఁడు - ప్రాఘూర్ణికుఁడు = అతిథి

ప్రాడ్వివా (వే) కుఁడు = తీర్పరి

ప్రాయశ్చిత్తము (త్తి) = పాపపరిహార కర్మము

ప్రాణని(సం)యమము - ప్రాణాయామము = ఊపిరి నరికట్టుట

ప్రావృట్టు (ష) - ప్రావృషము = వర్షర్తువు

ప్రియ (యం)కరము - ప్రియకారము = ప్రియము కలుగఁజేయునది

ప్రియంవదుఁడు - ప్రియవాది = ఇచ్చకములు పలుకువాఁడు

ప్రేరణ (ము) = ప్రోత్సాహము - ప్రేరేపణ

ప్రేషణీయుఁడు - ప్రేష్యుఁడు - ప్రైష్యుఁడు = పంపఁదగినవాఁడు

ప్రోఢపా(ప)దుఁడు - ప్రౌఢప(పా)దుఁడు = గొంతుకూర్చున్నవాఁడు

ప్రో(ప్రౌ) ఢుఁడు = ప్రోడ, నేర్పరి

ప్రో (ప్రౌ) ష్ఠము = ఎద్దు, చేఁప

ప్లవంగ(మ) ము-ప్లవ (గ) ము = కోతి

ప్లు (ప్రు)ష్టము - ప్లుషితము = కాల్పఁబడినది

ఫలపా (శా) డబము = దానిమ్మ †

ఫణ(ము)-ఫ(స్ఫ)టము = పాముపడగ

ఫణ (ణా) కరము - ఫణ (ణా) ధరము = పాము

ఫాంటకము-ఫాంటము = కషాయము

ఫాలము-భాలము = నుదురు, నొసలు

సోల్లుస(ణ–నికి)ము = ఒక మానము

[illegible] (నా) ర్రము = మిడత–బుద్ధ దము

[illegible] (ణ) వాహా = వర్త్తనము

[illegible] (వ) ము–[illegible]–[illegible] = నక్క–

బకము–బకోటము = బాలకొంగ, కొంగ

బంధురము–బంధూరము = హంస, వంగిపది

బంధువు – బాంధవుడు = చుట్టము

బడిశము–బలిశము = చేపలగాలము

బబ్బు (బ్బూ) రము = తుమ్మ † తీక్ష్ణకంటకము

బలాశము – బలాసము = కఫము, శ్లేష్మము

బలదీనత – బలహీనత = బల దార్బల్యము

బమ్మ– (స్క–) యణి–బస్క– (మ్క–) యిణి = చాలకొలము క్రిందట ఈనిన యావు

బహుళము – బహుళము = అధికము

బాష్పము–బాస్పము = కన్నీరు

బాష్పిక–బాష్పీక–బాష్పకము = తోటహార, ఇంగువ

బాహుల (లీ) కము–బాహుల (లీ) శ = బాహుళ్యము, బహుత్వము

బాహ్లీ [illegible] (లీ–లీ) కము = ఇంగువ, తులసిమొక్క

బాహా బాహవి – బాహూ బాహావి = బాహుయుద్ధము

బిడార (ల) ము = మూత్రాశయము, స్త్రీ

బింబ – బింబి – బింబిక = [illegible] †

బింబో (బా) ష్ఠము = దొండపండు వంటి పెదవి

బిడోజుడు – బిడోజుడు = ఇంద్రుడు

బృహతాం (తీ) పతి–బృహస్పతి = దేవగురువు (వాక్పతి)

బృహత్కాశ (స) ము = [illegible] †

బ్రహ్మదారు (యూ) మలయము = ఒక శస్త్రము, ఒక తంత్రము

భండి(ర)భండీ– (ర) రి–భండీరిక – భండీతకి = మంజాటి చెట్టు

భంగారి – భంగారి = అడవియిక్కి

భండి (డీ) రము–భండీక(ల)ము = దిరిసెనచెట్టు

భండుకము–భండూకము = ఒక చేప

భద్ర(ంద్ర)కరము–భద్రకారము = శుభమును కల్గించువది

భద్రవతి–భద్రావతి = గుమ్మడు †

భద్ర(ద్రా)శ్రయము = చందనము

భరము–భారము = బరువు

భల్లాతకి–భల్లాతకము – భల్లము – భల్లి(ళ) = నల్లజీడి

భలూ (ల్లూ–ల్లు–ల్లూ) కము–భాలు (లూ–ల్లూ) కము – భీలు (లూ) కము – భల్లము (ల్లువు) = ఎలుఁగు బంటి

భస్త్రు (కి)–భస్త్రీ(కి)–భస్త్రు (స్త్రీ) కము = తోలుసంచి

భాండరము – భాండాగారము – భండారము = ధనాగారము

భారండము–భారుండము = రాబందు

భారహ(హో)రుఁడు – భారికుఁడు – భారవాహుఁడు = బరువు మోయువాఁడు

భిండి(కి)ము – భిండా(డీ) తకము – భిండి = బెండచెట్టు

భిండిపా(వా)లము–భిందిపాలము = ఆయుధవిశేషము

భిక్షు (క్షౌ) కుఁడు – భిక్షౌటుఁడు – భిక్షువు = బిచ్చగాఁడు

భిదురము – భిదువు – భిత్తిక = వజ్రాయుధము

భిస్మ(స్మి–స్న) ట = మాడినయన్నము

భీరుడు(వు) – భీలు(లూ) కుడు – భేరుఁడు (వు) = వెఱపరి

భుజ(ం)గము – భుజ(ం)గమము = పాము

భురణ్య–భరణ్య = భరిం (పోషిం)చుట

భూతి–విభూతి–భస్మము = విశ్వర్యము

భూమి(మీ)రుహము – భూరుహము = భూజము, చెట్టు

భూష (ణము) = నగ, అలంకారము

భృంగి – భృంగిరి (రీ) టుఁడు – భృంగ (గే) రిటి = భృంగీశ్వరుఁడు

భృతి–భృత్య–భరణము = బత్తెము

భ్రక్షు(ణము)–భ్లక్షు(నము) = తినుట

భ్రాతృవ్యుఁడు – భ్రాతీయుఁడు = సోదర వుత్త్రుఁడు

భ్రుకుంస (సు) ఁడు – భ్రూకుంస (సు)ఁడు–భ్రకుంసుఁడు=స్త్రీపాత్ర ధారి

భ్రుకుటి – భ్రూకుటి – భ్రూవు – భ్రకుటి–భ్రూభంగము = బొమముడి

మంక్షు(క్షూ)ణము = పిక్క–ల కవచము

మంటపము – మండపము = రమ్య భవనము

మండు(డూ)కము = కప్ప

మంథ(థా)నము –మం(థ)థరము–మంథరము – మథనము = మందరము

మంజుమ–మంజూమ = పెట్టె

మకరందము–మరందము = వూదేసె

మ(ము)కుట్టకము – మ(ము) కుష్మకము–మపు (యు–యు) ష్టకము–మపష్టము = అడవి పెసలు.

మకుటము – ముకుటము = కిరీటము

మకులము – ముకులము = మొగ్గ

మక్కలము–మక్కూలము = శిలాజీభూత

మఖీక – మణీక = మక్కి, తేనె

మజ్జక – మజ్జని – మజ్జ = మెదడు

మతల్లిక – మత్తల్లిక – మచల్లిక – ప్రాకేస్థానికము

మత్తకాశిని – మత్తకాసిని = మనుమ మతోంద్ర బ్రాహ్మణుడు (స్త్రీ)

మత్స్యండీ(కి)–చుత్స్యండి = పాకిక పుంచనాన

మద్దర(ల)ము–మద్దల(ల)ము– వాద్యవిశేషము = సమ్మట

మద్యగంధము – మధుగంధము = పొగడ †

మధు(కిరము) కృత్తు–మధు(కము) మఖీక – మధులి(ట్టు) వాము = మధుద్రవము, తుమ్మెద

మధుర (రి) కము – మధుర(రి)క = సదాపు †

మధు (రత) రిమ – మధురిమము – మాధుర్యము–మధురి = తియ్యన

మధువు – మధూళి – మధూళిక = కల్లు, తేనె

మధ్య(మ)ము – మాధ్యమ్య(మిక) ము – మ (ధ్యే) ధ్యమీయము = నడిమిది

మయూరము – మయురము–మరు (రూ) కము = నెమలి

మరువస్త్ర(కి) ము – మరుపస్త్ర(కి)ము – మయస్త్ర(కి)ము– మారుస్త్ర(కి)ము = నూడ్రవస్త్రము, తాడవి చీరలు

మరకతము – మరితకము – మరిర తము = పచ్చలాయి

మరుస్థ–మరుతలము–మారుతలము = గాలి

మసిధానము–మసిధాని– మసీధాని (ము) – మాషధాని (ము) = మసిపాత్రము, సరాబుడ్డి

మసుర (ము) – మసూరిము = మాంగల్యసూత్రము = చిరు పూసలు

మసూరి (కి) – మసూచిక = పొక్కు నొక బొబ్బరోగము

మస్తము – మస్తకము = తిమ్మిరి

మహాల్లకుండు – మహల్లి సుడు = కొజ్జా

మహాసుగంధ – మహాహింగంధి = సర్వాపి † నాకులి †

మహింక – మహింది – హీమిగ – హీమము = మంచు

మహా (శి) ల – మహా (హే) ల – మహేలిక = స్త్రీ

మాఖము – మాఖము = మళ్ళా నత్రయుక్త భూర్జిపత్రాల సెల

మణిబం(మం)ధము = సైంధవ లవణము

మాతృష్వస = మాతృష్వస్ర = పిన (పెద) తల్లి; (తల్లి) తోడబుట్టినది

మాతృష్వసేయుఁడు – మాతృష్వస్రీయుఁడు = తల్లితోడఁ బుట్టినవాని కొడుకు

మాధవకము – మాధు (ధ్వీ–ధ్వ) కము–మాధ్వి–మధ్వరి = కల్లు

మానసౌకము –మానసౌకసము = హంస

మామకము – మామకీనము – మదీయము = నాది

మార్గణు(ణకు)ఁడు = బిచ్చగాఁడు, వెదకువాఁడు

మారిష (రీష–రుష)ము–మార్షము =పెరుగుతోఁటకూర †

మారిషుఁడు–మార్షుఁడు = ఆర్యుఁడు

మార్జారము – మార్జారుఁము= పిల్లి

మార్జారీ(లీ)యుఁడు = పూర్వుఁడు

మార్తాం(ర్తం)డుఁడు = సూర్యుఁడు

మాలాకా(కా)రుఁడు – మాలికుఁడు – మాలీ = పూలదండలు కటువాఁడు

మూఁగకులుఁడు – మూ (మ) హాకులీనుఁడు – కులీనుఁడు = సత్కులజాతుఁడు

మిన్మి (మ్మి) నుఁడు –మిమిన్మిణుఁడు– మిన్మిలుఁడు = ముక్తితో మాట్లాడువాఁడు

మీన(ల) వల్లంకి – మీనవల్లిక= చేపను బట్టెడు పక్షి విశేషము

ముకు(కూ)లకము = ఱంతిపుఱుగు †

ముద్ర – ముద్రిక = ముద్దుటుంగరము

ముండితి (ని) క – ముండీరిక – ముం (డ) డి = బోడతరము †

మురజము – మృజము – మర్దలము– మృదంగము = మద్దెల

ముశ(ష–స)లము – ముస్లము = గోకలి

ముష్టము – ముషితము – మూషితము = దొంగిలింపఁబడినది

ముష్టా (ష్టీ) ముష్టి = ఒండొరులు గ్రుద్దుకొనుచు చేసెడి యుద్ధము

మూషక క (ప) ర్ణి – మూషిక క(ప)ర్ణి = ఎలుకచీడి †

మూష (షీ – షీ) కము – మూషిక = ఎలుక

మృగశిర (ము)– మృగశీర్ష (ము)– మృగశీర్షకము = జాబిలిరక్క

మృగాంగజ – మృగాండజము – మృగి – మృగీమదము = కస్తూరి

మృ(డ)డి – మృడాని = దుర్గ – మాహేశి

మృక్తా(క్తా)లకము = తొగరిమన్ను

మృష్టము–మృజితము=పరిశుద్ధమైనది

మేదస్కము – మేదస్కృత్తు = మాంసము

మేధా (ధి) వంతుఁడు–మేధిరుఁడు– ధారణాశక్తిగల బుద్ధిశాలి

మేళి(న – ని)ము – మిళితము = కూడిక

మేళిమము – మేళామందము – మసి (సీ)భూని(ధానము) – మసి ప్రసూను – మేలాంసూను – మసి పాత్రము = పరాయిడి

మేమశ్శృంగి – మే ఫ్రా శ్రృం గి = జుట్టుపు †

మైత్రి(త్రి)త్ర్య–మిత్రత = స్నేహాభావము

మూక (స్థ) లి–మవ్వగితెము = కాళ

మోహ్మును – మహమహిమును – మోహా న్మోర్తి – మోహీ = యతి

యమము – యామము = ఓర్పు

యవ (మ) నిక – జవనిక = తెర

యష్టి(స్టి)మధుకము – యష్టి (స్టి) మధూకము=అతిమధురము †

యాచ(ని)కుడు – యాచిత – యాచిష్ణువు = అడుగుకొనువాడు

యాదసాంపతి – యా ద ఃప తి – యాదోనాథుడు = వరుణదేవుడు

యుగము – యుగళ(ల)ము – యుగ(ళి)లి – యుగ్మము = జంట

యువగండము – యవగండము = పెంటిమ

రోగదానము – రోగ ద థ మనము = కపటదానము

రోజనగంధ–రోజనగంధి(క) = కస్తూరి

రోగ – రోగుడు – రోగ్ధ = రోగి

రోగ – రోగ్ధ–రోగ్ధవ్య = రోగి

[illegible] = [illegible]

రంగము – [illegible] = [illegible]

రక్తకమలము–రక్తకంబలము = ఎర్ర కమల

రత్నాకి(ళ్య)ము = [illegible] = [illegible]

రజతము – రాజితము = వెండి

రదనచ్ఛదము – రదవచ్ఛదము = పెదవులు, పెదవి

రదము – రదనము = దంతము

రథకారుడు–రథకారుడు = వడ్రంగి

రథ – రథికు(రు)డు = గథ మొక్కి– పోగదు యోధుడు

రమణీయము–రమ్య (మణ్య)ము – రామణ్య (ణీయ)కము=సొగసైనది

రవము – రావము – ఆరవము – ఆరావము = ధ్వని

రాత్రి(త్రిం–త్రీ)చరుడు = దొంగ, రాత్రించరుడు

రాత్రిపేదము – రాత్రిపేది = లోది

రాహూచ్ఛిష్టము – రాహూ ర్వ్యము = పెల్లలి †

రింఖణ(ఖ)ము – రింగణ (ఘ)ము = [illegible] = [illegible]

రుక్మము - రుగ్ణము - రుగ్నము = బంగారము

రుచిర (త) ము - రుచిష్య (చ్య) ము - రుచికరము = రుచికలది

రుతము - రుతి = రావము, ధ్వని

రు (రో) దనము - రుదితము = ఏడ్పు

రేఖ - లేఖ = గీఁత

రోపణ (ణీ) వర్తి = ఒక కాటుక కణిక

రోలంబ (న) ము = తుమ్మెద

రోహిణి (తి) క = కోపముచే నెట్టి వాఱిన స్త్రీ

రోహి (హీ) తకము = ములు మొదుగు †

లంపటకము - లంపాటము = ఆయాసము, కోరికగలది

లంకాపి(యి)క - లంకోపి (యి)క = పిక్కచెటు

లంబో (బౌ) ష్ఠము = దీర్ఘగ్రీవము, ఒంటె

లకచము - ల(లి)కుచము = గజనిమ్మ †

లగుడ (ల) ము = దుడ్డుకఱ

లఘిమ(ము) - లఘుత - లఘిత్వము = తేలికదనము

లశునము - లశూనము - రసోనకము - రసు (సూ) నము = వెల్లుల్లి

లాంగులము - లంగూలము = తోఁక

లాబుకము - లావుకము = అలాబువు, అనబ †

లి(క్క) క్ష - లీ (క్క) క్ష = పేను గ్రుడ్డు

లిఖనము - లేఖనము = వ్రాఁత

లులాపము - లులాయము = కారెనుబోరు, దున్న

లేఖని - లేఖని = వ్రాసికొను కలము

లోకాయతుఁడు - లోకాయతికుఁడు - లౌకాయతికుఁడు = చార్వాక మతస్థుఁడు

లోణ - లోణి = పులిచింత †

లోలుప(ఫ)ము - లోలము = అత్యాశ

లో(లౌ) హితుఁడు - రో (రౌ) హితుఁడు = కుజుఁడు

లోష్టము - లోష్టువు = మంటిగడ్డ

వంశ్యుఁడు - వంశీయుఁడు = వంశస్థుఁడు

వంకసేనము - వంగసేనము = అగిసె †

వంటాలము - వండాలము = గడ్డపాఱ

వంశరో(లో)చన = వెదురుపాలు

వణిజ్య - వణిజ్యము - వాణిజ్యము = వర్తకము

వజ్రనిర్ఘో (ష్పే) షము = పిడుగు (పాటు) మ్రోత

వడభి - వలభి = ముంజూరు

వక్త్రతాలము - వక్రతాలము - వక్రనాలము = ముఖవాద్యము

వత్సనాగము - వత్సనాభము - వత్స(స)నాభి = నాభి

వత్సరము–సంవత్సరము = ఏఁడాది

వదాన్యుఁడు – వాదాన్యుఁడు – వ్యర్థ = లెస్సగా మాట్లాడువాఁడు

వసీకుఁడు–వనీప(య) కుఁడు = విచ్చ గాఁడు

వయసము – వాసము = నేత

వరము – వరేణ్యము – వర్యము = శ్రేష్ఠము

వరాహాకర్ణ – వారాహకర్ణ = పైన్నెగు † అశ్వనంధ †

వరీవర్ధము – వలీవర్ధము – బలీ వర్దము = ఎద్దు, పృషభము

వర్ణలేఖ–వర్ణలేఖి = బలపము, కలిని

వర్తులము – వృత్తము = గుండ్రనిది

వలిముఖము–వలీముఖము = కోతి

వల్మీకము–వల్మీకము = పుట్ట

వశి(శీ–సి)రము = గజ పిప్పలి

వషట్కృతి – వషట్కారము – వషట్కరణము = అగ్నిలో వ్రేల్చుట

వాగుర–వాగురి = వల

వాతులుఁడు–వాతూలుఁడు = పిచ్చి వాఁడు

వామలూరకము–వామలూరువు = వల్మీకము, పుట్ట

వారి(ని)ధి – వార్ధి – వారాన్నిధి–వారాశి = సముద్రము, వారికాశి

వాలుక – వాలిక = ఇసుక

వారణ (ణా)సి – వర(రా)ణసి = కాశీ పట్టణము

వార్ధీన(ణ)సము – వార్ధీన(ణ) సము = ఖడ్గమృగము

వాశి (స–సి) = లవణము

వాసిని (ప) = నామ †

వ్యాలాలుల్యాలు – వాలీఖల్యాలు = (i) వేలమంది (ii) మాత్రులకు

వినిశ్వాసము–నిశ్వాసము = నిట్టూర్పు

వినాశి (స)ము – నికాశము – వికస నము = ప్రకాశము

విచ(చి)కిలము = చిరాటము †

విజాత్యము – విజాతీయము = భిన్న జాతిక సంబంధించినది

విట్కా గిని–విట్కాసిని–విట్కాళిని = పితినోయమంది

విదేశి–విదేశీయుఁడు–పై దేశికుడు = విదేశ్యుఁడు, పరదేశి

విద్రవము – విద్రావము = యుద్ధము నుండి పాఱిపోవుట

విధవనము – విధువ(ధూన)నము = ఆశ్వాదులు ఒడలు విదల్చుట

విధుపంజరము – విధుపింజము = ఖడ్గము, కత్తి

విపర్యయము – విపర్యాయము – వ్యత్యాసము – విపర్యాసము = భేదా

విప్రతిసారము - విప్రతీసారము = కోపము

విభజ్యము - విభాజ్యము - విభక్తవ్యము-విభజనీయము = విభజింపఁదగినది

వియమము - వియామము = బాధ

విరమము - విరామ(రమణ)ము - విరతి = విశ్రాంతి

విరవాది - విరవాజి = విరజాజి †

విరించి - విరించుఁడు - విరించనుఁడు = బ్రహ్మ

విలేపని - విలేపము = కావడి

వివ(శు-శ్యు)ఁడు - పరువశుఁడు = బుద్ధి కలఁత నొందినవాఁడు

వివాదము - వీవాదము = వాగ్వాదము

వివాహము - వివహము = పెండ్లి

విశ్ర (శ్రా) మము - విశ్రాంతి = యతి, ఊఱట

విశ్రం (స్రం) భము = విశ్వాసము, నమ్మకము

విశ్వ - విశ్వంభర - విశ్వగంధ = భూమి

విశ్వకర్మ-విశ్వకర్ముఁడు = దేవశిల్పి

విశ్వరాట్టు-విశ్వారాట్టు = విశ్వమునకురాజు - విశ్వపతి

విషదంత(శ)ము - వృషదంశ(క)ము = విడాలము, పిల్లి

విసర్జితము - విసృష్టము = విడువఁబడినది

విస్రబ్ధము - విశ్రబ్ధము=దృఢము

విస్రగంధ - విస్రగంధి - విస్రగంధము = నీరుల్లి - పలాండువు

విహంగము - విహంగమము - విహగము = పక్షి

విహాయము - విహాయసము - విహము = ఆకాశము

వీజ(పూర-ఫలక)ము-బీజపురము= మాదిఫలవృక్షము - మాతులుంగము

వీరపానము - వీరపాణము = వీరులు కలిసిచేయు మద్యపానము

వీరాశంసనము - వీరాశసనము = యుద్ధరంగము

వృక్షరుహ - వృక్షారుహ = విషవల్లి, బదనిక

వృద్ధదార(రు)కము - వృద్ధదారువు = బొద్దికూర †

వృద్ధు - వృద్ధుఁడు = ముదుసలి

వృషకర్ణి - వృషపర్ణి = సుదర్శ †

వృషభము - వృషము - ఋషభము = ఎదు

వేణుక (కీయ) ము - వేణువు = అంకుశము, బరికోల

వేణు యవ(బీజ - జ)ము = వెదురు బియ్యము

వేశనము - వేసనము = పెనగపిండి

వేశము – వేషము = వస్త్రాద్యాలంకారము

వేశడము – వేసడము – వేసరము = కంచరిగాడిద

వేశ(ష–స)వారము = సంబారుబొడి

వ్యత్యయ(స్థ)ము – వ్యత్యాసము = విపర్యస్తము

వైచిత్రి – వైచిత్ర్యము – విచిత్రతి = వింత

వ్యధితము – విద్ధము – వేధితము = పీడింపబడినది

వ్యాకోచము – వ్యాకోష(శ)ము = వికసించినది

వ్యాలగ్రహుఁడు – వ్యాలగ్రాహి – వ్యాళగ్రాహుఁడు – వ్యాళగ్రాహి = పాములవాడు

శఙ్ఖనఖ (ము) – శంఖనఖ = వత్తగుల్ల

శం పాక(త)ము – సంపాకము – శమ్యాకము = ఆకులు † ఆరగ్వధము †

శంబ(వ)రము – శంబము – సలిలము = జలము

శంబుక(ము) – శంబూక – శంఖనఖ (ము) – శంఖనఖ = వత్తగుల్ల

శకుంతలము – శకుంతి – శకునము = పక్షి

శక్క–(క్వ)రము – శక్కరి = ఎద్దు

శక్రుఁడు – శతక్రతు – శతమన్యువు = ఇంద్రుఁడు

శణ(ఘంటాక – ఘుస్సణి – ఘంటారవ) = గిలక †

శతపత్రము – శతపత్రము – పద్మము = తామర పూవు

శణ(స)ము = ఒక విధము † కట్టుకొనగా పోగు †

శతగ్రహియ–(గ్నీయ)ము = ఔషధము

శపథ(న)ము – శ(శా)పము = ఒట్టు, ప్రతిజ్ఞ

శమనము – శమని = యమ

శయాలువు – శయనాలువు = పిల్లి, పిల్లి పోతు

శరాసన(న)ము – శరాగ్ర(వా)పము = విల్లు

శర్వర – శర్వరి – శార్వరి = రాత్రి

శల్మలి – శల్మలము – శాల్మలి = బూరుగు వృక్షము

శశాద (న)ము – శ్యేనము = డేగ

శాంతుఁడు – శమితుఁడు = సహనశీలుఁడు

శాక్తికుఁడు – శాక్తేయుఁడు – శాక్తుఁడు = శక్తినిఁబూజించువాఁడు

శాలగ్రామము – సాలగ్రామము = విష్ణ్వాది దేవతా ప్రతీకములగు శిలా విశేషములు

శాలు(లూ)కము – సా(శా)లూరము = శాఖరహితపు, కలువదుంప

శాశ్వతము - శాశ్వతీయము - శాశ్వతికము = స్థిరమైనది

శాష్కులి (కుడు) - శాష్కులుఁడు శౌష్కలుఁడు = మాంసభక్షకుఁడు

శాస్త్ర (జ్ఞు - విదు) ఁడు - శాస్త్ర వేత్త - శాస్త్రి = శాస్త్రము ను జదివినవాఁడు

శింశుమారము - శిశుమార(క)ము = మొసలి, కోతి

శిఖం(ఖాం)డకము - శిఖండము = జులపాలు

శింఘాణ(క)ము - శింహాణము = కఫము, ముక్కు చీమిడి

శిఖరము - శేఖరము = కొండకొన

శిఖాధ(ధా)రము - శిఖ = నెమలి

శిరో(ర)జము - శిరసిజము = తలవెంద్రుక

శిరస్కము - శిరస్త్రము - శిరస్త్రాణము = మకుటము, కిరీటము

శిశువాహకము - శిశువాహ్యకము = అడవిమేఁక

శివబీ(వీ)జము - శివవీర్యము = పాదరసము

శితాగ్రము - సితాగ్రము = చెట్టుముల్లు

శీతాంశువు - శుభ్రాంశువు - శుభాంశువు - హిమాంశువు = శీతకరుఁడు, చంద్రుడు

శుండాలము - శుండారము = ఏనుఁగు

శుండిని - శుండిమూషిక = కంపెలుక

శుంధనము - శోధనము - శోధ(న) = శుద్ధిచేయుట

శుక్తిజము - శుక్తిమణి - శుక్తివీజము - శౌక్తిక(కేయ)ము = ముత్యము

శునాశీ(సీ)రుఁడు - సునాసీరుఁడు = ఇంద్రుఁడు

శుభ(భ్ర)దంతి = వాయుదిశయందలి ఆఁజేనుఁగు

శూకశిం(బ)బి - శుకశిం(బ)బి - శూ(శు)కసిం(బ)బి = దురద గొండి †

శూకరము - సూకరము = పంది

శూద్రాణి - శూద్రి = శూద్రస్త్రీ

శృంఖల (ము) - శృంఖళి (క) = సంకెల

శృంగ(గి)బేరము - ఆర్ద్రశాకము = అల్లము

శృగాలము - సృగాలము = నక్క

శేవా(వ)లము - శైవా(వ)లము - శేయా(య)లము = నాఁచు

శైల (లా) జము – శైలేయము – శైలక(జ)ము – శిలాజ (భవ) ము – శిలా (ద్రవువు) ద్వంద్వము – శిలేయము – శిలోద్భవము = లావుపున్న

శైవలిని – శైవాలిని = నది

శోణ(ణా)కము – శోన్య(ణ–ణా)కము – సోనాకము = దుండిగపు చెట్టు

శోధఘ్ని–శోషఘ్ని = ఎఱ్ఱగలమ్ము † జీడి †

శోధము – శోష(ము) = బాపు

శౌండీయుఁడు – శౌండీరుఁడు – శౌండుఁడు – శౌండికుఁడు = కల్లమ్మువాఁడు

శౌండీ(టీ)రుఁడు = వీరుఁడు, గర్వి, త్యాగి

శౌభాంజనము – శోభాంజనము = మునగ † శిగ్రువు

శ్యా(స్యా)మలము = నలుపు – చామవచాయ

శ్యాల(లి)కుఁడు – స్యాలకుఁడు – శ్యా (స్యా) లుఁడు = శ్రద్ధకలవాఁడు

శ్రావణము – శ్రావణిక = ఒకానొక మాసము

శ్రీపతి – శ్రియఃపతి – శ్రీధరుఁడు = శ్రీవిష్ణువు

శ్రీలుఁడు – శ్లీలుఁడు – శ్లీకుఁడు – శ్లీకుఁడు = సంపదకలవాఁడు

శ్లేష్మాతక(ంతక)ము – శ్లేష్మాతక(ట)ము – శేలువు – శ్లేలి = బొరిక † బొక్కుగు †

శ్వపాక(పచ)ఁడు = మాదిగవాఁడు

ష(షొ)ణ్మాస్యము – షాణ్మాస్యకము = అరివసలఁబుండు చేసెడు పిత్తల బుద్ధము

సంక్రమము – సంక్రామ (క్రమణ) ము = నూఁగ్గుము ఒకి గాళి నుండి వేఱొక కాళికి చేయుట

సంగము – సంగమము – సహవాసము = కలసికొనుట

సంద్రవము – సంద్రావము = పలాయనుఁడగుట

సంపరాయిక(యిక)ము – సంస్ఫో(స్పో)టము – సంయుగ (గ్రామ) ము = పోరు

సంపరము – శంబరము = ధ్యానము

సంప్రేషము – సంప్రైషము = విధి, నియోగము

సంశ్రవము – సంశ్రావము = అంగీకారము

సంసారము – సంసరణము – సంసృతి = కుటుంబము

సంహారము – సహారము = తొడిపతి

సతీనకము – సతీలకము = ఇంటరి

సత్కృతి – సత్కరణము – సత్కారము – సత్కృత్య = సన్మానము

సభుత్కారము–సభూత్కారము= ఊమ్మ్మ్మ

సూనుఁడు – సుతుఁడు = పుత్రుఁడు

సృక్కండువు–సుక్కండువు – కండువు–కండుగాతి = గుడ్డ

సృక్కి-(క్ష్వ)ము – సృక్కి (క్కి – క్ష్వ)ణి–సృ(క్కి-)క్కి - = పెదవినీరూట

సైరంధ్రి – సైరింధ్రి = ద్రౌపది

సైరీయము – సైరేయము = ములుగోరింట †

సోదరు(స్యు)ఁడు–సహోదరుఁడు = తోడబుట్టినవాఁడు

సోన్మాద్యుఁడు – సూన్మాదుఁడు – సూన్మాదుఁడు = ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు

సోపానము – సోపానము = పొరుచా, మెట్టు

సోమపీతి – సోమపీథ – సోమపుఁడు – సోమయాజి = సోమాసి

సోమ (ప్రియ) బంధువు = ఇండీవరము

సౌదామని – సౌదామిని = మెఱుపు

సౌభద్రుఁడు – సౌభద్రేయుఁడు = అభిమన్యుఁడు

సౌమన సాయని – సౌమనస్యాయని = మాలతిపత్రి, జాపత్రి

సౌహార్దము–సౌహృ(దము)ద్యము–సుహృద్ధర్మము – హార్దము = స్నేహము, చెలిమి

స్తంభఘన(ఘ్న)ము = తాడవలి

స్తవ(వ)ము – స్తావము – స్తోత్ర(ము)ము – స్తుతి = పొగడిక

స్తుపము – స్తూపము – స్తూపి = మేరు

స్థండిలశాయి – స్థండిలేశయుఁడు–స్థండిలాధిపుఁడు = నేలపడ పుండు గ్రుడ్డివాఁడు

స్త్రీచో(చౌ)రుఁడు – స్త్రీహరుఁడు = కాముకుఁడు

స్నిగ్ధ – స్నిగ్ధ (ధా)ఛి – సింగుండము = జిగురు †

స్నేహ పూరక(పూర)ము – స్నేహగర్భ(రంగ)ము = సున్నపు తిలకం

స్పర్శము – స్పర్శనము = సాంగుడు

స్ఫటి (క) – స్ఫటికము – స్ఫటికకము – స్ఫాటికము = పటిక

స్ఫురణ (ము) – స్ఫరణ (ము) – స్ఫూర్తి – స్ఫారము = స్ఫురణకు వచ్చుట

స్మర కూ(పము) పిక – స్మరగృహ(మందిర)ము – స్మరధ్వజము = ఆడుగుఱి

స్మితము – స్మిత = మందహాసము చిఱునగవు

స్రంస (వ) ము – స్రంసి = పోక

స్వకీయము–స్వీయము–స్వ(క)ము – సొవము = కపటి

స్వనము-స్వానము-స్వని (తము)= ధ్వని, చప్పుడు

స్వ ప న ము - స్వా ప (న) ము - స్వప్నము = నిద్ర, కల

స్వ (యం) భు వు - స్వ (స్వా) యంభవుఁడు - స్వా యం భు వుఁడు = త్రిమూర్తులు

స్వరాటు - స్వరాట్టు = బ్రహ్మము

స్వాద(న)ము - స్వదనము - ఆస్వాద (న) ము = రుచి చూచుట

స్వామిత - స్వామిత్వ(మ్య)ము = యాజమాన్యము, హక్కు

స్విత్రము - శ్విత్రము = పులుము, కుష్ఠము

స్వైరత(త్వము) - స్వైరిత (త్వము)= స్వాతంత్ర్యము, స్వేచ్ఛ

హంస (ప - పా) ది = చెట్టుతిట్ట †

హంసరథు(రాహుత్తు)ఁడు- హంస వాహనుఁడు = బ్రహ్మ

హటతృణము - హుటపర్ణి - హఠాలువు - హఠము - హఠి = నాఁచు

హడి(డ - డ) కుఁడు = మలాకర్షి

హపు(బు)ష - హవిష - హపుష్ప = విత్తుబోడతరము

హయ (గంధ) - హయప్రి (యాహ్వ)య = పెన్నేరు †

హయ (ఘ్నము) వైరి - హయారి హయమార(క)ము = గన్నేరు

హరితాల(క)ము - హరితాళ (క)ము = అరిదళము

హరి(రీ) తుఁడు - హారి (రీ) తుఁడు = హరింపఁ బేయఁబడినవాఁడు

హరి మంథ (క) ము - హరిమంథజము - హరేణు (వు) కము = పెద్ద సెనగలు

హరిద్ర (ద్రక) ము - హరిద్రవ (ద్రాహ్వయ) ము - హ (హా) రిద్రువు - హరిద్ర = మ్రానిససుపు

హరేణుకము - హరేణువు - రేణుక = ఒకానొక గంధద్రవ్యము

హర్షము - ప్రహర్షము = సంతోషము

హల్లీష(స)కము - హల్లీసము = మండలాకార నృత్యము

హారహ - హారహర - హారహూర - హాలహలి - హార (హ - హూ)రము = సారాయి, కల్లు

హాల(లా) హలము - హాలహాలము - హాహలము - హాహలము = ఒక పాషాణ విషము

హాలికుఁడు - హాలి(కుఁడు) = సేద్యగాఁడు

హింగులము - హింగుళము = ఇంగిలీకము

హిండి (డీ) రము=సముద్రపు నురుగు

హిక్క - హెక్క = ఎక్కిలి, వెక్కిలి రోగము

హిలమో(చి)చిక - హీలమోచి(క) హేలంబి (క) = చిలుక తోటకూర

హుంకార(కరణ)ము - హుం (కృతి) క్రియ = హుమ్మని ధ్వని చేయుట

హుడం(డుం)బము = వేంచిన అడుకులు

హుతాశనుఁడు - హుతాశుఁడు - హుత వహుఁడు (భుక్కు) - హుతాశి = అగ్ని

హు(హూ)హువు - హూహుఁడు = ఒక గంధర్వుఁడు

హృణీయ - హృణియ = రోఁత, జుగుప్స

హేడాబుకు (క్కు) ఁడు - హేలావుకుఁడు = గుఱాలచేరగాఁడు

హేమతార(సార)ము - రసాంజనము = తుత్థము

హేమదుగ్ధ (ము) - హేమదుగ్ధకము = మేడి †

హేరండ (క) ము - ఏరండము = ఆముదపు చెట్టు

హేష - హేషితము - హ్రేష - హ్లేష = గుఱ్ఱపుసకిలింపు

హైహయుఁడు - హ్లైహీయుఁడు కార్తవీర్యార్జునుఁడు

హోమ్యము - హోమ్య (మీయ) ము = నేయి

హోలాక - హోలిక = వసంతోత్సవము

హ్రదిని - హ్రా (హ్లా) దిని = వజ్రాయుధము

హ్రీ - హ్రీణీయ - హ్రీణీయ - హృణి(ణీ) య = సిగ్గు

హ్రీ (హ్లీ) కుఁడు = సిగ్గుపడినవాఁడు

హ్రీబే(వే)రము - హ్రీవేల (క)ము = కురువేరు †

హ్లాదనము - హ్లాద (న) ము - హ్రాద (న) ము = హారము

విద్యార్థికోల్పతరువు

ద్వితీయ సంపుటము

సంస్కృతన్యాయములు

అంకుశ న్యాయము : గొప్ప మదపుటేనుఁగు చిన్నదియగుఅంకుశమునకు లోఁబడిన విధము.

అంకోలబీజ న్యాయము : నేలకు రాలిన యూడుగువిత్తనములు మేఘగర్జనము వినఁబడఁగానే తిరిగి మ్రాను నంటెడు విధము.

అంగార న్యాయము: బొగ్గు ఎంతకడిగినా నలుపువీడదు. కాలినబొగ్గు ముట్టుకొంటే చేయికాలి బొబ్బెక్కుతుంది. చల్లారినది ముట్టుకొంటే మసి అవుతుంది. అయినా దాని యుపయోగం లేకపోలేదట.

అంగుళిదీపికా ధ్వాంతధ్వంస న్యాయము : చేతిదీపముచే గాఢాంధకారమును అణపఁ బ్రయత్నించునట్టి విధము.

అండకుక్కుటీ న్యాయము : (కార్యకారణములగుటచే) గ్రుడ్డులేనిదే కోడియు, కోడిలేనిదే గ్రుడ్డును నుండనేరవు.

అండ విస్రంభ న్యాయము : బుడ్డను నమ్ముకొని యేఱుదాటఁ బ్రయత్నించినట్లు. (అజ్ఞానమును అవివేకమును సూచింపఁగలదు.)

అంతర్దీపికా న్యాయము : మధ్యభాగమున నుంచఁబడిన దీపము ఇరుప్రక్కలకు నుపయోగపడునట్లు ఒకేపదము వెనుకకును, ముందునకును అన్వయించునట్టి రీతి. (కుండలోనిదీపము పైకివెలుఁగక, లోపలనే ప్రకాశించునట్టివిధము.)

అంధకరదీపికా న్యాయము : గ్రుడ్డివానిచేతిలోని దివ్వె (చెవిటివానివద్ద గానకళా ప్రదర్శనమువలె) వాని కెంతమాత్రమును ప్రయోజనకారి కానివిధము.

అంధక వర్తకీయ న్యాయము : అంధుఁడు స్వోపయోగార్థము చప్పట్లు చఱచుచుఁ బోవుచుండఁగా దైవవశమున పొందశక్యముకాని వర్తక (పూరేడుపిట్ట) యనెడు పక్షి విశేషము చేతికిఁజిక్కిన రీతి.

అంధ కూప న్యాయము : గ్రుడ్డివాండ్రము వరుసగా పోవువఱకు ముందటివాడు నూతిలోబడగా మిగిలినవారును నూతిలోబడిరీతి. (గుడ్డి మందలగువానిచే పెద్దనేరము కల్పింపబడిన పాడునూయిలెయొక్క బిగ్గరయు.)

అంధ గజ న్యాయము : పలువురు అంధులు కూడి ఏనుగును చూచి ఏనుగును పోల్చి చూపుటకు ప్రయత్నించిరి. వారిలో ఒకడు ఏనుగు కాళ్ళను చూచి ఏనుగు స్తంభమువలె నున్నదనియును, మరియొకడు తొండమును చూచి ఏనుగు చేటవలె నున్నదనియును, ఒకడు దంతములను చూచి ఏనుగు పలుపుతాడువలె నున్నదనియును, నిక్కపు పలువురు భిన్నాభిప్రాయములు అను గ్రహించిరిని, ఏనుగునందలి ఏయొక్క అవయవమును పరిపూర్ణముగా గ్రహింపలేని విధము

అంధగో(ఘో)ళీ న్యాయము : గ్రుడ్డివారు చేరబడి ఏమార్చుట చూచి ఏ ఒక్కని మనకిందు మాత్రమే లేనిరీతి.

అంధ గోలాంగూల న్యాయము : అంగుష్ఠము ప్రాణమని నిశ్చయించుకొనియుండు ఒకడు తనకు సర్వతోధికమగు ప్రయోజనమును గురుపడేలియుండుటయు పుచ్ఛమునందు చేసి పుచ్ఛమే సర్వసమర్థమని నిశ్చయించుటయు పొందినట్లు. (అజ్ఞుడగు మనుష్యుడు తనచేసిన పనిని ఇతరులు ఆక్షేపించుటచేత చేయబడియుండు పైన్యాయమున తనకు వ్యతిరిక్తముగు దానిని తాను చేసిన లేక పుచ్చుకొనిన మనసు సంతోషము చూచుటకై కరుగుపట్టి విగ్రహము.)

అంధ చటక న్యాయము : గ్రుడివానిచేత ఏప్రయత్నము గావబడిన పిమ్మట వాడు పట్టుకొనెనని లోకము తలంచురీతి.

అంధ దర్పణ న్యాయము : వస్తుదర్శన పాటవము లేని యంధునకు అద్దముమాపుట వ్యర్థమైనట్లు. (స్వయంప్రజ్ఞ లేనివానికి శాస్త్రముతోడి ప్రయోజనము శూన్యమైనట్టి రీతి.)

అంధ దీపికా న్యాయము : చూ. అంధ కరదీపికా న్యాయము.

అంధ పంగు న్యాయము : గ్రుడ్డివాడును కుంటివాడును ప్రయాణము చేయ సారంభించి, గ్రుడ్డివాని భుజముమీద కుంటివాడుకూర్చుండి, మార్గము తోడుచుండి, గ్రుడ్డివాడు నడచినరీతి. (భిన్నభిన్నవిషయములయందు అసమర్థులగు నిరుపురుషులకి కృతకృత్యులయిన విధము.)

అంధ పరంపరా న్యాయము : గ్రుడ్డివాడొకడు తెలివితక్కువవని చేసిన దొండలు మిగిలిన గ్రుడ్డివాండ్రందఱు వాని ననుసరించి చేయువిధము.

అంధాంజన న్యాయము : గ్రుడ్డివానికంటికి కాటుకపెట్టుటవలె అనికేతుని నిష్ప్రయోజనము పయిన వాని విధము.

అంధాజీ మూలన న్యాయము : గ్రుడివాడు [illegible] ఆలోచనా ఒకటే యను రీతి.

అంధానంధ న్యాయము : గ్రుడ్డివాడు యోగియై అహంబ్రహ్మాస్మి = నేను బ్రహ్మనై యున్నాను, అనువాక్యమువలన పుట్టినజ్ఞానమున ఆత్మను జూడగలిగిన విధము.

అంధాశ్వ పౌళి న్యాయము : గుఱ్ఱము గ్రుడ్డినైనను గుగ్గిళ్లు తినుటలో ఎక్కువ నాసుగ్ధ్యము గలదే యనుట.

అక్షి పత్ర న్యాయము : కంటిగ్రుడ్డు చిన్నదయ్యు అతిసున్నితమై సూక్ష్మ గ్రహణశక్తి కలదిగను ఉండునట్టి రీతి.

అక్ష్యుండ భేషజ న్యాయము : కంటికిరాయఁదగినమందు బుడ్డకు వ్రాసిన విధము.

అగతికగతి న్యాయము : గతిలేనివాడు ఏదోయొక అధమగతిని చూచుకొన్నట్లు. (పాములేని బిచ్చగాడు నీరుకట్టు పట్టుకొని తంటాలుపడినట్లు.)

అగ్నిగత శలభ న్యాయము : ముందువెనుకలు, లాభనష్టములు, కష్టసుఖములు నాలోచింపక ఫలమును భ్రాంతిచే అగ్నిలో మిడత పడిన విధము.

అగ్ని వమ్రి న్యాయము : నిప్పునకు చెదలు పట్టుటవలె అసంభవమనుట.

అగ్ని శిఖా న్యాయము : నిప్పుయొక్క జ్వాల లెప్పుడును తిన్నగా మీదికే పోవునుగాని మఱియితర దిశలకుఁ బోవని విధము.

అగ్ని వహ్ని న్యాయము : నిప్పును నిప్పు తగులబెట్టుట సంభవము కాదనుట. సమాన బలము గలవారిలో నొకరి నొకరు నిరించుట కష్టము.

అగ్నిహోత్ర న్యాయము : బ్రాహ్మణుడు తాను గృహస్థాశ్రమమున ప్రవేశించినది మొదలు జీవించి యున్నంతకాలము ఒక దినమైనను విడువక అగ్ని హోత్రమును ప్రాత స్సాయం సమయములయందు చేయవలెననుట.

అగ్న్యానయన న్యాయము : నిప్పు తీసికొని రమ్మన్నపుడు ఒక వస్తువుమీఁద దాని నుంచి తీసికొని రమ్మని వేఱుగా జెప్పనక్కఱ లేదనుట.

అచల చల న్యాయము : పొగబండ్లు మొదలగువానిపైఁ బ్రయాణము చేయునపుడు కదలకుండునట్టి వృక్షాదులు నడచుచున్నట్లును నడచుచున్న ధూమశకటాదులు నిలచియున్నట్లును గనఁబడెడు విధము.

అజగర న్యాయము : కొండచిలువ స్థూలకాయము కలదగుటచే కదలక మెదలక నిద్రపోవుచున్నట్లే యుండి హఠాత్తుగ జంతువులను బట్టుకొని మ్రింగునట్టి విధము చూ. తీరస్థ బక న్యాయము.

అజహత్స్వార్థావృత్తి న్యాయము : ఒక పద ముచ్చరించి నపుడు దాని అర్థమేగాక దానికి సంబంధించిన మఱియొక్క అర్థము వెంటనంటి యుండుట

ఉ. గొడుగులు తాల్చిన మనుజులు పోవుచున్నారనగా అందు గొడుగులు ధరించని వారు లేరని బోధ అగును.

అజాండ పరీక్షా న్యాయము : మేకకు వృషణములు ఎన్ని? ఎట్టివి? అను వ్యర్థ పరీక్షయొక్క విధము చూ. కాకదంతపరీక్షా న్యాయము.

అజా కృపాణీయ న్యాయము : మేక, దురదపోగొట్టు కొనుటకు స్తంభమును సమీపించుటయు, దైవవశమున పైనున్న కత్తి మీద పడుటయునొకే కాలమున జరిగిన రీతి. చూ. కాకతాళీయ న్యాయము, ఖల్వాట తాళఫల న్యాయము.

అజాగళ స్తన న్యాయము : మేక మడయందలి పాలుండని చన్నులవలె ప్రయోజన శూన్యమైన దాని విధము.

అజాత పుత్త్ర నామోత్కీర్తన న్యాయము : పుట్టబోవు బిడ్డకు పేరు పెట్టునట్లు ఎప్పుడో రాబోవుదానిని గూర్చిన ఆలోచన వ్యర్థ మనుట.

అజా యుద్ధ న్యాయము : మేకల పోట్లాట మొదట మిక్కిలి ఆడంబరముగా నుండి చివరకు క్రియాశూన్య మగు ననుట. చూ. ప్రభాత మేఘ న్యాయము.

అణు కులాచల న్యాయము : పరమాణువునకును, పర్వతమునకును, రూపగౌరవములయందు చాల హెచ్చుతగ్గులుండునను రీతి. (అణువులన్నియుచేరి యొక పెద్ద పర్వతమైన రీతి. ఇట్లే ప్రపంచమంతయు, పరమాణు సమూహముతో నిండి యున్నదని తార్కిక మతము.)

అతిదేశ న్యాయము : ఏదేశమున తానుండునో ఆ దేశాచారములను జాగ్రత్తగా అవలంబించి నడపవలెనేగాని దానికి తాను దాసునివలె మితిమీరుట తగదనుట.

అతిపరిచయ న్యాయము : మిక్కిలి పరిచయముచే (భిల్లస్త్రీలకు చందన తరువులందువలె) ఎంతగొప్పవానియందును తిరస్కారభావము కలుగురీతి.

అతీతమహిషీ స్నేహ న్యాయము : గృహస్థుగా నున్నప్పుడు పెంచిన ప్రేమ చేత సన్న్యాసాశ్రమము తీసికొన్నను గేదెపై మమకారము వీడజాలనందున ఆశ్రమ స్వీకారము దండుగయైన దనుట.

అధికరణ సిద్ధాంత న్యాయము : ఒక సిద్ధాంతమును తెలియజేయు మఱియొక సిద్ధాంతము.

అదగ్ధ దహన న్యాయము : నిప్పు కాలని వస్తువును మాత్రమే కాల్చును గాని కాలిన దానిని గాల్చలేదనుట. (బాగున్న వానికే బాధల భీతి - చెడ్డవానికి భీతి యేల?)

అవవస్థా న్యాయము : ఉపపాద్యోపపాదక విషయములకు పొందిక లేకపోవుట. (అవ్యవస్థితమైన పరంపరోపాధిచే ననిష్టము కలుగుట యని మఱికొందఱు.)

అధికార న్యాయము : ఏయే కార్యము లాచరించుటకు ఎవ్వరు తగి యున్నారో వారే అధికారు లనుట. (వడుగు అయినపిమ్మటనే పెండ్లికి అధికారి యనుట.)

అధ్యారోపాపవాద న్యాయము : వస్తు స్వరూపజ్ఞానము లేనపుడు రజ్జువునందు సర్పభ్రాంతిచే భయకంపాదులు పొంది, పిమ్మట స్వరూప యథార్థజ్ఞానము కలిగి భ్రాంతి నివర్తించునట్టి విధము. చూ. ప్రాదనక్ర న్యాయము.

అనిషిద్ధానుమతి న్యాయము : నిషేధింపఁబడనిది అంగీకరింపఁబడినదే యగు ననుట. మానము అర్థాంగీకారమే కదా !

అనేకాంతవాద న్యాయము : దేవము ఉన్నదని కాని, లేదని కాని నిర్ధారణగా చెప్పని మతము యొక్క విధము.

అనేకాశ్రయ న్యాయము : పెక్కింటిని (పెక్కురను) ఆశ్రయించునట్టి విధము. (దీనివలన ఏదియు రక్షకము కాదనుట. ఇంతకన్న సమర్థమయిన ఒకే ఆశ్రయము మేలనుట.)

అన్యకారుకా న్యాయము : మలములోఁబుట్టిన నులి పురుగు మలమునే తిని జీవించునట్టి విధము.

అన్యోన్యాశ్రయ న్యాయము : ఒకదాని కొకటి యాధారమగుట. గ్రుడ్డివానికి కుంటివాఁడు, కుంటివానికి గ్రుడ్డివాఁడు సాయమై ప్రయాణము చేసినట్టివిధము. (అంధపంగు న్యాయము.)

అపన్యాయము : న్యాయము లేనిది.

అపరాహ్ణాచ్ఛాయా న్యాయము : మధ్యాహ్నము దాటినది మొదలు సూర్యాతపములో మనుష్యునినీడ క్రమక్రమముగా వృద్ధియైన విధము.

అపసారితాగ్ని భూతల న్యాయము : నేలపై నుంచిన అగ్నిని తీసివైచినను కొంతసేపటివరకు వేడి నిలిచియుండునట్టి విధము.

అపృచ్ఛోత్తర న్యాయము : అడుగకయే జవాబు చెప్పుట అవివేకమును, నిరాదరణకారణమును అగునని చెప్పెడు న్యాయము.

అప్రసక్త నిషేధ న్యాయము : వెనుకటి వాక్యమువలన ఏదేని ఒక విషయము సంబంధములేని స్థలమునందు ప్రసక్తివచ్చినప్పుడు దానిని నిషేధింపవలెను గాని అప్రసక్తమును నిషేధింపరాదనుట. (ప్రాతఃకాలమునఁ బుష్పములు వికసించును. కలువలు వికసింపవు. ఇది ప్రసక్త నిషేధము. ఉ॥ చీఁకటి తలగా నుండదు అనునది అప్రసక్త నిషేధము.)

అగ్నిష్ఠోమ న్యాయము : సముద్రము మొదలైన ప్రదేశము అంతయు ఉప్పగా నుండుటకు కారణము తెలిసినట్లు.

అభావ విర్క్ష్ణ న్యాయము : ఒక వస్తువు ఎంత ప్రయత్నించినను లభ్యము కానప్పుడు అప్రసిద్ధవస్తువుతో పోల్చి ప్రయోజనము లేదని చెప్పుట ఈ విధము. (అందని ద్రాక్షపండ్లు పులుపని నక్క భావించిన రీతి.)

అభ్రచ్ఛాయా న్యాయము : మబ్బులయొక్క నీడవలె స్థిరముకాని దనుట.

అభ్రపుష్ప న్యాయము : చూ. అభ్రపుష్పము. - సంస్కృత జాతీయములు.

అభ్ర మయూర న్యాయము : మేఘదర్శన మాత్రమునకే నెమలికి సంతోషము కలుగునట్లు రీతి. అశ్లే మహాత్ముల దర్శనమునకు స్పృహలు పలికెను ఆశీర్వచనము దొరకుటట్లు విధము.

అభ్రష్ట న్యాయము : తనకు విధింపబడిన ధర్మమునుండి చలింపకుండుట.

అయస్కాంత సూచీ న్యాయము : సూదంటురాయి సూదిని చటుక్కున ఆకర్షించు విధము.

అరణ్య (రుదిత) రోదన న్యాయము : అడవిలో ఏడ్చుచున్నవాని మొరలను వినువారు లేనట్లు రీతి.

అరుంధతీ ప్రదర్శనన్యాయము : అరుంధతీనక్షత్రమును చూపదలచువారు మొదట సమీపమందలి పెద్దనక్షత్రమును చూపి, పిమ్మట అరుంధతిని చూపుట్లు విధము.

అరున్ధిక హాయనీ న్యాయము : ఒకటో రెండో వయసుగలిగి ఎన్నిరంగులుగల అవు పెయ్యను పెట్టి పోషణమును గొనవలె ననుట పూర్వమీమాంసా న్యాయము.

అర్థత్యాగ సుఖ న్యాయము : ధనము ఖర్చుచేసిన సుఖముగల్గునని చెప్పినట్టిరీతి.

అర్థలౌకిక న్యాయము : శబ్దార్థము లోకమందలి వాడుకనుబట్టియే తెలియవలె ననుట.

అర్ధజరతీ న్యాయము : శరీరమున సగభాగము ముదుసలితనమును, రెండవభాగము పడుచుదనమును గల స్త్రీ లేకుండుట రీతి. ప్రేమాదులు కొద్దిమట్లు, నల్లని వెండ్రుకలుగల స్త్రీ అర్ధజరతి.

అర్ధవైశస న్యాయము : కోళ్ళ గంతలని, మాంసమును గోరుచాడు కంఠమును మాత్రము ఖండించి యుదరభాగమును మిగిల్చిన విధము. (ఎలుకలాదాడి నివారించుటకై ఇంటికి చిచ్చుపెట్టినచాని యుపాఖ్యానమువంటిది.)

అలంకృత శిరశ్ఛేద న్యాయము: ఒడలంతయు నలంకరించి తల తెగవేయుట (అట్టివానికి అలంకారములతోఁ బ్రయోజనము లేదని చెప్పుట.)

అలాత పిశాచ న్యాయము : కొఱివిదయ్యమని ఎల్లరును జెప్పుటయే కాని చూచినవాఁ డెవఁడును లేఁడను రీతి.

అలాబూ పాషాణ న్యాయము : ప్రాతిలోఁ బుట్టిన ఆనపకాయ ప్రాతినెయ్యిని బట్టి పెఱిగిన విధము.

అలాబూ శలాక న్యాయము : చూ. పై.

అవినాభావ సంబంధ న్యాయము : కుండకు, మట్టికివలె (పటమునకు తంతువు లకు వలె) ఒకదానికొకటి వీఁడుచేయరాని సంబంధము గలదాని విధము. (సహవాయ సంబంధము వంటిది.)

అవిరవిక న్యాయము : అవి, అవిక అను రెండుపదములకు గొట్టె అను నర్థమే చెప్పబడుచున్నను, రెండు నాఁటిసారి గ్రహించుటచే మొత్తమ్మీఁద గొట్టెయొక్క మాంసము అను నర్థము స్ఫురించుచున్నదనుట. చూతవృక్షము = మామిడిచెట్టు, చూతము=మామిడిచెట్టు. (చూతశబ్దమునకే మామిడిచెట్టు అర్థమగుచుండఁగా తిరిగి వృక్షశబ్దము ప్రయోగించుటవలన చూతశబ్దమునకు మామిడి అని అర్థము చెప్పవలసినదనుట.

అవ్యాపారవ్యాపార న్యాయము : కూసేగాడిదవచ్చి మేసేగాడిదను జెఱచె నన్న రీతి.

అశోకవనికా న్యాయము : అశోకవనమునందలి వృక్షములన్నియు నొకే పోలిక గలిగి, సమ్రక్షాధాన్యములగుటచే రావణాసురుడు సీతను ఏదో ఒక అశోక వృక్షము క్రింద గూర్చుండఁ బెట్టినట్లు. (ఒకకార్యమును చేయుటకు సమానమైన వివిధవిధములైన అనేకావకాశములు లభించుచుండఁగా నేదేని నవలంబించుటకు మనస్సు నిర్ణయింపలేనపుడు ఏదో యొక మార్గము ననుసరించునట్టి న్యాయము.)

అశ్మలోష్ట న్యాయము : మంటిగొడ్డ దూదితోఁ బోల్చిచూచినపుడు గట్టిదైనను రాతితోఁ బోల్చినపుడు మెత్తనిదిగా గానవచ్చునట్లు ఒక వ్యక్తి అల్పులతోఁ బోల్చఁబడినపుడు ఘనుఁడుగాఁ గానఁబడియు, అతనికంటె నెక్కువ వారితోఁ బోల్చఁబడినపుడు అల్పుఁడుగాఁ గనఁబడెడు రీతి.

అశ్వతరీగర్భ న్యాయము : ఆడు గుఱ్ఱమునందు గాడిదవలనఁగల్గిన సంకరమును తల్లిచావుకుఁ గారణమై యుండిన విధము.

అశ్వత్థపత్ర న్యాయము : గాలి యెండిచిన రేకుల్ను స్వయముగా వేరుకొని ఎల్లప్పుడును కదలుచుండెడు రావియాకు విధము.

అశ్వభృత్య న్యాయము : గుఱ్ఱము ఎవరిదని ప్రశ్నింపఁగా వీఁడెవ్వరి సేవకుఁడో వారిదనిన రీతి. (ఇతఁడెవ్వరి భృత్యుఁడనఁగా గుఱ్ఱముకలవారి భృత్యుఁడని పెడసరముగా జవాబిచ్చునట్టి రీతి.)

అసిధారా మధులేహన న్యాయము : తేఁన పూసిన కత్తి యంచును నాకుట వలన ఏక కాలమునఁనే కలిగిన సుఖ దుఃఖానుభవమయొక్క రీతి చూ. పరోక్ష ముఖ విమర్శంభ న్యాయము.

అస్త్రాస్త్రశమన న్యాయము : అస్త్రప్రభావమును వేఱొక అస్త్రముచేతనే శమింప బేయఁదగినట్లు దుష్టనిగ్రహమునకు దుష్టత్వమునఁనే వెల్లడింపఁదగు ననుట.

అస్నేహ దీప న్యాయము : చమురు లేనిచో దీపము ఆరిపోవునట్లు, కారణ సామగ్రి తీఱించినచో కార్యమునైతేమి నశించు ననుట.

అహినకుల న్యాయము : పామునకిరును, ముంగిసకిరును గల స్వాభావిక వైరాను బంధమయొక్క రీతి. చూ. శ్వాన మోజ్జ అన్యాయము.

అహికుండల న్యాయము : సర్పమునకు కుండలాకారముగా చుట్టలు చుట్టు కొనుట సహజగుణము అయినట్లు. (చూ. శ్వానపుచ్ఛన్యాయము.)

అహినిర్లయనీ న్యాయము : పాము తనశరీరమునుండి కుబుసమును విడుచుటకు కుబుసము తనశరీరమేయనియు, తాఁజేయనియు భ్రమఁడి కుబుసము వీడిచినపిదప పాము వేఱు, ఆది వేఱు అని గ్రహించినభంగము.

అహిభుక్కైవర్తన న్యాయము : నల్లమంగు తినువాఁ డొకఁ డావఁ బొక్కి తన భేదమును వ్యక్తపఱచుటకు గుర్తుగా కాలికిఁ బ్రాదుగట్టుకొని తనికిపాట్లు పడఁగా జాలరివాఁ డొకఁడు పరిహాసమునకై చానిని విప్పి తనకాలికిఁ గట్టుకొనెను. మఱుఁడు వావ దినుచు బ్రాదు కైవర్తనిపదమున నుండుట చూచి "కైవర్తకా! నీవే నేను, నేనే నీవు" అని అభేదవాదము చేసినరీతి. (ఇది స్వపరభేద జ్ఞానశూన్యా వస్థ అవిద్యకి లక్షణము)

ఆకాశభేదన న్యాయము : ఆకాశమును భేదించుటకు చేయు ప్రయత్నము. (అవివేకము అనుట.)

ఆకాశ ముష్టిహనన న్యాయము : ఆకాశమును పిడికిలిచే గ్రుద్దుటకు చేయు యత్నానుకృతియైన వ్యర్థప్రయత్నమయొక్క వృథము. (తంతువును గ్రహింపక తురివేమీ జకనాఁ పటనిర్మాణము కాఁబించుటయఁదు దీనికి ప్రవృత్తి.)

ఆశ్వన్నపీట న్యాయము : ఎఱ్ఱ అన్నవుగినెనను బోయ్యిదోడనుండి [illegible] బడఁ దోయుటయుమయ్యెఁ [illegible] కాఁ దిరిగి వానిని యజ్ఞాపాత్రమం దుంచు శేర్పుగలది కాఁ దనుట.

అనస్థగజ న్యాయము : నొప్పయేనుఁగు చిన్నఅద్దములో కన్పించు విధము. చూ. ప్రతిబింబ సామ్య న్యాయము.

అదర్శ న్యాయము : అద్దమువలె నిర్మలముగా నుండు రీతి.

అదర్శమలిన న్యాయము : అద్దమునకు మట్టి పట్టుకొనినను సులభముగా (కోవ నమునట) వదలు పోవుట.

అగతిక్యగతి న్యాయము : సూర్యుఁడు స్వకాల సర్వావస్థలకుండును గమనము కలవాఁడయ్యు మాసమవాలకి ఒకిచోటనే స్థిరముగా నున్నట్లు తోచెడు రీతి.

అభాణక న్యాయము : సంభాషణావసరమున "నామతి చెప్పినట్లున్నది" అనుచో గాని ఆ నామతి ఎట్టిదో తాను చెప్పలేనట్టి విధము.

ఆమోదనుత్పాద న్యాయము : పరిమళమునుబట్టి తుమ్మెద వున్నో ఉన్నదో తెలుసుకొని గ్రహించునట్టి విధము.

ఆమ్రవణ న్యాయము : అనేక తృణజాతులుగల తోటలో ఎక్కువ నామిడి చెట్లు ఉన్నయడల దానిని మామిడితోట యని పిల్చెడిరీతి.

ఆమ్రనేక పిత్రుతర్పణ న్యాయము : మామిడిచెట్లను తనుపుటయు, పితృ తర్పణము చేయుటయు ఏకకాలమునందే జరిగినట్టి విధము.

ఆరోనాగావరోహణ న్యాయము : ఒకేనిలియంగు స్థిరముగా ఉండక మాటిమాటికి తిర్గులను వక్రములను పొందుచుండుట విధము.

ఆశామోదక న్యాయము : ఫలము లందు నిరసనములు పుట్టుకొని తినవలదని ఆశించుచు సద్యఃకాలమున తినుచున్న పానకపు సుఖానుభవము పొందు రీతి. కార్యాంతరమునకై చాలా మిఠాయి పెట్టి తాత్కాలికముగా పంతృప్తిచేసి పంపిన విధము.

ఇంద్రజాల న్యాయము : గారడివల్ల ఒక వస్తువు వేరొక వస్తువుగా గన్పడునట్లు మిథ్యాజగత్తు నిజమైనదిగా గన్పడునట్టి విధము.

ఇందుత్పోడ న్యాయము : చంద్రుఁడు, విషము పాలసముద్రమున బుట్టినను పోలిక లేనుగనుకనే శివుఁడు విషమును కంఠమునను, చంద్రుని శిరమునను తాల్చిన రీతి.

ఇక్షురస న్యాయము : చానుగలో నుంచి గట్టిగా పిండినచో చెఱకురసము తెడలునట్లు. (తిలభూతుక న్యాయము వంటిది) చెఱకురసము తియ్యగా మనోహరముగా నుండును అందరి నోట్లు తీయనిచో తపస్సాధ్యము కానట్లు ఎంతటి మంచికార్యములకైనను అడ్డంకులుకల్పించువారు, వానిని తప్పించుకొనినచో కార్యసాధనము కాదగుట.

ఇక్షువికార న్యాయము : చెఱకురసము రాను రాను బెల్లము, పక్కెర, కండ చక్కెర మొదలగు విశిష్టగుణములుగా పరిణామమొందినట్లు ఈ మాయాజన్యమైన తమస్సు క్రమక్రమముగా లోలగి విపన్నపరబ్రహ్మస్వరూపము పొందకుండించు విధము.

ఇషుకార న్యాయము : బాణములు తయారుచేయువాడు తన పనియందు మాత్రమే దీక్షగలవాడై ఇతరవిషయములను గుర్తింపనట్లు వసట.

ఇక్షుదండ న్యాయము : చెఱకు కర్ణమొక్క మొదటినుండి పైవరకున్న క్రిందివి ఎక్కువ రుచిగలవగునట్లు సజ్జనమైత్రి రానురాను దృఢతరమగుచు వర్ధిల్లును.

ఇషువేగక్షీయ న్యాయము : మిగుల వేగముతోడ బోవుచున్న బాణము క్రమక్రమముగా అభ్యస్థానమును చేరునప్పటికి వేగము తగ్గిపోవు నట్లు. (మిక్కుటమగు ప్రారబ్ధకర్మము క్రమక్షీణానుభవమువలనే నశించు వసట.)

ఉత్తాతదంష్ట్రోరగ న్యాయము : పెంపొందింపబడిన పాములుగల పన్నుగువల్ల వైరి మిగుల భయంకరముగా గన్పట్టును నిరపాయకరమై యుండునట్లు విధము.

ఉదకేవిశీర్ణ న్యాయము : నీటితుందు ఎండబెట్టినదాని విధము. (బుద్ధి నిష్ఫలమును, అవివేకమునగు ప్రయత్నము.)

ఉభయతస్పాశిరజ్జు న్యాయము : త్రాటియొక్క రెండు కొనలలో బిగికొనియైనను బంధమునకు సమర్థమైనట్లు ఏ రెండు గుణప్రతిముల సాహచర్యమైనను బాధాకారణమే యగు నసుట. రెండు వైపులను కట్టబడిన త్రాడు ఇటునటు కదల నివ్వదని భావము.

ఊలూఖల మర్దల న్యాయము : రోలు వెడలి మద్దెలతో తనను అందఱున్న గొట్టి బాధించుచుండురని మొఱపెట్టుకోగా మద్దెల తనను రెండువైపులను బాదించు చుండురని బదులుచెప్పిన విధము.

ఊలూఖలశేష న్యాయము : మొగమోటమిగల యజమాని ఆత్మపెట్టిన చలిమిడి తినక తోటిలో మిగిలినది నాకి పరాభవము తెచ్చుకొన్నవిధము.

ఉష్ట్రకంటక న్యాయము : ఒంటె ముళ్ళుగ్రుచ్చుకొనుటవలని బాధ సహించుచు జమ్మిపత్రములను భక్షించుటవలని సుఖలేశమును అభిలషించునట్లు. (జనుడు అభీష్ట విషయ సుఖజనిత క్లేశాదికము అనుభవించు విధము.) ఒంటె జమ్మిపత్రములను ముళ్ళు గ్రుచ్చుకొనకుండు లాగున జాగ్రత్తతో తినెడు విధము.

ఉష్ట్రీలగుడ న్యాయము : లొట్టిపిట్ట యే కష్టము పొందుచున్నదో అకస్మాత్తుగా జానిని గొట్టునట్టి విధము.

ఉష్ట్రశిరాల న్యాయము : ఒంటెయొక్క తొలిభాగము గోకర్ణమో గ్రుమ్మినట్లు గాని తర్వాతి విధము.

ఊర్ణనాభి న్యాయము : సాలెపురుగు తనలోనుండి దీర్ఘములగు దారములను తీసి గూడుగా అల్లి తిరిగి మ్రింగియు నిర్వికారముగా ఉండునట్లు (జగన్నాటక సూత్రధారి యగు పరమేశ్వరుడు తనలోనుండి సమస్త చేతనాచేతనాత్మకమైన ప్రపంచమును బయటకుతెచ్చి తిరిగి దానిని తనలో ఐక్యముచేసికొనుచున్నాడని భావము.)

ఊషరబీజ న్యాయము : చవుటినేల యందు విత్తనములు చల్లుట. (అవివేకమున నిష్ప్రయోజనము నగు ననుట.)

ఊషరవృష్టి న్యాయము : చవుటినేలయందు కురిసిన వర్షము (బూడిదలో పోసిన పన్నీరువలె) ప్రయోజన శూన్య మనుట.

ఊహాపోహ న్యాయము : ఊహ యనిన ఒకదానియం దణగియుండి స్పష్టముగా తెలియబడనిదానిని భావించుట. లేనిదానిని ఉన్నదేమో యని అపోహపడుట.

ఏకదేశ వికృతి న్యాయము : ఒక భాగమునందు వికారము కలిగిన (తోక తెగిన నక్క రూపువలె) పూర్వరూపమును మాపించు దను రీతి.

ఏకనాశఫలబాహుళ్య న్యాయము : ఒకే కొడను అనేకఫలములు ఆధారముగా చేసికొని వ్రేలాడు రీతి.

ఏకపుత్ర న్యాయము : సద్గతుల నివ్వజాలని అనేక పుత్త్రులకంటె సర్వసుగుణ సంపన్నుడగు కుమారుడు ఒక్కడే చాలు ననుట.

ఏకవృంతగత ఫలద్వయ న్యాయము : ఒకే తొడిమ నాశ్రయించి రెండు ఫలములు (ఒకేపదము నాశ్రయించి రెండర్థము లుండునట్లు) ఉండుటరీతి.

ఏకసూర్య న్యాయము : ఒకేసూర్యుడు అందఱకు అన్నిగూడనులలోగాఁ గన్పడు విధము. (అట్లే భగవంతుడు సమస్తప్రాణులయందును విభిన్న రూపములతో భాసిల్లుచున్నాడని స్ఫురింపఁగలదు.)

ఏరండబీజ న్యాయము : ఆముదపుగింజను నీటితో తడిపిన పైకెగురునట్టివిధము.

ఓతప్రోత న్యాయము : పడుగు పేకలు కలిసి సంఘబలమునే బట్ట అయిన రీతి.

కంటక న్యాయము : ముల్లును తీసికొనుటకు ముల్లే తగినదనుట.

కంఠచామీకర న్యాయము : ధరింపఁబడిన కంఠాభరణమువలె పెద్దకొమన్న వానికి ఇతరుడు తూపిట్లు. (ఆత్మపరిశీలనపరుఁడై దానిని గాంచలేనివానికి సమర్థుడగు గురువు శరీరస్థమేయని బోధించు విధము.)

కందుక న్యాయము : బంతిని నేలపైకొట్టినను తిరిగి పైకెగురునట్లు సుజనుడొన్ని కష్టముల పాలైనను వెంటనే అంకురించి బలపడుటకు వచ్చు ననుట.

కంబల నిర్ణేజన న్యాయము : నూలినిని కొన్నపుడు నూలును తీసికొనిపోయి నాని మాలిన్యము పోవుటయేగాక కొన్నిమూరలకు మించి పోయిన విధము.

కంబళ భోజన న్యాయము : నూనెలోలో ఫుజించుము మజ్జుకలు ఏలుటవంటి అనిషేక ప్రకృతిన్నుయొక్క... విధము.

కజ్జలజల న్యాయము : కాటుకలో నీరుపోసి మాఱ్ఱీనను కాటుక కలుగక పోవుటచే నీరు వల్లదబడని విధము.

కటక గవోదాహరణ న్యాయము : ఆవులలోని గోవులను వలువలినుండి రక్షణ చేయుటవలె, లోనుండి ఫలించు ఆకులను కొమ్మలను కొమ్మలను పుష్ప విందినట్లి విధము. అనగా అన్నిటిలోనుండు ఆహారము, ఆవహారము మిశ్ర మై యుండు ననుట.

కిణజమూషక న్యాయము : గాజుక్రింద పంచికొయ్యి గానిలోని పిండిలనే తిని జీవించుచుండు రీతి.

కీతకరేణు న్యాయము : ఇంకుపకొయ్య ఆయుర్దీసి నీటిలోనవిలిపినచో ఆ గంధము నీటిలోని బురదను వేరుచేసి తాను లగుపడుచుండడ బోయినట్లిరీతి. (ఫలము ఆజ్ఞాన మును నశింపజేయుచుండ జ్ఞానము వర్ధించునట్లి విధము.)

కదంబకోరక న్యాయము : కడిమిచెట్టుయొక్క మొగ్గలు సర్వావయవములందు నొకేసారి వికసించునట్లి విధము.

కదంబపుకుళ న్యాయము : కడిమిచెట్టుయొక్క పువ్వులు ఒకదానినోనుండి ఒకటి వరుసగా దండవలె నుండురీతి. (మేఘగర్జనము కొగానే కడిమిమొగ్గ లన్నియు ఒకేసారిగ భూమినుండి మొలచునట్లి విధము.)

కదళీకంటక న్యాయము : ముల్లు వచ్చి అరటియాకుపైబడినను, అరటియాకు వచ్చి ముల్లుపైబడినను రెండువిధములచేతను అరటియాకునకే మోసము వచ్చునట్లి విధము.

కదళీకాకవంధ్యా న్యాయము : కదళీవంధ్య యనియు, కాకవంధ్య యనియు రెండువిధములు. అరటిచెట్టువలె ఒకసారి మాత్రమే సంతానము కని మిక్కుట గర్భము లేనిదానిని కదళీవంధ్యయని చెప్పదురు. కాకి యెన్నిసారులు గ్రుడ్లుపెట్టి నను గోపెలచే ద్రోయబడి నశించుచుండునట్లు పుట్టుచు వెంటనే చచ్చుచుండు శిశువులుగల స్త్రీ కాకవంధ్య యనబడును.

కదళీఫల న్యాయము : అరఁటిగెల వేయఁగానే చెట్టు నిర్జీవమగుటచే వ్యర్థమైన విధము. (అఱచేతియందలి అరఁటిపండ్లు ఎట్లు సులభముగా భుజింపఁదగియుండునో అట్లే సులభముగా అనుభవింపఁదగినదానియందు ఈ న్యాయమునకు ప్రవృత్తి.)

కదళీవంధ్యా న్యాయము : జీవితకాలములో ఒక్కమాఱే ఫలించి ఏమ్మట గొడ్డు పోయిన అరటిచెట్టుయొక్క విధము.

కనకకుండల న్యాయము : బంగారమునకు, కుండలమునకు ఆకారభేదమేకాని వస్తుతః భేదములేనట్లీ బ్రహ్మము కారణముగాగల జగత్తు బ్రహ్మముకంటె భిన్నము కాదనుట.

కపింజల న్యాయము : "వసంతాయ కపింజలా నాలభేత" (వాజసనేయ సంహిత) ఎన్నికౌజుసిట్టల నాలభనము చేయవలయునని సంశయము కలుగునపుడు ఇన్నియను సంఖ్యా నియమము చెప్పనందున బహువచనప్రయోగమున ముందు మూఁడు సంఖ్య స్ఫురించునుగాన మూఁడు కపింజలములు అని నిర్ణయింపఁబడినది.

కపోణిగుడ న్యాయము : మోచేతియందు బెల్లపుసాకము శేషింపకున్నను దాని యందలి ఆసచే పలుమార్లు మోచేతి నాకినట్లు జనుఁడు అభీష్టవస్తువాంఛచే ననేక పర్యాయములు గావించెడు వ్యాపారభేదము.

కమఠీరుగ్ధపాన న్యాయము : ఆఁడుతాఁబేలు పాలుద్రావుట వలె నసంభవమైన దానియందు ప్రవృత్తి. చూ. శశవిషాణన్యాయము.

కరకంకణ న్యాయము : కరకంకణమనుచోట కంకణశబ్దము హస్తాలంకారమును బెల్పుచున్నను కరశబ్దము భిన్నముగా ప్రయోగించినకారణమున ఆ కంకణము కరలగ్నమైనదిగా గ్రహింపబడుచున్నది. (చూతవృక్షమువంటిది)

కరకావృష్టి న్యాయము : జాతినేలపై వర్షముకురియుట వలె ప్రయోజనకూన్యమైన దానియందు ప్రవృత్తి.

కరటదంతగవేషణ న్యాయము : చూ. కాకదంత పరీక్షాన్యాయము.

కరతలామలక న్యాయము : అరచేతిలోని యుసిరికవలె సులభగ్రాహ్యమైన దాని విధము.

కరదీపికా న్యాయము : తనచేతిలోనిదీపము తనకుగాక ఇతరులకు మాత్రమే యుపయోగించు విధము.

కరబదర న్యాయము : అరచేతిలోని రేగుపండువలె తేలికగా ననుభవింపఁదగిన దాని రీతి. (కరతలామలకన్యాయము వంటిది)

కరభదోహన న్యాయము : సర్వలక్షణసంపన్నయగు గోవు ఉండఁగా గాడిద పాలు పితికిన విధము.

కరవిన్యస్తబిల్వ న్యాయము : చేతియందుంచఁబడిన మారేడుపండువలె సులభముగా తినుట కనుకూలమైన దాని విధము. (కరతలామలక న్యాయము.)

కరిఘంటా న్యాయము : మిక్కిలి శరీరబలముగల ఏనుఁగువలని అసాయమును తొలఁగించుకొనుటకై దాని మెడకు గంట కట్టుట బుద్ధిబలమునకు నిదర్శనమనుట.

కరికపిత్థ న్యాయము : ఏనుఁగు మ్రింగిన వెలగపండు పండువలె నుండియు లోని గుంజంతయు వారింపఁబడెడు విధము.

కరికలభ న్యాయము : కరికలభము = ఏనుఁగు గున్న, కలభము = ఏనుఁగు గున్న చూ. కరిబృంహిత న్యాయము.

కరిణీప్రసవ న్యాయము : పందికి పది పిల్లలు పుట్టుటకంటె ఏనుఁగునకు ఒకపిల్ల పుట్టినను మంచిదే యనురీతి.

కరిబృంహిత న్యాయము : విశిష్టవాచక పదమైన బృంహిత శబ్దముచేతనే గజ ఘీంకారము అర్థమగుచుండఁగా విశేషణ వాచకమగు కరి శబ్దము గ్రహింపబడుటచే విశేష్యమాత్ర పరత్వమునందే యీ న్యాయమునకు ప్రవృత్తి. (కరికలభ న్యాయము వంటిది)

కర్కటీగర్భ న్యాయము : ఎండ్రకాయ పిల్లలు పుట్టిన వెంటనే చనిపోవును. చూ. కదళీఫల న్యాయము.

కర్ణకౌంతేయ న్యాయము : కర్ణుఁడు తాను రాధేయుఁడని తలఁచుచుండి శ్రీకృష్ణునివలన విన్నపిదప కుంతీపుత్రుఁడైనట్లు తెలిసికొనిన విధము.

కర్మభూయస్త్వాత్ఫల భూయస్త్వన్యాయము : శ్రమకొలఁది ఫలితమనుట.

కాంస్యభోజి న్యాయము: శిష్యునకు కంచుపాత్రయందు భోజనము చేయవలెనను నీమమును, ఉపాధ్యాయునకు నియమరాహిత్యమును కల్గినప్పుడు వారిరువురకును ఒకేపాత్రయందు భోజనము సంభవించినపుడు అముఖ్యుడయ్యు శిష్యుని ధర్మ ప్రకారమే నియమించవలెను. ఇందు ధర్మలోపము లేదు.

కాకదంతగవేష న్యాయము : చూ. కాకదంతపరీక్షా న్యాయము.

కాకతాళీయ న్యాయము : కాకి తాటిచెట్టుపై వ్రాలుటయు తాటిపండు పడుటయు నొకేకాలమున జరుగునట్టి రీతి. (ఇందు కాకి వ్రాలుటచే తాటిపండు పడుటగాని, చప్పట్లు చఱచుటచే కాకి ఎగురుటగాని జరిగియుండలేదని గ్రహింపనగును.) చూ. ఖల్వాట బిల్వీయ న్యాయము.

కాక దధిఘాతుక న్యాయము : కాకులవలన పెరుగు చెడగొట్టఁబడకుండునట్లు చూచుచుండుమని చెప్పినపుడు తదితరములగు జంతువులవలన పెరుగును చెఱపఁబడకుండ చూడుమని చెప్పనక్కఱలేకయే బోధయైన విధము.

కాకదంత పరీక్షాన్యాయము : కాకికి దంతములు ఎన్ని? ఎన్నిని? అను అనివేక ప్రశ్నలతోఁగూడిన వ్యర్థపరీక్షయొక్క విధము. చూ. అజాండ పరీక్షా న్యాయము.

కాకతాళీయ బింబన్యాయము : కాకిముక్కునకు దొండపండు గట్టినరీతి. (అసమాన రూపవస్తు సమ్మేళనము భంగపుగా దనుట.)

కాకపిక న్యాయము : కోవెల పక్షులు వచ్చునంతకు కాకులలో నెరిగి తుదకు వేఱయిపోయిన విధము. ఊపకోరముగాని, అపకోరముగాని చేయఁజాలని కాక పికములలో లోకము పరుషవాక్కులగల కాకియందు సూహ్య భావమును, మధుర వాక్కులగల కోవెలయందు ఆదరభావమును జూపు ననుట.

కాకిరుతిభీరు న్యాయము : పగలు కాకిపలుకులవిని భీతిల్లి భర్తను గౌఁగిలించుకొను కాంత రాత్రిభాగమున విటునకై మొసళ్ళకు ఆహారము వేయుచు నగ్నికాదని దాఁటి వెళ్ళిన రీతి.

కాకాక్షి (గోళక) న్యాయము : కాకి నూపు (గ్రుడ్లు) వల రెండు ప్రక్కలలో అవసరమునుబట్టి ఏ వైపునకైన నొరగు రీతి.

కాకాధికరణ న్యాయము : దేవదత్తుని యిల్లు ఏదిశ అని యడుగగా కాకి వ్రాలిన యిల్లే యని సమాధానము చెప్పినట్లు.

కాకోలూకనిశా న్యాయము : కాకికి పగలు, గూబకు రాత్రిగాను, గూబకు పగలు, కాకికి రాత్రిగాను ఉండునట్టి విధము.

కాచకుంభదీప న్యాయము : గాజుబుడ్డిలోని దీపము ఎంత గాలివీచినను కదలకుండెడు విధము.

కాచమణి న్యాయము : కాలియవంత కాలము గాజును మణిగా భ్రమించినను పరీక్షాకాలము వచ్చినప్పుడు గాజు గాజుగాను, మణి మణిగాను తెలియఁబడునటు.

కారణగుణ ప్రక్రమన్యాయము : పచ్చనూలుతో నేసినబట్ట పచ్చగా నుండునట్లు ఉపాదానకారణగుణము ననుసరించి కార్యమయొక్క గుణము లుండు ననుట.

కార్యాసదకృతాదృష్టాంత న్యాయము : దూదియందలి ఎఱుపు దూదికి పూయఁబడిన రంగుచే గల్గినదేగాని ప్రత్తిగింజలనుండి ఎఱ్ఱని ప్రత్తిపండలేదనియు, ప్రత్తిపండించెడు గింజలు ఎఱ్ఱనివి గావనియు భావము. (దీనినిబట్టి బౌద్ధులు కార్య సిద్ధాంతము నంగీకరింపరు.)

కార్యకారణ న్యాయము : కార్యవస్తువునుబట్టి కారణవస్తువున్నట్లూహించు విధము. (ధూమమును బట్టి అగ్ని యూహింపఁబడుచున్నది.)

కార్యార్థి న్యాయము : కార్యసానుకూల్యమును గోరువాడు ఎన్ని నిష్ఠురములు సంధించినను, ఎంతమందిచే పరాభవింపబడినను ఓర్చువహించి, సామ దాన భేద దండోపాయములచే కార్య సాఫల్యము పొందునను విధము.

కాశకుశావలంబన న్యాయము : నదీతీరమునగుపడి దరిచేరలేనివాడు అన్యమైన కొన్నగడ్డినిగాని, దర్భనుగాని యుక్తరీతిగా గ్రహింపడం జూచిడి వ్యగ్గ్రచిత్తుడయొక్క రీతి. (ఆసదలయందును రణిజాస్థాతల నిషయమై విచారణ చేయబడ దనుట.)

కీటభృంగ న్యాయము : తుమ్మెదచే పట్టుకొనబడిన పురుగు భయముచే నా తుమ్మెదనే సతతము ధ్యానించుచుండుటచే దానిని తుమ్మెదగా మాఱిపోవుట విధము చూ. భ్రమరకీట న్యాయము.

కీలప్రతికీల న్యాయము : రెండుచక్రములను కలిపిపట్టి ఉంచెడు ఇనుప కమ్మి నకు రెండుపైపుల చక్రములు జారిపోకుండుటకై సీలలు బిగింతు రనుట.

కుంజరస్నాన న్యాయము : ఏనుఁగు ఎంతసేపు పరిశుభ్రముగ జలకమాడినను పైకి వచ్చి తొండముతో బూడిదనెత్తి తనపై జల్లుకొను ననుట. (దండుగ యని భావము.)

కుంభదీపికా న్యాయము : కుండలోని దీపము వెలుపలకు కానరాకుండునను లోప లనే వెలుఁగుచుండు నటైడు రీతి.

కుండదారోపాస్తి న్యాయము : ఒక భక్తుడు తన్ను సేవించి బహుమానగ్రహీతనవ్వడాలక కుండదారుడను యక్షుఁడు మఱియొక దేవత నుపాసించి దానబడసి తన భక్తున కిచ్చిన విధము. (ఆశ్రితవాత్సల్యము)

కుంభీధాన్య న్యాయము : కుంభీధానుఁడను పదమునకు శుద్ధశ్రోత్రియుఁడను రూఢ్యర్థము ఉండఁగా దానిని విడిచి కడవయందు ధాన్యము పోసికొనువాఁ డను యర్థముచే అపార్థకల్పనము చేయరా దనుట.

కుక్కుటధ్వని న్యాయము : కోడికూత మొదట హ్రస్వముగా నుండి క్రమముగా దీర్ఘమగు ననుట. చూ. అపరాహ్ణచ్ఛాయా న్యాయము.

కుక్షిస్థ మక్షికాన్యాయము : భోజన పదార్థములతో ఉదరమును చేరిన ఈఁగ సమూలముగా వాంతి గలుగఁజేయు రీతి.

కుమారీ కంకణ న్యాయము : ఒక బాలిక చేతిగాజులం హెచ్చుగా నుండినచో కలకల ధ్వనులు, రెండేసి యున్నచో పరస్పర సంఘర్షణయు, ఒక్కొక్కటి మాత్రమే యున్నచో నిశ్శబ్దముగా నుండునట్లు ఒక సన్యాసికి పలంపురతోఁ గలిసిన కలహమును, మఱియొకరితోఁ గూడిన వ్యర్థ సంభాషణమును, ఒక్కఁడే యున్నచో భగవద్ధ్యానమును లభించునను.

కులకన్యా న్యాయము : ఎంతటి సురూపగుణ శీలములు గలిగినను కులకాంత తన పుట్టినింట మాత్రమే గౌరవింపఁబడును. అత్తవారింట దాసివలె పనిచేయ వలసినదే యనుట. ఎంతటి యుత్తమురాలైనను కులకాంత చిరకాలము పుట్టినింట వసించుట తప్పుగా తలఁచబడును. అత్తింట దాస్య మొనర్చినను గౌరవమే కలుగు ననుట.

కులాలకీట న్యాయము : కుమ్మరిపురుగు పలుమార్లు మంటిలోఁ దిరుగుచుండినను మట్టిని అంటని విధము. (సంసార పంకమున మునిగినను జ్ఞాని ఇట్లే పరిశుద్ధుడై యుండునని స్ఫురణము.) చూ. యమకీట న్యాయము.

కుల్యా ప్రణయన న్యాయము : కాలువ వ్యవసాయము నిమిత్తము త్రవ్వఁబడినను అనేకములైన ఇతర కార్యములకై ఉపయోగపడుచున్న దనుట.

కులాలచక్ర కీట న్యాయము : కుమ్మరివాని చక్రమునను న్న పురుగు చక్రముతోఁబాటు వేగముగా తిరుగునట్లు. (దేహి సంసార చక్రమున జనన మరణాది భ్రమణవేగముచేఁ దిరుగుచుండు రీతి.)

కుశకాశావలంబన న్యాయము : ప్రవాహోదకమునఁబడి కొట్టుకొని పోవుచున్నవాఁడు దర్భగాని తుదకు గడ్డిపోచగాని పట్టుకొని ప్రాణరక్షణము చేసికొనఁ దలఁచు ననుట.

కుసుమస్తబక న్యాయము : పూలగుత్తి రమణీమణుల శిరోభూషణముగా నైన ప్రకాశించును. లేక రాలియైన పోవును.

కుసూల ధాన్య న్యాయము : పొణక (గాని) ధాన్యమునకు ఆధారమైయుండిన రీతిగ. (సర్వబ్రహ్మము సకల చరాచర జగత్తులకు ఆధారభూతుఁడై యున్నాడనుట.)

కూటకార్షాపణ న్యాయము : ఒక మనుఁజుడు కృత్రిమమైన నాణమును విసర్జించినట్లు, శ్రుతి స్మృతులకు విరోధము సంభవించుచుండఁగా శ్రుతి బలవత్తర మగుటచే స్మృతిని వర్జింపవలె ననుట.

కూపకూర్మ న్యాయము : నూతిలో నివసించెడు తాఁబేలు నూతిని చుట్టివచ్చి అదియే సమస్త ప్రపంచమని యూహించు విధము.

కూపఖానక న్యాయము : నూయి త్రవ్విన పనివాఁడు తన శరీరమునకు అంటుకొనిన బురదను ఆ నూతిలోని నీటిచేతనే కడుగుకొని పరిశుద్ధుఁడైన విధము.

కూప యంత్రఘటికా న్యాయము : బావియందలి యంత్రఘటములు నీటితో నిండి పైకివచ్చుచుండుటయు, మఱికొన్ని యుదకశూన్యములై లోనికి పోవుచుండుటయు, జరుగుచుండునట్లు జీవులు భాగ్యాభాగ్యములు, సుఖదుఃఖములు మొదలగు అవస్థాభేదములు పర్యాయమున పొందునట్టి విధము.

కూపస్థ మండూక న్యాయము : (మండూకము = కప్ప) చూ. కూపకూర్మ న్యాయము.

కూర్మకిశోర న్యాయము : తాబేలు తన గ్రుడ్లనుసంగతి చాలకాలము మఱచి పోయి మఱొకప్పుడు జ్ఞాపకమురాగా అవి యాహారమునకే గ్రుడ్లుపగిలి పిల్లలయిన విధము.

కూర్మాంగ న్యాయము : తాబేలుయొక్క అవయవములు తనశరీరమున ముమ్ము కొనబడినప్పు డెటుండునో అటుండుటను పొంది, యవసరమునుబట్టి తిరిగి యథాపూర్వభావము పొందునట్టి విధము.

కూష్మాండ స్తేయ న్యాయము : గుమ్మడికాయలు దొంగిలుటనగా, భుజములు తడవిచూచుకొనిన రీతి.

కృతఘ్న చింతన న్యాయము : నీవు పోయినపనుక గట్టుచేటు ప్రయత్నించినట్లు పనిచేసినమిమ్మట విచారించుటయు దండుగయేనుట. (ఇది జలసేతుబంధనము.)

కృషీధన న్యాయము : తా సంపాదించుటగాని ఇతరులకు పెట్టుటగాని యెఱుగని లోభిధనమును రాజు, చోరులు, దొంగలు పొలగొనునట్టి రీతి.

కేకరాక్షి న్యాయము : మెల్లకంటి వాడొకని వైపు చూడగా మఱొకని వైపు చూచినట్లు కన్పడును విధము.

కేతకీ కుసుమ న్యాయము : మొగలిపూవు చక్కని పరిమళము గలిగియు లోభి వాని సామ్యమలే పూజార్హము కోడనీదు రీతి.

కైదాణిక న్యాయము : పొలములకు నీరు పెట్టుకొను రైతులు ఒక పొలము నిండిన వెనుక వేఱొక పొలమునకు నీరు పెట్టుకొనుచుఁ గ్రమముగా అన్నిమడులు తడుపుకొను విధము.

కైము(త్య) తిక న్యాయము : అధికులు బాధలు పడుచుండగా అల్పుల మాట వేలుగఁ జెప్పవలెనా ? కుంభకర్ణుఁడు వీధులలను గొప్ప ఏనుఁగులు కొట్టుకొని పోవుచుండగా దోమలమాట ఏమి చెప్పదగ్గది ?

కోటికోదృశ్యమానోపబృంహణ న్యాయము : కనఁబడని వస్తువు మిక్కిలి పెద్దదని చెప్పినను కన్పించిన పిమ్మటనే దాని పరిమితి, ఘనత బోధయగునటు.

కోష్ఠపాన న్యాయము : ఇంటిలో మాత్రమే కల్లు త్రాగుట, బయలుకు తెలియకుండ దుర్వ్యసనముల ననుభవించుట.

కోష్ఠుకర్వచ నీరాజనేతి న్యాయము : ఒంటె యెక్కడ ? మూపుకర్వతి యెక్కడ ? నక్క యెక్కడ ? జేబులోగ మెక్కడ ? వంటిది. అల్పులకు అధిక సన్మానము జేపఁ బనుట.

కాంతేయరాధేయ న్యాయము : కర్ణుఁడు కుంతీపుత్త్రుఁడయ్యు తాను కుంతి కొడుకని ఎఱుగక సూద్రస్త్రీయగు రాధకొడుకేయని తలచుచుండగా బంధువర్గము తన్ను కుంతీపుత్త్రుఁడని తెలియఁజెప్పినప్పుడు నిజము తెలిసికొనిగిన రీతి. తన నిజస్వరూపము మెఱుగనివానికి గురువుల బోధవలన స్వస్వరూపజ్ఞానము గలిగిన విధము సూచించును.

క్రమ విపర్యాస న్యాయము : ముందుది వెనుక, వెనుకటిది ముందు చెప్పుచు క్రమము తప్పించునట్టి రీతి.

క్రియాభేదాత్ఫలభేద న్యాయము : చేసిన పనినిబట్టి తగినఫలము కల్గుననుట.

క్షతేక్షార న్యాయము : వుండుపై కారము చల్లినటు. (గోరుచుట్టుపై గోకటి పోటు వంటిది.)

క్షీరదగ్ధ జిహ్వా న్యాయము : వేడిపాలు త్రాగుటచే నాలుక కాలినవాఁడు ఆకారసామ్యముచే మజ్జిగనుసైతము ఊదుకొని త్రాగిన రీతి.

క్షీరనింబ న్యాయము : వేపచెట్టుకు పాలుపోసి పెంచినను దాని సహజగుణమగు చేఁదు పోనేర దను రీతి.

క్షీరనీర న్యాయము : పాలును నీరును భేదము గుర్తింపరానట్లు కలిసిన విధము. ఇది సజ్జనసాంగత్యముయొక్క లక్షణము.

క్షీరపాషాణ న్యాయము : పాలకొఱకు ఱాయి మోయవలెననురీతి. పాలకావటి వాఁడు ఒక కొమ్ములో పాలున్నప్పుడు తూకము సరిపుచ్చుకొనుటకు రెండవ కొమ్ములో ఱాయి పెట్టుకొనురీతి.

క్షీరాబ్ధివాసి క్షీరకామ న్యాయము : పాలసముద్రమున వసించువాఁడు పాలకై ప్రాకులాడినట్లు.

క్షీరోదక న్యాయము : చూ. క్షీరనీర న్యాయము.

క్షీరోదక సంపృక్తన్యాయము : పాలు, నీరు కలిసిన విధము. సత్పురుష సహవాస లక్షణము.

ఖండితశాఖా న్యాయము : చెట్టుకొమ్మను ఛేదించినను తిరిగి తిరిగి చిగుర్చుచుండడి విధము.

ఖడ్గకోశ న్యాయము : ఒరచూచి లోనకత్తి కలదని బెదరి పాఱిపోయిన విధము.

ఖఘష్ప న్యాయము : ఆకాశపుష్పమువలె ఎక్కడను లేని దనుట.

ఖరాశ్వ న్యాయము : చూడఁగా చూడఁగా గుఱ్ఱము గాడిదయైన రీతి.

ఖరీవిషాణ న్యాయము : గాడిద కొమ్ముల వలె ఎక్కడను లభింపని దనుట.

ఖర్వాపేక్షిత ఫలన్యాయము : పొట్టివాఁడు అందని మ్రానిపండుకై చేయి చాచిన విధము.

ఖలమైత్రీ న్యాయము : గుమ్మలతోడి సఖ్యము ముందట గాని వెనుకగాని క్రమక్రమముగా నశించిన రీతి. (పూర్వార్ధ్యాన్యాయము వంటిది.)

ఖలే కపోతి న్యాయము : కిర్మీరుమంను ప్రాణిన పావురములు పలుగో చిక్కి అన్నియు నొక్కసారిగ సంఘబలముచే పైకెగిరి కొన్యాసాధనము గావించుకొన్న విధము. ఒక పావురము కిర్మీరమంగా ప్రాణంగా అన్నియు ప్రాణములు. ఒకటి ఎగిరగానే తిప్పి పడవన్నయు నగిరిపోవును. అట్లే ఒక జనుని సంపదలను ఒకడాని వంబడి ఒకటి ప్రోగుబడి కాలము వచ్చినప్పుడు సన్నిహోగుబుముగా పట్టిపట్టి నెగిరిపోవు నటట.

ఖల్వాటతాళిఫల న్యాయము : బట్టతలవానకు ఎండబాగ సమంబడుటాకి తాటి పండ్రాలపడుట బోలగా తాటిపండు పడి వానికి పగిలిపోవు. (నిర్భాగ్యుడు ఎటుపోయినను విపత్తులు వాని కెన్నంటియే యుండునను.)

ఖల్వాటబిల్వీయ న్యాయము : (బిల్వీయము=మారేడుకాయ) మొ. ఖల్వాట తాళిఫల న్యాయము.

ఖాదక భుజంగక న్యాయము : తినేవాడే చచ్చేవాడు. పాముమాంసము తినేవాడు ఆ పాములను చంపేవాడు రెండవరని అనుకొనరాదు దినుట.

గంధర్వ నగర న్యాయము : గంధర్వనగరమనగా మాయానగరప్రభవము. శీఘ్ర జగత్తు ఉన్నట్లు కనబట్టుము, నశించుము, మరలా బుట్టుము వంటి విధము.

గగన కుసుమ న్యాయము : ఆకాశమునందు పుష్పోత్పత్తిమువలె అసంభవమును, అసంభవము / కయినదాని విధము.

గగనరోమంథ న్యాయము : ఆకాశమునందు ఆవులు మొదలుపడిన నెమరుగువలె అసంభవమును నగట.

గజపర్దవ న్యాయము : ఏనుగు పెద్దరూపము గలదిగాన దాని ఆపానవాయువు ఎంత గంభీరధ్వనియుతముగా నుండునో యని దొంగలు భేదియుండగా అది "తుస్సు" మని ధ్వని శూన్యముగా విడచిన రీతి.

గజభుక్తా న్యాయము : విశిష్టవాచక పదమును భుక్తాశబ్దముచేత ఏనుగు కుంభస్థలము ఆక్షేపముచుండగా, తిరిగి విశేషణవాచకపదమును గజశబ్దము ప్రహింపం బడుటచే విశేష్యమాత్ర పరత్వమునందే యీ న్యాయమునకు ప్రవృత్తి. (మాత పృత్తము మొదలగు స్థలములయందును ఇట్లే భావింపబడెను.)

గజపర్ద న్యాయము : చూ. గజకర్ణ న్యాయము.

గజభుక్త కపిత్థ న్యాయము : ఏనుగు తిన్న వెలగపండులోని నుంజాపలె ధన మెట్లు పోవునో తెలియ దనుట.

అజకృపాణ న్యాయము : ఏనుగు మిగుల పెద్దజంతువైనను అపాయవాయువుయొక్క ధ్వని స్వల్పమే యైన విధము.

అజనిమీల న్యాయము : ఏనుగు నిద్రించునపుడు సైతము సింహములని భీతిచే కన్నులు సరిగా మూసికొన దనుట. (సింహము కలలో వచ్చినపుడు ఏనుగు చనిపోవు నని ప్రతీతి. ఏనుగు కన్నులు మూసినట్లే యుండును.)

అజస్నాన న్యాయము : ఏనుగు తాను మున్నుటయే అవకొలమున నద్యాదులందే కొని స్నానమునకై దిగదనుట. (పదినిండి వేలుపులకు రాగానే వేగిర మందలి తుక్కునంతను నొండముతో మోదపోసికొని పెనుకటి స్నానఫలితమును బొందగొట్టు కొనిన రీతి)

అడ్డదిక్కా ప్రవాహ న్యాయము : గొప్పలెమందలో నొక గొప్ప ప్రమాదవశమున నదీప్రవాహావకాశ పడుట తటస్థించినచో తక్కినవి సైతము వారింపబడినను నది యాడే పడునట్టి విధము.

అణపతి న్యాయము : సమస్త మతములవారును తమ మతములనుండే చెందినవానిని అనే చెప్పుచు భూజించు రూపు. (ఇట్లే సహోపాధ్యాయులు మొదలగు ధర్మములు సైతము సూత్రము సమ్మతము అనుట.)

అతజాసేను బంగారుగాజు న్యాయము : నీవు బోయిన పిమ్మట గట్టువేసినవాని యని వేరు ప్రత్యేకత్వమును చూపుట.

అర్ధశత దండిం న్యాయము : అగ్గిపుల్లలను నూటు రూపాయలు జరిమానా విధించుట. ఇందు వ్యాకరణ సరిభాషలు రెండు ధర్మములు. మొదటిని ప్రత్యేకము వాక్యసరిగమస్థ. అగ్గిపుల్లలు పిడి పిడిగా నూరు తీసి రూపాయలను జరిమానా యిచ్చివేసినట్లు వినుట. రెండవది వినుడాయి వాక్యపరిసమాప్తి. ఎట్లన అగ్గి గోత్ర జులు మొత్తముగా కూడి నూటు రూపాయలు దండమిచ్చివేసిరి వినుట.

అర్ధజంబుక న్యాయము : నక్క యెలుగని బొక్క లుండునా యను రీతి. (గోతులవద్ద నక్క కొచుకొనియుండి లోని శవమును తీసుకొని తినుచుండునట్టి విధము.)

అర్ధమృతసర్ప న్యాయము : గోతిలో వచ్చిపడియున్న పాము నిర్వ్యాపారత్వముయొక్క విధము.

(పుట్టలో, కన్నములో మృతసర్పమున్నను ప్రజలు దానినిచూచి సమీపించ భయపడునట్టి విధము.)

గర్దభరోమ గణన న్యాయము : గాడిదబొచ్చు లెక్కపెట్టువాని యవివేకము యొక్క రీతి.

గర్దభ చందన న్యాయము : గాడిదమీద నెంత గంధపుచెక్క వేసినను నీచజంతు వగుటచే దాని పరిమళమును గ్రహింపలేని విధము.

గళస్థ పాదుకా న్యాయము : కంఠముపై కాలిజోడు అని అర్థము. శత్రువు చిక్కినపుడు కొన్ని దుస్సాధములయిన మరతులను విధించి బాధించినపుడు ఈ న్యాయము ప్రవర్తించును.

గుంజాగ్ని న్యాయము : ఎఱ్ఱగానుండుటచే గురువెంద గింజలను నిప్పని భ్రమించు రీతి. (రజ్జు సర్పభీతివంటిది.)

గుడజిహ్వికా న్యాయము : చేదు లేక పులుపు గల కషాయాదికమును త్రాగుటకు గల భీతిని బోగొట్టుటకు బాలురనాలుకకు బెల్లపుపాకము రాచునట్టివిధము. (అర్థ వాదవాక్యములచే స్వర్గమోక్షాది ప్రాప్తిరూపమైన యాశ కల్పించి, మిగుల నాయాససాధ్యమైన వైదికకర్మయందుఁ బ్రవర్తింపఁజేయుటవంటిది. బెల్లము నాలుకమీద నున్నంతవఱకే రుచి యనురీతి.)

గుడశ్లేష్మ న్యాయము : బెల్లము కఫమును వృద్ధిచేయును. కఫరోగికి బెల్ల మిచ్చి కఫమును వృద్ధిచేసి వెడలఁజేయుదు రని భావము.

గుడోపల న్యాయము : బెల్లముకొట్టిన ఱాయివలె ననుట.

గుణదోష న్యాయము : గుణదోషము లొకేవుట్టుక కల్గినను అన్యోన్యము కలియఁ దగినవిగాక వేఱైయుండు ననుట. ప్రతికార్యమునందును, వస్తువునందును, ప్రాణి యందును గుణదోషములు రెండును ఇమిడియుండు ననుట.

గుణవిరోధ న్యాయము : వస్తువులయొక్క గుణములు పరస్పరము విరుద్ధములుగా నుండు ననుట.

గుణోపసంహార న్యాయము : సామాన్యసూత్రముచే విశేష సూత్రమును సాధించుట.

గురుశిష్య న్యాయము : సద్వర్తనముగల గురుశిష్యులు, విధివశమున నొండొరులు దూరస్థులైనను వారివారి హృదయములు మాత్రము కలిసియే యుండునట్లు.

గృహదీపికా న్యాయము : ఇంటిలోని దీపము ఇంటినంతటిని ప్రకాశింప జేయు నను రీతి.

గృహబద్ధకుమారీ న్యాయము : కలబంద యింటిలో కట్టిన పెరుగను పెరుగదు. చావను చావదను రీతి. (కలబంద యింటిలో కట్టినను పెరుగునని మఱి కొందఱు.)

గృహమార్జాల న్యాయము : ఇంట సుఖముగా పెరుగుచున్నను పిల్లికిఁగల గౌరవము కంటె, బయట నున్న ఏనుఁగునకు గౌరవము హెచ్చునుట.

గేహేశూర న్యాయము : ఇంటిలో తాను శూరుఁడనని డంబములు పలుకువాఁడు ఏ పనికిని సమర్థుఁడు కాఁడను రీతి.

గోక్షీర న్యాయము : గేదె పాలయినను ఆవుపాలు కొంచెము కలసినచో నన్నియు పవిత్రమగు ననుట

గోగవయ న్యాయము : గోవు గవయము ఒకేపోలికగల జంతువైనను వాని పాలనుబట్టి రెండింటి భేదము తెలియనగు ననుట.

గోదోహన న్యాయము : పశువృద్ధిని గోరెడు యజమాని యజ్ఞమున పాలపిడ తతో నీరు తేవలయు ననుట.

గోపుచ్ఛ న్యాయము : ఆవు తోఁకవలె మొదటలావుగానుండి క్రమక్రమముగా సన్నమయిన దాని విధము.

గోబలీవర్ద న్యాయము : గోవులను గొని రమ్మని సామాన్య వాచకముగాఁ జెప్పి నపుడు విశేషవాచకమైన ఎద్దులు సైతము అందంతర్భూతమగుటచే రెంటికిని గ్రాహ్యమగుచుండఁగా బలీవర్ద ప్రయోగము శీఘ్రోపస్థితికై గ్రహింపఁబడునట్టి విధము. గోవు = ఆవు, బలీవర్దము = ఎద్దు. గోశబ్దమున కిచ్చట ఆవే అర్థము చెప్పవలెను.

గోనుయపాయసీయ న్యాయము : పేడ పరమాన్న మగునా? యనురీతి. పేడయు, పాలును గో శరీరమునుండి వచ్చినవే కాన గోమయమునకు పాలను అర్థము కొనవచ్చునని చేసెడు కుతర్కమునొక్క రీతి.

గోమయ వృశ్చిక న్యాయము : పేడలోని తేలువలె. తేలు స్వాభావికముగా పేడలోనుండు ననుట.

గోమహిష న్యాయము : ఆవునకు గేదెకు స్నేహభావము ఉండదు. అట్లని విరోధ భావము నుండ దనుట.

గోముఖవ్యాఘ్ర న్యాయము : ఆవు ముఖముగల పెద్దపులినిమాది ఆవను నభి ప్రాయమున ఇతరజంతువులు సమీపింపఁగా, అది వానిని క్రింగిన విధము. (ప్రయోముఖ విషకుంభము వంటిది.)

గోవత్స న్యాయము : అనును అన్వయము దాని దూడకు మేల లేదనుట.

గోశృంగగ్రాహికా న్యాయము : మాంసమును ఏదని యడుగగా దాని కొమ్ములు పట్టుకొని యిదిగో మీ యావని చూపినట్లు.

గోశృంగోదక న్యాయము : గోవుకొమ్మునందు నీరుపోసి గాయత్రిచే మూడు పర్యాయములు అభిమంత్రించి ఆయుండకముచే నొక్కనామమున్నను జన్మశతస్యమైనట్లు తలచుటకు విధము.

గ్రామయూరి న్యాయము : ఈ యూరి కా యూరిలోను, ఆ యూరి కీ యూరిలోను అంతేయూరు అనుటి.

ఘట ప్రదీప న్యాయము : నిండుకోసుంచిన దీపమును యొక్క వెలుగు కుండలోనే కాని బయటకు వ్యాపింపదని భావము.

ఘటసూర్యబింబ న్యాయము : పెద్దగాకృతిగల సూర్యుడు చిన్న ఘటములో ప్రతిబింబించిన విధము. (సమస్త సంసారము బ్రహ్మస్థ లోని విశేషము గుంచుకొన్న సాక్షాత్కారుడు ప్రతిపదమాత్రములోను భాసిల్లుమన్నట్లు.)

ఘటభగ్నోహరణ న్యాయము : కుండపై వ్రాసిన వని చిలిపిపోవును. కాని అభ్యాస బలమున కుండపై అతి సులభముగ వ్రాయుటను చేయువారు కలరు. (భగ్నమైన పుణ్యము మాచితము.)

ఘటాల్పదర్శన న్యాయము : కొండ యాస్వల్పమును గొలవక్షము యుండదా అనుటట్లు. (ఘటమనగా కొండశిఖరము, ఏమాత్రము దీంగోళ్లలను. కొండను ఆడ్డుముతో చిన్నబిగాడ గన్పడు ననుట.)

ఘటీయంత్ర న్యాయము : జలబ్రాహ్మి యందు నీరు కూడ కొయ్యమగువలుకు వంగియుండి, మిమ్మట మీదకు నిర్మించిన విధము.

ఘటీయంత్రస్థిత ఘట న్యాయము : ఏతాముకుండ గట్టినకుండ క్రిందికి మీదికి పోనవచ్చే పురుషుడు వృద్ధిక్షయములను పొందుచుండును.

ఘట్టకుటీ ప్రభాత న్యాయము : ఒక బండివాడు ఘాటీ సమీపమున పన్ను ఇవ్వవలసి వచ్చునని రాత్రిభాగమున ప్రయాణముచేసి, ఎటుపోయినను ఏదోయొక ఘాటికద్ద సుంకము ఇవ్వవలసి యుండుటచే తుదకు తెల్లవారుసరికి తిరిగి పూర్వపు ఘాటికద్దకే చేరుటచే సంకల్పసిద్ధిని పొందనేరని విధము.

ఘరట్ట న్యాయము : తిరుగలి దిమ్మలు తిరుగునదియు, తిరుగనిదియు నుండినట్లాని ఒక్క తిరిగెడు దానితోడనే పని కోటాల దనుట.

ఘుణాక్షర న్యాయము : వ్యాదాదులందు పుస్తకమును దొలిచినపుడు దైవికముగా కేర్పడిన అక్షరము యొక్క రీతి.

ఘృతకుంభాతకే న్యాయము : పుంటపై పేరుకొని యుండు నేయి కాని, దానివలె కిమ్మనైన పదార్థము గాని లేకుండును. సైగా చెప్పదగుపదార్థము లుండవు నుంట.

ఘోటక బ్రహ్మచర్య న్యాయము : సాహచర్యముగా గుఱ్ఱపు యుజ గొనులు ఆడు మగ గుఱ్ఱములను కలిసియుండగను. ప్రమాదవశమున కలిసినచో బ్రహ్మచర్యము వచ్చునంతటి ప్రమాదము సంభవించుననుట. (అభిసరణాధికరణము స్త్రీ విషయ విచక్షణే చేరుటట్టి బ్రహ్మచర్యము.)

ఘృతదగ్ధ న్యాయము : శరీరమున వాడు గల్గినపుడు నిస్పృహగ నుండిన ఘృతము పుండుపడునని భావించబడుచుండగా నేతికొవడముచే వాపు ఉపశమించినట్టి విధము.

చండాలధృతైకహస్త న్యాయము : నీటమున్గి చావనున్న వానిని చండాలుడు ఈవలకుదీసి రక్షించినను మైలసంపర్కము కల్గుననియు, ప్రాణావసానకాలమున చండాలుని చేతి నీళ్లయినను త్రాగవచ్చునని ఆపద్ధర్మము కలదనియు చెప్పుట.

చండాల బ్రాహ్మణ న్యాయము : స్వజాతిధర్మ భ్రష్టుడగు బ్రాహ్మణుడు చండాల తుల్యుడగునుగాని, ఉత్తమగుణ సంపన్నుడైనను చండాలుడు బ్రాహ్మణ సమానుడు గానేరడనుట.

చందనగుణ న్యాయము : చందన వృక్షము తన సమీపమున నున్న యితర జాతి వృక్షములకు సయితము తన పరిమళమును లభింపజేయు రీతి.

చందన న్యాయము : చందన బిందువును శరీరమున ఒకచోట నుంచినచో దాని శీతలత్వము శరీరమంతటను వ్యాపించు విధము.

చంద్ర చంద్రికా న్యాయము : ఎట్టి సమయములో యుండును చంద్రునిపైని వెన్నెలయును ఎడతెగని సంబంధము గల దను రీతి.

చంద్ర చకోర న్యాయము : చంద్రుడు పిపుడయిందనా యని చకోర పక్షులు ఎదురు చూచునట్లు. (చకోర పక్షులు చంద్ర కిరణములను త్రాగి జీవించుననుట.)

చంద్ర జ్యోత్స్నా న్యాయము : (జ్యోత్స్న = వెన్నెల, చంద్రజ్యోత్స్న = వెన్నెల.) చూ. పరిబృంహితన్యాయము.

చంపకపట న్యాయము : బట్టయందు సంపెంగపూవును రాత్రికాలమంచి తీసి వైచినను దాని పరిమళము బట్టను విడువనట్లు సజ్జన సాంగత్యమువలన గొనబడే సుగుణసంపద మానవుని నిలువబోదనుట.

చక్రనాభి న్యాయము : ప్రకృతికిని జీవాత్మకును పరమాత్మ ఆధారమైనట్లు బండి చక్రములకు ఇరుసు ఆధారమైన విధము.

చక్రభ్రమణ న్యాయము : కుమ్మరివాని చక్రము దండము లేకున్నను సంస్కార వశమునఁ దిరుగునట్లు. (దేహధారణకర్మ క్షీణింపక పోవుటచే ముక్తి లేక జననమరణ రూప సంసార చక్రమునఁ బరిభ్రమింపవలసిన విధము.)

చక్రభ్రమి న్యాయము : చక్రపుటంచు మీఁదిది క్రిందికి, క్రిందిది మీఁదికి వచ్చు చుండునట్లు, జీవుఁడు సంసారచక్ర పరిభ్రమణమున సుఖదుఃఖములను బర్యాయ ముగ ననుభవించుట.

చక్రవాకీ చక్రవాక న్యాయము : రాత్రిభాగమున కన్నులు కనఁబడని కారణ మున ఆఁడు మగ చక్రవాక పక్షులు ఒక్కఆకు తమ మధ్యనున్నను గొప్పయెడ బాటు గలిగెనని తెల్లవారువఱకు దుఃఖించుచుండు ననుట.

చక్షుశ్శ్రవణ న్యాయము : పామునకుఁ జూచుచున్నపుడు వినికియు, విను చున్నపుడు చూపును నుండవను రీతి.

చక్షుర్దీప న్యాయము : చీఁకటిని బోఁగొట్టుటకు కన్నులు, దీపము అవసరమైనట్లే ఒకపనిని సాధించుటకు బుద్ధియు ప్రయత్నమును అవసరమగునట్టి విధము.

చతుర్వేదవిన్న్యాయము : ఒక రాజు చతుర్వేద పండితులకు మహాదానములు చేసెదనని సాటింపఁగా విన్న మూఢుఁడు వేదములు 4 అగుట నెఱుఁగుదును గాన నాకీదానము మీయుఁడని రాజును ప్రార్థింపఁగా సఫలుఁడు గాక పోవుటయుఁ బైఁగా నగుబాట్లపా లగుటయు తటస్థించిన విధము. బ్రహ్మము సచ్చిదానంద రూపము, జీవాత్మ పరమాత్మల కభేదము మొదలగు చిలుక పలుకులవంటి తత్త్వ వాక్యము లుపన్యసించుచు వాని యనుభవము లేశమాత్రము లేకపోవుటచే నిష్ప్ర యోజకుఁడై పరిహాసపాత్రుఁడైన విధము.

చర్వితచర్వణ న్యాయము : ప్రపంచమంతటను జలము లభించినను మేఘమునుండి పడిన యుదకబిందువులచేఁగాని చాతకపక్షికి దప్పి తీరని యట్లు, (చాతకపక్షి భూమిపై నున్న యుదకము మలినముగా నుండునని త్రాగదు.)

చాలనీ న్యాయము : జల్లెడలోఁ బోసి జల్లింపఁగా బియ్యము క్రిందికిఁ బోయి బెడ్డ, రాల్లు వగైరా జల్లెడలో మిగిలిన విధము.

చిత్రకాంతా న్యాయము : పటములో నొక సుందరినిజూచి మెచ్చుకొన్నను బుద్ధిమంతులగువారు కౌఁగిలించుకొనఁబూన రనుట.

చిత్రతురగ న్యాయము : పటమునందలి గుఱ్ఱమునుజూచి నిజముగా గమనాది సామర్థ్యము లేకున్నను దానిని గుఱ్ఱమని పలుకునట్టి విధము.

చిత్రపట న్యాయము : ముందుగ రేఖలు గీచి, పిదప వానిసహాయమున బొమ్మ తయారుచేయు రీతి.

చిత్రాంగనా న్యాయము : చూ. చిత్రకాంతా న్యాయము.

చిత్రానల న్యాయము : చిత్రపటములోని నిష్ప్రభలై దాహకసామర్థ్యశూన్యమయిన విధము.

చిత్రామృత న్యాయము : చిత్రపటములోని అమృతమువలె పునరుజ్జీవన పటుత్వము లేని దనుట.

చిత్రితాంగ జంబుక న్యాయము : (సహజముగ నీరులు గల) పులినిచూచి నక్క వాతి పెట్టుకొనిన విధము.

చూడావతంస న్యాయము : అవతంసము = శిరోభూషణము. చూడావతంసము = శిరోభూషణము. చూ. కరిబృంహిత న్యాయము.

చూతవృక్ష న్యాయము : విశిష్టవాచక పదమైన చూతశబ్దముచే మామిడిచెట్టు అర్థమగుచుండగా, తిరిగి విశేష్య వాచకపదమగు వృక్షశబ్దము గ్రహింపబడుటచే విశేషణమాత్ర పరత్వమునందే యీ న్యాయముపయోగ బ్రవృత్తి.

చౌర్యాపరాధా న్మాండవ్యనిగ్రహ న్యాయము : రాజభవనమున చోరులు సొత్తు దొంగిలించుటయు, అంగులపై నిరపరాధియగు మాండవ్యమునిని శిక్షించుటయు జరిగిన విధము.

ఛత్రి న్యాయము : ఛత్రిధారులను, ఛత్రము సమ్యాలను (గొడుగు ధరింపనివారును) పోనుచున్నపుడు గొనుగులవాని పోవ చూచినారను ప్రయోగమున అట్లుచే గొడుగు ధరింపనివారును గ్రహింపబడిన రీతి.

ఛాగ పదము న్యాయము : సాధారణముగ పశుశబ్దము వృషభాగులకు అర్థము కలదిగా నున్నను వేదమం దొకచో మేకను పశువుచే క్రతువున లయంగ వాడబడిన పశు శబ్దమునకు మేకయే అర్థమగుచున్న రీతి.

ఛాయాపిశాచీ న్యాయము : తన నీడను జూచుకొని పిశాచమని భ్రమించునట్టి విధము. (రజ్జు సర్ప న్యాయము వంటిది.)

ఛుణికా కూష్మాండ న్యాయము : కడవంత గుమ్మడికాయ చిన్న కత్తిపీటకు లోబడిన రీతి.

జంబుకోరగ్వధ న్యాయము : నక్క తేలకాయలను దిని కడుపు నొప్పి రాగా నిక పెన్నడును తేలకాయలను దినరాదని నిశ్చయించుకొని, కడుపునొప్పి పోగానే మఱల తేలకాయలు తినుటకై వచ్చిన విధము.

జీర్ణకోష్ఠ న్యాయము : అక్కడుల్లి వెనుట వింటిని ఆక్షణము విడిచి తిరిగి అతికినట్లు అతుకుకొనిన విధము.

జపాస్ఫటిక న్యాయము : మంకెనపూవు స్ఫటికమువిద్దఁ బెట్టిన స్ఫటిక మంతయు నెఱ్ఱఁబడెడు రీతి.

జలకతకరేణు న్యాయము : ముఱికినీరు బ్రంతుపకాయ రేణువుచే మలినరహితమై స్వచ్ఛముగాఁ బ్రకాశించునట్లు అజ్ఞాన కలుషితుఁడైన జీవుఁడు జ్ఞానసంసర్గమున నిష్కలంకుఁడై భాసిల్లువిధము.

జలచంద్ర న్యాయము : చంద్రుఁడొక్కఁడే యయ్యు భిన్నభిన్న పాత్రలలో ప్రతిబింబించుచు అనేక చంద్రులుగా భాసిల్లిన విధము. (ఆత్మ పరాత్మము - వివిధ శరీరస్థమై అనేకత్వమున భాసిల్లునట్లు.)

జలానయన న్యాయము : నీటిని దెమ్మని చెప్పఁగాఁ బాత్రతోఁ గొనిరమ్మని వీఱుగాఁ జెప్పనక్కఱలే దనుట.

జలూకా న్యాయము : జలగను స్త్రీ కుచముపై వైచినను రక్తమునే పీల్చునుగాని పాలను గ్రహింపఁజాల దనుట.

జలే తరంగ బుద్బుద న్యాయము : తరంగముగాని, బుడగలుగాని నీటిలోనే పుట్టి నీటిలోనే లీనమైపోవు విధము.

జలౌష్ణ్య న్యాయము : నీటికి చల్లఁదనము సహజలక్షణమయ్యు అగ్నిసాంగత్యముచే వేడెక్కును. సంసర్గమువలన గుణదోషములు సంక్రమించుననుట సూచితము.

జహత్స్వార్థావృత్తి న్యాయము : శబ్దము తన యర్థముకన్న అన్యమగు అర్థమును దెల్పు ననుట. ఉ. లోకము క్షోభించుచున్న దన లోకస్థులు క్షోభించుచున్నారని భావము.

జాతేష్టి న్యాయము : జాతకర్మ (బారసాల) చేయునది బాలుని తండ్రియైనను ఈ కర్మ బాలునకే చెందుచున్నదిగాని తండ్రికిఁ బెంద నేరదనుట.

జానపద న్యాయము : అరణ్యాదులందు నివసించువారివలెఁ గాక జానపదులు (నగరవాసులు) సర్వ విధముల నాగరకత గలవారుగా నుందు రనుట.

జాల మత్స్య న్యాయము : వలలోఁ జిక్కిన చేఁప లోనుండి సమస్తమును జూచుచుండును గాని బయటికి రాలేదను రీతి.

టిట్టిభ న్యాయము : తీతువపిట్ట తన స్వల్ప సామర్థ్యముచే సముద్రమునంతను వ్యాకులముగాఁ జీయఁ జూచునట్టి విధము. మిన్ను విరిగి మీద పడకుండ తీతువపిట్ట తన కాళ్లు ఆకసమువైపు నిలువఁబెట్టి నిద్రించునట్టి యవివేక ప్రయత్నము యొక్క విధము.

డమరుకమణి న్యాయము : డమరుకమునకు (బుడు బుడుక్క) నడుమ కట్టిన దారము చివరనుండు పూస ఇరువైపులను వాయించుటకు సాధనమైన రీతి. (దేహళీ దత్త దీప న్యాయము.)

తండుల భక్షణ న్యాయము : పచనముచేయ బద్ధకించి, బియ్యము బొక్కుటకు ప్రయత్నించినవాని సోమరితనముయొక్క విధము.

తంతు న్యాయము : నూలుపోగు లన్నియు నొకచో చేర్పఁబడి వస్త్రముగాఁ దయారయిన రీతి.

తక్ర కౌండిన్య న్యాయము : బ్రాహ్మణులకు పెరుగువేయుము. కౌండిన్యునకు మజ్జిగ పోయుము' అని చెప్పుటలో కౌండిన్యుఁడును బ్రాహ్మణుఁడేయని తెలియు

చున్నది. విశేష శాస్త్రముచే సామాన్య శాస్త్రమునకు బాధ కలిగినపుడు ఈ న్యాయము ప్రవర్తించుననుట.

తటాకపరీవాహ న్యాయము : చెఱువు నీరు తూములుండా కొలఁదిగా నైనను విడువనిచో గట్టులెగి ఊడకమంతయూ పోవు ననుట.

తత్పఖ్య న్యాయము : అగ్ని హోత్రమును వేల్చవలెనన్నప్పుడు ఏమివేల్చవలె నను ప్రశ్నరాఁగా వానిస్సను అను జవాబు అగ్నిహోత్ర శబ్దముచేతనే బోధపడు నట్టి రీతి.

తప్తపిలాంబు న్యాయము : కాగిన నూనెలో జలబిందువులు వేసిన భగ్గున మండునట్టి రీతి.

తప్తపరశు ప్రమాణ న్యాయము : వేడి వస్తువులను బట్టుకొను నలవాటు క్రమ క్రమముగాఁ జేసిన యెడల చివరకుఁ గాలిన గొడ్డలిని సైతము పట్టుకొనవచ్చుననుట.

తప్తభ్రష్టతిల న్యాయము : కాలిన మూకుటిలోని నువ్వులు వేఱుచు సెగురు నట్లు దుఃఖ మణఁచుకొనలేనివారు బిగ్గఱఁగా నేడ్చునట్టి విధము.

తప్తాయఃపిండ న్యాయము : కాలిన యినుపగుండునకు ధూమము తప్ప మిగిలిన అగ్ని చిహ్నములన్నియు ఉండు ననుట.

తప్తాయసపతిత బిందు న్యాయము : కాలిన యినుప ముక్కపై పడిన జలబిందువు శూన్య రూపములంలేక నశించు రీతి.

తమఃప్రకాశ నిదర్శన న్యాయము : చీఁకటియున్నదని చెప్పుటకు వెలుఁతురు నిదర్శనము. చీఁకటియున్న చోట వెలుఁగును, వెలుఁగు ఉన్నచోట చీఁకటియు ఉండదని భావము.

తమో దీప న్యాయము : వెలుఁగు లేనిచోట నొక వస్తువును జూచుటకు దీప మవ సర మని తలఁచి, చీకటిని జూచుటకు దీప సహాయమును గొని నిష్ఫల సంకల్పుఁ డైన విధము (వ్యతిరేక వస్తువులను రెంటిని ఒకమాఱు చూచుట అసంభవమనుట.)

తరంగ న్యాయము : అలలు ఒక దాని వెంబడి నొకటి విడువక వచ్చు రీతి.

తరంగ ప్రతిబింబ న్యాయము : ప్రతిబింబించు సూర్యుఁడొక్కఁడైనప్పటికి అలలయం దనేక ప్రతిబింబములం కన్పించు విధము.

తరక్షు ధాకినీ న్యాయము : పులివాహన మెక్కి బయలుదేరిన ధాకిని శక్తి యని చెప్పఁగానే పులియు ధాకినియు భయంకరములే కాన మిక్కిలి భయము కలుగు నటుట.

తస్కరకందు న్యాయము : ఒక చోరుఁడు తన చౌర్యమును గప్పుటకు వంట బ్రాహ్మణుని యింట వంటకుఁ గుదురఁగా, నతఁడు రాజభటులతో వంటయందు ఇతనికిఁగల యసమర్థను తెలిపెను. వెంటనే వారితనిని బట్టుకొనిరి.

తాలసర్ప న్యాయము : తాటిచెట్టుపైఁ బ్రాకెడు త్రాఁచుపాము తనంతట తానే ఒడలు చీరుకుపోయి చచ్చినట్లు.

తాళవృక్షచ్ఛాయా న్యాయము : తాటిచెట్టు నీడ తనకుఁగాని తన్నాశ్రయించిన యితరులకుఁగాని యెంతమాత్రము సాయపడ దనుట.

తాళాధిరోహణ న్యాయము : తాటిచెట్టెక్కువాని నెంతదనుక నెగఁ ద్రోయుదురు? (చేతి కందినంతవఱకే యనుట.)

తిలతండుల న్యాయము : నువ్వులను, బియ్యమును కలిపినను భేదము తెల్లమగుచుండు రీతి.

తీరస్థ బక న్యాయము: కొంగ నీటిపట్టులందు జపముచేయుచున్న దానివలె నటించుచు, ఓపికతోనిలిచి వేచియుండి, సమీపించిన చేపలను గుటుక్కున మ్రింగుచుండెడురీతి.

తీర్థకాక న్యాయము : ఉచ్ఛిష్టాదులను భుజించెడు కాకి, గంగయందు మునిగినను బ్రయోజనము లేదనుట.

తుంబీవికల వీణా న్యాయము : తుంబకాయబుట్ట (ఆనుబకాయ) లేనిదే వీణ సరిగా ధ్వనించ దనుట.

తురంగ బ్రహ్మచర్య న్యాయము : చూ. ఘోటక బ్రహ్మచర్య న్యాయము.

తులాదండ న్యాయము : త్రాసుయొక్క దండము తేలికగానున్న వైపు కెక్కిని, బరువుగా నున్నవైపు క్రిందికిని సహజముగఁ బోయినవిధము. (దీనిని బట్టి గొప్పవారు వినయముచే వంగియుందురనియు, తేలికతనము గలవారు తలయెత్తియుందు రనియు తోఁచును.

తులాయష్టి న్యాయము : త్రాసుయొక్క దండము బరువుఱ తేడాలనుబట్టి క్రిందుమీఁదగునట్లే అల్పుఁడు తనకు సంభవించు లాభనష్టములనుబట్టి సుఖదుఃఖములు అనుభవించు రీతి.

తులోన్నమన న్యాయము : త్రాసుయొక్క యొక పార్శ్వమును వ్రేలితో పైకెత్తిన రెండవవైపు క్రిందికి దిగునట్లే ప్రబల శత్రువును జయింపఁగా దుర్బల శత్రువులు తమంత తామే వశులగుదు రనుట. ఒక పనికి రెండు ఫలములు.

తుల్యబలప్రేషణ న్యాయము : సమాన బల సంపదలు కలవారు అన్యోన్యము సమాన కార్యములు, సహకారములు కావించుకొందురని భావము.

తులాన్యాయమున్నట్లు న్యాయము : ఆదాయమును చూచుకొని దానిక తగిన వ్యయమును చేయుటలె నిను.

తుమ్మలించిన న్యాయము : చూ. తుమ్మలించిన న్యాయము.

తుమ్మలించిన న్యాయము : ఊరిని దండుటవలె నిష్ప్రయోజనమైన ప్రయత్నము యొక్క విధము.

తుమ్మెదను దున్నిన న్యాయము : నుస్తుడు సంతసించుచు గాని యని ప్రయోజకుడు యొక్క యుక్తిగాని తుమ్మెదను దున్నిన రీతి.

తృణచ్ఛన్నకూప న్యాయము : గడ్డిచే కప్పుకొనియున్న నూయి. నీరు ఖ వ్యాఘ్రము, ప్రయోజనము విషతుల్యము వంటిది.

తృణజలూకా న్యాయము : గడ్డిపురుగు తృణాంతరము నాశ్రయించక, పూర్వ తృణమును విడువనట్లు (జీవుడు దేహాంతరము నాధారముగా చూచుకొనక పూర్వ దేహమును విడువడమంట ప్రాణత్యాగము).

తృణజలౌకాన్యాయము : చూ. తృణజలూకా న్యాయము.

తృణరజ్జు న్యాయము : స్వల్పబలముగల తృణము లన్నియుఁ జేర్చుటచే బలిష్ఠమగు పెనుకొన విధము.

తృణాగ్ని న్యాయము : గడ్డినుంటవలన తృణములో నణించుదాని విధము.

తృణారణిమణి న్యాయము : తృణజన్యమగు వహ్నికి తృణమును, అరణిజన్యమగు వహ్నికి అరణియును, మణిజన్యమగు వహ్నికి మణియుఁ గారణమైనట్లు కార్యకారణ భావబోధకమగు చోట నీ న్యాయమునుపయోగ బ్రవృత్తి.

తేజస్తిమిర న్యాయము : చీఁకటియు వెలుతురును పరస్పర విరుద్ధ గుణములు గలవి యగుటచే నెప్పుడు నొకచో నుండ వను రీతి.

తైలధారా న్యాయము : తిలఘాతుక న్యాయము. చూ. ఇక్షుగ న్యాయము.

తైలపాత్రధర న్యాయము : నూనెకుండను మోయువాఁడు మిగుల జాగరూకతయుఁ బడిక నిశ్చలయుఁ గలిగియుండు విధము.

దండచక్ర న్యాయము : మట్టి, చేతిదండము, త్రిప్పుచున్న చక్రము, చల్లుచున్న నీళ్లు ఉన్నను కుమ్మరివాని నేర్పులేక కుండలు రూపుకొని విధము. ఇట్లే కార్యనిర్మాణమునకు అదృష్టము, అభ్యాసము, ప్రతిభ మున్నగునవి లేక కార్యము పూర్తికాదెరగు.

దండ సర్పమారణ న్యాయము : చిన్న (త్రాచు)పామునైనను పెద్ద కర్రతోఁ గొట్టుట శ్రేయస్కరమనుట. పామును జంపుటకు కిట్టి చాలీయముండఁగా గొడ్డల్ను, గడ్డసాలలు పట్టుకొని బయలుదేరినవారి అవివేకమువొక్క రీతి.

దండాపూపికా న్యాయము : నిశాసమయమున ఎలుక దండెమును గొనిపోకినదని తెలిసినవుడు తత్సమీపమున నున్న అపూపమును సయితము ఎలుకయే తిన్నదని భావించునట్టి రీతి.

దండాభావ న్యాయము : కట్టలేని వానిని గొట్టెకలఁచిన దనుట.

దండి న్యాయము : దండధారుణ్ణు, దండకూన్యాలను బోవునపుడు దండ ధారులు పోవుచున్నారను ప్రయోగమువలె దండకూన్యాలను లక్షణచే గ్రహింపఁ బడునట్టి విధము. (భక్తి న్యాయము వంటిది.)

దండశూకలహా న్యాయము : ఆదియందు బధకముగ నుండిన భార్యాభర్తల కలహము అంత్యమున శూన్యముగ నుండు విధము. (అజాయుద్ధమువంటిది)

దగ్ధపట న్యాయము : తగులఁబడి పోయినను వస్త్రాదికమువొక్క ఆకారము కనఁబడుచున్నట్లు క్షేత్రగోచరమగుచున్న ఙ్ఞప్తియొక్క అసత్యత్వాదికమును స్ఫురించుటరీతి.

దగ్ధపత న్యాయము : చూ. దగ్ధపట న్యాయము.

దగ్ధపశ హూర్వాల న్యాయము : కొలఁగాలిన పిల్లి ఇంటివారిని బంధువులను విడిచిన విధము

దగ్ధబీజ న్యాయము : కాలిన బీజము మొలకెత్తనియట్లు. (జ్ఞానసంస్కారము పుట్టకుండ స్ఫురించును.)

దగ్ధరజ్జు న్యాయము : కాలిపోయిన త్రాడు సైతము త్రాడువలెనే కన్పడినట్లు మిథ్యా ప్రపంచమున భిన్నమైనదిగా తోఁచుట రీతి. (వాస్తవమునకు ప్రపంచమనునది లేదని యథార్థమును విచారించిన పిమ్మట మిథ్యాత్వజ్ఞానము కలిగిన విధము.)

దగ్ధవేణు న్యాయము : మండుచు వేటలుగా నున్నవేణువును కొట్టినవుడు అది నిరుపయోగమే కాకచ్చుటగాని ఆకృతిపోడకి యుండునట్లే సంసారము నిస్సారమని తెలిసికొన్నవాఁడు దానికై భ్రాంతి పొందఁ డనుట.

దగ్ధేంధన పహ్న్వ న్యాయము : దగ్ధకాష్ఠముతోఁ గూడిన తిలలు సప్రమాణముగ ప్రతిగ్రహీత చేతిలో ధారపోయుచు నిశ్శ్వసించి చాత తన ఛిద్రము బడలినట్లు సంతసించును. (ఆశ వదలుకొనుట అను నర్థము స్ఫురించును.)

దధి వ్రీహి న్యాయము : పెరుగునుప్పులను గలిపిన విధము.

దర్పణ ప్రతిబింబ న్యాయము : అద్దములోని నీడ మిథ్యా జగత్తువలె నిజము కాని రూపమనుట. పరమాత్మయొక్క ప్రతిబింబమగు విశ్వమువలె అద్దములోని ప్రతిబింబమును సత్యము కాదనుట.

దర్పణ ముఖావలోకన న్యాయము : తన ముఖమెట్లుండునో అట్లే యద్దము నందును గానవచ్చునుగాని భిన్నముగా గాదనుట.

దర్వీ పాకరస న్యాయము : గరిటె అనవరతము పచనపదార్థముల సంపర్కము గలిగి యున్నను పాకరసమును గ్రహింపజాల దనుట.

దర్వీహోమ న్యాయము : తెడ్డుతో చేసిన హోమమువలె.

దశమవివేక న్యాయము : పదిమందిఅజ్ఞానులు ఊరికిబోవుచు దారిలో నేనుచాటి తన్ననిడిచి లెక్కించుకొనగా తొమ్మండుగురే ఉండిరని చింతించుచుండగా వేటొకడువచ్చి పదిమందిని లెక్కించినట్లు తన నిజస్థితిని తెలిసికొనని వానికి గురువు చూపిన విధము.

దశొనా మేకాదశ న్యాయము : (పదిలో పదునొకండు) కాబోవు పెద్దఖర్చు లతో ఒక చిన్నఖర్చునకై వెనుదీయరా దనుట.

దామ వ్యాళ కట న్యాయము: దాముడు, వ్యాళుడు, కటుడు అనుమువ్వరును దుండగీండ్రే యగుటచే రాత్సులుగా పేర్వడినవా రనుట.

దారుపురుష న్యాయము : చీకటిలో దారువా ? పురుషుడా ? యని సంశ యించిన రీతి.

దాహకదాహ్య న్యాయము : అగ్నికట్టితోడగలిని కట్టియొక్క ఆకారమును పొందినట్లు.

దివాంధ న్యాయము : అందఱికి నిష్టమగు పగలు, గుడ్లగూబకు అనిష్టముగా నుండునట్లు.

దివాతప చంద్ర న్యాయము : పగటికి సూర్యకిరణప్రకాశము నందు కాంతి హీనుడైన చంద్రుని విధము.

దీపికా న్యాయము : దీపము చిన్నదైనను చీకటినంతయు త్రుంగివైచిన విధము.

దుర్జన గర్దభ న్యాయము : గాడిదయు, దుర్జనుడును ఎంత శిక్షించినను తమ దుర్గుణములను మాన రనుట.

దుర్జన మశక న్యాయము : దుర్మార్గునివలె నిష్కారణముగ నెంత త్రోలించుచున్నను విడువక దోమ బాధించు ననుట.

దూర గిరి న్యాయము : దూరపు కొండలు నునుపని భ్రమించు రీతి. (దూరస్థ పర్వత న్యాయము వంటిది.)

దూరస్థ వనస్పతి న్యాయము : దూరముగా నున్న చెట్లు రెండును వేఱువేఱుగా నున్నను చూచుట కొక్కటిగాఁ గన్పడు రీతి.

దూర్వామూల న్యాయము : గజికివేరు భూమిలో ఎంతకాలమున్నను చావక వర్షము కురియగానే చిగుర్చునట్టి విధము.

దృష్టి సృష్టి న్యాయము : బ్రహ్మదేవుఁడు తాను మేల్కొని యున్నప్పుడు సృజించిన ప్రపంచమును నిద్రలో లీనము చేసికొన్నట్లు.

దేవతాధికరణ న్యాయము : మట్టిబొమ్మను జేసి అందు తన యిష్టదేవత నావాహనచేసి పూజించు విధము.

దేవదత్తపుత్ర న్యాయము : దేవదత్తుని కొడుకనఁగా దేవదత్తుని భార్యకును కుమారుఁడే యనుట. ప్రధానుఁడగువాని పేరునుబట్టి లోకవ్యవహారము జరుగు ననుట.

దేవదత్తహస్త హానన న్యాయము : దేవదత్తుని జంపిన వాఁతకుని జంపినను దేవదత్తుఁడు బ్రతింప నేరఁడని తెలిసియు పగతీర్చుకొనుటే ముఖ్యోద్దేశమగుట నట్లొనర్చు విధము.

దేవర న్యాయము : ఏదేని యొక కారణమున సంతాన విచ్ఛిత్తి కలుగఁగా భర్త యొక్క అన్నగారివలన సంతానము పడయుటవంటిది.

దేహళీ (దత్త) దీపన్యాయము : ఇంటిగడపపై నుంచఁబడిన దీపము ఇటు ప్రక్కలకు నుపయోగించు విధము (ఒక పదము పూర్వాపర శబ్దములతో నన్వయించు రీతి.)

దేహోర్ధ్వముఖత్వ న్యాయము : ప్రాణి దేహమందుండునపుడు ఆధోముఖమై యుండుననియు దేహమును వీడి ఊర్ధ్వముఖమై వైకేయు ననియు భావము.

ద్రావిడ ప్రాణాయామ న్యాయము : ద్రావిడులు ప్రాణాయామము చేయు కాలమునఁ జేతితో తలను జుట్టి ముక్కు పట్టుకొన్న రీతి.

ధట్ట కుటీ ప్రభాత న్యాయము : చూ. ఘట్టకుటీ ప్రభాత న్యాయము.

ధనంజయ విజయ న్యాయము : కౌరవ పరాజయమునకు పెక్కు విధములుగా మూలకారకుఁడు శ్రీకృష్ణుఁడైనను పేరమాత్రము అర్జునునకే దక్కినట్టి విధము.

ధనుర్గుణ న్యాయము : విల్లు శంకరగా నుండుట బలమునకే యనియు, దానిని విగించిన నారి బాణమును వదలఁటకే యనియు బోధయగునట్టి విధము.

ధనుర్జ్యా న్యాయము : జ్యా = వింటినారి = ధనుర్జ్యా = వింటినారి (చూ. కరి బృంహితన్యాయము.

ధర్మా ధర్మాత్మక న్యాయము : ప్రపంచనటనలయందు ధర్మము అధర్మము ప్రక్కప్రక్కలనే నడచుచుండునట్టి విధము.

ధాన్య పలాల న్యాయము : ధాన్యములోని పొల్లు విసర్జించి పరిశుభ్రమైన ధాన్యమును స్వీకరించినరీతి. (మత్స్య కంటక న్యాయము) బియ్యముపైనుండి దానిని రక్షించుచున్న ఊఁక వేరుచేయఁబడఁగానే పనికిమాలినదైన విధము.

ధారావాహిక బుద్ధి న్యాయము : బుద్ధిప్రవాహమువంటిది గాన తలఁపునకు వచ్చు ప్రతిసంగతియు క్షణక్షణము పుట్టుచు నశించుచు విరామములేక యుండునట్టి విధము.

ధూమాగ్ని న్యాయము : ఎచ్చట ధూమము (పొగ) ఉండునో అచ్చట అగ్ని యుండునని యూహించు విధము (కారణమునుబట్టి కార్యమును ఊహించనగునను.)

నక్ర న్యాయము : తీరమునఁ గుక్కచే సయితము భంగబడెడు మునుకు నీటిలో నేనుఁగును సయితము బంధింపఁ గలిగిన రీతి (స్వస్థానబలముండుటను సూచించును.)

నటాంగనా న్యాయము : నటురాలగు స్త్రీ నాయకపాత్ర ధరించిన ప్రతినాయకునకు భార్యయైనట్లు.

నదీ సముద్ర న్యాయము : నదులన్నిఁటికిని సముద్రుఁడే ఆధారుఁడను రీతి.

నద్యంబువేగ న్యాయము : నదులు అతివేగముగా ప్రవహించి సముద్రములోఁ గలియునట్లు లోకములు మిక్కిలివేగముగా పరిణామము పొందుచు పరబ్రహ్మములోఁ గలియునట్టి విధము.

నరసింహ న్యాయము : నరాకారమును సింహాకారమును గలిపి యొకేరూపముగా నేర్పడినరీతి.

నర్తక న్యాయము : సభలో నర్తకుఁడు నృత్యమును చేయుచు ఏక కాలమున అందరి మనస్సులను రంజింపజేసిన రీతి.

నసిప్రోతోష్ట్ర న్యాయము : ముక్కుత్రాడు వేయఁబడిన యొంటె యిలిరునకు ఏవిధముగను అపకారము చేయఁజాలక యుండునట్టి విధము.

నష్టాశ్వదగ్ధరథ న్యాయము : ఇరువురుమిత్రులు చెఱియొకరథముపై ప్రయాణము చేయుచు ఒక నిశియందొక గ్రామమున అశ్వముల నొకఁడును, రథము నొకఁడును గోల్పోవఁగఁ బరస్పరోపయోగార్థము శేషించిన వానిని గూర్చుకొని యిరువురును బ్రయోజనవంతులైన విధము.

నహి నిందా న్యాయము : ప్రస్తుత మగుదానిని ప్రశంసించిన మాత్రమున తది తరముల నిందించినటు తలంపరా దనుట.

నాంతరీయక న్యాయము : ఒక శబ్దముయొక్క అర్థములో ఎంతవఱకు అవసరమో అంతే గ్రహింపవలసి యుండునుగాని దానియొక్క పూర్తి యర్థముతోఁ గాని, నానార్థములతోఁ గాని నిమిత్తము లేదనుట.

నానావృక్షరస న్యాయము : అనేక వృక్షముల ఫలరసములు ఆ వృక్షముల యందుండియు అట్టి వృక్షములనుండి వేఱుగ నుండుననుట.

నారికేళతృణ న్యాయము : కొబ్బరిచెట్టు నెందుల కెక్కితి వనఁగా దూడగడ్డికై యెక్కితి నన్నరీతి.

నారికేళాంబు న్యాయము : (పురుషుని భాగ్యము వలె) కొబ్బరికాయలోని నీరు ఎప్పుడెటు వచ్చునదియుఁ దెలియని రీతి. (సచ్చిదానంద స్వరూపమగు బ్రహ్మము నుండి అనృత జడదుఃఖాత్మకమగు జగత్తు ఎట్లు వచ్చునో తెలియదనుట)

నాసికాంగుళీ న్యాయము : ఎవని నాసారంధ్రములలో వాని వ్రేళ్ళు పట్టునట్టి విధము.

నిమ్నగాప్రవాహ న్యాయము : ఏటిలోఁ గొట్టుకొనిపోవుచున్న అల్పజంతువులు ఒక సుడినుండి తప్పించుకొన్నను వంటనే మఱియొక సుడిలోఁ బడినయట్లు.

నిర్ధన మనోరథ న్యాయము : దరిద్రునకుఁ గోరిక లెక్కువ యనునట్లు.

నిర్వ్యాపారాంబష్ఠ న్యాయము : పనిలేని మంగలి పిల్లితల గొఱిగె నను రీతి.

నిపాతస్థదీప న్యాయము : గాలిలేనిచోట నిశ్చలముగ నున్న దీపముయొక్క రీతి.

నిషాద స్థపతి న్యాయము : నిషాదులలో వాయకునకు స్థపతి (శిల్పి - వడ్లవాఁడు) అను బిరుదు కలదు. ఇచ్చట నిషాదునకు స్థపతి యనియు, స్థపతికి నిషాదుడనియు అర్థమిచ్చునట్టి విధము.

నీరనీర న్యాయము : నీరును నీరును గలిసిన విడఁదీయలేరనుట.

నీలేందీవర న్యాయము : విశిష్ట వాచక పదమగు ఇందీవర శబ్దముచేతనే నల్లకలువ అర్థమగుచుండఁగా, తిరిగి విశేషణవాచక పదమగు నీల శబ్దము గ్రహింపఁబడుటచే విశేష్య మాత్ర పర్వతమునందే యీన్యాయమునకు అర్థప్రవృత్తి. (ఇందీవరము = నల్లగలువ, నీలేందీవరము = నల్లగలువ) చూ. కరిబృంహిత న్యాయము.

రోకాశకట న్యాయము : ఓడలు బండ్లుగను, బండ్లు ఓడలుగను నగు ననుట.

నౌకానావిక న్యాయము : నావ లేనప్పుడు నావికుడుండియు, నావికుడు లేనపుడు నావ యుండియు వ్యర్థ మనుట.

న్యగ్రోధ బీజ న్యాయము : మట్టివిత్తు మిక్కిలి సూక్ష్మవస్తువైనను సుక్షేత్రమునం బడి మహావృక్షముగా బెరిగెడు రీతి.

పంచకోశావతరణ న్యాయము : ఎనుగు చుక్కతాళ్లు గట్టినట్లు గుర్వార్థని నిరోధములో నుంచుట.

పంజరచాలన న్యాయము : వలలో జిక్కిన పక్షు లన్నియు పూనికతో నొక్క సారి యెగిరి సంఘబలముచే వల నెత్తుకొనిపోయిన రీతి.

పతింవరా న్యాయము : స్వయంవరమున పెన్ని రాజులను విడిచి గుణవంతుని వరించినట్లు బుద్ధిమంతుడు మహాపదలనును మీడి యుంచి సంపదలకునే చోటుండు ననుట.

పత్రఫల న్యాయము : ఒక చెట్టు ఆకులు పెరగటముగా నున్నను ఫలములు గనిగానే యుండును. ఒక పదార్థమున దోషమున్నలో మాత్రాన దానికి సంబంధించిన పదార్థము లన్నింటియందును అట్టి దోషము సాగోపింపఁ దగదనుట.

పదార్థానుసమయ న్యాయము : కొన్నిజాతుల వస్తువులను కొండలపై నుంచి ఈయవలసినచ్చినపుడు తొలుత నొకజాతి వస్తువులను బంచి పిమ్మట క్రమముగా అన్ని జాతుల వస్తువులను బంచెడు విధము.

పద్మపత్రస్థిత తోయ న్యాయము : చూ. పుష్కర పలాశ న్యాయము.

పద్మినీపత్ర జలబిందు న్యాయము : సంసారమందలి స్థానివలె తామరపాకు లోని నీరు ఆకును అంటకుండు నను విధము.

పనసోదుంబరఫల న్యాయము : పనసచెట్టు బొడ్డుబూసరచెట్టు పూయకయే కాచునట్లు మధ్యావస్థ లేకయే పిమ్మటియవస్థ కేగిన విధము.

పయోముఖవిష కుంభ న్యాయము : లోన విషమును, పైన పాలునుగల కుండ యొక్కరీతి. (పాలని త్రాగినచో చనిపోవుట తట్టుకొనుచును.)

పరిణామి న్యాయము : కాలము ననుసరించి ప్రతివస్తువునకును మార్పు కలుగు చుండునను రీతి.

పరిశేష న్యాయము : ఒకచోట పువ్వులు, ఫలములు కలిసి పది స్వరూపము లున్నవనియు, అందు ఆఱు పువ్వులు కలవని చెప్పగా, మిగిలిన నాల్గును ఫలము లని చెప్పనక్కఱలేకయే తెలియు రీతి.

పర్జన్య న్యాయము : మేఘుఁడు ఏపుర క్షేత్రమున వర్షించుట నిష్ప్రయోజన మనియు, ముక్షేత్రమున సుపయోగకరమగునని యుభయభావ సూచక సర్వ క్షేత్రములందు ఒకేవిధముగా వర్షము నిచ్చు రీతి.

పర్ణమయి న్యాయము : పర్ణమయి అనగా కట్టెలెత్తుట అని అర్థము చెప్పినను క్రతువునం గుపయోగింపఁదగిన పలాశపు కట్టతో చేయఁబడిన తెడ్డు అనియే చెప్పఁ దగును. (పర్ణము = పలాశము.)

పరిశ్రాంతస్యకా న్యాయము : విశిష్టవాంఛితపదమును అధ్యాహారము చేసుకొండిపేల యిమిన నన్నము స్వీకరింపుమిండఁగా, తిరిగి నీకేమవాంఛ కావలసిన పదమును గ్రహింపఁబడుటచే విశేష్య మాత్ర పరిత్యాగమే కాని సమగ్ర కర్థ పరిత్యాగము కాదు.

పర్వతోపత్యకా న్యాయము : చూ. పై. (ఇచ్చట ఉపత్యకలను శబ్దమునకుఁ గొండచేరువ పేల యని చెప్పరాదు. పేల యని మాత్ర మర్థము చెప్పవలసిన.)

పవనతోడన న్యాయము : గాలినిబొట్టినట్లు అసంభవము, అనిపించు పను ప్రయత్నము యొక్క రీతి.

పాటచ్చర ప్రమాణిక న్యాయము : చోరునకు గర్తీ చింగు పాటచ్చరుఁడు గాపఁగి నతఁ డాని చొంగలోనమును గని చట్టుట వింత పనుట.

పాత్రాసేచన్యాయము : భోజనకాలమునకు సన్నద్ధమగుమాను పని గుఱించి మాత్ర మనుయోగ పడఁగను విధము.

పాదప్రసారికా న్యాయము : ఇడుమను చిట్టుటకు చోటిచ్చిన మందుఁడొనుటకు చోటు ఆక్రమించుకొను విధము.

పానకరస న్యాయము : పండగు లోనిరీతి పిమ్మట పంతెటివానిండి పుచ్చిన గాని రాక మనస్సునకు ఆనందముగల్గించు తియ్యని ద్రవమయిమొక్క రీతి.

పార్శ్వద న్యాయము : పరిమస్తున ఒకరు ప్రతిపాదించిన వానిని పర్యవేక్షించుట యొ, నిరాకరించుటయో బరుగుచుండుసట్టి విధము.

పాషాణేష్టక న్యాయము : చత్రాతికన్న ఇటుక ఉత్తమమయి మృగుపైనది యగునను.

పింగళాదప న్యాయము : పింగళయను పెలయాలు తనద్వాగమువద్ద నిలుచుండుటకు వేచియుండి తదేకధ్యానపరురాలై యుండినరీతి.

పితాపుత్ర న్యాయము : తండ్రియు కొడుకునకి కొడుకే యున్నట్లు కుమారునకు తండ్రియందుకంటె అగ్రగౌరవస్థానమును, తండ్రికి కుమారునియందుకంటె అనిష్ఠాస్థానమును లేదు.

పిత్రనుసృత స్తనంధయ న్యాయము : శిశువు అధిక్షేపణము, తాడనముగావించి నపుడు కోపింపక జనకుఁడు వాని ననుసరించునట్లు. (జ్ఞాని అజ్ఞానికృత దూషణాది కముచేఁ దిరస్కరింపఁబడియు నుద్వేగము పొందని విధము.)

పిపీలికా న్యాయము : చీమలు ఫలమునిమిత్తము చెట్టుమొదటినుండియు మిగుల శ్రమతో ప్రాకిపోయి, ఫలమునకు రంధ్రముచేసి, లోనిరసము ననుభవించు రీతి.

పిపీలికాపన్నగ న్యాయము : చీమలు పెట్టినపుట్టలు పాములకు స్థానమైనట్లు. (తండ్రి గడించఁగా కొడుకు కుడిచినాఁడట.)

పిష్టపేషణ న్యాయము : పిసికిన పిండిని మఱల పిసుకుటవలె వ్యర్థము, సవివేకము నగు ప్రయత్నముయొక్క రీతి.

పిష్టప్రమిత్యపూప న్యాయము : పిండికొలఁది రొట్టెఁ దనుట.

పీలుపత్రఫల న్యాయము : గొలుగుచెట్టుయొక్క ఆకులు కటువుగా నున్నను పండ్లు తియ్యగా నుండునట్లు, ఆకృతి వికారముగా నున్నను సజ్జనుల మనస్సు మంచిదిగా నుండును.

పురాణవైరాగ్య న్యాయము : పురాణము వినినంతసేపు మాత్రమే శ్రోత మిక్కిలి విరాగియైనట్లు. (శ్మశాన, ప్రసూతి వైరాగ్యములు నిట్టివే.)

పుష్కరపలాశ న్యాయము : తామరాకుపై నుదకబిందువుండియు నంటనియట్లు. (అహంకార మమకార శూన్యుఁడై యింద్రియములను జయించిన జ్ఞానికి, సాంసారిక భావము లంటవనుట.)

పుష్పలగుడ న్యాయము : అఱచి అల్లరచేయుచున్న కుక్కలలో నొకకుక్కపై విసరిన కఱ్ఱ చుట్టుపట్టులనున్న కుక్క లన్నింటిని శాంతింప చేయువిధము.

పుష్పవంతోపకార న్యాయము : స్వార్థరహితమైన పరోపకారమున సూర్య చంద్రులకంటె సమర్థులు లేరనుట.

పూతికూష్మాండ న్యాయము : అశుద్ధస్థలమునఁ బుట్టిన గుమ్మడికాయ ఎంత మాత్రము అనుభవింపరా దనుట.

పూర్ణఘట న్యాయము : గర్వించని విద్వాంసునివలె నిండుకుండ తొణఁకదు అను రీతి. (కొలఁది నీరున్న కుండ తొణికిసలాడు ననుట.)

పూర్వాహ్ణచ్ఛాయా న్యాయము : ప్రాతఃకాలమునందలి నీడ దీర్ఘముగనుండి క్రమక్రమముగా తగ్గినయట్లు. (దుర్జన మైత్రికి లక్షణము.)

పృష్టాకోటి న్యాయము : అడిగినదానికి అవసరమైనంతవఱకే జవాబు ఇవ్వవలెను గాని అక్కఱమాలిన సంగతులు చెప్పరా దనుట.

పృష్ఠ ఖలీన న్యాయము : నోటికిఁ దగిల్చెడు కళ్లెము ముడ్డికి దగిల్చె నను రీతి. (అవివేకి లక్షణము.)

పృష్ఠతాడనాద్దంతభంగ న్యాయము : తుంటిపైఁ గొట్టగా మూతిపండ్లు రాలెనని చెప్పునట్టి యసందర్భ ప్రలాపముయొక్క రీతి.

ప్రతినిధి న్యాయము : ఒకనికిగాని, సంఘమునకుఁగాని ప్రతినిధిగా మఱియొక సమర్థుని అదేపనిపై నియోగించు రీతి.

ప్రత్యాసత్తి న్యాయము : చేరికగా నుండుటవలన కార్యములు శీఘ్రముగా ఫలించుననుట. (సాధనములు కలిగియుండుట కార్యసిద్ధికి నిదర్శనమని భావము.)

ప్రదీప న్యాయము : దీప మొకచోటనే వెలుగుచు ఇంటికంతకును వెల్గునిచ్చునట్లు ఒకే స్థలముననుండి అన్నిస్థలములయందు స్వకార్యమును నెరవేర్చుదానిని ఇది సూచించును.

ప్రధానమల్ల నిబర్హణ న్యాయము : శత్రువులతోడి యుద్ధమున ప్రధాన మల్లుని (నాయకుని) జయించినపుడు తదితరులందఱును జయింపఁబడినవారితోఁ దుల్యులని జెప్పఁదగిన న్యాయము.

ప్రపానకరస న్యాయము : ఖండ మరీచాది సమ్మేళనముచే పానకమున కపూర్వ పరిమళయుక్తమగు రుచి లభించినట్లు అనేక వస్తుసమ్మేళనముచే నపూర్వమగు నవీన వస్తువుగా తయారయిన విధము.

ప్రపా మేలన న్యాయము : వివిధ ప్రాంతములవారు చలివేంద్రమునఁ జేరి, తిరిగి వారి వారి గమ్యస్థానములకుఁ బోవుదురు.

ప్రభాతమేఘ న్యాయము : ప్రాతఃకాలముననే ఆడంబరముగా వచ్చిన మేఘము వర్షింపదనుట. (ఆజాయుద్ధము వంటిది.)

ప్రభుభృత్య న్యాయము : యజమానుండు సేవకులపైఁ జూపు ననురాగమును సేవకులు ప్రభువునెడఁ జూపెడు భక్తిశ్రద్ధలును అన్యోన్యతకు చిహ్నమనుట.

ప్రమదా సుఖదుఃఖ న్యాయము : భర్తకు భార్యవలన ఐహికసుఖములతోఁ బాటు కష్టములు, సంసారబంధమునుండి తప్పించుకొనలేని దుస్థితిప్రాప్తము కలుగుననుట.

ప్రసక్తాను ప్రసక్త న్యాయము : ఒకానొక విషయమునుగూర్చి చేసెడు ప్రసంగమునందు ప్రసంగాంతరము విషయభేదముతో ప్రవర్తిల్లుపట్లను, ఒక పని యందు అనుకొన్న ఫలితమేకాక వేఱొక ఫలితమునుగూడ కల్గుటయందును ఈ న్యాయము వర్తించును.

ప్రాసాదవాసి న్యాయము : దేవదత్తుఁడు ఆ మేడలో నున్నాడనుటలో నిజముగా మేడయొక్క ప్రధానభాగములో లేకున్నను మేడగల యింటిలో నుండునని భావము.

ప్రసూతి వైరాగ్య న్యాయము : ప్రసవవేదనను భరింపజాలక మగని పొత్తు నెడ వైరాగ్యము నొందిన యాడుదాని సంతానోత్పత్తికి యైనపిమ్మట తిరిగి భర్తృ సమాగమమున అనురాగము కలిగినట్లు.

ప్లవంగగతి న్యాయము : ఒక చెట్టుకొమ్మనుండి మఱియొక కొమ్మపైకి దూఁకునట్టి కోఁతిగంతువలె స్థిరత్వము లేకపోవుటను సూచించును. (శాఖా చంక్రమణము)

ఫలవత్సహకార న్యాయము : తియ్యనిపండ్లచే వంగిన మామిడిచెట్టు నీడగోరి కూర్చున్నవానికిఁ గోరకయే పరిమళమును ఫలములను, నిచ్చు విధము.

బకబంధన న్యాయము : కొంగను బట్టుకొనఁబూనినవాఁడు కొంగను సమీపించి వెంటనే పట్టుకొనక దానినెత్తిమీద వెన్నముద్దనుంచి ఎండచే కరిగినవెన్న కన్నులలోఁబడి కన్నులు కనబడకుండునపుడు దానిని పట్టుకొనఁబూనినట్లు. (గోళ్ళతోఁ జీరుదానిని గొడ్డళ్ళఁజీరునట్లు అవివేకము స్ఫురించును.)

బకవృత్తి న్యాయము : కొంగ నదీతీరమున ధ్యాననిష్ఠలోనుండి పరమసాధువువలె నటించుచు ప్రాంతమున కన్పడిన చేపలను లటుక్కునఁ బట్టుకొని మ్రింగుచుండు నట్టివిధము.

బధిరకర్ణోపదేశ న్యాయము :
బధిరకర్ణజప న్యాయము :
} చెవిటివాని చెవియందు రహస్యము చెప్పుటవలె నవివేకమైన రీతి. (అంధునియెదుట నాట్య ప్రదర్శనము వంటిది.)

బధిరజాప న్యాయము : చూ. పై.

బధిరవీణా న్యాయము : అంధునకు దీపదర్శనమువలె చెవిటివానికి వీణ వినిపించు నట్టి యవివేకప్రయత్నముయొక్క విధము.

బధిరశంఖ న్యాయము : చెవిటివాని చెవిలో సంకూదిన విధము.

బహుచ్ఛిద్రఘటప్రదీప న్యాయము : అనేకరంధ్రములుఁగల పాత్రలోనుంచిన దీపము రంధ్రములనుండి బయటికివ్యాపించినట్లు జీవున కుపాధియైన బుద్ధి శరీరము యొక్క నవరంధ్రద్వారమున బాహ్యవిషయములందు వ్యాపించు రీతి.

బహురాజక న్యాయము : అనేకులగు రాజుల యాజమాన్యమునఁ బరిపాలింపఁ బడు దేశము సర్వవిధముల నశించు ననుట. (బహువల్లభ న్యాయము నిట్టిదే.)

బహురాజపుర న్యాయము : చూ. పై.

బహువల్లభ న్యాయము : ఇద్దరు భర్తల దగ్గిర ఉన్నదానికి భిన్నంగా ఉండేటటువంటి భార్య అందరు భర్తలకు ఇష్టురాలుగా ఉండటం ఎవరికి సాధ్యంకాదు అని ధ్వనిగా చెప్పేందుకు వినియోగం.

బహుసన్యాసాపేక్షయా పిప్పలాద న్యాయము : ఈ పిప్పలాదుడు ఎక్కువమంది సన్యాసులకంటే ఎక్కువ కాలం జీవించినవాడు అని భావం.

బహుసహస్రేషు న్యాయము : భూప్రదక్షిణము చేసినవారిలో ఎవరు ఎక్కువ పుణ్యం సంపాదించారో నిర్ణయించడం కష్టమైన విషయమని తెలియజేయడానికి దృష్టాంతంగా చెప్పబడింది. (ఈ సరి భూప్రదక్షిణాల సంఖ్యను చూడండి వారి అందరిలో ఎవరికి ఎక్కువ పుణ్యం సంప్రాప్తించిందో ఎవరికి దృష్టాంతంగా చెప్పవచ్చు అని విధము.)

బహూనాం మనుష్యహత్యా న్యాయము : అందరినుండి కలిసి చేసిన పని యెంత దుష్కరమైనను సులభమగు, వేగముగా సిద్ధించును అనుట.

బహూనాం మనుష్యమరణ న్యాయము : పదుగురితోపాటు మరణమైనను వెనుదీయరాదు. అందరికి నిశ్చయమైన శాంతి, నిశ్చింత యుండును గాని వేదన ఉండదనుట.

బహూనాం మనుష్యగోష్ఠి న్యాయము : అందరికి అనుకూలంగా ఒక పనిచేసినచో సంతోషం పెట్టుట అసంభవకార్యమనుట.

బాదరాయణ సంబంధ న్యాయము : వీరింటికి వేసుకెళ్ళిన చీరను, మా బండికి చేసుకున్న ఇనుప గుండుటచేతను, మా యింటిగుర్రానికి బాదరాయణ సంబంధము కలదనుట.

బిలివస్తి గోధా న్యాయము : కన్నములో దూరిన ఉడుమును వెలికి లాగుటకు గాని, చంపుటకుగాని శక్యముకాదనుట.

బిల్వ ఖల్వాట న్యాయము : చూ. ఖల్వాట బిల్వ న్యాయము.

బిల్వవిభజన న్యాయము : మారేడుపండును విభజించుటవల్ల తెలియనిపనిని చేయరాదనుట ఈన్యాయము వాడుదురు.

బీజవృక్ష న్యాయము :
బీజాంకుర న్యాయము : } విత్తనము, మొలక అనునవి కారణ కార్యము లగుటచే ఒకటి లేక రెండవని సంభవింపదుగాన అవినాభావ సంబంధమును తెల్పుటకు ఈ న్యాయము ప్రవర్తిల్లును. (విత్తనముండా చెట్టు ముండా చెట్టులేక విత్తు లేదు. చెట్టులేక విత్తు కలుగదు. ఇది నిరర్థకమైన వితండ వాదమునకు సంబంధించిన ప్రశ్నగా బోధయగు వినుట.)

బ్రహ్మచారీ భగ న్యాయము : బ్రహ్మచారి స్త్రీయొక్క అంగాదిగురుభావ మంత్రయు భగభ్రాంతిచే కలిగియుండు రీతి.

బ్రాహ్మణ గ్రామ న్యాయము : బ్రాహ్మణులు ఎక్కువగా నివసించియున్న గ్రామమని భావము. అనఁగా అబ్రాహ్మణులు కొలదిమందియున్నను ఆ సేరు వంశాధిక్యమును బట్టి వచ్చుననుట. (అశోకవనికా న్యాయము వంటిది.)

బ్రాహ్మణ పరివ్రాజక న్యాయము : బ్రాహ్మణులు భుజింపఁ దగినవారని సామాన్యముగాఁ జెప్పినపుడు విశేషవాచకమగు పరివ్రాజకులు సైతము అర్థమగుచుండఁగా పరివ్రాజకశబ్ద ప్రయోగము శీఘ్రోపస్థితికై గ్రహింపఁబడు రీతి.

బ్రాహ్మణ వసిష్ఠ న్యాయము : బ్రాహ్మణులు వచ్చినారు. వసిష్ఠుడుఁను వచ్చినాఁడనఁగా వసిష్ఠుఁడు బ్రాహ్మణభిన్నుఁడని కాదు. వసిష్ఠునియందుఁ బ్రత్యేకత్వము సూచించుట.

బ్రాహ్మణశ్రమణ న్యాయము : విప్రుఁడు తనధర్మము విడచి బౌద్ధశ్రమణునివలె చరించినను ఆతనిని బ్రాహ్మణుఁడే యందు రనుట.

భల్లూకముష్టి న్యాయము : ఎలుగుబంటి తన పిడికిలిని ఎన్ని విధములను బ్రయత్నించినను విడువదను రీతి.

భస్త్రికాలవిత్ర న్యాయము : తిత్తిలో నేదివైచినను దానికి ప్రమాదము లేదు గాని కొడవలి వైచినచో జీల్చివేయు ననుట.

భస్మచ్ఛన్నాగ్ని న్యాయము : బూడిదచేఁ గప్పబడిన యగ్ని బయటికి లేనట్లుండి లోన కణ కణ లాడుచు మెఱయుచుండు రీతి.

భామతీ న్యాయము : భామతి తనమగని సుఖపెట్టుచున్నను సవతులను, తన్ను వలచిన పరపురుషులను దుఃఖపెట్టునుగాన ఏవ్యక్తియు ఎల్లవారిని సంతోషపెట్ట లేరనుట విదితమైన విధము.

భిక్షుపాద ప్రసరణ న్యాయము : ఒక భిక్షువును భోజనమునకై ధనవంతునింట పాదము పెట్టనిచ్చిన తక్కిన యభీష్టములన్నియు నాతఁడే సంపాదించుకొనిన రీతి.

భిక్షుభియా స్థాల్యనధిశ్రయ న్యాయము : బిచ్చగాండ్రు రావచ్చునని బెదరి వండుట మానివేసిన విధము.

భిత్తి బిడాల న్యాయము : గోడమీద పిల్లివలె నిటునటు దుముకుటకు వీలుగా నుండునట్టి రీతి.

భిల్లీచందన న్యాయము : మలయపర్వతమునందలి భిల్లకొంత చందనకొష్ఠములను అతిపరిచయ దోషమున వంటచెఱకుగా వాడిన విధము.

భీమభాస దృఢ న్యాయము : భీముఁడు, భాసుఁడు, దృఢుఁడు అను రాక్షసులు శంబరాసురునిమాయచే సృజింపబడినవారైనను పెద్దల సహవాసమువలన తత్త్వవేత్తలై స్వర్గమును పొందిన విధము.

భూమిరథిక న్యాయము : యుద్ధకౌశలము సంపాదింపఁదలచినవాఁడు నేలపై రథాకారములుగీచి యుద్ధవిషయములను నేర్చుకొనునట్లు ఒకదానియందు నేర్పు సంపాదింపఁదలఁచువాఁడు కృత్రిమ సాధనములతో దాని నభ్యసించు ననుట. (చూ. శుష్కేష్టి న్యాయము)

భూలింగ శకుని న్యాయము : తానొకరికి దోషమని నిషేధించిన కార్యమును తానే యాచరించు రీతి. భూలింగమను పక్షి "మా సాహసం కురు" (సాహసము చేయవలదు) అని యెప్పుడును కూయుచుండి తాను సింహదంష్ట్రల నడుమనున్న మాంసమును పీకికొని తినునని ప్రసిద్ధి. (మా సాహస శకుని న్యాయము.)

భూశైత్యోష్ణ్య న్యాయము : వాతావరణమునుబట్టి మార్పుచెందెడు భూమికి శైత్యమును, ఉష్ణతయు కలదని ఆశోపించిన విధము.

భృంగ కీట న్యాయము : భ్రమరము మంటిలోనుండి పురుగును దీసికొనిపోయి దాని చెవిలోఁ గూసి కూసి తన రూపమువలెఁ జేసికొనునట్లు. (గురువు బోధచేసి శిష్యుని దనవలెఁ జేసికొను రీతి.)

భేర్యాఘాత న్యాయము : ఏర్పాటు లేకున్నను ఒకడు ఇరువది అడుగుల కొక సారియు, నింకొకడు ముప్పది అడుగుల కొక తూరియు, మఱొక్కడు నలుబది అడుగుల కొకమాలును భేరి వాయించుకొనుచు పోవుచుండు రీతి.

భైరవ విప్ర న్యాయము : ఒక బాపఁడు యజ్ఞమునకై కొనిపోవుచున్న మేకను ముగ్గురు వంచకులు చూచి దూర దూరముగా నిలుచుండి కుక్కను గొనిపోవుచున్నావేమని గేలిచేయుచు రాగా నా విప్రుడు కుక్కయే కావచ్చునని విడిచి పెట్టిన రీతి.

భ్రమర న్యాయము : 1. తేనెటీఁగ పుష్పమునఁ బట్టునుండెడి ముండ్లను దప్పించుకొని లోనికేగి మకరందసానము మాత్రమే చేయునట్లు. 2. తుమ్మెద సుగంధము గాని, మకరందముగాని లేని పుష్పముల చెంతకుఁ బోనేలేదు.

భ్రమర కీట న్యాయము : చూ. భృంగ కీట న్యాయము.

భ్రష్టావసర న్యాయము : అవసరము గతించినవెనుక జరిగినపని వ్యర్థమని చెప్పెడు రీతి.

భ్వాది న్యాయము : భూ అను ధాతువునకు సంస్కృతములో నుపసర్గలు చేర్చుటచే ననేకార్థములు కలుగునట్లు బ్రహ్మము ఒక్కటేయయ్యు నుపాధిభేదములచే నానారూపములు పొందుచున్న రీతి.

మండూక (తోలన) తులా న్యాయము : కప్పలను తక్కెటఁబెట్టి తూచఁ బోయిన వివిధమార్గములఁ బరుగులెత్తినట్లు. (ఐకమత్యములేని మనుష్యులు వ్యవహరింపఁజూచినఁ గొనసాగదనుట.)

మంజూషాఖు న్యాయము : పెట్టెలో ఆహార ముండునని ఎలుక ప్రవేశింపఁగా అందు బంధింపఁబడి నిరాశపొందియున్న పాము దానిని తిని ఆ ద్వారముగుండా వచ్చిన విధము. (ఇష్టార్థసిద్ధికి మాఱు అనిష్టార్థ ప్రాప్తి.)

మండూకప్లుతి న్యాయము : కప్ప దాట్లు వేసినట్లు కొంచెము కొంచెము పని చేయుచు నది విడిచి మఱియొక పనిచేయుటకు ఆరంభించిన విధము.

మండూక మక్షికా న్యాయము : కప్ప [illegible] గముదేహము పామునోటఁ బడియు, సమీపమందలి యీఁగలను మ్రింగఁజూచు రీతి.

మక్షికాతంతునాభ న్యాయము : పాలెపురుగు తన నాభినుండి వచ్చు దారముతోఁ గూడుకట్టుకొని యుండగా ప్రమాదవశమున ఎగురుచు చిక్కి పెనుగులాడి డస్సిన యీఁగను జంపి తిను విధము.

మక్షికా న్యాయము : ఈఁగ సర్వస్థలములయందు వ్రాలుచున్నను రుచిచూచునది మాత్ర మపరిశుద్ధపదార్థమై యుండును.

మజ్జనోన్మజ్జన న్యాయము : నద్యాదులందుఁ బడి దరిజేరలేనివాఁడు మునుగుచు, తేలుచు రక్షకులకై యెదురు చూచు రీతి.

మణి కంకణ న్యాయము : కంకణము = మణులతోఁ గూడిన వలయము. చూ. పర్వతాధిత్యకా న్యాయము.

మణి మంత్రాది న్యాయము : అగ్నియొక్క దహనశక్తి మణి ప్రతిబంధకమగుచుండఁగా, మణియొక్క దహన ప్రతిబంధశక్తిని బోఁగొట్టి, మంత్రము అగ్నిను తేజకముగాఁ జేసినట్లు. (కామినీ కాంక్ష సమస్తజ్ఞాన ప్రతిబంధకమై తత్ప్రాప్తిచే తిరిగి జ్ఞానోదయము కలిగిన విధము.)

మణిసూత్ర న్యాయము : పూసలలోని దారమువలె లోనఁగలసియుండు విధము. మిత్రుల యెడతెగని స్నేహసంబంధము పై న్యాయమున నొప్పును.

మత్స్యకంట న్యాయము : ముల్లు తీసివైచి చేఁపను వండుకొని తిన్నట్లు.

మధు మక్షికా న్యాయము : ఈఁగలు చేర్చిన తేనె మనుష్యుల యధీనమగు రీతి. (చీమలపుట్టలు పాములకువలె.)

మధుర రస భవితామ్రబీజ న్యాయము : మామిడిటెంక మొక్కై చెట్టయి పూచి కాచి రాను రాను తీయనిపండ్ల నిచ్చునట్టి రీతి.

మధ్యదీపికా న్యాయము : గృహమధ్యమమునందున్న దీపము అన్నివైపులకు గనబడు రీతి.

మత్స్యము మరణి న్యాయము : ముత్యాల్లాంటి మాటలతో మొదలుపెట్టి నవ్వి నవ్వి తోక ప్రకాశించుట స్వప్రభావే నిత్యమత్స్యానుకూలము వైతేయు ప్రయోజించిన విధము.

మనోవాక్కాయ నిబ్బంధన న్యాయము : ఫలించినా, పోయినా కోరికలకు అడ్డు లేక కొట్టి పారుతున్నట్లు కోపిష్టి కోరికలు పుట్టినవాడే చూడుము.

మరుమరీచికా న్యాయము : ఎడారిలో ఎండమావులు నీళ్ళలాగ కనిపించి ఎక్కువుగా పోయినను అట్లేనుండెడు రీతి. (అట్లాని లేనట్టి పదార్థమును భ్రాంతిచే సత్యమదార్థముగానే గ్రహించు వనుట.)

మార్కటీ కటోర న్యాయము : కోతిపిల్లలు తమల్ని ఎప్పటికీ చూచునను పట్టుకొదలక వెంటబోవునట్లు. (శిష్యుడు ఉపాధ్యాయుని సర్వకాలసర్వావస్థల యందును విడకుండుట.)

మార్కట మస్తిగా పానాది న్యాయము : కోతి కల్లు త్రాగినది. ఆటుపై దయ్యాము పట్టినది. పిమ్మట తేలు కుట్టినది. అప్పుడు దానిచేష్టలు చూడవలెనను.

మలిన దర్పణా న్యాయము : అద్దము మలినముగా నుండి మనుజ ప్రతిబింబము వైతేయు మలినమైనట్లు హృదయము మలినముగా నుంటే అందులో ప్రతిబింబమయిన దుష్టము గానే తోచుచుండునను.

మల్లగ్రామ న్యాయము : చూ. గ్రామాన్తరగ్రామ న్యాయము. ప్రమాణ న్యాయము.

మహాసనేశ న్యాయము : వంటబ్రాహ్మణి దేవుడేల అక్కడనుండే పూర్వులను అనురీతి (విరుద్ధలాభాల న్యాయము.)

మహామత్స్యతీర్థ న్యాయము : పెద్దచేప పడిలో ఒక వైపునుండి మరియొక వైపునకు తిరుగుచు ఒడ్డును మాత్రము తాకకుండునట్లు ఆస్థి జాగ్రదవస్థలలో చరించినను వాని ధర్మమును పొందకే వేరైయుండును వనుట.

మహావాతగజ న్యాయము : గొప్ప గాలిలో ఏనుగులే కొట్టుకొని పోవు చుండగా నిక నల్పజంతువుల మాట చెప్పనేల? అను రీతి. చూ. దండాపూపికా న్యాయము.

మాత్స్య న్యాయము : బలహీనములను మత్స్యములను బలవంతములను మత్స్యములు తినెడు న్యాయము. (అరాజకదేశమున బలహీనులు బలవంతులచే బీడింపబడుదురు వనుట.)

మార్జాల కబళ న్యాయము : పిల్లి భోజనము చేయుచారియొద్ద కూర్చుండి చారు ఎత్తుబళములన్నియు తన నిమిత్తమే యని తలంచెడు రీతి.

మార్జాల కిశోర న్యాయము : పిల్లి తన పిల్లలను నోటఁగఱచుకొని భద్రముగా నెల్లచోట్లకుఁ దీసికొని పోవునట్లు. (ఆచార్యుఁడు తాఁబోవు చోట్లకు శిష్యులను గొనిపోవుచు వృద్ధికిఁదెచ్చు రీతి.)

మార్జాల దుగ్ధపాన న్యాయము : పిల్లి కన్నులు మూసికొని పాలు త్రాగుచుఁ దన్నెవ్వరును చూచుటలేదని భావించునట్లు.

మార్జాల శీల న్యాయము : పిల్లి శీల మనునట్లు పిల్లి నిత్యము పాలు పెరుగు త్రాగుచు తన యజమాని కండ్లు పోఁగోరును.

మాషరాశిప్రవిష్ట మషీ న్యాయము : మినుముల కుప్పలో సమానకాంతిగల మసి ప్రవేశించియు తెలియరాని విధము.

మాసాహస శకుని న్యాయము : చూ. భూలింగ శకుని న్యాయము.

ముంజేషీ కోద్ధరణ న్యాయము : ముంజగడ్డిలోనుండి బుద్ధిసూక్ష్మతచే దాని మొవ్వును గ్రహించునట్లు. (స్థూల సూక్ష్మకారణ శరీరమునుండి తదంతస్థ బ్రహ్మ పదార్థమును విడఁదీసి గ్రహింపవలయును.)

మూర్ఖసేవన న్యాయము : మూర్ఖుని గొలిచినట్లు (మూర్ఖుని గొలుచుట ప్రమాద మనుట)

మూలక్రిమి న్యాయము : వేరులో పురుగుపుట్టిన చెట్టుఅంతయు చచ్చి పోవును.

మూషక విషాణ న్యాయము : ఎలుకకు కొమ్ము [illegible]

మూషకాహి మంజూషా న్యాయము [illegible] స్తజ్ఞాన ప్రతిబంధకమై [illegible] దేమో కలదని పెట్టె కొఱికి పాముచేఁ దినబడిన

మూషాసిక్త తామ్ర న్యాయము : మూ[illegible]రగిన రాగి మూసయొక్క యాకృతిని బొందునట్లు చిత్తము విషయములందు ప్రవేశించి తత్సదృశాకృతిని బొందు ననుట.

మూషిక సర్పపేటికా న్యాయము : చూ. మూషకాహి మంజూషా న్యాయము.

మృగతృష్ణా న్యాయము : ఎండమావులలోని నీటిభ్రమవలె సంసారము సుఖ భ్రాంతిని కలిగించుననుట.

మృగవాగురా న్యాయము : వాగుర = మృగములను బట్టెడువల; మృగవాగుర = మృగములను బట్టెడు వల. చూ. కరి బృంహిత న్యాయము.

మృత మారణ న్యాయము : చచ్చినవానిని జంపినట్లు.

మృష్టభుక్కు న్యాయము : మట్టికుండ ఖర్చు ఎక్కువకాకుండ చేసుకుంటే సంసారులక్షణం లేకగానే బ్రద్దలగు రీతి. (వెల ఎక్కువైనను లోపాలున్నను చిరకాలము మన్నునట.)

మేఘ చాతక న్యాయము : చాతకపక్షి మేఘమును కోరునటే కాని ఉదకమును ద్రాగదను రీతి.

మేరు సర్షప న్యాయము : ఆకొండ గొప్పవాడయినను మేరుపర్వతమంత యున్నను ఆవగింజకును గల తారతమ్యము అంతక మునుట.

మేష శృచ్ఛ న్యాయము : మేక ఎంతబలిసినను తోక పొట్టిదే యగునట్లు.

యథాక్రతు న్యాయము : మానవుడు చిరకాలము ఏ దేవతను ధ్యానించుచుండునో కాలక్రమములో ఆ దేవతతో సమానుడగును అనుట.

యథారాజ న్యాయము : రా జెట్లో ప్రజ లట్లనుట.

యథాసంఖ్య న్యాయము : ఒకేసంఖ్యగల రెండుమూటలను మనుషులు మోయుచుండగా మొదటిదానికి మొదటిదానితోడను, రెండవదానికి రెండవదానితోడను, ఇట్లు ఎన్నిటికైనను క్రమమునుబట్టి సంబంధము కలిగియుండుట రీతి.

యదసంతర న్యాయము : ఒకకొయ్యను పడగొట్టుటకే గదమరకొయ్యలు రెండు కట్టి తట్టుకొనియుండిన యెడల మొదటిది రెండవదానికి దొరుకుచుండ లేదు. (ఉన్నదేదో దక్కినది, భాగ్య మన్నది.)

యమకీట న్యాయము : చూ. కుంభకీట న్యాయము.

యవ వీరాహ న్యాయము : అడవిసంది చేసుకోవడానికి వరిపొలములు కోసినట్లు. (తప్పులేనివారికి శిక్ష.)

యజ్ఞగూగర్త ప్లవన న్యాయము : గంజిగుంట దాటుటనిది రీతి. (తగిన యొక ఘనకార్యమని తలచి చేసిన యల్పునిపని.)

యాచితక మండన న్యాయము : పలుపురినుండి యాచించిన భూషణాదికమునే దన్నలంకరించుకొను విధము.

యుధ్యత్కుక్కుట న్యాయము : పోట్లాడుకోళ్లు ఎంత బాధించును దెబ్బలాట మానవు. (మూర్ఖులపట్టు వీడరనుట.)

యూపపశు న్యాయము : యాగకాలమున యూపస్తంభమున గట్టిన పశువుకైతన కచిరకాలమునకే మరణము సిద్ధమైయున్నను మృత్యుజ్ఞానము లేకుండుటచే నిర్వికారముగా బూర్వపు కట్టుకొయ్యకడ్డ నున్నట్లే యుండురీతి.

యూపరశనా న్యాయము : యజ్ఞములో రెండు యూపస్తంభములకు నూకే త్రాడు కట్టినట్లు.

రండా వివాహ న్యాయము : జారిణికి వివాహముచేత గోరిక లేనట్లు.

రట్టకట న్యాయము : బట్ట అనగా ఏరగుబట్ట అనే ప్రశ్న రాకపోదని తలంచి ఎట్టినిబట్ట యని ముందుగానే చెప్పిన విధము.

రజ్జు సర్ప న్యాయము : త్రాడు చూచి పాము అని భ్రమించినట్లు.

రథబడబె న్యాయము : రథమునకు పూన్చిన రెండు గుఱ్ఱములు ఐక్యత్వము గలిగి లాగినట్లుగాని రథము పరుగెత్తినట్లు సంసారకటమున భార్యాభర్తలకు ప్రతిమ ఉట్టిపాటే యనుట.

రథాశ్వ మహా న్యాయము : అనేక విధములలోనుండి కష్టముగా పిల్లకోవలసి కలసి వీధిని పోవలసిన విధము.

రథ్యాదీప న్యాయము : దీపము చేతబట్టుకొని దారిలోనడచుచున్నవాడు ముందుకొంత ముందుకే వెలుచుండునుగాని, వెనుక చీకటి ఆక్రమించుచునే యుండును సుమీ.

రశ్మి తోయబిందు న్యాయము : సూర్యకాంతి గడ్డిపోచలపైబడినప్పుడు నీటి బిందువులుగా ప్రకాశించుచేగాని సూర్యకాంతిలేనప్పుడు బిందువులు నిర్గుణ మండడమే యనుట.

రాజపుత్రవ్యాధ న్యాయము : తల్లిదండ్రులచే విడువబడి వ్యాధునిచే పెంచబడిన రాజపుత్రుడు వివాహ మయ్యవచ్చుటకు పెంచబడిన రాజపుత్రుడు వివాహ వ్యాధపుత్రునిగనే భావించు కొనిన విధము.

రాజపుర ప్రవేశ న్యాయము : రాజనగరులోనికి మొక్కుబడి బిక్కుబారిగాడ ప్రవేశించుటకు రక్షకభటులు అంగీకరింపరుగాని ఒకరొకరు నొప్పున ఎంతమంది నైనను జొరనిత్తురనుట.

రాజసేవా న్యాయము : రాజసేవకుడు రాజపత్నీయు లందరిసేవని ఎల్లకేళల యందును విధేయుడై మెలగవలయు ననుట.

రాత్రి సత్ర న్యాయము : రాత్రిచేయు సత్రమునకు (యజ్ఞము) విశేషము లేదనుట. చూ. జైమిని సూత్రములం.

రామఠ కరండ న్యాయము : ఉరంగువపెట్టెలో ఇంగువ తీసిపైచినను వాసన పోక యుండు రీతి.

రాసభ రటిత న్యాయము : గాడిదయరుపు మొదట దీర్ఘమై క్రమక్రమముగా సన్నగిల్లినట్లు. (దుర్మార్గుల మైత్రికిని దార్ఢ్యము)

వృద్ధకుమారీ వర న్యాయము : అవివాహిత యగు వృద్ధస్త్రీ వరమిచ్చుటకు సాహసోత్కర్షించిన ఇంద్రుని జూచి నాకుమారులు బంగారుగిన్నెలో సాలు అన్నము తినుచుండ చూచునట్లు కోరిన విధము. (పైవరములో తన పెండ్లి, భర్తృ సంగమము, సంతతి, విశ్వర్యము, సుఖము కోరినట్లు తెలియుచున్నది.)

వృద్ధతరుణీ న్యాయము : యౌవనము గడచిన వృద్ధనారి తాను ఇతరులకు మహా పతివ్రతవలె దోచునట్లు వర్తించు రీతి.

వృద్ధబ్రాహ్మణ వర న్యాయము : జాత్యంధుడు, దరిద్రుడు, బ్రహ్మచారియు నగు వృద్ధబ్రాహ్మణుడు తీవ్రతపమున భగవంతుని ప్రత్యక్షముగాఁ జేసికొని వరము కోరుకొనుటలో నిట్లు సంశయించెను. కన్ను లిమ్మని కోరినచో దారిద్ర్యము, బ్రహ్మచర్యము మిగులుననియు, భాగ్యము కోరినచో, అంధత్వము మిగులుననియు, భార్య కావలెనన్నచో అంధత్వము, దారిద్ర్యము, సంతతి శూన్యత్వమును సంభవించుననియు, నిట్లు చాలసేపాలోచించినవాఁడై తన మనసుమని రాజ్యసింహాసన మున నున్నవానినిగా చూడఁగోరి కృతారుఁ డయ్యెను.

వృద్ధ వేశ్యా న్యాయము : ముసలిభోగయువతి తపస్వినివలె నటించును. (వృద్ధా వేశ్యా పతివ్రతా)

వృశ్చిక చోర న్యాయము : తేలుకుట్టిన చొంగ ఏడ్చిన పట్టుకొందురని బాధ సహించుకొని యూరకున్న విధము.

వృశ్చిక వానర న్యాయము : మూ. మర్కట ముదిరాపానాది న్యాయము.

వృశ్చిక విమూషక న్యాయము : హాస్యగాఁడు తేలు కుట్టి బాధపడుచున్నను హాస్యమునకై యట్లు చేయుచున్నాఁడని తలఁచుటరు.

వృశ్చికీ గర్భ న్యాయము : తేలుపిల్ల తల్లిగర్భము భేదించుకొని పుట్టిన రీతి.

వేణ్వాకాశ న్యాయము : త్రివేణీసంగమమను పేరుగల గంగా యమునా సరస్వతుల తెలుపు నలుపు ఎఱుపు రంగుల కలయికచే ఆకాశవర్ణ మేర్పడిన విధము.

వేతస న్యాయము : ప్రవాహవేగమునకు వంగి పిమ్మట తలయెత్తిన ప్రబ్బలిచెట్టు యొక్క విధము.

వేశ్యకాంతా న్యాయము : కులకాంతవలెగాక ధనమున్నంతవఱకే యొకనిని ప్రేమించి పిమ్మట మఱియొక ధనవంతుని జేపట్టెడు వెలయాలివృత్తియొక్క రీతి.

వేశ్యాపుత్ర జనక న్యాయము : వెలయాలి కొడుకునకు జనకుఁడు ఎవఁడో నిర్ధారణ కానట్లు.

వైరాగ్య న్యాయము : విరాగికి సమస్త వస్తువులయందును నైరాశ్యము ఉండు ననుట. (జగత్తును తృణముతో సమముగా చూచుననుట. సంసారమునందలి సుఖ దుఃఖానుభవమునకుఁ బిమ్మట మాత్రమే మానవుని వైరాగ్యము స్థిరముగా నుండు ననుట.)

వ్యపగతలేపాలాబూ న్యాయము : ఆనపబుట్టలో మట్టి నింపి నీటిలోనుంచగానే మునిఁగి మట్టి కరఁగగానే తేలినట్లు ఆత్మ దేహములో నున్నంతకాలము సంసారమున బ్రవర్తించి అది నశించినపిదప ఊర్ధ్వగతి చెందు విధము.

వ్యపదేశి న్యాయము : జీవదత్తుని కొకఁడే కొమరుఁడుచే వానియంగు జ్యేష్ఠత్వము, కనిష్ఠత్వము నారోపింపఁబడినరీతి. (ఒక ధర్మమునఁ దే రెండు ధర్మముల నారోపించుట.)

వ్యాఘ్రోపవాస న్యాయము : పెద్దపులి ఆహారము లభింపక ఉపవాసము చేయ వలసి వచ్చునేమో కాని, జంతువు లభించినవెంటనే చంపి వేయును.

వ్యాలనకుల న్యాయము : చూ. అహినకుల న్యాయము.

వ్యాఘ్రీ క్షీర న్యాయము : పులిపాలు బంగారు గిన్నెలో మాత్రమే యుంచ బిలగు ననుట.

వ్యాఘ్రు చోర ధను ర్న్యాయము : పులి పొదలలో పొంచుండి మృగములపైఁ బడుటయు, దొంగ దాగియుండి కన్నము త్రవ్వుటయు, విల్లు వంగియుండి బాణము విడుచుటయు దుష్టుల అతివినయమును దెల్పును.

వ్రాత్య సంస్కార న్యాయము : ఉపనయనాది సంస్కారములు పొందిన బ్రాహ్మణుఁడు తదితర సంస్కారములకు అనర్హుఁడగుట.

వ్రీహి బీజ న్యాయము : ధాన్యపుగింజలోని పైపొట్టు, తొక్క, తవుడు, రేణు వులు తీసినపిదప బియ్యపుగింజ బయలుపడినట్లు రజస్తమోగుణములు తొలఁగిఁచినపిదప నిర్మలమైన సత్త్వగుణము బయలుపడునట్టి విధము.

శంకూత్పాటిత దంష్ట్రోరగ న్యాయము : కోఱలు పెఱికిన త్రాచుపలె సహా యులు నశింపఁగా మిగిలిన శత్రువనుట.

శకునిగ్రాహకగతి న్యాయము : పిట్టలను బట్టువాఁడు కాలిచప్పుడు చేయక మెల్లగాఁ బోయి యురులు మున్నగు సాధనములచేఁ బట్టుకొను రీతి.

శకునిసూత్ర న్యాయము : పక్షియు, దానిని బంధించే వలయు భిన్నములైనట్లు జీవుఁడు, ఈశ్వరుఁడు భిన్నులనుట.

శతపత్రశత న్యాయము : నూలు పద్మముల నొక దొంతిగానుంచి యొక దబ్బన ముతో బొడిచినపుడు దబ్బనము ఒక యాకు తరువాత మఱియొక యాకునకు గ్రుచ్చుకొనుచు బోయినను సూక్ష్మకాలములో గ్రుచ్చుకొనుటచే ఒకయాకునందు వలెనే దగినట్లు కన్పడు రీతి.

శతపత్ర శాతన న్యాయము : చూ. పై.

శతేఽంచాత న్యాయము : వ్యాపక సంఖ్యయగు నూటియందు వ్యాప్యసంఖ్యయగు ఏబది ఇమిడియుండిన విధము. (సముద్రమున నదీసమూహమును, సర్వవ్యాపకుఁడగు పరబ్రహ్మమునందు జగత్తంతయు అంతర్భూతమై యున్నట్లు.)

శరపురుషీయ న్యాయము : ఒక విలుకాఁడు బాణమును విడుచుటయు, దైవవశమున నాతఁడే యా బాణముచే హతుఁడగుటయు తట్టుంచిన విధము.

శర్కరోన్మజ్జనీయ న్యాయము : ఱాయి విసరుటయు, నీటినుండి మనుష్యుఁడు లేచుటచే నతనికిఁ దగులుటయు నొకే కాలమున జరిగిన రీతి.

శలభ న్యాయము : మిడత కాంతివంతమగు దీపమునందు ఫలభ్రాంతిచేఁ బోయి తన నాశనమును స్వయముగాఁ దెచ్చి పెట్టుకొన్న రీతి.

శల్యకవానాఖు న్యాయము : చుంచు పండుకొన్నవారిని మాత్రమే మెల్లగా కరచునట్లు, రాజు ప్రజలనుండి కష్టపెటకయే పన్నులు గ్రహించవలెననుట.

శవో ద్వర్తన న్యాయము : శవమునకు నలుగు పెటుటవలె నిష్ఫల ప్రయత్నము యొక్క రీతి.

శశవిషాణ న్యాయము : చెవుల పిల్లికిఁ గొమ్ములవలె నసంభవమనుట. (వంధ్యాపుత్ర న్యాయము వంటిది.)

శాఖా చంక్రమణ న్యాయము : కోఁతులు ఒక కొమ్మమీఁదనుండి మఱియొక కొమ్మమీఁదికి దూకునట్టి రీతి. (విషయస్థైర్యములేని యసమరుని యుపన్యాసధోరణి పై విధముగనే యుండును.)

శాఖా చంద్ర న్యాయము : ఆకాశమున చంద్రునిపై మేఘము నడచుచుండుటను చూచిన బాలకుఁడు భ్రాంతిచే చంద్రుఁడు నడచుచున్నాఁడని తలఁపఁగా నొకవృద్ధుఁడు వాని నొక చెట్టుక్రిందికిఁ దీసికొనిపోయి రెండు కొమ్మలమధ్యను స్థిరముగానున్న చంద్రుని జూపి వాని భ్రాంతిని నివారింపఁజేసిన విధము.

శిఖాకర్పూర న్యాయము : కర్పూరమున కంటుకొనిన దీపము కొండతడవు వెలిగి కొంతసేపటికి రెండును అదృశ్యమైన విధము.

శిరోవేష్టనేన నాసికాస్పర్శ న్యాయము : ముక్కును జూపు మనఁగా తల చుట్టు చేయిత్రిప్పి చూపించిన రీతి.

శిలాతప్త న్యాయము : తాతిపై చెక్కిన అక్షరము చెలుగక స్థిరముగా నిలిచి పోను రీతి.

శీతలా ప్రస్తర న్యాయము : చలువపలాతిని కొంచము పూజార్హమైన నిగ్రహ మును గాను, మఱికొందఱు పూజకులాయిగాను ఉపయోగింతురు. పూజ్యతా నిరసన భావనలు భావనలోనే ఉన్నవి కదా!

శుండాసూచీ న్యాయము : ఏనుఁగు తొండముతో మార్గమునఁ బడియున్న సూదిని సైతము తీయును.

శుక నకులికా న్యాయము : నకులికావృత్తమునన్న సుకము భయకారణము లేకున్నను అస్థానికి దర్శనమునసే భీతిలునట్లు. (వాస్తవముగా కర్తృత్వాభోక్తృత్వ ములు, బంధమోక్షాదికము లాత్మకు లేకున్నను, తన కోరిక ననుసరించి కలుగుచున్న విధము.)

శుక్లాంబు బిందు న్యాయము : మృత్యువుచిప్పలో బడ్డ నీటిబిందును మృత్యు మగు నను రీతి. (ఆశ్రయముయొక్క గొప్పతనము ఆశ్రయికి సంభవించు ననుట.)

శుద్ధోద లవణ న్యాయము : మంచినీరు ఉప్పునీటివలె జీవేశ్వరులు భిన్నులనుట.

శుష్క తటాక మత్స్య న్యాయము : ఎండిపోయిన చెఱువునకు చేపలవలె. (వేదవాని యింటికి బందుగులు రారనుట.)

శుష్క స్తనీ కంచుక న్యాయము : శరీరపుష్టిగల యువతి యొకతె తన రవికెను శుష్కించిన స్తనములుగలదాని కీయఁగా ఆమె తనకు వదులగుటచేఁ దన్ను నిందించు కొనక పాడురవికె యింత వదులుగ నున్నదేమి? యన్న రీతి. (శుష్కస్తనికిఁ గంచుక ధారణము సౌందర్యకారణముగాక వికారహేతు వగు ననుట.)

శుష్కేష్టి న్యాయము : యాగప్రయోగమున నివుణత పొందఁదలఁచిన శిష్యుఁడు నిజమైన హోమాదులులేకయే కృత్రిమ సాధనములతో యాగప్రయోగము చేయునట్టి విధము.

శూకర వాటికా న్యాయము : పంది తోటలో ప్రవేశించినప్పటికిని పండ్లు వూవులు ముట్టక ఆచ్చటఉండే అమేధ్యమును మాత్రమే తిను ననుట.

శూర్ప న్యాయము : చేట ఆను పనిమట్టు తపుడు, ఊక, చిరిబెడ్డలు నున్నగా వానిని వదలి బియ్యమును మాత్రమే నిలువచేసిన రీతి. (వ్యతి-చాలని న్యాయము.)

శృంగగ్రాహికా న్యాయము : ఒక గోవు యజమానుండు వచ్చి ము చూచుకొనున్న తన గోవును చూపుమని గొల్లవానినడుగగా వాడు చూపి కొమ్ములపట్టుకొని నుండు గోవులలో నుండి యీవలకుఁ గొనివచ్చిన విధము. (కొమ్ములు పట్టుకొనఁగా నే గాని మరి నుగుపట్టలు ప్రధానాంశమును గ్రహించినచో విషయమంతయు నవగాహనమైన విధము.)

శైలూషీ న్యాయము : నటి ఒక్కతెయైనా నాటకమున పెక్కు పాత్రలు ధరించి నటించు విధము.

శ్మశాన కుసుమ న్యాయము : వల్లకాటిలో నెంత మంచిపుష్పము పూసినను నిష్ప్రయోజన మనుట.

శ్మశానవైరాగ్య న్యాయము : జనుఁడు శ్మశానమునందు శవము తగులబడిపోవు చుండఁగా జగత్తంతయు మిథ్యయని వైరాగ్యమునుబూని యింటికి వచ్చినపిమ్మట పూర్వస్థితిగనే యుండుట.

శ్యామరక్త న్యాయము : బట్టకు శ్యామలవర్ణము పోయినచో ఎఱుపునంగు వచ్చుననుట. (అనగా గుణరహితమైన వస్తువు లేదన్నమాట.)

శ్యేనకపోతీయ న్యాయము : ఆకస్మికముగను, అప్రయత్నముగను సంభవించిన మేఘచ్ఛాయవలన జిక్కిన పావురముయొక్క దుర్భాగ్యము రీతి.

శ్యేనాధికరణ న్యాయము : పావురములు, కొంగలుమున్నగువానిపై వేగ నధికారమిచ్చినట్లు.

శ్రోత్రశృంగ న్యాయము : ముందువచ్చిన చెప్పులనన్ని వెనుకవచ్చిన కొనుక్కొను వాడి యన్నట్లు.

శ్వపిశున న్యాయము : గుణములలో, కుక్కరీతిలో, జ్ఞానేంద్రియములలో నొకటిగని, కుక్కకును ఎక్కువ తేడాలేదనుట.

శ్వపుచ్ఛనళిక న్యాయము : కుక్కతోకయొక్క వంకరను సరిచేయఁ జూచురీతి. (అవివేకమును సూచించు ప్రయత్న మనుట.)

శ్వశుష్కాస్థి న్యాయము : కుక్క మాంసశూన్యమై యెండియున్న ఎముకను బట్టుకొని నిష్ప్రయోజనముగా బండ్లపెంట నెత్తురు వచ్చుటకును గొఱుకుచుండే యుండు నట్లు.

శ్వశృగాలనిర్గచ్ఛోక్తి న్యాయము : కోడలు పొమ్మనిన భీతుఁడని అత్త పిలిచి 'ఓయీ! పొమ్మనుటకుఁగాని, బిచ్చము వేయుటకుఁగాని కోడలికి చూడ్కి లేదని చెప్పుచు ప్రస్తుతమునకు విత్యయము నిండుకొన్నవి గాన పొమ్మని చెప్పినరీతి.

శ్వ సభా న్యాయము : కుక్కలసభలో నొక కుక్క మొలుగగా తక్కిన కుక్కలును ఒకదానిపైబడి మఱియొకటి మొఱిగినట్లు.

శ్వాన పుచ్ఛ న్యాయము : చూ. శ్వ పుచ్ఛ న్యాయము.

శ్వాన మశక న్యాయము : బయట కుక్కచే భంగపడెడు మొసలి నీట నేనుగును సైతము (సానబలిమిచే) బంధించునట్లు.

శ్వాన మాంసాల న్యాయము : కుక్కకునుఁ బిల్లికిని గల స్వాభావిక వైరాను బంధమువొక్క విధము.

సంగ గుణ దోష న్యాయము : సహవాసముచే గుణదోషములు గల్గునట్లు.

సందంశ పతిత న్యాయము : ఇటు నటు కదల లేకుండునట్లు పట్టకొరుఁగో చిక్కిన విధము.

సంధి న్యాయము : నీచులు పోరును, సజ్జనులు సంధిని కోరుచుందురు. (పోరు నష్టము, పొందు లాభము గాన సంధి సర్వవిధముల మేలు అనుట.)

సక్తు న్యాయము : అన్నము మాని నిర్బలమగు పేలపిండి తిన్నట్లు. (అవివేకమును సూచించును.)

సచ్ఛిద్ర ఘటాంబు న్యాయము : చిల్లికుండలో పోసిన నీరువలె వ్యర్థ ప్రయత్నమువొక్క రీతి.

సన్న్యాసియోపా న్యాయము : సర్వసంగ పరిత్యాగము చేసినవానికి కొంతతో ప్రయోజనము లేదనుట.

సమవాయ సంబంధ న్యాయము : పటమునకు దంతువునకును గల వేఱుచేయ రాని సంబంధమువొక్క రీతి.

సముద్ర కిట్ట న్యాయము : చూ. అవినాభావ సంబంధ న్యాయము.

సముద్రమథన న్యాయము : మథనమువలనసంక్షోభమునొందినవాఁడు సముద్రుఁడు. ఫలభోక్తలు దేవతలు. కాఁబోరని పనికై చేసెడు ప్రయత్నమని అభిప్రాయాంతరము. తఱచినగాని గుణాగుణములు బయటపడవని భావాంతరము.

సముద్ర మధుబిందు న్యాయము : సముద్రమున వేసిన తేనెచుక్కచే సముద్రోదక మంతయు తియ్యనగునా ? యనుట.

సముద్ర వృష్టి న్యాయము : సమృద్ధిగా జలము గల సముద్రమున వర్షించుట నిష్ప్రయోజన మనుట.

సమూహాలంబన న్యాయము : ఒక వాక్యములోని ప్రత్యేకశబ్దములకు అన్వయము కుదురనియెడల శబ్దముల మొత్తముపై నన్వయము కుదురు ననుట.

సర్పఫణ న్యాయము : పాము ఎట్టి యాపదలయందైనను తనపడగ పైకెత్తి బుస్సుమనుచు ప్రజలను భయపెట్టి తప్పించుకొని పారిపోవు ననుట.

సర్వాపేక్ష న్యాయము : పెక్కు (శబ్దములకు, వ్యక్తులకు) సంబంధించిన విషయము (ప్రత్యేకశబ్దముల - వ్యక్తుల) వలన ప్రయోజనకారి కాదనుట.

సలిలాదిత్య న్యాయము : నీటియలలయందలి సూర్యుఁడు అనేకమైన సూర్యులుగా భాసిల్లునట్లు.

సాధు మైత్రీ న్యాయము : చూ. అపరాహచ్ఛాయా న్యాయము.

సింహ ఘంటా న్యాయము : సింహముమెడలో ఘంటకట్టు సామర్థ్య మెవరికి గలదు ?

సింహ మృగ న్యాయము : సింహమునకు లేడికని వైరము స్వభావ మనుట.

సింహ మేష న్యాయము: గొల్లవాఁడు సింగపుపిల్ల నొకదానిని తన గొఱ్ఱెలతో గలిపి పెంచుచుండఁగా అది గొఱ్ఱెల సహవాసముచే తాను కూడ ఒక రకము గొఱ్ఱెయే యనుకొని వానివలె గడ్డిని, ఆకులను తిని జీవించుట మొదలుపెట్టిన రీతి.

సింహావలోకన న్యాయము : సింహము తన యాహారమైన మృగమును వధించి శత్రువు లెవరైన చుట్టుపట్లనుండి తన యాహారమునకై వేచియున్నదియు, లేనిదియు దెలిసికొనుటకై, స్వభావముచే ముందు వెనుకలకుఁ జూచినట్లు. (ఒకేపదము వెనుకకు ముందునకు నన్వయించు రీతి.)

సింహీక్షీర న్యాయము : సింగము పాలు బంగారు గిన్నెలో మాత్రమే విరిగి పోకుండా ఉండుననుట. (గురూపదేశము శమదమాది సాధనసంపత్తిగల మంచి శిష్యునియందు మాత్రమే ఫలించు ననుట.)

సికతా కూప న్యాయము : ఇసుకనేలలో తీసిన బావియొక్క ఒడు ఎప్పటికప్పుడే నిలువక విరిగి పడిపోవుచుండునటు యుక్తిరహితమగు వాదము ఎన్నడును నిలువఁజాల దనుట.

సుందోపసుంద న్యాయము : అజేయులగు సుందోపసుందులు బ్రహ్మచే సృజింపఁబడిన తిలోత్తమ యను నప్సరసను బ్రేమించి పరస్పర నాశకారకులైనవిధము.

సుతజన్మ మృతి న్యాయము : ఒక దేవుని నమ్మగా నొకపుత్త్రు నిచ్చెను. మఱి యొక దేవుని నమ్మగా నాతఁడును పుత్త్రునిచ్చెనుగాని మొదటి దేవునకు గోపము వచ్చి తానిచ్చిన పుత్త్రుని జంపిన రీతి. ఒకే దేవుని నమ్మవలె ననుట.

సుధార్ద్ర హరిద్రా న్యాయము : సున్నముతో తడిపిన పసుపు ఎట్టిదబడునట్టి విధము.

సుప్తడింభ ముఖచుంబన న్యాయము : నిద్రించుచున్న శిశువు ముఖమును ముద్దుపెట్టుకొనుటవలె వ్యర్థమగుదాని విధము.

సుపేటికా స్థాపన న్యాయము : మంచి వస్తువులను ప్రాంతపెట్టెనుండి తీసి త్రొత్తపెట్టెలో నుంచినట్లు, తన బుద్ధిని అశాశ్వత పదార్థములనుండి తెప్పించి ఈశ్వరునియందు నెలకొల్పుకొనునట్టి విధము.

సుప్తబుద్ధ న్యాయము : నిద్రించి లేచినవాడు నిద్రకుఁ బూర్వముండెడు సమస్త విషయజ్ఞానమును నిద్రలో మఱచి, పిమ్మట పొందిన విధము.

సుభగా భిక్షుక న్యాయము : ఒక సుందరి, మఱియొక సన్యాసి కీరిరువురు తమ్ము జంపుటకు వచ్చినవానికలన భీతిల్లి, మార్గస్థు నొకనిని శరణుపొందగా నతఁడు తన శక్తివంతను వినియోగపఱచి వారిరువురను రక్షించెను. కాని తనకు శక్యముగాని సందర్భమున సుందరిని రక్షించి సన్న్యాసిని శత్రువునకు విడిచెను. (ఇందు రక్షకుని ఇచ్ఛయే కారణము.)

సుమ సౌరభ న్యాయము : పుష్పమునువిడిచి పరిమళముగాని, పరిమళమును విడిచి పుష్పముగాని ఉండదనుట. (సమవాయ సంబంధము.)

సువర్ణ న్యాయము : బంగారమును కాల్చి సుత్తెతో కొట్టి సాగదీసి ముక్కలుచేసి తిరిగి తిరిగి కాల్చుచున్నకొలది కాంతి హెచ్చుచునే ఉండుననుట.

సూకర వాటికా న్యాయము : పంది పూలతోటలో జొచ్చినట్లు. (దానికి బురదపైనున్న ప్రేమ చేనియందు నుండదు.)

సూచీ కటాహ న్యాయము : నూదిని, గాబును జేయమని చెప్పఁగా నూదిని జేసి, పెద్దదియగు గాబున కాలస్యము చేసిన పనివాని విధము.

సూచీముఖ న్యాయము : చలికాలములో కొన్ని కోతులు అగ్నికణము లనుకొని కొన్ని గురివెందగింజలు ప్రోగుచేసి చుట్టును కూర్చుండి ఊదఁజొచ్చినవిగాని చలి పోలేదు సరిగదా నూచీముఖమను పక్షిచే నేలిచేయబడినవి.

సూచీ శతపత్ర న్యాయము : చూ. శతపత్ర పత్రశత న్యాయము.

సూర్యాస్త న్యాయము : సూర్యుఁడు అస్తమించఁగానే జారచోరాదులు బయలుదేఱునట్లు రాజు చనిపోయినవెంటనే శత్రువులు వెలువడుదురనుట.

సూత్ర శాటక న్యాయము : నూలుతో బట్ట నేసెననగా నూలును బట్టగా నేసెననుట.

సైంధవోదక న్యాయము : సముద్రపు నీరు సూర్యరశ్మిచే నావిరిగ్గు మేఘ రూపము పొంది, వర్షించి ఏఱుగాపాఱి తిరిగి సముద్రములో కలియు ననుట.

సోపానారోహణ న్యాయము : మేడ మున్నగునవి ఎక్కఁదలచినవారు ఒక్కొక్క మెట్టు చొప్పున ఎక్కి పైకిఁబోవునట్లు ప్రాజ్ఞుఁడు క్రమక్రమముగా గమ్యస్థానమును బొందును.

సౌధ సోపాన న్యాయము : చీడీలన్నియు నెక్కకుండఁగనే ఒక్కసారిగా మేడ యెక్కుట కష్టమను రీతి.

సౌభరి న్యాయము : సౌభరి యను మహర్షి మాంధాతృ కన్యకలను ఏబదిమందిని బెండ్లాడి వారందఱియందును నొకేకాలమున విలాసక్రీడలయందు మగ్నుడైనట్లు. (పరమాత్మ యుపాధిభేదముచే సమస్తశరీరముల నాశ్రయించిన విధము.)

స్తనశల్య పరీక్షా న్యాయము : స్త్రీల స్తనములయందు ఎన్నెన్ని ఎముకలున్నవి? అవి ఎంతెంత యున్నవి? అను అవివేక పరీక్షయొక్క విధము.

స్థవిర లగుడ న్యాయము : ముసలివానిచే విసరఁబడిన దండము సరిగా లక్ష్యమును జేరక పైగా సమీపమున నున్నవారిలో నెవరికో యొకరికి తగులును.

స్థాలీ పులాక న్యాయము : ఒక్క మెతుకును బట్టి చూచి గిన్నెలోనియున్న మఱీ యుండునని యూహించు విధము.

స్థావర జంగమ విష న్యాయము : స్థావరవిషమగు వత్సనాభికి, జంగమవిషమగు సర్పవిషము నాశకమైనట్లు జంగమవిషమగు గరళమునకు స్థావర విషమగు వత్సనాభియు నాశకమైన విధము. (సమానబలముగలవానికి సరస్పర బాధ్య బాధక భావవివక్షయందు సుందోపసుంద న్యాయము ప్రవర్తించును. పూర్వాత్పర బలీయస్త్వ న్యాయమున మొదటి విషముకంటె రెండవ విషము బలవత్తరము కాఁగన మొదటి విష ముపశమింపఁజేయబడును.)

స్థూణా నిఖనన న్యాయము : స్తంభమును దృఢముగ నుండులాగున బాగుగా గుదించి నాటిన విధము.

స్థూలారుంధతీ న్యాయము : మిక్కిలిచిన్నదైన యరుంధతీ నక్షత్రమును జూపుటకు దాని సమీపమునందలి పెద్దనక్షత్రము నానవాలుగాఁ జూపునట్టి విధము.

స్నేహదీప న్యాయము : చము రున్నంతవఱకే దీపము వెలుగు ననుట.

స్ఫటిక లౌహిత్య న్యాయము : జపాకుసుమ సంబంధమువలన స్ఫటిక మారక్తిమను బొంది తదభావమున స్వస్వరూపమైన శ్వేతత్వముతో భాసిల్లెడు రీతి.

స్రోతో నిమ్న న్యాయము : నీరు పల్లమునకే పోవు ననుట.

స్వకుచ మర్దన న్యాయము : కామపీడితయగు యువతి తన స్తనములను తానే మర్దించుకొనిన విధము. (ఇది ఆత్మస్తుతి చేసుకొనువారిపట్ల ప్రయోగింపఁబడును.)

స్వదీప చుంబన న్యాయము : తన దీపమేయని ముద్దు పెట్టు కొనఁగా మాత్రమాసములు తెగ గాలినవట.

స్వప్న వ్యాఘ్ర న్యాయము : కలలో భయపెట్టిన పెద్దపులి కల మగియఁగనే కనఁబడని రీతి.

స్వభావ సిద్ధ న్యాయము : ఎంత అరగఁదీసినను గంధపుచెక్క తన సుగంధమును వీడనట్లు - ఎంత కొల్చినను బంగారము వన్నె తఱుగనట్లు వస్తువులు ఎన్నఁడు తమ స్వాభావిక గుణములను విడువవనుట.

స్వామిభృత్య న్యాయము : ప్రభువునకు భటునకుగల సేవ్య సేవక సంబంధము, పోష్య పోషకభావము మొదలగువాని రీతి.

స్వేదజ నిమిత్త శాటక త్యాగ న్యాయము : నల్లులు పట్టినవని కట్టుకొన్న శాటిని విడిచిపెట్టిన వానివలె వికమయొక్క విధము.

హంస కాక న్యాయము : రూపమునందును, చూపునందును, నడకయందును హంసతో సాటివచ్చువది హంసయే గాని కొంగ కాదనుట.

హంస క్షీర న్యాయము : హంస క్షీర నీర మిశ్రితమగు ద్రవములోఁ దన యిచ్చ వచ్చినపాలను గ్రహించి నీటిని వదలినట్లు. (ఇట్టి నేర్పు హంసకు మాత్రమే గలదు.)

హంసపద న్యాయము : కొన్ని అక్షరములుగాని, పదములుగాని, వాక్యములుగాని వ్రాతమూలమునఁ జేర్చఁబడవలసినపుడు హంసపాదాకృతి గల సున్నితమైన గుర్తునుంచునట్టి విధము.

హంస బక న్యాయము : కొంగలలో హంస యున్నచో దాని వేషప్రతిష్ఠలు గాన్పింపవను రీతి. (అన్నియుఁ దెలఁగనే యుండుటచే మందలో గలిసిపోవునేకాని ఎన్నికలోనికి రాదనుట.)

హస్తామలక న్యాయము : ఆరచేతియుండలి యుసిరిక కాయవలె సులభగ్రాహ్యమైనదాని రీతి.

హస్తి పద న్యాయము : ఏనుఁగు అడుగులలో అన్ని జంతువుల యడుగులు నిమిడినట్లు.

హస్తిమశక న్యాయము : ఏనుఁగునకును, దోమకును ఆకార గౌరవాదులయి గల తారతమ్యముయొక్క రీతి.

హేరంబ నరసింహ న్యాయము : ఏనుఁగు మనుష్యుఁడు కలసి విఘ్నేశ్వరుఁడు గను, సింహము మనుష్యుఁడు కలసి నరసింహమూర్తిగను నయిన విధము.

హ్రద నక్ర న్యాయము : మడుగుచే మొసలియు, మొసలిచే మడుగును రక్షింపఁబడిన విధము. (మొసలియున్న మడుగు నెవ్వరు చొరరు. మడుగున నున్నంతి కాలము మొసలి నెవ్వరు జయింపజాల రనుట.)

విద్యార్థికల్పతరువు

ద్వితీయ సంపుటము

సుభాషితములు

అంకమారుహ్య సుప్తంహి హత్వా కిం నామ పౌరుషమ్ ?

ఒడిలో నిద్రించేవాణ్ణి, నమ్మినవాణ్ణి చంపడం పౌరుషం కాదు.

అంగార శ్శత ధౌతేన మలినత్వం న ముంచతి.

నూరుసార్లు కడిగినా బొగ్గు నలుపు వీడదు.

అంగారసదృశీ నారీ, ఘృతకుంభసమః ఘమాన్.

ఆడుది నిప్పుకణిక - మగవాడు నేతికుండ.

అంతఃప్రచ్ఛన్న పాపానాం శాస్తా వైవస్వతో యమః.

రహస్యంలో చేసిన పాపాలకు యముఁడే శాసకుఁడు.

అంతస్సారవిహీనానా ముపదేశో న రుచ్యతే.

అక్షరజ్ఞానంలేని మొద్దువారికి హితబోధ రుచింపదు.

అంత్యాదపి పరం ధర్మం, స్త్రీరత్నం దుష్కులా దపి.

మంచిమాటను, మంచికన్యను తక్కువవానినుండియు గ్రహించాలి.

అంధస్య దీపో బధిరస్య గీతం, మూర్ఖస్య కిం ధర్మకథాప్రసంగః?

గ్రుడ్డికి దివ్వె, చెవిటికి పాట, మొఱకుకు మంచిమాట దండుగ.

అంధస్యేవాంధలగ్నస్య వినిపాతః పదేపదే.

గ్రుడ్డివాని సాయం తీసికొన్న గ్రుడ్డివాని కడుగడుగునా పతనమే.

అకర్తవ్య మకర్తవ్యం ప్రాణైః కంఠగతైరపి.

ఎంతటి ప్రాణాపాయస్థితి కలిగినా కానిపని చేయరాదు.

అక్రోధేన జయేత్ క్రోధం, గర్వంతు వినయేన చ.

ఓరిమిచే కోపమును, అడఁకువచే గర్వమును అడఁచుము.

అక్షరాణి పరీక్ష్యంతా మంబరాడంబరేణ కిమ్?

అంబర (బట్ట) పరీక్ష కాదు; చేయవలసినది అక్షర (చదువు) పరీక్ష.

అకాలమేఘవ ద్విత్త మకస్మా దేతి యాతిచ.

డబ్బు అకాలపు మబ్బువలె అకస్మాత్తుగా వస్తుంది. పోతుంది.

అకృత్యం మన్యతే కృత్యం స్త్రీవాక్యప్రేరితో నరః.

స్త్రీల పలుకులు వినేవాడు చెడ్డనుకూడా మంచిగానే తలుస్తాడు.

అక్షోభ్యతైవ మహతాం మహత్త్వస్య చ లక్షణమ్.

నిర్లిప్తతయే గొప్పవారి ఘనతకు చిహ్నము.

అచక్షు ర్విషయం దుర్గం న ప్రపద్యేత కర్హిచిత్.

కానరాని పొద, గుహ అనువానియందు ప్రవేశింపవద్దు.

అచింత్యం శీలగుప్తానాం చరితం కులయోషితామ్.

కులకాంతల రహస్యచరిత్రను విమర్శింపరాదు.

అచిరాంశు విలాసచంచలా నను లక్ష్మీఃఫల మానుషంగికమ్.

లక్ష్మీకటాక్షం మెఱుగుడుపురుగుల వెలుగువలె చంచలము.

అజాగల స్తనస్యేవ తస్య జన్మ నిరర్థకమ్.

పురుషార్థాలు కోరనివాని పుట్టుక మేకమెడ చన్ను వంటిది.

అజరామరవ త్ప్రాజ్ఞో విద్యా మర్థంచ సాధయేత్.

ముదిమి, చావు లేనివానిలాగు విద్యను, ధనాన్ని గడించాలి.

అజల్ప న్నహసం స్తన్మనా భుంజీత.

పలుకక, నవ్వక, పరాకులేక భుజించు.

అజవ చ్చర్వణం కుర్యా ద్గజవ త్స్నాన మాచరేత్.

మేకవలె నెమరువేస్తూ తినాలి. ఏనుగువలె ఎక్కువసేపు స్నానమాడాలి.

అజానతో హఠా త్కుర్వ న్ప్రజ్ఞామానీ వినశ్యతి.

ప్రతిభగలవాడనని గర్వించి త్వరపడి పనిచేసేవాడు నశిస్తాడు.

అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి.

తెలియనివాడు, శ్రద్ధలేనివాడు, సందేహచిత్తుడు తప్పక నశిస్తారు.

అజ్ఞాతకులశీలస్య వాసో దేయో న కస్యచిత్.

కులశీలాలు ఎఱుగనిదే ఎవ్వరికిని చోటియ్యరాదు.

అతిదానా ద్బలి ర్బద్ధ స్సర్వ మత్యంతగర్హ్యతమ్.

ఎక్కువ దానగుణంచేత బలిబద్ధుడు కావడం చూస్తే మితిమీరడం చేటు అని తోచక మానదు.

అతిపరిచయా దవజ్ఞా సంతతగమనా దనాదరో భవతి.

కాశీవాసియైనవరుడు కూపస్నానం చేయడంచూస్తే, ఎక్కువ పరిచయంచేత ఈసడింపు - ఎల్లప్పుడు రాకపోకలు సాగించడంవల్ల అనాదరం ఏర్పడుతుందని గుర్తుచేస్తోంది.

అతిభుక్తి రతీవో క్తా స్సద్యో ప్రాణాపహారిణీ.

మితిమీరిన కూడు, నూరుతిప్పిన వాడును వెంటనే ప్రాణం తీస్తుంది.

అత్యుచ్చ్రయ ప్రభవా పుణ్యాపాపై రిహైవ ఫలం భుజ్యతే.

ఎక్కువ పుణ్యపాపకర్మలు చేసేవాడు ఈ పుట్టువులోనే తమ కర్మఫల మనుభవిస్తారు.

అతితృష్ణా న కర్తవ్యా, తృష్ణాం నైవ పరిత్యజేత్.

పేరాస పొందరాదు. ఆశ బొత్తిగా విడువరాదు.

అతిలోభో న కర్తవ్య శ్చక్రం భ్రమతి మస్తకే.

కాలచక్రం తలపై తిరుగుచున్నది. కాన లోభం విడువు.

అతివినయం ధూర్త లక్షణమ్.

ముఖం పద్మదళాకారం, వాక్కు చందనశీతలం, మనస్సు కత్తెరతో సమానం, నక్క-వినయాలు ధూర్తుని లక్షణాలు.

అద్వారేణ చ నాతీయా ద్గ్రామం వా వేశ్మవా వృతమ్.

ద్వారం మూయబడ్డప్పుడు ఇంటికిగాని, ఊరికిగాని మాఱుత్రోవను పోరాదు.

అధనా ధన మిచ్ఛంతి, మానోహి మహతాం ధనమ్.

అల్పులు ధనాన్ని, మహాత్ములు మానధనాన్ని ఆశిస్తారు.

అనభ్యాసే విషం శాస్త్ర మజీర్ణే భోజనం విషమ్.

అలవాటులేని చదువు, అరగలేని కూడు విషతుల్యాలు.

అధర్మ మనృతంచైవ దూరా త్ర్యాజ్యో వివర్జయేత్.

అవినీతిని, కల్లమాటలను పూర్తిగా విడిచిపెట్టాలి.

అధేనుం ధేనుభవ్యేతి బ్రూయాత్.

గొడ్డుటావును నైతిమ కొనుమని పలకాలి.

అనవసరే యదుక్తం తచ్చ భవతి హాస్యాయ.
అక్కరలేనివేళ పలికేవన్ని పరిహాసానికే.

అనాదాయా వ్యయం కుర్వా న్నర శ్శీఘ్రం వినశ్యతి.
రాబడిలేక పెచ్చించువాడు త్వరలో చెడిపోతాడు.

అనాదాయా న్వయం త్యజేత్
రాబడి లేనివాడు (అప్పుచేసి) పెచ్చం చేయరాదు

అనాథప్రేత సంస్కారాత్ కోటియజ్ఞఫలం లభేత్.
దిక్కులేని శవానికి చేసే అంత్యసంస్కారం కోటియాగాలుచేసిన ఫలిత మిస్తుంది.

అనాయకా వినశ్యంతి, నశ్యంతి శిశునాయకాః.
నాయకుడులేనివి, బాలుడు నాయకుడుగలవి అను పనులు తప్పక చెడిపోతాయి.

అనారంభో మనుష్యాణాం ప్రథమం బుద్ధిలక్షణమ్.
ఆలోచింపని పనికి పూనకుండుటయే మానవుని బుద్ధికి చిహ్నం.

అనాశేయా నశోభంతే పండితా వనితా లతాః.
విద్వాంసులు, స్త్రీలు, తీగలు అండలేక శోభిల్లవు.

అనార్యై ర్న సంభాషేత.
నీచులతో క్షణకాలమైనా మాటలాడరాదు.

అనాహూతోఽధ్వరం గచ్ఛేత్.
పిలువకపోయినా యాగానికి పోవలెను.

అనియుక్తోఽపి బ్రూయా ద్యదీచ్ఛే త్స్వామినో హితమ్.
స్వామి మంచికోరేవాడు తనను అడుగకున్నా సలహా చెప్పవలసిందే.

అనుకూలేఽపి కలత్రే నీచః పరదారలంపటో భవతి.
భార్య అనుకూలవతియైనా నీచుడు పరస్త్రీలనే కోరును.

అనురాగాంధమనసాం విచారసహా కుతః?
కామాంధులకు మంచిచెడ్డలు విచారించే శక్తి చాలదు.

అనురాగోఽనురాగేణ ప్రత్యేష్టవ్యః.
ప్రతివ్యక్తి ప్రేమించి ప్రేమింప బడాలి.

అనేకశాస్త్రం బహువేదితవ్యమ్
అల్పశ్చ కాలో బహవశ్చ విఘ్నాః.
చదువదగిన శాస్త్రములు పెక్కులు. కాలము అల్పము. ఆడ్డంకులు అనేకములు.

అన్నము బ్రహ్మ, దబోవిష్ణు, ర్భోక్తా దేవో మహేశ్వరః.
అన్నము బ్రహ్మస్వరూపము. దీనిని విష్ణుస్వరూపము, భోక్త మహేశ్వర స్వరూప మనుకొని ధ్యానించినచో భక్తులగుదురు తెలుసుకొనుము.

అన్యథా చింతితం కార్యం, దైవ మన్యత్ర చింతయేత్.
తానొకటి తలంచిన దైవము వేరొకటి తలపోయించును.

అన్యస్మా ల్లబ్ధమేవో నీచ: ప్రాప్నోతి నమస్సహో భవతి.
అల్పునకు దయచి వచ్చినచో మాలిన్యమును అంటించుకొనును.

అన్యాయేనోపార్జితం ధనం దశవర్షాణి తిష్ఠతి.
అక్రమంగా సంపాదించిన సొమ్ము పది సంవత్సరములు మాత్రముండి, పిమ్మట సమూలముగా నశిస్తుంది.

అపరాధానురూపం హి దండం ధారయతే నృపః విముంచతి.
తప్పుచేసినవాడు పడవలసిన శిక్షనుబట్టియే రాజు విడుదలచేయును.

అపవాదో నీచ సేవా నిష్ఠురం నిర్ధనత్వం చ మూలకాని.
నిందలకు నీచసేవ, నిష్ఠురము, దరిద్రము మూలకారణములు.

అపాయేషు మనశ్చిత్రం కో హి విశ్వసనీయతాం.
విపత్తులలో మనస్సు ఎవరిని నమ్మవలెనో తెలియకుండును.

అపి ధన్యాన్తరే స్థాప్యం కిం నిధౌ గతయామునే ?
ఆయువు చెల్లినవానికి ధన్యంతరి వచ్చి ప్రత్యక్షమైనను లాభము లేదు.

అపి స్వర్ణమయీ లంకా మమ రోచతి లక్ష్మణ.
లేమి వచ్చినప్పుడు తన శరీరమున బుట్టిన సంపదయే తన్నువిడిచి వెళ్లుమండగా అలబిడ్డలమాట వేఱుగా చెప్పవలెనా ?

అపుత్రస్య గతిర్నాస్తి స్వర్గో నైవచ నైవచ.
పుత్రులు లేనివానికి స్వర్గాది సద్గతులు లేవు. లేవు. సుమ్మాటికి లేవు.

అపృష్టోపి శుభం బ్రూయా దపృష్టోపి హితం వదేత్.
అడుగకపోయినా మంగళవాక్యాలు, హితవచనాలు పలకాలి.

అభ్యున్నతపదారూఢ: పూజ్యా నైవ వామమానయేత్.
ఎంత గొప్పపదవి వచ్చినా పెద్దలను మాత్రం తిరస్కరించరాదు.

అప్రాప్యం నామ నేహాస్తి ధీరస్య వ్యవసాయినః.
ప్రయత్నించని కృషిచేయువానికి ఈలోకంలో పొందరానిది లేదు.

అప్రియస్యచ పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః.
నిర్మొగమాటముగా మంచి చెప్పేవాడు, వినేవాడు దొరకడు.

అప్రియాణ్యపి కుర్వాణో యః ప్రియుః ప్రియఏవ సః.
ఇష్టు డెన్ని కొనిపనులు చేసినా ఇష్టుడే.

అభద్రం భద్ర మితి బ్రూయాత్.
అశుభమైనా మంగళమగుగాక అని పలకాలి.

అభద్రం భద్రంవా విధిలిఖిత మున్మూలయతి కః?
మంగళమేకాని అమంగళమేకాని బ్రహ్మవ్రాత నెవ్వడును చెఱపలేడు.

అభిమానవిహీనానాం కిం ధనేన? కి మాయుషా?
ఆత్మగౌరవం లోపించినవారికి ధనమున్నను ఆయువున్నను దండుగే.

అభ్యర్థనాభంగభయేన సాధు
ర్మాధ్యస్థ్య మిష్టే ష్వవలంబతేఽర్థే.
ఉత్తముడు ఫలింపదని తోచినపుడు తన కోరికను నెల్లడింపడు.

అద్భి ర్గాత్రాణి శుధ్యంతి, మన స్సత్యేన శుధ్యతి.
జలముచే దేహం, సత్యంచే మానసం పరిశుద్ధ మవుతుంది.

అభ్యాసానుసారిణీ విద్యా, బుద్ధిః కర్మానుసారిణీ.
సాధనమువట్టి చదువు, కర్మమువట్టి బుద్ధి అనుసరిస్తుంది.

అభ్యాసా ద్ధార్యతే విద్యా, కులం శీలేన ధార్యతే.
సాధనవల్ల చదువు, శీలముచేత కులము వన్నె కెక్కుతుంది.

అమితగుణోఽపి పదార్థో దోషేణైకేన నింద్యతో భవతి.
ఎన్నిగుణాలుగల పదార్థమైనా ఒక్కదోషంచేత దూష్యమౌతుంది.

అయం నిజః పరో వేతి గణనా లఘుచేతసామ్.
ఇతడు నావాడా, పరాయివాడా అను లెక్క అల్పబుద్ధులకు మాత్రమే.

అయం స్వభావ స్సతా మేవ యత్పర
శ్రమాపనోదప్రవణం మహాత్మనామ్.
పరులకష్టాలలో ఆదుకోవడం గొప్పవారి స్వభావం.

అయిఖలు విషమః పురాకృతానాం
భవతిహి జంతుషు కర్మణాం విపాకః.
పూర్వజన్మలో చేసికొన్న చెడ్డకర్మల ఫలం కడగండ్లరూపంగా ఎదురౌతుంది.

అరక్షితం తిష్ఠతి దైవరక్షితం సురక్షితం దైవహతం వినశ్యతి.
దైవరక్ష ఉంటే నీకు కాపుదల ఉన్నట్లే. ఎంతగా కాపాడినా దైవబలం లేనిది నశించితీరుతుంది.

అరసిక జన సంభాషణతో రసికజనై స్సహ వరం కలహః.
మొఱకులతో ముచ్చట్లకంటె సరసులతో వాగ్వాదం మేలు.

అరసికేషు కవిత్వ నివేదనం శిరసి మాలిఖ మాలిఖ మాలిఖ.
ఓ బ్రహ్మదేవా ! రసికులు కానివారిసమక్షాన నా కవిత నివేదించుకొనే కర్మ మొగాన వ్రాయబోకు.

అర్కే చే న్మధు విందేత కిమర్థం పర్వతం వ్రజేత్ ?
తేనెపట్టు దగ్గఱనే (జిల్లేడు మీదనే) దొరకుచో గుట్టలకు పోనేల ?

అర్థతః పురుషో నారీ యా నారీ సార్థతః పుమాన్.
ద్రవ్యంలేని పురుషుడు స్త్రీతో సమానం. ద్రవ్యంగల స్త్రీ మగవానితో సమానం.

అర్థనాశం మనస్తాపం మతిమా న్న ప్రకాశయేత్.
ద్రవ్యనాశం, మనస్తాపం వెల్లడించుకోవడం తెలివికాదు.

అర్థభారవతీ వాణీ భజతే కామపి శ్రియమ్.
అర్థగౌరవంగల వాక్కు మిక్కిలి శోభిస్తుంది.

అర్థ మనర్థం భావయ నిత్యం నాస్తి తత స్సుఖలేశ స్సత్యమ్.
ద్రవ్యంవల్ల సుఖం లేదు సరిగదా హానికూడ.

అర్థస్య పురుషో దాసః పురుషస్య నకిశ్చన.
ధనానికి దాసులేగాని నరునకు దాసులు లేరు.

అర్థాతురాణాం న గురు ర్న బంధుః
కామాతురాణాం న భయం న లజ్జా.
అర్థాతురులకు గురువూ - చుట్టమూ లేడు. కాముకులకు జంకూ గొంకూ లేదు.

అర్థాతురో న గణయ త్యపకర్షదోషమ్.
ద్రవ్యం కోరేవాడు ఎంతటి అవమానాన్నైనా సహిస్తాడు.

అర్థానా మార్జనం కార్యం వర్ధనం రక్షణం తథా.
డబ్బు గడించుట, పెంచుట, రక్షించుట తప్పని పని.

అర్థార్థీ జీవలోకోఽయం శ్మశానమపి సేవతే.
ఈ సమాజం పైసాకోసం శ్మశానాన్నైనా సేవిస్తుంది.

అర్థా హాసం త్యుచిత దాన విహీన లుబ్ధమ్.
సంపదలు దాన శీలంలేని లోభిని చూచి పకపక నవ్వుతాయి.

అర్థో హి కన్యా పరకీయ ఏవ.
కన్య ఎప్పటికైనా పరుని సొత్తే.

అర్థో హి లోకే పురుషస్య బంధుః.
ఈ లోకంలో మానవునకు డబ్బుకన్న చుట్టం లేదు.

అర్ధో ఘటో ఘోష ముపైతి నూనం.
సగము నీరుగల కుండకు చప్పుడు ఎక్కువ.

అలక్ష్మీ దోషయు క్తాన్న క్తం తు దధి వర్జితమ్.
రాత్రులు పెరుగు సేవించుట దరిద్రహేతువు.

అలసస్య కుతో విద్యా? అవిద్యస్య కుతో ధనమ్?
సోమరికి చదువెక్కడిది? చదువనివానికి ధన మెక్కడిది?

అలాభే న విషాదీ స్యా ల్లాభాయైవ న హర్ష యేత్.
నష్టం వచ్చెనని దిగులు, లాభించెనని హర్షం పొందరాదు.

అలి రనుసరతి పరిమలం, లక్ష్మీ రనుసరతి నయగుణా సమృద్ధమ్.
తుమ్మెద పరిమళాన్ని, లక్ష్మి నైతికప్రవర్తనాన్ని అనుసరిస్తుంది.

అల్పవిద్యో మహాగర్వీ కురూపీ బహుచేష్టితః.
తక్కువ చదివినవానికి గర్వము, కురూపికి చేష్టలు ఎక్కువ.

అల్పాక్షర రమణీయం యః కథయతి స ఖలు వాగ్మీ.
కొక్కున అక్షరాలలో తన యభిమతాన్ని వెల్లడించేవాడే వక్త.

అవర్షణం చాప్యతివర్షణంచ దేవో న జానాతి కుతో మనుష్యః?
అనావృష్టి, అతివృష్టి దేవుడే ఎఱుగడను మనుష్యునిమాట ఏమి?

అవశ్యం భావినో భావా భవంతి మహతా మపి.
మహాత్ములకైనా కొన్నవి కాకమానవు. (శివునకు దిగంబరత్వం, వెన్నునకు కేవ కాయక్లేశం తప్పలేదుగదా!)

అవశ్య మనుభో క్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్.
పూర్వజన్మమున చేసికొన్న శుభాశుభ కర్మలఫలము అనుభవింపక తీరదు.

అవసరచితం సర్వం సుభాషితత్వం ప్రయా త్యసూ క్త మపి.
బాగులేకపోయినా అక్కడలో పల్కినదంతా మంచిమాటే అవుతుంది.

అనివీతా రిపు శ్చాబ్ధ్యా స్పృత్వా శ్నస్త్ర రపండితః.
అడ్డుపడలేని ఆలు, చదువురాలేని కొడుకు శత్రువులు.

అవ్యవస్థిత చిత్తస్య ప్రసాదో2పి భయంకరః.
చపలచిత్తుల అనుగ్రహం కూడా భయకారణమే అనుకోవలసి

అశక్త స్సతతం సాధుః కురూపాచ పతివ్రతా.
అశక్తుడు సాధువు, కురూపి పతివ్రత.

అగత్యో2హం గృహారంభే శక్తో2హం గృహభంజనే.
ఇల్లు కట్టించలేనుగాని తగలబెట్టగలను.

అశోసితాత్మాతు తం రాజా స్నేన స్యాపోషతి కిల్బిషమ్.
శిక్షించక విడిచిన రాజు పాపంలోనికి చొచ్చి మునిగిపోతాడు.

అహన్యహే సహో కిల్యాణం వ్యసనే యో న ముహ్యతి.
వ్యసనాలకు లోబడనివాడు నిండునూరేళ్లు పొందుతాడు.

అశ్వత్థం మందవారేచ సముద్రం పర్వణి స్పృశేత్.
శనివారంనాడు రావిచెట్టును, పర్వంనాడు సముద్రాన్ని తాకవచ్చు.

అశ్వత్థ సాగరా సేవ్యా న స్పర్శస్తు కదాచన.
రావిచెట్టును, సముద్రాన్ని సర్వదా సేవించాలి – తాకరాదు.

అసంభావ్యం నవక్తవ్యం ప్రత్యక్షమపి దర్శితమ్.
కళ్లారా చూచినా అసంభవాల నెన్నడు చెప్పరాదు.

అసంతోషస్య నాస్త్యంతః తుష్టిస్తు పరమం సుఖమ్.
అసంతృప్తికి హద్దు లేదు. కాబట్టి తృప్తిపడడమే సుఖం.

అశ్వమేధ సహస్రాద్ధి సత్యమేవ విశిష్యతే.
వేయి అశ్వమేధాలకన్న ఒక్క సత్యం గొప్పది.

అసంతుష్టా ద్విజా నష్టా – సంతుష్టాశ్చ మహీభుజః.
తృప్తిలేని బ్రాహ్మణులు, తృప్తిపొందిన రాజులు నశిస్తారు.

అసతీ భవతి సలజ్జా, క్షీరం నీరంచ శీతలం భవతి.
సిగ్గుపోయిన స్త్రీ జారిణి అవుతుంది – ఉప్పునీరు చల్లగా ఉంటుంది.

అసన్మైత్రీ హి దోషాయ కూలచ్ఛాయేవ సేవితా.
దుర్జనమైత్రి నీడకై ఒడ్డుదిగుడును హెచ్చరించడం లాంటిది.

అసాధుం సాధునా జయేత్.

చెడ్డవాణ్ణి మంచితనంచేతనే జయించాలి.

అసహాయస్సమర్థోఽపి కార్యాంతం నాధిగచ్ఛతి.

ఒంటిగాడు సమర్థుడైనా కార్యసిద్ధిపొందజాలడు.

అసారే ఖలు సంసారే సారం శ్వశురమందిరమ్.

సారంలేని సంసారమందు అత్తవారిల్లుమాత్రమే సారవంతమైనది. (లేకుంటే శివుడు హిమాలయమందు, విష్ణువు సముద్రమందు ఎందుకు శయనిస్తారు?)

అస్త్రం మస్త్రేణ శామ్యతి.

అస్త్రశక్తి అస్త్రంచేతనే శాంతిస్తుంది.

అస్థిరం దారపుత్రాది ధర్మకీర్తీ ద్వయం స్థిరమ్.

ఆలు బిడ్డలు స్థిరులు కారు. ధర్మ కీర్తులే స్థిరములు.

అహింసయాచ దీక్షాయు రితి ప్రాసూ ర్మనీషిణః.

అహింసచే దీర్ఘాయువు కలుగుతుందని బుద్ధిమంతుల నిశ్చయం.

అహం కరోమీతి వృథాభిమాన

స్స్వకర్మసూత్రగ్రథితో హి లోకః.

జను లెల్లరు తమ కర్మ సూత్రముచే కట్టుబడియుందురు. నేనే కర్తననుకొనుట బుద్ధి లోపము.

అహో! దుర్జనసంసర్గా న్మానహానిః పదేపదే.

దుష్ట సంపర్కంవల్ల నరునకు అడుగడుగునా పరాభవాలే. (లోహసంపర్కంచేతనే కదా అగ్నికి సమ్మెటపెట్లు.)

అహోను ! కష్టం సతతం ప్రవాస

స్తతోఽతికష్టః పరగేహవాసః.

పరదేశవాసమే కష్టం. పరగృహవాసం కష్టాతికష్టం.

అహోను ! సదృశీ వృత్తిః తులాకోటేః ఖలస్య చ.

కొస్తతేడాకే త్రాసుదండెకొన, దుష్టుడు ఉన్నతికి, అధోగతికి పోతూ తమ తేలిక తనాన్ని వెల్లడించుకొంటారు.

అహో ! ప్రకృతి సాదృశ్యం శ్లేష్మణో దుర్జనస్య చ.

శ్లేష్మానికి దుష్టునికి, ప్రకృతిలో సాదృశ్యం కనపడుతుంది. (మధురపదార్థాలకు ప్రతీపం – కటువస్తువులకు అశాంతి.)

అహో! మహా త్వం మహాత్రా నుభూత్వా
విప్ల్లిత్వాలేఖ్సి సుగోపకాయ.

మహాత్ములు కిడుగండ్లలో చిక్కినా పరోపకారబుద్ధి వీడరు. (సింహము దాహపుపోట చిక్కినప్పటికిని ఇంతలో కొంతలో సహాయము చేస్తాడు.)

ఆకారేణ్ణవ చతుర్ణా స్వరక్షయుక్తి సూచయేత్.

నిపుణులు ఆకారము చూచి ఎంతటివారి హృదయాంతరాళము గ్రహిస్తారు.

ఆ తోషితోఽసి సుజనో న మనా స్వ్యనాచ్ఛ్రయమే.

ఓరులచే దూషింపబడుచున్నా మనుజుడు తిన్నగా పలుకుట.

అచార్యా వన్న హాని స్యాన్నీ చ్చారూపీ స సంశయః.

ఆచార్యుడు కేవలము కీడుచేయువాడు. సందేహములేదు.

అజన్మసిద్ధం కౌటిల్యం ఖలస్యచ హాలస్యచ.

దుష్టునికి, వానరునికి పుట్టుకతో వచ్చినదే.

అజ్ఞా గురూణాం హ్యవిచారణీయా.

గురువుల ఆజ్ఞ విధిగా చేయదగినదే. (స్త్రీని చంపడం నృశంసమని తెలిసియు శ్రీరాముడు విశ్వామిత్రుని ఆజ్ఞచే తాటకను చంపాడు.)

ఆత్మచ్ఛిద్రం న పశ్యంతి పరచ్ఛిద్రానుసారిణః.

పరులతప్పులు వెదకేవాడు తనతప్పులు చూడడెపుడు.

ఆత్మనః ప్రతికూలాని పరేషాం న సమాచరేత్.

నీకు ఇష్టం కానిదాన్ని ఇతరులకు నవహరించకుండు.

ఆత్మనో ముఖదోషేణ బధ్యంతే శుకసారికాః

చిలుకలు, గోరింకలు వాని వాగ్దోషంచేతనే బంధింపబడుతున్నాయి. [మూనధారణం (ధ్యానవిశేషం) వల్ల కొంగకు బంధనదోషంలేదు. పైగా స్వకార్య సాధకత్వ్ము కూడా సిద్ధించింది.]

ఆత్మ ప్రశంసా మరణం, పరనిందా చ తత్సమః.

ఆత్మస్తుతి, పరనింద చావుతో సమానం.

ఆత్మవ త్సర్వభూతాని, పరద్రవ్యాణిలోష్టవత్
... ... యః పశ్యతి స పండితః.

సర్వజీవులను తనవలెను, పరద్రవ్యమును మట్టిగడ్డవలెను చూచేవాడే బుద్ధిమంతుడు.

ఆత్మశక్తి సమం కోపం కుర్వాణో న వినశ్యతి.

తన శక్తిసమానంగా కోపం చేసేవాడు చెడ్డవాడు కాడు.

ఆత్మానమభిసమీక్ష్య భుంజీత సమ్యక్.
తన ఆరోగ్యానికి సరిపడే పదార్థాలను తినాలి.

ఆత్మానం సతతం రక్షేద్దారైరపి ధనైరపి.
ఆలుబిడ్డలు, ద్రవ్యము అనువానిచే తన్ను కాపాడుకొంటూ ఉండాలి.

ఆదదీత న శూద్రోఽపి శుల్కం సుహృతరం దదత్.
శూద్రుడు సైతం వరునివద్ద కన్యాశుల్కం గ్రహింపరాదు.

ఆదదీత యతో జ్ఞానం తం పూర్వ మభివాదయేత్.
జ్ఞానదాతయైన గురునకు ముందుగా మ్రొక్కాలి.

ఆపత్సు మిత్రం జానీయాత్, యుద్ధే శూర మృణే శుచిమ్.
ఆపదలందు మిత్రుని, యుద్ధమునందు శూరుని, అప్పుపట్ల నిజాయితీ వెల్లడించే శుచిర్భూతుని తెలిసికో నగును.

ఆపత్స్వవహి మహతాం శక్తి రభివ్యజ్యతే న సంపత్సు.
ఆపదలందే గొప్పవారిసమర్థత వెల్లడి యౌతుంది. సంపదలందు కాదు.

ఆపదర్థే ధనం రక్షేద్దారా నపి ధనైరపి.
ఆపదలకై ద్రవ్యం కూడబెట్టాలి. దానిచే ఆలుబిడ్డలను రక్షించుకోవాలి.

ఆపద్యపి సతీవృత్తం కిం ముంచంతి కులస్త్రియః ?
కులకాంతలు ఆపదలువచ్చినా తమ పాతివ్రత్యం విడువరు.

ఆపన్నికష పాషాణే నరో జానాతి సారతామ్.
తన కష్టాలనే గీటు రాతియందు నరుడు తన చుట్టాలు, స్నేహితులు మొదలగు వారి సారమును తెలిసికోగలడు.

ఆపరితోషా ద్విదుషాం న సాధు మన్యే ప్రయోగవిజ్ఞానమ్,
పండితులం మెచ్చుకొనేవఱకు గ్రంథరచనాపాటవం నాకున్నదని తలపను.

ఆమోదో నహి కస్తూర్యా శ్శపథేన నివార్యతే.
వొట్టెలోపెట్టి మూతవేసినా, వద్దని తిట్టినా కస్తూరి పరిమళింపక మానదు గదా !

ఆయాతః ప్రవాహాः కేన వార్యతే ?
వచ్చిన వఱద నెవ్వ రాపగలరు ?

ఆయుష్కామేన వక్తవ్యం నజాతు పరదోషితి.
ఆయుపు కోరేవాడు పరకాంతలపొత్తు కోరగాడు.

ఆరభంతేఽల్ప మేనాజ్ఞాః కామం వ్యగ్రా భవంతిచ.

మందబుద్ధులు మొదలుపెట్టేని చిన్నపనుల్లోనా హెచ్చుగా తొట్రుపడతారు.

ఆరభ్యతే నఖలు విఘ్నభయేన నీచైః.

ఆటంకాలు కల్గుతాయని నీచులు పనులే మొదలుపెట్టరు.

ఆరోగ్యం భాస్కరా దిచ్ఛే చ్ఛియ మిచ్ఛే చ్ఛుతాశనాత్.

ఆరోగ్యానికై సూర్యుణ్ణి, సంపదకై అగ్నిని పూజించాలి.

ఆర్ద్రపాదస్తు భుంజీత, నార్ద్రపాదస్తు సంవిశేత్.

తడిపాదాలతో భుజించాలి, నిద్రపరాగు.

ఆలస్యంహి మనుష్యాణాం శరీరిస్థో మహారిపుః.

సోమరితనం మనుష్యులకు శరీరంలో దాగిఉన్న గొప్ప శత్రువు. (కొన్నిసీమతో సాటి చుట్టం లేదు.)

ఆలస్యా దమృతం విషమ్.

ఆలస్యంచేస్తే అమృతమే విషమౌతుంది.

ఆశా తురంగ మారుహ్య నిత్యం ధావంతి యాచకాః.

ఆశ అనే గుర్రమెక్కి కూరకో, ఉప్పుగల్లుకో నిత్యము యాచకులు వీధి వీధికి పరుగిడుతూంటారు.

ఆశాయా యే దాసా స్తే దాసా స్సర్వలోకస్య

ఆశకు దాసులైనవారు అందఱికీ దాసులే.

ఆశా యేషాం దాసీ తేషాం దాసాయతే లోకః.

ఆశ ఎవ్వరికి దాసియో వారికి లోకమంతా దాస్యం చేస్తుంది.

ఆశాశా పరమం దుఃఖం నిరాశా పరమం సుఖం.

దురాశ దుఃఖానికి చేటు. నిరాశయే సుఖదాయకము.

ఆశ్రయవశేన సంతతం గురుతా లఘుతాచ జాయతే జంతోః.

ఆశ్రయాన్నిబట్టి జీవికి గురుత్వము, లఘుత్వము ఏర్పడుతుంది. ఏనుగులు వింధ్యాద్రిపై కొండలవరె ఉంటాయి. అద్దంలో అల్పంగా కొనవస్తాయి.

ఆశ్చర్య మేత త్ఫలు చందనస్య
పరోపకారాయ సతాం విభూతయః.

మూలమందు వ్రాచులు, శాఖలయందు కోతులు, శిఖరమందు పక్షులు, పూలయందు తేటులు ఆశ్రయించి చందనవృక్ష సంపదల నసుభవిస్తూన్నాయంటే, సజ్జనుల సంపదలు పరోపకృతికే అని గుర్తించవచ్చును కదా!

ఆస్థా స్వాస్థ్యే యది స్యాతాం
నేధయా కిం ప్రయోజనమ్?

కోరిక, ఆరోగ్యము కలిగియున్నచో మెదడు లేకున్నను పరవాలేదు. (ఆది లేనియెడల మెదడున్నను ప్రయోజనములేదు.)

ఆహారే వ్యవహారే చ త్యక్తలజ్జ స్సుఖీ భవేత్.

ఆహారంలోను, వ్యవహారంలోను సిగ్గువిడిచినవాడు సుఖిస్తాడు.

ఆహారో ద్విగుణః స్త్రీణాం బుద్ధి స్తాసాం చతుర్గుణా.

స్త్రీలకు ఆహారం రెండు రెట్లు, బుద్ధి నాల్గు రెట్లు.

ఇంద్రోఽపి లఘుతాం యాతి స్వయం ప్రఖ్యాపితైర్గుణైః.

ఆత్మస్తుతివల్ల ఇంద్రుడైనా చులకన అవుతాడు.

ఇతో భ్రష్ట స్తతో భ్రష్టః.

ఇటు అటు కూడా చెడినవాడు రెంటికిం జెడిన రేవడు.

ఈర్ష్యా వివేక పరిపంథినీ.

అసూయ వివేకానికి వైరి.

ఈశ్వరేచ దరిద్రేచ మృత్యోస్సర్వత్ర తుల్యతా.

ప్రభువైనా, పేదయైనా చావు తప్పదు.

ఉత్తమం స్వార్జితం విత్తం, మధ్యమం పితృ రార్జితమ్.

స్వార్జితము సుఖమునిడు, పూర్వార్జిత విత్తంబు కొంతవఱకు సుఖంబు.

ఉత్తమా హ్యేతి నామా ఖ్యాతాః పితృ ఖ్యాతాశ్చ మధ్యమాః.

తమంత తామే పేరు తెచ్చుకొనేవారు ఉత్తములు. తండ్రినిబట్టి పేరొందేవారు మధ్యములు. మేనమామవల్ల అధములు. మామవల్ల అధమాధములు.

ఉత్తమే తృణకోప స్స్యా న్మధ్యమే భ్రుటిరా ద్భయమ్.

ఉత్తమునియందు తృణకోపం, మధ్యమునియందు రెండు గడియలు కోపముంటుంది.

ఉత్తమోఽప్యధమస్య స్యా ద్యాచ్ఞానమ్రకరః క్వచిత్.

విష్ణువంతవాడు సైతం కాస్తుభాది రత్నాలకోసం మనుష్యునిపద్ద చేయి చాచవలసి వచ్చింది.

ఉత్తీర్ణే తు నదీపారే నౌకాయాః కిం ప్రయోజనమ్?

ఈదు దాటాక నావతో ఏమి ప్రయోజనం? (ఓడ దిగేవఱకు ఓడ మల్లయ్య - ఓడ దిగాక బోడిమల్లయ్య.)

ఉత్పథం ప్రతిపన్నస్య పరిత్యాగో విధీయతే.
తప్పుదారిని పోయేవాణ్ణి విడుచుటే ధర్మం.

ఉత్పద్యంతే విలీయంతే దరిద్రాణాం మనోరథాః.
పేదల కోరికలు పుట్టుతూ నశిస్తూ ఉంటాయి.

ఉదఙ్ముఖః ప్రాఙ్ముఖో వా వపనం కారయేత్సుధీః.
బుద్ధిమంతు డగువాడు తూర్పు లేక ఉత్తరదిక్కు మొగమై కూర్చుండి క్షురకర్మ చేయించుకోవాలి.

ఉదయే సవితా రక్తో రక్తశ్చాస్తమయే తథా.
సూర్యుడు ఉదయవేళ, అస్తమయవేళ రక్తుడు గానే ఉంటాడు.

ఉదారస్య తృణం విత్తం నిస్పృహస్య తృణం జగత్.
దాతకు ద్రవ్యం, విరక్తునకు జగత్తు గడ్డిపోచతో సమానం.

ఉద్ధరే దాత్మనాత్మానం నాత్మాన మవసాదయేత్.
తన్నుతా నుద్ధరించుకోవాలి, చెఱచుకోరాదు.

ఉద్యమేన హి సిద్ధ్యంతి కార్యాణి న మనోరథైః.
కోరికలచే కార్యాలు సిద్ధింపవు. యత్నాలు చేయాలి.

ఉద్యోగః పురుష లక్షణమ్
కృషిచేయడం పురుషుని లక్షణం.

ఉద్యోగినః కరాలంబం కరోతి కమలాలయా.
ఉద్యోగికి చేయూత నిస్తుంది లక్ష్మి. (సోమరికి చేయూత నిస్తుంది పెద్దమ్మ.)

ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీః.
నిత్యము కృషిచేస్తూండే పురుషశ్రేష్ఠుణ్ణి సిరి వరిస్తుంది. (దైవమే ఫలించేది. విద్యా పౌరుషాలు ఫలింపవని కుడిచి కూర్చుండరాదు.)

ఉపకారపర స్స్వభావత స్సతతం సర్వజనస్య సజ్జనః.
సత్పురుషు డెల్లరకు ఎల్లప్పుడు ఉపకారాలు చేస్తాడు. ఆతని స్వభావ మట్టిది.

ఉపకారిషు య స్సాధు స్సాధుత్వే తస్య కో గుణః?
ఉపకారికి ప్రత్యుపకారం చేయడ మొక గుణం కాదు. అపకారికైనా నెప మెన్నక ఉపకారం చేయడమే గుణం.

ఉపకృతిరేవ ఖలానాం దోషస్య గరీయసః భవతి హేతుః.
దుష్టులవల్ల ఉపకారం పొందినా కష్టాలకే హేతువౌతుంది.

ఉపకృతి సాహసికతయా, క్షతి మపి గణయంతి నో గుణినః.

మహాత్ములు పరోపకారదీక్షలో పడి తమ నాశమునైనా లెక్కించరు.

ఉపకృత్య భవంతి దూరతః పరతః ప్రత్యుపకార శంకయా.

ఉత్తములు పరోపకారంచేసి ప్రత్యుపకారం పొందకుండుటకై దూరంగా తొలగి పోతారు.

ఉపదేశోహి మూర్ఖాణాం ప్రకోపాయ న శాంతయే.

మూర్ఖులకు చేసే ఉపదేశం కోపానికే కాని శాంతికి కాదు.

ఉపానద్గూఢపాదస్య నను చర్మాస్తృతైవ భూః.

చెప్పు కాలివానికి నేలంతా చర్మమయమే.

ఉపానహౌ చ వాసశ్చ ధృతమన్యైర్న ధారయేత్.

పరులు తాల్చిన పాదరక్షలను, బట్టను తాల్చరాదు.

ఉభే మూత్ర పురీషే తు దివా కుర్యా దుదఙ్ముఖః.

పగలు మలమూత్రాలను ఉత్తర దిక్కు మొగమై విడవాలి.

ఉష్ణ ముష్ణేన శీతలమ్.

వేడి వేడిచే చల్లబడుతుంది.

ఊర్జితం సజ్జనం దృష్ట్వా ద్వేష్టి నీచః పునః పునః.

మంచివాని వృద్ధినిచూచి నీచుడు మఱీమఱీ ద్వేషిస్తాడు (రాహువు పదునాను కళలతో కూడినప్పుడే చంద్రుణ్ణి మ్రింగజూస్తాడు.)

ఋణశేషం శత్రుశేష మగ్నే శ్శేషం న శేషయేత్.

అప్పు, అరి, అగ్ని అను వానిని మిగల్చరాదు.

ఋణానుబంధ రూపేణ పశు పత్నీ సుతాలయాః.

పశువులు, పెండ్లాము, కొడుకు, ఇల్లు అనునవి ఋణసంబంధమువల్ల ఏర్పడినవి.

ఏక ఏవ న భుంజీయా ద్యదీచ్ఛే చ్ఛుభ మాత్మనః.

శ్రేయస్సు కోరుకొనేవాడు తోడులేక ఒంటిగా భుజింపరాదు.

ఏక ఏవహి శేషోఽయం ధరణీధరణక్షమః.

ఆప్పలను దినే పాము లెన్నైనా ఉంటాయి. భూమిని వెన్నున బెట్టుకొని మోసే సమర్థత ఒక్క శేషసర్పానికే కదా!

ఏకా క్రియా ద్వ్యర్థకరీ.

ఒక పనికి రెండు ప్రయోజనాలు.

ఏకః పథా న గంతవ్యం న సుప్తిం బాహ్యమందిరే.

ఒంటిగా దారిని పోరాదు. ముంగిలివాకిట నిద్రింపరాదు.

ఏకః పాపాని కురుతే ఫలం భుంక్తే మహాజనః.

పాపాలు చేసే దొక్కడే; ఫల మనుభవించేది సమాజం.

ఏకరాత్రం వసేద్గ్రామే నగరే పంచరాత్రకమ్.

సన్న్యాసి గ్రామంలో ఒకరోజు, పట్టణంలో అయిదు రాత్రులు ఉండవచ్చు.

ఏకశ్చంద్రో జగచ్చక్షుర్నక్షత్రైః కింప్రయోజనమ్ ?

చంద్రు డొక్కడే అయినా ప్రపంచానికి కన్నులాగు ప్రకాశిస్తాడు. నక్షత్రాలు ఎన్ని ఉంటే నేమి లాభం ?

ఏకస్య కర్మ సంపీక్ష్య కరోత్యన్యోఽపి గర్హితమ్.

ఒకడు చేసిన పని చెడ్డదైనా దాన్నే అనుకరిస్తాడు జనుడు.

ఏకామిషాభిలాషో హి బీజం వైర మహాతరోః.

ఇరువుగ కొక్క మాంసఖండంమీద (తిలోత్తమపై) కలిగిన కోరిక ద్వేషమనే మహావృక్షానికి (సుందోపసుందుల పగకు) విత్తనమైనది.

ఏకేనాపి సుపుత్త్రేణ సింహీ స్వపితి నిర్భయమ్.

మంచి కొడుకును కన్న సింహం సుఖంగా నిద్రిస్తుంది. (పది పిల్లలను గన్నా గాడిదకు బరువుమోత తప్పదుగదా !)

ఏకోఽపి గుణవాన్పుత్త్రో నిర్గుణైః కిం శతైరపి ?

మంచికొడు కొక్కడే చాలు. గుణహీనులు నూర్గురుండి ఏమి లాభం ?

ఏతి జీవంత మానందో నరం వర్షశతా దపి.

నరుడు జీవించియుంటే నూటేండ్లకైనా సుఖాలు పొందుతాడు.

ఓదకాంత మనువ్రజేత్.

నీటిపట్టువఱకు చుట్టాన్ని సాగనంపాలి.

ఔదాసీన్య మభీప్స్యతామ్.

తటస్థభావం నేర్చుకోవాలి.

కః కాలః ? కో ధర్మః ?

ఏ కాలమో ? ఏ ధర్మమో ?

కః ప్రాజ్ఞో వాంఛతి స్నేహం వేశ్యాసు సికతాసుచ ?

వెలయాండ్రయందు, ఇసుకయందు స్నేహం (చెలిమి, తైలం) ఉంటుందని తెలివైనవాడెన్నడు తలచడు.

కఠినోఽపి జనో యాతి సాధుసంగేన మార్దవమ్

చంద్రకాంతపుఱాలు చంద్రకిరణాల సంపర్కంచేత ద్రవిస్తాయి. కఠినుడు సజ్జన సాంగత్యంవల్ల మెత్తనివాడౌతాడు.

న్యాసకృత్యం ఖలు నామ కష్టమ్.

ఆడుసంతతికి తండ్రియై మనడం మహాకష్టం కదా!

కపిత్థం సర్వదా పథ్యం, కదలీ న కదాచన

వెలగ ఎల్లప్పుడు పథ్యవస్తువే. అరటి ఎప్పుడూ కాదు.

కర్తవ్యోఽప్యాశ్రయ శ్శ్రేయాన్ ఫలం భాగ్యానుసారతః.

ఆశ్రయ మెంత గొప్పదైనా ఫలం వాని అదృష్టాన్నిబట్టే.

కపి రపిచ కాపి శాయన మదమత్తో వృశ్చికేన సందష్టః

అపిచ పిశాచగ్రస్తః కిం బ్రూమో వైకృతం తస్య!

అసలే కోతి. కల్లుత్రాగి పిచ్చెక్కి ఉన్నది. అటుపై తేలుకుట్టినది. పిదప పిశాచ మావహించినది. దాని వికారాలు ఏమని చెప్పేది?

కర్మణా బధ్యతే జంతు ర్విద్యయాచ ప్రముచ్యతే.

జీవుడు కర్మచే బద్ధుడు, బ్రహ్మజ్ఞానముచే ముక్తుడు ఔతాడు.

కర్మణా బధ్యతే బుద్ధి ర్న బుద్ధ్యా కర్మ బధ్యతే.

కర్మచే బుద్ధి బంధింపబడును. బుద్ధిచే కర్మ బంధింపబడదు.

కర్మణి వ్యజ్యతే ప్రజ్ఞా, స్వస్థే కోనా న పండితః.

మాటలలో అంతా పండితులే, చేతలలో ఎవ్వడూ కాడు.

కర్మణ్యే వాధికార స్తే మా ఫలేషు కదాచన.

పనులు చేయుటలోనే నీ పెత్తనం; ఫలితంలో నీ యిష్టం పనిచేయదు.

కర్మాయత్తం ఫలం పుంసాం బుద్ధిః కర్మానుసారిణీ.

పురుషుని ఫలము, బుద్ధి వాని కర్మనుబట్టే నడుస్తాయి.

కలాసీమా కావ్యం సకలగుణసీమా వితరణమ్.

కళకు హద్దు కావ్యరచనము, గుణాలకు హద్దు దానశీలము.

కళ్యాణవచనం బ్రూయా దపృష్టోఽపి హితో జనః.

అడుగకున్నా ఇష్టుడగువాడు మంగళవాక్యాలు పలకాలి.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కిమాషధైః క్లిశ్యసి మూఢ ! దుర్మతే !
నిరాయమం కృష్ణరసాయనం పిబ.

ఆవర్యం ఉణించే [illegible] మందులు ఏల సేవిస్తావు? భవరోగం కుదిరే టందుకు శ్రీకృష్ణరసాయనం త్రాగు.

కిం వా సరేణ బహునా పరిజల్పితేన ?
సంసర్గ ఏవ మహతాం మహతే ఫలాయ.

చేయిమాట చేల? గొప్పవారితోడి చెలిమి గొప్ప ఫలాల నిస్తుంది. సముద్రతీరాన మొలచిన చెట్టుచుట్టూ రత్నాలు పాదుగా ఏర్పడతాయి.

కిం వా సహ తన్నపి చారణీయం
వాసః ప్రధానం ఖలు యోగ్యతాయాః.

బట్టలో ఏమున్నది? అని తేలికగా తీసివేయకు. యోగ్యతకు వస్త్రమే ముఖ్యసాధనం. పీతాంబరుణ్ణిచూచి తన కూరుకు లక్ష్మి నిచ్చాడు, చర్మాంబరునకు విషమిచ్చాడు సముద్రుడు.

కిం కులేన విశాలేన శీలమీ వాత్ర కారణమ్.

కులం గొప్పదైతే [illegible] లేదు. శీలమే కావలసినది. (పరిమళించే పూలలో పురుగులు పుట్టడం లేదా?)

కుంజరం శతహస్తేషు దుర్జనం దూరతస్త్యజేత్.

ఏన్గును నూరు బారలలోను, దుష్టుణ్ణి దూరానను విడిచిపెట్టు.

కుగేహినీం ప్రాప్య గృహే కుతస్సుఖం ?
కుశిష్య మధ్యాపయతః కుతో యశః ?

కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా భవతి న.

చెడ్డతొడుగు కిందివస్త్రాలని, చెడ్డబిడ్డ ఎక్కడో ఉండొచ్చు.

కదర్యస్య కుతో జాతా సన్మానం వా కుతో వధూ !

పుట్టుగుణాన్ని బట్టివుంటుంది చేష్టలు కొలవబడతాయి. ఇచ్చేగుణం లేని పురుషుడికి భార్య కూడా - మరణాన్నిమించి శిక్షిస్తాడు.

కుమిత్రాదపి కుత్రాపి సుఖాదాప్యధికం సుతాత్ .

చెడు మిత్రుడని, చెడ్డ కొడుకుకంటె సుఖాన్ని కలిగించు.

కనక పుష్ప మయీం లతాం ప్రకటయంతి ఫలం న తు

ఈ జగమంతటిని ఆనందింపచేసే పుష్పాన్ని చేసే లతకు ఫలం లేకపోవడం

కుదార్యా వ్యవహారేషు కుశలా సుతరాం స్త్రీయ మన్యతే.

పురోహితులను గౌరవిస్తూ, స్త్రీలలో ఉన్నట్లు.

కుధర్మస్య జీవనా కాంక్షిణీ మీప్సితార్థం నయోగ.

పుణ్యకర్మలు చేస్తూ వాటి ఫలాన్ని ప్రతీక్షించని యోగం.

కృతే ప్రతికృతిం కుర్యా ద్ధింసితే ప్రతిహింసితం.

క్రియకు, ప్రతిక్రియ, హింసకు ప్రతిహింస చేయవచ్చు.

కృతికర్మాపి యో న్యస్త శిల్పతోలా ధృతిస్మృతి.

మూరుళ్ళకు కర్మాలన్నీ కర్మిష్ఠులకు భోగమునే ఇవ్వగలవు.

కృతిక్రియాభ్యాం ప్రథమే ద్వయం తే వ్యాప్యస్య ప్రథమా చాపి కృత్యా.

బుద్ధిమంతులు భోగము జీవితమును చేసే యజ్ఞకర్మలను ముగించుటకొఱకై మృత్యుదేవతను ప్రియమును తృప్తిగా నివేదించుము.

కృతే సంభావ్య పతిం, ప్రేతాయాం స్వస్యా మేవ చ

ద్వాపరే త్వాత్మ మాదాయ, నిత్యా పతిత కర్మణా.

కృతయుగంలో మాట్లాడినంతనే కృతయుగంలో పతిని పొందుతారు, త్రేతాయుగంలో వానిని కోరడంచేత, ద్వాపరయుగంలో వాని అన్నం తినడంచేత, కలియుగమందు బ్రహ్మ మొదలగు పతిత్వాలు చేయడంచేత మానవుడు పతిని పొందుతాడు.

కృపణా స్వ్వవధూ సంగం న కరోతి భయా దివా.

లోభివాడు తనకు కొడుకు పుట్టి సొమ్మును హరిస్తాడేమో అనే భయంచే తన పెండ్లాము తో కూడుటకే మానివేస్తాడు.

క్రుద్ధన్తం న ప్రతిక్రుద్ధ్యే ద్వాకృష్టః కుశలం వదేత్.

తనకుపైన ప్రతీకారం చేయకు; చేరబిలిచి మేలు మడుగు.

కృపయిహీనో నాస్తి ముమ్ముక్షుం చయతో నాస్తి పాపకం.

కృపలేనివల్ల వేదబోధకం, జపంవల్ల పాపం తొలగిపోతుంది.

కృతే నాశ్యే కిం సుహృద్భిస్తప్తేన ?

కార్యము మునిగినపిమ్మట సుహృద్భావచింతనం ఎందులకు ?

(చేరువనుండి అంటి నిర్లక్ష్యంచేసేవారి స్వభావలక్షణం. సాటివలసినసమయమోసముద్రం. యుద్ధాన కోతులసాయంతో రావణాసురుని జయించాలని ఒంటిగా శ్రీరామచంద్రుడు.)

కేచిత్ ప్రజ్ఞావతోహీన కేచిన్నష్టే ర్ధనాకితాః.

ఎగ్గంచే కొందరు, చెడ్డవారిచే కొందరు చేయుపబడతారు.

కేచి దజ్ఞానతో నష్టా కేచిన్నష్టాః ప్రమాదతః.

అజ్ఞానంచేత కొందరు, ప్రమాదంచేత కొందరు చెడతారు.

కోజానాతి జనో జనార్దన మనోవృత్తిం నదా కీదృశీ

ఈశ్వరసంకల్పం ఎప్పుడు, ఎట్లా ఉంటుందో ఎవరి కెలుక ?

కోనామాయాని వడం లోకే వంచయే పండితం పూరుతః ?

అన్నంపుట్టనోటికి అంగిస్తే ప్రాణిస్తే కి నరిం ఎంతపనిచేస్తాడు. మూఢుడా కాస్త లోనం పూనేటప్పటికి బాధేలనలాగా మైమ మన్నెపైతం లియ్యతియ్యని పలుకులు పలకడంలేదా

కోఽసౌ భాతీతో విశ్వాసస్య హృతి కాసాంధచేతసః !

కామాంధుల సుందరులలో ఎంచి చెప్పిన విచారాన్ని తాను ది ?

కోవా దుర్జనవాసుచాసు పతితః క్షేమేణ యాతః సుమాన్.

నుండగీండ్రవలలో చిక్కి ఎన్నడూ క్షేమంగా బయట పడడు.

కోనా శాస్త్రే సమభ్యస్తో భవతి విధివశా ద్బాధినీ కర్మరేఖా.

పాండవులు పుత్రులు మంచులు, సత్యప్రతిజ్ఞులు, శ్రీకృష్ణుని ఆశ్రయం కలవాడుకూడా. అయినా కష్టములపాలుకావడం, విగ్రహపాలు తాల్చి బిచ్చమెత్తుకోవడం తప్పలేదు. దైవవిధిని దాటి చరించగల సమర్థు డెవ్వడూ లేడుకదా !

కోప స్సత్పురుషాణాం తుల్య స్స్నేహేన నీచానాం.

సత్పురుషులతో వైరం, నీచులతోడి పొత్తు ఒక్కరూపు.

కౌపీన సంరక్షణార్థ మయం పటాటోపః.

గోచీగుడ్డను కాపాడుకోవడంకోసం ఖర్చు వాకిలి కట్టినవిధము.

క్రయ విక్రయ వేళాయాం కాచః కాచో మణి ర్మణిః.

రూపులో ఎక్కువభేదం లేకున్నా కొనగోలు అమ్మకాల్లో మాత్రం గాజుకు గాజు భళే. మణికి మణిధరే.

క్రియాసిద్ధి స్సత్వే భవతి మహతాం నోపకరణే.

గొప్పవారి కార్యసిద్ధికి వారిసత్వమే కారణం. ఈ వేషభాషలలో ఏముందదా!

క్రుద్ధైః సరుషయా వాచా పరుషాస్సహసా నరాః.

క్రోధం తలకెక్కిన వారు ఎంతటివారినైనా ఇలాగే అంటారు.

తుంటమో మందబుద్ధీనా వసుధాధిపో మిగుమెచ్చగా.

తనకువలె అందఱు పాండిత్యం, బుద్ధి ఉండాలని, కొందరు ఈ బుద్ధుల సేవాన్ని ఓర్పుతో మన్నించాలి.

క్షణశః కణశశ్చైవ విద్యామర్థంచ సాధయేత్.

ప్రతిక్షణము కణంకణం చొప్పున విద్యను, విత్తాన్ని సంపాదించాలి.

క్షతే ప్రహారా నిపతంతి

దెబ్బతగిలిన కాలికే దెబ్బ తగులుతుంది.

క్షమాబల మశక్తానాం శక్తానాం భూషణం క్షమా.

అశక్తులకు ఓర్పే బలము. సమర్థులకు ఓరిమియే భూషణం. ఓర్మిలేమి అనీకరణసాధనం.

క్షమా శత్రౌచ మిత్రేచ యతీనాం సైవ భూషణం.

శత్రునియెడ, మిత్రునియెడ చూపే ఓర్పు. యతులకు భూషణం.

క్షమా శత్రుం కరే యస్య దుర్జనః కిం కరిష్యతి ?

ఓర్పనే ఖడ్గం చేబట్టినవాణ్ణి దుష్టు డేమిచేయగలడు ?

క్షీరం జలం పాదిముచశ పిబంతి

తదేవ కృత్వా మధురం వమంతి.

పాలూ నీళ్ళనుముద్రోదకంత్రాగి తెయ్యనినీటిని వమిస్తాయి. అట్లే దుష్టుల చెడ్డ మాటలు విని, సుజనులు సూక్తులు పల్కుతారు.

క్షీపే చ్వాక్యశరా న్మోచా న్మహారుష్య విమస్యతాన్.

చంతకోపం వచ్చినా విమర్యాదలే వాక్యాలు పలుకరాదు. రాజసభలో దుర్యోధనుని పరుషవాక్యాలం కారణంగా కురుకులక్షయం చేసికై చాడు భీముడు.

క్షీప్ర మక్రియమాణస్య కాలః పిబతి సంపదః.

పని లోందరగా ముగింపనిచో కాలమే నీరులను వారిస్తుంది.

క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి.

పుణ్యం సరించాక తిరిగి మర్త్యలోకానికి వస్తారు.

క్షుధాతురాణాం న రుచి ర్న పక్వం
చింతాతురాణాం న సుఖం న నిద్రా.

క్షుధితునకు రుచి పచి లెరియదు. దుఃఖితునకు సుఖము, నిద్ర యుండదు.

క్షేత్రభూతా స్మృతా నారీ – బీజభూత స్స్మృతః పుమాన్.

స్త్రీ క్షేత్రము – పురుషుడు బీజము.

క్షౌరం భూతే రతం చర్మే వర్జనేచ్ఛు జిజీవిషుః.

జీవితాశకలవాడు చతుర్దశినాడు క్షౌరం, అమావాస్యనాడు సంగమం విడిచిపెట్టాలి.

ఖండితా వీవ శోభంతే పీనాధర పయోధరాః.

కూరుడు, స్త్రీలపెదపులు, చన్నులు ఖండితములైనప్పుడే శోభిస్తాయి.

ఖలః కావ్యేషు సాధూనాం శ్రవణాయ ప్రవర్తతే.

దుష్టుడు సజ్జనులు వ్రాసిన కావ్యాన్ని వినడానికి పూనుకోవడం పరిశుద్ధాంతఃకరణ కలుగుటచేకాదు. ఎక్కడ తప్పులు పట్టు కొందునా? అనే విమర్శిత హృదయంతో.

క్లేశేన ఫలేన హి పున ర్నవతాం విధత్తే.

పడ్డ కష్టం ఫలించినప్పుడు శోభ కానవస్తోంది.

ఖలః కరోతి దుర్వృత్తం నూనం ఫలతి సాధుషు.

ఖలుడుచేసే చెడ్డపనుల ఫలితం సుజనులపై కానవస్తుంది.

ఖలసంగేఽపి నైష్ఠుర్యం కల్యాణం ప్రకృతేః కుతః.

మంచిశీలంకలవానికి దుర్జనసాంగత్యం కలిగినా, కాఠిన్య మబ్బదు. కోకిల కాకుల గుంపులో చెరిగినా, మాటలతియ్యదనానికి భంగంకలుగదు.

ఖాదన్నగచ్ఛామి హసన్న జల్పే
గతం న శోచామి కృతం న మన్యే.

తింటూ నడవను. నవ్వుతూ మాట్లాడను, గతానికి దగవను. చేసినదాన్ని తలచను.

గంగాహీనో హతో దేశో విద్యాహీనం కులం హతం.

నీరులేని ఊరు, చదువులేని కులం కష్టాలపాలు.

గండస్యోపరి స్ఫోట స్సంవృత్తః.

వుండుపై పొక్కు లేచినది.

గండూష జలమాత్రేణ కఫరీ ఫర్వరాయతే.

వుడిచెడునీళ్లు ఉన్నంతమాత్రాన చేప మిడిసిపడుతుంది.

గంతవ్యం గతమిత్యాహుర్గజముక్త కపిత్థవత్.
ఏనుగు తినివిడిచిన వెలగపండువలె పోనున్నసిరి తెలియకుండా తొలగిపోతుంది.

గచ్ఛత్పిపీలికాపంక్తి స్సముద్ర మధిగచ్ఛతి.
సాగిపోతూన్న చీమలబారు సముద్రాన్నైనా దాటుతుంది.

గజానాం పంకమగ్నానాం గజాఏవ ధురంధరాః
బురదలోకి గబడ్డ ఏనుగును లాగడానికి ఏనుగులే రావాలి.

గతానుగతికో లోకో నలోకః పారమార్థికః.
గొఱ్ఱెలమందలవలె ముందువారి ననుసరిస్తుందేగాని సమాజం పరమార్థమెఱుగదు.

గతే శోకో నకర్తవ్యో భవిష్యం నైవ చింతయేత్.
గతానికి వగవరాదు. ఆ గతానికై ఆలోచింపరాదు.

గర్భిణీ కుంజరాశ్వశైల హర్మ్యాధిరోహణం త్యజేత్.
చూలాలు ఏనుగు, గుఱ్ఱము, కొండ, మేడ అనువానిపై ఎక్కరాదు.

గర్భిణీ చతుర్థ షష్ఠాష్టమ మాసేషు యాత్రాం వర్జయేత్.
చూలాలు నాల్గు, ఆరు, ఎనిమిది మాసాలలో పయనించరాదు. ఒడలు విరుచుకొనుట, ఱాళ్ళతో పనిచేయుట, పగలు నిద్రించుట, కొప్పు విప్పుకొనుట, గొంతు కూర్చుండుట కూడదు.

ఖల స్సర్షప మాత్రాణి పరచ్ఛిద్రాణి పశ్యతి.
దుష్టుడు పరులతప్పులు ఆవగింజలంతైనా కానగలడు. తినతప్పులు తాటికాయలంతైనా కాన డేలకో?

ఖాద న్నగచ్ఛే దధ్వానం నచ హాసేన భాషణం.
తినుచు నడువరాదు. పెద్దగా నవ్వుచు మాట్లాడరాదు.

గజంహస్త సహస్రేషు దుష్టం దూరేణ వర్జయేత్.
ఏన్గునకు వేయిమూరలదూరమున నేగాని, దుష్టునకు కనుచూపుదూరాననే తొలగిపోవాలి.

గతశ్రీ ర్గణకాన్ ద్వేష్టి గతాయుశ్చ చికిత్సకాన్.
సిరి పోయేకాలానికి కరణంతోను, ఆయువు పోయేకాలానికి వైద్యునితోను ద్వేషం వస్తోంది.

గర్భిణీ వాంఛితం ధర్మం తస్యై దద్యా ద్యథోచితమ్.
గర్భవతియొక్క న్యాయమైనకోరిక తీర్చినట్లైతే చిరాయువుగల సంతతి జనిస్తుంది.

గవాం కోటిప్రదానేన భూమిహర్తా నశుద్ధ్యతి.
కోటి గోవులు దానంచేసినా భూమిదొంగ శుద్ధుడు కాజాలడు.

గాం ధయంతీం [illegible] నాచక్షతే.

దూడ పాలు కుడుచుచున్నదని యాజకునికి చెప్పరాదు.

గాత్రాణి శిథిలాయంతే తృష్ణైకా తరుణాయతే.

అవయవాలు బిగి తగ్గించి. ఆశ ఒక్కటే బలుస్తోంది.

[శిరసెల్ల తెల్లబాకెను, దరిమాలిన తృష్ణ యొకడె తరుణత బూనెన్.]

గుంజాఫల సమూకారా యోషితః కేన నిర్మితాః.

లోన వినపూరితంగాను, వెలుపలకు మనోహరంగాను కానవచ్చే గురివెంద గింజల వంటి ఆకారం గలవారినిగా స్త్రీలను బ్రహ్మదేవుడు సృజించినాడు.

గుణం పృచ్ఛస్వ మారూపం – శీలం పృచ్ఛస్వ మాకులమ్.

రూపంకాదు గుణమడుగు – కులంకాదు శీలమడుగు.

గుణవంతః క్లిశ్యంతే ప్రాయేణ భవంతి నిర్గుణాస్సుఖినః.

సామాన్యంగా గుణవంతులకే కష్టాలు – గుణహీనులకే సుఖాలు. బంధింపబడతాయి చిలకలు – స్వేచ్ఛగా సంచరిస్తాయి కాకులు,

గుణవంతం సహాయార్థే నిర్గుణోఽపి గుణీ భవేత్.

గుణవజ్జన సంసర్గా చ్ఛ్యాతి స్వల్పోఽపి గౌరవమ్.

పూలమాలవల్ల చాలానికి పరిమళ మబ్బినట్లు గుణవంతుల సాహాయంవల్ల అల్పుడును మన్నింపబడతాడు. (మేరుపర్వతం మీద ఉన్నంతనేపు కాకి బంగారువన్నెతో ప్రకాశిస్తుంది గదా.)

గుణాః పూజాస్థానం గుణిషు న చ లింగం న చ వయః.

గుణాలే పూజ్యతకు చోటు. గుణులయెడ స్త్రీపూ పురుషుడా అనిగాని, వృద్ధుడా బాలుడా అనిగాని పరీక్షించకు.

గుణాధికే పుంసి జనోనురజ్యతే–జనానురాగ ప్రభవాహి సంపదః.

జనులు గుణిని ప్రేమిస్తారు. జనానురాగమే సంపదలకు కారణం కదా?

గుణాగుణజ్ఞేషు గుణీ భవంతి తే నిర్గుణాం ప్రాప్య భవంతి దోషాః.

గుణాలు గుణవంతుని చేరి గుణవంతము లౌతాయి, గుణహీనుణ్ణి చేరి దోషాలవుతాయి. తియ్యని నదీ జలాలు సముద్రాన్ని చేరి ఉప్పనౌను కదా!

గుణా సర్వత్ర పూజ్యంతే పితృవంశో నిరర్థకః.

అంతటా గుణాలే పూజింపబడతాయి – పితృవంశము కాదు. వాసుదేవునకు నమస్కరించే జనులు వసుదేవుణ్ణి పూజించరుగా?

గుణీ గుణం వేత్తి న వేత్తి నిర్గుణో బలీ బలం వేత్తి న వేత్తి నిర్బల
(వసంతర్తు గుణం కోకిలకు తెలుసుకు - కాకికి తెలియదు. సింహబలం ఏనుగుకేగా, ఎలుకకు తెలియదు.) ఆ విధంగానే గుణి గుణం తెలుసుకొంటాడు. గుణహీనున తెలియదు. బలవంతునకే ఎదిరిబలం తెలుస్తుంది. బలహీనునకు తెలియదు.

గుణైరుత్తుంగతాం యాతి నోచ్చైరాసన సంస్థితః.
నరుని ఔన్నత్యానికి కారణం గుణాలేగాని ఎత్తు పీఠం కాదు.

గుణో దోషతాం యాతి నక్రీభూతే విధాతరి
విధి వక్రిస్తే గుణమే దోష మవుతుంది

గురుపూజాం చ కారయేత్పుత్ర పీడోపశాంతయే.
పుత్ర పీడా నివారణార్థం బృహస్పతిని ఆరాధించాలి.

గురు శుశ్రూషయా విద్యా పుష్కలేన ధనేన వా
అథవా విద్యయా విద్యా చతుర్థే నోపలభ్యతే.
సేవచేగాని, పుష్కలమైన ద్రవ్యంచేగాని, తన విద్యను పణంగా ఇచ్చుటచేగాని విద్య గడించాలి. నాల్గవ ఉపాయం లేదు.

గురౌ పితృషు తుష్టేషు తప స్సర్వం సమాప్యతే
గురువు, తల్లి దండ్రులు సంతోష పెట్టబడినప్పుడే తపస్సిద్ధి.

గృహీత ఇవ కేశేషు మృత్యునా ధర్మ మాచరేత్.
మృత్యువు జుట్టుపట్టుకొన్నట్లు తలుస్తూ ధర్మ మాచరించాలి.

గౌరవం లాఘవం చాపి ధనాధన నిబంధనం.
కలిమిచే గౌరవం - లేమిచే లాఘవం కలుగుతుంది.

గ్రామం జనపదస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్.
దేశక్షేమానికై గ్రామాన్ని, గ్రామక్షేమానికై కులాన్ని వర్జించాలి.

గ్రావాణోఽప్యార్ద్రతాం సమ్యగ్భజన్త్యభిముఖే విధౌ.
విధి అనుకూలమైతే తాళ్లే గుర్తౌతాయి.

గ్రాసశేషం నవాశ్నీయా త్పీత శేషం పిబే న్నచ.
తినగా మిగిలిన అన్నం తినరాదు. త్రాగగా మిగిలిన పానీయం త్రాగరాదు.

ఘటానాం నిర్మాతు స్త్రిభువన కలహః.
కుండలు చేసే కుమ్మరికి, ముల్లోకాలు సృజించే బ్రహ్మకు స్పర్ధ.

చంద్ర పూజాం చకారయే న్మనః పీడోపశాంతయే.
మానసిక పీడా నివృత్తి కోసం చంద్రగ్రహాన్ని సేవించాలి.

చక్రవత్పరివర్తంతే దుఃఖాని చ సుఖానిచ.

సుఖదుఃఖాలు చక్రపుటాకులలాగు తిరుగుతుంటాయి

చతుశ్శూద్రా నగచ్ఛేయు ర్నగచ్ఛే ద్వైశ్య పంచకం.

నల్గురు శూద్రులుగాని, ఏవురు కోమల్లుగాని కలిసిపోరాదు.

చక్షుఃపూరం న్యసే త్పాదం వస్త్రపూతం జలంపిబేత్.

కంటితో చూచిన పిమ్మటనే క్రింద అడుగుపెట్టాలి. బట్టతో వడగట్టిన నీటినే త్రాగాలి.

చక్షు శ్శ్రోత్రేచ జీర్యేతే తృష్ణైకా నిరుపద్రవా.

వయస్సు ముదరడంవల్ల వెండ్రుకలు. దంతాలు, నేత్రాలు, చెవులు జీర్ణించాయి కాని ఆశమాత్రం నిరుపద్రవంగా వర్ధిల్లుతోంది.

చండాలపి మద్భక్తం నావమన్యేత బుద్ధిమాన్.

నా భక్తుడు చండాలుడైనను వానిని బుద్ధిమంతు డవమానింపరాదు. (భారతము)

చత్వారో విత్త దాయాదా ధర్మ భూపాగ్ని తస్కరాః.

ద్రవ్యమును పంచుకొనుటకు నలుగురు దాయాదులున్నారు. మొదటివాడగు ధర్మమును పేక్షించినచో తమ అన్నకు గల్గిన అవమానమునకు సహింపనేరక రాజు, అగ్ని, దొంగ అను ముప్పురు దాయాదులు కోపగ్రస్తులై వాని ద్రవ్యమును సర్వము నాశము చేయుదురు.

చింతనీయా హి విపదా మాదావేవ ప్రతిక్రియా.

ఆపదలకు ప్రతిక్రియలు ముందుగానే ఆలోచించుకోవాలి.

చింతామణిం పరిత్యజ్య కాచమణిం గృహాతి.

చింతామణిని విడిచి గాజుపూసను గ్రహిస్తాడు మందుడు

చింతామణి శ్చింతితమేవ దత్తే
సతాంహి సంగస్సకలం ప్రసూతే.

కల్పవృక్షం, కామధేనువు, చింతామణి కోరిన వస్తువునే ఇస్తాయి, మంచివారితోడి చెలిమి సర్వాన్ని ప్రసాదిస్తుంది.

చితి చింతా ద్వయోర్మధ్యే చింతానామ గరీయసీ.

చితి, చింత అనే రెంటిలో చింతచెడ్డది. చితి జీవంలేని శరీరాన్ని మాత్రమే దహిస్తుంది. చింత జీవంగల దేహాన్ని కాలుస్తుంది.

చిత్తస్య శుద్ధయే కర్మ నతు వస్తూ పలబ్ధయే.

కర్మలుచేయుట చిత్తశుద్ధి కొఱకే కాని బ్రహ్మసాక్షాత్కారమునకై కాదు.

చిత్తే వాసః, కిమాయాసం చ నాఘానాం మేకిరూపతా.

సుజనుల చిత్తం, వాక్కు, చేష్ట ఒక్కరూపు.

చిరేణ మిత్రం సంధీయతాం చిరేణ నకృతం త్యజేత్.

దీర్ఘంగా ఆలోచించి చెలిమిచేయాలి - ఎన్ని అడ్డంకులు కల్గినా విడరాదు.

చోరాశ్చాపణే చోరవేవ ప్రయోక్తవ్యాః.

దొంగను పెట్టకాలంలో దొంగనే పంపాలి.

చిద్రే మహానర్థా బహవో భవంతి.

కష్టాలలోనే కష్టాలు వస్తాయి.

చిరకాలస్థిరైశ్చిత్రైర్విద్వద్భిశ్చ నవసుహృద్భిశ్చ ।
తథాపి హి సునంతేన విరసం నాపజల్పితమ్.

పదునైన కత్తితో వరుసబడి శరీరమంతటా పెద్దగాయాలుగా చేయబడ్డా మంచి వంశంలో (మెదుకు) పుట్టిన కారణంచేత రసవిహీనంగా ఎప్పుడూ పలుకడుగదా!

జనవాక్యాంతరం కర్తవ్యం స్త్రీణాం మంత్రోచనం వినా.

స్త్రీల సలహా పడిచి పెద్దలు చెప్పినట్లు నడచుకోవాలి.

జన్మాంతరకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే.

పెనుకజన్మంలో చేసికొన్న పాపము ఈ జన్మనున రోగరూపమున పీడించును.

జయే తత్పరదర్పం దానేన జయే తన్మైత్ర్యేణ చానృతం.

లోభిని దానంచేత, కల్లను నిజంచేత లోబరుచుకోవాలి.

జాతస్య మరణం ధ్రువమ్.

పుట్టినవానికి చావు తప్పదు.

జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్యచ.

పుట్టినవానికి చావు, చచ్చినవానికి పుట్టుక తప్పదు.

జాతాపత్యా సతీం ద్వేష్టి గతరోగ శ్చికిత్సకం.

ప్రతతి కల్గినపెనుక పెండ్లాము మగణ్ణి, జ్వరంతగ్గాక రోగి వైద్యుణ్ణి ద్వేషిస్తారు

జాతౌజాతౌ నవాచారా నవావాణీ ముఖేముఖే.

ప్రతీజాతియందు ఆచారాలు, ప్రతీముఖమందు వాణి క్రొత్తరూపం తాలుస్తుంది.

జారస్త్రీణాం పతి శ్చంద్రో శ్చోరాణాం చంద్రమా రిపుః.

చెడిపెలకుమగడు వైరి - దొంగలకు చంద్రుడు పగతుడు.

జితక్రోధేన సర్వంహి జగ దేత ద్విజీయతే.

క్రోధమణచు కొన్నవాడు ఈ ప్రపంచాన్నే జయిస్తాడు.

జితాక్షస్య తృణం నారీ నిస్పృహస్య తృణం జగత్.

ఇంద్రియాలు జయించినవానికి ఇంతి, రాగమణచుకొన్నవానికి జగత్తు గడ్డిపోచతో సమానము.

జితా ధనవతా దారా జితా పస్త్రవతా [illegible]

ధనికునకు భార్య, మంచిబట్ట కట్టినవానికి సభ లోబడుతుంది.

జిహ్వే! శ్రీకృష్ణమంత్రం జప జప సతతం జన్మసాఫల్యమంత్రమ్.

ఓ నాలుకా! నీ జన్మ సఫలమయ్యేటందుకై సర్వదా శ్రీకృష్ణ మంత్రము జపిస్తూ ఉండు.

జీవితం మరణాచ్ఛ్రేయో జీవన్ధర్మ మవాప్నుయాత్.

చావుకన్న బ్రతుకుమేలు - జీవిస్తూ ధర్మ మాచరించాలి.

జీవితోఽపి న జీవేత్స యది లోకేన మాన్యతే.

లోకనింద పొందినపిదప జీవించియున్నా చచ్చినవాడే.

జ్ఞానలవ దుర్విదగ్ధం బ్రహ్మాపి నరం న రంజయతి

ఏమీ తెలియని వానికిగాని, అన్నీ తెలిసినవానికిగాని చెప్పవచ్చు. తెలిసీ తెలియని వానికిచెప్పి బ్రహ్మదేవుడైనా మెప్పించలేడు.

జ్ఞానహీనం గురుం ప్రాప్య కుతో మోక్ష మవాప్నుయాత్.

బీటలువాఱిన నావనెక్కినవాడు సముద్రాన్ని దాట జాలనట్లు, బ్రహ్మజ్ఞానం లేని గురువును ఆశ్రయించినవానికి మోక్షసిద్ధి లేదు.

జ్యేష్ఠత్వం తు నహి జ్యేష్ఠే - జ్యేష్ఠత్వం గుణ ఉచ్యతే.

వయస్సుచే పెద్దైనంత మాత్రాన పెద్దకాడు. గుణవంతుడే పెద్ద.

జ్యేష్ఠో భ్రాతా పితుస్సమః

పెద్దఅన్న తండ్రితో సమానుడు.

తక్షకేనాపి దష్టస్య ఆయుర్మర్మాణి రక్షతి.

ఆయువుంటే (సముద్రాన మున్గినా, కొండపైమండి పడినా) త్రాచుకఱచినా జీవ స్థానాలను కాపాడుతుంది.

తచ్చిత్రం యది నిర్ధనోఽపి పురుషః పాపం నకుర్యాత్క్వచిత్

నిర్ధనుడైనా పాపాలు చేయకుండా నైతిక జీవనం గడిపాడంటే అది మెచ్చుకోదగ్గ విషయం.

[illegible] చేసా చేహేతి మందీక్ష ముపస్థితేన్.

వెనకటి జన్మలో గురువులవద్ద వాస్తి నాస్తి అనే రెండక్షరాలు మాత్రము పలుక నేర్చిన వారందరూ ఈ జన్మలో ప్రొఫెసర్లవద్ద వహి చేసా అంటూ చేరుతూ చదివిన గుంపులు పట్టారు.

[illegible] పూరో భర్తానాం త్వం ప్రకాశసే.

జేబులు నాయకులు గుణాలైనా లేకపోయినా ధనమున్నవారు ప్రకాశిస్తూ ఉన్నాడు.

[illegible] నిగడ నిజం స్వీకాం తీతో సజ్జనాం

మూడుగా చూడగా గడ్డి పరకలు గుమ్మలు అవుతాయి. చెక్కిన ప్రతిబింబం వెక్కించే టట్లు ఇద్దరూ సజ్జనులలో భావాలున్నా భిన్నమవుతాయి అని తోస్తూంది.

[illegible]

విడుగడ - చూడగలం. దొంగను తరుముతూ పారిపోతుంది.

తస్కరస్య వధో దండో సాధుదండస్య ముండనమ్

దొంగకు శిక్ష చంపడం. సాధువుకు అలంకారమైన గుండు.

తిన్యా నిర్మలకీ సుగురం యస్యా మనోయాత్ర సంలగ్నమ్

ఎవనిమనస్సు చేరి ఎప్పుడూ ఎడబాటులేదో ఆ పదార్థమే వానికి మిక్కిలి మధురంగా కానవస్తూంది.

తిన్నానారీం నరో దృష్ట్వా దూరతః పరివర్జయేత్

(పాలలిచా ప్రపహ్నా - పురుషు డాబ్యగుటంబు) కాన నిరస్తును స్త్రీని దూరమండే విడుమురెను.

తాడయే చ్చ్రమాంగే న తూదరే

పీపుపై కొట్టు - పొట్టపై కొట్టబోయ.

తాతస్య కూపోయమితి బ్రువాణా

తోరం జలం కాపురుషా పిబంతి.

మాతండ్రి త్రవ్వించిన నూయి అని మూఢులు ఉప్పు (బురద) నీటినే త్రాగుతారు.

తావచ్ఛోభయతే మూర్ఖో యావత్కించి న్నభాషతే.

మూర్ఖుడు సభలలో మౌనం తాల్చినంత వఱకు శోభిస్తాడు.

తావత్ప్రీతి ర్భవే ల్లోకే యావద్దానం ప్రదీయతే.

ఈలోకంలో పెట్టు పోతలం పాగుతున్నంతవఱకే ప్రేమ.

తావద్గర్జంతి మండూకాః కూప మాశ్రిత్య నిర్భయాః.

చీకట్లం మాతిలో మునుగంతవఱకు, కృష్ణసర్పం కంటబడనంతవఱకు నిర్భయంగా గర్జిస్తూ ఉంటాయి.

టూస్థానాచ సభాయోగ్యా యా చిత్తాకర్షణక్షమాః.

ఎట్టి మాటలు మనస్సును ఆకర్షిస్తాయో అట్టివే సభాయోగ్యములు.

తిష్ఠన్ప్రభుర్వా భృత్యోవా కార్యార్థం ప్రార్థనీయతాం యాతి.

చేయించుండి ఎన్నడూ మనుష్యులు పాలు విడువరాదు.

ధర్మోపదేశదానాత్ప్రాణత్రాణాత్ప్రభుర్భవతి గురుః.

తీర్థజలము, నిప్పు స్వామి ఉపదేశములు. కాబట్టి చేసినట్లయి భర్తయే గురువు గదా!

తీర్థే తప్తే వీర్యవతి సాధుదివ్యాశ్రయే నిధిన్యసేత్.

ధ్యానయోగంలో మైత్రి నుంచే ధ్యానయోగి నెన్నడూ మరువకూడదు. ఇందుకు మేనకా విశ్వామిత్రుల వృత్తాంతం చక్కని ఉదాహరణం.

తృష్ణే! దేవి! మనుష్యస్యాన్ధైర్యాత్ప్రాణహారిణి.

ధైర్యానికి నిదర్శనం తెచ్చిపెట్టే ఓ ఆశాదేవీ! నీవు మా మనుష్యాకారం. పాపం నీచుల్లో నీచ ప్రభువులూడా మాయిలో ధైర్యాన్ని కోల్పోయారు.

తృణాచ్చామ్యం వరం మన్యే మానా మనుపకారిణాః.

గడ్డి పశువులకు ఆహారమవుతుంది. గుణరంగములవలె భీపన గడ్డిపోచ కొంతకైనా ప్రాణరక్షణ బయటపడి కొంత ఉపకారముద్దేశించి వారుకంటె గడ్డియుక మేలు.

తృణాదపి లఘుస్తూలస్తూలాదపి చ యాచకః.

గడ్డిపోచకన్న మరి తేలిక. అంతకంటె తేలిక యాచకుడు. మరి గాలికి ఎగిరిపోవడమే అనేదే ప్రశ్న? వారిలో మనుష్యుడూడా యాచిస్తాడేమో అనే భయమువే వాయుదేవు డితణ్ణి ఎగురగొట్టలేదట.

తృష్ణాం చేహ పరిత్యజ్య కో దరిద్రః క ఈశ్వరః.

తృష్ణ (ఆశ) విడిస్తే చేవకూ ప్రభువుకూ భేదం లేదు.

త్యక్త్వాపి నిజప్రాణా న్పరహితవిఘ్నం ఖలః కరోతి.

దుష్టుడు తన ప్రాణాలు బలిపెట్టియైనా పరుల మంగళాలకు విఘ్నాలు కలుగజేస్తాడు. అన్నవుముద్దలో పడ్డ ఈగ తిన్న అన్నమునంతను కక్కిస్తుందిగదా!

త్యజ దుర్జన సంసర్గం భజ సాధు సమాగమం.

దుష్టసంపర్కం విడువు. సాధు సాంగత్యం చేబట్టు.

త్యజే ద్బిలావగాహంచ శూన్యం సద్మ తరోర్ఘ్నలం.

బిలంలో మునిగి ఉండకు. శూన్యగృహమందు, చెట్టు మొదట కూర్చుండకు.

త్యజే దకాలభోజన మమితభోజనంచ.

అకాలభుక్తిని, అధికభుక్తిని విడిచిపెట్టాలి.

త్యజే దమంగళం వాక్యం సచ హాస్యాధికా భవేత్.
అమంగళాలు పలుకరాదు – ఎక్కువగా నవ్వరాదు.

త్యజే దసభ్య వచనాని కామ ప్రసంగాశ్చ.
అశ్లీల వాక్యాలు – కామప్రసంగాలు విడిచిపెట్టాలి.

త్యజే దాచరణ శూన్య ప్రార్థప్రసంగాని.
ఆచరింపని డాబు మాటలు కట్టిపెట్టాలి.

త్యజే దేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్..
కులగౌరవానికై దోషిని, గ్రామక్షేమానికై కులాన్ని విడవాలి.

త్యజేదేకం కృతయుగే త్రేతాయాం గ్రామ మపుత్సృజేత్.
కృతయుగమందు పతితుడున్న జేగాన్ని, త్రేతయందు గ్రామాన్ని, ద్వాపరమందు కులాన్ని విడవాలి. కలియుగమందు పతితుణ్ణి మాత్రమే విడవాలి.

త్రిజగతి సజ్జన సంగతి రేకా భవతి భవార్ణవ తరణే నౌకా.
సంసార సాగరమును దాటుటకు సజ్జన సాంగత్యము తప్ప వేఱు నావలేదు.

త్యజే న్న్యాయార్జితం మిత్రం ధనం ప్రాణహరం త్యజేత్.
మోసగించే మిత్రుణ్ణీ. ప్రాణగండం తెచ్చే ద్రవ్యాన్ని విడవాలి.

త్యాగా జ్జగతి పూజ్యంతే పశుపాషాణ పాదపాః.
వితరణవల్లనే పశువును కామధేనువని, పాషాణాన్ని చింతామణి అని, చెట్టును కల్పతరువని గౌరవిస్తారు.

త్రిభువ నవిషయే కస్య దోషో న చా స్తి.
ఇంద్రుడు భగాంకుడు; చంద్రుడు కళంకి; శ్రీకృష్ణుడు వెన్నదొంగ; వసిష్ఠుడ వేశ్యాపుత్రుడు; అగ్ని సర్వభక్షకుడు; వ్యాసుడు మత్స్యగంధి కొడుకు; రుద్రుడ కపాలమాలి. మూల్లోకాలు వెదకిమాచినా తప్పులు, లోట్లు లేనివారు లేరుగదా!

త్రైలోక్యే దీపకో ధర్మ స్సుపుత్రః కులదీపకః.
మంచికొడుకు కులానికి వన్నెతెస్తాడు. ధర్మం ముల్లోకాలకు వెలుగు నిస్తుంది.

దంపత్యోః కలహేనైవ బహ్వారంభో లఘుక్రియా.
అలుమగలకయ్యం ఆరంభంలో హెచ్చు, క్రియశూన్యమాను.

దాతారోపి నసంతి సంతి యదివా నేవానుకూలాః కలౌ.
కలియుగంలో దాతలులేరు. ఒకవేళఉంటే వాళ్లు తమ్ముసేవించేవాళ్ళకే దానం చేస్తారు.

దదామి బహువాక్యాని న దదామి కపర్దినః.

అపోరశంఖమను పేరుగల నేను పెక్కు వాగ్దానాలుమాత్రం చేస్తాను. కాని గ్రుడ్డి గవ్వలనైనా ఇవ్వను.

దధి చందన తాంబూలే మర్దనం గుణవర్ధనమ్.

పెరుగు చందనం తాంబూలం అనేవి మర్దించినకొద్దీ శోభిస్తాయి.

దరిద్రతా ధీరతయా విరాజతే।కురూపతా శీలతయా విరాజతే.

ధైర్యంచేత పేదరికం, శీలంచేత రూపం వన్నెకెక్కుతుంది.

దరిద్రస్య విషం గోష్ఠీ వృద్ధస్య తరుణీ విషమ్.

పేదకు వ్యర్థప్రసంగము, ముదుసలికి పడుచు విషతుల్యము.

దరిద్రాయ నమస్తుభ్యం సిద్ధోహం త్వత్ప్రసాదతః.

ఓదరిద్రదేవతా ! నీదయవల్ల సిద్ధుడనైనందుకు నానమస్కారమందుకో. నేను అందఱిని చూడగలుగుతున్నా నన్ను ఎవ్వరు చూడలేకపోవడం నీప్రసాదమహిమయేకదా !

దర్దురా యత్ర వక్తార స్తత్ర మౌనం హి శోభనమ్.

కప్పలవలె వాగేవారున్నచోట మౌనమే శ్రేయము.

దశమాతా హరీతకీ.

కరక్కాయ కోయిలలవంటి సుజనులకు పదిమంది తల్లులపెట్టు.

దశాననోఽహరత్సీతాం బంధనంచ మహోదధేః.

సీతను హరించినవాడు రావణుడు - బంధనం సముద్రునకు.

దాతా భవతి కోటీషు వక్తా భవతి దుర్లభః.

కోట్లలో ఒకదాత ఉండవచ్చు. కాని నిజమైన వక్త దొరకడు.

దానం దద్యా త్కురుక్షేత్రే మరణం జాహ్నవీతటే.

కురుక్షేత్రమందు దానం, గంగాతీరమందు శరీరత్యాగం చేయాలి.

దారేషు కించిత్స్వజనేషు కించి
ద్గోప్యం వయస్యేషు సుతేషు కించిత్.

ఆలుబిడ్డలు, చెలికాండ్రు, చుట్టాలదగ్గల సైతం రహస్యం దాచాలి.

దినాంతే చ పిబేద్దుగ్ధం నిశాంతే చ పిబేత్పయః

సంజవేళ పాలు, వేగుజామున నీరు త్రాగాలి.

దివా పశ్యతి నోలూకః కాకో నక్తం న పశ్యతి.

గ్రుడగూబ పగలు, కాకి రాత్రులు చూడలేవు.

దీపనిర్వాణ గంధం చ సుహృద్వాక్య మరుంధతీమ్
న జిఘ్రంతి న శృణ్వంతి న పశ్యంతి గతాయుషః.

పోగాలము దాపించినవారు దీపనిర్వాణగంధమును, మిత్రవాక్యమును, అరుంధతిని మూర్కొనరు, వినరు, కనరు.

దీపో భక్షయతే ధ్వాంతం కజ్జలం చ ప్రసూయతే.

దీపం చీకటిని తిని మసిని ప్రసరిస్తూన్నదిగదా.

దుఃఖితే మనసి సర్వ మసహ్యమ్.

కష్టాలచే చివికిన మనస్సు కన్నీరోతగానే ఉంటాయి.

దురధీతా విషం విద్యా అజీర్ణే భోజనం విషమ్.

దుష్టుడు చదివిన విద్య, అజీర్ణముచేసిన భోజనం విషప్రాయం.

దుర్జనః పరిహర్తవ్యో విద్యయాలంకృతోఽపి సన్.

సర్పము పడగపైమణి, దుష్టునిచదువు ఒక్కరూపు కౌన వాని చెలిమి వర్జించు.

దుర్జనః ప్రథమం పూజ్య స్సజ్జన స్తదనంతరమ్.

దుష్టజీవుందు, సుజనుజ్ఞి పిమ్మట పూజించాలి. లోకంలో పాదాలుకడుగుకొన్నాక ముఖం కడుగుకొంటారు కదా!

దుర్జనః ప్రియవాదీ చ, నైత ద్విశ్వాసకారణమ్.

అంగిట శెల్లం, ఆత్మలో విషం పెట్టుకొని మిక్కిలి తియ్యగా మాట్లాడినంకమాత్రాన దుష్టుణ్ణి నమ్మకూడదు.

దుర్జన జన సంసర్గా త్సజ్జనోఽత్ర దోష మాయాతి.

చెడ్డవారి సావాసంవల్ల మంచివాడుసైతం దోషం పొందుతాడు. తప్పుచేసినది రావణుడు, బంధనం సముద్రునకు.

దుర్జనో దూషయత్యేవ సతాం గుణగణం క్షణాత్.

క్షణకాలంలో దుష్టుడు సజ్జనుని గుణగణాన్ని దూషిస్తాడు. [పొగ తెల్లబట్టను మలినంగా చేయునుగదా!]

దుర్జనో దోషమాదత్తే దుర్గంధమివ సూకరః.

పంది చురదను మెచ్చునట్లు దుష్టుడు దోషాలే గ్రహిస్తాడు.

దుర్జన స్సుజనో న స్యా దుపాయానాం శతైరపి.

మాన ఉపాయాలు పన్నినా దుష్టుడు శిష్టుడు కానేరడు.

దుర్జనస్య విశిష్టత్వం పరోపద్రవకారణమ్.

దుష్టుల శిష్టాచారం పరాయివాళ్ళ కపాలకే. పెద్దపులి ఉపవాసం పశుమారణానికి కారణమేగదా!

దుర్జన స్యార్జితం విత్తం భుజ్యతే రాజతస్కరైః.

తుంటరి గడించిన సొత్తు దానధర్మాలకు వినియోగపడదు. రాజులపాలో, దొంగలపాలో ఆవుతుంది.

దుర్జనేన సమం వైరం ప్రీతిం చాపి న కారయేత్.

దుష్టులతో కయ్యమూ వద్దు. నెయ్యమూ వద్దు.

దూరస్థాః పర్వతా రమ్యా స్సమీపస్థా స్తు బర్బరాః.

దూరపుకొండలు నునుపు. దగ్గఱకుపోతే గఱుకు.

దృష్టం కిమపి లోకేఽస్మిన్న నిర్దోషం న నిర్గుణమ్.

ఈలోకంలో దోషము గుణములేని వస్తువు కానరాదు.

దేవ బ్రాహ్మణ గురు వృద్ధ సిద్ధాచార్యా నర్చయేత్.

దేవుఁలు, విప్రులు, గురువు, వృద్ధుడు, సిద్ధుడు, ఆచార్యుడు అనువారి నర్చించాలి.

దేశానుత్సృజ్య గచ్ఛంతి సింహా స్సత్పురుషా గజాః.

స్వదేశాన్ని విడిచినా సింహాలు, సుజనులు, ఏనుగులు శోభిస్తాయి.

దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం విదుః.

దేశ కాల పాత్రత లెఱిగి చేసినదానం సాత్త్వికమని పెద్దలంటారు.

దేహపాతమ పీచ్ఛంతి సంతో నావినయం పునః.

సుజనులు దేహాన్నైనా విడుస్తారు. అడకువ విడరు.

దేహోత్థయే సైవ శీలమేవాభిరక్షయేత్.

శరీరానికి పతనావస్థ తటస్థమైనా శీలాన్నే కాపాడుకోవాలి.

దైవం ఫలతి సర్వత్ర న విద్యా న చ పౌరుషం.

అంతటాదైవమే ఫలిస్తుంది. విద్యకాని, పౌరుషంకాని ఫలించదు. సురాసురులు సముద్ర మథనం చేశారు. అందు పుట్టిన హాలాహలం హరునకు, లక్ష్మి వారికి లభించింది.

దైవేదుర్బలతాం గతే తృణమపిప్రాయేణ వజ్రాయతే.

దైవబలము లేనివారిని గడ్డిపోచకూడ వజ్రమై బాధిస్తుంది.

దైవే విముఖతాం యాతే న కోప్యస్తి సహాయకః.

దైవము ప్రతికూలమైనప్పుడు ఒక్కడూ సాయపడడు.

దోషగ్రాహీ గుణత్యాగీ పల్లోలీవ హి దుర్జనః.

(మంచివాడు చేటలే దోషాలు చెరిగివేసి గుణాలు గ్రహిస్తాడు.) చెడ్డవాడు జల్లెడ లాగు గుణాలం జల్లించివేసి దోషాలు గ్రహిస్తాడు.

దోషభీతే రనారంభ స్తత్కాపురుష లక్షణమ్.

తప్పులు జరుగునని జంకి పనిమొదలుపెట్టకుండుట కుత్సితమానవుని లక్షణము.

దోషోపి గుణతాం యాతి ప్రభో ర్భవతి చే త్కృపా.

ప్రభువుదయ ఉంటే దోషమే గుణముగా యెంచబడుతుంది. (కాళ్ళులేకున్నా అనూరుడు సూర్యునకు రథసారథి అయ్యాడుగదా !)

దోషాలోకననిపుణా పరుషగిరో దుర్జనాశ్చ ఘూకాశ్చ.

గ్రుడ్లగూబలు, దుష్టులు పరుషంగా పలుకడంలోను, దోషాలోకనం (రాత్రులు చూడడం, దోషాలు వెదకడం) లోను నేర్పరులు.

ద్రవ్యముపార్జయస్వ కుమతే ద్రవ్యేణ సర్వే వశాః.

ఓయీ ! మందబుద్ధీ ! ధనానికి అంతా దాసులు. కాన ద్రవ్యం గడించుకో. చూడు - పరశివుడంతవాడుసైతం ధనేశుడైన కుబేరునితోడి పొత్తుకోసం పొరుగింట కాపురం పెట్టుకొన్నాడు. గమనించలే ? అని కవి చమత్కారం.

ద్వాత్రింశద్దశనద్వేషిమధ్యే భ్రమసి నిత్యశః
తదిదం శిక్షితం కేన జిహ్వే సంచారకౌశలమ్ ?

ఓ నాలుకా ! ముప్పదియిద్దఱు శత్రువులవంటి దంతాలమధ్య కలసిమెలసి కాలక్షేపం చేసే నేర్పు నీ కెవరిచ్చారు ?

ద్వాపరే ద్రౌపదీ కృత్యా - కలౌ కృత్యాగృహే గృహే.

కృతయుగంబులో రేణుక, త్రేతాయుగంబులో సీత, ద్వాపరంలో ద్రౌపది, కలిలో ఇంటింటా శక్తులు ఉన్నాయి.

ద్వారం ద్వార మటన్ భిక్షు శ్శిక్షత్యేవ న యాచతే.

బిచ్చగాడు జోలె చంకకు తగుల్చుకొని ఇంటింటికి తిరగడం యాచనకొఱకు కాదు. గుణపాఠ నేర్పడానికి - "అయ్యలారా ! కలిమిని పేదలకు పెట్టుకోనందున నావలె తిరిపమెత్తుకొనే దుర్గతికి పాలుకాకండి" అని.

ద్వేషం, దంభంచ, మానంచ, క్రోధం తైక్ష్ణ్యంచ వర్జయేత్.

వైరం, దర్పం, అభిమానం, క్రోధము, పరుషత్వము విడిచిపెట్టు.

ధనమార్జయ కాకుత్స్థ - ధనమూల మిదం జగత్.

ఓయీ ! కాకుత్స్థా ! ఈ జగమంతా ధనమే ప్రధానంగాగలది. ఈ జగత్తులో డబ్బు లేనివాడు చచ్చినవాడు సమానం. కూకలేనివాడు పోకవిలువ చేయడు. కనుక ధనం సంపాదించు.

ధనక్షయే వర్ధతి జాఠరాగ్నిః.

దరిద్రునకు ఆకలి ఎక్కువ.

ధనాని జీవితం చైవ పరార్థే ప్రాజ్ఞ ఉత్సృజేత్.

ప్రజాసేవకు ధనమే కాదు, అవసరమైతే జీవితమే ధారపోయాలి.

ధర్మంచ చింతయే త్ప్రాజ్ఞో కాలస్య త్వరితా గతిః.

కాలచక్రం వడిగా తిరుగుతుంది. త్వరలో ధర్మకార్యాలు ముగించుకోవాలి.

(కాలుసేయాడు తిరియంద కదలవలయు తీర్థసేవకు దేహ మస్థిరముగాన)

ధర్మ ఏవ హతో హంతి ధర్మో రక్షతి రక్షితః.

ధర్మం యెవనివద్ద నశిస్తుందో వాణ్ణి నాశనం చేస్తుంది. ఎవడు ధర్మాన్ని రక్షిస్తాడో వాడు రక్షింపబడుతాడు.

(తానుజేసిన ధర్మంబు తననుగాచు.)

(ధర్మమునకు కీడుతలచినవాడును దుష్టమార్గుండౌను దోవ చెడును)

ధర్మం శనై స్సంచినుయా ద్వల్మీక మివ పుత్తికాః.

చెదలు పుట్టలు పెట్టినట్లు ధర్మం మెల్లమెల్లగా కూడబెట్టు.

(సిరులు నిలుకడని నమ్మినచెనటు లూరక చెడుదు రెన్నడు ధర్మంబుచేయలేక)

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే.

శిష్టులను రక్షించుటకు, దుష్టులను శిక్షించుటకు, ధర్మము నెలకొల్పుటకు నేను ప్రతి యుగమునందును అవతరించుచున్నాను.

ధర్మస్య తత్త్వం నిహితం గుహాయాం
మహాజనో యేన గత స్స పంథాః.

ధర్మస్వరూపం గుహాలలో దాచబడినదివలె గుప్తమై ఉంటుంది. కాన ధర్మసంకటం వచ్చినప్పుడు మహాత్ములు పోయినదే సరియైనమార్గం.

ధర్మాన్న ప్రమదితవ్యం.

ధర్మమార్గమునుండి తప్పి నడువరాదు.

ధర్మార్థం యస్య విత్తేహా వరం తస్య నిరీహతా.

ధర్మకార్యాలు చేస్తామని ద్రవ్యం కోరడంకంటె ఆ కోరిక విడవడం మేలు.

ధర్మార్థ కామ మోక్షాణా మారోగ్యం మూల ముత్తమమ్.

ధర్మార్థకామమోక్షాల గడనకు మూలసాధనం ఆరోగ్యము.

ధర్మేణ హన్యతే శత్రు ర్యతో ధర్మ స్తతో జయః.

ధర్మబలంచేతనే శత్రువు చంపబడతాడు, ధర్మ మెక్కడో జయ మక్కడ.

ధర్మేణ హీనాః పశుభి స్సమానాః.

ధర్మబుద్ధి లేనివారు పశుతుల్యులు.

ధావంతు సకలాం పృథ్వీం నాదత్త ముపతిష్ఠతే.

భూమండల మంతా తిరిగినా, పెట్టనిదే పుట్టదు.

ధైర్యం సర్వత్ర సాధకమ్.

అంతట ధైర్యమే కార్యసాధనము.

ధైర్యేచసాహసే లక్ష్మీః.

ధైర్యసాహసాలలో సిరిసంపద లున్నాయి. అవే సర్వకార్యసాధనములు.

నందం త్యుదిత ఆదిత్యే నందం త్యస్తమితే రవౌ.

సూర్యుడుదయించాడు గనుక ద్రవ్యం గడింపవచ్చునని, అస్తమించాడు గనుక విషయ భోగాలు పొందవచ్చునని సంతోషిస్తారేగాని మూఢప్రజలు తమ ఆయుష్కాలంలో ఒక్కొక్క రోజు తరిగిపోతోందని గమనింపరుగదా !

నందో రాజాభవిష్యతి.

నందుడు రాజు కాగలడు.

న కంచన జన మవమన్యేత.

ఎవనిని అవమానింపకూడదు.

న కదాచి ద్రాత్రౌ నగ్నః స్వపేత్.

రాత్రులు దెసమొలతో నిద్రింపరాదు.

న కశ్చి త్కస్య చి న్మిత్రం న కశ్చి త్కస్యచి ద్రిపుః.

ఎవ్వడు ఎవ్వనికి నియతంగా మిత్రుడూ కాడు, శత్రువూ కాడు.

న కశ్చిదపి జానాతి కిం కస్య శ్వో భవిష్యతి.

రేపు ఎవ్వనికి ఏది జరుగుతుందో ఎవ్వడూ ఎఱుగడు. అందులకే రేపు చేయదగిన పని ఈ రోజున ముగించడం మంచిది.

నకశ్చి ద్యోషిత శ్శక్తః ప్రసహ్య పరిరక్షితుం.

స్త్రీల నెవ్వడు చెడునడతనుండి బలాత్కారంగా త్రిప్పజాలడు.

న కాచస్య కృతే జాతు యుక్తా ముక్తామణేః క్షతిః.

గాజుపూసతో అయ్యేపనికై మంచిముత్యాన్ని పాడుచేయరాదు.

న కార్యకాల మతిపాతయేత్.

పనివేళ మించపెట్టరాదు.

న కాషాయై ర్భవే ద్యతిః.

కాషాయవస్త్రము తాల్చినంతనే సన్న్యాసి కాజాలడు.

న కుర్యా త్పరదారసేచ్ఛాం విశ్వాసం స్త్రీషు వర్జయేత్.

పరకాంతా వ్యామోహం, స్త్రీలయెడ నమ్మకం విడిచిపెట్టాలి.

న కూపఖననం యుక్తం ప్రదీప్తే వహ్నినా గృహే.

ఆపదలకు ప్రతిక్రియలు ముందుగా ఆలోచించాలేగాని, ఇల్లు తగలబడిపోవుచుండగా బావి త్రవ్వబోవడం తెలివికాదు.

న కేవలం మనుష్యేషు దైవం చేష్టాస్వపి ప్రభు.

మనుజులకైనా, దేవులకైనా దైవమే ప్రభువు. కాకుంటే కుబేరుని (ధనేశుని) చెలికాడైన పరమశివు జేమి? చర్మధారణ మేమి?

న కేశాగ్రా ణ్యభిహన్యాత్.

వెండ్రుకల కొనలు విదలించుకోరాదు.

నక్షత్రనామా నదీనామా వృక్షనామాశ్చ గర్హితాః.

నక్షత్రాలు, నదులు, చెట్లు ఆనువాని పేర్లుగల కన్యలను పెండ్లాడరాదు.

నగచ్ఛేచ్చ పితాపుత్రౌ నగచ్ఛే త్సోదరద్వయమ్.

తండ్రికొడుకులుగాని, అన్నదమ్ములుగాని కలిసిపోరాదు.

న గచ్ఛే ద్యుగ్మకం రాజ్ఞో న గచ్ఛే ద్బ్రాహ్మణత్రయమ్.

ఇద్దఱురాజులు, మూర్గురు విప్రులు ప్రయాణము చేయరాదు.

న గాయత్ర్యాః పరం మంత్రం న మాతుః పరదేవతా.

గాయత్రినిమించిన మంత్రం, తల్లినిమించిన దేవత లేదు.

న గిరిమస్తకే స్వనుచరేత్.

కొండకొనపై సంచరించరాదు.

న చలతి ఖలు వాక్యం సజ్జనానాం కదాచిత్.

ఈర్ష్యచంద్రాదులు గతులఁతప్పినా సజ్జనులు అడితప్పరు గదా!

న చేమం దేహ మాశ్రిత్య వైరం కుర్వీత కేనచిత్.

అస్థిరమైన యీదేహాన్ని ఆశ్రయించి ఎవ్వరితోను పగ తెచ్చుకోరాదు.

న చోదకే నిరీక్షేత స్వరూప మితి ధారణా.

నీటిలో తననీడ చూచుకోరాదని గుర్తుంచుకోవలెను.

న ఛిందా త్తృణం నఖేన దంతైర్నోత్పాటయేన్నఖాన్.

గోటితో గడ్డిపరకను త్రుంపరాదు. దంతాలచే గోళ్లు కొఱకరాదు.

న ఛిందా న్నఖలోమాని.

గోళ్ళను, వెండ్రుకలను త్రుంచరాదు.

న జలోగ్రవేగ మవగాహేత.

వడిగల ప్రవాహమున స్నానము చేయరాదు.

న జాతిభేదం న కులం యోగో హ్యయ మపేక్షతే.

భక్తులుచేయు శరణాగతి జాతిభేదమును, కులమును, చిహ్నమును, గుణక్రియలను, దేశకాలావస్థలను అపేక్షించదు. వైరాగ్యము ప్రధానముగాని బాహ్యవేషాది ధారణము గౌరవార్హము, మోక్షార్హము కాదు.

న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి.

హవిస్సుచే అగ్నివలె భోగాలవల్ల కామ్యతృష్ణ తగ్గదుసరిగదా పెరుగుతుంది కూడ.

న జాతు భుక్త్వా న్ఖాదే ద్గురుపిష్టమయాదికాన్.

భోజనమైన వెంటనే బలకరపదార్థాలు తినరాదు.

న జానపదికం దుఃఖ మేక శ్శోచితు మర్హతి.

ప్రజల దుఃఖాలను తనపైబెట్టుకొని శోకించరాదు.

న జానుసమం కఠిన మాసన మధ్యాసీత.

మోకాలి యెత్తుగల కఠినమైన ఆసనమున కూర్చుండరాదు.

న జాయతే మ్రియతే వా కదాచి

న్నాయంభూత్వా భవితావా న భూయః.

ఆత్మకు పుట్టుకలేదు. చావులేదు. ఒకప్పుడుండుట, వేఱొకప్పుడు లేకుంట లేదు.

న తత్ పరస్య సందద్యా త్ప్రతికూలం య దాత్మనః.

తనకు సరిపడనిదాన్ని పరులకు ఇవ్వరాదు.

న తత్ర దోషం పశ్యామి దుష్టే దుష్టం సమాచరేత్.

దుష్టునియెడ దౌష్ట్యం చూపడంలో తప్పులేదు.

నతు వృథా వాక్యం సముచ్చార్యతాం.

అక్కఱమాలిన మాట పలుకరాదు.

న తేన వృద్ధో భవతి యే నాస్య పలితం శిరః.

తల పండినంతమాత్రాన జనుడు పెద్ద కానేరడు.

న దత్తం పున రాదద్యాన్న దత్వా పరికీర్తయేత్.

ఇచ్చినది తిరిగి పుచ్చుకోవద్దు, ఇచ్చి పొగడుకోవద్దు.

న దాతుం నోపభోక్తుంచ శక్నోతి కృపణ శ్శ్రియమ్.

లోభి తనసంపదను పరులకివ్వలేడు - తాననుభవింపలేడు. ముట్టుకొన్నా నపుంసకుడు స్త్రీని తాకినట్లే.

న దుష్టయానా న్యారోహేత్.

గాడిద, దున్న మొదలగువానిపై ఎక్కరాదు.

న దోషా గణ్యంతే ఖలు మధురవాచాం క్వచిదపి.

తియ్యగా మాట్లాడేవారిదోషా లెన్నడు లెక్కకురావు.

న ద్వయోః స్మృతీయేన భవితవ్యం.

ఇరువు రున్న చోటునకు మూడవవాడు పోరాదు.

న ధర్మా త్పరమం మిత్రం నానృతా త్పాతకం పరమ్.

ధర్మంకంటె యోగ్యమిత్రుడు లేడు. అసత్యంకన్న గొప్పపాపము లేదు.

న ధారయే దత్యంత రక్తవస్త్రం నీలవస్త్రంచ.

మిక్కిలి ఎఱ్ఱనిది, నల్లనిది అగు బట్ట కట్టరాదు.

నవక్త మన్నం తమసి భుంజీత.

రాత్రులు చీకటింట భుజింపవద్దు.

న నగ్న స్నాన మాచరేత్.

దెసచెంబులతో స్నానము చేయరాదు.

న పరకాంతా ముఖే దృష్టిం న్యసే త్పాదయోరేవ.

పరస్త్రీముఖముపై రెండవసారి దృష్టి సారింపవద్దు. పాదాలనే చూడు.

న పరధృతం వాసో బిభృయాత్.

పరులు కట్టిన బట్ట కట్టరాదు.

న పరస్యాపవాదేన పరేషాం దండ మాచరేత్.

ఒకడు చెప్పిన చాడీమాటలనుబట్టి మంచిచెడ్డలు విచారింపకయె అధికారి దండింప రాదు.

న పరోత్కర్ష యాసూయేత.

పరుని వృద్ధి చూచి అసూయపడరాదు.

న పర్ణలోష్టాశ్మభి ర్మూత్రపురీషాపకర్షణం కుర్యాత్.

ఆకు, మట్టిపెల్ల, రాయి అనువానిచే మూత్రము,పురీషము (ఆమేధ్యము) తుడవరాదు.

న పాదౌ భావయే త్కాంస్యే కదాచి దపి భాజనే.

భోజనాని కుపయోగించే కంచుపళ్ళెరమందు పాదాలు కడుగరాదు.

న పాపవృత్తాన్ స్త్రీ మిత్ర భృత్యా న్బిభేత.

పాపచరిత్రగల స్త్రీలను, మిత్రులను, సేవకులను విడువుము.

న పాపేఽపి పాపీ స్యా త్సాధురేవ సదా భవేత్.

దుష్టులయెడసైతం దుండగం చూపకు. ఎల్లప్పుడు మంచితనాన్నే వెల్లడించాలి.

న పుత్రాయ త్త మైశ్వర్యం కుర్యా దార్యః కథంచన.

తన ఆస్తిని కొమారుని వశంచేసినవాడు భృతరాష్ట్రునివలె గడ్డిబోచలాగు చూడబడుతాడు.

న పూజ్య మంగళా న్యపసవ్యం గచ్ఛేత్.

పూజ్యులు, మంగళద్రవ్యాలు ఎడమవైపున పోడుగట్లు పోరాదు.

న ప్రతికూలోపహిత మన్న మాదదీత.

పగతునింటి కూడు భజింపవలదు.

న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య నోద్విజే ర్ప్రాప్య చాప్రియమ్.

కలిమిని మోదం, లేమిని ఖేదం పొందవద్దు.

న ప్రాజ్ఞః ప్రతిగ్రహం కుర్యాత్.

దాతయొక్క పాపము తనకంటునని ప్రాజ్ఞుడిగువాడు దానము పట్టడు.

న ప్రావృత్య శిరోంగాని పర్యటేత్.

తలపై మూసుగువైచుకొని తిరుగరాదు.

న బాల వృద్ధ క్లీబై స్సహా సఖ్యం కుర్యాత్.

పిల్లలతో, ముదుసలులతో, నపుంసకులతో చెలిమి చేయరాదు.

న భవతి హసరు క్తం భాషితం సజ్జనానామ్.

సూర్యుడు పడమట ఉదయించినా, మేరువు చలించినా, అగ్ని చల్లబడినా సుజనులు ఆడి తప్పరు.

న భస్మ కేశ నఖ తుష కపాల మేధ్యా న్యధిష్ఠేత్.

బూడిద, వెండ్రుక, గోళ్లు, ఊక, ఎముక, మంగళద్రవ్యాలు త్రొక్కకు.

న భుంజీ తోద్ధృత స్నేహం, న కలంబం కదాచన.

తెలికపిండి, ఉల్లిపాయ తినరాదు.

న భూతో నభవిష్యతి.

ఇంతవఱకు జరగలేదు, జరగబోదు.

న భూమ్యాం ప్రలిఖేత్.

నూమిపై గీయరాదు.

న భేకః కోకనదస్య కింజల్కా-స్వాదకోవిదః.

కప్పకు పద్మకేసరాలు రుచిచూచే నేర్పులేదు.

న మద్య ద్యూత వేశ్యా ప్రసంగరుచిః స్యాత్.
కల్లు, జూదము, వెలయాలు అనువానియెడ ప్రసంగమునకై వేడుకపడరాదు.

న మనస్సాక్షిణో విరుద్ధ మాచరేత్.
తన మనస్సాక్షికి వ్యతిరేకంగా నడచుకోరాదు.

న మలినా న్యమూల్య వసనాని ధారయేత్.
మాసినవి, విలువైనవి అగు బట్టలు తాల్చరాదు.

న మహ్యా దర్థకృచ్ఛ్రేషు, న చ ధర్మం పరిత్యజేత్.
లేమియందు దుఃఖింపరాదు. ధర్మమును విడువరాదు.

న మాత్రం సంధి కుర్వీత న గచ్ఛ న్నాపి చ స్థితః.
దారియందును, నడచుచు, నిలుచుండి మూత్రమును విడువరాదు.

న మృతో జయతే శత్రూ న్జీవ న్భద్రాణి పశ్యతి.
చచ్చి పగసాధించలేడు. బ్రతికియుండెడి మంగళాలు చూడగలడు.

న మౌనేన న్యూనో భవతి గుణభూజాం గుణగణః.
మౌనం తాల్చినంతమాత్రాన బుద్ధిమంతుల గుణాలకు లోటు రాదు.

న యాచ్ఞాం మానహారిణీం కుర్యాత్.
మానంచెఱచే యాచనావృత్తిని చేపట్టరాదు.

న రజస్వలాం నారీ మభిరమయేత్.
ముట్టుతను కూడరాదు.

న రక్త ముల్బణ మన్యధృతం వాసో బిభృయాత్.
ఎఱ్ఱనిది, అద్దినది, పరులకట్టినది అగు బట్ట కట్టకూడదు.

న రత్న మన్విష్యతి మృగ్యతే హి తత్.
మణి వెదుకబడుతుండేగాని యజమానునికై వెదకదు.

న లంఘయే ద్వస్త్రతంత్రీం, న ప్రథాపేచ్ఛ వర్షతి.
లేగను కట్టిన త్రాటిని దాటకూడదు. వానలో పరుగెత్తనూ కూడదు.

నవినీదళ గత జల మతితరళం తద్వజ్జీవిత మతిశయచపలమ్..
తామరపాకుమీది నీటిబొట్టువలె జీవితం మిక్కిలి చంచలమైనది.

న లోకమర్యాదా మతివర్తే త.
సమాజనియమాలను మీఱరాదు.

న లోష్టం మృద్నీయాత్.
మట్టిపెల్లను చిదుపరాదు.

న వదే ద్వ్యావసీం భాషాం ప్రాణైః కంఠగతైరపి.
ప్రాణసంకటం ప్రాప్తించినా అశ్లీలాలు పలుకరాదు.

నవనవగుణరాగీ ప్రాయశ స్సర్వలోకః.
జనులెల్లరు ఓఱచు క్రొత్త వింతగా, పాత రోతగా చూస్తారు.

న విదర్వ్యాకిథాం కుర్యా న్న వా ర్యంజలిరా పిబేత్.
బోరమాటలు పలుకకు. దోసిట నీరు త్రాగగాదు.

న విగుణ మంగైశ్చేష్టేత.
అవయవములచే వికారచేష్టను చేయరాదు.

న వితండా వాదిభి స్సంభాషయేత్.
పిడివాదం చేసేవారితో మాట్లాడరాదు.

న విశేషోస్తి వర్ణానాం సర్వం బ్రహ్మ మిదం జగత్.
కులములతో విశేషమేమీలేదు. ఈ జగమంతా బ్రహ్మస్వరూపమేకదా!

న విశ్వసే త్కుమిత్రం చ మిత్రం చాపి న విశ్వసేత్.
చెడ్డమిత్రునే కాదు, మంచిస్నేహితుణ్ణైనా సంపూర్ణంగా నమ్మకూడదు.

న విషం భక్షయే త్ప్రాజ్ఞో న క్రీడే త్పన్నగైస్సహా.
విషపదార్థాలు తినకు, త్రాచులతో చెలగాటమాడకు.

న విషం విష మిత్యాహుః బ్రహ్మస్వం విష ముచ్యతే.
విషం విషమే కాదు. బ్రాహ్మణవిత్తమే నిజమైనవిషం. ఏమంటివా? విషం ఒక్కణ్ణే చంపుతుంది కాని, బ్రాహ్మణవిత్తం కుటుంబనాశనం చేస్తోంది.

న వృథా శపథం కుర్యా న్న వృథా వాక్య ముచ్చరేత్.
వ్యర్థంగా ఒట్టు పెట్టవద్దు - పొలుమాట పలుకవద్దు.

న వేగితోన్యకార్య స్సాత్ (నవేగా న్ధారయే ద్ధీమాన్).
మలమూత్రాలు, తుమ్ము, కక్కు, ఆవలింత అరికట్టి వేఱొకపని చేయరాదు.

నవే వయసి యశ్శాంత స్స శాంత ఇతి మే మతిః.
యౌవనంలో శాంతస్వభావు డెవ్వడో వాడే శాంతుడు. వయస్సు గతించాక శాంతించక ఏంచేస్తాడు?

న వైద్యః ప్రభు రాయుషః.
వైద్యుడు జీవితానికి ప్రభువు కాడు.

న వైరాగ్యా త్పరం భాగ్యం న బోధా దపరం సుఖం.
వైరాగ్యంకంటె భాగ్యం, జ్ఞానంకంటె సుఖం లేదు.

న వ్యాజేన చరేద్ధర్మమ్.

డంబమునకై ధర్మము చేయరాదు.

న శబ్దనంతం మారుతం మించేత్.

ధ్వని కలుగునట్లు ప్రాణవాయువు విడవరాదు.

నష్టం మృత మతిక్రాంతం నానుశోచంతి పండితాః.

నష్టమేరానీ, చావేరానీ పండితులు గతానికి వగవరు.

న సంహతాభ్యాం పాణిభ్యాం శిరః కండూయేత్.

రెండుచేతులతో ఒక్కమారుగా తల గోకుకొనరాదు.

న సా సభా యత్ర న సంతి వృద్ధా
న తే వృద్ధా యే న వదంతి ధర్మం.

పెద్దలులేనిది సభకాదు. ధర్మం చెప్పనివారు పెద్దలుకారు.

న సాహస మనారుహ్య నరో భద్రాణి పశ్యతి.

తెగువలేని మనుజుడు మంగళాలు చూడజాలడు.

న సీదన్నపి ధర్మేణ మనోఽధర్మే నివేశయేత్.

ఎన్నిబాధలు పడుతున్నా బుద్ధిని తప్పుదారి పట్టనివ్వరాదు.

న సుఖం న చ సౌభాగ్యం స్వయం స్వగుణవర్ణనే.

తనగుణాలు తానే పొగడుకోవడం (స్వకుచమర్దనంలాగు) అంత సుఖప్రదం, సౌభాగ్యకారణం కాదు.

న సువర్ణే ధ్వని స్తాదృగ్యాదృక్కాంస్యే ప్రజాయతే.

కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?

న స్త్రియ మతివిశ్వసేన్నావజానీత.

స్త్రీని గ్రుడ్డిగా నమ్మవద్దు. అట్లని అవమానింపవద్దు.

న స్త్రీ చలిత చారిత్రా నిమోక్షన్నత మర్హతి.

శీలం విడచిన ఆడది మంచి పెద్దలు విచారించరు.

న స్త్రీజితః ప్రమూఢః స్యాద్ధారాగవశీకృతః

మితిమీరిన ప్రేమానురాగాంచేత నరుడు స్త్రీలకు వశుడుకారాదు.

న స్త్రీణా మప్రియః కశ్చి ద్విద్యతే వాపి న విద్యతే.

స్త్రీలకు అప్రియుడు గాని,ప్రియుడు గాని లేడు. అరణ్యంలో చరించే గోవు ఎల్లప్పుడూ క్రొత్తగా మొలచిన పుల్లగడ్డికై ఎగబడుతూంటుంది.

న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి.
స్త్రీకి స్వేచ్ఛ పనికిరాదు.

న స్థాతవ్యం న గంతవ్యం క్షణమ ప్యధమై స్సహ.
దుష్టులను చేరరాదు, వారివద్ద క్షణమైనా ఉండబోరాదు.

న స్నానమాచరే ద్భుక్త్వా నాతురో న మహానిశి.
భుజించాక, జ్వరమందు, అర్ధరాత్రమందు స్నానం చేయరాదు.

న స్నానశాట్యా స్పృశే దుత్తమాంగం.
స్నానంచేసిన బట్టతో తల తుడుచుకోరాదు.

న స్నేహో నచ దాక్షిణ్యం స్త్రీష్వహో చాపలాదృతే.
చపలచిత్తంగల స్త్రీలయందు స్నేహదాక్షిణ్యాలు లేవు.

న హరే రపర స్త్రాతా న సంసారా త్పుంసో రిపుః.
విష్ణువుకంటె పాలకుడు, సంసారంకంటె శత్రువు లేదు.

నహి కల్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత గచ్ఛతి.
మంచిపనులు చేసినవా డెన్నడూ దుర్గతిని పొందడు.

నహి కస్తూరికా మోద శ్శపథేన నివార్యతే.
పురుషులకు గుణాలేఉంటే స్వయంగా ప్రకాశిస్తాయి. పద్దని తిట్టినా కస్తూరి పరిమళింపక మానదుగదా !

నహి కృత ముపకారం సాధవో విస్మరంతి.
సుజనులు తమకుచేసినమేలు మఱువరుగదా !
గుణయుతునకు మేలు గోరంతజేసిన
కొండయంతు వాని గుణముచేత.

నహి మోహయతి ప్రాజ్ఞం లక్ష్మీ ర్మరుమరీచికా.
ఎండమావులవంటి సిరులు ప్రాజ్ఞుణి మోహపెట్టలేవు కదా !

నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనామ్.
గొడ్రాలుకు భరింపరాని ప్రసవపు నొప్పులబాధ తెలియదుగదా !
(గొడ్రాలు బిడ్డ కుట్టేమెఱుగునా ?)

నహి విచలతి మైత్రీ దూరతో ఽపస్థితానాం.
దూరాన ఉన్నా మంచివారి చెలిమి చెడదుగదా ?

నహి సర్వ స్సర్వం జానాతి.
అందరికీ అన్ని తెలియవు.

నహి సు ప్తస్య సింహస్య ప్రవిశంతి ముఖే మృగాః.

సింహమే యైనను కృషిలేక నోరు తెఱచుకొని పండుకొన్నచో జంతువులు తమంత తాముగా వచ్చి నోటపడవుగదా ?

నహీదృశే మనాయుష్యం పరదారోపసేవనమ్.

పరస్త్రీగమనమువలె ఆయువును హరించే పాపకార్యము వేఱొక్కటి లేదు.

నాకార్య మస్తి క్రుద్ధస్య – నావాచ్య మపి విద్యతే.

కుపితునకు చేయరానిపని, పలుకరాని మాట లేదు.

నాకాలే మ్రియతే జంతు ర్విద్ధ శ్శరశతై రపి.

జీవి నూరు చావుదెబ్బలు తిన్నా కాలందాపురించక చావదు. పోగాలం వచ్చినప్పుడు దర్భకొల్లు గ్రుచ్చుకున్నా ప్రాణాలు విడుస్తాడు.

నాగుణీ గుణినం వేత్తి గుణీ గుణిషు మత్సరి.

గుణశూన్యుడు గుణిని తెలిసికొనలేడు. గుణవంతుడు గుణిచూచి మచ్చరంపొందుతాడు.

నాగ్నిం ముఖే నోపధమే దభీలంఘయేచ్చ.

అగ్నిని నోటితో ఊదరాదు. దాటి పోరాదు.

నాగ్ని మాపశ్చ యుగప ద్ధారయేత్.

నిప్పును, నీటిని ఏకకాలమున పట్టుకొనరాదు.

నాగ్ని స్తృప్యతి కాష్ఠానాం న పుంసాం వామలోచనా.

అగ్ని ఎన్నికట్టెలకైనా తృప్తిపడదు. స్త్రీ పురుషులకు తనివికొందదు.

నాజీర్ణే భోజనం కుర్యా త్కుర్యా న్నాతి బుభుక్షితః.

ఆకలి లేనప్పుడును, మిక్కిలి ఆకలిగొన్నప్పుడును భుజింపరాదు.

నాతిదీర్ఘసూత్రీ స్యాత్.

మిక్కిలి దీర్ఘముగా నాలోచింపరాదు.

నాతిద్రుత మతివిలంబిత మశ్నీయాత్.

మిక్కిలి త్వరగా, మిక్కిలి ఆలస్యముగా భుజింపరాదు.

నాత్మానం మనుశోచంతి కాలేన కబలీకృతమ్.

చచ్చిన చుట్టాలకై ఏడుస్తాడే కాని నరుడు తననుకూడ కబళించడానికి సిద్ధంగా కాలం ఉన్నదని విచారించడేంలో ?

నాదంతి సస్యం ఖలు వారివాహాః.

పరోపకారాయ సతాం విభూతయః.

[నదులు నీరు త్రాగవు. సముద్రాలు రత్నాలచే అలంకరించుకొనవు. చెట్లు పండుతినవు.
మేఘాలు సస్యం తినవు. సుజనుల సిరులు పరులశోసమేకదా!

నాదేవాంశో దదాత్యన్నం నావిష్ణుః పృథివీపతిః.
దేవాంశలేక అన్నదాత, విష్ణ్వంశలేక రాజు కానేరడు.

నాధార్మికే గ్రామే వాసం కుర్యాత్.
ధర్మాత్ములు లేనియూర వసింపరాదు.

నానృజు రద్యా న్నశయీత.
వంకరగా కూర్చుండి తినరాదు, పండుకొనరాదు.

నా నృషిః కురుతే కావ్యం నారుద్రః క్రమపాఠకః.
ఋషిగాక కావ్యరచన, రుద్రాంశలేక వేదపఠనము చేయడు.

నాన్న మద్యా దేకవాసా న నగ్న స్స్నాన మాచరేత్.
ఒంటిబట్టతో అనగా ఉత్తరీయములేక భుజింపరాదు. దెసమొలతో స్నానమాడరాదు

నాన్యదోషా న్బ్రూయా దన్యరహస్య మాగమయేత్.
పరులదోషాలు ఎంచకు. మర్మాలు వెల్లడించకు.

నాపృష్టః కస్యచి ద్బ్రూయాత్.
అడగనిదే చెప్పరాదు.

నాప్సు మూత్రం పురీషంవా ష్ఠీవనంవా సముత్సృజేత్.
నీట మలమూత్రములు, ఉమ్మి విడువరాదు.

నామ గోత్రే గురోస్సమానతో నిర్దిశేత్.
పేరు, గోత్రము గురునివద్దవలె దాచక చెప్పవలెను.

నామేధ్యం ప్రక్షిపే దగ్నౌ నచ పాదౌ ప్రతాపయేత్.
అశుద్ధపదార్థమును అగ్నియందు వేయరాదు. నిప్పుపై పాదములు కాచుకోరాదు.

నారుంతుద స్స్యా దార్తోఽపి న పరద్రోహకర్మధీః.
బాధపెట్టినా మర్మాలంటునట్లు తిట్టకు, ద్రోహం తలపెట్టకు.

నారోహే ద్విషమం వృక్షం జీర్ణం నావంచ నారుహేత్.
ఎగుడు దిగుడు చెట్టును, పాతగిల్లిన నావను ఎక్కరాదు.

నార్ద్రవాసా నార్ద్రశిరాః న పాదారోపితే కరే.
తడిబట్టతో, తడితలతో పాదంమీద చేయుంచి భుజింపరాదు.

నావిగతక్లమో నాప్లుతవదనో న నగ్న ఉపస్పృశేత్.
బడలికతీరక, మొగము కడుగుకొనక. దెసమొలతో స్నానము చేయరాదు.

నావిదగ్ధః ప్రియం బ్రూయాత్ స్ఫుటవక్తా న వంచకః.
నేర్పులేక తియ్యగా మాట్లాడలేడు, నిజాయితీగా పలికేవాడు వంచింపడు.

నాశ్రితేషు గుణదోషవిచారణా స్యాత్.
శరణన్నవారియెడ గుణదోషవిచారణ చేయరాదు.

నాశ్నీయా త్సంధివేళాయాం న గచ్ఛే న్నాపి సంవిశేత్.
సంజవేళ తినుటకు, దోవ నడుటకు, నిద్రింపకు.

నాశ్నీయా ద్భార్యయా సార్ధం నైనా మిశ్రేత చాశ్నతీం.
భార్యతో కలిసి భుజింపరాదు. ఆమె తినుచుండగా చూడరాదు.

నాశ్లీలం కీర్తయేత్.
ఎన్నడు అమంగళవాక్యము పలుకవద్దు.

నాసంవృతముఖో జృంభాం తీవక్షుం హాసం వా ప్రవర్తయేత్.
మొగముమూయక ఆవులింపకు - తుమ్ముకు - నవ్వకు.

నాసత్యవాదిన స్సఖ్యం న పుణ్యం న యశో భువి.
కొలకూటవిద్య లేనివానికి కల్యాణములేదు. అసత్యంపల్కేవానికి పుణ్యం, యశస్సు, సఖ్యం అనేవి లేవు.

నాసమీక్ష్య పరం స్థానం పూర్వ మాయతనం త్యజేత్.
ముందుచోటు చూచుకొనక, వెనుకటిచోటు విడువరాదు.

నా స్తి క్రోధసమో వహ్ని ర్నా స్తి వా స్తిసమ స్నేహ.
కోపంతో పాటియైన నిప్పు, వీపుగుతో పాటియైనసఖుడు లేడు.

నా స్తి తృష్ణాసమో వ్యాధి ర్నచ ధర్మో దయాపరదః.
ఆశను మించిన వ్యాధి, దయనుమించిన ధర్మము లేదు.

నా స్తి మాతృసమం దైవం నా స్తి పితృసమో గురుః.
తల్లివంటిదైవం, తండ్రివంటిగురువు లేడు.

నిందతి కంచుకమేవ ప్రాయ శ్శుష్కస్తనీ నారీ.
స్తనాలులేని యువతి రవికాభాగులేదని నిందిస్తుంది.

నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యో ధర్మసంగ్రహః.
చావు ఎల్లపుడు ఎప్పుడు క్రుంగుదునా అని పొంచిచూస్తూ ఉంటుంది.

నిత్య మనుపహతవాసా స్సుమనా స్సుగంధి స్స్యాత్.
మంచిబట్ట, మంచిమనస్సు, పరిమళించే దేహం కలిగి యుండాలి.

నిమ్న మనుసరతి సలిలం బుద్ధి రనుసరతి విధి లిఖితం.

నీరు పల్లాన్ని, బుద్ధి బ్రహ్మ్రవాతను అనుసరిస్తుంది.

నిరస్తపాదపే దేశే హ్యేరండోఽపి ద్రుమాయతే.

చెట్లు మొలవని దేశాన ఆముదపుచెట్టే ఒక మహావృక్షం.

నిరీక్షతే కేళివనం ప్రవిశ్య క్రమేణ కంకేళిజాలమేవ.

లోపలిపిట్ట క్రీడోద్యానం ప్రవేశించినా మండకోయిమే వెదుకుతుంది.

నివృత్త రాగస్య గృహం తపోవనమ్.

రాగద్వేషాలు నశించినవానికి గృహం కూడ తపోవనము.

నిషిద్ధేఽపి దినే హ్యేరం కుర్యాద్వై బుధ శుక్రయోః.

తిథి నక్షత్రము ప్రశస్తాలయి నిషిద్ధమైనా బుధ శుక్రవారములలోను మాత్రమే శుభకర్మ చేయించుకోవాలి.

నిష్ఫలం నాపి ప్రభవే త్కచాచి త్సునిచానితమ్.

సాహసించి చేసినపని ఒకవేళ ఫలించకపోవును గాని తిస్సగా ఆలోచించి చేసినది మాత్రము ఎన్నడు విఫలముకాదు.

నిస్సంశయోఽస్తి తద్భక్త పరిచర్యా రతాత్మనామ్.

దేవుని ఆరాధించువారికి మోక్షసిద్ధివిషయంలో సందేహములేదు. కాని తద్భక్తుల పరిచర్యచేయువారికి మోక్షము తప్పక కల్గుతుంది.

నిస్సారస్య పదార్థస్య ప్రాయేణాడంబరో మహాన్.

సారంలేని (రంచువంటి) పదార్థానికి ధ్వనిహెచ్చు (డంబము).

(అల్పు డెపుడు పల్కు నాడంబరముగాను, సజ్జనుండు పల్కు వల్లగాను.)

నీచాః కలహా మిచ్ఛంతి సంధి మిచ్ఛంతి సాధవః.

నీచులు కయ్యాన్ని, సాధులు సయ్యాన్ని కోరుతారు.

నీచాద ప్యుత్తమాం విద్యాం స్త్రీరత్నం దుష్కులాదపి.

ఉత్తమవిద్యను, స్త్రీరత్నాన్ని నీచుని వద్దనుండియైన గ్రహింపవచ్చును.

నీచాశ్రయోఽ న కర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయః.

అల్పుని నాశ్రయింపరాదు. ఉత్తముల నే ఆశ్రయించాలి.

నీచైర సీచైర తిసీచసీచైస్సర్వైర్ ఉపాయైః ఫలమేవ సాధ్యం

నీచులచేగాని, అధికులచేగాని, నీచాతినీచులచేగాని సమస్తోపాయాలచేత సాధించవలసినది ఫలమే.

నీచైర్గచ్ఛత్యుపరిహి దశా చక్రనేమిక్రమేణ.
రుగుతూన్న కాలచక్రపు టాకులనుబట్టి దశలు క్రింఁమీదౌతాయి.

నీచో వదతి న కురుతే నవదతి సుజనః కరోత్యేవ.
అల్పుడు పల్కుతాడు, ఆచరింపడు. సుజనుడు పలుకడు, చేస్తాడు

నేక్షే తోద్యంత మాదిత్యం నాస్తంయంతం కదాచన.
ఉదయించే సూర్యుణ్ణీ, అస్తమించే సూర్యుణ్ణీ చూడరాదు.

నైకశ్శూన్యగృహ మటవీం చానుప్రవిశేత్.
పాడుపడ్డ యింటిని, అడవిని ఒంటిగా ప్రవేశింపరాదు.

నైకస్సుప్యాచ్ఛూన్యగృహే, శయానం సప్రబోధయేత్.
పాడుపడ్డయింట ఒంటిగా నిద్రింపరాదు. నిద్రిస్తూన్నవానిని లేపరాదు.

నైనాశ్రితేషు మహతాం గుణదోషశంకా.
శివుడు చంద్రుణ్ణివలె, సజ్జనులు తమ్ము శరణన్నవారి గుణదోషా లెన్నరు.

నోచ్ఛిష్టో ఘృత మాదద్యాన్న పదా భాజనం స్పృశేత్.
ఎంగిలితో ఉన్నప్పుడు ఘృతపాత్రను గ్రహింపరాదు. భోజనపాత్రను కాలితో తాక కూడదు.

నోత్తమం బాధతే భూయో దుఃఖవేగో యథాధమం.
అల్పుణ్ణి బాధించినంత తేలికగా దుఃఖవేగం ఉత్తముణ్ణి బాధించదు.

నోత్సంగే భక్షయే ద్భక్ష్యా న్నోచ్ఛిష్టం తు కదాచన.
ఒడిలో పెట్టుకొని భక్ష్యాలను, భుక్తశేషాన్ని తినరాదు.

నోపగచ్ఛే త్ప్రమత్తోఽపి స్త్రియ మార్తవదర్శనే.
ఎంతగామదించి ఉన్నా ముట్టుతను కూడరాదు.

నోపకారం వినా ప్రీతిః కథంచి త్కస్యచి ద్భవేత్.
ఈ లోకంలో ఎవ్వరికైనా పెట్టుప్రేమలేగాని పుట్టుప్రేమలు లేవు.

నోపరి వత్సతంత్రీ మధిగచ్ఛేత్.
దూడ త్రాటిని దాటరాదు.

నాఽభావ్యం భవతీహ కర్మవశతో భావ్యస్య నాశః కుతః ?
కష్టాలకు బెదరి సముద్రాన మునిగినా, మేరుశిఖరమెక్కినా, ఆకాశాన విహరించినా జరుగరానిది జరుగదు. జరిగేది జరుగక మానదు.

న్యాయ్యాత్పథః ప్రవిచలంతి పదం న ధీరాః.
ధీరులు ధర్మమార్గమునుండి ఒక అడుగైనా తప్పి నడువరు.

పంచభి ర్మిళితైః కిం యజ్జగతీహ న సాధ్యతే.
ఏవురు కూడి చేసినపని ఎట్టిదైనా సాధింపబడుతుంది.

పంచభి స్సహ గన్తవ్యం వక్తవ్యం పంచభి స్సహ.
ఏవురితో పయనించాలి. ఏవురితో భాషించాలి.

పంచ యత్ర నవిద్యంతే న తత్ర దివసం వసేత్.
ధనికుడు, వైదికుడు, రాజు, వైద్యుడు, నది లేనిచోట దివసమైనా ఉండకు.

పంచార్ద్రో భోజనం కుర్యా త్ప్రాఙ్ముఖో మౌన మాస్థితః.
చేతులు, పాదాలు, మొగము కడుగుకొని తూర్పు మొగమై మౌనముగా భుజించాలి.

పఠతో నాస్తి మూర్ఖత్వం జపతో నాస్తి పాతకమ్.
చదువువల్ల మొఱకుతనం, జపంవల్ల పాపం తొలగిపోతుంది.

పండితః పండితం దృష్ట్వా శ్వానవ ద్ఘుర్ఘురాయతే.
పండితుడు మఱొకపండితుణ్ణి చూచి కుక్కవలె గుఱ్ఱుపెట్టును.

పతనాంతా స్సముచ్ఛ్రయాః.
పెరుగుట విరుగుటకొఱకే.

పయఃపానం భుజంగానాం కేవలం విషవర్ధనమ్.
పాములు పాలుత్రాగడం కేవలమూ విషవృద్ధికోసమే.

పయసా కమలం కమలేన పయః పయసా కమలేన విభాతి సరః.
నీటిచే కమలము, కమలముచే నీరు, నీటిచేత కమలంచేత సరస్సు శోభిస్తుంది.

పయసా సించితో నిత్యం ననింబో మధురాయతే.
త్యమూ పాలలో నానబెట్టినా వేపకు తీపిరాదు.

పయోపి మద్యం శ్వపచేహి మన్యతే
సంసర్గజా దోషగుణా భవంతి.
చండాలునివద్ద పాలున్నా మద్యంగావే ఎంచబడుతుంది. సావాసంవల్లనే దోషాలూ గుణాలూ కలుగుతాయిగదా!

పరకీయనిపానేషు న స్నాయాచ్చ కదాచన.
పరులు ధర్మార్థం త్రవ్వించిన నూయి, చెఱువు మొదలగువానియందు స్నానం చేయరాదు. యజమానిచేసిన పాఫపలం స్నాతకు, స్నాతగడించుకొన్న పుణ్యంలో నాల్గవ వంతు స్వామికి సంక్రమిస్తుంది.

పరదారా నగంతవ్యాః సర్వవర్ణేషు కర్హిచిత్.
మూర్దాయమును నశింపజేసే పరకాంతాసంగమము అన్నికులాలయందు నిషిద్ధము.

పరసతిని దృష్టి తో నెస్తుత్సం చయాతి?
పరగృహవాసం ఎంతటివాళ్లైనా చులన చేస్తుంది.

పరాధీనం వృథా జన్మ పరస్త్రీమ వృథా సుఖమ్.
పరులకులోబడిన జీవితం, పరస్త్రీలనుపొందిన సుఖం చండుగ.

పరాన్నం సుకృతం హంతి బ్రహ్మణ్యేమ కులక్షయః.
పరాన్నం పుణ్యం హరిస్తుంది బ్రాహ్మణద్వేషం వంశనాశనం చేస్తుంది.

పరాన్నేన ముఖం దగ్ధం హస్తౌ దగ్ధౌ ప్రతిగ్రహాత్.
పరాన్నభుక్తివల్ల ముఖం, దానప్రతిగ్రహణంవల్ల చేతులు దగ్ధమైనట్లే.

పరిచిత జవద్వేషీ లోకో నవం నవ మీహతే.
లోకం ప్రాత రోతగాను, క్రొత్త వింతగాను చూస్తుంది.

పరిఘ్రాణేఽపి తటాకే కాకః కుంభోదకం పిబతి.
చెఱువు నిండుగా ఉన్నా కొంక కడవనిళ్లే త్రాగుతుంది. ఆలు అనుకూలవతియైనా పరకాంతలనే గోర్తాడు నీచుడు.

పరీక్షా న ప్రకర్తవ్యా స్త్రీణాం దుశ్చరితస్య చ.
పదులను, కులాలను, మహాత్ములను, స్త్రీలను, దుష్టులను పరీక్షింపరాదు.

పరేషాం క్లేశదం కుర్యా న్న వైశున్యం ప్రభుప్రియః.
ప్రభువునొద్ద చెప్పులు కొంతికి పరులకు కీడుచేయరాదు.

పరోపకరణార్థాయ వచనే కా దరిద్రతా?
నీ యింటిలోనిది, చేతిలోనిది ఇవ్వకపోవచ్చు. మాటలలో చేదటిక మేల?

పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్.
పరోపకృతి పుణ్యహేతువు. పరహింస పాపహేతువు.

పరోపకారజం పుణ్యం సస్యాత్కతు శతైర పి.
పరోపకృతివల్ల కలిగే పుణ్యం నూటు యాగాలు చేసినా రాదు. కాన అర్థం ప్రాణం ధారపోసియైనా పరోపకారమే చేయాలి.

పరోపకార శూన్యస్య కిం మనుష్యస్య జీవితం?
పరోపకృతి చేయనివాని జీవితము దండుగ.

పరోపదేశవేలాయాం సర్వే శిష్టా భవంతి వై.
పరులకు చక్కట్లు చెప్పేవేళ అందఱూ సదాచార సంపన్నులే, తామై ఆచరించే టప్పుడు తెలియాలి వారి నిజాయితీ, వారి ధర్మపన్నాలూను.

గురోఽపి హితవా న్బంధు ర్బంధుర మ్మహితః పరః.
మేలు కోరేవాడు పరుడైనా చుట్టమే. కీడు కోరేవాడు చుట్టమైనా పరాయివాడే.

పర్వతానాం భయం వజ్రా త్సాధూనాం కుర్జనాద్భయమ్.
కొండలకు వజ్రాయుధమన్నా, సజ్జనులకు దుష్టులన్నా భీతి.

పశ్యంతి నైవ కవయో నిజకావ్యదోషం,
భక్ష్యంతి నో బలిభుజో నిజజాతిమాంసమ్.
కవులు తమ కావ్యదోషాలు తెలియలేరు. కాకులు స్వజాతిమాంసం తినవు.

వాత్సాపాత్ర విశేషోఽస్తి ధేను పన్నగయో రిహ.
గోవు, పాము అనువాని పాత్రతాపాత్రతలనుగూర్చి విచారించు. గడ్డి తిని పాలిస్తుంది గోవు; పాలు త్రాగి విషం కక్కుతుంది త్రాచు.

పాపం కృత్వా దుర్గతిం యాంతి మూఢా
స్తస్మాన్నాద్యం నైవ పేయం నపేయం.
మూఢులు పాపకార్యాలుచేసి నరకాలపాలు అవుతారు. కాన మద్యం త్రాగరాదు. మమ్మాటికి త్రాగరాదు.

పాపం తాపం చ దైన్యం చ హంతి సజ్జన దర్శనమ్.
సాధు దర్శనంవల్ల పాపం, తాపం, దైన్యం తొలగిపోతాయి.

పాపీ చిరాయు స్సుకృతీ గతాయుః.
పాపి చిరకాలం జీవిస్తాడు, పుణ్యాత్ముడు త్వరలో మరణిస్తాడు.

పాషండిదర్శనాదా తు సూర్యం పశ్యే త్తత శ్శుచిః.
నాస్తికుణ్ణిచూస్తే సూర్యదర్శనం చేసికొని పవిత్రుడు కావాలి.

పిండే పిండే మతి ర్భిన్నా కుండే కుండే సరస్వతీ.
వుఱె కొకబుద్ధి - జిహ్వ కొక వాణి.

పితాచ ఋణవా న్మృత్యు ర్మాతా చ వ్యభిచారిణీ.
అప్పుచేసిన తండ్రి, తప్పుచేసిన తల్లి శత్రువులు.

పిశాచానాం పిశాచ భాషైవ ఓ త్తరం దేయమ్.
మొండివానికి మొండి జవాబే చెప్పాలి.

పీత్వా కర్దమపానీయం భేకో బహు బకాయతే.
బురదనీరు త్రాగిన కప్ప బొక బొక లాడుతుంది. తియ్యమామిడిపండు తిన్న కోయిల ఏ గడబిడచేయదు.

పుణ్యస్య ఫల మిచ్ఛంతి పుణ్యం నేచ్ఛంతి మానవాః.

మానవుల మనస్తత్వ మేమోగాని పుణ్యకార్యములు చేయకయే పుణ్యఫలమును కోరుచుందురు గదా!

కార్తా కారయితా చైవ ప్రేరక శ్చానుమోదకః
పుణ్యకార్యే పాపకార్యే చత్వారః సమభాగినః.

కర్త, కారయిత, ప్రేరకుడు, అనుమోదకుడు పుణ్యపాపాలు సమంగా పలచుకొంటారు.

పుణ్యైరేవహి లభ్యతే సుకృతిభి స్సత్సంగతి ర్దుర్లభా.

పూర్వపుణ్యం లేనిదే మంచివారి చేరిమి దొరకదు.

పుత్త్రాదపి భయం యత్ర తత్ర సౌఖ్యంహి కీదృశమ్?

కొడుకువల్ల కూడ భీతికలిగే ఈ సంసారమందు సుఖ మెట్టిది?

పుత్త్రా దిచ్ఛే త్పరాజయమ్.

పుత్త్రుడు తన్ను మించాలని కోరుకోవలెను.

పునరపి జననం పునరపి మరణం పునరపి జననీజఠరే శయనమ్.

పుట్టడం, గిట్టడం, తిరిగి తల్లికడుపున పడడం జీవికి అలవాటే.

పుమా న్దుష్కీర్తి సంయుక్తో జీవన్నపి మృతోపమః.

అపవాదుల పాలైన నరుడు జీవించిఉన్నా, చచ్చినవాడే.

పురాణమిత్యేవ న సాధు సర్వం
నచాపి కావ్యం నవమి త్యనద్యమ్.

పురాతనమైన దెల మంచిదికాదు. క్రొత్తకావ్యాలన్నీ చెడ్డవీ కావు.

పురుషాణా మభావేన సర్వా నార్యః పతివ్రతాః.

పురుషులు తారసిల్లనంతకాలం స్త్రీలంతా పతివ్రతలే.

పుష్పమాలానుషంగేన సూత్రం శిరసి ధార్యతే.

పూలమాలయొక్క సంబంధముచేత దారము శిరస్సున ధరింపబడుచున్నది.

పుష్పమూలం విచినుయా న్మూలచ్ఛేదం న కారయేత్.

పూలమొదలును త్రుంచవలెనేగాని చెట్టుమొదలంట నఱకరాదుగదా!

పుస్తకం వనితా విత్తం పరహస్తగతం గతమ్.

పుస్తకము, కాంత, ద్రవ్యము పరులకు చిక్కితే మఱి భద్రంగా రావు. పొత్తం చినిగి వస్తుంది. కాంత భ్రమయై వస్తుంది. ద్రవ్యం చిన్నమొత్తాలుగా వస్తుంది.

పుస్తకేషుచ యావిద్యా పరహస్తేషు యద్ధనమ్
సంగ్రామేచ గృహే సైన్యం తిస్రః పుంసాం విడంబనాః.

పుస్తకంలో ఉన్న చదువు, పరహస్తంలో ఉన్న ధనం, గృహమందే ఉన్న సైన్యం దండుగే కాని ఏ ప్రయోజనం లేదు.

పూర్వజన్మార్జితం కర్మ కర్తారమనుగచ్ఛతి.

తొలిపుట్టువున చేసికొన్న కర్మఫలం కర్త ననుసరిస్తుంది.

పూర్వజన్మసుకృతవ్యయలబ్ధా స్సంపదో విపదఏవ విమృష్టాః.

పూర్వపుణ్యక్షయానికి కారణమైన సిరులు విచారిస్తే ఆపదలే.

పూర్వావధీరితం శ్రేయో దుఃఖం హి పరివర్తతే.

మొదటవచ్చిన మేలును తిరస్కరిస్తే అది కీడుగా తిరిగి వస్తుంది.

పూర్వే వయసి తత్కుర్యా ద్యేన వృద్ధ స్సుఖం భవేత్.

వార్ధక్యమున సుఖపడుటకై చేయదగిన పనులను ముందుగానే పూర్తిచేసికోవలెను.

పృథివ్యాం త్రీణి రత్నాని జల మన్నం సుభాషితమ్.

ఈ లోకంలో మూడే రత్నాలు. జలము, అన్నము, సూక్తి.

ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవా మ్యాత్మమాయయా.

సర్వప్రాణులకు ఈశ్వరుడనైన నేను స్వకీయమైన ప్రకృతి నవలంబించి నా మాయచే అవతరించు చున్నాను (గీతావాక్యము).

ప్రక్షాలనాద్ధి పంకస్య దూరా దస్పర్శనం వరమ్.

అడుసు త్రొక్కడం కాలు కడగడంకన్న, దూరాన ఉండడం మేలు.

ప్రజ్ఞా నామ బలం హ్యేవం నిష్ప్రజ్ఞస్య బలేన కిమ్ ?

బుద్ధిబలమే బలం. మందబుద్ధికి శరీరబలం ఉండి ఏమిలాభం ?

ప్రతిగ్రహసమర్థోఽపి స్రసంగం తత్ర వర్జయేత్.

మంత్ర తంత్రాదులచే పాపం పోగొట్టుకొనే సమర్థతఉన్నప్పటికి, దానంపట్టే ప్రసంగమైనా చేయరాదని పెద్దల హితవు.

ప్రతిబింబే క్షణం నీరే శక్రస్యాపి శ్రియం హరేత్.

నీటిలో తన నీడచూచుకొంటే ఇంద్రునికైనా సిరి తొలగిపోతుంది.

ప్రత్యక్షే గురవః స్తుత్యాః పరోక్షే మిత్రబాంధవాః.

ప్రత్యక్షంలో గురువులు, పరోక్షంలో మిత్రులు, చుట్టాలు స్తోత్రార్హులు.

ప్రవ్యయాం ప్రత్యవేక్షేచ నర శ్చరిత మాత్మనః.

పురుషుడు నిత్యమును (తన జీవితము పసుకుల్ల చూసి ప్రజ్ఞ చమయా అని) తన దినచర్యను పరీక్షించుకొంటూ ఉండాలి.

ప్రత్యాసన్నే నృపత్వమాశ్రితజనం ప్రాయో నుషోక్షీయతే.

ఆపదలు రానున్నవాడి మనస్సు ఎఱుకు పొందుచాలి గుంటుంది బంగారు కోడి అసంభవమిన్న సంగతి సీతారాములకు తెలియదా!

ప్రథమకబళే మక్షికా పాతః.

మొదటి ముద్దలోనే ఈగపాటు.

ప్రథమాలీఢమధుపః పిబతి కటుభేషజమ్.

తేనె నాకినపిదప చేదుమందు త్రాగుతారు.

ప్రభవతి శుచి ర్మణిం బగాహే మణి రన్య మృదాదయః.

ఒక గురువుకొద్ద చదివేవిష్యులకే స్థానశక్తిలో తేడావస్తుంది. స్ఫటికమణి బింబాన్ని గ్రహిస్తుంది. మట్టిముద్ద కట్టిశక్తి లేదు.

ప్రభుచిత్త మేవహి జనోఽనువర్తతే.
(యథా రాజా తథా ప్రజాః.)

ప్రభుని చిత్త మెట్లో జనుల నడత అట్లు.

ప్రభుప్రసాదే విశ్వాసం న కుర్యా త్స్వప్నసన్నిభే.

స్వామిదయ కలవంటిది. నేడొక్కరీతి, రేపొక్కరీతి.

ప్రభూణాం హి విభూత్యర్థం, భాన త్యపదయే మనుః.

సంపదంధులైన ప్రభువులనుసన్న ఒకొర్యాల్పైన పనులుపెట్టుకుంది

ప్రమాదో ధీమతా మపి.

బుద్ధిమంతులకూడా ప్రమాదం తప్పదు.

ప్రయోజన మనుద్దిశ్య న మందోఽపి ప్రవర్తతే.

ఎంతటిమందబుద్ధియైనా లాభంలేని పనికి పూనడు.

ప్రయోజనాపేక్షితయా ప్రభూణాం
ప్రాయ శ్చలం గౌరవ మాశ్రితేషు.

ప్రభువులు తమ ఆశ్రయులందు మాత్రమే ఆశ్రితులను గౌరవిస్తారు.

ప్రశ్నచా రోత్తరం దేయం సహసా నావధీ త్క్వచిత్.

ముమ్మాయ ఆలోచించి జవాబిమ్ము. త్వరపడి ఎన్నడూ పలుకవద్దు.

ప్రాసాదశిఖరస్థోఽపి కాకః కిం గరుడాయతే?

మేడపై ఉన్నంతమాత్రాన కాకి గరుడపక్షి అవుతుందా?

(పంజరంబున గాకపక్షి నుంచిన లెస్స పలుకునే వింతైన చిలుకవలెను?)

ప్రసూతాంత చ యౌవనమ్.

బిడ్డను కనేవఱకే పరువం.

ప్రస్తావ సదృశం వాక్యం కుర్వాణో న వినశ్యతి.

సమయానికి తగ్గమాట పలికేవా డెన్నడూ చెడడు.

ప్రాకాశ్యం స్వగుణోదయేన గుణినో గచ్ఛంతి, కిం జన్మనా?

గొప్పవారు వంశగౌరవంచేకాదు, తమగుణాలచే వన్నెకెక్కుతారు.

ప్రాగల్భ్య హీనస్య నరస్య విద్యా
శస్త్రం యథా కాపురుషస్య హస్తే.

మందుడు నేర్చినచదువు, వెఱఱకుపేతి కత్తి ఒక్కరూపు.

ప్రాణంవాపి పరిత్యజ్య మానమే వాభిరక్షతు.

ప్రాణమైనా విడిచి మానం కాపాడుకోవాలి.

(ప్రాణమునైనను వదలుచు మానము రక్షించుకొన శ్రమ పడవలయున్.)

ప్రాణసంశయే బ్రాహ్మణోఽపి శస్త్ర మాదదీత.

ప్రాణాపాయం కలిగినప్పుడు విప్రుడునైతం కత్తి పట్టవచ్చు.

ప్రాణై రపిహి భృత్యానాం స్వామిసంరక్షణం వ్రతమ్.

సేవకులు స్వామిని కాపాడడంకోసం ప్రాణాలైనా అర్పించాలి.

ప్రాప్తవ్య మర్థం లభతే మనుష్యో
దేవోఽపితం లంఘయితుం న శక్తః.

నరుడు పొందదగ్గఫలం పొంది తీరుతాడు. దేవుడైనా వారింపలేడు.

ప్రాప్తాప్రాప్త ముపాసీత హృదయే నాపరాజితః.

సుఖదుఃఖాలు కలిమిలేములు, ఎప్పుడేవి ప్రాప్తించినా కలతనొందక అనుభవించాలి.

ప్రాప్తేతు షోడశే వర్షే గర్దబీ హ్యప్సరాయతే.

పదునారవయేడు రాగానే గాడిదకూడా దివ్యసుందరి అవుతుంది.

ప్రాప్తేతు షోడశేవర్షే పుత్త్రం మిత్రవ దాచరేత్.

[అయిదేళ్ళవరకు రాజును చూచినట్లు, పదేండ్లవఱకు దాసునితో సమంగాను చూడాలి.]

పదునాఱేండ్లకొడుకును మిత్రునివలె తలంచుతూ సలహా చెప్పాలి.

ప్రాప్తేఽపి సోమయాజిత్వే నంబిత్వం నైవ ముంచతి.

నంబి తనపేరు మార్చుకోనాలని యాగంచేసినా "నంబి సోమయాజు" లని పిలువ జొచ్చారు. పూర్వపు నంబిత్వం ఆతణ్ణి విడువలేదు.

ప్రాయ స్సజ్జనసంగతోఽపి లభతే దైవానురూపం ఫలమ్.

సాధుసంగమము దొరకినా కర్మఫలం అనుభవింపక తప్పదు. సముద్రుణ్ణి ఆశ్రయించినా బడబాగ్నికి, మేఘుణ్ణి ఆశ్రయించినా చాతకానికి తృష్ణతీరలేదు. శివుణ్ణి ఆశ్రయించినా చంద్రునికి పక్షక్షయరోగం తప్పలేదుగదా!

ప్రాయ స్సమాసన్న విపత్తికాలే
ధియోపి పుంసాం మలినీభవంతి.

కష్టాలు రానున్నప్పుడు పండితుల బుద్ధులుసైతం మొద్దుబారుతాయి. లోకంలో బంగారులేడి అసంభవమని తెలిపికూడా సీత కోరడం, రాముడు అంగీకరించడం జరుగలేదా!

ప్రాయేణ ధనినా మేవ ధనలోభో నిరంతరమ్.

శ్రీమంతులకే డబ్బుకక్కురితి మెండు.

ప్రాయేణ భార్యా దౌశ్శీల్యం స్నేహాంధో నేక్షతే జనః.

కామాంధుడు తన యాలి చీకటి తెలిసికోలేడు

ప్రాయేణ శ్రీమతాం లోకే భోక్తుం శక్తిర్న విద్యతే.

కుడిచి కూర్చుండే శ్రీమంతులకు అన్నమరిగించుకొనే శక్తికూడా ఉండదు.

ప్రాయేణాధమ మధ్య మోత్తమ గుణః సంసర్గతో జాయతే.

సంసర్గంవల్లనే ఉత్తమ మధ్యమాధమగుణాలు కల్గుతూ ఉంటాయి.

ప్రాయోగచ్ఛతి యత్ర భాగ్యరహిత స్తత్రైవ యాన్త్యాపదః.

అభాగ్యు డెటుపోయినా కష్టాలు వాణ్ణి వెన్నాడుతూనే ఉంటాయికదా!

ప్రారబ్దం భోగతో నశ్యే త్తత్త్వజ్ఞానేన సంచితమ్.

ప్రారబ్ధం అనుభవిస్తే తరుగుతుంది. తత్త్వజ్ఞానం కలిగితే సంచితం నశిస్తుంది.

ప్రారబ్ధ ముత్తమగుణా న పరిత్యజంతి.

మొదలుపెట్టిన పనులకు ఎన్ని ఆటంకములు కలిగినను ఉత్తములు సాధింపక విడువరు.

ప్రియంచ నానృతం బ్రూయా న్నబ్రూయా త్సత్య మప్రియం.

ముఖప్రీతికై కల్లమాటలు పలుకరాదు. నిజమైనా అనిష్టాలు పలుకరాదు.

ప్రియవాక్యప్రదానేన సర్వే తుష్యంతి జంతవః.

తియ్యని మాటల కంతా సంతోషిస్తారు. కాన మాటలలో పేదఱికం ఎన్నడూ చూపకూడదు.

బధిరా న్మందకర్ణ శ్శ్రేయాన్.

చెవిటి వానికన్న సొట్టచెవివాడు మేలు.

బలవతి సతి దైవే బంధుభిః కిం విధేయమ్ ?

కౌరవసభలో అమితబలాఢ్యులైన ఏవురు భర్తలు, భీష్మ ద్రోణ విదురాది పూజ్యులంతా చూస్తూ ఉండగా ద్రౌపదికి మానభంగ యత్నాలు జరిగాయంటే దైవబలం వ్యతిరేకమైనప్పుడు చుట్టాలు ఎంతమంది ఉన్నా దండుగే అని తోచకమానదుగదా!

బలవదపి శిక్షితానా మాత్మ న్యప్రత్యయం చేతః.

గురువులవద్ద ఎంత లెప్పగా క్రమశిక్షణ పొందినా, ఎంటివారి మన్నన పొందేవరకు ఆత్మశక్తియందు నమ్మకం తక్కువ.

బలవా నింద్రియ గ్రామో విద్వాంస మపి కర్షతి.

చలనశీలంగల ఇంద్రియాల సమూహం పండితులను సైతం లొంగదీయగలదు గదా! (పరమ యోగికైన బలిమిని నింద్రి । యగ్రామ మధికపీడ గలుగజేయుగాదె.)

బలీయసీ కేవల మీశ్వరేచ్ఛా.

ఈశ్వరసంకల్పం మిక్కిలి బలముగలది.

బహుభి ర్న విరోద్ధవ్యం దుర్జనై స్వజనై రపి.

దుర్జనులేగానీ, చుట్టాలేగానీ పదుగురితో కలహింపరాదు. సర్పము ఎంత బలవంతమైనా చలిచీమలచేత చిక్కి చావడంలేదా ?

బహువచన మల్పసారం యః కథయతి విప్రలాపీసః.

తక్కువసారంగల హెచ్చుప్రసంగం చేసేవాడు వదరుబోతు.

బహూనా మల్పసారాణాం సమవాయోహి దుర్జయః.

బలహీనులైనా పదుగురుకూడిన సంఘం పటిష్ఠమౌతుంది. గడ్డిపరకలచే కూర్చబడిన వెంటి ఏనుగులను బంధించడం లేదా ?

బాదరాయణ సంబంధా ద్యూయం యూయం వయం వయమ్.

మీ యింట బదరీవృక్షం, మాబండిని బదరీచక్రం; కనుక మనది బాదరాయణ సంబంధం.

బాలాదపి గ్రహీతవ్యం యుక్త ముక్తం మనీషిభిః.

మంచిమాట బాలునినోట వచ్చినా గ్రహింపవలసిందే.

బుధపూజాంచ కారయే ద్బుద్ధి పీడోపశాంతయే.

బుద్ధిదోష నివారణకోసం బుధగ్రహాన్ని ఆరాధించాలి.

బుద్ధయః కుబ్జ గామిన్యో భవంతి మహతామపి.

ఒక్కొక్కప్పుడు గొప్పవారి బుద్ధులు సైతం పెడదోవలు పడతాయి.

బుద్ధి రూప శీల లక్షణ సంపన్నా మువయచ్ఛేత.

బుద్ధి, రూపం, శీలం వగైరా మంచిలక్షణాలు గల కన్యను గ్రహించాలి.

బుద్ధి ర్నామచ సర్వత్ర ముఖ్యం మిత్రం న పౌరుషమ్.

వివేకమే నిజమైన చెలికాడు. పౌరుషం కాదు.

బుభుక్షితః కిం ద్విశరేణ భుంక్తే ?

ఆకలిగొన్నవాడు రెండు చేతులతో దినునా ?

బుభుక్షితః కిం నకరోతి పాపం ?

క్షీణా నరా నిష్కరుణా భవంతి.

ఆకలిగొన్నవాడు ఏ పాపమైనా చేస్తాడు. చెడినవాడు నిర్దయగా ఉంటాడు.

బ్రహ్మచర్య వానప్రస్థ సన్న్యాసాశ్రమాణి వర్జ్యాణి.

బ్రహ్మచర్యం, వానప్రస్థం, సన్న్యాసం అనే ఆశ్రమాలను కలిలో వరించాలి.

బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః.

బ్రహ్మమే సత్యము, జగత్తు మిథ్య. జీవుడే బ్రహ్మము. వేఱుకాదు.

బ్రాహ్మణం కుశలం పృచ్ఛేత్ క్షత్రబంధు మనామయం.

విప్రుని కుశలమా ? అనీ, రారాజును ఆరోగ్యమా ? అనీ పల్కరించాలి.

బ్రాహ్మణా న్నపరీక్షేత తీర్థక్షేత్ర నివాసినః.

పుణ్యక్షేత్రాలలోని విప్రుల శీలాన్ని, విద్యను, తపస్సును పరీక్షింపరాదు.

బ్రాహ్మీ ముహూర్త ఉత్తిష్ఠే ద్ధర్మార్థౌ చాను చింతయేత్.

వేకువనే ($4\frac{1}{2}$ గం.) లేచి ధార్మికంగా అర్థం గడించే మార్గమాలోచించాలి.

బ్రువతేహి ఫలేన సాధవో నతు కంఠేన నిజోపయోగితామ్.

సుజనులు క్రియలచే సాయపడతారు. మాటలచే కాదు.

భక్తం, రక్తం, సదాసక్తం, నిర్దోషం న పరిత్యజేత్.

భక్తుడు, రక్తుడు, నిర్దోషి అగు ఆశ్రితుణ్ణి విడువరాదు.

భక్షితేఽపి లశునే న శాంతో వ్యాధిః.

విధి తప్పి వెల్లుల్లి తిన్నా, వ్యాధి కుదురలేదు.

భక్ష్యమాణో నిరాదాయ స్సుమేరురపి హీయతే.

ఆదాయంలేకుండా తినడం మొదలుపెడితే, బంగరుకొండకూడా హరిస్తుంది.

భద్రం భద్ర మితి బ్రూయా ద్భద్ర మిత్యేవవా వదేత్.

శుభము, మంగళము, భద్రము అనెడు మంచిమాటలనే ఎల్లప్పుడు పలుకుచుండవలెను.

భర్తాచ స్త్రీకృతం పాపం శిష్యపాపం గురు ర్వ్రజేత్.

భార్యచేసిన పాపం భర్త, శిష్యుడు చేసిన పాపం గురువు పొందుతారు. సతి వ్రతలు, గురుభక్తులు మచ్చుకైనా దొరకని కలియుగంలో పైధర్మసూత్రాలకు తావు లేదు.

భవంతిహి సుఖోదర్కా విపదోహి మహాత్మనామ్.

గొప్పవారి కష్టాలు సుఖాంతాలు, చెడ్డవారి సిరులు దుఃఖాంతాలు.

భవితవ్యం భవత్యేవ నారికేళ ఫలాంబువత్.

కొబ్బరికాయలోని నీరులాగు రానున్నది వచ్చితీరుతుంది.

భవితవ్యానాం ద్వారాణి భవంతి సర్వత్ర.

కానున్న కార్యాలకు ద్వారాలు అంతటా తెఱచుకొని ఉంటాయి.

భాగ్యం ఫలతి సర్వత్ర న విద్యా నచ పౌరుషమ్.

అంతటా అదృష్టమే ఫలిస్తుంది. విద్యాపౌరుషాలు కావు. (సముద్రమథనకాలంలో విష్ణువు లక్ష్మిని, శివుడు విషాన్ని పొందారుకదా !)

భాగ్యవంతం ప్రసూయేథాః మాశూరం మాచ పండితమ్.

ఓ ద్రౌపదీ! అదృష్టశాలినే కను. శూరుణ్ణి, పండితుణ్ణి కనకు. పాండవులు నిర్భాగ్యులై అడవులవెంట తిరగడం చూస్తున్నావుగా ! (కుంతివాక్యము.)

భాగ్యహీనా న పశ్యంతి బహురత్నా వసుంధరా.

వసుంధర రత్నగర్భ. అభాగ్యులు చూడలేరుగా !

భారతః పంచమో వేద స్సుపుత్ర స్సప్తమో రసః.

భారతము అయిదవ వేదము. మంచికొడుకు ఏడవ రసం.

భార్యాదండః పృథక్శయ్యా, మిత్రదండ మభాషణమ్.

భార్యకు శిక్ష మాఱుపడక, చెలికానికి శిక్ష మాట్లాడకుండుట.

భార్యారూపవతీ శత్రుః - పుత్త్రశత్రు రపండితః.

అందమైన ఆలు, వివేకంలేని కొడుకు శత్రువులు.

భార్యాహీన గృహస్థస్య శూన్యమేవ గృహం మతం.

పుత్రులు, పౌత్రులు ఎంతమందిఉన్నా గృహస్థుకు ఆలులేని ఇల్లు పాడిల్లు.

భావేషు విద్యతే దేవ స్తస్మా ద్భావోహి కారణం.

మృత్తు, కాష్ఠం, పాషాణం అను వానియందు దేవుడులేడు. ఎచ్చటకలడని నీవుభావిస్తే అచ్చటనే ఉన్నాడు.

భుక్త్వా శతపదంగత్వా వామపార్శ్వేన సంవిశేత్.

భుజించాక నూఱడుగులు నడిచి ఎడమవైపుగా పండుకోవాలి.

భుజంగ ఏవ జానీతే భుజంగ చరణం సఖే
ఓ చెలికాడా! పాముకాళ్ళు పాముకే ఎఱుక.

భుంజానో న బహు బ్రూయా న్న నిందే దపి కంచన.
భోజనకాలమున ఎక్కువగా మాట్లాడరాదు. పరనిందాప్రసంగము చేయరాదు.

భూప్రదిక్షిణ షట్కేన తత్ఫలం మాతృవందనే.
తల్లికి మ్రొక్కితే ఆఱుమార్లు భూమిని చుట్టివచ్చినఫలం లభిస్తుంది.

భూపాలేచ దరిద్రేచ మృత్యోః సర్వత్ర తుల్యతా.
రాజునందు, పేదయందు మృత్యుదేవతకు సమభావమేకదా!

భూయోఽపి సిక్తః పయసా
ఘృతేన న నింబవృక్షో మధురత్వ మేతి.
పాలు, నేయి ఎన్నిసార్లుపోసి పెంచినా వేపకు తీపిరాదు.

భూషణంచ పతిః స్త్రీణాం శీలం సర్వస్య భూషణమ్.
ఇంతులకు మగడే నగ. ఎల్లరకు శీలమే నగ.

భేకోఽపి పాదప్రసరణాయ చేష్టతే.
శక్తిచాలని కప్పకూడా కాలు సాచాలనే చూస్తుంది.

భేకో యథా వ్యాలముఖే ప్రవిష్ట
స్సమక్షికాం ద్వేష్టివినష్ట బుద్ధిః.
పాముకోట చిక్కి ఉన్నా బుద్ధిమాలిన కప్ప ఈగను మ్రింగజూస్తుంది.

భోగేచ్ఛా నోపభోగేన భోగినాం జాతు శామ్యతి.
ఉప్పునీటివల్ల దప్పిక తగ్గనట్లు భోగాలవల్ల భోగులకు భోగేచ్ఛ తగ్గదు.

భోజనాంతే విషం వారి భోజనే చామృతం పరమ్.
భోజనకాలంలో త్రాగే జలం అమృతం. పిమ్మటిది విషం.

భ్రమ న్సంపూజ్యతే విప్రః స్త్రీ భ్రమంతీ వినశ్యతి.
తిరిగి పూజింపబడుతాడు విప్రుడు. తిరిగి చెడుతుండి ఆడది.

మణినా భూషిత స్సర్పః కిమసౌ న భయంకరః.
తలపై మణి తాల్చినా త్రాచు భయంకరంగానే ఉంటుంది.

మణినా వలయం వలయేన మణి ర్మణినా వలయేన విభాతి కరః.
మణిచేత కంకణం, కంకణంచేత మణి, కంకణంచేత మణిచేత చేయి ప్రకాశిస్తుంది.

మతిరేవ బలా ద్గరీయసీ యదభావే కరిణా మియం దశా.

మావటివాని అంకుశపుపోటు తిన్న ఏనుగు ఏమని ఘోష (ఘీం కారం) పెట్టుతోందో తెలుసా? ఈ లోకంలో దేహబలంకన్న బుద్ధిబలమే గొప్పది; అది లేకపోవడం చేతనే ఏన్గులకు ఈ దశ పట్టింది సుమా? అని.

మత్స్యపాదం జలే పశ్యే న్న నారీహృదయ స్థితమ్.

నీళ్ళలో చేపపాదమునైనా (తెల్లకాకినైనా) చూడగలముగాని, స్త్రీహృదయము తెలిసికొన సాధ్యముకాదు.

మదోపశమనం శాస్త్రం ఖలానాం కురుతే మదమ్.

శాస్త్రం సజ్జనులకు మదాన్ని తొలగిస్తుంది. దుష్టులకు మదాన్ని కలిగిస్తుంది. తేజస్సు కన్నులకు వెలుగును, గూబలకు అంధత్వాన్ని ప్రసాదిస్తుంది.

మద్భక్తా యత్ర గాయంతే తత్ర తిష్ఠామి నారద!

ఓయీ! నారదా! నేను వైకుంఠమునగాని, యోగిహృదయమునగాని, సూర్యునియందు గాని నివసించడంలేదు. నా భక్తులు గానంచేసేచోట ఉంటాను. (భగవంతుని వచనం.)

మధు తిష్ఠతి వాచి యోషితాం
హృదయే హాలాహలంమహ ద్విషమ్
మధు తిష్ఠతి జిహ్వాగ్రే హృది హాలాహలం విషమ్.

ఇంతులకు నాలుకచివర వాక్కులయందు తేనె, గుండెలలో విషము ఉంటుంది. కనుకనే పురుషులు అధరపానము, హృదయతాడనము చేస్తారు.

మధునా సించయే న్నింబం నింబః కిం మధురాయతే?

తేనెలో ముంచి నానవేసినా వేపకు తీపిరాదు.

మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః.

మనుజుల బంధమోక్షాలకు మనస్సే కారణం.

మనసా చింతితం కర్మ వచసా న ప్రకాశయేత్.

మనసున తలచినపని, మాటచే వెల్లడింపరాదు.

మనసిచ పరితుష్టే కోఽర్థవా న్కోదరిద్రః?

తృప్తిఅనేది ఉంటే పేదకూ, ధనికునకూ తేడాలేదు.

మనసా చింతితం కార్యం దైవమన్యత్తు చింతయేత్.

తానొకటి తలిస్తే దేవుడు వేఱొక్కటి తలుస్తాడు.

మనస్యేవ కృతం పాపం న శరీర కృతం కృతమ్.

మానసికపాపమే పాపం. శారీరకంకాదు. (పెండ్లామును, కూతుర్ను, చెల్లెలిని కాగిలించుకొంటాడు. భావాలుమాత్రం వేఱు.)

మనస్యేకం వచస్యేకం కర్మణ్యేకం మహాత్మనామ్.

మహాత్ముల మనస్సు, మాట, చేత ఒక్కటే.

మనీషిణ స్సంతి న తే హితైషిణో
హితైషిణ స్సంతి న తే మనీషిణః.

ధీమంతులున్నా హితం కోరరు. హితైషులున్నా ధీమంతులు కారు.

మనోజవంతు మాండవ్యో విప్రవాక్యం జనార్దనః.

ప్రయాణమునకు ఉపశకాలము తగిన దని గార్గ్యుడును, సుశకునము చూడబగు ఇది బృహస్పతి, మనోనిశ్చయమే తగిన కాలమని మాండవ్యుడును, విప్రవాక్యము నతిక్రమింపవలె నని జనార్దనుడును పలికిరి.

మనో ధావతి సర్వత మదోన్మత్త గజేంద్రవత్.

మదపిచ్చి ఎత్తిన ఏనుగులాగు మనస్సు ఎల్లప్పుడూ పరుగెత్తుతూ ఉంటుంది.

మనోరథానా మగతి ర్న విద్యతే.

కోర్కెల గమనానికి ఒక హద్దూపద్దూ లేదు.

మనోరథానా మతటాః ప్రవాహాః.

కోరికల ప్రవాహాలకు కట్టలు లేవు.

మన్యూపహరణా విప్రా శ్చక్రప్రహరణో హరిః.

కోపాయుధులు విప్రులు, చక్రాయుధుడు శ్రీహరి.

మన్యే దుర్జనచిత్తవృత్తిహరణే ధాతాపి భగ్నోద్యమః.

తుంటరుల దుర్నడతను బ్రహ్మకూడ మార్పుచేయలేడు.

మరణాంతాని వైరాణి యాచనాంతం హి గౌరవమ్.

యాచనతో గౌరవము, చావుతో పగలు నశిస్తాయి.

మహతా మాశ్రయః పుంసాం ఫలం భాగ్యానుసారతః.

పరుసకు గొప్పవారి అండ దొరికినా ఫలం కర్మానుగుణమే. శివుని కంఠమాశ్రయించినా వాసుకికి వాయుభక్షణమే గతి.

మహాత్యాపది సంప్రాప్తే స్మర్తవ్యో భగవా న్హరిః.

అపత్కాలం వచ్చినప్పుడు గోవిందాయని దేవునిగూర్చి మొఱపెట్టుకోదగును. పూర్వం రాజసభలో ద్రౌపదికి అక్షయ వస్త్రాలిచ్చి రక్షించాడు. పాహిపాహి అని మొఱపెట్టుకొన్న గజేంద్రుని కాపాడాడు.

మహతి దర్పణే మహా న్ముఖం; తదేవ కనీనికాయా మణు.
పెద్ద అద్దంలో పెద్దమొగం; అదే కంటిపాపలో అణుమాత్రం.

మహాగజాః పలాయంతే మశకానాంతు కా కథా ?
గొప్ప ఏనుగులే పరుగిడుతూంటే దోమలమాట చెప్పే దేమిటి ?

మహాజనస్య సంపర్కః కస్య నోన్నతికారణమ్ ?
గొప్పవారి చెలిమి నరుని అభివృద్ధికి హేతువు.

మహాజనో యేన గత స్స పంథాః.
పెద్దలు నడచినదే దారి.

మహా న్మహత్యేవ కరోతి విక్రమమ్.
గొప్పవాడు సాటివానిమీదనే తన పరాక్రమం చూపుతాడు.

మహామతి రపి ప్రాజ్ఞో న విశ్వాసం వ్రజే ద్రిపౌ.
తానెంతటి మేధావియైనా శత్రువు నెన్నడూ నమ్మకూడదు. నమ్మినందువల్ల బాలుని రూపుతాల్చిన ఇంద్రునిచే దితిగర్భస్థపిండం 49 ఖండాలుగా చీల్చబడింది. (వారే మరుద్గణం.)

మహామేఘః క్షారం పిబతి, కురుతే వారి మధురమ్.
ఉప్పునీరు త్రాగి మేఘుడు తియ్యనినీటి నిస్తాడు. (పాలుత్రాగి త్రాచు గరళాన్ని కక్కుతుంది.)

మహిషీ ప్రసవోన్ముఖీ, మహిషో మదనాతురః !
బఱ్ఱె ఈననున్నది, దున్న మరులుగొన్నది.

మహిష్యశ్చ మహిష్యశ్చ సంతి పుణ్యవతాం గృహే.
పుణ్యాత్ముల యిండ్లలో స్త్రీలు, పాడిబఱ్ఱెలు ఉంటాయి.

మాతాపితృకృతాభ్యాసో గుణతా మేతి బాలకః.
తల్లిదండ్రుల శిక్షణవల్లనే కొడుకు గుణవంతు డౌతాడు.

మాతాపుత్రవిరోధాయ హిరణ్యాయ నమోనమః.
తల్లికొడుకులకు కయ్యాలు పుట్టించే ద్రవ్యానికి నమస్కారం.

మాతా శత్రుః పితా వైరీ యేన బాలో న పాఠితః.
చిన్నతనాన చదివింపని తల్లి, తండ్రి బాలునకు వైరులు.

మాతృవ త్పరదారాంశ్చ పరద్రవ్యాణి లోష్టవత్.
పరస్త్రీలను తల్లిలాగు, పరద్రవ్యాన్ని మట్టిపెల్లలాగు చూడాలి.
(పరసతి కూటమిగోరకు, పరధనముల కాసపడకు.)

మాత్రా స్వస్రా దుహిత్రా వా నైకశయ్యాసనో భవేత్.

తల్లి, చెల్లె, కూతురు అనువారితో నైనా ఏకశయ్యపై, ఏకాసనంమీద కూర్చుండరాదు.

మాత్సర్యేణ దురాత్మకోఽపి సుజనం దృష్ట్వా సదా హాసతే.

దుష్టుడు మంచివాణ్ణి చూచినప్పుడెల్ల ఈర్ష్యతో నవ్వుతూంటాడు.

మా ధావ మా ధావ వినైవ దైవం

నో ధావనం సాధన మస్తి లక్ష్మ్యాః.

దైవబలంలేని రోజుల్లో ఉరక పరుగులుపెట్టకు. తిరగడమే ద్రవ్యసంపాదనకు సాధనంగా తలుస్తున్నావా? రాత్రిం బగళ్లు ఎక్కే గుమ్మము దిగే గుమ్మముగా తిరిగే కుక్కకు కలిగే ఫలమే నీకు సిద్ధిస్తుంది.

మానరక్షణార్థం ప్రాణ మపి పరిత్యజేత్.

ఆత్మగౌరవం కాపాడుకొనేటందుకు అవసరమైతే ప్రాణమైనా విడవాలి.

మార్దవే బహవో దోషా స్తాడనే బహవో గుణాః.

మెత్తదనంలో దోషాలు, తాడనంలో గుణాలు చాలా ఉన్నాయి.

మితం చ సారం చ వచో హి వాగ్మితా.

మితంగా సారవంతంగా పలికేవాడే వక్త.

మితం బ్రూయా ద్ధితం బ్రూయాత్.

మితముగా, హితముగా మాట్లాడాలి.

మిత్ర మాపది జానీయా ద్భార్యాం చ విభవక్షయే.

కష్టముల కడ్డుపడువాడే నిజమైనసఖుడు, సంపద నశించినను సేవించునదే విశ్వాసముగల పెండ్లాము.

మిథిలాయాం ప్రదీప్తాయాం న మే కించి త్ప్రదహ్యతే.

మిథిలానగరము తగులబడిపోయినప్పటికి నాకు పోయే దేమీ లేదు. [నిస్సంగుడైన జనకరాజర్షిమాట.]

ముహూర్త మపి జీవేత నర శ్శుక్లేన కర్మణా.

చెడ్డపనులుచేస్తూ కల్పాంతంవఱకు బ్రతికి ఉండడంకంటె నిర్దోషమైన కర్మచేస్తూ ముహూర్తకాలం జీవించినా చాలు.

ముహ్యన్మార్గ మమార్గం వా రాగాంధః కో హి పశ్యతి!

కాముకుడు చిత్తవైకల్యంచేత మంచి చెడ్డలను గుర్తించలేడు.

మూఢ జహీహి ధనాగమతృష్ణాం

కురు సద్బుద్ధిం మనసి వితృష్ణామ్.

ద్రవ్యం గడించాలనే దాహం విడిచి మనస్సునందు మంచిబుద్ధిని నెలకొల్పుము.

మూఢః పరప్రత్యయ నేయ బుద్ధిః.

మూఢులకు పరులమాటయందే నమ్మకం.

మూర్ఖశ్చ పుత్రో విధవా చ కన్యా
దహన్త్యమీ వహ్ని మృతే శరీరమ్.

కుగ్రామవాసం, కుజనసేవ, కోపిష్ఠి పెండ్లాము, మూర్ఖపుత్రుడు, విధవయైన కూతురు అగ్ని లేకుండా శరీరాన్ని దహిస్తారు.

మూరా శ్చ మూర్ఖై స్సుధియ స్సుధీభిః
సమానశీల వ్యసనేషు సఖ్యమ్.

మూర్ఖులు మూర్ఖులతో, ధీమంతులు ధీమంతులతో చెలిమిచేస్తారు. సమానమైన శీలం వ్యసనం కలవాళ్లకే చెలిమి చెల్లుతుందిగా!

మూర్ఖోఽపి మూర్ఖం దృష్ట్వా చ చందనాదపి శీతలః

మూర్ఖుడు మూర్ఖుణ్ణి చందనంగా, విద్వాంసుణ్ణి పితృహంతకుణ్ణిగా తలుస్తాడు

మూర్ఖోఽపి శోభతే తావ త్సభాయాం వస్త్రవేష్టితః.

మంచిబట్టలు తాల్చిన మూర్ఖుడు సైతం సభలో శోభిస్తాడు.

మూలే ఛిన్నే కుత్ర శాఖా ప్రరోహః?

వేరు కొట్టివేస్తే కొమ్మ లెట్లు మొలుస్తాయి?

మృతం డుండుభ మానాద్య కాకోఽపి గరుడాయతే.

బురదపామును ముక్కున గఱచుకొన్నంతమాత్రాన కాకి గరుడపక్షి కాదు.

మృతం స్యా ద్యాచితం భక్ష్య మమృతం స్యా దయాచితమ్.

బిచ్చపుకూడు చావుతో సమానం. కష్టార్జితం అమృతతుల్యం.

మృత్యు ర్వాస త్యవనిపం రణరంగభీరుమ్.

యుద్ధరంగమందు బెదరినరాజును చూచి మృత్యుదేవత నవ్వుతుంది.

మృత్యో ర్బిభేషి కిం మూఢ? భీతం ముంచతి కిం యమః?

ఓయీ! మూఢ! చావుకు భయపడుచున్నావా? బెదరేవాణ్ణిచూచి యముడు విడుస్తాడా? పుట్టనివాణ్ణి తీసికొనివెళ్ళలేడు కాబట్టి జన్మరాహిత్యంకోసం తంటాలంపడు.

మౌనం పండిత లక్షణమ్.

మౌనం బుద్ధిమంతుల లక్షణం.

మౌన మర్ధాంగీకారః.

ఉపేక్ష సగము సమ్మతి.

వినా నేన కలహో నాస్తి, నాస్తి జాగరతో భయమ్.
మౌనంవల్ల కలహము, జాగరూకతవల్ల భయము కలుగదు.

యత్ర స్వనర్థం తృణవ ద్ధరన్తి యత్రో ధర్మ స్తతో జయః.
సత్యమున్నచోట ధర్మము, ధర్మమున్నచోట జయము తప్పదు.

యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్ర దోషః?
కృషి చేసినా ఫలించకపోతే కర్త దోషంకాదు. దైవవిధి అట్టిది.

యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః.
స్త్రీలు గౌరవింపబడేయింట దేవతలు తృప్తిపడతారు.
(పతిలేని గృహ మేల సౌఖ్యంబు లేల?)

యత్ర మిత్రత్వ మిచ్ఛన్తి తత్ర త్రీణి న కారయేత్.
మైత్రి కలబడా అంటే వాగ్వాదం, అర్థసంబంధం, వానిభార్యతో గోష్ఠి వర్జించాలి.

యత్ర విద్యా న తత్ర శ్రీ ర్యత్ర శ్రీ ర్న సరస్వతీ.
విద్యవున్నచోట సిరి ఉండదు. సిరి ఉన్నచోట విద్య వుండదు.

యత్ర విద్వజ్జనో నాస్తి శ్లాఘ్యస్తత్ర కృతాల్పధీ రపి.
విద్వాంసులు లేనిచోట అల్పబుద్ధులకే అగ్రతాంబూలం. చెట్లు లేనిచోట ఆముదపు చెట్టే మహావృక్షం.

యత్రాకృతి స్తత్ర గుణా వసన్తి.
ఆకారమున్నచోట గుణాలుంటాయి.

యత్రాస్తి లక్ష్మీ ర్వినయో న తత్ర
మ్యాభ్యాగతో యత్ర న తత్ర లక్ష్మీః.
సిరిఉన్నచోట అడకువ, అతిథిపూజగలచోట సిరి లేదు.

యథా చిత్తం తథా వాచో యథా వాచ స్తథా క్రియాః.
చిత్త మెట్లో పలుకట్లు, మాట లెట్లో చేత లట్లు.

యథా తరుణ్యాః శ్రియ మాశ్రయంతి
సర్వే గుణాః కాంచన మాశ్రయంతి.
స్త్రీలవలె సమస్తగుణాలు బంగారాన్నే ఆశ్రయిస్తాయి.

యథా పితా తథా పుత్రో యథా బీజః తథాంకురః.
తండ్రి కా కొడుకు - వీధిత్తు కా మొలక.

యథా భావ స్తథా దేవః.
భావ మెట్టిదో జీవు తట్టివాడు.

యథా రాజా తథా ప్రజాః.

రా జెట్లో ప్రజ లట్లు.

యథార్థవాదీ బంధు విరోధీ.

నిజం పల్కితే నిష్ఠురం తిప్పదు.

యథైవ వాస్తే తథైవ వాస్తాం కాచః కాచో మణి ర్మణిః.

మణిని పాదాలకే అలంకరించుకోనీ, గాజుపూసను తలపైనే తాల్చనీ, పరీక్ష వచ్చి, నప్పుడు మణి మణే - గాజు గాజే.

యదన్నం భక్షయే న్నిత్యం జాయతే తాదృశీ ప్రజా.

తినే ఆహార మెట్టిదో కలిగే సంతతీ అట్టిదే.

యదన్యేషాం హితం న స్యా న్న తత్కర్యా ల్కదాచన.

ఇతరులకు మేలు కలుగజేయని పను లెన్నడును జేయరాదు.

యదభావి న తద్భావి భావిచే న్న తదన్యథా.

కానిది కానేకాదు. కానున్నది కాక మానదు.

యదహరేవ విరజ్యే త్తదహరేవ ప్రవ్రజేత్.

విరక్తి కలిగినప్పుడే సన్యసించాలి, ఆలస్యంవల్ల మార్పు రావచ్చు.

యది హృదయ మశుద్ధం తస్య సర్వం విరుద్ధమ్.

చిత్తం కళంకితమైతే వానికి సర్వము విరుద్ధంగానే ఉంటుంది.

యజ్జీవ రోచతే యస్మై భవే త్త త్తస్య సుందరమ్.

ఏది ఎవనికి ఇష్టమౌతుందో అదే వానికి అందమైనదిగా కొనవస్తుంది.

య ద్గతం త ద్గతం గతమ్.

పోయినది పోయినదే, తిరిగిరాదు.

య ద్దదాతి య దశ్నాతి తదేవ ధనినో ధనమ్.

పరులకు పెట్టి తానుతిన్నదే ధనికుని సొత్తు.

యద్య త్పరవశం కర్మ తత్త ద్య త్నేన వర్జయేత్.

పరవశమైన పనికి పూనకు, స్వవశమైనపని విడువకు.

యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్తదే వేతరో జనః.

పూజ్యు డేదిచేస్తే దాన్నే అనుసరిస్తుంది సమాజం.

యద్భావితాత్మా మ్రియతే జంతు స్తద్రూప మశ్నుతే.

జీవి ప్రాణాలువిడుస్తూ దేన్ని తలుస్తాడో ఆ రూపాన్నే తాల్చుతాడు.

యద్భూతహిత మత్యంతం తత్సత్య మితి ధారణా.

జీవకోటి కేది ఎక్కువ హితకరమో అదే సత్యవాక్కు.

యమిచ్ఛేత్సున రాయాంతం నైనం దూరం ప్రవేశయేత్.

త్వరలో రావాలని కోరితే ఎక్కువ దూరం సాగనంపరాదు.

యశో వా మృత్యు ర్వా.

నెగ్గితే కీర్తి, లేకుంటే వీరమరణం.

యస్య తిష్ఠే ద్గృహే దీప స్తస్య నాస్తి దరిద్రతా.

సర్వదా దీపంవెలిగే యింటి యజమానికి దారిద్ర్యం రాదు. [తూర్పున దీపం ఆయుర్వృద్ధి, ఉత్తరం సంపద్వృద్ధి, పడమర దుఃఖప్రదం, దక్షిణం ఆపాయహేతువు.]

యస్య ధర్మార్థ మర్థేహా త స్యానీహైవ శోభనా.

ద్రవ్యముగడించి ధర్మమునకై వినియోగించుటకన్న ఆర్జనకై యత్నింపకుండుట మేలు. (అడుసు త్రొక్క నేల ? కాలు కడగ నేల ?)

యస్య నాస్తి స్వయం ప్రజ్ఞా శాస్త్రం తస్య కరోతి కిమ్?

స్వతంత్రశక్తి లేనివానికి శాస్త్రం వల్ల (గ్రుడ్డివానికి అద్దంలాగు) ఎంతమాత్రము ప్రయోజనము లేదు.

య స్సర్వజ్ఞ మాత్మానం మనుతే మూఢ ఏవ సః.

తాను సర్వజ్ఞుడ నని తలచువాడే మూఢుడు.

య స్సర్వజ్ఞోఽపి మూఢమానీ భవతి స ఏవ విద్వాన్.

అన్నీ తెలిసి తెలియదనుకొనేవాడే విద్వాంసుడు.

య స్స్వభావో హి యస్యాస్తే స నిత్యం దురతిక్రమః.

పుట్టెకు పుట్టినబుద్ధి పుడకలతోగాని పోదు. కుక్కను రాజుగా చేసినా చెప్పులు కొరకడం మానదుగా !

యస్యానుగ్రహ మిచ్ఛామి తస్య విత్తం హరా మ్యహమ్.

నా కెవనియం దనుగ్రహము పొడమునో వానివిత్తమును హరింతును. (దేవునివాక్యము.)

యస్మిన్ జీవతి జీవంతి బహవ స్స తు జీవతి.

ఎవడు పెక్కుమంది జీవితానికి ఆధారభూతు డౌతాడో వాడే జీవించియున్నట్లు, కాకి బలిపిండాలు మెక్కుతూ చిరకాలం జీవిస్తే ఏమి ప్రయోజనం ?

యాంతి న్యాయప్రవృత్తస్య తిర్యంచోఽపి సహాయతామ్.

ధర్మమార్గాన నడచేవానికి జంతువులుసైతం సాయపడుతాయి. శ్రీరామచంద్రునకు కోతులు, ఉడత వారధికట్టుటలో సాయపడలేదా ?

యాంతే మతి స్సా గతిః.

అంత్యకాలమున బుద్ధి ఎట్టిదో గతి అట్టిది.

యాచకో యాచకం దృష్ట్వా శ్వాసవ ద్ఘుర్ఘురాయతే.

బిచ్చగాడు సాటివాణ్ణి చూచి కుక్కలాగు గుర్రు పెడతాడు.

యాచనా హి పురుషస్య మహత్త్వం

నాశయ త్యఖిలమేవ తథాహ్యాం.

యాచన పురుషుని గొప్పతనాన్ని నాశనం చేస్తుంది. యాచించాలనే కోరిక పుట్టేటప్పటికే విష్ణువంతవాడు వామనుడైనాడుగదా!

యస్యా మోహం వ బుద్ధిర్ణో తద్ధనం లబ్ధకామా.

నీచులవద్ద పాందడంకన్న ఉత్తములవద్ద యాచించుకోవడం మేలు.

యాదృశీ పురుష స్యాత్మా తాదృశం సుప్రభాషతే.

పురుషుని చిత్తవృత్తి యెట్లో పలుకు లట్లు.

యాదృశం భజతే హి స్త్రీ సుతం సూతే తథావిధమ్.

స్త్రీ ఎట్టివాణ్ణి సేవిస్తుందో అట్టికొడుకునే కంటుంది.

యాదృశీ భావనా యత్ర సిద్ధి ర్భవతి తాదృశీ.

జేవతీర్థయాత్రలపై పితలం పెట్టో సిద్ధి యట్లు.

యాదృశీ మాతా, తాదృశీ పుత్రీ.

తల్లి ఎట్టిదో, కూతు రట్టిది.

యా న్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని.

ఏవి అనింద్యకర్మలో వానినే ఆచరించాలి.

యా న్యస్మాకం సుచరితాని తాని త్వ యోపాస్యాని.

గురువుల మగు మేము చేసిన మంచిపనులే నీవు చేయాలి.

యామమధ్యే న భో క్తవ్యం ద్వియామం నైవ లంఘయేత్.

ప్రథమజామములోపున, రెండుజాములు దాటించి భుజింపరాదు.

యా యస్య ప్రకృతి స్స్వభావ జనితా కేనాపి న త్యజ్యతే.

పుట్టుకతోపుట్టిన బుద్ధి వుడకలతోగాని పోదు.

యావజ్జీవం సుఖం జీవే ద్ఋణం కృత్వా ఘృతం పిబేత్.

జీవుడు చచ్చాక పుట్టడం పట్టిమాట. కనీసాత్మవంచకు సుఖంగా జీవించాలి. అప్పుచేసి అయినా నేయి త్రాగాలి. (పాషండమతము.)

యావత్ స్వస్థో హ్యయం దేహో యావన్ మృత్యుశ్చ దూరతః.
చమురున్నంతవఱకే వ్యాధిభాగ్యానము.

యావదేవ భవేత్ క్షుత్ క్షీణా స్తావత్ర్పేయస్సమాచరేత్.
ఆరోగ్య మున్నంతవఱకే ధర్మ మార్జించుకోవాలి.

యావద్విభవో హ్యార్జన పక్షస్తావన్నిజపరివారో రక్షతి.
ద్రవ్యం గడిస్తూన్నంతవఱకే అయినబిడ్డల అపురూపాలు.

యావన్న స్ఫుటతి పురుషస్య పురతో వార్ధక్యరూపాణమ్.
పెట్టుపోతలు సాంతమున్నంతవఱకే తియమాటలు.

యుక్తియుక్తం గ్రాహ్యం బాలాదపి శుకాదపి.
బాలుడు పలికినా, చిలుక పలికినా మంచిమాట గ్రహింపవలసిందే.

యుక్తియుక్తం వచో గ్రాహ్యం నతు వృద్ధస్య గౌరవాత్.
వృద్ధగౌరవాన్నబట్టి మొగమోడకు. మంచిమాటనే గ్రహించాలి.

యేతు వృద్ధాగతి నిర్గిరం పరిహాతం తే కే సి జానిమహే.
ఏ లాభం లేకున్నా పెద్దల కార్యాలు చెఱిచే వాళ్ళ నేపేరున పిలవాలో ?

యేన కేనాప్యుపాయేన ప్రసిద్ధః పురుషో భవేత్.
కుండలు బద్దలుకొట్టనీ, బట్టలు నడిమికి చింపనీ, గాడిదలాగా ఓండ్రపెట్టనీ, ఒకవిధంగా పురుషుడు బిడ్డమాదికి తెలియాలి.

యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజా మ్యహమ్.
ఎవరు నన్నెట్లు సేవిస్తారో వారి కట్టి ఫలాన్నే ఇస్తాను.

యోయద్యవతి బీజం హి లభతే సోఽపి తత్ఫలమ్.
ఎవ డేవిత్తు నాటుతాడో వాడా జాతిఫలాన్ని పొందుతాడు.

యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే.
యోగులు అహంకారం ఆసక్తి విడచి చిత్తశుద్ధికోసమే కర్మచేస్తారు.

యోజనానాం సహస్రం తు శనైర్గచ్ఛే త్పిపీలికా.
చీమ మందంగా నడకసాగిస్తూ వేయియోజనాల దూరంకూడా పోగలుగుతోంది.

యో యత్ర కుశలః కార్యే తత్ర తం వినియోజయేత్.
ఏపనియం దెవనికి నేర్పున్నదో వాని నాపనిలో నియమించాలి.

యోఽర్థే శుచి స్సహి శుచి ర్న మృద్వారిశుచి శ్శుచిః.
ద్రవ్యవిషయంలో చూపే నిజాయతీయే శుచి, మట్టి, నీరు తున్నగువానిచే పలుమారు పడద్రోమి కడగడం శుచికాదు.

యోవై చిత్తేన దూరస్థ స్సమీపస్థోఽపి దూరతః.
మనస్సు కలియనివాడు దగ్గఱున్నా దూరాన ఉన్నట్లే.

రంధ్రాన్వేషీచ సర్వత్ర దూషకో మూషకో యథా.
రంధ్రాలు వెదకడంలో దుష్టుడు, పందికొక్కు ఒక్కటే.

రక్షే దేవ స్వదేహాన్ని పశ్చా ద్ధర్మం సమాశ్రయేత్.
ముందు శరీరాన్ని, పిమ్మట ధర్మాన్ని కాపాడుకోవాలి.

రజసా శుద్ధ్యతే నారీ, నదీ వేగేన శుద్ధ్యతి.
ముట్టుపెత్తురు పోయాక కాంత, ప్రవహించేత నది పరిశుద్ధ మౌతుంది.

రత్నవ్యయేన పాషాణం కోహి రక్షితు మర్హతి?
మణు అమ్మి రాళ్లను ఎవడు కాపాడుతాడు?

రమ్యాణాం వికృతి రపి శ్రియం తనోతి.
స్వభావసుందరులకు వికృతికూడా శోభిస్తుంది.

రాజసం తామసం చైవ దూరతః పరివర్జయేత్.
రజస్తమోగుణాలను విడువుము. సాత్వికుడవగుము.

రాజా హరతి సర్వస్వం తత్ర కా పరివేదనా?
రాజే సమస్తము హరిస్తే విచారించడం వేనికి?

రాజ్యంతే నరకం – తద్వ ద్యాచనాంతం హి గౌరవమ్.
రాజ్యం పాలించాక నరకం, యాచించాక అగౌరవం ప్రాప్తిస్తుంది.
(అధికారాంతిమసందు చూడవలదా యాయయ్య సౌభాగ్యముల్?)

రాత్రౌచ వృక్షమూలాని దూరతః పరివర్జయేత్.
రాత్రులు చెట్లక్రింద ఉండవద్దు. 1. చెట్లు రాత్రులందు విషవాయువును విడుచును.
2. అపాయకరమైన విషజంతువులు, భూతాదులు చెట్లను ఆశ్రయించి యుండవచ్చుకూడా.

రాత్రౌ క్షీరాన్న భుక్త్వా ఆయుర్వృద్ధి ర్దినే దినే.
రాత్రులు పాలన్నం తినేవానికి ఆయువు పెరుగుతుంది.

రామరావణయో ర్యుద్ధం రామరావణయో రివ.
రామరావణ యుద్ధానికి సాటి రామరావణ యుద్ధమే.

రాఘవాయ స్వస్తి – రావణాయ స్వస్తి.
రామరావణు లిద్దరికి మేలగునాక.

రాహుపూజాం చ కారయేద్ జ్ఞానపీడోపశాంతయే.

జ్ఞానపీడా నివారణార్థం రాహుగ్రహాన్ని ఆరాధించాలి.

రిక్తపాణి ర్న పశ్యేత్తు రాజానం ద్రైవతం గురుమ్.

ప్రభువును, దేవతను, గురువును వట్టిచేతులతో చూడరాదు.

రిక్త స్సరో భవతి హిగా లఘుఃపూర్ణతా గౌరవాయ.

రిక్తుణ్ణి తేలికగాను, పూర్ణుణ్ణి గౌరవంగాను చూస్తారు.

రూపద్రవ్య విహీనాంశ్చ జాతిహీనాంశ్చ నాక్షిపేత్.

అంగహీనులను, విద్యాహీనులను, కురూపులను, పేదలను, జాతిహీనులను అధిక్షేపించ రాదు.

రేవాతీరే తపఃకుర్యా న్మరణం జాహ్నవీతటే.

రేవాతీరాన తపస్సు, గంగాతీరాన శరీరత్యాగం చెయ్యాలి.

రోగీచ దేవతాభక్తో-వృద్ధా వేశ్యా తపస్వినీ.

రోగి దైవభక్తుడు, ముసలివెలయాలు తాపసి.

లంఘనం పరమౌషధమ్.

రోగానికి ఉపవసించుటే మంచిమందు.

లజ్జా మేకాం పరిత్యజ్య త్రిలోకవిజయీ భవేత్.

సిగ్గు ఒకటి విడిస్తే మూడులోకాలు జయిస్తాడు.

లభేత వా ప్రార్థయితా నవా శ్రియం
శ్రియా దురాపఃకథ మాప్సితో భవేత్?

లక్ష్మిని కోరేవాడు కృతార్థుడు కావచ్చు. కాకపోవచ్చు. సిరిచా మోకాలడ్డేవాడు ఉంటాడా?

లలాటలిఖితా రేఖా పరిమార్టుం న శక్యతే.

నుదుటవ్రాత హరిహర బ్రహ్మలకైనా చెరుపరాదు.

లవణం వ్యంజనం లేహ్యం హస్తదత్తం న భక్షయేత్.

ఉప్పు, కూర, పచ్చడి చేతిలో పడ్డించినచో తినరాదు.

లక్ష్మీర్యస్య గృహే సదైవ భజతి ప్రాయోజగద్వంద్యతామ్.

ఎవ నింట సిరిసంపద లుంటాయో వాడే పూజ్యుడు.

లక్ష్మీర్వసతి జిహ్వాగ్రే జిహ్వాగ్రే మిత్రబాంధవాః.

నాలుక-చివర సిరి, చుట్టాలు, చెలికాండ్రు వసిస్తారు. అంతేకాదు బంధనప్రాప్తి, మరణ ప్రాప్తి కూడా.

లాలనే బహవో దోషా స్తాడనే బహవో గుణాః.

బుజ్జగింపువల్ల దోషాలు, తాడనంవల్ల గుణాలు కలుగుతాయి. కనుక శిష్యుణ్ణి, పుత్రుణ్ణి దండించాలే కాని బుజ్జగించరాదు.

లిఖిత మపి లలాటే ప్రోజ్ఝితుం కస్సమర్థః ?

నుదుటి వ్రాతను ఎవ్వడూ తుడువలేడు.

లుబ్ధ మర్థేన గృహ్ణీయా ద్యుద్ధ మంజలికర్మణా.

పిసినారిని ద్రవ్యంచేత, సహితుణ్ణి నతిచేత లోబర్చుకోవాలి.

లుబ్ధానాం యాచక శ్శత్రు-శ్శూరాణాం చంద్ర మా రిపుః.

లోభులకు బిచ్చగాడు, దొంగలకు చంద్రుడు శత్రువులు.

లుబ్ధేన సంచితం ద్రవ్యం సమూలం చ వినశ్యతి.

లాభి కూడబెట్టిన సొత్తు మొదలంటా నశిస్తుంది.

లేఖనీ పుస్తకం రామా పరహస్తే గతా గతా.

కలము, పొత్తము, ఇంతి పరులకు చిక్కితే మటి రావు.

లోకజ్ఞస్య సమస్తశాస్త్రవిదుషో ధర్మే మతి స్సర్వదా.

జంతువులలో నరజన్మ దుర్లభం. అందులోను పురుషత్వం, పిమ్మట ఆత్మజ్ఞానం, వక్తృత్వం, లోకజ్ఞానం, చివరకు సమస్తశాస్త్రవిజ్ఞానమున్నా ధర్మబుద్ధిమాత్రం దుర్లభం కదా!

లోకసంగ్రహ మేవార్థం కర్మ కర్తు మిహార్హసి.

జ్ఞానివైనా లోకసంగ్రహార్థం నిత్యకర్మలు చేస్తూ ఉండాలి.

లోకాః పశ్యత! దైవమీహహి నృణాం వృద్ధ్యాక్షయే కారణమ్.

పొట్టకోసం పెట్టెకు రంధ్రంచేసి లోన ప్రవేశించినది ఎలుక. ఆకలితో, నిరాశతో లోన చిక్కిఉన్న పాము ఎలుకను తిని బయటికి వచ్చింది. ఆహా! జీవుల వృద్ధిక్షయాలకు దైవమే కారణం కదా!

లోకే పశుశ్చ మూర్ఖశ్చ నిర్విశేషమతీ సమౌ.

విచక్షణలేని మూర్ఖుడూ, పశువూ సమానం.

లోకో భిన్నరుచిః.

ప్రజలు వేరు వేరు రుచులు కలవారు.

లోకేషు నిర్ధనో దుఃఖీ - ఋణగ్రస్త స్తతోఽధికమ్.

ద్రవ్యంలేనివాడు దుఃఖాలపాలు. అప్పులున్నవాడు అంతకంటెనూ.

లోభ శోక భయ క్రోధ వేగా న్నివారయేత్.

లోభం, శోకం, భయం, క్రోధం అనేవాని తీవ్రత నణచాలి.

లౌకికానాం హి సాధూనా మర్థం వా గనువర్తతే.

పెద్ద లెట్లు పలికినా వారి వాక్కులు సార్థకములే.

వంచనం చావమానం చ మతిమా న్న ప్రకాశయేత్.

బుద్ధిమంతుడు తన అవమానాన్ని, మోసాన్ని వెల్లడించుకోడు.

వక్తా దశ సహస్రేషు - దాతా భవతి వా న వా.

పదివేల కొక వక్త ఉండును. దాత ఉండునో ఉండడో తెలియదు.

వక్తారో దర్దురా యత్ర తత్ర మౌనం హి శోభతే.

వర్షకాలమందు కప్పలు బెకబెకలాడేవేళ కోకిలలు మౌనముతాల్చుటే మంచిదిగదా.

వక్తా శ్రోతా చ యత్రాస్తి రమంతే తత్ర సంపదః.

చెప్పేవాడు, వినేవాడు ఉన్నచోట సిరులకు లోటుండదు.

వక్రే విధౌ వద కథం వ్యవసాయసిద్ధిః ?

విధి వక్రించి యుండగా కార్యసిద్ధి యెట్లు ?

వచ స్తత్రైవ వక్తవ్యం - యత్రోక్తం సఫలం భవేత్.

పని జరుగుతుందని తోచినప్పుడే కోరక వెల్లడించాలి.

వచ స్యేకం మన స్యేకం కర్మ ణ్యేకం మహాత్మనాం.

మహాత్ములకు తలపు, మాట, చేష్ట ఒక్కటిగానే ఉండును.

వనేషు దోషాః ప్రభవంతి రాగిణాం

గృహేషు పంచేంద్రియ నిగ్రహ స్తపః.

విరాగులకు తపస్సు ఇంటియందే సాగుతుంది. అనురాగులకు వనమందైనా దోషాలే కలుగుతాయి.

వయసి గతే కః కామవికారః ?

శ్శుష్కే నీరే కః కాసారః ?

గతించాక కామము, నీరెండాక చెఱువు ఎక్కడిది ?

వయో గతే కిం వనితా విలాపః ?

పయోగతే కిం ఖలు సేతుబంధః ?

యౌవనం గతించాక కాంతాగోష్ఠి - నీరు పోయాక ఆనకట్ట ఎందులకు?

వరం క్లైబ్యం పుంసాం న చ పరకలత్రాభిగమనమ్.
పరకాంతల పొత్తుకన్న నపుంసకత్వము మేలు.

వరం ప్రాణత్యాగో న చ పిశునవాక్యే ష్వభిరుచిః.
చాడీలమాద అభిరుచికన్న ప్రాణ త్యాగమైనా మేలు.

వరం ప్రాణత్యాగో న పున రధమానా ముపగమః.
అల్పులను సేవించుటకంటె చచ్చుట మేలు.

వరం భిక్షాశిత్వం న చ పరధనాస్వాదనసుఖమ్.
పరులసొత్తుకై అల్లుబు చాచడంకన్న తిరిపెపుకూడు మేలు.

వరం వహ్నౌ పాత స్తదపి న కృతశ్శీలవిలయః.
శీలం విడవడంకంటె నిప్పున దూకడం మేలు.

వరంహి మానినో మృత్యు ర్న చ దైన్యం స్వజీవాగ్రతః.
చుట్టాలు, పరివారము ఎదుట బేలతనం చూపడంకన్న చావడం మేలు.

వర మద్య కపోత శ్శ్యో మయూ రాత్.
నేటి దొరకబోవు నెమిలికన్న రేపు దొరకిన పావురం మేలు.

వర మేకో గుణీ పుత్రో న చ మూర్ఖ శతైరపి.
మూర్ఖులైన నూర్గురు కొడుకులకన్న గుణవంతుడైన కొడుకు ఒక్కడే మేలు.

వ ర్తమానేన కాలేన వ ర్తయంతి విచక్షణాః.
వివేకులు అప్పటికి తగినట్లు నడచుకొంటారు.
(చేతనగువాడు కార్యమునకై తగ్గును, వంగుగాక యల్పుండగునా ?)

వసంతకాలే సంప్రాప్తే కాకః కాకః పికః పికః.
కాకి, కోయిల చూడడానికి నల్లగా ఒక విధంగానే ఉంటాయి. వసంతకాలము వచ్చినప్పుడు మాత్రము కోయిల తియ్యగా కూస్తుంది. కాకి కఠోరంగా అరుస్తుంది.

వహే దమిత్రం స్కంధేన యావ త్కాలవిపర్యయః.
కాల మనుకూలించేవఱకు శత్రువును సేవించాలి.

వాక్య స్యాకాలయు క్తస్య ధారయే ద్వేగ ముత్తమమ్.
కాల మనుకూలంగా లేనప్పుడు మాటలమీద్రత నణచాలి.

వాచః క ర్మాతిరిచ్యతే.
మాటకన్న చేత గొప్పది.

వాచ్యావాచ్యం ప్రకుపితో నైవ జానాతి కర్హిచిత్.
కోప మగ్గలమైనప్పుడు మానవుడు మాటల ఒప్పుతప్పుల నెఱుగడు.

వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే.
లెస్సగా సంస్కరింపబడిన వాక్కు నరునకు శోభ నిస్తుంది.

వాసిష్ఠదత్తలగ్నోఽపి రామః కిం భ్రమతే వనమ్ ?
వసిష్ఠునంతటి బ్రహ్మర్షి ఎక్కో ఆలోచించి రాజ్యాభిషేక ముహూర్తం ఏర్పాటు చేశాడు. అయినా శ్రీరామునకు అరణ్యవాసయోగం తప్పింది కాదు.

వింశత్యబ్దాధికా న్పుత్రా న్ప్రేరయేద్గృహకర్మసు.
ఇరువది యేండ్లుదాటిన కుమారులను ఇంటిపనులలో నియోగించవలెను.

వికారహేతౌ సతి విక్రియంతే
యేషాం న చేతాంసి త ఏవ ధీరాః.
వికార హేతువు లెన్నియున్నా కలత పొందని చిత్తముకలవారే ధీరులు.

విక్రీతం నిజ మాత్మానం వస్త్రై స్సంస్కురుతే జడః.
తా నమ్ముడైనా తన దేహాన్ని అలంకరించుకొంటాడు మందబుద్ధి.

విక్రీతే కరిణి కి మంకుశే వివాదః ?
ఏనుగు నమ్మినవెనుక అంకుశమునకై వివాద మేల ?

వికృతిం నైవ గచ్ఛంతి సంగదోషేణ సాధవః.
సుజనులు సంగదోషంచేత మార్పుచెందరు. మహాసర్పా లెన్ని చుట్టుకొన్నా చందనపుచెట్టుకు విష మెక్కడుకదా !

వితరతి యావద్దాతా తావత్సకలోఽపి భవతి కలభాషీ.
దాత వితరణం చేస్తున్నంతకాలం పొగడుతుంది సమాజం.

విత్తవత్సు కృపణాం వృత్తిం వృథా మా కృథాః.
ధనికవర్గంవద్ద వ్యర్థంగా ఎన్నడు చేతులు నలపకు.

విత్తేఽతీతే వితరణమతిం కర్తు మిచ్ఛంతి మూఢాః.
ద్రవ్యంకాస్తా హరించాక త్యాగబుద్ధి నేర్చుకొంటారు మందబుద్ధులు. (ప్రవాహం గతించాక ఆనకట్ట, యౌవనం గతించాక పెండ్లి, ముసలితనంలో తీర్థయాత్ర.)

విత్తేన కిం వితరణం యది నాస్తి దీనే?
పేదల కష్టాలలో వినియోగపడని ద్రవ్య మెంతున్నా దండుగే.

విదగ్ధా అపి వంచ్యంతే విటవర్ణనయా స్త్రియః.
స్త్రీ లెంత జాణలైనా విటుల ప్రసంగాలకు మోసపోతారు.

విదధాతి రంధ్ర మేకో గుణవా నన్యస్తు పిదధాతి.
రంధ్రాలు చేసేవాడు ఒక్కడు - వానిని కప్పివుచ్చేవాడు మరొక్కడు

విద్యయా సహ మర్తవ్యం - న చైనా మూఢరే పపిత్.

చదువుచెప్పక చనిపోయినా తప్పులేదు. కాని గొడ్డుబుద్ధికి మాత్రం చెప్పకూడదు.

విద్యార్థినాం న సుఖం న నిద్రా
క్షుధార్తినాం న రుచి ర్న పక్వమ్.

విద్యార్థికి సుఖము, నిద్ర లేవు. ఆకలిగొన్నవానికి రుచి పచి లేదు.

విద్యానాశాయ కల్యాణం - సర్వనాశాయ శోభనమ్.

వివాహం విద్యానాశానికి - శోభనం సర్వనాశానికి హేతువులు.

విద్యా మిత్రం ప్రవాసేషు - భార్యా మిత్రం గృహేషుచ.

పరదేశాలలో చదువు మిత్రము, ఇంటిలో భార్య మిత్రము.

విద్వాన్ సర్వత్ర పూజ్యతే నహి ధనం విద్యావిహీనః పశుః.

రాజసభలందు మన్నింపబడేది విద్యకొని ధనం కాదు. కనుక విద్యాగంధంలేనివాడు రెండు కాళ్ళజంతువే. (విద్యలేనివాడు వింతపశువు.)

విద్యారూపం కురూపాణాం క్షమా రూపం తపస్వినాం.

కురూపులకు చదువు, తాపసులకు ఓరిమి రూపాన్ని ఇస్తాయి.

విద్యాసమం నాస్తి శరీరభూషణం
చింతాసమం నాస్తి శరీరశోషణమ్.

చదువుకు సాటి సగ - బెంగకు సాటి ఎండుతెగులు లేదు.

విద్యాహీనా న శోభంతే నిర్గంధా ఇవ కింశుకాః.

రూపము, యౌవనము కలిగి గొప్పకులంలో పుట్టినా చదువులేని మొండకులు, వాసనలేని మోదుగపూలు ఒక్కటే.

విద్వత్కవయః కవయః కేవల కవయస్తు కపయః.

పండిత కవులే కవులు - కేవలకవులు కపులు గారు, కపులు.

విద్వా నేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్.

విద్వాంసుడు పడ్డ పరిశ్రము విద్వాంసునకే తెలియును.

విద్వా న్విభాతి పురుషేషు విచక్షణేషు.

వివేకుల మధ్య ఉన్నప్పుడే విద్వాంసుడు శోభిస్తాడు.

విద్వా న్కులీనో న కరోతి గర్వం
బల్పంతి మూఢాస్తు గుణై ర్విహీనాః.

కులీనుడగు పండితుడు గర్వించడు. మందబుద్ధులే పటపట వాగుతారు.

విధి రహో బలవా నితి మే మతిః.

అన్నిటికంటె విధియే బలవత్తరమయిన దని నా ఊహ.

విధివశా త్ప్రాప్తేన సంతుష్యతామ్.

దైవవశాత్తు అభ్యమైనదానితో సంతుష్టి పడాలి.

విధే ర్విలాసా నబ్ధేశ్చ తరంగా న్కోహి తర్కయేత్ ?

విధివిలాసాలు, సముద్రతరంగాలు ఊహాతీతాలు.

విధౌ వక్రే మూర్ధ్ని స్థితవతి వయం కే పుస రమీ !

దౌర్భాగ్యం నెత్తిపై తిష్టవేసుకొని ఉన్నప్పుడు ఎవ్వరూ ఏమీ చేయలేరు.

వినష్టో రావణో లౌల్యా దతి సర్వత్ర వర్జయేత్.

వ్రాడ్డుకప్పి స్త్రీలోలవల్ల రావణుడు నశించాడు. కనుక మితిమీఱి ప్రవర్తించరాదు

వినాయకం ప్రకుర్వాణో రచయామాస వానరమ్.

గణపతి విగ్రహం చేయబోతే కోతిబొమ్మగా తయారయింది.

వినాశకాలే విపరీతబుద్ధిః.

చెడుకాలానికి విరుద్ధమైన బుద్ధులు పుట్టును.

వినాశే బహవో దోషా జీవన్ భద్రాణి పశ్యతి.

చచ్చిపోతే ఏముంది ? బ్రతికిఉంటే మంగళాలు పొందవచ్చు.

విపది హంత సుధాపి విషాయతే !

కష్టకాలంలో అమృతం కూడా విషమౌతుంది.

విప్రాః పశ్చిమబుద్ధయః.

విప్రులకు బుద్ధి పెడతల నుంటుంది. కనుకనే కార్య మయ్యాక ఆలోచిస్తారు.

విప్రియ మప్యాకర్ణ్య బ్రూతే ప్రియమేవ సర్వదా సుజనః.

అప్రియాలు విన్నా సుజనుడు మంచిమాటలే పల్కుతాడు.

విభవా స్సర్వతః పూజ్యా న శరీరాణి దేహినామ్.

పూజింపబడేవి సంపదలు - జీవుల శరీరాలు కావు.

విముఖా బాంధవా యాంతి ధర్మ స్త మనుగచ్ఛతి.

మృతదేహాన్ని చూచి చుట్టాలు పెడమొగం పెడతారు. వెన్నంటి పోయేది ధర్మ మొక్కటే.

విరక్తస్య తృణం భార్యా నిస్పృహస్య తృణం జగత్.

విరక్తునకు పెండ్లాము, నిష్కామికి జగత్తు తృణసమానము.

విషమీతం హ్యనుక్త మనుతాపం జనయతి.

చెప్పదలచింది చెప్పనిచో అనుతాపం కలుగుతుంది.

వివాహశ్చ వివాదశ్చ సమయో రేవ శోభతే.

వియ్యమైనా, కయ్యమైనా సాటివారికే శోభిస్తుంది.

వివేకభ్రష్టానాం భవతి వినిపాత శ్శతముఖః.

వివేకం నశించినవాళ్లకు నూఱువిధాలుగా పతనం కలుగుతుంది.

వివేకో నాస్తి మూర్ఖాణాం – వినాశో నాస్తి కర్మణామ్.

మూఢులకు వివేకం – కర్మలకు నాశం లేదు.

విశుద్ధ సత్త్వా విరళాః పునః స్త్రియః.

పరిశుద్ధ స్వభావంగల కాంత లరుదు.

విశ్వాసో నైవ కర్తవ్యో స్త్రీషు రాజకులేషు చ.

కాంతలను, రాజవంశీయులను నమ్మరాదు.

విషం గోష్ఠీ దరిద్రస్య, వృద్ధస్య తరుణీ విషమ్.

పేదకు సల్లాపం, ముసలికి పడచు విషం.

విషమప్యమృతం క్వచి ద్భవే
దమృతం వా విష మీశ్వరేచ్ఛయా.

ఈశ్వర సంకల్పంచేత విషమే అమృతం, అమృతమే విషం అౌతుంది.

విష మస్తు నచా స్యస్తు పటూటోపో భయంకరః.

విషమున్నా లేకున్నా ప్రాణం పడగవిత్తి బుస్సుమని బెదరించాలి. మొత్తమనం చూపితే అంతా తల కొక బాదు బాదుతారు గదా!

విషవృక్షోఽపి సంవర్ధ్య స్వయం ఛేత్తు మసాంప్రతమ్.

విషవృక్షమైనా పెంచినదాన్ని చేతులారా ఛేదించరాదు.

విషస్య విషయాణాంచ దూర మస్యంతరాంతరమ్.

విషమునకు, విషయాలకు చాల తారతమ్యము గలదు. విషము తన్ను భుజించినవానికే చంపగలదు. విషయాలు తన్ను స్మరించినంత మాత్రానే చంపగలవు.

విషాద ప్యమృతం గ్రాహ్యం బాలాదపి సుభాషితమ్.

మృతమును విషమునుండియైనను, మంచిమాటను బాలునిపద్దనైనను గ్రహింపవలెను.

విష్ణుపాదోదకం పీత్వా కోటి జన్మాఘనాశనమ్.

విష్ణుపాదజలమును పానముచేసినచో కోటిజన్మలందు చేసిన పాపములు నశించును.

విసర్జయే త్పరమతద్వేషం స్వమత దురభిమానం చ.
పరమతద్వేషం, స్వమత దురభిమానం త్యజించాలి.

వృణు తేహ విమృశ్యకారిణం గుణలుబ్ధాః స్వయమేవ సంపదః.
విచారించి పనిచేసేవాణ్ణి సిరులు స్వయంగా వరిస్తాయి.

వృత్తం యత్నేన సంరక్షే ద్విత్తమాయాతి యాతిచ.
వూనికతో శీలం కాపాడుకో. విత్తం వస్తుంది. పోతుంది. శీలంచెడితే నీవు నశించినట్లే.

వృథా దానం సమర్థస్య – వృథా దీపో దివాపి చ.
తృప్తునకు భోజనం, శ్రీమంతునకు దానం, పగటిదీపం దండుగ.

వృథా వివాదవాక్యాని పరీవాదం చ వర్జయేత్.
వితండవాదాన్ని, పరనిందను విడిచిపెట్టు.

వృథా వృష్టి స్సముద్రేషు వృథా దీపో దివాపిచ.
సముద్ర వృష్టి, పగటి దీపం దండుగ.

వృద్ధస్య తరుణీ భార్యా ప్రాణేభ్యోఽపి గరీయసీ.
ముదుసలికి పసుచు పెండ్లాము ప్రాణాలకన్నా తీపి.

వృద్ధస్య వచనం గ్రాహ్య మాపత్కాలే హ్యుపస్థితే.
ఆపదవచ్చినప్పుడు పెద్దలసలహా పాటించాలి.

వృద్ధి మిచ్ఛతో మూలం వినశ్యతి.
వడ్డీకి ఆశపడితే ఆసలుకే మోసంవస్తుంది.

వృద్ధో యాతి గృహీత్వా దండం
తదపి న ముంచ త్యాశాపిణ్డమ్.
అవయవాలు సడలినా, తల పండినా, పండ్లూడినా, ఊతకఱ్ఱ చేతికివచ్చినా, ఆదెంత గట్టిపిండమోగాని, ఆశాపిండం చిక్కలేదు సరిగదా బలుస్తోంది.

వృశ్చిక భియా పలాయమానః ఆశీవిషముఖే నిపతితః.
తేలుకు బెదరి పరుగెత్తి పాముపాత పడ్డాడు.

వృశ్చికస్య విషం పుచ్ఛం సర్వాంగే దుర్జనో విషమ్.
పాముకు పంటియందు, జ్ఞాతికి కంటియందు, తేలుకు కొండెయందు, దుష్టునకు నిలువెల్ల విషం ఉంటుంది.

వృషభకలహే వల్మ పాదభంగః.
ఆబోతుల పోట్లాటలో దూడకాలు విరిగినది.

వేధా ద్వేధా భ్రమం చక్రే కాంతాసు కనకేషు చ.

విధాత వనులకు కాంతి, కనకాలపై తగని ఆశ పుట్టించాడు.

వేషం న విశ్వసే ల్లాజ్ఞో వే బో వేషాయ జాయతే.

వస్త్రాద్యలంకరణము నిజరూపమును గప్పిపుచ్చి కృత్రిమరూపమును వెల్లడిస్తుంది. ఇట్టి వేషమూచి తెలివైనవా డెన్నడూ నమ్మగూడదు, మోసపోగూడదు.

వైద్యరాజ! నమ స్తుభ్యం యమరాజ సహోదర!

యమునకు సోదరుడు అని చెప్పదగ్గ ఓ వైద్యరాజా! నీకు నా నమస్కారము. యమధర్మరాజుగారు ప్రాణాలుమాత్రమే తీస్తాడు. నీవు ప్రాణాలతోబాటు విత్తాన్నగూడా తోడుకొని పోతావుగదా!

వైశ్యో వికాల్వసఘాతుకః.

కోమటి నమ్మినవాణ్ణి మోసం చేస్తాడు.

వ్యవహారేణ జాయంతే మిత్రాణి రిపవ స్తథా.

ఈ లోకమున వ్యవహారమచేతనే కర్తవులు, మిత్రులు కలుగుతూంటారు.

వ్యసనానంతరం సౌఖ్యం వ్యల్పమ వ్యధికం భవేత్.

కష్టాలతరువాత కలిగినసౌఖ్యం అల్పమైనా అధికంగానే తోస్తుంది. కషాయం సేవించాక నీళ్ళు త్రాగినా రుచిగానే ఉంటాయి.

వ్యసనేన చ మూర్ఖాణాం నిద్రయా కలహేన వా.

మూర్ఖులకు నిద్ర, కలహం, వ్యసనం ఆసువానితో కాలం గడుస్తుంది.

వ్యాకులోఽపి విపత్కాలే స్మరేద్విష్ణుం సదా హృది.

కష్టాలు కలతపెట్టినా అంపశయ్యపై భీష్మునిలాగ జీవుణ్ణి స్మరించాలి.

వ్యాఘ్రస్య చోపవాసస్య పారణం పశుమారణం.

పెద్దపులి పస్తుకు పశుమాంసమే పారణము.

వ్యాయామం శీఘ్రగమనం శకటారోహణం త్యజేత్.

గర్భిణి పరిశ్రమ, పరుగు, బండిప్రయాణం ఆనువానిని వర్జించాలి.

వ్రజ త్యధః ప్రయా త్యుచ్చై ర్నరః స్వైరేవ చేష్టితైః.

మానవుడు గొయ్యి త్రవ్వుకొని అధోలోకాలకు పోయినా, ప్రాసాద నిర్మాణం చేసికొని ఉత్తమలోకాలకు పోయినా వాని కర్మలే కారణ మౌతాయి.

శకటం పంచమా స్తేషు దశమా స్తేషు వాజినం.

బండికి అయిదు బారలు, గుఱ్ఱానికి పది బారలు విడవాలి.

శఠం ప్రతి శఠం బ్రూయాత్.

దుష్టుడికి తగినట్లు జవాబు చెప్పాలి.
(కుక్కకొటుకు చెప్పదెబ్బ.)

శతం విహాయ భోక్తవ్యం సహస్రం స్నానమాచరేత్.

నూఱుపనులు విడిచి భుజించాలి, వేయివిడిచి స్నానం చేయాలి.

శతాంధాః కూపం ప్రవిశన్తి.

నూర్గురు గ్రుడ్డివాండ్రు ఒకరి కొకరు సాయమై నూతపడ్డారు.

శతాశ్వః క్షత్రియో రాజా శతశ్లోకేన పండితః.

మాఱు గుఱ్ఱాలుగల క్షత్రియుడే రాజు. నూఱు శ్లోకాలు వచ్చినవాడే పండితుడు.

శతేషు జాయతే శూర స్సహస్రేషుచ పండితః.

నూర్లలో ఒక్కశూరుడు, వేలలో నొక్క పండితుడు ఉంటాడు.

శత్రో రపి గుణా వాచ్యా దోషా వాచ్యా గురో రపి.

పగతుని మంచిని, గురుని చెడ్డనుకూడ చెప్పుకోవాలి.

శని పూజాం చ కారయేత్ ప్రాణపీడోపశాంతయే.

ప్రాణపీడా పరిహారార్థం శనిగ్రహాన్ని ఆరాధించాలి.

శనైశ్శనైశ్చ భోక్తవ్యం స్వయం విత్త ముపార్జితమ్.

తాను గడించుకొన్న విత్తమునైనా మెల్ల మెల్లగా అనుభవించాలి. రసాయనంలాగు ఒక్కసారిగా అనుభవింపరాదనుట.

శనై శ్శనైః పీ పీ త్వాదమ్.

అడుగులు చప్పుడుచేయక మెల్లగా నడవాలి.

శయనస్థో న భుంజీత – న పాణిస్థం న చాసనే.

తల్పం, చేయి, పీట అనువానిపై పదార్థా లుంచుకొని తినరాదు.

శరది న వర్షతి గర్జతి – వర్షతి వర్షాసు నిస్స్వనో మేఘుః.

శరత్కాలమేఘం గర్జిస్తుండేగాని వర్షించదు. వర్షాకాలమబ్బు వర్షిస్తుండేగాని గర్జించదు. నీచులకు, ఉత్తములకు గల తారతమ్య మిదే.

శరీరం వ్రణవత్పశ్యే దన్నం తు వ్రణలేపనమ్
వ్రణసేచనవద్వాసం వస్త్రంతు వ్రణపట్టవత్.

శరీరము ఒకపుండు. అన్నము పుండుపై కట్టేమందు. త్రాగేనీరు పుండును కడిగేజలము. వస్త్రము పుండుపైన చుట్టే గుడ్డ.

శరీర మాద్యం ఖలు ధర్మసాధనమ్.

శరీరము మొదటి ధర్మసాధనము.

శరీర స్యాత్యయే చైవ సమీహ్య వసుధాం చరేత్.

దేహాపాయస్థితియందైనా క్రిందుమూడక నడువరాదు. శరీరానికి పతనం కలిగేస్థితి వచ్చినా తప్పుడుగు వేయరాదు.

శశ్వో సిమీలనేనైవ మృత్యుం పరిజహీర్షతి.

కిరాతునిజూచి కండ్లుమూసికొని కుందేలు చావుతప్పినట్లు తలస్తుంది.

శాంతహీన తపసః క్రియా వృథా
తింత్రిణీరసవిహీన భోజనమ్.

శీర్మలేని తపస్సు, చారులేని భోజనం దండుగ.

శాక మూల ఫలాదీని దంతచ్ఛేదై ర్న భక్షయేత్.

కాయ, మూర, పండు వగైరాలను కొంటికి తినరాదు.

శాకాయ వా స్యా ల్లవణాయ వా స్యాత్.

మూరకో ఉప్పుకో ఆవుతుంది.

శామ్యే త్ప్రత్యపకారేణ నోపకారేణ దుర్జనః.

పీచుడు ఉపకృతిచే శమించడు. ప్రత్యపకారంచేతనే తగ్గుతాడు.

శాస్త్రా ణ్యధీత్యాపి భవంతి మూర్ఖా
యస్తు క్రియావాన్ పురుష స్స విద్వాన్.

శాస్త్రాలు చదివినా మూర్ఖులే అవుతారు. ఆచరించేవాడే విద్వాసుడు.

శిరఃస్నాతశ్చ తైలేన నాంగం కించి దపి స్పృశేత్.

స్నానంచేశాక నువ్వులనూనె మూట్టరాదు.

శిరో నాస్తి శిరోవ్యథా !

పెండలం తలలేదు. తలనొప్పి యట !

శీర్షే సర్పో దేశాంతరే వైద్యః.

తలపై త్రాచు, దూరాన వైద్యుడు.

శివస్య హృదయం విష్ణు ర్విష్ణోశ్చ హృదయం శివః.

శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివకేశవులకు అభేదము.

శీలం రక్షతు మేధావీ ప్రాప్తు మిచ్ఛ న్సుఖత్రయమ్.

తెలివైనవాడు 1 ప్రశంస, 2 ద్రవ్యలాభం, 3 స్వర్గభోగము మూడుసుఖాలూ పొందాలంటే శీలం రక్షించుకోవాలి.

శీలం హి సర్వస్య నరస్య భూషణమ్.

ప్రతిమానవునకు శీలమే భూషణము.

శుక ! పంజరబంధ స్తే మధురాణాం గిరాం ఫలమ్.

సమస్తపక్షిసమూహానికి స్వచ్ఛందసంచారము కలిగి ఉండగా ఓచిలుకా! నీ కీ పంజర బంధము నీ మధురవాక్కుల ఫలితమే సుమా.

శుక్రపూజాం చ కారయే త్పత్నీపీడోపశాంతయే.

భార్యయొక్క బాధల నివృత్తికోసం శుక్రగ్రహాన్ని ఆరాధించాలి.

శుచి భూషయతి శ్రుతం వపుః

ప్రశమ స్తస్య భవ త్యలంక్రియా.

మానవులకు శాస్త్రజ్ఞానమే భూషణము. దానికి శాంతియే ఆభరణము.

శుచి ర్భూమిగతం తోయం శుచి ర్నారీ పతివ్రతా.

నేలపై పడ్డ జలము, పతిభక్తిగల సతి శుచి.

శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే.

యోగభ్రష్టుడు శ్రీమంతుల యిండ్లలో జనిస్తాడు.

శునః పుచ్ఛ మివ వ్యర్థం జీవితం విద్యయా వినా.

చదువులేని జీవితము కుక్కతోకలాగు డండుగ.

శునః పుచ్ఛ మి వానర్థం పాండిత్యం ధర్మవర్జితమ్.

కుక్కతోక, ధర్మచింత లేని పాండిత్యము అనర్థదాయకము.

శుని చైవ శ్వపాకేచ పండితా స్సమదర్శినః.

బ్రాహ్మణుణ్ణి, గోవును, గుఱ్ఱాన్ని, కుక్కను, కుక్కమాంసంతినే శ్వపచుణ్ణి సమంగా చూస్తారు ప్రాజ్ఞులు.

శుభం బ్రూయా త్రియం బ్రూయా

న్న బ్రూయా త్సత్య మప్రియమ్.

శుభంపలుకు, ఇష్టవచనాలు పలుకు; నిజమైనా అప్రియాలు పలుకకు.

శుభం వా ప్యశుభం కర్మ ఫలకాల మపేక్షతే.

శుభమైనా అశుభమైనా కర్మ ఫలకాలానికై ఎదురుచూస్తుంది. శరదృతువులో పంటకే వసంతకాలంలో ఫలింపదుగదా!

శుభస్య శీఘ్రం, మశుభస్య కాలహరణమ్.

మంచిపనికి వేగిరపాటు, చెడ్డపనికి కాలక్షేపం చేయాలి.

శుష్కకాష్ఠం చ మూర్ఖశ్చ భిద్యతే న చ నమ్యతే.

ఫలించినచెట్లు, గుణవంతులు తలవంచే ఉంటారు. ఎండుకట్టెవలె మొండికట్టె విఱువ బడునేగాని వంచబడడు.

శుష్కవైరం వివాదం చ న కుర్యాత్కేనచిత్సహ.

ఎవ్వరితోడను శుష్కవైరము, పిడివాదము చేయకూడదు.

శుష్కే నీరే కః కాసారో - జ్ఞాతే తత్త్వే క స్సంసారః ?

నీరెండినవెనుక చెఱువెక్కడిది ? తత్త్వము తెలిసినవెనుక సంసార మెక్కడిది ?

శైలే శైలే న మాణిక్యం మౌక్తికం న గజే గజే.

ప్రతి పర్వతమందు మాణిక్యాలు దొరకవు. ప్రతిఏనుగునందు ముత్యాలు ఉండవు.

శోకం మా కురు కుక్కుర! సత్త్వే
ష్వహ మధమ ఇతి ముధా సాధో !

సాధుజంతువైన ఓ శునకమా ! కృతఘ్నుడనే కుక్కను చూచి నేను జంతువులలో అధముడనై వుట్టానే అనే దీర్ఘవిచారం ఇక విడిచిపెట్టు.

శ్మశ్రుకర్మ భవే న్నైవ నవమే దివసే క్వచిత్.

తొమ్మిదవ రోజున క్షురకర్మ చేయించుకొనరాదు.

శ్రద్దధాన శ్శుభాం విద్యా మాదదీ తావరా దపి.

మంచివిద్యను తక్కువవానినుండియైనా శ్రద్ధతో గ్రహించాలి.

శ్రద్ధానుసారిణీ విద్యా - బుద్ధిః కర్మానుసారిణీ.

శ్రద్ధనుబట్టి చదువు, కర్మనుబట్టి బుద్ధి కలుగుతుంది.

[కృషినిబట్టి లక్ష్మి, అదృష్టాన్నిబట్టి ఫలము.]

శ్వః కర్తవ్య మద్యైవ కుర్వీత.

రేపు చేయదగినది ఇప్పుడే ముగించుకొనవలెను.

శ్వపచోపి మహీపాల ! విష్ణుభక్తో ద్విజాధికః.

కుక్కమాంసము తినేవాడైనా భగవద్భక్తుడు విప్రునికంటె అధికుడు.

శ్వశురగృహం పరమసుఖం త్రిరాత్రా చ్ఛునక సమానః.

అల్లునకు మామగారి ఇల్లు సుఖమే. అట్లని మూడు రాత్రులుంటే శునకసమానం.

శ్వ స్సర్వకర ణీయాని కుర్యా దద్యైవ బుద్ధిమాన్.

ఉత్తరక్షణంలో ఏమి జరుగుతుందో ఎవ్వరికి తెలియదు. కాన వివేకి రేపు చేయదగ్గపని ఇప్పుడే చేయాలి.

శ్యాలతో గృహనాశాయ - సర్వనాశాయ మాతులః.

భావమరిది గృహనాశానికి, మేనమామ సర్వనాశానికి కారకులు. ధృతరాష్ట్రునకు భావమరిది, దుర్యోధనునకు మేనమామ అయిన శకుని ఇల్లు చేరి గృహనాశానికి, సర్వనాశానికి కారణమయ్యాడు.

శ్వా భవ త్యపకారాయ లిహ న్నపి దశ న్నపి.

తొక్క ప్రేమతో నాకినా, పగతో కఱచినా కష్టమే కదా!

శ్రియం హి సతతోత్సాహో దుర్బలోఽపి సమశ్నుతే.

బలహీనుడైనా ఉత్సాహ శక్తిగవాడు సంపదలు పొందుతాడు.

శ్రేయాంసి బహువిఘ్నాని భవంతి మహతా మపి.

మంచిపనులు మొదలుపెట్టినచో మహత్ములకైనా ఆటంకాలు వొచ్చు.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్.

యథావిధిగా చేయబడే పరధర్మముకన్న గుణహీనమైన స్వధర్మమే మేలు.

మట్కర్ణో భిద్యతే మంత్ర శ్చతుష్కర్ణః స్థిరీభవేత్.

ఇద్దరిలో మంత్రం గోప్యం - మూగ్గురిలో బట్టబయలు.

సంకటే హి పరీక్ష్యంతే ప్రాజ్ఞా, శూరాశ్చ సంగరే.

కష్టాలలో ప్రాజ్ఞులు, సంగరంలో శూరులు పరీక్షింపబడుతారు.

సంగం త్యక్త్వా ఫలంచైవ స త్యాగ స్సాత్త్వికో మతః.

సంగాన్ని, ఫలితాన్ని విడిచివేదే సాత్త్వికమైన త్యాగం.

సంగమా ద్ధ్వసతే స త్త్వం నారీ ప్రత్యక్షరాక్షసీ.

దర్శనంవల్ల చిత్తాన్ని, స్పర్శనంవల్ల ధనాన్ని, సంగమంవల్ల బలాన్ని హరిస్తుంది ప్రత్యక్ష రాక్షసియైన స్త్రీ.

సంగా త్సంజాయతే కామః కామా త్క్రోధోఽభిజాయతే.

సంగంవల్ల కామం, కామము ఫలింపనప్పుడు క్రోధం కలుగుతుంది.

సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయమ్.

సంగీతం, సాహిత్యం సరస్వతీదేవికి రెండు కుచములు.

సంత స్స్వయం పరహితే విహితాభియోగాః.

సజ్జనులు తమ్ము పరులు వేడకమునుపే ఉపకారం చేస్తారు.

సంతోష ఏవ పురుషస్య పరం నిధానమ్.

పరునకు సంతృప్తికన్న వేఱు వొన్నిధి లేదు. పర్వాలు గాలి ప్రాణికి బలంగానే ఉన్నాయి. గడ్డి గాదంతిన్నా అడవి ఏనుగు బలంగానే ఉన్నాయి. మనుజుల కందమూలాలతని కాలం గడపడంలేదా?

సంతోష స్త్రీషు కర్తవ్య స్స్వదారే భోజనే ధనే.

పెండ్లాము, భోజనం, ద్రవ్యం అనేవానిపై తృప్తి వహించు.

సందీప్తే భవనేతు కూపఖననం ప్రత్యుద్యమః కీదృశః!

ఇల్లు కాలేట్పుడు నూయి త్రవ్వే యత్న మెంతటి అవివేక పూరితము!

సంధ్యాయా మశితాన్నం గురూపాహారం పరిత్యజేత్.

సంధ్యాకాలమున మిగుల చల్లని, పుల్లని, బలకరమైన ఆహారం తినరాదు.

సంపత్తౌ కర్కశం చిత్తం ఖల స్యాపది కోమలమ్.

దుర్జనులచిత్తం సంపదలు వచ్చినప్పుడు కర్కశంగాను, ఆపదలందు కోమలంగాను ఉంటుంది.

సంపత్తౌ చ విపత్తౌ చ మహతా మేకరూపతా.

గొప్పవారు కలిగినవాడు ఎగిరెగిరి పడరు. లేమినాడు పెత్తి నోరు మెత్తకొని ఏడ్వరు. సూర్యుడు ఉదయించేవేళ, అస్తమించే వేళ కూడ రక్తుడే.

సంపత్సు మహతాం చిత్తం భవత్యుత్పలకోమలమ్.

సంపదలందు మహాత్ముల చిత్తము కలువపూలవలె సుకుమారము.

సంపదో మహతా మేవ మహతా మేవ చాపదః.

సంపదలూ, ఆపదలూ మహాత్ములకే. చంద్రునకే వృద్ధిక్షయాలు.

సంప ద్విపత్సు మోదఖేదౌ వర్జయేత్.

సంపదలందు మోదము, ఆపదలందు ఖేదము విడవాలి.

సంపూర్ణ కుంభో న కరోతి శబ్దమ్.

నిండుకుండ తొణకదు. చప్పుడు చేయదు.

(సంపదలు గల్గుతవి మహాజనుల హృదయ మభినవోత్పలకోమలంబగుచు వెలయును.)

సంభావయే న్మాతృవచనం జగన్మాతృ శాసన మితి.

తల్లిమాట జగదంబ ఆజ్ఞగా తలచుకోవాలి.

సంశయాత్మా వినశ్యతి.

సందేహచిత్తుడు నశిస్తాడు.

సంసర్గజా దోషగుణా భవంతి సంసర్గజాః పుణ్యగుణా భవంతి.

గుణదోషాలు, పుణ్యగుణాలు సంసర్గంవల్లనే కలుగుతాయి.

సంసార విషవృక్షస్య ద్వే ఫలే హ్యమృతోపమే.

సంసారమనే విషవృక్షానికి రెండు అమృతఫలాలు - కేశవభక్తి, తద్భక్త పరిచర్య.

సకృ జ్జల్పంతి రాజాన స్సకృ జ్జల్పంతి పండితాః.

ప్రభువులు, పండితులు మితభాషులు.

స జాతో యేన జాతేన యాతి వంశ స్సమున్నతిమ్.

ఎవనిచేత వంశం మేలుకొక్కుతుందో వానిదే ధన్యజన్మ.

సజీవం దహతే చింతా నిర్జీవం దహతే చితా.

చితి ప్రాణం లేని దేహాన్ని - చింత సజీవశరీరాన్ని దహిస్తుంది.

సజ్జన ఏవహి విద్యా శోభాయై భవతి దుర్జనే మోహాః.

సజ్జనునియందు విద్య శోభిస్తుంది. దుర్జనునియం దది వ్యర్థము. దూరదృష్టి కలదని గద్దనెవ్వరు గారవిస్తారు ?

సజ్జనసంగో మా భూ ద్యది సంగో మాస్తు.

సజ్జనసాంగత్యము దొరకనిచో మఱి స్నేహమే వద్దు. చెలిమి లభిస్తే వియోగమే వద్దు. వియోగమే లభిస్తే మఱి జీవితమే వద్దు.

సజ్జనస్య హృదయం నవనీతం
యద్వదంతి కవయ స్తదలీకమ్.

సజ్జన చిత్తము వెన్నలాంటిదని చెప్పే కవులవాక్కు అసత్యం. పరుల హృదయతాపానికి సుజనహృదయం కరుగుతుంది. వెన్న కరుగదుగదా !

సజ్జనై స్సంగతం కుర్యా ద్ధర్మాయ చ సుఖాయ చ.

ధర్మమును సుఖాన్ని పొందాలంటే మంచివారి చెలిమి చేయాలి.

సతాం హి సందేహపదేషు వస్తుషు
ప్రమాణ మంతఃకరణ ప్రవృత్తయః.

సంశయాస్పదాల్లో మహాత్ములకు వారి చిత్తప్రవృత్తులే ప్రమాణం.
(ఎందు సందేహ వస్తువులందు సరయ నాత్మగతులె ప్రమాణంబు లార్యులకును.)

సతి విభవే న జీర్ణ మలవద్వాసా స్యాత్.

కలిమి ఉన్నప్పుడు చినిగిన, మాసిన బట్టలు కట్టకూడదు.

సతీ మపి జ్ఞాతికులైకసంశ్రయాం
జనోఽన్యథా భర్తృమతీం విశంకతే.

మగవాలు చిరకాలం పుట్టింట ఉంచే శీలవతినైనా అన్యథా శంకిస్తారు. కనుక మగని కిష్టురాలైనా కోకపోయినా పతివద్దనే ఉండాలి.

[పతులకడన యనికి సతులకు ధర్మవు । సతుల కేదుగడయు పతులు చూవె]

స తు భవతి దరిద్రో యస్య తృష్ణా విశాలా.
ఎవని ఆశకు అంతము లేదో వాడే దరిద్రుడు.

సత్పుత్ర ఏవ కులసద్మని తోఽపి దీపః.
వంశమనే గృహానికి మంచికొడుకే గొప్ప దీపం.

సత్యం నామావ్యయం నిత్య మవికారి తథైవచ.
సత్యం నశింపదు, నిత్యమూ మార్పుచెందదు.

సత్యం బ్రూయా త్ప్రియం బ్రూయా
న్న బ్రూయా త్సత్య మప్రియమ్.
ప్రియము, సత్యము అగు వాక్కు పలుకు. సత్యమైనా అప్రియం పలుకకు.

సత్యం సత్యం మునే ర్వాక్యం నాదత్త ముపతిష్ఠతే.
పెట్టనిదే పుట్టదు అన్న మహర్షులనూక్తి నిజం. అక్షరాల నిజం. పృథివి అంతా జలమయం అయినా చాతకపక్షిపాలిట ఎడారియేగా ?

సత్యపూతాం వదే ద్వాచం - మనఃపూతం సమాచరేత్.
శుచియైన సత్యవాక్కునే పలుకు. పవిత్రమని తోచినదాన్నే ఆచరించు.

సత్యస్య వచనం శ్రేయ స్సత్యాదపి హితం వదేత్.
సత్యము పల్కుట శ్రేయస్కరము. సర్వప్రాణులకును హితమగునట్లు పలుకుట సత్యముకన్న మంచిది.

సత్యా న్నాస్తి పరో ధర్మో సత్యం పుత్త్రశతా ద్వరమ్.
సత్యము ఉత్తమధర్మము. నూర్గురుపుత్రులకంటె సత్యం గొప్పది.

సత్రే భుక్తి ర్మఠే నిద్రా.
సత్రంలో భోజనం - మఠంలో నిద్ర.

సత్సంగతిః కథయ కిం న కరోతి పుంసామ్ ?
చిత్తాన్ని నిర్మలంగా చేసేది, పుణ్యాత్ముణ్ణి చేసేది, పేరు ప్రతిష్ఠలు తెచ్చేది అగు సజ్జన సాంగత్యం సమస్తమంగళాలను చేకూరుస్తూంది.

సత్సంగతాని నిధనా న్యపి తారయంతి.
మంచివారితోడి చెలిమి చావునుకూడా తప్పిస్తుంది. చూ. మార్కండేయచరిత్ర.

సదసద్వా నహి విదుః కుస్త్రీవచనమోహితాః.
చెడిపెల తీపిమాటలకు లోబడేవారికి మంచిచెడ్డలు తెలియవు.

సదో భూషా సూక్తి స్సకల గుణసీమా చ వినయః.
సభకు సూక్తియే సొమ్ము - గుణాలకు అడకువయే హద్దు.

సదాభవో నాస్తి వేశ్యానాం స్థిరతా నాస్తి సంపదామ్.
శశ్యలకు యోగ్యత - సిరులకు స్థిరత లేదు.

సద్భిరేవ సహాసీత - సద్భిః కుర్వీత సంగతిమ్.
సుజనులనన్నచోట ఉండు, వారితో సఖ్యం నెరపు.

సద్భిస్తు లీలయా ప్రోక్తం శిలాలిఖిత మక్షరమ్.
సుజనులు మాటవరుసకు పలికినా అది శిలాక్షరమే.

సద్భిర్వివాదం మైత్రీం చ నాసద్భిః కించి దాచరేత్.
విద్యమైనా, కద్యమైనా సుజనులతోనే. దుష్టులతో గాదు.

సద్విద్యాస్తి యది కిం ధనైరపయశసో యది వాస్తి కిం మృత్యునా?
మంచివిద్యకంటె ధనమూ లేదు. అపకీర్తికన్న చావూ లేదు.

సద్యో దదాతి చతురస్సద్యో నాస్తీతి చతురతమః.
వెంటనే ఇచ్చేవాడు నేర్పరి. వెంటనే లేదనిచెప్పేవాడు మిక్కిలి నేర్పరి.

స ధార్మికో యః పరమర్మ న స్పృశేత్.
పరుల మర్మాలు తాకనివాడే ధార్మికుడు.

సప్తమ్యాం న స్పృశే త్తైలం సీలవస్త్రం న ధారయేత్.
సప్తమినాడు తైలం ముట్టరాదు. నీలిబట్ట కట్టరాదు.

సప్తమ్యాం నైవ కుర్వీత తామ్రపాత్రేణ భోజనమ్.
సప్తమినాడు రాగిపాత్రతో వండినపదార్థం తినరాదు.

సఫలం జీవితం తస్య నాత్మార్థే యో హి జీవతి.
తాను, తన పరివారం స్వార్థం విడిచి పరోపకారమే పరమాదర్శంగా ఎవరు జీవిస్తారో వాని జన్మ ధన్యం సార్థకం అవుతుంది.

స బ్రహ్మా స శివః సేంద్ర స్సోఽక్షరః పరమస్వరాట్.
శివుడన్నా, విష్ణువన్నా, నాశంలేని ప్రభువన్నా ఆ పరబ్రహ్మమే.

సమర్థ స్సన్నపుష్ణాతి స పీవాగతికః స్మృతః.
తల్లిదండ్రులు, అలు బిడ్డలు, గురువులు, విప్రులు అనువారిని సమర్థుడైయుండియు పోషింపనివాడు ఉత్తమగతులు లేనివాడగును.

సమ్మానా ద్బ్రాహ్మణో నిత్య ముద్విజేత విషా దివ.
తనకు చేసే గౌరవ సత్కారాలను విప్రుడు విషప్రాయంగా తలచాలి.

సరిత్పూరప్రపూర్ణోఽపి హ్యూరో వ మధురాయతే.
నదీజలాలతో నిండినా సముద్రోదకానికి ఉప్పదనం తగ్గదు.

సర్పః క్రూరః ఖలః క్రూర స్సర్పాత్ క్రూరతరః ఖలః.

క్రూరమైన జంతువు. నీచుడంటే కించెను క్రూరుడు. క్రూరమైన మంత్రాలకు, మందులకు లోబడుతుంది. ఖలుడు దేనికీ లోబడడు.

సర్ప దుర్జనయో ర్మధ్యే వరం సర్పో న దుర్జనః.

సర్పంకన్న దుష్టుడే క్రూరుడు. కాలం వచ్చినప్పుడే కఱుస్తుంది సర్పం. అదు గడుగుగా కాటువేస్తాడు దుష్టుడు.

సర్పస్య శాంతిః కుటిలస్య మైత్రీ
విధాతృ సృష్టౌ నహి దృష్టపూర్వా.

బ్రహ్మదేవుని సృష్టిలో క్రూరమైన శాంతస్వభావం, కుత్సితునందు స్నేహభావం కానరాదు.

సర్వః కార్యవశా జ్జనోఽభిరమతే తత్ర స్య కో వల్లభః.

అవసరానికి ప్రేమిస్తాడేగాని నరునకు ఇష్టుడనేవాడు లేడు. పండ్లుతగ్గాక చెట్టును విడుస్తాయి పక్షులు. ద్రవ్యం సన్నగిల్లాక వీటుల్ని విడిచిపెడతారు వేశ్యలు. వుప్పం వాడినవెనుక విడిచిపెడతాయి తుమ్మెదలు.

సర్వః కాలవశేన నశ్యతి నరః కోవా పరిత్రాయతే?

రాముని అరణ్యవాసం, బలి బంధనప్రాప్తి, నలుని రాజ్యచ్యుతి, అంశకు మరణం చూడగా కాలవశంచేత అంతా నశించేవారే, మిగిలేవాడొక్కడు లేడు అని తోచక మానదు.

సర్వం నిష్ఫల, మేతదేవ నియతం, దైవం పరం దుర్జయమ్.

ఎన్నిరకాల పనుర్థక లున్నా దైవవిధి దాటరానిదే.

సర్వం పరవశం దుఃఖం సర్వమాత్మవశం సుఖమ్.

పరాధీనమంతా దుఃఖం. స్వాధీనమంతా సుఖం.

సర్వం సశేష మశ్నీయా న్నిశ్శేషం ఘృతపాయసమ్.

ప్రాణాయా, పరమాన్నం నిశ్శేషంగాను, తక్కినవి సశేషంగాను భుజించు.

సర్వత్ర జయ మన్విచ్ఛే త్పుత్రా దిచ్ఛే త్పరాజయమ్.

అంతటా జయమును, పుత్రునివల్ల పరాజయమును కోరుకోవాలి.

సర్వత్ర సంపద స్తస్య సంతుష్టం యస్య మానసమ్.

ఎవని మనస్సున తృప్తి కలదో వాని కంతటా సంపదలే. చెప్పుకొళ్ళవానికి భూమి అంతా చర్మావృతమే కదా!

సర్వదా మందస్మిత ముఖో భూయాత్.

ఎల్లప్పుడు చిఱునవ్వు తొణికిసలాడే మొగంతో ఉండాలి.

సర్వదా సంత్యజే ద్వాదం న కంచి న్మర్మణి స్పృశేత్.
విడివాదం విడిచిపెట్టాలి. ఎవ్వని జీవస్థానములు తడవరాదు.

సర్వదా సర్వతో ఽప్యప్రమత్తతా మనువర్తేత.
ఎల్లప్పుడు సర్వవిషయాలలోను జాగరూకుడవై యుండు.

సర్వదా సర్వయత్నేన పుత్రే శిష్య వదాచరేత్.
ఎల్లప్పుడు శిష్యునకు, పుత్రునకు మంచి సలహాలు చెప్పుతూ ఉండాలి.

సర్వదోష హేతుభూతం లోభం త్యజ.
సమస్తదోషాలకు కారణమైన లోభం విడిచిపెట్టు.

సర్వధర్మా న్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ.
సర్వ కర్మ ఫలములను విడిచి నన్నే శరణుపొందుము. (భగవద్వాక్యం.)

సర్వనాశే సముత్పన్నే అర్ధం త్యజతి పండితః.
సర్వము నశింపసాగినప్పుడు తెలివైనవాడు సగభాగం విడిచి ఆపదనుండి తప్పుకొంటాడు.

సర్వప్రాణిషు బంధుభూత స్సాత్.
సమస్త భూతములయందు చుట్టమువలె నడచుకోవాలి.

సర్వరోగ వినాశాయ నిశాంతేచ పయః పిబేత్.
సర్వరోగాలు హరించాలంటే వేకువనే జలము త్రాగాలి.

సర్వస్య లోచనం శాస్త్రం యస్య నా స్త్యంధ ఏవ సః.
ఎల్లరకు శాస్త్రమే కన్ను - ఆదిలేనివాడే గ్రుడ్డివాడు.

సర్వ స్సర్వం న జానాతి సర్వజ్ఞో నా స్తి కశ్చన.
అందరికి అన్నీ తెలియవు. అన్నీ తెలిసినవా డొక్కడూ లేడు.

సర్వారంభాహి దోషేణ ధూమే నాగ్ని రివావృతః.
పొగకప్పిన నిప్పులాగు సర్వకార్యాలు దోషభరితాలే.

సర్వాశ్చ రేఫలోపాంతా వగణే పరివర్జయేత్.
రేఫలకారాలు అంత్యాక్షరాలకు వెనుకటి వర్ణాలుగా ఉన్నచోట్లలో పిలుకబడే కన్యలను వరించరాదు.

సర్వే గుణాః కాంచన మాశ్రయంతి.
(శాశా గుణగణము కాంచనంబున నిల్చున్.)

సర్వే భద్రాణి పశ్యంతు మా కశ్చి ద్దుఃఖభా గ్భవేత్.
అందఱు మంగళములనే చూచెదరుగాక ! ఏయొక్కరును దుఃఖమును పొందకుందురు గాక !

సర్వేషాం మూర్ధ్నివా తిష్ఠే ద్విశీర్యే దథవా వసే.
పొరుషశాలికి పూగుత్తివలె అందఱితలలపై నుండుటగాని లేక అడవిలో నశించి పోవుటగాని తగును.

సర్వేషా మేవ శౌచానా మర్థశౌచం పరం స్మృతమ్.
అన్ని శౌచములలోను ద్రవ్యశుచియే నిజమైన శుచి.

సర్వేషు గాత్రేషు శిరః ప్రధానం
సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్.
అవయవాలలో తల - ఇంద్రియాలలో కన్ను ముఖ్యము.

ససర్వే భవనే వాసో మృత్యో రేవ న సంశయుః.
పొమున్న ఇంట వాపురం చావుకోసమే; నిశ్చయం.

సహాజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్.
జన్మచే సిద్ధమైన కర్మ చెడ్డదైనా విడువకూడదు.

సహసా విదధీత న క్రియా మవివేకః పరమాపదాం పదమ్.
అవివేకం ఆపదలకు నిలయము - తొన వేగిరపడి ఏ పని చేయకూడదు.
(కార్యాలోచన చేయక కార్యమాచేయంగ మొందు గడగకు పనిలో.)

సహస్రం తు పితృ న్మాతా గౌరవే ణాతిరిచ్యతే.
పూజ్యతలో తండ్రికంటె తల్లి వేయిరెట్లు గొప్పది.

సహి భవతి దరిద్రో యస్య తృష్ణా విశాలా.
మనసిచ పరితుష్టే కోఽర్థవాన్? కోదరిద్రః?
పేరాశకలవాడె దరిద్రుడు - సంతుష్టి ఉంటే పేద ఎవ్వడు? ధనికు డెవ్వడు?

సహైవ దశభిః పుత్రై ర్భారం వహతి గర్దభీ.
గాడిద పదిపిల్లలను గన్నా బరువుమోయక తప్పదుగదా !

సాక్షరా విపరీతాశ్చే ద్రాక్షసా ఏవ కేవలమ్.
పాక్షరములు విపరీతులైనచో రాక్షసు లగుదురు.
(అనగా చదువనివారు విరసులగుదురని భావము.)

సాగరం వర్జయిత్వా మహానదీ కుత్ర అవతరతి?
సముద్రాన్ని విడచి మహానది మరెక్కడ విశ్రమిస్తుంది?

సాధవో నహి సర్వత్ర చందనం న వనే వనే.

ప్రతివనమందు చందనవృక్షం ఉండదు. అంతటా సుజనులుండరు.

సాధు రేవ ప్రవీణ స్యా త్సద్గుణామృతచర్వణే.

మామిడి చిగుళ్ళను ఆస్వాదించే కోకిలవలె సద్గుణామృత పానమందు సజ్జనునకు మాత్రమే నేర్పు కలదు.

సాధూనాం దర్శనం పుణ్యం తీర్థభూతా హి సాధవః.

పుణ్యక్షేత్రాలతో పోల్చదగిన సాధుదర్శనము పుణ్యహేతువు. పర్వకాలమందే ఫలిస్తుంది తీర్థం, సాధుదర్శనం తత్కాలమందే.

సాధూనాం దర్శనం పుణ్యం - స్పర్శనం పాపనాశనమ్.

సాధుదర్శనము పుణ్యహేతువు. పాదస్పర్శనము పాపనాశకము.

సాధ్యాసాధ్యవిచారం హి నేక్షతే భవితవ్యతా.

కానున్నది సాధ్యమైనా, అసాధ్యమైనా కలిగితీరుతుంది.

సానుకూలే జగన్నాథే విప్రియ మ్సుప్రియో భవేత్.

జగన్నాథుని అనుగ్రహముంటే శత్రువే మిత్రుడౌతాడు.

సా ప్తపదీనం సఖ్యం భవేత్ ప్రకృత్యా విశుద్ధ చిత్తానామ్.

స్వభావంచేతనే పరిశుద్ధమైన మనస్సుగలవారికి ఏడు అడుగుల (మాటుల) కలయికచే చెలిమి ఏర్పడుతుంది.

సా భార్యా యా ప్రియం బ్రూతే స పుత్రో యత్ర నిర్వృతిః.

ప్రియంగా పలికేది భార్య - విశ్రాంతికారకుడే కొడుకు.

సామానాధికరణ్యం హి తేజస్తిమిరయోః కుతః ?

వెలుగు చీకట్లకు జ్ఞానాజ్ఞానాలకు సాహచర్యం లేదు.

సారళ్యం సరళే కుర్యా చ్ఛఠే శాఠ్యం సమాచరేత్.

ఉత్తమునియెడ నిజాయతీని - వంచకునియెడ మాయను ఉపయోగించు.

సాహసం నైరపేక్ష్యం చ కితవానాం నిసర్గజమ్.

సాహసం, మొమోటమి లేకపోవటం ఆసేవి వంచకుల సహజాతాలు.

సాహిత్య సంగీత కలావిహీనః
సాక్షా త్పశుః పుచ్ఛవిషాణహీనః.

సంగీతమన్నా, సాహిత్యమన్నా రుచిలేనివాడు తోక, కొమ్ములు లేని జంతువు.

సింధుస్నానం ద్రుమచ్ఛేదం వపనం ప్రేతవాహనం
విదేశగమనం చైవ న కుర్యా ద్గర్భిణీపతిః.

సముద్రస్నానం, చెట్లు నరకడం, శవవాహనం, విదేశగమనం, గృహనిర్మాణం, అయుష్కర్మ వగైరాలు గర్భిణీపతికి నిషేధింపబడ్డాయి.

సిద్ధ మన్నం పరిత్యజ్య భిక్షా మటతి దుర్మతిః.

జొట్టుపెట్టి విందుకు పిలిస్తే మూర్ఖుడు పట్టుబొని పులుసుకు వెడతాడు.

సిద్ధ స్వార్థస్య సంప్రాప్తౌ కో విద్వా న్యత్న మాచరేత్ ?

కార్యం సులభంగా సిద్ధించేటప్పుడు డొంకతిరుగుడు దేనికి ?

సిద్ధ్యసిద్ధ్యో స్సమం కుర్యా ద్దైవం హి ఫలసాధనమ్.

సుఖదుఃఖాలు సీవ్రకోరితేరావు, వద్దంటేపోవు. అంతా దైవాధీనమే. కాబట్టి బాధనష్టా లపై సమభావం చూపాలి.

సుకవితా యద్య స్తి రాజ్యేన కిమ్ ?

మంచి కవిత్వ మున్నచో రాజ్య మేల ?

సుకృతం దుష్కృతం చైవ గచ్ఛంత మనుగచ్ఛతి.

పీడలు ఇంటనే ఉండిపోతాయి. చుట్టాలు, చెలికాండ్రు వల్లకాటిదగ్గరవచ్చి మరలి పోతారు. జీవికి తోడా వచ్చేవి పుణ్యపాపాలు మాత్రమే.

సుఖం సుఖేనేహ న జాతు లభ్యం
దుఃఖేన సాధ్వీ లభతే సుఖాని.

సుఖంవల్ల సుఖ మెప్పడూ దొరకదు. అందుకే సాధ్వి పెక్కు కష్టా లపడి సుఖాలు గడింపుకొంటుంది.

సుఖం హి దుఃఖా న్యనుభూయ శోభతే.

కష్టా లనుభవించాక పొందే సుఖం చక్కని శోభ నిస్తుంది.

సుఖస్య దుఃఖస్య న కోఽపి దాతా
పరో దదాతీతి కుబుద్ధి రేషా.

కర్మాను సుణ్యంగా ప్రాప్తించే సుఖదుఃఖాలు ఒకరు తెచ్చిపెట్టేవికావు. పరులవల్ల కలిగాయని తలచడం వాని బుద్ధిలోపమే కాని వేరుకాదు.

సుఖా ద్బహుతరం దుఃఖం జీవితే నా స్తి సంశయః.

ఏ జీవికైనా సుఖంకన్నా దుఃఖమే హెచ్చు. ఇది మనుష్యులకి నిజం.

సుఖార్థినః కుతో విద్యా కుతో విద్యార్థినః సుఖమ్.

సుఖాలు కోరేవానికి చదువు, చదువు కోరేవానికి సుఖాలు సున్న.

సుజనో న యాతి వైరం
పరహిత నిరతో వినాశకాలేఽపి.

మంచివాడు చచ్చేకాలమందైనా పరులశ్రేయస్సే కోరుతాడు.

సుదూర మపి గంతవ్యం యత్ర భాగవతాః స్థితాః.

భక్తులదర్శనమునకై ఎంతి దూరమైనను పోదగును.

సుప్తం ప్రమత్తం విషమస్థితం వా
రక్షంతి పుణ్యాని పురాకృతాని.

నిద్రలో, ప్రమాదస్థితిలో కష్టాలలో ఉన్నా పూర్వపుణ్యం జీవిని రక్షిస్తుంది.

సుప్తాం రుదంతీం నిష్క్రాంతాం వరణే పరివర్జయేత్.

చూడబోయినప్పుడు నిద్రిస్తున్నది, ఏడుస్తున్నది, ప్రక్కయింటికి వెళ్ళినది అగు కన్యను వరుడు భార్యగా గ్రహింపరాదు.

సుభాషిత రసస్యాగ్రే సుధా భీతా దివంగతా.

సూక్తిరసంతో పోటీకి నిలవలేక సుధారసం స్వర్గానికి వెళ్ళింది.

సులభో హి ద్విషాం భంగో దుర్లభా సత్స్వవాచ్యతా.

వైరిని భంగపుచ్చడం తేలిక, ఉత్తములందు అశ్లీలాలు పట్టడంమాత్రం కష్టం.

సువ్యవస్థిత చిత్తానాం కోపోఽపి న భయంకరః.

నీతి నియమాలుగల పెద్దలు కోపించినా భీతిగొల్పదు.

సుహృచ్చ విద్వా నపి దుర్లభో నృణాం
యథౌషధం స్వాదు హితంచ దుర్లభమ్.

గుణమిచ్చే తీపిమందూ లేదు, మంచి మనస్సుగల సఖుడూ లేడు.

సూక్ష్మా ఏవ పతంతి చాతకముఖే ద్విత్రాః పయోబిందవః.

మేఘుడు కడవపోతగా గ్రుమ్మరించినా వానకోయిల నోట నీటిబొట్లే.

సూతికా దూతికా నౌకా కార్యాంతే తేచ శష్పవత్.

మంత్రసాని, తార్పుకత్తె, నౌక పనిముగిస్తే గడ్డిపరకతో సమానం.

సూర్యకిరణస్పర్శ శూన్యం జలం న పిబేత్.

సూర్యకిరణాలు తగులని నీరు త్రాగరాదు.

సూర్యపూజా చ కారయే న్మనః పీడోపశాంతయే.

మనోవ్యాధినివృత్తికై సూర్యగ్రహాన్ని సేవించాలి.

సూర్యోదయే చాస్తమయే చ శాయినం
విముంచతి శ్రీ రపి చక్రపాణినమ్.

సూర్యుని ఉదయాస్తమయాలవేళ నిద్రిస్తే వెన్నునికిసైతం లక్ష్మి తొలగిపోతుంది.

సేవాధర్మః పరమ గహనో యోగినా మ ప్యగమ్యః.

ప్రభువును మెప్పించే సేవావిధానం దారితెన్నులేక మునుల దివ్యదృష్టికి కూడ అందదు.
(భూజానుల సేవ దుష్కర మసాధ్యము యోగులకైన నిర్దరన్.)

సేవా న కించి ద స్తీతి భిక్షా నై పచ నై వచ.

సేవద్ద ఏమిలేదని సేవావృత్తిని చేపట్టకు. భిక్షుకవృత్తి ఎంతమాత్రం వద్దు.

సేవా శ్వవృత్తి ర్వ్యా రుక్తా న తై స్సమ్యగుదాహృతమ్,

సేవాధర్మము కుక్కబ్రతుకులాంటిదని చెప్పేవారు లెస్సగా ఆలోచించినట్లు కానరాదు. కుక్కకు స్వేచ్ఛాసంచారము కలదు. రెక్క లమ్మకొన్న సేవకున కంత అదృష్టమెక్కడిది?

సోత్సాహస్య హి లోకేషు న కించి దపి దుర్లభమ్,

ఉత్సాహం కలవానికి ఈ లోకంలో సాధింపరాని దేదీ లేదు.

స్త్రీయ శ్చరిత్రం పురుషస్య భాగ్యం
దైవో న జానాతి, కుతో మనుష్యః ?

స్త్రీలచరిత్ర, నరుని అదృష్టం దేవుడే చెప్పలేడు. మనుజుడా చెప్పేది ?

స్త్రీచి త్త స్యైవ దైవస్య కో వేత్తి గహనా గతిః ?

స్త్రీల చిత్తవృత్తి, నిగూఢమైన దైవగతి ఎవ్వ డెఱుగును ?

స్త్రీణాం ద్విగుణ మాహారో లజ్జాచాపి చతుర్గుణా
సాహసం షడ్గుణం చైవ కామశ్చాష్టగుణ స్స్మృతః.

స్త్రీలకు ఆహారము రెండింతలు. సిగ్గు నాల్గింతలు. సాహసము ఆరురెట్లు. కామము ఎనిమిది రెట్లు.

స్త్రీణాం పాదరజశ్చైవ శక్రస్యాపి శ్రియం హరేత్.

మేక, గాడిద అనువాని గిట్టలవల్ల రేగినధూళి, చీపురుధూళి, స్త్రీల పాదధూళి సోకినచో ఇంద్రునికైనా సంపద నశిస్తుంది.

స్త్రీనాయకా వినశ్యంతి నశ్యంతి బహునాయకాః.

స్త్రీల పెత్తనం, పదుగురి పెత్తనంగల పనులు నశిస్తాయి.

స్త్రీ పుంవచ్చ ప్రభవతి యదా తద్ధి గేహం వినష్టమ్.

ఆడుది మగవానివలె పెత్తనం సాగించే ఇల్లు వర్ధిల్లదు.

స్త్రీ వినశ్యతి గర్వేణ తపః క్రోధేన నశ్యతి.

గర్వంచేత కాంత, క్రోధంచేత తపస్సు చెడుతుంది.

స్థానం ప్రధానం, న బలం ప్రధానం
స్థానే స్థితః కాపురుషోఽపి శూరః.

స్థానమే ప్రధానం. బలం కాదు. అల్పుడైనా స్వస్థానంలో వీరుడే. శంకరుణ్ణి ఆక్రమించిన నాగేంద్రుడు బుసకొట్టినా తల వంచవలసిందేగా?

స్థానభ్రష్టా న శోభంతే దంతాః కేశా నఖా నరాః.

దంతాలు, కేశాలు, గోళ్ళు, నరులు తావు తప్పితే శోభిల్లరు.

స్థానాంతర మవిచార్య స్వస్థానం న పరిత్యజేత్.

మరొక్కచోటు వెదకికొనక తనచోటు విడువరాదు.

సా నేషు శిష్యనివహే ర్వినియుజ్యమానా
విద్యా గురుం హి గుణవత్తర మాతనోతి.

మంచిశిష్యులకు బోధించిన విద్య గురువునకు మేరుప్రతిష్ఠ లిస్తుంది. స్వాతివానలకు మంచిముత్యాలు తయారయ్యే ముత్యపుచిప్పలవల్ల సముద్రానికి రత్నాకరమనే పేరు కలిగింది.

స్నానాత్పూర్వశాటీం న పున ర్ధారయేత్.

స్నానము చేయకమునుపు కట్టినబట్ట తిరిగి కట్టరాదు.

స్నాయా దరక్తముఖో, రాత్రౌ ప్రాగుదఙ్ముఖ ఏవ వా.

తగలు నూర్యాభిముఖుడుగా, రాత్రి తూర్పు లేక ఉత్తరముఖుడుగా స్నానంచేయాలి.

స్నేహాచ్చ బహుమానాచ్చ స్మారయే త్పత్ని మశిక్షయేత్.

ప్రేమ, గౌరము చెల్లడిచేయుచు స్త్రీ తన భర్తకు కర్తవ్యమును జ్ఞాపకముచేయవలెను. శిక్షణ యిచ్చుచానిపలె పల్కరాదు.

స్రజ మపి శిర స్యంధః క్షిప్తాం ధునో త్యహిశంకయా.

తన మెడయందుంచిన పూలమాలను గ్రుడ్డివాడు పామని తలచి క్రోసిపేస్తాడు.

స్వగృహే పూజ్యతే మూర్ఖ స్స్వగ్రామే పూజ్యతే ప్రభుః.

మూర్ఖుడు తనయింటనే పూజింపబడుతాడు. ప్రభువు తవయూరనే సేవింపబడతాడు.

స్వదేశజాతస్య నరస్య నూనం గుణాధికస్యాపి భవే దవజ్ఞా.

తన దేశంలో ఎంత గుణవంతుడైనా తిరస్కరింపబడుతాడు.

స్వదేశే పూజ్యతే రాజా విద్వా న్సర్వత్ర పూజ్యతే.

ప్రభువు స్వదేశమందేగాని, విద్వాంసుడు అంతటా పూజింపబడుతాడు. కనుక ప్రభువు, విద్వాంసుడు సములు కారన్నమాట.

స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః.

భీతి కల్గించే పరధర్మ మాశ్రయించడంకన్న, స్వధర్మమందు చావైనా మేలు.

స్వభావం న జహాత్యేవ సాధు రాపద్గతోఽపి సన్.

సాధులు ఆపదలలో చిక్కుకొన్నా తమ లొంటిస్వభావం విడుచు. అగ్నిస్పర్శ తగిలినా కర్పూరం తనపరిమళం విడువగుగదా!

స్వభావం నైవ ముంచంతి సంత స్సంసర్గతోఽసతాం.

యోగ్యులు చెడ్డవారిస్నేహం పట్టినా (కాకుల సంపర్కమువల్ల కోయిలలవలె) తమ స్వభావం విడిచిపెట్టరు.

స్వభావ మన్యథా కర్తుం క శ్శక్తో దైవనిగ్రహమ్.

పుట్టుకతో పుట్టినబుద్ధి పుడకలతోగాని పోదు.

స్వభావ సుందరం వస్తు న సంస్కార మపేక్షతే.

స్వభావంచేతనే అందంగా ఉండేవస్తువుకు సంస్కార మక్కరలేదు.

స్వభావో నోపదేశేన శక్యతే కర్తు మన్యథా.

హితబోధచే స్వభావం మార్పుచేయడం ఎవ్వరివశం గాదు.

స్వయం తీర్ణః పరాం స్తారయేత్.

ముందుగా తాను తరించి పరులను తరింపజేయాలి.

స్వయం నోపానహౌ హారేత్.

తన పాదరక్షలను మోసికొని పోరాదు.

స్వయ మాచరతే యస్తు ఆచార్య స్సోఽభిధీయతే.

శాస్త్రార్థాలను చక్కగా పరిశీలించి తాను ఆచరిస్తూ శిష్యులకు సదాచారం కలుగజేసే వాడే ఆచార్యుడు.

స్వసుఖం నాస్తి సాధ్వీనాం తాసాం భర్తృసుఖం సుఖమ్.

పతివ్రతలు మగనిసుఖమే తమ సుఖంగా తలంపరు.

స్వాంగుష్ఠ మపి చుంబంత మిక్ష్వుదండ మయాచత.

తీసేటందు కేమీ లేక క్రేలు కుదుచుకొంటూన్నవాణ్ణి చెఱుకుగడనుకూడా అడిగాడట.

స్వాధీనేఽపి కలత్రే నీచః పరదార లంఘటో భవతి.

భార్య అనుకూలవతి అయినా నీచుడు పరకాంతలనే కోరుతాడు. (చెఱువునిండుగా నీరున్నా కాకి కడవనీటినే త్రాగుతుంది.)

స్వామినం ధనికం మూర్ఖం మర్మజ్ఞం న ప్రబోధయేత్.

స్వామిని, ధనికుణ్ణి, మూర్ఖుణ్ణి, గుటు లెఱిపినవాణ్ణి కసరరాదు.

స్వార్థో యస్య పరార్థ ఏవ స పుమా నేక స్సతా మగ్రణీః.

పరోపకారం స్వార్థంగా తలచేవాడే సుజనశ్రేష్ఠుడు.

హారహార! హారిణీదృశో ర్నిమిత్తం
దశ దశకంధర మౌలయోలుతంతి

ఎంత కష్ట మెంత కష్టము! ఒక స్త్రీకారణంగా రావణునంతవాని పదికిరీటాలు (తలలు) భూమిమీద పొర్లాడాయి. సోదరులారా! కీడుతొ ఉంటే పరకాంతా వ్యామోహం విడిచిపెట్టండి.

హసతా లభ్యతే నారీ రుదతా లభ్యతే ధనమ్.

నవ్వేవానిచే కాంత, ఏడ్చేవానిచే ధనము పొందబడుతుంది.

హసద్భిః క్రియతే కర్మ రుదద్భి రనుభూయతే.

నవ్వుతూ చేసేపాపకర్మ ఏడుస్తూ అనుభవింపబడుతుంది.

హస న్నపి హృహో హంతి మాశయ న్నపి దుర్జనః.

నవ్వుతూ ఊరిడీయిస్తాడు రాజు. గొరపన్తూ గోయి తీయిస్తాడు దుష్టుడు.

హస్తా న్నాదశ సంత్యజ్య మూత్రం కుర్యా జ్జలాశయాత్.

పిటిపట్టుకు 12 మూరల దూరాన మూత్రవిసర్జనం చేయాలి.

హా కష్టం! పుత్రమస్య జీర్ణవయసః పుత్రోఽప్యమిత్రాయతే.

అహా! ఎంత కష్టము! ముదుసలికి కొడుకు కూడా శత్రువే.

హితం న వాచ్యం అహితం నవాచ్యం
హితాహితం నైవతు వాచనీయం.

హితంగాని, అహితంగాని, హితాహితమైన మాటగాని పలుకరాదు.

హితం భుంజ్యా న్మితం భుంజ్యా న్మభుంజ్యా దమితం హితం.

హితమైన కదార్థాలను మితంగా తినాలి. హితంగా ఉన్నదని అమితంగా తినరాదు.

హితోపదేశం శృణుయా త్సుశ్రీత చ యథోదితం.

పెద్దలసలహాలు శ్రద్ధగా వినాలి. తూ చా తప్పక ఆచరించాలి.

హితోపదేశో మూర్ఖస్య కోపాయైవ నశాంతయే.

మొఱుకువానికి చెప్పేసలహాలు కోపానికే – శాంతికొఱకు కాదు.

హీనాశ్రయో న కర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయః.

నీచుల ఆండ చేరరాదు. గొప్పవారినే ఆశ్రయించాలి.

హేమ్న స్సంలక్ష్యతే హ్యగ్నౌ విశుద్ధి శ్శ్యామి కాపివా.

బంగారంలోని లోపాలు అగ్నిపరీక్షయండే వెల్లడి ఔతాయి.

హోతారమపి జుహ్వానం స్పృష్టో దహతి పావకః.

నేయి, అన్నం వ్రేల్చే ఋత్విక్కునైనా తన్నుతాకితే అగ్ని కాల్చకమానదు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

ఓ పరబ్రహ్మమా! నీదయవల్ల ప్రజల ఆధ్యాత్మిక ఆధిభౌతిక ఆధిదైవిక తాపాలు శాంతించుగాక!

ఓమ్ శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే.
హరిః ఓమ్ తత్సత్.

తెనుఁగు సామెతలు

అం అనిన ఢమ్మన నేరడు.
అంగడిలో అన్ని ఉన్నవి – అల్లుని నోట్లో శని ఉన్నది.
అంగడిలో బెల్లం - గుడిలో లింగానికి నైవేద్యం.
అంగిట బెల్లం – ఆత్మలో విషం.
అంటుబొడ్డు ఆవుతల యెద్దుకు – జాడుబొడ్డు చనుకట్టు ఆవుకు.
అంటు సంటు ఆసాదివానిది – రట్టు రవ్వ గంగానమ్మది.
అంత్య నిష్ఠురంకన్న ఆది నిష్ఠురం మేలు.
అందని పూలు దేవుని కర్పణ మన్నాడట.
అందని ద్రాక్షపండ్లకు అట్టులు చాచినట్లు.
అందఱికి నేను లోకువ – నాకు నంబిరామయ్య లోకువ.
అందఱు అందల మెక్కితే మోసేవా రెవరు?
అందానికి నేను – రాగానికి మా అప్ప.
అందానికి పెట్టేసామ్మ్ల ఆపదకు అడ్డం వచ్చినట్లు.
అందిన సిగ అందకున్న కాళ్లు పట్టుతాడు.
అంధునికి చీకటి లేదు – మందభాగ్యునకు దారిద్ర్యం లేదు.
అంబలి త్రాగేవానికి – మీసాలో తేవా డొకడా!
అకటవికటపు రాజు – అవివేక ప్రధాని – ఛాందసపు పరివారం.
అకాలపు వాన – ఆరికల కూడు.
అక్కన్న మాదన్నగార్లు అందలమెక్కగా, సాటికి సరప్ప చెరువుగట్టు ఎక్కాడట.
అక్క మనదైతే బావ మనవాడా?
అగడ్తలో పడ్డ పిల్లికి అదే వైకుంఠం.
అగస్త్య భ్రాత – అనామ తరువు.
అగస్త్యు డొకయెత్తు – అతని కమండలు మొకయెత్తు.

అగ్నికి వాయువు తోడైనట్లు.
అగ్నిశేషం – ఋణశేషం – వ్రణశేషం – శత్రుశేషం పనికిరాదు.
అగ్నిహోత్రంలో ఆజ్యం పోసినట్లు.
అచ్చం తిరుమణిధారి యైతే ఫుల్లపట్టులోనే తెలుస్తుంది.
అచ్చిగాడి పెండ్లిలో బుచ్చిగాడి కొక పోచ.
అచ్చివచ్చిన భూమి అడుగెడే చాలు.
అటుకులు తిని చేయి కడుగుకొన్నట్లు.
అటైతే వైద్యకట్నం – ఇటైతే వైతరణీ గోదానం.
అట్లు పిట్లు ఆసాదివానిది – రట్టు రవ్వ గంగానమ్మది.
ఆట్లువండే అమ్మకు ఆర్గురు అమర్చాలి.
అడవిని గాచిన వెన్నెల – అరణ్యరోదనం ఒక్కరూపు.
అడవిపంది చేను మేస్తే ఊరపంది చెవులు కోసినట్లు.
అడవి ఆమలకం – అంబుధి లవణం కూడినట్లు.
అడవి యసిరికకు – సముద్రపు టుప్పునకు సంబంధం.
అడవిలో నక్కలకు కొత్వాలు అజ్ఞ యేమిటి!
అడిగితేనేకాని అమ్మయినా పెట్టదు.
అడిగేవానికి చెప్పేవాడు లోకువ.
అడియాశ పొడియాశ దుఃఖానికి కారణాలు.
అడుగులోనే హంసపాదం – మొదటి కబళంలోనే మక్షికాపాతం.
అడుసు త్రొక్కనేల? కాలు కడుగనేల?
అడుసులో నాటిన స్తంభం.
అడ్డగోడమీద పిల్లి ఎటుపైలైతే అటే దూకుతుంది.
అడ్డెడు గింజల కోసం కూలికిపోతే తూమెడు గింజలు దూడలు తిన్నట్లు.
అడ్డెడు తవ్వెడు బియ్యం ఇచ్చి అమ్మా! నీప్రసాద మన్నాడట.
అతిదుంపకు మంగలినైనా పిలిచియుండు నని వాపోయినట్లు.
అతిరహస్యం – బట్టబయలు.
అతి సుకుమారం – కటికి పేదరికం.
అత్త వచ్చిన ఆరు మాసాలకు కోడలికంట నీరు వచ్చింది.

అత్తకు అల్లునాశ – బాపనయ్యకు పప్పాశ.
అత్తపిరుఁపెట్టి కూతురును కుంపటిలో వేసినట్లు.
అత్త పోగొట్టింది ఓటికుండ – కోడలు పోగొట్టింది క్రొత్తకుండ.
అత్త పస్తు – అల్లుడు మనుగుడుపు.
అత్త చేసినపనికి ఆరళ్లు లేవు.
అత్తమీద కన్నులు – అంగడిపై చేతులు.
అత్తమంచీ వేములా తీపూ లేదు.
అత్తయేలిన కోడలు – చిత్తపట్టిన చేను బాగాతుంది.
అత్తలేని కోడలు – కోడలులేని అత్త గుణవంతురాండ్రు.
అత్తకూడా ఒకయింటి కోడలే – మామకూడా ఒకయింటి అల్లుడే.
అత్తవల్ల దొంగతనం – మగనివల్ల రంకుతనం నేర్చినట్లు.
అత్తవారింటి సుఖం మోచేతి దెబ్బలాంటిది.
అత్తసొమ్ము అల్లుడు ధారపోశాడట.
అదను తప్పినపైరు – ముదుసలి చేతిబిడ్డ ఒక్కటి.
అదనున పొదలో విత్తినా పండుతుంది.
అది అడుసు ఇది తొడుసు – పదరా పందిట్లోకి.
అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నాడట.
అదు నెతిగి నేద్యం పదు నెతిగి పైరు వెయ్యాలి.
అదే ఊరైతే కోళ్లు కుయ్యవా?
అదే పతకమైతే మనం బ్రతుకలేమా?
అద్దెకువచ్చే గుఱ్ఱాలు ఆగడ్తలు చాటతాయా?
అధముడికి ఆలు కావడంకంటె బలవంతునికి బానిసకావడం మేలు.
అధికప్రసంగం అబద్ధాలకు పుట్టిల్లు.
అధికారి ఆఱుమూళ్లు – బంటు పదిమూళ్లు.
అధికాశ – లోకదారిద్ర్యం.
అనగా అనగా రాగం – మూలగగా మూలగగా రోగం.
అని అనిపించుకోవడం అత్తగారూ నీ వ్రాతా అన్నట్లు.
అనుమానం ప్రాణసంకటం.

అనుమూ లేదు – మినుమూ లేదు.
అనూరాధ కార్తెలో అనాథకాష్ఠమైనా యీనుతుంది.
అనూరాధ కురిస్తే మనోరోగాలు పోతాయి.
అన్నదీక్షయే కాని అక్షరదీక్ష లేదు.
అన్నం పెట్టేవారి యింటికే కన్నం పెట్టుతాడు.
అన్నరసంకన్న ఆదరణరసం మేలు.
అన్ని ఉన్న ఆకు అణగిమణగి ఉంటుంది – ఏమీలేని ఆకు ఎగిరెగిరి పడుతుంది.
అన్ని ఉన్నాయికాని అయిదవతనం ఒక్కటే లోటు.
అన్ని తెలిసినవాడు లేడు – ఏమి తెలియనివాడు లేడు.
అన్ని కార్తులు కురియకపోతే హస్తను తప్పక కురుస్తుంది.
అన్ని ఉన్నవిగాని అంచుకు తొగరుమాత్రం లేదు.
అన్ని బొండాలనీళ్లు నీవే త్రాగరా అన్నయ్యా అని యేడ్చినట్లు.
అన్ని తెలిసినవానికి అమావాస్య చావు – ఏమీ తెలియనివానికి ఏకాదశి మరణం.
అప్ప అత్తవారింటికి వెళ్ళితే అప్ప యీరికలు నా యీరికలు నాకే అన్నట్లు.
అన్ని పండించిన కాపుకు అన్నం కటవు.
అప్పవంక బావ చుట్టం – ఆలువంక తిరుగలి చుట్టం.
అప్పా! బొబ్బట్లు వండవే – చెడేవాడు బావ ఉన్నాడు.
అప్పు అదనుకు రాదు – ఆకటికి రాదు.
అప్పిచ్చినవాడు బాగు కోరుతాడు – తీసికొన్న వాడు చెడుకోరుతాడు.
అప్పులేని మనిషి పిప్పిలేని పగడం కానరావు.
అప్పు లున్నవారితోను చెప్పు లున్నవారితోను పోకూడదు.
అప్పులేని గంజి దొప్పెడైనా చాలు.
అబద్ధపు పెండ్లికి ముడ్డివాయిద్యం.
అబద్ధమో సుబద్ధమో కుంతికొడుకు వినాయకుడు.
అబద్ధాల పంచాంగానికి ఆలువది గడియలు కావ్యం.

అబ్బిగాడు చస్తే ఆ పంచ నాదే అన్నాడట.
అబ్బితే సీగ - అబ్బకపోతే శాల్లు.
అబ్బురాన బిడ్డపుట్టింది - గడ్డపాజి తేరా ముక్కు చెవులు కుట్టిస్తా నన్నాడట.
అభ్యాసం కూసువిద్య - అభ్యాసం ఆరిందాతనానికి దారి.
అభ్యాసం లేని గొడ్డి అందలమెక్కితే అటు నిటు ఐందట.
అమ్మచనదానిలో అత్తగారు ప్రేలుపెట్టిందట.
అమ్మ గృహప్రవేశం - అయ్య అగ్నిప్రవేశం.
అమ్మను తిట్టకురా గుండకొడుకా అన్నాడట.
అమ్మ పెట్టదు - అడుక్కొని తిన నివ్వదు.
అమ్మబోతే అడవి - కొనబోతే కొఱివి.
అమ్మవద్ద క్రిందపండుకొన్నా అయ్యవద్ద నేల పండుకొన్నా ఒక్కటే.
అమ్మ పెట్టేవి అప్పుడే పెట్టితే చేయనా అన్నాడట.
అయితే ఆదివారం - కాకపోతే సోమవారం.
అయితే ఆడుబిడ్డ - లేకుంటే మగబిడ్డ.
అయితే ఆగుగ - కాకపోతే కందు.
అయినవాడికి ఆకులలోను - కానివాడికి కంచాలలోను.
అయ్య ఏబులం - బుడ్డ పదలం.
అయ్యకు రెండే గుణాలు లోటు - తనకు తోచదు. ఒకరు చెప్పినది వినడు.
అయ్యకు విద్యా లేదు - అమ్మకు గర్వమూ లేదు.
అయ్య దాసర్లకు పెట్టితే - అమ్మ జంగాలకు పెట్టింది.
అయ్య రాకుంటే అమావాస్య అగుతుందా?
అయ్యవారు ఆట్టికంత - అమ్మగారు పుట్టికంత.
అయ్యవారిని చేయబోతే కోతిపిల్ల అయింది.
అయ్య పాతపెట్టను - గొజ్జె బ్రతుకనూనా.
అయ్యవారు వంచేస్తూన్నారంటే అబద్ధాలాడి దిద్దుకొంటున్నా రన్నట్లు.

అయ్య సవాశేరు – లింగం ఆడిశేరు.
అరక అరిగితే గరికే యీనుతుంది.
అఱచే కుక్క కఱవదు – కఱచే కుక్క అఱవదు.
అరచేతిలో వెన్న పెట్టుకొని నెయి కేడ్చినట.
అరగడియ భోగం – ఆఱుమాసాల రోగం.
అరటిపండు ఒలిచి చేత పెట్టినట్లు.
అరటియాకు వచ్చి ముల్లుపై బడ్డ – ముల్లు వచ్చి ఆకుపై బడ్డా అరటి యాకుదే కిష్టం.
అరపై ఆఱు పిండివంటలు ఆవుచంటిలో ఉన్నాయి.
అరపై యేండ్లనచ్చి చదువుకోక మట్టికొట్టుకొంటానా అన్నాడట.
అరుంధతి కనబడడం లేదుగాని అరపైవరాల అప్పు కనబడుతోం దన్నాడట.
అర్థం ప్రాణం ఆచార్యాధీనం – తాళం దేహం నా అధీనం.
అర్థంలేని వాడు వ్యర్థుడు – ఆలు లేనివాడు అభాగ్యుడు.
అలవాటులేని అగ్నికార్యం చేయబోతే మూతిమీసాలన్ని తేక కాలినట్లు.
అలవిగాని ఆలిని గట్టుకొని ముగిగి చచ్చెరా ముండాకొడుకు.
అలిగి తన్నితే పఱుపుపై పడ్డాడట.
అల్పున కైశ్వర్యం వస్తే అర్ధరాత్రివేళ గొడుగు పట్టు మన్నాడట.
అల్లి అలిగింద – ఇల్లి ఇచ్చింది – మల్లి మాయంచేసింది.
అల్లునకై వండిన అన్నం కొడుకుకు పెట్టి కొట్టుకొన్నడట.
అల్లునికి నెయి ఛేదు – అల్లునితో వచ్చినవానికి నూనె లేదు.
అల్లునికి పెట్టినపెట్టు – అడవిని గాచిన వెన్నెల ఒక్కరూపు.
అల్లుని మంచితనం పేములతీపి లేదు.
అవలక్షణపు టల్లునకు అక్షతలిస్తే అవతలకుపోయి నోట వేసికొన్నాడట.
అవివేకితో చెలిమికన్న వివేకితో విరోధం మేలు.
అవ్వ వడికిన నూలు తాత మొలతాడుకు సరి.

అశుద్ధం మీద తాయి వేస్తే ముఖమంతా చిందుతుంది.
అశ్రద్ధ పితాశ్రళు పితాం తర్పణం.
అశ్వాని కురిస్తే అంతా నష్టం.
అసలుపేరు మార్చుకొంటే అపకీర్తి పోతుందా?
అసలు సోమిదమ్మ – అందులో వేవిళ్ళు.
అసలే ముక్కిడి – పైగా పడిశం.
ఆ అంటే అపరాధం – నారాయణా అంటే బూతుమాట.
ఆకలి అత్తగారూ అంటే రోకలి మింగవే కోడలా అన్నదట.
ఆకలి గొన్న కరణం పాతకవిలెనే తీశాడట.
ఆకలి రుచి ఎఱుగదు – నిద్ర సుఖమెఱుగదు – వలపు సిగ్గెఱుగదు.
ఆకాశం గొత్తెత్తొక్కుడు పడితే దగ్గఱలో వర్షం.
ఆకాశమంత ఆశలి – సూదిబెజ్జమంత నోరు.
ఆకాశానికీ వెండ్రుకకు ముడివేస్తా నన్నాడట.
ఆకుకు అందదు – పోకకు పొందదు.
ఆకుపై ముల్లు పడ్డా ముల్లుపై ఆకు పడ్డా ఆకుకే మోసం.
ఆగడపలు వేస్తే అవశ్యం వర్షం.
ఆ గొడ్డు మంచిదైతే ఆ యూరిలోనే అమ్ముడయ్యేది.
ఆచారం ముందఱ – అనాచారం వెనుక.
ఆచార్యుని తలచి నిప్పులో చేయిపెట్టితే కాలకపోతుందా?
ఆడబోయిన తీర్థ మెదురయింది.
ఆడలేని పెద్దమనిషి మద్దెల ఓడు అన్నదట.
ఆడుదానిచేతి అర్థం – మగవానిచేతి బిడ్డనిలువదు.
ఆడుది జొంకితే సోడపెట్టినట్లు – మగవాడు జొంకితే దడి కట్టినట్లు.
ఆడుదాని మాట – నీటిలోని మూట సమానం.
ఆడుదాని మొట్టి – విస్తరాకు మొట్టి తీజేది కాదు.
ఆడపిల్లను గన్నాక అయిదు చీరుదాలు తెగగోసిగోవాలి.
ఆడువారికి అవకాయ – మగవారికి బోడిచెంకలు.
ఆడే కాలు పాడే నోరు ఊరకుండవు.

ఆదిలో దైవం – ఆపైన చుట్టం – ఆఖరుకు భూతం.
ఆదివారంనాడు అందలం – సోమవారంనాడు జోలి.
ఆపద మొక్కులు – సంపద మఱపులు లోకులకు రివాజు.
ఆమడలు దూరమైతే అంతఃకరణలు దూరమా?
ఆయుం తప్పితే (ఆయువుంటే) గాయమంత సుఖం లేదు.
ఆయూరి కేయూరెంతో ఈయూరి కాయూరూ అంతే.
ఆరాటపు కొదురు ఏ పాటమున పెట్టినా బరబరే.
ఆరికకు చిత్తగండం – ఆడుదానికి పిల్లగండం.
ఆరుగ కోసిన ముహూర్తానికే కందికూడా కొయ్యాలి.
ఆరికి చెల్లిన రెడ్డికి ఆలుమగల కొక్కటే చీర.
ఆరుద్ర ఉరిమితే ఆఱువానలు పాడు.
ఆరుద్ర కార్తె విత్తనానికి అన్నం పెట్టినింటికి సేగిలేదు.
ఆరుద్ర కురిస్తే దారిద్ర్యం లేదు.
ఆరుద్ర బిందిస్తే అఱువై రోజులు వఱపు.
ఆరుద్ర ప్రథమపాదంలో చల్లితే ఆరంభాలు చెడతాయి.
ఆరుద్రలో అడ్డెడు చల్లితే పుట్టెడు పండుతాయి.
ఆరుద్రవానలకు ఆముదాలు ఫలిస్తాయి.
ఆరుద్రలో వేసిన ఆరికె – ఆకులో పెట్టిన అన్నం.
ఆఱునెలలు వాయించిన మద్దెల ఓటిదో గట్టిదో తెలియదా!
ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా?
ఆలిని ఒల్లనివాడు ఊలకూరలో ఉప్పుచాలదని కొట్టాడట.
ఆలివంకవారు ఆత్మబంధువులు – మగనివంకవారు మొగమోటపు చుట్టాలు.
ఆలుమగల పోట్లాట అద్దంమీద పెసరగింజంత సేపు.
ఆలూలేదు చూలూలేదు – కొడుకుపేరు సోమలింగం.
ఆళ్లు క్రొత్తవైతే తిరగళ్లు క్రొత్తవా!
ఆవలింత కన్నదమ్ములు ఉన్నారు – తుమ్ములకు తమ్ముడైనా లేడు.
ఆవు చేనిలో మేస్తే దూడ గట్టున మేస్తుందా!

అవు దూడ ఉండగా మధ్య గుంజ అర్చించదట.
అవుపాడి ఎన్నాళ్లు? – ఐశ్వర్య మెన్నాళ్లు?
అవులు అవులు తమ్ములాడి లేగలకాళ్లు విరుగద్రొక్కవట్లు.
అవులు తొలిచూలు – గేదెలు మలిచూలు.
అవును చంపి చెప్పులు దానంచేస్తాడు.
అవ్వలిస్తే ప్రేవులు లెక్కపెడతాడు.
అశ బోధిస్తూన్నది – అవమానం బాధిస్తూన్నది.
అశ సిగ్గెరగదు – నిద్ర సుఖ మెరుగదు.
ఆశ్లేషలో అడుగు కొక్క చినుకు పడ్డా అడిగినన్ని వడ్లు.
ఆశ్లేష కురిస్తే ఆరోగ్యానికి ఆటంకం లేదు.
ఆశ్లేషవానకు ముసలియెద్దు ఉంకె వేస్తుంది.
ఆశ్లేషలో ఊడ్చిపోయే అడిగినన్ని ధాన్యం.
ఆశ్లేష వాన – అరికాలు తేమ.
ఆషాఢానికి ఆకుపోతలు.
ఆహారంలోను వ్యవహారంలోను సిగ్గుకూడదు.
ఇంట కూడిచి యింటివాసాలు లెక్కపెట్టాడట.
ఇంట గెలిచి రచ్చ గెలవాలి.
ఇంటికంకు గుడి పదిలం.
ఇంటికి జ్యేష్ఠాదేవి – పొరుగుకు శ్రీమహాలక్ష్మీదేవి.
ఇంటి కొక్క పూవు – ఈశ్వరున కొక్క మాల.
ఇంటికి ముసలి కీడు – ఏటికి ముసలి కీడు.
ఇంటిగుట్టు లంకకు చేటు.
ఇంటికి గుట్టు, మడికి గట్టు క్షేమం.
ఇంటి దీపమని ముద్దుగొంటే మూతిమీసాలన్నీ తెగగాలినట్లు.
ఇంటిదేవర ఈగిచ్చ స్తే పొలందేవర గంపజాతర అడిగినట్లు.
ఇంటిదొంగను ఈశ్వరుడైనా పట్టలేడు.
ఇంటినిండా కోళ్ళున్నాయి – కోసేటందుకుమాత్రం కోడిలేదు.
ఇంటి పేరు కస్తూరివారు – ఇంటిలో గబ్బిలాల కంపు.

ఇంటింటికీ మట్టిపొయ్యి – మూయింట మఱొక పొయ్యి.
ఇంటివాడు గొడ్డుగేదంటే పొరుగువాడు పాడిగేదె అన్నట్లు.
ఇంటివారు వేలు చూపితే బయటివారు కాలు చూపుతారు.
ఇంట్లో ఈగపులి – బయట పెద్దపులి.
ఇంట్లో ఈగలమ్రోత – బయట సవారిమ్రోత.
ఇంట్లో పెండ్లయితే ఊళ్లో కుక్కలకు అడావుడి.
ఇందమ్మా అంటే అందమ్మా అంటారు.
ఇచ్చిపుచ్చుకొంటుంటే వ్యవహారం – వచ్చిపోతుంటే బాంధుత్వం.
ఇచ్చేవాణ్ణి చూస్తే చచ్చేవాడైనా లేస్తాడు.
ఇచ్చేవానికి పత్రం వద్దు – చచ్చేవానికి మందు వద్దు.
ఇచ్చేవాడు దాత – ఇవ్వనివాడు పాత.
ఇద్దరు పెండ్లాల మగడు – ఇరుకునబడి చచ్చాడు.
ఇనుపగుగ్గిళ్ళు గాని మినుపగుగ్గిళ్ళు కావు.
ఇనుముకోసం అగ్గికి సమ్మెటపెట్లు తప్పవు.
ఇనుము విరిగితే అతుకవచ్చు – ఎడద విరిగితే అతుక లేము.
ఇరుపోటీల యిల్లు – వాతనొప్పుల ఒడలు చెమటుంది.
ఇరుసుకు కందెన పెట్టక ఈశ్వరుని బండియైనా నడవదు.
ఇల్లలుకగానే పండుగ కాలేదు.
ఇల్లల్లా కొట్టినా తక్కెడు పెంకులు రాలవు.
ఇల్లాలు గుడ్డిదైతే యింటికుండలకు చేటు.
ఇల్లిచ్చినవానికి, మజ్జిగ యిచ్చినవానికి మంచి లేదు.
ర్కటం – ఇల్లాలు మర్కటం.
ఇల్లు కట్టిచూడు – పెండ్లి చేసిచూడు.
ఇల్లు కాలింది బంగమయ్యా అంటే తన జోలె కప్పెర తడుము కొన్నట్లు.
ఇల్లు కాలినా – ఇల్లాలు చచ్చినా గోల తప్పదు.
ఇల్లు చూచి యిల్లాలిని చూడ మన్నారు.
ఇల్లు మ్రింగే అత్తగారికి యుగం మ్రింగే కోడలు.

ఇల్లే తీర్థం – కడుపే కైలాసం.
ఇవ్వని మొండికి విడువని చండి.
ఇసిఁటా రమ్మంటే యిల్లంతా చెఱుచాడట.
ఇసుక తక్కెడకు – పేడ తక్కెడ.
ఇసుక నేల దున్ని బాగుపడ్డవాడు – బంకనేల దున్ని చెడ్డవాడు లేడు.
ఇస్తినమ్మా వాయనం – పుచ్చుకొంటినమ్మా వాయనం.
ఇస్తే చెడేది లేదు – చస్తే వచ్చేది లేదు.
ఇస్తే పెండ్లి – ఇవ్వకుంటే పెటాకులు.
ఈగకు ఇలి – పామికు బలి పెట్టదు.
ఈగను కప్ప మ్రింగితే కప్పను పాము మ్రింగుతుంది.
ఈ చేత చేసి ఆ చేత అనుభవించినట్లు.
ఈతకు మించినలోతు, గోచికి మించిన దారిద్ర్యం లేదు.
ఈతగింజ వేసి తాటిగింజ లాగినట్లు.
ఈతచెట్టు ఇల్లుకాదు – తాటిచెట్టు తల్లికాదు.
ఈతచెట్టు క్రింద పాలు త్రాగినా కల్లే అంటారు.
ఈడా డుంటే కోడా డన్నాడట.
ఈనగాచి నక్కలపాలు చేసినట్లు.
ఈ నెలలో వడ్డీలేదు – వచ్చేనెలలో అసలులేదు.
ఈరిక లెత్తిన కోరికలు సారికలు గొంటాయి.
ఈవేళ యిట్లోను – రేపు మట్టిలోను.
ఉంగరాలచేతితో మొట్టితే నొప్పి ఉండదు.
ఉంచే ఊరు – పోతే పాడు.
ఉండని స్తే పండుతుంది – ఊడదీస్తే ఎండుతుంది.
ఉండేది గట్టి – పోయింది పొట్టు.
ఉండేవాడు ఉలవ – వెళ్లేవాడు నువ్వు చల్లాలి.
ఉండ్రాళ్లమీద భక్తా! – విఘ్నేశ్వరునిమీద భక్తా!
ఉట్టికెక్క లేనమ్మ స్వర్గానికి వెళతానన్నదట.
ఉట్టిమీద వెన్న పెట్టుకొని నేతికోసం ఊరంతా వెదకిందట.

ఉండ్రాళ్లు పిండివంటా కాదు - ఊద ధాన్యమూ కాదు.
ఉడుము పోయినా చేయివస్తే చాలు నన్నాడట.
ఉతికేవానికి గాని చాకలి ఉతకడు.
ఉత్తముండకన్న అత్తముండ మేలు.
ఉత్తర ఉరిమి కురిసినా, పాము తరిమి కఱచినా తిరుగదు.
ఉత్తర చూచి ఎత్తర గంప - విశాఖ చూచి విడువర కొంప.
ఉత్తర ఉరుము తప్పినా, రాజు పాడి తప్పినా కష్టం.
ఉత్తర పదును - ఉలవకు అదును.
ఉత్తర కార్తెలో చల్లితే ఊలు తగులుతుంది.
ఉత్తరలో చల్లితే ఊదుకొని తినేదానికి లేదు.
ఉత్తరలో చల్లినపైరు - కత్తెరలో నఱకిన కొయ్య.
ఉత్తరాయణం వచ్చింది ఉరిపెట్టుకొమ్మన్నాడట.
ఉద్దగిరి గాలి దొర్లితే గుంటల్లో నీళ్లుండవు.
ఉద్యోగం పురుషలక్షణం - అదిపోతే అవలక్షణం.
ఉన్నది మనిషికి పుష్టి - తిన్నది పసరానికి పుష్టి.
ఉన్నమాటంటే ఉలు కెక్కువ.
ఉన్నమాట పలికితే ఊరు అచ్చిరాదు.
ఉన్నవాడు ఊరికి పెద్ద - పోయినవాడు కాటికి పెద్ద.
ఉపకారమంటే ఊరినుండి లేచిపోయాడట.
ఉపకారానికి పోతే ఉపద్రవ మెదురైనదట.
ఉపాయ మెఱుగనివాణ్ణి ఊరినుండి వెడలగొట్టు మన్నాడట.
ఉప్పుకు వస్తుందా ? ఊరగాయకు వస్తుందా ?
ఉప్పు తిన్నవాడు ముప్పువఱకు మఱవడు.
ఉప్పుతో తొమ్మిది - పప్పుతో పది.
ఉప్పువాడు చెడె - పప్పువాడు చెడె - తమలపాకులవాడు తమాకు చెడె.
ఉప్పులేక ముప్పందుము త్రాగుతాడు.
ఉభయ భ్రష్టత్వం - ఉపరి సన్న్యాసం.

ఉభయ పవిత్రాలు తిని ఉర్థపాణెపు నీళ్లుత్రాగి ఉహూ అంటావా!
ఉత్తమాశ్వమా అన్నట్లు.
ఉమ్మశిగొత్తె పుచ్చి చచ్చిందిట.
ఉమ్మలలో బిడ్డను పెట్టుకొని ఊరంతా వెతికిందట.
ఉయిమితే వాన కురియక మానదు.
ఉరుకు ఉరుకు మనేవారేగాని తోడు ఉండేవారెవ్వరూ లేరు.
ఉలవలు మూల జ్యేష్ఠలలో విత్తితే మూడు బుట్టలైనా అవుతుంది.
ఉల్లి చేసిన మేలు తల్లి అయినా చేయదు.
ఉల్లిపాయంత బలిజ ఉంటే ఊరంతా చెఱుస్తుంది.
ఉల్లి ఉంటే మల్లి వంటలకే...
ఉల్లి పాయ పెట్టని కోమటి ఊరంతా ధారపోస్తాడు.
ఉల్లిపూవు ఉల్లిపూవే – మల్లిపూవు మల్లిపూవే.
ఉసురుంటే ఉప్పు అమ్ముకొని బ్రతుకవచ్చు.
ఉస్తిరాయి ఊర నెంత – నంజు పెట్ట నెంత.
ఉండే యింటిని, దూరే పెండ్లామును వర్జించాలి.
ఊకుగ విత్తనం వంటివాడు.
ఊడకూడు ఎన్నాళ్లు! ఉద్యోగ మెన్నాళ్లు?
ఊపిరి బిగపట్టితే బూజ నిండుతుందా?
ఊరంతా నాయనకు వణికితే నాయన అమ్మకు వణకుతాడు.
ఊరంతా ఒకదారి, ఉలిపికట్టె ఒకదారి.
ఊరంతా చుట్టాలు, ఉట్టికట్ట తావులేదు.
ఊరంతా వడ్లు ఎండబెట్టుకోగా, నక్క తోక యెండబెట్టుకొందట.
ఊరంతా ఉల్లి, నీవెందు కోతల్లి!
ఊర కుంటు, అడవి లేదీ.
ఊరపిచ్చుక మీద వాడి వజ్రాయుధమా!
ఊరికి ఒకటే బోగంది, ఎవరియిద్ద ఆడుతుంది?
ఊరిపిడుగు వీరిసెట్టిని గొట్టుకొనిపోయె నన్నట్లు.
ఊరెపై ఊరుపడ్డ, కరణంమీద కాసు పడదు.

ఊరివానికి కాటిభయం, పొరుగూరువానికి నీటిభయం.
ఊరికే వస్తూంటే మావారు పదిమంది అన్నట్లు.
ఊరు ఉన్నది, చిప్ప ఉన్నది లోలేదు టన్నాడట.
ఊరివారి బిడ్డను నగరివారు కొట్టితే నగరివారి బిడ్డను నారాయణుడు కొట్టుతాడు.
ఊరిలో ఇల్లూ లేదు – అడవిలో చేనూ లేదు.
ఊరివారి వడ్లపుణ్యాన్ని, మా అత్త ముడ్డిపుణ్యాన్ని నాకు నేడు భోజనము అమరిందన్నాడట.
ఊరు పొమ్మంటుంది, కాడు రమ్మంటుంది.
ఊరు విడిచి పొరుగూరువెళ్ళినా, పూనిన కర్మం మానదు.
ఊరు ఉస్తికాయంత, సిద్ధాంతం తాటికాయంత.
ఊరే చేరవద్దు రైతా అంటే, గుట్టాన్ని ఎక్కడ కట్టేది? అన్నాడట.
ఊళ్లు ఏలే కొడుకుకన్న ఉపాదానమి త్తే పెనిమిటి నయం.
ఊళ్లు దోచి గుళ్లు కడతాడు.
ఊళ్లో పెళ్లికి కుక్కలకు పాడావిడి.
ఋణశేషం, వ్రణశేషం, అగ్నిశేషం, శత్రుశేషం ఉంచకూడదు.
ఋషిమూలం, నదీమూలం, స్త్రీమూలం విచారించకూడదు.
ఎంత పెందలకడనే లేచినా తుమ్మగుంటవద్దనే తెల్ల వారింది.
ఎంచకురా పంచుకొంటావు.
ఎంగిలి చేత్తో కాకినైనా కొట్టడు.
ఎంచబోతే మంచ మంతా కంతలే.
ఎంత చెట్టు కంత గాలి.
ఎంత మంచి గొల్లకయినా వేపకాయంత వెట్టి ఉండకపోదు.
ఎంత మంచివంటైనా అమేధ్యం తినక మానదు.
ఎందుకు వేదుస్తావురా అంటే, ఎల్లుండి మావాళ్లు కొడతారన్నాడట.
ఎక్కడ కట్టితే నేమి, మన మందలో ఈనితే సరి.
ఎక్కడ కొట్టినా కుక్కకు కాలు కంటి.

ఎక్కడనైనా బావా అనవచ్చుగాని, వంగతోటవద్ద బావా అనవద్దన్నాడట.
ఎక్కడున్నావు కంబళీ అంటే వేసినచోటే ఉన్నాను గొంగళీ అన్నదట.
ఎక్కువంటే యెద్దుకు కోపం, దిగమంటే కుంటివానికి కోపం.
ఎక్కితే గుఱ్ఱపుసారాతు, దిగితే కాలిబంటు.
ఎక్కినవానికి ఏనుగ లొజ్జ.
ఎక్కిపోయి పట్టిచూచి, దిగివచ్చి జాళ్ళు రువ్వినట్లు.
ఎక్కిరించబోయి వెల్లకిల పడ్డాడట.
ఎగదీస్తే బ్రహ్మహత్య – దిగదీస్తే గోహత్య.
ఎగరబోయి బోరలపడి, యీ ఊరు అచ్చిరాలే దన్నాడట.
ఎత్తుపడ్డ గొడ్డు పులికి బదుస్తుందా?
ఎదుట అన్నది మాట, ఎదానబెట్టినది వాత.
ఎదుట పొయ్యి మండడం చూచి తన పొయ్యిలో నీళ్లుపోసికొన్నదట.
ఎద్దు దున్నగా, పిణుజు బగర్చింది.
ఎద్దు నెక్కినవాడు లింగడు – గద్ద నెక్కినవాడు రంగడు.
ఎద్దుపుండు కాకికి ముద్దా!
ఎద్దు ఎంతకష్టపడ్డా ఎంగిలి గంజే గతి.
ఎద్దు ఈనిందంటే కొట్టాన గట్టుమన్నాడట.
ఎద్దు ఎండకు లాగ, దున్నపోతు నీడకు లాగ.
ఎద్దు తన్నుతుందని భయపడి గుఱ్ఱంచాటున దాగేడట.
ఎద్దు పాటుపడితే గుఱ్ఱం గుగ్గిళ్ళు తింది.
ఎద్దును అడిగా గంత కట్టడం!
ఎద్దులాగున్నావు, తేలుమంత్ర మొరుగవా అన్నట్లు.
ఎద్దువలె తిని మొద్దువలె నిద్రపోయినట్లు.
ఎద్దేమి ఎరుగురా అటుకులరుచి! గాడి దేమి యెరుగురా గంధపుపొడి వాసన!
ఎద్దై వీడేళ్ళ బ్రతికే కన్న ఆబోతై అరుగడియలు బ్రతికితే చాలు.
ఎనిమిదవ అట్టం పారాయణ చేస్తాడు.

ఎనుబోతు మీద వాన కురిసినట్లు.
ఎన్నడు ఎరుగని రెడ్డి గుఱ్ఱమెక్కితే, ముందు వెనుక అయింది.
ఎన్నో రణాలు కోసేశానుగాని, నాపులిపరంత తీపు లేదన్నట్లు.
ఎప్పటి మేలు అప్పటికే.
ఎరువుల సొమ్ములు బరువులచేటు, తియ్యను పెట్టను తీపులచేటు.
వానిలో నొకటిపోతే అప్పులచేటు.
ఎఱనుజూపి, చేపను బట్టినట్లు.
ఎఱుక పిడికెడు ధనం.
ఎఱ్ఱమాదిగను – నల్లబాపని నమ్మరాదు.
ఎలుక యెంత యేడ్చినా పిల్లి తన పట్టు వదలదు.
ఎలుకకు పిల్లి పొంచియున్నట్లు.
ఎలుకకు పిల్లి సాక్షి.
ఎలుకచావునకు పిల్లి మూర్ఛపోతుందా!
ఎలుకమీది కోపాన ఇంటికి చిచ్చు పెట్టుకున్నట్లు.
ఎలుగుబంటికి తంటసపుపని ఎంతసేపుచేసినా ముగిసేది కాదు.
ఎల్లిసెట్టి లెక్క యేక లెక్క.
ఎవరబ్బ సొమ్ముర్రా ఎక్కెక్కి ఏడ్చేవు!
ఎవరికంపు వారి కింపు.
ఎవరికివారే యమునాతీరే – ఎవరి కెవరు? దేని కేది!
ఎవరి నీళ్ళలో వారు మునుగవలె.
ఎవరిపైగుడ వారికి బరువా?
ఎవరి ప్రాణం వారికి తీపు.
ఎవరి వెఱి వారికి ఆనందం.
ఏండ్లు ఎగసన – బుద్ధి దిగసన.
ఏకాలు జారినా పిల్లకే మోసం.
ఏకై వచ్చి మేకై బిగిసింది.
ఏగాలికి ఆచాప ఎత్తగలదు.
ఏగూటి చిలుకకు ఆగూటి పలుకే.

ఏటి కెన్ని నీళ్ళువచ్చినా కుక్కకు గతుకు చాల్దే.
ఏటియొవలి ముత్యాలు తాటికాయలంతేసి.
ఏటిదరి వ్రాసికి ఎప్పుడు చలనమే.
ఏటి యీతకు లంకమేతకు సరి.
ఏట్లో పడినవానికి ఎన్నో యెన్నికలు.
ఏట్లో వంకాయలు కాస్తవా అంటే కాస్తవి అన్నాడట.
ఏడన నేర్చి స్తే వ్యవసాయం.
ఏడుకుఱుచలు చూచి ఎద్దును కొనమన్నాడు.
ఏడ్చేదాని మగడువస్తే, ఏకులువడకేదాని మగడు వస్తాడు.
ఏడ్చేబిడ్డకు అరటిపండ్లు చూపినట్లు.
ఏడుస్తూ వీరువాక సాగితే కాడిమేడి దొంగ లెత్తుకొని పోయారట.
ఏదీ కానివేళ నేదె యీనిందట.
ఏదుకు పెడతల బుద్ధి.
ఏనుగు చచ్చినా బ్రతికినా వేయి రూపాయిలే.
ఏనుగు గోత పడితే ఏనుగే తీయాలి.
ఏనుగకు కాలు విరగడం, దోమకు తొక్క ఊడడం సహజం.
ఏనుగకు ఒక సీమ, గుఱ్ఱాని కొక ఊరు, బత్తె కొక బానిస.
ఏనుగకు వెలగకాయలు లొటలొట.
ఏనుగ దాహానికి చూరు నీళ్ళా!
ఏనుగను చూచి కుక్కలు మొరిగినట్లు.
ఏనుగ నెక్కినవాడు కుక్కలకు జడియడు.
ఏనుగు పండుకొన్నా గుఱ్ఱమంత యెత్తు.
ఏనుగు మైథునానికి వీర్యంత రాయబారము.
ఏపాటు తప్పినా సాపాటు తప్పదు.
ఏబ్రాసికి పనెక్కువ – లోభికి ఖర్చెక్కువ.
ఏమిచేసినా సమకాలంవారు మెచ్చేడిలేదు.
ఏమిలేనమ్మకు ఏడ్పులశృంగారం, కలిగివమ్మకు కడుపులశృంగారం.
ఏమిలేనిఆకులు ఎగిరెగిసిపడితే అన్నిఉన్నఆకులు అణగిడున్నాయి.

ఏ యెండ కా గొడుగు పట్టాలి.
ఏటు ఎంత పాఱినను, కుక్క-కు గతుకుసీళ్లే.
ఏటు చూచేవఱకు గంగమ్మ - పిమ్మట పింగమ్మ.
ఏటు మూరెడు తీస్తే, కొయ్య బారెడు తీస్తుంది.
ఏటు ఎన్నివంకరలు పోయినా, సముద్రంలోనే పడాలి.
ఏటు ఏడామడ యుండగానే చీరవిప్పి చంకనుబెట్టుకొని పోయినదట.
ఏటు ముందా, ఏర్వాక పున్నమ ముందా ?
ఏలినవానికి రేయియు బగలును ఒకటే.
ఏలుకొనుట కూళ్లులేవుగాని యెత్తుకొని తినుటకు ఊళ్లులేవా ?
ఏలేవాని యెద్దు, కాచేవాని కన్న పోతే నేమి ?
ఐనది కాదు కానిది ఔను అంటాడు.
ఐశ్వర్యానికి అంతంలేదు - దారిద్ర్యానికి మొదలు లేదు.
ఒక అబద్ధం కమ్మడానికి పది ఆఱ్ఱాలు పలకాలి.
ఒక కంచంలో తిని ఒక మంచంలో పండుకొనేవారు.
ఒక కంట సున్నం, ఒక కంట వెన్న పెట్టుకొన్నట్లు.
ఒంటిగాని పాటు ఇంటికి రాదు.
ఒక కన్ను కన్నుగాదు, ఒక కొడుకు కొడుకు గాడు.
ఒక ఒరలో రెండు కత్తు లిమడవు.
ఒకటే దెబ్బ, రెండే ముక్క-లు.
ఒకనికి ఇగురుకూర యిష్టం, ఇంకొకనికి పులుసుకూర యిష్టం.
ఒకని సంపాదన పదిమంది పాలు.
ఒకనాటి భాగవతంతో మూతిమీసాలన్నీ తెగకాలినాయి.
ఒకనాడు ధారణ, ఒకనాడు పారణ.
ఒకనాడు విందు, ఒకనాడు ముందు.
ఒకనాటి భోగం, ఆరునెలల రోగం.
ఒక చెంప కొట్టితే పాలు - మఱొక చెంపకొట్టి నీరూనా ?

ఒకరి కలిమికి ఏడిస్తే ఒక కన్ను పోయింది, తన లేమికి ఏడిస్తే రెండవ కన్ను పోయింది.
ఒక రిద్దరిని జంపితేగాని వైద్యుడు కాడు.
ఒక యూరికి వేయి దోవలు.
ఒక్క– చేయి తట్టితే చప్పుడౌతుందా!
ఒక్కొక్క తాయి తీస్తూ ఉంటే కొండైనా తరుగుతుంది.
ఒళ్ళు వంగనమ్మ కాలిమట్టెలకు కందిపోయిందట.
ఓడలు బండ్లమీద, బండ్లు ఓడలమీద వస్తాయి.
ఓడమీద ఉన్నంతవఱకు ఓడమల్లయ్య – దిగాక బోడిమల్లయ్య.
ఓకారం రానివాడు వడ్లు గుణించినట్లు.
ఓపనివాడు కోరనిది, ఒల్లనివాడు ఆడనిది లేదు.
ఓపనివారికి వద్దన్నవారే తల్లి దండ్రులు.
ఓబీ ఓబీ నీవు వడ్లు దంచు. నేను పక్క–లెగురవేస్తా నన్నాడట.
ఓరుగాలిలో దీపంపెట్టి, దేవుడా నీ మాహాత్మ్యము అన్నట్లు.
ఓరు స్తే ఓరుగల్లు పట్టణమవుతుంది.
ఓలి తక్కువని గుడ్డిదాన్ని పెండ్లాడితే నెలకు మూడు ఆవములు కుండలు పగులగొట్టుతుంది.
ఔషధానికి అపథ్యానికి చెల్లు, రోగం పైపెచ్చు.
కంకణాలచెయ్యి ఆడితే, కడియాలచెయ్యి ఆడుతుంది.
కంకి ఎట్టనైతే కన్ను ఎట్టనౌతుంది.
కంచ మమ్మ మట్టెలు చేయించినట్లు.
కంచెయే చేను మేస్తే కా పేమి చేయుగలడు?
కంచు మోగునట్లు కనకం మోగుతుందా?
కంటికి రెప్ప – కాలికి చెప్ప.
కంటికి ఇంపైతే కడుపుకు ఇంపు.
కంటికి తగిలే పుల్లను కనిపెట్టి తీసివేయవద్దా!
కంసాలిమాయ కంసాలికే తెలియాలి.
కండ్లు పెడిపిన దేవుడు, మతి యిచ్చినట్లు.

కందకు లేవిదురద (బచ్చలి కేల?) పెండలమున కెందుకు ?
కంది పండితే కఱవు తీరుతుంది.
కంబళిలో మెసగుచు రోమాలు లెక్కించడం ఎందుకు?
కంనాలి ఉన్నచోట కథ చెప్పరాదు.
కక్కిన కుక్కవద్దకు, కన్న కుక్కవద్దకు కానివారినైనా పంపవద్దు.
కట్టకు ఒక కంక పచ్చిదైతే పుట్టికి ఏదుము తరుగు.
కట్టిన ఇంటికి నణుకులు చెప్పేవారు వెయ్యిమంది.
కట్టినవానికి ఒకయిల్లు, కట్టనివానికి వెయ్యి ఇండ్లు.
కట్టినవాని కొక్కటే యిల్లు - అద్దెవాని కన్నీ యిళ్లే.
కట్టె లమ్మిన ఊళ్లో - పువ్వు లమ్మినట్లు.
కట్టెనంకర పొయ్యి తీరుస్తుంది.
కట్టె దేవుని వద్ద - దృష్టి లంజ వద్ద.
కట్టేవారొకరు - కాపుర ముండేవారు వేరొక్కరు.
కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.
కడామడివాని కటారిపోటుకంటె మొదటి మడివాని ఏకుపోటు మేలు.
కడియంటే నోరు తెఱచి, కళ్లెమంటే నోరు మూసినట్లు.
కడి గండం కాస్తుంది.
కడుపు కూటికి ఏడిస్తే, కొప్పు పూలకు ఏడ్చినట్లు.
కడుపుతో ఉన్నమ్మ కనకమానదు, వండినమ్మ తినకమానదు.
కడుపునిండా గారెలుతింటే, వంటినిండా జ్వరం.
కడుపు నిండితే గారెలు చేదు.
కడుపు నిండిన బేరం.
కడుపులోని మాట అంటే ఊరంతా అవుతుంది.
కడుపులో లేని ఆపేక్ష కౌగిలించుకుంటే వస్తుందా?
కడుపులో బిడ్డ కడుపులో నుండగానే కొడుకుపేరు సోమలింగం అన్నాడట.
కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది.
కడుపు వస్తే కనేతీరాలి.

కత్తి తీసి కంపలో వేసి, యేకు తీసి పొడుచుకొంటా నన్నట్లు.
కత్తిపోటు తప్పినా, కలంపోటు తప్పదు.
కత్తి మీది సాము కానివానికైనా తగదు.
కత్తి మెత్తన, అత్తమంచి లేకు.
కత్తి వాడా? కలం వాడా?
కత్తు కలిస్తే పొత్తు, లేకుంటే గోత్ర.
కత్తెరపోటుకు కదల పాలుతుంది.
కథకు కాళ్లు లేవు, ముంతకు చెవులు లేవు.
కన్యలో చల్లితే కనుగుంతకైనా కాపు.
కని గుడ్డి, విని చెవుడు.
కన్ను తిగిశేపుల్లను కనిపెట్టవద్దా?
కన్ను పోయేటంత కాటుక పెట్టుకొంటారా?
కన్ను ఎఱుగకున్నా కడుపు ఎఱుగుతుంది.
కప్పకు బూటు, బాపడికి పోటు లేదు.
కమ్మరి వీధిలో సూదులు అమ్మినట్లు.
కయ్యానికి, వియ్యానికి సమానం కావాలి రాణిస్తుంది.
కరవ మంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం.
కర్కటం భిందిస్తే కాటకం బందు.
కర్కాటకపు పర్వానికి కాదిమోకు తడియను.
కర్కాటకం భిందిస్తే పర్వాటకం పండుతుంది.
కలివ్రులో అధికమాసం వచ్చినట్లు.
కలివు మామిళ్ళు – కాలానికి నేరేళ్ళు.
కలివు మాన్పు పంట – మిడతలు మాన్పు మంట.
కలిచేకుక్క మొఱగదు – మొఱిగే కుక్క కలవదు.
కష్టలేనివానిని గొట్టెలయినా కరుస్తుంది.
కష్టాయస్వాహా, కంపాయస్వాహా – నీకు నాకు చెరిసగాయస్వాహా.
కష్టు మన్నులయితే కాపు బ్రతుకరాదు.
కలలో మేడ – కళ్ళు తెరిస్తే పీడ.

కలకాలపు దొంగ ఒకనాడు దొరుకుతాడు.
కలబంద యెండూ, కోడలి కొత్తా లేదు.
కలవారింటి ఆడపడుచు, కాకరకాయ కానరాదు.
కలిగితే కాళ్ళు ముయ్యి, లేకపోతే మోకాళ్లు ముయ్యి.
కలిగినయ్య గాదె తీసినప్పటికి పేదవానిప్రాణం పోయింది.
కలకాలం బ్రతికినా కాటికి పోక తప్పదు.
కలిగినవారింటి కడగొట్టు కోడలు అయ్యేకంటె – పేదవారింట కోడలయితే మేలు.
కలిగినయ్య కలిగినయ్యకే, లేనయ్య కలిగినయ్యకే పెడతాడు.
కలిగినవారికి అందరూ చుట్టాలే.
కలిమి కలాల మిండడు.
కలిపోసి పెట్టినా ఉట్టివంకే చూచాడు.
కలిమిలేములు కావడి కుండలు.
కలిమెడు చల్లితే తూమెడు పండుతుంది.
కలియుగ రావణాసురుడు.
కలివెచెల్లు కాస్తే కాఅువరి పండుతుంది.
కలివెలు పండుతే కాలం తీరుతుంది.
కలుపు తీయని పైరు కట్ట వెలపడదు.
కలుపుతీయని మడి, జీవుడులేని గుడి.
కల్లపసిడికి కాంతి మెండు.
కల్లపసిడికి గరుకులు మెండు.
కళ్ళుమూసుకొని పిల్లి పాలు త్రాగినట్లు.
కనుము కాకర – భోగి పొట్లకాయ.
కన్యలో చల్లితే కనుగుంటలకైనా కావు.
కల్పతరువు కింద గచ్చచెట్టు మొలుస్తుంది.
కళ్ళిత్కాంతా అంటే కాచిత్కాంతా అంటాడు.
కరువు మానుప పంట – మిడతలు మానుప మంట.
కష్టసుఖాలు రెండూ కావడికుండలు లాంటివి.

కష్టం కూలివానిది – ఫలం కామందుది.
కష్టం వస్తే పొంగుతాడు – దుఃఖం వస్తే క్రుంగుతాడు.
కత్తెరలో వాన కనకం పండిస్తుంది.
కవ్వం, కదురు తిరిగిన యింట్లో కఱవులేదు.
కాకి కట్టుమంటే గుండె ఝల్లు మంటుంది.
కాకిని తెచ్చి పంజరంలో పెడితే చిలుకలాగు పలుకతుంచా!
కాకి పిల్ల కాకికి ముద్దు.
కాకి పుట్టి నలుపే, పెరిగి నలుపే.
కాకి ముక్కున దొండవండు కఱచుకొన్నట్లు.
కాకులు దూరని కారడవి – చీమలు దూరని చిట్టడవి.
కాకులను కొట్టి గ్రద్దలకు వేసినట్లు.
కాగల కార్యాలు గంధర్వులే తీరుస్తారు.
కాచిన చెట్టుకు రాళ్ళదెబ్బలు.
కాటికి కాళ్లు చాచుకొని తిండికి చేతులు చాస్తాడు.
కాటికి పోయినా కరణాన్ని నమ్మరాదు.
కాటికి పోయినా కాసు తప్పదు.
కాని కాలానికి కట్టే పామూతుంది.
కాని కాలానికి పైబట్ట పట్టు లెత్తుకుపోయినాయి.
కానివేళ కండైనా కాయదు.
కాని వేళకు కందులు గుగ్గిళ్లు అవుతాయి.
కానున్నది కాకమానదు – కానిది కానేకాదు.
కాపు కమ్మ ఏకమైతే కమ్మ దొరకదు.
కాపు జాడ గొల్లెజాడ.
కాపు వచ్చిన యేడే కఱవు వచ్చింది.
కాపువానికి కందిగింజకు, సత్యం లేదు.
కారణంలేనిదే కార్యం పుట్టదు.
కార్తీకం కలకాలా, వైశాఖం పులకాలా.
కార్తీకమాసంలో కడవలు కడుగ ప్రొద్దుండదు.

కార్తీకమాసంలో వర్షం – కర్ణుపతో యుద్ధం.
కార్తీకమాసానికి కాకులు త్రోక్కు తాయి.
కార్తీకమాసానికి కుంకరంత ఉంటే మాఘమాసానికి మహిమ చూపుతుంది.
కార్తె ముందర ఉరిమినా, కార్యం ముందర పరిమినా చెడుతుం
కాఱుచిచ్చుకు గాడ్పులు తోడు.
కాలం కర్మం కూడి వస్తాయి.
కాలం పోతుంది, మాట నిలుస్తుంది.
కాలంలో విత్తనాలు కలలోనైనా పోయాలి.
కాలదన్నితే పెరిగేది పుచ్చకాయ, మరిగేది గుమ్మడికాయ.
కాలికి వేస్తే మెడకు – మెడకు వేస్తే కాలికి వేస్తాడు.
కాలితో చూపితే తలతో చెయ్యాలి.
కాలి మందం కోటి దుఃఖం.
కాలు కాలిన పిల్లిలాగు తిరుగుతాడు.
కాలు జారితే తీసుకోవచ్చు – నోరుజారితే తీసికోలేదు.
కాలుజారి నేలబడి భూమి అచ్చిరాలేదన్నాడట.
కాలుపట్టుకొని లాగితే చూరు పట్టుకొని వ్రేలాడుతాడు.
కాలు వంగితేనేగాని గంగానమ్మయైనా పట్టదు.
కాలే కడుపుకు మండే గంజి.
కాళ్ళవద్దకు వచ్చిన బేరం కాశికి పోయినా దొరకదు.
కాళ్ళకు చుట్టకొన్న పాము కఱవక మానుతుందా ?
కావడి ఎన్నివంకరలు పోయినా ఇల్లుచేరితేసరి.
కాశికి పోగానే కఱ్ఱికుక్క గంగిగోవు అవుతుందా ?
కాశికి పోయి కుక్క బొచ్చు తెచ్చాడట.
కాశికివెళ్ళి గాడిదగుడ్డు తెచ్చినాడట.
కాసులేనివాడు కాశికి పోయినా ఫలం లేదు.
కాసుకు గతిలేదు – కోటికి కొడివేశాడు.
కాసుకు దోవలేదు – నూటికి పరవాలేదు.

కాసు గొడ్డుకు రూక బందె.
కీడెంచి మేలెంచ మన్నాడు.
కీలెఱిగి వాత – వీలెఱిగి మాట.
కుంచంలో కదుళ్లు పోసినట్లు.
కుంచెడు గింజలకై కూలికిపోతే తూమెడు గింజలు దూడ తినేసింది.
కుంటివాడు అయినా ఇంటివాడు కావాలి.
కుంటి కులాసం ఇంటికి మోసం.
కుంటి గాడిదెకు జారినదే సాకు.
కుండలో కూడు కూడుగనే ఉండాలి – పిల్లలు దుడ్డులాగు ఉండాలి.
కుండ కఱ్ఱ చేతికి వచ్చినట్లు.
కుండల్లో గుఱ్ఱాలు త్రోలేవాడు.
కుక్కకూస్తే జంగం పరపతి పోదు.
కుక్క దానం పట్టి కుటుంబం పోషించమన్నాడు.
కుక్క కాటుకు చెప్పుదెబ్బ మందు.
కుక్కకు వచ్చేవి అన్నీ గొగ్గిపండ్లే.
కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదబోయినట్లు.
కుక్కను అందలంలో కూర్చోబెడితే అమేధ్యం చూచి దిగనురికింది.
కుక్కను కొట్టితే ఇల్లంతా చెఱుస్తుంది.
కుక్కను కొట్టడానికి బచ్చనకొయ్య కావాలా?
కుక్కను చంపినపాపం గుడికట్టించినా పోదు.
కుక్కను పెంచితే గండాయె – కూటి కుండలకెల్ల చేటాయె.
కుక్కను ముద్దుబెట్టుకొంటే మూతెల్ల తెగనాకుతుంది.
కుక్కను అందలం మీద కూర్చోబెడితే కుచ్చులన్నిటిని తెగగొఱికినట్లు.
కుక్క నోట్లో కఱ్ఱ పెడితే లొళ్ళు మంటుంది.
కుక్కలే శునకాలు – కుండలే భాండాలు.
కుక్కవస్తే ఱాయి దొరకదు – ఱాయివస్తే కుక్క దొరకదు.
కుక్కవేషం వేస్తే మొరగకుండా వల్లకాదు.
కుట్టిన తేలు గుణవంతురాలు – కూసినమ్మ కుక్క ముండ.

కట్టితే తేలు – కుట్టకపోతే కుమ్మరి పురుగు.
కక్క– లున్నచోట కాట్లాట తప్పదు.
కుత్తుక నిమము – నాలుక బెల్లము.
కునుకుతున్న నక్క–పై తాటికాయ పడట్టు.
కుడువ బోతూ కూరాకు రుచి అడిగినట్లు.
కుడుములు వండలేని ఆడుది – కూనిరాగం తియ్యలేని మగవాడు ఉండరు.
కుప్ప తగులబెట్టి పేలాలు వేయించుకొని తింటాడు.
కుమ్మరావంలో ఇత్తడిముంతకి బయలుదేరదు.
కుమ్మరావంలో గచ్చకాయ వేసినట్లు.
కుమ్మరి పురుగుకు మన్ను ఒంటి నంటదు.
కుమ్మరి వీధిలో కుండ లమ్మినట్లు.
కుమ్మరికి ఒక యేడు – గుడియకు ఒక పెట్టు.
కుమ్మ చెప్పుకోడానికి గూడూరు పోగా ఏడూళ్ళకుమ్మ ఎదురై
కురూపి ఏమి చేస్తున్నాడంటే సురూపాలన్ని లెక్క–పెట్టుచునా:
కుల మెరిగి చుట్టరికం – స్థల మెరిగి వాసం చేయాలి.
కులానికి కులం తెగులు – నీళ్లకు నాచు తెగులు.
కులమింటి కోతైనా మేలే.
కులహీనమైలా వరహీనం కాకూడదు.
కుల్లి కుల్లి కాయనష్టి, కాలి కాలి కట్టె నష్టి.
కూటికి గింజలు కొరముట్లు శేక చేసే నైవ్యం చెడ్డరోత.
కూటికి పేదయితే కులానికి పేదా ?
కూడు గుడ్డ అడక్క–పోతే బిడ్డను సాకినట్లు సాకుతా.
కూత లార్భాటాలే గాని కుప్పలో గింజలేదు.
కూతుళ్లున్న అమ్మకు కుర్చీపీటలు, కొడుకులున్న అమ్మకు గోడకపంచలు.
కూతురని కుంచెడిస్తే తల్లియని పెట్టిందట.
కూన అని పెంచగా గండ్ర కబళ వచ్చిందట.

కూర్చుంటే తప్పు లేస్తే తప్పు అంటాడు.
కూర్చుండి తింటూంటే గుళ్లూ మళ్లూ ఆగవు.
కూర్చుండి తింటూంటే కొండకూడ తరిగిపోతుంది.
కూర్చుండి లేవలేడుగాని యెగసి తాటికాయలు తన్నుతానన్నాడట.
కూర్చుండి లేవలేడుగాని వంగితీర్థం వెళతానన్నాడట.
కూలికివచ్చి పాలికి మాట్లాడునట్లు.
కూలిచేస్తే గడవనిది కూర్చుంటే గడుస్తుందా.
కూసేగాడిద వచ్చి మేసేగాడిదను చెఱచినట్లు.
కొండంత దూదికి కొండంత నిప్పెందుకు?
కొండంత దేవుణ్ణి కొండంత ప్రతితో పూజచేస్తారా?
కొండంత రెడ్డిపోగా పిడికెడు బూచ్చు కేడ్చినట్లు.
కొండకు వెండ్రుక ముడివేస్తే కొండపోతే వెండ్రుక
కొండంత కాపురం కొండేలతో చెడుతుంది.
కొండ తలక్రిందపెట్టుకొని తాళ్ళకు వెదికినట్లు.
కొండత్రవ్వి ఎలుకను బట్టినట్లు.
కొండతో తగరు పోట్లాడినట్లు.
కొండనాలుకకు మందువేస్తే ఉన్ననాలుక ఊడిందట.
కొండమింగేవానికి గోపురం అడ్డమా?
కొండవలెవచ్చి మంచువలె తేలినట్లు.
కొండవీటి చేంత్రాడు.
కొట్టకుమునుపే ఏడుస్తావేమిరా అంటే ముందు కొడతారేమోనని ఏడుస్తా నన్నాడట.
కొంచే తీరనిది కొసరితే తీరుతుందా?
కొక్కిరాయా! ఎందుకు పుట్టావంటే చక్కనివాళ్ళను చూచి ఓర్వలేనని కన్నట్లు.
కొడుకు బాగుండాలి, కోడలు ముండా మొయ్యాలి.
కొద్ది కొద్దిగా తీస్తే కొండగూడా తరుగుతుంది.
కొనగా తీరనిది కొసరితే తీరుతుందా?

కొన్నది వంకాయ – కొసరినది గుమ్మడికాయ.
కొన్నాళ్లు చీకటి – కొన్నాళ్ళు వెన్నెల.
కొబ్బరికి కుడితి మృత్యువు.
కొల్లేటి బ్రహ్మహత్య కాపును గొట్టుకుపోయింది.
కొమ్మలు చూపి గేదెను బేరమాడాలి.
కొలివితో కొప్పు గోకుకొన్నట్లు.
కోటికి పడగెత్తి టాటాలు గుణిస్తాడు.
కోడలు నలుపైతే కులమంతా నలుపే.
కోడలు కొడుకును కంటానంటే అత్తగారు వద్దంటుందా?
కోడలికి బుద్ధిచెప్పి అత్త రంకుపోయినట్లు.
కోడలు గృహప్రవేశం – అత్త గంగాప్రవేశం.
కోడి కూయక పోయినా తెల్లవారక పోదు.
కోడితెక్క– ఆరవేస్తే గొప్పవర్షం కురుస్తుంది.
కోడిగుడ్డంత బంగారం లేనివాడునాడా?
కోడిగుడ్డు పగులగొట్టటానికి గుండ్రాయి కావాలా?
కోడిపిల్లమీద పందిపిల్ల బల్లాదూరు.
కోతికి అద్దం చూపినట్లు.
కోతికి తేలు కుట్టినట్లు.
కోటివిద్యలు కూటి కొఱకే.
కోటివిద్యలు కొండ్రకు తీసికట్టు.
కోతిపుండు బ్రహ్మరాక్షసి చేయుట.
కోతిచేతి పూలదండ – గాడిదమీది గంధంమోళ్ళు.
కోపం తాపాన్నిబోలు – తాపం బ్రహ్మహత్యను బోలు.
కోమటి ఇల్లు కాలినట్లు.
కోమటికొట్లో ఇంగువకంపు – తక్కినకొట్లో చేపలకంపు.
కోమటి సాత్యం – బాపన వ్యవసాయం.
కోరుగింజలు కొంగులోకి వస్తాయి.
కోల ఆడితే కోతి ఆడుతుంది.

కోలలేని పెళ్ళి - త్రాడులేని కట్లు.
కోళ్ళబేరానికివెళ్ళి కోటలో కబుర్లు అడిగినట్లు.
క్రిందపడినా పైచేయి నాదే అంటాడు.
క్రిందపడినా మీసం మన్ను కాలేదంటాడు.
క్రొత్తఅప్పుకు పోతే ప్రాతఅప్పు బయటపడింది.
క్రొత్త వింత ప్రాత రోత.
క్రొత్తగుడ్డ కంటినంత రంగు - ప్రాతగుడ్డ కంటదు.
క్రొత్తనీటికి చేపలు ఎదురెక్కినట్లు.
క్రొత్త బిచ్చగాడు ప్రొద్దెఱుగడు.
ఋణం తీరికలేదు - దమ్మిడి ఆదాయం లేదు.
క్షామంలో జొన్న - వర్షంలో వరి పండును.
క్షేత్ర మెఱిగి విత్తనం - పాత్ర మెఱిగి దానం చేయాలి.
గంగలోమునిగినా కాకి హంస అవుతుందా ?
గంతకు తగిన బొంత.
గంధపుపొడి మోసే గాడిదవలె.
గంధం అమ్మినచోటనే కట్టెలమ్మినాడు.
గంప సిరికాదు - గాలపు సిరి.
గట్టివాడే కాని కడుపుమాత్రం గుల్ల.
గట్టి విడిచిపెట్టి పొట్టుకు పోరాడినట్లు.
గట్టు చేరిన వెనుక పుట్టివానితో పోట్లాట.
గట్టుమీద మేఘుం - కళ్ళముందర వర్షం.
గడచి బ్రతికినానని గంతులు వేయరాదు.
గడుసువాడు మూడువిధాల చెడతాడు.
గడ్డతిన్నా కంపే, పాయతిన్నా కంపే.
గడ్డపలుగులు గాలికి గొట్టుకుపోతూంటే పుల్లాకు నాపని యేమి ? అన్నదట.
గడ్డపలుగులు మ్రింగి సొంఠికషాయాలు త్రాగినట్లు.
గడ్డంకాలి ఏడుస్తూంటే చుట్టకు నిప్పివ్మని వెంటాడినట్లు.

గతకాలం మేలు వచ్చేకాలం కంటే.
గతిలేని అమ్మకు గంజే పానకం.
గతిలేని అమ్మతు మతిలేని మగడు.
గతుకులకు పోతే బ్రతుకులు పోతాయి.
గడించేవా డొకడు – గుడించేవాడొకడు.
గబ్బిలం ఆకాశం పడిపోకుండా పట్టుకుంటానన్నట్లు.
గరికమేసే గాడిద చస్తుందిగాని గరికె చావదు.
గరుత్మంతుని చూచిన పాము లాగు.
గరుడాయ లెస్సా అంటే, శేషాయ లెస్సా అన్నట్లు.
గరిక మొలచిన చేను గాడిదపాలు.
గాజుల బేరం భోజనానికి సరి.
గాడిద కేమి తెలుస్తుంది గంధపుపొడి వాసన!
గాడిదపిల్ల కోమలం.
గాడిదలతోనే స్తంశాలి తన్నులకోసమే.
గాదెక్రింద దొలుక గాదెక్రిందనే బ్రతకాలి.
గానుగలో చేయిపెట్టి పెరుమాళ్ళకృప అన్నాడట.
గాయం మానినా మచ్చ మాయదు.
గారాము గజ్జెల కోడిస్తే వీపు దెబ్బల కేడ్చిందట.
గాలికి పుట్టి ధూళికి పెరిగినట్లు.
గాలీవానా వస్తే కథే లేదు.
గాలివాన అంటే మ్రాకులకుగాని తుంగల కేమిభయం?
గాలికి పోయిన పేలపిండి కృష్ణార్పణ మన్నాడట.
గాలిలో దీపంపెట్టి దేవుడా నీ మహిమ అన్నట్లు.
గాలివస్తేనే తూర్పార పట్టుకోవడం.
గుండెలు తీసిన బంటు.
గుండ్రాయి దాస్తే కూతురుపెళ్లి ఆగకుండా?
గుండ్లు లేలి బెండ్లు మునిగినట్లు.
గుంజా లేదు – గూటమూ లేదు – గొడ్డు మొదలే లేదు.

గుడగుడ శబ్దం కుండకు నష్టం.
గుడిమింగేవానికి గుడిలోని లింగం ఉట్టవడియం.
గుడిలో గంటపోతే నంబి కేమి లోటు?
గుడిపాము కఱచినట్లు – గంగిగోవు పొడిచినట్లు.
గుడి మింగేవానికి నంజివడయమూ కాదు.
గుడ్డి కన్న మెల్ల మేలు.
గుడ్డికన్ను మూసినా తెఱచినా ఒకటే.
గుడ్డిగుఱ్ఱానికి పండ్లు తోముచున్నాడు.
గుడ్డియెద్దు చేనబడితే నోటి కందెనదెల్లా తింటుంది.
గుడ్డివా డెరుగునా కుందనపు చాయ?
గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినట్లు.
గుడ్లులాడే యింట్లో గుప్పెడుగింజలు నిలువవు.
గుమ్మడికాయదొంగ అంటే బుజాలు తడవుకొన్నట్లు.
గుట్టం గ్రుడ్డిదైనా దాణాకు తక్కువలేదు.
గుట్టపుతోకకు కళ్లెం పెట్టినట్లు.
గుట్టం లాగు తుక్కను పెంచి రెడ్డి తానే మొటిగాడట.
గుఱ్ఱానికి గుగ్గిళ్లు తినడం నేర్పాలా?
గుఱ్ఱానికి తోకఉంటే అదే విసురుకుంటుంది.
గుళ్లు మింగేవానికి గుడిలో లింగం ఒక లెక్కా?
గుళ్లో దేవుడికి నైవేద్యం లేకుంటే పూజారి పులిహారకు వేడ్చాడట.
గూనివాడు పండుకొనేవీలు గూనివానికే తెలియాలి.
గృహప్రవేశానికి వెడుతూ గ్రుడ్లగూబను తోడ్కొని పోయినట్లు.
గొంతెమ్మ కోరికలకు హద్దేమిటి? పద్దేమిటి?
గొడారివానివద్ద తోలు కొన్నట్లు.
గొడ్డు గోతపడితే నలుగురు నాలుగు బెడ్డలు వేస్తారు?
గొడ్రాలి కేమి తెలుసును బిడ్డనొప్పులు.
గొడ్రాలి కేమి తెలుసునురా బిడ్డ రుచి?
గొడ్డువాడు గొడ్డు కేడిస్తే, గొడారి తోలు కేడ్చాడు.

గొడ్రాలిముండకు గొంతు పెద్దది.
గొప్పమాటలు గోడలు దాటవు – చెడ్డమాటలు జగ మంతా ప్రాకుతాయి.
గొట్టెకు బెత్తెడే తోక.
గొట్టె కాచేవాణ్ణి నమ్మదు – కోసేవాణ్ణి నమ్మతుంది.
గొట్టెలు గుంపులుగా కూడితే గొప్పవర్షం.
గొట్టెకు ఎన్నాళ్లు కొలిచినా బెత్తెడేతోక.
గొట్టె శ్రీవేదల్లా గొల్లనికి లాభమే.
గొట్టె ఏడుస్తే తోడేలుకు విచారమా ?
గొల్లవాని కొమ్మ హెచ్చదు – తిగ్గదు.
గొల్లవాని సాహిత్యం – సాతాని సామవేదం.
గోచీకి పెద్ద – గోణానికి చిన్న.
గోచీపాతరాయడు దొంగల మిండడు.
గోటమీటితే పోయేపనికి – గొడ్డలి యెందులకు ?
గోడకు కొట్టిన సున్నం – లంజకు పెట్టిన సొమ్ము తిరిగి రావు.
గోడలకు చెవులు – తలుపులకు నేత్రాలు ఉంటాయి.
గోరంత ఉంటే కొండంత చేస్తారు.
గోరుచుట్టుపైన ఓకటి పోటు.
గోవులను కోసి చెప్పులు దానం చేసినట్లు.
గోవులేనిఊళ్ళో గొడ్డుగేదె శ్రీమహాలక్ష్మి.
గోవు తల్లి – ఎద్దు తండ్రి.
గ్రామశాంతికి బోడితల.
గ్రాసంలేని కొలువు – పరిహాసంలేని మాట.
చంద్ర పరివేషం – వర్షయోగం.
చంకను దుడ్డుకర్ర – చేతులతో వందనం.
చంద్రున కొక్క– నూలుపోగు.
చక్కదనానికి లొట్టిపిట్ట – సంగీతానికి గాడిద.
చచ్చిందాకా కనుపెట్టుకుంటే పెండ్లి చేస్తానన్నాడట.

చచ్చినవాని తల తూర్పు కుంటే నేమి – పడమట కుంటే నేమి ?
చచ్చినపామును కొట్టడానికి అందఱూ బంట్లే.
చచ్చినవాడు పుట్టనివాడు చాల దొగ్యాలు.
చచ్చినవాడు ఏడ్చినా రాడు.
చచ్చినవాని కండ్లు చేరెడేసి.
చచ్చినవాని పెండ్లికి వచ్చిండే కట్నం.
చచ్చేవఱకు చదివినా చాలినంత కానేరదు.
చచ్చేటప్పుడు సంధ్య మంత్రం.
చచ్చేవానికి సముద్రం మోకాలిబంటి.
చదివినవానికన్న చాకలివాడు మేలు.
చదువనేర్చిన ఆడుదానితోను, వంటనేర్చిన మగవాడితోను ఓపలేరు.
చది వేది రామాయణం – పడగొట్టెవి జీవస్థలాలు.
చదువు మాయింట లేదు – సంధ్య మావంశాన లేదు.
చదువు సంధ్య లేకున్నా సంతానానికి లోపంలేదు.
చదువవేస్తే ఉన్నమతి ఊడిందట.
చనవుచేసిన ఆలు చంకెక్కుతుంది.
చల్లకు వచ్చి ముంత దాచనేల ?
చవియెఱిగిన కుక్క చావగొట్టినా పోదు.
చాదస్తపుమగడు చెప్పితే వినడు – కొడితే ఏడుస్తాడు.
చాప చిరిగితే చదరంతైనా ఉండకపోదు.
చామలు చల్లి చేను విడవాలి.
చాలుపై చాలు దున్నితే చచ్చుచేనైనా పండుతుంది.
చాలులో చేమ దున్నితే చేను చేనుకు పంటే.
చావడు – చాప యివ్వడు.
చావుకు పెడితేనేగాని లంకణాలకు తేలదు.
చావుతప్పి కన్ను లొట్టపడినట్లు.
చింత చచ్చినా పులుపు చావదు.
చింతకాయలకు ఆజ్ఞగాని రొట్టల కేమి

చింతపండితే జీడి పండదు.
చిక్కినవాడు సిగ్గెరుగడు – బలిసినవాడు వాపి యెఱుగడు.
చిత్తకార్తెకు ఉలవచేను చిత్తు చిత్తుగా పంచుతుంది.
చిత్తకురిస్తే చింత పండుతుంది.
చిత్త చిత్తగించి, స్వాలి దయచేసి, విశాఖ విసరకుంటే
వీసానికి పుట్టెడు.
చిత్తం శివునిమీద భక్తి చెప్పులమీద.
చిత్తజల్లు – స్వాతివాన ఎత్తుకెత్తు బంగారం.
చిత్తయెండకు పిట్టతల పగులుతుంది.
చిత్తలో చల్లితే చిత్తుగా పంట.
చిత్త పునర్వసు కార్తెలలో చిట్టెడు చల్లితే పుట్టెడు పంట.
చిత్త స్వాతులు కురియకపోతే చీమకుకూడా నాంబరం.
చినపీరితాడు తెగితే పెదపీరితాడు అప్పుడే తెగుతుంది.
చిన్నం కావాలి – చిదరా కావాలి – మేలెం కావాలి – మెడ తిరగ
చిన్నక్క– పెద్దక్క– చేయు.
చిన్నపాముసైనా పెద్దకఱ్ఱతో కొట్టాలి.
చిలుక తన ముద్దేశాని ఎదుటిముద్దు కోరదు.
చిలుము వదలితే చీదరం వదలుతుంది.
చీకటి కొన్నాళ్లు – వెన్నెల కొన్నాళ్లు.
చీడకు చింత – గోడకు కోపం.
చీపురుకట్టకు పట్టు కుచ్చేమిటి? – చింతపండుకు నగ లేమిటి?
చీమలు చెల్లెక్కితే భూములు పండుతాయి.
చీమ గంగాయాత్ర.
చీర సింగారించేసరికి పట్టం మాటు మణిగింది.
చుట్టమైవచ్చి దయ్యమై పీకాడు.
చురచురలాడే మగనికి బిరబిరలాడే పెండ్లామ్ము.
చూచి రమ్మంటే కాల్చివచ్చేరకం.
చూడగా చూడగా గుట్టం గాడిదైనట్లు.

చూడ చుంచెలుక - గోడలు త్రవ్వ పందికొక్కు.
చూడచుట్టం - మ్రొక్క దైవం లేదు.
చూస్తే నీది - చూడకుంటే నాది.
చెట్టుకొట్టి పైన వేసికొన్నట్లు.
చెట్టు చెడేకాలానికి కుక్కమూతిపిందెలు పుట్టినట్లు.
చెట్టు నాటినవాడు నీళ్లు పోయడా?
చెట్టు ముందా? విత్తు ముందా?
చెట్టులేని చేను - చుట్టంలేని ఊరు కష్టం.
చెట్టు పెంచేవా డొకడు - ఫలం అనుభవించేవా డొకడు.
చెట్టై వంగనిది మ్రానై వంగుతుందా?
చెట్లు చిక్కనైతే చేరికలో వర్షం.
చెడిన చేనుకు చెఱకు రాజనాలు పంటేమిటి?
చెడిపోయిన బాపడికి చచ్చిపోయిన గోవు దానం.
చెడేవాడు అబ్బడు - మఱి పిడికెడు తేరా దానంచేస్తా నన్నాడట.
చెట్టులేని ఊళ్లో ఆముదపుచెట్టే మహావృక్షం.
చెడి చెలికానియింటికి వెళ్ళాలి - చెల్లెలింటికి చేరరాదు.
చెడ్డకాపురానికి చేటేమిటి? చంద్రకాంతలు వండవే పెండ్లామా అన్నాడట.
చెడ్డకాపురానికి ముప్పూలేదు - మొండికాలికి చెప్పూ లేదు.
చెప్పడం సులభం చేయడం కష్టం. (చెప్పడానికి చేయడానికి చాలా దూరం.)
చెప్పకపోయినా చప్పికొమ్ముల యెద్దునే కొనాలి.
చెప్పిన బుద్ధి కట్టిన చద్ది నిలవవు.
చెప్పులు చిన్నవని కాలు తెగకోసికొంటారా!
చెప్పేవానికి సిగ్గులేదు - వినేవానికి బుద్ధిలేదు.
చెఱకు తీపి అని వేళ్ళతో నమలడం మొదలుపెట్టినట్లు.
చెఱకు ఉండేచోటు తెలిస్తే చీమలు తామే వస్తాయి.
చెఱువు ఓడు - ఊరు పాడు.

చెఱువు నిండితే కప్పల కేమి లోటు ?
చెలిమిని చేదు తినిపింపవచ్చు – బలిమిని పాలు త్రాగింపలేము.
చెంటివానివద్ద సంకూదినట్లు.
చేటలోపడినది మొదలు కాటిలోపడేవఱకు.
చేతిలోది లేత – చేలోది ముదర.
చేనికి ఎరువు – మడికి మండ.
చేనుకుదురు – ఆలికుదురు ఉండాలి.
చేనిపంట కొయ్యగానే చెప్పుతుంది.
చేనుకు గట్టు – ఊరికి కట్టు ఉండాలి.
చేనిపంట చేరెడైనా చాలు.
చేనిలోప్రత్తి చేనిలో ఉండగానే పోలికి మూడు మూళ్లు,
నాకు ఆరు మూళ్లు అన్నట్లు.
చేను, కొడవలి నీచేతికే ఇచ్చాను.
చేను చేసి చెడలేదు – చెడ్డచేసి బ్రతుకలేదు.
చేనులో చేను, జాగాలో జాగా కలిస్తే విడువకూడదు.
చేసికొన్నవానికి చేసికొన్నంత మహాదేవా !
చేసినపాపం చెప్పితే పోతుంది.
చేసేది బీదకాపురం – వచ్చేవి రాజరోగాలు.
చేసేవి మాఘస్నానాలు – దూరేవి దొమ్మరి గుడిసెలు.
చేసేవి శివపూజలు – చెప్పేవి అబద్ధాలు.
చిద్రానికి చీరపేలు – దరిద్రానికి తలపేలు.
జగబిరుదు – ముండ మొట్ట.
జగమెరిగిన బాపడికి జందె మెందుకు ?
జనములో పాము పోతే పాతిక నష్టం.
జెగేమట్టుకు జయభేరి – జరుగకపోతే రణభేరి.
జిహ్వ కొక్క రుచి – పుట్టె కొక్క గుణం.
జొన్నచేనున బడ్డ గుడ్డియెద్దు ముందు వెనుక చూడదు.
జరుగుబాటుంటే జ్వరమంత సుఖం లేదు.

జీతం బత్తెం లేకుండా తోడేలు మేకను కాస్తానందట.
జొన్న పెరిగితే జాడ – వరి పెరిగితే వడ్లు.
జోగి జోగి రాసుకుంటే బూడిద రాలుతుంది.
జ్యేష్ఠ చెడ కురుస్తుంది – మూల మురిగి కురుస్తుంది.
జ్వరజిహ్వాకు పంచదార చేదు.
డబ్బివ్వనివాడు ముందుగా పడ పెక్కాడు.
డబ్బిచ్చి తేలు కుట్టించుకొన్నట్లు.
డబ్బిస్తే కొండమీద కోతి దిగి వస్తుంది.
డబ్బుకు వచ్చిన చేయి వరహాకు వస్తుంది.
డబ్బుకు ప్రాణానికి లంకె.
డబ్బు పాపిష్ఠిది – బుద్ధి వెట్టికోతి లాంటిది.
ఢిల్లీకి ఢిల్లీ – పల్లీకి పల్లీ.
తంటాలమారి గుజ్జానికి తాటిపళ్ళె గొరపం.
తండ్రి తవ్వించిన నూయి అని బురదనీరు త్రాగినట్లు.
తండ్రి సేద్యం – కొడుకు వైద్యం – కూడు మధ్యం.
తక్కువజాతికి నిక్కెక్కువ – తెవ్వెడు బియ్యానికి పొంగెక్కువ.
తగవరి కూలికి విషం త్రాగడు.
తగవున ఓడినా ముదిమిని చచ్చినా బంది లేదు.
తగిలిన కాలికే తగులుతుంది.
తడిబట్టలతో గొంతుక తెగకోస్తాడు.
తడిసి కాని గుడిసె కట్టడు – తాకి కాని మొగ్గడు.
తడిసినవానికి తేలు లేదు – లెగించినవానికి దుఃఖం లేదు.
తన కంపు తన కింపు – పరుల కింపు ఓకలింపు.
తన కిలిమి ఇంద్రభోగం – ఒరవైభవం ప్రాణసంకటం.
తన కాళ్ళకు బంధాలు తానే తెచ్చుకోటాడు.
తనకుమాలిన ధర్మం – మొదలు చెడ్డ బేరం లేదు.
తన కొంగు రూక, కన్నచిడ్డ ఎప్పటికైనా పనికివస్తుంది.
తనదని తివ్వెడు తొడున్నా ఆకటివేళ తీసవచ్చు.

తనచేయి కాలుతుందని సవతిబిడ్డచేతిలో కలియబెట్టింది.
తన తప్పు తాను తెలిసికొన్నవాడే దివ్యుడు.
తన దీపమని ముద్దుపెట్టుకొంటే మూతిమీసాలు కాలాయి.
తన ముడ్డి కాకపోతే కాశీదాకా దేకమన్నాడట.
తన బలంకంటె స్థానబలం మేలు.
తనవారు లోతుకు తీస్తారు – కానివారు కడకు తీస్తారు.
తన్ను కట్ట త్రాళ్ళు తానే తెచ్చుకొన్నట్లు.
తన్ను తప్పించి ఆకాశమంతపిడుగు పడ్డ సరే.
తప్పు ఒప్పు దైవ మెరుగు – పప్పుకూడు బాప డెరుగు.
తప్పువెదకేవాడు తండ్రి – ఒప్పు వెదకేవాడు ఓర్వనివాడు.
తప్పులేనివాణ్ణి ఉప్పులో వేయమన్నాడట.
తప్పులేనివారు ధరణిలో లేరు.
తప్పెట కొట్టినవాడు దాసరి – శంఖం ఊదినవాడు జంగం.
తలగడ మారిస్తే తలనొప్పి తగ్గుతుందా ?
తలచినప్పుడే తాత పెండ్లి.
తల తోక లేని కథ – ముక్కు మొగం లేని పిల్ల.
తలలు బోడులై తే తలపులు బోడు లౌతయా ?
తలవరి పగ తలతీతతో తీరుతుంది.
తలుపులు మ్రింగేవానికి అప్పడాలు లొటలొటలు.
తల్లి దండ్రులు లేకపోయినా జీవించవచ్చు – పరపతిలేక బ్రతుకలేము
తల్లి కడుపు చూస్తుంది – పెండ్లాము జేబు చూస్తుంది.
తల్లిగండం, పిల్లగండం ఉండగా మధ్య మంత్రసాని గండమా ?
తల్లి చనిపోతే తండ్రి పినతండ్రితో సమానం.
తల్లిచెవులు త్రెంపేవానికి పినతల్లిచెవులు బీరపువ్వులు గావు.
తల్లిదే వలపక్షం – ధరణిదే వలపక్షం.
తల్లిని చూచి పిల్లను, పాడిచూచి బఱ్ఱెను తీసుకోవాలి.
తల్లిని నమ్మినవాడు, ధరణిని నమ్మినవాడు చెడడు.
తల్లిపుట్టిల్లు మేనమామ కెఱుక.

తల్లిబంగారమైనా కంసాలి దొంగిలించక మానడు.
తల్లిమొగం చూడని పిల్ల – వానిమొగం చూడనిపైరు.
తల్లిలేని పిల్ల – ఉల్లిలేని కూర.
తల్లి అయినా పడ్డానిదే పాలివ్వదు.
తాచెడ్డ కోతి వనమెల్లా చెరుస్తుంది.
తాటాకు చప్పుళ్ళకు కుంచేళ్లు బెదరుతాయా?
తాటికాయ తింటావా? తలకొట్లు పడతావా!
తాడిదన్నేవాని తలదన్నేవా డుంటాడు.
తాడెక్కేవాణ్ణి ఎంతదాకా ఎగసన ద్రోస్తారు.
తాతకు దగ్గులు నేర్పాలా?
తాతాచార్యులహారి ముద్ర భుజంతప్పినా వీపు తప్పదు.
తాతా పెళ్ళాడతావా అంటే ఇచ్చేవా డెవడన్నాడట.
తాను దిన తిండు లేదు – వారానికి ఒక్క పందిపిల్ల.
తానుండేది చాలిగుంట – తలిచేవి మేడా మాళిగెలు.
తాను పోను దోవ లేదు – డోలు ఒకటి మెడను.
తాను మ్రింగేది తన్ను మ్రింగేది చూచుకోవాలి.
తానే తుమ్మి శతాయుస్సు అనుకొన్నాడట.
తానొకటితలిస్తే దైవమొకటి తలచినట్లు.
తాబట్టిన కుందేటికి మూడే కాళ్లు.
తాళ్ళపాకవారి కవిత్వం కొంత – తన పైత్యం కొంత.
తినకపూర్వం రుచి – దిగకపూర్వం తోడు తెలియదు.
తినగా తినగా గారెలుచేదు.
తిన్నయింటివాసాలు లెక్కపెట్టినట్లు.
తిమ్మని బ్రహ్మని, బ్రహ్మని తిమ్మని చేస్తాడు.
తియ్యగా తియ్యగా రాగం, మూలగగా మూలగగా రోగం.
తియ్యనిరోగాలు, కమ్మని మందులు ఉన్నాయా?
తిరిగి పైతుచెడ్డాడు – తిరుగక సన్యాసి చెడ్డాడు.
తిరిగితే వరిపొలం – తిరగకపోతే అడవిపొలం.

తిరిపెపు మజ్జిగకువచ్చి పాడిబట్టెను బేరంచేశాడు.
తిరుగమరగినకాలు – తిట్టమరగిననోరు ఊరకుండవు.
తిరుపతికి పోగానే తురక దాసరి అవుతాడా ?
తిలాఁ పాపం తలా పిడికెడు పిడికెడు.
తీగ లాగితే డొంక అంతా కదులుతుంది.
తుంటిమీదకొట్టితే మూతిపండ్లు రాలినాయట.
తుంపర్లపస ఎక్కువ – మంత్రాలపస తక్కువ.
తుడుముదగ్గఅనుంచి దేవతార్చనదాకా ఒక్కటే.
తుపాకికడుభున ఫిరంగి పుట్టినట్లు.
తుమ్మితే ఊడేముక్కు దగ్గితే ఎన్నాళ్లు ఉంటుంది ?
తురక దాసరికి ఈత మజ్జిగ.
తురకలు లేనిఊళ్ళో దూదేకునాడు సయ్యనుమియ్యా.
తులసివనంలో గంజాయిమొక్క మొలచినట్లు.
తువ్వనవేసిన ఎరువు బొపనికిపోసిన నెయ్యి.
తూనీగలు ఆడితే తూమెడు వర్షం.
తూమెడువడ్లు తూర్పారబట్టేసరికి వీదుంవడ్లు ఎలుకలుతిన్నాయి.
తూర్పున ఇంద్రధనుస్సు – దూరాన వాతవర్షం.
తెంచిన విధవ – తెడ్డులేని పడవ.
తెగించి దానంచేస్తాను – తేరా పిడికెడువడ్లు.
తేన్ తేరా ఆఁ అఁ రాగా ఉండు.
(3, 13, 8, 18 అను సంఖ్యలు ముస్లిములకు, క్రైస్తవులకు చెల్లె ఒక నమ్మకము.)
తెడ్డునాకి ఉపవాసము మాన్పుకొన్నట్లు.
తెరవెనుక భాగవతం.
తెచ్చుకుంటె భోంచెయ్యి దేవనాయకా – లేకుంటె పస్తు జగన్నాయకా.
తెలివి తక్కువ – ఆకలి యెక్కువ.
తెలిసే వటుకు బ్రహ్మవిద్య – తెలిశాక కూసువిద్య.

తేనెతుట్ట పున్నానికి పూత - అమావాస్యకు ఆరగింపు.
తెల్లపూలు పూస్తే తెల్లజొన్నలు పండుతాయి.
తేరగా వస్తే మా అన్నయ్య మఱొక్కడున్నాడు.
తేలుకు పెత్తనమిస్తే తెల్లపార్లు అంటపొడిచిందట.
తేళ్లలో కొండి - పాములలో పడగ.
తొంగున్న సుంకరీ - తలమూట దింపు అన్నాడట.
తొండ ముదిరి ఊసరవిల్లి అయినట్లు.
తొంభై ఏండ్లు వచ్చి చదువుకోక మన్ను కొట్టుకొంటావా?
తొంభై తొమ్మండుగురు పొగై తోలు చిరగబొడిచారు.
తొత్తులాగు దాటుపడితే దొరలాగు తిరుగవచ్చు.
తొలకరిని చెఱువు నిండనా - తొలుచూలు కొడుకు పుట్టినా లాభం.
తొత్తుకు శివమెక్కితే మ్రొక్కకు తీరదు.
తొలి ఏకాదశికి తొలి తాటిపండు.
తోచీ తోచనమ్మ తోడికోడలి చెల్లెలు పెండ్లికి పోయింది.
తోరణం లేని పెండ్లి - వీరణం లేని బాజాలు ఉండవు.
త్రాగనేరని పిల్లి బోరా ద్రోసికొన్నదట.
త్రాడు చాలకపోతే నూయి పూడ్చుమన్నాడట.
దండం బాపనయ్య అంటే నీ తాతల్నాటి వాతబాకీ ఇచ్చి
పొమ్మన్నాడట.
దంపినమ్మకు బొక్కినదే కూలి.
దగ్గఱకు పిలిచి దాసరీ! నీకన్ను లొట్ట అన్నాడట.
దయలేని అత్తకు దండంపెట్టినా తప్పే.
దయ్యపు కంటికి పేలాపగింజ పెద్దది.
దరిద్రం ముదిరితే విప్లవం దాపౌతుంది.
దరిద్రుడు తలగడగబోతే వడగండ్లవాన వచ్చిందట.
దశకొద్దీ దొరికాడురా దెసమొల పెండ్లికొడుకు.
దాగబోయినచోట దయ్యాలు పట్టుకొన్నాయట.
దాగబోయి దాగబోయి తలారియింట్లో దూరాడట.

దానగుణము దండంతో తీరుతుంది.
దానం ఇచ్చి బంగపడ్డావా? అంటే నాలుగిచ్చట ఊరు గెల్చిందీ.
దాచానను ముసలి పెరుండు అన్నట్లట.
దానికి భయమంటలేదు – వేశ్యకు సిగ్గులేదు.
దానికొడుకైనా కాసుగలవాడె రాజు.
దిక్కులేనివానికి దేవుడే దిక్కు.
దిన దిన గండం – నూరేళ్లు ఆయుస్సు.
దినం మంచిదని తెల్లవార్లు దొంగిలించాడట.
దిసమొలవాడా! కాళ్లదగ్గఅవానికి కప్పమన్నాడట.
దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి.
దీపావళి వర్షాలు ద్వీపాంతరం దాటుతాయి.
దుక్కి–కొద్ది పంట – బుద్ధికొద్ది సుఖం.
దుక్కి–గల నేల – దిక్కు–గల నరుడు చెడడు.
దుక్కి– చలవే చలవ – తల్లిపాలే పాలు.
దుక్కి– దున్నితే భూమికి శాంతి.
దున్నక చల్లితే కొయ్యక పండింది.
దున్నక విత్తిన ఆముదాలు – మూడిగకు ఇచ్చిన అప్పు తిరిగిరా
దున్నపోతు ఈనిందంటే దూడను కట్టుమన్నాడట.
దున్నపోతే దూడలలోను, మేయబోతే ఆవులలోను.
దున్నేరోజుల్లో దేశం తిరిగి కోతరోజుల్లో కొడవలి పట్టాడట.
దురాశ నిరాశ పనికిరాదు.
దుర్మార్గానికి తండ్రి బద్ధకం.
దుష్టబుద్ధికి, ద్రోహచింతకు మందులేదు.
దుష్టునకు దూరాన, శిష్టునకు చేరువను ఉండాలి.
దూరం గుడికట్టితే దగ్గఅవాన – దగ్గఅ గుడికట్టితే దూరంవాన.
దూరపు కొండలు నునుపు – దగ్గఅకపోతే గతుకు.
దూరపుచుట్టంకన్న దగ్గఅశత్రువు మేలు.
దూరాన ఉన్న కొడుకుకంటె దగ్గఅఉన్న దాసి మేలు.

మాస్తే దోసెడు – ఊడితే హుళక్కి.
దెబ్బకు దెయ్యం సహా అడలుతుంది.
దేవుడు ఇస్తాడేగాని వండి వార్చి వాతగొట్టుతాడా?
దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుతగులుతాడు.
దేవునిగంట పోతే పూజారి శంఠం పోయినట్లు.
దొంగను పుట్టించినవాడు మతిహీనుణ్ణి పుట్టిస్తాడు.
దొంగపడ్డ ఆరుమానాలకు కుక్క మొఱిగింది.
దొంగలు తోలిన గొడ్డు నీరేవు వాటినా ఒక్కటే.
దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొన్నట్లు.
దొంగ వాకిటి మంచము చేసినట్లు.
దొంగవాని పెండ్లాము ఎప్పుడూ ముండమోపే.
దొంగిలబోతే మంగలం దొరకింది.
దొడ్డెడు గొడ్లను దొంగలు తోలుకొనిపోతే గొడ్డుగేదె
శ్రీమహాలక్ష్మి అయింది.
దోమలు ముసిరితే చామలు పండుతాయి.
ధాన్యలక్ష్మితో ధనలక్ష్మికూడా సరికాదు.
ధైర్యంలేని రాజు – యోచనలేని మంత్రి.
నంది అంటే నంది – పంది అంటే పంది.
నంబి నాగుబాము ఎదురైతే చేటువస్తుంది.
నక్కనోట్లో మట్టి కొట్టాడు.
నక్కయెక్కడ? నాగలోక మెక్కడ?
నక్క పుట్టి నాల్గువారాలు కాలేదు – ఇంత ఉప్పెన ఎన్నడు
చూడలేదన్నదట.
నక్క లెఱుగని బొక్కలు – నాగు లెఱుగని పుట్టలు లేవు.
నడమంత్రపు సిరి – నరాలమీద పుండు.
నత్తగుల్లలన్ని ఒకరేవున – ముత్యపుచిప్పలన్ని ఒకరేవున.
నమలినవానికన్న మ్రింగినవాడు ఘనుడు.
నరంలేని నాలుక నాల్గు విధాల ఆడుతుంది.

నరకానికి నవద్వారాలు – నాకానికి ఒకేద్వారం.
నరునికంట పల్లకాయి బ్రద్దలౌతుంది.
నలుగురితో పాటు నారాయణ – కులంతోపాటు గోవిందా.
నవ్వచెప్పేవాడు చెడజెప్పను – ఏడ్వజెప్పేవాడు బ్రతుకజెప్పను.
నవ్వుతూచేస్తే ఏడుస్తూ అనుభవించాలి.
నవ్వే ఆడుదాన్ని ఏడ్చేపుగవాణ్ణి నమ్మరాదు.
నా కోడి కుంపటి లేకపోతే ఎట్లా పెల్లాఅుతుంది ?
నాచేతి మాత్ర – వైకుంఠ యాత్ర.
నాటికి ఉంటే నగాబు – లేకుంటే సుకీరు.
నాన్చి నాన్చి వేస్తివో నాకొంప తీస్తివో.
నాయింటికి నెనేపెద్ద – పిల్లికి పెట్టరా పంగనామం.
నారుపోసిన రైతు నీకు బాయుడా ?
నాలుకా ! నాలుకా ! వీపుకు దెబ్బలు తెచ్చిపెట్టకే అన్నాడట.
నాబ్రేలు పుచ్చుకొని నాకన్నే పొడిచాడు.
నాకు బెబ్బేనా అంటే నీకూబెబ్బే, నీఅబ్బకు బెబ్బే అన్నాడట.
నాఉప్ప కలిసిన పప్పంతా నాదే.
నిండా మునిగినవానికి చలేమిటి ?
నిజం దేవు డెరుగు – నీరు పల్ల మెరుగు.
నిజ మాడితే నిష్ఠురం – అబద్ధ మాడితే దోషం.
నిజమైన బంగారం నిప్పుకు వెరువదు.
నిత్యం చచ్చేవానికి ఏడ్చేవా రెవరు ?
నిప్పురాజినా మొగం రాజినా మండక మానవు.
నీ కంట నా బ్రేలు – నా నోట నీబ్రేలు.
నిత్యవైభవం – పచ్చల తోరణం.
నిద్రపోయేవానిని లేపవచ్చు – మేలుకొన్నవానిని లేపలేరు.
నిద్ర సుఖం ఎరుగదు – ఆకలి రుచి యెరుగదు.
నిర్భాగ్యునకు నిద్ర – అభాగ్యునకు ఆకలి అధికం.
నిలుకడలేని మాట – నీటిలోని మూట.

నిష్ట నీళ్ళు పాలు - మంత్రం మాలల పాలు.
నీరు లేని పైరు - నూనె లేని తలకట్టు.
నువ్వులు నూనె ఒకటే - గానుగవాడే వేరు.
నూఱయ్యేనఱకు నన్ను కావాడితే పిదప నేనే కాపాడుతాను.
నూఱు కల్లలాడి ఒక్క ఇల్లు నిలిపినా మంచిదే.
నూఱు కాకుల్లో ఒక్క కోనిల ఏంజేస్తుంది ?
నూఱు బూతులు అయినా ఒక్క బొబ్బట్టుముక్క కాదు.
నూఱు నోములు ఒక్క అంకుతో సరి.
నూరుగు గుడ్డివాండ్రు పోగై పాడునూత పడ్డారు.
నూఱు మాటలు ఒక్క వ్రాతకు సరికావు.
నూఱు గొడ్లు తిన్న రాబందుకు ఒక గాలిపెట్టు.
నూఱేండ్లు చింతించిన నొసటవ్రాసిన వ్రాలే గతి.
నెమలికంట నీరు కారితే వేటకానికి ముద్దా ?
నెల తక్కువైనా ఆడుబిడ్డకంటే మగబిడ్డ మేలు.
నేతికుండ నేలబెట్టి వట్టికుండి ఉట్టిమీద పెట్టాడు.
నేలకు పోయేది నెత్తికి రుద్దుకొన్నట్లు.
నైజగుణానికి - గ్రుడ్డికంటికి మందు లేదు.
నోట విడిచిన మాట - విల్లు విడిచిన అలుగు.
నోరు తెరవడంకన్న చెవులు తెరవడం మేలు.
నోరు మంచిదైతే ఊరు మంచి దౌతుంది.
పంచాంగాలు పోతే నక్షత్రాలు పోతాయా ?
పంట పెంటలో ఉంది - పాడి ఊళ్ళో ఉంది.
పండనినేల పుట్టెడుకంటే పండేది పందుం చాలు.
పంది ఎంత బలిసినా నంది కాబోదు.
పందుం దిన్నా పరగడపే - ఏదుం దిన్నా ఏకాదశే.
పగటిమాటలు పనికి చేటు - రాత్రిమాటలు నిద్రకు చేటు.
పగలెల్లా బారెడు నేశాను - దివ్వెతేరా దిగనేస్తా నన్నాడట.
పగవాని యింట్లో పది పుల్లాకులు పోయిందల్లా మేలు.

పడమట కొఱ్ఱుపడితే పాడియావు అంకె వేస్తుంది.
పడశెం పదిరోగాల పెట్టు.
పడుచుల కాపురం చితుకుల మంట.
పత్తికి పది చాళ్లు, ఆముదాలకు ఆఱు చాళ్ళు.
పట్టింది చింతకొమ్మేగాని ముఱగకొమ్మ గాదు.
పట్టుచీర ఎరువిచ్చి పీటపట్టుకొని కూడా వెళ్లినట్లు.
పదిమంది కూడి చేసినపని పాడు పాడు.
పది మందితో చావైనా పెళ్ళితో సమానమే.
పది తాళ్ళు విసరితే ఏదో ఒక తాయి తగులక పోతుందా?
పని చెయ్యనివాడు ఇంటిదొంగ – పన్నివ్వనివాడు దివాణపుదొంగ.
పనిలేని మంగలి పిల్లతల గొరిగాడు.
పదును తప్పినా అదను తప్పినా పన్ను దండుగ.
పచ్చనిదంతా బంగారం కాదు – మెరిసేవన్నీ పజ్రాలు కావు.
పప్పు కూటికి ముందు – వెట్టి మూటకు వెనుక.
పయిబడ్డ మాట – మడిబడ్డ నీళ్ళు. ఊరకపోవు.
పరుగెత్తి పాలు త్రాగడముకన్నా – నిలువబడి నీళ్ళు త్రాగడం మేలు
పలకమ్మ పున్నానికి పడమటికొమ్మ పూస్తుంది.
పరనింద గృహక్షయం – యతినింద కులక్షయం.
పలుచనిపంట వేడుక – చిక్కిన చూపుల వేడుక.
పల్లం దున్నినవాడు – పల్లకీ ఎక్కినవాడు సమం.
పసుపుకొమ్ము పెట్టని కోమటి బజారంతా ధారపోశాడట.
పాటిమీద గంగానమ్మకు కూటిమీదే లోకం.
పాటు చేతకానివాడు మాటలకు మొనగాడు.
పాడిందే పాడరా పాచిపండ్ల దాసరీ.
పాడి దాచాలి – పంట పొగడాలి.
పాడిపసరం – పసిబిడ్డ ఒక్కటి.
పాడుఊళ్లో పొగిడేవాళ్ళే లేరు – నాకు నేనే పొగడుకొంటానన్నాడట
పాము చావకుండా బడితె విరగకుండా మాట్లాడుతాడు.

పాపిసొమ్ము పరు [illegible] – ద్రోహి సొమ్ము దొంగలపాలు.
పాముల్లో మొ[illegible] – స్వాముల్లో మొ[illegible]దు.
పాలను చూడనా? [illegible] చూడనా?
పాములతోను, [illegible]
పాలేరుకు గొడ్లుపోయినా, [illegible] బిడ్డపోయినా [illegible].
పాషండికి లోకం లేదు – పాషా[illegible] లేదు.
పాసినకూడు [illegible] వస్తుందా?
పిచ్చి కుదిరింది రోకలి [illegible] జుట్టు మన్నాడట.
పిండికొలది రొట్టె – పెంట[illegible]ట.
పిట్ట కొంచెం – కూత ఘనం.
పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్లు.
పిడుగుకు వారసు లేమిటి?
పిల్లకాయలకు, పీటకోళ్లకు చలి తక్కువ.
పిత్త సత్తువలేదు పాచనాలకు మందు.
పినతండ్రి పెండ్లాము సినతల్లి కాదు – మేనమామ పెండ్లాం మేనత్తకాదు.
పిల్లి ఎదురైతే తల్లికూడా శత్రువే.
పిల్లి కళ్లుమూసికొని పాలుత్రాగుతూ తన్నెవరు చూడలేదనుకొన్నట్లు.
పిల్లిని చంకబెట్టుకొని పెండ్లికి వెళ్ళాడట.
పిల్లికి చెలగాటం – ఎలుకకు ప్రాణసంకటం.
పిల్లికి ఊర్ధ్వపుండ్రాలు పెట్టు.
పిల్లి పిల్లే – పులి పులే.
పిల్లి పులికి మేనమామ అట.
పుండొకచోట – రక్ష ఒక చోట.
పుచ్చువంకాయలు బాపన బియ్యాలు.
పుచ్చిన విత్తనాలు చచ్చినా మొలవవు.
పుట్టెడాముదము పట్టించుకొని పొర్లాడిన అంటని దంటదు.
పుణ్యానికి పెట్టినమ్మానీ మగనితో సమంగా పెట్టుమన్నాడట.
పుణ్యానికి పుట్టెడు ఇస్తే పిచ్చకుంచం అని పీకులాడినట్లు.

పుబ్బ రేగినా బూతు రేగినా వారం ముట్టుతుంది.
పుబ్బలో పుట్టెడుకంటే - మఖలో మానెడు చల్లడం మేలు.
పుణ్యం బుట్టెడు - పురుగులు తట్టెడు.
పుట్టినప్పటినుంచి పుల్లిగాడే మొగుడా ?
పుట్టెను బుట్టినబుద్ధి పడకలతోగాని పోదు.
పులగంమీద పప్పు - పుల్లయ్యా వేం వారం.
పులిచారలు చూచి నక్క వాతలు బెట్టుకొన్నట్లు.
పులిగాడికి గిలిగాడు మగడు.
పులిమీసం పట్టుకొని ఉయ్యాల ఊగినట్లు.
పులిపిల్ల పులిపిల్లే - మేకపిల్ల మేకపిల్లే.
పూజకొద్దీ పురుషులు - పుణ్యంకొద్దీ బిడ్డలు.
పెంటకుప్ప పెరిగితే పేదరైతు పెద్దౌతాడు.
పెంటమీద పంట - మంటమీద వంట.
పెట్టితే తినేవారేగాని - తిట్టితే పడేవారు లేరు.
పెట్టితే పెండ్లి - పెట్టకుంటే పిండాకూడు.
పెట్టనమ్మ పెట్టలేదు - పెట్టేముండా పెట్టలేదు.
పెట్టినవారికి పుట్టిందేసాక్షి - పెట్టనివారికి పుట్టనిదే నిజం.
పెట్టగల బచ్చలిపాదును కొనగల గేదె మేసిపోయిందట.
పెట్టా పొయ్యనమ్మ కొట్టి పొమ్మనదట.
పెట్టు చుట్టం పొగడ్త భాగ్యం.
పెదవి దాటితే పృథివి దాటుతుంది.
పెద్దలతో వాదు పెతరులతో పొందు.
పెసరకు పైరుగాలి - పసరానికి నోటిగాలి చెడ్డవి.
పేగు చుట్టమా ? పెట్టు చుట్టమా ?
పేదవాని కోపం పెదనికి చేటు.
పేదవాని పెండ్లాం వాడవదిన.
పేరు గంగానమ్మ త్రాగబోతే నీళ్ళు లేవు.
పేనుకు పెత్తనమిస్తే తలెల్ల తెగకొఱికిందట.

పైరుకు ముదురు – పసరానికి లేత కావాలి.
పైకం లేనివాడు పరస్త్రీ వర్జితుడు.
పొట్టి గట్టు – పొడుగు లొడుగు.
పొట్టివానికి పుట్టెడు బుద్ధులు.
పొత్తుల మగడు పుచ్చి చచ్చాడు.
పొయ్యి అరిస్తే బంధుబాధ – కుక్కను కూస్తే కఱవు బాధ.
పొయ్యి ఊదనమ్మకు బొక్కెడైనా దక్కకపోదు.
పొరుగు పచ్చగ ఉంటే పొయ్యిలో నీళ్లు పోసికొంటాడు.
పోయినకంటికి మందువేస్తే ఉన్న కన్నూడింది.
ప్రత్తిపంట – పాడియావు ప్రాణం ఇస్తాయి.
ప్రతిష్ఠకు పెద్దినాయడు చస్తే ఏడ్వలేక ఇంటిల్లిపాదీ చచ్చారు.
పోలీ! పోలీ! నీభోగ మెన్నాళ్ళంటే మా అత్త మాలపల్లి వెళ్ళి
వచ్చేదాకా.
ప్రీతిలేని కూడు పిండాకూడుతో సమానం.
ప్రొద్దున్నే వచ్చిన చుట్టం – మధ్యాహ్నం వచ్చిన మబ్బు నిలువవు.
బట్టతలకు మోకాళ్ళకు ముడివేసినట్లు.
బడిలేని చదువు, వెంబడిలేని సేద్యం కూడదు.
బఱ్ఱె దూడవద్ద, పాత అప్పులవానివద్ద ఉండరాదు.
బంగారు పళ్ళానికైనా గోడచేరుపు ఉండాలి.
బాపన కొలువు, తెల్లగుఱ్ఱపు కొలువు కూడదు.
బాపనసేద్యం బడుగున నష్టం – కాపులచదువు కాసుల నష్టం.
బారు – బంగాళ కొంప దివాళ.
బావమరది బ్రతుక కోరతాడు – దాయాది చావగోరుతాడు.
బావా! నీభార్య ముండమోసిందంటే గొల్లున ఏడ్చాడట.
బావిక్రింద దున్ని బ్రతికినవాడు, చేనిక్రింద దున్ని చెడ్డవాడు లేడు.
బావిలోతు చూడగలం గాని, మనసులోతు చూడజాలం.
బిచ్చం వేయకుంటె మానెగాని కుక్కను విడువకు మన్నట్లు.
బిచ్చానికి పోయినా బిగువు తప్పలేదు.

బీదవాడు తురిసినపూర్వపు – అమ్మమొగుడు వాచు వెన్నెముద్ద
బుట్టి [illegible] – జిహ్వా [illegible]
బులుపు లీతే [illegible] సులభు తీరదు.
బొంకరా బొంకరా [illegible] అంతే ఏనుగుటూరి మిండయినట్లు
తాటికాయలంతల [illegible]
బోజనం కొల్లతే రాజసం పడుతుంది.
బోగరి సలహా – బొగ్గు తెలుపు లేదు.
బోడిచేతకు వ్రాతలకి మడి పెట్టినట్లు.
బ్రతికియుండగానే బ్రహ్మసాక్షి ఏమంటే నీ తలనవచ్చు.
బ్రతుకు తెన్నాళ్ళకి భాగ్యమెన్నాళ్ళు?
బ్రహ్మోస్త్రానికి బాపనిశాపమునకు తిరుగులేదు.
బ్రాహ్మణుని చేయి – ఏనుగు తొండం ఊరకుండవు.
బ్రాహ్మణులలో చిన్న – బెస్తలలో పెద్ద.
బ్రాహ్మణులలో పిల్లవాణ్ణి – మాలల్లో ఎట్టివాణ్ణి నమ్మరాదు.
భరణికార్తె ఎండలకు బండలు బ్రద్దలవుతాయి.
భరతుని పట్నం రాముని రాజ్యం.
భక్తిలేని పూజకు పత్రి హెచ్చు – బ్రతుకని బిడ్డకు శోభ హెచ్చు
భల్లూక సరసం బరికడం, పీకడం మాత్రమే.
భిక్షౌధికారైనాభిక్షావాలి – లక్షౌధికారైనా శావాలి.
భోజనానికి ముందు – స్నానానికి వెనుక.
భోజునివంటి రాజుంటే కాళిదాసులాంటి కవి ఉంటాడు.
మంగలి ప్రాత – చాకలి క్రొత్త.
మంచి కాలానికి మామిళ్ళు – చెడుకాలానికి చింతలు.
మంచిగొడ్డు కొక్క దెబ్బ – మంచివాని కొక్కమాట.
మంచివాడు మంచివాడంటే మదురెక్కి ఉచ్చ పోశాడు.
మంత్రానికి మల్లుభోట్లు – తివడానికి తిప్పంభోట్లు.
మంత్రం రాకపోయినా తంత్రానికి తక్కువ లేదు.
మంత్రాలకు చింతకాయలు రాలుతాయా?

మంత్రం లేని మందుకు మూలం చెంబెడు నీళ్ళు.
మంచానలో పనిచేయుటకై తుంపర్ల కేమాత్రం లోటులేదు.
మంది ఎంత వైతే మజ్జిగ పలుచన.
మందుబుద్ధి మస్తిష్కవేదనకు మందులు లేవు.
ఒకడైనా ఇరవైనా మూడు ఘాటులు.
మాటకు మాటకంటే చెప్పితే నా కోర్టుకాకి కడవంత గుమ్మడికాయ.
మాటలో మూడునెలలు తంటే ఆశ్లేషలో అడ్డెడు చల్లడం మేలు.
మగవాడు కూర్చుండి చెడ్డాడు – ఆడుది తిరిగి చెడింది.
మడికి ముందర – చెనికి ఎగువ ఉండాలి.
మట్టిగడ్డలో కప్ప కూస్తే ఒక జాముకు వర్షం.
మడికి గట్టు – ఇంటికి గుట్టు ఉండాలి.
మడ్డిముంతకు మల్లెపూలిస్తే మడిచి మడ్డికింద పెట్టుకొన్నట్లు.
మతు లెన్నిచెప్పినా మామ్మకక్కనే పరుంటానన్నదట.
మిదురవార ముడైనా కావాలి – మాటకారి ముగడైనా కాకూడదు.
మన ఇంగారం మంచిదైతే కంసాలి యేమి చేయగలడు?
మన సెరుగని కల – జగ మెఱుగని శివం.
మనసు మేరువు దాటుతుంది – కాలు గడప దాటలేదు.
మనిషికి ఉన్నది పుష్టి – పసరానికి తిన్నది పుష్టి.
మనుజుడు ముసలి – మనస్సు పదుచు.
మనోవ్యాధికి మనిషికాటుకు మందు లేదు.
మలపగేదె మానెడు పాలిస్తుంది.
మలుగులు రకుంగితే మాపటికి ఈనుతుంది.
మబ్బు విడిచిన ఎండ – మగడు విడిచిన ముండ.
మాంసం తింటానని బొమికలు మెడకు గట్టుకోవచ్చా?
మాఘమాసపు వాన – మగడులేని చాన.
మాఘమాసపు చలి మంటలో పడ్డా తీరదు.
మాచకమ్మ సమర్థకు మఖ అయితేనేమి? పుబ్బైతేనేమి?
మాటకు మాట తెగులు – నీళ్లకు నాచు తెగులు.

మాట ఘనం – మానిక పిచ్చ.
మూ ాలు కోటలు దాటినని – కాలు గడప దాటలేదు.
మాటలు తేటలు మాయింట – మూపాటి సాపాటు మీ యింట.
మూ ాడిన ాల్లి – ఉసిర్ ఎల్లి.
మూబాబు చేర్చిన కుక్క–ను వేటకు తీసుకువెళ్లి ఊసోక్– ాంచే ఊసోక్ అన్నడట.
మూటాడు తెల్లి – పెప్పుకు మూ ఆకులల్లి.
మానిషిలు అమితంగా కా స్తే మకూచి కాలు మెండు.
మాదిగ ముంచాటికి కాళ్ళవైపు తలవైపు ఒక్క టే.
మూలఘన్నమ ముందఱి మాదిగ్గైనా చల్లడు.
మానుపిల్లో నుట్టిపిల్లో ఎలుకను బట్టిన ాడి పిల్లి.
మిట్ట స్వర్గం కాదు – గట్టు మేగువు కాదు.
మిగం తిప్పితే అమృతమైనా విషమే.
మీథునంలో మొక్క– – మీసకట్టున పుట్టిన కొడుకు.
మిన్ను ఎట్టినైనా, కన్ను ఎట్టినైనా కారక మానదు.
మీయింటికి వస్తాను నాకేమిస్తావు? – మూయింటికి వచ్చావు నాకేవి తెచ్చావు?
ముంజలు తిన్నవానికన్న మోఅలు తిన్నవానికి తంటా వచ్చిందట
ముంజేతి కంకణానికి అద్దం కావాలా?
ముండకొడుకే కొడుకు – రాజకొడుకే కొడుకు.
ముండ పెంచినబిడ్డ – ముకుతాడు లేని ఎద్దు.
ముందు పొగడకూడదు – వెనుక తిట్టకూడదు.
మొగ్గుటిపండ్ల మంతనం మూడు జగాలు ప్రాకుతుంది.
మొగ్గుటి స్త్రీలు కూడితే పట్టపగలే చుక్కలు పొడుస్తాయి.
ముద్దుచేసిన కుక్క– మూతికరచింది–చనువుచేసినఆలు చంక కెక్కింది
మూ రెడు పోనేల? బా రెడు క్రుంగనేల?
మూ ర్తి కొంచెము – కీ ర్తి విస్తారము
మూగవాని ముందు మొక్క– గోకోక్– భయం.

మూడేళ్లు సావుచేసి మూలనున్న ముసలమ్మను గుద్దాడట.
మూల ముంచుతుంది, జ్యేష్ఠ (వర్షం) తేలుస్తుంది.
మూలలో చల్లిన ఉలవలు – మూడు పువ్వులు, ఆఱు కాయలు.
మూల విగ్రహాలు మాష్టికి వెడితే – ఉత్సవవిగ్రహాలకు దధ్యోదనం.
మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు.
మూలుగులు మునుపటిలాగు – భోజనాలు ఎప్పటిలాగు.
మృగశిర కురిస్తే మడసలియెద్దు అంకె వేస్తుంది.
మెత్తని బుద్ధి చూస్తే మొత్తబుద్ధి.
మెతుకులు నలితే కాకులకు కొదవా?
మేక యెంబలిసినా తోక బెత్తెడే.
మేకవన్నెపులి – పడితే మాంసం విషకుంభము.
మేలిమి కావాలి – మెడ తిరగ లి.
మొక్కై వంగనిది మ్రానై వంగదు.
మొదటికి మోసం – లాభానికి గుద్దులాట.
మొఱకుకు శివమెక్కితే మొక్కకి తప్పదు.
మోటువానికి మొగలిపూవిస్తే ముడిచి ముడ్డిలో పెట్టుకున్నాడట.
మ్రింగ మెతుకులేదు – మీసాలకు సంపంగినూనె.
యోగికి భోగికి నిద్ర ఉండదు.
రతాళ్లనన్నీ ఒక్కచోట – నత్తగుల్లలన్నీ ఒక్కచోట.
రాగల శని రామేశ్వరం పోయినా వెంటాడుతుంది.
రాగా రాగా గాయలవారిగుఱ్ఱం గాడిద అయింది.
రాచపీనుగు తోడులేకుండా చావదు.
రాగానికి నేను అందానికి మా అప్ప.
రాజును చూచిన కంట – మగణ్ణిచూస్తే మొట్టబుద్ధి పుట్టింది.
రాజుభార్య మేడెక్కింది – కుమ్మరిది గుడిసెక్కింది.
రాజు మెచ్చింది మాట – మగడు మెచ్చింది రంభ.
రాజపాపం పురోహితుణ్ణి కొట్టుకుపోయినట్లు.
రాజు పోతులాగే ఉన్నాడు – రాజుపెళ్ళాం రంభలాగే ఉన్నది.

రామాయణం అంతా విని రాముడికి సీత ఏమౌతుందన్నట్లు.
రామాయణం రంకు – భారతం బొంగు.
రాముడులాంటి రాజుంటే హనుమంతుడులాంటి బంటుండకపోడు.
రామాయణంలో పిడకల వేటాట.
ఱొట్టెలవానికంటె తునకలవాడు ఘనుడు.
ఱొట్టకట్టు దేశంలో పుట్టగోచివాడే ధనకుడు.
రోహణి యెండకు ఱోళ్లు పగుల్తాయి.
లంక మేతకు – గోదావరి ఈతకు సరి.
లంకలో పుట్టినవారంతా రాక్షసులే.
రోలుపోయి మద్దెలతో మొరబెట్టుకొన్నట్లు.
రోటిలో బుఱ్ఱపెట్టి రోకలిపోటుకు వెఱచినట్లు.
లంజకు పిల్ల తెగులు – నీటికి నాచు తెగులు.
లంజ పితాళ్ళకుపెట్టి ఆకాశం చూచిందట.
లేకలేక లోకాయ పుట్టితే కన్నుకాస్తా లొట్టపోయింది.
లోభికి ఖర్చెక్కువ – ఏబ్రాసికి పనెక్కువ.
లోభిసొమ్ము దొంగలపాలు, దొరలపాలు.
వంకలేనమ్మ డొంకపట్టుకొని ఏడ్చిందట.
వండలేనమ్మకు ఒప్పురెక్కువ – తేలేనమ్మకు తిండెక్కువ.
వంశమెఱిగి వనితను – వన్నెయెఱిగి పశువును తేవాలి.
వచ్చీరాని మాటలు – ఊరీ ఊరని ఊరగాయరుచి.
వగచినట్లు ఉండాలి – వాతపెట్టినట్లు ఉండాలి.
వంగశంలో పొంగలి పెట్టినా పోదు.
వింటే భారతమే వినాలి – తింటే గారెలే తినాలి.
వచ్చేదెల్ల రానీ – పోయేదెల్ల పోనీ.
వట్టిగొడ్డుకు ఆర్పులు, వానలేని మబ్బులు ఉరుములు ఎక్కువ.
వడ్డించేవాడు తనవాడైతే కడబంతిని కూర్చోమన్నాడట.
వానఉంటే కఱవు – పెనిమిటిఉంటే పేదఱికం లేదు.
వానకు ముందు ఉరిమినా – మాటకు ముందు ఏడ్చినా క్రియ శూన్యం.

వాన రాకడ – ప్రాణము పోకడ తెలియదు.
[illegible] పాలు – నల్లనివి విళ్ళు.
విగ్రహ పుష్టి నైవేద్య నష్టి.
విడువుమంటే పాముకు కోపం – పట్టుమంటే కప్పకు కోపం.
విత్తనం ఒకటి వేస్తే మొక్క వేఱొక్కటి మొలుస్తుందా ?
విత్తు కొద్దీ విభవం – విద్య కొద్దీ వినయం.
విత్తు ముందా ? చెట్టు ముందా ?
వినయం లోకవశ్యం – విద్య రాజవశ్యం.
విన్న వన్నీ నమ్మకు – నమ్మిన వన్నీ వెల్లడించకు.
వియ్యంకునకు చెప్పుదెబ్బలు – వియ్యపురాలికి వీపుదెబ్బలు.
విస్సన్న చెప్పినది వేదం – వశిష్ఠుడు చెప్పినది ధర్మం.
వీపుమీద కొట్టు – పొట్టపై కొట్టకు.
వెనుకకు వెళ్ళితే వేటు – ముందుకు వస్తే పోటు.
వెన్న పెడితే మ్రింగలేడు – వ్రేలుపెడితే కఱవలేడు.
వెధవకు నమస్కరిస్తే నన్నుబోలి నూరేండ్లు బ్రతుకరా ?
వెన్ను మూరెడు దంటు బారెడు.
వెఱ్ఱి వెఱ్ఱి వాడంటే వెక్కి వెక్కి ఏడ్చాడట.
వెఱ్ఱి వేయి విధాలు – పైత్యం పదివేల విధాలు.
వెలి పొలాన్ని, విధవరాలిని విడవకూడదు.
వేటుకు వేటు – మాటకు మాట ఉండాలి.
వేసినట్లే వేస్తే వెఱ్ఱివాడైన గెలుస్తాడు.
వేసిందే ఒక గంతు – దిగిందే ఒక బుడ్డ.
వ్యాధికి మందు ఉందిగాని విధికి మందులేదు.
వ్రాత రాజ్యమేలమంటే గ్రహచారం గాడిదల కాయమంది.
వ్రాయగా వ్రాయగా కరణం – దగ్గగా దగగా మరణం.
వ్రాసేవాణ్ణి, కోసేవాణ్ణి నమ్మరాదు.
శంఖంలో పోస్తే తీర్థం – పెంకులో పోస్తే నీరు.
శనివారమునాటి వాన వచ్చే శనివారమే విడుస్తుంది.

శిలాభోగం స్థలభోగం కాదనరాదు.
శివరాతికి జీడిపిందె – ఈగాదికి ఊరుగాయ.
శేరు దొరకు మణుగు బంటు.
సంగీతానికి చింతగాయలు రాలుతాయా ?
సంసారి తిరిగి చెడ్డాడు – సన్యాసి తిరుగక చెడ్డాడు.
సత్రం భోజనం – మఠం నిద్ర.
సలహాలు చెప్పేవారేగాని సాయపడేవారు లేరు.
సన్యాసిగాడి పెండ్లికి జుట్టుగ్గదినుంచి ఎరువే.
సాతానిజుట్టుకు – సన్యాసి జందెమునకు ముడి.
సూదికై సోదికిపోతే పాతఅంకులు బయటపడ్డాయట.
సూదేటువాణ్ణి, సుత్తేటువాణ్ణి నమ్మరాదు.
సెట్టి శృంగారించేటప్పటికి పట్టణమంతా మాటు మణగింది.
సెట్టి శేరు – లింగం పదిశేరు.
స్వతంత్రం స్వర్గంతనం – పరతంత్రం ప్రాణసంకటం.
స్వర్గానికి పోయినా సవతిపోరు తప్పలేదు.
స్వాతికురిస్తే సముద్రాలు నిండుతాయి.
స్వాతివానకు మాత్యపుచిప్పలు ఎదురు చూచినట్లు.
సోమరిపోతుకు బిచ్చగాడు తమ్ముడు.
సోమరికి పనీ లేదు – తీరుబడీ లేదు.
హనుమంతునికి కుప్పిగంతులు నేర్పినట్లు.
హస్త ఆదివారం వస్తే చచ్చినంత వర్షం.
హస్తకార్తెలో చలితే అక్షింతలకైనా కావు.
హాస్యగాణ్ణి తేలుకుట్టినట్లు – కోతికి దయ్యం పట్టినట్లు.

తెనుఁగు లోకోక్తులు

అంకి లెఱిఁగి మాట లాడవేర్చినఁ జాలు
  పిన్న పెద్దతనము లెన్నవల ?
అంతరంగమందు నపరాధములు చేసి
  మంచి నివలెనె - మనుజు డుండు.
అందని మ్రాని పండులకు నాట్టలు పాతురె ?
అందలం బెక్కుట యవనిఁ బశస్తమా ?
  మ్రానెక్కి నిక్కదే మర్కటంబు !
అందిన జుట్టును బట్టుదు
రందనిచోఁ గాళ్లఁబడుదు రటు దుర్మార్గుల్.
అందు నిందు ననక యన్నింటి యందున
విష్ణు వమరియుండు వెలయ భువిని.
అంధురాలికి నిల్వుటద్ద మేటికి నవ్వు
  సకున కొయ్యారంపుఁజాన యేల ?
అంబుజాక్షుల ధన మధమాధమంబు
గనుక పురుషుఁడు దనయంత మనుట మేలు.
అజ్ఞానజమగు శోకము - విజ్ఞాన విలోకనమున విడువుము.
అడఁగి మడఁగియు లొంగి మహాశయుండు
కౌశలంబున గడియించు కార్యసిద్ధి.
అడవిపక్షుల కెవ్వఁ డాహార మిచ్చెను ?
  మృగజాతి కెవ్వఁడు మేఁతఁ బెట్టె ?
అడవిలోపల నున్న గేహమున నున్నఁ
బొందగల భాగ్యవిభవంబు పొందు నరుఁడు.

అడుగఁ దగువారి నడుగక
బ[illegible] నడుగఁ లేమిఁ [illegible] ?
అణువు [illegible] జూచు గొండంతె [illegible]
గొరంత యొరు తప్పు [illegible].
అతిదరిద్రుండు విద్వాంసుఁ డైన నమి
యుంఛవృత్తిక [illegible]బడు నొక్క [illegible].
అతిలోభులను భిక్ష మడుఁగ బోవుట రోఁత
తనద్రవ్య మొకవింట దాఁచ రోఁత.
అతిశయముగ బుద్ధిమంతుఁడగు బుధసేవన్.
అదిమి మనసు నిలిపి ఆనందకేళిలో
బ్రహ్మమయుఁడు ముక్తిఁ బడయఁ గోరు.
అది సర్వదోషముల కా
స్పదమనుచు నెఱింగి తృష్ణఁ జూతురు సుకుతుల్.
అధిక జనులతోడ నాప్తులతోడను
పరువు గురు తెఱింగి పలుకు మెపుడు.
అధిక విద్యావంతు లప్రయోజకులైరి
పూర్ణశుంఠలు సభాపూజ్యులైరి.
అధికారాంతమునందుఁ జూడవలదా యాయయ్య సౌభాగ్యముల్ !
అధికుఁడైన రాజు లల్పుని చేఁబట్ట - వానిమాట చెల్లు వసుధలోన.
అధికుఁడైనవాని కధికార మిచ్చిన - నచటివారినెల్ల నాదరించు.
అధిపుఁగోపించి హుంకార మాచరించు పడఁతి మూఁగగు.
అనఁగ ననఁగ రాగ మతిశయిల్లుచునుండు
అనగఁ తినఁగ వేము తీపిగలుగు.
అనఘు లాఢ్యులు నగు మహామునులు పల్కు
[illegible] వెనువెంట నర్థంబు పరుగులెత్తు.

అనలపాక్షిగఁ దనహస్త మందినట్టి
యతిఁడె రెండవ శివుఁడు బింబాధరలకు.
అనాశ్వాసిత దుఃఖితే మనసి సర్వ మసహ్య మనా నెఱుంగవే!
అనుభవించిన కొలఁది భోగాభిలాష
యడఁగిపోవక తనుదాన యతిశయించు.
అనుభవింపక పోవంగ నలవియుగునె
కమలజునికైనఁ బ్రాఁబ్ధకర్మ ఫలము!
అనుభవగానిచోట నధికులమనరాదు-కొంచెముండు టెల్లఁగొదువగాదు.
అన్నదమ్ముల పాళ్లకు నలవిగాదు
చెలఁగు విద్యాధనమునకుఁ జేటు లేదు.
అన్యదోషకారి తనపాపమునఁ దానె కాలిపోవు.
అన్యపురుషులతో హాస్య మాడరాదు
మఱపుతోనైన నొకనాఁడు మానినులకు.
అన్యులకు మేలుసేఁత పుణ్య పదంబు
పరనిపీడన మెపుడుఁ బాపప్రదంబు.
అపవిత్రమగునట్టి యన్నంబు గొనుటకంటె
నడవిలోఁ దిను బలుసాకు మేలు.
అప్పుదీయరోఁత హరిహరాదులకైన
మొప్పితోడ మైత్రి మొదలె రోఁత.
అప్పుదీర్పగనైన నపహరింపగనైన - దలఁచువానికిని బత్రంబువలదు.
అప్పులేనివాఁడె యధికసంపన్నుఁడు - తప్పులేనివారు ధరను లేరు.
అభిమానవంతుఁడెందయిన శత్రు-కృతతిరస్కార మెట్లు సహింపనేర్చు?
అమరులోకోప కృతికి నుత్తముల సిరులు.
అమృతలత లతాంగి యనురాగవతియైనఁ-గాక మెలఁగెనేని గరళవల్లి.
అయినవారలయొద్ద నప్పుదీయుట రోఁత.
చెడి చుట్టములచెంతఁ జేర రోఁత.

అమ్మకు రెండు డబ్బుకు రెండు-డిమ్మహాం దిట్టించు కూతు రెందుకుధరనై?
అయ్యకు విద్య యెంతో తగ – నమ్మకు గారవ మంతె మానినే!
అరయ నదృష్టమె హేతువు
పొరి విద్యాపౌరుషములు మూలం బగునే?
అర్క-కాంత మచేతనంబయ్య సవిత్రి
పాదపులు సోఁకనంతనె ప్రజ్వల్లిల్లు.
అర్థ మెఱుగని చదువు బల్ వ్యర్థమగును
గాని వానికి నక్కఱ గణనసేయు.
అర్థసంపాదనం బెక్కువగు కొలంది
మదిని లోభంబు రేకెత్తు మానవులకు.
అర్థిం జరియించుసాఁడు భవాబ్ధిలోనఁ
జెంది యెన్నాళ్లకును దరిఁ జేరలేడు.
అల్పబుద్ధివాని కధికార మిచ్చిన – దొడ్డవారినెల్లఁ దోలి తిరుగు.
అల్పసుఖములెల్ల నాశించు మనుజుండు
బహుళ దుఃఖములను బొందఁడుగా.
అల్పుఁ డెన్నిపలుకు లలయక పల్కిన – నధికుఁడూరకుండు నదరిపడక.
అల్పుఁడెపుడుఁ బల్కు నాడంబరముగాను – సజ్జనుండు పల్కు చల్లఁగాను.
అల్పునితో నైన నధికునితోనైనఁ – జెలిమిఁగావించినఁ జేటువచ్చు.
అసత్పథ వృత్తిఁ జేటు తప్పునే?
ఆంధ్రయెడం బతులే విను సర్వాధికారు లిల నన్నిటికిన్.
ఆకలికెంతగ వలయునో-చేకొని భుజియింప వాని జెందున్ సుఖముల్.
ఆచార్యున కెదిరింపకుఁ – బ్రోచిన దొర నిందసేయఁబోకుము.
ఆడితప్పువాఁడె యభిమానహీనుఁడు-గోడెఱుఁగనివాఁడె కొద్ది వాఁడు.
ఆడుదాని బొంకు గోడపెట్టిన రీతి – పురుషవరుని బొంకు పూరితడికె.
ఆడుబిడ్డల సొమ్ము లపహరించుటకంటె
బండఁ గట్టుక నూతఁ బడుట మేలు.

ఆత్మకుం బేలతనము మేలె? మఱి – మృత్యువు డాఁగెడిచోట లేరాకో!

ఆత్మలాభంబు కేమియు నాశపడక
ప్రజలఁ గొల్చెడిపాటి గౌరవము కలదె.

ఆత్మశక్తి దొలంగిన యవసరమునఁ దనకు నెవ్వరుగారిది తథ్యమరయ.

ఆత్మశుద్ధిలేని యాచార మదియేల? – భాండశుద్ధిలేని పాకమేల?

ఆనందో బ్రహ్మయంటున్న ప్రాఁజదువు నంతర్బుద్ధి నూహింపుమా.

ఆపదలు మనూనీయుల కలమికొనిన
నంతలోనన తముడామ యంతరించు.

ఆపదైనవేళ నరసి బంధులఁ జూడు
భయమువేళఁ జూడు బంటుగుణము.

ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై.

ఆర్జవంబు శమము లధ్యయనంబును
పరమధనము సువ్వె బ్రాహ్మణునకు.

ఆలస్యమొనరింప నమృతంబు విషమౌను
తగవు దప్పినమాట దలఁపరాదు.

ఆలికిఁ జనువిచ్చినచోఁ – చేలికకులమందుదైనఁ చేలికచేయున్.

ఆలితోఁ గలహించి యాఁకలిగాదని–పస్తున్నవాఁ డొక్కట్టనంజి వెధవ.

ఆలిమాటలు విని యన్నదమ్ములఁ బాసి
వేఱుపడెడువాఁడు వెఱ్ఱినాఁడు.

ఆలివంకవారె యాప్తబంధువులైరి – తల్లివంకవారు తగినపాటి.

ఆలుంబిడ్డలు మిత్రులున్ హితులు నిష్టార్థంబు లీనేర్తురే?

ఆలితోఁ గూడి యుండెడు నాతఁ డెన్ని
యిక్కటుల్ గుడిచియును దా నెఱుఁగకుండు.

ఆలోచన యొనరించెడి – వేళలలో మంత్రిభంగి వివరింపవలెన్.

ఆవు[illegible] తు[illegible] వే[illegible]
[illegible]
ఆశ[illegible] [illegible]
[illegible]
ఆశ[illegible] బుట్టింతు రాలు [illegible] – [illegible] కూటికే [illegible]
ఆశవిడువ[illegible] యున్న సౌఖ్యంబు గలదె!
ఆశాపాశము దాఁగడున్ విడుపు లే దంతంబు.
ఆశయె యిహపరదుఃఖ – వినాశ[illegible] భవ బంధములకు [illegible]
ఆశుధారాకవిత్వంబులందు శయ్య
లుపమ లుత్ప్రేక్షలును లేక యుండుఁగాఁదె!
ఆస యనునది యెవనికి దాసియౌనొ
వాని కందఱు దాసులై వరలు చుంద్రు.
ఇంటఁగల గుట్టు నీ పొరుగింట రవంతైనఁ దెలుప నేగకు.
ఇంటిగుట్టేమియును రచ్చకెక్కకుండ
తామె సవరించుకొనువారు ధన్యు లిలను.
ఇంటి యాలి విడిచి యిల వెలయాలితో
వెంట తిరుగువాఁడు వెఱ్ఱివాఁడు.
ఇంటి అంకెఱుఁగక యిరుగుపొరుగు అంకు
వెంటాడువాఁ డొక్క యంట్లవెధవ.
ఇంత యన్నంబు నోటి కందిచ్చునెడల
బృథివి నెవ్వారలును వశీకృతులు గారె?
ఇందుగలఁ డందు లేఁడని – సందేహము వలదు చక్రి సర్వోపగతుండు.
ఇందుముఖులకు నధికార మీయరాదు.
ఇచ్చువానియొద్ద నీనివాఁడుండిన – చచ్చుగాని యీవి సాగనియఁడు.
ఇతఁడు పేదయటంచు నెఱిగింపఁ దెవ్వఁడు
కలవారి సిరి యెన్నఁ గలరు దొరలు.

ఉరుగుణవంతుఁ డొడు తన కొండపకారము సేయునప్పుడున్
బరసాతమే యొనర్చు

ఉవిద లొకజాతి మగవార లొక్కజాతి
దాన స్త్రీజాతి యెక్కుడ దలఁచి చూడ.

ఉరు దయాఢ్యులు మేను పరోపకార
కలన రాణించు గంధంబు వలనఁ గాదు.

ఊరకవచ్చుఁ బాలుపడకుండినైన ఫలం బద్యష్టము.

ఊరకుండగ అభిమానమున్నవారు
కష్టములు దోప వెంటి కార్యమైన.

ఊళ్లు దోచుక జాతిగుళ్లు గట్టగ నేల ?
యిళ్లు బుచ్చుక తోఁట వేయ నేల ?

ఋణము దెచ్చినసొమ్ము లెగఁబెట్టుటయు రోఁత
శిష్టుల నమ్మించి చెఱుప రోఁత.

ఋణశేష మున్నను రిపుశేష మున్నను
వహ్నిశేషంబున్న వచ్చుఁ గీడు.

ఋణానుబంధంబు దెగినఁ - బ్రాణ పదమైన వలఁపును బాసి చనదె ?

ఎంగిలి పరులకుఁ బెట్టకు - కంగున మ్రోయంగ నీకు కాల్మట్టియులన్.

ఎంచి యెన్నిపూజ లెన్ని చేయఁగనేమి ? - భక్తిలేని పూజ పత్రిచేటు.

ఎండినయూళ్ళఁ గోడెఱిగింపఁ డెవ్వఁడు
బండిన యూళ్లెన్నఁ బ్రభువు లెల్ల.

ఎంతచదువు చదివి యేనీతివిన్నను - హీనుఁ డవగుణంబు మానలేఁడు.

ఎంతటి గుణాఢ్యులై నేమణమున
వశ్యులై పెక్కు సిలుగులఁ బడుచునుంద్రు.

ఎంతటి యాఁకలి గలిగిన
బంతిని గూర్చుండి ముందు భక్షింపకుమీ.

ఎంతదొర నాశ్రయించిననేమి తనకు
ప్రాప్తి సూత్రంబు కొలఁది సంభవము గాంచు.
ఎంత నేర్పుతోడ నేమేమిచదివిన - చింతలేనివిద్య చిక్కఁబోదు.
ఎంతబలు వైన దొర నాశ్రయించియున్నఁ
గలుగనేరదు భాగ్యహీనులకు కలు.
ఎంతలభియించు భోగము-లంతకె సంతృప్తిఁ బొందు టదియే శుభమౌ.
ఎంతవారికిఁ దప్పింప నెల్లవచ్చు
బ్రహ్మ దా మునుఁ వ్రాసిన వ్రాఁతఫలము.
ఎంతవారికి నొకవేళ నెగ్గువచ్చుఁ-బ్రతినపల్కఁగఁ జెల్లునే బ్రహ్మకైన!
ఎందెందు వెదకిచూచిన - నందందేగలఁడు దానవాగ్రణి! వింటే.
ఎద్దుమొద్దుకేల యిల శాస్త్రవేదముల్? ముద్దరాలికేల ముసలిమగఁడు!
ఎందు సందేహవస్తువులందు నరయ.
నాత్మగతులె ప్రమాణంబు లార్యులకును
ఏదుటఁగనుపట్టుఫలమున కిచ్చగించి-చేతిఫలమును బారవేసికొనరాదు.
ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను - బెద్దకాల మునికి తద్ద తగదు.
ఎనుబోతునకు విద్దె లెన్నింటినేర్పిన - మడుఁగునకేగుట ల్మానగలదె
ఎన్నిచోట్లుతిరిగి యేపాట్లుపడినను - అంటనియ్యక శని వెంటఁదిరుగు.
ఎఱుకమాలువాఁడు ఏమేమిచదివినఁ - జదివినంతసేపె సద్గుణి యగు.
ఎన్నిజన్మంబులందుఁ బద్మేక్షణలకుఁ
బతిహితంబునకంటె శోభనముగలదె!
ఎఱుఁగువాని దెలుప నెవ్వఁడైనను జాలు
నొరులవశముఁగాదు నోగుఁ దెల్ప.
ఎఱుఁగమినైనను భూసుర - వరుల ధనం బపహరింప వలవదు పతికిన్.
ఎఱుఁగు మెల్లధర్మంబుల కెందుఁ బెద్ద
యండ్రు సత్యంబు ధర్మజ్ఞులైనమునులు.
ఎల్లయెడల భాగ్యంబు ఫలించుఁగాని
గరిమ పౌరుషవిద్య లక్కఱకురావు.

ఎవ్వనికి నిజగంబున నెంతఫలము దైవమ్మునను నానిమోహ మవ్యాహతమై.
ఎవ్వరిగుణములు వారి ప్రాప్తమొసగుపుడు – బుద్ధిబెప్పులేమి బుద్ధిలోపం.
ఎవ్వడికైన జాని – కిలిసిదాని న్యాయమతి సౌభాగ్యమ్ము యుండుగాన్.
ఏగతి రచియించిపోవు సంసారమిదా నాడు మెచ్చరేడుగా !
ఏడ్తు రేండ్లు పండ్లు నిండుగా ఫలమొసగి
చచ్చువారి మరిలి వచ్చునెట్లు ?
ఏతెఱంగుసనైన జేహాము గతిం దప్పోయి వెట్టు లుండుచే ?
ఏతతి హానివృద్ధులకు నెక్కటిదైవము కారణంబగున్.
ఏదేశము తిరిగిన ఫలి – లే దట తనమనసు కుదుటగా లేకుండినచో.
ఏపి నందలముపై నెక్కించిరను గ్రింది – కురువడి పుల్లెల కుఱుకుకున్నో
ఏమిసేయుదుగు బెట్టిదుడై విధి తప్పఁజూచినన్ !
ఏవంక మనసు గలిగిన – నావంకకు నింద్రియంబు లన్నియు నేగున్.
ఏవిధ మైనయట్టి గురియేర్పడు నట్టిద సిద్ధి చొప్పడున్.
ఒకటి యెఱుంగరాదు దమ్మలిమో మఱి సంస్కృతి దా నిమంభొకో !
ఒకనిం జంపి పదస్థుడై బ్రతుకఁ దానూహించు నొండొక్కఁ డేలొకో ?
ఒకని కలిమి కులుకక – మనుజులతోఁబొంది పొసఁగి మనుటొప్పు నృపా!
ఒకరి నోరునొట్టి యొకరు భక్షింతురు – వారినోరు మిత్తి వరుసఁగొట్టు-
ఒడలు బూదిపూసి జడలు ధరించిన
నొడయఁడగును ముక్తి బడయలేడు.
ఒడ్డును పొడ్డుగైన గడ్డంబు నిడుపైన – దాన ధర్మమిడక దాతగాఁడు.
ఒరులెవ్వరేనిఁ దనతోఁ – బరిభాషించినను మేలు పలుకఁగవలయున్.
ఓంకారాకారు నిభానను న్దాతు విఘ్నాల్యాయఁగా మాధవా !
ఓరు నోరు మెచ్చు నొనరంగ కజ్ఞాని – భావమిచ్చి మెచ్చు పరమలుబ్ధు-
కడఁగి దుర్జనమైత్రి గల్గియుండుట రోత – చేరి పెద్దల గేలిసేయ రోత

కట్టడలేని [illegible] శుభం బొ[illegible] తెంతవారు [illegible] – [illegible] నైన.
కట్టు [illegible] గట్టిచెప్పు రాదు – [illegible] లోన [illegible].
కట్టెయందు [illegible] నిచంద మీ – [illegible] నాత్మ[illegible].
కట్నమిచ్చెదనని [illegible] – గోళ్లు గిల్లె[illegible]వాఁడు [illegible].
కడగి [illegible] ఘనుఁ గారించుఁ గాకేని
కఱవదె యొకి దోమ గఁధగజము?
కడగ వట్టియాశ కడతేర నియ్యదు
ఇడుమలందుఁ బెట్టి యీడ్చుఁగాని.
కడపమీఁదను మఱి సన్నెకంటి మీఁదఁ
జక్కిమీఁదను గూర్చుండఁ జాడగాదు.
కణము కణముగఁ దా ననుక్షణము నరుఁడు
ధనము విద్యయు నార్జింపఁ దగును గాదె.
కడు వృద్ధజనునకుఁ గన్యనిచ్చుట రోఁత
పడుచుల నమ్ముచు బ్రతుక రోఁత.
కతక మొక్కటి రాచి కలుపు మాత్రంబున
నేటిలోని జలంబు తేటపడునె.
కనికల్ల నిజము తెలిసిన – మనుజుఁడెపో నీతిపరుఁడు మహిలో సుమతీ!
కనకపర్వతమున కాపురంబుండియు – ననిమిషేశ్వరునకు నాస వోదు.
కనకగిరి నాశ్రయించిన కాకి గూడఁ
గ్రాలుచుండును గాదె బంగార మగుచు.
కన్నులారంగ పెన్నిధి గాంచినట్లు
తనరు తనజాతివారల దర్శనంబు.
కనుగొన సజ్జనోత్తముల కల్మి పదార్థముగాదె యెయ్యెడన్!
కమలాక్షున్ శరణంబు వేడని జనుల్ గల్యాణ సంయుక్తులే!
కమనీయవిద్య దా కామధేనువు భంగిఁ
గామితార్థంబులఁ గలుగఁజేయు.

కర్తవ్యమున వివేకంబు గల్గినఁగాని – గడ్డంబు నరసిన గాడు పెద్ద.
కరము సంతాపకరము భీకరముగాను
వడిగ నీ కట్నములనెల్ల వదలుఁడయ్య.
కర్మగాహ్యునకు గంగాస్నాన మేటికిఁ
గామాంధునకుఁ దపఃకాంక్ష యేల ?
కర్మమునఁ బుట్టు జంతువు
కర్మము నను వృద్ధిపొందుఁ గర మునఁ జెడున్.
కర్మమధికమైనఁ గడచి పోవగరాదు – ధర్మరాజు గొల్చె తగనిచోట.
కర్మమె జనులకు దేవత – కర్మమె సుఖదుఃఖములకుఁ గారణ మధిపా!
కర్మనిఘ్నతా–కలనన భావ్యమైన పనిగాదు వినాశము లేదు భావికిన్.
కఱవైనను బంధుజనులకడ కేఁగకుమీ !
కలదె పరిత్యాగ – శీలునకు నసాధ్యసిద్ధి యెందు ?
కలంచునే సతుల మాయల్ ధీరచిత్తంబులన్ ?
కలనైన నాటపాటలనైన సతులకు – పతిపాదసేవలే భవ్యవిధులు.
కలహమేరాదు మానంబు గలిగియున్న
జాగరమువల్ల భయమెల్ల సమసిపోవు.
కలిగిపెట్టలేని కర్మజీవులకెల్ల – తిరిపము దొరకదు దీనులార.
కలిమిగల లోభికన్నను – విలసితముగఁ బేద మేలు వితరణియైనన్.
కలిమిగలనాఁడె మనుజుఁడు – విలసిత సత్కీర్తి చేత వెలయఁగవలదా?
కలిమినాఁడు మగని గామునిగాఁ జూచు –లేమిఁజిక్కునాఁడు లేవకుండు.
కలిమిబలిమిఁజూచి కనకము నాసించి– కన్యనియ్య పూర్వగతులుమట్టు.
కలిమిలేము లిలను గలవెంతవానికి – బలము పుత్రబంధు బలమె వేమ.
కలిమెంతయున్న బీదల దెప్పగావద్దు–విద్యయెంతున్న గర్వింపవలదు.
కల్ల నిజము రెండు కఱకంఠుఁ డెఱుగును
నీరు పల్లమెఱుఁగు నిజముగాను.

కల్లలు బల్కుట తప్పౌ - నల్లరిగానున్నచోటి కఱుగుట తప్పౌ.
కళాప్రవీణులగు వారలయందు వసించు లోకముల్.
కలుగు నవజ్ఞ మిక్కుటముగా నతిమైత్రి ఘటిల్లునేని.
కవితఁ జెప్పంగనేర్చు సత్కవివరునకు
వాంఛితార్థంబు లొసఁగనివారు గలరె ?
కల్యాణాత్మకమైన విష్ణుకథ లాకర్ణించుచో ముక్తవై
కల్యం డెవ్వడు తృప్తుఁ డౌను?
కవిత గల్గిన రాజ్యాధికార మేల ?
తగు వినయమున్న వశ్యౌషధంబు లేల ?
కష్టకాలమందుఁ గాఁచువాఁ డొక్కఁడె
నిక్కమైన సఖుఁడు నీకుఁ దలఁప.
కష్టదుర్దశ లెన్నైన గడలుకొనిన
సదమలాత్ములు విడుతురె సత్యమతము.
కష్ట మోర్వకయున్న సౌఖ్యంబు లేదు
జ్ఞాననిధిగాకయున్న మోక్షంబులేదు.
కష్టముల నొందుకొలఁదిని ఘనులగుణము
లెన్నొ విధముల నెన్నిక నెక్కుచుండు.
కష్టములయందు మున్గిన నష్టపడిన
బ్రాజ్ఞు లెన్నడు విడరు స్వభావగుణము.
కస్తూరియట చూడ కాంతి నల్లగనుండు-పరిమళించు దానిపరిమళంబు
కాంచనంబుపైన కాంతలపైనను - బమ్మకైనఁబుట్టు రిమ్మతెగులు.
కాంతారత్నము మించు సొంపు నెదియుంగా దీ మహాసంసృతిన్.
కాకన్ మానవు పూర్వజన్మకృతముల్ కాఁగల్గు నర్థంబులున్.
కాకేమి తన్నుదిట్టెనె ? - కోకిల తనకేమి ధనము కో కొమ్మనెనే ?
కాఁగల పనులెల్ల కాకెట్లు పోవును ? కానిపనులు భువిని కానెకావు-

కాది కాని కాదు పని కాగల నెప్పుడు కాకపోదు.

కానివాని తోడఁ గాసి పర్తించెనా-హానివచ్చు నెంతవాఁకైన.

కానివాని చేత కాసువీసంబిచ్చి – వెంటఁదిరుగువాఁడు పట్టివాఁడు.

కానున్నపనికిఁ జంలు వైచుకొనలాదు
గడచిన వెత దుఃఖి పడగలాదు.

కామంబు వెంబడిన గల్గు క్రోధంబునను-వైరమెంతయును బెరుగు.

కాపుంబును క్రోధంబును – నేసుఱుక జయింపవలయు నెల్లవిధములన్.

కామిగానివాఁడు కవిగాఁడు రవిగాఁడు-కామిగాక మోక్షకామిగాఁడు.

కాముకుండు తా
వద్దిర! సర్వమాత్మవిషయంబుగనే కొనుచుండు నాత్మలోన్.

కాయమెంత భయానఁ గాపాడినంగాని
ధాత్రిలో నదిచూడఁ దక్కఁబోదు.

కారణములేక యూరక కలుగునెట్లు
సుఖము దుఃఖము నగునకు సులభలీల?

కార్యఫలములయెడఁ దాన కర్త నగుట – కడునెఱుంగమి జువ్వి!

కార్యాలోచన సేయక – కార్యముఁజేయంగ ముందు గడగకుపనిలో.

కాలముగడచిన మగుడదు
కాలముకంటెన్ ధనంబు గలుగదు ధాత్రిన్.

కాలకంఠునికంటె ముక్కంటి కంటె
తీర్థములు దైవములు లేవు త్రిభువనముల.

కాలవశమున నెంతటి కష్టజీవి – యైన సర్వసుఖంబుల నందితీఱు.

కాలుసేయాడు తటీయంద కదలవలయు
తీర్థసేవకు దేహా మస్థిరముగాన.

కావ్యశాస్త్ర వినోద సత్కాలయుండె
కాలమంతయు ధీనిధుల్ గడపుచుంద్రు.

కాశికా తీర్థ మాడక కదియు రాదు—లక్షతీర్థంబు లాడిన మోక్షలక్ష్మి.
కాషాయవస్త్రాలు గట్టికిప్పినసేమి—యాశపోవక కాఁడు యతివరుండు.
కీర్తిపై — చేడుక గల్గునాతనికి విత్తముమీఁద నుఱెక్కడాస ?
కీర్తియు యిచ్చుఁ బుణ్యగతిఁ గీర్తియు తల్లియుఁబోలెఁ బ్రోచు.
కీర్తి లేనివానికిని జీవనంబు నిరర్థకంబు సూవె యవనిమీఁద.
కుంభినీధవుఁ జెప్పెడి గురుఁడు గురుఁడు
తండ్రి హరిఁ జేరుమనియెడి తండ్రి తండ్రి.
కుక్క నందలమునఁ గూర్చుండఁబెట్టిన
నొక్క మనసుతోడ నుండబోదు.
కుటిలనృప సేవఁజేసిన కొలువు వెడలు
సమయమందైన హాని దా సంభవించు.
కుడువకుమీ శత్రునింట కూరిమితోడన్.
కులకాంత వర్జించి వెలకాంత నార్జించు
విధవల నిల్వున బ్రేల్చవలయు.
కులముకన్న మిగుల గుణము ప్రధాం
మాటకన్న నెంచ మనసు దృఢము.
కుల ముద్ధరింపని కొడుకు గల్గగనేల — అక్కఱ కొదవని యర్థ మేల ?
కులము తలమును గనుఁగొని గుణగణంబు
పూర్తిగా నిశ్చయింపఁగఁ బోలదెందు.
కులము ప్రధానమే గుణములేకున్న — కలశాబ్ధిఁబుట్టదే. కాలకూటంబు!
కులములోన నొకఁడు గుణహీనుఁ డుండిన
గులము చెడును వాని గుణముచేత.
కూరిమిగల దినములలో — నేరము లెన్నఁడును గలుగనేరవు.
కూలినాలి చేసి గుల్లాముపని చేసి — తెచ్చిపెట్టెనేని మెచ్చు నాలు.
కూళకూళ మెచ్చు గుణవంతుఁ జెడనాడు.

కృతమెఱింగెడు – పతియె జగజ్జనులనెల్ల పరిపాలించున్.

కేరుచు జూదము లాడెడు
చోరులతో నెందుఁ బొత్తు చొరఁగూడదుగా.

కొండంత ధనరాశి గూర్చు సంపన్నుండు
వెంటఁ గాసొకటైనఁ గొంచు బోఁడు.

కొంచెపు నరుసంగతిచే సంచితముగఁ గీడువచ్చు.

కొండంత విత్తంబు గూడఁబెట్టిననైన బొదలు ధనాపేక్ష వదలిపోదు.

కొడుకు గల్గిన ఋణశుద్ధి బడయవచ్చు
బరమ సుఖ కారణము తనూభవుఁడు సువ్వె.

కొఱగాని కొడుకు పుట్టిన
కొఱగామియెగాదు తండ్రిగుణములఁ జెఱచున్.

కొలఁదివారిని సైతము గొప్పవార
లవసరమువెంట యాచించు టరిది గాదు.

కోటికి పడగెత్త గొప్ప యేమియు లేదు
దారిద్ర్య దశనున్న తప్పులేదు.

కోతికి జల్తారు కుళ్లాయి యేటికి – విరజాజి పూదండ విధవకేల

కోపమందైన యుత్తమగుణుల మనము
సుప్రసన్న ప్రశాంతమై శోభగాంచు.

కోపము, గ్రౌర్యంబు విడువు గుణరత్న నిధీ!

కోపమునను ఘనత కొంచెమై పోవును
కోపమునను మిగులఁ గోడు జెందు.

క్రూరుండెన్ని సుధీగుణంబు దురితారూఢంబు జేయుంగదా!

క్రొత్త కోడలి కెప్పుడు కత్తిసాము!
కాపురంబున కత్తింట కాలుబెట్ట.

క్షోభంబువలననె మానవుఁడును
దనదు మహిమంబు చూపును తథ్యముగను.

ఖలుఁడు కీడొనరించు నిష్కా-రణంబు
సజ్జనపరంపరల కెల్ల జగతియందు.

ఖలుని హృదయము సిరిగల్గ కఠినమగును
సిలుగు లొదవినయంత గోమలత నొందు.

గంగిగోవుపాలు గంజెడైనను జాలు – కడవెడైననేమి ఖరముపాలు?

గడనుడుగు మగనిఁ జూచిన
నడపీనుఁగు వచ్చెనంచు నగుదురు సుమతుల్.

గతమునందును మఱి యనాగతమునందు
వగవ రార్యులు సంతోషవంతు లగుచు.

గర్వంబు కొఱగాదు కార్యహితులకును
కోపంబు కొఱగాదు తాపసులకు.

గర్వంబు తఱుచైన గౌరవంబు దొలంగు
ద్రవ్యాశ పెల్లైన ధర్మ ముడుగు.

గాజుపూసకు నెంత కాంతి రాఁ దోమిన
రమణీయమగు జాతిరత్న మగునె?

గాడిదకు గంధ మేటికి? బూడిదయే వలయుసుమ్ము పొర్లాడుటకున్.

గాయత్రీ మంత్రమునకు – నేయవియును సాటివచ్చునే మంత్రమ్ములో.

గార్దభంబును దెచ్చి కళ్లె మింపుగ వేయు
తిరుగునె గుఱ్ఱంబు తీరుగాను?

గిట్టుట కేడఁ గట్టడ లిఖించిన నచ్చటఁగాని యొందుఁ బోఁ
బుట్టదు చావు.

గుడి బ్రింగువానికి లింగ మూర్చిండివడెము.

గుణములను బట్టి పూజ్యత గూడివచ్చు.

గుణయుతునకు మేలు గోరంత జేసిన
కొండయంతగాను వాని గుణముచేత.

గురుఁడే తల్లియు దండ్రియు
గురుఁడే దైవంబు బంధుకోటి [illegible].
గురువులేని [illegible]
[illegible]జునికైన నిజము [illegible].
గృహమునకుగాని లేక యూరికిగాని
త్రోవమూసినఁ బెడత్రోవఁ బోవరాదు.
గొప్పవశ వచె[illegible] నో [illegible]డైన గర్వపడకు.
గోఁచిపాఁత బెట్టి కోరి తా ముసియ[illegible] - మనసు లేని యాశమానలేఁడు.
గ్రామపతి తగవు తప్పిన - గ్రామములో నున్నవారు కాదనగలరా ?
ఘటము నింద్రియముల
చావు వచ్చినపుడు సన్న్యసించు.
ఘనమైన సకలభాగ్యం బెంతఁ గలియు
గోఁచిమాత్రం బైనఁ గొంచ[illegible]
ఘనులు - లోక తాపోపశమన లోలుపులు గారె ?
ఘనుని జేరు చాతకము వాతఁబడు నల్ప - జలకణము.
చంపదగినయట్టి శత్రువు తనచేతఁ - జిక్కెనేని కీడుసేయరాదు.
చంపనున్నరాజు చను వగ్గలము చేయు
[illegible] చెఱుపనున్నవాఁడు చెలిమిచేయు.
చంచలాత్మునిమదికిఁ బ్రపంచమెల్ల
గదలి తిరుగుచునున్నట్లు గానవచ్చు.
చక్కని తేనెతేట వెదఁజల్లని పాండితియేలఁ గాల్పనా !
చదివిన బుద్ధి విశాలత
గుదురును జొగడంగఁదగిన గుణములు పొదలున్.
చదువది యెంతఁగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు.

చదువు చెప్పిన జీత మదునులో నీయక
మిటకరించెడివాఁడు మేటివెధవ.

చదువు చదువ కున్న సౌఖ్యంబులును లేవు
చదువు చదివెనేని సరసుఁడగును.

చదువులు చదివిన యయ్యలు
పదవిని పొందంగ లేరు పరమార్థముగా.

చన వగ్నియుఁ దీర్థోదక
మును వేఱొకదాన శుద్ధిఁ బొందఁగ నెపుడున్.

చన్ను సమానము సంపద
కొన్నాళ్ళకుఁ గోముజూపి గొబ్బున జాఱున్.

చాడిగొట్టులతోఁ బోరు సాగెనేని - హానిదెత్తురు వారు జంకసలెలేక.

చారు మాణిక్య భూషిత శస్తమస్త
కంబయిన పన్నగము భయంకరముగాదే॥

చారుశీలగుణ వర్జన మర్హము గాదు చూడగన్.

చాల గుణంబులు గలుగును - బాలురకును దాడనంబ పథ్యంబరయన్.

చింతలఁజివుకుచు నున్నను
స్వాంతము నెపుడైన హరునియం దుంచదగున్.

చిక్కియున్నవేళ సింహంబునైనను
బక్కకుక్క కఱచి బాధచేయు.

చిత్తశుద్ధిగల్గి చేసిన పుణ్యంబు - కొంచెమైన నదియు గొదువగాదు.

చిరముగ ధర్మముల్ నడువఁ జిత్తము దేఱు.

చుట్టములు తల్లిదండ్రులు సుతులు సతులు
తాను పోయెడి దారికిఁ దగిలిరారు.

చెట్టు దీక్షాతపము దాల్చి శిరసుచేతఁ
దనదు నీడచే నాశ్రిత తాప మడచు.

చెడి పేతోఁ జాలబోరామి సేయఁ జనదుఁ
ప్రాణసంకటములను బుణ్యాంగనలకు.
చెడి చుట్టమింటికిఁ జేరఁ బోవుట ముప్పు
చెడుగులతోఁ బొందుచేత ముప్పు.

చెడు గొకడు సంభవించిన జెడు కులంబు
దీనికి నిదర్శనంబు దశాననుండు.

చెడును కర్మమెల్ల శిథిలమై మెల్లన – ప్రబలమైన విష్ణుభక్తి నెడదు.
చెడు మిత్రుని జెడు భార్యను – విడువన్వశి దూరమున వివేకి జగానన్.
చెడ్డవాని మిగుఁ జెఱుచును దైవంబు–అడ్డుపడదు వాని కూపదయిన.
చెప్పకు చేసిన మే లొకప్పుడైన – గాని దాని హర్షింపరుగా
చెలఁగినీచులు కుపకృతిసేతయెల్లఁ – జిరతర మహోపకారమై పరిణమించు.
చెలువగువానిఁ గగ్గొనినఁ – జెల్వకుఁ జూపులకావె కూటముల్.
చేటువచ్చెనేని చెడనాడు దైవంబు- మేలువచ్చునేని మెచ్చుఁ దన్ను.
చేతనగుబాఁడు కార్యము – కై తగ్గను వంగుగాక యల్పుండగునా?
చేయకు నింద్యమైనపని చెప్పకు కొండెము లాతివారిపై.

చేరి మూర్ఖులమనసు రంజింపరాదు.
చేరువ పగయును దూరపుమైత్రియుఁ–గానించె నేనియుఁ గార్యహాని.
చేసిన కర్మంబు చెల్లదు కడువక – చావు తప్పదు నెంత జడిసియున్న.
చేసిన కర్మంబు చెందక మానదు–రాగల యర్థంబు రాకపోదు.

జగతిలోపల గారణ జన్మ లొక్క–
కానియెడఁ బుట్టియు ప్రబసిద్ధిగాంచుచుండ్రు.
జగ మనఁగ నింద్రజాలమ్ము
జగ మనఁగా మాయసుమ్ము జన్మాదులకున్.
జగములకునెల్ల బంధమోక్షములు నీవ
నీవ సర్వంబు దలపోయ నీరజాక్ష!
జడుఁడు మితిమీఱి చెలరేగు సమయమందు
సుగుణపంతులు మూలలఁ జొచ్చుచుండ్రు.

జడుఁడైన రోగియైనను – విడుచుట మరియాదగాదు విభు నంగనకున్.
జనకుం డెవ్వఁడు జాతుఁ డెవ్వఁడు జనిస్థానంబు లెచ్చోటనా ?
జనసమ్మతములేని పనిచేయకూడదు
చలము కూడదు కార్యసాధకునకు.
జనన మరణవేళ స్వాతంత్ర్య హీనుండు
మొదట కర్త గాఁడు తుదను గాఁడు.
జనులు నిందించిన సామ్రాజ్యమేటికి – అక్కఱ కొదవని యర్థ మేల ?
జల్లుపొల్లుల నొక పద్య మల్లుఁగాని – తనిలి కృతి సెప్పఁగలఁడె కుకవి.
జనులయెడ నాటియున్నదోషంబె కాన–బడును సద్గుణమది కనంబడదు.
జారిణి తనవగు పను లె–న్వారలుఁ జూడరను బుద్ధి వర్తించు నిలన్.
జీవి జంపుటెల్ల శివభక్తిఁ దప్పుట – జీవు నరసిచూడ శివుఁడు గాఁడె ?
జీవులెల్ల ముందు జీవాత్మ పరమాత్మ-జత లెఱింగి పాపజడధిఁ బడరు.
జ్ఞానము గలఁడేనిం బాలుఁడయినఁ గడువృద్ధు మహిన్.
తండ్రి కెప్పుడుఁ గడు చింతసేయుదురు పుత్రులు శత్రులుగాక మిత్రులే !
తండ్రి దూషించి పెద్దల నుతింపఁగనేల? – తమ్ముల జెఱపి సద్ధర్మమేల?
తండ్రి దుశ్చేష్ట లెన్నంగఁ తగదు సుమ్ము.
తగిలి తాఁజేసిన ధర్మంబు తలఁగాచు
దైవంబు గొలిచినఁ దన్ను మనుచు.
తగినచోటొంది శిష్యసంతతులవిద్య
యరయ నాచార్యునే గుణోత్తరునిజేయు.
తక్కువ తరగతిగల నరుఁ
డెక్కువయగువానిఁ గాంచి యేడ్చుచు నుండున్.
తనకంటెఁ బేదరాండ్రం–గని యంతకుఁ దనకు మేలుగా ననవలయున్.
తనకులేమినాఁడు దైవంబు దూరును – తనకుఁ గల్గెనేని దైవమేల ?
తన కులధర్మము విడువక – మనుట పరమధర్మమండ్రు మాన్యులు.
తనకోపమె తనశత్రువు – తన సంతోషమె స్వర్గము.
తనగుణము తనకు నుండగ
నెనయంగా నొరుని గుణము నెంచును మదిలో.

తనతల్లి చోటనే తప్ప నటించిన – దురితాత్ముల గుడుద్రోనా యెంత ?
తన నెలవు తప్పినంతనే తథ్యమగును
మిత్రులే శత్రులగుదురు మేరఁదప్పి.
తనమది కపటము విడిచిన – తనకెవ్వఁడు కపటలేఁడు ధరలో పేరా !
తనమది దోషము గల్గిన
దన కందఱయందుగూడఁ దప్పే దోఁచున్.
తనమనసు వక్రముగనున్న తరుణమందు
వక్రతగఁ దోఁచు నన్యుల భావవృత్తి.
తనయాలి చీఁకటి తప్పెన్నఁ డెవ్వఁడు
పెరకాంత అంకెన్నఁ బెద్ద లందఱు.
తనయుఁడు చెడుగై యుండిన – జనకుని తప్పన్నమాట.
తనరు దినపూర్వ పరభాగ జనితమైన
చాయపోలిక కుజన సజ్జనుల మైత్రి.
తనవారలనుచు నమ్మ నదేల ? చనువేళ
రమణియే తనవెంట రాకయుండు.
తనవారి కెంతగల్గిన – తనభాగ్యమె తనకు నగును.
తనవారు తలవంపుపనులు చేయ సహించు
బరులుచేసిన తప్పుపట్టఁ జూచు.
తన వీనులలో – నను వ్రేళ్ళు వెట్టి చూచిన
ధ్వని వినఁబడకున్నవాఁడు తడయక పొలియున్.
తనవిత్తమనుచు నమ్మనదేల ? చనువేళఁ
గాసైనఁ దనసొమ్ము కాకయుండు.
తనుఁ గన్నతండ్రి సెప్పిన – పనిచేసిన సుగతి కొంగుపసిఁడియ గాదే.
తను లోకము గొనియాడఁగ – విని యుబ్బఁడు సజ్జనుండు.
తనువు లస్థిరమని ధనము లస్థిరమని- తెలుపవచ్చుఁ దాను దెలియలేఁడు.

తనువు లెవరిసొమ్ము తమరు పోషింప
ద్రవ్య మెవరిసొమ్ము దాఁచుకొనగ.
తనువుకంటెను కీర్తి యుత్తమధనంబు.
తన్నుజూచి యొరులు తగమెచ్చవలెనని
సొమ్ము లెలమిఁబెట్టు నెమ్మితోడ.
తన్నువెదకి చూడఁ దాగెపో జవుండు
తత్త్వ మరసిచూడఁ దాఁగె యాత్మ.
తప్పులెన్నువారు తమతప్పు లెఱుఁగరు.
తప్పొకటిఁ జేసి దానిని – గప్పఁగఁ బొంకంగ వలదు.
తమతమ నెలవులు తప్పిన – తమమిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ!
తమరు సజ్జనగోష్ఠిఁ దలపోయరే దా – పరుల సద్వ్రతము సైపంగ లేరు.
తరలాక్షులయెడ నెన్నఁడుఁ – బరిహాసాలాపములను బచరింపకుమీ.
తఱచు కల్లలాడు ధరణీపతులయిల్లు – వేళవేళ లక్ష్మి వెళ్లిపోవు.
తఱచుగా దుఃఖవేగ ముత్తములఁ గలఁపఁ
జాల దధములకే కడు శ్రమలగూర్చు.
తరుణి పుత్త్ర ధనము ధాన్యంబు సంపద
యెంత జుట్టుకొనిన యంత చేటు.
తలఁగఁ జేతురు ధీరులౌ ధన్యమతులు
పాపమును దాపమును దైన్యభరము నొకట.
తల తోఁక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!
తల పరువు నోరె చెప్పును – లలికాయల పండు పరువు రంగే చెప్పున్.
తలలు బోడులైన తలఁపులు బోడులా! విశ్వదాభిరామ వినురవేమ!
తలవాకిట నెల్లప్పుడు నిలువగరా దెప్పుడైన.
తలఁపఁ దలఁపఁ బుట్టు తనువున దత్త్వంబు
తరువ తరువఁ బుట్టు దధిని ఘృతము.

తల్లిగర్భమునుండి ధనము తేడెవ్వండు
పెళ్ళిపోయెడినాడు వెంట రాడెవ్వండు.

తల్లిగర్భమునందగిలిన – పల్లవు సుఖమునను బోధి పల్లవు సుఖముల్.
తల్లిచెవుల్ వ్రేలుచందమున మూగనుము– బిగితల్లిచెవి త్రెంచ భీతిగనుమనె!
తల్లిగండ్రడి మీదఁ బడయలేని సూత్రుడు – పుట్టకేమి, వాడు గిట్టనేమి?
తల్లిదండ్రుల హింసించు దుర్గుణుండు
దుఃఖపడఁ జేసే గురుద్రోహమునకు?

తలి లేని యిల్లు తలపోసి చూడఁగ – చుదమూములేని చదలు గాదె!
తల్లి వేరు సువ్వె ధరణికంకురము, నాక
సంబుకంబెఁ బొడవు జనకుఁ డిరయ.

తల్లిసేవించిన దేవతార్చన మేల? – తం డి గల్గినఁ బెన్నిధాన మేల?
తాతకట్టిన చెఱువంచు దగునె మునుఁగ?
తా నమ్ముడు వడియైనను దీయుండగు ధవునియా ర్తి దీర్పగ మేలా.
తాననంగ నెవరు తనవారన నెవరు – తెలిసి తెలియలేరు తిక్కనరులు.
తాను జేసిన ధర్మంబు తనను గాచు.
తాను బెట్టకయున్నఁ దగవు పుట్టదుగాని
యొరులు పెట్టగఁ జూచి యోర్వలేఁడు.
తానొక్కఁడు తలఁప దైవ మొక్కఁడు దలఁచున్.
తామసించి చేయుఁదగ దెట్టికార్యంబు–వేగింప నదియ విషమ మగును.
తాము గడనచేయు ధనమెల్ల తమవని
నమ్మియుండ్రు వెఱ్ఱినరులు భువిని.
తామ్ర మృదారు శిలలను దలఁపతోన
నీశ్వరుండని పూజింప నేమి ఫలము?
తాలిమి తోడుతం దగవు తప్పక నేర్పరియొప్పు దప్పులం
బాలనసేయు.

తిరుపతికిని బోవ తురక దాసరిగాడు – కాశికి చను లంజ ఘనతగాదు.
తీపులేని తీపు తెలియఁగ పాణంబు – ప్రాణవితతికన్న పసిఁడి తీపు.

తీర్చ నార్చలేని తీర్చరితన మేల? – కూర్చవిప్పలేని నేర్చదేల?
తుష్టిలేదేని సౌఖ్యంబు దొరఁగ దెందు.
తుష్టిలేనిప్రభుడష్టైశ్వర్యము లందుఁ – దుష్టిగల్గు నృపుఁడు నష్టమొందు.
తూర్పు దక్షిణములలోన దొరకినట్టి
దిక్కు తలగడగాఁగ నిద్రించెనేని – మేలు.
తృప్తిం జెందని మనుజుఁడు – సప్తస్వీయముల నయినఁ జక్కఁబడునే?
తృష్ణ కర్జించి సౌఖ్యంబు తెరువు గాంచు.
తెచ్చినఁ దేకుండిన ని – కిచ్చిన నికునన్న మగని నెగ్గాడకుమీ.
తెరవాట్లు గొట్టి సత్తరువు బెట్టుటకంటె
న్యాయార్జితాన్న మింతైనఁ జాలు.
తెలిసియుఁ దెలియనివానికిఁ
దెలుపంగలడే మహోపదేశికుఁడైనన్?
తేజోనిధికి వయసు కారణ మగునే?
తేటి – పువ్వుఁదేనియ గొనియెడు పోల్కి–నెదురు
గందకుండంగఁ గొనునది కార్యఫలము.
తొడవులు దొడుగుట దొడ్డ సౌభాగ్యమా?
కడు సొమ్ములూనదే గంగిరెద్దు?
తోవఁబోయెడు స్త్రీలతో మొగం బిగిలించి
ముచ్చ టాడెడువాఁడు ముష్టివెధవ.
త్రోయఁజాలఁడు కుక్క–తోఁక వంకరమాత్ర
మేటివంకలు దీర్చ నెవ్వఁ డోపు?
దండ కాషాయములు మాత్ర ముండెనేని
సలుపవలెఁ బూజ యతికి నిస్సంశయముగ.
దండిసొమ్ములు పెట్టిన ముండరాలు
ముండయగుఁగాక మగనాలు ముదితగాదు.
దాత పిలిపింప వలవదు తమకుదామెఁ
యాచకులు వచ్చి యాచింతు రవనిలోన.

దాతలేనికొంప దయ్యాల పెనుమాడ – [illegible]
దాన మదుగు [illegible] ధరలో [illegible]
దాన [illegible]డుగడేని దైవసముఁడు.
దానము ధర్మము నెఱుఁగని
మానవునకు సిరి లభింప మాన్యుల [illegible] ?
దానము బరోపకారము
భూనుతకీర్తియును వలదె [illegible] కెందున్ ?
దార బంధిగంబు తనయులు సంకిళ్ళు – బంధునర్గమెల్ల ప్రహరిగోడ.
దారిద్ర్యములనుండి తన పూర్వసంపద
లూరక తలఁచువాఁ డుత్త వెధవ.
దాసరయ్య తప్పు దండంబుతోసరి
మోస మేల తన్ను ముంచకుండు ?
దాసికి దండంబు తలగొఱిగించుట
చెలికాని శిక్ష భాషింపకునికి.
దిక్కులేని రోగి దీనతఁబాపిన
పురుషుఁ డిహమునందుఁ బూజ్యుఁడగును.
దీన రక్షణమున్నఁ దీర్థాటనంబేల ? విద్యాధికతయున్న వేషమేల ?
దీనులైధనా–ఢ్యులగవనిన్ వసించినరులోగి సహింతురు తీవ్రతాపమున్.
దున్నపోతుకు నెన్నివన్నెలు దిద్దిన
బురదగోతులలోనఁ బొరలకున్నె ?
దురితాత్మునకు వావివరుస లేదు.
దుర్జనుఁడు మంచివారల దూరుచుండు
నదను జిక్కినయపుడెల్ల ముదముతోడ.
దుశ్శీలాగారము వార యౌవతము నిస్సీ మేటి వాటించునే ?
దుష్టులకు బలమిచ్చిన శిష్టమతుల
నష్టమే గోరుచుందురు భ్రష్టమతిని.

దుష్టులనాయము ఁడనగు – గష్టం బేలాటిదైనఁ గలిగినఁగాదు.

దుష్టు సూర్యుఁ దెస దుమ్మెత్తి చల్లినఁ
దఁ పైన పడుఁగాక దానికేమి ?

దేశభాషలఁదుఁ దెలుఁగు లెస్స.

దేహాభిమానముండఁగ – మోహాదులు జననవార్థి ముంచును.

దేహము నీతో వచ్చునె
యూహింపఁగఁ బుణ్యకర్మ మొక్కటి దక్కన్.

దైవకృతమున కిల ననాధ్యంబు గలదె ?
దైవఘటన యెవ్వారికినిఁ దప్పు టరుదు.
దైవికంబెల్లను దప్పింపగారాదు – కాల మెవ్వరికిని గడపరాదు.
దైవోపహతుండు వోవు కడకుం బోవుంగదా యాపదల్ !
ధనము తరిగిపోవు దానంబుచేసిన – విద్య దానమునను వృద్ధినందు.
ధనమును విద్యయు వంశం–బును దుర్మతులకు మదంబు బొనరించును.

ధనము లేకయున్న ధైర్యంబు నిలువదు
ధైర్య మొదవెనేని ధనములేదు.

ధన మెంతయున్న మత్తత వహింపఁగవద్దు
దొరతనం బెంతున్న త్రుళ్ళవద్దు.

ధన మెచ్చిన మద మెచ్చును
మదమెచ్చిన దుర్గుణంబు మానక హెచ్చునున్.

ధన మెంతగల్గినఁ జను వెంతగల్గిన – గర్వమొందకయున్కి కార్యసరణి.
ధనమే మూలము జగతికి – ధనమే మూలంబు సకలధర్మంబులకున్.

ధర్మంబు గలచోట దలకొను జయమెల్ల
దయగలచో సుకృతంబు నిలుచు.

ధర్మంబు తన్నుపాలి దైవమైరక్షించు – సత్యంబు కైవల్యసరణిఁజూపు.
ధర్మం బతి సూక్ష్మము బుధులత్రోవ లనుసార్వంబుల్.
ధర్మమునకు కీడు దలఁచినవాఁడును
దుష్టమార్గుఁడౌను దోన చెడును.

ధర్మార్థకామ మోక్షము
నిర్మలమతి తెలియుఁగాక నితరుఁ తరమా?
ధీరుఁతోఁ జేసినను – గ్రూరాత్మకుఁ జెంపుఁ గరుకూతలె కూయున్.
ధీగోడాగ గుణంబులు కారణజన్మునకు నేఁటె కఱపఁగవలెఁ?
ధ్వంసమొనరించు సర్వంబుఁ బరుని బుద్ధి – ప్రళయము ఘటించుచు.
నన్నకాని యన్న మెన్నఁడు నెఱుఁగని – హరి విడువ నెట్టివారినైన
నయలోఁ దుఁడు గాని నరపతిరాజ్యంబు
మూర్ఖత్వమునఁ జేయు మునితపంబు.
నయలోవిసులు తప్ప నడచిరేనియు వారి
వాసగా దది జన్మఫలము గాని.
వరసింహా నీ నామమాత్రము చేత–దురితజాలములన్ని దోలవచ్చు.
నవ్వంగరాదు పలుమఱు – నవ్వినఁ జిఱునవ్వుగాని.
నవ్వకుమీ సభలోపల–నవ్వకుమీ తల్లిదండ్రి నాథులతోడన్.
నాగరికత్వము నాచా–ప్రాగల్భ్యము జూపఁజనదు పతిముందట.
నాగరికతచే నెలనాగలెల్ల
మన్ననయు లజ్జ బిడియంబు మఱిపుగొనిరి.
నాథు లేనిరము లేనియఁ బే
రలుకిం జెందినయట్టి కాంత లుచితవ్యాపారము లేర్తురే?
నానా గుణగణము కాంచనంబున నిల్చున్.
నాలుక మంచిదైనయెడ నాలుగు నాడులు మంచివేయగున్.
నిందా – స్తుతులాదు మనంబు నీకుఁ దుల్యత వలయున్.
నిక్కమైన మంచి నీల మొక్కటిచాలు–తళుకు బెళుకు జాలు తట్టెడేల?
నిఖలమందెల్ల వర్తింతు నీవు దగిలి
నిఖలమెల్లను నీయంద నెగడుఁ గృష్ణ!
నిగుసు గప్పినట్లు నిశ్చలభక్తితో – తగిలియుండ ముక్తి తానె వచ్చు.
నిజము కల్ల రెండు నీలకంఠుఁ డెఱుఁగు – నిజము నాడకున్న నీతిదప్పు.
నిద్దురయు సుఖంబు లేశమును దోఁపవు విద్దియు గోరువానికిన్.

నిన్ - నమ్మినవారి కెన్నడును నాశములేదు గదమ్మ యీశ్వరీ !
నియత తపమును నింద్రియ నిగ్రహంబు
భూరివిద్యయు శాంతికిఁ గారణములు.
నిరుపేదల రక్షించెడు
సరసుఁడు నెఱదాతగాక సంపన్నులదా - భరియించువాఁడు దాఁ యె...
నిర్మలమగు నీతితంత్రము దిరంబయి చిత్తమునందు నిల్చునే.
నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు.
నీచగుణములెల్ల నిర్మూలముం జేయు - కొదువలేదు సుజనగోష్ఠివలన.
నీతి యెఱుంగని నీచున-కాతతరాజ్యము లభింప నధికుండగునా ?
నీళ్ళలోన మొసలి నిగిడి యేనుఁగుఁబట్టు-బైటఁ గుక్కచేత భంగపడును.
నుతజలపూరితంబులగు నూతులు నూఱిఁటికంటె సూనృత
వ్రత ! యొక బావి మేలు.
నెలవుదప్పుచోట నేర్పరి కొఱగాఁడు.
నేరనన్నవాఁడు నెఱజాణ మదిలోన - నేర్తునన్నవాఁడు నిందవొందు.
నొసటన్ వ్రాసిన వ్రాలుకన్నఁగలదా నూఱేండ్లు చింతించినన్ ?
నొసలు భక్తుఁడైన నోరు తోడేలయ్యె
మనసు భూతమువలె మలయుఁగాని.
పంచాక్షరి జపమందిన - సంచితకర్మములు వాయు సాకల్యముగా.
పంజరమునఁ గాకపక్షినుంచిన లెస్స - పలుకునే వింతైన చిలుకవలెను?
పండుగ పబ్బంబైనను - మెండుగ దిననేర్తురొక్కొ మేదిని లోభుల్?
పందిరి మందిరమగునా ? - వందిజనం బాప్త మిత్రవర్గం బగునా ?
పగలు పరుండుటకూడదు - సగమునిశిని దాటకుండ శయనింపఁదగున్.
పగలును రాత్రియుఁ బొట్టకు-వగతో వాపోవుచుండువానిది బ్రతుకా ?
పట్టుపట్టరాదు పట్టివిడువరాదు - పట్టెనేని బిగియఁబట్టవలయు.
పట్టివిడుటకన్న పరగఁ జచ్చుట మేలు.
పడఁతు లుండెడిచోట పరిహాసములు రోఁత
కుత్సితతములున్న గోషి రోఁత.

పట్టుగ నిక్కుచున్ మదముపట్టి మహాత్ములఁ దూలనాడినం
బట్టినఁ గార్యముల్ చెడును.

పతికి దూఱువల్కు సణఁతియే శునకంబు.

పతికి హితమాచరింపని పద్మగంధి-చెంతను వసించెనేమి? వసించెనేమి?

పతిగడవంగ దైవతము భామల కెందును లేదు.

పతి పిల్వఁబంచిన బనియేమి యని వచ్చి
చెప్పినయుడిగంబు సేయవలయు.

పతిభక్తి లేని చెనఁటికి
వ్రతములు చను వేయి యొక్క వ్యభిచారమునన్.

పతిభక్తి సతులకు పరమశీలంబు - పతిభక్తి సతులకు భాగ్యమూలంబు.

పలిని విడువరాదు పదిపెలకైనను - పెట్టిచెప్పరాదు పేదకైన.

పతియ కడుమేరదప్పిన - గతి కులకాంతలకు వేఱుగలదే చెపుమా!

పతులకడన యునికి సతులకు ధర్మువు
సతుల కేడుగడయుఁ బతులచూవె.

పదియు నారేండ్లు పైఁబడ్డమొదలు పుత్రు
మిత్రుని విధానగాంచుట మిగులహితము.

పదుగురాడుమాట పాటియై ధరఁజెల్లు
నొక్క డాడుమాట యెక్కదెందు.

పద్మగంధము-ల్మరగిన తేఁటు లన్యకుసుమంబులచెంతను జేరనేర్చునే!

పద్మలోచన ! నీ మీద భక్తిలేని
మానవుఁడు రెండుపాదాల మహిషమయ్య.

పనిచేయునపుడు దాసీ - వనిత విధంబునను మేను వంపగవలయున్.

పయోముఖ విషకుంభమైన-చెలిమికాని నాక్షణమె త్యజింపవలయు.

పరగ నట్టింటనుండి నాభాగ్యమనిన
దైవ మెక్కడ కొనితెచ్చి తనకు నిచ్చు?

పరమ దుర్మార్గుఁ డెంత విద్వాంసుఁడైన
వాని నెల్లరుఁ బరిహసింపంగ వలయు.

పరమార్థము నొక్కటెఱిఁగి-నరుఁడు చరింపంగవలయు నలుగురిలోనన్.
పరధనాపేక్ష మేటి భూపతికినైన - నాశనము దెచ్చు.
పరవశము సర్వమును దోఃఖభాజనంబు
స్వవశమున నుండునట్టి సర్వమును సుఖదము.
పరవంచనాబుద్ధి పాటిచేయఁగవద్దు - విబుధులతో గోష్ఠి విడువవద్దు.
పరసతికూటమిఁ గోరకు - పరధనముల కాసపడకు.
పరసతి గమనంబు ప్రత్యక్షనరకంబు
నరయ నిందలకును నాలయంబు.
పరహితమె పరమధర్మము-పరహితునకు నెదురు లేదు పర్వేందుముఖ!
పరునితో రమించు భార్యఁ గూడుటకంటె
మలిన దాసీసంగమంబు మేలు.
పరుల కాంతలఁబట్టి బల్మిజేరుటకంటె
గుక్షి గస్తి గ్రుమ్ముకొనుట మేలు.
పరుల కుపకరించుకొఱకె నరుని భవము.
పరుల ధనసంపద కసూయ పడగరాదు
తనదు లేమికి ఖేదమందంగరాదు.
పరులను న్యూనతపఱచెడు - హరువాక్యంబైన నేమి, హర్షింతురొకో?
పరుల పెట్టు పోతల కాశపడుటకంటె
స్వయముగా గంజిత్రాగుచుఁ జావరాదె?
పరుల మోసపుచ్చి పరధనమార్జించి - కడుపు నింపుకొనుట కానిపద్దు.
పరుల యిండ్లకు పనిలేక తిరుగ రోఁత
పరుషోక్తులను శిశుపాలుఁడు హతుఁడయ్యె
మహిని జూదమున ధర్మజుఁడు నొగిలె.
పలికి బొంకక నిజమునఁ బరుఁగుకంటె
మానధనులకు భద్రంబు మఱియు గలదె?

పలుమఱు సజ్జనుండు ప్రియభాషలె పల్కుఁ గఠోరవాక్యము
ల్పలుకఁ డొకా నొకప్పుడున్.

పలువురు పాటిగాదనుచు పలికినకార్య మొనర్చెనేని నెం
జిలిబొరయించు.

పశుపతి కంటి మంటలును బండితవాక్యము రిత్తపోవునే?

పసముత్య మొకటిచాలును – గసవూడ్చిన చింపిరాలు గంపెండేలా?

పాపచిత్తునకును పరమార్థమది సున్న
క్రూరాత్మునకు సాధుగుణము సున్న.

పాప మనఁగ వేఱె పరదేశమున లేదు
తనదు కర్మమునను తగిలియుండు.

పాపము వొందు ధర్మ మనఁ దే
హము దీర్ఘనినాఁడు సభ్యులగు సజ్జనులన్.

పాపవర్తనుండు బ్రాహ్మణుఁడయ్యును
నిజము శూద్రుఁ డంచె నీచశీలుఁడు.

పాపవృత్తంబు జూదంబు పార్థివులకు.

పాయసరుచి తెఱుఁగబద్ధ గ్రహించునె – తేనెతీపని సిద్ధి తెలియఁగలదె?

పాలతో దలయంటి బాసచేసినను
స్త్రీల నమ్మఁగరాదు చిత్తంబులోన.

పాల నీడిగింట గ్రోలుచునుండెనా – మనుజులెల్ల గూడ మద్యమండ్రు.

పాలను గలిసిన జలమును – పాఁవిధంబునఁ యుండు పరికింపంగా.

పిన్నపామున కైవను పెద్ద దెబ్బ.

పిల్లిని గద్దియఁబెట్టి పూజించిన – నుచ్ఛిష్టభక్షణం బుడుగఁగలదె?

పుట్టిన యిండ్లమానినులు పోరిచిగా నసిశంబు నుందురే?

పుట్టినింటనె పతిగల పొలఁతియున్న
జనులు శంకింతు రన్యథా సాధ్వినైన.

పుడమిఁ గామాంధచిత్తుఁ – డెవ్వఁ వధింపఁ డెటుసేయఁ డేమిగాఁడు?

పుణ్యమంతయుఁగూడి పురుషుఁడై జన్మించె
పాపమునను బుట్టి పడఁతి భువిని.

పుణ్యవాసన లూరక పోవుసూవె
యెట్లుఁ దమతమ ఫలముల నిచ్చుఁగాని.

పుత్త్రులు లేని యా శుకునకు న్వాటిల్లెనే దుర్గతుల్ ?
చెడునే మోక్షపదం బపుత్త్రునకున్ ?

పురుషుఁడె భోగము ల్వడిచి పొందు నిరామయ శాంతి సౌఖ్యముల్.

పురుషు భాగ్యమునను పుణ్యవతి దొఱకు
పుణ్యవతికి నట్లె పురుషుఁ డబ్బు.

పురుషు లొందఁగరాని దెయ్యది సతంబు న్వాధుసంగంబునన్ ?

పువుదండం దలనుండి పామను భ్రమ నొబ్బ్రోయఁడే యంధుఁడున్?

పుష్పశూలానుమంగంబు పొల్చుకతన
దారమునుఁగూడ శిరముపైఁ దాల్పఁబడదె ?

పూనికయు మనోదృఢ ముండు పురుషులకును
కష్టముగఁ దోపఁదెంతటి కార్యమైన.

పూనిన భాగ్యరేఖ తొడిపోయిన పిమ్మట నెట్టి మానవుం
డైనను బ్రియుఁబునఁ బల్కరు బిల్వ రెచ్చటన్.

పూర్ణభాగ్యంబు గల్గిన పురుషుఁ డవని – మిట్టిపడకుండు.

పృథివి నధిపులు. నూతనప్రియులు గాదె!

పెకలచకున్న గీడొసఁగు వేగమె శత్రు ఋణాగ్ని శేషముల్.

పెక్కు చదువులేల తర్కశాస్త్రము లేల
నొక్క మనసుతోడ నుండె నేని.

పెక్కు భూసురు లొక్కపెట్టు దీవింపంగఁ
నొకఁడు తుమ్మిన శుభం బొదవకున్నె.

పెట్టక కీర్తి లేదు వలపింపక యింతికి నింపు లేదు.

పెట్టని దినములఁ గనకపుఁ - గట్టెక్కిన నేమి లేదు గదరా సుమతీ !
పెట్టిన దినములలోపల - నట్టడవులకైన వచ్చు నానార్థంబుల్.
పెట్టి పోయు లేని వట్టినరులు భూమి - బుట్టనేమి ? వారు గిట్టనేమి ?
పెట్టి పోసిననాఁడె చుట్టాలచేరిక - కలిమి గల్గిననాఁడె కాంతవలపు.
పెద్దలు వద్దని చెప్పిన - హద్దులఁ బోవంగరాదు.
పెనిమిటి వలదని చెప్పిన - పని యెన్నడుఁ జేయరాదు.
పేదవాని బాధ పెనుభూతమై ముందు - చూడ లేని బాధ చూడరాదు.
పేరలుకం జెందినయట్టి కాంత లుచితవ్యాపారము ల్నేర్తురే ?
పొలుపుగఁ గోటివిద్యలును బొట్టకుఁ బట్టెడు కూటికే గదా !
పోకన్మానదు దేహ మేపిధ బునా బోషించి రక్షించినన్.
పోకలు నమలుచు నాకులు చేకొని - సున్న మడుగువాఁడు శుద్ధవెధవ.
పౌరాణికుం డుల్లిపాయ భక్షించిన - నది నిషేధంబు గాదనఁగ దగునె?
ప్రజలఁబీడించి ధర్మము సేయఁగా నేల ? - దార్లుగొట్టి సువర్ణదానమేల?
ప్రభువు కొల్చినవాని భంగింపఁదలఁచిన
నెన్ని నేరములైన నెన్నవచ్చు.
ప్రమద యొనర్చు దుష్కృత పరంపరఁ దత్పతిఁ బొందు.
ప్రజ్ఞ గలవాఁడు తనయిల్లు పాయకున్న
వాసి కెక్కఁడు నిజశాఖ వదలకున్న.
ప్రాణమునైనను వదలుచు
మానము రక్షించుకొనఁగ శ్రమపడవలయున్.
ప్రాప్తి కలుగుచోట ఫలమిచ్చు దైవంబు
ప్రాప్తి లేనిచోట ఫలము లేదు.
ప్రారబ్ధార్థము లుజ్జగింపరుగదా ప్రజ్ఞానిధుల్ గావునన్.
ప్రియములేని విందు పిండివంటల చేటు - భక్తి లేనిపూజ పత్రిచేటు.
ప్రియుఁడగు హరిచరితంబులు
ప్రియభక్తుల కెల్ల యెడలఁ బ్రియములు గావే?
ప్రేమలేనియట్టి వినయంబు లధికంబు
యెడ్డముండ ముసుకు చెలఁగిపెట్టు.

ఫలవృక్షమని కదల్పకపోవునే గాడ్పు
భూసురుండని పులి పూజ లిడునె?

బడుగు నెఱుఁగలేని ప్రాభవం బదియేల?
ప్రోది యిడని బంధు భూత మేల?

బలవంతమైన సర్పము - చలిచీమలచేతఁ జిక్కి చావదె సుమతీ!

బలవంతుఁడ నాకేమని - పలువ్రుతితో నిగ్రహించి పలుకుట మేలా!

బలిమి గలిగిన వానితోఁ బగ ఘటించి
చేతఁగాని నరుం డెట్లు చెడకపోవు?

బలిమి లేనివేళఁ బంతంబు చెల్లదు.

బహుకురూప కాంత పరమ సాధ్వి యగును
వృద్ధవేశ్య నియమబద్ధ యగును.

బహుభామ లిరుగంగఁ బ్రేలుటలునుం బ్రామాణికత్వంబులే!

బాలుఁడవై చదివనఁ గడుఁ
దేలికగా విద్య వచ్చుఁ దెలివియు హెచ్చున్.

బాహ్యశత్రువులను బరిహరింపగ వచ్చు
నంతరులను గెల్వ నలవి గాదు.

బుద్ధి జాడ్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్!

బురదనీటిని గడుపారఁ బూని త్రాగి
యప్పసముఁ గప్ప బెకబెక లాడుచుండు.

బ్రైలందె పుట్టు సర్వము - బ్రైలందే లీనమయ్యె బ్రహ్మాండంబుల్.

భూందిలో నుండు ప్రాణముల్ పోయినంతఁ
గాటికేకాని కొఱకాదు గవ్వకైన.

భ్రుతికి నన్నాళ్లు విద్యను బడయవలయు.

1భతుకఁజాలక దొంగపనులు చేయుటకంటెఁ
గొంగుతో ముష్టెత్తుకొనుట మేలు.

బ్రతుకులన్నియు మాయ భవబంధములు మాయ
తెలివిమాయ తన్ను తెలివి మాయ.

బ్రతుకు నిత్యమనుచు బదరుచు వగమాఱి
విఱ్ఱవీగువారు వెఱ్ఱివారు.

భక్తిచేసిన చోట ఫలమిచ్చు దైవంబు
మనసు నిల్పినచోట మలయు సుఖము.

భక్తిపరత్వం బొక సాధనం బిహ పరస్త్రీ వంచకశ్రేణికిన్.

భక్తుఁ డెందుఁ జనినఁ బఱతెంచు వెనువెంట
గోవు వెంటఁ దగులు గోడెభంగి.

భగవంతుఁడైన దేవుఁడు
జగములు తనలోనఁ బెంచి జాలము జూపున్.

భవత్పాదాబ్జము
ల్పొందఁగఁ గొల్వలేక యిలఁ బుట్టుచుఁ జచ్చుచు నుందురవ్యయా!

భవదీయంబులు రాజకీటముల సంప్రార్థించినం బాయునే
భవదంఘ్రిస్తుతిచేతఁగాక!

భవార్ణవము పెలుచ - దాటుదురు మత్పాదాంబుజధ్యానపరులు.

భాగ్యంబు లమరనున్న - కాలమందు సర్వత్ర మార్గములు గలుగు.

భాగ్యవంతుని తోడఁ బంతమాడుట రోత.

భాగ్యవంతురాలు పరుల యాకలి దప్పి
దెలిసి పెట్టనేర్చుఁ దీర్చనేర్చు.

భాగ్యహీనులనైన సేవకులనైనఁ
బరుషవాక్యంబు లాడుట పాడిగాదు.

భార్యకుఁ జనువిచ్చి పాటిసేయుట ముప్పు
పదిమంది కాదన్న పనులు ముప్పు.

భార్య గయ్యాళినఁ బ్రాణనాథుని తప్పు
వయసుండు ధూర్తైన తండ్రి తప్పు.

భార్యకు దండంబు పడకకు వెలివేఁత
విబుధదండము గారవింప కునికి.

భార్యయుండిన వనమైన బట్టణంబు
పత్నిలేకున్న గృహమైన బహుగహనము.

భార్య యొనరించు పాపంబు భర్తకాలు
శిష్యపాపంబు గురువును జెందుచుండు.

భూజానులసేవ దుష్కర మసాధ్యము యోగులకైన నిద్ధరన్.

భూతి జీహామండుఁ బూసిన నాయెనా?
నిష్ఠ నివుటియందు నిలుపవలయు.

భూమి నాది యన్న భువనేశ్వరుఁడు నవ్వు
దానహీనుఁ జూచి ధనము నవ్వు.

భూమి మీఁద పుణ్యపురుషులు లేకున్న
జగము లేల వెలుఁగు పగలు రాత్రి?

భోగములు కిష్టదాయకంబులె నిజంబు
అనుభవించినఁ దృష్ణ చల్లారఁబోదు.

మంచిదగు నూరు తన నోరు మంచిదైన.

మంచివారల గుణము గ్రహించు శక్తి
పందలకు మందమతులకు వశముగాదు.

మంచివైనను ప్రాణేశు మనసు రాని
పనులు మానుట భద్రంబు మనుజులకును.

మంటికుండవంటి మాయ శరీరంబు – చచ్చు నెన్నఁడైన చావ దాత్మ.

మగఁడు మదనుఁడైన మంచి కాపురమైన
సహజ మేల మాను జారకాంతలకి?

మగఁడు ప్రియతముఁడని యుండు మానవతి కి
నెల్లలోక సుఖంబులు నెమరువచ్చు.

మగని కాలమందు మగువ కష్టించెనా
సుతుల కాలమందు సుఖముఁ బొందు.

మగువలకుఁ బోలె మాటల మంచితనము
నందు లోకంబు దుర్జనమగును జుమ్ము.
మతకరి వేశ్యమాత వెడమాయ లజేయలు విష్ణుమాయకున్.
మదిం-దీండ్ర ల్గల్గినవారి కేకరణినేని న్విద్య రాకుండునే?
మదిఁ గలంగి పూజ మదనారి మెచ్చునా?
మనసు నిల్పెనేని మహితుఁ డగును.
మనసులోని ముక్తి మఱియొక్కచోటను
వెతకఁబోవువాఁడు వెఱ్ఱివాఁడు.
మనుజనాథుల గంభీరమానసముల-బాగుగాఁదెలిసికొన నెవ్వనితరంబు?
మనుజుని పుణ్యపాపములు మాత్రమె పాయక వెంటనంటెడున్.
మనుజుఁడొక్కటిఁ దలంప-దైవమొక్కటిఁదలఁచు టెంతయు నిజంబు.
మరణము దాఁపగుచున్నది-స్థిరబుద్ధిని బరముఁగన్నఁ జిక్కును ముక్తుల్.
మఱవవలె గీడు నెన్నడు - మఱవంగారాదు మేలు మహిలో వేమా!
మలవిమోక్షణ మొనరించి తొలఁగునపుడు
కనుఁగొనఁగఁగా దమేధ్యంబు కలశజన్మ.
మాట తిరుగలేరు మానధనులు.
మాటనిలుపలేని మనుజుండు చండాలు - డాజ్ఞలేని రాజె ఆఁడుముండ.
మాట కేడ్చు నాలు మగనికి యమురాలు
దారిచూడ విటునిఁదలఁచి యేడ్చు.
మాటలపొందికతెలిసిన - మాటలనే ముక్తికలుగు మహిలో వేమా!
మాట వినని యాలు మగనికి మృత్యువు
తోడు గాదటంచు తొలఁగవలెను.
మాటాడరాదు సభల - న్మాటాడినఁ దప్పరాదు మగసింగముకున్.
మాటే మానము గాదా - సాటువగలవారికెల్ల సాహిణిమారా!

మాన మఖిల స
న్మానములకు మూలంబగు
మానరహితమైన బ్రతుకు మానిని కేలా?

మానిని చెప్పున ట్లెఱుకమాలినవాఁ డటు వేసిన - న్వాని ఘటించు.

మాన్యంబు లీయ సమర్థుఁ డొక్కడు లేఁడు
మాన్యము ల్చెఱుప సామంతులెల్ల.

మాయజగము లనుచు మఱి పల్కుచుందురు
మాయ గాదు బ్రహ్మమయముగాని.

మార్చ శక్యంబుగా దణుమాత్రమైన
మొదటఁ గీయంగఁబడిన నెన్నుదుటివ్రాలు.

మాల మాలగాఁడు మహిమీ.దఁ జూడంగ
మాట తిరుగువాఁడు మాల గాని.

మాసినతల మాసినయిలు - మాసినవలువలు దరిద్రమార్గంబులు.

మితభాషియగువాని మేదకుండని పల్కు
జడుఁడంచు వచియించు శాంతపరుని.

ముక్కంటిని వీడి యల్పధనగర్వితు నెవ్వఁడు గొల్వబూనునే?

ముక్కిడితొత్తుకు ముత్యంపు నత్తేల ?
యద్ద మేటికిని జాత్యంధునకును?

ముదిసి పెండ్లాడఁ జూచిన ముప్పు గలుగు
తిండి మేరఁదొలంగిన దెగులు ముంచు.

ముద్దుగుమ్మకేల ముసలిమగండురా ?
వశముగాక విటుని వలను జిక్కు.

ముసలాపె వ్రేలుఁ జన్నుల - పసవంటిది లోభివానిబ్రతుకు ధరిత్రిన్.

మూర్ఖుఁడును నెండుకట్టెయు మొండికెత్తి
వంగరును మఱి భేదింపఁబడరుగాదె!

మృతియైనను బ్రతుకైనను - బతితోడనె సతికిఁ జెల్లు.

మృత్యువు వెంటాడుటచే
నత్యంతము ధర్మసంగ్రహము సేయఁదగున్.

మొఱసి యుపకార మొనరింప మేలువచ్చు
గీడువచ్చు మనంబులో నోడవలదు.

మేడిపండు చూడ మేలిమైయుండును
పొట్టవిచ్చి చూడఁ బురుగు లుండు.

మేరువుఁ జేరబోయినన్
ధన మధికంబు రాదు కడుదైన్యముఁ గూను ధనాఢ్యులందు.

మేలు మఱచునేని మీచిని మనుజుండు-తొక్కకన్న కొంత తక్కువరయ.

మొదల నప్రియ మయ్యునుఁ దుదిఁ గరంబు
పథ్యమగు పల్కఁ బ్రియులందుఁ బల్కవలయు.

మొదలు విఘ్నము లల్లిన వదలుకొనక
పట్టుదలతోడ పనిసేయ ఫలము కలుగు.

మొనసి యినుప - కచ్చడా లట్టుకొను ముని మ్రుచ్చులెల్లఁ
దామరసనేత్ర లిండ్ల బందాలుగారె!

మోహంబు వలనఁ బైమసుగు లోభంబు లో
భావేశమునఁ గామ మగ్గలించు.

మౌనము మేలుగాదె క
ర్కసముగ మాటికిఁ బెకబెకల్లల కప్పలు వక్త లౌనెకన్.

మౌనమె విభూషణము మూఢమానవులకు.

యశము లేదు నిర్భయానందమును లేదు
జారుఁ జేరఁజనదు చారుముఖికి.

యేతఱి హీనసృద్ధులకు నెక్కటి దైవమ కారణంబగున్.

రహోవనము గల్గినప్పుడు - పూవుంబోడులకు పతుల భోగంబులు.

అంకు వోయిన కాంత బొంక శంకించునే?
కత్తి యేమతీలునే కన్నగాఁడు!

రవి గననిది కవి యెఱుఁగును
కవి యెఱుఁగని-చోటు రవియుఁ గానఁడు ధరలో.

కవి గానని-చో కవి గాంచునే కదా !
రసము లేనట్టి కవిత వ్యర్థంబు గాదె !
రసహీనమైన కవితకుఁ – బొసగించు నలంకృతి శవమున కిడు తొడవౌ.
రాక న్మాగవు హోని వృద్ధులు మహారణ్యంబులో డాఁగినన్.
రాజ్యము గీజ్యము న్నతతమే కాయంబు నాపాయమే ?
రాత్రి క్షీరాన్నభుక్తి సంప్రాప్తమైన
మనుజు నాయువు వర్ధిల్లు ననుదినంబు.
రానిది కోరిన రావది – రానున్నది కోరకున్న రానేవచ్చున్.
రామనామమంత్రన ద్రక్షిమచే వాల్మీకి
పరగ బోయఁడయ్యు బాపఁడయ్యె.
రిపుప్రాంతమునఁ జేరెడువార లాప్తులే ?
లాతిలోని కప్పరమ్యమై యుండఁగా – నీరు నన్ను మచట నెవపువేసె!
లక్షాధికారైన లవణ మన్నమె కాని
మెఱుఁగు బంగారంబు బ్రిఁగఁబోడు.
లా కేత్వ మియ్యనేరఁడు–దాకును కొమ్మియ్య డట్టి ధన్యుఁడు గలఁడే!
లావుగలవానికంటెను – భావింపఁగ నీతిపరుఁడు బలవంతుండౌ.
లెక్క–కు రానీయఁడు కార్యసాధకుఁడు దుఃఖంబు స్సుఖంబు న్మనిన్.
లోకముపకయగు పగుసని వాకునఁ, జిట్టమగు మధురవాక్యమువలనన్.
లోకములోన దుర్జనులలోఁతు లెఱుఁగక చేరరాదు సు – శ్లోకుఁడు.
లోను జూడఁజూడ లోకాభిరామంబు
బయలు చూడఁజూడ బంధనంబు.
వంచన యింతలేక యెటువంటి మహాత్ముల నాశ్రయించిన
న్లొంచెమె కాని మేలు సమకూడదు.
వచ్చిన యపకీర్తి చచ్చిన పోవదు
తీర్చిపుచ్చుక యప్పు తీర దెపుడు.
వచ్చుతఱి నుత్సవము గూర్చువాఁడు చనుచు
నుత్సకంబును జేకూర్చుచుండు టరిది.

వదలదు బిగువులు వదలిన - దుదిలే దీతృష్ణ దీనిఁ ద్రుంపఁగన యున్.
వనజమఖులు పురుషులను దృష్టిఁబొందుట
గలుగదండ్రు కోవిదులు మునీంద్ర.
వనజభవుండు నెన్నొసట వ్రాసిన సొమ్ము ఘనంబొ కొంచెమొ
విను మరుభూమి కేగిన లభించు.
వనిత తనంతఁ దా వలచివచ్చినఁ జుల్క న కాదె యేరికిన్ ?
వనితయుఁ గవితయుఁ దానై
చనుదెంచుట గలుగునేని సరసంబగుఁగా.
వనితలకు వల్లభవియోగజనితమైన
దుఃఖములె కావె యత్యంత దుస్సహములు.
వరమగుఁ జారుశీల గుణవర్జన మర్హముగాదు చూడఁగన్.
వలదు నరియైనఁ బరమర్మములు వచింప.
వల్లభులు సేయు కృత్యము - వల్లభలకు నెగ్గుగాదు వల్లభ మధిపా !
వసుధనెందైనఁ జండాలవాటిలోన
బ్రాహ్మణగృహంబు వెదకుట భ్రాంతికాదె.
వాగ్భూషణమే సుభూషణము భూషణము ల్నశియించు నన్నియున్.
వాఁడు చేసిన ధర్మంబు వానిఁ గాఁచు.
వానిజన్మంబు సఫల మెవ్వానివలన
వంశ మధికోన్నతి వహించి వన్నెకెక్కు.
వారకాంతల యిండ్ల వాసంబు చేయుచు
మగువ కేడ్చెడువాఁడు మడ్డివెధవ.
విఖ్యాత గుణంబులెల్లఁ దృణకల్పము లొక్కధనంబు లేవడిన్.
విడుపు వలయు సకలవిషయ వాంఛలయందు.
విత్తమే మూల మఖిలజగత్తునకును.
విత్తహీనుఁడు పాపవృత్తిఁ దలఁచు.

విద్యచే భూమితుండయి వెలయుచున్నఁ
దొడగి వర్జింపఁదగుఁజుమీ దుర్జనుండు.
విద్య నృపాలపూజితము విద్య నెయుంగనివాఁడు మర్త్యుఁడే?
విద్యలలోఁ నెల్ల ను త్తమవిద్య కవిత
దానిఁ దెలియుట విశ్వమంతయును గనుట.
విద్య వివేకసాధనము విద్యయె చక్షురదనమ్మ కాంక్షకున్.
విద్య లేనివాఁడు వింతపశువు.
విధి కధికంబు గర్మమని వేమఱు ప్రొక్కిరి భూజి తుఁ గర్మమున్.
విధికృత మెవ్వనిచ్చిన జగంబున దాఁటవచ్చునే?
విధి బలాఢ్యుఁడఁటంచు భావింతు వాదిని.
విధి యేది సుస్థిరముగా నిర్మించెఁ దక్కించినన్?
వినఁదగు నెవ్వరు చెప్పిన – వినినంతనె వేగఁబడక వివరింపఁదగున్.
వినయంబు గల్గని వితరణంబేటికి? – ఱుమదొలంగిన తపశ్చర్యయేల?
విభవంబు గలనాఁడె వెనువెంటఁ దిరుగుట
వడియున్ననాఁడె మా వార లనుట.
విరహదుఃఖ మత్యంత దుర్భరమెయైన
నోర్వఁజేయు నాశాబంధమొనర దాని.
విరుగబడి నడవఁ గూడదు – పరులనడక లెన్ని తప్పుపట్టఁ జనదు.
విహీన భాగ్య దుర్మృతులకు – పరమతీర్థసేవ పడయనగునె?
వీఱిడివైన మానిసికి వెండి వివేకము గల్గనేర్చునే?
వీరు నమ్మంగఁదగుదురు వీరు నమ్మఁ – దగరు నాకన వలవదు.
వీర్యం బడెంతున్న విజ్ఞవీఁగఁ వద్దు
తప మెంతయున్న క్రోధంబు వలదు.
వృథాన్యార్థం
గము గావించెడువార లెవ్వరొ యెఱుంగన్ శక్యమే యేరికిన్?
వెలకాంత లెందఱైనను – గులకాంతకు సాటిరారు గువ్వలచెన్నా!
వెలయాలి వలనఁ గూరిమి – కలుగదు మఱి కలిగెనేని కడతేఱదుగా.

వెలయాలు లజ్జచేఁ జెడు - నిలఁ బాఱుఁడు చెడు దురాశ.
వెలివిద్య లెన్నియైనను - కులవిద్యకు సాటిరావు గువ్వలచెన్నా !
వెళ్ళి వచ్చునాఁడు మళ్ళిపోయెడువాఁడు
వెంటరాదు ధనము విడువ దాశ.
వేగరించక నీవ భావించుకొనుము
కల్లబిజములు క్రమముగాఁ గానవచ్చు.
వేదశాస్త్రములను విరివిగా దా నేర్చి-వాదమాడువాఁడు వట్టివాఁడు.
వేముఁ బాలు బోసి ప్రేమతోఁ బెంచిన - చేఁదు విరిగి తీఁపు చెందఁ బోదు.
వేయిజన్మలు దపము సల్పిన దురూహ్య
మంబుజాతేక్షణల హృదయ ప్రవృత్తి.
వేషధారి నెపుడు విశ్వసింపఁగరాదు - వేషమెంతో దోషవిధముగ దె?
వ్రాఁతకంటె హెచ్చు వరమీదు దైవంబు

128 విద్యార్థి కల్పతరువు

వెలయాలు లజ్జచేఁ జెడు - నిలఁ బాఱుఁడు చెడు దురాశ.
వెలివిద్య లెన్నియైనను - కులవిద్యకు సాటిరావు గువ్వలచెన్నా !
వెళ్ళి వచ్చునాఁడు మళ్ళిపోయెడువాఁడు
వెంటరాదు ధనము విడువ దాశ.
వేగరించక నీవ భావించుకొనుము
కల్లబిజములు క్రమముగాఁ గానవచ్చు.
వేదశాస్త్రములను విరివిగా దా నేర్చి-వాదమాడువాఁడు వట్టివాఁడు.
వేముఁ బాలు బోసి ప్రేమతోఁ బెంచిన - చేఁదు విరిగి తీఁపు చెందఁ బోదు.
వేయిజన్మలు దపము సల్పిన దురూహ్య
మంబుజాతేక్షణల హృదయ ప్రవృత్తి.
వేషధారి నెపుడు విశ్వసింపఁగరాదు - వేషమెంతో దోషవిధముగ దె?

శ్రీవైష్ణవుఁడు ముడ్డిఁ జెఱువులోఁ గడిగిన
నదియు సదాచార మనఁగఁ దగునె ?

షండునకు లేఁతప్రాయంపు సకియభంగి
దుష్టునకు సజ్జనుండు హితుండు గాఁడు.

సంతత ధర్మవిహీను – న్వింతగ సోదరుఁడుగూడ వీడుం గాదే !

సంతసమున నగుఁ దిర్య – గ్జంతువులుమగూడఁ దోడు సన్మార్గునకున్.

సంతుష్టుఁడు నగువానికి – సంతత మెల్లదిశలు సుఖసంతతి మయముల్.

సంధ్యవే-ళల శయనించువానిఁ గమలాపతినేన్ సిరి వాసిపోవదే !

సంధ్యవార్చంగవలయు నిచ్చలును నిష్ఠ
నర్ఘ్యమీఁదగు నర్కోదయంబునపుడు.

సంకదలు గల్గుతఱి మహాజనుల హృదయ
మభినవోత్పల కోమలం బగుచు వెలయు.

సకల కర్మచయము నొక్కదెస నిడుము–పాడి దప్పకునికి యొక్కదిక్కు.

సకల గుణాఢ్యుఁడౌ సుతుఁడు చాలు నొకండె గుణాల్పులైన పు
త్రకు లిఁక నూర్వు రేల ?

సజ్జనులచేతి చావైన సౌఖ్యమిచ్చు.

సజ్జనుల గాంచినంతనె సారె సారె
దుర్జనుఁ డకారణంబుగ దూఱుచుండు.

సతి యొనర్చుదుడుకు పతి కవశ్యము వచ్చు
పతి యొనర్చు మంచి సతికి సగము.

సతిలేని గృహమేల సౌఖ్యంబులేల ! సతిలేని సుతులేల సంపదలేల ?

సతి విముక్తయయిన పతికిఁ బునర్దార
సంగ్రహమ్ముసేఁత శాస్త్రమతము.

సతినిజూచి చూచి సౌఖ్యంబు గోరుచు – గతులుగానలేరు కర్ము లెందు.

సత్పురుష చిత్తము నొచ్చిన రిత్త వోవునే ?

సత్పురుషు లుద్ధతులుగారు సంపదలను
ఘటు పరోపకారులకు స్వభావ మిదియ.
సత్యంబు గలచోట సకలసుఖ శుభములు
సేమంబు గలచోట సిరులు నిలుచు.

సప్తసంతానములలోఁ బ్రభేస్తిగాంచి
ఖలము గాకుండునది ధాత్రిఁ గృతియసూవె!
సభలలోపల నవ్వినయెడ – సభవా ర్నిరసింతు రెట్టిజనున్.
సమయమునన్ స్ఫురించుటకుఁ జాలని విద్య నిరర్థకంబె కా.
సరవి జారబుద్ధి జరిగినయంత నే – హరియు పృథ్విచేత నలసుఁడగును.
సరసఁజేరి నిన్ను సంస్తవ మొనరించు – వారలెల్ల సఖులు గారు నీకు.
సరసము విరసముకొఱకే
పరిపూర్ణసుఖంబు లధికబాధలకొఱకే.
సరసుని రసజ్ఞతావృత్తి సరసుఁడెఱుఁగు
గాని మొఱకుఁ డెఱుంగడు గణనసేయ.
సరసులు గానివారియెడఁ జాలఁ గవిత్వ రసప్రసంగముల్
నెఱపుట కంతశోభమె.
సర్వగుణభూషణ మెన్నఁగ శీలమే సుమీ.
సర్వజన సమ్మతుండగు గర్వముడిగి.
సర్వ తీర్థాభిగమనంబు సర్వవేద
సమధిగమము సత్యంబుతో సరియుఁ గావు.
సర్వతీర్థాంబువులకంటె సమధికంబు
పావనంబైన జనయిత్రిపాదజలము.
సర్వభూతంబులందును సమత మేలు
కరుణ చేపట్టవలయును గాదు హింస.
సర్వము తానని తెలిసిన – గీర్వాణికిఁగాక ముక్తి గెలువఁగఁ దరమా?

సాధనంబు లేక సమకూర దెప్పుడు – బోధలేని విద్య పొంద దెపుడు.
సాధనమునఁ గ్రమశిక్ష సలుపునెడల
మందమతియెన జ్ఞానసంపన్నుఁడగును.
సాధనమునఁ బనులు సమకూరు ధరలోన.
సాధుజనముల గుణ మొక సమయమందు
ఘనపరీక్షల కోర్చి విఖ్యాతి గాంచు.
సాధుజనుల చెలిమి చెలింపఁగా రాదు
ప్రకృతి విడక కాని పరము లేదు.
సాధుజనులయొక్క సాంగత్యముల చేత
మూఢజనుఁడు మొనయు ముక్తి వేమ!
సాధుసజ్జనులతో జగడమాడిన గీడు – కవులతో వైరంబుగాంచఁ గీడు.
సాధురక్షణంబు సజ్జనులకు నెన్న – భూషణంబుగాదె భూవరేంద్ర!
సారమేయంబుట్టి చేరుఁ ద్రెంపుగాని – పడకుండఁ బట్టునే పాలకుండ?
సారాసారములెఱుఁగని – బేరజులకు బుద్ధిసెప్ప బెద్దల వశమా?
సాలగ్రామఖనిం జనించునె కదా జాత్యల్ప పాషాణముల్!
సిద్ధించును మనుజునకును – శ్రద్ధావంతునకు విభవ సంపత్సిద్ధుల్.
సిరి గలుగ సుఖము గలుగును
సిరి సంపదలున్న సుఖము చింత్యము భువిలో.
సిరిపోయిన సమయంబున – ధరలో నెవ్వారు వానిఁదలఁపరు సుమ్మీ!
సిరిదావచ్చిన వచ్చును – సరగున నది నారికేళసలిలము భంగిన్.
సిరులు నిలుకడలని నమ్మి చెనటు లురక
చెడుదు రెన్నడు ధర్మంబు చేయలేక.
సుతు లనార్యులైన శతమునకంటె ను
న్నత గుణాఢ్యుఁ డొక్క సుతుఁడె మేలు.
సుతులు లేనట్టివారికి గతులు గలవె!
సుని-శ్చలభక్తి న్భజియించువారి కిడఁడే సంపద్విశేషోన్నతుల్.

సూనముకంటె మెత్తనిదిసూ ననబోడుల చిత్తమెత్తఱిన్.

సైన్యంబు చెదరిన సైన్యనాథుని తప్పు
కూతురు చెడుగైన మాత తప్పు.

సోమయాజిసుతుండు తనకంబుఁ జంపిన
నది న్యాయపద్ధతి యనఁగఁదగునె?

సౌమ్యాకృతులు గానివారల – వాకులు శిక్షలు నుపద్రవంబులు కావే?

స్తుతికి సంతోష మొందును సుగుణశాలి
అర్థమునకు ప్రమోదించు పదమునఁ దొందదు.

స్త్రీయంత్రము

స్థిర నెవ్వాఁడు సృజించెఁ బూరుషగళోద్బంధ క్రియాపాశమున్.

స్త్రీలయెడ వాసులాడకు – బాలురతోఁజెలిమిచేసి భాషింపకుమీ.

స్వర్గాధిపత్యంబు సంభవించినయేని
బహు రాజ్య కాంక్ష యెప్పటికిఁ జనదు.

స్వానుభూతిలేక శాస్త్రవాసనలచే – సంశయంబు చెడదు సాధకులకు

స్వార్జితము సుఖము నిడు పూ
ర్వార్జిత చిత్తంబు గొంతవఱకు సుఖంబౌ.

హతవిధికృత్య మెవ్వనికైన జగంబున దాటవచ్చునే?

హరి నుతింపక స్త్రీలోలుఁడైనవాఁడు
నరకవాసుం డగుచునుండు ననవరతము.

హరిహరవిధు లెన్న నాత్మలో నుండంగ
తీర్థములకుఁ బోవ దేబెతనము.

హానిగలుగఁబోదు హరిమదినెంచెడు
వానికబ్బువరము వసుధయందు.

హింసలన్ని మాని హితుఁడై జనుండు సం
సారి యైన ముక్తిఁ జేరవచ్చు.

హీనకృత్యమందు నెఱుఁగక జొచ్చిన
తెలిసినపుడె విడచి తొలఁగవలయు.

హీనజాతివాని నిలుఁ జేరనిచ్చెనా – హానివచ్చు నెంతవానికైన.

హీనుఁ డెన్నివిద్య లీల నభ్యసించిన
ఘనుఁడు గాఁడు హీనజనుఁడె గాని.

హృదయమందు శివుఁడు కుదురుగ నుండంగ
శిలకు మ్రొక్కనేల జీవులార.

హృదయ మెటులుండునో లోకమెల్ల నటులె – కావఁబడుచుండు.

హేమంబు గూడఁబెట్టన – భూమీశుల పాలఁజేరు గదరా సుమతీ!

నీతులు - ఉపదేశాలు

అంకితభావంతో ఆచరించేవాడు ఆదర్శపురుషుడు.
అంతఃకరణాన్ని శుద్ధిచేయలేనివిద్య అవిద్య.
అంతరంగమందు అపరాధాలుచేస్తూ దుష్టుడు మంచివాడిలాగే నటిస్తాడు.
అంతా మనమేలుకే జరిగిందని నమ్మాలి.
అందటిని నీవలెనే చూడడం నేర్చుకో.
అందఱిమానవుల్లోను రక్తమాంసాల తరతమ భేదాలేగాని ఆత్మవస్తువులో ఏభేదం కానరాదు.
అంధురాలికి నిలువుటద్దం - మూఁచకమ్మకు పైటకండువా దండుగ.
అంబట్లోకి ఉప్పులేదని యేడ్చేవాడు పిండివంటలు కోరడు.
అకలుషమైన ఆనందామృతం మనుష్యమాత్రునకు దొరకదు.
అకాలభోజనం అమితభోజనం అపాయకారణాలు.
అక్క-అంటేదవని అర్థం - కులముద్ధరింపని కొడుకు వ్యర్థం.
అక్క-అలేనివేళ పలికినసీతులు అపహాస్యానికే.
అక్కఱమాలిన ఆకాశపంచాంగం అకారణవాగ్వాదం విడచిపెట్టు.
అక్రమాలుచేసి గడించినసొమ్ముకన్న ధర్మాచరణవల్లకల్గిన లేమి మేలు
అక్షరజ్ఞానంలేని ఆడంబరం, ఘటాటోపం అపహాస్యానికే.
అణకువలేని ఆలు - వినయంలేని విద్య అవర్ణశాలు.
అడవిలోఉన్నా - ఇంట్లో ఉన్నా - పొందేలాభం పొందుతాడు.
అడుగదగ్గవాళ్ళను అడుగక బడుగులనడిగినా దండుగే.
అతిగా చనువిస్తే అలుబిడ్డలుకూడా చులకనచేస్తారు.
అతిథి, బాలుడు, అతివ, అధిపుడు, అల్లుడు గృహస్థుని కలిమిలేములు తెలిసినోరు.
అతిదర్పంవల్ల రావణుడు, అభిమానంవల్ల కౌరవులు నశించారు.

అతినిద్ర, అతిభుక్తి అలసుల లక్షణాలు.
అతిపరిచయం అవజ్ఞతను, అనాదరాన్ని కలిగిస్తుంది.
అతిప్రలాపం అజ్ఞానంవలన వచ్చే అపచారం.
అతిమూర్ఖుణ్ణి అదలించవద్దు – వాడికోపమే వాణ్ణి చెఱుస్తుంది.
అతిలోభంతో సద్బుద్ధి – అభిమానంతో భక్తి నశిస్తుంది.
అత్తమామలకు, పెనిమిటికి సేవలుచేసేది ఉత్తమురాలు.
అత్తవారిలేమి అల్లుడికి – కంటిబాధ దోమకు తెలియదు.
అత్యంత రక్తవస్త్రం, నీలవస్త్రం కట్టరాదు.
అత్యంత సన్నిహితమైన నీ విధుల నెన్నడు వీడబోకు.
అత్యాశ పెరిగినవానికి మునుపున్నదికూడ నశిస్తుంది.
అదను వచ్చినపుడుమాత్రమే శత్రువుపై పగతీర్చుకోవాలి.
అదృష్టంమీద ఆధారపడుతూ పౌరుషం చూపనివాడు అవివేకి.
అధముని ఆలింకంటె బలవంతుని బానిస మేలు.
అధముని మొఱ్ఱయినా ఆలకించడం రాజనీతి.
అధముని యాచించి పొందడంకన్న ఉత్తముడనిచే లేదనిపించుకోవడం మేలు.
అధర్మమూర్ధం చిత్తానికి పగతునికంటె అపాయకరం.
అధికంగా తినేవాణ్ణి – నిష్ఠురవాక్యాలు పలికేవాణ్ణి లక్ష్మి వీడుతుంది.
అనవసరమైన చర్చ అభిప్రాయ భేదాలకు దారి తీస్తుంది.
అనాలోచితంగా నోటికి వచ్చినట్లల్ల వాగకు.
అనిత్యాలైన ప్రాపంచిక విషయాలకోసం కాక దైవసాక్షాత్కారం కోసం ఆరాటపడు.
అనుభవానికిసాటి గురువు – విద్యకుసాటి విత్తము లేదు.
అనుభవించినకొద్ది భోగాభిలాష అతిశయిస్తుందికాని అణగదు.
అనుకోని! వాళ్లయిష్టం వచ్చినట్లు అనుకోని! – నాపనే నాకు ముఖ్యం.
అన్నం పరబ్రహ్మ – రసం విష్ణువు – భోక్త మహేశ్వరుడు.
అన్నాతుములకు రుచి – కాయాతులకు సిగ్గు ఉండదు.
అన్ని తెలిసి అల్పజ్ఞుడ ననేవాడే అనుభవశాలి.

అన్ని తెలుసునని విఱ్ఱవీగేవానికి అవమానం తప్పదు.
అన్నిపనులు కట్టిపెట్టి సాయంకాలము దేవుని ధ్యానించు.
అన్యాయపుసొత్తు పదేండ్లకంటె నిలువదు - నిలచినా పదునొకండవ ఏట సమూలంగా నశిస్తుంది.
అపకారికైనా కీడుచేయకు, మేలు చేసి పంపు.
అపకీర్తిపాలైన కొడుకు పుట్టినా గిట్టినా ఒక్కటే.
అపవిత్రుల అన్నంకంటె అడవిలో బలుసాకైనా మేలే.
అప్పు చేయనివారు - తప్పు చేయనివారు ధన్యాత్ములు.
అప్పుతీర్చేవానికి ఎగబెట్టేవానికి పత్రంతో నిమిత్తంలేదు.
అప్పును - నిప్పును మిగుల్చకు.
అప్పులేని నరుఁడు - పిప్పిలేని పగడం ఉండదు.
అప్రయోజకునికి అధికారం ఇచ్చినా వాసికెక్కలేడు.
అప్రియమైన సత్యం అసత్యంకంటె అనర్థదాయకం.
అభాగ్యు డెటకేగినా అపనిందలు, ఆపదలు అనుసరిస్తాయి.
అభివృద్ధి కోరుకునే ప్రతీవ్యక్తి తనకు దానొక లక్ష్యం ఆదర్శం రూపొందించుకొని సాధనకై కృషిచేయాలి.
అభిషేక ప్రియుఁడు శివుఁడు - అలంకార ప్రియుఁడు విష్ణువు.
అభ్యంగనం పక్షానికి రెండుమార్లు-స్నానం దినానికి రెండుమార్లు.
అమంగళకరమైన అశ్లీలం ఆత్మగౌరవాన్ని చెఱుస్తుంది.
~~అమ్మమాట జగదంబ ఆజ్ఞగా తలంచుకో.~~
అమూల్యమైన కాలం వ్యయం చేయడ
మంటే ఆయువును నష్టపఱచుకోవడమన్న మాట.
అయినపనికి అంగలార్చడం అల్పబుద్ధుల లక్షణం.
అయోగ్యుని ఆశ్రయించడం అనర్థాలకోసమే.
అరూపియైన దేవుఁడు భక్తులకోసం సరూపిగా అవతరిస్తాడు.
అర్థం లేనివాఁడు వ్యర్థుఁడు - జ్ఞానం లేనివాఁడు జంతువు.
అర్థం తెలియని చదువు - గాడిద మోసే చందనపు మూటలాంటిది.
అర్థం లేకున్నా లోకంలో - ధీరునకు మాన్యత కొఱవడదు.

అర్థం గడించినకొద్దీ అల్పుడు అతిలోభి కొతూంటాడు.
అర్థం సకలపురుషార్థాల సాధనం.
అర్థనాశం, మనస్తాపం, వంచన వెల్లడించుకోకు.
అర్థహీనునకు నిరంతరం ఖేదం, బుద్ధిహీనత, కార్యనాశం ప్రాప్తిస్తాయి.
అర్థికి సౌఖ్యం - ఆశకు ముదివు కానరాదు.
అలసుని తలపులు కలగా పులగంగా ఉంటాయి.
అల్పవిద్య, అల్పధనం అధికగర్వానికి కారణాలు.
అల్పవిద్యావంతులకు ఆడంబరం, అహంభావం జాస్తి.
అల్పసారంగల అధికప్రసంగం అజ్ఞుల లక్షణం.
అల్పసుఖాలు ఆశించినా అధికదుఃఖాలు అనుభవించవలసి వస్తుంది.
అల్పునిజేరి యాచించడంకంటె
చిచ్చులో ఉడికి శరీరం విడువడం మేలు.
అల్పుల చేజిక్కిన గొప్పనాళ్లు నగుబాటు వర్ణనాతీతం.
అల్పులతోనైనా, అధికులతోనైనా చెలిమి చేటు తెస్తుంది.
అవయవాల బిగి సడలినా, తల నెరిసినా,
పండ్లూడినా, కళ్ళు చేతికివచ్చినా ఆశ వీడదు.
అవసరంలో ఇవ్వబడ్డది అల్పమైనా ఘనమే.
అవివేకం ఆపదలకు - వివేకం సంపదలకు మూలం.
అవివేకితోడి విహితంకంటె వివేకితోడి విరోధం మేలు.
అశక్యం శక్యం కాబోదు - శక్యం అశక్యం కాబోదు.
అసభ్యవచనాలు - కామప్రసంగాలు కట్టిపెట్టు.
అసమగ్రంగా పరిశీలించి నిర్ణయిస్తే ప్రమాదము తప్పదు.
అసంతృప్తికంటె దుఃఖం - సంతృప్తికంటె సుఖం లేదు.
అస్తమానం ద్రవ్యం గడిద్దామనేతృష్ణ విడచి సుఖించు.
అసాధులను ఆదరిస్తే అపాయం కోరుకున్నట్లే.
అసూయాపరుని డెందమున ద్వేషము,
క్రౌర్యము నివసించి విశ్రాంతిలేకుండా చేస్తాయి.
అహంకారం ఉన్నంతవఱకు ఆత్మజ్ఞానం లభించదు.

అహంకారం విడచి హరిని భజిస్తే ఆత్మానందం లభిస్తుంది.
అహంభావం ఆత్మనాశానికి,
నిరాడంబరం నిత్యానందానికి కారణం.
అవస్థయే పూజింపబడుతుంది కాని శరీర మెన్నటికి కాదు.
ఆచరణలేని వ్యర్థ ప్రసంగంవల్ల లక్ష్యసిద్ధి కాబోదు.
ఆచారం లేనివాణ్ణి వేదాలైనా పవిత్రుని చేయలేవు.
ఆడి తప్పకు – ఇచ్చి చెప్పకు.
ఆడుది బొంకితే గోడలాగు –
మగవాడు బొంకితే తడికెలాగు ఉంటుంది.
ఆడువాండ్ర అర్థానికి ఆశించేవాడు అధముడు.
ఆతతాయి తన అధర్మంచేతనే చంపబడతాడు –
హింసకుడు నిమిత్తమాత్రుడే.
ఆత్మకు చావు లేదు – మార్పు లేదు.
ఆత్మకు నాశం లేదు – శరీరానికి స్థైర్యం లేదు.
ఆత్మగౌరవం లేనివాడు బ్రతికినా చచ్చినా ఒక్కటే.
ఆత్మగౌరవాన్ని చెఱచే అడకువ అడకువ కాదు.
ఆత్మగౌరవానికి భంగం కలిగేటప్పుడు ధైర్యంకన్న మానరక్షణమే మేలు.
ఆత్మనాశకము, నరకద్వారము అయిన క్రోధము వర్జించు.
ఆత్మప్రబోధము కలుగనిదే భగవంతుని తెలిసికోలేవు.
ఆత్మయందు సమస్తభూతములను దర్శించుటే ఆత్మానుభూతి.
బ్రహ్మానుభూతి.
ఆత్మవికాసానికి వివేక వైరాగ్యాలే ముఖ్యసాధనాలు.
ఆత్మశుద్ధిలేని ఆచారం – భాండశుద్ధిలేని పాకంలాంటిది.
ఆత్మస్తుతి, పరనింద ఆర్యసమ్మతం కాదు.
ఆత్మ పరమాత్మ, దేహం ఈపూట ఉండి రేపు పోయేది.
ఆదాయం ఎఱుగక అప్పు చేయడం ముప్పుకోసమే.
ఆదాయం కన్న అధికవ్యయం అప్రాజ్ఞతను చాటుతుంది.

ఆదర్శాలకోసం పాటుపడే జీవితాలే నిజమైన జీవితాలు.
ఆదాయం లేకుండా తినడం చుదలుపెడితే బంగరు
కొండలైనా తరిగిపోతాయి.
ఆధ్యాత్మిక గనచర్యలో వ్యాపకొన్న అనాటివోవాలు చూచుకొని
పెళ్ళాత్తాపపడు.
ఆపత్కాలంలో అడ్డుపడడం అగ్నిజనుల స్వభావం.
ఆపద మొక్కులు - సంపద మరుపులు లోకానికి రివాజు
ఆపద రానంతవరకే భయం వచ్చాక ధైర్యంతో ఎదుర్కోవాలి.
ఆపదలందు ఖేదం -- సంపదలందు మోదం అల్పుల లక్షణం.
ఆపదకు ప్రతిక్రియలు ముందుగనే ఆలోచించుకో.
ఆపదలందు చిక్కుకొన్న దోగ్ధ్యమిత్రునికి సాయపడు.
ఆపదలో సానుభూతి చూపడం మానవత్వం,
దాన్ని నివారించడం దైవత్వం.
అపాత్రదానం - ఉప్లోదక స్నానం నిష్ఫలం.
అభయదానానికి అన్నిదానాలు తీసికట్టే.
ఆబ్దికమునాటిరాత్రి తినే చవటలు ఉపవాసాలు చేస్తారా?
ఆయముమించి వ్యయముచేయకు, తలకుమించిన మాటలాడకు.
ఆయువు ఇచ్చినదేవుడు అన్నం ఇవ్వకపోవడు.
ఆయువు గట్టిగావుంటే మృత్యువు వాతజొచ్చినా మరలిరావచ్చు.
ఆయువుంటే త్రాచుపాము కఱచినా బాధింపదు.
ఆయుష్కాముడు తూర్పుముఖంగాను,
కీర్తికాముడు దక్షిణాభిముఖంగాను భుజించాలి.
ఆరోగ్యమే సౌభాగ్యం - తృప్తియే ఐశ్వర్యం.
ఆరోగ్యకాముడు సూర్యదేవుని,
సంపత్కాముడు అగ్నిదేవుని ఆరాధించాలి.
ఆర్జించినదానిలో అంతో ఇంతో కూడబెట్టుతూ ఉండు.
ఆలసించి ఇవ్వడంకన్న లేదని వెంటనే చెప్పడం నేర్పు.
ఆలస్యంగా భుజిస్తే అమృతంకూడా విషమౌతుంది.

ఆలికి చనువిస్తే తక్కువజాతిదైనా తేలిక చేస్తుంది.
ఆలిసలహాల ననుసరించేవానికి ఆపదలు తప్పవు.
ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాక
అనుకున్నప్రకారం జరుపవలసినదే.
ఆశకు వశులైనవారు అందఱికి దాసులే.
ఆశను తృప్తిచేత, మోహాన్ని సరళత్వంచేత జయించు.
ఆశను మించినవ్యాధి – దయను మించిన ధర్మము లేదు.
ఆశ ఎవ్వనికి దాసియౌనో వానికి లోకమంతా లొక్కే.
ఆశపెట్టుకొని బాధపడకు దొరికినదానితో తృప్తిపడడం నేర్చుకో.
ఆశపోవనివాడు కావిబట్టలు కట్టినా సన్న్యాసి కాడు.
ఆస్తరణ, దిండు లేని ఇఱుకుపక్కపై పరుండవద్దు.
ఆహారం తీసికొన్న జాములోపున స్నానం చేయరాదు.
ఆహారంలోను – వ్యవహారంలోను మొగమోటము పనికిరాదు.
ఆపదలకు అడ్డుపడినవాడే నిజమైన మిత్రుడు.
ఇంటిగుట్టు రట్టుచేసికోవడం కొంపకు చేటు.
ఇంటిదొంగను ఈశ్వరుడైనా పట్టలేడు.
ఇంటినిబట్టి ఇల్లాలి శుభవృత్తిని తెలిసికోవచ్చు.
ఇంటి ముంగిలివాకిట ఒంటిగా నిద్రించడం ప్రమాదహేతువు.
ఇందుపగంధం కలిపితేమాత్రం నదీజలాలు తేటపడతాయా?
ఇంద్రియాలను అరికట్టలేనివాడు పతితుడౌతాడు.
ఇంద్రియాలు బుసకొట్టినపుడు వివేకమనే శస్త్రాన్ని ఎత్తు.
ఇచ్చి పుచ్చుకోవడం – పలికి బొంకడంకంటే వేఱేపాపం లేదు.
ఇతరమతాల నెన్నడూ ద్వేషించవద్దు – అనుసరించవద్దు.
ఇతరులతప్పు లెంచేముందు నీతప్పులు సవరించుకో.
ఇతరులకు పెట్టక ఒంటిగా మధురపదార్థాలు తినవద్దు.
ఇతరులను జయించేవానికన్న తన్నుతాను జయించుకొనేవాడు
మహాశూరుడు.
ఇతరులు చేసే గారవసత్కారాలు విషంగా భావించు.

ఇతరులు శిరస్సు వంచేతాత్పున నీవును శిరస్సు వంచు.
ఇతరు లెట్లు నడచుకోవాలని నీవుకోరితే ముందుగా నీవట్లు నడచుకో.
ఇద్దఱు మాట్లాడేచోట చేరకు.
ఇల్లుకదలితే అలసిపోయే మూలుగుబోతు తీర్థయాత్రలు చేస్తాడా?
ఇవ్వలేకపోయినా ఇచ్చేవానిని చూపు.
ఇనుము విరిగితే అతుకవచ్చునుగాని మనస్సు విరిగితే మఱి అతుకదు.
ఇహపరాలకు పనికిరాని పని ఎన్నడు చేయవద్దు.
ఇహమున సద్వర్తనము గలవానికి పరమున జ్ఞానాధిక్యం లభిస్తుంది.
ఇహమే సాధించలేనివాడు పరం సాధించగలడా?
ఈ జగత్తుకే కాదు సకలధర్మాలకు ధనమే మూలం.
ఈర్ష్యాళుని చిత్తం చేదు, నాలుక విషం (గక్కుతూంటుంది.
ఈర్ష్యాళువు క్రుళ్లుచు, గుములుచు, కంటఁ దడి పెటుచుండును.
ఈతకు మించిన లోతు - చావుకు మించిన కీడు లేదు.
ఈ చేత చేసినది ఆ చేత అనుభవింపవలసి వస్తుంది.
ఈతచెట్టు క్రింద పాలు త్రాగినా కల్లేఅంటారు.
ఈ ప్రపంచంలో వస్తువులన్నీ నశించేవే. నాశంలేని వస్తువుకై యత్నించు.
ఈ ప్రపంచంలోకి ఒంటిగా వచ్చావు, ఒంటిగానే వెడతావు, కనుక నీవృద్ధి నీవు చూచుకో.
ఈ లోకంలో ధనికుల కంతా చుట్టాలే - పేదల కొక్కడూ లేడు.
ఈశ్వరభక్తి అనే అమృతం (గోలిన భక్తుడు త్రాగుబోతువంటి వాడు గనుకనే ప్రజలమర్యాద నెరుగక తిరుగును.
ఈశ్వర విలాసాలు సముద్రతరంగాలు ఊహాతీతాలు.
ఈశ్వరశక్తి అపరిమితము - జ్ఞానము అనంతము.
ఈగకు శిరము - తేలుకు కొండెము - ఖలునకు శరీరం విషసానాలు.
ఉచితజ్ఞత లేని మంచితనం ఉపయోగానికి రాదు.
ఉత్తమమైన కులవిద్య కుటుంబయాత్రకు జీవగఱ్ఱ.
ఉత్తమమైన స్వార్జితం చిరాయువును ప్రసాదిస్తుంది.

ఉత్తములను నిందిస్తే తన్ను నిందించుకొన్నట్లే.
ఉత్తముల మైత్రికి గవ్వ చాలు లండన్న.
ఉత్తమ లు మానాన్ని, అధములు ధనాన్ని కోరుతారు.
ఉత్సాహాన్ని, ధైర్యాన్ని చెదరగొట్టే పిరికి ఊహలు మనస్సున చొరనీయకు.
ఉదకంలో ఉమియడం - మలమూత్రాలు విడువడం ఉపేక్షింపరాని నేరాలు.
ఉదరంకోసం పనులను కోరినవాడొక్కడే ఉత్తముడు.
ఉత్తమునితో గలసి తిరుగు. లేదా ఒంటరివై తిరుగు. అంతేగాని అల్పునితో మాత్రం మైత్రి చేయకు.
ఉత్తరీయం కట్టడం - కట్టుబట్ట పైనతాల్చడం దూష్యం.
ఉత్తరీయం లేకుండా గృహస్థు భుజించడం దోషం.
ఉదరంకోసం శరీరం అమ్ముకోవడం నీచం.
ఉదారునకు సాత్తు - సాహసికి ఉసుఱు గడ్డిపోచతో సమానం.
ఉద్యోగం భూరుమలక్షణం - అది లోపించడం అవలక్షణం.
ఉద్యోగికి దూరభూమి - విద్వాంసునకు పరదేశం అనేది లేదు.
ఉన్నంతలో కాలం గడపుకోవాలి కాని విస్తారం పదార్థసంగ్రహం చేయనైతినని విచారింపరాదు.
ఉన్నతాత్ముడు దుర్దైవమునకు దుఃఖింపడు. సుఖాలకు హర్షింపడు.
ఉన్నతి పొందడానికి, అధఃపతనానికి తన బుద్ధే కారణం.
ఉన్నదానితో తృప్తిపడడం నేర్చితే ఉపద్రవమే లేదు.
ఉన్నయూరు, కన్నతల్లి స్వర్గం కన్న మిన్న.
ఉపకారంవల్లనే ఒకరిపై నొకరికి ప్రేమ కల్గుతుంది.
ఉపవాసం ఉదరరోగాలను శమింప జేస్తూ జఠరాగ్నిని ఉద్దీపింప జేస్తుంది.
ఉపాయం వెదకేవాడు రాగల అపాయంగూడా ఊహించాలి.
ఊరికైనా యింటికైనా మాఱుత్రోవను ప్రవేశింపవద్దు.
ఊరువిడచి పొరుగూరుపోయినా పూనినకర్మ విడువబోదు.

ఊళ్లుదోచుకొని తాతిగుళ్లుకట్టినా ఫలం ఒలికిపోవదు.
ఋణదాతల కీయవలసినబాకీ నిచ్చివేయుము. లేకుంటే తుక్కై
ఇంటికావలి కాయవలసివస్తూంది.
ఋణశేషం, రిపుశేషం, అగ్నిశేషం ప్రాణికి కీడుతెస్తాయి.
ఎంగిలితిండికి ఆపోశనం - మద్యపానానికి మడిబట్ట ఒక్కరూపు.
ఎండకు పిమ్మట చలి - మేలుకు పిమ్మట కీడు తప్పవు.
ఎండమావులు నీళ్లు కావు - ముండకొడుకు కొడుకు కాడు.
ఎంత ఉపదేశించినా పుట్టెకు బుట్టినబుద్ధి ఖడకలతో పోకాని పోదు.
ఎంతటి కఠినపదార్థాలనైనా దంతాలు పటపటలాడిస్తూ తినవద్దు.
ఎంతటి కష్టజీవియైనా మంచికాలం దాపైతే సర్వసుఖాలు
పొందుతాడు.
ఎంతవాఁడైనా తనబలం, ఎదుటిబలం తెలిసి పోరాలి.
ఎంతటి పవిత్రవస్తువైనా సమీపంలోఉంటే దానిగురుత్వం నశిస్తుంది.
ఎంతవారికిగాని దైవమలంఘ్యం. (దైవవిధి దాటరానిది)
ఎంతవారినాశ్రయించినా భాగ్యహీనునకు మేలుకలుగదు.
ఎంతటి క్రోధకారణంకలిగినా చిత్తంలో శాంతి నెలకొల్పుకో.
ఎంతటి కష్టంవచ్చినా - దుష్టుఁ సాయం కోరవద్దు.
ఎంతదొర నాశ్రయించినా ప్రాప్తిసూత్రానికిమించి చిల్లిగవ్వైనా
లభింపదు.
ఎంతమంచివాఁడైనా కొందఱికి చెడ్డవాఁడు కాక తప్పదు.
ఎంతటి మందమతియైనా క్రమశిక్షణచే జ్ఞానిఔతాఁడు.
ఎంత మెఱుగుపెట్టినా ఇత్తడి పుత్తడికాదు - తొత్తు దొరసానికాదు.
ఎంత గొప్ప ఆశ్రయాలు కలిగినా ఫలం కర్మనుబట్టే.
ఎంత నేర్చినవానికైనా సహజగుణాలు వీడిపోవు.
ఎంత విద్యయున్నా - శౌర్యమున్నా అదృష్టంలేక కొఱ్ఱగింజంతైనా
ఫలింపదు.
ఎక్కడదాగినా కాలం దాపైతే లోకం విడువకతప్పదు.
ఎక్కడున్నాడని ఎంచితే ఈశ్వరుఁ డక్కడే ఉంటాడు.

ఎట్టిగుణమైనా విశేషంగా వృద్ధిపొందనిస్తే దుర్గుణపర్యవసాన
మూతుంది.
ఎట్టిపౌరుషముగాని దైవగతి విపరీతమైనప్పుడు పనికిరాదు.
ఎడ్డివానితో నేస్తంచేస్తే మడ్డితనం అబ్బుతుంది.
ఎదుటివారి చిత్తవృత్తి ననుసరించి నడచుకోవడం నేర్చుకో.
ఎత్తుకు పైయెత్తు వివేకి లక్షణం.
ఎత్తుసల్లాలుగల గడపపై ఎన్నడు పరుండ వద్దు.
ఎద్దుకు అడుకులగుచి - గొడ్రాలికి ప్రసవవేదన ఏమాత్రం తెలియుదు
ఎదుటి ఫలానికి ఆశించి చేతిలోనిఫలం పారవేయవద్దు.
ఎదుటివారి అనుభవాలు చూచి జ్ఞానం గడించుకో.
ఎన్నికష్టాలు వచ్చినా శీలమును, ధైర్యమును వీడకు.
ఎన్నిదానాలు, నోములు, యాగాలు చేసినా
శరణాగతరక్షణకు సాటిరావు.
ఎన్నిశాస్త్రాలు చదివినా వివేక వైరాగ్యాలు లేక
ఆత్మవికాసం కలుగదు.
ఎవడు జీవహింస చేయడో వానికి దీర్ఘాయువు లభిస్తుంది.
ఎలాంటి ఘనకార్యాలు చేసినా సమకాలంవారు మెచ్చరు.
ఎవనివల్ల అనేకులు జీవిస్తారో వాని మనుగడ సఫలం సార్థకం.
ఎవరి భోజనపాత్రయందు వారే తినాలి.
ఎవ్వడు ధర్మాన్ని ధ్వంసం చేస్తాడో
అది వాణ్ణి విధిగా నాశనం చేస్తుంది.
ఎవ్వనికి నమ్మిక కలదో వానికి అన్నీ ఉన్నట్లే.
ఎవ్వరికైనా విధి తప్పించుకో వశంకాదు - అనుభవించి తీరవలసిం
వండ్లు పూండ్లు వేడ్చినా చచ్చినవారు తిరిగి రాబోరు.
వేదుమార్లు గాలితలిగిన తడిబట్ట పొడి (మడి) బట్టతో సమానం.
వది ఎవరితో తగు తుందో వారితో బుద్ధిమంతుడు చేస్తాడు.
వే జలమందు మున్గినా
గంగను ధ్యానిస్తే గంగాస్నానఫలం లభిస్తుంది.

వినుఁగు తినివిడచిన వెలగపండులాగఁ సంపద లెట్లో మారిస్తాయి.
ఏ మతాన్నైనా, ఏ వ్యక్తినైనా దూషించడం
దోషం, ద్రోహము కూడా.
ఏలికతో చేసే మేల మెప్పుడో ఒకప్పుడు విషమిస్తుంది.
ఏవాకుఁ జీవకోటికి హితవో అదే సత్యవాక్కు.
ఏవాడ చిలుక ఆ వాడపలుకే పలుకుతుంది.
ఏవ్యక్తినైనా చులకనగా చూడకం,
నీ చులకనతనాన్నే వెల్లడిస్తుంది.
ఒంటిగా అడవిని, పాడుఁడిన యింటిని ప్రవేశించవద్దు.
ఒంటెత్తుతనం విడచి కలిసిపోట్టుతనం నేర్చుకో.
ఒక అబద్ధం సమర్థించుకోడానికి పది అబద్ధాలు పలకాలి.
ఒకడు కడుపుగట్టుకొని దాచిన అర్థం కోఁకొక్కఁకు అనుభవిస్తాఁడు.
ఒకనికి ఆతిథ్య మిచ్చి తినడం వేయి యాగాలవెట్టు.
ఒకనికి కీడు తలపెట్టితే వికే కీడొతుంది.
ఒకరి నోరుగొట్టి భక్షించేవాళ్ళ నోరు దేవుఁడు కొడతాడు.
ఒక్క ఈశ్వరునికొఁఱకే పనిచేయఁడం నిక్కమైన కర్మయోగం.
ఒక గుణహీనునివల్ల కులమంతా చెడిపోతుంది.
ఒరు లేమించేయాలని కోరుతావో, నీవు దానినే చేసి చూపు.
ఓరిమిలేని వేగిరపాటు అంతులేని అపదలకు హేతువు.
ఓర్పుకు మించిన తపస్సు - తృప్తికి మించిన సౌఖ్యము లేదు.
కట్టుబట్టనుబట్టి గట్టి చెప్పేవాడు పట్టి అవివేకి.
కట్టు తప్పి నడువకు - హద్దు మీఱి వాగకు.
కడపమీఁద, సన్నికల్లుమీఁద, చక్కిమీఁద కూర్చుండవద్దు.
కన్నగానికి జూదగాఁడు చెలిమికాఁడు.
కన్యను చేఁపట్టిన వరుఁడు అత్తవారింట ఉండిపోవడం అలుసుతవం
కపటుని నాల్కకు, హృదయమునకు, చేతలకు సంబంధముండదు.
కర్త ఎక్కడికేగినా కర్మఫలం వానిని నీడవలె వెన్నాడుతుంది.

కర్త, కారయిత, ప్రేరకుడు, అనుమోదకుడు పుణ్యపాపాలు సమంగా పంచుకొంటారు.
కర్తవ్య వివేకం లేనివాడు గడ్డం నెరసినా పెద్దకానేరడు.
కర్మచేతనే పుట్టిన జంతువు కర్మచేతనే వృద్ధిల్లి, కర్మమూలంగానే నశిస్తుంది.
కర్మవల్లనే రాగద్వేషాలు, జననమరణాలు కల్గుతాయి.
కర్మననుసరించి బుద్ధి – అభ్యాసాన్ననుసరించి విద్య లభిస్తాయి.
కప్పలలాగు బెక బెక లాడే వాచాలు రున్నచోట సజ్జనులకు మౌనమే శ్రేయం.
కల్లలో నిప్పున్నది. నీలో భగవజ్జ్యోతి ఉన్నది.
కల్లె విఱిది పొయ్యిలో బెట్టినట్లు ఎవ్వరితోనైనా పెడసరంగా మాట్లాడకు.
కటువుమాటలు, కానిమాటలు కడగండ్లు తెచ్చిపెడతాయి.
కడచినదానికై కిళవళపాటు, రానున్నదానికై తహతహపాటు కూడదు.
కడుపు కట్టుకొని కూడబెట్టేవానికి మిగిలేవి కష్టాలే.
కరుణామూర్తి యైన మాతృదేవతయందు పరమాత్మ స్వరూపాన్ని దర్శించి తరించు.
కఱవునాడు చుట్టాల నాశ్రయించడం కాని పని.
కల యథార్థం కాదు – మెఱుపు దీపం కాదు.
కలహం, కండూతి, కల్లు, కామిని సేవించినకొద్ది పెరుగుతాయి.
కలిగిననాటి పరివారంకన్న లేమినాటి చుట్టాలు మేలు.
కలిమిగల లోభికన్న ఈవిగల పేద మేలు.
కలిగినదానితో తనివి నొందని పాపడు – తనివిచెందే రాజు నశిస్తారు.
కలిమిలేని పురుషుడు స్త్రీలాగు, ధనికురాలగు స్త్రీ పురుషుడులాగు చూడబడతారు.
కలిమిలేములు, సుఖదుఃఖాలు, చక్రికేమి క్రమంగా తిరుగుతాయి.
కలిమినాడు కాంత కలుస్తుంది – లేమినాడు ఈసడిస్తుంది.

కలి మెంతున్నా బీదలను దెప్పడం, నిరసించడం కాని పని.
కలిమివేళ మోదాన్ని - లేమివేళ ఖేదాన్ని పొందవద్దు.
కలియుగంలో నామసంకీర్తనకంటె తరుణోపాయం లేదు.
కలువకంటులు కలిమినాడు కాంతులు కామునిగా చూస్తారు.
కవి, మంత్రి, వైద్య, స్వామి, ధనికుడు,
పంటవాడు, మూర్ఖుడు, మర్మజ్ఞుడు అనువారిని దూషింపవద్దు.
కవిత, పనిత కోడివస్తేనే సరసం - లేకుంటే విరసం.
కవులు కానివి - కాంతలు చేయనివి లోకంలో లేవు.
కష్టములందుకూడా క్రూరాత్మునిమనసు కరుగదు.
కష్టాలకు పిమ్మట కలిగే సుఖాలు స్వల్పమైనా అధికానందం ఇస్తుంది.
కష్టాలకు కటకిట పడటం - సుఖాలకు మురిసిపోవడం భీరువు లక్షణం.
కష్టాలకు క్రుంగక, సుఖాలకు పొంగక
ఆశలు, కోరికలు వీడినవాడే స్థిత ప్రజ్ఞుడు.
కష్టాలు దాపైనపుడు పెద్దల బుద్ధులు సైతం పెడదార్లు పడతాయి.
కస్తూరికలిసి మర్దించినా వెల్లుల్లికి కస్తూరిపరిమళం అంటదు.
కస్తూరి కాంతిచే నలుపైనా గంధంచేత మురిపిస్తుంది.
కాంతా కనకాలపై కాంక్ష లేనివాడికి కష్టాలెక్కడివి?
కాకమృగాలు, కాఘరుషుల సెలవులు విడువలేక నశిస్తారు.
కాకి కూతలకు కట్టివేస్లు - కోకిల కూతలకు కేరింతలు.
కాకి కోకిలకాదు - ముండ మగనాలు కాదు.
కాకి నలుపే - కోకిల నలుపే, వసంతరాత్రులలో మాత్రం
కాకి కాకే - కోకిల కోకిలే.
కాకియందు శౌచం - స్త్రీలయందు కామశాంతి కానరాదు.
కాకిరై చిరకాలం మన్నడంకంటె
హంసై ఆఱునెలలు బ్రతకడం మేలు.
కాకులవంటి లోకులుచేసే నిందాస్తుతులను లెక్కచేయకు.
కానికష్టాలు వచ్చినా శీలం మాత్రం విడువకు.
కాని పోని వాదాలలో కాలుపెడితే కడగండ్లు తప్పవు.

కానివానితో కలసితిరిగితే లేనిపోని నిందలు వస్తాయి.
కానున్నది కాకమానదు - కానిది కానేకాదు.
కామంతో కాంతల కాలిగోరు చూచినా వ్యభిచరించినట్లే.
కామ క్రోధ లోభాలను, మానావ మానాలను వదలిపెట్టు.
కామి కానివాడు కవి గాడు మోక్షకామి గాడు.
కామినులకు సంతుష్టి - కాముకులకు వావివరుసలు సున్న.
కామినులు ఒకనితో మాట్లాడుతూ, వేఱొక్కని చూస్తూ
మఱొక్కని గూర్చి తలుస్తూంటారు.
కారణంలేకుండా గౌరవించేవాణ్ణి అనుమానించు.
కారణంలేకుండా కయ్యానికి దిగేవాడు కాపురుషులు.
కారణంలేని నవ్వు అపహాలకు దారితీస్తుంది.
కార్యసిద్ధికై ఏతాములాగు వంగడం, తగ్గడం నేర్చుకో.
కార్యాలపట్ల పట్టుదల లేనివారికి శ్రేయస్సు లభింపదు.
కాలం దాపైనవాణ్ణి కాలాంతకుడైనా కాపాడలేడు.
కాలం వమ్ముచేయకు - దానికన్న విలువైనవస్తు వీలోకంలో లేదు.
కాలం సమీపించనివాడు వేయిబాణాలు గ్రుచ్చుకొన్నా జీవిస్తాడు.
కాలధర్మాలు, దేహధర్మాలు కలకాలం ఉండేవికావు.
కాలిన బట్ట, కుట్టిన బట్ట, ముఱికిబట్ట కట్టవద్దు.
కాలు జారితే తీసికోవచ్చు - నోరు జారితే సద్దుకోరాదు.
కీడు తలఁచిన కీడే మూడుతుంది.
కీడు మఱువవలెను కాని మేలెన్నఁడు మఱువరాదు.
కీడో మేలో ఏకాలమందు ఏది రావలెనో అది రాకమానదు.
కీర్తి విద్యలో గడించడంలో వ్యసనం కలిగియుండు.
కుక్కతోక వంకరలు, ఏటివంకలు తీర్చరానివి.
కుక్కను అందలమ్మీద కూర్చోపెడితే ఎంగిలాకులకోసం
దిగనురుకుతుంది.
కుక్కను గద్దెపై ఎక్కించినా చూపు కళ్ళలమ్మీదనే.
కుడిచే ఇంటికి చేటుతోచే కొడుకు త్వరలో వళిస్తాడు.

కుపుత్రులు నూర్గుఱికన్న సుపుత్రుఁడు ఒక్కఁడైనా మేలే.
కులం కన్న గుణం - మాట కన్న మనస్సు మిన్న.
కులం, శీలం తెలియక క్రొత్తవారితో చెలిమి చేయబోకు.
కులగోత్రాలు చూచుకొని గర్వింపకు - ఎదుటివారిని చులకనచేయకు.
కులపరీక్షకన్న గుణపరీక్ష చేయడం తెలివి.
కులమత భేదాలు కుచ్చితులకే గాని దేవునకు గాదు.
కుల మెఱుఁగని చుట్టరికం - స్థల మెఱుఁగని వాసం పనికిరాదు.
కులహీనుని కూర్చోనిస్తే కూటికుండలకు కామం దౌతాఁడు.
కూత కూసినంతమాత్రమున కోడి కోయిల కాదు.
కులానికి నిందతెచ్చేకొడుకు పుట్టకున్నా గిట్టినా ఒక్కటే.
కులానికి కీర్తి తెచ్చేవాఁడు కొడుకు.
కృషివలన కఱవుగాని - జపంవలన పాపంగాని లేదు.
కేవలం బహిశ్శుద్ధికై పాటుపడేవాఁడు తోమబడ్డ కల్లుకుండ
లాంటివాఁడు.
కేశాలు, నఖాలు, నరులు స్థానభ్రంశం పొందితే రాణింపరు.
కొంచెమైనా ఇతరులకు పంచి కుడవడం నీతి.
కొండంత తెలివి కన్న కొఱ్ఱగింజంత అదృష్టం మేలు.
కొండె గాండ్ర చాడీలు విన్నా పరులపై కోపం చేయకు.
కొడుకు చెడుగైతే తండ్రి తప్పు - కూతురు చెడుగైతే తల్లితప్పు.
కొద్దికొద్దిగా తీస్తే బంగరుకొండకూడా తరిగిపోతుంది.
కొబ్బరి కాయలోని నీరులాగు సిరులు తెలియకుండా
వస్తాయి పోతాయి.
కోతికి కుళ్లాయి - కుక్కకు అందలం నగుబాట్లకారణం.
కోపమణచుకొని శాంతి నెలకొల్పుకొంటే సర్వసుఖాలు
అనుభవిస్తావు.
కోపి ఎంతటి పుణ్య కర్మ లొనర్చినా శుష్కప్రయాసమే.
కోపించేవాళ్లను సౌమ్యవచనాలతో బుజ్జగించు.
కోపం వచ్చినపుడు అంకెలు లెక్కిస్తూ భగవన్నామం జపించు.

క్రమశిక్షణ పొందినవాఁడే సత్పౌరుఁడు, ఇతరుఁడు పౌరమాత్రుఁడు.
క్రూరజంతువులకు దుష్టులకు దూరంగా ఉండాలి.
క్రొత్తవానిని నమ్మి ఇంట ప్రవేశ మివ్వవద్దు.
క్రోధం అధోగతిపాలు చేస్తుందన్న భీతి కలిగి యుండు.
క్రోధాన్ని క్షమచేత - గర్వాన్ని వినయంచేత జయించు.
కోపంతోగాని, కోరికతోగాని, భీతితోగాని చేసిన
హరినామస్మరణ కల్యాణకర మౌతుంది.
క్షణక్షణం కణం కణం చొప్పున విద్యాధర్మ దవ్యాలు గడించు.
క్షణకాలం వ్యర్థం చేసేవాఁడు జీవితాన్నే వమ్ముచేస్తాఁడు.
క్షణికమైన ప్రాయాన్ని, ధనాన్ని రూపాన్ని చూచుకొని గర్వింపకు.
క్షుద్రులవద్ద చేసే నీతిబోధ నోటి చాపల్యానికే
క్షేత్ర మెఱిఁగి విత్తనం - పాత్ర మెఱిఁగి దానం నీతి.
ఖలుల చెవులబడ్డ గోప్యం - జలమందుంచిన తైలంలాగు వ్యాపిస్తుంది.
ఖలుల కఠోరచిత్తాలు కష్టాల్లో కోమలత పొందుతాయి.
ఖలులు చేసే దుష్కర్మలఫలితం ప్రక్కనున్న సజ్జను లనుభవిస్తారు.
గంగ పాపాన్ని, చంద్రుఁడు తాపాన్ని, కల్పతరువు దైన్యాన్ని
పోగొట్టితే సజ్జనులు మూఁడింటిని హరిస్తారు.
గంగలో మునిఁగినా కాకి హంసఁ గాబోదు. గాడిద గంగిగోవు
కానేరదు.
గంగాజలపానం, జనార్దన సేవ చేసినవానికి యమునిభీతి లేదు.
గంగాతీరవాసం, సత్సహవాసం ధన్యులకే లభిస్తాయి.
గతానికి వగవకు - ఆగతానికి చింతింపకు.
గడచి గట్టెక్కానని గంతులు వేయడం కాని పని.
గడనగల మగనికి కాంతలు అడుగులకు మడుగు లొత్తుతారు.
గడ్డిని త్రుంపవద్దు - గోళ్లను కత్తిరించవద్దు - గుఱికాని మాట
ఊకొట్టవద్దు.
గడ్డిపొచకన్న దూది - అంతకన్న యాచకుఁడు తేలిక.
గణ్యత నిచ్చేది గుణం కాని కులం కాదు.

గర్వం అణచుకొంటే నీ జీవితంలో మహోన్నతపథం అందుకొంటావు.
గర్వం, అహంకారం గౌరవకాంక్షకి గరళం లాంటిది.
గర్వం తల కెక్కినవాడు మూరెడు పోయి బారెడు కుంగుతాడు.
గర్వం, హింస, దురభిమానము వీడి స్థిరమైన నడవడి కలిగి ఉండవలెను.
గర్విష్ఠుని నీచముగా జూతురు – అపహసింతురు.
గర్భస్థు డైనప్పుడే జీవికి ఆయుఃపరిమితి, చావు, కర్మ, చదువు, గడన దేవుడే వ్రాయడ్డాయి.
గాంధర్వం, కవిత్వం, శూరత్వం, దాతృత్వం జన్మతో వచ్చేవేకాని నేర్చే వచ్చేవి కావు.
గాడిద పది పిల్లలను కన్నా బరువు మోయుడం తప్పలేదు.
గాడిద బూడిదపై చూపే ప్రేమ గంధంమీద చూపదు.
గాయ తిని మించిన మంత్రము – తెల్లని మించిన దైవము లేదు.
గారాబంచేత కొడుకు – దుర్మంత్రంచేత రాజు నశిస్తారు.
గుంటకళ్ళవానికి, మెల్లకంటివానికి భక్తి విశ్వాసాలు సున్న.
గుణవంతుడైన కొడుకు ఒక్కడే చాలు – మూర్ఖులు నూర్గురున్నా దండుగే.
గుణ మెఱుంగని నేస్తం – స్థల మెఱుంగని వాసం పనికిరాదు.
గుణహీనుని కూర్చోనిస్తే కూటికుండలకు కాపం దాతాడు.
గుణహీనుని చదువు, రూపసంపద గణింపదగ్గవికావు.
గుణాలనుబట్టి పూజ్యత వస్తుంది – కులాన్నిబట్టి కాదు.
గురునింద విని సహించడం గురుద్రోహమే ఔతుంది.
గురువుకు నమస్కరించేటప్పుడు కుడిచేతితో కుడిపాదాన్ని, ఎడమచేతితో ఎడమపాదాన్ని తాకు.
గురువుకంటె రక్షకుడు – దాయకంటె శత్రువు లేడు.
గురువులు పూజ్యులు అనువారి నీడను దాటరాదు.
గుళ్లుకూల్చి తులసిపెళ్ళిలు కట్టేవాడు పుణ్యాత్ముడా?

గృహస్థుడు వానప్రస్థుడు దినానికి రెండుపర్యాయాలు స్నానంచేయాలి.
గొంతెమ్మకోరికలు కోరేవారి కున్నదికూడా ఊడుతుంది.
గొడ్డలి వడికినచెట్టు చిగురుస్తుంది – మాటల విరిగినమనస్సు మాటి అతుకదు.
గొడ్రాలికి ప్రసవవేదన – మొఱకుకు విద్వాంసులకష్టము తెలియదు.
గొప్పకోసం హెచ్చుగా వ్యయంచేయడం, పట్టి ఆడంబరమే అవుతుంది.
గొప్పపూజకు గొప్పఫలం – కొద్దిపూజకు కొద్దిఫలం.
గొప్పవాడు కొద్దివారిని అవసరంపెంబడి యాచిస్తాడు.
గోరంతలు కొండంతలు చేయడం కొచ్చితుల లక్షణం.
గోళ్లకు తగిలేటట్లు నీళ్లు చేతితో త్రాగరాదు.
గోళ్లనుగాని, వ్రేలి పెండ్రకలనుగాని కత్తిరించవద్దు.
గోవుకు గడ్డివేస్తే పాలు – పాముకు పాలుపోస్తే విషం ఇస్తుంది.
గౌరవం ఇచ్చి పుచ్చుకునేవాడే గుణవంతుడు – నీర్వరికూడా.
గౌరవం కాని, లాఘవం కాని సంసర్గాన్నిబట్టి వస్తుంది.
గ్రహణమందు తప్ప ఇతరకాలాలలో రాత్రిస్నానం నిషిద్ధం.
గ్రహణస్నానం బద్ధకించే సోమరి ప్రాతస్నానం చేస్తాడా?
ఘృతంచేత బుద్ధి – క్షీరం చేత ఆయువు పెరుగుతుంది.
ఘనంగా చెప్పుకోబడాలనే కాంక్షవల్ల ఘనతకాదు చేతలవల్లనే.
చంచలచిత్తునకు జగమంతా చలిస్తూన్నట్లే ఉంటుంది.
చంచలుని యాత్మకు సుఖశాంతులు లేవు.
చందనవృక్షం తన మూలాన్ని భుజంగాలకు, శాఖలను ప్లవంగాలకు, కుసుమాలను భృంగాలకు, శిఖరాన్ని విహంగాలకు ఆశ్రయంగా ఇస్తోంది.
చక్కగా ఆలోచించి మితంగా మాట్లాడడం నేర్చుకో.
చక్కగా విచారించి చేసినపనికి చేటు ఎన్నడురాదు.
చచ్చినవెనుక ద్రవ్యం ఇంటివద్ద – కట్టె శ్మశానంవద్ద.

చదివిన చదువులు శరీరంతో నశిస్తాయి - కూడా వచ్చేది ధర్మ మొక్కటే.

చదువురాని జనులపై చిన్నచూపు చూడవద్దు, అది నీచిన్నతన మనిపించుకొంటుంది.

చదువురాని మొఱకు, వాసనలేని మోదుగ పూవుతో సమానం.

చదువు లేని కొడుకు - అడకువ లేని ఆలు పగవాండ్రు.

చదువు, బుద్ధి, అనుభవం కలవాళ్లే వృద్ధులు.

చదువిచ్చిన జవరాలు చంక కెక్కుతుంది.

చదువు మనస్కుల సౌఖ్యం ఇసుకనేలమీద సౌధం లాంటిది.

చమురు లేని దీపం - హారంలేని దేహం నిలువ జాలవు.

చపలుని తోడి చెలిమి చెడుగులు పుట్టిస్తుంది.

చల్దిఅన్నంగాని, పక్కు లుగట్టిన అన్నంగాని ఎన్నఁడు తినబోకు.

చల్లని మాటలు పలికేవానికి లోకులంతా దాసులే.

చాటున నిందించడం - సమక్షంలో పొగడడం దుష్టుల లక్షణం.

చాడీలు చెప్పకు - చెప్పినా వినకు - విన్నా నమ్మకు.

చారులేని భోజనం - శాంతిలేని తపస్సు వ్యర్థం.

చిత్తం ఈశ్వరాయత్తం గాక
వర్ణాశ్రమధర్మాలు ఎన్నిచేసినా దండుగే.

చిత్తం, విత్తం, జీవితం అనేవి చంచలాలు, కీర్తి ఒక్కటే నిశ్చలం.

చితి శవాన్ని - చింత దేహాన్ని కాలుస్తుంది.

చిత్తశుద్ధిలేని కర్మ లెన్నాళ్లు చేసినా భక్తి పాదుకోదు.

చిత్తశుద్ధిలో మాటతీపి - మాట తీపిలో చిత్తశుద్ధి ఉండదు.

చిన్నతనంలో ఆటలు, యౌవనంలో స్త్రీవాంఛ,
ముదిమిలో తాపత్రయాలు అనేవానియందు మున్గి బ్రహ్మ విచారణ ఒక్కడూ చేయఁడు.

చినిగిన బట్టలు కట్టేవాణ్ణి, సంజవేళ నిద్రించేవాణ్ణి లక్ష్మి విడనాడుతుంది.

చిలిపి రాళ్ళు చేటెడు కంటె చేవగల జీవరత్నం మేలు.

చీకటిలోగాని, భిన్నపాత్రలోగాని కుడువవద్దు.

చెడ్డనడత కలవాడు తన్ను, తన కులాన్ని చెఱుచుకొంటాడు.
చెడి చెలికానియింటికి పోఁజచ్చు – చెల్లెలింటికి పోరాదు.
చెడుగుల తోడి చెలిమి, ఇడుములకు వాడలగా హేతువు.
చెడ్డనడవడి కలవాణ్ణి సోదరుఁడుకూడా విడుస్తాడు.
చెడ్డమండకు నీతిపాఠము – బొసిమండకు తా బూరెము దండుగ.
చెడ్డకొడుకు కలుగవచ్చుగాని చెడ్డయల్లి లోకంలో లేదు.
చెడ్డమిత్రుని చెడ్డ భాగ్యము దూరంగా విడవాలి.
చెడ్డవాఁడితో చెలిమి చేసే మంచివారు కూడా చెడతారు.
చెడ్డ స్త్రీలు తమకు, తమ కులానికి అపకీర్తి తెచ్చిపెడతారు.
చెదలు పుట్టలుగా పుట్టి ప్రజలను పీడించి శీఘ్రంగా నశిస్తాయి.
చెప్పుకాళ్లవానికి నేలంతా చర్మమయంగా తోస్తుంది.
చెఱుకు తీపి అని పిళ్లతో నమలడం నీతికాదు.
చెఱుపదలఁచిన చెనటి చెలిమి చేసాడు.
చెలికానికైనా నీ హృదయ మివ్వకు,
ఒకప్పుడు వాఁడే నీశత్రువు కావచ్చు.
చెలికాని తప్పుకు చేరనివ్వకపోవడమే తగిన శిక్ష.
చెలికానితో వాగ్వాదం, ద్రవ్యసంబంధం,
భార్యతో ఇష్టాగోష్ఠి విడిచిపెట్టాలి.
చేటుకాలం దాపైనవాఁడు చెలికానిమాట చెవిని పెట్టడు.
చేతనైనవాఁడు కార్యంకోసం వంగినా తిగ్గినా చుల్కన కాఁడు.
చేతులు కాళ్ళపైగాని, భూమిపైగాని ఉంచుకొని కుదువకూడదు.
చేసి చెప్పకు – పొంది మఱువకు.
చేసిన కర్మ చెందకపోదు – రాగల ఫలితం రాకపోదు.
చేసిన చెడ్డకర్మ మూఁడు తరాలదాకా కట్టికుడుపుతుంది.
చేసిన తప్పు ఒప్పుకొంటే పగ సగం తగ్గినట్లు.
చేసిన మేలు చెప్పుకోవడంకంటె చిన్నతనం లేదు.
చేసేవాఁడు పలుకడు – పలికేవాఁడు చేయడు.
చోరునకు చేతియందు, కొండెగానికి నాల్కయందు విషముంటుంది.

బంగారాన్ని కాల్చి, కొట్టి, రుద్దినట్లుగా పండితులు
బంగారాన్ని కాల్చి, కొట్టి, రుద్దినట్లుగా పండితులు
మాటలు, చేతలు, వ్రాతలు పరీక్షిస్తారు.
బాగా ఆలోచించి మాట్లాడే వారితో స్నేహం చేయాలి.
బుద్ధిమంతుడు తన, పరాయి అని భేదం చూపడు.
బలవంతుడు, ధనవంతుడు, పండితుడు, పూజ్యుడు
ఎప్పుడూ పూజింపబడుతారు.
బలవంతుడ్ని ఎదిరించడం వెచ్చటి అగ్నిలో పడటం వంటిది.
బహుజనసమ్మతము, న్యాయసమ్మతము కాని పని చేయకూడదు.
బ్రహ్మ ఆరంభము కాడు – మృత్యు అంతము కాడు.
బ్రహ్మలోకము, బ్రహ్మభూమి కంటె స్వర్గం ఘనము కాదు.
బలవంతుడు, రాజకుమారుడు నీ ప్రతిబింబము చూచుకోవద్దు.
బాలి విడచిన చెలికాని కంటె జయశీల మాలదు మేలు.
బిహ్యాను జయించినవాడే ఇంద్రియాలను జయిస్తాడు.
బీదకోటి శ్రేయస్సు కోరేవాడవైతే ఆ బీదయైనసత్యం పలుకబోకు.
బీదసం నీటిబుడగలాంటిదని తెలిసిన బుద్ధిమంతుడు
నిరంతరం ధర్మాచరణ కిలికిలుంటాడు.
బీదితంకంటె అతీతమైనదానికి జీవితాన్ని ఒడ్డినప్పుడే
అది సార్థక మౌతుంది.
బీదజగత్తులు బ్రహ్మతో అభిన్నమని
తలచేవానికి పుణ్యపాపాల ప్రసక్తే లేదు.
బీదించియుండే ధర్మ మాచరింపవచ్చు
కాబట్టి జీవితం మరణంకంటె శ్రేయం.
బీదించి ఉన్నంతవఱకు నేర్చుకోవడం నీతి చతురత.
బీదితమందలి సుఖదుఃఖములను సమముగా జూడడం నేర్చుకో.
బూదగాడు నలుడులాగు, ధర్మరాజులాగు చెడిపోతాడు.
బోలిమాలిన పనులు తలపై వేసికోవటం ముప్పుతోపమే.
జ్ఞానం ఏకత్వానికి – అజ్ఞానం అనేకత్వానికి దారితీస్తుంది.

జ్ఞాతికి, కామికి కంటియందు విష ముంటుంది.
జ్ఞానహీనుడు ఎన్నితీర్థాలలో మునిగినా దండుగే.
జ్ఞానహీనుడైన గురువు నాశయించేవానికి సంసారబంధాలు తెగవు.
డాంబికుడు ఎజలకంట దుమ్ముకొట్టగలడు
కాని జీవునికళ్లు కప్పలేడు.
తండ్రిని చూపిస్తూ పెద్దలను పూజించడ మొక పరువుకాదు.
తండ్రి రత్నాకరుడు – సోదరి లక్ష్మి అయినా శంఖానికి బిచ్చమేగతి.
తండ్రివల్ల పేరు కీర్తులు పొందేవారు మధ్యములు.
తండ్రిని పస్తుంచి తినే తుంటరి అతిథుల నాదరించడు.
తడిబట్టతో – తడితలతో భుజింపకు, నిద్రింపకు.
తనకులేదని ఏడిస్తే ఒకకన్ను,
పరునకున్నదని ఏడిస్తే రెండోకన్ను పోతుంది.
తనతప్పు తెలిసికొన్నవాడు ధన్యాత్ముడు.
తనకు అవమానంచేసినా రోషం, చీదర
కలుగనివాడు మండుటెండలో సమానం.
తనంత దౌర్భాగ్యుడు లేడని తెలిసికోవడమే అతని గొప్పతనం.
తనకు జరిగిన అవమానంగాని, పకారంగాని వెల్లడించుకోకూడదు.
తనకోపం తనకుళ తువై తన్ను నాశనం చేస్తుంది.
తన చిత్తాన్ని స్వాధీనం చేసికొన్నవాడే యోగివరుడు.
తనదైనా, పరాయిదైనా స్త్రీభోగం పతనానికే దారితీస్తుంది.
తనభాగ్యమే తనది – ఎదుటివారి కొంతున్నా తనదికాదు.
తనమనస్సు వక్రంగా ఉన్నప్పుడు ఎదుటివారి
చిత్తవృత్తి వక్రంగా ఉన్నట్లే తోస్తుంది.
తన మేలుకోసం ఎదిరికి కీడు తలపెట్టేవాడు తులువ.
తనయల్లికచే చంపబడే సాలీనివలె తుంటరి తన కుతంత్రాలచే
కూల్చబడతాడు.
తన యాలి చేసితప్పు కమ్ముకొని పరశాంతలుంకు లెంచేవాడు
తుంటరి.

తన యాలి విరహబాధ తెలిసికొంటే జారత్వానికి పూనుకోడు.
తన లేమికి ఖేదం పొందువాళ్ళ కలిమికి ఈర్ష్యపొందకూడదు.
తనలో ప్రయోజకత్వం ఉంటే అశేయించడానికి ఎందజైనా ఉంటాయి.
తనవద్ద ఎంతధనం ఉన్నా పనికిరాళ్ళవాళ్ళకు ధనద్రవ్యాంయిపనే
అపీహ.
తనవారని నమ్మితే, పోయేవేళ పెండ్లామైనా పెంటరాదు.
తన విభవం చూచుకొని గర్వించడం శలవంతుకోసమే.
తన కెంతస్వాతంత్ర్యం లేదో తెలిసికోడానికి మానవుడు స్వతంత్రుడే.
తక్కువ మాటలలో ఎక్కువభావం ఇముడ్చి పలుకడం నేర్వరో.
తన్నుతాను మెచ్చుకోవడం స్వకుచమర్దనం లాంటిది.
లగడివైరమున తిలమాత్రానికి తలపంపులే గతి.
తన్ను ప్రేమించే పరిశుద్ధాత్ములకోసం దైవం మానవరూపంలో
అవతరిస్తాడు.
తన్నుమాలినధర్మము మొదలు చెడ్డబేరము గలదా!
తప్పని తెలియని తుంటరులు ఉమిసినా పదీదబాలు పవిత్రాలే!
తప్పులు చేయక నిందలురావు - వచ్చిననిందలు చచ్చినాపోవు.
తప్పులేనివాడు దేనికీ భయపడడు బలిమే.
తమతమ నెలవులు తప్పినవారికి మిత్రులే శత్రువులు కొకారు.
తమరి నాశ్రయించుకొన్నవారికి చేసినదానానికి ఫలం సున్న.
తమ్ముల సొమ్ములు మ్రింగేవానికి పరివిత్తు బళలెక్కా!
తరంకాని పనులు చేయడానికి పూనుకోరాదు.
తలచుగా దుఃఖవేగం సీమలనువలె ఘనులను బాధింపదు.
తరుణం మించాక చేసినపని చేయనట్లే కొతుంది.
తరుణి దొరికినప్పుడు మగవానిగుణం వెల్లడౌతుంది.
తరుణీవిలాసాలు, సంద్యారాగాలు అస్థిరాలు.
తలకుమీఱిన పనులకుపోతే తలవంపులు తప్పవు.
తల నెఱసినమాత్రంచేత నరుడు పెద్ద కానేరడు.
తలలు బోడులైనా తలపులు బోడులు కావు.

తల్లిదండ్రులను పీడించే కొడుకు [illegible] రుద్రోహానికి జంకడు.
తల్లిదండ్రులపై దయలేని పుత్రుడు పట్టిగా గిట్టిగా ఒక్కటే.
తల్లిదండ్రుల శాపాలు తగలినవాడు తరించడం కల్ల.
తల్లిదండ్రులు జీవించియున్నంతకాలం యథాశక్తి సేవించు.
తల్లిదండ్రులు తనివినొందువఱకు నీసాధనలు ఫలింపవు.
తల్లిని నమ్మినవాడు – దైవాన్ని నమ్మినవాడు చెడడు.
తల్లిని భజించేవానికి దేవతార్చనలో [illegible] తంత్రం లేదు.
తల్లిని మించిన దైవము, గాయత్రిని మించిన మంత్రము లేదు.
తల్లి లేని బిడ్డ – మగడు లేని మగువ ఒక్కరూపు.
తాంబూలం నమలగా వచ్చిన రసం రెండు మార్లు ఉమియాలి.
తాను సర్వజ్ఞుడ ననుకొనేవాడే పరమ మూర్ఖుడు.
తా నెంత బలవంతుడైనా శత్రువును, వ్యాధిని పొడచూపగనే
నిర్మూలించాలి.
తానెఱుగని మడుగులో ఎన్నడు మునుగకూడదు.
తానొకటి తలిస్తే దైవం వేఱొక్కటి తలుస్తాడు.
తామరాకుమీది నీటిబిందువులాగు జీవితం అతిచంచలం.
తామసంతో తలపడిన కార్యానికి తలవంపులు తప్పవు.
తాము దానంచేయరు – పరులను చేయనివ్వరు కొందరు నీచులు.
తామ్రపాత్ర పులుసుచేత – కాంస్యపాత్ర భస్మంచేత పరిశుద్ధమౌతుంది.
తాలిమికంటె ఉత్తగుణము – తామసముకంటె దౌష్ట్యము లేదు.
తాలిమి తన్ను, ఎదిరిని కాస్తుంది.
తాహతుమాలిన చుట్టఱికం – తెలివిచాలని తర్కం తలవంపులకే.
తిండి ఎట్టిదో, త్రేపట్టిది – భోజన మెట్టిదో, మానస మట్టిది.
తియ్యగా మాట్లాడేవాని కడుపునిండా విషమే.
తిరుగవైచిన విస్తరియం దెన్నడు భుజింపవద్దు.
తీపిమాటలు, నక్కవినయాలు ధూర్తుల లక్షణాలు.
తీర్థోదకాన్ని, అగ్నిని పవిత్రంచేసే వస్తువులు పృథ్విలో లేవు.
తీవ్రపరితాపం, గాఢసమాధి దైవసాక్షాత్కారానికి సాధనాలు.

తుమ్మెలబ్బాడు, కవ్వేటబ్బాము, అవ్వులించేటబ్బుకు నోటిపై అచ్చాదనం ఉంచుకో.

తెరవాటుబొట్టి సర్రాయి పిట్టగుడికంటె వ్యాజ్యశీల మగు నళమైనచాలు.

తెలియుచిది తెలిసిచెప్పుటయుచిడం అవ్వదెవ్వరి.

తెలిసితెలిసి వ్రవాబరు వదనకాచేవాకి కష్టమూరుకుంటాడు.

తెలిసినవాడు ఉపదేశం – వానికేవానికి తెలియుదము.

తెలిసికూడా సభలో ధర్మసందేహం తీర్చనివాడు పాపం పొందుతాడు.

తెలిసీ తెలియని వానికి మహోపదేశకుడైనా తెలుపలేడు.

తెజళ్ళాలి పంతోమంగా ప్రాణాలైనా విడుస్తాడుగాని ఆడినమాట తప్పడు.

తేజస్సుకోలేవాడు తపోమాలితో కలసి తినడు.

తేనె వడపోసి పెంచినా వేముకు తీపిరాదు.

తైలాభ్యంగం స్వయంగాచేస్తే పుణ్యనాశం అంటారుపెద్దలు.

తొండం కలిగినంతమాత్రాన దోమ ఏనుగు కాదు.

తొడినువద్ద జీవమున్నా మామిడిపండు పెయ్యగానే ఉంటుంది.

తొత్తుకు శివమెక్కితే మ్రొక్కినా తీరదు.

త్యాగి తందనాలాడినా నాగురువే నాపాలిటి దైవం.

త్యాగభోగాలకు గాని ధనం ఉండి ఫలంలేదు – పోయి హాని లేదు.

త్రాచుపాము కఱచినా ఆయవుంటే క్షేమం జీర్ణిస్తుంది.

త్రికాలములందు అబాధితమైన సత్యమే పరబ్రహ్మస్వరూపం.

త్వరపడి పనిచేస్తే ఆపదలు పరుగున వస్తాయి.

దంతాలతో గోళ్ళు కొఱుకుడం దరిద్రలక్షణం.

దంతాలు ఎన్నడూ పటపట కొరకవద్దు.

దయగలచోట పుణ్యం – సత్యం ఉన్నచోట జయం తథ్యం.

దయను జీవకారుణ్యాన్ని పెంపుచేసికో.

దయను మించిన సౌగుణ్యం, క్షమను మించిన ఆయుధం లేదు.

దరిద్రరక్షణం – అనాథప్రేత సంస్కారం వేయి యాగాలపెట్టు.
దరిద్రునకు గోష్ఠి – వృద్ధునకు తరుణి విషప్రాయం.
దరిద్రుఁడు ధైర్యంచేత, కూరూపి సౌశీల్యంచేత ప్రకాశిస్తాఁడు.
దరిద్రులకు కోర్కెలు పుట్టుతూ నశిస్తూ ఉండడమే కాని ఫలింపవు.
దరిద్రులకు, బందుగులకు చేసే దానఫలితం కోటిగుణితం.
దర్శనమీయని ధరణీపతి ఇంట్లో ఉన్నా, చితిలో ఉన్నా ఒక్కటే.
దర్శించే ప్రతివ్యక్తివద్ద దైన్యం చూపడం బేలతనం.
దాంభికుఁడు ఏజలకంట దుమ్ముకొట్టకలఁడు –
దేవునికళ్ళు కప్పలేడు.
దాత దరిద్రుఁడు కావడం – లోభి ధనికుఁడవడం కలిలక్షణము.
దాత ధర్మం చేస్తూంటే, ఆటంకపఱచడం పాపహేతువు.
దాతకు ద్రవ్యము – శూరునకు చావు గడ్డిపోచతో సమానము.
దాత పిలువకపోయినా యాచకులు తమకుతామై వస్తారు.
దాతృత్వం, మధురభాషణం నేరిస్తే వచ్చే గుణాలు కావు.
దాన మడుగనివాఁడు, అప్పు తీయనివాఁడు దైవసముఁడు.
దానం ఇవ్వడం నీతికాని – తీసికోవడం తెలివికాదు.
దాతయొక్క శక్తిసామర్థ్యాలు తెలియక యాచింపవద్దు.
దానధర్మాలకు గాని ధనం ఎంతున్నా దండుగే.
దానపాత్రున కిస్తే వచ్చే ఫలం అయోగ్యున కిస్తే కలుగదు.
దానాలు, వ్రతాలు, తీర్థయాత్రలు ఎన్నిచేసినా
మోక్షమార్గం కానరాదు.
దాయతోడి చెలిమి – పాముతోడి పొత్తు సమానం.
దారపుత్రాదులు, ధనజీవన యౌవనాలు అస్థిరాలు –
కీర్తిధర్మాలు మాత్రమే స్థిరాలు.
దాసికి తలగొఱిగించడమే తగిన దండన.
దాస్యానికి తగినవాఁడే క్రయ విక్రియాలకు తగుతాఁడు.
దివ్యదృష్టి, ఆత్మదృష్టి లభిస్తే, సర్వం సమంగానే తోస్తుంది.
దీక్ష, ఓర్పు కలవానికి కార్యసిద్ధి కరతలామలకం.

దీపరక్షకునకు తీర్థాటనం - విద్వాంసునకు డంభాచారం దండుగ.
దీపం ఉండగానే ధీమంతుడవై ఇలు చక్కదిద్దుకో.
దీపపువర్తి తైలం గ్రహిస్తూ కాంతి నిస్తుంది.
దీర్ఘాలోచన అనాలోచన కార్యనాశానికి హేతువులు.
దుండగీండ్రపై దుండగం చూపడమే తగిన నీతి.
దున్న ఎన్నివన్నెలు దిద్దినా బురదగోతిలోనే పొర్లుతుంది.
దురాశ ఎట్టి దురాగతాలకైనా దారి తీస్తుంది.
దురాశ దుఃఖానికి - నిరాశ సుఖానికి హేతువు.
దురాశ విడచి లభించిన దానితో తృప్తిపడు.
దుర్జన మైత్రికన్న సజ్జన వైరం మేలు.
దుర్జన మైత్రి, సజ్జన నింద రోత పుట్టిస్తాయి.
దుర్జనునకు నాలుక తేనె - గుండె విషం.
దుర్జనుడు సుజనుని చూచి లోన అసూయపడుతూ
పైకి నవ్వుతూంటాడు.
దుర్జనులవలలో చిక్కినవాడు క్షేమంగా బయట పడడు.
దుర్జనులు పరులదోషాలు గోరంతలు కొండంతలు చేస్తారు.
దుర్జనులు తాము వెడి పరులను చెఱుస్తారు.
దుర్మార్గులు తమ తప్పు మఱచి పరుల తప్పులు పట్టజూస్తారు.
దుష్టత్వాన్ని ఎదుర్కొనే వ్యక్తి తెలియకుండానే
సుడిగుండంలో ఇరుక్కొంటాడు.
దుష్టవాహనాల నెక్కితే అపాయం కలుగుతుంది.
దుష్టసంకల్పాలకు దోహదమయ్యే అపవిత్రవాఙ్మయం విడువుము.
దుష్టుడైన విద్వాంసుడు మణి తాల్చిన త్రాచులాంటివాడు.
దుష్టుడు పరులకు వాదులు వేయడంలో దశవదనుడు.
దుష్టులకు అధికారమిస్తే శిష్టులనెల్ల కష్టపెడతాడు.
దుష్టులకు దూరంగా ఉండేవాడు దొడ్డవాడు.
దుష్టులను నమ్మేవానికి దుఃఖాలు తప్పవు.

దుష్టులు అందితే జుట్టు – అందకుంటే కాళ్లు పడతాగు.
దుష్టులు చూపే శిష్టాచారం సజ్జకు కొంపలు కూల్చడానికే.
దుష్టులు స్వార్థంకోసం ఎట్టి దోహాలక్కైనా జంకరు.
దూతిక, సూతిక, నాలిక కార్యాంతమందు కడ్డిచ్చకైనా
విలువ చేయవు.
దుర్వివేకుల సర్వం దుర్వ్యాకము – దుస్సహము కూడా.
దూరపు కొండలు నునుపు దగ్గరికిపోతే చెట్టు జాలు తప్ప వేరు లేవు.
మూఢాచారవల్ల నిత్యమే సద్గుణాలు జ్ఞానవజీవితానికి పూర్వదర్శకాలు.
మూఢ భూషణ తిరస్కారాలు దేహాలకేగాని ఆత్మకు కావు.
మైమైలో తోగాని, ఒంటిబట్టతో గాని స్నానం చేయవద్దు
దేవతలకు, దివ్యాత్మలకు జ్ఞానలలు చేయడం మొలిపోలేదు.
దేనియందు భూతదయ ఉందో అందే సత్యమున్నది.
దేవ పితృకార్యాలు చేస్తూ జపిస్తూ నమస్కరించరాదు.
దేవదర్శనం కోరనివాడు సాత్వికాహారం తిన్నా అది
గోమాంసంతో సమానం.
దేశకాల పాత్రతలు విచారించి ఇచ్చేదే సాత్వికదానం.
దేవతాద్రవ్యం, బ్రాహ్మణ దవ్యం విషప్రాయం.
దేశాటనం బుద్ధికాసానికి దోహద మౌతుంది.
దేశాటనం, రాజసేవ వివేకం కలుగజేస్తాయి.
దేశాన్నిబట్టి కాలాన్నిబట్టి ఆచారం మార్చుకోవాలి.
దేహం నేడుండి రేపోయేదేగాని – నిలిచేది కాదు
నిలిచేది ధర్మమొక్కటే.
దేహమే దేవాలయము – జీవుడే దేవుడు.
దేహధర్మాలు కాలధర్మాలు కలకాలం ఉండేవికావు.
దేహాభిమానం ఆత్మవికాసానికి తరుణోపాయానికి తీరని అంతరాయం.
దేహాలు వేరైనా పరమాత్మ ఒక్కటే.
దేహేంద్రియాలశక్తులు చిగిరిపిన్నా తృష్ణమాత్రం పరువం వీడదు.
దైవం అనుకూలమైతే కీడైనా మేలుగానే పరిణమిస్తుంది.

దైవం విముఖమైతే తృణంకూడా వజ్రమై బాధిస్తుంది.
దైవబలం లేనప్పుడు ఎక్కడకెళ్ళినా అపజయాలే వస్తాయి.
దైవభక్తి, పరోపకారబుద్ధి కలవారు ధన్యులు.
దైవసాక్షిగా స్నేహితుడికి వేదవాక్కు చక్కదిద్దుకో.
దైవాన్ని గురించి అవమానకరంగా ప్రసంగించకూడదు.
దొంగను దండించవచ్చు కానివాడిని పెంచుకోవటూడదు.
దొంగముండకు గంగమ్మ తోడు.
దొరసాని చెప్పులోపూ కే తొత్తు ఇటుకలు స్తుందా?
దొరకినదానితో తృప్తిపడు.
దోషంలోకూసే తొట్రిల్లులాడు ధూర్తుడు మంచివాళ్ళను నిందిస్తాడు.
దోమకి ఈ జగత్తంతా దోమమయంగానే తోస్తుంది.
ద్రవ్యంచేత కానించనిపనిలేదు – స్త్రీ చే మంచింపబడనివాళ్లు లేరు.
ద్వేషంతో ద్వేషం ఎప్పుడూ శాంతిపొందదు.
ధనం కూడు గుడ్డలకేకాని జీవితపరమార్థానికి కాదు.
ధనంకోసం లోభిలాగ దేవదర్శనంకోసం తపతపపడు.
ధనం దాచిచోటు ఎవ్వరికి తెలియకూడదు.
ధనం మానాపమ్రాలు నిరోధానికైతం దారితీస్తుంది.
ధనం సర్వ శ్రేయములకు నిదానం.
ధనం లోభిని వదిస్తుందికాని దాతచెంతచేరదు.
ధనగర్వం విద్యామదం బలదర్పం విడిచిపెట్టు.
ధనతృష్ణచిరువడం వివేకకార్యం.
ధనవంతునకు దైవం జేబులోను – పేదకు చిత్తంలోను ఉంటాడు.
ధనసంపాదన చేస్తూన్నంతకాలమే ఆలుబిడ్డలు ప్రేమ.
ధనహీనుణ్ణి చుట్టాలు చెలికాండ్రుకూడా నిందిస్తారు.
ధనహీనునిపై దుఃఖం దుశ్శాశ దాడిచేస్తాయి.
ధనానికి దాసుడయినవాడే నిజమైనమానవుడు.
ధనాన్ని పాతలలోదాచడం దాని వినాశంకోసమే.

ధనికుఁడు పేదలైన చుట్టాలను అనాథలను పోషించాలి.
ధనాశతో జ్ఞానోపదేశాలు చేసే గురువు అవివేకి.
ధనికునకు కొడుకువల్లా భయమే కల్గుతుంది.
ధనికున కొక్క చిక్కువస్తే వేయిమంది పేదలకు కూడు.
ధనికునకు దైవము జేబులో - పేదవానికి చిత్తంలో.
ధనికులవద్ద వ్యర్థంగా ఎన్నడు దైన్యం చూపవద్దు.
ధనికులు, చుట్టాలు, ప్రీతి, సన్మానం లేనిచోట
దివసమైనా నివసింపవద్దు.
ధనికులకే పౌరుషం, మేధాసంపత్తి, బంధుమిత్రులు కలుగుతారు.
ధన్వంతరి పూనుకొన్నా ఆయువు ముగిస్తే జీవింపడు.
ధర్మం ఎక్కడుంటే జయం అక్కడే ఉంటుంది.
ధర్మంకోసం ద్రవ్యం యాచించడంకంటె నిస్పృహ మేలు.
ధర్మంచేసే మేలు తల్లి దండ్రులైనా చేయలేరు.
ధర్మంలేని నరునిపాండిత్యం కుక్కతోక లాంటిది.
ధర్మంలేనిది సభకాదు - న్యాయం చెప్పనివారు పెద్దలు కారు.
ధర్మపథంలో నడచేవాణ్ణి దేవుఁడైనా జయించలేఁడు.
ధర్మబుద్ధిలేని ధనికునికంటె ఈవిగల పేద మేలు.
ధర్మచింత ఎక్కువగా ఉంటే అంత మనశ్శాంతి చేకూరుతుంది.
ధర్మ మాచరింపక శ్రేయస్సు లేదు
ధర్మయుక్తమైన చిత్తం సర్వవిధాల మేలు చేస్తుంది.
ధర్మవిరుద్ధం కాని సుఖం అనుభవించడం దోషంకాదు.
ధర్మాలు తలక్రిందుగా అప్పగించినా ఆచరణలేక ఫలంలేదు.
ధీరుఁడు జీవితక్లేశములను యుద్ధవీరునివలె నెదుర్కొంటాఁడు.
ధీరులు ఎన్నివిఘ్నాలు కలిగినా కార్యదీక్ష విడువరు.
ధైర్యం సమస్తకార్యముల సాధనానికి పనిముట్టు.
ధైర్యసాహసాలుగల ధీరునకు దైవం తోడ్పడుతాఁడు.
ధ్యానసిద్ధునకు మోక్షం అరచేతి యుసిరిక.
ధ్వనితో కూడిన అపానవాతం విడువడం సభ్యతకాదు.

నంది, నాగుబాము ఎదురైతే కార్యనాశం తప్పదు.
నక్కలు నిర్జీవదేహాలను పీక్కుతింటాయి,
దరవిక్రేతలు సజీవదేహాలను పీడిస్తారు. ఇంతే తేడా.
నక్కలు బొక్కలు వెదకుతాయి - దుష్టులు దోషాలు వెదకుతారు.
నదీజలం కలసినా లవణాబ్ధి, ఉప్పదనం కుదవబోదు.
నదులు పాఱడం, చెట్టు పాయడం పరార్థమేకాని స్వార్థంకాదు.
నపుంసకునిదగ్గఱ నవలారసత్వం నగుబాట్లకే,
నమస్కారప్రియుఁడు భానువు - భోజనప్రియుఁడు బాపఁడు.
నమ్మికతో సాధనచేస్తే ఏ మతమైనా విజయం తథ్యం.
నమ్మిన నేస్తకాణ్ణి కికురించడం ఒక నేర్పుకాదు.
నమ్మినవాళ్ళను చెరిచేవాఁడు పైవాళ్ళను బాగుచేస్తాడా?
నయకోవిదులే తప్పినడచారంటే కర్మదోషమేకాని వారిలోపం కాదు.
నరునిచర్యలను పంచభూతాలు, ధర్మదేవత చూస్తూంటారు.
నవ్వుతూ చేసేపనులఫలితం ఏడుస్తూ అనుభవిస్తావు.
నవ్వులాటకైనా అబద్ధాలు పలుకకు.
నవ్వే ఆడుదాన్ని - ఏడ్చే మగవాణ్ణి నమ్మకు.
నామస్మరణంచేత జడులు, మూర్ఖులు కూడా తరిస్తారు.
నాగరికతా వృద్ధికోసం పాటుపడబోకు.
నాయన మాటయందు ప్రమాణబుద్ధి కలిగియుండు.
నాలుక వల్లనే లక్ష్మి, చెలికాఁడు, చుట్టాలు, చెఱసాల, తుదకు
చావు మూడుతుంది.
నాలుక వశమైతే నరులంతా వశమే.
నిజమైన మహాత్ముఁడు నిగురుగప్పిన నిప్పులాంటివాఁడు.
నిజమైన వైరాగ్యం కలిగినప్పుడే తడయక సన్న్యసించాలి.
నిజమైన అనిషవచనాలు నిష్ఠురాలు కాకమానవు.
నిత్యం వ్రాసే ఆధ్యాత్మిక దినచర్యవల్ల ఆత్మసంస్కారం కలుగుతుంది.
నిత్యం సమ్మెటపెట్లు తినే కమ్మరిదాగలి చూచి ఓర్మి నేర్చుకో.
నిద్రించినవాణ్ణి, మైమరచినవాణ్ణి హఠాత్తుగా మేల్కొలుపవదు.

నిన్నుగూర్చి ప్రగల్భాలు చెప్పుకుంటే చుల్కనౌతావు.
నిన్ను నీవు ప్రేమించుకొన్నట్లే ఎదిరిని కూడా ప్రేమించు.
నిప్పును, నీటిని ఏకకాలమందు ధరించడం అమంగళం.
నిప్పును చెదలు - సాధ్వివి దుర్గుణాలు సమీపింపవు.
నిప్పును నోటితో ఊదడం, కాలితో తాకడం తప్పు.
నిరంతరం హరినామం జపిస్తే పాపరాసులు పటాలించలౌతాయి.
నియమాన్ని, తరుణాన్ని నిడచిపుచ్చడం నీతి కాదు.
నిరాశ, దురాశ నిందితుల లక్షణాలు.
నిరాశవల్ల ఆత్మబలం, ఉత్సాహశక్తి నశిసాయి.
నిర్దయగల నీతివేత్తకన్న దయగల దుండగీడు మేలు.
నిలుకడలేని సిరులు - నీరజాక్షుల చన్నులు ఒక్కరూపు.
నిశ్చయించుకొన్న పనికి నీళ్ళు నమలడం నీతి కాదు.
నిష్పక్షపాతము, న్యాయము అగు నడవడి గలిగి యుండు.
నిష్కామంగా కార్యాలు నిర్వర్తించేవానికి నిర్వాణపదవి లభిస్తుంది.
నిశ్చయబుద్ధితో సన్మార్గవర్తివి కమ్ము.
నీకు ద్రోహం తలపెట్టినవానికైనా కీడు చేయబోకు.
నీకు ప్రియంకానిది ఇతరులకు అప్రియమే అని తలంచు.
నీకు మంచిది కానిదాన్ని పరులకు చేయకు.
నీకు సాయంచేసినవానిపై కృతజ్ఞత కలిగియుండు.
నీకు కలిగినదానిలో కొంత ఇతరుల కిమ్ము.
నీ గడనలో కొంత కూడ బెట్టుకో.
నీచసేవ, సజ్జనవైరం పనికిరాదు.
నీచసాంగత్యం, సజ్జనవిరోధం కీడు తెస్తాయి.
నీచునకు అధికారం - పాచకునకు ఆగ్రహం వస్తే అపాయం.
నీచునకు చేసే ఉపకారంవల్ల కీడేకాని మేలు కలుగదు.
నీచునకు సిరివస్తే సంకోచం లేకుండా చరిస్తాడు.
నీచులకు చేసే ఉపదేశం క్రోధానికే కాని శాంతికోసం కాదు.
నీచులకు పదవివస్తే మంచివాళ్లకు నీడ యుండదు.

నీచులతోడి నేస్తం - క్రూరులతోడి సహవాసం సమానం.
నీచులు చెప్పే నీతులు నిలువున గోతులు తీయడానికే.
నీచులు కయ్యాన్ని - సాధులు నెయ్యాన్ని కోరుతారు.
నీ ఆరోగ్యాన్ని క్రమశిక్షణలో పెట్టుకో.
నీటిబుడగ ఎన్నడు పిణ్యాత్రాలం విడువబోకు.
నీటిలో నీడ చూచుకొంటే ఇంద్రునికైనా సిగ్గు నశిస్తుంది.
నీ తప్పును నీవు ఒప్పుకో.
నీతి నియమాలు లేని పెద్దల అనుగ్రహంకూడా భయంకరమే.
నీ తెలివినే నమ్ముకోక మిత్రుల ఉపదేశంకూడా వింటూండు.
నీ దృష్టి నిర్దుష్టమైతే సృష్టి అంతా పవిత్రమే.
నీ నాలుకను అదుపులో ఉంచుకో.
నీ నాలుకకు కళ్లెం వేయగలిగితే శాంతికి భంగం కల్గదు.
నీ పట్టుకల విలువను తూచి చూచుకొంటే నోటికి తాళం పడుతుంది.
నీ ప్రాణం కంటే దేవుడే నీకు సన్నిహితుడు.
నీ వాదరక్షల నెవ్వడు స్వయంగా మోసికొని పోవద్దు.
నీవై నీకున్నట్టే సర్వసృష్టిమీద నమ్మకం కలిగియుండు.
నీ పొరుగువాని పూచికపుల్లైనా పొందాలని కోరబోకు.
నీ భక్తి విశ్వాసాలు నీలోనే ఉంచుకో.
నీ భార్య, కొడుకు అనేవారి నిజానిజాలు తెలిసికో.
నీ భార్యను గూర్చి, నీ ఆస్తిని గూర్చి పరులతో భాషింపకు.
నీ భార్య బోధించే దుస్సలహాలకు లోబడకు.
నీరు ఎండాక కాసారం - తత్త్వం తెలిశాక సంసారం ఉండదు.
నీమం నీతి తప్పినవానికి నిందలు తప్పవు.
నీ మనస్సుకు నచ్చిన నేస్తగానికైనా హృదయం ఇవ్వబోకు.
నీలో నిద్రాణమైన దేవత్వాన్ని మేల్కొల్పుకో.
నీ మాధ్యాన్ని నీవు తెలిసికోగలిగితే నేర్పరివే.
నీలో నిన్ను నీవు మొదట గుర్తించి పిమ్మట కార్యరంగంలో ప్రవర్తించు.

నీవారాధించిన రూపంలోనే నీకు దైవం దర్శనమిస్తాడు.
నీ హృదయాన్ని, మనస్సును, శరీరాన్ని న్యాయానికే అంకితం చేయాలి.
నీవు కపటం విడిస్తే నీ పట్ల కపటం చూపేవాడే లేడు.
నీ యిచ్చువచ్చిన దేవుణ్ణి ఇచ్చువచ్చినట్లు భజించి తరించు.
నీళ్లు నడియింక నటుకవద్దు – ఇసుము కొఱకవద్దు.
నీవు ఒలికే ప్రతీమాట ఆచియాచి తూచి తూచి మఱీ పలుకు.
నీ సమక్షంలో ఏ జీవి కూడా పస్తుండకుండా చూడడం నీ ధర్మం.
నీవు పరులను కష్టపెట్టకపోతే నీ కే కష్టం రాదు.
నీ సేవచే మూతాపీతలు హర్షిస్తే గౌరీ శంకరులు తుష్టులౌతారు.
నీ స్థితిగతులకు నీమతి, వడవడి కారణాలు.
నీ హితులూ, వైరులూ నీ పక్కలలో నున్నారు.
నుదుటివ్రాత తప్పించడం నలువకైనా వశం కాదు.
నూఱు కల్లలాడినా ఒక్కయిల్లు సిలిపితే గొప్పమాట.
నూఱు సోమలఫలం ఒక్క ఆంకతో తీజిపోతుంది.
నూఱుపనులు విడచి వేళకు భుజించు.
నూఱు మాటలకంటె ఒక్క వ్రాతమూలం గొప్పది.
నూఱుసార్లు కడిగినా బొగ్గునలుపు పోనేరదు.
నూఱేండ్లు చింతించినా నోసట వ్రాసిన వ్రాలేగతి.
నూతి నీరు, చెఱువు నీరు, ఏటి నీరు ఒకదానికన్న ఒకటి పవిత్రం.
నేడు గోరంతకు వచ్చినది, తేపు కొండంతకు రావచ్చు.
నేను పుణ్యం గడించానని గర్వించడం ఫలనాశానికే.
నేర్పువన్నవానికన్న నేర్వనన్నవాడే నెఱజాణ.
నేలవిడచి సాము – కత్తివిడచి యుద్ధం చేయరాదు.
నోట విడిచిన మాట – విల్లు విడిచిన బాణం ఒక్కరూపు.
నోటిమాటల విలువ చిత్రాలలోని భావాలను సూచిస్తుంది.
నోరు మంచిదైతే ఊరు మంచి దౌతుంది.
నోరు మూయక ఆవులించడం – తుమ్మడం తప్పు.

పంక్తిభోజనంలో ఒకడు లేస్తే తక్కిన విప్రులు తమ పాత్రలలోని అన్నం తినరాదు.
పంక్తిలో ముందుగా లేవదలిస్తే తోడిభోక్తల అనుమతి పొందు.
పండ్రెండేండ్లు సత్యవ్రతం పాలిస్తే పలికేదంతా జరుగుతుంది.
పంది బురద మెచ్చినట్లు పన్నీరు మెచ్చదు.
పందిమాంసం తిన్నా పరమాత్మదర్శి పవిత్రుఁడే.
పందెంవేసి ఒడ్డి ముందుకు ఉరకడమే ధైర్యగుణం.
పగతురపై ద్వేషం విడచి హితవచనాలతో వారిని నీవైపు త్రిప్పుకో.
పగతుచెంత వాసం ప్రక్కలో బల్లెంతో సమానం.
పక్షపాతం, అహంభావం విడచిపెట్టు.
పక్షానికి మూడు పర్యాయాలు క్షురకర్మ చేయించుకోవాలి.
పగతునింట కుడుపు ప్రాణఘాత.
పద్మపత్రంమీది నీటిబిందువులాగు జీవితం చంచలం.
పగటి నిద్ర - రాత్రి జాగరం దోషహేతువులు.
పగటి పాపానికి రాజదండన - రాత్రి పాపానికి దైవదండన.
పగతుఁడైనా, హితుఁడైనా పైకి ఒక్క తీరుగానే ఉంటారు.
పగలు తృప్తిగాను, రాత్రి తేలికగాను భుజించు.
పచ్చకామెర్లవానికి ప్రపంచం పచ్చగా ఉన్నట్లే తోస్తుంది.
పట్టు పట్టరాదు - పట్టి విడువరాదు.
పట్టుదలతో ప్రయత్నించువాఁడు కష్టములు గడచి గట్టెక్కఁగలఁడు.
పడతి సిగ్గువిడచి పక పక నవ్వడం కానిపని.
పతికి మాఱుపలికే పడతిని పతిత అని చెప్పాలి.
పతితులతోడి పొత్తువల్ల సంక్రమించేవి వారి పాపాలు, దుర్గుణాలు మాత్రమే.
పతి లోకకంటకుఁడై కొట్టి తిట్టినా విసిగి విడచిపెట్టవద్దు.
పతిహితం కోరని పత్ని పొంతనున్నా లేకున్నా ఒక్కటే.
పదుగురితో వైరం తెచ్చుకొన్నవాఁడు ఎంత వీరుఁడైనా నశిస్తాడు.
పదుగురు పోయినదారిని పోవడం ప్రాజ్ఞులలక్షణం.

పదుగురు పలికేమాట పాటియై చెల్లునట్లు ఒక్కనిమాట ఎన్నఁడు చెల్లనేరదు.
పదునాఱేండ్లు దాటిన పుత్రుని మిత్రునిగాఁ జూడాలి.
పనిచేయఁదగిన కాలాన్ని వ్యర్థంగా దాటఁబెట్టవద్దు.
పసిపిరుపాసి పెంచినా ఉల్లి పల్లి గాబోదు.
పరదేశంలో పదిపదార్థాలతోఁగూడిన గురుభోజనం చేయబోకు.
పరబ్రహ్మధ్యానం క్రీడించేవాఁడు భోగభోగ సంగతుఁడైనా నిస్సంగుఁడే.
పరమాత్మసఖ్యం పొందాలంటే సర్వసుఖాలు త్యజించు.
పరద్రవ్యాన్ని, పరస్త్రీలనఁ గోరవద్దు – పొందవద్దు.
పరమాత్మదర్శి గోమాంసం తిన్నా అది అమృతమే.
పరమాత్మ దృష్టిలో జాతి మతాలు, స్త్రీ పురుషులు అనే భేదం లేదు.
పరమార్థం తెలిసిన పురుషుని పుట్టుక సార్థకం.
పరస్త్రీని తల్లిలాగు, పరధనాన్ని మట్టిపెల్లలాగు చూచేవాఁడే నిజమైన పండితుఁడు.
పరాజయం నిశ్చయమని తోచినప్పుడు పోరికి తలపడకూడదు.
పరాధికారం పైన వేసికోవడం ప్రాణహానికోసమే.
పరాన్నభోజనం – పరగృహవాసం కష్టాలలోకెల్ల కష్టం.
పరాయత్త వర్తనుఁడు మృతకల్పుఁడు
పరాయవాళ్లను బ్రేమించి, బ్రేమింపఁబడడం నేర్చుకో.
పరార్థం ఎవ్వరికి స్వార్థంగా తోస్తూందో వారే సజ్జనులు.
పరిచయం లేనివానికి, శక్తి లేనివానికి, చిన్నవానికి నమస్కరింపవద్దు.
పరిశీలనాదృష్టి లేనివాని బ్రతుకు బ్రతుకే కాదు.
పరీక్షించి చూచిగాని పరుని నమ్మవద్దు.
పరుగెత్తి పాలు త్రాగడంకన్నా నిలుచుండి నీళ్ళు త్రాగడం మేలు.
పరునిగూడిన పత్నిని పొందడంకన్నా దాసీసంగమం మేలు.
పరుల కలిమికి అసూయపడకు – నీ లేమికి వగవకు.

పరులకీడు తలచే పాపులు నీవంత తామే నశిస్తారు.
పరుగు ఉపదేశం చేసేటప్పుడు అంతా పండితులే.
పరులకు చక్కట్లు దిద్దడంకంటె ఆచరించి చూపడం నేర్చి.
పరులగుణములు చూచి ఈసూయపడక నీగుణములను నీవు పెంచుకో.
పరులతప్పులెంచే ముందు నీ తప్పు సరిదిద్దుకో.
పరులదోషాలు వెదకడంలో మిక్కుడు ప్రయాసపడే.
పరుల వాహాలు తీమించు - నీ అజ్ఞానాన్ని తీర్చు ఉపాయం.
పరుల మురాలను నిరాభిమానాన్ని మోయచ్చునన్ను
పరులసొత్తును మనస్సుండెనా ముట్టకెల్లలాగు చూడు.
పరులు కీడుపలికినా నీవు మేలుపలుకడం నేర్చుకో.
పరులుకోపిస్తే ప్రతికోపం చేయక స్వాదువాక్యాలు పలుకు.
పరులుచేసే ధర్మాలకు అడ్డు తగులకు.
పరువం వీడిన పడతి, ప్రాప్తి భోగపాత్రాలు కావు.
పరమవాక్కులు పలికేవానికి ప్రజలంతా ఎగతాండ్రే.
పరిపోక్తులు పలికేవాడు శిశుపాలునిలాగ త్వరలో నశిస్తాడు.
పరోగతిం తెలిసి ప్రవర్తించువాడే పండితుడు.
పరోపకారం లేని బ్రతుకు మేకమెడ చన్నులాగు దండుగ.
పర్వతశిఖరాలు, సాంద్రారణ్యాలు సంచారానికి ఇనికీవావు.
పసివానను గర్భిణి తాకితే పాప ప్రమంగా కృశిస్తుంది.
పలికి బొంకకు - ఇచ్చి తప్పుకోకు.
పలుకకు - చేసి చూపు.
పలుమార్లు నవ్వరాదు - నవ్వినా చిరునవ్వేగాని అట్టహాసం కూడదు.
పలుసార్లు శపథాలు పలికేవానికి వాక్శుద్ధి నశిస్తుంది.
పాండిత్య ప్రకర్షణకై వ్యాకులాడకు - తత్త్వంకోసం తంటాలుపడు.
పాకటుగని ప్రభువును నాకడంకంటె పస్తుండడం మేలు.
పాత్రదానం, ప్రజ్ఞానిశాస్త్రం విస్తారఫలితాల నిస్తుంది.
పాత్రాపాత్రవిచారం చేయక చేసిన యీవి యీవి కాదు.
పాత్ర మెఱిగిన దానం, క్షేత్ర మెఱిగినబీజం వివేకలక్షణం.

పాదరక్షలు లేకుండా బయటకు పోరాదు.
పాదాల తడి ఆరకుండా భోజనం ముగించేవాఁడు చిరంజీవి ఔతాఁడు.
పాదుకలతో పీఠంమీఁద కూర్చుండికాని, నిల్చుండికాని కుడువకు.
పాపవృత్తి గల పడతులను, నేస్తగాండ్రను పరిహరించు.
పాపాత్ములచిత్తం ఉంగరాలు జుట్టులాగు వక్రంగా ఉంటుంది.
పాపాన్ని, పాదరసాన్ని జీర్ణించుకోవడం దుర్భం.
పాపకర్మునకు పుణ్యచింత - అనృతవాదికి న్యాయచింత శూన్యం.
పాముకాటుకు మంత్రం - దుష్టుల దౌష్ట్యానికి దండం అవసరం.
పాముపడగమీఁద మాణిక్యం - నీచుల పాండిత్యం ఒక్కరూపు.
పాముకు పంటను - జ్ఞాతికి కంటను విషం ఉంటుంది.
పాములలో మెలగువచ్చుగాని స్వాములలో మెలగరాదు.
పారవేసిన పుష్పమాల నెన్నడు తల దాల్పవద్దు.
పాషండునకు, పతితునకు ప్రణామం చేయబోకు.
పిడికెడు బిచ్చం పెట్టనివాఁడు అర్థుల నాదరిస్తాడా ?
పరిహాసానికైనా పలికి బొంకడం కూడనిపని.
పరుల కలిమికి ఆసపడబోకు, అపకృతి చేయబోకు.
పరులకు కోపం వచ్చేటట్లు, ఎన్నఁడు పలుకవద్దు.
పరులను వంచింపబోయి తానే వంచింపఁబడతాఁడు.
పరులు ధరించిన పాదరక్షలు, పుష్పమాలలు ధరింపబోకు.
పిడుగు పడేటప్పుడు వలె కార్యం ఫలించేటప్పుడే గుట్టు తెలియాలి.
పిప్పిచెక్కలు, ఠాళ్లసున్నం, సాలెగూడుతో కూడిన ఆకులు గల
తాంబూలం చావుకు కారణమౌతుంది.
పిల్లవాఁడు లేని ఊయల ఊపితే పిల్లవానికి కడుపునొప్పి వస్తుంది.
పిల్లిని గద్దెపై బెట్టి పూజించినా అది మూషకాన్వేషణం విడువదు.
పీత శిష్టమైన జలము నెన్నఁడు త్రాగరాదు.
పుట్టింటిపదవి చూచుకొని మెట్టినింటివారిని మేలమాడడం బుద్ధిలోపం.
పుట్టినింట పెద్దకాలముంటే పుణ్యస్త్రీనైనా పుంశ్చలి అంటారు.
పుటుక ఆరంభమూ కాదు - చావు అంతమూ కాదు.

పుట్టెడు ఆముదం పట్టించుకొని పోర్లాడినా అంటనిదెన్నడు అంటదు.
పుణ్యానికి పోతే పాపం ఎదురొస్తుంది.
పుత్రులు లేనివాని యిల్లు పాడుపడ్డ దేవాలయంలాంటిది.
పురుషకారం చూపనిదే దైవం ఎన్నడూ అనుకూలించదు.
పురుషుడు ఒంటిగా తటస్థించినపుడు తరుణి గుణం తెల్లమౌతుంది.
పురుషుడు న్యాయం తప్పక ఏయుపాయం చేసైనా ద్రవ్యం గడించాలి.
పురుషుడు పుణ్యవర్తనుడైతే పూజ్యుడు లేకుంటే గర్హ్యుడు.
పురుషులకు రతివల్ల - స్త్రీలకు అరతివల్ల ముదిమి కల్గుతుంది.
పురోభివృద్ధిని అడ్డగిస్తే, పతనానికి తోడ్పడేది ఏదైనా పాపమే.
పువ్వులమ్మినచోట కట్టెలమ్మిన పౌరుష లోపం.
పుష్కలంగా ధనం ఉన్నవాడు చండాలుడైనా పూజ్యుడే.
పుస్తకం, వనిత, విత్తం పరులకు చిక్కితే పొందికగా రావు.
పూజ్యభావంతో పరులు శిరసు వంచేచోట నీవును తలవంచి వినయం ప్రదర్శించు.
పూజ్యులయెడ్ల నడవడిని వరకడిగా పెట్టుకో.
పూజ్యులు పరిభవింపబడేచోట పెక్కు ఈతిబాధలు కలుగుతాయి.
పూనిన పని ఫలించేవరకు పట్టుదల విడువకూడదు.
పూర్వజన్మలో నాస్తి నాస్తి అన్నవాడు ఈ జన్మలో దేహి దేహి అంటాడు.
పూర్ణపురుషుడు తాను నమ్మిన సత్యాన్ని పదిమందికి చెప్పడంలో జంకడు.
పెంచినదే తల్లి - పోషకుడే తండ్రి - తోడే తమ్ముడు.
పెక్కు దోషాలు గల మూర్ఖం విడచి బిత్తుగా ఉండడం నేర్చుకో.
పెక్కురు విప్రులు ఒక్కపెట్టున దీవిస్తుంటే ఒక్కడు తుమ్మినా లోటురాదు.
పెట్టితే తినేవాడేగాని తిట్టితే పడేవాడు ఏలోకాన లేడు.
పెట్టి పోసిననాటి చుట్టాలు లేమినాడు మాయమౌతారు.

పెద్ద అన్న పూజ్యతలో తండ్రికి సాటివస్తాడు.
పెద్దలసీడ తొక్కితే పెద్దల నవమానించినట్లే.
పెద్దలై పేరవడిన తల్లిదండ్రులను జులకన చేయవద్దు.
పెనిమిటి పేదవాడని పెండ్లాము,
పెండ్లాము అభాగ్యురాలని పెనిమిటి దెప్పకోరాదు.
పెద్దలు చెప్పిన సలహాను, తీర్చిన తగవును తిరస్కరింపబోకు.
పెనుగాలిచే ఎగురగొట్టబడే పులివి స్థిరలాగు గర్వశూన్యుడవై
యుండు.
పేదతీకం, యాచన కోటిగుణాలకైనా వారిస్తాయి.
పేదతీకం నీతినియమాలపరీక్షకు నీటురాయి.
పేదతీకం అనుభవిస్తూ పూర్వపుసిరి పెప్పకోవడం అవివేకం.
పేదరికష్టాలుచూచి జాలిచే శోభిస్తూఉండేవాడే నిజమైన
మహాత్ముడు.
పేదలు కూటికిలేక అలమటిస్తూఉంటే వారికష్టార్జితం అనుభవించేవారు
దేశద్రోహులు.
పేరటానికి, పంక్తిభోజనానికి ముందే పోవాలి.
పేరాస కూడదు – నిరాస తగదు.
పేరాస మనుజుని పెనుభూతంలాగు పీడిస్తుంది.
పైతొక్క చిరుసైనా పనసపండు అనుభవయోగ్యమే.
పైసా చేతలేనివాడు గడ్డిపోచవిలువ చేయడు.
పైసా విసిరితే కొండమీది కోతి దిగివస్తుంది.
పొందరానిదైనా దైవమనుకూలిస్తే సులభంగా లభిస్తుంది.
పొందిన ఉపకారం మఱచేవాడు మేలు మఱువని కొక్కరన్ననీచుడు.
పొగడ్తలకు ఉబ్బేవాడు ఒకినాడు తిట్లకు క్రుంగిపోవక మానడు.
పొరుగిళ్ళ అత్తమీద నేరాలుచెప్పే కోడలు కాపురానికి స్వస్తి
చెప్పకుంటుంది.
పొరుగువాని పూచికపుల్లైనా కోరబోకు; ముట్టబోకు.
పొలం దున్నుతూ, బరువుమోస్తూ గడ్డితినే ఎద్దు నరపశువుకన్న మేలు.

పోగాలం దాపించినవాండ్రు మిత్రులమాట పెడచెవిని పెడతారు.
పోరానిచోట్లకు పోతే రారానినిందలు వస్తాయి.
పౌరాణికుఁడు భక్షించాడని ఉల్లిపాయ నిషిద్ధం కాదా ?
ప్రకాశాన్ని, తీవ్రాగ్నిని తఱుచు చూడకూడదు.
ప్రకృతిసుందరమైన వస్తువులకు అలంకారశోభ దండుగ.
ప్రజలపాపం రాజు - రాజుపాపం పురోహితుఁడు భరిస్తాఁడు.
ప్రజలు నడిచే దోవలో విణ్మూత్రాలు విడువవద్దు.
ప్రజ్ఞకలవాఁడు తనయిల్లు పాయకుంటే వాసికెక్కలేడు.
ప్రజ్ఞానమే చైతన్యము - అదే బ్రహ్మము.
ప్రజ్ఞావంతులకు అసాధ్యమూలేదు. ప్రియవాదులకు అప్రియులు లేరు.
ప్రజ్ఞావంతులకు, స్థిరసంకల్పులకు అసాధ్యాలు లేవు.
ప్రతిక్షణం నీ ఆయువు తరుగుచున్నదని గుర్తించు.
ప్రతిభాశూన్యుని పాండిత్యం - మూర్ఖునిచేతి ఖడ్గం సమానం.
ప్రతిమతం మార్గదర్శకమే - దేని నాశ్రయించినా దైవ మనుగ్రహిస్తాఁడు.
ప్రతిశైలమందు మాణిక్యము - ప్రతివనమందు చందనము లభింపదు.
ప్రత్యభివందనము, ఆశీర్వాదము చేయనివాఁడు నమస్కరించేవాని పాపం పంచుకొంటాఁడు.
ప్రత్యభివందనం, ఆశీర్వాదం చేయనివానికి నమస్కరింపకూడదు.
ప్రత్యక్షమందు ఇచ్చకాలు పలికేవారు పరోక్షంలో అపకారాలు తలపెడతారు.
ప్రపంచములో పతివ్రతలశక్తిని మించిన ప్రతిభ లేదు.
ప్రబలులతోడి చెల్మి అబలులకు ప్రతిష్ఠాకారణ మౌతుంది.
ప్రశాంతమనస్కునకు జగమంతటా శాంతే.
ప్రస్తావానికి తగినట్లు పలికేవాఁడే పండితుఁడు.
ప్రాజ్ఞుని యందు శాస్త్రము, సత్పాత్రయందు దానము విస్తార ఫలితము నిస్తుంది.
ప్రాజ్ఞుఁడు అవహేళనములను నవ్వుచుఁ దృణీకరిస్తాఁడు.

ప్రజ్ఞులు తమ ప్రవర్తనచేతనే ప్రతిష్ఠ గడిస్తారు.
ప్రాప్తించిన వ్యసనానికి ప్రతీకారం విచారించాలేగాని తిచ్చపడి చేయరాదు.
ప్రాణం పోయినా మానం దక్కించుకోవడం సతి.
ప్రాణదాతయైన తండ్రిని కృతఘ్నుడవు కమ్ము.
ప్రాణవాయువు శరీరంలో ఉన్నంతవఱకే ఎల్లరూ క్షేమమడుగుతారు.
ప్రాణాలు కంఠగతమైనా పరుష వాక్యాలు పలుకబోకు.
ప్రాతస్స్మరణవల్ల హృదయంలో దివతాకృతి స్థిరపడుతుంది.
ప్రాతస్స్నానం ప్రతిష్ఠకికి పరిశుద్ధి హేతువు.
ప్రాయం చిక్కువైనకొద్ది ప్రతిభ కూడా పెరుగుతుంది.
ప్రాయము, ద్రవ్యము చూచుకొని గర్వింపవద్దు.
ప్రియము కాని విందు పిండివంటల చేటు.
ప్రియవాదికి శత్రువులేడు – పరుషభాషికి మిత్రుడులేడు.
ప్రేమరసంలేని గుండె – నామజపం చేయని నాలుక దండుగ.
ప్రేమించడం మానినవాడే భగవంతుని సేవిస్తాడు.
ఫలసిద్ధియందు గర్వంగాని, దైన్యంగాని కూడదు.
ఫలించిన చెట్లలాగు గుణవంతులైన జనులు వంగి ఉంటారు.
బడబాగ్ని తీరకుండా స్నానం చేయకూడదు.
బలవంతులను వశంచేసికోదలచేరాజు దానోపాయం గ్రహిస్తాడు.
బలవద్విరోధం, దుష్టసాంగత్యం చెడ్డఫలితాల నిస్తుంది.
బహుభూతకుడు పెట్టే పాయసాన్నం కంటె, యోగ్యవర్తనుడు ఇచ్చే జావ మేలు.
బాలురవద్దైనా సుభాషితం నేర్చుకోవడం తప్పుకాదు.
బాలుళ్ళు, వృద్ధులు, నాస్తికులు, మంచులు నేస్తానికి తగరు.
బాల నాయకం, బహునాయకం, స్త్రీనాయకం కార్యనాశానికి హేతువులు.
బిచ్చగాడు ఇంటింటికి పోవడం
కలిమిలో పెట్టక నావలెనే కాకుండని చెప్పడానికే.

బీదలకడుపు కొట్టి గడించేవాడు దుఃఖితుడౌతాడు.
బుద్ధిమంతులతో ఎవ్వడు తుచ్ఛసంభాషణ సేయడంలేదు.
బుద్ధితక్కువది, తోడగొట్టుది మగటిప్రేమ తోలొత్తుది.
బుద్ధిసుశిక్షితమైతే ఇంద్రియాలను, ఐహికాన్ని లెక్కచేయవలసిన పనిలేదు.
బుద్ధిమంతుడు ధనం గడించాలని యత్నిస్తాడు.
కాని అత్యాశకు లోబడడు.
బుద్ధిమంతులు రాబోయేదాని కొరకు చూడరు - పోయినదానికి దుఃఖించరు.
బెకబెకలాడే కప్పలవంటి వాగుడు కాయలను పట్టించుకోవడం
మానమే కర్తవ్యము.
బ్రహ్మ సాక్షాత్కారం పొందినవానికి
జాతి మత భేదాలు, స్త్రీ పురుష భేదాలు ఉండవు.
బ్రాహ్మీకాలనిద్ర జ్ఞానమును, పుణ్యమును నశింపజేస్తుంది.
బ్రాహ్మణులలో జ్ఞానము, క్షత్రియులలో వీర్యము పూజ్యలక్షణము.
భక్తితో భగవన్నామం జపిస్తే పాపరాశులు పటాపంచలౌతాయి.
భక్తుడు అర్ధరాత్రియందుకూడా పడకపై కూర్చుండి ధ్యానిస్తాడు.
భక్తులు మైమఱచి గానంచేసేచోట భగవంతుడు వసిస్తాడు.
భగవంతునితప్ప మానవమాత్రులను ప్రార్థించవద్దు - స్తుతించవద్దు.
భగవంతునిపై భక్తికుదిరినవాడు
నిశ్చింతుడై నిత్యతృప్తుడై ఉంటాడు.
భగవంతునిపై పూర్తి బాధ్యతలు వదలినవానికి
ఏలాటి భయము కలుగదు.
భగవంతునియెడ తీవ్రప్రేమోన్మాదం
ఒక్కక్షణకాలం కల్గినా శాశ్వతముక్తి లభిస్తుంది.
భగవంతుని శరణుజొచ్చినవాని నడవడిలో వేతడబాటు ఉండదు.
భగవదిచ్ఛకు మించి మానవుడు చేసే కార్యం తలకెట్టినా
భగ్నమే అవుతుంది.
భగవద్విశ్వాసంవల్ల పాపరాసులు సమూలం పటాపంచలౌతాయి.
భగవన్నామజపం నేడో రేపో సత్ఫలితాల నిస్తుందని నమ్మండి.

భగవత్స్వరూపులైన జీవులను ద్వేషించడమంటే
భగవ తుని ద్వేషించడమే.

భగవానుఁడు, భాగవతము, భక్తుఁడు ఒక్కరూపు.

భయపడినవారిని విపన్నులను ధైర్యవచనాలచే బుజ్జగించు.

భర్త ఏవిధంగా నడచినా భార్య పరుషాలు పలుకరాదు.

భర్తకు ఇష్టమైన నడవడి నడుపుంచడం భార్యధర్మము.

భర్త తనతోఁజెప్పిన రహస్యాలు పరాయివాళ్ళతోఁ జెప్పరాదు.

భర్త నిద్రించిన వెనుకనే భార్య పడుకోవాలి.

భర్త పల్కరించవస్తే భార్య ఎన్నఁడూ పెడమొగము పెట్టరాదు.

భర్తపై భక్తిలేని భార్యకు పదుగురిలో తలవంపులు తప్పవు.

భాగవత సేవ ఉస్తే భగవంతుఁడు హర్షిస్తాఁడు.

భాగ్యం అమరేటప్పుడు సర్వత్ర మార్గాలు కల్గుతాయి.

భాగ్యమే ఫలిస్తుంది - పౌరుషవిద్యలు అక్కఱకురావు.

భార్య అనుకూలవతియైన నీచుఁడు పరకాంతలనే వలుస్తాఁడు.

భార్యకు దండం పృథక్శయ్య - దాసికి దండం శిరోముండనం.

భార్యమాటలకు లోఁబడి ప్రవర్తించే భర్త సామాన్యంగా ఆపదల పాలౌతాఁడు.

భార్య గయ్యాళైతే మగని తప్పు - కొడుకు చెడుగైతే తండ్రి తప్పు.

భార్య నమ్మేవాఁడు ఇల్లు అమ్మడానికి ఎంతమాత్రము జంకఁడు.

భార్య, భోజనము, భోగము అనువానియందు తృప్తి వహించుట.

భార్య గుణవతియై, శీలవతియై భర్తయొక్క మెప్పు పొందాలి.

భార్య సొమ్ములు, మంచివస్త్రాలు తాల్చకుండా భర్తకంట పడకూడదు.

భార్య భర్త సమక్షమందే భుజిస్తే నిర్వీర్యసంతతి కల్గుతుంది.

భావనాశక్తి, దేశభక్తి మంచిపౌరుని లక్షణాలు.

భావ్యనర్థాలకు ప్రతీకారం చింతించడం ప్రాజ్ఞుల లక్షణం.

భుజించినపిమ్మట నూఱు అడుగులు నడచి విశ్రమించాలి.

భుజించేటప్పుడు ఒక్క పాదమైనా భూమికి తగులుతూ ఉండాలి.

భుజిస్తూ మాట్లాడేవాని ఆయువును మృత్యుదేవత హరిస్తూ ఉంటుంది.

భోగాభిలాష అనుభవించినకొద్దీ పెరుగుతుంది.
భోజనపాత్రను శూన్యంచేస్తే వచ్చేజన్మలో ఆకలిదప్పులపీడ కలుగుతుంది.
భోజనం కాగానే చదవడం, ఆలోచించడం ఆరంభించకూడదు.
భోజనానికి ముందు నీళ్లుత్రాగితే జఠరాగ్ని మందగిస్తుంది.
మంగళకార్యాలు ఆచరించేటప్పుడు కఫం, చీమిడి, ఉమ్మి విడువరాదు.
మంచిచావు చెడ్డబ్రతుకుకన్న మేలు.
మంచిచెడ్డలు తెలియని మొఱకు పశువుకన్న హీనుఁడు.
మంచిచేసినవాఁడు - దేవుని నమ్మినవాఁడు ఎన్నడు చెడఁడు.
మంచిమాట - మంచి నడత మంచిఫలితాల నిస్తుంది.
మంచివారి గుణశీలాలు మంచివారే గ్రహించాలి.
మంచివాఁడవని పదుగురిలో పగల్భాలు చెప్పుకోకు.
మంచివారితోఁగాని, చెడ్డవారితోఁగాని మంచివాఁడవుగానే నడచుకో.
మంచివారి శీలపరిమళం పదిమందిలో పొగడకున్నా వ్యాపింపక మానదు.
మండుటెండలోను, మంచు నేలమీఁదను తిరుగడం శ్రేయస్కరంకాదు.
మందుమాకులచే వశం చేసికోగోరేస్త్రీలు మగని ఆయువునే మ్రింగుతారు.
మక్కువలేని మగఁడు అడుగడుగునా నేరా లెంచుతాఁడు.
మగఁడు పరదేశం వెళ్లినప్పుడు మగువ అలంకరించుకోరాదు.
మగనికాలంలో కష్టపడ్డ మగువ సుతులకాలంలో సుఖిస్తుంది.
మగనికి, మగని యిష్టులకు సేవలుచేయడం మగువల ధర్మము.
మగనికి ఇష్టములేని పనులు విడువడమే మాన్యస్త్రీ లక్షణము.
మగనిని విడచిన జవరాలు - శిరము విడచిన వెండ్రుక శోభిల్లవు.
మతిమంతుఁడు అనర్థాలకు కారణమైన నివాసం విసర్జిస్తాఁడు.
మత్తుపదార్థాలు సేవించడం మాన్యధర్మం కాదు.
మద్యపానం, ద్యూతక్రీడ మానహాని కలుగఁజేస్తాయి.

మధురవాక్కులచే మన్ననలు, సంపదలు కలుగుతాయి.
మన మనస్సు వక్రమైతే ప్రపంచమంతా వక్రమే.
మనసా వాచా కర్మణా పరిశుద్ధుడవవు కావాలి.
మనసు విప్పి మాటాడనివాణ్ణి నమ్మితే మోసం వస్తుంది.
మనస్సున తలచిన పని మాటలచే వెల్లడించరాదు.
మనస్సు నొవ్వకుండా మాట్లాడుటే మాటనేర్పుకు సాధ్యం.
మనస్తాపం, గర్భహాచ్ఛిద్రం పక్షులకు వెల్లడించుకోవద్దు.
మనశ్శాంతికి విరోధంగా ఎన్నడు వదుచుకోవద్దు.
మనస్సునకు, వాక్కునకు ఏకంచేసి ప్రార్థిస్తే దేవుడు హర్షిస్తాడు.
మనుష్యులుండిరు కాని మాటలు కలకాలముంటాయి.
మరణించే మానవుని సేనాన్నడేవి వాని పుణ్యపాపాలు మాత్రమే.
మలమూత్రాల వేగాన్ని అరికట్టి ఇతరకార్యాలు చేయకు.
మలమూత్రాలు విడుస్తూన్నవానికి, మొగం కడుక్కొనేవానికి
నమస్కరింపకు.
మలినవస్త్రాలుగాని, విలువగల వస్త్రాలుగాని తాల్చవద్దు.
మహాత్ముల శాపవలు అలముకొన్నా అప్రయత్నంగా అంతరిస్తాయి.
మహాత్ముల ప్రణయాలు-అమరణాంతాలు -
కోపాలు క్షణభంగురాలు.
మహావీరులగాథలు చదువగా చదువగా
పందకైనా పౌరుషం జనిస్తుంది.
మహాత్ముల సంశయస్థలాలలో వారి మనఃప్రవృత్తులే ప్రమాణాలు.
మాటకారితనం, దురుసుతనం మానవునకు మరణం తెస్తుంది.
మాట్లాడకుండా, నవ్వకుండా, పరధ్యానంలేకుండా తిరగడం
మంచినియమం.
మహీమండల మేలిన మనువు, మాంధాత చేరెడు నేలకైనా
మోసుకపోలేదు.
మాట పెట్టుకైనా మనసు మధురంగా ఉండవచ్చు.
మాట మంచి లేనివాడు ముల్లోకాల కేగినా మారాములు తప్పవు.

మాటల కేడ్చే మనుష మగడికి మూడకురా లవుతుంది.
మాట, రూపు మరచిదైనవాణ్ణి చూసి మగువలు మోహిస్తారు.
మాటలచేగాని, చేతలచేగాని ఎరుటివాడికి నొప్పి కలుగఁజేయకు.
మానం కలవాఁడే మానవుఁడు – ఏపులు మానవమాత్రులు.
మానం చెఱచుకోవడంకంటె ప్రాణం విడువడము మేఁట.
మానం పోయాక ప్రాణా లున్నా, ఊడిగా పెక్కటే.
మానవంతుఁడు అవకీర్తితో జీవించడంకంటె మరణమే మేలంటాఁడు.
మానవజీవితం ఆరంభంలో అజ్ఞానాత్మకం – అంత్యంలో దుఃఖమయం.
మానవుని మాన్యతకు, ఘనతకు కాని సౌకర్యమే ప్రధానకారణం.
మానవసేవే మాధవసేవ – అదే తరణోపాయం.
మానవుఁడు ఆత్మవివేకంలేక ఎన్నిదానాలు, వ్రతాలుచేసినా ముక్తిలభించదు.
మాన్య మిచ్చేవాళ్లు లేకున్నా చెఱుబుద్ధికి లోటులేదు.
మాయమాటలుచెప్పి తప్పులు మఱుగుపుచ్చడంలో మగువలకు సాటి మగువలే.
మాయాప్రాలయెడ మాయు – సజ్జనులయెడ ఆర్జవం మర్యాద.
మాయావులు నేర్చే మందులకు మంత్రాలకు మరగవద్దు.
మాసిన తల, ఇల్లు, వలువలు దారిద్ర్య చిహ్నాలు.
మిక్కిలి వేగంగా పాతే జలాలలో స్నానం చేయవద్దు.
మితంగా, ప్రియంగా, నేర్పుగా మాట్లాడి సంఘగౌరవం గడించు.
మితభాషిత్వం మాటతప్పిదాలనుండి తప్పిస్తుంది.
మితభాషిని మేదకుడని – శాంతచిత్తుని జడుడని లోకం ఎంచుతుంది.
మితవ్యయం నేర్చాలంటే నిత్యం దినచర్య వ్రాస్తూండాలి.
మితవ్యయం సద్గుణాలకు సంరక్షకం.
మితిమీఱితే సరసం విరసమౌతుంది.
మితిమీఱిన తిండి – హద్దుమీఱిన వాగుడు కూడదు.
మిడిమిడి జ్ఞానానికున్న దడబిడలు ఉత్తమజ్ఞానాని కుండవు.
మిమ్ములను మీరే ఉద్ధరించుకోవాలి–వేఱొకఁడు వచ్చి ఉద్ధరించడు.

మిత్రలాభంకన్న మించినలాభం వేఱే లేదు.
మీకు తెలిసినదంతా చెప్పకండి - చెప్పదగ్గదే చెప్పుకోవాలి.
మీసాలు తేనె త్రాగడానికి గాని - ఎండమావులు దప్పి తీర్చడానికి
గాని పనికిరావు.
ముంగిస, పిల్లి, బిడ్డ ఎంగిలిచేసిన అన్నంమీద నువ్వులు, జలం
చలితే పవిత్రమౌతుంది.
ముందువెనుక నాభిప్రదేశములందు పిందలుపెట్టి బట్టకట్టాలి.
ముక్కు మొగం ఎఱుగనివాణ్ణి చేరదీస్తే ముప్పు మూడుతుంది.
ముండ్లున్నా, పాములుచుట్టియున్నా మొగలి ప్రేమపాత్రమే.
ముఖం పద్మదళాకారం - వాక్కు చందనశీతలం - హృదయం
కత్తెర - అతివినయం ఇవి ధూర్తుల లక్షణాలు.
ముఖస్తుతిని గోరువాఁడు త్వరలో పరాభవింపబడతాఁడు.
ముఖప్రీతికోసం ఎన్నడు ఇచ్చకాలు పలుకబోకు.
ముగ్గురిలో మంతనం ముక్కలై పోతుంది.
ముగ్గురు బ్రాహ్మణులు కలసిపోయిన పని ముందుకురాదు.
ముగ్గురు కలసి గానం, నలుగురు కలసి పయనం చేయాలి.
ముదిమి, చావు లేనివానిలాగు బుద్ధిమంతుడు విద్యాధనాలు
గడించాలి.
ముదితలజేరి ముచ్చటలాడేవాఁడు ముష్టివెధవ.
ముదిమిని కన్నకొడుకు పగవానివలె బాధిస్తాఁడు.
ముదిసి పెండ్లాడితే ముప్పు - తిండిమేర తొలఁగితే తెగులు.
ముదుక పరిహాసం మైత్రికి విషము.
మున్నూఱు శిఖలిముడుతాయి - మూడు కొప్పు లిముడవు.
మున్మూఱు యోచించి హితంగా, మితంగా మాట్లాడు.
మురహరుఁడు ముక్తి నిస్తాఁడు - ఈశ్వరుఁడు ఐశ్వర్య మిస్తాఁడు.
మూఁడురోజు లున్నవాఁడు ముఱికిచుట్టము.
మూఢుఁడు పరులకలిమి - తనలేమి తలఁచుకొని
కుమిలి కుమిలి యేడుస్తాడు.

మూఢులకు చేసే హితబోధ బురదలోపోపిన పన్నీరు లాంటిది.
మూరెడుపోయి బారెడు క్రుంగడం మూర్ఖమతుల లక్షణము.
మూర్ఖుఁడు ఎండుకట్టెలాగు ఇఱవఁబడతాడేగాని వంచఁబడడు.
మూర్ఖుల ముష్కరం పెరిగితే మహాత్ములు మౌనం వహిస్తారు.
మూర్ఖులతో ముచ్చట్లకంటె రసికులతో వాగ్వాదం మేలు.
మూర్ఖులతో వాగ్వాదం - కుత్సితులతో కుడుపు రోఁతపుట్టిస్తాయి.
మూలనున్న ముద్దరాండ్రను ముంగిళ్ల కీడ్చే గయ్యాళుల
జోలికి పోరాదు.
మృత్పిండం పరమాత్మ పెక్కురూపాలు తాల్పడంలో ఒక్కరూపు.
మృగాలబాధ వేటకానికి - పెడతలబాధ పేనుకు తెలియదు.
మృతియైనా బ్రతుకైనా మనువకు మగఁడే మనుగడ.
మృత్యువు క్రమింగకమునుపే మాధవుని భజించి తరించు.
మైత్రి కోరేవాఁడు వాగ్వాదం, అర్థసంబంధం,
వాని భార్యతో గోష్ఠి వర్జించాలి.
మొదము మూయక తుమ్మడం ఆవులించడం సభ్యలక్షణం కాదు.
మొదట తండ్రికి, గురువులకు, విప్రులకు, చుట్టాలకు
వరుసగా నమస్కరించు.
మొదట త్రోసిపుచ్చినమేలు కీడుగా తిరిగివస్తుంది.
మొదట దుష్టుణ్ణి, పిమ్మట సుజనుఁడను పూజించడం క్షేమకరం.
మోకాటి యెత్తుగల కఠినమైన పీఠమందు కూర్చుండరాదు.
మోక్షానికి జ్ఞానము - జ్ఞానానికి భక్తి - భక్తికి
పుణ్యకర్మలు కారణాలు.
మోసాలు చేస్తూ జీవితం గడపడంకంటె గంగలోపడి
ప్రాణాలు విడువడం మేలు.
మౌనం అర్థాంగీకార సూచకం - సర్వకార్య సాధకంకూడా.
మౌనం విడిచి స్నానం చేసేవాని శక్తిని, ఉత్సాహాన్ని
వరుణదేవుఁడు హరిస్తాఁడు.
మౌనంవల్ల కలహము - జాగ్రత్తవల్ల భయము లేదు.

మౌనసముద్ర ధరించేవానికి, శ్రేయస్సు కోరనివానికి నమస్కరించకు.
యథార్థవాది లోకవిరోధి, బంధువిరోధి కూడా అవుతాఁడు.
యముడు ప్రాణాలనేతీస్తాఁడు - వైద్యరాజు ధనాన్ని, ప్రాణాన్నీ స్తాఁడు.
యవ్వన వివాహాలు, అతిబాల్య వివాహాలు అనర్థకాలు.
యాచనచే మానవుఁడు అల్పుఁ డౌతాఁడు. గౌరవం నశిస్తుంది.
యావజ్జీవం వేధించే పేదఱికం కంటె తత్కాల బాధగల చావు మేలు.
యుక్తాయుక్త విచారం చేయక ఏ కార్యానికి పూనుకోకు.
యాచనచే విష్ణువంతవాఁడు కూడా నామనుఁడు అయ్యాడు.
యాచించు బ్రతకడంకన్న మానవంతునకు చావే మేలు.
యాచించువఱకే గౌరవం నిలిచి యుంటుంది.
యత్నం చేయనిదే విత్తంగాని, కార్యసిద్ధిగాని చేకూరదు.
యుక్తాయుక్త వివేకం, వినయం, సన్మార్గం విడచిన గురువునైనా శిక్షించాలి.
యోగ్యతగల కొడుకువల్ల కులానికి ఖ్యాతి వస్తుంది.
యోగ్యతకు వస్త్రం, వపుస్సు, వాక్కు ప్రధానసాధనాలు.
యౌవనం గతించాక భార్యను,
జీర్ణమయ్యాక అన్నాన్ని ప్రశంసించాలి.
యౌవనగర్వం, ధనగర్వం మూన్నాళ్ల ముచ్చట్లు.
యౌవనమున సౌశీల్యము గలవాఁడు వార్ధకమున గౌరవింపఁబడతాడు.
ఱంకు నేర్చిన లంజ జొంకడానికి జంకదు.
రత్నాలు, నేయి, పుష్పాలు, మంగళ
ద్రవ్యాలు వీనిని తాకకుండా బయలు వెడలకూడదు.
రత్నాలన్నీ ఒక్కచోట - నత్తగుల్లలన్నీ వేఱొక్కచోట.
రసజ్ఞత చాలని చదువు ఎంతున్నా రచ్చ కెక్కదు.
రథగమనానికి చక్రాలలాగు - కార్యసిద్ధికి దైవపౌరుషాలు అవసరం.
రాజు, దైవం, గురువు, ముదుసళ్ళు, గర్భిణి, బాలురు వీళ్లను వట్టి చేతులతో చేరవద్దు.
రాజవీథిని తిరిగే భద్రగజం కుక్కకూతకు బెదరదు.

రాజమార్గంలో కార్యసిద్ధికలుగుతూంటే సందుగొందులదారి పట్టవద్దు.
రాజాను గ్రహం పొందినవానికి సర్వసంపదలు కలుగుతాయి.
రాజెట్లో ప్రజలట్లని నీతికోవిదుల వాక్యం.
రాజునకు కంటను - పాముకు పంటను సమముంటుంది.
రాత్రింబవళ్ళ రూపంలో కాలచక్రం
తిరుగుతూన్నకొద్ది నీ ఆయువు తిరుగుతోందని గుర్తించు.
రాత్రులందు జాగరం - పగటిపూట నిద్ర రానింపదు.
రాత్రులందు దీపం లేకుండా భుజింపకూడదు.
రాత్రులందు చెట్లక్రింద విశ్రమింపవద్దు.
రానిది కోరినారాదు - వచ్చేది కోరకున్నా వస్తుంది.
చిత్తశోధికలచేత కార్యాలు సిద్ధింపవు - పురుషకారం చూపాలి.
రేపు చేయవలసిన పని వీలైతే నేడే చేయాలి.
రేవాతీరంలో తపస్సు - కురుక్షేత్రంలో దానం కోటిగుణితమైన ఫలితాల నిస్తాయి.
రోగికి మందే గంగాజలం - వైద్యుడే నారాయణుడు.
రోగియైనా, మందుడైనా మగనిని రట్టు చెట్టకూడదు.
లక్ష తీర్థాలు సేవించినా, నూఱు సోములు సోచినా చిత్తశుద్ధిలేక ముక్తి లభింపదు.
లక్ష్మి ఆదరముంటే కష్టాలు - సుఖాలుగను, దోషాలు - గుణాలుగను మారుతాయి.
లక్ష్మి సర్వదా లోభినే ఆశ్రయిస్తుంది - మేఘుడు గిరులందు, జలధులందు వర్షిస్తాడు.
లండల యిండ్లు - లోతునీళ్ళు ప్రాణం తీస్తాయి.
లేగదూడను గట్టిన త్రాటిని దాలరాదు.
లేమి, యాచన గుణవంతునికైనా కళంకం తెస్తాయి.
లోకనింద పొందాక జీవించినా చచ్చినా ఒక్కటే.
లోకులు సంకటాల్లో మహోత్సాలమార్గ మనుసరిస్తారు.
లోన కౌపీనం లేకుండా వస్త్రం మెన్నడు ధరింపరాదు.

లోభంవల్ల కామం, మోహం, దుఃఖం, నాశం వరుసగా కల్గుతాయి.
లోభికి యాచకుడు, చోరులకు చందుడు, జారకాంతకు మగడుశత్రువు.
లోభి తా డినక, పరులకు బెట్టక సొత్తు కూడబెట్టుతాడు.
లోభిసొత్తు దొంగలపాలో, దొరలపాలో, నేలపాలో కాకతప్పదు.
లోభిని ధనంచేత – కుపితుని నీతిచేత వశం చేసికోవాలి.
వంకర పడక – వంగి కుడుచు అపాయకరం.
వంగి నోటతో జలం త్రాగేవాడు కుక్కై – బన్మిస్తాడు.
వంచకులకు నాలుక తీపి – హృదయం విషం.
వంచకులయెడ వంచన చూపనివారు విధిగా చెడిపోతారు.
వంచకులకు సాహసం – కాఠిన్యం స్వభావసిద్ధ గుణాలు.
వందలలో శూరుడు, వేలలో విద్వాంసుడు వెలుస్తారు.
వంటయిల్లు, పడకగది సౌఖ్యంగా, పరిశుభ్రంగా ఉంచాలి.
వచ్చిన పేరు చచ్చినా పోదు.
వచ్చేటప్పుడు ఉత్సవంచూచేవాడు కష్టంకలిగించి పోతాడు.
వడ్డీమీది పేరాస అసలుకే మోసం తెస్తుంది.
వదరుబోతులవద్ద మతిమంతుడు మౌనం వహిస్తాడు.
వదరుబోతుతనము పశ్చాత్తాపమునకు హేతువు.
వయస్సంపదకు వన్నె దెచ్చినది సౌశీల్యమేకాని వార్ధక్యము గాదు.
వయస్సు గతించాక కామవికారం –
విత్తం వ్యయమయ్యాక పరివారం ఉండబోదు.
వయస్సు వెళ్ళకమునుపే విష్ణుని ధ్యానించి తరించు.
వయోగుణశీలాలు సమానమైతే వధూవరులు శోభిస్తారు.
వరవిక్రయం – కన్యాశుల్కం సంఘసంస్కృతికి తీరని లోపాలు.
వర్షాహీనుణ్ణి – వివేకహీనుణ్ణి లక్ష్మి విడనాడుతుంది.
వానరాక, ప్రాణాల పోక తెలియబడదు.
వానలో పరుగెత్తకు – ముతికిలో నిలువకు.
వాక్కులలో చూపే వేదరికం వేలతనానికి నిదర్శనం.
వాగ్వాదం, పిడివాదం మైత్రికి విరోధం.

విజ్ఞానం ముందుకుసాగినకొద్దీ వినాశం వెన్నాడుతోందన్నమాట.
విజ్ఞుడు ప్రగల్భాలు పలుకడు – పనులు చేసి చూపుతాడు.
వితీరణవాక్యాలు పల్కేవాడు చిల్లిగవ్వైనా విడువలేడు.
విత్తం ఆర్జిస్తూన్నంతవఱకే ఆలు బిడ్డలు ప్రేమిస్తారు.
విద్య ముగించేవఱకు బ్రహ్మచర్య మవలంబించు.
విద్యను, కీర్తిని ఆర్జించడంలో పగలతో స్పర్ధ వహించు.
విద్య, వినయం, విత్తం గల వయోవృద్ధులను సేవించు.
విద్యాగంధంలేని మొఱకుకు సదుపదేశాలు రుచించవు.
విద్యార్థుల రాజకీయాలు విద్యానాశానికే హేతువౌతాయి.
విద్యార్థులు భోగచిహ్నమైన తాంబూలం విడచిపెట్టాలి.
విద్యావంతుని, విభుని, వయోజ్యేష్ఠుని అవమానింపబోకు.
విద్యావంతులకు విదేశము – మృదుభాషలకు పైరము లేదు.
విద్వాంసులకు వేషము – జ్ఞానికి తీర్థసేవ వ్యర్థము.
విద్వాంసులపట్ల వినయము – వంచకులపట్ల కపటము చూపు.
విద్వాంసులు లేనిచోట అల్పబుద్ధులే సమ్మానింపబడతారు.
విధికృతం తప్పించుకోవడం – ఎవరి వశముకాదు.
విధి ప్రతికూలిస్తే మిత్రులు శత్రులౌతారు.
వినయం లోకవశ్యం – విద్య రాజవశ్యం.
వినయం సర్వగుణాలకు శోభనిస్తుంది.
వినాశకాలానికి విపరీతబుద్ధులు – చెట్టు చెడుకాలానికి కుక్కమూతి పిందెలు.
విన్నవన్ని విశ్వసించకు – విశ్వసించినవి వెలిపుచ్చకు.
విప్రులకు, గురువులకు, పూజ్యులకు అభివందనం చేయాలి.
విపత్కాలంలో ఖేదపడడం – సంపదలలో మోదపడడం వివేక లక్షణం కాదు.
విలువైనకాలం ఋణమైనా వమ్ముచేయవద్దు – గడచినకాలం తిరిగి రాదు.
వివాదం ఉన్నప్పుడు వెన్నాడేవాండ్రు అది తొలగితే తప్పుకొంటారు.

విరక్తునకు ద్రవ్యదానం, సముద్రునకు వర్షదానం దండుగ.
వివాహం చేసికొనే యువకుడు సద్వంశంలో పుట్టిన కన్యను ఎన్నుకోవాలి.
విభవంలేని విత్తం సౌరభంలేని సూనం లాటింది.
వివాహమైనా వివాదమైనా సమానులకే శోభిస్తుంది.
వివేకం గల చిత్తంకంటె యోగ్యుడైన చెలికాడు వేఱొకడు లేడు.
వివేకం చెఱిచే లోభం ఇహములకు కారణం అవుతుంది.
వివేకం నశించినవారు నూఱువిధాలుగా పతనమవుతారు.
వివేకంలేని రాజును సేవించడంకంటె వనవాసం మేలు.
వివేకంలేని వృద్ధుడు పసిపాపకంటె నికృష్టుడు.
వివేకంలేని విద్యవల్ల అనర్థాలేకాని ఉపకారాలు సున్న.
వివేకహీనునియాత్మ పిచ్చివానిచేత కత్తివంటిది.
వివేకహీనుని శాస్త్రజ్ఞానం గుడ్డివానిచేతి దివ్వెలాంటిది.
వివేకంలేని శాస్త్రవేత్త పాకరసం తెలియని తెడ్డుతో సమానం.
వివేకిని సంపదలు - అవివేకిని ఆపదలు వరిస్తాయి.
విశ్వాసం కలవానికి విష్ణువే రక్షాకవచం.
విషం విషం కాదు - బ్రాహ్మణి త్తమే నిజమైన విషం.
విషజంతువుల జోలికి పోవడం ప్రాణాపాయం కొని తెచ్చుకోవడమే.
విషయభోగాలు నీచాతి నీచాలని నిశ్చయించుకో.
విషయసుఖాలు పరిణామాలలో విషఫలితాల నిస్తాయి.
విషవృక్షమైనా పెంచినదానిని తానై ఛేదింపరాదు.
వీపుపై కొట్టవచ్చునుగాని పొట్టపై కొట్టకూడదు.
వీర్యనష్టంవల్ల శక్తిసామర్థ్యాలు పమ్మెపోతాయి.
వృక్షాగ్రంపైన ఉన్నా కాకి గరుడుఁడౌ కాబోదు.
వెంటనే ఇచ్చే వాఁడు నేర్పరి - లేదనేవాఁడు వెక్కిలి నేర్పరి.
వెకిలినవ్వులు, వెక్కిరింతలు కలతలు తెస్తాయి.
వెంకాంత లెందఱున్నా కులకాంతకు సాటిరారు.

వేకువనే బాహ్మీముహూర్తంలో పడకనుండి లేవడం బుద్ధి వికాసానికి హేతువు.

వేగిరపడక ఓర్చియుంటే సకలసౌఖ్యాలు కల్గుతాయి.

వేకువనే నిద్దుగనుండి లేచి కుడిఅఱచేతిని జూచుకో.

వేకువనే నేతియందు ప్రతిబింబం చూచుకొంటే ఆయువు పెరుగుతుంది.

వేకువనే లేచి స్త్రీ గృహకృత్యాలు నిర్వర్తించుకోవాలి.

వేగిరపడి పనిచేస్తే విపరీత ఫలితాలు తప్పవు.

వేదాంతోపదేశాల పేరుతో ఇంట్లు గుల్లచేసే గురువులను వర్జించు.

వేల్పులకెల్లా వినాయకుఁడే మొదటి పూజ్యుఁడు.

వేమధారిని విజ్ఞుఁడనుకోవడంకన్న వెంగలితనం లేదు.

వేషభాషలచే ఎంతయాడంబరం గూర్చుకొన్నా జాతిలక్షణం బయటపడకపోదు.

వేషభాషలు చూచి పీటవేసేవాఁడు వెంగళప్ప.

వేశ్యలలో అనురాగం - ఎండమావులలో నీళ్ళు కానరావు.

వేశ్య, వైద్యుఁడు, న్యాయవాది డబ్బు గుంజడంలో ఒకరి నొకరు తీసిపోరు.

వైరాగ్యం లేని సన్న్యాసం - భూతదయలేని జ్ఞానం కోళ్ళిల్లవు.

వైద్యుల యింటగాని, వైద్యమిత్రుల యింటగాని తుమువరాదు.

వైశ్యుని 'క్షేమమా' అని 'సుఖమా' అని పలుకరించాలి.

వైశ్యులలో ధనాధికుఁడు - విప్రులలో విద్యాధికుఁడు పెద్ద.

వ్యక్తులకూటమిలో వ్యక్తిపరే ప్రవర్తించడమే నీతికి మూలము.

వ్యర్థంగా ఎన్నడు దేవుసిమీద ఒట్టు పెట్టుకోకు.

వ్యసనాలకు వశంకానివాఁడు మంగళాలు పొందుతాఁడు.

వ్యవహారంచేతనే శత్రులు మిత్రులు కలుగుతూంటారు.

వ్యాసవాణ్ణి, కోసవాణ్ణి వమ్ముడం నీతికాదు.

వ్యేళికి రత్నాలు ధరించకయు, ఉత్తరముఖంగా కూర్చుండియు భుజింపరాదు.

శంకరా! ప్రారబ్ధకర్మవశంచేత ఏజన్మ వచ్చినా నీపాదారవింద సేవనం అనుగ్రహించు.
శక్తికి మించినదానం – తలకు తగని కోపం చేయవద్దు.
శతునకు, శత్రువునకు, కృతఘ్నునకు నమస్కరించవద్దు.
శత్రుని మిత్రునిగాఁజేసికొన్నవాఁడే నిజమైన వీరుఁడు.
శత్రుబలం తెలిసికోక దాడిచేసేవాఁడు అగ్నిలోఁబడ్డ మిడుతలాగు నశిస్తాఁడు
శంకరా! నిన్ను బ్రహ్మత్వముగాని, విష్ణుత్వముగాని కోరను.
మోక్షమే కోరెదను.
శయ్య, కరము, పీఠము అనేవానిపై అన్నముంచుకొని తినవద్దు.
శరణన్న శత్రువునైనా రక్షించడంకంటె సుకృతం లేదు.
శరీరపటుత్వం తగ్గి, తలనెరసి, పండ్లూడి, కట్టె చేతికివచ్చినా ఆశవీడలేదు.
శరీరమున ఆరోగ్య మెట్టిదో ఆత్మకు సౌశీల్య మట్టిది.
శరీరమే నీదిశానప్పను ఆలుబిడ్డలు నీవారెట్లౌతారు.
శరీరానికి హితవు, పథ్యము అయ్యేపదార్థాలను మితంగా భుజించు.
శరీరారోగ్యం ప్రధానంగా కాపాడుకొంటూ సర్వార్థాలు సాధించు.
శవాన్ని చూచి హుంకరించడం దోషాలలోకెల్ల దోషం.
శాంతస్వభావంతో ఎదుటివారి తప్పులను మన్నించడం నేర్చుకో.
శారీరకపాపంకన్న మానసికపాపం కొన్నిరెట్లు గొప్పది.
శిఖరంలేని దేవాలయముండలి దేవునకు నమస్కరింపకు.
శిబి మాంసం కోసి యిచ్చాఁడు – దధీచి వెన్నెముక దానంచేశాఁడు.
శిరస్సు, ముక్కు, చెవులు, పాదాలు అనువానియం దెల్లప్పుడు శ్రేలముంచుకో.
శివకేశవులలో ఒక్క దైవాన్ని నమ్మి స్థిరచిత్తంతో ఉపాసించు.
శివకేశవులను భజించేవారికి జ్ఞానమోక్షాలు సిద్ధిస్తాయి.
శిలరక్షణకై శరీరాన్ని (తృణప్రాయంగా ఎంచి) బలి యిచ్చినా తప్పులేదు.

శునకవృత్తివంటి సేవాధర్మముకంటె స్వేచ్ఛావృత్తి మేలు.
శూద్రులలో వయోవృద్ధుఁడు, విప్రులలో విద్యావృద్ధుఁడు పూజ్యుఁడు.
శ్రుతి స్మృతుల నాశం, విప్రజాతి పతనం కలిమహిమవల్లనే కాని వేఱుకాదు.
శూన్యగృహమందు, శ్మశానమందు నిద్ర పనికిరాదు.
శౌచకర్మయందు కుడిపాదాన్ని, ఇతరకర్మలందు ఎడమపాదాన్ని ముందుగా కడగాలి.
శౌచాచారాలు విడచి పుణ్యకర్మ లెన్నిచేసినా ఫలం సున్న.
శ్రద్ధాభక్తులు లేక చేసినదానం దవ్యంచేటు శ్రమచేటు.
శ్రాద్ధకర్మలు చేయించే పురోహితు నింట ఎన్నడు భుజింపవద్దు.
శ్రీకాముఁడు పశ్చిమాభిముఖంగాను.
సత్యకాముఁడు ఉత్తరదిఙ్ముఖంగాను భుజించాలి.
శ్రీవైష్ణవుఁడు చెఱువులో మడ్డి కడిగాడని
అది శిష్టాచార మనవచ్చునా!
షండునకు కన్యాదానం - అంధునకు దీపదానం దండుగ.
సంకల్ప వికల్పాల నాశమే జనన మరణాల విడుపు.
సంకల్పాల నతిక్రమించఁగల్గినపుడే మానవుఁడు శక్తిసంపన్నుఁడౌతాఁడు.
సంగమువల్ల కామము - కామమువల్ల క్రోధము కలుగుతుంది.
సంగీతం చెదరినచిత్తాన్ని, ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంది.
సంగీత సాహిత్యాలరుచి యెఱుఁగనివాఁడు కొమ్ములు, తోఁక లేని పశువుతో సమానం.
సంతుష్టిలేని విప్రుఁడు - తుష్టిగల రాజు నశిస్తాఁడు.
సంపదను గంపలతో నింపుకొని తానే సుఖింపదలఁచేవాఁడు దుఃఖితుఁడౌతాఁడు.
సంఘీభావ మెంతటి ఘనకార్యాలనైనా సాధిస్తుంది.
సంతృప్తిలేని మానవుఁడు సప్తద్వీపాలుతిరిగినా సుఖించలేఁడు.
సంతోషం చింతలను పోఁగొట్టి బలోత్సాహాల నిస్తుంది.

పంతోమంగాని, కోపంగాని మితం తప్పితే ప్రమాదం.
పందేహాముతో ఆరంభించిన పని ఎన్నడు ఫలింపనేరదు.
పంధ్యవేళ కుడుపు, చదువు, స్త్రీసంగమము విడచిపెట్టు.
పంధ్యోపాసన చేయని సోమరి సూర్యహత్యాపాపం పొందుతాడు.
పంధ్యాసమయమందు మలమూత్రాలు విసర్జించుట దూష్యము.
పంపదలున్నచోట వినయం – వినయ మున్నచోట సిరి ఉండదు.
పంపదలు, పదవులు, ప్రాయము మూన్నాళ్ళ ముచ్చట్లు.
పంపూర్ణతకు పచ్చింత, పరళభామణం, పత్పవర్తన యోగ్యలక్షణాలు.
పంసారసాగరం దాటాలంటే పజ్ఞనపాంగత్య మనేనావ నాశ్రయించు.
పంసారశకటం చక్కగా నడవాలంటే ఎడ్లనీదంపతులు పొత్తుగా ఉండాలి.
పంసారానికి మించిన వైరి – గురువును మించిన రక్షకుడు లేడు.
పంసారి గొంగళిపురుగులాగు కోర్కెలనే వలలో చిక్కుకొంటాడు.
పగం చచ్చి అమగవస్తే పూర్తిగా చచ్చిపోదంటాడు.
పజ్ఞన పాంగత్యం పర్వ పయోజనాలను సాధిస్తుంది.
పజ్ఞనుడు తలచేది, చెప్పేది, చేసేది ఒక్కటే.
పజ్ఞనుడు పజ్ఞనుడు కలిస్తే చల్లనిపసంగాలు సాగుతాయి.
పత్యం, జ్ఞానం, ధర్మం, దయ, శాంతి, క్షమ అనేవి మానవుని దగ్గఱిచుట్టాలు.
పత్పురుషుడు చేస్తాడేగాని చెప్పడు – దుర్జనుడు చెప్పుసేకాని చేయడు.
పత్పురుషుల సంపదలకు దీనరక్షణమే వినియోగము.
పత్పురుషుల పర్వకర్మలు పర్వశేయస్సు కోసమే.
పత్పురుషులు కిలిమికి మోదింపరు – లేమికి వగవరు.
పత్పురుషులను, గురువులను, పితరులను అపమానింపవద్దు.
పత్పురుషుడు తోడి పాంగత్యం పరుసవేదిలాంటిది.
పత్యముకంటె సుకృతము – అసత్యముకంటె పాతకము లేదు.
పత్యమును మించిన ధర్మము – తల్లినిమించిన దైవము లేదు.

సత్యమును ముందటి సర్వస్వధర్మాలు ధూళి, కర్పూరాలు.
సత్యమే సర్వానుభవారము – సర్వవిచారమూలము.
సత్యమున్నచోట ధర్మము – ధర్మమున్నచోట జయము తథ్యము.
సదాచారం లేనివాణ్ణి వేదాలైనా పఠించి ఏమి లాభం చేయలేవు
సత్యసంధుడు కాని వాడు సత్యస్వరూపుడైన దేవుని గనలేడు.
సద్గోష్ఠిసమము, సద్విద్యాసాధ్యము సత్పురుషులకి సాధ్యాలు.
సమదోషత వ్యాయము – పక్షపాతించకోవము పండితలక్షణాలు.
సమయంలో అన్నార్థము – ఉద్యోగికి మూడు కీలము లేకు.
సన్యాసులకి నారమే శ్రీవారినేన – బాగవతనేన.
సమాజానికి నీతిబాహ్యమైన కూడదని లేదా అదుపాజ్ఞలో వుంచుతుంది.
సమిధలు, పుష్పాలు, దర్భలు చేతనున్నవాడు
అభిషేకమును చేయకూడదు.
సముద్రవృష్టి – ఫలటిపీరం ఫలయోజనం లేదు.
సముద్రాన్నైనా ఈదవచ్చుగాని సంసారమీది బెడ్డుచేరడం కష్టం.
సరసుల మాటలకర్థం మొఱఖిలకు తెలియదు.
సరసము తెలియని మూర్ఖులవద్ద కవితాగోష్ఠి దండుగ.
సరసము మేర మీఱితే విషమవ్రతుండు.
సరసులు కానివారి సంభాషణ లవిటోక్తిలాగు సాగకూడదు.
సర్పసాలకు కోరలుండు – స్త్రీలకు మనస్సునందు విష ముంటుంది.
సరోగత, అలసత, స్త్రీసేన, స్వస్థానక్షేమ మహాత్వానికివ్యాఘాతాలు.
సరోవరాలు, సజ్జనులు రూపు తాల్చినది పరోపకారానికే.
సర్పం నివసించే గృహము – దుష్టులతోవాసము సర్వనాశనానికే.
సర్పాలకు పంటను, జ్ఞాతికి కంటను, శత్రువుకు నిలువెల్లను
విష మంటుంది.
సర్వానిష్టాలకు పుట్టినిండ్లు 1. పరస్త్రీసంగమము 2. పరద్రవ్యవాంఛ
సర్వగుణాలు సువర్ణాన్ని ఆశ్రయించి ఉన్నాయి.
సర్వదా మొగము ముడుచుకోవుకు – చిఱునగవు అలవర్చుకో.
సర్వదా హరినామకీర్తన జరిగేయింట పిశాచం చొరదు.

సర్వదోషాలకు నిలయమైన దురాశకు వశము కాబోకు.
సర్వమతాల ఆశయాలు పైకి భిన్నంగా ఉన్నా లక్ష్య మొక్కటే.
సాధుసంగమవల్ల ఎంతరిమఁడైనా మార్దవం పొందుతాఁడు.
సర్వులను నమ్ముట, అవమానించుట శ్రేయస్కరం కాదు.
సహవాసంచేత గుణము కాని, దోషము కాని సంక్రమిస్తుంది.
సాధుపురుషులు తమకు చేసిన ఉపకార మెన్నడు మఱువరు.
సాధువులకు అహితం చేసేవాఁడు,
దుష్టులకు హితంచేసేవాఁడు కీడొందుతాడు.
సాధు సజ్జన సంతాపము సర్వానర్థాలకు కారణము.
సాధువులైన సజ్జనులను, భాగవతులను సేవించుటకన్న సుకృతంలేదు.
సాధ్యమైతే మడ్డుచుల వాంఛ వర్జించు లేక తగ్గించు.
సాయం ప్రాతః కాలములందు మాత్రము
లఘువుగా భుజించేవాఁడు సదోపవాసి.
సిగ్గుగల వెలయాలు - లజ్జవిడచిన కులకాంత నశిస్తుంది.
సిరివేళ మురిసిపోవడం - లేమివేళ బెంబేలు పడడం బేలతనము.
సుందరుఁడైనమగని పొత్తువిడచి కురూపియైన
విటు నాశ్రయిస్తుంది స్త్రీ.
సుకృత దుష్కృతాలు మాత్రమే మరణించేవానిని వెన్నాడేవి -
సిరిసంపదలు కావు.
సుఖభోగాలకు స్వకర్మసూత్రానుబంధమే కారణమని నమ్ము.
సుఖభోగాలు, శరత్కాలమేఘాలు క్షణభంగురాలు.
సూది దొంగిలిస్తే దబ్బనం పోతుందన్నమాట ఎన్నడు మఱువకు.
సువర్ణం పెక్కుసొమ్ములవుతుంది-పరమాత్మ పలురూపాలు తాలుస్తుంది.
సూది దొంగిలిస్తే దబ్బనం పోతుందన్నమాట మఱచిపోకు.
సూర్యకిరణ స్పర్శలేనిది - నురుగుకలది అయిన జలమును త్రాగకు.
సూర్య చంద్రాగ్నులకు, స్త్రీ గో విప్రులకు ఎదురుగా మలమూత్రాలు
విడువకు.

సూర్యచంద్ర గ్రహణాలలో జలాలన్ని గంగోదకాల లాగు పవిత్ర మౌతాయి.

సేనచెడరితే సేనాపతి తప్పు - కూఁతురు చెడ్డదైతే తల్లి తప్పు.

సొత్తు వ్యయమయ్యాక పొదుపుచేస్తేనా లాభం లేదు.

సోమయాజికొడుకు కుక్కనుజంపితే అది అన్యాయమార్గమవుతుందా?

సోమరి తాను చేయఁదగ్గ పనియేమో తెలియక అటు నిటు తిరుగుతూంటాఁడు.

స్త్రీ తాను కాపురముండే యింటిని పరిశుభ్రం చేసికోవాలి.

స్త్రీ రాయకం, బాలనాయకం, బహునాయకం, అనాయకం కార్యనాశానికి హేతువులు.

స్త్రీని అవమానింపవద్దు - మిక్కిలి నమ్మి ఉండవద్దు.

స్త్రీ నిప్పుకుండ - పురుషుఁడు నీతికుండ.

స్త్రీ పాపం భర్త భర్త పాపం గురువు భరిస్తాడు.

స్త్రీపై నిదృష్టి రెండవసారి పడకుండా కాపాడుకో.

స్త్రీ బిచ్చకత్తెలతో కులటలతో చెలిమిచేయడం చేటుకే.

స్త్రీ భర్తను, అత్తమామలను దేవతలని తలఁచి పూజించాలి.

స్త్రీభోగంవిడిస్తే మానవుఁడు ప్రపంచాన్ని జయించినట్లే.

స్త్రీభోగం వర్జించినవానికి భగవానుఁడు సన్నిహితుఁడు.

స్త్రీల చిత్తవృత్తులు, పురుషుల భాగ్యరేఖ దేవతలకైనా తెలియదు.

స్త్రీలను, వైశ్యులను నమ్మితే చెఱుస్తారు జాగ్రత్త.

స్త్రీల పాదాలవైపుచూడు - ముఖమువైపు చూడవద్దు.

స్త్రీలు చెలరేగినా, సాధులు కోపించినా అనర్థాలుతప్పవు.

స్త్రీలు దుర్జనసాంగత్యాన్ని - రాజులు అపాత్రులను ఆశిస్తారు.

స్త్రీలు వీధిగుమ్మమువద్ద నిలువబడడము గొప్పతప్పిదము.

స్నానంచేసిన కట్టుబట్టతో ఎన్నడు తలతుడుచుకోకు.

స్నానంచేసేవానికి, సమాధిలోఉన్నవానికి, ఆవలిస్తూన్నవానికి, పరుగెత్తేవానికి నమస్కరింపఁబోకు.

స్థానాంతరము విచారించుకోక పూర్వస్థాన మెన్నడు విడువరాదు.

స్నానంచేశాక తడివెండ్రుకలు దులుపుకోవడం దూష్యం.

స్నానంచేసినవెంటనే నిద్రింపరాదు – ఆహారము తీసికోరాదు.

స్నాన జప హోమాలు చేయక విప్రుఁడు కుడువరాదు.

స్నానానికి పూర్వము ధరించినవస్త్రమును తిరిగి కట్టరాదు.

స్వగృహమందు తూర్పు శిరస్సుగాను – ప్రవాసమందు
పశ్చిమ శిరస్సుగాను పండుకోవాలి.

స్వగృహమందు మూర్ఖుఁడు, స్వదేశమందు రాజు పూజింపబడతాఁడు.

స్వతంత్రము స్వర్గలోకము – పరతంత్రము ప్రాణసంకటము.

స్వమతధర్మాలపై దీక్షఉండవచ్చుకాని దురభిమానము కూడదు.

స్వయంకృషివల్లనే కీర్తిపొందేవారు ఉత్తమశ్రేణికి చెందుతారు.

స్వయంగా అభ్యంగనంచేసికోవడం పుత్రనాశానికి హేతువు.

స్వయంగా పాదరక్షలను మోసికొనిపోవడం దూష్యం.

స్వర్గకాము ధర్మశాస్త్రమును యత్నపూర్వకముగా చదవాలి.

స్వర్గానికి, భూమికి జ్యోతి భగవానుఁడే.

స్వల్పవిషయాలలో సైతము త్రాసునకు, నీచునకు రవ్వంతైనా
భేదము లేదు.

స్వామికి తఱిఁయెఱిఁగి భృత్యుఁడు హితము చెప్పనిచో
స్వామిద్రోహి ఔతాఁడు.

స్వామిరక్షణము చేయని సేవకుఁడు స్వార్థపరుఁడు, కృతఘ్నుఁడు
అనిపించుకొంటాఁడు.

స్వార్థపరుఁడు నా కాయుష్యం – నా కారోగ్యం – నాకు భోగం –
నీకు రోగం అంటాఁడు.

స్వార్థపరునకు తల్లి, పిల్ల – గురువు, దైవము అనే భేదము లేదు.

స్వేచ్ఛావృత్తిలో ఉన్నసుఖము – సేవాధర్మములో లేదు.

హరినామ సంకీర్తనవల్ల భగవానుఁడు తప్పక దర్శనమిస్తాఁడు.

హితము కలికేవాడు, వినేవాడు ఈ జగత్తులో మిక్కిలి అరుదుగా ఉంటారు.

హితముగా, మితముగా, ప్రియముగా, అర్థవంతముగా మాట్లాడు.

హితమైన మనస్సునకు ఇంపుకూర్చే వాక్కు దుర్లభము.

హితవాదినంటే హితశ్రోత కడు దుర్లభుడు.

హీనూచలము కంపించినా – అగ్ని చల్లవచ్చు పర్వతము పగిలినా సత్యవ్రతము వీడకు.

హీనుడు ఎంతదైన్యము చూపినా వానికెవ్వరూ సాయము చేయరు.

హీనుని చెట్టబట్టినచో మాన్యునకైనా లాఘవము తప్పదు.

హృదయము ఏకీతిగా ఉంటే లోకము ఆ కీతిగా ఉంటుంది.

హృదయవైశాల్యము, విశ్వప్రేమ, ఉపకారము అలవర్చుకో.

హృదయాలు కలువనివారు మిత్రులు కారు – పరిచితులు మాత్రమే.

విద్యార్థకల్పతరువు

ద్వితీయ సంపుటము

సంస్కృతకవులు

అంగిరో మహర్షి : బ్రహ్మమానసపుత్త్రుఁడు. భార్య : శ్రద్ధాదేవి. బృహత్కీర్తి, బృహజ్జ్యోతి, బృహద్బ్రహ్మ, బృహన్మనసుఁడు, బృహన్మంత్రుఁడు, బృహద్భానుఁడు, బృహస్పతి అను ఏడుగురు పుత్త్రులు గలరు. భానుమతి, రాక, సినీవాలి, ఏకానేక, అర్చిష్మతి, హవిష్మతి, మహామతి అను ఏడుగురు పుత్త్రికలు కలరు. ఇతని కుమారులను, మనుమలను, ముని మనుమలను గూడ అంగిరసులనియు, ఆంగీరసులనియు శ్రుతి స్మృతి పురాణములు వ్రాసియున్నవి. వీనివంశమువారే ఆంగిరసగోత్రులు. అంగిరసవేదమునకు ఇతఁడు ద్రష్ట. బహు ముఖములగు ధర్మములకు శాసకుఁడు.

రచన : అంగిరస్స్మృతి (ధర్మశాస్త్ర రహస్యముల సారము).

అతిరాత్ర సోమయాజి : జననము: శా.శ. 15 వ శతాబ్దము. నీలకంఠ దీక్షితుని సోదరుఁడు.

రచన : కుముద్వతీ పరిణయము (శ్రీరాముని పుత్త్రుఁడగు కుశుఁడు కుముద్వతిని బెండ్లాడుట యిందలి యితివృత్తము).

అనంతభట్టు : జననము: శా.శ. 16 వ శతాబ్దప్రారంభము. ఆంధ్రుఁడు. అభినవకాళిదాసునకు ప్రతిద్వంద్వి. ఆతఁడు వ్రాసిన పేరుగల గ్రంథములనే ఈతఁడును వ్రాసెను.

రచన : (1) భాగవత చంపువు (2) భారత చంపువు. ఇతని భారత చంపువునకు లోకమున ఎక్కువ వ్యాప్తి కల్గెను.

అనంతనారాయణ : 'లలితకళాప్రవీణ' శా. శ. 16 వ శతాబ్దపు కవి కానోపును. తండ్రి : మృత్యుంజయ కవి. తాత : అయ్యా దీక్షితులను నామాంతకముగల కృష్ణ దీక్షితులు. సంగీత సాహిత్యములందు మిక్కిలి ప్రజ్ఞాశాలి.

రచన : గీతశాంకరము (జయదేవుని గీతగోవిందము వంటి గ్రంథము).

అనంతార్యుడు : జననము : శా. శ. 17 వ శతాబ్దము. మైసూరు వాసి. కర్ణాటక కవి. తండ్రి : సింగరాజాచార్యుడు. కృష్ణరాజ మహారాజు నాస్థాన కవి. సంగీతవిద్వాంసుడు.

రచనలు : (1) కవిసమయ కల్లోలము (లక్షణగ్రంథము), (2) కృష్ణరాజ జయసిండిమము (మహారాజు గుణకీర్తనము).

అప్పయ్యదీక్షితులు : 'అపర శంకర'. శా. శ. 1475 - 1547 సం. మధ్య జీవించియున్నకవి. ఆంధ్రకర్ణాట దేశప్రభువగు వేంకటపతి రాయల యాస్థాన విద్వత్కవి. ఇతని తమ్ముని మనుమడు నీలకంఠదీక్షితులు. అద్వైతమత ప్రచారకుడు. నూరు నూఱు గ్రంథములు రచియించినవాడు. శివాదిత్య మణిదీపిక యను శ్రీకంఠభాష్యము రచించినందున వేంకటపతిరాయలు ఇతనికి స్వర్ణాభిషేకము చేయించెను. ఆ ధనముతో నితడు తనయూర శివాలయము కట్టించెను. శివుడే శంకరాచార్యుడుగను, మిమ్మటి జన్మలో అప్పయ్యదీక్షితులుగను బుట్టెనందురు.

రచనలు : (1) వీరశైవము (2) శివార్చనచంద్రిక (3) శైవాద్వైత నిర్ణయము (4) శివతత్త్వ వివేకము (5) వాదనక్షత్ర మాల (6) రత్నత్రయ పరీక్ష (7) చంద్రకళాస్తుతి (8) నామ సంగ్రహము (9) భారత స్తవము (10) రామాయణ సార సంగ్రహము (11) వరదరాజ స్తవము (12) సిద్ధాంతలేశ సంగ్రహము (13) దశకుమారచరిత్ర సంగ్రహము (14) మధ్వ తంత్రముఖ మర్దనము (15) కువలయానందము (అలంకార

గ్రంథము) (16) చిత్రమీమాంస (అలంకార గ్రంథము) (17) యాదవాభ్యుదయ వ్యాఖ్యానము (18) వైరాగ్య శతకము మొ.

అభినందుడు : జననము : శా. శ. 780 సం.ర ప్రాంతము. నివాసము : వంగదేశము. లిం.డి : శతానందుడు. వంగదేశ ప్రభువగు హర్షవర్ధ యితని వెలివిని మెచ్చి తన సింహాసనమునం గూర్చుండబెట్టుకొనెను.

రచనలు : (1) రామచరితము (36 స్థల పద్యకావ్యము) (2) కృష్ణచరితము.

అభినవకాళిదాసు : జననము : శా. శ. 1150 సం. ప్రాంతము. ఆంధ్రుడు. అనంతభట్టుకు ప్రతిస్పర్థి. కావ్య నాటకాలంకారములు చెప్పగా ఆకళించుకొన్న వ్యక్తి.

రచనలు : (1) భాగవత చంపువు (2) భారత చంపువు. భాగవత చంపువునకు లోకమున మిక్కిలి వ్యాప్తికలదు.

అభినవ గుప్తాచార్యుడు : శా. శ. 880-940 సం. రముల మధ్య జీవించియున్న కవివరుడు. కాశ్మీరవాసి. మహావిద్వాంసుడు. గురువులు : చుళలపండితుడు, లక్ష్మణగుప్తుడు, ఉత్పలదేవుడు.

రచనలు : (1) త్రింశికాతాత్పర్య వివరణము (2) ధ్వన్యాలోక లోచనము (3) అభినవ భారతి (నాట్యశాస్త్ర వ్యాఖ్య) (4) పరమార్థద్వాదశిక (5) బోధపంచదశిక (6) భైరవ స్తోత్రము (7) క్రమస్తోత్రము (8) మహోపదేశ వింశతి మొ.

అమరచంద్రుడు : 'సిద్ధసరస్వతి', 'వేణీకృపాణ'. శా. శ. 1140-1190 సం. రముల మధ్య జీవించియున్న కవిశేఖరుడు. నివాసము: మధుమతపురము – అన్నిల్వీడు సమీపము. జైనమత గురువు. గురువు: జినదత్త సూరి.

రచనలు : (1) పద్మానందము (జినేంద్ర సూరి చరితము) (2) బాల భారతము (మహాభారతమునకు సంగ్రహీకరణము) (3) కావ్య కల్పలత (4) కలాకల్పము (5) ముక్తావళి (6) ఛందో రత్నావళి మొ.

అమరుకకవి : శా. శ 570-650 మధ్యకాలపు రాజు. ఇతఁడు చనిపోయినపిదప శంకరునిఆత్మ ఈతనిలోఁ బ్రవేశించి రాణితోఁ గ్రీడించుచు వాత్స్యాయన కామసూత్రముల గంభీరార్థము సులభముగా బోధయగునట్లు శృంగారపద్యముల శతకము వ్రాసెను. కావ్యాలంకారాది సాహిత్య లక్షణములు రచించిన పండితు లీతని శ్లోకముల నుదాహరణముగా గ్రహించిరి. 'అమరుకకవే రేకః శ్లోకః ప్రబద్ధశతాయతే' అని నానుడి.

రచన : అమరుకము (102 శ్లోకములుగల శతకము).

అమాత్యవత్సరాజు : శా. శ. 1092-1152 సం.రముల నడుమ జీవించి యున్నకవి.

రచనలు : (1) కర్పూరచరితము (భాణము) (2) రుక్మిణీహరణము (ఈహామృగము) (3) హాస్యచూడామణి (ప్రహసనము) (4) సముద్రమథనము (సమవాకారము) (5) కిరాతార్జునీయము (వ్యాయోగము) (6) త్రిపురదాహము (డిమము) మొదలగు వివిధరూపకములు రచించెను.

అమృతానందయోగి : శా. శ. 1180 సం.ర ప్రాంతమువాఁడు. శివ భక్తుఁడు. భక్తిభూపతి కుమారుఁడగు మన్వభూపతియొక్క ఆదరమువలన కృతివ్రాసినవాఁడు.

రచన : ఆలంకారసంగ్రహము (10 ప్రకరణముల లక్షణగ్రంథము).

అయ్యా దీక్షితులు : శా. శ. 1550 స.ర ప్రాంతమున జీవించియున్న కవి. ఇతని కొడుకు మృత్యుంజయకవి. ఘటికాశతగ్రంథకర్త.

రచన : (1) నైషధపారిజాతము (ద్వ్యర్థికావ్యము) (2) రఘునాథ భూపాలీయము (అలంకార గ్రంథము) మొ.

అరసింహుడు : శా. శ. 1160 సం.ర ప్రాంతమువాడు. అరణ సింహుని కుమారుడు. ధోల్కా-రాజ్యమును పాలించిన వీరధవళ రాజు మంత్రియగు వాస్తుపాలుని యాదరముపొందిన కవి. అమర చంద్రుని కావ్యకల్పలతా రచనమున నాతనికి తోడ్పడెనని వాడుక.

రచనలు : (1) సుకృత సంకీర్తన (వాస్తుపాలుని జీవిత చరిత్ర) (2) కవితా రహస్యము మొ.

అర్జునవర్మ : శా. శ. 1052-1140 సం.రముల నడుమ జీవించియున్న కవిరాజు. మాలవరాజ్య ప్రభువు. భోజుని వంశములోనివాడు. తాత : వింధ్యవర్మ. తండ్రి : సుభటవర్మ. గురువు : మదన పండితుడు.

రచన : అమరుకశతక వ్యాఖ్య.

అవంతివర్మ : శా. శ. 777 – 809 సం. నడుమ రాజ్యమేలిన రాజు. విద్వత్కవి. కవిపోషకుడు. ఇతని యాస్థానకవులు ఆనందవర్ధనుడు, శివస్వామి, ముక్తాకణుడు, రత్నాకరుడు మున్నగువారు.

రచన : పెక్కు-చాటువులు మాత్రము. (ఇతని కొన్ని కృతులు అంతరించినవని చెప్పుదురు.)

అవధార కవి : జననము : శా. శ. 1600 సం.ర ప్రాంతము. కాశ్మీర దేశవాసి. చిత్ర బంధ యమక కవిత్వము చెప్పువాడు.

రచన : ఈశ్వర శతకము (శివ స్తుతి పరము). ఇందలి నూటు శ్లోకములు నూటుకావ్యములంతే విరముగా నున్నవి. కాన గ్రంథకర్తయే లేని కృతికి వ్యాఖ్య వ్రాసికొనెను

అశ్వఘోషుడు : శా. శ. 70-150 సం.ర నడుమ జీవించియున్న కవి. బౌద్ధమత గురువు. పార్శ్వపండితుని శిష్యుడు. మొదటి నివాసము సాకేతపుత్రము.

రచనలు : (1) బుద్ధచరిత్ర (17 లో 13 సర్గలు మాత్రమే ఇతఁడు రచించెను) (2) సౌందరనందము (3) అలంకార శాస్త్రము (బుద్ధచరిత్ర రచనము కాళిదాసుని రచనల కనుకరణ మని వాడు).

ఆనందవర్ధనుఁడు : "మడ్భాషా విశారద". జననము : శా. శ. 8-వ శతాబ్దము. నివాసము : కాశ్మీరదేశము. తండ్రి: నోణపండితుఁడు. అవంతి భూపాలుని యాస్థాన కవి. ఇతనితో బాటు శివస్వామి, రత్నాకరుఁడు, ముక్తాకణుఁడు మున్నగు పెక్కుమంది విద్వత్కవులుండెడివారు.

రచనలు : (1) ధ్వన్యాలోకము (ఆలంకారిక గ్రంథము) (2) కావ్యతత్త్వము (3) విషమబాణలీల (4) అర్జున చరిత్రము (5) దేవీశతకము మొదలగునవి.

ఆపస్తంబుఁడు : క్రీ. పూ. 5 వ శతాబ్దికి పూర్వమువాఁడు. ఆంధ్రుఁడు.

రచనలు : ఆపస్తంబ కల్ప, ధర్మ, శ్రౌత సూత్రములు.

ఆర్యక్షేమేశ్వరుఁడు : శా. శ. 830 - 880 సం. మధ్య జీవించియున్న కవి. కన్యాకుబ్జమును పాలించిన మహీపాల దేవుని యాస్థానకవి.

రచనలు : (1) చండకౌశికము (హరిశ్చంద్రుని సత్యదీక్షను విశ్వామిత్రుఁడు పరీక్షచేయునట్టి కథ గల నాటకము.) (2) నైషధానందము.

ఆర్యనాగార్జునుఁడు : జననం : క్రీ. శ. 2 వ శతాబ్ద మధ్యకాలము. జన్మస్థానము : విదర్భ యని కొందఱు, కాంచీనగర మని కొందఱు పలుకుదురు. నివాసము : కృష్ణానదీతీరము. దక్షిణాపథప్రభువగు ఆంధ్ర శాతవాహనుని (గౌతమీపుత్ర యజ్ఞశ్రీ) ఆదరణకు పాత్రుఁడైనవాఁడు. బౌద్ధమతస్థుల గురుపరంపరయందు పదునాల్గవ వాఁడు. దాక్షిణాత్య బ్రాహ్మణుఁడు.

రచనలు : (1) ప్రజ్ఞా పారమిత (2) ప్రజ్ఞామూలశాస్త్ర టీక (3) ప్రజ్ఞా ప్రదీపము (4) శాస్త్రకారిక (5) జ్ఞేయభూమితి భాష్య (6) ద్వాదశనికాయ శాస్త్రము (7) వివాదసమూహశాస్త్రము (8) ఉపాయ కౌశల్య హృదయ శాస్త్రము (9) విగ్రహావ్యావర్తనీ కారిక (10) ప్రమాణ వివేచనము (11) లంకావతార సూత్రము (12) అవతంసక సూత్రము (13) వజ్రచ్ఛేదిక (14) సుహృల్లేఖ (15) మూలశాస్త్రము (16) మాధ్యమిక శాస్త్రము (17) శూన్యసప్తి (18) అనుగమ శాస్త్రము మొ. పెక్కులు గలవు

ఈశ్వరసుమతి : శా. శ. 17 వ శతాబ్దిమధ్య జీవించియుండునని యూహ. తిరునల్వేలి జిల్లావాసి కావచ్చునని మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి సంస్కృతకవిజీవితములు చెప్పుచున్నది.

రచన : పార్వతీపరిణయము (శృంగార పద్యకావ్యము. మధుర కల్పనలుగల 8 సర్గల కావ్యము).

ఉద్దండకవి : శా. శ. 1320 – 1370 సం.ర ముల నడుమ జీవించియున్న కవి. (16 వ శతాబ్దము మొగటివాడని కొందఱు.) జననము : కందరమాణిక్య గ్రామము–తంజావూరుజిల్లా. నివాసము: లాటపురము – కాంచీసమీపము. మలకారు ప్రభువగు మాన విక్రమరాజు సంస్థానమున ఆస్థానకవి. వాసుదేవకవికి సమకాలికుడు. రసవత్కవిత చెప్పువాడు.

రచనలు : (1) వసుమతీవిక్రమము (మలయాళభాషలో రచనము) (2) ఇందుమతీరాఘవము (నాటకము) (3) కోకిల సందేశము (మేఘసందేశము వంటిది) (4) మల్లికామారుతము (మాలతీమాధవానుకరణము).

ఉద్భటారాధ్యుడు : జననము : శా. శ. 906 సం.ర ప్రాంతము. శివభక్తుడు. ఇతడు భోజుని ఆస్థానవిద్వాంసుడు. మహారాజు మఱు శివదీక్ష నిచ్చెను.

రచన : హరలీలాస్తవము.

ఉద్భటుఁడు : జననము : శా. శ. 700 సం.ర ప్రాంతము. జయాపీడు ఆస్థానపండితమండలికి అధ్యక్షుఁడు. గొప్పకాహిత్య పండితుఁడు.

రచనలు : (1) కావ్యాలంకార సంగ్రహము (అలంకార శాస్త్ర గ్రంథము) (2) భామహాలంకార వివరణము (3) కుమార సంభవము.

ఉమాపతిధరుఁడు : వంగదేశ ప్రభువగు లక్ష్మణసేనుని పండితసభలో నైదవవాఁడు. మంత్రిగాఁ గొంతకాలము వ్యవహరించినవాఁడు. ఇతనితోఁబాటు గోవర్ధనాచార్యుఁడు, శరణుఁడు, జయదేవుఁడు, కవిరాజు అనువారు సయితము సమకాలికులై లక్ష్మణసేనుని కవిపండితసభలో ఆస్థానకవులుగా నుండిరి.

రచన : (1) కృష్ణచరితము (2) పారిజాతాపహరణము.

ఔర్వమహర్షి : తల్లి : భృగువంశమునఁ బుట్టిన ఋది. ఇతఁడు సగర వంశమును గాపాడి ఆతనికి సర్వధర్మములు చెప్పెను. నిగ్రహాను గ్రహసమర్థుఁడు. ఆస్ఖలిత బ్రహ్మచారి.

రచన : గృహస్థధర్మములు (సగరునకుఁ జెప్పినట్లున్న ఆచార సారము).

కచ్ఛపేశ్వరదీక్షితుఁడు : జననము : శా. శ. 1760 సం.ర ప్రాంతము వాఁడు. నివాసము : బ్రహ్మదేశమను నగ్రహారము - ఉత్తరార్కాటు మండలము. బ్రాహ్మణుఁడు. వైదికధర్మనిరతుఁడు.

రచన : రామచంద్ర యశోభూషణము (3 ప్రకరణముల ఆలంకారిక గ్రంథము. ప్రతాపరుద్ర యశోభూషణమునకు అనుకరణము).

కణ్వమహర్షి : "సామవేద ద్రష్ట". కశ్యపప్రజాపతి వంశములో గల ముని ముఖ్యుఁడు. ఆజన్మబ్రహ్మచారి. కొన్ని సామవేదమంత్రములకు ద్రష్ట. యోగారూఢుఁడు. మహాజ్ఞాని. మహాధర్మోపదేశికుఁడు. బ్రహ్మనిష్ఠుఁడు.

రచనలు : (1) కాణ్వ ధర్మశాస్త్రము (2) కణ్వ స్మృతి (సర్వ యుగ సనాతన ధర్మ సారసంగ్రహము).

కలశభూపతి : శా.శ. 986 – 1012 సం.రముల నడుమవాఁడు. కాశ్మీర ప్రభువు. తండ్రి : అనంతభూపాలుఁడు. విద్వత్కవి. గానకళా విశారదుఁడు; కాని దుర్నీతిపరుఁడు, పరస్త్రీలోలుఁడు.

రచనలు : (1) స్తుతికావ్యములు (2) ఆశీర్వాదపద్యములు.

కల్హణుఁడు : శా.శ. 1022 – 1082 సం. నడుమ నున్నవాఁడు. నివాసము : కాశ్మీరదేశమందలి శ్రీనగరము. తండ్రి : చంపక ప్రభువు. ఎంద యెండలో కాశ్మీరరాజచరిత్రలు వ్రాసిరి గాని అవి తప్పులు, ఆధారరహితములు నగుటచే నీతఁడు శ్రమించి పూర్వ రాజశాసనములు పరిశీలించి కాశ్మీరరాజులచరిత్ర వ్రాసెను.

రచన : రాజతరంగిణి (8 తరంగముల కాశ్మీరరాజ చరిత్రము).

కల్యాణ సుబ్రహ్మణ్య కవి-పరితలము : శా.శ. 18 వశతాబ్దారంభ మున జీవించియున్న కవి. నివాసము : పరితలము. తిరువాన్కూరు మధ్యదేశము. తండ్రి : సుబ్రహ్మణ్యము. తాత : గోపాలుఁడు. గొప్ప సాహిత్యపండితుఁడు.

రచన : (1) అలంకారకౌస్తుభము (కావ్యలక్షణ గ్రంథము) (2) వ్యవహారమాల (సంస్కృతమునుండి మలయాళములోనికి తర్జుమా) (3) పద్మనాభవిజయము (అముద్రితము).

కవికర్ణపూరకవి : శా. శ. 15 వశతాబ్దమున జీవించియున్న కవి. జన్మస్థానము : కాంచనపల్లి గ్రామము. వంగదేశీయుఁడు. తండ్రి : శివానందసేనుఁడు. చైతన్యస్వామి భక్తుఁడు.

రచనలు : (1) చైతన్య చంద్రోదయము (2) అలంకారకౌస్తుభము (3) చమత్కారచంద్రిక (4) ఆనందబృందావన చంపువు మొ.

కవిరాజు : శా. శ. 1010 సం.ర ప్రాంతమువాఁడు. నివాసము : ఫలాసిక. తల్లి : చంద్రముఖి. తండ్రి : కీర్తినారాయణుఁడు. పులికర్ పాలించిన వీరకామదేవరాజు నాదరము పొందినవాఁడు. వక్రోక్తి నిపుణులలో సుబంధువు, బాణభట్టు అనువారికి పిమ్మట తానే యనియు, నాల్గవవాఁడు కలడో లేఁడో అనియు వ్రాసినాఁడు.

రచనలు : (1) రాఘవపాండవీయము (13 సర్గల ద్వ్యర్థికావ్యము) కామదేవాంకమని యీ కావ్యమునకు నామాంతరము. దీనిని జూచియే పింగళి సూరకవి తెనుఁగున రాఘవపాండవీయము వ్రాసెను. శ్రుతకీర్తి అనుకవి ఈపేరుగల గ్రంథమునే సంస్కృతమున వ్రాసెను. (2) పారిజాతాపహరణము. ఈపేరుగల కావ్యములు మఱి మూఁడుగలవు.

కాటయ వేమారెడ్డి : క్రీ. శ. 1395 – 1414 సం. మధ్యకాలపు కొండవీటి ప్రభువు. పరిపాలనా దక్షుఁడు. కొడుకు కుమారగిరి. కుమార్తెలు హరిహరాంబ, అనితల్లి.

రచన : కుమారగిరిరాజీయము (కాళిదాసనాటకత్రయ వ్యాఖ్య).

కాత్యాయనుఁడు : శా. పూ. 600 సం. ప్రాంతమున కౌశాంబి వాసి. తండ్రి : సోమదత్తుఁడు. తల్లి: వసుదత్త. వైదిక లౌకిక వాఙ్మయవేత్త. శ్రుతధర బిరుతాంకితుఁడు.

రచనలు : (1) ప్రాకృతమంజరి (వరరుచి వ్రాసిన ప్రాకృత ప్రకాశమను సూత్రగ్రంథమునకు వ్యాఖ్యానము) (2) నామమాల (శాత్యకోశము) (3) శ్రౌతసూత్రములు (4) గృహ్యసూత్రములు మొ.

కాళహస్తి కవి (కామాక్షీ దాసుఁడు) : శా. శ. 16 వ శతాబ్దము మధ్య జీవించియున్న కవి, అప్పయ దీక్షితుల శిష్యుఁడు. నీలకంఠ దీక్షితులకు సమకాలికుఁడు.

రచన : సంస్కృత వసుచరిత్ర (ఆఱు ఆశ్వాసముల కావ్యము). దాదాపు వేయి సంవత్సరములకు పూర్వమున రామరాజ భూషణుఁడు వ్రాసిన తెనుఁగు వసుచరిత్రకు అనుకరణమని చెప్పవచ్చును.

కాళిదాసు : జననము : క్రీ. పూ. 66 సం. ర ప్రాంతము. నివాసము: ఉజ్జయినీ ప్రాంతము. అద్వైతి. వింధ్య హిమాచలముల మధ్య సంచారముచేసి గొప్పలోకానుభవము గడించుకొన్న మహాకవి. ఇతనికి సాటిరాఁదగినకవి వేఱొకఁడు లేఁడు. ఇతని కావ్యములు రూపకములు, జగద్విఖ్యాతములు. అందును కావ్యములలో మేఘసందేశము, నాటకములలో అభిజ్ఞాన శాకుంతలము ఖండ ఖండాంతరముల యందును ప్రసిద్ధిచెంది పెక్కుభాషలలోనికి అనువదింపఁబడినవి.

ఇతని కావ్యములు : (1) రఘువంశము (2) కుమార సంభవము (3) మేఘసందేశము.

నాటకములు : (4) శాకుంతలము (5) విక్రమోర్వశీయము (6) మాళవికాగ్నిమిత్రము.

ఇతరకృతులు: (7) నవరత్నమాల (8) రాజసకావ్యము (9) ప్రశ్నోత్తరమాల (10) రత్నకోశము (11) భవ్యబాణ విలాసము (12) శ్రుతబోధ (13) జ్యోతిర్విద్యాభరణము (14) శృంగార రసాష్టకము (15) శృంగారసార కావ్యము (16) శృంగార తిలకము (17) నలోదయము (18) సేతుబంధము (19) కుంతేశ్వర దౌత్యము (20) ఋతుసంహారము మొ.

కాశ్యపమహర్షి : కశ్యపప్రజాపతి వంశమువాఁడు. అహింసా వ్రత దీక్షితుఁడు. తపశ్శాలి. దయాపరుఁడు. బ్రహ్మదేవుని దయవలన పామువిషమునుండి రక్షణశక్తిగల మంత్రోపదేశము పొందెను.

రచన : కాశ్యపస్మృతి. (పంచ మహాపాతకములకు ప్రాయశ్చిత్తము, జీవహింసవలనఁ గలిగెడు పాపమునకు పరిహారము మున్నగు పెక్కు ధర్మశాస్త్ర విషయములు వ్రాయఁబడెను.)

కుంతకుఁడు : జననము : శా. శ. 920 సం.ర ప్రాంతము. తేటి లాక్షణికుల యాదరణము పొందిన అలంకారికుఁడు. ఇతని యాలంకారిక చర్చలు, నిరుక్తులు, నిర్వచనములు ఈతని పాండిత్య ప్రకర్షను దెల్పును.

రచన : వక్రోక్తి జీవితము (అలంకార శాస్త్రము. వక్రోక్తి వైచిత్ర్యమే కావ్యమునకు జీవమని యితని మతము).

కుమారదాసు : జననము: శా. శ. 540 సం. ప్రాంతము. తండ్రి : లంకా ప్రభువగు కుమారమణి. కవి : జాత్యంధుఁడు. గొప్ప మేధాశాలి. ఆంధ్రగీర్వాణ పండితుఁడు.

రచన : జానకీహరణము (20 సర్గల మహాకావ్యము) మొ.

కుమారస్వామి యజ్వ : శా. శ. 1360 సం.రముల ప్రాంతము వాఁడు. తండ్రి : పెద్ది భట్టు. సోదరుఁడు : పెద్దనార్యుఁడు. పండిత వంశము. తండ్రి నైషధాది వ్యాఖ్యలు వ్రాసిన మనిషి.

రచన : రత్నాపణము (ప్రతాపరుద్రీయ వ్యాఖ్య)

కుమారస్వామిశాస్త్రి - ఘట్టేపల్లి : జననము : శా. శ. 1750 సం.ర ప్రాంతము. మల్లికార్జున పండితారాధ్యవంశము. తల్లి: శంకరాంబిక తండ్రి : రామలింగార్యుఁడు. నివాసము : ఓరుగల్లు ప్రాంతము- నైజాము రాష్ట్రము. ఆంధ్రుఁడు.

రచన : చెన్న బసవపురాణము. (విరూపాక్ష పండితుని తెనుఁగు పురాణము సంస్కృతీకరింపఁబడెను.)

కుమారిలభట్టు : జననము సరిగా తెలియదు. శా. శ. 550-650 సం. రముల నడుమ నున్నవాఁడు. జన్మస్థానము: జయమంగళ గ్రామము- ఉత్కలదేశమునకు, ఆంధ్రదేశమునకు గల సరిహద్దుననున్న మహా

వడీతీరము. తల్లి : చంద్రగుణ. తండ్రి : యజ్ఞేశ్వరుడు. జైనమత ధ్వంసకుడు. మీమాంసక శిరోభూషణము. ఆంధ్రుడు. భవభూతి యొక్క గురువు.

రచనలు : (1) శ్లోకవార్తికము (2) తంత్రవార్తికము (3) టుప్టీక (4) బృహట్టీక (5) మధ్యమటీక (తుది రెండును శాబరభాష్యమునకు టీకలు).

కులశేఖరశర్మ : శా. శ. 857–880 సం.రముల నడుమ జీవించి యున్న కవి. క్షత్రియుడు. కేరళదేశపాలకుడు. రాజధాని : మహోదయపురము. (ఇంతకుపూర్వము కులశేఖరవర్మ యను మఱియొక కవి ముకుందమాల వ్రాసెను) ఇతడు కవిపోషకుడు. విద్వత్కవి.

రచనలు : (1) తపతీ సంవరణము (2) సుభద్రాధనంజయము (నాటకము) (3) ఆశ్చర్యకథామంజరి. (గద్యకావ్యము) మొ.

కృష్ణకవి – శేషము : శా. శ. 1510 సం.ర ప్రాంతమున జీవించి యున్న కవి. తండ్రి : కాశీపండితుడగు నరసింహకవి. పెద్ద కొడుకు : వీరేశ్వర పండితుడు. శిష్యుడు : భట్టోజి దీక్షితుడు. గొప్ప వ్యాకరణశాస్త్ర పండితుడు.

రచనలు : (1) ఉషాపరిణయము (2) మురారివిజయము (3) ముక్తా చరితము (4) సత్యభామాపరిణయము (5) కంసవధ (6) పారిజాతాపహరణము (7) క్రియాగోపనరామాయణము మొ.

కృష్ణభట్టు : శా. శ. 17–వ శతాబ్దారంభమువాడు కానోపును. నివాసము : జావిలిపురము – దాలతాబాదుజిల్లా; మహాబలేశ్వర సమీపము. ఇతడు దౌలతేంద్రునియాస్థాన విద్వత్కవి.

రచన : దుష్టదమన కావ్యము.

కృష్ణమాచార్యులు – యస్. సి. హెచ్. : జననము : 15 సెప్టెంబరు 1928 సం.రము. నివాసము : విజయవాడ. ఆలిండియా రేడియో

వాయులేన విద్వాంసులు. తండ్రి: జగన్నాథ తిరువేంకటాచార్యులు. ఆంధ్రగీర్వాణ భాషా కవి.

రచనలు : (1) శరణోపచితిమ్ (2) భూప్రశంస మొ.

కృష్ణమాచార్యులు – హోసుదుర్గం : జనసము : శా. శ. 18–వ శతాబ్దము. జటప్రోలు సంస్థాన పాలకుడగు సురభి వేంకట జగన్నాథరావుగారి యాస్థానపండితుడు.

రచనలు : (1) లక్ష్మీనృసింహా విలాసము (చంపూగ్రంథము) (2) మదనగోపాల మాహాత్మ్యము మొ.

కృష్ణమిశ్రుడు : జనసము : శా. శ. 1020 సం.ర ప్రాంతము. చంద్ర వంశపురాజగు కీర్తివర్మ పట్టాభిషేకకాలమున నొకనాటకము (తాను రచించినది) ప్రదర్శింపఁజేసెనట. తన గ్రంథమున బౌద్ధ మతమును, కాపాలికమతమును ఖండించెను. మృదు మధుర పద గుంఫితము, హృదయంగమము నగు రచన చేసెను.

రచన : ప్రబోధ చంద్రోదయము(ఇందలి నాయిక మతి; నాయకుడు వివేకి. అవిమర్శనముల నిరసనము, సత్త్వగుణ కీర్తనము శాస్త్రీయమై యున్నది).

కృష్ణమూర్తిశాస్త్రి – శిష్టు : చూ. తెనుఁగుకవుల ప్రకరణము.

కృష్ణాచార్య – కాశీ : చూడు. తెనుఁగురచయితలు.

కేశవపండితుడు : శా. శ. 1450 సం.ర ప్రాంతమువాఁడు. నివాసము: పుణ్యస్తంభగ్రామము – గోదావరీతీరము. తండ్రి: అనంత పండితుడు. తాత: కేశవపండితుడు. విద్వత్కవి. దైవజ్ఞ సూర్య పండితునకు సమకాలికుడు.

రచనలు : (1) నృసింహచంపువు (అముద్రితము) మొ.

క్షేమేంద్రుఁడు : "వ్యాసదాస". శా. శ. 1000 సం.ర ప్రాంతము వాఁడు. అద్వైతి. శివభక్తుఁడు. తండ్రి : ప్రకాశేంద్ర పండితుఁడు. గురువు : గంగకోపాధ్యాయుఁడు. కాశ్మీర రాజగు అనంత భూపాలుని యాస్థాన విద్వత్కవి.

రచనలు : (1) భారతమంజరి (2) రాజావళి (3) కళావిలాసము (4) రామాయణ మంజరి (5) భారత మంజరి (6) బృహత్కథామంజరి (7) అమృతతరంగము (8) దశావతారచరిత్రము (9) నీతికల్పతరువు (10) శశివంశ మహాకావ్యము (11) చిత్ర భారత నాటకము (12) కనకజానకి (13) దేశోపదేశము (14) పద్యకాదంబరి (15) కవికర్ణిక (16) కవి కంఠాభరణము (17) లావణ్యవతి (18) ముని మత మీమాంస (19) లలిత రత్నమాల (20) వినయవల్లి (21) చారుచర్య (22) చతుర్వర్గ సంగ్రహము (23) సేవ్య సేవకోపదేశము (24) ఔచిత్యవిచార చర్చ (25) సువత్తి తిలకము (26) నవమాల (27) ముక్తావళి (నాటకము) మొదలగు 40 కృతులకు మించి వ్రాసిన మహాకవి శేఖరుఁడు (భోజరాజు సమకాలికుఁడు.)

గంగాదేవి : జననము : శా. శ. 1230 సం.ర ప్రాంతము. విజయనగర సామ్రాజ్య స్థాపకుఁడైన మొదటి బుక్కరాయని రెండవ కుమారుడు వీరకంపరాయఁడు. ఆతనిభార్య గంగాదేవి. మధురానగరమును జయించిన వృత్తాంతమును బురస్కరించుకొని తన భర్తనే కృతి నాయకునిగాఁ జేసి యాతని వీరచరిత్రమును తొమ్మిది సర్గలలో చక్కని కావ్యముగా వ్రాసినది.

రచన : మధురా విజయము (పద్యకావ్యము. కవిత హృదయంగమము, రసవిశిష్టము, మృదుమధుర పదగుంఫితము నై యొప్పుచున్నది. ఈమె నాటిస్త్రీలలో మేటికవయిత్రి అని అనిపించుకొన్నది.)

గంగాధరకవి : శా. శ. 1200 సం. ప్రాంతమువాఁడు. అగస్త్య విద్యానాథుని బావమరఁది. కొడుకులు : విశ్వనాథకవి, నరసింహకవి.

రచనలు : (1) చంద్రవిలాసము (2) రాఘవాభ్యుదయము (3) భారతకథ మున్నగు నాటకములు.

గణస్వామి : "జనాశ్రయ". శ్రీ. 546-611 సం. మధ్యకాలమున నున్న మూఁడవమాధవవర్మ కాలమువాఁడు. కవి మాధవవర్మ ఆశ్రితుఁడు. రాజునకు జనాశ్రయ బిరుదుండుట కారణముగా నతని యాశ్రితుఁడగు గణస్వామి ఆతని పేర నొక ఛందోగ్రంథమును వ్రాసెను.

రచన : జనాశ్రయ చ్ఛందో విచ్ఛిత్తి.

గర్గమహర్షి : పరమశివుని సేవించి సమస్త విద్యలు నేర్చిన మహాత్ముఁడు. బ్రహ్మమానసపుత్త్రులలో నొకఁడు. శ్రీకృష్ణ బలరాములకు జాతకర్మాది విధులు నిర్వర్తించినవాఁడు. వసుదేవుని పురోహితుఁడు. ఇతఁడు మహాధర్మప్రవక్త. బహుశాస్త్రవేత్త.

రచన : గర్గసంహిత మొ.

గుణాఢ్యుఁడు : "ప్రాకృత భాషాకవి". జననము : శా.పూ. 250 సం. ప్రాంతమని అంచనా. ఉజ్జయనీప్రాంతమువాఁడని యూహ.

రచన : బృహత్కథ (పైశాచీ ప్రాకృతము. ప్రసిద్ధమైన కథా సరిత్సాగరము ఇందుండి సంగ్రహింపఁబడినదే).

గోకులకవి : "ఉత్ప్రేక్షా వల్లభకవి". శా.శ. 1510 సం. ప్రాంతమున జీవించియున్న కవి. ఇతఁడు శివభక్తుఁడు. శృంగారరస వర్ణన ప్రియుఁడు. రచనలందు ఉత్ప్రేక్షాలంకారము హెచ్చుగా వాడిన కవి. కవనము మృదుమధుర పదగుంఫితము.

రచనలు : (1) భిక్షాటన కావ్యము (శివుఁడు చోళరాజును పరీక్షించుట) (2) సుందరీ శతకము మొ.

గోకులనాథుఁడు : శా. శ. 1[illegible]0 సం. రప్రాంతమున జీవించియున్న కవి. జన్మస్థానము: ఖఫిల. బ్రాహ్మణుఁడు. తండ్రి: పీతాంబరుఁడు. తల్లి : ఉమాదేవి. శ్రీరంగనగర ప్రభువగు ఫతేసాహస ప్రభుని యాస్థాన కవి.

రచనలు : (1) ముదితమదాలసము (నాటకము) (2) అమృతోదయము (నాటకము) (3) శివస్తుతి (4) కుండదాంబరి (సుతాస్మృతిశాస్త్రము) (5) కేరావళి (ఛందశ్శాస్త్రము) మొ.

గోపాదిత్యుఁడు : జనము : శా. పూ. ఆఱవ శతాబ్దము. క్షత్రియుఁడు. తండ్రి : [illegible]. తాత : వసువందుఁడు. వర్ణాశ్రమాచారములను యథావిధిగా పాటించి పాలించిన కాశ్మీర రాజకవి. విద్వత్పోషకుఁడు. పండితుఁడు.

రచన : స్వరశాస్త్రము.

గోవర్ధనాచార్యుఁడు : శా. శ. 1039-1063 సం. నడుమ నున్నవాఁడు. వంగదేశప్రభువగు లక్ష్మణసేనుని కవిపండితసభలోనివాఁడు. శరణుఁడు, జయదేవుఁడు, ఉమాపతి, కవిరాజు అనువారును లక్ష్మణసేనుని యాస్థానకవులుగానే ప్రసిద్ధిచెందిరి. ఇతని కవిత వంటి శృంగారరసభూయిష్ఠమైన కవిత మఱి లేదని వాడుక.

రచన : ఆర్యాసప్తశతి (700 ఆర్యావృత్త శ్లోకములు. వివిధ నాయికా నాయకుల లక్షణములు, సంభాషణములు చదువ సొంపుగా నుండునట్లు వ్రాయబడెను.)

గోవింద దీక్షితులు : శా. శ. 1470-1550 సం.రము నడుమ జీవించి యున్నవాఁడు. రఘునాథనాయకుని ప్రధానమంత్రి గురువై యుండెను. భార్య : నాగమ్మ. 8 గురు కుమాళ్ళు, ఒక కూతురు కలిగిరి. అద్వైతాచార్యబిరుదాంకితుఁడు. రాజనీతి వేత్త. మహాకవి. రచనలు : (1) సాహిత్యసుధ (2) సంగీతసుధానిధి మొ.

గౌడాధినందుఁడు : జననము : శా. శ. 800 సం.ర ప్రాంతము. నివాసము : కాశ్మీరము. తండ్రి : భుజంగుఁడు. పూర్వులు గౌడదేశీయు లగుటచే నిలనికి గౌడదేశీయు కలిగినది.

రచన : (1) కాదంబరీ విధానాలము (2 సర్గల పద్యకావ్యము. గద్యకావ్యమగు బాణకాదంబరికి సరియైన అనుసరణము).

గౌరనాత్యుఁడు : శా. శ. 1650 సం. ర ప్రాంతీయుఁడు. పిదతండ్రి : పోతినామాత్యుఁడు. తండ్రి : అయ్యలుమంత్రి. ఆంధ్ర దీర్వాణ భాషాకవి. ఆంధ్రుఁడు.

రచనలు : (1) లక్షణదీపిక. (పదార్థదీపిక – కావ్యరచనా విధానమును దెల్పెడు 6 ఆశ్వాసముల ఛందోలక్షణాదికము.)

గౌరాంగుఁడు (శ్రీకృష్ణచైతన్యస్వామి) : జననము : శా. శ. 1407 సం.; మరణము 1449 సం. జన్మస్థానము : భాగీరథీతీరము. తల్లి : శచి. తండ్రి : జగన్నాథుఁడు. భార్య : విష్ణుపియ. సంసార విరక్తుఁడై తరించిన మహాకృష్ణభక్తుఁడు. జయదేవుని కృష్ణభక్తి మతవ్యాపకుఁడు.

రచనలు (1) గోపాలచరితము (2) హరినామ కవచము (3) సంక్షేపభాగవతామృతము (4) దానకేళి చింతామణి (5) ప్రేమామృతము.

ఘనశ్యాముఁడు (చౌండాజిపంతు) : శా. శ. 17 వ శతాబ్దమున జీవించియున్న కవి. నివాసము : తంజావూరు. తల్లి : కమల. తండ్రి : కాశీమహాదేవుఁడు. తాత : చౌండబాలాజీ. తల్లితండ్రి : తిమ్మాజీ బాలాజీ. భార్యలు : సుందరి, కమల. కుమారులు : చంద్రశేఖరుఁడు, గోవర్ధనుఁడు అనువారలు. గొప్ప సంస్కృత పండితుఁడు. సమకాలికుఁడు. వాంఛేశ్వరుఁడు.

రచనలు : (1) భోజచంపువునకు పూరణము, వ్యాఖ్య (2) శాకుంతల వేణీసంహార ప్రబోధ చంద్రోదయాదులు, ఉత్తర రామచరిత్రలకు వ్యాఖ్యలు (3) చండానురంజనము (7) అన్యాపదేశశతకము (8) డమరుకము. మొ. 62 కృతులు గలవు.

చంద్రకుడు : శా. పూ. 2వ శతాబ్దమువాడు. కృష్ణద్వైపాయనుని వంశమువాడు. లలితకళావేత్త.

రచన : నాట్యశాస్త్రము మొ.

చంద్రగోమి : జననము : శా. శ. 400 ప్రాంతము. గొప్పవ్యాకరణ శాస్త్రవేత్త. పాణిని సాధింపని అనేక శబ్దరూపములను సాధించిన వాడు. జయాదిత్యుని కాశికావృత్తికి చాలసహాయపడిన దీతని శబ్దలక్షణము.

రచన : (1) చాంద్రవ్యాకరణము (2) తారాసాధన శతకము (3) శిష్యలేఖా ధర్మకావ్యము మొ.

చక్రకవి : శా. శ. 1600 సం.ర ప్రాంతమువాడు కానోపును. తల్లి: అంబ. తండ్రి : లోకనాథుడు. సోదరులు : పతంజలి, రామచంద్రుడు అనువారు. పాండ్య చోళ ప్రభువుల మన్ననలందిన వాడు. విద్వత్కవి. చిత్రకవిత్వరతుడు.

రచనలు : (1) కావ్యచక్రము (2) చిత్రరత్నాకరము (3) రుక్మిణీ కల్యాణము (4) గౌరీవివాహము (5) ద్రౌపదీస్వయంవరము (6) జానకీ పరిణయము మొ.

చింతామణి - శేషము : తండ్రి : కాశీపండితుడైన నరసింహకవి. వ్యాకరణ పండితుడు. విద్వత్కవి. ఆంధ్రదేశీయ పండితవంశము లోనివాడు.

రచనలు : (1) రసమంజరీ పరిమళము (అలంకార గ్రంథము) (2) రుక్మిణీ పరిణయము (నాటకము) మొ.

చిదంబరకవి : క్రీ. శ. 1650 సం. ర ప్రాంతమువాడు. నివాసము : పాలయూరు – తంజావూరు జిల్లా. తల్లి : వేంకటమ్మ. తండ్రి : అనంత నారాయణ. జ్ఞాతి : సూర్యనారాయణ యజ్వ. తల్లి తండ్రి : వేదపురీశ్వరుడు. అన్న : శ్రీనివాస పండితుడు. శ్లేష యమక చిత్రకవిత్వమున నేర్పరి.

రచనలు : (1) రాఘవ యాదవ పాండవీయము (త్ర్యర్థి కావ్యము) (2) పంచకల్యాణ చంపువు (3) శబ్దార్థచింతామణి (4) భాగవత చంపువు (5) శ్లేష చింతామణి (6) నటరాజ స్తవము (7) చిదంబర విలాస కావ్యము.

చొక్కనాథమఖి : క్రీ. శ. 1550–1590 సం. రముల నడుమ జీవించి యున్నకవి. తంజావూరు మండలవాసి. తల్లి : నరసమ్మ. తండ్రి: దీప్తాధ్వరి. కుమారుడు : సదాశివమఖి. నీలకంఠ దీక్షితుని సమకాలీకుడు. శిష్యుడు : రామభద్ర దీక్షితులు.

రచనలు : (1) కాంతిమతీ పరిణయము (కాంతిమతీ శహాజిరాజుల వివాహగాథ వర్ణితము) (2) సేవంతికా పరిణయము (సేవంతికా బసవరాజుల వివాహగాథ వర్ణితము).

జగద్ధరభట్టు : జనపదము : క్రీ. శ. 1200 సం.ర ప్రాంతము. నివాసము : కాశ్మీరము. ఉత్తమ శివభక్తుడు.

రచన : స్తుతి కుసుమాంజలి (39 విభాగముల శివస్తోత్రములు).

జగన్నాథ కవి : క్రీ. శ. 1606–1632 సం. రముల మధ్య జీవించి యున్నవాడు. నివాసము : హారణాసి. ఆంధ్రుడు. తండ్రి : నారాయణ దైవజ్ఞుడు. తల్లి : అక్కమ్మ. గొప్ప సాహిత్య పండితుడు. రామభక్తుడు. వేదాంతి.

రచన : జ్ఞానవిలాసము (ప్రబోధ చంద్రోదయమువంటి 8 సర్గల వేదాంత గ్రంథము).

జగన్నాథకవి - ఉపప్రష్ట : "పండిత రాయలు". శా.శ. 1487-1555 సం. మధ్య జీవించి యున్నవాడు. జన్మస్థలము : ముంగండ అగ్రహారము, గోదావరి జిల్లా. తండ్రి : పెరుభట్టు. తల్లి : లక్ష్మీజీవి. భార్య : అబ్బురు చక్రవర్తికి హిందూ భార్యయందు బుట్టిన లవంగి. సూర్యోపాసకుడు. వారణాసియందు దేహము చాలించిన వైష్ణవ భక్తుడు. తండ్రియే సమస్త విద్యలయందును గురువు.

రచనలు : (1) భామిని విలాసము (2) సుధాలహరి (సూర్యస్తుతి) (3) కరుణాలహరి (విష్ణుస్తుతి) (4) లక్ష్మీలహరి (లక్ష్మీస్తుతి) (5) అమృతలహరి (యమునాస్తుతి) (6) గంగాలహరి (గంగాస్తుతి) (7) జగదాభరణము (8) ఆసఫ విలాసము (9) ప్రాణాభరణము (10) యమునావర్ణన చంపువు (11) మనోరమా కుచమర్దనము (వ్యాకరణము) (12) చిత్తమీమాంసా ఖండనము (అలంకారము) (13) రసంగాధము (అలంకారము) మొ.

జయదేవుడు : జననము : శా. శ. 11 వ శతాబ్దము. తండ్రి : భోజదేవుడు. భార్య : పద్మావతి. తల్లి : రాధాదేవి. రాధాకృష్ణ భక్తాగ్రేసరుడు.

రచన : గీతగోవిందము. (12 సర్గల భక్తికావ్యము. ఇందలి యష్టపదులు గానుతీమంత్రాక్షరములకు సరిసమును శ్రీకృష్ణ తత్త్వమును జ్ఞాపకముచేయును.)

జయదేవుడు (పీయూషజయదేవుడు) : "పిల్లమర్రి." శా.శ. 12 వ శతాబ్దారంభమువాడని అంచనా. తల్లి : సుమిత్ర. తండ్రి : మహాదేవుడు. వంగదేశీయుడు కావచ్చును.

రచనలు : (1) ప్రసన్నరాఘవ నాటకము (అనర్ఘరాఘవము వ్రాసిన వాడు మురారికవి.) (2) చంద్రాలోకము (కువలయానందము

నకు ఆధారభూతమైన అలంకారశాస్త్రము - లక్ష్యలక్ష్యణాన్వి
తము. శైలి సులభము) (3) రతిమంజరి.

జయద్రథుఁడు : శా. శ. 1140 సం.ర ప్రాంతమున జీవించియున్న కవి.
నివాసము : కాశ్మీరము. తండ్రి : శృంగారరథుఁడు. గురువులు :
సుభటదత్తుఁడు, శంఖదత్తుఁడు. ముఖ్యాత : రాజానక రథుఁడు.

రచనలు : (1) అలంకారవిమర్శని (రాజానకరుయ్యకుని అలంకార
శాస్త్రమునకు వ్యాఖ్యానము) (2) తంత్రాలోక వివేకము
(3) హరచరిత చింతామణి మొ.

జయరామకవి : శా. శ. 16 వ శతాబ్దాంతమువాఁడు. మహారాష్ట్ర
దేశీయుఁడు.

రచన : పర్నాలపర్వతగ్రహాఖ్యానము (5 ఆశ్వాసముల కావ్యము.
ఇందు పర్నాలకొండపై దాడిచేసిన శివాజీయొక్క వీరరస
భరితమైన గాథ వర్ణితము).

జయసింహసూరి : జననము : శా. శ. 1150 సం.ర ప్రాంతము
గురువు : వీరసూరి. జైనుఁడు. శ్వేతాంబరజైనులు ఇతని
శిష్యులు.

రచనలు : (1) వాస్తుపాల ప్రశస్తి (చాళుక్యరాజుల చరిత్రము)
(2) హమ్మీర మదమర్దనము (5 అంకముల నాటకము) మొ.

జయాపీడుఁడు : శా. శ. 701 - 735 సం.రముల నడుమ జీవించి
యున్నవాఁడై యుండును. కాశ్మీరప్రభువు. విద్వత్కవి. తాత :
లలితాదిత్యముక్తాపీడుఁడు. తండ్రి : వజ్రాదిత్యుఁడు. అన్న :
సంగ్రామాదిత్యుఁడు. గురువు : క్షీరస్వామి. ఇతని ఆస్థాన కవులు :
మనోరథుఁడు, శంఖుఁడు, దత్తుఁడు, చటకుఁడు, సంధిమంతుఁడు
మొదలగువారు. ఇతఁడు పెక్కు రచనలు చేసినట్లు చెప్పుటేకాని
అవి నేఁడు లభ్యములు కావు.

జల్హణకవి : శా. శ. 1022 – 1040 సం.రముల నడుమ జీవించియున్న కవి. నివాసము : కాశ్మీరదేశము. రాజపుత్రి నేలిన (సంగ్రామ పాలుని కొడుకగు) సోమపాలుని యాస్థానమున మంత్రిగాను, కవిగాను గౌరవింపఁబడినవాఁడు.

రచనలు : (1) సోమపాల విలాసము (2) ముద్గరోపదేశము మొ.

జల్హణదేవుఁడు : జననము : శా. శ. 1179 సం.ర ప్రాంతము. తాత: జనార్దనుఁడు. తండ్రి : లక్ష్మీదేవుఁడు. నీతిశాస్త్ర వేత్త.

రచన : సూక్తి ముక్తావళి (86 నీతిపద్ధతులు గల అపూర్వగ్రంథ రాజము).

జాబాలిమహర్షి : జబాల యను బ్రాహ్మణస్త్రీకి దేవతావరప్రసాదమున చిన్నతనమునఁనే కలిగినవాఁడు. జాబాల మను నొక సామవేదోపనిషత్తును ప్రతిపాదించిన మహానుభావుడితఁడు. గురువు హారిద్రుమతుఁడు. దేవతల మెప్పువలన బ్రహ్మజ్ఞానము పొందినవాఁడు. సుబ్రహ్మణ్యస్వామి నారాధించినవాఁడు.

రచన : జాబాల్యోపనిషత్తు (బ్రహ్మజ్ఞానవిషయక సంశయముల సారము).

జాయపసేనాని : జననము : క్రీ. శ. 1250 సం. ప్రాంతము. కాకతి గణపతిదేవుని మరది. గజసాధనికుఁడు. సంస్కృత పండితుఁడు. సంగీతవిద్వాంసుఁడు.

రచనలు : (1) గీతరత్నావళి (2) నృత్తరత్నావళి (3) సంగీత రత్నాకరము.

జినసేనుఁడు : జననము : శా.శ. 775 సం.ర ప్రాంతము. జైనమత ప్రసిద్ధుఁడగు వీరాచార్యునిశిష్యుఁడు. రాష్ట్రకూటరాజగు అమోఘవర్షుని జైనమతములోనికి మార్చినవాఁడు. సమకాలికుఁడు : అమోఘవర్షుఁడు.

రచన : పార్శ్వాభ్యుదయము (పార్శ్వనాథుఁడను 23 వ తీర్థంకరుని చరిత్రము).

జైనసోమదేవుఁడు : జననము : శా. శ. 885 సం.ర ప్రాంతము. నివాసము : గంగాధరగ్రామము – చోళదేశము.

రచన : యశస్తిలక చంపువు (ఎనిమి జాత్యాశ్రమముల గ్రంథము– అవంతీదేశ ప్రభువగు యశోధరుని చరిత్రము.

జైమినిమహర్షి : "కర్మసిద్ధాంతస్థాపక". వ్యాసమహర్షి యొక్క శిష్యుఁడు. నామవేదము నభ్యసించి లోకమున ప్రచారముచేసెను. ఇతఁడు జనమేజయునకుఁ జెప్పిన భారతకథకు జైమినిభారతమను పేరు కల్గెను.

రచనలు : (1) జైమిని భారతము (2) జైమినీయ కర్మనము (పురుషార్థములు, వానిసాధనములు దెల్పునది). (3) పూర్వమీమాంస (కర్మ మీమాంస లేక ధర్మ మీమాంస 16 అధ్యాయముల గ్రంథము) (4) జైమినీయ గృహ్య సూత్రము (ధర్మశాస్త్ర గ్రంథము– గృహస్థుల విధులు) (5) స్మృతి మీమాంస (ధర్మ శాస్త్రగ్రంథము) (6) జైమినీయ శ్రౌతసూత్రము (యాగ విధులు దెల్పెడు శ్రౌత గ్రంథము) (7) ఛాందోగ్యానువాదము (తంత్రగ్రంథము) (8) జైమినీయ సూత్రములు (జ్యోతిష గ్రంథము) జైన బౌద్ధ చార్వాకాది నాస్తికమతస్థుల బోధలు లోకమున వ్యాపించినపుడు కర్మసిద్ధాంతమును నెలకొల్పిన మహాత్ముఁడు.

జ్ఞానసుందరి : "కవిరత్న". శా.శ. 1760 – 1830 సం.రముల నడుమ జీవించిన కవయిత్రి. నివాసము : శుంభకోణము. వారకాంత. విద్వాంసులను సయితము రంజింపఁజేసిన విదుషీమణి. మైసూరు మహారాజువలన కవిరత్న బిరుదమును పొందిన విద్యావతి.

రచన : హాలాస్యచంపువు (6 స్తబకముల గ్రంథము. మీనాక్షీ సుందరేశ్వరుల వివాహవృత్తాంతము).

జ్యోతీశ్వరుడు : జననము : శా. శ. 1[illegible]-వ శతాబ్దము. తండ్రి : ధీశ్వరుడు. ముత్తాత : విద్యావతి. హరిహర రాజు మిత్రుడు. ఏలేజన్మ గ్రామాధిపతి.

రచనలు : (1) పంచసాయకము (కామశాస్త్రము) (2) ధూర్త సమాగమము (ప్రహసనము).

తిరుమలాంబ : జననము : శా. శ. 1420 సం.ర ప్రాంతము. విద్యావతి. ఈమె తన పినతండ్రియు, గురువు నగు అచ్యుతరాయలు వరదాంబికను పెండ్లాడినచరితము వ్రాసినది.

రచన : వరదాంబికా పరిణయము (చంపూగ్రంథము).

త్రివిక్రమ పండితుడు : శా. శ. 1160 సం.రం ప్రాంతమువాడు. నివాసము కర్ణాటకదేశము. అద్వైతియయ్యు మధ్వాచార్యుల శిష్యుడై ద్వైతమతము నవలంబించినవాడు. రాజులను, పండితులను లెక్కచేయని నిరంకుశకవి.

రచనలు : (1) ఉపాహరణము (2) వాయుస్తుతి మొ.

త్రివిక్రమ భట్టు : శా. శ. 850 సం.ర ప్రాంతము. తాత : శ్రీధర పండితుడు. తండ్రి : నేమాదిత్యుడు. కౌండిల్య గోత్రుడు.

రచన : నలచంపువు (7 ఆశ్వాసముల ప్రబంధము. హారచరణ సనోజాంకము అను నామాంతరము కలది). ఈ గ్రంథమునకు చండపాలుడు, దామోదరభట్టు, నాగజీవుడు మున్నగు విద్వాంసులు పెక్కురు వ్యాఖ్యలు వ్రాసిరి.

త్రివేణి : శా. శ. 1739-1805 సం.రముల నడుమ జీవించియున్న కవయిత్రి. తండ్రి: ఉదయేంద్రపురం అనంతాచార్యుడు. భర్త : ప్రతివాది భయంకరం వేంకటాచార్యుడు. ఈమె గ్రంథములు వ్రాసి హైసూరువంటి పెక్కు సంస్థానములయందు గడించిన ద్రవ్యము శ్రీరంగదేవుని ప్రీతిగా పెచ్చించి జన్మము ధన్యము చేసికొన్న పావనచరిత్ర.

రచనలు : (1) రంగనాథ సహస్రము (2) రంగాభ్యుదయము (3) రంగరాట్స్తుతిదయము (4) లక్ష్మీసహస్రము (5) కలహ తుక్మాంగ విజయము (6) హంస సందేశము (7) [illegible]ద్రా భద్రోదయము (8) భృంగసందేశము (9) హంసతీ [illegible]చ్ఛము.

దండికవి : జననము : శా.శ. 500 సం. ప్రాంతము. భరతాచార్యుడు ఉపమాభేదములు చెయిడింటిని మాత్రమే చూపడం [illegible]డు తన కావ్యాదర్శమున ముప్పది నాల్గుచేసి చూపి పిమ్మట ప్రపంచ దారి చూపినాడు. దశకుమార చరితము మృగుపది ఘటితమై భాపాపాటవముగల మొదటి గద్యకావ్యముగా నొప్పినది. రాజ వాహనాదులగు దశకుమారుల చిత్రచరితము ఎనిమిది పరిణ ములుగా మనోహరముగా వ్రాయబడినది.

రచనలు : (1) కావ్యాదర్శము (2) దశకుమార చరితము (3) అవంతిసుందరీ కథ.

దామోదర గుప్తుడు : రచన : కుట్టనీమతము (శంభళీమత మని నామాంతరము. 92 ఆర్యావృత్తములు గలిగి లోకజ్ఞానము, నీతిని బోధించు గ్రంథము. చదువరులు వారకాంతల మాయో పాయములకు లోబడకుండునట్టి జ్ఞానమును ప్రసాదింపవలెనని ని యోశయమైనట్లు తోచును).

దామోదర మిశ్రుడు : జననము : శా. శ. 1000 సం. ప్రాంతము. ఉత్తరదేశవాసి.

రచన : హనుమన్నాటకము (10 అంకములు రామచరితము.) శా.శ. 900 ప్రాంతమున వర్ధుసూదన మిశ్రుడను విద్వత్కవియు హనుమన్నాటకమును 14 అంకములలో వ్రాసియుండెను.

దామోదరశాస్త్రి – చెరుకూరి : "చతురదామోదర". తండ్రి : లక్ష్మీధర శాస్త్రి. సంగీత సాహిత్యపండితుడు.

రచన : సంగీతదర్పణము (భరతశాస్త్ర గ్రంథమందలి నాట్యము ననుసరించి రాగలక్షణములను వివరించి చెప్పినట్టి గ్రంథము).

దిఙ్నాగుఁడు : చూడుఁ. ధీరనాగుఁడు.

దివాకర కవి : శా. శ. 1200 సం.ర ప్రాంతమువాఁడు. తండ్రి : విశ్వేశ్వర పండితుఁడు.
రచన : అమోఘ రాఘవము (రామకథ) అనుద్రితము. మద్రాసు ప్రాచ్యపుస్తకాలయమున నున్నది).

దివాకరుఁడు : "కవిచంద్రరాయ". శా. శ. 1440 సం. ప్రాంతమున జీవించియున్న కవి. నివాసము : విజయనగరము. శ్రీకృష్ణదేవ రాయల యాస్థానకవి. ఆంధ్రగీర్వాణభాషావిదుఁడు.
రచనలు : (1) పారిజాతాపహరణము (2) భారతామృతము (3) రసమంజరి (4) దేవీస్తుతి మొ.

దేవరాజ కవి : శా. శ. 17 వ శతాబ్దమున జీవించియున్న కవి. నివాసము : ఆశ్రమాగ్రహారము – తిరువాన్కూరు జిల్లా. తండ్రి : శేషాద్రి పండితుఁడు. తిరువాన్కూరు మహారాజా మార్తాండ వర్మ సభలోని విద్వత్కవి.
రచన : బాలమార్తాండ విజయము (పోషక ప్రభువు చరిత్రము).

దేవలమహర్షి : తండ్రి : అష్టవసువులలో నొకఁడగు ప్రభాష్యుఁడు. గురువు : వ్యాసమహర్షి. తన గురువు రచించిన మహాభారతమును పితృలోకమున లెస్సగాఁ బ్రచారముచేసిన గౌరవమూర్తి. మహా తపస్వి. యోగేశ్వరుఁడు. బ్రహ్మనిష్ఠుఁడు. జైగీషవ్యుఁడను యోగసిద్ధునకు తన యాశ్రమమునఁ గొంతకాలము ఆతిథ్యమిచ్చి యాతనినుండి మహాయోగ రహస్యములను దెలిసికొని మోక్ష ధర్మములను తూచా తప్పక పాటించిన మహాయోగి.
రచన . దేవలస్మృతి (గొప్ప ధర్మశాస్త్ర గ్రంథము).

దేవేశ్వరుఁడు : శా. శ. 1200 సం.ర ప్రాంతమువాఁడు. తండ్రి : మూలవరాజు మంత్రియగు వాగ్భటుఁడు. తాత : హమ్మీర రాజు నాస్థాన పండితుఁడగు రాఘవ పండితుఁడు.

రచన : (1) కవికల్పలత (కవిశిక్ష యను నామాంతరము. అమర చంద్రుని కావ్యకల్పలతకు అనుకరణము. అనుకవిత్వాభ్యాసము నకు సహాయపడు గ్రంథము) (2) చంద్రకలాపము మొ.

ధనంజయుఁడు : జననము : శా. శ. 890 సం.ర ప్రాంతము. తల్లి : శ్రీదేవి. తండి : విష్ణుదేవుఁడు. సాహిత్యనిధి.

రచన : రాఘవ పాండవీయము (ద్వ్యర్థికావ్యము. ఇతని శ్లేష క్లిష్టముగాక, సుబోధముగా, హృదయాహ్లాదకరముగానుండును. దశరూపక కర్త యగు ధనంజయుఁడు ఇతనికిఁ బిమ్మటివాఁడు.)

ధనంజయుఁడు : జననము: శా. శ. 10 వ శతాబ్దారంభము. ముంజుని సభయందలి మహావిద్వాంసుఁడు. మహాకవి. ప్రసిద్ధమైన అలంకార శాస్త్రము రచించినవాఁడు. విష్ణుపుత్రుఁడు.

రచన : దశరూపకము (భరతనాట్య శాస్త్రము నాధారముగాఁ దీసికొని వ్రాయఁబడినది).

ధనపాలకవి : జననము : శా. శ. 890 సం.ర ప్రాంతము. నివాసము : విశాలానగరము. మధ్యహింమాదేశము. జైనమతావలంబి. వార్ధక్యమున ఇతనికి భోజుఁడు ఒక యగ్రహారమిచ్చి సత్కరించెను.

రచనలు : (1) తిలకమంజరి (2) ఋషభ పంచాశిక (3) నామ మాల మొ.

ధనికుఁడు : శా. శ. 950 సం. ప్రాంతమువాఁడు. విష్ణుపుత్రుఁడు. సోదరుఁడు : ధనంజయుఁడు.

రచన : ధనంజయుని దశరూపకమునకు వ్యాఖ్య.

ధర్మకీర్తి : శా. శ. 6-7 శతాబ్దములనడుమ జీవించి యున్నవాఁడు. గొప్ప సాహిత్యపండితుఁడు. రసవంతమైన కవనము.

రచనలు (1) : రూపావతారము (2) ఒక శృంగారకావ్యము మొ. ఇతని శ్లోకములను పెక్కురు లక్షణగ్రంథకర్తలు ఉదాహరణములుగా తీసికొనిరి.

ధర్మదాసు : శా. శ. 1200 సం.ర ప్రాంతమువాడు. జైనపండితుడు. చిత్రబంధ విషయములు గల శ్లోకములను సంకలనముచేసిన వాడు.

రచన : విదగ్ధముఖమండనము (4 ప్రకరణములు) చక్కని పొదుపుగాథలు. మిక్కిలి వినోదము గూర్చును. దీనికి జిన ప్రభసూరి మొదలగువారు టీకలు వ్రాసిరి.

ధర్మసూరి - వారణాసి (ధర్మసూరి) : శా.శ. 1450-1510 సం.రముల మధ్యను నివసించియున్న కవి. తండ్రి : త్రిపురారి సోమయాజి. తల్లి : పార్వతి. భార్య : నాగాంబ. నారాయణ పండితుడు, విశ్వేశ్వరనాథసుధి, రామావధాని అను ముగ్గురు కుమారులు. తాత : ఈశ్వరభక్తాగ్రేసరుడగు ధర్మసుధి. వేదవేదాంగ విద్యా ప్రవీణుడు. శ్రీరామ భక్తుడు. అద్వైతి.

రచనలు : (1) సాహిత్య రత్నాకరము (2) కంసవధ (రూపకము) (3) శంకరుని బ్రహ్మసూత్ర భాష్యమునకు వ్యాఖ్య (శంకర శారీరక భాష్య వ్యాఖ్య) మొ.

ధీరనాగుడు : (ధిజ్నాగుడు) శా. శ. 10 వ శతాబ్దమువాడు కావచ్చును. నివాసము : అనూరాధపురము.

రచన : (1) కుందమాల (ఇందలి వెయ్యి శ్లోకములను భోజుడు తన శృంగారప్రకాశమునందును, విశ్వనాథకవిరాజు తన సాహిత్యదర్పణమునందును ఉదాహరించుకొన్నారు.) (2) బౌద్ధన్యాయ గ్రంథము.

ధోయీకవిరాజు: "కవిరాజు, గవాయి, శ్రుతధర". వంగదేశ ప్రభువగు లక్ష్మణసేనుని ఆస్థానమున నున్న విద్వత్కవి. గోవర్ధనుడు, శరణుడు, జయదేవుడు, ఉమాపతి అను వారలును సమకాలికులు, లక్ష్మణసేనుని ఆశ్రితులునైయుండిరి. నివాసము : వంగదేశము. గొప్ప కవి యగుటచే కవిరాజనియు, గొప్పసంగీత విద్వాంసు

పుట్టుచే "కవాయి" యనియు, వీరంభార్గవ పుట్టుచే "వైతహవ్యు" లని గూడ బిరుదములు లభించెను.

రచనలు : (1) సత్యభామా కృష్ణ సంవాదము (2) కవన హారకము మొ.

నరసింహకవి - శేషము : "గుత్తుకకవి". శా. శ 1450 సం.క వాంత మున జీవించియుండిన కవి. నివాసము : చారగాసి. వ్యాకరణ శాస్త్రమండితుడు. తాండవపుర ప్రభుడు సోమేంద్రచంద్రుని యా స్థానకవి. చింతామణి, కృష్ణుడు అనునామ ద్వయములు.

రచన : సోమేంద్ర ధర్మవము (వసుంధర్మశాస్త్ర గ్రంథము).

నరసింహకవి : శా. శ. 1250 సం.న ప్రాంతమువాడు. తండ్రి : గంగాధరకవి. సోదరుడు : విశ్వనాథకవి. మేనమామ : అగస్త్య విద్వాంసుడు. ఇతడు శివపదమంబాంబుకుడు జెందినవాడు.

రచన : శాపంబుకి కల్యాణము (నాటకము).

నారదమహర్షి : "దేవర్షి". బ్రహ్మసూనసు పుత్రుడు. తుంబురు పర్వతుల కూడమిచెలికాడు. వ్యాసునకు విష్ణుభక్తిని. ప్రాచీన బర్హికి జ్ఞానమార్గమును బోధించినవాడు. పాండురాజు పోక్రియని ధర్మరాజును రాజసూయముచేయుఁ బ్రేరేపించిన వాడు. అంబపను నకు మృత్యుదేవతా ప్రభావమును దెలిపినవాడు. సృంజయునకు షోడశమహారాజుల చరిత్రలతోఁబాటు తత్త్వజ్ఞానము తెల్పిన వాడు. ఇంద్రునిబారినుండి లీలావతిని రక్షించి గర్భస్థుడగు ప్రహ్లాదునకు దైవభక్తి నొసఁగినవాడు. వ్యాసమహర్షిని ప్రోత్స హించి అష్టాదశ పురాణములు వ్రాయించినవాడు.

రచనలు : (1) నారదస్మృతి (ధర్మశాస్త్ర విషయములు గలవి) (2) నారద శిల్పశాస్త్రము(దశవిధ గ్రామనిర్మాణము, చతుర్దశ నగర నిర్మాణము మొ.) (3) నారదభక్తిసూత్రములు (విష్ణు భక్తి ప్రబోధకములు).

నారాయణ కవి : శా. శ. 1295 సం.ర ప్రాంతమువాఁడు. నివాసము: నేపాలదేశము. నెపాలప్రభుని సామంతుఁడగు ధవళచంద్ర రాజు యొక్క ఆశ్రితుఁడు.

రచన : హితోపదేశము (పంచతంత్రమునుండి మిత్రలాభము, మిత్రభేదము, విగ్రహము, సంధి అను భాగములు గ్రహించి గద్య, పద్యరూపమున వ్రాయఁబడినవి. విష్ణుశర్మకృతమగు హితోపదేశ గ్రంథము వేఱు).

నారాయణ తీర్థులు : శా.శ. 1700 సం.ర ప్రాంతమువాఁడు. నివాసము: అమలాపురము- తూ. గో. జిల్లా. జన్మస్థానము : కూచిమంచివారి అగ్రహారము. గురువు : శివరామానంద తీర్థులు, భక్తశిరోమణి, దివ్యజ్ఞాని. జ్ఞానయోగి. గేయకవిత, పద్యకవిత చెప్పుటయందు నిపుణులు. కవనము మృదుమధుర పదగుంఫితము.

రచన : శ్రీకృష్ణ లీలాతరంగిణి (12 తరంగములు. దీని ప్రఖ్యాతిని వర్ణింపఁబూనుట వెట్టితన మనిపించుకొనక తప్పదు.)

నారాయణ భట్టపాదుఁడు : శా. శ. 16-వ శతాబ్దమువాఁడు. నివాసము : మొప్పనూరుగ్రామము – కేరళదేశము. నంబూద్రిబ్రాహ్మణుఁడు. తండ్రి : మాతృదత్తుడు. గురువు : అచ్యుతపండితుఁడు.

రచన : (1) నారాయణీయము (కవియొక్క చర్మరోగము పోయి ఆయురారోగ్య భాగ్యము లొసఁగిన భాగవత సంగ్రహగ్రంథము) (2) ప్రక్రియా సర్వస్వము (వ్యాకరణము) (3) స్వాహాసుధాకరము (4) కోటివిరహము.

నారాయణ శాస్త్రి : "భట్టశ్రీ, బాలసరస్వతి". జననము : శా. శ. 1782 సం.రం – నిర్యాణము : 1838 సం.రం–నివాసము: వడుకాపేరి గ్రామము – తంజావూరు జిల్లా. అన్న: శ్రీనివాస శాస్త్రి.

రచనలు : (1) వైథిలీయము (2) శర్మిష్ఠా విజయము (3) కలి విధూననము (4) తూర్యమయూరము (5) ప్రజ్ఞాసామంతము

(6) సుందర విజయము (7) చింతామణి (8) గౌరీవిలాస చంపువు (9) జగద్గురు శంకరాచార్య చరిత్ర (10) నాటక దీపిక (11) కావ్య మీమాంస (12) కావ్య విమర్శ మున్నగాఁగల ప్రబంధములు, వచనకావ్యములు, అలంకార గ్రంథములు దాదాపు పదునాఱువజకుఁ గలవు.

ఇతని రచనలు ఇంతటి నాటకాలంకారిక, నక్షత్ర విశారదుఁడు, కవి వతంసుఁడు మఱొక్కఁడు కలడా యన్నంత ఆశ్చర్యము కలుగించును.

నీలకంఠ దీక్షితులు – (అయ్యాదీక్షితులు) : శా. శ. 1540 సం.ర ప్రాంతమువాఁడు. తల్లి : భూమదేవి. తండ్రి : నారాయణ దీక్షితులు. గురువు : దేవకేశ్వరసుఖి. పెక్కుశాస్త్రములు పాండిత్యము గడించినవాఁడు. శివభక్తుఁడు. బ్రహ్మవేత్త. ప్రౌఢకవి.

రచనలు : (1) నీలకంఠ విజయచంపువు (2) హాలాస్యాభ్యుదయము (3) గంగానతరణము (4) శైవపురాణ తామస నిరాకరణము (5) శాంతివిలాసము (6) ఆనందసాగరస్తవము (7) కలివిడంబనము (8) సభారంజనము (9) అన్యాపదేశ శతకము (10) వైరాగ్యశతకము (11) శివలీలావర్ణనము (12) నలచరిత నాటకము (13) చిత్రమీమాంసా ఖండన ఖండనము మొ. పెక్కు ప్రముఖగ్రంథములు గలవు.

నృసింహకవి : "అభినవ కాళిదాస" శా. శ. 17 వ శతాబ్దమున జీవించియున్న కవి. నివాసము : మైసూరు. ఆంధ్రుఁడు. తండ్రి : శివరామ పండితుఁడు.

రచన : (1) నంజరాజయశోభూషణము (అలంకార గ్రంథము ప్రతాపరుద్రీయముయొక్క అనుకరణము) (2) చంద్రకలా కల్యాణము (నాటక ప్రకరణమునకు లక్ష్యము).

నృసింహశాస్త్రి - బొమ్మకంటి : "సాహిత్య చక్రవర్తి" : జననము: నలభాయి సం.ర మాఘశుద్ధ ఏకాదశి. 9 వ శతాబ్దాంతము. నివాసము : వ్యాలిగ్రామము, గోదావరిజిల్లా. తెలుగాణి వైదికులు. తల్లి : సుభద్రమ్మ. తండ్రి : పేరశాస్త్రి. జగ్గంపేట సంస్థాన విద్వాంసులు. పెక్కుశాస్త్రము ందు సమగ్ర పాండిత్యము గడించిన ధీమణి. గురువు : చంద్రాభట్ట గౌరీపతిశాస్త్రి.

రచనలు : (1) తిలక సహస్రము (2) మణిమంజరి విశ్లథము (3) శ్రీ రుద్రామాయణ కల్పవల్లికా వ్యాఖ్యానము మొ.

పద్మగుప్తుఁడు : జననము : శా.శ. 820 సం.ర ప్రాంతము. వాసస్థానము: ఉజ్జయిని. మృగాంకదత్తుని కొడుకు. ఉజ్జయిని ప్రభువగు వాక్పతి రాజు సాస్థానమున విద్యాత్కవి. ఆతనితమ్ముఁడు విక్రమార్క ప్రభువు రాజుగా నాతని యాస్థానకవియై ఆతని పేర నొక గ్రంథమును రచించెను. ఇతఁడు పరిమళ కాళిదాస బిరుదాంకితుఁడు.

రచన : నవసాహసాంక చరితము (విక్రమార్కుని అద్భుత సాహస క్రియల వర్ణనలుగల 18 సర్గల మహాకావ్యము).

పద్మరాజు - అవసరాల : "అంభోజరాజు" జననము : శా. శ. 1760 సం. ప్రాంతము. గోలకొండవ్యాపారి. పిఠాపురసంస్థాన పాలకులగు శ్రీరావు నీలాద్రిరాయల మంత్రి. ఆంధ్రగీర్వాణభాషా కోవిదులు.

రచన : బాలభారతము (భారత చంపువు. పద్మరాజ చంపువు అను పేర్లతో నొప్పెడు 8 సర్గల శృంగార కావ్యము).

పరమానందకవి : శా. శ. 16 వ శతాబ్దమువాఁడు. నివాసము : మహారాష్ట్రదేశము. సమకాలికుఁడు : జయరామకవి.

రచన : శివభారతము (31 సర్గల మహాకావ్యము. సుప్రసిద్ధమహారాష్ట్ర వీరుఁడగు శివాజీచరిత్రము మిక్కిలి రసవంతముగా వ్రాయఁబడినది).

పరాశరమహర్షి : తండ్రి : శక్తిమహర్షి. తాత : వసిష్ఠ మహర్షి. తల్లి : అదృశ్యంతి. తండ్రి : విశ్వామిత్రుడిప్రోత్సాహంతో రాక్షస యాగము చాలిస్తే బ్రహ్మహత్యాదోషం పోతుందని చెప్పడంతో యాగం ఆపివేశాడు. తనమ్మలను కూడ కల్మాషపాదుడు చంపెను. అప్పటికి గర్భము దాల్చిన అదృశ్యంతికి పరాశరుడు జన్మించెను. వీరు సమస్త స్మృతిపురాణేతిహాసములను గురుముఖమున పఠ్యంచేసెను.

రచనలు : (1) పరాశరగీత (జనకుడుకోరిన ధర్మప్రబోధము) (2) పరాశరస్మృతి (3) జ్యోతిశ్శాస్త్రములలో సదాచారము, 12 అధ్యాయములలో ప్రాయశ్చిత్త విధులు వ్రాసినవి) (3) బృహత్పారాశరహోరా శాస్త్రము (జ్యోతిశ్శాస్త్రము) (4) పరాశరసంహిత (విస్తృత స్మృతిపాదవ్యాఖ్యానము).

పాణిని మహర్షి : జననము క్రీ. పూ. 700 సం. ప్రాంతము. జన్మస్థానము : లాహోరు. తల్లి : దాక్షి. తండ్రి : శలాంకుడు. పాణిని అనునది గోత్రనామము. ఇతనిపేరు : ఆహికుడు. ఇతడు వర్షోపాధ్యాయుని శిష్యుడు.

రచనలు : అష్టాధ్యాయి (పాణినీయవ్యాకరణము) (ఇందు 3931 వ్యా. సూత్రములు కలవు. సుప్రసిద్ధవ్యాకరణము.

పిప్పలాదమహర్షి : చ్యవన మహర్షి మనుమడు. దధీచి మహర్షి కొడుకు. భార్య : పద్మ. పుత్రులు : పదుగురు.

రచన : (1) ప్రశ్నోపనిషత్తు (ఆర్గురు బ్రహ్మజ్ఞుల ప్రశ్నలకు జవాబులు) (2) పిప్పలాదమోహ శాస్త్రము (గ్రంథోపనిషత్తుపట్ల కలదు) (3) ఓంకారవివరణము, ఓంకార వివరణము, బ్రహ్మస్వరూపబోధ (పరబ్రహ్మోపనిషత్తు).

పులస్త్యమహర్షి : బ్రహ్మమానసపుత్రుడు. నవబ్రహ్మలలోనొకడు. భార్య : కర్దమ ప్రజాపతియొక్క తొమ్మండుగురు పుత్రికలలో నొక తెయను హవిర్భువు. కుమారుడు : అగస్త్యుడు. తృణబిందు

మహర్షికుమార్తెయందు గలిగిన రెండవపుత్రుఁడు విశ్రవసుఁడు. ఈతఁడే విశ్రవోబ్రహ్మ.

రచన : పులస్త్యస్మృతి (ధర్మశాస్త్రగ్రంథము.)

పుష్పదంతుఁడు : గంధర్వరాజు. శివభక్తాగ్రేసరుఁడు.

రచన : (1) శివమహిమ్న స్తోత్రము. (రుద్రాభిషేకకాలమున నీ స్తవము రుద్రానువాకమంతో సమగౌరవముగా చిరకాలము నుండి పఠింపఁబడుచున్నది. దీనికి 25 గురు వాఖ్యాతలు టీకలు వ్రాసిరి. ఇది పెక్కు భాషలలోనికి అనువదింపఁబడెను. సులభమైన పరతత్త్వబోధలో దీనిని మించినస్తుతి కానరాదు.) (2) గణేశమహిమ్న స్తుతి.

పెద్దకోమటి - వేమారెడ్డి : "వీరనారాయణ, సర్వజ్ఞచక్రవర్తి" శా. శ. 1325 - 1342 సం॥రముల మధ్య రాజ్య మేలినవాఁడు. కొండవీడు రాజధానిగా తెలుఁగుదేశము పాలించిన ప్రభువు. తండ్రి : పెదకోమటీంద్రుఁడు. తాత : మాచరాజు. పినతాత : ప్రోలయ వేమభూపాలుఁడు. భార్య : సూరమాంబ. కుమారుఁడు : రాచ వేమభూపతి. ఇతఁడు గానరతుఁడు. సమదారిరాయ, వేశ్యాభుజంగ బిరుదాంకితుఁడు. ఇతనిసభలో శ్రీనాథుఁడు విద్యాధికారిబిరుదము పొందెను.

రచనలు : (1) శృంగారదీపిక (అమరుకశతక వ్యాఖ్య) (2) సప్తసతీసారము (శాతవాహనుని గాథాసప్తశతిలోని నూఱుగాథలకు వ్యాఖ్యానము), (3) వీరనారాయణచరితము, (4) సాహిత్యచింతామణి (కావ్యాలంకార లక్షణగ్రంథము) (5) సంగీతచింతామణి మొ.

పెద్దిభట్టు - వేలేశ్వరపు : శా. శ. 1700 సం॥ర ప్రాంతమున జీవించియున్న విద్వద్వతంసుఁడు. నివాసము : ఏలేశ్వరము. గోదావరీ మండలము. ఏలేశ్వరోపాధ్యాయుల వంశములోనివాఁడు. వేదశాస్త్ర పండితుఁడు.

రచన : సూక్తివాక్యాది (100) అమృతోపమైన సుభాషితాలు లోక జ్ఞానప్రకాశకమైన నీతిశ్లోకములు వ్రాసెను.)

వేదభట్టు - శ్రీధర : "నవీనుండు" శా. శ. 950 ప్రాంత మున జీవించియున్నవాడు. తండ్రి : మంత్రేశ్వరుడు - వ్యాకరణశాస్త్రపండితుడు.

రచనలు : (1) పసుబంధశేషము (సంస్కృతమొదటి గద్యకావ్యమునకు బదర్శింపబడిన వికటకవి రామాయణకావ్యము, (2) భాష్యావ్యవహారము, (3) చకోరసందేశము, (4) వేంకటభాణము, (5) రామచంద్రవిజయము మొ.

ప్రతీహారేంద్రరాజు : జనన : శా. శ. 9 వ శతాబ్దారంభము. నివాసము : కోంకణదేశము. కాశ్మీరమున విద్యాభ్యాసము. గురువు : భట్టగురుకులుడు. గొప్ప అలంకారశాస్త్ర పండితుడు. రచన : ఉపలబ్ధమగు కావ్యాలంకార సంగ్రహ గ్రంథము. (ఇతని హ్యాబ్యాసమువల్ల మూల గ్రంథమునకు పేరు వచ్చెను.)

ప్రియంవద : జనన : శా. శ. 1121 సం. ర ప్రాంతము. కూర్చు నంగదేశపు రాజులలో ఇతనికి కూడ : వివాహస్థానము. భర్త : శివ రాముడు. భర్త : గొప్ప కావ్యకారుడు.

రచన : శ్యామసుగమాస్యము (పద్య కావ్యము).

బిల్హణుడు : శా.శ. 950 – 1030 సం.రముల నడుమ జీవించియున్న వాడు. జన్మస్థానము : జయపుర సమీపము. ఖోనముఖము అను గ్రామము. కాశ్మీరదేశము. తాత : రాజకలశుడు. తండ్రి : జ్యేష్ఠకలశుడు. విద్వత్కవి. కాశ్మీరమేలిన కలశదేవుని కాలమున దేశసంచారముచేసి రాజులసన్మానము లొంది సమస్త విద్యా పారంగత యను బిరుదు పొందినవాడు. కర్ణాటదేశమున ఆహవ మల్లు నాస్థానమున విద్యాపతిబిరుదు పొందిన కవి. అతని కుమారుడగు విక్రమాంకదేవుని చరిత్ర నొక కావ్యముగా వ్రాసెను. బిల్హణుడు సమకాలికుడు.

రచనలు : (1) విక్రమాంకదేవుని చరిత్ర, (2) కర్ణసుందరీనాటిక, (3) బిల్హణీయము మొ.

బుద్ధఘోషుఁడు : జననము : శా. శ. 405 సం.ర ప్రాంతము. బౌద్ధ పండితుఁడు. కవి.

రచన : పద్యచూడామణి (10 సర్గల కావ్యము. గౌతమబుద్ధుని జీవితచరిత్రము. రసవంతమైన కవిత. మృదు మధురపద గుంఫితము. హృదయంగమమునకు శైలి).

భగవంత కవి : నివాసము : దక్షిణహిందూదేశము. తంజావూరు. తండ్రి : రంగాధరాధ్వరి. అన్నలు : నరసింహసూరి, త్ర్యంబకాధ్వరి. హృదయాహ్లాదకరములగు భావములు, కల్పనలు గల కవిత చెప్పెడువాఁడు.

రచన : ముకుందవిలాసము (10 సర్గల మహాకావ్యము) మొ.

భట్టకల్లటుఁడు : కాశ్మీరప్రభువగు అవంతివర్మ యాస్థానకవులలో నొకఁడు. శివభక్తుఁడు. శైవసారస్వతవృద్ధికి తోడ్పడినవాఁడు. గురువు : వసుగుప్తుఁడు. కుమారుఁడు: భట్టముకుళుఁడు.

రచన : శైవసూత్రకారికులు (వసుగుప్తరచిత స్పంద సూత్రములకు అర్థవివరణముతో గూడిన కారికల రచన)

భట్టఘంటకుఁడు : శా. శ. 8-వ శతాబ్దము చివరవాఁడై యుండవచ్చునని అంచనా. ఉత్తరదేశీయుఁడు. భట్టశంకునకుఁ బిమ్మటివాఁడు.

రచన : నాటక లక్షణము మొ.

భట్టనాయకుఁడు : శా. శ. 870-910 సం॥రముల నడుమకాలమున జీవించియున్న కవి.

రచన : (1) హృదయ దర్పణము, (భరతనాట్యశాస్త్ర వ్యాఖ్య) (2) భామహాలంకార వ్యాఖ్య మొ.

భట్టనారాయణకవి : "మృగరాజు" జననము : శా. శ. 700 సం॥ర ప్రాంతము. శాండిల్యగోత్రుఁడు. సమకాలికులు: ధర్మకీర్తి, శివయోగి, మాయురాజు మొ.

రచన : వేణీసంహారము (భారతకథగల 6 అంకకలు నాటకము పెక్కు భాషలలోనికి అనువదింపఁబడిన ప్రసిద్ధరూపకము).

భట్టబాణుఁడు : శా. శ. 528-67 సం॥రముల నడుమ జీవించియున్నవాఁడు. నివాసము : శోణానదికి దక్షిణముననున్న ప్రీతికూటము. వాత్స్యాయనవంశ సంజాతుఁడు. తల్లి : రాజదేవి. తండ్రి : చిత్రభానుఁడు, సమస్త సంగీత సాహిత్య కళానిధి.

రచనలు : (1) హర్షచరిత్రము, (2) పార్వతీ పరిణయము, (3) శివాష్టకము, (4) చండీ శతకము, (5) కాదంబరి యను గద్యకావ్యము. చదువ మొదలుపెట్టినచో పూర్తి అగువఱకు ఆహారమురుచింపదన్న ఆర్యోక్తికలదు. గద్యకవిసార్వభౌముఁడు, అపర సరస్వతి బిరుదప్రదానములతోఁబాటు శ్రీహర్షుఁ డీతనికి కనకాభిషేకము చేయించెను. (1) శారదాచంద్రిక, (2) ముకుట తాడితకము అను రూపకము లితనివే యందురు.

భట్టభల్లటుఁడు : జననము : శా.శ. 9-వ శతాబ్దారంభము. కాశ్మీర ప్రభువగు శంకరవర్మ యాస్థానకవి. ధ్వన్యాలోకకర్తయగు ఆనందవర్ధనుఁడు, సమకాలికుఁడు.

రచన : భల్లట నీతిశతకము. (నీతి శృంగార వైరాగ్య వర్ణనము కలది) ఆనందవర్ధనాదిలక్షణ గ్రంథకర్త లీతనిశ్లోకములను ఉదాహరణములుగాఁ దీసికొనిరి).

భట్టలోల్లటుఁడు : జననము : శా. శ. 720 సం॥ర ప్రాంతము. ఇతఁడు రసవిచారమున వ్యుత్పత్తివాదమును లేవఁదీసినవాఁడు.

రచనలు : (1) కావ్యలక్షణము, (2) భరతుని నాట్యశాస్త్ర వ్యాఖ్య మొ.

భట్టశంకురుఁడు : జననము : శా. శ. 8-వ శతాబ్దము. కాశ్మీర రాజగు అజితాండవ రేంద్రునిసభలో నున్నవాఁడు. భట్టలోల్లటుని మతమును విమర్శించినవాఁడు.

రచన : భువనాభ్యుదయము (భరతుని నాట్య శాస్త్రమునకు వ్యాఖ్యానము).

భట్టారహరిశ్చంద్రుఁడు : జననము : శా. శ. 11 వ శతాబ్దము.

రచన : హర్షచరిత్ర.

భరతముని . జననము : శా.పూ. 370 సం॥ ప్రాంతీయుఁడు. నివాసము: ఉత్కలాంధ్ర దేశము. లలితకళావేత్త. వృద్ధభరతముని యొక్క నాట్యశాస్త్రమును లెస్సగాఁ జదవిన భరతశాస్త్ర పండితుఁడు.

రచన : నాట్యనాస్త్రము (సాహితీలక్షణములకు ముదటి భిక్ష. పిమ్మట వెలువడిన లక్షణశాస్త్రములకు ఆదర్శము).

భరద్వాజమహర్షి : సప్తమహర్షులలో నొకడు. బృహస్పతి వీర్యమున జనించి భరతచక్రవర్తిచేఁ బెంపడినందున భారద్వాజుఁడయ్యెను. భరతవంశమునకు వంశకర్త. కుమారుఁడు : మన్యువు. కుమార్తె : దేవవర్ణిని. పెక్కు యాగములు చేయించి భరతునకు సుహోత్రుఁడు, గయుఁడు, గర్గుఁడు, కపిలుఁడు అను నల్గురు పుత్త్రులు కలుగునటు చేసెను. దగంబరయై జలక్రీడలాడుచున్న ఘృతాచిని జూచుటచే వీర్యస్ఖలనమై అందుండి యీతనికి ద్రోణుడు కలుగుట సంభవించెను. ఇతఁడు వనవాసమునకై పోవునప్పుడును, తిరిగి అయోధ్యకేగునప్పుడును సీతారామలక్ష్మణులకు ఆతిథ్యమిచ్చి తరించెను.

రచన : (1) భారద్వాజ స్మృతి (మహర్షులకుఁ జెప్పిన ధర్మశాస్త్రసారము) (2) రాజధర్మప్రబోధము (శత్రుంజయుఁడను రాజునకుఁ జెప్పినది), (3) వైమానిక శాస్త్రము (అగ్నిచేఁ గాల్పఁబడనిది, శస్త్రములచేఁ గోయఁబడనిది, విఱువఁబడనిది యగు విమానవిర్మాణ విధానము).

భర్తృమేంఠుడు : శాలివాహన శక ప్రారంభములోనివాడు.

రచన : హయగ్రీవ వధకావ్యము (అశ్వినీకుమారులు మాత్రికుప్ప గుహలో సన్యాసమును పెట్టుచున్న కథ). ఇతడు మేఠశ్లోక కర్తలు ఈతనిశ్లోకములను ఉదాహరణముగా పేర్కొనిరి.

భర్తృహరి : జీవనము : శా. శ. 870 సుమారుగా ప్రాభవము పొందినవాడు. చంద్రగుప్తుడను బ్రాహ్మణునకు వాల్లుబాతుల భార్యయందు పుట్టగా కలిగిన వరరుచి, విక్రమార్కుడు, భట్టి, భర్తృహరి అను నలుగురిలో నితడు తొలి క్షత్రియ జాతుడు.

రచనలు : (1) భట్టికావ్యము (22 సర్గల రామాయణ)
(2 నుండి 4 వరకు) వాక్యపదీయము – విద్వాంసుల ఆదరణ పొందినది.
(2) మహాభాష్య దీపిక } పాతంజల భాష్యమునకు
(3) మహాభాష్య దీపిక } సులభ వ్యాఖ్యానములు.
(4) వాక్య దీపిక
(5 నుండి 7 వరకు) శతక-ఇవీటిలో వెలువడిన పద్యములలోనుండి
నీతి శతకములకు ఆదర్శము – నీతి శృంగార
వైరాగ్యశతకములు.)

భవభూతి : "ఉంబేకుడు" శా. శ. 650-730 సుమారుల మధ్యమున నుండినవాడు. జన్మస్థానము : పద్మపురము, విదర్భదేశము. తండ్రి : జతుకర్ణి నీలకంఠుడను, తాత : భట్టగోపాల పండితుడు, గురువు : జ్ఞాననిధి, విద్యాభ్యాసశాస్త్రము : మీమాంసాశాస్త్రము, మొదటిపేరు : శ్రీకంఠుడు, భవభూతి అనునది బిరుదునామము, ఉంబేకుడను నామాంతరము కలవాడు, ఆంధ్రుడు. వెలనాటి వైదిక బ్రాహ్మణుడు.

రచనలు : (1) మాలతీమాధవము (2) మహావీరచరితము (3) ఉత్తరరామ చరితము (మూడును లక్ష్మీ రసవంతములగు నాటకములు. (1) శృంగారము (2) వీరము (3) కరుణము అను మూడును ప్రధానరసములుగా, తక్కినవి అంగములుగా నుండునట్లు రచించెను. ఉత్తరరామ చరితమునకున్న గౌరవ మేనాటకమునకు లేదనుట అతిశయోక్తి కాదు.

భానుదత్తుడు : (భానుకరమిశ్రుడు) : శా. శ. 1230-1280 సంర ములు నడుమనున్న వాడని యూహ. నివాసము : మిథిలాదేశము, మైథిల బ్రాహ్మణుడు. ఇతని తండ్రి : రసరత్నదీపికా గ్రంథకర్త యగు గణేశ్వరమిశ్రుడు. ముత్తాత : శంకరమిశ్రుడు. 'కవిచక్రవర్తి' బిరుదాంకితుడు.

రచనలు : (1) రసమంజరి (లక్షణగ్రంథము) (2) రసతరంగిణి (రసవిచారము 8 తరంగముల లక్షణగ్రంథము) (3) అలంకారతిలకము (4) గీతగౌరీశము (జయదేవుని గీతగోవిందానుకరణము) (5) శృంగారదీపిక మొ.

భామహుడు : జనవము : శా. శ. 550 సం॥ ప్రాంతము. శుద్ధవైదిక బ్రాహ్మణుడు.

రచన : కావ్యాలంకార శాస్త్రము.

భారవి : "చ్యుత భారవి" జనవము : శా.శ. 450 సంర ప్రాంతము.

రచన : (1) కిరాతార్జునీయము (లక్ష్మీపదలాంఛనము). ఇది మిక్కిలి ప్రౌఢకావ్యము. నారికేళపాకభూయిష్ఠము. మొదటి మూడుసర్గలకు పాషాణత్రయమని పేరు. చిన్నమాటలలో పెద్దయర్థమిమిడ్చి వ్రాయునలవాటు కలవాడు. ఇతని పేరిట ఇతని కావ్యమునకు భారవియను పేరుకలిగెను. ఇది పంచకావ్యములలో నాల్గవది.

భాసకవి : జనవము : శా.పూ. 200 సం॥ ప్రాంతము. నిరంకుశుడు, స్వతంత్రుడునగు మహాకవి. ఇతడు బృహత్కథ, హరివంశము, భారతకథ, రామాయణము అనువానిలోని ఇతివృత్తమును ఆధారముగా తీసికొని 24 నాటకములు వ్రాసెను. మధుమయ ఫణితికి వాల్మీకివలె ఇతని నాటకరచనావైఖరిని కాళిదాసభవభూత్యాదులు అనుకరించిరి. ఇతని కృతులలో గొన్ని కావరావు.

రచనలు : (1) స్వప్నవాసవదత్త 2 ప్రతిజ్ఞాయౌగంధరాయణము (3) ప్రతిమ (4) అభిషేకము (5) చారుదత్తము (6) బాల చరితము (7) మధ్యమవ్యాయోగము (8) పంచరాత్రము (9) దూతవాక్యము (10) దూతఘటోత్కచము (11) కర్ణ భారము (12) ఊరుభంగము మొ॥ (13) అవిమారకము (కేవల కల్పితరూపకమైనను శోభలో అగ్రస్థానము పొందినది).

భృగుమహర్షి : బ్రహ్మమానస పుత్రుడు. నవబ్రహ్మలలో నొకడు. వంశకర్త. భార్య : కర్దమప్రజాపతి కూతురగు ఖ్యాతి, కుమార్తె : ధాతవిధాతలు, కుమారుడు : శుక్రాచార్యుడు : పులోమయను మూడవ భార్యకు చ్యవనుడు కలిగెను. ఇతడు అగ్నిస్విష్టమ్నువును గూడ శపించినంతటి తపశ్శక్తిసంపన్నుడు. యవనాశ్వునిచే వేయి అశ్వమేధయాగములు చేయించి మాంధాత యను బాలుని ప్రసాదించినవాడు. జమదగ్ని పరశురాములకు, విద్యాధరునకు ఉపకృతి చేసెను.

రచనలు : (1) బ్రహ్మనిహితములైన ధర్మసూత్రములు (భర ద్వాజునకు చెప్పినవి. (2) భృగుసూత్రములు (జ్యోతిశ్శాస్త్ర సారభూతములు) (3) భృగుస్మృతి (పెక్కు ధర్మశాస్త్ర రహస్యములు).

భోజరాజు "కవిపోషక" : ఇతడు ధారానగర ప్రభువు. శ్రీహర్ష రాజునకు మనుమడు. సింధురాజదేవుని కొడుకు. శా. శ. 918 – 97 సంవత్సరముల నడుమ ధారానగరపాలకుడై కవితాసామ్రాజ్యము నేలినవాడు. అద్వైతి. పరమతసహన శీలుడు. దక్షిణాపథ మేలిన రాజులలో నింతటి కాళిదాసాది కవిపోషకుడుమఱొక్కడు లేడు.

రచనలు : (1) శృంగారప్రకాశము, (2) సరస్వతీకంఠాభరణము, (3) రామాయణ చంపువు, (4) శృంగారమంజరి, (5) విద్వ ద్వినోదము, (6) శివతత్త్వరత్నావళిక, (7) సుభాషితము, (8) సంగీత ప్రకాశము, (9) రాజమార్తాండము, (10) కరణప్రకాశము (11) పాతంజలయోగ సూత్రవృత్తి మొ॥

మంఖకుఁడు : "సాహిత్యనిధి" శా. శ. 1035 – 1095 సం॥రముల నడుమ నున్నవాఁడు. నివాసము : కాశ్మీరము. తండ్రి : విశ్వావర్తుఁడు. అతని సోదరులు : అలంకారుఁడు, శృంగారుఁడు అనువారు. కల్హణుని తమ్ముఁడు. గురువు : రుయ్యకుఁడు. కాశ్మీర ప్రభువునొద్ద నాంధి విగ్రహిక మంత్రి.

రచనలు : (1) శ్రీకంఠచరితము (25 సర్గల కావ్యము. పరమేశ్వరుఁడు త్రిపురసంహారము చేసిన గాథ ప్రధానాంశము) (2) అనేకార్థకోశము (నానార్థ నిఘంటువు).

భోగనాథుఁడు : జననము : క్రీ. శ. 14 వ శతాబ్దము. అన్న విద్యారణ్య మాధవార్యులు, తల్లి : శ్రీమతి. తండ్రి : మాయణార్యుఁడు, రచన: ఉదాహరణమాల (స్వవంశవర్ణనము).

మధురవాణి : జననము : శా. శ. 1520 సం॥ర ప్రాంతము. తంజావూరు పాలకుఁడగు రఘునాథనాయకుని యుంపుడుకత్తె. సమస్త శాస్త్రములు చదివినది. అవధాన చాతురగల ప్రతిభాశాలిని. కర్ణపేయమగు కవనము, మనోహరమైన భావసౌందర్యము చూపిన పుష్పాపతి.

రచన : రామాయణ సార కావ్యతిలకము. (రఘునాథుని తెనుఁగు కావ్యమును సంస్కృతములోనికి అనువదించెను.)

మధుసూదనకవి : జననము : శా. శ. 1720 సం॥ర ప్రాంతము. నివాసము : మిథిలానగరము. తల్లి : శుభద. తండ్రి పద్మనాభుఁడు. కావ్యనాటకాలంకారములు లెస్సగాఁజదివిన సాహిత్య పండితుఁడు. చక్కనికవిత చెప్పగలవాఁడు.

రచన : అన్యాపదేశశతకము (మిక్కిలి వినోదముగొల్పు శ్లోకములు).

మధుసూదనసరస్వతి (కమలనందనుఁడు) : శా. శ. 1472 – 1512 సంవత్సరముల నడుమ జీవించియున్నవాఁడని యూహ. గురువు : శ్రీవిశ్వేశ్వరసరస్వతి. వీటికే 'విద్యాధిపతి' అని పేరు. ఈతఁడు శాస్త్ర పండితుఁడు. కన్యాకుబ్జ గౌడబ్రాహ్మణుఁడు. నివాసము : బ్రహ్మనంద వాటిక. తూర్పు వంగదేశము. సమకాలికుఁడు : రుద్రకవి.

రచనలు : (1) భక్తిరసాయనము (2) భగవద్భక్తిరసాయనము (3) అద్వైతసిద్ధి స్తోత్రము (వ్యాఖ్యానముతో) (4) హరిలీల (వ్యాఖ్య) (5) ఆనందమందాకిని (స్తోత్రవ్యాఖ్యలు).

మధ్వాచార్యులు : "ఆనందతీర్థుఁడు, పూర్ణప్రజ్ఞుఁడు". ఇతని పుట్టుపేరు వాసుదేవాచార్యులు. జనకము : శా. శ. 1131 సంవత్సరము. అనుమానము : 1160 నుండి 1200 సంవత్సరముల నడుమ. నివాసము : కల్యాణి గ్రామము – కర్ణాటదేశము. తల్లి : వేదవతి. తండ్రి : మధ్యగేహభట్టు. గురువు : అచ్యుతప్రేక్షుఁడు. వేదశాస్త్రములు లెస్సగాఁ జదివిన విద్వాంసుఁడు. జీవేశ్వరులకు భేదమువాటించి తన ద్వైత మతమును దేశమున ఉపన్యాసములమూలకముగను, గ్రంథముల మూలముగను వ్యాప్తిఁదెచ్చిన కార్యనిపుణుఁడు.

రచనలు : (1) యమకభారతము (2) కృష్ణస్తోత్రము (3) ఆర్యస్తోత్రము (4) పెక్కు మాయావాదన ఖండన గ్రంథములు.

మమ్మటభట్టు : 'సాహిత్యచక్రవర్తి' శా. శ. 1000–1070 సంవత్సరముల నడుమ జీవించినకవి. సకలశాస్త్రపారంగతుఁడు.

రచన : కావ్యప్రకాశము (అలంకారశాస్త్రము). (పూర్వాలంకారికుల మతములను ఖండింపకయే విమర్శించుచు 67 వందల శ్లోకముల నుపపాదించెను. ఈ గ్రంథమునకు వందలకొలది వ్యాఖ్యలు వెలువడెనని చెప్పుటచే దీనిప్రాశస్త్యము ఊహింపఁ శాఁపోదు.)

మయూరకవి : శా. శ. 528-567 సం॥ నడుమ జీవించియున్న కవి.

సమకాలికుడు : భట్టబాణుడు, చుట్టముకూడ. హర్షవర్ధనుని యాస్థానకవి.

రచన : సూర్యశతకము (ఆరోగ్యప్రదము).

మరీచిమహర్షి : ఇతడు బ్రహ్మమానసపుత్రుడు. నవబ్రహ్మలలో నొకడు. కర్దమప్రజాపతియొక్క మొదటి కూమార్తెయగు కళను పెండ్లిచేసికొన్నవాడు. వీరికి కశ్యపప్రజాపతియు, పూర్ణిమయను కన్యారత్నమును కలిగిరి. పిమ్మట మరీచి విరాగియై, మహాజ్ఞానియై, తపోనిష్ఠాగరిష్ఠుడయ్యెను.

రచన : మరీచిస్మృతి (మహోత్తమమైన ధర్మశాస్త్ర గ్రంథము).

మలయకవి : శా. శ. 1280 సం.ర ప్రాంతమున నున్నవాడు. నివాసము – మధురానగరము దక్షిణదేశము. తండ్రి : రామనాథపండితుడు. మీనాక్షీదేవిని, సుందరేశ్వరుని గొలిచెడు భక్తుడు. శేరళదేశప్రభువగు మలయధ్వజరాజునాదరము పొందినవాడు.

రచన : మీనాక్షీపరిణయము (18 సర్గల కావ్యము).

మలయరాజు : శా. శ. 1050 సం.ర ప్రాంతమువాడు. నివాసము : కర్ణాటదేశము. గొప్ప శివభక్తుడు. మార్కండేయునివలెనే శివార్చన మహిమవలన నీతడు చిరకాలము జీవించెనందురు.

రచన : మలయరాజస్తవము (72 ఆర్యావృత్తముల శివస్తుతి).

మల్లికార్జున పండితారాధ్యుడు : 'వీరశైవాచార్య' శా. శ. 1012–1092 సం.రముల నడుమ నున్నవాడు. పాలకురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రములోని నాయకుడు ఇతడే. శైవసారస్వతి రచయిత. శైవమతాభిమాని.

రచనలు : (1) శ్రీముఖదర్శన గద్య (2) ఉపలింగోద్భవగద్య (3) గురుమహిమ (4) దీపికా (5) మహానాటకము (6) అమరేశ్వరాష్టకము.

మల్లినాథసూరి : "మహోపాధ్యాయ, సర్వశాస్త్రపారంగత" శా.శ. 1280–1350 సం.రముల నడుమ నున్నవాఁడు. నివాసము : ఏకశిలానగరము – కోలచలవంశము. తాత : కోలచల మల్లినాథుఁడు, శతావధాని. తండ్రి: కవిద్ధి, శ్రౌతకల్పకారికావృత్తికర్త. సోదరుఁడు : పెద్దిభట్టు. ఇతఁడే నైషధము మున్నగు కావ్యములకు వ్యాఖ్యలు వ్రాసి తనయన్న మల్లినాథసూరి పేరు పెట్టుచువచ్చెను. మల్లినాథుని కొదుకులు పెద్దనార్యుఁడు, కుమారస్వామి యజ్వ. మల్లినాథుఁడు శ్రీవిదవాగ్యప్రమాణ పారావారపారీణ బిరుదాంకితుఁడు.

రచనలు : పంచకావ్యములు, నైషధము మున్నగు మహాగ్రంథముల వ్యాఖ్యానములు.

మల్హణుఁడు : జననము : శా. శ. 1100 సం.ర ప్రాంతము. నివాసము : కాశ్మీరము. మతము : వీరశైవము. తండ్రి : సువర్ణభట్టారకుఁడు, మహావిద్వాంసుఁడు.

రచన : మల్హణస్తవము (మహిమ్న స్తోత్రమువలె పేరుగన్నది.)

మహారుద్రసింహుఁడు : శా. శ. 1333 సం.ర ప్రాంతమున జీవించియున్న రాజకవి. తండ్రి : దవేల నృసింహరాజు.

రచన : (1) విజ్ఞాన తరంగిణి (16 సర్గల మహాకావ్యము. తన మూలపురుషుఁడు పరమభాగవతోత్తముఁడునగు శంకరదాస చరితము వర్ణితము), (2) మైథిలేశచరితము (మిథిలపాలించిన దర్భాంగరాజ చరిత్ర.)

మహిమభట్టు : శా. శ. 943–982 సం.రముల నడుమ జీవించియున్న కవి. నివాసము : కాశ్మీరము, రాజానకవంశస్థుఁడు, గొప్ప అలంకారికుఁడు.

రచన : వ్యక్తివివేకము (కావ్యాలంకారమను సాహిత్య గ్రంథము). విద్వాంసులు తన గ్రంథమును జూచి పరిహసించినను, అందలి

వేళ్లు చూచి మెచ్చుకొనుటను లెక్కచేయువాడను గానని వ్రాసికొన్నాడు.

మహేంద్రవర్మ : "మహేంద్రవిక్రమ, గుణభర, విచిత్రచిత్త" జనకుడు : క్రీ. శ 600 – 630 సం॥ ప్రాంతము. మహాబలవ్రతులో సింహవిష్ణుని పదశీయుడు. శైవుడు, కళాకుశలుడు, శిల్పవిద్యా విశారదుడు, సంగీతవిద్వాంసుడు, వాస్తునిర్మాత, నాట్యకళా పోషకుడు, చిత్రకళాపోషకుడు.

రచనలు : (1) నాట్యశాస్త్రము (2) నూతనస్వరశాస్త్రము (3) దక్షిణచైత్రము (సంగీతశాస్త్రము) (4) మత్తవిలాసము (ప్రహసనము).

మాఘుడు : 'ఘంటామాఘుడు' జననము : శా. శ. 6 వ శతాబ్దము. తండ్రి : దత్తకుడు. తాత : సుప్రభదేవుడు. తర్క-వ్యాకరణ వేదాంతాది శాస్త్రపరిజ్ఞాత. కాళిదాసుని ఉపమాలంకారచాతుర్యము, భారవియొక్క అర్థగాంభీర్యము, దండికవియొక్క పదలాలిత్యము అనే మూడుగుణాలు మాఘునికావ్యమందు కలవు. మల్లినాథునివంటి మహావ్యాఖ్యాత మేఘసందేశమునకు, మాఘకావ్యమునకు వ్యాఖ్యానంవ్రాయడంలో తన ఆయువే చెల్లిపోయిందని వ్రాశాడు. వేద వేదాంగవిజ్ఞానము, బౌద్ధదర్శన జ్ఞానము, నాట్యసంగీతశాస్త్రాల విజ్ఞానము, రాజనీతి శాస్త్ర నైపుణ్యము ఈతనిరచనలో కానవస్తుంది. ఈతనికావ్యం పూర్తిగా చదివినవారికి శబ్దజాలమంతా వచ్చినట్లే అనే ప్రతీతి ఉన్నది. కావ్యంవ్రాసిన మాఘుడు వ్యాఖ్యవ్రాసిన తాను ధన్య లైపట్లు వ్రాసికొన్నాడు మల్లినాథసూరి. రైవతకాద్రిని గొప్పగా వర్ణించినందున యతనికి ఘంటామాఘుడనే పేరు కల్గెను.

శతవ : శిశుపాలవధ (మాఘునిపేర ఈగ్రంథమునకు మాఘమని పేరు ప్రసిద్ధి).

మాతృగుప్తుఁడు : జననము : క్రీ. శ. 113 సం॥ర ప్రాంతము. మొదటి నివాసము : అంతర్వేది. కాశ్మీర ప్రభువు. సంగీతశాస్త్ర ప్రముఖుఁడు. శ్రీహర్ష విక్రమాదిత్యులు : సమకాలికులు.

రచన : భరతశాస్త్రము (వ్యాఖ్య)

మాధవకవి : "కవిచక్రవర్తి" శా. శ. 17 వ శతాబ్దమువాఁడు. 1600 – 1670 సం॥ నడుమవాఁడు కానోపును. నివాసము : వారీ గ్రామము – కర్ణాటదేశము. తండ్రి : లక్ష్మణపండితుఁడు. పంచతంత్ర కారుఁడగు విష్ణుశర్మయొక్క మనుమని మనుమఁడు.

రచన : దానలీలాకావ్యము (శ్రీకృష్ణుఁడు గోపికలతో విహరించుట).

మాధవార్య సాయణార్యులు : (మాధవార్యుఁడు – సాయణార్యుఁడు) శా. శ. 1260 – 1300 నడుమ జీవించియున్నవారు. సోదరకవులు. తల్లి : శ్రీమతి. తండ్రి : మాయణార్యుఁడు. ఇరువురును గొప్ప వేదశాస్త్రపండితులు. బుక్కరాజు నాస్థానకవులు. కర్ణాటక బ్రాహ్మణులు. హరిహరరాజు గురువులు : మాధవార్యుఁడు 'విద్యారణ్యస్వామి'.

రచనలు : (1) శంకరవిజయము, (2) చతుర్వేదార్థ ప్రకాశము (తమ్ముఁడు వేదభాష్యమువ్రాసి అన్నపేరు పెట్టెను. సాయణార్యుల రచనలు (3) అలంకారసుధానిధి (4) సుభాషిత సుధానిధి (5) యజ్ఞతంత్రసుధానిధి (6) ధాతువృత్తి (అన్నపేరు పెట్టెను).

మాధవార్యుఁడు : మాధవసాయణార్యులకుఁ బిమ్మటివాఁడు. శా. శ. 1306 సం॥ర ప్రాంతపు కవియనియూహ. నివాసము మరకతపురము. విరూపాక్షరాజుయొక్క ఆస్థానకవులలో నొకఁడు.

రచన : నరకాసురవిజయము.

మాయిదేవుఁడు : శా. శ. 970-1020 సం.రముల నడుమ జీవించి యున్న కవి. కర్ణాటకుఁడు. శివభక్తుఁడు. లింగమహాత్మ్యమును లెన్నగాస్తుతించిన కవి.

రచనలు : (1) శివానుభవసూత్రము (2) విశేషార్థ ప్రకాశిక (3) ఐశ్వర సోమేశ్వరలింగస్తుతి మొ॥

మాయురాజు : జననము : శా. శ. 700 ప్రాంతము. గొప్పసాహిత్య పండితుఁడు.

రచన : ఉదాత్తరాఘవము (రామచరిత్రము). సమకాలికులు : శివయోగి, భట్ట నారాయణ కవి మొ॥

ముక్తాకణుఁడు అవంతివర్మ యాస్థానకవులలో నొకఁడు. ఇంకను శివస్వామి, ఆనందవర్ధనుఁడు, రత్నాకరుఁడు మున్నగువారు కలరు. క్షేమేంద్రాగులు ఈతని శ్లోకములను ఉత్తమలక్షణగ్రంథములందు ఉదాహరించిరి.

రచన : శృంగార కావ్యము.

మురారిభట్టు : "బాలవాల్మీకి, నిరంకుశుఁడు" జననము : శా. శ. 720 సం.ర ప్రాంతము. తల్లి : తంతుమతి. తండ్రి : వర్ధమానుఁడు. గురుకులవాసమున పెక్కుశాస్త్రముల పాండిత్యము గడించిన వాఁడు. విద్వత్కవి.

రచన : అనర్ఘరాఘవము గ్రంథకర్తపేరుతో మురారి నాటకమను పేరు పొందినది. ప్రతిసాహిత్యపండితుఁడు చదివి తీరవలసినంతటి ప్రౌఢరచనము. క్రొత్తఫక్కిని నాటకము రచించుటచే "మురారేఃతృతీయః పంథా" అనుపేరు కలిగెను. కావ్యములలో నైషధము, నాటకములలో మురారి, పఠనపాఠన వ్యవహారమున గొప్ప ప్రచారము కలిగియున్నది.

మూకమహాకవి : శా. శ. 17 వ శతాబ్దమువాఁడు కానోపును. నివాసము: కాంచీమండలము. మూఁగవాఁడైనను కంచికామాక్షీదేవిని

గొల్చి కావ్య రచయితయగునంతటి బుద్ధిశాలి, అదృష్టశాలి అయ్యెను.

రచన (1) మూకపంచశతి (కామాక్షీస్తోత్రరూప కావ్యము).

మేఘపండితుఁడు : శా. శ. 1571-1640 సం॥రముల నడుమ జీవించి యున్న కవి. తల్లి : కృపావిజయ పండితుఁడు. జైనుఁడు. తర్కము, వ్యాకరణము, జ్యోతిషము మున్నగు శాస్త్రములు కాకుగాఁ జదివినవాఁడు.

రచనలు : (1) దేవాభ్యుదయము (విజయదేవసూరి చరిత్ర), 2 దిగ్విజయ మహాకావ్యము (విజయప్రభసూరి చరిత్ర) (3) శాంతనాథచరిత్ర (4) సప్తసంధాన మహాకావ్యము (5) మేఘదూత సమస్యాలేఖ మొ. కావ్యములు (6) యుక్తి ప్రబోధము (నాటకము).

మేదినీకరుఁడు : శా. శ. 1240 సం॥ర ప్రాంతమున జీవించియున్న వాఁడు. నివాసము : ఉత్కల దేశము. ఒరిస్సాపాలకులగు గంగ రాజుల సంరక్షకుఁడు. తండ్రి : ప్రాణకరుఁడు.

రచన : (1) మేదినీనిఘంటువు (శబ్దరత్న సమన్వయ కోశము). (2) షట్మతగాథా కోశము మొ॥

యజ్ఞనారాయణ యజ్వ : శా. శ. 1512-1572 సం॥రముల నడుమ జీవించియున్న కవి. తల్లి : నాగమ్మ, తండ్రి : గోవింద దీక్షితులు. గురువు : రఘునాథనాయకుఁడు. క్షత్రియుఁడగు నితని చేతనే కాళ్లకు, చేతులకు, చెవులకు భూషణములు కానుకగా గైకొన్న వాఁడు. తమ్ముఁడు : వేంకటమఖ.

రచనలు : (1) సాహిత్యరత్నాకరము (2) అలంకారరత్నాకరము, (3) రఘునాథభూపవిజయము, (4) రఘునాథ విలాసము మొ॥

యజ్ఞేశ్వరశాస్త్రి – చెరుకూరి : (యజ్ఞనారాయణ) తండ్రి : కొండుభట్టా కొడుకు : వేంకటేశ్వరశాస్త్రి, పెదతండ్రి : లక్ష్మీధరపండితుడు.

రచనలు : (1) అలంకారరాఘవము (2) అలంకార సూర్యోదయము (3) స్తోత్రరత్నాకరము (4) చిత్రబంధరామాయణ వ్యాఖ్య మొ॥

యశోవర్మ : శా. శ. 612-655 సం॥ గడుము కన్యాకుబ్జమును పాలించిన క్షత్రియుడు. భవభూతి మొదలగు కొందఱు కవులను పోషించిన భాషాభిమాని.

రచన : రామాభ్యుదయము (6 అంకముల నాటకము).

యాజ్ఞవల్క్య మహర్షి : "శుక్లయజుర్వేద ప్రచారక" జన్మస్థానము: చమత్కారపురము-కురుపాంచాలదేశము. తండ్రి : దేవరాతుడు (బ్రహ్మరాతుడు) అను నామాంతరములుగల యజ్ఞవల్క్యుడు. తల్లి : సునంద. తల్లి దండ్రుల తపోఫలితముగా విష్ణుదేవుని యనుగ్రహమున జనించిన వరప్రసాది. ఋగ్వేదగురువు : బాష్కలుడు. సామవేదగురువు : జైమిని. అథర్వవేదగురువు: ఉద్దాలకుడు. జయర్వేద గురువు : వైశంపాయనమహర్షి. శుక్లయజుర్వేద గురువు : సూర్యదేవుడు. పదునైదు తెఱఁగులైన శుక్లయజుర్వేదమును తన శిష్యులమూలమున లోకమంతటను వ్యాపింపఁ జేసెను.

రచనలు : (1) ఆధ్యాత్మిక విద్యాబోధ (జనకమహారాజునకుఁ జెప్పినది), (2) తత్త్వబోధ (విశ్వావసునకుఁజెప్పినది), (3) యోగ యాజ్ఞవల్క్యము (పరమయోగశాస్త్ర రహస్యములు), (4) యాజ్ఞవల్క్యస్మృతి (ఆచారవ్యవహారములు, ప్రాయశ్చిత్తములు దెలిపెడు శికాండల ధర్మశాస్త్రము).

రంగనాథుడు – కస్తూరి : శా.శ. 1500 సం.ర ప్రాంతమునందలివాఁడు, తండ్రి : వీరరాఘవ పండితుడు. నివాసము : సిరుపల్లూరు – దక్షిణార్కాటు జిల్లా, కొడుకు : సుందరవీరరాఘవుఁడు.

రచన : 1. రఘువీర విజయము. ఇందు వర్ణింపఁబడిన సీతారామకల్యాణము మిక్కిలి మనోహరము.

రఘునాథ నాయకుఁడు : "అపరకృష్ణ దేవరాయ" శా. శ. 1586 – 1655 సంవత్సరముల నడుమ తంజావూరు ప్రభువుగా వన్నెకెక్కినవాఁడు. ఆంధ్రుఁడు. గురువు : సోవింద దీక్షితుఁడు. తాత : చిన్న చెవ్వప్ప నాయకుఁడు. తల్లి : మూర్త్యాంబ. తండ్రి : అచ్యుతేంద్రుఁడు. ఆంధ్రగీర్వాణములందు మెప్పుగాంచిన విద్వత్కవి. ఇతని సభ ఇందిరామందిరము. చేమకూర వేంకటకవిచే విజయవిలాసాది సరస ప్రబంధములు కృతినొందిన అపర కృష్ణదేవరాయలు.

రచనలు : (1) వాల్మీకి చరితము, (2) భారతసుధ, (3) నలాభ్యుదయము, (4) అచ్యుతేంద్రాభ్యుదయము, (5) రుక్మిణీ వివాహము, (6) రామాయణసార సంగ్రహము మొ.

రత్నఖేట శ్రీనివాస దీక్షితులు : "అభినవభవభూతి" శా. శ. 1450–1530 సంవత్సరముల నడుమ జీవించియున్న కవి. నివాసము : చోళదేశము. తండ్రి : భవస్వామిభట్టు. తాత : కృష్ణభట్టు సోమయాజి. కొడుకులు : కేశవుఁడు, అర్ధనారీశ్వరుఁడు, రాజచూడామణి అను వారలు. షడ్భాషా సార్వభౌము, రత్నఖేట కవివాది గజకేసరి బిరుదాంకితుఁడు.

రచనలు : (1) ప్రబోధ చంద్రోదయము (అద్వైత మతబోధక మగు నాటకము), (2) భావనా పురుషోత్తమము (నాటకము) (3) సాహిత్య సంజీవిని, (4) భైమీపరిణయము, (5) శితికంఠ విజయము మొ. నవి నూఱు గ్రంథములవఱకుఁ గలవని ప్రతీతి.

రత్నాకరుఁడు : జననము : శా.శ. ఎనిమిదవ శతాబ్దము. నివాసము: కాశ్మీరము. అవంతివర్మయొక్క సంస్థానకవి. తండ్రి : అమృత భానుఁడు. గురువు : రాజానకదుర్భటుఁడు, కవిత : రసవంతము హృదయంగమము, ప్రౌఢము. బిరుదములు : 'వాగీశ్వర' 'విద్యాధి

పతి' 'బాలబృహస్పతి' సమకాలికులు : ఆనందవర్ధనుఁడు, శివ స్వామి, ముక్తాకణుఁడు మొ.

రచనలు : (1) వక్రోక్తి పంచాశిక (2) రఘువంశాది గంథములకు వ్యాఖ్యలు, (3) హరవిజయము. (50 సర్గల మహాకావ్యము).

రాజచూడామణి దీక్షితులు : శా. శ. 1520 ప్రాంతమున జన్మించినకవి. నివాసము : తంజావూరు. రఘునాయకుఁడు ఈతని కొడుకగు రాఘవనాయకుఁడు అనువారి సభలలో నాస్థానకవిగా నుండెను. తండ్రి : శ్రీనివాస దీక్షితులు, అన్న అర్ధనారీశ్వరుఁడు. గురువు వేంకటమఖి.

రచనలు : (1) ఆనందరాఘవము, (2) కమలినీ కలహంసనాటిక, (3) తంత్ర శిఖామణి (గురువురచించిన వార్తికా భరణమునకు వ్యాఖ్య), (4) రుక్మిణీకల్యాణము, (5) భారతచంపువు, (6) రామాయణచంపువు, (7) కావ్యదర్పణము, (8) రత్నఖేట విజయము, (9) శంకరాభ్యుదయము, (10) రాఘవ యాదవ పాండవీయము మొ.

రాజనాథ కవి : "సరసకవితా సార్వభౌమ" : శా. శ. 1435 సం.ర ప్రాంతమున జీవించియున్నవాఁడు. డిండిమకవి వంశీయుఁడు. తండ్రి : అరుణగిరి నాథుఁడు. కవిరాజ రాజ డిండిమ, కవిసార్వ భౌమ బిరుదాంకితుఁడు. నివాసము : పరేంద్రాగ్రహారము. సాలువ నరసింహరాజు, అచ్యుతరాయలు మున్నగు రాజులసభలలో సన్మానము బందుకొన్న మహాకవి.

రచనలు : (1) అచ్యుత రాయాభ్యుదయము, (2) వీరభద్ర విజయము.

రాజశేఖరుఁడు : "బాలకవి, కవిరాజు, రాజగురువు" శా. శ. 790–850 సం. రముల నడుమ నున్నవాఁడు. తల్లి : శీలవతి. తండ్రి–దుహికుఁడు (దురుక పండితుఁడు), గంగాతీరమందలి కన్యాకుబ్జ ప్రభువు. ఇతని శిష్యుఁడు బ్రాహ్మణుఁడు. భార్య క్షత్రియ

కన్యక అవంతీసుందరి. దేశసంచారము చేసి అచ్చటచ్చటగల స్త్రీలను, వారి ఆచారములను భర్తృమేంకునివలెనే, శ్రీనాథుని వలెనే వర్ణించినవాఁడు. దేశమందలి ప్రతివస్తువుయొక్క గుణదోషములను నిర్ణయించుచుండుట జూడఁగా నితని (భువనకోశము) పిమ్మటివాఁడగు వేంకటాధ్వరి వ్రాసిన విశ్వగుణాదర్శమునకు త్రోవచూపినట్లు తోచును.

రచనలు : (1) బాల రామాయణము, (2) బాల భారతము, (3) విద్ధసాలభంజిక, (4) కర్పూరమంజరి (రూపకములు), (5) హరివిలాసము, (6) భువనకోశము, (7) అష్టదళకమలము, (8) కవి విమర్శము, (9) కావ్యమీమాంస మొ.

రాజానక రుయ్యకుఁడు : శా.శ. 1042-1072 సంవత్సరములనడుమ ఆపార సారస్వతకృషి సల్పిన కవి. నివాసము-కాశ్మీరము, సమకాలికుఁడు-కల్హణపండితుడు.

రచనలు : (1) కావ్యప్రకాశటీక, (2) అలంకారానుసారిణి, (3) నాటకమీమాంస, (4) సాహిత్యమీమాంస, (5) అలంకారవార్తికము, (6) సహృదయలీల, (7) అలంకారసర్వస్వము మొ॥ సుప్రసిద్ధమైన యీ తని అలంకారసర్వస్వమునకు జయ దధుఁడు మున్నగు పండితులు వ్యాఖ్యవ్రాసి యింకను వన్నెదెచ్చిరి.

రామచంద్రకవి : "శతాధకగ్రంథకర్త" శా.శ. 1050 సం॥ ప్రాంతము వాఁడు. నివాసము : గుజరాతుదేశము. గురువు: హేమచంద్రుఁడు. సహాధ్యాయుడు : గుణచంద్రుడు. జైనమతావలంబి. గొప్ప సాహిత్యపండితుఁడు.

రచనలు : (1) కౌముదీ మిత్రానందము, (2) సత్యహరిశ్చంద్రీయము, (3) రఘువిలాసములు, వలవిలాసము, (5) నాట్యదర్పణము. (ఈ కావ్యము తన మిత్రుఁడగు గుణచంద్రునితోఁగలసి వ్రాసినట్లు వాడుక.)

రామచంద్రకవి – శంకరపురి : "విద్వత్కవివతంస" శా. శ. 18 వ శతాబ్దము వాఁడని అంచనా. ఆంధ్రుడు, తండ్రి : జనార్దనపండితుడు, తాత : పురుషోత్తమ పండితుఁడు. శ్లేషయమక చిత్రకవిత్వముచేయు నీతఁడు తన కావ్యమునకు తానే టీక వ్రాసికొన్నాఁడు.
రచన : రాధావినోదకావ్యము మొ॥

రామచంద్రదీక్షితులు : శా. శ. 17 వ శతాబ్దమువాఁడు కావచ్చును. ఇతఁడు కేరళదేశవాసుల ఆచారములు మంచివనియు, కేరళదేశమే చక్కనిదనియు వర్ణింపఁదలచి యీ దిగువ కావ్యము వ్రాసెను. వెంకటాధ్వరి వ్రాసిన విశ్వగుణా దర్శమునకు అనుకరణము. పక్షపాత దృష్టితో వ్రాయుబడియుండుటచే గాఁబోలు దీనికి ముద్రణభాగ్యము లభింపలేదు.
రచన : కేరళాభరణము.

రామభద్రదీక్షితులు ('అయ్యాదీక్షితులు') : శా. శ. 1570 – 1640 సం॥రముల నడుమ జీవించియున్నకవి. జన్మస్థానము: కంద్రమాణిక్య గ్రామము – తంజావూరు మండలము, నివాసము : శహాజీపురాగ్రహారము. రామభక్తుఁడు. గురువులు : చొక్కనాథమఖి, బాల కృష్ణపండితుఁడు.
రచనలు : (1) పతంజలి చరితము (8 సర్గల కావ్యము) (2) జానకీ పరిణయము (నాటకము) మొ॥

రామచంద్రశాస్త్రి - కోరాడ : "శతావధాని" జననము : శా. శ. 1738 సం॥రము, 1822 సం॥ మరణము, నివాసము : నడవపల్లి గ్రామము అమలాపురము తాలూకా గోదావరి జిల్లా, తల్లి : సుబ్బమ్మ, తండ్రి : లక్ష్మణశాస్త్రి, తాత: అంబాదాసు, ముత్తాత: జగన్నాథశాస్త్రి, గురువు : శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి, ఆశుకవి, చందరు నోబుల్ కళాశాలలో ఆంధ్రాధ్యాపక శేషులు. ఉభయ భాషావి.

రచనలు : (1) ఘనవృత్తము (కాళిదాసుని మేఘసందేశమునకు బిమ్మటి చరిత్ర), (2) శృంగార సుధార్ణవభాణము. (3) దేవీ విజయచంపువు (4) కుమారోదయము, సుమారు 13 సంస్కృత గ్రంథములు, 9 తెలుగు గ్రంథములు రచించెను.

రామచంద్రుడు : శా. శ. 1406 సంకము జననము, తండ్రి : లక్ష్మణ భట్టు, అన్న : వల్లభాచార్యుడు, వల్లభాచార్య మతమును వ్యాప్తిలోనికిఁ దెచ్చినవాడు. శ్రీకృష్ణ భక్తుడు.

రచనలు : (1) గోపాలలీల, (2) శ్రీకృష్ణ కుతూహలము, (3) రసికరంజనము మొ॥

రామదేవకవి : "చిరంజీవి భట్టాచార్యుడు" శా. శ. 17-వ శతాబ్దమున జీవించియుండిన కవి. కాపురము: రాధాపురము-వంగదేశము, తండ్రి : రాఘవేంద్రుడు, తాత : కాశీనాథుడు, గురువు : జగదీశ తర్కాలంకార పండితుడు.

రచనలు : (1) శృంగారతటిని, (2) కల్పలత, (3) కావ్యవిలాసం, (4) వృత్తరత్నావళి (ఛందో గ్రంథము), (5) శివస్తుతి, (6) మాధవ చంపువు (7) విద్వన్మోద తరంగిణి (నాటకము) మొ.

రామభద్రాంబి : జననము : శా. శ. 1536 సంకర ప్రాంతము. తంజావూరు పాలకుడగు రఘునాథరాజు భార్య, తన మగని చరితమును 900 శ్లోకములలో 12 సర్గల కావ్యముగా రచియించెను. ఉత్తమశ్రేణికి చెందిన సాహిత్యము నిర్దుష్టమైన కవనము.

రచన : రఘునాథాభ్యుదయము.

రామవర్మ - వంచి యువరాజు : జననము : శా. శ. 1677 వ సంక మరణము : 1709 సంవరము నివాసము : కేరళ దేశము. వంచి అను జనపదమును పాలించుచున్న శ్రీ పద్మనాభదాస వంచిపాల కుల శేఖర రామవర్మ యీతని మేనమామ. కవిపోషకుడు, కవిత్వ ప్రియుడు.

రచనలు : (1) రుక్మిణీ పరిణయము, 2) శృంగార సుధాకరము, (3) సంతాన గోపాలము, (4) వంచీ స్తవము, (5) కార్తవీర్య విజయము మొ॥ నాటకములు, చంపువులు, స్తవములు రచియించెను.

రామశాస్త్రి - పారనంది : చూడు : తెనుఁగు రచయితలు.

రామానుజాచార్యులు - ఆసూరి (లక్ష్మణుఁడు) జననము : శా. శ. 939 సం॥రము, నివాసము: శ్రీ పెరంబూరుగ్రామము - చెన్నపట్టణ ప్రాంతము, తండ్రి : కేశభట్టరు. తల్లి : కాంతమతి. ఆదిశేషుని అపరావతారమని విష్ణుభక్తుల నమ్మకము. గురువు : యాదవ ప్రకాశపండితుఁడు. శాంకరమతము నిరసించినవాఁడు. విశిష్టాద్వైత మతస్థాపకుఁడు. 1059 సం॥ ప్రాంతమున శ్రీరంగక్షేత్రమున సన్యసించి శరీరము చాలించిన మహాత్ముఁడు.

రచనలు : (1) శ్రీభాష్యము (2) గీతాభాష్యము (3) ఉపనిషద్భాష్యము (4) వేదాంతదీపము (5) వేదాంతసారము (6) వైకుంఠగద్య (7) శ్రీరంగగద్య (8) శరణాగతిగద్య మొ॥

రామానుజాచార్యులు - నారాయణ : చూడు - తెనుఁగు కవులు.

రుద్రకవి (1) : శా. శ. 1480-1580 సం॥ నడుమ జీవించియున్నకవి'. తండ్రి అనంతభట్టు. తాత : కేశవభట్టు. ఉత్తరదేశమున మయూరగిరిప్రభువు ప్రతాపషాయొక్క ఆస్థానకవి.

రచన : (1) రాష్ట్రౌఢరాజుల చరితము) జహాంగీరుషా చరిత్ర మొ॥

రుద్రభటు : జననము : శా. శ. 775 సం॥ర ప్రాంతము, నివాసము ఉత్తరదేశము. రుద్రటుఁడను నాలంకారికునకుఁ బిమ్మటివాఁడు.

రచన : (1) శృంగార తిలకము (కావ్యరసాలంకారమను నామాంతరము. సంభోగశృంగారము, విప్రలంభ శృంగారము,

రసరూపణము అను మూఁడు ప్రకరణముల అలంకారిక (గ్రంథము). (2) త్రిపురవధ కావ్యము.

రుద్రకవి : (1) "న్యాయవాచస్పతి" శా. శ. 1550 సంకర ప్రాంతము వాఁడు, తండ్రి : విద్యావిలాస సుధీమణి, న్యాయవాచస్పతి బిరుదాంకితుఁడు. జయపుర సంస్థానాస్థాన కవి. సమకాలికులు మాన సింహుఁడు, అక్బరు చక్రవర్తి.

రచన : (1) బృందావినోదము (శ్రీకృష్ణవిలాసము) (2) భావ విలాసము (అన్యాపదేశ శతకము).

రుద్రటుఁడు (శతానందుఁడు) : శా. శ. 740 సం॥ ప్రాంతమువాఁడు కానగును. నివాసము : కాశ్మీరదేశము. తండ్రి : వాముకభట్టు. సమకాలికుఁడు : వామనుఁడు.

రచన : అలంకార శాస్త్రము (16 భిన్న భిన్న ప్రకరణములు గలది. మిక్కిలి విపులముగాఁ జర్చించఁబడిన లక్షణగ్రంథము).

రూపగోస్వామి : "శ్రీరూపుఁడు – రూపదేవుఁడు" జనవము : శా.శ. 1412. అస్తమయము : 1485. తండ్రి : కుమార గోస్వామి. అన్న : సనాతనుఁడు. తమ్ముఁడు వల్లభుఁడు.

రచనలు : (1) విదగ్ధమాధవము (2) ఉద్ధవసందేశము (3) లలిత మాధవము (4) హంసదూత (5) ముకుందముక్తావళి (6) మధురా మహిమ (7) కుసుమ స్తబకము (8) భ్రమరదూత (9) దానకేళీకౌముది (10) యమునాస్తోత్రము (11) గంధర్వప్రార్థన (12) గౌరాంగస్తవకల్పతరువు (13) ఆనందమహోదధి (14) ఉజ్జ్వల చంద్రిక (15) పద్యావళి మొ॥

లక్ష్మణసేనరాజు : శా. శ. 1039-1068 సం॥రముల నడుమ లక్షావతీ పురము రాజధానిగా వంగదేశము నేలిన ప్రభువు. తండ్రి : బల్లాల (దేవుడు) సేనుఁడు. ఇతని యాస్థానకవులు : గోవర్ధనాచార్యుఁడు, జయదేవుడు, శరణుఁడు, ఉమాపతిధరుఁడు, కవిరాజు అను వారలు.

రచనలు : (1) అద్భుతసాగరము (తండ్రియగు బల్లాలసేనుడు సగమువ్రాసి విడిచినదాని పూరణము). (2) సదుక్తి కర్ణామృతము (రాధామాధవలీలల వర్ణన).

లక్ష్మణాచార్యుడు-సామగానం : జననము : శా. శ. 1750 సం॥ర ప్రాంతము. జన్మస్థానము : వాజ్ఝగరము. కృష్ణవేణీనదీతీరము. మహారాష్ట్రదేశము. తల్లి : రాధాదేవి. తండ్రి : వేణీ మాధవుడు. సోదరుడు : రాముడు. గురువు : రఘునాథపండితుడు.

రచన : చండీ కుచపంచాశిక (స్తుతి కావ్యము. అసభ్యములు నశ్లీలములనగు వర్ణనలతో, కల్పనలతోనిండి చదువువారికి విసుగుదల, రోత పుట్టించును).

లక్ష్మీ : జననము : శా. శ. 1310 సం॥ ప్రాంతము. భర్త : మలబారు సంస్థాన ప్రభువు.

రచన : సంతాన గోపాలము (3 సర్గల పద్యకావ్యము.)

లక్ష్మీధరశాస్త్రి - చెరుకూరి : శా. శ. 1457-1522 సం॥రముల నడుమ జీవించియున్నకవి. తల్లి : సర్వాంబ. తండ్రి : యజ్ఞేశ్వరుడు. తాత : తిమ్మాయ భోమయాజి. అన్న : కొండుభట్టు. అలియ రామరాజు భోదరుడైన తిరుమల దేవరాయల యాస్థాన విద్వాంసుడు. కొడుకు : దామోదరశాస్త్రి.

రచనలు : (1) స్రుక్తిరంజని (గీతగోవిందవ్యాఖ్యానము) (2) జయదేవుని ప్రసన్న రాఘవవ్యాఖ్య. (3) భరతశాస్త్రము (4) స్వరమంజరి (5) ఋతుక్రీడావివేకము (6) అలంకార ముక్తావళి (7) రసమంజరి (8) అనర్ఘరాఘవవ్యాఖ్య (9) షడ్భాషాచంద్రిక మొ॥

లిఖితమహర్షి : బాహుదానదీ తీరవాసి. బ్రాహ్మణుడు. శంఖుని తమ్ముడు. అన్నను దైవసమానునిగాఁ జూచినవాడు. సదాచార సంపన్నుడు. ధర్మజీవన పరుడు. మహావిద్వాంసుడు.

రచన : (1) లిఖితస్మృతి (ప్రసిద్ధమైన పరమప్రమాణము లయిన ధర్మశాస్త్ర విషయములు గలది.) (2) శంఖలిఖితస్మృతి (వర్ణాశ్రమ ధర్మవిచారము, అతిథిపూజనము, వైశ్వదేవము, పరాన్నభుక్తివలనఁ గలిగెడు పాపనిరూపణము మొ॥ చాల గలవు.

లీలాశుకుఁడు (బిల్వమంగళుఁడు) : శా.శ. 1250-1350 సం॥రముల నడుమ జీవించియున్న కవి. శ్రీకృష్ణలీలలు గానము చేయుటవలఁ గలిగిన పేరు లీలాశుకుఁడు. మొదటిపేరు : బిల్వమంగళుఁడు. జన్మస్థలము : శ్రీకాకుళము.

కృష్ణాతేరము : కావ్యనాటకాలంకారము లెస్సగాఁ దెలిసిన విద్వత్కవి. (చింతామణి) వారధూటివలన విరక్తుఁడై కృష్ణభక్తుఁడుగా మాఱినవాఁడు. భక్తపరవశుఁడై ఆతఁడు గానముచేసిన శ్లోకములకే కృష్ణకర్ణామృత మనుపేరు కలిగెను.

రచనలు : (1) శ్రీకృష్ణ కర్ణామృతము (2) కృష్ణకర్ణామృత తిలకము (3) సుమంగళ స్తోత్రము మొ॥

లోలంబరాజు : శా. శ. 1300 సం॥ర ప్రాంతమున విజయనగరమున నివసించియున్న కవిరాజు. శ్రీ హరిహారమహారాజుయొక్క ఆస్థాన కవి. తండ్రి : బుక్కరాజు. సమకాలికుఁడు : జగద్ధరభట్టు.

రచనలు : (1) హరివిలాసము (శ్రీకృష్ణుని బాల్యక్రీడలు) (2) లోలంబ రాజీయము (వైద్యగ్రంథము).

వరదాచార్యుఁడు (నయనారాచార్యుఁడు) : జననము : శా. శ. 1238 సం॥రము. గొప్ప సంస్కృత పండితుఁడు.

రచనలు : (1) దేశికస్తోత్రము (జనకాదుల స్తుతి) (2) హరిణసందేశము (3) కోకిలసందేశము (4) శుకసందేశము మొ॥

వల్లభదేవుఁడు : శా. శ. 1410-1460 సం॥రముల నడుమ జీవించియున్నకవి. నివాసము : కాశ్మీరము.

రచన : సుభాషితావళి (పూర్వకవుల గ్రంథములనుండి సంకలనము. ఇందు 3500 ప్రాస్తావికశ్లోకములు కలవు.)

వల్లభాచార్యుఁడు : జననము : శా. శ. 1400 సం. మరణము : 1452 సం. నివాసము : యమునాతీరమందలి మధురావగిర సమీపము. తండ్రి : లక్ష్మణ భట్టు. తమ్ముఁడు : రామచంద్రకవి. కొడుకు : వఠలకవి. గురువు : పురుషోత్తమభట్టు. శ్రీకృష్ణభక్తుఁడు.

రచనలు : (1) మధురాష్టకము (2) మధురామాహాత్మ్యము (3) యమునాస్తవము (4) బ్రహ్మసూత్రములకు వ్యాఖ్య.

వసిష్ఠమహర్షి : బ్రహ్మర్షి సత్తముఁడు. నవబ్రహ్మలలో శ్రేష్ఠుఁడు. సప్తమహర్షులలో పూజ్యతముఁడు. భార్య : ముల్లోకములలో మహాసాధ్వియని పేరొందిన అరుంధతి. సూర్యవంశపు రాజుల పురోహితుఁడు. రాలఖిల్యాది మహర్షులు : ఇతని శిష్యులు. ఇతఁడు మొదటి జన్మమున నిమి శాపకారణమున మిత్రావరుణుల యందు లీనమై వారి వీర్యమువలన కుంభసంభవుఁడయ్యెను.

రచనలు : (1) వసిష్ఠస్మృతి (వసిష్ఠధర్మసూత్రములు) (2) వృద్ధవాసిష్ఠము (యోగవాసిష్ఠము, జ్ఞానవాసిష్ఠము, జ్యోతిర్వాసిష్ఠము) మాంధాతచక్రవర్తికి బ్రహ్మస్వరూపము, భగవదవతార రహస్యము, భక్తియోగస్వరూపము తెలిపి అష్టాక్షరీ మంత్రోపదేశము చేసెను.

వాంఛేశ్వర కవి (వాంఛానాథుఁడు) : నివాసము: తంజావూరు. ఇతఁడు తంజావూరు పాలకుఁడగు ప్రతాపసింహుని మంత్రి. గురువు : గోవింద దీక్షితుఁడు. యోగ్యవర్తనుఁడు. దుష్టసహవాసముల పాలయి రాజ్యక్షేమమునకు భంగము కలిగించుకొనుచున్నందున రాజునకు హితము గఱపుటకును, దుష్టుల నావలకు దోలుటకును ఉద్దేశించి అన్యాపదేశముగా నొకశతకము వ్రాసెను.

రచన : మహిష శతకము (ఇతని మునిమనుమఁడగు వాంఛేశ్వర పండితుఁడు దీనికి వ్యాఖ్య వ్రాసెను.)

వాక్పతిరాజు : (ముంజుఁడు) శా. శ. 896-918 నడుమకాలమున విదర్భనెలిపినాఁడు. కవిపోషకుఁడు. విద్వత్కవి. అద్వైతి.

రచన: పార్వతీపరమేశ్వరలీల. (ఇతనిశ్లోకములను చెక్కులాక్షణికులు తమ గ్రంథములలో నుదహరించియున్నారు.

వాగ్భటుఁడు (1) : శా. శ. 1040-1080 నడుమ జీవించి యున్నకవి. తండ్రి : సోమసూరి. చాళుక్యరాజగు జయసింహసిద్ధరాజు. మంత్రి : హేమచంద్రుఁడు. సమకాలికుఁడు జైనపండితుఁడు.

రచన : వాగ్భటాలంకారము (6 ఆశ్వాసముల కావ్యలక్షణము) ఈ యలంకార శాస్త్రమునకు పదమందికిపైగా టీకలువ్రాసి రనఁగా నీ గ్రంథముయొక్క ప్రశస్తి చెప్పకే చెప్పుచున్నది.

వాగ్భటుఁడు (2) : శా. శ. 1220 సం. ర ప్రాంతమున వాఁడు. జైనమతస్థుఁడు. తండ్రి : నేమి కుమారుఁడు. తల్లి : వసుంధర.

రచన : కావ్యానుశాసనము (సూత్రవృత్త్యాత్మకమగు లక్షణ గ్రంథము.) అలంకార కర్తయగు పూర్వపు వాగ్భటుని స్మరించుటచే నితడు రెండవ వాగ్భటుఁడుగా నెన్నఁదగును. హేమచంద్రుని కావ్యానుశాసనమునకు అనుకరణము.

వాదీంద్రకవి : "కవిరాజు" శా. శ. 1633 సం. ర ప్రాంతమున జీవించి యున్నకవి. మొదటి నివాసము : వారణాసి. పిదప తంజావూరు పాలకుఁడగు శరభోజీ ఆస్థానవిద్వాంసుఁడైనవాఁడు.

రచన : కవికర్పటిక (విచిత్రకావ్యము. కవిత్వ మభ్యసించువారికి కల్పతరువువంటిది.)

వామనభట్టబాణుఁడు : వత్సవంశ సంజాతుఁడు. తండ్రి : కోమటియజ్వ. తాత వరదయజ్వ. నివాసము : కొండవీడు. కొంతకాలము విద్యానగరము. గురువులు : శ్రీ విద్యారణ్యులు, శ్రీ మాధవాచార్యులు.

రచనలు : (1) శృంగారభూషణము, (2) శబ్దచంద్రికా నిఘంటువు, (3) వేమభూపాల చరితము, (4) రఘునాథ చరితము,

(5) నలాభ్యుదయము, 6) పార్వతీపరిణయము, 7) శబ్దచంద్రికా కోశము, 8) శబ్దరత్నాకరము (మూడుకాండల నిఘంటువు) మొ.

వామనాచార్యుడు : "అలంకారిక శిరోభూషణము" శా. శ. 701-735 సం. రముల నడుమ జీవించియున్నవాడు. కాశ్మీర ప్రభువైన జయాపీడుని మంత్రి. దాష్ట్రికూటరాజైన జగత్తుంగ రాజసభలోఁ గొంతకాల ముండెనని ప్రతీతి.

రచన : (1) కావ్యాలంకార సూత్రములు-తద్వృత్తి. (319 సూ.) (2) శబ్దకోశము (ప్రచారములో లేదు.)

వాల్మీకిమహర్షి : "ఆదికవి కవికోకిల" జననము : శా. పూ. 13 వ శతాబ్దము. అని అంచనా. వైదిక ధర్మాసక్తుడు. పవిత్ర చరిత్రుడు. బ్రహ్మర్షి. వేదములకుఁబిమ్మట ప్రొత్తగా ఛందస్సును లోకమున అవతరింపఁజేసిన ఆదికవి. తమసానదియందు స్నాన మాడుటకై భరద్వాజుఁడను శిష్యునితోఁగూడి పోవుచుండగా నిషాదుఁ డొకఁడు తనబాణముచే చెట్టుపైనున్న క్రౌంచపక్షుల మిథునములో మగపక్షిని గూల్చెను. ఆఁడుపిట్ట దుఃఖించుచుండుట చూచినపుడు అప్రయత్నముగా వాల్మీకినోటినుండి యీ క్రింది శ్లోకము వెలువడెను : "మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః । యత్క్రౌంచ మిథునా దేక మవధీ: కామమోహితం." ఈ శ్లోకము వెలువడినవెంటనే బ్రహ్మదేవుఁడు ప్రత్యక్షమై ఓయీ! నావల్లనే నీనోట యీ నూతనఛంద మవతరించినది గాన శ్రీరామకథను ఛందోబద్ధముగా వ్రాయుమనిచెప్పి అంతర్హితుఁడయ్యెను.

రచన : శ్రీమద్రామాయణము (ఆదికావ్యము) సమస్తధర్మ నిధిమము, మహోపహిమాన్వితమునై మహాకవులపాలిట కల్పవృక్షముగా ప్రకాశించుచున్నది.

వాసుదేవకవి : 'ఉద్దండ కవి' శా. శ. 1350 సం॥ర ప్రాంతమువాఁడు. నివాసము : మంబారు దేశము. [illegible] గోవాలీమహర్షి. కాలికట్టు ప్రభువగు రవివర్మయొక్క యాస్థానకవి.

రచనలు : (1) వాసుదేవవిజయము (2) భృంగసందేశము (3) దేవీచరితము (4) అచ్యుతలీల (5) గజేంద్రమోక్షము (6) శివోదయము (7) పాండవచరితము మొ.

వాసుదేవుఁడు : 'యమకప్రియ' నివాసము : బాపనత్తూరు - తిరువాన్కూరు జిల్లా. విద్వత్కవి. భారతగురుని శిష్యుఁడు. కులశేఖరవర్మ అనెడు కేరళభూపతి కాలమునాటివాఁడు.

రచనలు : (1) యుధిష్ఠిరవిజయము (భారతకథ) (2) శౌరికథోదయము (రామవర్మకాలమున రచించెను) ఇతని కావ్యములు ఎక్కువ ప్రచారములో నున్నవి.

విఠలుఁడు : జననము : శా. శ. 1437 సం॥రము. కృష్ణభక్తుఁడు. తండ్రి : వల్లభాచార్యుఁడు. కుమారులు : గిరిధరుఁడు, రఘునాథుఁడు అనువారలు. పినతండ్రి : రామచంద్రకవి.

రచనలు : (1) యమునాష్టపది, (2) రససర్వస్వము, (3) కృష్ణప్రేమామృతము, (4) గీతగోవిందవ్యాఖ్య మొ.

విద్యాధరుఁడు : శా. శ. 1200–1260 సం॥రముల మధ్యజీవించియున్న కవి. నివాసము : ఉత్కలదేశము. వీరనృసింహుని ఆశ్రితుఁడు.

రచన : ఏకావళి (8 ప్రకరణముల కావ్యలక్షణ గ్రంథము. మమ్మటుని కావ్యప్రకాశమునకు అనుకరణము. మల్లినాథ సూరి దీనికి 'తరళ' అను పేరుగల వ్యాఖ్య వ్రాసెను.)

విద్యానాథకవి (అగస్త్యుఁడు) : శా. శ. 1217–1245 సం॥రముల నడుమ ఓరుగలు రాజధానిగా తెనుఁగుదేశ మేలిన ప్రతాపరుద్రుని యాస్థానకవి. మేనల్లుఁడు : విశ్వనాథకవి. బావమరది: గంగాధరకవి. ఇతఁడు 74 గ్రంథములు వ్రాసెనని గంగాదేవి వ్రాసెను.

రచనలు : (1) కృష్ణ చరితము (2) బాలభారతము (3) నలకీర్తి కౌముది (4) లలితా సహస్రనామావళి (5) శివ స్తవము (6) మణిపరీక్ష (7) అహ్మస్తోత్రము (8) సకలాధికారము (9) ప్రతాప రుద్రీయము (10) ప్రతాపరుద్ర యశోభూషణము (11) వాస్తు లక్షణము (12) శిల్పశాస్త్రము (13) దశావతార స్తుతి (14) సర్వదేవతా స్తుతి మంజరి మొ.

విద్యామాధవుఁడు : "వక్రోక్తి నిపుణ" శా. శ. 1048-1060 సం॥ నడుమ రాజ్యమేలిన కల్యాణపుర ప్రభువు. 4 వ చాళుక్యుడునగు సోమేశ్వరునిచే సత్కరింపఁబడెను గాన యీతఁడు 11 వ శతాబ్దము వాడని చెప్పనగును. బాణుఁడు, సుబంధువు, కవిరాజు కానుగాక వక్రోక్తి దక్షుఁడు అయిదవవాఁడు లేఁడని వ్రాసికొన్న గర్విష్ఠి.

రచన : పార్వతీ రుక్మిణీయము (ఇందు పార్వతీ పరమేశ్వరుల వివాహము, రుక్మిణీ కృష్ణుల పెండ్లి జోడించి ద్వ్యర్థి కావ్యముగా వ్రాయబడెను).

విద్యారణ్యస్వామి : జననం : క్రీ.శ. 14 వ శతాబ్ద మధ్యకాలము. ఆంధ్రుఁడు.

రచన : (1) సంగీతసారము (2) వేదభాష్యము.

విలినాథకవి : శా. శ. 1499-1536 సం॥రముల నడుమ తంజావూరు రాజ్యపాలకుఁడగు అచ్యుతరాజు నాస్థానకవి. తండ్రి: కనకసభాపతి. శాత : యజ్ఞనారాయణ. రసవంతమైన కవిత్వము చెప్పువాఁడు.
రచన : మదనమంజరీ మహోత్సవము (నాటకము) మొ.

విశాఖదత్తుఁడు : జననము : శా. శ. 700 సం.ర ప్రాంతము. అనన్య సామాన్య కవితాప్రాగల్భ్యముగల గొప్పనాటక కర్త. గంభీరమైన కథాకల్పనముతో, ప్రౌఢభావసమ్మేళనముతో సామాజికులను ఆనందాశ్చర్య విషాదచకితులను చేయఁగలట్టి నాటకమును వ్రాసెను.

రచన : ముద్రారాక్షసము (చాణక్యుడు నందులను జయించి చంద్రగుప్తుని నందసింహాసనమునఁ బ్రతిష్ఠించుటకై చేసిన యత్నములు, రాక్షసమంత్రి చూపిన రాజనీతికౌశలము వారి ఎత్తులపై ఎత్తులు వర్ణితములు).

విశ్వనాథ కవి : శా. శ. 1200 – 1260 సంవత్సరముల నడుమ జీవించి యున్న కవి. తండ్రి : గంగాధరకవి, సోదరుఁడు : నరసింహకవి, మేనమామ : అగస్త్య విద్వన్నాథుఁడు, తాత : సిద్ధనాథుఁడు, ప్రతాపరుద్రునిఆదరణ పొందినవాఁడు.

రచనలు : (1) సౌగంధికాహరణము, (2) భీమాంజనేయ సంవాదము మొ॥

విశ్వనాథ కవి (2) : శా. శ. 1720 ప్రాంతమున జీవించియున్న కవి పండితుఁడు. జన్మస్థానము : గోదావరి మండలము. నివాసము : వారణాసి. ఆంధ్రుఁడు. వ్యాకరణపండితుఁడు. సాహిత్యవేత్త.

రచన : మృగాంక శేఖరనాటిక (రత్నావళీ ప్రియదర్శికల యను కరణము) మొ.

విశ్వనాథ కవిరాజు : శా. శ. 1250 సంవత్సర ప్రాంతమున జీవించియున్న కవి. మహాపాత్ర బ్రాహ్మణశాఖకుఁ జెందినవాఁడు. కళింగ రాజాస్థాన మంత్రి. తండ్రి : చంద్రశేఖరకవి.

రచనలు: (1) సాహిత్యదర్పణము (కావ్యాలంకారాదిలక్షణములు తెల్పెడు గ్రంథము), (2) రాఘవ విలాసము, (3) చంద్రకళా నాటిక, (4) ప్రభావతీ పరిణయము, (5) నరసింహ విజయము, (6) కువలయాశ్వ చరిత్ర, (7) ప్రశస్తి రత్నావళి మొ॥

విశ్వామిత్ర మహర్షి : "కుశరాజ్యప్రభువు" తండ్రి : గాధి, తాత : కుశనాభుఁడు, గురువు : కృశాశ్వుఁడు, వసిష్ఠునితోడి స్పర్ధకారణ ముగా తపముచేసి బ్రహ్మవరమువలన రాజ్యమై తనివి నొందక బ్రహ్మర్షి యనిపించుకొనుటకై తిరిగి తప మొనర్చినవాఁడు.

త్రిశంకునకు తన తపోమహిమవలన స్వర్గమును సృజించినవాఁడు. శునశ్శేపునకుఁ బ్రాణదానము చేసినవాఁడు. హరిశ్చంద్రుని బరీక్షించి ఆతనికి దిగంత విశ్రాంతకీర్తిని గడించి యిచ్చినవాఁడు. కారణజన్ములగు శ్రీరామ లక్ష్మణులకు అస్త్రవిద్యాగురుఁడు.

రచన : విశ్వామిత్ర స్మృతి 19 అధ్యాయముల గ్రంథము. ధర్మాధర్మముల వివరములు, మహాపాతకములు - వాని దుష్ఫలితములు ఇందు విపులముగా వ్రాయఁబడెను.

విశ్వేశ్వర కవి : శా. శ. 1740 సం॥ర ప్రాంతమున జీవించియున్నకవి. నివాసము : అల్మోధపుర ప్రాంతము. శైవుఁడు.

రచనలు : (1) అలంకార కౌస్తుభము, (2) అలంకార ముక్తావళి, (3) అలంకార కర్ణాభరణము, (4) అలంకార కులప్రదీపము, (5) కావ్యలీల, (6) రసచంద్రిక, (7) రుక్మిణీ పరిణయ నాటకము, (8) శృంగార మంజరి, (9) చమత్కార చంద్రిక.

విశ్వేశ్వర పండితుఁడు : శా. శ. 1640 సం. ర ప్రాంతమున జీవించి యున్నవాఁడు. ఆల్మోడానగర ప్రాంతము. హిమాలయసమీపము. బ్రాహ్మణుఁడు. తండ్రి : లక్ష్మీధరవరపండితుఁడు.

రచనలు : (1) అలంకార ముక్తావళి, (2) అలంకార కౌస్తుభము, (3) కావ్యరత్నము, (4) కావ్యతిలకము, (5) కవీంద్ర కర్ణాభరణము, (6) రసచంద్రిక, (7) రుక్మిణీ పరిణయనాటకము, (8) శృంగారమంజరీ సట్టకము, (9) తర్క కుతూహలము, (10) నవమాలికా నాటిక, (11) సిద్ధాంత సుధానిధి, (12) ఆర్యాశతకము, (13) మందార మంజరి మొ.

విష్ణుశర్మ : జననము : శా. శ. 400 సం. ర ప్రాంతము. ఆంధ్ర బ్రాహ్మణకవి. దక్షిణదేశపు రాజాస్థాన విద్వాంసుఁడు.

రచన : పంచతంత్రము (పంచోపాఖ్యానమను నామాంతరము) ఏబదిభాషలలోనికి తర్జుమాచేయఁబడిన గొప్ప నీతిశాస్త్రము. విద్యార్థులపాలిటి కల్పతరువు అనినచో ఆశ్చర్యము లేదు.

వీరరాఘవ కవి - బెల్లూరి : "చిత్ర కవి, బాబుకావ్య కవి" శా. శ. 1700 సం.ర ప్రాంతమునందు కానోపును. నివాసము : బెల్లూరు. తండ్రి : వీరవేంకటపతి, తాత : రంగమంత్రి.

రచన : విశేష రామాయణము (రామకథ - అచ్చునకు లేదు).

వేంకటనాథకవి : "తార్కిక సింహ, వేదాంత దేశిక" జననము : శా. శ. 1193 సం.రము. నివాసము : తూప్పుల్ అను గ్రామము - కాంచీపుర సమీపము. శ్రీవైష్ణవుఁడు. తల్లి : తోతారమ్మ. తండ్రి : అనంత సూరి. గురువు : ఆత్రేయ రామానుజుఁడు. (మేనమామ).

రచనలు : (1) ఆచార్య విజయచంపువు, (2) వేదాంతదేశిక చరిత్ర, (3) మారసంభవము, (4) సంకల్ప సూర్యోదయము, (5) వేదాంతదేశిక గద్య, (6) నిగమాంతాచార్య చరిత్ర, (7) వైరాగ్యపంచకము, (8) యాదవాభ్యుదయము, (9) హంస సందేశము మొ. 120 గ్రంథములు. హయగ్రీవ శ్రీ భూ నీలాది దేవతాస్తుతులు 30 గ్రంథములు. పాదుకా సహస్రము, అధికార సంగ్రహము, తత్త్వ ముక్తాకలాపము, న్యాయ సిద్ధాంజనము మొ.

వేంకటనారాయణ దీక్షితులు - గొడవర్తి : "అష్టభాషాకవి" శా. శ. 1750 సం॥ర ప్రాంతమువాఁడు. నివాసము : గోదావరీ మండలము. తల్లి లక్ష్మి. తండ్రి : కామేశ్వర పండితుడు, వ్యాకరణపండితుఁడు, శైవుడు, వేదాంతవేత్త.

రచనలు : (1) శృంగారసారము (6 ఆశ్వాసముల కావ్యలక్షణము) (2) శృంగారసారావళి మొ॥

వేంకటనృసింహకవి - శ్రీశైలం శా. శ. 1700 సం॥ర ప్రాంతమున జీవించియున్నకవి. తండ్రి : దాసమాచార్యుఁడు, గురువు నతఁడే.

రచనలు : (1) అలంకారేందు శేఖరము (5 ప్రకరణములు) (2) శాంతావిలాసమనెడు గీతప్రబంధమునకు వ్యాఖ్య.

వేంకటభూపతి : "విద్వత్క-విశేఖర" జననము : శా. శ. 1700 సంవర ప్రాంతము. నివాసము : మహీశూరపురము (మైసూరు) ప్రధాని. కావ్యనాటకాలంకార పండితుడు. రసజ్ఞుడు. అద్వైతి.

రచనలు : (1) కామకలావిలాస భాణము, (2) కుక్షింభరి భైక్షవ ప్రహసనము, (3) విబుధదానవ సమవాకారము, (4) సీతా కల్యాణము, (5) రుక్మిణీస్వయంవరము, (6) వీర రాఘవ విజయ వ్యాయోగము, (7) ఊర్వశీ సార్వభౌమము, (8 ఉద్ధృతవృత్తోదర ప్రేషణకము అను వివిధరూపకములు, (9) అలంకార మణి దర్పణము మొదలైన గ్రంథములు కలవు.

వేంకటరంగనాథాచార్యులు - పరవస్తు : జననము : శా. శ. 1744 సంవ మరణము : 1892 సంవత్సరము. నివాసము : విశాఖ పట్టణము. తండ్రి : శ్రీనివాసగురువు. ఆర్షపుస్తకాలయమనే పుస్తక భాండాగారమును నెలకొల్పినవాడు.

రచనలు : (1) వ్యాకరణ శాస్త్రము, (2) ఉత్తరమీమాంస, (3) కుంభకర్ణవిజయము, (4) మంజులనైషధ నాటకము.

వేంకటసీతాపతి - గిడుగు : మూడు. అంధ్రకవులు సీతాపతి గిడుగు.

వేంకటాచార్యులు : తిరుమల బుక్కపట్టణం : "లక్షణకవి" శా. శ. 1700 ప్రాంతమున జీవించియున్న కవి. నివాసము : నైజాము రాజ్యములోని శూరవరము. తండ్రి : అన్నయాచార్యుడు. గురువు : శ్రీనివాసాచార్యులు.

రచనలు : (1) అలంకార శాస్త్రగ్రంథము (108 అర్థాలంకారములు, 9 శబ్దాలంకారములు లక్ష్యలక్షణ సమన్వితములై యున్నవి,) (2) అనలాత్మజా పరిణయము (శేషకావ్యము).

వేంకటాధ్వరి-అరిశాణపాలము: "శ్లేమయమకచక్రవర్తి" శా.శ. 16వ శతాబ్దాంతమువాడు. నివాసము: కాంచీపురము. తల్లి: సీతమ్మ. తండ్రి: రఘునాథ దీక్షితకవి. తాత: శ్రీనివాసాచార్యుడు. చతుశ్శాస్త్రప్రవీణుడు. శ్లేమయమకచక్రవర్తి బిరుదాంకితుడు. తిరుమల తాతాచార్యుని శిష్యుడు.

రచనలు: (1) విశ్వగుణాదర్శము (జగత్తులోని వస్తువుల గుణదోష వర్ణనము,) (2) లక్ష్మీసహస్రము, (3) వరదాభ్యుదయము, (4) రాఘవయాదవీయము, (5) ఉత్తరరామచరిత చంపువు, (6) శ్రవణానందము, (7) ప్రద్యుమ్నానంద నాటకము, (8) సుభాషితకౌస్తుభము, (9) ఆచార్యపంచాశత్తు మొ.

వేంకటకవి: జననము: శా. శ. 1518 సంవత్సరము. నివాసము: అరసనిపాలెము - కాంచీపురసమీపము. తండ్రి: శ్రీనివాసుడు. తాత: వేంకటేశుడు. ముత్తాత: పురుషోత్తముడు. ముత్తాత తండ్రి: నరసింహుడు. శ్రీవైష్ణవుడు. గురువు: యతిరాజు.

రచన: (1) రామచంద్రోదయము, (2) యమకార్ణవము, (3) సుధీవిలాసము, (4) సుధీవిలాసనందనము మొ.

వేంకటేశకవి - శ్రీధర: "అద్వైతమత ప్రచారక" శా. శ. 1610 సంవత్సరాంతిమువాడు. ఆంధ్రుడు. వెలనాటివైదికుడు. నివాసము: ద్రవిడదేశము. తంజావూరుపాలించిన శహాజీప్రభువుయొక్క ఆదరముపొందిన కవి. తన పోషకునిపేరున నొక పద్యకావ్యము వ్రాసెను.

రచనలు: (1) శాహేంద్ర విలాసము (శహాజీరాజు చరిత్రము) (2) ఆర్తిహర స్తవము, (3) దయాశతకము, (4) కారావళీ శతకము, (5) మాతృభూశతకము మొ. వెన్కగ్రంథములు రచించెను.

వేంకటేశ్వరశాస్త్రి - చెరుకూరి : "బిల్హణీయము" : తండ్రి : యజ్ఞనారాయణ. తాత : కొండభట్లు. వీరు వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వద్ద అస్మదాదులవలె సాహిత్యవిద్యాభ్యాసము చేసినవారు.

రచన : చిత్రబంధరామాయణము (6 సర్గలలో 6 కాండముల కథ ఇమడ్చబడెను. పై గ్రంథమునకు తండ్రియే వ్యాఖ్య రచించెను.)

వేంకట్రామ నరసింహాచార్యులు - ముడుంబై : జననము : శా. శ. 1764 సంభవము. మరణము: 1842 సంభవము. నివాసము : విజయనగరము. శ్రీ విజయరామగజపతియొక్క ఆస్థానకవి. తల్లి : రంగనాంబ. తండ్రి : వీరరాఘవాచార్యుడు.

రచనలు : (1) రాజవంసీయము, (2) వాసవీపరాశక్తీయము, (3) గజేంద్రవ్యాయోగము, (4) చిత్రూర్వాగోకము (నాటకములు), (5) ఉజ్జ్వలానందము, (6) నీతిరహస్యము, 7) కావ్యాలంకార సంగ్రహము, (8) భలావహేలనము, (9) రామచంద్ర కథామృతము మొదలగు 114 గ్రంథములు రచించెనని ప్రతీతి కలదు.

వైజయంతి : జననము : శా. శ. 1560 ప్రాంతము. జన్మస్థానము : భీమవరమునందలి ధనుకపురము. భర్త; కృష్ణనాథుడు. దంపతులు కలసి కవిత చెప్పుదురట.

రచన : ఆనందలతిక (చంపూ గ్రంథము)

వైశంపాయన మహర్షి : "యజుర్వేద ప్రచారక" వ్యాసుడాతని శిష్యుడు. యజుర్వేదము నేర్చినవాడు - యజుర్వేదమును 27 శాఖలుగా వేర్పాటుచేసి వానిని తన శిష్యులద్వారా లోకమున వ్యాప్తి చేసిన గురుభక్తుడు. మనుజలోకమున మహాభారతకథను జెప్పుటకు నియోగింపబడిన మహాత్ముడు. జనమేజయునకు భారతకథను, హరివంశకథలను జెప్పిన మహాత్ముడు.

రచన : నీతిప్రకాశిక (ఎనిమిది పర్వల యుద్ధనీతిశాస్త్రము) మొ॥

వ్యాసమహర్షి : "వేదవ్యాస, బాదరాయణ, కృష్ణద్వైపాయన" జననము : శా. శ. పూర్వము 12-వ శబ్దాబ్దము. మహాభారత రచనాకాలమై యుండవచ్చును. బ్రహ్మవాదిని సత్యవతి వసిష్ఠుని మునిమనుమడు. శక్తిమనుమడు. పరాశరమహర్షికి సత్యవతియందు కలిగినవాడు వేదములను వ్యాస మొనర్చి వేద వ్యాస నామమున నొప్పినవాడు. ఇతనికి సాత్యవతేయుడు, పారాశర్యుడు, కృష్ణద్వైపాయనుడు అను పేర్లు కలిగెను. మనుమలగు కురుపాండవులకు తఱచు దర్శన మిచ్చుచు కర్తవ్యమును బోధించుచుండువాడు.

రచనలు : (1) చతుర్వేదముల విభజనము, (2) అష్టాదశ పురాణములు, (3) చతుర్దశ విద్యలు, (4) వ్యాససంహిత (వ్యాసస్మృతి) పెక్కు ధర్మశాస్త్ర విషయములుగల రెండు అధ్యాయముల ఆచారకాండము. ఈతని రచనలన్నియు లోకులకు మహోపకార మొనర్చినవై యున్నవి.

శంకరాచార్యులు : 'జగద్గురువు' శా. శ. 670-720 సం॥ మధ్యకాలమున జీవించియున్నవాడు. జన్మస్థానము : కాలటి యగ్రహారము-కేరళదేశమున పూర్ణానదీతీరమందలి వృషాదికి సమీపము. తండ్రి : శివగురువు. తాత : విద్యాధిరాజు. తల్లి : ఆర్యాంబ. గురువు : గోవింద భగవత్పాదాచార్యులు. తల్లి అనుమతిపొంది సన్న్యసించి ఆసేతుహిమాచలము అద్వైతమత ప్రచారము చేసి జగద్గురువు అనిపించుకొనెను. శతాధిక గ్రంథకర్త. సమస్త వేద వేదాంగవేత్త. శంకరుని యపరావతారమని లోకప్రసిద్ధి. లోకమున అద్వైతమతము స్థాపించి పెక్కుదిశలందు జగన్నాథ శృంగేరీ ద్వారకా బదరీ కేదారములయందు మఠములు నెలకొల్పిన మహాత్ముడు.

రచనలు : (1) సూత్రభాష్యము (2) గీతాభాష్యము (3) ఉపనిషద్భాష్యము (4) సౌందర్యలహరి (5) శివానందలహరి

(6) త్రిపురసుందరీమానసికపూజావిధానము (7) దత్తాత్రేయమూర్త్యష్టకము (8) వివేక చూడామణి (9) మనీషా పంచకము (10) భజగోవింద శ్లోకములు మొదలగు నూటికి పైబడియున్నవి.

శంఖధరుడు : శా. శ. 1000-1060 సం. నడుమ జీవించియున్న కవి. కన్యాకుబ్జమీలిన గోవిందచంద్రరాజుసభలోని యాస్థానకవి. నాటక ప్రదర్శన మభిలషించిన తనపోషకుని కోరికపై నొక ప్రహసనము వ్రాసెను.

రచన : (1) లటక మేలకము (హాస్యరసభూయిష్ఠమైన ప్రహసనము) (2) కవికర్ణాటిక మొదలగు

శంఖమహర్షి : శోణనదీతీరవాసి. బ్రాహ్మణుడు. అరచేతియందు శంఖచిహ్నము గలవాడు. ఇతని తమ్ముడు లిఖితుడు. సదాచార సంపన్నుడు. గొప్పవిద్వాంసుడు.

రచనలు : (1) లఘు శంఖ స్మృతి (ధర్మశాస్త్రము) (2) శంఖ స్మృతి (సమస్త ధర్మాధర్మ విచక్షణలతో గూడిన పరమ ప్రమాణమైన ధర్మశాస్త్రము).

శంభు కవి : శా. శ. 1010-1022 నడుమ కాశ్మీరము పాలించిన హర్షదేవుని యాస్థానకవి.

రచనలు : (1) రాజేంద్ర కర్ణపూరము (పోషకుడగు హర్షదేవుని స్తుతి రూపము), (2) అన్యోక్తి ముక్తావళి, (108 శ్లో. మధుర కావ్యము).

శంభు కాళిదాసు : శా. శ. 18 వ శతాబ్దమువాడు.

రచన : రామచంద్ర కావ్యము (రామాయణగాథ).

శంభు దేవుడు : 'విద్వత్కవి' శా. శ. 1010 సం. రమునకుఁ జిమ్మటి కాలమువాడు. నివాసము : కాశ్మీరము. అద్వైతి, శివభక్తుడు. హర్షదేవుని యాసాని కవి.

రచన : రాజేంద్ర కర్ణపూరము (2) అన్యోక్తి ముక్తావళి మొ.

కృష్ణభద్రుడు : జననము : శా. శ. 810 సం. ర ప్రాంతము. జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామియొక్క శిష్యుడు.

రచన : (1) ఆశ్చర్య చూడామణి (రామచరిత నాటక రూపకము దాక్షిణాత్య నాటకములలో మొట్టమొదటిది.) (2) సన్యాస వాసవదత్త మొ.

శర్ఘవర్మ : క్రీ. పూ. 6 వ శతాబ్దికి పూర్వుడు.

రచన : శాతంత్ర వ్యాకరణము (ప్రాకృత సంస్కృత కావ్యము).

శరభోజీరాజు : శా. శ. 1631–1649 సం. ర ముల మధ్యకాలమున తంజావూరు రాజ్యమును పాలినవాడు. మహా శూరుడు. విద్వత్కవి. సరస్వతీమహల్ అనుపేర సంస్కృత పుస్తక భాండాగారము నెలకొల్పిన భూపాలుడు.

రచన : (1) రాఘవచరితము (12 సర్గల రామచరిత్రము) (2) కుమార సంభవము (చంపూగ్రంథము).

శాండిల్య మహర్షి : తండ్రి శండిలునకు పరమేశ్వర వరప్రసాదమున బుట్టినవాడు. అతిథన్వీడును బ్రహ్మర్షిసిద్ధ బ్రహ్మోపదేశము పొందిన మహాత్ముడు. వైదిక సాంప్రదాయములు బాగుగా తెలిసిన పండితుడు.

రచన : శాండిల్యస్మృతి (ఆచార సారము).

శాకల్య మల్లకవి: "కవిమల్లుడు, మల్లయార్యుడు అని నామాంతరములు" శా. శ. 1300 సం.ర ప్రాంతమువాడు. వేదాంత శాస్త్ర పండితుడు. అంధ్రుడు. తండ్రి: మాధవపండితుడు. సింగభూపాలుని చే సన్మానితుడు.

రచనలు : (1) సరోష్ట్య రామాయణము (2) ఉదారరాఘవము.

శారదా తనయుడు : శా. శ. 1070 సం॥ ప్రాంతమువాడు. నివాసము : మాతరపూడ్యము, ఆర్యావర్తమునకు దక్షిణభాగము.

ముత్తాత : వీరభాష్య రచయిత బ్రహ్మశ్రీ పండితుడు. తాత : విష్ణు యజ్వ. తండ్రి : భట్టగోపాలుడు.

రచనలు : (1) భావప్రకాశనము, (2) కావ్యప్రకాశ వ్యాఖ్య మొ.

శార్ఙ్గధరుడు : శా. శ 1260 సం.ర ప్రాంతమువాడు. తండ్రి : దామోదరపండితుడు. తాత : రాఘవపండితుడు. మహాగణపతి స్తోత్రకర్త.

రచన : శార్ఙ్గధరపద్ధతి (75 అశ్వాసముల సుప్రసిద్ధ నీతిగ్రంథము).

శివయోగి : "వీరశైవాచార్య" జననము : శా. శ. 700 సం.ర ప్రాంతము. తండ్రి : సిద్ధనాథుడు.

రచన : సిద్ధాంత శిఖామణి (వీరశైవ సాహిత్యమునకు నిధి) పైగ్రంథమందలి శ్లోకములను శ్రీపతి పండితారాధ్యుడు, శ్రీరంగాచార్యుడు తమ శైవసూత్ర భాష్యములలో నుదహరించిరి.

శివరామత్రిపాఠి : శా. శ. 1670 ప్రాంతమువాడై యుండును. నివాసము : కాశీమండలము. శాస్త్రపండితుడు.

రచనలు : (1) పంచకావ్యములు (2) 17 వ్యాఖ్యాన గ్రంథములు (3) ఉణాదినిఘంటువు (4) భూపాల భూషణము (5) రసరత్న హారము (6) విద్యావిలాసము (7) నక్షత్రసూత్ర మొ.

శివస్వామి : జననము : శా. శ. 780 సం.ర ప్రాంతము అవంతివర్మ యొక్క ఆస్థాన కవులలో నొకడు. బౌద్ధుడు. దక్షిణదేశపు రాజైన కృష్ణుని బౌద్ధుని గావించెను. సమకాలికులు : కృష్ణప్రభువు, రత్నాకరుడు, ముక్తాకణుడు, ఆనంద వర్ధనాచార్యుడు మొదలగువారు.

రచన : కృష్ణాభ్యుదయము (20 సర్గల మహాకావ్యము)

శివానందుఁడు : శా. శ. 1700 సం.ర ప్రాంతమువాఁడు. విశాఖము : దక్షిణదేశము. ఆంధ్రుఁడు. శుద్ధాద్వైత శిష్యుఁడు. ఇతనిది మనోహరమగు కవిత.

రచన : దేవావతరణము (9 సర్గల మహాకావ్యము).

శూద్రకుఁడు : జననము : క్రీ.శ. 400 ప్రాంతము. ఉజ్జయినీ ప్రభువు.

రచన : మృచ్ఛకటికము (శృంగారరస ప్రధానమైన సుప్రసిద్ధ నాటకము) (హృదయంగమమైన భావములకు, మృదుమధుర శైలికి, రసపోషణమునకు, పాత్రౌచిత్యమునకుఁ బెట్టిదిపేరు).

శోభనకవి : శా. శ. 930 సం. ర ప్రాంతమువాఁడు. ధారానగర ప్రభువగు భోజునియాస్థానకవులలోనొకఁడు. సంస్కృతపండితుఁడు.

రచన : చతుర్వింశతిక (జినదేవుని తీర్థంకరులను వర్ణించుట. దీనికి ధనపాలుఁడు టీక వ్రాసెను).

శ్రీపతి పండితుఁడు : పండిత త్రయములోనివాఁడు.

రచన : శివభక్తదీపిక (శ్రీకరభాష్యము) బ్రహ్మసూత్రములకు శివపరమయిన భాష్యము. ఇది తెలుగు కృతియని కొంద ఱంచురు కాని లభ్యము కాలేదు.

శ్రీకృష్ణకవి : శా. శ. 16 వ శతాబ్దమువాఁడు కానోపును. తండ్రి నారాయణభట్టపాదుఁడు. కేరళదేశమందలి కృష్ణరాజుచే సన్మానితుఁడు.

రచన : (1) తారాసుధాకరము (తారాశశాంక విజయము తెనుఁగున వ్రాసిన శేషము వేంకటపతి యీతనికి సమకాలికుఁడు. కాన ఎవరెవరి ననుకరించిరో తెలియదు) (2) మందార మరంద చంపువు (లక్షణగ్రంథము)

శ్రీకృష్ణదేవరాయలు : "ఆపరభోజుఁడు" – చూ. తె. కవులు. శా. శ. 1431-1451 సం. నడుమ కర్ణాటదేశమేలిన సుప్రసిద్ధ

కవి. మహావీరుఁడు. తుళువవంశము తల్లి : నాగమ్మ. తండ్రి:నరస రాజు. సోదరుఁడు : వీరనరసింహరాయలు. అష్టదిగ్గజ కవులను పోషించిన విద్వత్కవి. అపరభోజుఁడు.

రచనలు : (1) సత్యావధూ సాంత్వనము (2) జ్ఞానచింతామణి (3) రసమంజరి (4) సకలకథాసార సంగ్రహము (5) మదాలసా చరిత్ర (6) ఉషాపరిణయము (7) జాంబవతీ కల్యాణము మొ.

శ్రీరామచంద్రకవి : శా. శ. 1450 సం.ర ప్రాంతమున జీవించియున్న విద్వత్కవి. నివాసము : అయోధ్య. తండ్రి : లక్ష్మణభట్టు.

రచన : శృంగారవైరాగ్య సమ్మేళనము. (125 శ్లోకములు. సైగ్రంథమునకు కవియే టీక వ్రాసికొనెను.)

శ్రీవత్సాంకుఁడు : "అపరపరాశర" శా.శ. 1020–1090 సం. నడుమ నున్నవాఁడు. మొదటి నివాసము కంచి సమీపమందలి నున్న కూరము. తాత : శ్రీవత్సాంక మిశ్రుఁడు. తండ్రి : (వేదవ్యాస చిరుదాంకితుఁడగు) రామ పండితుఁడు.

రచన : యమకరత్నాకరము (16 ఆశ్వాసముల చిత్రకావ్యము) (ప్రతి శ్లోకమునందలి పూర్వార్థమును, ఉత్తరార్థమును ఒక్క-విధముగనే యుండును. అర్థముమాత్రము మార్చు.)

శ్రీహర్షదేవుడు : శా. శ. 528 – 567 సం. నడుమ కన్యాకుబ్జము నేలిన మహారాజు. బాణమయూరాది మహాకవుల నాదరించిన మహావిద్వాంసుఁడు. ఇతని కవనము : హృదయాహ్లాదకరము. రసపోషణము : నిరుపమానము. శైలి : ద్రాక్షాపాక సమన్వితము.

రచనలు : (1) రత్నావళి, (2) ప్రియదర్శిక, (3) నాగానందము మూఁడును ప్రసిద్ధ నాటకములు.

పంకర్షణకవి : శా. శ. 1700 సంరముల ప్రాంతమున జీవించియున్న కవి. తండ్రి : శేషాచార్యుఁడు. గురువు : సత్యాభినవతీర్థ యతీంద్రుఁడు. నివాసము : కొల్లూరుగ్రామము : కృష్ణానదీతీరము.

రచన : సత్యనాథాభ్యుదయము. (11 సర్గల కావ్యము).

సంకర్షణపండితుడు : జననము ; శా. శ. 1750 సం.ర ప్రాంతము. తండ్రి : శివదాససూరి. సకలసామంతరాజుల సత్కారములంది సమస్తదేశములు సంచారముచేసి మెప్పుపొందిన కవిశిరోమణి.

రచన : నృసింహచంపువు. మొ!

సంవర్తమహర్షి : బ్రహ్మమానసపుత్రుడగు అంగిరోమహర్షి యొక్క కొడుకు. తల్లి : (కర్దమ ప్రజాపతి కూఁతురగు) శ్రద్ధాదేవి. ఇతఁడు జ్ఞాని, యోగి, దిగంబరుఁడు.

రచన : సంవర్తస్మృతి (ఇందు కర్మస్వరూపము, ధర్మాధర్మవివేకము, శుద్ధవివేచనము, సదాచారము అను విషయములు చెప్పఁబడెను).

సదాశివమఖి : జననము : శా. శ. 1620 సం.ర ప్రాంతము. మరణము : 1700 సం.ర ప్రాంతము. తిరువాన్కూరును పాలించెడు బాలరామవర్మ యొక్క ఆస్థానకవి. తనపోషకుని వివాహమును ఒక్కగానొక గ్రంథరూపమున వర్ణించెను.

రచన : (1) రామవర్మ యశోభూషణము (ఆలంకారిక కృతి, వసులక్ష్మీ రామవర్మల పరిణయగాథ వర్ణితము) (2) లక్ష్మీకల్యాణము.

సనత్కుమారుడు : బ్రహ్మమానసపుత్రుడు. ఇతఁడు పెక్కు గ్రంథములు రచియించెను.

రచనలు : (1) సనత్కుమారసంహిత (రుద్రమాహాత్మ్యము) శివలింగపూజ, శివాష్టకము, శివసంకీర్తనము, మోక్షవిచారము మొ! పెక్కు విషయములు కలవు). (2) సనత్కుమార వాస్తువు (వాస్తుశాస్త్రము) (3) సనత్కుమార శిల్పము విశ్వకర్మ మతానుసారమగు శిల్పశాస్త్రము).

సోమరాజ దీక్షితులు : జనసము : శా. శ. 1750 సం.ర ప్రాంతము. నివాసము : ఉత్తరహిందూస్థానము.

రచన : శృంగారామృతలహరి (లక్షణగ్రంథము). (భోజుని శృంగార ప్రకాశికకు అనుకరణము.)

సింగభూపాలుడు - రేచర్ల : "సర్వజ్ఞ" శా. శ. 1330 సం. ప్రాంతమున రాచకొండ రాజధానిగా రాజ్యము పాలించిన ప్రభువు. రేచర్లగోత్రము. తల్లి : అన్నమాంబ. తండ్రి : అనవోతరాజు, కవిపోషకుడు.

రచన : (1) రసార్ణవ సుధాకరము (పరమోత్తమమగు రస విచారము గలదై స్థిరకీర్తి పొందినది.)

సిద్ధనాథుడు : జనసము : శా. శ. 9 వ శతాబ్దము. పూర్వశైవాచార్యుడు.

రచనలు : (1) రేణుకవిజయము (వీరశైవుడగు రేణుకాచార్యుని చరిత్రము.) (2) మంజరి (అయిదు ప్రకరణముల గ్రంథము.)

సీతారామాచార్యులు - కోగంటి : "సాహిత్యరత్నాకర, భాషాప్రవీణ" "శాస్త్రసాహిత్యమహోదధి" జన్మస్థానము : ముక్తిపల్లి అగ్రహారము. తండ్రి : వేంకటప్పలాచార్యులు. తల్లి : రామానుజమ్మ.

రచనలు : (1) చెన్నకేశవస్తుతిమాల (2) విక్రమవ్యము (నాటిక) (3) ఆనూరవము (నాటిక) (4) సౌపర్ణము (నాటిక) (5) సర్వసత్రం (6) చాటూక్తిమంజరి (7) వివిధగాథాసందోహము (8) ఋతుసంహారము మొ||

సుందరదేవుడు : శా. శ. 1570 సం.ర ప్రాంతమువాడు. ఢిల్లీపట్టణ ప్రాంతగ్రామవాసి. విద్వాంసుడు. 15, 16 శతాబ్దములందలి సంస్థానాధీశుల సభలందు కవులు చెప్పుచువచ్చిన చాటు శ్లోకములను ఏర్చికూర్చి గ్రంథముగాఁ జేసెను.

రచన : చాటుపద్య సంకలన గ్రంథము.

సుందరపాండ్యుఁడు : జననము : శా. శ. 500 సం. ప్రాంతమువాఁడు. పాండ్యవంశీయుఁడు. పాండ్యరాజ్యస్థాపకుఁడు.

రచన : నీతి ద్విషష్టిక (62 ఆర్యావృత్తములుగల నీతికావ్యము) (లోకజ్ఞాన ముపదేశించుచు మృదుమధుర పదగుంఫితమైన శైలితో నలరారు చున్నది).

సుందర వీరరాఘవుఁడు - కస్తూరి : నివాసము ; సిరువల్లూరు, దక్షిణఆర్కాటు జిల్లా.

రచనలు : (1) భోజరాజాంకము (ముంజునకును, అన్న కొడుకగు భోజునకును గల్గిన రాజ్యవివాద కథ), 2) అభినవ రాఘవము (రామాయణకథ వర్ణితము), (3) రంభా రావణీయము (రంభ స్త్రీలను బలాత్కరించు స్వభావముగల రావణుని శపించుట ప్రధానాంశము).

సుబంధుఁడు జననము : శా. శ. 670 సంవర ప్రాంతము అద్వైతి. వైదికాచార సంపన్నుఁడు.

రచన : వాసవదత్త (ప్రసిద్ధ వాసవదత్త కాదు), కవి హృదయాహ్లాదకరములు, రసవంతములు నగు వర్ణనలతో, ప్రౌఢ శైలితో లెస్సగా నీ వచనకావ్యమును రచియించెను.

సుభటుఁడు : శా. శ. 1164 సంవర ప్రాంతమువాఁడు. అస్మల్వీడు సంస్థాన పాలకుఁడగు త్రిభువన పాలదేవుని సమకాలికుఁడు.

రచన : దూతాంగదము (రామాయణమందలి అంగద దౌత్యము).

సూర్యనారాయణకవి-ఆలూరి : "అశుకవి చక్రవర్తి, మహా మహోపాధ్యాయ" జననము : శా. శ. 1550 సంవర ప్రాంతము. తల్లి : జ్ఞానాంబ, తండ్రి ; యజ్ఞేశ్వర మహాగ్నిచిత్తు, వేలూరు నివాసియగు లింగప్రభువుయొక్క ఆస్థానకవి.

రచన : ఏకదినప్రబంధము 12 గం॥ కాలములో సభామధ్యమున నాలుగు సర్గలలో (జెప్పఁబడిన భారత కథ) ఇంకను పెక్కు కావ్యములు వ్రాసెను.

సూర్యనారాయణ - సుమతి : శా. శ. 1680 సం॥ర ప్రాంతమువాఁడు. తండ్రి ; విశ్వనాథ సుమతి.

రచన : ప్రాసభారత కావ్యము మొ॥ అగస్త్య విద్యానాథుని బాలభారతము దీనికి ఆదర్శమై యుండవచ్చును.

సూర్య (కవి) పండితుఁడు : "దైవజ్ఞ సూర్యపండిత" శా. శ. 1450 సం॥ర ప్రాంతమువాఁడు. నివాసము : పార్థపురము - విదర్భ ప్రాంతము. మూడుభాషలలో గొప్పపండితుఁడు. సంగీత సాహిత్య జ్యోతిశ్శాస్త్రములందు ప్రవీణుఁడు. తండ్రి : జ్ఞానరాజదైవజ్ఞుఁడు. తాత : నాగనాథదైవజ్ఞుఁడు. ఇతనిని దైవజ్ఞ సూర్యపండితుఁ డందురు.

రచనలు : (1) నృసింహాచంపువు (2) గణికానందము (3) భాస్కరాచార్య బీజగణితవ్యాఖ్య (4) రామకృష్ణ విలోమకావ్యము (40 శ్లోకములకావ్యము. శ్లోకము మొదటినుండి తుదవఱకు చదివినను, చివరనుండి మొదటివఱకు చదివినను ఒక్కరీతిగానే యుండును. శ్లేషకావ్యము పూర్వార్థమును చివరినుండి మొదటికిఁ జదివినచో నుత్తరార్థమగుట విశేషము.

పోడ్డలుఁడు : "మధురకవి" శా.శ. 922-992 సం. రముల నడుమనున్న కవి. కోంకణదేశవాసి. తండ్రి : శూరుఁడు. తాత సోల్లపేయుఁడు. ముత్తాత : చంద్రాదిత్యుఁడు. గురువు : చంద్ర పండితుఁడు. కోంకణ రాజసోదరులగు భిత్తీరాజు, నాగార్జునుఁడు, ముమ్మణి రాజు అను సోదరరాజుల క్రమపాలనలో వారి సంస్థానకవియై సన్మానములు పొందెను.

రచన : ఉదయసుందరీ కథ (8 ఆశ్వాసముల ప్రబంధము)

సోమనాథుఁడు - పాలకురికి : శా. శ. 1082 - 1132 సం॥ నడుమ నున్నవాఁడు. తండ్రి : విష్ణురామిదేవుఁడు. తల్లి : శ్రియాదేవి. జన్మస్థలము : పాలకురికి - జనగామతాలూకా నైజాము రాజ్యము. అచ్చటికొండమీఁది సోమేశ్వరలింగము నర్చించు కుటుంబమున పుట్టినందున సోమనాథుఁ డనుపేరు వచ్చినది.

రచన : (1) సోమనాథభాష్యము, (2) బసవాష్టకము, (3) బసవోదాహరణము, (4) పండితారాధ్యచరితము మొ. చూ. తెనుఁగు కవులు.

సోమదేవభట్టు : జననము : శా. శ. 1000 వ సం॥ర ప్రాంతము. నివాసము : కాశ్మీరము. తండ్రి : రామభట్టు. అనంతచూపాలుని యాస్థానకవి. బృహత్కథామంజరి వ్రాసిన క్షేమేంద్రుఁడు : సమకాలికుఁడు

రచన : (1) కథాసరిత్సాగరము (గుణాఢ్యుని బృహత్కథ దీనికి మూలము) (2) ఉదయనచరిత్రము (కౌశాంబీనాథుఁడగు వత్సరాజు చరిత్రము).

సోమప్రభాచార్యుఁడు : "నాగేంద్రచక్రవర్తి" జననము : శా. శ. 1099 సం॥ర ప్రాంతము. శ్వేతాంబరజైనుఁడు. జైనమత ప్రచారకుఁడు.

రచనలు : (1) కుమారపాల ప్రతిబోధము, (కుమారపాలుని చరిత్రము) (2) శృంగార వైరాగ్యతరంగిణి, (3) నూఱు అర్థములశ్లోకము. ఒక్కొక్క తీర్థంకరునకు అయిదేసి అర్థములు చొ॥న ఇరువదిమంది తీర్థంకరులకు 100 అర్థములు తానే ఆ శ్లోకమునకు వివరించి చెప్పెనఁట.

సోమశర్మ (సోమేశ్వరదేవుఁడు) శా. శ. 1120-1181 సం. రముల నడుమ నున్నవాఁడు. తల్లి : లక్ష్మి, తండ్రి : కుమారదేవుఁడు. ధోల్కరాజ్య ప్రభువగు వీరధవళరాజు మంత్రియైన వస్తుపాలుని యాదరము గైకొన్న కవి. అరిసింహుఁడు. బాలచంద్రసూరి,

హరిహరుడు, సుభటుడు అనువారు ఇతనికి సమకాలికులు. మిత్రులు, పస్తుచాలుని ఆశ్రితులునై యుండిరి.

రచనలు : (1) పార్థపరాక్రమము (2) సుభద్రోత్సవము (3) ఉల్లాఘరాఘవము (4) కీర్తికౌముది (5) రామశతకము మొ.

సోమశేఖరకవి - కొల్లూరి : శా. శ. 1680 – 1700 సం. నడుమ వారొందినకవి నివాసము ; పేరూరు గ్రామము. అమలాపురము తాలూకా, తూర్పుగోదావరి జిల్లా. గొప్ప శాస్త్రపండితుడు.

రచన ; (1) భాగవతచంపువు, (2) సాహిత్యకల్పద్రుమము మొ.

హర్షదేవుడు : అనంతరాజు మనుమడు. కలశభూపతి కొడుకు. శా. శ. 1011 లో కాశ్మీరరాజ్యసింహాసన మెక్కినవాడు. కవిపోషకుడు, దాత. పెక్కు భార్యలు కలవాడు. అయినను పరస్త్రీవ్యామోహమున తండ్రిని మించినవాడు. పరమతద్వేషి. పరద్రవ్యాభిలాషి. సంగీతసాహిత్యకళాపిపాసి. గీతారచనాభిలాషి.

రచనలు : పెక్కు గేయములు మాత్రము.

హలాయుధుడు, శా. శ. 682–702 సంవత్సరముల నడుమ జీవించి యున్న కవి.

రచనలు : (1) అభిధాన రత్నమాల (పదకోశము) (2) బ్రాహ్మణ సర్వస్వము (3) న్యాయసర్వస్వము (4) శివసర్వస్వము (5) మత్స్యసూక్త తంత్రము (6) కవిరహస్యము (7) హలాయుధ స్తవము (పైస్తోత్రమునకు శివమహిమ్న స్తోత్రమునకు వలె నొప్పపేరు కలదు.

హారీతమహర్షి : తండ్రి : హారిత మహర్షి, భృగువంశము. ఇతని సంతతివారు హారితసగోత్రీకులు. ధర్మశాస్త్రప్రవక్త.

రచన : (1) హారీతగీత (భారతగీతలలో నొకటి) (2) లఘుహారీత స్మృతి (వర్ణాశ్రమాచార ధర్మములు, భక్తిప్రేరకమైన దొక శాస్త్ర విషయములు గలది.) (3) వృద్ధహారీతస్మృతి (అంబరీషు

నకు బోధించిన ధర్మశాస్త్రము) (4) హారీత ధర్మసూత్రములు బౌద్ధాయన ఆపస్తంబ వసిష్ఠ ధర్మసూత్రములకంటె పూర్వము చెప్పబడినవి.

హాలుఁడు : 'కవివత్సల' జననము క్రీ. శ. రెండవ శతాబ్దము. ఆంధ్ర శాతవాహనరాజుల పరంపరలో పదునేడవవాఁడు. సంస్కృత వాఙ్మయపోషకుఁడు. కవి, రసికుఁడు.

రచన : గాథాసప్తశతి మొ. (శాలివాహన సప్తశతి) పద్య గ్రంథము. (ఇతని కాలమున ప్రాకృతవాఙ్మయమునకు స్వర్ణ యుగమను పేరుకలదు. ఇందలి కథలలో పెక్కులు ఇతని యాస్థానకవి పాలితునిచే నేర్చి కూర్చఁబడెను. ఇందు మూడు వందల యేబదిమంది కవుల రచనలు కలవు.

హేమచంద్రుఁడు : జననము : శా. శ. 1110 సంటకము. అస్త మయము. 1095 సంనివాసము : ధంధుక యను గ్రామము. జైన బ్రాహ్మణుఁడు. గురువు : దేవచంద్రసూరి. గుజరాతురాష్ట్ర పాలకు లగు జయసింహుఁడు, కుమారపాలుఁడు అనువారి సభలలో ఆస్థాన విద్వాంసుఁడుగాను, మంత్రిగాను వ్యవహరించెను. జైనమత ప్రచారకుఁడై దేశమంతటను వందలకొలఁది విహారములు కట్టించెను. నాట్యదర్పణ గ్రంథకర్తలగు రామచంద్రగుణచంద్రులు ఇతని శిష్యులు.

రచనలు : (1) కావ్యానుశాసనము (లక్షణగ్రంథము) (2) కుమారపాల చరితము (28 సర్గలు. సంస్కృత ప్రాకృత మిశ్ర మము గల రచనము) (3) అన్హిల్వాడు చరిత్రము (4) ఛందోనుశాసనము (5) జైన సన్యాసుల చరిత్రము (6) అభిధాన చింతా మణి (7) ప్రాకృత వ్యాకరణము (8) దేశీనామమాల (9) హేమచంద్రీయము (10) నిఘంటుశేషము (11) జినేంద్ర స్తోత్రము (12) యోగశాస్త్రము మొ.

సంస్కృత కవులు

అంగిరో మహర్షి 498
అతిరాత్ర సోమయాజి 498
ఆనంద భట్టు 498
ఆనంద నారాయణ 499
ఆనందౌర్యుడు 499
ఆప్పయ్య దీక్షితులు 499
ఆభినందుడు 500
ఆభినవ కాళిదాసు 500
ఆభినవ గుప్తాచార్యుడు 500
ఆమర చంద్రుడు 500
ఆమరుక కవి 501
ఆమాత్య వత్సరాజు 501
ఆమృతానంద యోగి 501
ఆయ్యదీక్షితులు 501
ఆరసింహుడు 502
ఆర్జునవర్మ 502
ఆవంతి వర్మ 502
ఆవతార కవి 502
ఆశ్వఘోషుడు 502
ఆనంద వర్ధనుడు 503
ఆపస్తంభుడు 503
ఆర్యక్షేమేశ్వరుడు 503
ఆర్యనాగార్జునుడు 503
ఈశ్వర సుమతి 504
ఉద్దండ కవి 504
ఉద్భటారాధ్యుడు 504
ఉద్భటుడు 505
ఉమాపతి ధరుడు 505
ఔర్వమహర్షి 505
కేవ్యకేశ్వరదీక్షితుడు 505
కణ్వమహర్షి 505
కలశభూపతి 506
కల్హణుడు 506
కల్యాణ సుబ్రహ్మణ్యకవి - పరితలము 506
కవికర్ణ పూరకవి 506
కవిరాజు 507
కాటయవేమా రెడ్డి 507
కాత్యాయనుడు 507
కాళహస్తి కవి (కామాక్షీ దాసుడు) 507
కాళిదాసు 508
కాశ్యప మహర్షి 508
కుంతకుడు 509
కుమారదాసు 509
కుమారస్వామి యజ్వ 509
కుమారస్వామి శాస్త్రి - ఘుళ్ళేపల్లి 509
కుమారిలభట్టు 509
కులశేఖర వర్మ 510
కృష్ణకవి - శేషము 510
కృష్ణభట్టు 510
కృష్ణమాచార్యులు, యస్. సి. హెచ్. 510
కృష్ణమాచార్యులు - హోనుమర్గం 511
కృష్ణ మిశ్రుడు 511
కృష్ణమూర్తి శాస్త్రి - శిష్ట 511
కృష్ణాచార్య - కాశి 511
కేశవ పండితుడు 511

[illegible] 512
[illegible] 5[illegible]
[illegible] 513
గణస్వామి 513
[illegible] 513
[illegible] 513
[illegible] 513
గోకులకవి [illegible] 513
గోకులనాథుఁడు 51[illegible]
గోపాదిత్యుఁడు 514
గోవర్ధనాచార్యుఁడు 514
గోవిందదీక్షితులు 514
గౌడాభినందుఁడు 515
గౌరనార్యుఁడు 515
గౌరాంగుఁడు (శ్రీకృష్ణ చైన్యస్వామి) 515
ఘనశ్యాముఁడు (చౌండాజి పంతు) 515
చంద్రకుఁడు 516
చంద్రగోమి 516
చక్రకవి 516
చింతామణి - శేషము 516
చిదంబరకవి 517
చొక్కనాథమఖి 517
జగద్ధరభట్టు 517
జగన్నాథకవి 517
జగన్నాథకవి - ఉపద్రష్ట (పండితరాయలు) 518
జయదేవుఁడు 518
జయదేవుఁడు (పీయూషజయదేవుఁడు) 518
జయద్రథుఁడు 519
జయరామకవి 519
జయసింహమారి 519
జయాపీడుఁడు 519
జల్హణ కవి 520
జల్హణదేవుఁడు 520
జాబాలిమహర్షి 520
జా[illegible] 520
జి[illegible] 520
జైనరామదేవుఁడు 521
జైమిని మహర్షి 521
జ్ఞానసుందరి 521
జ్యోతిరీశ్వరుఁడు 522
తిరుమలాంబ 522
త్రివిక్రమ పండితుఁడు 522
త్రివిక్రమభట్టు 522
త్రివేణి 522
దండికవి 523
దామోదరగుప్తుఁడు 523
దామోదరమిశ్రుఁడు 523
దామోదరశాస్త్రి - చెరుకూరి 523
దిఙ్నాగుఁడు 524
దివాకరకవి 524
దివాకరుఁడు 524
దేవరాజకవి 524
దేవలమహర్షి 524
దేవేశ్వరుఁడు 524
ధనంజయుఁడు 525
ధనంజయుఁడు 525
ధనపాలకవి 525
ధనికుఁడు 525
ధర్మకీర్తి 525
ధర్మదాసు 526
ధర్మసుధి - వారణా (ధర్మసూరి) 526
ధీరనాగుఁడు 526
ధోయీ కవిరాజు 526
నరసింహకవి - శేషము 527
నరసింహకవి 527
నారదమహర్షి 527
నారాయణ కవి 528

నారాయణతీర్థులు 528
నారాయణభట్టపాదుడు 528
నారాయణశాస్త్రి 528
నీలకంఠదీక్షితులు 529
నృసింహకవి 529
నృసింహశాస్త్రి - చామ్మకంటి 530
పద్మగుప్తుడు 530
పద్మరాజు అవసరాల 530
పరమానందకవి 530
పరాశరమహర్షి 531
పాణినిమహర్షి 531
పిప్పలాదమహర్షి 531
పులస్త్యమహర్షి 531
పుష్పదంతుడు 532
పెదకోమటివేమారెడ్డి 532
పెద్దిభట్టు - వేలేశ్వరపు 532
పేరుభట్టు - శ్రీధర 533
ప్రతీహారేంద్రరాజు 533
ప్రియంవద 533
బిల్హణుడు 533
బుద్ధఘోషుడు 534
భగవంతకవి 534
భట్టకల్లటుడు 534
భట్టఘంటకుడు 534
భట్టనాయకుడు 534
భట్టనారాయణకవి 535
భట్టబాణుడు 535
భట్టభల్లటుడు 535
భట్టలోల్లటుడు 535
భట్టశంకుకుడు 536
భట్టారహరిశ్చంద్రుడు 536
భరతముని 536
భరద్వాజమహర్షి 536
భర్తృమేంఠుడు 537
భర్తృహరి 537
భవభూతి 537
భానుదత్తుడు
(భానుకరమిశ్రుడు) 538
భామహుడు 538
భారవి (ఛత్రభారవి) 538
భాసకవి 538
భృగుమహర్షి 539
భోజరాజు 539
మంఖకుడు 540
భోగనాథుడు 540
మధురవాణి 540
మధుసూదనకవి 540
మధుసూదనమిశ్రుడు 540
మధుసూదన సరస్వతి 4
మధ్వాచార్యులు 541
మమ్మటభట్టు 541
మయూరకవి 542
మరీచిమహర్షి 542
మలయకవి 542
మలయరాజు 542
మల్లికార్జున పండితారాధ్యుడు 542
మల్లినాథసూరి 543
మహాణుడు 543
మహారుద్రపింహుడు 558
మహిమభట్టు 558
మహేంద్రవర్మ 544
మాఘుడు 544
మాతృగుప్తుడు 545
మాధవకవి 545
మాధవాచార్య-సాయణార్యులు 545
మాధవాచార్యుడు 545
మాయిదేవుడు 546
మాయూరాజు 546
ముక్తాకణుడు 546
మురారిభట్టు 546
మూకమహాకవి 546
మేఘుపండితుడు 547

మేదినీకరుఁడు 547
యజ్ఞనారాయణ యజ్వ 547
యజ్ఞేశ్వరశాస్త్రి - చెరుకూరి 548
యశోవర్మ 548
యాజ్ఞవల్క్య మహర్షి 548
రంగనాథుఁడు - కస్తూరి 548
రఘునాథ నాయకుఁడు 549
రత్నఖేట శ్రీనివాస దీక్షితులు 549
రత్నాకరుఁడు 549
రాజమాడామణి దీక్షితులు 550
రాజనాథ కవి 550
రాజశేఖరుఁడు 550
రాజానకరుయ్యకుఁడు 551
రామచంద్ర కవి 551
రామచంద్రకవి - శంకరపురి 2
రామచంద్ర దీక్షితులు 552
రామభద్ర దీక్షితులు 552
రామచంద్రశాస్త్రి - కోరాడ 552
రామచంద్రుఁడు 553
రామజేర కవి 553
రామరద్రాంబ 553
రామవర్మ - వంచి యువరాజు 553
రామశాస్త్రి - పారనంది 554
రామానుజాచార్యులు - ఆమూరి 554
రామానుజాచార్యులు -
నారాయణ 554
రుద్రకవి - 1 554
రుద్రభట్టు 554
రుద్రకవి - 2 555
రుద్రటుఁడు (శతానందుఁడు) 555
రూపగోస్వామి 555
లక్ష్మణసేనరాజు 555
లక్ష్మణాచార్యుఁడు - సామగానం 556
లక్ష్మీ 556
లక్ష్మీధరశాస్త్రి - చెరుకూరి 556
లిఖిత మహర్షి 556
లీలాకుకుఁడు (బిల్వమంగళుఁడు) 557
కృష్ణాతీరము 557
లోలంబరాజు 557
వరదాచార్యుఁడు 557
వల్లభదేవుఁడు 557
వల్లభాచార్యుఁడు 558
వసిష్ఠ మహర్షి 558
వాంఛేశ్వరకవి 558
వాక్పతిరాజు 559
వాగ్భటుఁడు - 1 559
వాగ్భటుఁడు - 2 595
వాదీంద్ర కవి 559
వామన భట్టబాణుఁడు
వామనాచార్యుఁడు 560
వాల్మీకి మహర్షి 560
వాసుదేవ కవి 561
వాసుదేవుఁడు 561
విరలుఁడు 561
విద్యాధరుఁడు 561
విద్యానాథకవి (ఆగస్త్యుఁడు) 561
విద్యామాధవుఁడు 562
విద్యాధ్యాస్వామి 562
విలినాథకవి 562
విశాఖదత్తుఁడు 562
విశ్వనాథకవి 563
విశ్వనాథకవి 563
విశ్వనాథ కవిరాజు 563
విశ్వామిత్రమహర్షి 563
విశ్వేశ్వరకవి 564
విశ్వేశ్వర పండితుఁడు 564
విష్ణుశర్మ 564
వీరరాఘవకవి - వెల్లూరి 565
వేంకటనాథకవి 565
వేంకటనారాయణ దీక్షితులు -
గొడవర్తి 565
వేంకటనృసింహకవి - శ్రీశైలం 565

వేంకటభూపతి 566
వేంకటరంగనాథాచార్యులు - సంవస్తు 566
వేంకటసీతాపతి - గిడుగు 566
వేంకటాచార్యులు - తిరుమల బుక్కపట్టణం 566
వేంకటాధ్వరి - అరిశాలపాలము 567
వేంకటేశకవి 567
వేంకటేశకవి - శ్రీధర 567
వేంకటేశ్వరశాస్త్రి - చెరుకూరి 568
వేంకట్రామ నరసింహాచార్యులు - ముడుంబై 568
వైజయంతి 568
వైశంపాయన మహర్షి 568
వ్యాసమహర్షి 569
శంకరాచార్యులు 569
శంఖధరుఁడు 570
శంఖమహర్షి 570
శంభుకవి 570
శంభుకాళిదాసు 570
శంభుదేవుఁడు 570
శక్తిభద్రుఁడు 571
శర్వవర్మ 571
శరభోజీరాజు 571
శాండిల్యమహర్షి 571
శాకల్యమల్లకవి 571
శారదాతనయుఁడు 571
శార్ఙ్గధరుఁడు 572
శివయోగి 572
శివరామత్రిపాఠి 572
శివస్వామి 572
శివానందుఁడు 573
శూద్రకుఁడు 573
శోభనకవి 573
శ్రీపతి పండితుడు 573
శ్రీకృష్ణకవి 573
శ్రీకృష్ణదేవరాయలు 573
శ్రీరామచంద్రకవి 574
శ్రీవత్సాంకుఁడు 574
శ్రీహర దేవుఁడు 574
సంకర్షణకవి 574
సంకర్షణ పండితుఁడు 575
సంవర్త మహర్షి 575
సదాశివమఖి 575
సనత్కుమారుఁడు 575
సామరాజ దీక్షితులు 576
సింగభూపాలుఁడు - రేచర్ల 576
సిద్ధనాథుఁడు 576
సీతారామాచార్యులు - కోగంటి 576
సుందరదేవుఁడు 576
సుందరపాండ్యుఁడు 577
సుందరవీరరాఘవుఁడు - కస్తూరి 577
సుబంధుఁడు 577
సుభటుఁడు 577
సూర్యనారాయణకవి - ఆలూరి 577
సూర్యనారాయణ సుమతి 578
సూర్య కవి పండితుఁడు 578
సోడ్ఢలుఁడు 578
సోమనాథుఁడు - పాలకురికి 579
సోమదేవభట్టు 579
సోమప్రభాచార్యుఁడు 579
సోమశర్మ (సోమేశ్వరదేవుఁడు) 579
సోమశేఖరకవి - కొల్లూరి 580
హర్షదేవుఁడు 580
హలాయుధుఁడు 580
హారీతమహర్షి 581
హాలుఁడు 581
హేమచంద్రుఁడు 581

విశ్వార్థకోశము

ద్వితీయ సంపుటము

తెనుఁగు కవుల సంగ్రహచరిత్ర

అంకభూపాలుఁడు – దామెర : జీవితము : క్రీ. శ. 17 వ శతాబ్దమధ్య కాలము. పద్మనాయక వంశము. తండ్రి : చెన్నభూపాలుఁడు. తల్లి : తిమ్మాంబ. పినతండ్రి : వెంగళ భూపాలుఁడు. అన్న : వేంకట భూపాలుఁడు. వాలూరిపుర ప్రభువు.

రచన : ఉషాపరిణయము.

అక్కనామాత్యుఁడు : జననము : క్రీ. శ. 17 వ శతాబ్దాంతము. సమకాలికుఁడు: శహాజీ. తండ్రి : లింగోజి.

రచన : బాలకృష్ణలీలా విలాసము (యక్షగానము).

అఖండ సచ్చిదానందావధూత :

రచన : పురూరవసుని చరిత్ర (వేదాంతగ్రంథము).

అధర్వణాచార్యులు : క్రీ. శ. 1240 – 1300 సం. మధ్య జీవించి యున్నకవి. ఆంధ్రగీర్వాణములు నేర్చిన జైనపండితుఁడు. నన్నయ విడచిన భారతమందలి విరాటోద్యోగ పర్వములు మూఁడింటిని తెనిఁగించెను గాని శైలి కఠినమై సులభబోధ కానందున ప్రచారములోనికి రాలేదు.

రచనలు : (1) అధర్వణకారికలు (సూత్రగ్రంథము) (2) త్రిలింగ శబ్దశాసనము, మహాభారత విరాటోద్యోగ భీష్మపర్వములు మొ.

అధోక్షజుఁడు : జననం : క్రీ. శ. 1600 సం.లకు పూర్వము.

రచన : (1) అధోక్షజ భక్కి-కలు, (2) అథర్వణాచ్ఛందము (లక్షణగ్రంథము).

అనంతకవి – చిత్రకవి : క్రీ. శ. 1620 సం. ర ప్రాంతమువాఁడు. తండ్రి : చిత్రకవి పెద్దన్న.

రచనలు : (1) ఇందుమతీ పరిణయము, (2) హరిశ్చంద్రోపాఖ్యాన వ్యాఖ్య.

అనంతదాసకవి – తుపాకుల : జననం : క్రీ. శ. 1500 సం. ర ప్రాంతము. ఆంధ్రగీర్వాణ పండితుఁడు.

రచన : విష్ణుపురాణము (వెన్నెలకంటి సూరన్న వ్రాసినది మఱొక్క-టి).

అనంతభూపాలుఁడు – మట్ల : జననము : క్రీ.శ. 1570 – 1610 సం. రముల మధ్యకాలము. శ్రుతియకవి. గోల్కొండ నవాబు ఇబ్రహీముషా కాలమున రాజ్యపాలకుఁడు. సూర్యవంశపురాజు. తండ్రి : ఎల్లభూపాలుఁడు. తల్లి : రంగమ్మ. గురువు : తోళప్పా చార్యులు.

రచన : కాకుత్స్యవిజయము (5 ఆశ్వాసముల ప్రబంధము).

అనంతయజ్వ – రేవూరి : 'బాలకవి' క్రీ. శ. 18 వ శతాబ్ది మధ్యకాలము. తాత : అనంతయ్య. తండ్రి : కాళహస్తి కవి. వెలనాటి వైదిక బ్రాహ్మణుఁడు.

రచనలు : (1) శ్రీకృష్ణ మాహాత్మ్యము (5 ఆశ్వాసముల పద్యకావ్యము, కృష్ణభూపున కంకితము) (2) శివరహస్య ఖండము (9 ఆశ్వాసముల పద్యకావ్యము – తురైయూరు నందీశ్వరునకు అంకిత మివ్వఁబడెను).

అనంతయ్య – బాలకవి : రచన : శేషాధ్యోదాహరణము.

అనంతయ్య – మడికి : జననము : క్రీ.శ. 14వ శతాబ్దము. నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : అయ్యలమంత్రి. అన్న : సింగన కవి.

రచన : విష్ణుమాయా నాటకము (5 ఆశ్వాసముల ప్రబంధము).

అనంతయ్య – రేపూరి : క్రీ. శ. 17 వ శతాబ్దారంభము. వెలనాటి వైదిక బ్రాహ్మణుఁడు. తాత : కాళహస్తి కవి. తండ్రి : లింగకవి. అన్న : కాళహస్తి మహాకవి. మనుమడు ; అనంతయజ్వ.

రచనలు : (1) గాధేయోపాఖ్యానము (5 ఆశ్వాసముల ప్రబంధము) (2) శేషారోగ్యదాహరణము (3) వృద్ధాచల మాహాత్మ్యము (క్షేత్రమాహాత్మ్యము).

అనంతరామ కవి – పరశురామ పంతుల : జననము : క్రీ. శ. 18 వ శతాబ్దాంతము. నియోగి బ్రాహ్మణుఁడు. తాత : లింగమూర్తి. తండ్రి : రామమూర్తి. నివాసము : వరంగల్లు.

రచన : హనుమద్విజయము.

అనంతామాత్యుఁడు : క్రీ. శ. 1430 సం. ర ప్రాంతీయుఁడు. కృష్ణా మండలవాసి. తల్లి : మల్లమ్మ. తండ్రి : తిక్కన్న. శ్రీకాకుళ ప్రభువగు ఆంధ్రవల్లభుని కొలువున ఉండెను.

రచనలు : (1) భోజరాజీయము (ప్రబంధము), (2) రసాభరణము (అలంకారశాస్త్రము), (3) అనంతుని ఛందస్సు (ఛంద శ్శాస్త్రము), (4) అనిరుద్ధచరిత్రము, (5) అలంకార సంగ్రహము, (6) ఉత్తమగండచ్ఛందము.

అనంతార్యుఁడు : క్రీ. శ. 1770 సం॥ర ప్రాంతీయుఁడు. సమకాలికులు : వాసుదేవయోగి, తామరపల్లి తిమ్మయ్య.

రచన : గాధేయోపాఖ్యానము (11 ఆశ్వాసముల పద్యకావ్యము).

అన్నమయ్య - యథావాకుఁల : జననము : క్రీ. శ. 1241 సం॥రము. నివాసము : గోదావరీతీరము. ప్రసిద్ధశైవకవి. ఒక్కొక్క పద్య మొక్కొక తాటియాకుపై వ్రాసి దానిని కృష్ణలోవైచుచు ఆ పత్రము ప్రవాహమున కెదురీదిరానిచో తనతల ఖండించు కొనెదనని ప్రతిజ్ఞపట్టి కృతకృత్యుఁడైనకవి.

రచన : సర్వేశ్వరశతకము.

అన్నమరాజు - కానుకొలను : (అన్నమయ్య) : క్రీ.శ. 15 వ శతాబ్ద మధ్యకాలము. నివాసము : కానుకొలను. నియోగిబ్రాహ్మణుఁడు. తాత : సూరపరాజు. తండ్రి : అన్నయ్య.

రచన : అమరుకకావ్యము (ఆంధ్రీకరణము).

అన్నమాచార్యులు - తాళ్లపాక : జననము : క్రీ. శ. 1424 సం॥రం. నివాసము : తాళ్ళపాక - రాజంపేటతాలూకా, కడపజిల్లా. నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. తాత : నారాయణుఁడు. తండ్రి : కుమారనారాయణుఁడు. తల్లి : లక్కమాంబ. గురువు : ఘన విష్ణువు. వేంకటేశ్వర వరప్రసాదజనితుఁడు. వైష్ణవమతము స్వీకరించినపిదప (అన్నమయ్య) అన్నమాచార్యుఁడుగా పిలువఁబడిన మహావిష్ణుభక్తుఁడు. భార్యలు : తిమ్మమ్మ, అక్కలమ్మలు.

రచనలు : (1) సంకీర్తనలక్షణము (సంస్కృ) (2) వేంకటాచల మాహాత్మ్యము (సంస్కృ) (3) గోవిందరాజస్వామిపై కీర్తనలు (4) అలమేలుమంగమ్మపై శతకము (5) 12 శతకములు (6) 32 వేల కీర్తనలు (శ్రీ వేంకటేశ్వరస్వామిపై).

అన్నయకవి - తెనాలి : క్రీ. శ. 1565 - 1580 సం॥రముల మధ్య వాఁడు. నివాసము : తెనాలి - గుంటూరుజిల్లా. వైదికబ్రాహ్మణుఁడు. తండ్రి : రామపండితుఁడు.

రచన: సుదక్షిణాపరిణయము (5 ఆశ్వాసముల ప్రబంధము).

అన్నయ్య – వెన్నెలకంటి : క్రీ. శ. 1250 సం॥ ప్రాంతము. తాత : అన్నయామాత్యుఁడు. తండ్రి : సూరయామాత్యుఁడు. కావ్య పురాణ వేత్త.

రచనలు : షోడశకుమారచరిత్రము (ఈ పద్యకావ్యము తండ్రికి కృతి యివ్వఁబడెను).

అప్పకవి – కాకనూరి : క్రీ. శ. 1660 సం॥ ప్రాంతీయుఁడు. తండ్రి : వెంగన. తల్లి : సేనమ్మ. కృష్ణభక్తుఁడు. వైదికబ్రాహ్మణుఁడు.

రచనలు : (1) ఆంధ్రశబ్ద చింతామణి (అప్పకవీయము) (2) ప్రక్రియాకౌముది (3) ఆపస్తంబశాఖోక్త షట్కర్మపద్ధతి ఖండనబంధనము (4) కాలబాలార్ణవము (జ్యోతిష్కగ్రంథము) (5) అనంతవ్రతకల్పము (6) కవికల్పకము (7) సాధుజన ధర్మము (8) అంబికావాదము (9) శ్రీనగాధీశ శతకము (10) శ్రీకృష్ణోదాహరణము మొ.

అప్పనమంత్రి : "ఉభయభాషాకవిత్వ విశారద" క్రీ. శ. 1350 సం॥ర ప్రాంతమువాఁడు. ఈతఁడు నియోగి బ్రాహ్మణుఁడు. భారద్వాజ గోత్రుఁడు. తండ్రి : గోవిందార్యుఁడు. తల్లి : నాగమాంబ. తమ్ముఁడు : వల్లభార్యుఁడు. మేనమామ : సింగనామాత్యుఁడు.

రచనలు : చారుచర్య (వైద్యగ్రంథము – భోజకృతి కిది సంగ్రహానువాదము).

అప్పనార్యుఁడు – వెప్పలై : క్రీ. శ. 1575 – 1623 నడుమ కాలము వాఁడు. వీరశైవుఁడు. తండ్రి : బ్రహ్మలింగార్యుఁడు. గురువు : ఇవటూరి రామలింగయ్య (రామనారాధ్యుఁడు).

రచన : శైవాగమ శిఖామణి (ఈ పద్యకావ్యమును శ్రీశైల మల్లికార్జునస్వామి కంకితము చేసెను).

అప్పన్న : జననం : క్రీ. శ. 1600 సం॥రములకు పూర్వము.
రచన : పరమభాగవత చరిత్రము మొ.

అప్పన్నమంత్రి - పరాతం : జననం : క్రీ.శ. 1600 సం॥ర ప్రాంతము.
రచన : (1) చారుచర్య (వైద్యగ్రంథము), (2) బృందార సంభవము.

అప్పప్పకవి - రత్నాకరము : ఈతఁడు 18 వ శతాబ్దాంతమువాఁడు. వంది వంశస్థుఁడు. ఆంధ్రగీర్వాణ భాషాకోవిదుఁడు. తండ్రి : ఆంజనేయకవి. తల్లి : శేషమాంబ.
రచన : శశిరేఖాపరిణయము (ఐదాశ్వాసముల యీ ప్రబంధమును గోపాలదేవున కంకిత మొనర్చెను).

అప్పయ్యకవి - వైజర్సు : జననం : క్రీ. శ. 1700 సం॥ర ప్రాంతము. మార్ధ్వుఁడు.
రచనలు : (1) ఉపమాక వేంకటేశ్వర శతకము. (కాకర్లపూడి రామభద్రపాయకరాజమౌళికి అంకితము). (2) బళిరకఱివేల్పు శతకము (రాధాకృష్ణులనుగూర్చి శృంగారము మిక్కిలి పచ్చిగాఁ జేయుటచే కవి అంధుఁడయ్యెను). (3) అలమేలు మంగా వివాహము (మిక్కిలి భక్తిప్రపత్తులతో వర్ణించుటచే తిరిగి కన్నులు వచ్చెను).

అప్పలాచార్యులు - కామసముద్రము : "విద్వత్కవి కుంజర" ఇతఁడు 18 వ శతాబ్దము చివరకాలమువాఁడు. శ్రీవైష్ణవ బ్రాహ్మణుఁడు. తండ్రి : కృష్ణమాచార్యులు. సోమభూపాలుని గద్వాలసంస్థానమున ఆస్థానకవి.
రచనలు : (1) ఆంధ్రాష్టపది (కృష్ణలీలాతరంగిణి కాంధ్రీకరణము.) (2) కిష్కింధాకాండ (యథాశ్లోక తాత్పర్య రామాయణము లోనిది - మూఁడాశ్వాసములు.)

అప్పలాచార్యులు – సంబంధములు : ఈతఁడు 120 ఏండ్లకు పూర్వుఁడు. శ్రీవైష్ణవ బ్రాహ్మణుఁడు. నివాసం : శుక్రవీడు – హుజూరు నగర్ – హైద్రాబాదు.

రచన : (1) ధరాసాగరేశ చరిత్రము (పరాంకుశ భూపాలున కంకితము).

అబ్బయామాత్యుఁడు – కనుపర్తి : ఈతఁడు 18 వ శతాబ్దము నడుమ ప్రాంతమువాఁడు. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : రాయన మంత్రి. తల్లి : నరసమాంబ. తాత : అబ్బయ. ముత్తాత : బసవ నామాత్యుఁడు. మంగళగిరి నృసింహస్వామి భక్తుఁడు.

రచనలు : (1) అనిరుద్ధచరిత్రము (2) కవిరాజ మనోరంజనము (పరూరవశ్చరిత్ర.)

అమరేశ్వరశాస్త్రి – కంభంపాటి : జనవం : క్రీ. శ. 1760 సంవర ప్రాంతము.

రచన: అజ్ఞానధ్వాంత చండభాస్కర (అద్వైతవేదాంతగ్రంథము).

అమరేశ్వరుఁడు – చిమ్మపూడి : రచన : విక్రమసేనము (శృంగార ప్రబంధము).

అయ్యనకవి – కంచర్ల : 15 వ శతాబ్దము చివరగాని, 16 వ శతాబ్ద మారంభము వాఁడైగాని యుండవచ్చును. నియోగి. తండ్రి : మల్లన. తల్లి : గురవమ్మ. మనుమఁడు : ఆధ్యాత్మరామాయణ కర్త – శరభకవి.

రచన : కాశీఖండము (ద్విపదకావ్యము).

అయ్యమాచార్యులు : నూటయిరువదేండ్లకు పూర్వుఁడు. నివాసం : వనపర్తిప్రాంతము.

రచనలు : (1) చెన్నకేశవ విలాసము (2) రామేశ్వర విజయము.

అయ్యల భాస్కరకవులు – అయ్యలరాజు : క్రీ. శ. 1760 సంవర ప్రాంతీయులు. నివాసము : కర్నూలు జిల్లా. అయ్యలకవి తండ్రి : పిన అక్క–యామాత్యుఁడు, భాస్కరకవి తండ్రి : నాగయామాత్యుఁడు.

రచన : రెటమతము (కన్నడమునుండి ఆంధ్రీకరణము).

అయ్యలార్యుఁడు :

రచన : యుద్ధకాండమున కొంత భాగము (భాస్కరుఁడు, మల్లికార్జున భట్టు, కుమార రుద్రదేవుఁడు అనువారలతోఁబాటు భాస్కర రామాయణ రచనమున పాలు పంచుకొన్నవాఁడు.)

అళఘరికవి–వెలిదండ్ల : జననం : క్రీ. శ. 1706–31 సంవర నడుమ. తండ్రి : వెదరాఘవార్యుఁడు. తాత : వేంగళార్యుఁడు. మధురాధిపతి విజయరంగ చొక్కనాథుని ఆస్థానకవి.

రచన : సుదంతాపరిణయము (సుదంతా శ్రీకృష్ణుల వివాహము వర్ణితము).

అష్టావధానకవి : కాలము : "శహాజీకాలమున నుండినవాఁడు" అని అభిప్రాయము.

రచన : చంద్రశేఖర విలాసము.

అహోబల కవి : జననం : క్రీ. శ. 16–వ శతాబ్దము.

రచన : సంగీత పారిజాతము.

ఆంధ్రకాళిదాసు : నివాసము : కృష్ణాతీరము. ఇది కవి నామమో? బిరుదనామమో? ఆంధ్రగీర్వాణ విద్వాంసుఁడు.

రచన : శంకరవిజయము (ఆంధ్రీకరణము).

ఆనందకవి – మంగళగిరి : క్రీ. శ. 1750 సంవర ప్రాంతమువాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. క్రైస్తవమతము పుచ్చుకొన్నవాఁడు. తండ్రి : తిమ్మయ్య. నివాసము : బందరు – కృష్ణాజిల్లా. సమకాలికులు : కూర్మనాథకవి, రేకపల్లి సోమప్పకవి.

రచన : వేదాంత రసాయనము (4 ఆశ్వాసముల ఏసుక్రీస్తు చరిత్రము).

ఇమ్మడి జగదేవరాయలు-రాణా : క్రీ. శ. 1620 సంగర ప్రాంతము. ఈ సంగర ప్రాంతమునసే మైసూరురాజ్యమందలి చెన్నపట్టణమును పరిపాలించెను. పొన్నతోట – బొబళకవి రచియించిన వామన పురాణమునకు కృతిభర్త యీతఁడే.

రచనలు : (1) ఆధ్యాత్మరామాయణము (2) గీతాప్రబంధములు (ఈ రెండును లభ్యములు కాలేదు).

ఉదయాదిత్యుఁడు : ఈ కవి 11 వ శతాబ్దము కడపటివాఁడు. వర్ధమానపుర ప్రభువు.

రచన : ఉదయాదిత్యాలంకార (ఇయ్యది కన్నడ గ్రంథమో? ఆంధ్రగ్రంథమో? నిశ్చయించ సాధ్యము గాలేదు).

ఎఱ్ఱన – కూచిరాజు : "అష్టభాషా కవితాప్రవీణ" క్రీ. శ. 1550 – 1650 సంగర మధ్య జీవించిన కవి. నివాసము : కొండవీటిసీమ–కృష్ణాజిల్లా. తండ్రి : కూచన్న.

రచనలు : (1) రతిరహస్యమను కొక్కోకము, (2) సకలనీతి కథానిధానము, (3) రామాయణము, (4) సకల పురాణసారము మొదలగునవి.

ఎఱ్ఱనార్యుఁడు–పెదపాటి : జననం : క్రీ.శ. 17వ శతాబ్దము. నియోగి బ్రాహ్మణుఁడు.

రచన . మల్లాణచరిత్రము మొ.

ఎఱ్ఱభూపతి – బిదెపూడి : క్రీ. శ. 1706–31 సంగ విజయరంగ చొక్కనాథుని కాలమున బద్దెపూఁడిప్రభువు. విజయరంగని ఆశ్రితుఁడు.

రచన : యువజన హృదయానంద (రెండాశ్వాసములే లభ్యమైనవి).

ఎఱ్ఱయకవి – ఎడపాటి : క్రీ. శ. 16 వ శతాబ్దారంభము. నియోగి. తండ్రి : సోమయామాత్యుడు. ఎడపాడుగ్రామ కరణము.

రచనలు : (1) మల్లాణ చరిత్రము (ఇళువ – కృష్ణరాయల కంకితము) (2) కుమారనైషధము (అప్రబంధువు చుండి–కాళయ్య కంకితము).

ఎఱ్ఱాప్రెగడ – చెదలవాడ : "ప్రబంధ పరమేశ్వర" క్రీ. శ. 1280–1350 సం॥ మధ్య జీవించియున్న కవి. శంభుదాసుఁడను నామాంతరము కలవాఁడు. తల్లి : పోతమ్మ. తండ్రి : సూరన్న. సమకాలికులు : రంగనాథుఁడు, హుళక్కి–భాస్కరుఁడు.

రచనలు : (1) అరణ్యపర్వశేషము (మహాభారతము) (2) రామాయణము (3) నృసింహపురాణము (4) హరివంశము మొ.

ఎఱ్ఱాప్రెగడ – పెదపాటి (ఎఱ్ఱన) : జననం : క్రీ. శ. 16 శతాబ్దము.

రచనలు : (1) సకలపురాణ సారము (2) కుమారనైషధము (3) మల్లాణ చరిత్రము (4) కవిసర్వగారుడము (5) శృంగార గ్రంథ మాల మొ.

ఎల్లన – కావూరి : జననం : క్రీ.శ. 1600 సం. ప్రాంతము.

రచన : బ్రహ్మాండపురాణము (జనమంచి శేషాద్రి శర్మగారును వ్రాసిరి).

ఎల్లన – చింతలపల్లి : క్రీ. శ. 220 ఏండ్లకు పూర్వము. నివాసం : గంగాపురము (మహబూబునగర్).

రచన : శిరోభూషణం (లభ్యము కాలేదు.)

ఎల్లనార్యుఁడు–చింతలపూడి : "రాధామాధవ" జననం : క్రీ.శ. 16 వ శతాబ్దము. శ్రీకృష్ణ దేవరాయల యాశ్రితుఁడు. తండ్రి: కామయ ప్రభువు. తాత : కృష్ణభట్టారకుఁడు. తల్లి : లక్ష్మమ్మ.

రచన : రాధామాధవము (శృంగార ప్రబంధము).

ఎల్లనార్యుఁడు – పింగళి : క్రీ. శ. 1760 సం. ప్రాంతీయుఁడు. నివాసము. కొండపీడు–కృష్ణామండలము. తండ్రి : నాగయామాత్యుఁడు. సమకాలికులు : అయ్యగారి వీరభద్రకవి, అయ్యల భాస్కరకవులు. శైవుఁడు.

రచన : తోభ్యచరిత్రము (సర్వేశ్వర మాహాత్మ్యము – క్రైస్తవ మత గ్రంథము).

ఎల్లారెడ్డి – కామినేని : క్రీ. శ. 1550 – 1580 శతాబ్దము నడుమ నుండినవాఁడు. నివాసం : నిజామురాష్ట్రం – మెదకుజిల్లా – బిక్కనవోలు. సోదరుఁడు : దోమకొండ సంస్థానాధిపతి మల్లారెడ్డి. పట్టమట్ట సోమనాథకవిచే రచియించబడిన బ్రహ్మోత్తరఖండమునకు కృతిభర్త.

రచనలు : (1) వాసిష్ఠము (2) లింగపురాణము.

ఏకామ్రనాథుఁడు : జననం : క్రీ. శ. 14 వ శతాబ్ద ప్రాంతము.

రచనలు : (1) ప్రతాప చరిత్రము (కాకతీయుల చరిత్ర) (2) ద్వాత్రింశత్పాలక భంజికలు (కథలు).

ఏకోజీమహారాజు : ఈతఁడు 1729 సంవర ప్రాంతమువాఁడు. తంజావూరు మహారాష్ట్రరాజులలో రెండవ యేకోజీ ప్రభువు.

రచనలు : (1) రామాయణం (ద్విపదకావ్యము) (2) విశ్వేశ్వర కల్యాణము (సంస్కృతాంధ్రభాషాయుక్తమైన నాటకము) (3) మరికొన్ని నీతిపద్యములు.

ఔబళకవి – పొన్నతోట : క్రీ. శ. 1540 సంవర ప్రాంతమువాఁడు. తండ్రి : ఔబళుఁడు. గురువు : శ్రీ భావనాచార్యుని పుత్రుఁడైన శ్రీరంగాచార్యులు. సమకాలికులు : తెనాలి అన్నయ్య, కదిలిండి భావనారాయణలు.

రచనలు : మార్కండేయ పురాణము (2) వామనపురాణము (ఈ రెండును రాణా – జగదేవభూపతి కంకితములు).

కంఠీరవరాజు : ఈతఁడు క్రీ. శ. 17 వ శతాబ్దము కడపటిభాగము వాఁడు. తండ్రి : చిక్క-దేవరాయలు. పుట్టుకతోనే మూగవాఁడు. దక్షిణభాషలయ న్నింటియందును, సంస్కృతమునందు పాండిత్యము గలవాఁడు.

రచనలు : (1) కొఱవంజికళ్లె (తెలుఁగు, కన్నడ తమిళ ప్రాకృత భాషామయము, (2) పంచాయుధకళ్లె, (3) లక్ష్మీవిలాసము, (4) కలవాణీవిలాసము, (5) నాట్యవిద్యావిలాసము, (6) వసంతోత్సవ విలాసము, (7) విభక్తికాంతా విలాసము, (8) అష్టదిక్పాలకవిలాసము, (9) పావకినాటకము, (10) వైవస్వత నాటకము, (11) నైఋతి నాటకము, (12) వారుణినాటకము, (13) వాయవినాటకము, (14) కౌబేరి నాటకము (ఇవి యక్ష గానములు) మొ. గలవు.

కందనామాత్యుఁడు : క్రీ. శ. 1380–1440 మధ్యకాలమువాఁడు. మడికి - సింగన విరచిత పద్మపురాణమునకు కృతిభర్త.

రచన : నీతి తారావళి.

కదిరీపతి - పాలవేకరి : నాయక కులస్థుఁడు. తాత: మాణిక్యనృపుఁడు. తండ్రి : కదిరిరాజు. నివాసము : నెల్లూరు మండలవాసి. నృసింహస్వామి భక్తుఁడు.

రచన : శుకసప్తతి (పద్యకావ్యము).

కమలనాభామాత్యుఁడు : జననం : క్రీ. శ. 1350 సం॥ ప్రాంతము. శ్రీనాథుని తాత.

రచన : పద్మపురాణ సంగ్రహము.

కవిచౌడప్ప : చూడు. చౌడప్ప కుందవరపు.

కవిభల్లటుఁడు : క్రీ. శ. 1230 సం॥ ప్రాంతీయుఁడు. నివాసము : గోదావరి మండలము. తన రచనలనన్నిటిని ద్రాక్షారామ భీమేశ్వరున కంకితముచేసిన మహాశివభక్తుఁడు.

రచనలు: (1) విక్రమార్కచరిత్ర (ప్రబంధము) (2) లక్షణగ్రంథము (3) ఆంధ్రనిఘంటువు (పద్యరూపము) (4) వ్యాకరణము మొ.

కవిరాక్షసుఁడు : క్రీ. శ. 1200 సం. ప్రాంతము. నివాసము : ద్రాక్షారామము – గోదావరిజిల్లా.

రచన : (1) ఆదినారాయణ చరిత్ర (ప్రబంధము) (2) కవిరాక్షసీయము (లక్షణగ్రంథము) (3) కువలయానందము (4) కవికంఠపాశము (5) కవిమూషక మార్జాలము మొ.

కసవరాజు – తేళ్లపూడి : జననం : క్రీ. శ. 17 వ శతాబ్దము.

రచన : కళావతీ శతకము మొ.

కస్తూరి రంగకవి : క్రీ. శ. 1750 ప్రాంతము. నియోగి. తండ్రి : వేంకట కృష్ణయ్య. తల్లి : కామాక్షమ్మ. ఈతని శిష్యుఁడు: ఆలూరి-కుప్పన కవి.

రచనలు : (1) లక్షణ చూడామణి (2) సాంబనిఘంటువు (3) పద్మనాయక చరిత్రము (4) కృష్ణార్జున చరిత్రము మొ॥

కాచెవిభుఁడు, విఠలరాజు : క్రీ. శ. 1250 సం॥ర ప్రాంతమువారు. అన్నదమ్ములు. తండ్రి రంగనాథరామాయణకర్తయగు బుద్ధరాజు.

రచన : రంగనాథోత్తర రామాయణము (ద్విపదకావ్యము).

కామకవి – మండపాక : క్రీ. శ. 1810–1870 సం॥ మధ్య జీవించి యున్న కవి. నివాసము : కామనవలస – విశాఖజిల్లా. తల్లి : కోనమ్మ. తండ్రి: పేరయ్య. తాత : లచ్చనార్యుఁడు. సమకాలికులు: నడిమింటి రామ జోగికవి, కాళ్ళకూరి గౌరీకాంతకవి.

రచనలు : (1) బలరామక్షేత్ర మాహాత్మ్యము, (2) కార్తీకవ్రత మాహాత్మ్యము, (3) రామచంద్రప్రభు శతకము, (4) శ్రీ సూర్యనారాయణ శతకము, (5) జానకీరామశతకము, (6) పెక్కు– అష్టకములు, (7) పెక్కు– దండకములు.

కామశాస్త్రి - మండ :

రచన : (1) మార్కండేయపురాణము (ఆంధ్రీకరణము. మారన, ముదిగొండ బ్రహ్మయ, తిమ్మరాజు లక్ష్మణరాయణింగారును తెనిగించిరి).

కామేశ్వరకవి - ప్రయాగ : క్రీ. శ. 1780 సం॥ ప్రాంతీయుఁడు. విశాఖజిల్లా వాసి. వైదికబ్రాహ్మణుఁడు. తండ్రి : సర్వేశ్వరుఁడు. సమకాలికులు : ముప్పిల సుబ్బరాయకవి, మలపాక బుచ్చన్న శాస్త్రి.

రచన : గోపీలీలా సుధాలహరి (3 ఆశ్వాసముల శృంగార ప్రబంధము).

కామేశ్వరకవి, లింగనమఖి :

క్రీ. శ. 1660 సం॥ ప్రాంతము. నివాసము : కాళహస్తి. తల్లి : కామాక్షి. తండ్రి : నాగన్న . వైదిక బ్రాహ్మణుఁడు.

రచన : (1) రుక్మిణీపరిణయము, (2) సత్యభామాసాంత్వనము, (4 ఆశ్వాసముల శృంగార ప్రబంధము, మధురా ప్రభువగు ముద్దలగిరిరాజునకు పై గ్రంథములను అంకిత మిచ్చెను) (3) ధేనుమాహాత్మ్యము.

కాళకవి - చెంగల్వ : 17 వ శతాబ్ధ మధ్యభాగము. నియోగి. తాత : కాళయ. తండ్రి : వేంకటయ్య. తల్లి : కృష్ణమ్మ. తంజావూరు రాజ్య ప్రభువు విజయరాఘవనాయకుని ఆస్థానకవి.

రచన : రాజగోపాలవిలాసము (తంజావూరు ప్రభువు విజయ రాఘవనాయకుని కంకితము).

కిచ్చెయ్య - అవుదూరి : క్రీ. శ. 1770 సం॥ ప్రాంతీయుఁడు. తండ్రి : గురవయ్య. గురువు : చెన్నకృష్ణశాస్త్రి.

రచనలు : (1) రఘువంశము (ఆంధ్రీకృతము), (2) మాధవాభ్యుదయము (ప్రబంధము)

కుప్పకవి-ఆలూరి : "ఆంధ్రకాళిదాసు" క్రీ. శ. 1765 – 1788 సం॥ మధ్వవాడు. తల్లి : నరసమ్మ. తండ్రి : వేంకటేశ్వరుడు. వైదిక బ్రాహ్మణుడు. ఆంధ్రగీర్వాణ పండితుడు.

రచనలు : (1) శంకరాచార్య విజయము (2) పరమభాగవత చరిత్ర (3) ఇందుమతీ పరిణయము (4) రామాయణము (5) భాగవతము (పద్యకావ్యములు).

కుమారగిరిరెడ్డి-కొండవీడు : "వసంతరాజు" జననము : క్రీ.శ. 1405. తండ్రి : కాటయవేముడు.

రచన : వసంతరాజీయము (నాట్య లక్షణగ్రంథము) సంగీత నాట్య శాస్త్ర పారంగతుడు.

కుమారధూర్జటి : (వేంకటార్యుడు) క్రీ. శ. 1550 సం॥ ప్రాంతీయుడు. పాకనాటి నియోగి. తండ్రి : కాళయామాత్యుడు.

రచనలు : (1) కృష్ణరాయవిజయము (2) ఇందుమతీ వివాహము (3) సావిత్రీ చరిత్రము.

కుమార రుద్రదేవుడు : రచన : భాస్కరరామాయణము (కొంత భాగము). భాస్కరుడు, మల్లికార్జునభట్టు, అయ్యలార్యుడు అను కవులతోఁబాటు ఈతఁడును భాస్కర రామాయణ రచనమునఁ బాల్గొనెను).

కుమారానంతరాజు – మట్ల : ఈతనికాలము అంచనా తెలియలేదు.

రచన : కుముద్వతీ కల్యాణము. (మద్రాసు – దివ్యజ్ఞాన సమాజము వారి గ్రంథాలయములో వ్రాసినప్రతి కలదు).

కుమ్మరిమొల్ల : క్రీ. శ. 1550 సం. ర ప్రాంతీయురాలు. నివాసము : గోపవరము – నెల్లూరు జిల్లా. కుమ్మరకులము. తండ్రి : కేశనసెట్టి. కవయిత్రులలో మొదటిదని చెప్పవచ్చును.

రచన : రామాయణము (ఆంధ్రీకృతము).

కూర్మనాథకవి - గోగులపాటి : క్రీ. శ. 1720 – 1790 సం. మధ్యకాలమువాఁడు. ఆర్వేల నియోగి. తల్లి : గౌరమ్మ. తండ్రి : బుచ్చన. తాత : సూరనార్యుఁడు. తమ్ములు : వెంకన్న కామన్నలు. గురువు : శ్రీ తిరుమల పెద్దింటి సంపత్కుమార వేంకటాచార్యులు. సమకాలికులు : చాట్రాతి లక్ష్మీనరసింహకవి, శేకపల్లి సోమప్పకవి.

రచన : (1) మృత్యుంజయ విలాసము (యక్షగానము), (2) లక్ష్మీనారాయణ సంవాదము, (3) సుందరీమణి శతకము, (4) సింహాద్రి నారసింహశతకము మొ.

కృష్ణకవి : జననము : క్రీ. శ. 1800 సం. ర ప్రాంతమున జీవించి యున్నవాఁడు. వైష్ణవుఁడు. తండ్రి : నరసింహాచార్యుఁడు. సమకాలికులు : వల్లూరి నరసింహకవి, గోపాలుని సింగయ్య-వీరెము లక్ష్మీపతి మొ.

రచన : శకుంతలా పరిణయము (3 ఆశ్వాసముల ప్రబంధము).

కృష్ణకవి - వెలగపూడి : జననము : క్రీ. శ. 1690 – 1735 సం.ర మధ్యకాలమువాఁడు. ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : వరవారిమంత్రి. తాత : నారసింహుఁడు. సమకాలికులు : అడిదము బాలభాస్కరకవి, కోవలె గోపరాజు.

రచనలు : (1) వేదాంత సారసంగ్రహము (వచనకావ్యము), (2) మాలతీ మాధవము (శృంగార పద్యగద్యాత్మకము), (3) భానుమద్విజయము, (4) గాళికాశాస్త్రము (బల్లిపలుకు శాస్త్రము), (5) చతుర్విధ కందశతకము, (6) చాటు కృతులు మొ.

కృష్ణదాసు : శూద్రుఁడు. తండ్రి : వేంకటదాసు.

రచన : రాధాకృష్ణవిలాపము (అంత్రీకృత గీతగోవిందము).

కృష్ణదాసు – తిరుక్కడయూరి : క్రీ. శ. 17 వ శతాబ్దమువాఁడు.

రచన : (1) కృష్ణశతకము, (2) మహీజాధిప శతకము, (3) భావనారాయణ శతకము, (4) ఆర్తరక్షామణి శతకము, (5) రామదాసుచరిత్ర (హరికథ).

కృష్ణదేవరాయలు – తుళువ : "ఆంధ్రభోజుఁడు" క్రీ. శ. 1510 – 1530 సం. మధ్యకాలము. విజయనగర ప్రభువు. తండ్రి : నరసింహరాయలు. తల్లి : నాగమ్మ. భార్యలు : తిప్పాంబ నాగాంబలు. తుళువ వంశము. అష్టదిగ్గజ కవులను బోషించిన వాఁడు.

రచనలు : (1) ఆముక్తమాల్యద (విష్ణుచిత్తీయము), (2) మదాలస చరిత్ర, (3) సత్యవధూ ప్రీణనము, (4) సకల కథాసార సంగ్రహము, (5) జ్ఞానచింతామణి, (6) రసమంజరి.

కృష్ణమాచార్యుఁడు : జననం : క్రీ.శ. 13 వ శతాబ్దము. ఆంధ్రమున ప్రథమ వచనకావ్యకర్త.

రచన : (1) సింహగిరి వచనము, (2) నరహరి వచనము, (3) ద్రవిడవేదము (తెనుఁగుసేత).

కృష్ణమాచార్యులు – తిరుమల: "అష్టభాషా కవితాధురంధర" క్రీ. శ. 170 సంవత్సర క్రితమువాఁడు. గద్వాలసంస్థాన నివాసి. ఈతఁడు గద్వాల సోమభూపాలుని యాస్థానకవి.

రచన : సుందరకాండ (యథాశ్లోక తాత్పర్య రామాయణములోనిది).

కృష్ణమాచార్యులు – ధర్మవరం : క్రీ. శ. 1650 ప్రాంతము. నివాసం : నిజాము – నల్లగొండ – చెర్లపల్లి.

రచన : భగవద్గీత (చెర్లపల్లి కేశవస్వామి కంకితం).

కృష్ణయ్య – కామనూరి : క్రీ. శ. 1750 సం. ప్రాంతము. తండ్రి : గోవిందయ్య.

రచన : ఇందుమతీ పరిణయము (అజమహారాజచరిత్రము).

కృష్ణయ్య - బెత్తపూడి : క్రీ. శ. 1800 సం. ప్రాంతము. ఆశ్వేల నియోగిబ్రాహ్మణుడు.

రచనలు : (1) జానకీరాఘవము, (2) అలమేలుమంగా వివాహము (3) పండితమనోభిరామము మొ.

కృష్ణాధ్వరి : క్రీ. శ. 1600–1631 కాలము. తంజావూరు ప్రభువు రఘునాథనాయకుని కాలమువాడు.

రచన : నైషధపారిజాతీయము (రఘునాథ నాయకుని కంకితము.)

కేతన : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము.

రచన : కువలయాశ్వచరిత్ర (పద్యకావ్యము).

కేతన - భాస్కరుని : క్రీ. శ. 1260 సంవర ప్రాంతము. నియోగి. తండ్రి : భాస్కరుడు. పెత్తాత : తిక్కన సోమయాజి.

రచన : కాదంబరి.

కేతన – మూలఘటిక : "అభినవదండి" జననము : క్రీ. శ. 13 వ శతాబ్దము. తండ్రి : మ్రానయ్య. శివభక్తుడు. సమకాలికులు : బద్దెన, తిక్కన సోమయాజి, అధర్వణాచార్యులు మొ.

రచనలు : (1) దశకుమార చరిత్రము (ఆంధ్రీకృత చంపువు), (2) ఆంధ్రభాషాభూషణము (మొదటి వ్యాకరణగ్రంథము) (3) విజ్ఞానేశ్వరీయము (ధర్మశాస్త్రము), (4) ఆంధ్రీకృత యాజ్ఞవల్క్యధర్మశాస్త్రము, (5) కాదంబరి (పద్యకావ్యము).

కేశవయ్య - సురపురము : సుమారు 170 సంవర లకు పూర్వుడు. ఆత్మకూరు నివాసి.

రచన : నిర్వ్యాజ్య రామాయణము (ఆత్మకూరు సంస్థాన ప్రభువు రాజా సోమునకు అంకితము).

కేసన, మల్లనకవులు – బమ్మెర : కాలము : 1570–1635 సం. పుభ్వా. వారు. వీరు యిర్వురును సోదరులు. తండ్రి : ప్రౌఢకవి నరసింహ. తాత : మల్లయా మాత్యుఁడు. ముత్తాత : బమ్మెర పోతనా మాత్యుఁడు.

రచనలు : (1) దాక్షాయణీ పరిణయము (2) విష్ణుభజనానందము.

కైపమాయనకవి : జననం : క్రీ. శ. 1780 సంగర ప్రాంతము. వైదిక బ్రాహ్మణుఁడు. తల్లి : కామాక్షి. తండ్రి : మహాదేవశాస్త్రి. సమకాలికులు : పట్టమెట్ట సరస్వతి సోమయాజి, ధరణిదేవుల రామమంత్రి.

రచన : ఉషాకల్యాణము (5 ఆశ్వాసముల ప్రబంధము).

కొండనార్యుఁడు – వేగినాటి : జననము : క్రీ. శ. 1800 సంగర ప్రాంతము. వేగినాటి వైదికబ్రాహ్మణుఁడు. సమకాలికులు : ఘుట్టు ప్రభువు, చల్లపిళ్ల నరసకవి మొ.

రచన : వివేక సింధువు (5 ఆశ్వాసముల వేదాంతగ్రంథము).

కొండయ – బొడ్డపాటి : ఈతఁడు క్రీ. శ. 1550 సంగర కన్న పూర్వుఁడు. నివాసము : బొడ్డపాడు – బెజవాడ తాగ కృష్ణాజిల్లా.

రచన : "అంగభవభంగ! తిరుకాళహస్తిలింగ!" అను మకుట ముతో కొన్ని పద్యములు.

కొండుభట్టు – చెరుకూరి :

రచన : షడ్భాషా చంద్రిక.

కొండుభట్టు – రామావజ్ఝుల : జననం : క్రీ. శ. 1800 సంగరముల ప్రాంతము. వైదికబ్రాహ్మణుఁడు. తల్లి : అక్కమ్మ. తండ్రి : నరసావధాని. సమకాలికులు : ఘుట్టుప్రభువు, నరసకవి మొ.

రచన : కవిల గోసంవాదము (అహోబలస్వామికి అంకిత మివ్వఁబడిన ప్రబంధము).

కొండ్రాజు - వరహగిరి : జననం : క్రీ. శ. 1790 సంగర ప్రాంతము. నియోగిబ్రాహ్మణుడు. విష్ణుభక్తుడు.

రచన : జగన్నాయక శతకము (ఈ పేరున మఱి రెండు శతకములు కలవు).

కొమ్మయ - నిశ్శంకుని : జననం : క్రీ. శ. 15-వ శతాబ్ది మధ్య కాలము.

రచనలు : (1) శివలీలా విలాసము, (2) వీరమాహేశ్వరము మొ.

కోటయ - కొండవీటి : జననము : క్రీ. శ. 1800 సంగర ప్రాంతము.

రచనలు : (1) శివశతకము (నీతిని తెల్పు కందపద్యములతో), (2) నీతిశాస్త్రము (సంస్కృతమునకు తెనుగుసేత).

కోటీశ్వరుడు : జననం : క్రీ. శ. 1750 సంగర ప్రాంతము. ఆర్వేల నియోగిబ్రాహ్మణుడు. తల్లి : మంగమ్మ. తండ్రి : చక్రప్ప.

రచన : భోజకన్యా పరిణయము (5 ఆశ్వాసముల ప్రబంధము).

కోదండపతి - గుడిపాటి : క్రీ. శ. 18-వ శతాబ్ది మధ్యభాగము. తాత : వెంగళమంత్రి. తండ్రి : రంగయామాత్యుడు. తల్లి : సీరమాంబ.

రచన : రసమంజరి (భానుదత్త పండితుని సంస్కృతమునకు తెనుగుసేత).

కోదండరామకవి-చింతగుంట : జననం: క్రీ.శ. 1800 సంగర ప్రాంతము. తండ్రి : అక్కన్న. సమకాలికులు : దిట్టకవి నారాయణ మొ.

రచన : సునందా పరిణయము (5 అశ్వాసముల ప్రదీపచరిత్రము).

కోసరాట్కవి - వద్దిపర్తి : జననం : క్రీ. శ. 1760 సంగర ప్రాంతము. నివాసము : సర్వసిద్ధి - విశాఖ జిల్లా. తల్లి : రామమ్మ. తండ్రి : వేంకట తమ్మయ, తాత : రామరాజు. ఆర్వేల నియోగి. సమకాలికులు : అడిదము సూరకవి, కొట్ట బాలకవి. మొ.

రచనలు : (1) కమిటీ ఉత్తరము (జమాబంది దండకము వంటిది) (2) వేంకటేశ్వరో పాఖ్యానము, (3) రేవతీ పరిణయము, (4) జానకీరామ శతకము, (5) శ్రీ మహాలక్ష్మీ పరిణయము.

కోనేటి దీక్షిత చంద్రుఁడు : క్రీ. శ. 17-వ శతాబ్ద మధ్యభాగము. తంజాపుర ప్రభువు విజయ రాఘవ నాయకుని కాలమువాఁడు. తండ్రి : రామానుజాచార్యులు. గురువు : శ్రీనివాస తాతాచార్యులు.

రచన : విజయరాఘవ కల్యాణము. (కాంతిమతీ విజయ రాఘవయ నాయకుల వివాహఘట్టము ఇందు వర్ణితము – నాటకము).

కోనేరుకవి – దోనూరి : జననం : క్రీ. శ. 1650 సంగర ప్రాంతము. నివాసము : కడప మండలము. తండ్రి : నాగయమంత్రి. ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు.

రచన : బాల భాగవతము (ద్విపద పురాణము).

క్షేత్రయ్య (క్షేత్రజ్ఞుఁడు) :– "గానవిద్యానిధి, సంగీతకళా ప్రవీణ" జననం : క్రీ. శ. 1600 – 1660 మధ్యకాలము. నివాసము : మొవ్వపురి – కృష్ణాతీరము. అసలుపేరు వరదయ్య. పెక్కు క్షేత్రములు సేవించినపిదపఁ గలిగినపేరు క్షేత్రయ్య. శ్రీకృష్ణ భక్తుఁడు. వాగ్గేయకారుఁడు. గీతగోవిందములందువలె రాగ మాధుర్యము, తెలుఁగు శయ్యాసౌలభ్యము, రసభావసంపదగలిగి నృత్యాభినయములకు అనువుగానుండునట్లు వ్రాయఁబడిన సుమారు 4000 (మువ్వగోపాలునకు అంకితము) గేయము (పదము)లు వ్రాసిన మహాభక్తుఁడు.

రచన : క్షేత్రయ్యపదములు.

గంగనకవి : జననం : క్రీ. శ. 1450. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : చొప్పనామాత్యుఁడు. నిజామురాష్ట్రవాసి.

రచన : భాగవతము – పంచమస్కంధము (ఆంధ్రీకరణము – శ్రీకృష్ణున కంకితము).

గంగరాజు – చిరుమూరు : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము.

రచన : కుశలవోపాఖ్యానము (పద్యకావ్యము).

గంగాధరకవి : జననం : క్రీ. శ. 18 వ శతాబ్దము. కాశీవిశ్వనాథుని డక్కించి లింగధారణమండెను. నివాసము : విభూతిపురము. వీరశైవభక్తుడు. ఒక్కొక్క మెట్టునకు ఒక్కొక పద్యముచెప్పుచు శ్రీశైలముచేరెనని శైవులు చెప్పునట్టి శతకము.

రచన : చెన్నమల్లేశ్వరశతకము.

గంగాధరకవి అద్దంకి : జననం : క్రీ. శ. 16 వ శతాబ్ద మధ్య భాగము. గోలొండనవాబు అగు మల్కిభరాముపద్ద ఆస్థాన కవీశ్వరుడు.

రచన : తపతీసంవరణము (మల్కిభరామునకు అంకితమిచ్చిన శృంగారప్రబంధము).

గంగాధరుడు – కాకమాని : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము.

రచన : బాలభారతము.

గట్టయ్య – కనకబండి : క్రీ. శ. 170 ఏండ్ల క్రితమువాడు. నివాసము : నేలకొండపల్లి. నిజామురాష్ట్రము – యాదవుడు.

రచనలు : (1) కాటమరాజు (2) పోలరాజు (3) హరిశ్చంద్రుడు (ద్విపద).

గణపతిదేవుడు – అనియాది : జననం : క్రీ. శ. 1710 సం॥ ప్రాంతము. తండ్రి : మూలన్న. నియోగిబ్రాహ్మణుడు. సమకాలికులు : శేషము వేంకటపతి మొ.

రచన : శివయోగసారము (వేదాంతగ్రంథము).

గణపనారాధ్యుఁడు : క్రీ. శ. 1823 – 45 ల నడుమ నున్నవాఁడు. నివాసము : ఓరుగల్లుప్రాంతము. అన్న : ఫిల్లీసుల్తాన్ మహ్మద్ తుగ్లామ్‌షాచే మన్ననలందిన రామరాజు. తండ్రి : గణ్ణయామాత్యుఁడు. తల్లి : దేవమాంబ. యోగశాస్త్రవేత్త.

రచన : స్వరశాస్త్రము (ద్విపదగ్రంథము).

గణపయ్య – పేరుపోముల : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దమని అంచనా.

రచన : వాస్తుశాస్త్రము (గృహనిర్మాణ లక్షణరూప పద్యగ్రంథము).

గణపయ్య – రాయసం : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దమని తోఁచును.

రచన : సౌగంధికాపహరణము (పద్యకావ్యము).

గిరిరాజకవి : జననం : 17 వ శతాబ్దాంత భాగము. శహాజీమహారాజు ఆస్థానకవి. తండ్రి : బొబళన్న. తల్లి : జానకమ్మ. తమ్ముఁడు : వేంకటగిరి. శహాజీ, శరభోజీలకాలమునాఁడు. శరభోజీకి అత్యంత ప్రియుఁడు.

రచనలు : (1) లీలావతీవిజయము (2) వాదజయము (శహాజీ కంకితము) (3) శాహేంద్రచరిత్రము (4) సర్వాంగసుందరీ విలాసము (5) రామమోహన కొఱవంజి మొ.

గురురాజకవి – పడకండ్ల : ఇప్పటికి 70 – 80 ఏండ్లకు పూర్వుఁడు. ఆంధ్రకర్ణాటభాషలలో కవిత్వముగట్టగల సమర్థుఁడు. బళ్ళారి ప్రాంతీయుఁడు.

రచనలు : (1) శేషధర్మములు (జొహరాపురప్రభువు సంజీవరెడ్డి కంకితము) (2) గుణాలంకార మణిమాలిక (3) భర్తృహరి శతకము (తెన్గుసేత) (4) చాటుపద్యసహస్రము (5) రాఘువేంద్రాష్టకము (6) రుక్మిణీపరిణయము (గద్యపద్యాత్మకము) (7) అనిరుద్ధచరిత్ర (8) పద్మావతీపరిణయము మొ.

గువ్వరాజు – వణుకూరి : శమంతకమణి చరిత్రము (ప్రబంధము).

గోకరుఁడు : జననం : క్రీ. శ. 1600 సం॥ ప్రాంతము. ఆంధ్రగీర్వాణ విద్వాంసులు. లక్షణకవి.

రచనలు : (1) గోకర్ణచ్ఛందము (2) చమత్కారచంద్రిక (3) చారుధేష్ణ చరిత్రము (4) ఛందోదర్పణము (5) లక్షణ సారసంగ్రహము (6) విశ్వేశ్వరచ్ఛందము మొ.

గోపన్న – కంచెర్ల : "భద్రాచల రామదాసు" జననం : క్రీ. శ. 17 వ శతాబ్దము. తండ్రి : లింగన్నమంత్రి. తల్లి : కామాంబ. మేనమామలు : అక్కన్న మాదన్నలు. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు.

రచనలు : (1) రామభజన కీర్తనలు (2) దాశరథీశతకము మొ.

గోపన్న – నాదెండ్ల : జననం : క్రీ. శ. 16 వ శతాబ్ద పూర్వభాగము.

రచన : కృష్ణార్జున సంవాదము (ద్విపదకావ్యము).

గోపమంత్రి : క్రీ. శ. 1500 సం॥ర ప్రాంతము. నివాసము : గార్ల – నిజాము రాష్ట్రము. తండ్రి : నరసనామాత్యుఁడు.

రచన : సింధుమతి విలాసము (పద్యకావ్యము).

గోపరాజు – (కొరవి) కోవలె : జననం : క్రీ. శ. 1700 సం॥ ప్రాంతము. తల్లి : కామమ్మ. తండ్రి : బసవరాజు. సమకాలికులు : వెలగపూడి కృష్ణకవి, ఆడిదము బాలభాస్కరకవి మొ.

రచన : సింహాసన ద్వాత్రింశిక (2 భాగములు. విక్రమార్కుని సాహసకథలుగల 12 ఆశ్వాసముల పద్యకావ్యము).

గోపరాజు – వెనుమెత్త : క్రీ. శ. 1500 సం॥ర ప్రాంతము. ఉక్తి యుఁడు. తండ్రి : పద్మరాజు. తల్లి : గన్నమాంబ. నివాసము : శ్యాలి.

రచన : అంతర్వేది మాహాత్మ్యము.

గోపాలకృష్ణకవి – కుందావజ్ఝల : సుమారు క్రీ. శ. 140 సం॥లకు పూర్వుఁడు. నివాసము : ములకనూరు (కరీంనగరు).

రచన : శ్రీకృష్ణజన్మఖండము.

గోపాలమంత్రి : చింతలపల్లి : క్రీ. శ. 1750 ఏండ్లకు పూర్వము వాఁడు. పినతండ్రి : వీరరాఘవకవి. నివాసము : గంగాపురము. నిజాము.

రచన : ఆర్యాశతకము.

గోపాలయ్య – పల్లవి "వాగ్గేయకారాగ్రణి" జననము : క్రీ. శ. 18 వ శతాబ్దము. ప్రసిద్ధనామము : రాజగోపాల కవి. తాత : రామకృష్ణకవి. తండ్రి : గోపాలకవి. వెల్నాటి వైదికుఁడు.

రచన : భక్తజన పారిజాతము (నాల్గాశ్వాసముల ప్రబంధము).

గోపాలరాయకవి – మానూరి : మైసూరురాజు అయిన శ్రీకృష్ణ రాజేంద్రుని కాలము. మైసూరుప్రాంతమువాఁడు.

రచన : కీర్తికాంతా స్వయంవరము (మైసూరు రాజునకు అంకితము).

గోపీనాథ కవి : జననము : క్రీ. శ. 1670 సం॥ర ప్రాంతము. సృష్టికరణ కులజుఁడు. తండ్రి : నారాయణ మంత్రి.

రచన : విచిత్ర రామాయణము (ఉత్కళభాషలో సిద్ధేంద్రయోగి విరచిత కావ్యమునకు ఆంధ్రీకరణము).

గోపేంద్రతిప్ప భూపాలుఁడు – పాళువ : జననం : క్రీ. శ. 15 వ శతాబ్దము. రెండవదేవరాయలకాలమున దుర్గపాలకుఁడు.

రచన : తాళదీపిక (తాళమునుగూర్చి వ్రాసిన మొదటిగ్రంథము).

గోవిందకవి – పోలూరు : "సంగీత విద్వాన్" జనవం : క్రీ. శ. 1600 సం॥ పూర్వము.

రచన : (1) ఆంధ్రీకృత భరతశాస్త్రము (బుస్సనృపాలున కంకిత మిచ్చెను) (2) రాగతాళ చింతామణి (3) తాళదశప్రాణదీపిక మొ.

గోవిందమంత్రి - కుందుర్తి : జననము : క్రీ. శ. 1680–1700 సం॥ల నడుమవాఁడు. నియోగి. తండ్రి : అహోబలమంత్రి. మనుమఁడు : వేంకటాచల కవి.

రచన : భారతీ పరిణయము.

గౌరనమంత్రి : జననం : క్రీ. శ. 1450 సం॥ర ప్రాంతము. నియోగి బ్రాహ్మణుఁడు. తల్లి : పోచమ్మ. తండ్రి : అయ్యలమంత్రి.

రచన : (1) హరిశ్చంద్రోపాఖ్యానము (ద్విపదకావ్యము) (2) నవనాథ చరిత్రము (ద్విపదకావ్యము) (3) లక్షణదీపిక (సంస్కృత లక్షణగ్రంథము) మొ.

గౌరీకాంతకవి - కొళ్లకూరి : క్రీ. శ. 1780 – 1860 సం॥ మధ్య జీవించియున్న కవి. నివాసము : గొప్పేట – చీపురుపల్లె తాలూకా– విశాఖజిల్లా. సమకాలికులు : పచ్చమెట్ట పాపయ్యకవి, నడిమింటి రామయోగికవి.

రచన : ధర్మనందనవిలాసము (3 ఆశ్వాసముల ప్రబంధము).

ఘట్టుప్రభువు : 1800 సం॥ ప్రాంతీయుఁడు. నివాసము : నెల్లూరుమండలము. యాజ్ఞవల్క్య నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : ఎల్లనామాత్యుఁడు. సమకాలికులు : చల్లపిల్లి నరసకవి, గొంతేటి సూరకవి మొ.

రచనలు : (1) సురాభాండేశ్వరము (2) కుచేలోపాఖ్యానము (3) యాజ్ఞవల్క్యచరిత్రము మొ.

చంద్రమరాజు : క్రీ. శ. 60,70 సం॥ పూర్వుఁడు. నివాసము : హైదరాబాదు రాష్ట్రము. భట్టుపల్లిగ్రామము – మహబూబునగరు జిల్లా.

రచన : మనోభావలోకన దర్పణము.

చంద్రశేఖర కవి - వెన్నెకంటి : జననము : క్రీ. శ. 1700 సం॥ర ప్రాంతము. నివాసము : వరంగల్లు జిల్లా.
రచన : హరిశ్చంద్ర చరిత్ర (2 భాగములు – పద్యకావ్యము).

చతుర కల్లినాథుఁడు : జననము : క్రీ. శ. 15 వ శతాబ్దము. మల్లికార్జున దేవరాయల కాలమువాఁడు.
రచన : కలానిధి (సంగీతరత్నాకర వ్యాఖ్య).

చతుర దామోదరుఁడు :
రచన : సంగీతదర్పణము (సంగీతశాస్త్రవిషయములతోఁబాటు నృత్యవిషయములుకూడ చేర్చఁబడినవి).

చాళుక్య సోమేశ్వరుఁడు : జననం : క్రీ. శ. 11 వ శతాబ్దము.
రచన : అభిలషితార్థ చింతామణి మొ.

చిక్కయ – చందలూరి : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము.
రచన : నాసికేతూపాఖ్యానము (పద్యకావ్యము).

చిట్టమరాజు – కట్టవరపు : జననం : క్రీ. శ. 1550 సం॥ ప్రాంతము.
రచన : (1) ద్వాదశరాజచరిత్రము (2) ధనంజయ విజయము మొ.

చిట్టికామశాస్త్రి - మండ : జననం : క్రీ. శ. 1600 సం॥ ప్రాంతము.
రచన : కూర్మపురాణము (రాజలింగ కవి కృతము వేఱొకటి కలదు).

చిననారాయణ నాయకుఁడు – సవరం : జననం: క్రీ. శ. 1580 సం॥ర ప్రాంతము. క్షత్రియకులము. తల్లి : తిరుమలాంబ. తండ్రి : రాయ భూపాలుఁడు.
రచన : కువలయాశ్వ చరిత్రము (5 ఆశ్వాసముల ప్రబంధము).

చిన్న తిరుమలాచార్యులు-తాళ్ళపాక : జననము : క్రీ. శ. 1480సం॥ర ప్రాంతము. నందవరీక నియోగి. తాత : అన్నమాచార్యులు. తండ్రి : పెదతిరుమలాచార్యులు. తమ్ముడు : చిన్నన్న. ఇతరనామములు : వేంకటేశ్వరదీక్షితులు, తిరువేంకటేశుడు.

రచనలు : (1) ఆధ్యాత్మసంకీర్తనలు (2) శృంగార కీర్తనలు (3) సంకీర్తలక్షణము (పద్యకావ్యము) (4) అష్టభాషాదండకము (సంస్కృత, ప్రాకృత, శౌరసేని, మాగధీ, పైశాచీ, ప్రాచ్య తంతి, సార్వదేశీభాషలతో రచన సాగినది).

చిన్నన్న - తాళ్ళపాక : జననం : క్రీ. శ. 1500 సం॥ ప్రాంతము వేంకటేశ్వరస్వామి తన కావ్యములను మెచ్చి మకరకుండలములు బహూకరించెనని వ్రాసికొనెను. దినమునకు వేయి ద్విపదలు వ్రాయగలవాడట.

రచనలు : (1) పరమయోగి విలాసము (శ్రీవేంకటేశ్వరునకు, అలమేలు మంగమ్మకు అంకితము) (2) అష్టమహిషీ కల్యాణము (అలమేలు మంగమ్మకు అంకితము).

చెన్నకృష్ణకవి : జననం : క్రీ.శ. 220 ఏండ్లకు పూర్వము. నివాసము : వనపర్తి - హైద్రాబాదు. నందవరీక బ్రాహ్మణుడు, వనపర్తి సంస్థానకవి.

రచన : యాదవ భారతీయము (జనుంపల్లి - వల్లభరాయనికి అంకితము).

చెన్నకృష్ణమాచార్యులు- మరింగంటి : జననము : క్రీ.శ. 100 ఏండ్లకు పూర్వము. నివాసము : కవగల్లు - నల్లగొండజిల్లా - హైద్రాబాదు రాష్ట్రము.

రచనలు : (1) యాదగిరి నృసింహశతకము (2) ఇంకా కొన్ని శతకములు.

చెన్నబసవేశ్వరుఁడు – కాశీ : జననము : క్రీ. శ. 1600 సంగర ప్రాంతము.

రచన : వివేకసింధువు (ముకుందయోగి విరచిత కావ్యమునకు తెన్గున వచన గ్రంథము).

చెన్నమరాజు – చెన్నమరాజు : జననం : క్రీ. శ. 1600 సంగర ప్రాంతము. విజయనగరపాలకుఁడగు శ్రీరంగరాయ వేంకటపతి రాయల కాలమువాఁడు. నందవరీక బ్రాహ్మణుఁడు. తండ్రి : శేషయ్య.

రచన : చారు చంద్రోదయము (ప్రబంధము).

చెన్నశౌరి – ప్రోలుగంటి : జననము : క్రీ. శ. 15 వ శతాబ్ద ఉత్తరార్ధము. ఆర్వేల నియోగి బ్రాహ్మణుఁడు. నివాసము : ప్రోలుగల్లు. తండ్రి : నాగశౌరి. తల్లి : దేవమ్మ. ముత్తాత : ప్రౌఢదేవరాయల దండాధికారి తిప్పన. సమకాలికుఁడు : పిల్లలమఱ్ఱి పినవీర భద్రకవి.

రచనలు : (1) సౌభచరితము (యక్షగానము) (2) బాలభారతము (వచనకావ్యము) (3) నృసింహపురాణము (అహోబలనృసింహ స్వామికి అంకితము).

చౌడప్ప – కుందవరపు : "హాస్యకవిజాణ, గానవిద్యా ప్రవీణ" జననం : క్రీ. శ. 16వ శతాబ్దము. కుందవరపు కరణము. తండ్రి : నాగధీమణి. నివాసము : పుల్లూరు. కర్నూలుమండలమున నందవర గ్రామదేవతయగు చమడేశ్వరి దేవతవలన చౌడప్పపేరు కలిగి యుండవచ్చును. కందము నావలె చెప్పగల కవి లేడని చెప్పుకొన్నాడు. హాస్యము, నీతి, బూతు లేని పద్యము చెప్పటె సజీవ కవితకు లక్షణముగాదని యీ కవి యాశయము.

రచన : (1) కవిచౌడప్ప శతకము (2) చౌడప్ప కబ్బము (30 సీసపద్యములుగల ఆంధ్రనిఘంటువు).

చౌడయ్య – గంగరాజు : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము.

రచన : (1) నందనచరిత్ర (పద్యకావ్యము) (2) సాముద్రిక శాస్త్రము (కనవయా మాత్యున కంకితము).

ఛాయాపతి – చింతలపల్లి : జననము : క్రీ. శ. 120 సం॥లకు పూర్వము. నివాసము: మహబూబునగరము–గంగాపురము. తాత : వీర రాఘవ కవి.

రచన : రాఘవాభ్యుదయము (ఐదాశ్వాసముల ప్రబంధము).

జక్కయ్య కవి : క్రీ. శ. 1404–1422 మధ్య జీవించియున్న కవి. తండ్రి : పేరయ్య.

రచన : (1) విక్రమార్క చరిత్రము (పద్య గద్యాత్మకము. కర్ణాట పాలకుడగు దేవరాయ మహారాయలవద్ద కొలువు చేయుచున్న సిద్ధన్నమంత్రికి అంకితము చేసెను).

జగన్నాథకవి : ఉత్తరదేశ ప్రాంతము. ఆంధ్రగీర్వాణ భాషలలో సమర్థుడు.

రచన : రాజనీతి (సంస్కృతమునుండి తెన్గునేత).

జగన్నాథకవి – రామాపెగడ (పెదపాటి) : జననము : క్రీ. శ. 1550 – 1560 సం॥రల మధ్య నున్నవాడు. నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : గంగామాత్యుడు. తల్లి : చానమ్మ. తాత : రామమంత్రి. నివాసము : పెదపాడు – ఏలూరు – పశ్చిమగోదావరి జిల్లా.

రచన : ప్రబంధరత్నాకరము (ఈ ఐదాశ్వాసముల ప్రబంధమును శ్రీ జగన్నాథస్వామికి అంకితము).

జగన్నాథము – తిరుమలపెట్టి :

రచన : హాలాస్య మాహాత్మ్యము (పద్యకావ్యము).

జగన్నాథరావు – పోనుగోటి : జననము : క్రీ. శ. 270 సం॥ ల క్రిందటివాఁడు. నివాసము : పోనుగోలు – దేవరకొండ – నిజాము రాష్ట్రము.

రచన : కుముదవల్లీ విలాసము (పద్యకావ్యము).

జగ్గకవి – కూచిమంచి : జననం : క్రీ. శ. 1720 సం॥ ప్రాంతము. తిమ్మకవి తమ్ముఁడు. తల్లి : లచ్చమాంబ. తండ్రి : గంగన. సమకాలికులు : వక్కలంక వీరభద్రకవి, కూచిమంచి తిమ్మకవి.

రచనలు : (1) జానకీ పరిణయము (2) సుభద్రా పరిణయము (3) సోమ దేవరాజీయము (పైగ్రంథములు జగన్నాథ స్వామికి అంకితములు.) (4) చంద్రరేఖా విలాపము (బూతు గ్రంథము).

జన్నయ్య – అనంతరాజు : జననం : క్రీ. శ. 1750 సం॥ ప్రాంతము వాఁడు. తాత : అమ్మయామాత్యుఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. సమకాలికులు : మరింగంటి సింగరాచార్యులు, ధూర్జటి వేంకట రాయకవి.

రచన : రామకథాభి రామము (10 ఆశ్వాసముల మహాకావ్యము).

జన్నయ్య – వెన్నెలకంటి : జననం : క్రీ. శ. 15 వ శతాబ్దము. తండ్రి : సిద్ధన్న. కొడుకులు : సిద్ధన్న భైరవన్నలు. తాత : సూరన సోమయాజి. సర్వతోముఖ యాగకర్త. సోదరుఁడు : మంత్రి భాస్కరుఁడు. భార్య : అచ్చమాంబ.

రచన : దేవకీనందన శతకము.

తమ్మ భూపాలుఁడు – పూసపాటి : జననం : క్రీ.శ. 17 వ శతాబ్దము. తల్లి : జగ్గమాంబ. తండ్రి : గోపాల కృష్ణమరాజు. ఆంధ్ర గీర్వాణ పండితుఁడు.

రచన : కృష్ణవిజయము (5 ఆశ్వాసముల ప్రబంధము. ఇందలి దుర్గాస్తవము కాళిదాసుని శ్యామలాదండకమును బోలి యున్నది).

తమ్మయ్య - సారంగు : జననం : క్రీ. శ. 17 వ శతాబ్ద ప్రారంభము. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : నరసింహమంత్రి. గోల్కొండనవాబగు మహమ్మదుషాహి కాలమువాఁడు.

రచన : వైజయంతీ విలాసము (విప్రనారాయణ చరిత్రము).

తాతంభట్టు - వెల్లంకి : జననం : క్రీ. శ. 1500 సం॥ ప్రాంతము. వైదికబ్రాహ్మణుఁడు. తల్లి : ఎఱ్ఱమ్మ. తండ్రి: సుబ్బయ్య. సమకాలికులు : శ్రీ కృష్ణదేవరాయులు, అష్టదిగ్గజ కవులు.

రచనలు : (1) కావ్య చింతామణి (లక్షణగ్రంథము) (2) సంక్షేప భాగవతము మొ॥

తిక్కనసోమయాజి-కొట్టరువు : "కవిబ్రహ్మ, ఉభయ కవిమిత్ర" జననం : క్రీ. శ. 13 వ శతాబ్దము (1200 - 1300 మధ్య జీవించినవాఁడు) తల్లి : అన్నమ్మ. తండ్రి : కొమ్మన. నెల్లూరు ప్రభువగు మనుమసిద్ధి యాసానకవి. సమకాలికులు : కేతన, మారన. (సోమయాగము చేసినందున సోమయాజి యని పిలువఁబడెను).

రచనలు : (1) ఆంధ్రమహాభారతము (4 మొదలు 18 పర్వాంతము వఱకు), (2) నిర్వచనోత్తర రామాయణము (3) కృష్ణ శతకము, (4) విజయసేనము, (5) వాగ్బంధనము.

తిప్పన్న - రావిపాటి : "త్రిపురాంతకుఁడు" జననం : క్రీ. శ. 1380 సం॥ ప్రాంతము. నివాసము : ఓరుగల్లు.

రచనలు : (1) చంద్రతారావళి, (2) మదనవిజయము (అలంకార శాస్త్రము), (3) త్రిపురాంతకోదాహరణము(పద్యకావ్యము), (4) అంబికా శతకము (5) ప్రేమాభిరామము (సంస్కృత నాటకము).

తిప్పరాజు-కుడిచెర్ల : జననం : క్రీ. శ. 1600 సం॥రములకు పూర్వము

రచన : కాంచీ మాహాత్మ్యము.

తిమ్మకవి – కూచిమంచి : "కవిసార్వభౌమ" జననం : క్రీ.శ. 1690–1750 సం॥ రముల మధ్యవాఁడు. నివాసము : కందరాడ – పిఠాపురము తాలూకా – గోదావరిజిల్లా. తల్లి : లచ్చమాంబ. తండ్రి : గంగన్న. తమ్ములు : సింగన, జగ్గన, సూరనలు.

రచనలు : (1) రుక్మిణీ కల్యాణము, (2) సింహాచలమాహాత్మ్యము, (3) నీలాసుందరీ పరిణయము (అచ్చ తెనుఁగు కావ్యము), (4) సారంగధర చరిత్రము, (5) అచ్చ తెనుఁగు రామాయణము, (6) రసికజనమనోభిరామము, (7) సాగరసంగమాహాత్మ్యము, (8) సర్వలక్షణసార సంగ్రహము, (9) శివలీలా విలాసము, (10) కుక్కుటేశ్వర శతకము, (11) సర్పవర మాహాత్మ్యము, (12) భల్లాణరాజ చరిత్రము మొ॥

తిమ్మక్క – తాళ్లపాక : జననం : క్రీ. శ. 1440 సం॥ ప్రాంతము. భర్త : అన్నమాచార్యులు.

రచన : సుభద్రా కళ్యాణము (మంజరీ ద్విపద కృతి).

తిమ్మనార్యుఁడు : (తిరుమలార్యుఁడు) తాళ్ళపాక.

రచన : (1) శృంగార దండకము (2) వేంకటేశ్వర శతకము మొ॥

తిమ్మన్న – నంది : "ముక్కు-తిమ్మన" జననం : క్రీ. శ. 16 వ శతాబ్దారంభము. తల్లి : తిమాంబ. తండ్రి : సింగనార్యుఁడు. గురువు : అఘోరశివగురుఁడు. శ్రీకృష్ణదేవరాయల యాస్థానమున ప్రసిద్ధిగన్నవారిలో నొకఁడు. శివభక్తుఁడు. సమకాలికులు : అష్ట దిగ్గజ కవులు.

రచన : పారిజాతాపహరణము (ప్రబంధము).

తిమ్మన్న – పుష్పగిరి : జననం : క్రీ. శ. 1780 సం. ప్రాంతము. నివాసము : మూడేగుంట – నెల్లూరు మండలము. హనుమద్భక్తుఁడు. తండ్రి : అప్పనార్యుఁడు. అధ్యాత్మిక తత్త్వవిదుఁడు. సమకాలికులు : కంకటిపాపరాజు, ధరణిదేవుల రామమంత్రి.

రచన : (1) సమీర కుమారవిజయము (2) భర్తృహరి నీతి శతకము (ఆంధ్రీకరణము) (3) (పాపరాజకృత ఉత్తర రామాయణమున కొంతసాయము చేసె నందురు).

తిమ్మన్న – లింగముగుంట : జననం : క్రీ. శ. 1620 సం. ర ప్రాంతము. తండ్రి : లక్ష్మయ్య. తల్లి : తిమ్మాంబ. అన్న : లింగముగుంట రామకవి.

రచన : సులక్షణసారము (ఛందశ్శాస్త్రము).

తిమ్మ భూపాలుడు–బిజ్జుల : జననము : క్రీ. శ. 220 ఏండ్లకు పూర్వము. హైద్రాబాదు రాష్ట్రము–ప్రాగుటూరు సంస్థానాధిపతి. మేనమామ : వనపర్తి సంస్థానాధిపతులు, అష్టభాషా విశారదులు అగు గోపాలరావుగారు.

రచన : అనర్ఘరాఘవము (రామాయణకథా ప్రతిపాదకమగు ప్రబంధము).

తిమ్మయ – తామరపల్లి : జననము క్రీ. శ. 150 ఏండ్లకు పూర్వము. తండ్రి : శరణయా మాత్యుడు. ఆర్వేల నియోగిబ్రాహ్మణుడు.

రచన : శేషధర్మము (ఐదాశ్వాసముల పద్యకావ్యము. శ్రీరామున కంకితము).

తిమ్మయమంత్రి–నైషధము : నియోగిబ్రాహ్మణుడు. తండ్రి : పాపయామాత్యుడు. శివభక్త తత్పరుడు. నివాసము : ఉదయగిరి – నెల్లూరుజిల్లా.

రచన : లక్షణమంజరి (గరళపురీశ్వరున కంకితము).

తిమ్మయసెట్టి – ఇటుకల : జననము : క్రీ. శ. 1800 సంగర లకు పూర్వము. తండ్రి: తిమ్మనయ్యసెట్టి. తాత : గురవయ్యసెట్టి.

రచన : కన్యకాపురాణము (యక్షగానము).

తిమ్మయ్య – ఆతుకూరి : క్రీ. శ. 17, 18 శతాబ్దుల మధ్యకాలమున నున్నవాడు. నివాసము : నెల్లూరు మండలము.

రచన : ద్విపద భారతము (ఆదిపర్వము మొదలు ద్రోణపర్వము చివరవఱకు వ్రాసెను).

తిమ్మయ్య – కుంటముక్కల : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము కానోపును.

రచన : శైవాచార సంగ్రహము.

తిమ్మరాజు : జననం : క్రీ. శ. 1600 సం. ప్రాంతము. కొండవీటి ప్రభువు. కృష్ణామండలము. తల్లి : కోనమ్మ. తండ్రి : ఓబలరాజు. క్షత్రియకులము.

రచన : పరమయోగి విలాసము (మంగళగిరి నృసింహస్వామికి అంకితము).

తిమ్మరాజు–సిద్ధరాజు : జననము : క్రీ. శ. 1500 – 64 సం॥ మధ్య భాగము. చంద్రవంశ క్షత్రియుఁడు. తండ్రి : ఓబళరాజు. తల్లి : కోనమాంబ. అన్న : రంగరాజు. మేనమామ : రామరాజు. ఈతఁడు కొంతకాలము కొండవీటిసీమ పాలకుఁడుగా నుండెను.

రచన : పరమయోగివిలాసము (ఐదాశ్వాసముల పద్యకావ్యము – మంగళగిరి నృసింహస్వామి కంకితము).

తిరుమలకవి : క్రీ. శ. 18 వ శతాబ్ది ప్రారంభమున నున్నవాఁడు. తండ్రి : వేంకటాధ్వరి. తాత : బాల సరస్వతి. సమకాలికుఁడు: విజయరంగ చొక్కనాథుఁడు.

రచన : చిత్రకూటమాహాత్మ్యము.

తిరుమల కొండయార్యుఁడు–రేవణూరి : జననము : క్రీ.శ. 15వ శతాబ్ది ఉత్తర భాగము. నందవరీక బ్రాహ్మణుఁడు. తాళ్ళపాక అన్నమాచార్యుల అల్లుఁడు. కుమారుఁడు : రేవణూరి – వేంకటాచార్యులు.

రచన : రామచంద్రోపాఖ్యానము (లభ్యము కాలేదు).

తిరుమలనాథకవి – శృంగారకవి : జననము : క్రీ. శ. 18 వ శతాబ్ద మధ్యభాగము. తండ్రి : తిమ్మన.

రచనలు : (1) నాసికేతపురాణము (శ్రీకృష్ణదేవున కంకితము) (2) పద్మినీపురాణము (3) పరమార్థదీపిక (4) పరమభాగవత చరిత్ర.

తిరుమల భట్టారకుఁడు : జననము : క్రీ. శ. 1450 – 1500 మధ్య భాగము. అప్పకవి వంశీయుఁడు. నివాసము : లేమావిళ్ళ – హైద్రాబాదురాష్ట్రము.

రచన : కాలామృతము (జ్యోతిషగ్రంథము – ఆంధ్రీకరణము).

తిరుమలరాయఁడు :

రచన : భవిష్యోత్తర పురాణము.

తిరువెంగళకవి – పచ్చకప్పురపు : జననము : క్రీ. శ. 1530 సంగర ప్రాంతము. బట్టుకులజుఁడు. తాత : తిమ్మరాజు. తండ్రి : తిప్పరాజు. పినతాత : అయ్యలరాజు.

రచన : చొక్కనాథ చరిత్రము (తొమ్మిదాశ్వాసములు – దండనాథున కంకితము).

తిరువేంగళనాథుఁడు – తాళ్ళపాక (చిన్నన్న) : జననం : క్రీ. శ. 1580 సం. ప్రాంతము. నందవరీక బ్రాహ్మణుఁడు. తండ్రి : తిరుమలాచార్యుఁడు. సమకాలికులు : వేంకటాద్రిరాయలు, అద్దంకి గంగాధర కవి మొ॥

రచన : పరమయోగి విలాసము (ద్విపదకావ్య రూపమైన ఆళ్వారుల చరిత్రము).

తులజాజి – తుక్కోజి (మహారాజు) : జననము: క్రీ. శ. 18వ శతాబ్దారంభము. శరభోజి తర్వాత తంజావూరు పాలకప్రభువు. విద్వ

త్క–వి. కవిపోషకుఁడు. ఈతనిఆస్థానములో సంస్కృతమున మహా విద్వత్క–వు లుండిరి.

రచన : శివకామసుందరీ పరిణయము (నాటకము).

తెలగన్న – పొన్నగంటి : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దాంతము. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : బావన్న. అచ్చ తెనుఁగు కావ్య కర్తలలో ప్రథముఁడు.

రచన : యయాతి చరిత్రము. (ఇభరామేశా కొల్వునంను ప్రసిద్ధుఁడైన అమీను ఖానుకు కృతియివ్వఁబడెను).

తేరవకవి : జననము : క్రీ. శ. 1750 సంకర ప్రాంతము. దత్తతల్లి : కామాక్షితాయి. సోదరుఁడు : ఉళక్కి–. కర్ణాటదేశమువాఁడు.

రచన : తేరపావన శతకము.

త్యాగరాజు – కాకర్ల : "గాయకబ్రహ్మ" జననం: క్రీ. శ. 1767సం॥ర. జన్మస్థానం : తిరువారూరు. తండ్రి : రామబ్రహ్మము. తల్లి : సీతమ్మ. తాత: గిరిరాజకవి. భార్య: కమలమ్మ. సోదరుఁడు : జ్యేష్ఠుఁడు. సంగీతగురువు : శొంఠి వేంకటరమణయ్య. తొంబదియారు కోట్లపర్యాయములు తారకమంత్రము జపించిన మహాత్ముఁడు. పెక్కు–క్షేత్రములు సందర్శించుచు అప్పటి కప్పుడు కీర్తనలు చెప్పుచుండువాఁడు. ఎందరుకోరినను తన కావ్యములను గృతియివ్వని రామభక్త శిరోభూషణము. నిర్యాణము 1847 సం॥

రచన : (1) వందలకొలది గేయములు, 24వేల కృతులు, కీర్తనలు (2) ప్రహ్లాద భక్తవిజయము (3) నౌకాచరిత్రము (4) సీతారామ విజయము (5) పల్లవి (6) స్వరకల్పవల్లి మొ॥

త్రిపురాంతకుఁడు – అయ్యలరాజు (తిప్పయ్య) : జననము : క్రీ.శ. 1460 సం॥ ప్రాంతము. ఆర్వేలనియోగి. తండ్రి : అయ్యలరాజు. సోదరుఁడు : పర్వతరాజు. కుమారుఁడు : అక్కయ్య. మనుమఁడు: రామభద్రకవి.

రచన : రఘువీరశతకము (వీరరాఘవశతకము).

దేవరాజభట్టు : జననము : 16 వ శతాబ్దమో, అంతకు పూర్వమో వివరములు తెలియవు.

రచన : హరిశ్చంద్ర.

దోనయామాత్యుఁడు : జననం : క్రీ. శ. 14 వ శతాబ్ద ఉత్తరభాగము. నియోగి. తండ్రి : మాచిరాజు. తల్లి : రుద్రాంబ.

రచనలు : (1) సస్యానందము (కర్ణకోపయోగము – శ్రీశైల మల్లికార్జునస్వామి కంకితము) (2) సర్వలోకాశ్రయము.

ధర్మనామాత్యుఁడు – సిరిప్రెగడ : క్రీ. శ. 1700 సంవత్సర ప్రాంతము వాఁడు. గోదావరిమండల వాస్తవ్యుఁడు. తండ్రి : తిప్పయ్య. నియోగి.

రచన : నలచరిత్రము (6 ఆశ్వాసముల ప్రబంధము. వేంకటేశ్వరస్వామి కంకితము).

ధర్మన్న – చరిగొండ : 1600 సంవత్సర ప్రాంతమువాఁడు. నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : తిమ్మయ్య.

రచన : చిత్రభారతము (నిమ్మలపల్లి పెద్దనామాత్యునకు కృతి యిచ్చెను).

ధూర్జటికవి : క్రీ. శ. 1520 – 1560 సం॥ మధ్య జీవించియున్నకవి. నివాసము : కాళహస్తి. పాకనాటి నియోగిబ్రాహ్మణుఁడు. శివ భక్తుఁడు. కృష్ణదేవరాయల ఆస్థానకవులగు అష్టదిగ్గజములలో నొకఁడు.

రచనలు : (1) కాలహస్తీశ్వర శతకము, (2) కాళహస్తి మాహాత్మ్యము (పై రచనలు కాళహస్తీశ్వరునకు అంకితము చేయఁబడెను).

నంజరాజు - కళువె : "సర్వాధికారి" జననము : క్రీ. శ. 1745 సం॥ర ప్రాంతము. క్షత్రియుఁడు. తండ్రి : మైసూరు దళవాయి, వచన భారత కర్త అయిన వీట్టాజు. వచనకవి. సమకాలికులు : కాట బాలకవి, కేకపల్లి సోమప్పకవి. విద్వత్కవిపోషకుఁడు. సంస్కృతము వ్రాసిన ఆలూరి నృసింహకవి 'యశోభూషణ'మను అలంకారశాస్త్ర గ్రంథమును కృతిగా గైకొనెను.

రచనలు : హాలాస్యమాహాత్మ్యము (72 ఆశ్వాసముల మధుర మీనాక్షి సుందరేశ్వరుల లీలలు స్కాందపురాణాంతర్గతము) (2) కాశీమహిమార్థదర్పణము (తొలుత కన్నడమున రచించెను. పిమ్మట తెనుగునేఁత)

నందిమల్లయ్య - ఘంటసింగయ్య : 1480 సం॥ర ప్రాంతీయుఁడు. నియోగి. తల్లి : పోతమ్మ. తండ్రి : సింగన్న, సింగయ్య. తల్లి : పేరమ్మ. తండ్రి : నాగయ్య. వీరు జంటకవులు. శ్రీకృష్ణదేవ రాయల తండ్రి నరసింహరాయలకాలమువారు. ఘంటసింగయ్యకు "మలయమారుతకవి" అను బిరుదనామము గలదు. శ్రీనాథ యుగములోనివారు.

రచనలు : (1) ప్రబోధచంద్రోదయము, (2) వరాహపురాణము.

నన్నయకవి - మోచర్ల : జననము : క్రీ. శ. 1630 సం.ర ప్రాంతము. ఆశ్వలాయనియోగి బ్రాహ్మణుఁడు. తాత : అన్నపార్యుఁడు. తండ్రి : మాధవామాత్యుఁడు. తల్లి : సింగమ్మ.

రచనలు : (1) కాశీఖండము, (2) సాంబోపాఖ్యానము (మోచర్ల పురి గోపాలస్వామి కంకితము - ఐదాశ్వాసములు).

పన్నయభట్టు : జననము : క్రీ. శ. 1022–1063 సం॥ మధ్య జీవించిన వాఁడు. నివాసము : వేగిదేశము (రాజమహేంద్రవరము), తూర్పు గోదావరిజిల్లా. ఆంధ్రగీర్వాణములందు పండితుఁడు. వైదిక బ్రాహ్మణుఁడు. రాజరాజనరేంద్రుని ఆస్థానకవి. బిరుదములు : "ఆదికవి, వాగనుశాసనుఁడు, శబ్దశాసనుఁడు". సమకాలికులు : పావులూరి మల్లన, నారాయణభట్టు.

రచనలు : (1) ఆంధ్రమహాభారతమున ఆదిసభాపర్వములు, ఆరణ్యపర్వమునఁ గొంతభాగము, (2) రాఘవాభ్యుదయము, (3) ఇంద్రవిజయము, (4) ఆంధ్రశబ్దచింతామణి, (5) లక్ష్మణ సారము, (6) చాముండికావిలాసము.

పన్నెచోడదేవుఁడు : "వేంకణాదిత్య" "కవిరాజ శిఖామణి" జననము : క్రీ. శ. 1250–1350 నడుమవాఁడు. సూర్యవంశ క్షత్రియుఁడు. చోడవంశీయుఁడు. తండ్రి : చోడబల్లి. తల్లి : శ్రీసతి. గురువు : జంగమ మల్లికార్జున శివయోగి. (విద్వాంసుఁడు.) ప్రౌఢకవి.

రచనలు : (1) కుమారసంభవము (ఈ పండ్రెండాశ్వాసముల పద్య గద్యాత్మక గ్రంథమును గురువున కంకితము చేసెను), (2) కళా విలాసము (ప్రబంధ రత్నావళియందు స్వీకృతములు).

పరసకవి – చళ్లపిళ్ల : క్రీ. శ. 1800 సం॥ ర ప్రాంతమువాఁడు. నివాసము : కడియము, గోదావరి మండలము. సమకాలికులు : బసవ రాజు, నాగేంద్రకవి, చేతపూడి కృష్ణయ్య, గొంతేటి సూరన్న మొదలగువారు.

రచన : యామినీపూర్ణతిలకా విలాసము (బిల్హణ చరిత్రము).

పరసకవి – బడగలపాటి : జననం : క్రీ. శ. 1740 సం॥ర ప్రాంతము. దేవమలు కులము. తంజావూరు ప్రభువులకాలము.

రచన : ఏకవీరామాహాత్మ్యము (నింబజామాహాత్మ్యము–ద్విపద. రఘురామదేవునకు అంకితము).

నరసింహకవి – కొనాల : క్రీ. శ. 1750సం॥ర ప్రాంతీయుఁడు. తరిగొండ గ్రామవాసి. నందవరీకనియోగి. తండ్రి : వేంకటేశయ్య. సమకాలికులు : సత్యవోలు భగవత్కవి, కస్తూరి రంగకవి.

రచన : శేషధర్మములు (హరివంశములోని ఆశ్చర్యపర్వము సంగ్రహించి (తరిగొండ నృసింహస్వామికి పైగ్రంథము అంకితము ఇవ్వఁబడెను).

నరసింహకవి – చరిగొండ : జననము : క్రీ.శ. 1600 సం.ర ప్రాంతము. నివాసము : చరిగొండ – మహబూబునగరుజిల్లా. సోదరుఁడు : ధర్మకవి.

రచన : శశిబిందుచరిత్ర.

నరసింహకవి – వల్లూరి : జననం : క్రీ. శ. 1800 సం॥ర ప్రాంతము. ఆశ్వలనియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : హనుమత్కవి. సమకాలికులు : కృష్ణకవి, గోపాలుని సింగయ్య మొ॥

రచన : నాగ్నచిత్తీ పరిణయము (3 ఆశ్వాసముల ప్రబంధము).

నరసింహభట్టు – ఆమడూరి : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము కాలోపును.

రచన : పోడశరాజచరిత్రము మొ॥

నరసింహరాయకవి – వసము : 70 ఏండ్లక్రిందటివాఁడు. నివాసము: కంభమువెట్టు – గువ్వలగూడెం – హైద్రాబాదురాష్ట్రము.

రచనలు : (1) ధర్మాంగద చరిత్ర, (2) నీలకంఠ దండకము.

నరసింహాచార్యులు – ముతుంది :

రచన : భరత సర్వార్థసార సంగ్రహము (సంగీతవృత్యాభినయ విషయములుగల గ్రంథము).

నవనప్ప : జననము : క్రీ. శ. 18 వ శతాబ్దపూర్వభాగము. తండ్రి : నల్లపిచ్చయ్య. పుదుకోట ప్రభువు, విజయ రఘునాథరాయల కాలమువాఁడు.

రచన : ఖడ్గలక్షణ శిరోమణి.

నాగదేవభట్టు : జననము : క్రీ. శ. 12 వ శతాబ్దము. మల్లినాథ సూరికి పూర్వుఁడు.

రచన : అమర నిఘంటు టీక.

నాగనాథుఁడు – పతుపతి : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము కావచ్చును.

రచన : శ్రీ విష్ణు పురాణము.

నాగభూషణ కవి – మల్లంపల్లి : జననం : క్రీ. శ. 1750 సం.ర ప్రాంతము. శైవ బ్రాహ్మణుఁడు. తండ్రి : త్రిపురాంతకారాధ్యుఁడు. సమకాలికులు : కటికనేని రామయకవి. గణపవరపు వేంకటకవి.

రచన : బసవ విజయము (శి ఆశ్వాసముల ప్రబంధము).

నాగరాజు – చెన్నాప్రగడ : జననం : 1750 సం. ఆశ్వలనిమోగి. మత : గురువు : బ్రహ్మలింగము. మల్లంపల్లి రామలింగగురునివద్ద లింగధారణ.

రచన : శైవస్థాపనాచార్య స్తుతి శతకము (గణసాజన్యాఖ్యాన శతకము. ప్రాచీన శివభక్తులు గణజనము మున్నగువారి స్తుతి రూపము).

నాగశాస్త్రి : బృహత్తటాకము : జననము : క్రీ. శ. 1740 సంర ప్రాంతము. దక్షిణదేశీయుఁడు. తండ్రి: పాపనామాత్యుఁడు.

రచన : ఒక శతకము (శూరసంహార).

నాగేంద్రకవి : జననము : క్రీ. శ. 1400 సం॥ ర ప్రాంతము. వైష్ణవ మతాభిమాని. నివాసము : భువనగిరి – హైద్రాబాదు.

రచన : రమాధీశ్వర శతకము.

నాగేంద్రకవి – బసవరాజు : జననం : క్రీ. శ. 1800 సం. ప్రాంతము. ఆర్వేలనియోగి. తండ్రి : పాపన్న. సమకాలికులు : బేతపూడి కృష్ణయ్య. గొంతేటి సూరకవి మొ.

రచన : ఆనందసుందరీచాతుర్య విలాసము (3 ఆశ్వాసముల ప్రబంధము).

నాచనసోముఁడు : చూడు. సోముఁడు – నాచన.

నామయోగి : జననము : క్రీ. శ. 16 వ శతాబ్దప్రాంతము.

రచన : తిరుపతిలోని వేంకటేశ్వరునిపై మకుటముతో 40 పంచ చామరములు.

నారయ – వెలిగందల : జననము : క్రీ. శ. 1450 సం. ర ప్రాంతము. గురువు : బమ్మెర పోతనామాత్యుఁడు. నివాసము : కరీంనగరు, జిల్లా – వెలిగందల.

రచన : భాగవతములో ఏకాదశ, ద్వాదశ స్కంధములు.

నారసామాత్యుఁడు – కంభంపాటి : జననము : క్రీ. శ. 16 వ శతాబ్దపు టుత్తరభాగము. నియోగిబ్రాహ్మణుఁడు. గురువు : రామబ్రహ్మేంద్రుఁడు.

రచన : భగవద్గీత (ఈ ఐదాశ్వాసముల పద్యకావ్యము హరిహర నాథ భగవానునికి అంకితము చేసెను).

నారాయణ కవి – అయ్యలరాజు : జననం : క్రీ. శ. 1800 సం. ప్రాంతము. తల్లి : కొండమ్మ. తండ్రి : సూరనార్యుఁడు. సమకాలికులు : గూళికల్లు వేంకట రమణకవి, గోపాలుని సింగయ్య మొ. నివాసము : గోరుగుంతలపాడు – కొచ్చెర్లకోట తాలూకా. నెల్లూరు జిల్లా.

రచన : (1) హంసవింశతి కథలు (అయిదు ఆశ్వాసముల పద్య కావ్యము), (2) దశావతార కథాసంగ్రహము (3 ఆశ్వాసముల గ్రంథము), (3) ఆంజనేయ కందపద్య శతకము మొ.

నారాయణకవి – దిట్టకవి : జననం : క్రీ. శ. 1790 సం.ర ప్రాంతము. తండ్రి : పాపరాజకవి. గోదావరిమండలవాసి. సమకాలికులు : చింతకుంట కోదండరామకవి, వెలిదండ్ల వేంకటపతి మొ.

రచన : రంగరాయచరిత్రము (బొబ్బిలియుద్ధగాథ వర్ణితము).

నారాయణకవి – దూబగుంట : జననం : క్రీ. శ. 1480 సం. ప్రాంతము. ఆర్వేలనియోగి. తండ్రి : బ్రహ్మయ్య.

రచన : పంచతంత్రము (పద్యకావ్యము. తమ్మభూపాలుని కొడుకగు బసవభూపాలున కంకితమివ్వబడెను).

నారాయణకవి – వెల్లుట్ల : జననము : క్రీ. శ. 1600 సంర ప్రాంతము. బమ్మెర పోతనామాత్యుని వంశము. నివాసము : బమ్మెరగ్రామము.

రచన : వజ్రాభ్యుదయము (రెండాశ్వాసముల ప్రబంధము).

నారాయణభట్టు : జననము : క్రీ. శ. 1053 సం. రము వాఁడు. మిత్రుఁడు నన్నయభట్టారకుఁడు. సంస్కృతాంధ్ర ప్రాకృత కర్ణాటభాషలలో విద్వాంసుఁడు.

రచన : నన్నయభట్టు భారతరచనలో సాయపడుట.

నారాయణశివయోగి-కొటికలపూడి :

రచన : నాట్యసర్వస్వదీపిక.

నింబగిరిశాస్త్రి – గోవిందర్ల : జననము : క్రీ. శ. 1750 సం.ర ప్రాంతము. నివాసము : కోరుట్లగ్రామము – కరీంనగరు – హైద్రాబాదు.

రచన : ఒక ప్రహసనము.

నిమ్మనాథుఁడు - పిడుపర్తి : జననము : క్రీ. శ. 1390 – 1440 సం.ల నడుమవాఁడు. గురువు : సోమనాథుఁడు – పాలకుర్కి–.
రచన : నిజలింగ చిక్క–య్యకథ (యక్షగానము).

నీలాద్రికవి - అడిదము : జననము : క్రీ. శ. 1458 సం.ర ప్రాంతము. పూసపాటి రాచిరాజువద్ద ఆసానకవి.
రచన : రణరంగవిజయము.

నృసింహకవి : జననం : క్రీ. శ. 1760 సం. ప్రాంతము. తల్లి : గంగమ్మ.
రచన : కృష్ణశతకము.

నృసింహకవి – అంగర : జననం : క్రీ. శ. 1650 సం. ప్రాంతము. తండ్రి : రామకృష్ణభట్టారకుఁడు. సమకాలికులు : నూతనకవి సూరన్న, దివి రమణకవి మొ.
రచన : రాజరాజాభిషేకము (5 ఆశ్వాసముల ప్రబంధము. కొప్పుల మల్లభూపతికి అంకితమివ్వఁబడెను).

నృసింహకవి - ఎల్లకర : జననము : క్రీ. శ. 1511 – 1568 సం.ర నడుమవాఁడు. తండ్రి : కృష్ణయార్యుఁడు. గురువు : తిరుమల లక్ష్మణముని. వైష్ణవుఁడు.
రచనలు : (1) మార్కండేయపురాణము, (2) భారతసావిత్రి.

నృసింహకవి - (సంకుసాల) టంకసాల : జననం : క్రీ. శ. 1525 సం. ప్రాంతము. నియోగిబ్రాహ్మణుఁడు. విశ్వబ్రాహ్మణుఁడని కొందరి వాదన. శ్రీకృష్ణదేవరాయల కాలమువాఁడు. గురువు : భట్టపరాశరాచార్యులు. వైష్ణవమతాభిమాని. కవిదూషకుఁడు. గర్విష్ఠి.
రచన : కవికర్ణరసాయనము (మాంధాతృ చరిత్రము).

పండరీనాథ కవి – మోమకూరి : జననము : క్రీ. శ. 120 ఏండ్లకు క్రిందటివాఁడు. నివాసము : నిజామురాష్ట్రము – మడికొండ.

రచనలు : ఆధ్యాత్మరామాయణము, (2) రామకథా కల్పలత (సంస్కృతమున–2400 శ్లోకములతో).

పండితారాధ్యుఁడు : "ఆరాధ్యదేవర, మల్లికార్జున, పండితయ్య" జననం : క్రీ. శ. 1150 సం. ప్రాంతము. జన్మస్థానము : భీమేశ్వరము – గోదావరిమండలము. తండ్రి : భీమనపండితుఁడు. తల్లి గౌరాంబ. గురువు : కోటిపల్లి ఆరాధ్యదేవుఁడు. సమకాలికులు : వెలనాటిచోళుఁడు, బుద్ధరాజు మొ.

రచనలు : (1) శివతత్త్వసారము, (2) లింగోద్భవదేవుని గద్యము, (3) రుద్రమహిమ, (4) అమరేశ్వరాష్టకము, (5) ఇష్టలింగ స్తోత్రము, (6) గణసహస్రమాల, (7) పర్వతవర్ణనము, (8) గణసహస్రనామము, (9) బసవగీతలు మొ.

పట్టాభిరామ కవి : జననం : క్రీ. శ. 1600 సం. ప్రాంతము. భట్రాజ కవి. లాక్షణికాగ్రేసరుఁడు.

రచనలు : (1) శమంతకోపాఖ్యానము, (2) కవి మూషక మార్జాలము, (3) వ్రజపంజర శతకము, (4) మరున్నందన శతకము, (5) గువ్వలచెన్న శతకము, (6) మలరాజు గుండారాయణోపాఖ్యానము.

పట్టాభిరామశాస్త్రి – వేదము : జననము : క్రీ. శ. 1760 సం.ర ప్రాంతము. పుదూరు ద్రావిడశాఖకుఁ జెందిన బ్రాహ్మణుఁడు. విద్వత్కవి. ఫోర్టుసెంట్ జార్జి – మద్రాసు కళాశాలలో సంస్కృతాంధ్రములందు ప్రధానోపాధ్యాయుఁడు.

రచనలు : (1) ధాతుమాల, (2) పట్టాభిరామ పాండితీయము (పద్యరూపక ఆంధ్రవ్యాకరణము).

పద్మకవి : జననం : క్రీ. శ. 16వ శతాబ్దమని అరిచనా.

రచన : జినేంద్రపురాణము.

పరమానందయతి : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దాంతము. శివాద్వైతి. కావేరీతీరవాసి. గురువు : దత్తాత్రేయుఁడు. అద్వైతమత ప్రతిపాదనకై గ్రంథరచనచేసిన కవివరుఁడు.

రచనలు : (1) శివముకుంద శతకము (పరమానంద శతకము), (2) దత్తాత్రేయ శతకము, (3) సంపంగిమన్న శతకము, (4) శివ జ్ఞాన మంజరి, (5) ఉత్తరగీత (వ్యాఖ్య).

పానకాలరాయుఁడు - తాడేపల్లి : జన్మస్థానము : తాడేపల్లి – విజయవాడ ప్రాంతము. తాత : రాజపూజ్యుఁడగు సుబ్బారాయుఁడు. తండ్రి : వెంకన్న. తల్లి : మహాలక్ష్మి. సోదరులు : సీతాపతి రాయఁడు, వేంకటరాయఁడు. వేణుగోపాలభక్తుఁడు. పానకము వంటి కవిత చెప్పువాఁడు.

రచనలు : (1) మానసబోధశతకము, (2) పార్థసారథి శతకము, (3) చిత్తబోధ శతకము, (4) రామశతకము, (5) లక్ష్మీదేవి శతకము, (6) రుక్మిణీపతి శతకము, (7) శ్రీ మంగళగిరి నృసింహస్వామి శతకము, (8) నేత్రదర్పణము (వైద్యగ్రంథము) మొ.

పాపయ్యకవి – పచ్చమెట్ట : జననం : క్రీ. శ. 1765–1840 సం. మధ్యకాలము. ఆర్వేలనియోగి. నివాసము : గూడపు వలస–విశాఖజిల్లా. మగటిపల్లి కామయ్యశెట్టి గారి ఆశ్రయముపలన కుటుంబపోషణము. సమకాలికులు : నడిమింటి రామయోగి, ఆలూరి కుప్పకవి మొ.

రచనలు : (1) హనుమద్దండకము, (2) కామయచంద్రశతకము, (3) మహిషాసుర మర్దని మొ.

పాపయ్య – మాచవరపు : జననం : క్రీ. శ. 1750 సంగర ప్రాంతము. నివాసము : వినుకొండ. తండ్రి : వేంకటాచలమంత్రి.

రచన : నంచవరీక చరిత్రము (2 ఆశ్వాసముల ప్రబంధము).

పాపరాజు – కంకంటి : జననం : క్రీ. శ. 1780 సం॥ర ప్రాంతము. నివాసము : నెల్లూరు మండలము. ప్రళయకావేరి పట్టణమున అమీను ఉద్యోగము. తల్లి : నరసమ్మ. తండ్రి : అప్పయ్య. సమకాలికులు : పుష్పగిరి తిమ్మన, ధరణికోవుల రామమంత్రి మొ॥

రచన:(1) ఉత్తరరామాయణము (2) విష్ణుమాయా విలాసము మొ॥

పామనాయకుఁడు – బహిరీ : జననము: క్రీ.శ. 220 సం.కు పూర్వము. నివాసము : వామనగిరి – హైదరాబాదు రాష్ట్రము.

రచన : భార్గవపురాణము (మహబూబునగరు – సురపురములోని శ్రీ వేణుగోపాలస్వామికి అంకితము).

పార్థసారథిపెట్టి – అయ్యన్నకోట : జననం : క్రీ. శ. 19వ శతాబ్దము.

రచన : సత్యవిజయము మొ॥

పినవీరభద్రకవి – పిల్లలమఱ్ఱి : జననం : క్రీ. శ. 1450-1480 మధ్య జీవించియున్న కవి. తల్లి : నాగమ్మ. తండ్రి : గాదయామాత్యుఁడు. గురువు : భారతీ తీర్థులు. నియోగిబ్రాహ్మణుఁడు. సమకాలికులు: నిశ్శంక కొమ్మన, బమ్మెర పోతన.

రచనలు : (1) జైమినీ భారతము(అశ్వమేధపర్వము) (2) శృంగార శాకుంతలము (ప్రబంధము) (3) నారదీయము (4) మాఘ మాహాత్మ్యము (5) మానసోల్లాససారము (6) పురుషార్థ సుధానిధి (7) అవతారదర్పణము మొ॥

పిన్నయ ప్రభాకరుఁడు – ఎలకూచి (పినయాదిత్యుఁడు) : జననము : క్రీ. శ. 1650 సం.ర ప్రాంతము. జటప్రోలు ప్రాంతమువాఁడు. విద్వత్కవి. తండ్రి : కృష్ణదేవుఁడు. తాత: భైరవార్యుఁడు. అన్న: ఎలకూచి – బాలసరస్వతి. ఆంధ్రగీర్వాణ విద్వాంసుఁడు.

రచన : ఆదిత్యపురాణము.

పుణికుండలకవి : నూఱేండ్లకు క్రిందటివాఁడు. సంస్కృతాంధ్రము లందు సమర్థుఁడగు విద్వత్కవి.

రచన : సీమంతినీ కల్యాణము.

పురుషోత్తమకవి-కొనుల : జననం : క్రీ. శ. 18వ శతాబ్దము. భట్రాజకులము. నివాసము : బటుపల్లె - కృష్ణాజిల్లా.

రచనలు : (1) హంసలదీవి శతకము, (2) ఆంధ్రనాయక శతకము, (3) భక్త కల్పద్రుమ శతకము, (4) మానస బోధశతకము. (ఈ పేరుతో పానకాలరాయఁడొకశతకమువ్రాసినట్లు తెలియును. ఈతని శతకము వెల్లడి కాలేదు.

పురుషోత్తమకవి - కొండమకుగు : జననము : క్రీ. శ. 150 ఏండ్లకు పూర్వము. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : గిరియప్ప. అయ్యలూరు గ్రామాధికారి.

రచన : ఆనందగణేశ్వరము (దీబగుంట వీరేశ్వరున కంకితము).

పురుషోత్తమ దీక్షితుఁడు : జననము : క్రీ. శ. 17 వ శతాబ్ద మధ్య భాగము. తంజావూరు నాయకరాజుల కాలమువాఁడు.

రచన : తంజాపురాన్నదాన మహానాటకము.

పుష్పదంతుఁడు :- ఈ కవి కాలాదులు తెలియలేదు.

రచనలు : (1) సాహిత్యకౌముది, (2) బ్రహ్మాండ పురాణము, (3) శశిబిందు చరిత్రము, (4) ప్రద్యుమ్నోపాఖ్యానము మొ.

పెదకెంపరాయఁడు : జననం : క్రీ. శ. 1700 సం. ప్రాంతము.

రచన : గంగాగౌరీ విలాసము (యక్షగానము).

పెదకోమటి వేమారెడ్డి : 'సర్వజ్ఞచక్రవర్తి' జననం : క్రీ. శ. 15 వ శతాబ్దము. తాత : మాచారెడ్డి. తండ్రి : పెదకోమటిరెడ్డి.

రచనలు : (1) సాహిత్యచింతామణి (అలంకార శాస్త్రము) (2) సంగీత చింతామణి (సంగీతశాస్త్రము) (3) అమరుకవ్యాఖ్యానము.

(ఇతని ఆశ్రితుఁడు సమకాలికుఁడునగు కవి వామనభట్టు. ఇతఁడు శ్రీనాథుని విద్యాధికారిగా నియమించెను).

పెదతిరుమలయ్య – తాళ్ళపాక : కవికాలాదులు తెలియవు. సంబోధనతో భగవంతుని స్తుతించుకావ్యమును ఉదాహరణమందుపు.

రచన : వేంకటేశ్వరోదాహరణము (సర్వవిభవవిభక్తులత్తో గూర్చిన వేంకటేశ శతకము).

పెద్దన – అల్లసాని : "ఆంధ్ర కవితాపితామహ" క్రీ. శ. 1510 – 1550 సం. నడుమ నున్నవాఁడు. జన్మస్థలము : దొరాల– దూపాడ పరగణా – బళ్ళారిప్రాంతము. నియోగి బ్రాహ్మణుఁడు. శ్రీకృష్ణదేవరాయల అష్టదిగ్గజ కవులలో నొకఁడు. తండ్రి : చొక్కన. ఆది ప్రబంధకవి.

రచనలు : (1) స్వారోచిష మనుచరిత్రము (2) హరికథాసారము మొ॥

పెద్దన-చిత్రకవి : జననం : క్రీ. శ. 1600 సం. ప్రాంతము. ఆశ్వీల నియోగి. సమకాలికులు : చెన్నమరాజు చెన్నమరాజు, తిమ్మరాజు మొ॥

రచనలు : (1) సర్వలక్షణ సారసంగ్రహము (2) సాహిత్య చంద్రోదయము (3) సాహిత్య రత్నాకరము (4) సర్వలక్షణ శిరోమణి (5) హనుమోదాహరణము మొ॥

పెద్దన – విన్నకోట : జననం : క్రీ. శ. 1300 సం. ప్రాంతము. ఆశ్వీల నియోగి. తండ్రి : గోవిందరాజు. నివాసము : రాజమహేంద్రవరము – తూ. గో. జిలా.

రచన : కావ్యాలంకారచూడామణి (మొదటి తెనుంగు లక్షణగ్రంథము). (రాజరాజు మనుమడగు విజ్జేశ్వర మహారాజునకు అంకితమివ్వబడెను).

పెద్దనకవి – ఎలుగుటి : జననము : క్రీ. శ. 16 వ శతాబ్ద రెండవ భాగము. తండ్రి : కొండయ. తల్లి : మల్లమ.

రచనలు : ప్రకీర్ణ గణితము (2) భిన్నగణితము (పద్యరూపక గ్రంథములు).

పెద్దనసోమయాజి – కౌణాద : "చిత్రబంధకవి" జననం : క్రీ. శ. 1750 సం. ప్రాంతము. నందవరీక నియోగిబ్రాహ్మణుడు. గద్వాల సంస్థానకవి. తండ్రి : తిమ్మన. సమకాలికులు : కొట్ర బాలకవి, మంగళగిరి ఆనందకవి మొ॥

రచనలు : (1) ముకుందవిలాసము (2) ఆధ్యాత్మ రామాయణము మొ॥

పెద్దయ్య – ఒడ్డెపూడి : జననము : క్రీ. శ. 1560 సం॥ ప్రాంతము. ఒడ్డెపూడి గ్రామకరణము. తండ్రి : వేంకటమంత్రి.

రచన : వాయుపురాణము (ఆంధ్రీకృతము).

పెద్దరామయ్య – పోడూరి : జననం : క్రీ. శ. 1800 సం. ప్రాంతము. నివాసము : గోదావరిజిల్లా. ఆర్వేలనియోగి బ్రాహ్మణుడు. తల్లి : సీతమ్మ. తండ్రి : శివరామయ్య. సమకాలికులు : ఘట్టుప్రభువు. చల్లపిల్లి నరసకవి మొ॥

రచన : శివరామాభ్యుదయము (ద్వ్యర్థికావ్యము).

పెద్దిరాజు – పొన్నాడ : జననం : క్రీ. శ. 1600 సం.లకు పూర్వము.

రచన : ప్రద్యుమ్న చరిత్రము.

పెమ్మన – భావన : జననము : క్రీ. శ. 16 శతాబ్దముగా కానోపును.

రచన : అనిరుద్ధ చరిత్రము.

పెరియణ్ణకవి – ఉప్పుగుండూరు : జననము : క్రీ. శ. 1600 సం॥ర ప్రాంతము. తండ్రి : వేంకటకవి. తల్లి : సింగమాంబ. నివాసము : కాంచీపురము. కామాక్షీభక్తుడు.

రచన : మీనకేతనాభ్యుదయము (అసమగ్రము – ఆర్వేటి పెద వేంకట రాయలకు అంకితము).

పేరకవి – భ (ఛ) ల్లా : జననము : క్రీ. శ. 17–వ శతాబ్దము. నివాసము ; ఆంధ్రదేశము.

రచన : భద్రాద్రి శతకము (ఇందు తురకలు తెనుఁగుదేశమున చేసిన ఘోరములు వర్ణితములు).

పేరయకవి – బుద్ధిరాజు : జననము : క్రీ. శ. 1750 సంగర ప్రాంతము. వీరశైవుఁడు. గురువు : శ్రీ ఇవటూరి వీరారాధ్యులు.

రచన : సాత్త్విక బ్రహ్మవిద్యావిలాస నిరసనము (శైవమత గ్రంథము).

పేరయ్య – బొడ్డపాటి : జననము : క్రీ. శ. 1600 సంగ పూర్వము. ఆశ్వలనియోగి. నివాసము : బొడ్డపాడు – విజయవాడ ప్రాంతము–కృష్ణామండలము.

రచన : (1) తిరుకాళహస్తిలింగ శతకము (2) అనంత మహత్త్వము (3) పద్మినీవల్లభము (4) మంగళగిరి విలాసము (5) శంకరవిజయము (6) సూర్యశతకము

పేరయ్యకవి – మండపాక : క్రీ. శ. 1780 సంగర ప్రాంతమువాఁడు. నివాసము : కామనవలస అగ్రహారము – విశాఖజిల్లా. వైదిక బ్రాహ్మణుఁడు. పినతండ్రి : సోమనార్యుఁడు. సోమేశ్వరాలయమును ప్రతిష్ఠించినవారు.

రచనలు : (1) ఇందుమతీ పరిణయము (2) కుముద్వతీ పరిణయము (3) నిరోష్ఠ్యదాశరథి శతకము మొగ

పేరయ్యలింగము – అజ్జరపు : జననము : క్రీ. శ. 1760 సంగర ప్రాంతము. తండ్రి : కొండన. నివాసము : అజ్జరము–గోదావరి

మండలము. సమకాలికులు : అయ్యలభాస్కర కవులు, పింగళి ఎల్లనార్యుడు మొదలగువారు.

రచన : ఒడయనంబి విలాసము (స్థలపురాణము).

పోచన : జననము : క్రీ. శ. 1770 సంవర ప్రాంతీయుడు. వైదిక బ్రాహ్మణుడు. తండ్రి : నృసింహసోమయాజి. సమకాలికుడు : వాసుదేవయోగి, అనంతార్యుడు మొదలగువారు.

రచన : చంద్రాభ్యుదయము (అమ్మయమంత్రికొడుకు చిన్నయామాత్యునకు అంకితము).

పోతన – బమ్మెర : క్రీ. శ. 1405 – 1470 సంవర మధ్యనున్నవాడు. నివాసము : ఓరుగల్లు. తండ్రి : కేతన. తల్లి : లక్కమ్మ. తాత : ఎల్లన. శ్రీరామభక్తుడు. వ్యవసాయముచే జీవితమును గడపిన వాడు. కొడుకు : మల్లన్న. సహజపాండిత్య విరుదాంకితుడు. భాగవతకృతిని శ్రీరామునకేకాని పరులకు అంకితము చేయనని శపథము పూనిన మహాత్ముడు. సమకాలికులు : శ్రీనాథుడు, పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి మొదలగువారు.

రచనలు : ఆంధ్రభాగవతము (2) వీరభద్రవిజయము (3) నారాయణ శతకము (4) భోగినీదండకము (5) వేతాళపంచవింశతి.

పోతరాజు : జననము : ?. శ. 1550 సం॥ ప్రాంతము.

రచన : వేతాళపంచవింశతి (కొన్ని పద్యములు. ప్రబంధరత్నావళ్యాదులం దీ గ్రంథమందలి వర్ణన లుదాహృతములు)

పోలమరాజు : జననము : ?. శ. 1600 సంవర పూర్వము.

రచన : (1) పర్వతపురాణము (ప్రబంధరత్నావళ్యాదులం దీ గ్రంథమందలి వర్ణన లుదాహృతములు)

ప్రతాపరుద్రుడు : "విద్యాభూషణ" 1158-1195 సం. వఱకు రాజ్యమేలిన ప్రభువు. రుద్రమదేవి మనుమఁడు. మొదటి ప్రతాపరుద్రుఁడు. శివభక్తుఁడు. సుపరిచిత భాషలు: ఆంధ్ర కర్ణాట భాషలు. పెక్కు-కవులను ఆదరించి వారికి అగ్రహారములను ఒసంగి నటువంటి రసజ్ఞశిఖామణి. సకల లిపిఁడు : పాల్కురికి.

రచన : నీతిసారము. (రాజనీతిశాస్త్రగ్రంథము. సంస్కృతాంధ్ర ములలో).

ఫణిభట్టు : జననము : క్రీ.శ. 13వ శతాబ్దాంతము. వైదికుఁడు. తల్లి : రామమ్మ. తండ్రి : ఈశ్వరభట్టు. గురువు : సదానందయతి.

రచన : పరతత్త్వసారము (ఐదాశ్వాసముల ప్రబంధము. గురుపైన సదానంద యతికి అంకితము).

బద్దెన : "కావ్యబ్రహ్మ", "ఉదారవైరోచన", "నరేంద్రచతురానన", "కార్యచతుర్ముఖ", "వివేకభూషణ", "వివేక చతురానన", "దశదిశాభరణాంక" జననము : క్రీ. శ. 1260-1300 సం. మధ్యకాలము. ఈతఁడు కృష్ణానదీతీరమున దక్షిణపట్టమహాప్రదేశమును పాలించిన సామంతరాజు. సమకాలికులు : కేతన, తిక్కన సోమయాజి, అథర్వణాచార్యులు మొ. వారు.

రచనలు : (1) నీతిసార ముక్తావళి (2) సుమతీశతకము.

బప్పనకవి : కొండవీటి రెడ్డిరాజుల కాలమువాఁడు. వ్యాకరణమున సుప్రసిద్ధపండితుఁడు.

రచన : ఆంధ్రప్రయోగరత్నాకరము (తండ్రికి అంకితము).

బలభద్రకవి - కవిధాటి : తండ్రి : రామకవీంద్రుఁడు. శ్రీగిరి బసవకాలమువాఁడు. ఇతఁడు గొప్పకవి. శివభక్తుఁడు.

రచన : జంబుకేశ్వర మాహాత్మ్యము (గజారణ్య క్షేత్రమహిమ).

బసవకవి - పిడుపర్తి : జననము : క్రీ. శ. 1520 సం. ప్రాంతీయుఁడు. వైదికుఁడు. తండ్రి : ఫాలనార్యుఁడు. పెదతండ్రి : పోమనార్యుఁడు.

రచనలు : (1) ప్రభులింగలీలలు (బసవాశ్వాసముల పద్యకావ్యము) (2) దీక్షాబోధ (కన్నడగ్రంథములకు ఆంధ్రీకరణము రుజువగుచున్నది).

బసవన్న – కొచిరాజు : జననము : క్రీ. శ. 1465–1530 నడుమ నున్న వాఁడు.

రచన : కవిసర్వజ్ఞారుడము (ఛందోగ్రంథము).

బసవయ్య – అంగర : జననము : క్రీ. శ. 1600 సం.కు పూర్వము.

రచనలు : సావిత్రికథ (ఇందలి పద్యములు ప్రబంధ రత్నావళ్యాదులందు ఉదాహృతములు).

బావయకవి – అల్లమరాజు : క్రీ. శ. 1735 సం. ప్రాంతము. వైదిక బ్రాహ్మణుఁడు.

రచన : గౌతమీ మాహాత్మ్యము.

బాలకవి – కొట్ర : "బాలకవి" జననము : క్రీ.శ. 1730–1790 సం.ర మధ్యకాలము. అసలుపేరు : వేంకటేశ్వర్లు. తెలుగాణ్యశాఖకు జెందిన వైదికబ్రాహ్మణులు. పండితవంశీయుఁడు. సమకాలికులు : ఆడిదము సూరకవి, ఏనుఁగు లక్ష్మణకవి, రేకపల్లె భోమప్పకవి మొ.

రచనలు : (1) భల్లాణ చరిత్రము (2) విమలాంగీ పరిణయము: (శృంగార రసప్రబంధము) (3) కొన్ని శతకములు.

బాలభాస్కరకవి – అడిపము : జననము : క్రీ. శ. 1690–1750 సం.ర మధ్యకాలము. ఆర్వేలనియోగి. తండ్రి: చినలచ్చనమంత్రి. తాత నారపామాత్యుఁడు. కొడుకు: సూరకవి. నివాసము: పూసపాటిరేగ–విజయనగరప్రాంతము. సమకాలికులు : పూసపాటి వేంకటపతి మహీపాలుఁడు, వెలగపూడి కృష్ణకవి.

రచనలు : శుద్ధాంధ్ర రామాయణము (అచ్చతెనుఁగు – శ్రీరామ చంద్రునకుకృతి) (2) లక్షణసారము (ఛందశ్శాస్త్రము శ్రీరామాంకితము).

బాలసరస్వతి – ఎలకూచి : "మహామహోపాధ్యాయ" జననము : క్రీ. శ. 1600 – 1700 సం.రముల మధ్యకాలము. నివాసము : పర్తియాలగ్రామము – పూర్వపు నిజామురాష్ట్రము. తండ్రి : కృష్ణ దేవుడు. తాత : భైరవార్యుడు.

రచనలు : (1) రాఘవయాదవ పాండవీయము (త్ర్యర్థికావ్యము) (2) రంగకౌపుది (నాటకము) (3) చంద్రికాపరిణయము (పద్యకావ్యము) (4) భాషావివరణము (లక్షణగ్రంథము) (5) ఆంధ్రచింతామణి వ్యాఖ్యానము (6) మల్లభూపాలీయము మొ. శతాధిక ప్రబంధకర్త.

బుచ్చెన్నశాస్త్రి – ముఖిపాక : జననము : క్రీ. శ. 1760 సం.ము దాదాపు వాడు. ఆరాంధ్రావిడశాఖా బ్రాహ్మణ్యులు. తండ్రి : కోదండరాముడు.

రచన : వేంకటేశ్వరమాహాత్మ్యము.

బుద్ధారెడ్డి – గోన : జననము : క్రీ. శ. 1300 సం. ర ప్రాంతము. తండ్రి : వితలరాజు. కాకతీయ ప్రభువుల సామంతరాజు. హైద్రాబాదు – రాయచూరునకు ప్రభువు.

రచన : రంగనాథరామాయణము (తండ్రికి కృతి నొసగెను).

బ్రహ్మయ్యలింగము – ముదిగొండ : జననము : క్రీ. శ. 1700 సం.ర ప్రాంతము. నివాసము : హైదరాబాదు రాష్ట్రము – మెదకు మండలము.

రచన : (1) శివరహస్యఖండము (తెల్లుగ తత్త్వప్రకాశిని యందురు) (2) మార్కండేయ పురాణము.

భగవత్కవి – సత్యవోలు : క్రీ. శ. 1750 సం.ర ప్రాంతమువాడు. నివాసము : గోదావరిమండలము. తండ్రి : జనార్దనుడు. ఆర్యేల నియోగి. సమకాలికులు : కానాల నరసింహకవి, కస్తూరి రంగకవి

మొ. వారు. (నూఱుశతకములు వ్రాసినట్లు తన గ్రంథమున చెప్పుకొనెనుగాని యవి లభ్యములు కావు).

రచన : రుక్మిణీపరిణయము (నాల్గాశ్వాసముల ప్రబంధము).

భద్రభూపాలుడు : జననం : క్రీ. శ. 1050 సం.రమునకు పూర్వుడు.
రచన : నీతిశాస్త్రముక్తావళి (కాకతీయుల కాలమునాటిది).

భవానీశంకరుడు – ఈదురుపల్లి : క్రీ. శ. 1730 సం. ర ప్రాంతము వాడు. గోదావరీమండలవాసి. తండ్రి : శంకరయ్య. ఆర్వేల నియోగి. సమకాలికులు : నంబిరాజు, చేమకూర వేంకటకవి మొ. వారు.

రచనలు : (1) (ఆంధ్రీకృత) ధర్మఖండము (2) శృంగారమంజరి (పద్యకావ్యము).

భానుకవి : జననము : క్రీ. శ. 1510–1530 సం.ల నడుమ నున్న వాడు. నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : తిప్పనమంత్రి. నివాసము: విజయనగరము. శ్రీకృష్ణదేవరాయల కాలమువాడు.

రచన : పంచతంత్రము (ఆంధ్రీకరణము).

భావనామాత్యుడు – రేటూరి : జననము : క్రీ. శ. 1600 సం. ర ప్రాంతము. నియోగిబ్రాహ్మణుడు. గురువు : శ్రీ అద్దంకి – సింగరాచార్యులుగారు. తండ్రి : రామన. తల్లి : నాంచారమ్మ. తాత : ప్రెగడయామాత్యుడు.
రచన : కామేశ్వరీ చరిత్రము (ద్విపదకావ్యము).

భావనారాయణ – కలిదిండి : జననము : క్రీ. శ. 1550 సం. ర ప్రాంతము. నియోగిబ్రాహ్మణుడు. గురువు : కందాళ – భావనాచార్యుల కుమారుడు శ్రీరంగాచార్యులు. తండ్రి : వేంకటాద్రి. తాత : మంత్రిరాజు. తల్లి : సూరమాంబ. శిష్యులు : రంగన

మంత్రి. తెనాలి – అన్నయ్య. నివాసము: కృష్ణాజిల్లా, కైకలూరు తాలూకా. కలిదిండిగ్రామము. ఇంటిపేరు: అడవివారు. వైష్ణవ మతాభిమాని.

రచనలు: (1) విష్ణుపురాణము (ఈనాల్గాశ్వాసములు శ్రీ జగన్నాథ స్వామికి అంకితము. (2) పురుషోత్తమఖండము (ఆంధ్రీకరించెను).

భావనారాయణ – జయంతి: 19 వ శతాబ్దముగా కానోపును.

రచన: కళావతీవిజయము మొ. గలవు.

భాస్కరకవి – శ్రీపతి: 17 వ శతాబ్దముగా కానోపును.

రచన: చిత్రశతకము (బౌద్ధమత పక్షపాతమందు కానవచ్చును).

భాస్కరపంతులు: క్రీ. శ. 15 వ శతాబ్దాంతమువాఁడు. వైదిక బ్రాహ్మణుఁడు. పెనుగొండ, కొండవీడు, రాజమహేంద్రవరము సమీపమున నివసించియున్న వైశ్యులకు గురువై వారికిఁ గొన్ని కట్టుబాట్లుచేసి 102 గోత్రములవారిని ఆ కట్టుబాట్లకు లోబఱచి వారికి పురోహితుఁడాయెను.

రచన: కన్యకాపురాణము (విష్ణువర్ధనుని కాలమునాటి వైశ్యుల గాథ).

భాస్కరమంత్రి: జననము: క్రీ. శ. 1180–1220 సం. ల.ప్రాంతము వాఁడు. ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు. కుమారుఁడు: కొమ్మనామాత్యుఁడు. మనుమఁడు: "ఉభయకవిమిత్ర" తిక్కనసోమయాజి. గుంటూరు విభుఁడు.

రచన: బాలాయోధ్యారణ్య కాండలు (భాస్కరరామాయణము లోనిది).

భాస్కరాచార్యులు: జననము: క్రీ. శ. 1470–1580 సం.ల ప్రాంతము. తండ్రి: బొల్లనార్యుఁడు. నివాసము: పెనుగొండ – గోదావరిజిల్లా.

రచన: వైశ్యపురాణము (ఎనిమిదాశ్వాసముల పద్యకావ్యము – వైశ్యుల కంకితము).

భీమకవి – వేములవాడ : క్రీ. శ. 1400 సం.ర ప్రాంతమువాడు. నివాసము : వేములవాడ–ద్రాక్షారామసమీపము – గోదావరిమండలము. ఇతడు ద్రాక్షారామ భీమేశ్వరుని వరప్రసాదుడు. ఇతని చాటువులు మిక్కిలి ప్రసిద్ధములు. తిట్టుకవి, ఉద్దండకవి, కవిరాక్షసుడు అని ప్రజలవాడుక.

రచనలు : (1) కవిజనాశ్రయము (అలంకారశాస్త్రము) (2) భీమకవి రగడ (3) కర్ణాటబసవపురాణము (4) హరవిలాసము (5) రాఘవపాండవీయము (6) నృసింహపురాణము (7) శతకంధరరామాయణము (8) సుమతిశతకము అను గ్రంథములు వ్రాసెనను ప్రతీతి కలదు.

భైరవికవి : క్రీ. శ. 1450 సం.ర ప్రాంతీయుడు. నియోగి. తండ్రి : గౌరన.

రచనలు : (1) శ్రీరంగమాహాత్మ్యము. (చాగయ మంత్రికుమారుడైన రాఘవమంత్రికి కృతి యివ్వబడెను.) (2) రత్నశాస్త్రము (నవరత్నపరీక్ష. అగస్త్యుని మూలమునకు తెనిగింపు) (3) కవిగజాంకుశము (పద్యకావ్యము).

మంచెన : జననము : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతము. నివాసము : రాజమహేంద్రవరము – గోదావరిజిల్లా. సమకాలికులు : బద్దెన, మారన, అధర్వణాచార్యులు మొ. వారు.

రచన : కేయూరబాహుచరిత్రము (నాల్గాశ్వాసముల ప్రబంధము). (నండూరి గూడనామాత్యుడను వెలనాటి చోళరాజు మంత్రికి అంకితము).

మడివ్యాలయ్య – మఠం : జననము : దాదాపు 120 సంవత్సరములకు పూర్వము. కర్ణాటాంధ్రభాషలలో సమర్థుడు. నివాసము : హైద్రాబాదు రాష్ట్రము – నిజామాబాదుజిల్లా – బోర్లెం గ్రామము.

రచన : శారదా రామాయణము.

మనుమంచభట్టు : జననము : క్రీ. శ. 14 వ శతాబ్దాంతమువాఁడు. వైదికబ్రాహ్మణుఁడు. తండ్రి : భైరవాచార్యుఁడు.

రచన : హాయలక్షణసారము (ఈ గ్రంథమును కుమారకంప భూపాలునకు అంకితము (శాపహోత్రుని అశ్వశాస్త్రమునకు తెనుఁగుసేత.)

మన్నారయ్య : క్రీ. శ. 1730 సం.ర ప్రాంతమువాఁడు. వైష్ణవ బ్రాహ్మణుఁడు, తండ్రి : వేంకటాచార్యుఁడు, తాత : అప్పయాచార్యుఁడు.

రచన : రసమంజరి (భానుదత్తుని మూలమునకు-ఆంధ్రీకరణము).

మల్లన - తరిగొప్పుల : జననము : క్రీ. శ. 1600 సం.ర ప్రాంతము. నియోగి. వేంకటపతిరాయల కాలమువాఁడు. గురువు : దత్తాత్రేయ యోగీంద్రుఁడు. సమకాలికులు : శంకరకవి, కంచి వీరభద్ర కవి మొ. వారు.

రచన : చంద్రభానుచరిత్రము (ఐదాశ్వాసముల ప్రబంధము).

మల్లన-పావులూరి : జననము : క్రీ. శ. 11 వ శతాబ్దము. నియోగి. తండ్రి : శివన్న. తల్లి : గౌరమ్మ. నివాసము : గోదావరి మండలము - నవఖండవాడవాసి.

రచన : (1) గణితశాస్త్రము (మహావీరాచార్యుల సంస్కృత గణితమునకు ఆంధ్రీకరణము) (2) భద్రాది రామశతకము (గణితశాస్త్రము వ్రాసిన మల్లనకంటె, శతకమువ్రాసిన మల్లన భిన్నుఁడని తెలియుచున్నది. వివరము పరిశీలింపఁదగును).

మల్లన-మలయమారుతం :

రచన : కూర్మపురాణము (ఇందలి పద్యములు అప్పకవీయాది లక్షణ గ్రంథములందు చేర్చఁబడినవి).

మల్లన – మాదయగారి : జననము : క్రీ. శ. 1517–1526 సం.ర మధ్య కాలము. తండ్రి : మాదయ. గురువు: అఘోరశివగురువు. శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన కవులలో నొకడు. నివాసము : కొండవీడు.

రచన : (1) రాజశేఖర చరిత్రము (మూడాశ్వాసముల ప్రబంధము) (2) రుక్మాంగదచరిత్ర (షట్యాశ్వాసము).

మల్లనయోగి – నివాసం : కళింగరాజ్యము – పర్లాకిమిడి. వేమనను బోలిన వేదాంతి. విశ్వకర్మకులజులు. తాను చనిపోయినపిమ్మట పరాకిమిడి జమీందారు నింట పుట్టెదనని చెప్పి నిదర్శనములు చెప్పెనట.

రచన : మల్లన యోగిశతకము (ఇంకను పెక్కులు గలవు).

మల్లయ్య – చదలవాడ : జననము : క్రీ. శ. 16 వ శతాబ్దాంతము. సమకాలికులు : రుద్రయ్య, శంకరకవి.

రచన : విప్రనారాయణ చరిత్రము.

మల్లయ్య – నండూరి : జననము : క్రీ. శ. 1600 సం॥కు పూర్వము

రచన : హరిదత్తోపాఖ్యానము (ఇందలి వర్ణనలు ప్రబంధ రత్నావళియం దుదాహృతములు).

మల్లయ – నంది : జననం : క్రీ. శ. 1600 సం॥కు పూర్వము.

రచన : (1) మదన సేనము (2) మత్స్యపురాణము.

మల్లయ – నందికాయల : జననము : క్రీ. శ. 1600 సం॥కు పూర్వము.

రచన : రేవతీ పరిణయము. (ఇందలి వర్ణనలు ప్రబంధరత్నావళిలో గలవు).

మల్లారెడ్డి – కామినేని: జననము : క్రీ. శ. 1550–1600 సం॥ర ప్రాంతము. నివాసము : హైదరాబాదు. మెదకుజిల్లా – బిక్కనూరు గ్రామము. బిక్కనూరు ప్రభువు. తండ్రి : కాచారాజు.

రచనలు : (1) పద్మపురాణము (2) శివభక్తోత్తర ఖండము (3) షట్చక్రవర్తి చరిత్రము (ఎనిమిదాశ్వాసములు).

మల్లారెడ్డి – దేశాయి : జననము : క్రీ. శ. 1600 సంవత్సరప్రాంతము. తండ్రి : రంగారెడ్డి. తాత : పర్వతరెడ్డి.

రచన : గంగాపుర మాహాత్మ్యము.

మల్లికార్జున పండితుఁడు : జననము : క్రీ. శ. 1150 సంవత్సరప్రాంతము. శైవమును స్వైదికముగ సంస్కరించినవాఁడు. తండ్రి : భీమన. తల్లి : గౌరాంబ. నివాసము : ద్రాక్షారామము – గోదావరి మండలం.

రచనలు : (1) శంకర, ఆనంద, బసవగీతములు (2) హరలీల (3) మహిమ్నస్తవము (4) మహిణము (5) అనామయము (6) హాలాయుధము (7)రుద్రమహిమ (8)పంచగద్యలు (9) సంసార మాయాస్తవము (10) దక్షాధ్వరము (11) న్యాసాష్టకము (12) గణాడంబరము (13) శారభము (14) శంకర, ఆనంద, నివాళి, వాలేసు, గొబ్బిపదములు, వెన్నెల, సంజవర్ణన, గణ వర్ణనపదములు (15) బాణగద్య (16) అక్షరగద్య (17) వర్ణాడంబరము (18) నీలకంఠ మయూరస్తవములు (19) శివతత్వ సారము (20) రుద్రసహస్రనామములు (21) భృంగిస్తవము (22) గీతసూక్తములు (23) దీపకళిక (24) మానిదండకము (25) మలయ రాజీయము (26) ముక్తకములు మొ॥

మల్లికారున పండితుఁడు – మల్లంపల్లి : జననము : క్రీ.శ. 1800సంవత్సర ప్రాంతము.

రచన లు :(1) అగస్త్యేశ్వరశతకము (2) దేవీశ్యామలాంబా శతకము మొ.

మల్లికార్జునభట్టు – శాకవల్లి : జననం : క్రీ. శ. 1280–1330 వఱకు వాఁడు. వైదికబ్రాహ్మణుఁడు. నివాసము : గుంటూరుమండలము– పలనాటిసీమ. తండ్రి : హుళక్కి– భాస్కరుఁడు.

రచన : భాస్కరరామాయణము–బాల, కిష్కింధా, సుందరకాండలు. (అయ్యలార్యుడు, కుమార రుద్రదేవుడు కూడా వ్రాసిరి. కాని ఈతడు మాత్రము శివునకు అంకితము ఇచ్చెను).

మల్లభట్టు – పుటసాసి : జననము : క్రీ. శ. 1500–1600 సం॥ర ప్రాంతము.

రచన : జలపాని మాహాత్మ్యము (ప్రబంధ రత్నావళ్యాదులందు సంగృహీతములు).

మాచనామాత్యుడు : జననం : క్రీ. శ. 1750 సం.ర ప్రాంతము. తండ్రి : భైరవామాత్యుడు.

రచన : బ్రహ్మాండవచనము.

మాడయకవి : జననము : క్రీ. శ. 15 వ శతాబ్దితుదిని, 16 వ శతాబ్దారంభము. నియోగి. తండ్రి: సర్వయామాత్యుడు.రాయలకాలము.

రచనలు : (1) మైరావణచరిత్ర (అబ్బయామాత్యుని పుత్త్రుడు. గోపమంత్రి కంకితము) (2) దేవేంద్రవిజయము (ఎఱ్ఱనమంత్రి కంకితము).

మాతృభూతకవి : జననము : క్రీ. శ. 1788–89 సం. ల కాలము. తంజావూరు ప్రభువు అమరసింహుని కాలమువాడు. తండ్రి : రంగయార్యుడు.

రచన : పారిజాతాపహరణము (నాటకము – అమరసింహ ప్రభువు మంత్రి శివరాయనికి అంకితము).

మాధవమంత్రి : క్రీ. శ. 19 వ శతాబ్దము కావచ్చును. నియోగి. గోదావరిమండలవాసి. తండ్రి : గిరిమనమంత్రి. గురువు : కిళాంబి వేంకటాచార్యుడు.

రచన : భగవద్గీతలు (నాల్గాశ్వాసముల పద్యకావ్యము).

మాధవరాయకవి – దేచర్ల : క్రీ. శ. 1740 సం.ర ప్రాంతము. పద్మనాయక కులజుఁడు. తండ్రి : సురభిమల్ల భూపాలుఁడు.
రచన : చంద్రికాపరిణయము (ఆఱాశ్వాసముల ప్రబంధము).

మాధవరాయలు – సురభి : జననము : క్రీ. శ. 16 వ శతాబ్దితుదిని. 17వ శతాబ్దారంభము. తండ్రి : సురభి – మల్లభూపాలుఁడు. సింగ భూపాలునివంశమువాఁడు. విద్వత్కవి. కుమారుఁడు: నరసింగరావు.
రచన : చంద్రికా పరిణయము (మదనగోపాలస్వామికంకితము).

మాధవుఁడు – పుణిదవు : క్రీ. శ. 1600 సం.కు పూర్వము.
రచన : ప్రద్యుమ్న విజయము (ప్రబంధము).

మాయనకవి – కైప : జననము : క్రీ. శ. 150 ఏండ్లకు పూర్వము. తల్లి : కామాక్షి. తండ్రి : మహాదేవశాస్త్రి.
రచన : ఉషాకల్యాణము (ఐదాశ్వాసములు).

మారన : "ఉభయకవిమిత్రుఁడు." జననము : క్రీ. శ. 1250–1350 మధ్యకాలము. గురువు : తిక్కనసోమయాజి. తిక్కనామాత్య పుత్త్రుఁడు. సమకాలికులు : బద్దెన, కేతన, రంగనాథుఁడు, ప్రతాపరుద్రుఁడు మొ. వారు.
రచన : మార్కండేయపురాణము సంస్కృతమున కాంధ్రీకృతము. (ప్రతాపరుద్రుని సేనానాయకుఁడైన గన్నయమంత్రికి కృతిగ నిచ్చెను. మనుచరిత్ర, వారిశ్చంద్రోపాఖ్యానము, బహుళాశ్వ చరిత్రమునకును పైపురాణమే మూలాధారము).

మారయకవి : క్రీ. శ. 18 వ శతాబ్దమువాఁడు కావచ్చును. నియోగి. తండ్రి : సర్వయ్య. నారనగారి సూరన్న ఈతని సమకాలీకుఁడు.
రచన : మైరావణ చరిత్రము.

మారవికవి : రచన : భాస్కరశతకము.

ముత్తరాజు – నెల్లూరి : జననము : క్రీ. శ. 1600 సం.ర ప్రాంతము.
రచన : పద్మావతీ కల్యాణము (ప్రబంధము).

ముద్దయకవి : కాలము తెలియలేదు. నివాసము : మంథెన – నిజాము రాష్ట్రము. విద్వత్కవి.
రచన : మంథెన రామాయణము (యక్షగానము).

ముద్దరాజు – రెడ్డిపల్లె : జననము : క్రీ. శ. 1600 సం.లకు పూర్వము.
రచన : అష్టమహిషీకల్యాణము (ఇందలి వర్ణనలు ప్రబంధ రత్నావళ్యాదులందు స్వీకృతములు).

ముద్దుపళని : క్రీ. శ. 1760 సం.ర ప్రాంతము. తంజావూరు నందుగల వేశ్యాంగన. తల్లి : ముత్యాలు. తంజావూరు ప్రభువు ప్రతాపసింహుని యుంపుడుకత్తె.
రచన : రాధికాసాంత్వనము (నాల్గాశ్వాసముల ప్రబంధము.)

ముద్దురంగచొక్కనాథుడు : జననము : క్రీ. శ. 18 వ శతాబ్దము. తండ్రి : మధురాపాలకుడు. విజయరంగ చొక్కనాథుడు. శ్రీరంగనాథుని భక్తుడు.
రచన : శ్రీరంగ మాహాత్మ్యము.

ముమ్మయబైతరాజు : జననము : క్రీ. శ. 1600 సం.లకు పూర్వుడు.
రచన : విష్ణుకథానిధానము (ప్రబంధము).

ముమ్మడి తిమ్మభూపతి – సుగుటూరి : జననము : క్రీ. శ. 1614–1630 సం. వాడు. ఆంధ్రగీర్వాణ, కన్నడభాషలలో విద్వత్కవి. మైసూరు సామంతరాజులలోనివాడు.
రచనలు : సంస్కృతములో : (1) శివదర్పణము (2) రసికమనోరంజనము (3) కౌముదీవ్యాఖ్య-కన్నడములో: (4) శంకరసంహిత (యక్షగానములు) తెలుగున : (5) రాజేంద్రచోళచరిత్ర (6) కుమారార్జునీయము (7) సౌందరేశచరిత్రము మొ.

మూర్తి – కాకమాని : జననము : క్రీ. శ. 1670 సం.ర ప్రాంతము. వైదికుడు. తండ్రి : రామలింగభట్టు. కామానిగ్రామము.చంద్రగిరి సమీపము.

రచనలు : (1) పాంచాలీపరిణయము (రంగస్వామికి అంకితము చేసెను.) (2) రాజవాహనవిజయము (శ్రీవేంకటేశ్వరస్వామికి అంకితము).

మృత్యుంజయుఁడు – క్రొత్తలంక : జననము : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతము. నివాసము : కొమరగిరి గ్రామము – గోదావరిజిల్లా. వైశ్యుడు. తండ్రి : విశ్వనాథుడు. సమకాలికులు : సింగయ్య, కృష్ణకవి, వీణెము లక్ష్మీపతి మొ.

రచన (1) బృహన్నారదీయము (2) ధర్మాత్మజా పరిణయము (3) నిరోష్ఠ్యనలచరిత్ర.

మొల్ల – ఆతుకూరి : రాయలకాలము. ఈమె తండ్రి : కేసనశెట్టి. ఆతుకూరి నివాసము – నెల్లూరుజిల్లా – గోపవరము. అసలుపేరు : మల్లి (అందురు), ప్రసిద్ధురాలు.

రచన : రామాయణము (పద్యకావ్యము).

మోహనాంగి : జననము : క్రీ. శ. 16 వ శతాబ్ద మధ్యభాగము. తండ్రి : శ్రీకృష్ణదేవరాయలు. భర్త : రామరాయలు. సంస్కృ. తాంధ్రములలో గొప్పకవయిత్రి.

రచన : మరీచీపరిణయము (ఐదాశ్వాసములు).

యల్లకవి–చింతలపూడి : "రాధామాధవకవి" క్రీ. శ. 1520–1540సం. మధ్యజీవించియున్న కవి.

రచనలు : (1) రాధామాధవము (పద్యకావ్యము) (2) తారక బ్రహ్మ రాజీయము (వేదాంతము).

యాదవామాత్యకవి : క్రీ. శ. 1600 సం. ప్రాంతము. నివాసము : గోదావరిమండలము. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : బాపన.

రచన : (1) చంద్రహాసవిలాసము (ప్రబంధము) (2) యాదవామాత్యచ్ఛందము (3) రసమంజరి (4) రఘునాదయలక్షణము మొ.

యోగానందావధూత : జననం : క్రీ. శ. 16 వ శతాబ్ద ఉత్తరభాగము. గురువు : చింతల లింగావధానులు.

రచనలు : (1) ఆత్మైక్యబోధము (2) గురుశిష్యసంవాదము.

యోగానందుఁడు - ఉన్నవ : జననము : క్రీ. శ. 1750 సం. ప్రాంతము. ఆర్వేలనియోగి. నివాసము : ఉన్నవ - గుంటూరుమండలము.

రచనలు : (1) రాజగోపాలశతకము (2) పద్మినీపరిణయము మొ.

రంగకవి - కస్తూరి : క్రీ. శ. 1736 - 1767 సం. మధ్య జీవించియున్న కవి. తల్లి : కామాక్షమ్మ. తండ్రి : వేంకటకృష్ణయ్య. తంజావూరు సంస్థానాస్థానకవి. సమకాలికులు : పావులూరి మల్లన, అడిదము సూరకవి మొ.

రచనలు : (1) ఆనందరంగరాట్ఛందము (2) కృష్ణారునసంవాదము (3) సాంబనిఘంటువు మొ.

రంగన - చక్రపాణి : వైష్ణవుఁడయ్యు అభిమానముచే శైవమును స్వీకరించినవాఁడు.

రచనలు : (1) శివభక్తిదీపిక (2) నయనరగడ.

రంగనాథుఁడు : క్రీ. శ. 1200-1276 సం. ర మధ్యజీవించిన కవి. క్షత్రియుఁడు. కోన బుద్ధారెడ్డి ఆస్థానకవి. హృద్యమైన కవిత చెప్పువాఁడు. సమకాలికులు : కేతన, బద్దెన, మారన, అధర్వణాచార్యులు మున్నగువారు. రంగనాథరామాయణమును బుద్ధారెడ్డి వ్రాసినట్లు కొన్ని రుజువులు కలవు.

రచనలు : (1) రంగనాథరామాయణము (ద్విపద కావ్యము), (2) మిత్రవిందా పరిణయము (ప్రబంధము), (3) శారదా మకుటము, (4) భృవచరిత్రము, (5) శారదా తిలకము, (6) శేషధర్మములు.

రంగప్ప - బంగారు : జననము : క్రీ. శ. 1770 సం॥ర. ప్రాంతము. నివాసము : పిల్లలమర్రి - హైదరాబాదు రాష్ట్రము.

రచన : శేతాళచరిత్ర (అన్నసముద్రము చిన్నవీరయ్య విరచితము నకు తెనిగించెను).

రంగప్పరాజు-రామరాజు : క్రీ. శ. 1560 సం॥ర ప్రాంతమువాఁడు. తుళ్తీయకులము. విజయనగరరాజుల ఆస్థానకవి. వైష్ణవకవి. తిరుమల శ్రీనివాసాచార్యుల శిష్యుఁడు. సమకాలికులు : అయ్యలరాజు రామభద్రుఁడు, కోనేరుకవి, అద్దంకి గంగాధరకవి మొదలగువారు.

రచనలు : సాంబోపాఖ్యానము (ఈ ప్రబంధము శ్రీ రంగనాయ కునకు కృతియివ్వబడెను).

రంగయ్య - అనమసూర్తి : క్రీ. శ. 1770 సం॥ర ప్రాంతమువాఁడు. నందవరీక నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : తిమ్మయ్య. సమ కాలికులు : తామరపల్లి తిమ్మయ్య, పోచన, వాసుదేవయోగి మొదలగువారు.

రచన : యాదవగిరి మాహాత్మ్యము (5 ఆశ్వాసముల పద్య కావ్యము. రావూరి వేంకటామాత్యునకు అంకితము చేయ బడెను.

రంగరాజు - రెంటూరి : క్రీ. శ. 1600 సం॥ర ప్రాంతమువాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : చినగంగన.

రచన : భానుమతీ పరిణయము (4 ఆశ్వాసముల ప్రబంధము. వైగ్రంథము వేంకటగిరి ప్రభువగు వెలుగోటి రామభూపాలున కంకితముచేసెను).

రంగాజమ్మ : జననవివరాలు తెలియలేదు.

రచన : మన్నారుదాసవిలాసము (యక్షగాననాటకము).

రఘునాథభూపాలుడు : జననం: క్రీ.శ. 1660 ప్రాంతము. తంజావూరు ప్రభువు. తండ్రి: అచ్యుతరాజు. తాత : చెవ్వరాజు. చేమకూర వేంకటకవి వ్రాసిన సారంగధర చరిత్రమును, విజయవిలాసమును కృతి గొన్నవాడు. సమకాలికుడు: కవిచౌడప్ప మొ. "విద్వత్తోష్ణకుడు". సంగీతసాహిత్యములలో విద్వాంసుడు.

రచన : (1) వాల్మీకి చరిత్రము, (2) రామాయణము (3) భారతసారము, (4) నలచరిత్రము, (5) జానకీపరిణయము, (6) పారిజాతాపహరణము, (7) అచ్యుతాభ్యుదయము, (8) సంగీతసుధ మొ.

రమణకవి-దివి : జననం : క్రీ. శ. 1650 సం. ప్రాంతము. నివాసము: కృష్ణామండలము. అమరావతీ సంస్థానాధీశ్వరుల యాశ్రితుడు. సమకాలికులు : కాకునూరి అప్పకవి, గాడిచెర్ల శ్రీనివాసకవి మొ.

రచన : శృంగారదామము (మంగళగిరినృసింహస్వామికి అంకితము).

రమణకవి - చిత్రకవి : జననం : క్రీ. శ. 1650 సం. ప్రాంతము.

రచనలు : (1) విద్వత్కవికర్ణరసాయన సకలవర్ణనాపూర్ణ రామాయణము (2) అభిమన్యువిలాసము (3) కుమారగురు విలాసము (4) నీలకంఠచ్ఛందము (5) సాంబవిలాసము మొ.

రమణప్పకవి - పత్రి : "ఉభయభాషాభూషణ" జననం : క్రీ. శ. 1800 సం. ప్రాంతము. మాధ్వమతస్థుడు. తండ్రి: శ్రీనివాసరావు. జన్మస్థానము : సాతులూరు - నరసారావుపేట తాలూకా.

రచనలు : (1) విష్ణు సర్వోత్తమ శతకము (2) వేంకటరమణ శతకము (కందపద్యములు) మొ.

రాచమల్లకవులు : జననము : క్రీ. శ. 1520 సం. ప్రాంతము.

రచనలు : (1) శృంగార షష్ఠము (2) కవుల షష్ఠము (షష్ఠస్కంధము.) తిమ్మాధీశుని కుమారుఁడు తిమ్మప్రభునకంకితము.

రాచవేటికవి : జననము : క్రీ. శ. 1800 సం.ర పూర్వముఁవాఁడు.

రచన. గణికాగుణ ప్రకర్తన తారావళి.

రాచిరాజు-పూసపాటి : జననము : క్రీ. శ. 1556 సం.ర ప్రాంతము. ఋత్రియుఁడు. తండ్రి : తమ్మిరాజు. తల్లి : అన్నమాంబిక.

రచన : ఋత్రియవృత్తాంతము (56 చరణముల సీసమాలికతో).

రాజకవి – తురగా, బాలసరస్వతి – అయ్యంకి : వీరిజననము : క్రీ. శ. 16 వ శతాబ్ద ప్రాంతము. జంటకవులు. గోలొండనవాబు మహమ్మద్ కుతుబ్ షాకాలమువారు. వీరు దున్నా, దక్షిణామూర్తి భక్తులు.

రచన : స్కాందపురాణములోని – నాగరఖండము (ధవళేశ్వరపు – మార్కండేయుఁడు (విశ్వకర్మ కులస్థుఁడు) కృతినొసఁగెను).

రాజలింగకవి : జననం : క్రీ. శ. 1630 సం. ప్రాంతము. నివాసము : కొఱపుట్ల. తండ్రి : సర్వేశ్వరారాధ్యుఁడు. వీరశైవుఁడు. సమకాలికులు : చేమకూర వేంకటకవి, చిత్రకవి, రమణకవి మొ.

రచన : కూర్మపురాణము (శ్రీశైల మల్లికార్జున కంకితము).

రామకవి – తురగా : జననము : క్రీ. శ. 1590 సం. ప్రాంతము. ఆర్వేలనియోగిబ్రాహ్మణుఁడు. గోలకొండనవాబు కుతుబుషాహి కాలమువాఁడు. నివాసము : గోదావరీమండలము.

రచన: నాగరఖండము (5 ఆశ్వాసముల పద్యకావ్యము. అయ్యంకి బాలసరస్వతి యనుకవిసహాయమున ప్రాసెనట).

రామకవి – లింగమగుంట : జననము : క్రీ. శ. 1620 సం. ప్రాంతము. తల్లి : తిమ్మాంబ. తండ్రి : లక్ష్మయ్య. తమ్ముఁడు : తిమ్మకవి.

యాజ్ఞవల్క్య నియోగి బ్రాహ్మణుడు. సమకాలికులు : చిత్రకవి అనంతకవి, పూసపాటి తమ్మభూపాలుడు మొ.

రచనలు : (1) చతుర్వాటికా మాహాత్మ్యము (స్థలపురాణము) (2) మత్స్యపురాణము (3) వామనపురాణము మొ.

రామకృష్ణకవి – అల్లమరాజు : జననము: క్రీ.శ. 18వ శతాబ్దము చివర భాగము. తండ్రి : రంగధామార్యుడు. తాత : ఎల్లనార్యుడు. నివాసము : గోదావరిజిల్లా పిఠాపురము : చేబ్రోలు భీమేశ్వర స్వామి భక్తుడు.

రచనలు : (1) అచ్చతెనుగు భాగవతము (2) ఆధ్యాత్మరామాయణము (3) శంతను విలాసము (4) ఆంధ్రశబ్ద చింతామణి (5) కవి చకోర చంద్రోదయము (ద్రాక్షారామ భీమేశ్వరస్వామికి అంకితము) (6) వైనతేయ విజయము (7) గౌతమీ మాహాత్మ్యము (8) సత్యభామా విలాసము (9) ద్రౌపదీపరిణయము (10) హనుమదాఖ్యానము (11) సుభద్రాపరిణయము (12) కవిజన మనోరంజనము (13) మదాలసా పరిణయము.

రామకృష్ణుడు – తెనాలి : చూ. రామలింగకవి.

రామభద్రకవి : జననము : క్రీ. శ. 1800 సంవత్సరములకు పూర్వము.

రచన : జానకీపతి శతకము (దీనిని రామదాసు వ్రాసెనని కొంద ఱందురు).

రామభద్రకవి – తెనాలి : జననం : 1575 సం. ప్రాంతము. ప్రథమశాఖ నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : అభినవరామకృష్ణకవి. తాత : శ్రీగిరి కవి. తల్లి : తిమ్మాంబ.

రచన : ఇందుమతీ పరిణయము (పాలచూరి కృష్ణభూపాలునకంకితము).

రామభద్రకవి – దేవగుప్తాపు : జననము : క్రీ. శ. 1790 సంప్రాంతము. నివాసము : దేవగుప్తము – అమలాపుర ప్రాంతము.

గోదావరిమండలము. ఆశ్వలాయనసగోత్రుడు. తాత : లింగకవి. తండ్రి : భాస్కరమంత్రి. మొగల్తూరు సంస్థానకవుల వంశపరంపరలోని కవి.

రచన : మహాదేవ శతకము (భవానీధవ శతకము).

రామభద్రకవి – శ్రీపతి : మధురాపాలకుఁడగు విజయరంగ చొక్కనాథుని కాలమువాఁడు. తండ్రి : సూరయ్య. తల్లి : గిరియమ్మ. మీనాక్షీసుందరేశ్వరుల భక్తుఁడు.

రచన : హాలాస్యమాహాత్మ్యము (వచన కావ్యము).

రామభద్రుఁడు – అయ్యలరాజు : జననము : క్రీ. శ. 1530–1570 సం॥ మధ్యనున్నవాఁడు. నివాసము : ఒంటిమిట్ట – కడపమండలము. ఆశ్వలాయనసగోత్రుడు. తండ్రి : అక్కయామాత్యుఁడు. శ్రీకృష్ణదేవరాయల యాస్థానకవులలో నొకఁడు. యతిప్రాసములందు సాధుశకటరేఫల భేదమును పాటింపనివాఁడు. సమకాలికులు : పింగళి సూరన్న, రామరాజభూషణుఁడు మొ॥

రచనలు : (1) ఆంధ్రీకృత సకల కథాసారసంగ్రహము (2) వీరరాఘవ శతకము (3) రామాభ్యుదయము మొ॥

రామభద్రుఁడు – ముద్దరాజు : జననము : క్రీ. శ. 1590 సం॥ ప్రాంతము. తండ్రి : గణపయ్య.

రచనలు: (1) కవిలోక సంజీవని (లక్షణ గ్రంథము) (2) రాఘవ పాండవీయవ్యాఖ్య (3) కవి కంఠాభరణము మొ॥

రామప్ప : 'గేయరచనాచతుర' జీవితము : క్రీ. శ. 16 వ శతాబ్దము. శ్రీకృష్ణదేవరాయల యాశ్రితుఁడు. తానై పెక్కు గేయములు వ్రాసి వానికి స్వరములుకట్టిన ప్రసిద్ధగేయకవి.

రచనలు : యక్షగానములు (పెన్నెలపదములు, తుమ్మెద పదములు, గొబ్బిపాటలు, కోవెలపదములు మొ॥)

రామమూర్తి – పరశురామపంతుల : జననము : క్రీ. శ. 1790 సం॥ ప్రాంతము. ఆర్వేలనియోగి. తండ్రి : లింగమూర్తి. సమకాలికులు : రామనామాత్యుడు, పోచిరాజు వీరన్న.

రచనలు : (1) శుకచరిత్రము (5 ఆశ్వాసముల ప్రబంధము) (2) పరశురామ శతకము (3) మనోహర శతకము (4) ఈదుల వాయి రామస్వామి శతకము మొ॥

రామనామాత్యుడు : జననం : క్రీ. శ. 1790 సం॥ ప్రాంతము. ఆర్వేల నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : తిమ్మన్న. సమకాలికులు : పరశురామపంతుల రామమూర్తి, పోచిరాజు వీరన్న మొ.

రచన : కృష్ణార్జున సంవాదము (గయోపాఖ్యానము).

రామయమంత్రి – ధరణీదేవుల : జననము : క్రీ. శ. 1780 సం॥ ప్రాంతము. నివాసము : నెల్లూరుమండలము. తల్లి : ఫణియమ్మ. తండ్రి : నాగయామాత్యుడు. సమకాలికులు : పుష్పగిరి తిమ్మన్న, కంకటి పాపరాజు మొ.

రచన : దశావతార చరిత్రము (మగదల కృష్ణమూర్తికి అంకితము).

రామయామాత్యుడు : జననం : క్రీ. శ. 16 వ శతాబ్దము మధ్య కాలము. అళియ రామరాయల ఆశ్రితుడు. కొండవీటి దుర్గాధీశుడు.

రచన : స్వరమేల కలానిధి (సంగీత శాస్త్రము).

రామయోగి కవి – నడిమింటి : జననం : క్రీ. శ. 1770 – 1840 సం॥ మధ్య జీవించియున్న కవి. వేగినాటి వైదిక బ్రాహ్మణుడు. నివాసము : క్రొత్తలంక – తూర్పుగోదావరిజిలా. తాత : ఈశ్వరప్ప శాస్త్రి. తండ్రి : లక్ష్మీ నరసింహశాస్త్రి. శ్రీ నారాయణ గజపతి మహారాజుగారి ఆస్థానకవి. ఆయనభార్య కొండమాంబా మహారాణికి సంస్కృత విద్యాగురువు.

రచనలు : (1) భళ్లాణ దండకము (2) బాణాసురయుద్ధము మొ.

రామయ్య – ఆంధ్రకవి : జననము : క్రీ. శ. 1600 సం॥ పూర్వము.

రచన : విష్ణుకాంచీ మాహాత్మ్యము (ఇందలి వర్ణనలు ప్రబంధ రత్నావళ్యాదులందు ఉదాహృతములు).

రామయ్య – కటికినేని : జననము : క్రీ. శ. 1750 సం॥ ప్రాంతము. కమ్మనాయక కులస్థుఁడు. తల్లి : బుచ్చమ్మ. తండ్రి : సూరన్న. సమకాలికులు : గణపవరపు వేంకట కవి. మల్లంపల్లి నాగభూషణ కవి మొ.

రచన : (1) కువలయానంద ప్రకాశము (సంస్కృత అలంకార శాస్త్రమునకు తెనుఁగుసేత).

రామయ్య – వాసిరాజు : జననము : క్రీ. శ. 16 వ శతాబ్ది పూర్వ భాగము.

రచన : (1) బృహన్నారదీయము (2) విష్ణుకాంచీ మాహాత్మ్యము (ఇతఁడే ఆంధ్రకవి రామయ్య యని కొందఱి యభిప్రాయము).

రామరాజ భూషణుఁడు (భట్టుమూర్తి) : జననము : క్రీ. శ. 1560 సం॥ ప్రాంతము. నివాసము : బట్టుపల్లె – బళ్లారిమండలము. రామరాజు యొక్క– ఆస్థానకవి యగుట భట్టుమూర్తికి రామరాజ భూషణుఁడను పేరు కలిగెను.

రచనలు : (1) వసుచరిత్ర (శ్లేషపద్య కావ్యము – ఈ ప్రబంధమును తిరుమల దేవరాయనికి అంకితము చేసెను). (2) హరిశ్చంద్ర నలోపాఖ్యానము (ద్వ్యర్థి కావ్యము – ఈ కావ్యమును శ్రీరామునకు అంకితము చేసెను). (3) నరస భూపాలీయము (కావ్యనాటకాలంకార లక్షణము – ఏ గ్రంథమును నరసరాజునకు కృతియిచ్చెను).

రామరాజు – ఎలుకుర్తి : జననము : క్రీ. శ. 1600 సం॥ రమునకు పూర్వము.

రచన : రామలింగ శతకము (ఇండిలి పద్యములు ప్రబంధ రత్నావళ్యాదులం దుదాహృతములు).

రామలింగకవి-గద్దె : జన్మస్థానము : సిద్ధాంతము-తణుకు తాలూకా. నివాసము : బొండాడ-భీమవరము తాలూకా. తల్లి : పంచాక్షరి. తండ్రి: నాగయ్య. (కృష్ణామండలమందలి ఎర్నగూడెము తాలూకాలోని కోవూరున వెలసియున్న చోడేశ్వరునకు అంకితముగా నొక శతకము వ్రాసెను).

రచన : చోడలింగ శతకము (పరవాదిగజాంకుశము - సమస్త దేవతాకృతమైన శివస్తోత్రము).

రామలింగకవి - తెనాలి : జననం : క్రీ. శ. 1525-1560 సం॥ మధ్య జీవించియున్న కవి. రామలింగయ్య, రామకృష్ణుడు నామాంతరములు. నివాసము : తెనాలి-గుంటూరు జిల్లా. యాజ్ఞవల్క్య బ్రాహ్మణుడు. విశ్వబ్రాహ్మణుడని కొందఱు. తల్లి: లక్ష్మమ్మ. తండ్రి : రామయ్య. చంద్రగిరి ప్రభువగు వేంకటపతిరాయల యాస్థాన విద్వత్కవి.

రచనలు : (1) ఉద్భటారాధ్య చరిత్ర (ప్రబంధము), (2) ఘటికాచల మాహాత్మ్యము (ప్రబంధము), (3) పాండురంగ మాహాత్మ్యము (స్థలపురాణము - ఇది నెల్లూరుమండలమందలి జాగీరుదారగు విరూరి వేదాద్రికి అంకిత మిచ్చెను). (4) హరిలీలావిలాసము, (5) కందర్పకేతువిలాసము మొ॥

రామాచార్యులు - కొత్తపల్లి : జననం : క్రీ. శ. 18 వ శతాబ్దాంతమువాఁడు. గద్వాలాస్థాన విద్వాంసులు.

రచన : యథాశ్లోక తాత్పర్య రామాయణము (అయోధ్యకాండము).

రామానుజయ్య - వీణ :

రచన : సంగీత సర్వార్థసార సంగ్రహము.

రామానుజాచార్యులు – ఆచ్చి : జననము : క్రీ. శ. 1700 ప్రాంతము. నివాసము : వరదన్నపేట – హైద్రాబాదురాష్ట్రము.

రచనలు : (1) తత్త్వార్థదర్పణము (ద్విపదకావ్యము) (2) మోక్ష సారము (3) ముముక్షుజనకల్పము.

రామానుజాచార్యులు – కొండ్రపేటి : 'శృంగారకవిరాజు' జననం : క్రీ. శ. 1600 సం॥ ప్రాంతము. నివాసము : కొండ్రపేడు–హైద్రాబాదురాష్ట్రము.

రచన : వైష్ణవసంప్రదాయ గ్రంథము.

రామానుజాచార్యులు – సముద్రాల : జననము : క్రీ. శ. 18 వ శతాబ్దాంతము. విలాసము : కోరుట్ల – కరీంనగర్ జిల్లా, హైద్రాబాదురాష్ట్రము. వైష్ణవబ్రాహ్మణులు.

రచన : సుశీలోపాఖ్యానము.

రామామాత్యుఁడు : జననం : క్రీ. శ. 16 వ శతాబ్ద మధ్యభాగము. కొండవీటి దుర్గాధీశుఁడు. అళియ రామరాయల యాశ్రితుఁడు.

రచన : స్వరమేల కథానిధి.

రాయరఘునాథ (తొండమాన్) రాజు : క్రీ. శ. 1769 – 89 సం॥ నడుమ పుదుక్కోట పాలించినరాజు. ఆంధ్రగీర్వాణ భాషావిదుఁడు.

రచనలు : (1) పార్వతీ పరిణయము (2) కవిజనోజ్జీవని.

రుద్రభట్టు :

రచన : జగన్నాథవిజయము (దీని యనుకరణమే పారిజాతాపహరణము).

రుద్రయ్య – కందుకూరి (కంసాలి రుద్రయ్య) : జననము : క్రీ. శ. 1620 సం॥ర ప్రాంతము. స్వర్ణకారుఁడు. తండ్రి : పెదలింగన్న.

రచనలు : (1) నిరంకుశోపాఖ్యానము (4 ఆశ్వాసముల ప్రబంధము) (2) సుగ్రీవవిజయము (యక్షగానము – దీనిని కందు

కూరి సోమేశ్వరశ్వామిం అంకితము చేసెను) (3) బలనదరీ శతకము (4) సరస మనోరంజనము (5) కొన్ని అష్టకములు.

రేచన : జననము : క్రీ. శ. 1100 సం॥ ప్రాంతము.

రచన : కవిజనాశ్రయము (నాగవర్మ వ్రాసిన ఛందోంబుధికి అనుసరణము).

లక్ష్మణకవి – ఏనుఁగు : జననము : క్రీ. శ. 1760 సం॥ప్రాంతము. ఆశ్వలనియోగి. తల్లి : పేరమ్మ. తండ్రి : తిమ్మకవి. సోదరుఁడు : అనంతకవి. సమకాలమువారు : వక్కలంక వీరభద్రకవి, కూచి మంచి తిమ్మకవి మొ.

రచనలు: (1) రామవిలాసము(ప్రబంధము)(2) భర్తృహరి సుభాషితములు (3) ఆంధ్రనామసంగ్రహము (పద్యరూపనిఘంటువు) (4) గంగామాహాత్మ్యము (5) రామేశ్వర మాహాత్మ్యము (6) విశ్వామిత్రచరిత్ర (7) గీర్వాణ సూర్యశతకము (8) జాహ్నవీ మాహాత్మ్యము (9) నృసింహదండకము (10) విశ్వేశ్వరోదాహరణము (11) కాళికాదండకము (12) ఆదిత్య హృదయము.

లక్ష్మణకవి – గార్లపాటి : క్రీ. శ. 16 వ శతాబ్దప్రాంతము. ఇతని శిష్యుఁడు పోశెట్టి లింగకవి.

రచన : వీరభద్ర చరిత్రము.

లక్ష్మణకవి – పైడిపాటి : జననము : క్రీ. శ. 17 వ శతాబ్దారంభము. ఆశ్వలనియోగి. తండ్రి : ఏకామ్ర మంత్రి.

రచనలు : (1) ఆంధ్రనామ సంగ్రహము (2) సుభాషిత రత్నాకరము.

లక్ష్మణాచార్యుఁడు – అచ్చి : క్రీ. శ. 18 వ శతాబ్దాంతమువాఁడు. నివాసము : ఓరుగల్లు ప్రాంతము.

రచన : ముముక్షు జనకల్పము (విశిష్టాద్వైతమత ప్రశస్తిని దెల్పు గ్రంథము).

లక్ష్మీశ చార్యుఁడు నిమ్మల : 15, 16 శతాబ్దుల మధ్యకాలము. తండ్రి : వేంకటాచార్యుఁడు. తల్లి : లక్ష్మమ్మ. లక్ష్మణకవి సోదరుఁడు.

రచన : ఏకామ్రలింగ శతకము (ఈ పేరుతో 2 శతకములు గలవు).

లక్ష్మీధరుఁడు – చెరుకూరి : జననం : క్రీ. శ. 1600 సం॥ ప్రాంతము.

రచనలు : (1) మఠ్భాషాచంద్రిక (2) భరతశాస్త్రము (3) శ్రుతిరంజని (గీతగోవిందమునకు టీక) మొ.

లక్ష్మీధరుఁడు – లొల్ల : 16 వ శతాబ్దారంభము. శ్రీకృష్ణదేవరాయల యాస్థానుఁడు.

రచన : సౌందర్యలహరి.

లక్ష్మీనరసయ్య – చాట్రాతి : 1740–1800 సం॥ మధ్యకాలము. ఆస్థానోద్యోగి. తల్లి : కనకాంబ. తండ్రి : వీరరాఘవుఁడు. నివాసము : విశాఖజిల్లా. సమకాలికులు : కోనరాట్కవి, అడిదము సూరకవి మొ.

రచనలు : (1) విశేషాంధ్రము (నిఘంటువు) (2) కోదండరామ శతకము (3) ఈశ్వరీ పరిణయము.

లక్ష్మీనారాయణకవి – బండారు : జననము : 16 వ శతాబ్దారంభము. నివాసము : విజయనగరము. శ్రీకృష్ణదేవరాయల యంతఃపురమున నాట్యసంగీతాచార్యుఁడు.

రచన : సంగీత సూర్యోదయము.

లక్ష్మీపతి – వీఱెము : 1800 సం॥ ర ప్రాంతము. సృష్టికరణకులజుఁడు. తల్లి : రంగమ్మ. తండ్రి : కృష్ణమరాజు. సమకాలికులు : అయ్యల రాజు నారాయణకవి, గోపాలుని సింగయ్య మొ.

రచన : అభిమన్యు పరిణయము (5 ఆ. పద్యకావ్యము).

లింగకవి - గంగకవి : జననము : క్రీ. శ. 1700 సం॥ర ప్రాంతము. వేదాద్రిపురవాసి. సంస్కృతాంధ్ర పండితుడు.

రచన : సీతావిజయము (శతముఖరామాయణము).

లింగకవి - పోశెట్టి : క్రీ. శ. 15 వ శతాబ్దాంతమున నున్నవాడు. వీరశైవమతస్థుడు. గురువు : గార్లపాటి లక్ష్మణకవి.

రచనలు : (1) శివ్యప్రబోధము (ద్విపద) (2) నవచోళచరిత్రము (3) మల్లాణచరిత్రము (4) వీరసంగయ్యదేవ చరిత్ర (5) శంకర దాసమయ్య చరిత్రము మొ.

లింగకవి - భద్రకవి : క్రీ. శ. 1530 - 42 సం॥ మధ్య జీవించియున్న కవి. జంగమవంశము. తండ్రి : రామయ్య. తల్లి : అమలాంబ. గురువు : సంగమేశ్వరుడు.

రచనలు : (1) సానందచరిత్రము (2) దేవాంగ పురాణము (7 ఆశ్వాసముల ప్రబంధము).

లింగన్న - తక్కెళ్లపాటి : క్రీ. శ. 1760 సం॥ర ప్రాంతము. తల్లి : సూరమ్మ. తండ్రి : వేంకటపతి. సమకాలికులు : ముద్దుపళని, పచ్చమెట్ట పాపయకవి మొ.

రచనలు : (1) మదనమోహినీవిలాసము (2) సత్యభామాపరిణయము (3) ఉత్తర హరిశ్చంద్ర కథ.

లింగమూర్తి - పరశురామపంతుల : క్రీ. శ. 1770 సం॥ ప్రాంతము. నియోగి. తల్లి : తిమ్మమ్మ. తండ్రి : రామయ్య. గురువు : మహాదేవయోగి.

రచన : సీతారామాంజనేయము (మూడాశ్వాసముల వేదాంత గ్రంథము).

లింగయ్య :

రచన : సాముద్రిక శాస్త్రము (పద్యకావ్యము).

లింగగాజు : మలయాద్రి నృసింహస్వామి భక్తుడు.

రచన : మలయాద్రి నారసింహ ఛందస్సు.

లింగగాజు – ధూర్జటి : క్రీ. శ. 1730 సం॥ ప్రాంతమని అంచనా. ఆశ్వలనియోగి. తండ్రి : వేంకటపతి. ఇతని పుత్రుడు : వేంకట రాయకవి.

రచన : శ్రీ కాళహస్తి మాహాత్మ్యము (12 ఆశ్వాసముల పద్య కావ్యము).

లీలావతి : క్రీ. శ. 1683–73 సం॥ మధ్యకాలము. వెలయాలు.

రచన : కమ్మవక్కణ.

వటమూల కవి : క్రీ. శ. 1500 సం॥ ప్రాంతము.

రచన : వటమూల మందిరా యను మకుటముగల శతకము.

వడ్డికవి – వెలుతుర్ల : ప్రథమశాఖాబ్రాహ్మణులు. తండ్రి : మంగళగిరి శాస్త్రి. రామభక్తుడు.

రచన : శృంగారరసాలవాలము (మూడాశ్వాసముల అలంకార శాస్త్రము).

వరదరాజు – కట్టా : 1580 సం॥ర ప్రాంతము.

రచన : గరుడపురాణము (పింగళి సూరన్నయు వ్రాసెను).

వల్లభరాయడు – వినుకొండ : జననము : క్రీ. శ. 1420 ప్రాంతము. నియోగిబ్రాహ్మణుడు.

రచన : క్రీడాభిరామము (శృంగారరసప్రధాన వీథినాటకము).

వల్లభసూరి – కోడూరి : 'కవిదేవేంద్రుడు' క్రీ. శ. 16 వ శతాబ్ది ప్రారంభమున నున్నవాడు. నియోగిబ్రాహ్మణుడు. తండ్రి : రామ పండితుడు. తాత : ఎట్టయామాత్యుడు. గురువు : ప్రబోధానందస్వామి.

రచన : వాటీగణితము (భాస్కరాచార్యుని లీలావతీగణితమునుండి గ్రహించిన విషయము).

వాడీంద్ర చూడామణి : క్రీ. శ. 1100 సం॥ లకు పూర్వమువాడు. ఇతనిశిష్యుడు వేచన.
రచనలు : (1) వాడీంద్ర చూడామణి (2) ఆదిపురాణము.

వాలేప్పకవి – మల్లవరపు : జననము : క్రీ. శ. 1720 సం॥ ప్రాంతము.
నివాసము : మల్లవరము – కృష్ణామండలము. పాకనాటినియోగి.
తండ్రి : పోలయ్య.
రచన : భల్లాణ చరిత్రము (శ్రీ మల్లవరపు నాగేశ్వరస్వామి కంకితము).

వాసుదేవయోగి : క్రీ. శ. 1770 సం॥ర ప్రాంతము. సమకాలికులు : పరశురామపంతుల లింగమూర్తి, తామరపల్లి తిమ్మయ్య మొ.
రచన : జీవన్ప్రబోధము (నాల్గాశ్వాసముల వేదాంతగ్రంథము).

విజయరంగ చొక్కనాథుడు : క్రీ. శ. 1704 – 1731 సం॥ వఱకు మధురరాజ్యమును పాలించినవాడు. సముఖము వేంకట కృష్ణప్ప నాయకుడితని ఆస్థానకవి.
రచనలు : (1) శ్రీరంగమాహాత్మ్యము (10 ప్రకరణముల వచన కావ్యము) (2) మాఘమాహాత్మ్యము (15 ప్రకరణముల గద్యకావ్యము).

విజయరాఘవ నాయకుడు : 'సాహిత్య పెండారధారి' క్రీ. శ. 1631–1673 సం॥ మధ్యకాలమున తంజావూరు పాలకుడు. తండ్రి : రఘునాథనాయకుడు. శారదాధ్వజమును నిలిపినవాడు. మన్నారు స్వామి భక్తుడు.
రచనలు : (1) రతిమన్మథ విలాసము, (2) రాజగోపాల విలాసము, (3) కృష్ణవిలాసము, (4) మోహినీ విలాసము, (5) చెంగమల వల్లీ వివాహము, (6) రుక్మిణీకల్యాణము, (7) సత్యభామా

పరిణయము, (8) ఉషాపరిణయము, (9) జానకీకల్యాణము, (10) పారిజాతాపహరణము, (11) రాసక్రీడా నవనీత చోరము, (12) రాధామాధవము, (13) కాళీయమర్దనము, (14) ప్రహ్లాద చరిత్ర ము, (15) పూతనాహారణము, (16) సముద్రమథనము, (17) ప్రణయకలహము, (18) కంస విజయము, (19) పాదుకా సహస్రము, (20) గోపికాగీత, (21) భ్రమరగీత, (22) రాజ గోపాల దండకము, (23) వీరశృంగార సాహిత్యము, (24) మన్నారు సాంగత్యము, (25) సముద్రమథనము, (26) విప్ర నారాయణ చరిత్రము.

విజయరామరాజు - పూసపాటి : క్రీ. శ. 17 వ శతాబ్దాంతము వాఁడు. విజయనగరప్రభు కుటుంబములోనివాఁడు. నివాసము : రేగులవలస – విజయనగరప్రాంతము. విద్వత్కవి.

రచనలు : (1) విష్ణుభక్తి సుధాకరము, (2) హరిశ్చంద్రోపాఖ్యానము.

విరించిమిశ్రుఁడు : జననము : క్రీ. శ. 13 వ శతాబ్దమని అంచనా. లొల్ల లక్ష్మీధరునకు అయిదుతరములకు పూర్వుఁడు.

రచన : భరతార్ణవ పోతము (నాట్యగ్రంథము).

విరూపాక్షుఁడు – శ్రీగిరి : జననము : 1700 సం॥కు పూర్వుఁడుగా తానోపును. తండ్రి : పాపరాజు.

రచన : కాళహస్తి లింగశతకము (సీసపద్యశతకము).

విశ్వనాథకవి – వెణుతురుబల్లి : క్రీ. శ. 1600 సం॥ర ప్రాంతము. ఆర్వేలనియోగి. తండ్రి : వేంకటామాత్యుఁడు.

రచన : శేషధర్మములు (పద్యకావ్యము). ఈ గ్రంథము ను పెద్దాపురసంస్థాన ప్రభువైన వత్సవాయ తిమ్మనృపాలునకు అంకితము చేసెను.

విశ్వేశ్వర కవి : జననము : క్రీ.శ. 1650 – 1718 సం॥ మధ్యకాలమువాఁడు.

రచన : (1) కృష్ణవిలాసము, (2) పెక్కుసంస్కృతాంధ్రగ్రంథములు.

విశ్వేశ్వరభట్టు :

రచనలు : (1) భాషామకురము (2) చేతాళపంచవింశతి మొ.

విశ్వేశ్వర శివదేశికులు : జననము : క్రీ. శ. 1200 సం॥ ప్రాంతము. నివాసము : ఓరుగల్లు.

రచన : శివతత్త్వ రసాయనము.

వీరన్న - పోచిరాజు : జననము : క్రీ. శ. 1790 సం॥ర ప్రాంతము. తల్లి : మూర్తిమాంబ. తండ్రి : వీరభద్రుడు ఆర్యాలనియోగి. నివాసము : కొలకలూరు - కృష్ణామండలము. సమకాలికులు : ప్రయోగ కామేశ్వరకవి, ముప్పిల సుబ్బరాయకవి మొ. వారలు.

రచనలు : (1) భల్లాణచరిత్రము (2) మనువంశ ముఖ్యనృపపురాణ మనెడు ఖండకపాలాఖ్యానము (3) కృష్ణార్జున సంవాదము (4) విభూతి మాహాత్మ్యము (5) మార్కండేయ చరిత్రము (6) ముక్తదేవుకథ (7) ఆనందలహరి (8) భర్తృహరిసుభాషిత శతకత్రయము (9) సౌందర్యలహరి (ఆంధ్రీకృతము) (10) ఆంధ్రీకృత పంచకావ్యములు.

వీరభద్రకవి - అయ్యగారి : జననము : క్రీ. శ. 1750 సం॥ర ప్రాంతము. ఆర్యాలనియోగి. శివభక్తుడు. తండ్రి : సోమన. సమకాలికులు : కోటేశ్వరుడు, రేకపల్లి సోమప్పకవి మొ. వారలు.

రచన : రాఘవ యాదవ పాండవీయము (త్ర్యర్థి కావ్యము).

వీరభద్రకవి - వక్కలంక : క్రీ. శ. 1720 సం॥ర ప్రాంతము. ఆర్యాల నియోగి. తండ్రి : భాస్కరకవి. తాత : చంద్రశేఖరకవి. సమకాలికులు : కూచిమంచి తిమ్మకవి, ఏనుగు లక్ష్మణకవి మొ. వారలు.

రచనలు : (1) వాసవదత్తా పరిణయము (2) గౌరీకల్యాణము (ఆంధ్రీకృత కుమారసంభవము).

వీరయ్య - పిల్లలమఱ్ఱి : జననము : క్రీ. శ. 1600 సం॥కు పూర్వము.
రచన : పురుషార్థ సుధానిధి.

వీరయ్య - పోతరాజు : జననము : క్రీ. శ. 1600 సం॥కు పూర్వము.
రచన : త్రిపురవిజయము (ప్రబంధరత్నావళ్యాదులందు వర్ణితములు).

వీరరాఘవకవి - చింతలపల్లి : క్రీ. శ. 18 వ శతాబ్ద మధ్యకాలము వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. తాత : వీరరాఘవుఁడు. తండ్రి : వేంకటార్యుఁడు. నివాసము : తుంగభద్రానదీతీరము. విద్వత్కవి.
రచన : మధురవాణీవిలాసము (శ్రీవేంకటేశ్వరస్వామికి అంకితము).

వీరరాఘవకవి - నెల్లూరు : క్రీ. శ. 1715 సం॥ ప్రాంతీయుఁడు. తండ్రి : వేంకటపతి. ఇంటిపేరు : దేశిరాజువారు. నివాసము : నెల్లూరు.
రచనలు : (1) యాదవ రాఘవ పాండవీయము (త్ర్యర్థికావ్యము) (2) వసుంధరా పరిణయము (3) రసమంజరి (4) త్రిపురారి దండకము (5) కృష్ణభుజంగము (6) కృష్ణలీలామృతము.

వీరరాఘవకవి - రాయభట్టు : 1800 సం॥ కు పూర్వము. నివాసము : మోదుకూరు - చుండూరుగ్రామ సమీపము. భాపట్ల తాలూకా - గుంటూరుజిల్లా.
రచనలు : (1) కస్తూరిరంగ శతకము (2) జలక్రీడా నాటకము (3) కృష్ణలీలలు మొ॥

వీరరాజు - కఱువె : జననము : క్రీ. శ. 1700 సం॥ ప్రాంతము. మైసూరుప్రభువుల దళవాయి. తండ్రి : దొడ్డరాజు. తల్లి : గౌరమ్మ.
రచన : ఆంధ్రభారతము (ఆదిసభాభీష్మ పర్వములు).

వీరశరభకవి - కంచి : క్రీ. శ. 1600 సం॥ర ప్రాంతము. వైదికుడు. తల్లి : గురవమ్మ. తండ్రి : శోభనాద్రి. సమకాలికులు : సారంగు తమ్మయ్య, శంకరకవి మొ. వారలు.

రచన : హరిశ్చంద్రోపాఖ్యానము (5 ఆశ్వాసముల ప్రబంధము).

వీరశరభేంద్రుడు - బాణాల : అగసాలి కులజుడు. నివాసం : కాళహస్తి. తండ్రి : భద్రయ్య.

రచన : గోరంట్ల మాధవశతకము.

వీరాస్వామి - పేనుగుల : జననము : క్రీ. శ. 1780 సం॥ అస్తమయము 1836 సం॥

రచన : కాశీయాత్రాచరిత్ర (మిక్కిలి వ్యాప్తిగలది).

వెంకన్న - తక్కసీల : జననం : క్రీ. శ. 1760 సం॥ ప్రాంతము. నివాసము : తక్కసీల-అలంపురము తాలూకా, రాయచూరుజిల్లా.

రచనలు : (1) పార్వతీదండకము (2) సీతారామ శతకము.

వెంకనార్యుడు-చల్లచల్లి : తండ్రి : రంగన్న. మిత్రుడు : పోలూరి గోవిందకవి.

రచన : శ్రీకృష్ణవిలాసము (శ్రీ వేంకటేశ్వరస్వామికి అంకితము).

వెంకనార్యుడు - నుదురుపాటి : 'ఉద్దండకవి' క్రీ. శ. 18వ శతాబ్దారంభమువాడు. వెలనాటి వైదికబ్రాహ్మణుడు. తండ్రి : సీతారామయ్య. పుదుకోటసంస్థాన విద్వాంసుడు.

రచనలు : (1) బృహన్నాయికా దండకము (2) రఘునాథీయము (అలంకారగ్రంథము) (3) పార్వతీకల్యాణము (యక్షగానము) (4) మల్లు పురాణము (5) ఆంధ్రభాషార్ణవము (నిఘంటు గ్రంథము) (6) తొండమాన్ వంశావళి మొ.

వెంకనార్యుడు - వెలగపూడి : క్రీ. శ. 1600 సం॥రం ప్రాంతము. నియోగి. తండ్రి : పెద్దన.

రచన : ఆంధ్రీకృతకృష్ణకర్ణామృతము (లీలాశుకయోగి సంస్కృతమునకు మూలము).

వెంకయ్య – అందుగుల : జననము : క్రీ. శ. 1640 సం. ర. ప్రాంతము. నియోగి. తండ్రి : సూరన్న.

రచన : రామరాజీయము (నరపతి విజయము – చరిత్రాత్మకము).

వేంకటకవి – గణపవరపు : జననము : క్రీ. శ. 1550 – 1650 సం॥ నడుమవాఁడు. నివాసము : గణపవరము–కృష్ణామండలము. తండ్రి : అప్పయామాత్యుఁడు. సమకాలికులు : మాచవరపు పాపనామాత్యుఁడు, కటికినేని రామయకవి మొదలగువారు.

రచనలు : (1) వేంకటేశ్వర విజయవిలాసము (చిత్రబంధ కవిత్వమునకు నిలయము) (2) యమకశతకము (3) కఠినప్రాస శతకము మొ.

వేంకటకవి – చేమకూర : జననము : క్రీ. శ. 1680 సం॥ర ప్రాంతము. శూద్రకులజుఁడు. తండ్రి : లక్ష్మణామాత్యుఁడు. భోగినీపుత్త్రుఁడని కొందఱందురు. నివాసము – జన్మస్థానము : కృష్ణామండలము.

రచనలు : (1) విజయ విలాసము, (2) సారంగధర చరిత్రము. (తంజావూరు ప్రభువు రఘునాథరాజున కంకితము).

వేంకటకవి – ఢిల్లీ : క్రీ. శ. 1550 – 1600 సం॥ మధ్యకాలమువాఁడు. వెలనాటి వైదికబ్రాహ్మణుఁడు. తాత : గోవిందయ్య. గురువు : ముమ్మిడి మల్లనయోగి.

రచన : జ్ఞాన సూర్యోదయము (ద్విపదకావ్యము. వేదాంత గ్రంథము).

వేంకటకవి–వంకాయలపాటి : క్రీ. శ. 1800 సం॥ ప్రాంతము. ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు. నివాసము : కోలంక – తూ. గో. జిల్లా. తండ్రి : వెంకయ్య. తల్లి : కామమ్మ. గురువు : వేంకట రామయ్య.

రచన : మదనగోపాల శతకము మొ. పెక్కు కృతులు.

వేంకటకృష్ణకవి - గునుగుటూరి : 'శ్లేషకవితాపితామహ'. క్రీ. శ. 1650 సం॥ ప్రాంతీయుఁడు. ఆశ్వలాయనసగోత్రుడు. మేనమామ : కోడూరి వేంకటాచలకవి.

రచన : నలచరిత్రము మొ॥

వేంకటకృష్ణప్పనాయకుఁడు - సముఖం : క్రీ. శ. 1700 సం.ర ప్రాంతము. శూద్రుఁడు. తండ్రి : సముఖం వీరానాయ్కనాయకుఁడు. పాండ్యరాజుల యాస్థానకవి. సమకాలికులు : వక్కలంక వీరభద్ర కవి, శేషం వేంకటపతి మొదలగువారు.

రచనలు : (1) అహల్యా సంక్రందనము (2) సారంగధర (వచన కావ్యము) (3) రాధామాధవ సంవాదము (4) జైమినీ భారతము (వచన కావ్యము).

వేంకట(గిరి)కవి : 'విచిత్రరాయావతంస'. క్రీ. శ. 16 వ శతాబ్దాంతమువాఁడు. తండ్రి : బొబళన్న. తల్లి : జానకమ్మ. శవరాజు కాలమువాఁడు. సంగీతసాహిత్య పండితుఁడు.

రచనలు : (1) రుక్మాంగద చరిత్ర, (2) అభినయదర్పణము (ఆంధ్రీకరణము).

వేంకటదాస కవి - గుడారు : 1740 సం॥ర ప్రాంతము. బలిజకులము. తల్లి : రంగమ్మ. తండ్రి : గురవయ్య.

రచన : (ప్రబంధరాజ శిరోభూషణ ప్రకృష్ట) బలరామచరిత్రము.

వేంకటదాసకవి - రాపాక : క్రీ. శ. 1700 సం॥ ప్రాంతము. సోదరుఁడు : లక్ష్మీపతికవి.

రచన : శివరహస్యఖండము (వేములవాడ రాజేశ్వరున కంకితము).

వేంకటదాను – కొండూరి : క్రీ. శ. 18 వ శతాబ్దము. వైష్ణవుఁడు. తల్లి : రామానుజమ్మ. తండ్రి : లక్ష్మణాచార్యుఁడు. విశాఖ జిల్లా వాసి.

రచనలు : (1) భార్గవీ పురాణము, (2) దీనచింతామణి శతకము.

వేంకటనృసింహకవి – పైడిపాటి : క్రీ. శ. 1650 సం॥ ప్రాంతము. ఆర్వేలనియోగి. మేనల్లుఁడు : హంసవింశతి వ్రాసిన అయ్యలరాజు నారాయణకవి. పైడిపాటి కరణము. తండ్రి : లక్ష్మీపతి. తల్లి : వేంకమాంబ.

రచనలు : (1) రామచంద్ర శతకము (2) మన్నారు కృష్ణశతకము (3) నృసింహావిలాసము (ప్రబంధము) మొదలగునవి గలవు.

వేంకటనాథకవి – బైచరాజు : క్రీ. శ. 1500 సం॥ ర ప్రాంతీయుఁడు. క్షత్త్రియుఁడు. నెల్లూరుమండల వాస్తవ్యుఁడు. హాస్యప్రియుఁడు.

రచనలు : పంచతంత్రము (పద్యకావ్యము – హరిహరనాథున కంకితము).

వేంకటపతి – దామెర్ల : జననము : క్రీ. శ. 1600 సం॥ర ప్రాంతము. తండ్రి : వేంకటాద్రి. తల్లి : గురవమ్మ. వెలమవంశస్థుఁడు. సమకాలికులు : యాదవామాత్యకవి, ఎలకూచి బాలసరస్వతి.

రచన : బహుళాశ్వచరిత్రము (ఐదాశ్వాసముల ప్రబంధము. తండ్రికి అంకితము.)

వేంకటపతి – పైడిమర్తి : జననము : 1700 సం॥ ర ప్రాంతము. సమకాలికులు : కూచిమంచి తిమ్మకవి, రోసనూరి వేంకటపతి.

రచన : చంద్రాంగద చరిత్ర (ఆశ్వాసములు – శ్రీరామున కంకిత మిచ్చెను.)

వేంకటపతి - రాయసం : జననము : క్రీ.శ. 1570 సం॥ర ప్రాంతము. నియోగి. తండ్రి : అక్క-న్న, తిరుమల దేవరాయని కొడుకు, రంగరాయనియొక్క ఆస్థానకవి. సమకాలికులు : వక్క-లంక వీరభద్రకవి, శేషం వేంకటపతి.

రచన : లక్ష్మీవిలాసము (ఐదాశ్వాసముల ప్రబంధము).

వేంకటపతి - రోసనూరి : జననము : క్రీ.శ. 1700 సం॥ర ప్రాంతము. నియోగిబ్రాహ్మణుడు. సమకాలికులు : పైడిమట్టి వేంకటపతి, సముఖం వేంకటకృష్ణప్పనాయకుడు.

రచన : విష్ణుమాయావిలాసము (మూడాశ్వాసముల కావ్యము. పై గ్రంథమును వేంకటగిరిసంస్థానప్రభువగు శ్రీ వెలుగోటి బంగరు యాచమనాయనికి అంకితముచేసెను.)

వేంకటపతి - వెలిదండ్ల : క్రీ. శ. 1790 సం॥ర ప్రాంతమువాడు. నెల్లూరు మండలవాసి. తండ్రి : తిరువెంగళాచార్యుడు. సమకాలికులు : చింతకుంట కోదండరామకవి, దిట్టకవి నారాయణ.

రచన : రాధామాధవ సంవాదము (మూడాశ్వాసముల ప్రబంధము).

వేంకటపతి - శ్రీ పూసపాటి : క్రీ. శ. 1660 - 1720 సం॥ర మధ్యకాలము. తండ్రి : కృష్ణమరాజు. తల్లి : కేశమాంబ. తాత : అన్నమరాజు. బొబ్బిలినేలిన విజయరామగజపతి మహారాజునకు పెదతండ్రి.

రచన : ఉషాభ్యుదయము (శృంగారరసప్రబంధము - శ్రీరామచంద్రున కంకితము).

వేంకటపతి - శేషము : క్రీ. శ. 1710 సం॥ర ప్రాంతము. నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : కృష్ణయ్య. గురువు : కందాళ రామానుజాచార్యులు.

రచన : తారాశశాంక విజయము (ఐదాశ్వాసముల శృంగార ప్రబంధము).

వేంకటపతి సోమయాజి – కౌమరసు : క్రీ. శ. 17 వ శతాబ్దోత్తర కాలము. తంజావూరుప్రభువగు విజయరాఘవనాయకుని యాస్థాన కవి.

రచన : విజయరాఘవ చంద్రికావిలాసము.

వేంకటయ్య – చెంగల్వ : క్రీ. శ. 17 వ శతాబ్ద ప్రారంభ మని యంచనా. ఆర్వేలనియోగి. తండ్రి : కాళయ్య. కుమారుఁడు : కాళకవి. తంజావూరుప్రభువగు విజయరాఘవనాయకుని యాస్థాన కవి. శ్రీకాళహస్తీశ్వరుని భక్తుఁడు.

రచన : పార్వతీపరిణయము.

వేంకటయోగి – మారేపల్లి : క్రీ. శ. 1500-1560 సం॥ నడుమ జీవించి యున్న కవి. తండ్రి : వేంకటభట్టు. తల్లి : నరసమ్మ. తాత : కామయ్య. గురువు : ముమ్మిడి మల్లనయోగి. వైదిక బ్రాహ్మణుఁడు.

రచన : తత్త్వదీపికా ప్రబోధము (అలమేలు మంగాసహిత శ్రీ వేంకటేశ్వరస్వామికి అంకితము).

వేంకటరమణ – గూళికల్లు : జననము : క్రీ.శ. 1800 సం॥ర ప్రాంతము. నియోగి. తల్లి : రంగమ్మ. తండ్రి : వేంకటామాత్యుఁడు. సమకాలికులు : గోపాలుని సింగయ్య, అయ్యలరాజు నారాయణ కవి.

రచనలు : (1) కనకరంజిత శిఖామణీపరిణయము (విక్రమార్క-చరిత్రము) (2) ఆంధ్రీకృత హరివంశము.

వేంకట రమణకవి – ముడియము : క్రీ. శ. 16, 17 శతాబ్దముల మధ్యకాలము. నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : వేంకటపతి. తల్లి : ఓబమ్మ. తాత : కనువమంత్రి.

రచనలు : (1) సంగీతరాధామాధవము (నాటకము), (2) కళా భరోపాఖ్యానము (పద్యకావ్యము-దత్తాత్రేయస్వామికి అంకితము).

వేంకటరామకవి – శ్రీనాథుని : క్రీ. శ. 1700 సం॥ ప్రాంతము. నివాసము : అశ్వారావుపేట.

రచన : శ్రీరామ పట్టాభిషేకము (అశ్వారాయ చరిత్రము).

వేంకటరాయకవి – ధూర్జటి : జననము : క్రీ. శ. 1750 సం॥ర ప్రాంతము. తండ్రి : లింగరాజు. తాత : కుమార ధూర్జటి. పాకనాటి నియోగి. సమకాలికులు: మంగళగిరి అనంతకవి, కాణాది పెద్దసోమయాజి.

రచనలు : (1) రత్నావళీ పరిణయము (2) ఆంధ్రీకృత నామ లింగాను శాసనము (3) శ్రీకాళహస్తి మాహాత్మ్యము మొ.

వేంకటస్వామి – శ్రీధరమల్లె : క్రీ.శ. 18 వ శతాబ్దాంతమువాడు. బడగలనాటి కన్నడవంశీయుడు.

రచన : బహ్వృత్తర ఖండము (అంబాపురమందలి పార్థివేశ్వర స్వామికి అంకితము ఇయ్యబడెను).

వేంగనార్యుడు – పెలగపూడి : జననము : క్రీ. శ. 1580 సం॥ర ప్రాంతము. నియోగి. తండ్రి : పెద్దన.

రచన : కృష్ణకర్ణామృతము (బిల్వమంగళుని కృష్ణకర్ణామృతము నకు తెనుగుసేత).

వేమనయోగి : క్రీ. శ. 15 వ శతాబ్దము. రెడ్డిరాజుల వంశములోని వాడు. నివాసము : కొండవీడు.

రచన : కొన్ని వేల నీతిపద్యములు (ఆటవెలదులు).

వేమభూపతి – పెదకోమటి : కొండవీటి ప్రభువు.

రచన : సంగీత చింతామణి.

శంకరకవి : క్రీ. శ. 1550 – 1581 సం॥ ల మధ్యకాలమువాఁడు. గోదావరిమండలవాసి. ఆర్వేలనియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : జేచన. సమకాలికులు : కంచి వీరశరభకవి, సారంగు తమ్మయ్య.

రచనలు : (1) హరిశ్చంద్రోపాఖ్యానము (ప్రౌఢ ప్రబంధము—ఈడూరి కరణమగు ఈడూరి యెల్లనకు గృతి యియ్యఁబడెను.) (2) భవానీ మనోహర వచనము (3) శంకర వచనము మొ.

శంకరకవి – శంకర : జననము : 18 వ శతాబ్దము – ఆర్వేల నియోగి బ్రాహ్మణుఁడు. నివాసము : దొడ్డంపేట ప్రాంతము – గోదావరి మండలము.

రచన : రాచబిడ్డడు శతకము (గీతపద్యముల శతకము).

శరభాంక కవి : క్రీ. శ. 1295 – 1326 సం॥ రం నడుమనున్నవాఁడు. శైవుఁడు. ఆరాధ్యుఁడు. ప్రతాపరుద్రుని మంత్రి. నివాసము : వరంగల్లు.

రచనలు : (1) లింగధారణ చంద్రిక (2) శరభాంకలింగశతకము.

శహాజీ మహారాజు : క్రీ. శ. 1684 – 1712 సం॥ నడుమ మహారాష్ట్ర రాజ్యమును పాలించినవాఁడు. తండ్రి : ఏకోజీ మహారాజు. తాత: శివాజీ మహారాజు. విద్వత్తోషకుఁడు.

రచనలు : నాటకములు – (1) కిరాత విలాసము, (2) కృష్ణ లీలా విలాసము, (3) గంగా పార్వతీ సంవాదము, (4) ద్రౌపదీ కల్యాణము, (5) పంచరత్న ప్రబంధము, (6) రతీకల్యాణము, (7) జలక్రీడలు, (8) త్యాగరాజ వినోదము, (9) శంకర పల్లకీ సేవాప్రబంధము, (10) శాంతాకల్యాణము, (11) సీతాకల్యాణము, (12) సతీపతి దాన విలాసము, (13) విష్ణు పల్లకీ సేవాప్రబంధము, (14) సతీ దానశౌరము, (15) విఘ్నేశ్వర కల్యాణము. పద్యకావ్యములు :— (16) శచీ

కర్ణాట ప్రభువుచే కనకాభిషేక మహోత్సవము జరుపఁబడెను. రెడ్లకవీశ్వరుఁడని ప్రసిద్ధి. సమకాలికుఁడు : భావమఱది పోతనామాత్యుఁడు. జన్మస్థలము: నెల్లూరుసీమ – రాణ్మహేంద్రపురవాసి.

రచనలు : (1) హరవిలాసము, (2) కాశీఖండము, (3) భీమఖండము, (4) శాలివాహనసప్తశతి, (5)శృంగారనైషధము, (6) శివరాత్రి మాహాత్మ్యము, (7) పలనాటి వీరచరిత్ర, (8) క్రీడాభిరామము, (9) మరుద్రాజచరిత్రము, (10) పండితారాధ్యచరిత్ర, (11) దేవీ విజయము, (12) మధుసేనము, (13) స్కాందము, (14) వల్లభాభ్యుదయము, (15) పంచబాణవిలాసము, (16) నందనందన చరిత్రము, (17) మానసోల్లాసము, (18) ధనంజయవిజయము మొ.

శ్రీనివాసఅయ్యంగారు :

రచన : గానభాస్కరము.

శ్రీనివాసకవి – కొడిచర్ల : క్రీ. శ. 1650 సం॥ర ప్రాంతము. రాణ్మహేంద్రవాస్తవ్యులు. తండ్రి : కొండయ్యభవాని.

రచన : శేషధర్మములు (ఆశ్వాసముల పద్యకావ్యము).

శ్రీనివాసుఁడు – తాళ్ళపాక :

రచన : లక్ష్మీ వేంకటేశ్వర సీసపద్యముల శతకము.

సంగమేశ్వరకవి :

రచన : అహల్యా సంక్రందనము.

సంగమేశ్వరారాధ్యుఁడు – వేమనారాధ్యుల : జననము : క్రీ. శ. 1800 సం॥ ప్రాంతమువాఁడు. శైవుఁడు. కృష్ణామండలవాసి. సమకాలికులు : వీణె లక్ష్మీపతి, గోపాలుని సింగయ్య మొ.

రచన : అహల్యాసంక్రందనము (ఏడాశ్వాసముల ప్రబంధము).

సంజీవకవి – కొమరగిరి : జననము : క్రీ. శ. 1790 సంగ ప్రాంతము. నందవరీక బ్రాహ్మణులు. తండ్రి : శేషయ్య. తల్లి : లచ్చమ్మ. రచన : (1) శశాంకశేఖర శతకము (2) వాసిహరసంవాదము. పై గ్రంథములు రెండేసి గడియలలో వ్రాసినాఁడట.

సంజీవరాయకవి – రావూరి : జీవితము : 1650 – 1750 సంగరం మధ్యనున్నవాఁడు. నివాసము : మందళము – విజయవాడ సమీపము. పిమ్మట పెద్దరావూరు – తెనాలితాలూకాలో– వారణాసియందుఁ జదువుకొన్న పండితుఁడు.

రచనలు : (1) వీరనారాయణ శతకము (2) రుక్మిణీపరిణయము (3) త్రివిక్రమ విలాసము (4) వసుదేవనందన శతకము (5) భాగవతమునందలి 11, 12 స్కంధములు. (ఇతఁడు చిత్ర బంధ కవి. ఏకాక్షరద్వ్యక్షరకవి. పద్యము మొదటినుండి చివరవఱకుగాని, చివరనుండి మొదటివఱకుగాని ఎటుచదివినను ఒక్కరీతిగనే యుండును).

సత్యనారన – కొఱవి : 'ఆంధ్రకవితా పితామహ'. క్రీ. శ. 14 వ శతాబ్దోత్తరభాగము. నియోగిబ్రాహ్మణుఁడు. తాత : అమరేశ్వరుఁడు. పినతాత : గోపరాజు. తండ్రి : సింగయ. తల్లి : గంగమ. నివాసము : చందవోలు.

రచన : రామాయణము.

సదానంద వరదరాజయోగి : 16 వ శతాబ్దము.

రచన : సదానందయోగి శతకము (వేదాంతవిషయ పూరితము).

సన్యాసికవి –అమలాపురపు : క్రీ. శ. 1700 సంర ప్రాంతము. కుమ్మరి వంశజుఁడు. జగద్విదితమైన పాండిత్యము. నివాసము : పాలతేరు – విశాఖజిల్లా.

రచనలు : (1) పంచముఖేశశతకము. (2) ముఖలింగశతకము (3) శివశతకము (4) పంచముఖేశ్వర ప్రభూతశతకము (5) విశ్వనాథ శతకము మొ. నూఱుశతకములు వ్రాసెనట.

సరస్వతీసోమయాజి – పట్టమట్ట : క్రీ. శ. 1780 సం॥ర ప్రాంతము. గోదావరిమండలవాసి. ఆశ్వలనియోగి. తండ్రి : పెద్దన. గురువు: శివలెంక గౌరనార్యుడు. తాత : పోతన.

రచనలు : పృథుచరిత్రము (ద్రాక్షారామ భీమేశ్వరున కంకితము).

సర్వజ్ఞ సింగభూపాలుడు : రాచకొండప్రభువు – శేచెర్లవంశీయుడు.

రచనలు : (1) రసార్ణవసుధాకరము (2) సంగీతసుధార్ణవము (సంగీత రత్నాకరవ్యాఖ్య).

సర్వదేవుడు : జననము : క్రీ. శ. 1600 సం॥లకు పూర్వము.

రచనలు (1) ఆదిపురాణము (2) విరాటము.

సర్వప్ప – కాసె : క్రీ. శ. 13 వ శతాబ్దాంతమువాడు.

రచన : సిద్ధేశ్వరచరిత్రము (ప్రతాపచరిత్రమును ద్విపదకావ్యము).

సారంగపాణి : జననము : క్రీ. శ. 18 వ శతాబ్దాంతమువాడు. కాళ్వేటినగర సంస్థానాధీశ్వరుడైన సాళువ మాకరాజు నాశ్రయించినవాడు. జన్మస్థానము : పొన్నేరి ప్రాంతము.

రచనలు : (1) శృంగారపదములు (క్షేత్రయ్య పదములవంటివి) (2) దేశీయపదములు (66 లభ్యమయినవి) (3) జాతీయపదములు (16 నింద్యగ్రామ్యభూయిష్ఠములు) (4) సంకీర్తనలు (42 భజనకూటములకు ఉపయోగించునవి. వేణుగోపాలస్వామికి అంకితములు).

సింగన్న :

రచన : త్రిశంకూపాఖ్యానము.

సింగన్న – ఏర్చూరి : 1600 సం॥ము. నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : కసవన్న.

రచనలు : (1) కువలయాశ్వ చరిత్రము (ఇందలి వర్ణనలు ప్రబంధ రత్నావళ్యాదులందు స్వీకృతములు) 2. భాగవత షష్ఠస్కంధము.

సింగన్న - మడికి : జననము : క్రీ. శ. 1420 సం॥ము. తండ్రి : అయ్యల మంత్రి. తల్లి : సింగాంబ. తిక్కన-సోమయాజియొక్క-మనుమరాలికి ఈతఁడు మనుమఁడు. నివాసము : పెద్దమడికి గ్రామము - గోదావరిజిల్లా.

రచనలు : (1) వాసిష్ఠ రామాయణము (2) పద్మపురాణము (ఉత్తరఖండము) (3) సకలనీతి సమ్మతము (4) భాగవతము (దశమస్కంధము) మొ॥ నవి.

సింగనార్యుఁడు - చిత్రకవి : 17 వ శతాబ్దమువాఁడు.

రచన : బిల్వాణీయము.

సింగయ-గోపాలుని : క్రీ. శ. 1800 సం॥ర ప్రాంతము. కర్నూలు మండలవాసి. నియోగి. తండ్రి : వీరన మంత్రి. తాత : భాస్కర-రామాత్యుఁడు. సమకాలికులు : వల్లూరి నరసింహకవి, వీణెము లక్ష్మీపతి.

రచన : ఆంధ్రీకృత కిరాతార్జునీయము (అహోబల లక్ష్మీ నృసింహస్వామి కంకితము).

సింగరయ్య - చిత్రకవి : క్రీ. శ. 1775 సం॥ ప్రాంతము. ఆర్వేలు నియోగి.

రచన : బిల్వాణీయము (శ్రీరామునకు అంకితము).

సింగరాచార్యులు - మరింగంటి : క్రీ. శ. 1750 సం॥ర ప్రాంతము. నివాసము : నరసింహాపురము - నల్లగొండజిల్లా. శ్రీవైష్ణవుఁడు. తండ్రి : వేంకటాచార్యుఁడు. సమకాలికులు : ధూర్జటి వేంకట్రాయకవి, గోగులపాటి కూర్మనాథకవి.

రచనలు : (1) నిరోష్ఠ్యరామాయణము (దశరథరాజనందన చరిత్ర) (2) సీతాపతిశతకము (3) కృష్ణతులాభారము (4) రామకృష్ణ చరిత్ర (5) రామాభ్యుదయము (6) ప్రేమాభిరామము (7) ధనాభిరామము (8) రామకృష్ణ చరిత్రము మొ.

పింగనామాత్యుఁడు – కర్ణపాలెము : క్రీ. శ. 1760 సం॥ర ప్రాంతము. కర్ణపాలెము కరణము – బాపట్లతాలూకా, గుంటూరు మండలము. ఆశ్వలనియోగి. తండ్రి : సీతారామయ్య. తల్లి : బుచ్చమ్మ. భార్య : లక్ష్మీదేవమ్మ.

రచన : నరసింహ శతకము (కేశవనామముల కొక్కొక్క పద్యము కలదు).

పిల్లనగ్రోవెగడ : జననము : క్రీ. శ. 1560 సం॥కు పూర్వము.

రచన : శాకుంతలము (ప్రబంధ రత్నావళ్యాదులం దుదాహృతము).

పిల్లరామకవి : 18 వ శతాబ్దము. గురువు : కేదారవరుఁడు. శైవుఁడు.

రచన : (1) సిద్ధరామశతకము (కర్తృత్వవిషయమై శంక గలదు) (2) ప్రభుదేవరవాక్యము.

పిల్లేంద్రుఁడు : "భక్తశిరోమణి". జననము : 17 వ శతాబ్దముగా కానోపును. గేయ రచయిత. యక్షగానకర్త. కూచిపూడినివాసి.

రచనలు : యక్షగానములు : (1) భామాకలాపము (2) పారిజాతాపహరణము మొ.

పీతారాముఁడు – ఆణివిళ్ల : 1750 సం॥ర ప్రాంతము కానోపును. తాత : మాణిక్యనారాయణకవి. జనకతండ్రి : సీతారామశాస్త్రి. జనకతల్లి : పేరమ్మ. సోదరులు : కొండయ్య, కామేశము అనువారలు. దత్తతతండ్రి : వేంకటశాస్త్రి. తల్లి : నారమ్మ. గురువు :

సోమనాథుఁడు. నివాసము : కాకరపఱు–తణుకుతాలూకా–పశ్చిమ గోదావరి.

రచన : జానకీపతిశతకము.

మీనయకవి : క్రీ. శ. 1731 – 1767 మధ్యకాలమువాఁడు. తండ్రి : తిరుమలాచార్యుఁడు. నివాసము : తిరుచెందూరు–తిరునల్వేలిజిల్లా.

రచన : షణ్ముఖసహస్రము (కుమారస్వామిపై చెప్పిన 1008 పద్యములు).

సుబ్బన్న – బాలకవి : క్రీ. శ. 17 వ శతాబ్దాంతము. శాహరాజు కాలమువాఁడు.

రచన : లీలావతీ శాహరాజీయము (నాటకము).

సుబ్బరాయకవి – ముప్పిరాల : క్రీ. శ. 1780 సం॥ర ప్రాంతము. గోదావరిమండలవాసి. సమకాలికులు : కామేశ్వరకవి, దత్తోజి పండితుఁడు.

రచనలు : (1) కృష్ణాభ్యుదయము (2) ప్రద్యుమ్నచరిత్ర (3) సావిత్రీచరిత్రము (4) భద్రాద్రిరామశతకము.

సుబ్రహ్మణ్యకవి : జననం: క్రీ. శ. 1760 సం॥ ప్రాంతము. నివాసము : మునిపల్లె – తంజావూరుమండలము. కాళహస్తి సంస్థానవిద్వాంసుఁడు. వేంకటేశ్వరభక్తుఁడు.

రచన : ఆధ్యాత్మరామాయణ కీర్తనలు (104 కలవు).

సుబ్బాశాస్త్రి – గార్లేయపురము : క్రీ. శ. 17 వ శతాబ్దము. వైదిక బ్రాహ్మణుఁడు. గద్వాలసంస్థానమున ఆస్థానకవి.

రచన : రామాయణములోని అరణ్యకాండము (మూఁడాశ్వాసముల ప్రబంధము).

సుభద్రమ్మ – మదిన : జననము : క్రీ. శ. 1787 సం॥ నివాసము : విశాఖజిల్లా. శ్రీ రాజా గోడే నారాయణ గజపతిరాయనింగారి మేనత్త.

రచనలు : (1) శ్రీరామదండకము (2) రఘునాయకశతకము (3) కేశవశతకము (4) కృష్ణశతకము (5) రాఘవరామ శతకము (6) పెక్కు-చాటువులు మొ.

సూరకవి – అడిదము : క్రీ. శ. 1750 ప్రాంతమువాఁడు. తిట్టుకవి. గోదావరిమండలం. సమకాలికులు : కొట్ర బాలకవి, కస్తూరి రంగకవి.

రచనలు : (1) కవిజనరంజనము (చంద్రమతీ పరిణయము-పద్య కావ్యము) (2) ఆంధ్ర చంద్రాలోకము (3) ఆంధ్రనామ శేషము (పద్యనిఘంటుశేషము) (4) రామలింగేశ్వరశతకము (5) కవిసంశయ విచ్ఛేదము (6) శ్రీరామదండకము.

సూరనకవి – నారన్నగారి : క్రీ. శ. 19 వ శతాబ్దము ప్రారంభము. నియోగి. తండ్రి : నారన. తండ్రిపేరు ఇంటిపేరుగా వ్యవహరింప బడెను. సమకాలికులు : మండపాక కామకవి, మూరయకవి.

రచన : వనమాలి విలాసము మొ.

సూరన – గొంతేటి : క్రీ. శ. 1800 సంగర ప్రాంతము. నియోగి. తండ్రి: కాశిరాజు. తాత: రామయమంత్రి. సమకాలికులు: నాగేంద్ర కవి (బసవరాజు), బేతపూడి కృష్ణయ్య.

రచన : కృష్ణాభ్యుదయము (ఐదాశ్వాసముల పద్యకావ్యము).

సూరన – నూతనకవి : జననము : క్రీ. శ. 1650 సంగర ప్రాంతము. నియోగి. తండ్రి : తిప్పయ్య. గోదావరిమండలవాసి.

రచన : సకలజనాభిరామము (ధనాభిరామము – 3 ఆశ్వాసముల పద్యకావ్యము. ద్రాక్షారామ భీమేశ్వరస్వామి కంకితము).

సూరన – పింగళి : జననము : క్రీ. శ. 1560 సం॥ ప్రాంతము. నివాసము : నంద్యాల – కర్నూలు మండలము. తల్లి : అబ్బమ్మ. తండ్రి : అమరన్న. నియోగి. మృదుమధుర జాతీయ పదగుంఫిత మగు రచన.

రచనలు : (1) కళాపూర్ణోదయము (నవరసభరిత ప్రబంధము) (2) ప్రభావతీ ప్రద్యుమ్నము (3) గిరిజాకల్యాణము (4) గరుడ పురాణము (5) రాఘవ పాండవీయము (ద్వ్యర్థికావ్యము).

సూరన – వెన్నెలకంటి : క్రీ. శ. 1480 సం॥ర ప్రాంతీయుఁడు. ఆర్వేల నియోగి. తండ్రి : అమరమంత్రి.

రచన : ఆంధ్రీకృత విష్ణుపురాణము (రావూరి రాఘవరెడ్డి కంకితము).

సూరపరాజు – ఓఁబుమూడి : క్రీ. శ. 17 వ శతాబ్దప్రాంతము. వంది వంశము. నివాసము : జొన్నాడ – తూ. గో. జిల్లా. భట్టురాజు. తండ్రి : బ్రహ్మరాజు. తల్లి : భద్రమ్మ. గురువు : అనంతకవి. తాత : సూరయ్య.

రచన : వేంకటేశ్వరశతకము.

సూరయ – కంచిరాజు : జననము : క్రీ. శ. 1560 సం॥కు పూర్వము.

రచన : కన్నప్పచరిత్ర (ఇందలి వర్ణనలు ప్రబంధరత్నావళ్యాదులం దుదాహృతములు).

సోమనాథకవి – కొటికెలపూడి : క్రీ. శ. 16 వ శతాబ్ద ప్రారంభము. వెల్నాటివైదికులు. తాత: సోమయ్య. తండ్రి : కోటేశ్వర భట్టారకుఁడు.

రచన : విష్ణుమిత్రోపాఖ్యానము (గుంటుపల్లి – తిప్పమంత్రికి అంకితము).

సోమనాథకవి – పట్టుమట్ల : జననము : క్రీ. శ. 1650 సం॥ ప్రాంతము. ఆర్వేలనియోగి. గోదావరి మండలవాసి. తండ్రి : వేంకటామాత్యుఁడు. సమకాలికులు : దివి రమణకవి, అంగర నృసింహాకవి మొ. వారలు.

రచనలు : (1) ఆంధ్రీకృత సూతసంహిత ధర్మఖండము (స్కాంద పురాణములోనిది) (2) బృహద్ధర్మోత్తరఖండము.

సోమనాథుడు – పాలకురికి : "తత్త్వ విద్యాకలాప, కవికాసార, అన్యవాద కోలాహల, ప్రత్యక్ష భృంగీశావతార" **జననము :** క్రీ. శ. 1170 – 1220 సం.ర మధ్యకాలము. **తండ్రి :** బసవేశ్వరుడు. **అష్టభాషావిశారదుడు.**

రచనలు : (1) పండితారాధ్యచరిత్ర (2) బసవ పురాణము (3) వృషాధిప శతకము (4) అనుభవసారము – తెనుఁగురచనలు. (5) పంచగద్య సోమనాథభాష్యము (6) అన్యవాద కోలాహలము (7) చతుర్వేద సారసూక్తులు (8) రుద్రభాష్యము– సం – రచనలు. (9)బసవరగడలు (10) గంగోత్పత్తిరగడ (11) సద్గురు రగడ (12) సోమేశ్వర శతకము (13) చమత్కార రామాయణము (14) చతుర్భుజాభిషేకము (15) యావన చరిత్రము (16) గంగాగౌరీ సంవాదము (17) చెన్నమల్లు సీసములు (18) నమస్కారగద్య (19) అష్టరాంకగద్య.

సోమనాకుడు – పిడుపర్తి : జననము : క్రీ. శ. 1510 సం.ర ప్రాంతీయుడు. **తండ్రి :** బసవారాధ్యుడు. వైదికుడు. శివభక్తుడు.

రచన : (1) (ఆంధ్రీకృత)బసవపురాణము (7 ఆశ్వాసముల ద్విపద కావ్యము) (2) ప్రభులింగ లీలలు.

సోమనామాత్యుడు – పెనుమళ్ల : క్రీ. శ. 1620–1700 సం.రముల మధ్యకాలము. ఆర్వేల నియోగి. **ముత్తాత :** పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి. **తాత :** సోమనమంత్రి. శివభక్తుడు.

రచన : సీమంతినీ కల్యాణము (సోమవార వ్రతప్రభావమును దెల్పునట్టి స్థలపురాణము).

సోమనార్యుడు : 'అష్టావధాని'.

రచనలు : (1) నాట్యచూడామణి (2) స్వరరాగ సుధారసము మొ.నవి.

సోమప్పకవి – రేకపల్లి (సోమప్పశాస్త్రి) : జననము : క్రీ. శ. 1720-1790 సం. మధ్యకాలము. వైదికబ్రాహ్మణుఁడు. నివాసము : తాళ్లపూడి – తూర్పుగోదావరిజిల్లా. తండ్రి : సూర్యనారాయణ సోమయాజి. వేదశాస్త్ర పండితుఁడు. సమకాలికులు : అడిదము సూరకవి, వేనుఁగు లక్ష్మణకవి మొ.

రచనలు : ప్రద్యుమ్నాభ్యుదయము (రుక్మవతీ పరిణయము) మొ.

సోమభూపాలుఁడు-ముష్టిపల్లి : "నవభోజరాజు" క్రీ. శ. 18 వ శతాబ్దాంతమువాఁడు. గద్వాల ప్రభువు. దత్తత తండ్రి : తిరుమలరాయఁడు. విద్వత్తోషకుఁడు. చెన్నకేశవస్వామి భక్తుఁడు.

రచనలు : (1) రతిరహస్యము (హరిభట్టు మూలమునకు ఆంధ్రీకరణము) (2) అష్టపదులు (జయదేవుని గీతగోవిందమునకు విపులీకరణము).

సోమయ్య-పెదపాటి : "కవిలోకబ్రహ్మ" జననము : క్రీ. శ. 1550 సం.కు పూర్వము. ఆంధ్రగీర్వాణ పండితుఁడు.

రచనలు (1) అరుణాచల పురాణము (2) కేదారఖండము (3) త్రిపురవిజయము (4) శివజ్ఞాన దీపిక మొ.

సోమయ్య – దామరాజు : జననము : క్రీ.శ. 1560 సం.కు పూర్వము.

రచన : భరతము.

సోమరాజకవి – పుసులూరి (బాలకృష్ణదాసు) : జననము : 1500-1700 సం. మధ్యకాలముగా అంచనా వేయబడినది. నివాసము : ఇల్లిందలపట్టు – తణుకు తాలూకా. తల్లి : పాపమ్మ. తండ్రి : ఉమాపతి. మొదటి నివాసము: పుసులూరు – గుంటూరుమండలము.

రచనలు : (1) ఇంపు శతకము (2) బాలగోపాల శతకము (చారులీల శతకము-ఉపకర్ణామృతము) (3)నందనందన శతకము మొ.

సోమలింగయ్య - చదువుల : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతము. శైవబ్రాహ్మణుడు. తల్లి : అన్నపూర్ణమ్మ. తండ్రి : వెంకటాచలము. సమకాలికులు : వేగినాటి కొండనార్యుడు, ఘట్టుప్రభువు, రామావజ్ఝుల కొండుభట్టు మొ.

రచన : మదనసాయిక విలాసము (ఐదాశ్వాసముల శృంగార కావ్యము - శ్రీశైల మల్లికార్జునస్వామికి అంకితము).

సోముడు - కాలము: "సర్వజ్ఞ" జననము: క్రీ.శ. 1360 సం. ప్రాంతము. నియోగి. నెల్లూరివాసి. ఎఱ్ఱాప్రెగడ రచియించిన హరివంశమున్న ప్పటికి ఏలనో తిరిగి ఉత్తరహరివంశమను గ్రంథమును రచించెను.

రచనలు :(1) ఉత్తరహరివంశము(ఇతిహాసము) (2) వసంతవిలాసము (కావ్యము) (3) హరివిలాసము.

సోమేశ్వరారాధ్యుడు : జననము : 18వ శతాబ్దారంభము. గురువు పాలకుర్కి- సోమనాథుడు.

రచనలు : (1)అన్యవాద కోలాహలము (గురువు వ్రాసిన సంస్కృత మూలమునకు ఆంధ్రీకరణము) (2) సోమనాథలింగశతకము.

స్థానాపతి - విశ్వనాథనాయకుని : క్రీ.శ. 1629-64 మధ్య మధురను పాలించిన విశ్వనాథనాయకుని కాలమువాడు.

రచన : (1) రాయవాచకము (విజయనగర చరిత్ర-వచనము).

హరిభట్టు - చంద్రాభట్ల :- జననము : క్రీ. శ. 1513 సం.రము. వైదికుడు. తండ్రి: రామపండితుడు. ఖమ్మమెట్టు వాస్తవ్యుడు.

రచనలు : (1) ఆంధ్రీకృత మత్స్యపురాణము (రంగనాథున కంకితము) (2) ఆంధ్రీకృత వరాహ పురాణము (3) అన్నదాన మాహాత్మ్యము (4) ఉత్తర నృసింహపురాణము (5) ఇంద్ర సేనము (6) కామందకము (7) పంచతంత్రము (8) పురాతన

చరిత్రము (9) కవుల షష్టము (10) రంగనాథ శతకము (11) అరుణాచలపురాణము (12) భాగవతము (13) వరాహ పురాణము.

హాలచక్రవర్తి :- "సాహానాంక" ఆంధ్రుడు. రాజభాషను మహారాష్ట్రభాషగా గ్రహించినవాఁడు.

రచనలు : ప్రాకృతగాథలు (సేకరించినవి, స్వయముగా వ్రాసినవి కలవు. దీనికే గాథాసప్తశతి యనిపేరు).

హళక్కి భాస్కరుఁడు : క్రీ. శ. 1295 – 1360 సం. మధ్యకాలము.
సమకాలికులు : విన్నకోట పెద్దన, మారన మొ. వారు.

రచనలు : (1) దశగతులు (2) భాస్కర రామాయణము (ఇతఁడు అరణ్యకాండమును, కిష్కింధకాండమునందు ఉత్తరభాగమును, సుందర యుద్ధకాండలలో పూర్వభాగమును రచించెను. తన కుమారుఁడగు మల్లికార్జునభట్ట, శిష్యుఁడగు కుమార రుద్రదేవుఁడు పరిశిష్టమును పూరించిరి).

హొన్నయ్య – చరిగొండ : క్రీ. శ. 1700 సం. ప్రాంతమువాఁడు.
నివాసము : చరిగొండ–మహబూబునగరుజిల్లా.

రచన : జ్యోతిషరత్నాకరము (పద్యకావ్యము).

తెనుఁగుకవులు

అంకభూపాలుఁడు - దామెర 587
అక్కచాంపాత్యుఁడు 587
అఖండ సచ్చిదానందావధూత 587
అధర్వణాచార్యులు 587
అధోక్షజుఁడు 588
అనంతకవి - చిత్రకవి 588
అనంతదాసకవి - తుపాకుల 588
అనంతభూపాలుఁడు - మట్ల 588
అనంత యజ్వ - రేవూరి 588
అనంతయ్య - బాలకవి 588
అనంతయ్య - మడికి 589
అనంతయ్య - రేవూరి 589
అనంతరామకవి - పరశురామపంతుల 589
అనంతామాత్యుఁడు 589
అనంతార్యుఁడు 589
అన్నమయ్య - యథావాక్కుల 590
అన్నమరాజు - కానుకొలను 590
అన్నమాచార్యులు - తాళ్ళపాక 590
అన్నయకవి - తెనాలి 590
అన్నయ్య - వెన్నెలకంటి 591
అప్పకవి - కాకునూరి 591
అప్పన మంత్రి 591
అప్పనార్యుఁడు - నెప్పల్లె 591
అప్పన్న 592
అప్పన్నమంత్రి - పరాతం 592
అప్పవ్వకవి - రత్నాకరము 592
అప్పయ్యకవి - వైజర్సు 592
అప్పలాచార్యులు - కామసముద్రము 592
అప్పలాచార్యులు - సంబతిఘలు 593
అబ్బయామాత్యుఁడు - కనుపర్తి 593
అమరేశ్వరశాస్త్రి - కంభంపాటి 593
అమరేశ్వరుఁడు - చిమ్మపూడి 593
అయ్యనకవి - కంచెర్ల 593
అయ్యమాచార్యులు 593
అయ్యలభాస్కరకవులు - అయ్యలరాజు 594
అయ్యలార్యుఁడు 594
అళఘరికవి - వెలిదండ్ల 594
అష్టావధానకవి 594
అహోబలకవి 594
ఆంధ్రకాళిదాసు 594
ఆనందకవి - మంగళగిరి 594
ఇమ్మడి జగదేవరాయలు - రాణా 595
ఉదయాదిత్యుఁడు 595
ఎఱ్ఱన - కూచిరాజు 595
ఎఱ్ఱనార్యుఁడు - పెదపాటి 595
ఎఱ్ఱభూపతి - బద్దెపూడి 595
ఎఱ్ఱయకవి - ఎడపాటి 596
ఎఱ్ఱాప్రెగడ - చెదలవాడ 596
ఎఱ్ఱాప్రెగడ - పెదపాటి (ఎఱ్ఱన) 596
ఎల్లన - కావూరి 596
ఎల్లన - చింతలపల్లి 596
ఎల్లనార్యుఁడు - చింతలపూడి 596
ఎల్లనార్యుఁడు - పింగళి 597
ఎల్లారెడ్డి - కామినేని 597
ఏకామ్రనాథుఁడు 597
ఏకోజీ మహారాజు 597
ఔబళకవి - పొన్నతోట 597
కంఠీరవరాజు 598

కందనామాత్యుఁడు 593
కదిరీపతి - పాలవేకరి 593
కమలనాథామాత్యుఁడు 593
కవిచౌడప్ప 593
కవిభల్లటుఁడు 593
కవిరాక్షసుఁడు 593
కనవరాజు - తేళ్లపూడి 599
కస్తూరి రంగకవి 599
కాచెవిభుఁడు - విఠలరాజు 599
కామకవి - మండపాక 599
కామశాస్త్రి - మండ 600
కామేశ్వరకవి - ప్రయాగ 600
కామేశ్వరకవి - లింగనమఖి 600
కాళకవి - చెంగల్వ 600
కిచ్చెయ్య - అవుడూరి 600
కుప్పకవి - ఆలూరి 601
కుమారగిరిరెడ్డి - కొండవీడు 601
కుమారధూర్జటి-వేంకటార్యుఁడు 601
కుమార రుద్రదేవుఁడు 601
కుమారానంతరాజు - మట్ల 601
కుమ్మరి మొల్ల 601
కూర్మనాథకవి - గోగులపాటి 602
కృష్ణకవి 602
కృష్ణకవి - వెలగపూడి 602
కృష్ణదాసు 602
కృష్ణదాసు - తిరుక్కడయూరి 603
కృష్ణదేవరాయలు - తుళువ 603
కృష్ణమాచార్యుఁడు 603
కృష్ణమాచార్యులు - తిరుమల 603
కృష్ణమాచార్యులు - ధర్మవరం 603
కృష్ణయ్య - కామనూరి 603
కృష్ణయ్య - బేతపూడి 604
కృష్ణాధ్వరి 604
కేతన 604
కేతన - భాస్కరుని 604
కేతన - మూలఘటిక 604
కేశవయ్య - సురపురము 604
కేసన, మల్లనకవులు - బమ్మెర 605
కైపమాయన కవి 605
కొండనార్యుఁడు - వేగినాటి 605
కొండయ - బొడ్డపాటి 605
కొండుభట్టు - చెరుకూరి 605
కొండుభట్టు - రామాభట్టల 605
కొండ్రాజు - వరహగిరి 606
కొమ్మయ - నిశ్శంకుని 606
కోటయ - కొండవీటి 606
కోటీశ్వరుఁడు 606
కోదండపతి - గుడిపాటి 606
కోదండరామకవి - చింతగుంట 606
కోనరాట్కవి - వద్దిపర్తి 606
కోనేటి దీక్షిత చంద్రుఁడు 607
కోనేరుకవి - దోమారి 607
క్షేత్రయ్య (క్షేత్రజ్ఞుఁడు) 607
గంగనకవి 607
గంగరాజు - చిరుమూరి 608
గంగాధరకవి 608
గంగాధరకవి - అద్దంకి 608
గంగాధరుఁడు - కాకమాని 608
గట్టయ్య - కనకదండి 608
గణపతిదేవుఁడు - అనియాది 608
గణపనారాధ్యుఁడు 609
గణపయ్య - పేరుసోముల 609
గణపయ్య - రాయసం 609
గిరిరాజకవి 609
గురురాజకవి - పడకండ్ల 609
గుర్వరాజు - వణుకూరి 610
గోకరుఁడు 610
గోపన్న - కంచెర్ల 610
గోపన్న - నాదెండ్ల 610
గోపమంత్రి 610
గోపరాజు - (వి) కోవలె 610
గోపరాజు - పెమమెత్స 610

గోపాలకృష్ణకవి - కుందావజ్ఝల 611
గోపాలమంత్రి - చింతలపల్లి 611
గోపాలయ్య - పల్లవి 611
గోపాలరాయకవి - మానూరి 11
గోపీనాథకవి 611
గోపేంద్రతిప్ప భూపాలుఁడు - సాళువ 611
గోవిందకవి - పోలూరు 611
గోవిందమంత్రి - కుందుర్తి 612
గౌరనమంత్రి 612
గౌరీకాంతకవి - కాళ్లకూరి 612
ఘట్టుప్రభువు 612
చంద్రమరాజు 612
చంద్రశేఖరకవి - వెన్నెకంటి 613
చతురకల్లినాథుఁడు 613
చతురదామోదరుఁడు 613
చాళుక్యసోమేశ్వరుఁడు 613
చిక్కయ్య - చందలూరి 613
చిట్టమరాజు - కట్టవరపు 613
చిట్టికామశాస్త్రి - మండ 613
చిననారాయణనాయకుఁడు - సవరం 613
చిన్నతిరుమలాచార్యులు - తాళ్ళపాక 614
చిన్నన్న - తాళ్లపాక 614
చెన్నకృష్ణకవి 614
చెన్నకృష్ణమాచార్యులు - మరింగంటి 614
చెన్నబసవేశ్వరుఁడు - కాశీ 615
చెన్నమరాజు - చెన్నమరాజు 615
చెన్నశౌరి - ప్రోలుగంటి 615
చౌడప్ప - కుందవరపు 615
చౌడయ్య - గంగరాజు 615
చాయాపతి - చింతలపల్లి 616
జక్కయ్యకవి 616
జగన్నాథకవి 616
జగన్నాథకవి - రామాప్రెగడ (పెదపాటి) 616
జగన్నాథము - తిరుమలశెట్టి 616
జగన్నాథరావు - పోనుగోటి 617
జగ్గకవి - కూచిమంచి 617
జన్నయ్య - అనంతరాజు 617
జన్నయ్య - వెన్నెలకంటి 617
తమ్మభూపాలుఁడు - పూసపాటి 617
తమ్మయ్య - సారంగు 618
తాతంభట్టు - వెల్లంకి 618
తిక్కనసోమయాజి - కొట్టరువు 618
తిప్పన్న - రావిపాటి 618
తిప్పరాజు - కుడిచెర్ల 618
తిమ్మకవి - కూచిమంచి 619
తిమ్మక్క - తాళ్లపాక 619
తిమ్మనార్యుఁడు - (తిరుమలార్యుఁడు) 619
తిమ్మన్న - నంది 619
తిమ్మన్న - పుష్పగిరి 619
తిమ్మన్న - లింగముగుంట 620
తిమ్మభూపాలుఁడు - బిజ్జుల 620
తిమ్మయ - తామరపల్లి 620
తిమ్మయ మంత్రి - నైషధము 620
తిమ్మయసెట్టి - ఇటుకల 620
తిమ్మయ్య - ఆతుకూరి 620
తిమ్మయ్య - కుంటముక్కల 621
తిమ్మరాజు 621
తిమ్మరాజు - సిద్ధరాజు 621
తిరుమలకవి 621
తిరుమల కొండయార్యుఁడు - రేవణూరి 621
తిరుమలనాథకవి - శృంగారకవి 622
తిరుమల భట్టారకుఁడు 622
తిరుమలరాయఁడు 622
తిరువెంగళకవి - పచ్చకప్పురపు 622

తిరువేంగళనాథుడు - తాళ్ళపాక - (చిన్నన్న) 622
తులబాజి - తుక్కోజి - (మహారాజు) 622
తెలగన్న - పొన్నగంటి 623
దేశికకవి 623
త్యాగరాజు - కాకర్ల 623
త్రిపురాంతకుడు - అయ్యలరాజు (తిప్పయ్య) 623
త్రిపురాంతకుడు - రావిపాటి 624
త్రివిక్రముడు 624
దత్తప్పకవి - బద్దెపూటి 624
దత్తాత్రేయయోగి 624
దత్తోజిపండితుడు - వేమగంటి 624
దుగ్గయ్య - దగ్గుపల్లి 624
దేవరాజభట్టు 625
దోనయామాత్యుడు 625
ధర్మనామాత్యుడు - సిరిపెగడ 625
ధర్మన్న - చరిగొండ 625
ధూర్జటికవి 625
నంజరాజు - కళువె 626
నంది మల్లయ్య - ఘంట సింగయ్య 626
నన్నయకవి - మోచర్ల 626
నన్నయ్యభట్టు 627
నన్నెచోడదేవుడు 627
నరసకవి - చెళ్ళపిళ్ళ 627
నరసకవి - బడుగలపాటి 627
నరసింహకవి - కొనాల 628
నరసింహకవి - చరిగొండ 628
నరసింహకవి - వల్లూరి 628
నరసింహభట్టు - ఆమడూరి 628
నరసింహరాయకవి - వనము 628
నరసింహాచార్యులు - ముడుంబ 628
నవనప్ప 629
నాగదేవభట్టు 629
నాగనాథుడు - పశుపతి 629
నాగభూషణకవి - మల్లంపల్లి 629
నాగరాజు - చెన్నాప్రగడ 629
నాగశాస్త్రి - బృహత్తాటూకము 629
నాగేంద్రకవి 630
నాగేంద్రకవి - బసవరాజు 630
నాచనసోముడు 630
నామయోగి 630
నారయ - వెలిగందల 630
నారసామాత్యుడు - కంభంపాటి 630
నారాయణకవి - అయ్యలరాజు 630
నారాయణకవి - దిట్టకవి 631
నారాయణకవి - మూబగుంట 631
నారాయణకవి - వెల్లంట్ల 631
నారాయణభట్టు 631
నారాయణ శివయోగి - కొటికలపూడి 631
నింబగిరిశాస్త్రి - గోవిందు 631
నిమ్మనాథుడు - పిడుపర్తి 632
నీలాద్రికవి - అడిదము 632
నృసింహకవి 632
నృసింహకవి - అంగర 632
నృసింహకవి - ఎల్లకర 632
నృసింహకవి - (సంకుసాల) టంకసాల 632
పండరీనాథకవి - మోదుకూరి 633
పండితారాధ్యుడు 633
పట్టాభిరామకవి 633
పట్టాభిరామశాస్త్రి - వేదం 633
పద్మకవి 633
పరమానందయతి 634
పానకాలరాయడు - తాడేపల్లి 634
పాపయ్యకవి - పచ్చమెట్ట 634
పాపయ్య - మాచవరపు 634
పాపరాజు - కంకంటి 635
పామనాయకుడు - బహిరి 635
పార్థసారథిశెట్టి - అయ్యన్నకోట 635
పినవీరభద్రకవి - పిల్లలమర్తి 635

పిన్నయప్రభాకరుఁడు - ఎలకూచి (పినయాదిత్యుఁడు) 635
పుణికొండలకవి 636
పురుషోత్తమకవి - కాసుల 636
పురుషోత్తమకవి - కొండమడుగు 636
పురుషోత్తమ దీక్షితుఁడు 636
పుష్పదంతుఁడు 636
పెదకెంపరాయఁడు 636
పెదకోమటివేమారెడ్డి 636
పెదతిరుమలయ్య - తాళ్లపాక 637
పెద్దన - అల్లసాని 637
పెద్దన - చిత్రకవి 637
పెద్దన - విన్నకోట 637
పెద్దనకవి - ఎలుగంటి 638
పెద్దనసోమయాజి - కాణాద 638
పెద్దయ్య - ఒడ్డెపూడి 638
పెద్దరామయ్య - పోడూరి 638
పెద్దిరాజు - పొన్నాడ 638
పెమ్మన - భావన 638
పెరియణ్ణకవి - ఉప్పుగుండూరు 638
పేరకవి - భ (ఛ) ల్లా 639
పేరయకవి - బుద్ధిరాజు 639
పేరయ్య - బొడ్డపాటి 639
పేరయ్యకవి - మండపాక 639
పేరయ్యలింగము - ఆజ్జరపు 639
పోచన 640
పోతన - బమ్మెర 640
పోతరాజు 640
పోలమరాజు 640
ప్రతాపరుద్రుఁడు 641
ఫణిభట్టు 641
బద్దెన 641
బప్పనకవి 641
బలభద్రకవి - కవిధాటి 641
బసవకవి - పిడుపర్తి 641
బసవన్న - శాచిరాజు 642
బసవయ్య - అంగర 642
బాపయకవి - అల్లమరాజు 642
బాలకవి - కొట్ర 642
బాలభాస్కరకవి - అడిదము 642
బాలసరస్వతి - ఎలకూచి 643
బుచ్చెన్నశాస్త్రి - ములుపాక 643
బుద్ధారెడ్డి - గోన 643
బ్రహ్మయ్యలింగము - ముదిగొండ 643
భగవత్కవి - సత్యవోలు 643
భద్రభూపాలుఁడు 644
భవానీశంకరుఁడు - ఈదురుపల్లి 644
భానుకవి 644
భావనామాత్యుఁడు - రేటూరి 644
భావనారాయణ - కలిదిండి 644
భావనారాయణ - జయంతి 645
భాస్కరకవి - శ్రీపతి 645
భాస్కరపంతులు 645
భాస్కరమంత్రి 645
భాస్కరాచార్యులు 645
భీమకవి - వేములవాడ 646
భైరవికవి 646
మంచెన 646
మడివ్యాలయ్య - మఠం 646
మనుమంచభట్టు 647
మన్నారయ్య 647
మల్లన - తరిగొప్పుల 647
మల్లన - పావులూరి 647
మల్లన - మలయమారుతం 647
మల్లన - మాదయగారి 648
మల్లన యోగి 648
మల్లయ్య - చదలవాడ 648
మల్లయ్య - నందూరి 648
మల్లయ - నంది 648
మల్లయ - నందికాయల 648
మల్లారెడ్డి - కామినేని 648
మల్లారెడ్డి - దేశాయి 649

మల్లికార్జున పండితుఁడు 649
మల్లికార్జున పండితుఁడు – మల్లంపల్లి 649
మల్లికార్జునభట్టు – కాకవల్లి 649
మల్లభట్టు – ఘటసాని 650
మాచనా మాచ్యుఁడు 650
మాడపుకవి 650
మాతృభూతకవి 650
మాధవమంత్రి 650
మాధవరాజుకవి – కేచర్ల 651
మాధవరాజులు – సురక్షి 651
మాధవుఁడు – ప్రణిధవు 651
మాయుకవి – క్షిప 651
మారన 651
మారయకవి 651
మారవికవి 651
ముత్తేరాజు – నెల్లూరి 652
ముద్దయ కవి 652
ముద్దరాజు – రెడ్డిపల్లె 652
ముద్దపళని 652
ముద్దరంగ చొక్కనాథుఁడు 652
ముమ్మయ – బైతరాజు 652
ముమ్మడి తిమ్మభూపతి – సుగటూరి 652
మూర్తి – కొకమాని 653
మృత్యుంజయుఁడు – త్రోత్తలంక 653
మెల్ల – ఆకుతూరి 653
మోహనాంగి 653
యల్లకవి – చింతలపూడి 653
యాదవామాత్యకవి 654
యోగానందావధూత 654
యోగానందుఁడు – ఉన్నవ 654
రంగకవి – కస్తూరి 654
రంగన – చక్రపాణి 654
రంగనాథుఁడు 654
రంగప్ప – బంగారు 655
రంగప్పరాజు – రామరాజు 655
రంగయ్య – అనమూర్తి 655
రంగరాజు – రెంటూరి 655
రంగాజమ్మ 656
రఘునాథ భూపాలుఁడు 656
రమణకవి – దివి 656
రమణకవి – చిత్రకవి 656
రమణప్పకవి – ప్రతి 656
రాచమల్లు కవులు 657
రాచవేటికవి 657
రాచిరాజు – పూసపాటి 657
రాజకవి – తురగా, బాలసరస్వతి – అయ్యంకి 657
రాజలింగకవి 657
రామకవి – తురగా 657
రామకవి – లింగమగుంట 657
రామకృష్ణకవి – అల్లమరాజు 658
రామకృష్ణుఁడు – తెనాలి 658
రామభద్రకవి 658
రామభద్రకవి – తెనాలి 658
రామభద్రకవి – చేవగుప్తాపు 658
రామభద్రకవి – శ్రీపతి 659
రామభద్రుఁడు – అయ్యలరాజు 659
రామభద్రుఁడు – ముద్దరాజు 659
రామప్ప 659
రామమూర్తి – పరశురామసంతుల 660
రామనామాత్యుఁడు 660
రామయమంత్రి – ధరణిదేవుల 660
రామయామాత్యుఁడు 660
రామయోగికవి – నడిమింటి 660
రామయ్య – ఆంధ్రకవి 661
రామయ్య – కటికినేని 661
రామయ్య – వాసిరాజు 661
రామరాజభూషణుఁడు – (భట్టుమూర్తి) 661
రామరాజు – ఎలంటూర్తి 661
రామలింగకవి – గద్దె 662
రామలింగకవి – తెనాలి 662

రామాచార్యులు - కొత్తపల్లి 662
రామానుజయ్య - వీణ 662
రామానుజాచార్యులు - అచ్చి 663
రామానుజాచార్యులు - కొండ్రవేటి 663
రామానుజాచార్యులు - సముద్రాల 663
రామామాత్యుఁడు 663
రాయరఘునాథ (తొండమాన్) రాజు 663
రుద్రభట్టు 663
రుద్రయ్య - కందుకూరి (కంసాలి రుద్రయ్య) 663
రేచన 664
లక్ష్మణకవి - ఏనుఁగు 664
లక్ష్మణకవి - గార్లపాటి 664
లక్ష్మణకవి - పైడిపాటి 664
లక్ష్మణాచార్యుఁడు - అచ్చి 664
లక్ష్మణాచార్యుఁడు - నిమ్మల 665
లక్ష్మీధరుఁడు - చెరుకూరి 665
లక్ష్మీధరుఁడు - లొల్లా 665
లక్ష్మీనరసయ్య - చాట్రాతి 665
లక్ష్మీనారాయణకవి - బండారు 665
లక్ష్మీపతి - వీణెము 665
లింగకవి - గంగకవి 666
లింగకవి - పోశెట్టి 666
లింగకవి - భద్రకవి 666
లింగన్న - తక్కెళ్ళపాటి 666
లింగమూర్తి - పరుశురామపంతుల 666
లింగయ్య 666
లింగరాజు 667
లింగరాజు - ధూర్జటి 667
లీలావతి 667
వటమూలకవి 667
వడ్డికవి - వెణుతుర్ల 667
వరదరాజు - కట్టా 667
వల్లభరాయఁడు - వినుకొండ 667
వల్లభసూరి - కోడూరి 667
వాదీంద్రచూడామణి 668
వాలేశ్వరుఁడు - మల్లవరపు 668
వాసుదేవయోగి 668
విజయరంగచొక్కనాథుఁడు 668
విజయరాఘవనాయకుఁడు 668
విజయరామరాజు - పూసపాటి 669
విరించిమిశ్రుఁడు 669
విరూపాక్షుఁడు - శ్రీగిరి 669
విశ్వనాథకవి - వెణుతురుబల్లి 669
విశ్వేశ్వరకవి 669
విశ్వేశ్వరభట్టు 670
విశ్వేశ్వర శివదేశికులు 670
వీరన్న - పోచిరాజు 670
వీరభద్రకవి - అయ్యగారి 670
వీరభద్రకవి - వక్కలంక 670
వీరయ్య - పిల్లలమఱ్ఱి 671
వీరయ్య - పోతరాజు 671
వీరరాఘవకవి - చింతలపల్లి 671
వీరరాఘవకవి - నెల్లూరి 671
వీరరాఘవకవి - రాయభట్టు 671
వీరరాజు - కళువె 671
వీరశరభకవి - కంచి 672
వీరశరభేంద్రుఁడు - బాణాల 672
వీరాస్వామి - ఏనుఁగుల 672
వెంకన్న - తక్కసీల 672
వెంకనార్యుఁడు - చల్లపల్లి 672
వెంకనార్యుఁడు - నుదురుపాటి 672
వెంకనార్యుఁడు - వెలగపూడి 672
వెంకయ్య - అందుగుల 673
వేంకటకవి - గణపవరపు 673
వేంకటకవి - చేమకూర 673
వేంకటకవి - ఢిల్లీ 673
వేంకటకవి - వంకాయలపాటి 673
వేంకటకృష్ణకవి - గుమగుటూరి 674

వేంకటకృష్ణప్పనాయకుఁడు – సమఖం 674
వేంకట (రె) కవి 674
వేంకటదాసకవి – గుడారు 674
వేంకటదాసకవి – రాపాక 674
వేంకటదాసు – కొండూరి 675
వేంకటనృసింహకవి – వైడిపాటి 675
వేంకటనాథకవి – వైచరాజు 675
వేంకటపతి – దామెర్ల 675
వేంకటపతి – వైడిమఱ్ఱి 675
వేంకటపతి – రాయసం 676
వేంకటపతి – రోసనూరి 676
వేంకటపతి – వెలిదండ్ల 676
వేంకటపతి – శ్రీ పూసపాటి 676
వేంకటపతి – శేషము 676
వేంకటపతి సోమయాజి – కామరసు 677
వేంకటయ్య – చెంగల్వ 677
వేంకటయోగి – మాశేతల్లి 677
వేంకటరమణ – గూళికల్లు 677
వేంకటరమణకవి – ముడియము 677
వేంకటరామకవి – శ్రీనాథుని 678
వేంకటరాయకవి – ధూర్జటి 678
వేంకటస్వామి – శ్రీధరమల్లె 678
వేంగనాచార్యుఁడు – వెలగపూడి 678
వేమనయోగి 678
వేమభూపతి – పెదకోమటి 678
శంకరకవి 679
శంకరకవి – శంకర 679
శరభాంకకవి 679
శహాజీమహారాజు 679
శాలిహోత్రుఁడు 680
శివదేవమంత్రి 680
శివరామకవి – వెల్లూరి 680
శివరామయ్య – కోట 680
శుద్ధసత్త్వ వేంకటాచార్యుఁడు 680
శేషనారాధ్యుఁడు – నాగలూరి 680
శేషప్ప కవి 681
శేషాచలకవి – నివృత్తి 681
శోభనాద్రి – వెన్నూరి 681
శ్యామరాయకవి 681
శ్రీగిరన్న – వెన్నపల్లు 681
శ్రీగిరికవి – తెనాలి 681
శ్రీనాథకవి 681
శ్రీనివాస అయ్యంగారు 682
శ్రీనివాసకవి – కొడిచర్ల 682
శ్రీనివాసుఁడు – తాళ్ళపాక 682
సంగమేశ్వరకవి 682
సంగమేశ్వరారాధ్యుఁడు – వేమనారాధ్యుల 682
సంజీవకవి – కొమరగిరి 683
సంజీవరాయకవి – రావూరి 683
సత్యనారన – కొఱవి 683
సదానందవరదరాజయోగి 683
సన్యాసికవి – అమలాపురపు 683
సరస్వతీసోమయాజి – పట్టమట్ట 684
సర్వజ్ఞసింగభూపాలుఁడు 684
సర్వదేవుఁడు 684
సర్వప్ప – కొక్కె 684
సారంగపాణి 684
సింగన్న 684
సింగన్న – ఏర్చూరి 684
సింగన్న – మడికి 685
సింగనార్యుఁడు – చిత్రకవి 685
సింగయ – గోపాలుని 685
సింగరయ్య – చిత్రకవి 685
సింగరాచార్యులు – మరింగంటి 685
సింగనామాత్యుఁడు – కర్ణపార్యము 686
సిద్ధనవైగడ 686
సిద్ధరామకవి 686
సిద్ధేంద్రుఁడు 686
సీతారాముఁడు – ఆణిపిళ్ళ 686
సీనయ్యకవి 687

సుబ్బన్న - [illegible]కవి 687
సుబ్బరాయకవి - ముప్పిరాల 687
సుబ్రహ్మణ్యకవి 687
సుబ్బాస్త్రి - గార్లేయచ్చరము 687
సుభద్రమ్మ - మదిన 687
సూరకవి - అడిదము 688
సూరనకవి - సారన్న గారి 688
సూరన - గొంతేటి 688
సూరన - సూతనకవి 688
సూరన - పింగళి 688
సూరన - వెన్నెలకంటి 689
సూరపరాజు - ఊరుమూడి 689
సూరయ - కంచిరాజు 689
సోమనాథకవి - కొటికలపూడి 689
సోమనాథకవి - పట్టుమట్ట 689
సోమనాథుడు - పాలకురికి 690
సోమనాథుడు - పిడుపర్తి 690
సోమనామాత్యుడు - పెనుమళ్ళ 690
సోమనార్యుడు 690
సోమప్పకవి - శేకపల్లి (సోమప్పశాస్త్రి) 691
సోమభూపాలుడు - ముష్టిపల్లి 691
సోమయ్య - పెదపాటి 691
సోమయ్య - దామరాజు 691
సోమరాజకవి - వుసులూరి 691
సోమలింగయ్య - చదువుల 692
సోముడు - నాచన 692
సోమేశ్వరారాధ్యుడు 692
స్థానాపతి - విశ్వనాథనాయకుని 692
హరిభట్టు - చంద్రాభట్లు 692
హాలచక్రవర్తి 693
హుళక్కి భాస్కరుడు 693
హొన్నయ్య - చక్కొండ 693

విద్యార్థికల్పతరువు

ద్వితీయ సంపుటము

ఆధునికాంధ్ర రచయితల (కవుల) సంగ్రహచరిత్ర

(1801 - 1950 సం. వఱకు)

అచ్చమాంబ-గుండు : జననము : క్రీ.శ. 19వ శతాబ్దము. తెలుగాణ్య శాఖకుఁ జెందినయామె. గుండు వాసుదేవశాస్త్రిగారి మేనకోడలు.

రచనలు : (1) కాళహస్తీశ్వర కల్యాణోత్సవము (2) రామేశ్వర యాత్ర (3) శమంతకమణి (నాటకము) మొ.

అచ్చమాంబ - బండారు : జననము: క్రీ. శ. 1874 సం.రము. జన్మస్థానము : నందిగామ. భర్త : మాధవరావు. తల్లి : గంగమ్మ. తండ్రి : కొమఱ్ఱాజు వేంకటప్పయ్య పంతులు. సోదరుఁడు: లక్ష్మణ రావు.

రచనలు : (1) అబలా సచ్చరిత్ర రత్నమాల (3 భాగములు) (2) పౌరాణిక స్త్రీలచరిత్రము (3) చారిత్రక స్త్రీలచరిత్రము (4) విదేశ రమణీమణుల చరిత్రము మొ.

అచ్యుతరామశాస్త్రి - జూలూరి : తండ్రి : అప్పయ్యశాస్త్రి. ఉపాధ్యాయవృత్తి. ఆంధ్రగీర్వాణములందు సుపరిచితులు.

సంస్కృత రచనలు . (1) హనుమద్విజయము (2) రామతారక తారకావళి. ఆంధ్రమున రచనలు : (3) రామశతకము (4) నాగేశ్వరశతకము (5) భక్తిరస ప్రధాన కీర్తన శతకము (6) మీరాబాయి (హరికథ) (7) ఆంధ్ర రఘువంశము

(కావ్యము) (8) అనిరుద్ధ వివాహము (నాటకము) (9) అన్న దాన మహిమ (వచనము) (10) భారతహారికథా పంచకము మొ.

అచ్యుతరామశాస్త్రి – మల్లాది :– జననము : 20 వ శతాబ్దారంభము. రచన : సకూ-బాయి (నాటకము).

అచ్యుత రామశాస్త్రి – వోగేటి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్రగీర్వాణ పండితులు. నివాసము: హైదరాబాదు. భారతీయ రచయితల సమితి సభ్యులు.

రచనలు : (1) కనబడని కామరాజు (నాటకము), (2) బండ బైరాగి, (3) శంకరాచార్యచరిత్రము (పద్యకావ్యము) మొ.

అనంతకృష్ణశర్మ – రాళ్లపల్లి : జననము : నందననామ సం.ర మాఘశుద్ధ సప్తమి. 23 జనవరి 1893 సం.రము. నివాసము : రాళ్ళపల్లి గ్రామము-కల్యాణదుర్గము తాలూకా-అనంతపురంజిల్లా. మైసూరు మహారాజావారి కళాశాలలో తెలుఁగు పండితులు. తిరుపతి విశ్వవిద్యాలయమున ప్రాచ్యగ్రంథ పరిశోధకులు.

రచనలు : (1) రఘువంశము (2) మీరాబాయి (3) భార్గవీపంచ వింశతి (4) తారాదేవి (5) లీల (వచనము) (6) వేమన (7) తిక్కన (8)సారస్వతోపన్యాసములు (9) నాచనసోముఁడు (10) శాలివాహనగాథా సప్తశతి సారము (11) స్పర్ధాకావ్యము (12) మహీశూరరాజ్యాభ్యుదయము మొ.

అనంతమ్మ – మదమంచి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము. సాహిత్యవిపాసగల విదుషీమణి.

రచనలు : (1) మాంచాల (2) నాయకురాలు (3) సీతమ్మపెండ్లి (4) వర్షర్తువు (5) పల్లెదారులు మొ. ఖండకావ్యములు.

అనంతశయనంఆయ్యంగార్ – మారభూషి : జననము : 4 ఫిబ్రవరి 1891 సం.ర. స్వస్థానము: తిరుచానూరు : చిత్తూరుజిల్లా. సుపరిచిత భాషలు : తెలుగు, హిందీ, తమిళము, సంస్కృతము, ఇంగ్లీషు మొ.

రచన : మన పార్లమెంటు (ఇంగ్లీషు రచన. పెక్కు-భాషలలో అనువదింపఁబడిన గ్రంథము.)

అనసూయా దేవి – దొప్పలపూడి : జననము : క్రీ. శ. 1919 సం.రం. నివాసము : చేటూరు, బాపట్లతాలూకా, గుంటూరుజిల్లా. తల్లి : మాణిక్యమ్మ. తండ్రి : కమ్మ చౌదరి. భర్త : రత్నం. గురువు : తుమ్మల సీతారామమూర్తి చౌదరి.

రచనలు : (1) దీపజ్యోతి (2) పరిచయము (3) పాలు (4) అశ్రు తర్పణము (5) ఉషశ్శ్రీ (6)విహంగవిలాపము (7)విరాగిణి మొ.

అన్నపూర్ణమ్మ – ఆత్మూరి : జననము : క్రీ. శ. 1875 సం.రము. తండ్రి : కొల్లిపర శ్రీరాములు(వీరు మదరాసులో తహసీలుదారు). ఈమెకుమార్తె : సీమకుర్తి సత్యవతీదేవి.

రచన : కుమార సుగుణబోధిని మొ.

అన్నపూర్ణాదేవి – అమృతకవి : జననము : క్రీ. శ. 1922 సం.రము. జన్మస్థానము, నివాసము : విజయనగరము.

రచనలు : (1) పిల్లల బొమ్మల పంచతంత్రము (2) గులేబకావళి (3) శకుంతల (4) మహాపతివ్రతలకథలు (5) శతకసంపుటి మొ.

అన్నాజీశర్మ – ఫీలుఖానా : జననము : క్రీ.శ. 14 అక్టోబరు 1902 సం. స్వస్థానము : అమలాపురము – తూర్పు గోదావరిజిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) ఐదువరాలు (కథలు) (2) భక్తమార్కండేయ (నాటకము) (3) రాణీసంయుక్త (నాటకము) (4) భక్తపోతన (నాటకము) (5) వేంకటేశ్వరశతకము మొ.

అన్నె కేశవార్యశాస్త్రి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1)బోధరాత్రి (2)దీపావళి (3)పెళ్లిముచ్చట్లు (4) కఠోప నిషదార్యభాష్యము (5) బైబిలుదేవుడు.

అప్పన్నశాస్త్రి – బులుసు : జననము : క్రీ.శ. 1890 సం.ర ప్రాంతము. తర్క–వేదాంతశాస్త్రపండితులు.

రచన : శ్రీమద్భగవద్గీత (తెలుఁగులో వ్యాఖ్య).

అప్పయ్యశాస్త్రి – అల్లంకెటి : జననము : క్రీ. శ. 14 అక్టోబరు 1900 సం. జన్మస్థానము : పొంచూరు. సుపరిచిత భాషలు : తెలుగు, హిందీ, సంస్కృతము మొ.

రచనలు : (1) కావ్యామృతము (2) మదనసాయకము (3) త్రిపుర విజయము (4) ఈశ్వరార్పణము (5) శ్రీ కొండ కామేశ్వర శతకము మొ.

అప్పయ్యశాస్త్రి – చివుకుల : "వ్యాకరణ శిరోమణి" జననము : క్రీ.శ. 1895 సం.రము. సికింద్రాబాదు నివాసి. దివ్యవాణి సంపాదకులు. సనాతనధర్మప్రచారకులు. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు : (1)నీతికల్పలత (2)వేదవేదాంగ చంద్రిక (3)ఆంధ్రీకృత గ్వభాగవతము (4) నమస్తేవిచారము (5) శ్రాద్ధ మెందులకు? (6) దర్శనదర్పణము (7) రథాంగదూతము (8) బాలనీతి మొ.

అప్పయ్యశాస్త్రి – జూలూరి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. తండ్రి : పాపన్న. తల్లి : చెల్లమ్మ. ఆంధ్రగీర్వాణ పండితులు. బ్రౌనుగారికి సహాయులు. ఆంగ్లనిఘంటువు వ్రాసినవారు.

రచనలు : (1) తాతాచార్యుల కథలు (2) నలోపాఖ్యానము (3) లలితోపాఖ్యానము (ఆంగ్లములో) (4) ఇంగ్లీషు–తెనుఁగు నిఘంటువు (5) తెనుఁగు – ఇంగ్లీషు : నిఘంటువు (6) వ్యాకరణము (7) శ్రీనివాసరత్నావళి (8) రామపంచాశత్కందములు (9) యదువంశభూషణ శతకము.

అప్పలనరసు-ఫక్కి- : జననము : క్రీ.శ. 19వ శతాబ్దము. నివాసము: నల్లిపురము - విశాఖజిల్లా. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు : (1) నిర్వచన హేమలతా కావ్యము (2) బాలికారత్న బోధిక (3) కుమారశతకము (4) ముకుందమాల.

అప్పలస్వామి - పుతిపండా : "వైశాఖ" జననము : 13-11-1904 సం.రము. జన్మస్థానము : సాలూరు-శ్రీకాకుళంజిల్లా. ఆంధ్రాంగ్ల సంస్కృత హిందీ బెంగాలీ ఒడియాభాషలు సుపరిచితములు.

రచనలు : గేయములు : (1) మురళీధ్వని (2) సౌదామిని (3) ఆకాశ వీధులు (4) ఉత్కలపతనం (నాటకం) (5) నవ్యసాహిత్యము (వ్యాసావళి) (6) వ్యావహారికాంధ్ర మహాభారతము (వచన గ్రంథము) (7) విశ్వకథావీథి (8) వీరభారతం (9) పిల్లలకథా సాగరం (10) మట్టిమనుషులు (నవల) (11) జగద్గురు శంకరాచార్య (12) శ్రీమదాంధ్రభాగవత వచనము (13) ఆంధ్ర వాల్మీకి రామాయణము (వ్యావహారికము).

అప్పలస్వామి - రోణంకి : జననం : 17 సెప్టెంబరు 1909 సం.రము సుపరిచితభాషలు : ఫ్రెంచి, జర్మన్, లాటిన్, ఇటాలియన్, ఆంగ్లము, హిందీ, తెనుఁగు.

రచనలు : (1) ఆధునిక సాహిత్యము (వ్యాసావళి) (2) సాంగ్స్ ఆండ్ లిరిక్స్ అనే గీతికాసంపుటి మొ.

అప్పారావు - పి. యస్. ఆర్. : జననము : 21 జూలై 1923 సం. నివాసము : హైద్రాబాదు. ఆంధ్రగీర్వాణ పండితులు. నాటక కళాపరిశోధకులు.

రచనలు : (1) తాజమహాల్ (2) విశ్వభారతి (3) వేణువు (4) నాట్యశాస్త్రము మొ.

అప్పారావు - రాపాక : జననము : 8 ఏప్రిల్ 1929 సం.రము నివాసము : చీపురుపల్లి గ్రామము - శ్రీకాకుళంజిల్లా పత్రికల

గద్యపద్యాత్మక వ్యాసములు పంపుదురు. సుపరిచిత భాషలు: ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : (1) జాతీయపూలమాల(2)జానకీపరిణయము (హరికథ).

అప్పారావు – విస్సా (యమ్. ఏ. ఎల్. టి.) : జననము : 1 మే 1884 సం.రము. నివాసము : డాబాగార్డెన్సు – విశాఖపట్టణము. ఆంధ్రాయూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్. వీరు కళాభిమానులు, పరిశోధకులు, గ్రంథప్రకాశకులు. రాజమండ్రి గానసభను స్థాపించినవారు.

రచనలు : (1) పరమాణుశక్తి మొ.

అప్పారావు – వేంకటాద్రి, మేకా : జననము : 29 ఏప్రిల్ 1893 సం. నివాసము : నూజీవీడు – కృష్ణాజిల్లా. పెంచినతండ్రి : శ్రీ రాజా రంగయ్యప్పారావు. ఉయ్యూరు జమీందారు.

రచనలు : (1) దుర్యోధనాంతము (పద్యకావ్యము) (2) పృథ్వీ రాయుని యంతము (పద్యము) (3) శోభనాచల మాహాత్మ్యము (4) స్నేహలత (5) జ్యోతిర్లీల (నాటకము) (6) ఆంధ్రాష్ట పదులు.

అప్పారావు – సత్యవోలు : జననము : క్రీ. శ. 1887 సం. రము. జన్మ స్థానము : జొన్నాడ గ్రామము – రామచంద్రపురం తాలూకా, తూర్పుగోదావరి జిల్లా. నివాసము : రాజమహేంద్రవరము. తల్లి : సర్వమ్మ. తండ్రి : శేషయ్య. 'మానవసేవ'పత్రికా సంపాదకులు. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, ఆంగ్లము. సనాతన ధర్మపరాయణులు.

రచనలు : (1) నీతిబోధ (2) కోటిలింగశతకము (3) సుమనోల్లాసము (పద్యకావ్యము) (4) పున్నాబాయి (వచనకావ్యము) (5) ఆర్యసూక్తి ముక్తావళి (సంకలనము).

అప్పాకవుమొదలి – మాత్రుశ్రీ : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దారంభము. దాక్షిణాత్యుడు. శుద్ధద్రావిడి. పద్మనాయకుడు. కోటగిరి నాస్తవ్యుడు. తల్లి : లింగమ్మ. తండ్రి : గోపవసుధాధిపుడు. పెదతండ్రి : సదాశివయ్య. మిక్కిలి రసవంతమైన రచన చేసిన యన్యదేశకవి.

రచన : మాతృశతకము.

అబ్దుల్ రహిమాన్ – యస్. : జననము : క్రీ. శ. 1925 సం. రం. స్వస్థలము, నివాసము : అనంతపురం. సుపరిచిత భాషలు : తెలుగు, ఉర్దూ.

రచన : (1) నీలంరాజు (నాటకం).

అబ్రహ్మం – సూతక్కి : 'మధురకవి' జననం : 1923 మార్చి 7 తేది. జన్మస్థలము : కొలకలూరు గ్రామము – తెనాలితాలూకా, గుంటూరు జిల్లా. ఆంధ్రాంగ్లములు సుపరిచితభాషలు.

రచనలు : పద్యకావ్యములు (1) పిడుగులు (2) జీసస్ (3) మత్కుణం. నాటకములు : (4) పాపక్షమ (5) సత్యమూత (6) అభాగ్యజీవి మొ.

అమరేంద్ర (చతుర్వేదుల నరసింహశాస్త్రి) యమ్. ఏ. : జననం : 1924 సం. రము. గుంటూరు హిందూ కళాశాలోపన్యాసకులు. కథానికలు, రేడియో నాటికలు, గేయములు, వ్యాసములు వ్రాయుదురు. ఆంధ్రాంగ్ల సంస్కృతభాషలు సుపరిచితములు.

రచనలు : (1) కలకాదుసుమీ (2) చక్రవర్తి (రేడియోనాటిక) (3) మేక్బెత్ (ఆంధ్రీకరణము) (4) విశ్వకవి మొ.

అమర్‌సుందర్ – కడియాల : జననం : క్రీ. శ. 1934 సం.రంము. స్వస్థానము : కాటూరు. కృష్ణాజిల్లా. సుపరిచితభాషలు: తెలుగు, ఇంగ్లీషు.

రచనలు : (1) గులాబీబాల (2) రవీంద్రుని కథలు (3) కిరణ్మయి (4) త్యాగమూర్తి మొ.

అయ్యవారు టి. బి. యమ్. (బి. ఏ., ఆనర్సు) : జననము : 19-9-1935 సం. జన్మస్థలము : వీరంకిలాకు, కృష్ణాజిల్లా. తల్లి: అచ్చమాంబ. తండ్రి: లింగమూర్తి. ఆరాధ్యబ్రాహ్మణులు.

రచనలు : (1) పలనాటి వీరచరిత్రము (పద్యకావ్యము) (2) ఋతు సంహారము (కాళిదాసకృతికి అనువాదము) (3) ఉన్మత్త రాఘవ ప్రేక్షణకము (భట్టభాస్కరుని కావ్యమునకు తెనుగు సేత).

అరుణాచలం – మెరటూరి : 'స్వరకళానిధి' జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. సంగీతవిద్వాంసుడు. త్యాగరాజు మొక్క-శిష్యుడు. ఆంధ్రగీర్వాణపండితుడు.

రచనలు : (1) కంసవధ (యక్షగానము) (2) ఉషాకల్యాణము (3) ప్రహ్లాద (నృత్యనాటిక) మొ.

అవధాని – మల్లాది : జననము: క్రీ. శ. 15 సెప్టెంబరు 1915 సం.రం. జన్మస్థలము : మొక్కలి-శ్రీకాకుళంజిల్లా. బళ్లారిలో సర్టిఫైడ్ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు.

రచనలు · ఏకాంకికలు : (1) అసంపూర్ణ రామాయణము (2) ఆంధ్రా స్పిరిట్ (3) యావనము (4) దిగంబరి (5) ఆనందోబ్రహ్మ (నాటకము) (6) నాదిర్షా (నాటకము) (7) గాలివాన (నాటకము) (8) సుల్తానా రజియా (అనువాద నాటిక) (9) ఖిడ్గతిక్కన (అనువాదనాటిక) (10) పీష్వా (అనువాదనాటిక) మొ.

అవధాని – వి. యస్. : జననము : క్రీ.శ. 9 సెప్టెంబరు 1919 సం.రం. స్వస్థానము : తెనాలి – గుంటూరుజిల్లా. సుపరిచితభాషలు : తెనుగు, ఇంగ్లీషు.

రచనలు : (1) క్షుద్రహృదయం (2) విఫలయత్నం (3) వీథి బడి మొ.

అశ్వత్థరావు - కరణం : జననం : క్రీ. శ. 25 జూలై 1901 సం.రం. జన్మస్థానము : కలుగోడు-రాయదుర్గం తాలూకా - అనంతపురం జిలా. సుపరిచిత భాషలు : తెలుఁగు, కన్నడము.

రచనలు : (1) మయూరధ్వజ నాటకము (2) గీతా దండకము (3) అనుభవామృతము (4) అశ్వత్థేశశతకము (5) అశ్వత్థ భారతము (6) భావగీతలు (కన్నడము) మొ. 11 వఱకు గలవు.

అహోబిలరావు - కల్లూరు : జననము: క్రీ.శ. 15 జూన్ 1901 సం.రం. నివాసము : హిందూపురము - అనంతపురం జిల్లా. శ్రీకృష్ణదేవ

ఆధునికాంధ్ర రచయితల (కవుల) సంగ్రహచరిత్ర 711

రచనలు : (1) క్షుద్రహృదయం (2) విఫలయత్నం (3) వీథి బడి మొ.

అశ్వత్థరావు - కరణం : జననం : క్రీ. శ. 25 జూలై 1901 సం.రం. జన్మస్థానము : కలుగోడు-రాయదుర్గం తాలూకా - అనంతపురం జిలా. సుపరిచిత భాషలు : తెలుఁగు, కన్నడము.

రచనలు : (1) మయూరధ్వజ నాటకము (2) గీతా దండకము (3) అనుభవామృతము (4) అశ్వత్థేశశతకము (5) అశ్వత్థ భారతము (6) భావగీతలు (కన్నడము) మొ. 11 వఱకు గలవు.

అహోబిలరావు - కల్లూరు : జననము: క్రీ.శ. 15 జూన్ 1901 సం.రం. నివాసము : హిందూపురము - అనంతపురం జిల్లా. శ్రీకృష్ణదేవ

రచనలు : గేయములు : (1) నీడలు (2) రణభేరి (3) కదలండి (4) స్వతంత్రగీతాలు (5) రణచండిక (చారిత్రక నవల) మొ.

ఆంజనేయమూర్తి – మేడిచర్ల : జననము : క్రీ. శ. 10 అక్టోబరు 1922 సం.ర ప్రాంతము. నివాసము : కరీంనగర్ – హైద్రాబాదు. కరీంనగర్ ఉన్నతపాఠశాలలో పండితులు. ఆంధ్రగీర్వాణములు సుపరిచితములు. పత్రికలకు గద్యపద్యాత్మక వ్యాసములు పంపు చుందురు.

రచనలు : (1) చిత్రశ్రీ (2) నమోవాకము (3) పలేరు ప్రశంస (4) వాత్స్యాయనీయము (5) చీమ – దోమ (6) స్మృతి కావ్యము మొ.

అంజనేయశర్మ–ఓటుకూరు : "యమ్. ఏ. విద్యాప్రవీణ, విద్వాన్" జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము. విలాసము : బిసెంట్ దివ్య జ్ఞాన కళాశాల, మదనపల్లి. ఆంధ్రాంగ్ల గీర్వాణాది భాషలందు పట్టభద్రులు.

రచనలు : (1) జ్యోతిర్లత (2) ఆశ్చర్యచూడామణి (సంస్కృతమున శక్తిభద్రుడు వ్రాసిన నాటకమునకు ఆంధ్రానువాదము) మొ.

ఆంజనేయశర్మ – పుట్టి : జననము 20-12-1928 సం.ర ప్రాంతము. నివాసము : కుంచవరం – గుంటూరు జిల్లా. పత్రికలకు కథలు, గద్య పద్యాత్మక వ్యాసములు వ్రాయువారు.

రచనలు : (1) ఆమె చూపిన వెలుగు (2) పునరాగమము మొ.

ఆంజనేయాస్త్రి – పి. యస్. ఆర్ : జననము : 22 నవంబరు 1928 సం.రం. నివాసము : చిక్కడపల్లి – హైద్రాబాదు. గోల్కొండ పత్రికకు సంపాదకీయ రచయితలలో నొకరు. పద్యములు, చిన్న నాటకములు, విమర్శక వ్యాసములు వ్రాయువారు. సుపరిచిత భాషలు : తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు మొ.

రచన : గండిపడ్డ జీవితాలు (కథలు).

ఆంజనేయులు – కుందుర్తి ఓ. ఏ. : జననము : క్రీ. శ. 16 డిశంబరు 1922 సం.నం. జన్మస్థలము : కోటవారిపాలెం – సర్వారావుపేట తాలూకా, గుంటూరుజిల్లా. విద్యాభ్యాసం : విజయవాడ, గుంటూరు. ఆంధ్రాంగ్లభాషలు సుపరిచితములు.

రచనలు : గీతములు (1) ఆకలియాత్ర (2) సాగర విప్లవము (3) గోడమీదనీడలు (4) జగజ్జాతకం (5) జయిస్తుంది (6) తరువాత (7) బాసలం (8) యుగేయుగే (9) మన్వంతరం (10) నవపతాక (11) తెలంగాణా (ఆధునికవచన గేయకావ్యము) (12) ఆశ (వచన గేయనాటకము) మొ.

ఆంజనేయులు – కొడాలి : జననం : క్రీ.శ. 1898 జూలై 1వ తేది. నివాసము : కొడాలిగ్రామము – దివితాలూకా, కృష్ణాజిల్లా. ఆంధ్రము, ఆంగ్లము, సంస్కృతము, హిందీ సుపరిచితభాషలు.

రచనలు : పొలిటికల్ గ్రంథములు, ఖండకావ్యములు (1) గ్రామస్థుల అర్థశాస్త్రము (2) యుద్ధము (3) సర్దార్ పటేల్ (4) సహకారోద్యమం (5) కాంగ్రెస్ చరిత్ర (6) ఖాదీఅర్థశాస్త్రం (7) గాంధీతత్వము మొ.

ఆంజనేయులు – బిట్రా : జననం : క్రీ. శ. 1894 సం.రము. జన్మస్థలం, నివాసము : తాడికొండ – గుంటూరుజిల్లా.

రచనలు : (1) ఆత్మభారతము (వచనము) (2) స్తోత్రమంజరి (3) సరోజముఖి (నాటకము) (4) భక్త భీమ (నాటకము) (5) చూడాల.

ఆచార్య ఆత్రేయ : జననము : క్రీ. శ. 20వ శతాబ్దము. నెల్లూరు జిల్లా వాస్తవ్యులు. ప్రసిద్ధనాటకరచయితలు. తెనుగు, ఇంగ్లీషు, సంస్కృతము సుపరిచితభాషలు.

రచనలు: (1) వాస్తవం (2) ఆత్మీయ (3) విశ్వశాంతి (4) గుమాస్తా (5) ఈనాడు (6) డాక్టర్ కొట్నీసు (నాటకము) (7) ఎవరు దొంగ (8) ఓటు నీకే (9) ప్రగతి మొ.

ఆచార్య – డి. వి. ఎ. : జననం : క్రీ. శ. 26 జూన్ 1926. జన్మస్థలము : నిడుబ్రోలు – గుంటూరుజిల్లా. తెనుఁగు, ఇంగ్లీషు, సంస్కృతభాషలు వీరికి సుపరిచితములు.

రచనలు : (1) వెండితెర (2) చిత్రజగతి (3) స్లోటోనిక్ లవ్ (4) పండితగోపాలాచార్య (5) దీక్షాస్వీకృతి.

ఆదిలక్ష్మి : జననము : క్రీ. శ. 29 ఏప్రిల్ 1931. నివాసం : ఆత్మకూర్ – నెల్లూరుజిల్లా. తెలుఁగు తమిళభాషలయందు సుప్రసిద్ధ రచయిత్రి.

రచనలు : కథలు, వ్యాసములు, రష్యన్ నుండి పెక్కు-గీతముల అనువాదము.

ఆదిశేషకవి – గాదె : క్రీ. శ. 1835 సం.ర ప్రాంతము. నియోగి బ్రాహ్మణుఁడు. నివాసము : నందివెలుగు. తండ్రి : అప్పయ్య. ప్రౌఢకవి.

రచన : కొచ్చెర్లధామ శతకము మొ.

ఆదిశేషభూషణాంబ – బండ్ల : జననం : 7 ఆగష్టు 1934 సం.రము. స్వస్థానము : జాండ్రపేట. నివాసం : వేటపాలెం – గుంటూరుజిల్లా. తెనుఁగు, హిందీ, సంస్కృతము వీరి అభ్యస్తభాషలు.

రచన : శాంతిదూత (కావ్యము).

ఆనందమూర్తి – వేటూరి : జననము : క్రీ. శ. 28 అక్టోబరు, 1930. నివాసము : నల్లకుంట–హైదరాబాదు. తెనుఁగు, సంస్కృతము, ఆంగ్లము, హిందీ సుపరిచితభాషలు.

రచనలు : (1) ముకుందమాల (2) పూలవిందు (3) ఆధునిక భారతీయ చిత్రకళ.

ఆరుద్ర – (భాగవతుల శంకరశాస్త్రి) : జననము : క్రీ. శ. 31 ఆగష్టు 1925. నివాసం : మద్రాసు. యువకకవి. తెనుఁగు, హిందీ, ఇంగ్లీషు, సంస్కృతము పరిచితములు. ఛాయాచిత్రములకు కథలు వ్రాయుచుందురు.

రచనలు : (1) త్వమేవాహం (2) సినీవాలీ (3) గాయాలు–గేయాలు (4) బ్రెయిన్‌లో (బ్రెన్‌గన్ కథలు) (5) సమగ్రాంధ్ర సాహిత్యం(రచనలో నున్నది).

ఆళ్వారుకవి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. తండ్రి : వేంకటాఖ్యుఁడు. నివాసం : కారిజాత్మపురి (ఆళ్వారు తిరునగరి) – తిరునల్వేలిజిల్లా.

రచన : శ్వేతకుభ్యన్నృకేసరి శతకము.

ఆళ్వార్‌స్వామి – పట్టికోట : జననము : క్రీ. శ. 1915 సం.రము. నివాసము : నెహ్రూనగర్ – సికింద్రాబాదు. ఆంధ్రము, ఆంగ్లము, హిందీభాషలు సుపరిచితములు. దేశోద్ధారక గ్రంథమాలా నాపకులు.

రచనలు : (1) జైలులోపల (కథలు) (2) ప్రజలమనిషి (నవల) మొ.

ఇందిరాభారతులు – అయితం : (భాషాప్రవీణలు). ఇందిర జననము : క్రీ. శ. 1930. భారతీదేవి జననం : 1931. జంటకవయిత్రులు. అప్పసెల్లెండ్రు. తండ్రి : కాళీప్రసాదరాయవర్యులు. తల్లి : సావిత్రమ్మ. నివాసం : గూడూరు.

రచనలు : (1) జననీశతకము (2) అన్నపూర్ణా సుభాషితరత్నావళి (పద్యగ్రంథములు) (3) ప్రతిమాదేవి (చారిత్రాత్మకనవల) మొ.

ఇందుమతీదేవి – గుడిపూడి : నివాసము : విజయవాడ. జన్మస్థానము: ఆత్మకూరు. భర్త : గుడిపూడి రామారావు. పండితవంశము. ఉపన్యాసకురాలు. మధురకవిత చెప్పఁగలది.

రచనలు : (1) అంబరీష విజయము (2) ఆంజనేయస్తుతి (3) నీతి తారావళి (4) లోకావలోకనము (5) సోదరి (6) గోవిలాపము (7) జన్మభూమి (8) నర్మద (9) గాంధీకీర్తనలు (10) రాజేశ్వరీ శతకము (11) రామకథా మంజరి (12) నరసింహ శతకము (13) తరుణీ శతకము (14) లక్ష్మణాపరిణయము మొ.

ఇందుమతీ దేవి – సోమరాజు : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. దక్కను సారస్వతమున ప్రసిద్ధురాలు. భక్తురాలు రసపిపాస యీమెకవితలో నుట్టిపడుచుండును.

రచనలు : (1) గౌరి (2) శ్రీరంగదేవస్తోత్రము (3) పతిభక్తి (4) వేణుగోపాల శతకము (5) శకుంతలాపరిణయము.

ఈశ్వర – ఆదవాని : జననము : క్రీ. శ. జూలై 1930. జన్మస్థలము, నివాసము : నంద్యాల – కర్నూలు జిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, హిందీ.

రచనలు : (1) మాంత్రికుడు (2) భయంకరభస్మాసుర (3) మృత్యు గీతం (4) అమృతభాండం (5) జీవితస్వప్నం మొ.

ఈశ్వరదత్తు – కుందూరి : జననము : క్రీ. శ. 30 మార్చి 1899 సం. స్వస్థానము : గాంధినగరము – కాకినాడ. సుపరిచిత భాషలు : తెలుఁగు, ఇంగ్లీషు.

రచనలు : (1) జీర్ణవిజయనగరచరిత్ర (2) ఉదారరాఘవము (నాటకము).

ఈశ్వరరావు – శెట్టి : జననము : క్రీ. శ. 1917 మార్చి 8 వ తేదీ. జన్మస్థలము : విజయనగరము – విశాఖజిల్లా. రేడియోరచనలు వ్రాయుటలో సిద్ధహస్తులు. కథానికలు, సాహిత్య వ్యాసములు వ్రాయుదురు.

రచనలు : (1) పందుంపుల్లలు (2) బొంబులు పడ్డనాడు మొ.

ఉదయశంకర్ : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము.

రచనలు : (1) మధుకూజితం (2) సాహసవీరులు (3) అనాథ బాలుడు (4) సమాగమము (5) మంచిమార్పు (6) జీవిత సత్యము (7) చేతిరుమాలు (8) మహాప్రేరుడు (9) ఆశ-నిరాశ (10) రాజదంపతులు (11) హెలెన్ (12) విజయుడు (13) మంచిస్నేహితులు (14) రాబ్‌రాయ్ (15) స్కాంచిసింహము (16) రాబిన్‌హుడ్ (17) అమరజీవి (18) అమరకవి (19) నెల్సన్ (20) నెపోలియన్ (21) బెంజమిన్ ఫ్రాంక్లిన్ (22) పేక్స్‌పియర్ కథామాల మొ.

ఉపేంద్రకర్మ - మంచలవర్తి (యమ్. ఏ.) : జననము : క్రీ. శ. 1921 జూలై 1. నివాసము : శ్రీకృష్ణనగర్ - గుంటూరు. హిందూ కళాశాలలో ప్రాచ్యభాషాశాఖ ప్రధానాధ్యాపకులు. భారత భాషా సమితి కార్యనిర్వాహక సభ్యులు. అఖిలభారత గ్రంథాలయ మహాసంఘసభ్యులు. ఆంధ్రరాష్ట్ర ప్రాచ్యసారస్వత విజ్ఞానపరిషత్తునకు అధ్యక్షులు.

రచనలు : (1) తిక్కన (2) వయోజనవిద్య (నాటిక) (3) ఆంధ్ర గద్య వాఙ్మయ చరిత్ర (4) రవీంద్రుడు (5) కైమోడ్పు (6) మనవిషయము (7) ఆదర్శజీవితములు (8) సరోజిని మొ.

ఉమర్ అలీషా కవి : జననము : క్రీ. శ. 1885 సం.ము. నివాసము : పిఠాపురము - తూ. గో. జిల్లా. ఇస్లాంమతము. తండ్రి : మొహియుద్దీన్. ఉర్దూ, అరబ్బీ, పారశీక, ఆంధ్ర, సంస్కృత, ఆంగ్ల భాషలు సుపరిచితములు.

రచనలు : (1) పద్మావతి (2) మదాలస (3) మణిమాల (4) స్వర్ణమాత (5) చంద్రగుప్త (6) శాంత (7) దానవ వధ (8) విచిత్ర బిల్వాణీయము (9) విషాద సౌందర్యము (10)

బ్రహ్మవిద్యా విలాసము (11) ముసద్దస్ హోలీ (12) సూఫీ వేదాంతము (13) ఇలాజుల్ గుర్బా (14) ఉరుపత్తూరుచక్రవర్తి (15) గులిస్తాఁ (16) స్వభావ విలాసనము (17) గీతావతీ పరిణయము (18) శ్రీమద్వాల్మీకి రామాయణము (19) శారికాస్వయంవరము (20) వారుణీదేవి మొ.

ఉమామహేశ్వరశాస్త్రి - అయ్యగారి : జననము : క్రీ.శ. 1900 సం.ర ప్రాంతమున జీవించియున్నవాఁడు. తల్లి : సూరమ్మ. తండ్రి : విశ్వేశ్వరశాస్త్రి. పెద్దాపుర సంస్థానాస్థాన కవి. నియోగి బ్రాహ్మణుఁడు.

రచనలు : (1) శ్రీకృష్ణచరిత్రము (శృంగారకావ్యము) (2) గురు సప్తతావళి (3) వైరాగ్యబోధిని (వేదాంత గ్రంథము).

ఎఱ్ఱా - పిఱుపర్తి : జననము: క్రీ. శ. 18 మే 1925 సం.రము. నివాసము : పిడపట్టు - తెనాలితాలూకా. జన్మస్థానం: మున్నంగి-గుంటూరుజిల్లా.

రచనలు : (1) గడ్డుబ్రతుకులు (పద్యము) (2) పశ్చాత్తాపము (నాటకము) 3) ఆవేదన.

ఎల్లన - చింతలపల్లి : క్రీ. శ. 1740 సం. ప్రాంతమువాఁడు. నివాసము: గంగాపురము - మహబూబునగరు జిల్లా.

రచన : శివోభూషణము.

ఎల్లయ : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. బ్రాహ్మణుఁడు. లక్షణశాస్త్రపండితుఁడు.

రచన : శ్రీబాలగోపాలశతకము.

ఏలియా. బి. : జననము : క్రీ. శ. 1921 మే 18. నర్సారావుపేట మునిసిపల్ హైయ్యర్ సెకండరీస్కూలుసీనియర్ తెలుఁగుపండితులు.

రచనలు : (1) హనుమచ్చరిత్రము (2) బుద్ధజాతక కథలు (3) సుజాత.

రుద్రకవి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము కావచ్చును. తండ్రి : సింహాద్రి.

రచన : జగన్నాయక శతకము.

రుక్మిణమ్మ – పుట్టపర్తి : జననము : 20 వ శతాబ్దము. భర్త : పుట్టపర్తి నారాయణాచార్యులు. నివాసము : ప్రొద్దుటూరు గ్రామము – కడప మండలము.

రచనలు : (1) యశోధర (2) దుఃఖితసీత (3) జీర్ణవిజయనగరము (4) హంపీవిరూపాక్షుని ముంగిలి జాతిరక్షము (5) కస్తూరిబా.

రుక్మకరాజు – బుద్ధిరాజు : జననము : క్రీ.శ. 19 వ శతాబ్దము. ఆర్వేల నివాసి.

రచన : శివశతకము.

రుక్మకొంబ – కొంచనపల్లి, బి.ఏ. విద్వాన్ : 'కవితిలక, కవితావిశారద' జననము : క్రీ. శ. 1893 సం.రము. జన్మస్థానము : దుర్గిగ్రామము–పలనాడు తాలూకా. తల్లి : రంగమ్మ. తండ్రి : రంగారావు. బాల వితంతువు. క్వీన్ మేరీకళాశాలలో ఆంధ్రోపన్యాసకురాలు. మద్రాసు యూనివర్సిటీ పరీక్షోపకారము, తెనుఁగు పాఠ్యగ్రంథ నిర్ణాయక సంఘసభ్యత్వము, ఆంధ్రకేసరిచే స్వర్ణకంకణ బహూకరణము పొందిన విదుషీమణి.

రచనలు : (1) రంగశతకము (2) గౌతమబుద్ధచరిత్రము (3) పాండవోదంతము (4) అమృతవల్లి (5) కాశీయాత్రా చరిత్రము (6) జీవయాత్ర (7) కలహంసవిజయము (8) వైదాంతిక నాటకము (9) పద్యముక్తావళి (10) అభిజ్ఞాన శాకుంతలము (11) అంబాస్తవము (12) రామాయణ కథాసంగ్రహము (13) అమృతానందబోధసారము (14) ఆనందసారము (15) చక్కని కథలు (16) తోమాలియఁమొ. పెక్కులుఁ గలవు.

కన్నయ - కింకరు : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. చెన్నపట్టణ మందలి తిరువల్లిక్కేణిలో వేంచేసియున్న శ్రీపార్థసారథిస్వామిపై నొక శతకమును జెప్పెను.

రచన : పార్థసారథిశతకము (కందపద్యశతకము).

కమలాదేవి - పులవర్తి : 'కవితిలక' జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. తండ్రి : కంచర్ల రామరాజు. తల్లి : సీతారత్నమ్మ. భర్త : మాణిక్యాలరావు. ఆంధ్రకేసరిచే స్వర్ణకంకణ బహూ కృతురాలు. నివాసము : చీరాల. రాజమండ్రి ఆంధ్రయువతీ సంస్కృతికళాశాల కమిటీ సభ్యురాలు.

రచనలు : (1) కుముద్వతి (2) విజయభాస్కరవిజయము (3) మిర్ జుమ్లా (4) రాధికాచంద్రావళులు (5) విక్టోరియాకాసు (6) తిలోత్తమ (7) వీరభారత కథామంజరి (8) పులిందకన్య (9) క్రీస్తుచరిత్ర (10) మొండి శిఖండి (11) వాసవీవిజయము (12) అబిసీనియాయుద్ధము (13) విద్యుత్ప్రభ (14) రాణీ ప్రమీల.

కమలాదేవి - బుర్రా : జననము : క్రీ. శ. 1908 సం. ప్రాంతము. సంగీతసాహిత్యములందు ప్రజ్ఞావతి.మహిళాసాభ్యోదయమునకై జీవిత మంకితముచేసిన ధన్యురాలు.

రచనలు : (1) సుమమాల (2) భావలహరి (3) వందేమాతరం (జటిలుఁడు) (5) ఘనాఘనము (6) ధూర్తగోపాలుఁడు మొ. లఘుకావ్యములు.

కవిరాజమూర్తి : జననము : అక్టోబరు 1926 సం.రము ప్రసిద్ధ ఉర్దూ గ్రంథరచయిత.

రచన : మార్పు (నాటకము) మొ.

కళానిధి - తలమర్ల : జననము : క్రీ. శ. జూలై, 1915 సం. రము. స్వస్థానము : తలమర్ల. నివాసము : అరవిందనగర్ - అనంతపురం.

రచనలు : (1) మణిమనోహరులు (2) కళాసౌధము (3) అమర మూర్తులు (4) హరిజనోద్ధరణ (నాటిక) (5) సంస్కృత రామాయణము (6) శ్రీకృష్ణకర్ణామృతము.

కాంతారావు – బలివాడ : జననం : క్రీ.శ. 3 జూలై, 1927 సం. రము. స్వస్థలము : మడపాం, శ్రీకాకుళం జిల్లా. నివాసము : విశాఖపట్టణము. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము.

రచనలు : (1) కావడికుండలు (2) అంతరాత్మ (కథలు) (3) గోడమీదబొమ్మ (నవల) (4) బూచి (నవల) మొ.

కామరాజు – కొప్పరపు : జననము : 25 మార్చి 1863 సం. రము. తండ్రి : వేంకటరమణయ్య. నివాసము : కొప్పరగ్రామము – నరసారావుపేట తాలూకా – గుంటూరుజిల్లా.

రచన : జాంబవతీ పరిణయము (ప్రబంధము).

కామేశ్వరకవి : జననము : క్రీ. శ. 19వ శతాబ్దమువాడు కానోపును. వైదికబ్రాహ్మణుడు, విష్ణుభక్తుడు.

రచన : శ్రీరామప్రభుశతకము (ధూర్జటి కాళహస్తీశ్వర శతకము లోని భావాలు ఇందు గలవు).

కామేశ్వరకవి – జయంతి : హైకోర్టు వకీలుగా పనిచేసిన వ్యక్తి.

రచన : జానకీవరశతకము.

కామేశ్వరరావు – పేకుమళ్ల : జననము : క్రీ. శ. 22 మార్చి 1907 సం. రము. విజయనగరము వీరిస్వస్థలం.

రచనలు : (1) కలువలు (2) రోజా (కథలు) (3) కోపదారి మొగుడు (4) పాతపాటలు (జానపదసాహిత్యం) (5) సాహిత్య చిత్రాలు.

కామేశ్వరరావు – భమిడిపాటి : జననము : క్రీ. శ. 1900 సం. ర ప్రాంతము. నివాసము : రాజమహేంద్రవరము. వీరేశలింగ ఉన్నత పాఠశాలలో లెక్కల ఉపాధ్యాయులు.

రచనలు : (1) కాలక్షేపం (2) అన్నీతగాదాలే (3) రెండుకోళ్లు (4) పెళ్ళిట్రైనింగ్ (5) మాయల మాలోకం (6) అవును (7) నిజం (8) మాటవరస (9) మేజువాణి (10) రాక్షస గ్రహణం (11) వసంతసేన (12) ప్రణయరంగం (13) చెప్పలేం (14) ఈడూ-జోడూ (15) వినయప్రభ (16) స్వరాజ్యం (17) బాలకేసరి (18) మన తెలుగు (19) తనలో (20) లోకోభిన్న రుచిః (21) ఈసప్ కథలు (22) టాల్‌స్టాయ్ (23) ఇప్పుడు (24) అప్పుడు (25) గుసగుసపెళ్ళి (26) మధ్యముడు (27) స్వప్నం (28) ప్రతిమ (29) నిజంకూడా అబద్ధమే (30) చంద్రుడికి మొ.

కామేశ్వరరావు - యేడిద : జననము : క్రీ. శ. 12 సెప్టెంబరు 1913 సం. రము. యేడిద స్వస్థలం. నివాసము : విజయవాడ (ఆలిండియా రేడియో).

రచనలు : (1) ఇండోనేషియా (2) జైలు రోజులు (3) కాంగ్రెసు షష్టిపూర్తి.

కామేశ్వరరావు - వేదుల : జననము : క్రీ. శ. 7 సెప్టెంబరు 1936 సం. రము. స్వస్థానము : మండపాక - పశ్చిమగోదావరిజిల్లా. సుపరిచితభాషలు : తెనుగు, ఇంగ్లీషు.

రచనలు : (1) కథలు - కల్పనలు (2) పిల్లల గౌతమబుద్ధుడు (3) తమాషా కథలు (4) పిల్లల మధురగాథలు మొ.

కామేశ్వరరావు - సత్యవోలు : రక్తాక్షి సం.ర చైత్ర బహుళై కాదశిన జన్మించిరి. జన్మస్థలము : (ఉప్పాడ) కొత్తపల్లి. నివాసము : కిర్లంపూడి. తల్లి : రామమ్మ. తండ్రి : వేంకటరాయుడు. సంగీతసాహిత్య కళాధురంధరులు. కిర్లంపూడి సంస్థానకవులు.

రచనలు : (1) విశ్వగుణాదర్శము (2) ఋతుసంహారము (3) శ్రుతి కంఠోపాఖ్యానము (4) రతి మన్మథనాటకము (5) కాదం

బరి నాటకము (6) జార్జి పట్టాభిషేక వర్ణనము (7) అనర్ఘ రాఘవము (ఆంధ్రీకృతనాటకము).

కామేశ్వరి – న్యా(ము)పతి : 'చేడియో అక్క–య్య'. పిల్లల 'బాల' పత్రికా సంపాదకురాలు. ఆంధ్ర బాలానందసంఘ స్థాపకురాలు. చేడియో ప్రసారములపై అశ్వర్యము తీసికొను మహిళ. కథలు, వ్యాసములు పత్రికలకు పంపువారు.

రచన : బాలలకథలు.

కామేశ్వరరావు – పిచ్చేళ్లపాటి : జననం : 8 మార్చి 1910 సం.రము. నియోగి బ్రాహ్మణులు. నివాసము : ఉయ్యందన తాళ్లూరు–సత్తెనపల్లి తాలూకా.

రచనలు : (1) భక్తసుధన్వ (2) ఆంధ్రవీర (3) వేదనగేశ శతకము (4) సోమసుందర శతకము (5) యక్షగానములు (6) బాలల హాలాస్య మాహాత్మ్యము (7) ముగ్గురు వీరులు (వచనము) పెక్కు–చాటువులు మొ.

కాశిరాజు – పేకేటి : జననము : 20 వ శతాబ్దము నివాసము : పేకేరు – తణుకు తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా. ఆర్వేల నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : వీట్లాజు. తల్లి : బాపనమ్మ.

రచన : కేశవ శతకము.

కాశీనాథశాస్త్రి – పేరి : క్రీ. శ. 1858 – 1900 సం. ల మధ్య జీవించి యున్న కవి. నివాసము : విజయనగరము. తల్లి : మహాలక్ష్మి. తండ్రి : వేంకటశాస్త్రి. వివిధ శాస్త్రములందు పూర్ణ ప్రజ్ఞగల పండితులు. పూసపాటి శ్రీ మదానంద గజపతి మహారాజావారి యాస్థాన విద్వత్కవి. ఉర్లాము సంస్థానమున విద్వత్సభా పరీక్షాధికారి. విజయనగర సంస్కృతకళాశాలలో వ్యాకరణ శాస్త్రోపాధ్యాయులు.

తెన్గురచనలు : (1) పూర్వశాకుంతలము (2) వీథినాటకము (3) భగవద్గీతా సారము మొ.

సంస్కృత రచనలు : (1) గౌతమ తర్కము (2) బ్రహ్మసూత్ర భాష్య సహిత ప్రత్యూష ప్రబోధనము (3) పార్థసారథి శతకము (4) గంగా స్తవ రాజము (5) యామినీపూర్ణ తిలక నాటకము (6) గోదావరీ లహరి (7) పాంచాలికా రక్షణము (8) దుర్గా సౌందర్య శతకము (9) సర్వమంగళా విభుత్వ స్థాపనము మొ. పెక్కులు గలవు.

కాళహస్తీశ్వరశర్మ – చెరుకూరి : జననము : క్రీ. శ. 21 అక్టోబరు, 1899 సం.రము. నివాసము : కాజ – కృష్ణాజిల్లా. సుపరిచితభాషలు : తెనుఁగు, హిందీ, సంస్కృతము మొ.

రచనలు : (1) గ్రామజీవనము (2) అమరుకకావ్యం (అనువాదము) (3) ముకుందమాల (అనువాదము) (4) వ్యాసభారతము (5) వెండిపూలు మొ.

కాళిదాసు – వజ్ఝల : జననము : 13 మే 1913 సం.రం. విజయనగర వాస్తవ్యులు – విశాఖజిల్లా.

రచనలు : (1) ఆంధ్రమహావిష్ణువు (2) అడవిపిల్ల (3) భిక్షువటి (4) తారామండలం (5) పంటవలంటి (6) మధుర (7) మహతి (8) వైజయంతి (9) మధువీథి (10) శాలివాహన సంభవము (11) శాంతిజ్యోతి (12) వెలి (13) ఆమెకోసం (14) శాంతి (15) అపశ్రుతులు (16) శివధనువు (17) జలపాతము. నవలలు: వజ్ఝల వేంకటేశ్వర్లుగారితో కలసి వ్రాసినవి. (18) నళిని (19) నివాళి (20) బాష్పబిందువు మొ.

కాశేశ్వరరావు – అయ్యదేవర (బి. ఏ., బి. యల్) : జననము : క్రీ. శ. 1881 సం.ము. సత్యాగ్రహ సమరశూరులు. మద్రాసు ప్రభుత్వ చీఫ్‌పార్లమెంటరీ సెక్రటరీ. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

స్పీకరు. పెక్కు-పర్యాయములు బెజవాడ మ్యున్సిపల్ చైర్‌మన్‌గా ఎన్నికైనారు.

రచనలు: (1) ప్రపంచస్వాతంత్ర్యవిజయము (2) అమెరికా సంయుక్త రాష్ట్రములు (3) తురుష్కప్రజాస్వామికము (4) ఉపనిషత్కథలు (5) చైనా జాతీయోద్యమము (6) ఈజిప్టుచరిత్ర - అరబు జాతీయత (7) రష్యా - చైనా మొ. గలవు.

కాళోజీ : జననము : క్రీ. శ. 9 నవంబరు, 1914. తెలంగాణా రచయితల సంఘాధ్యక్షులు, సాహిత్య అకాడమీ సభ్యులు.

రచనలు : (1) నా గొడవ (2) పరమాత్మునికథ మొ. గలవు.

కుక్కు-టేశ్వరరావు : గాడేపల్లి (యమ్. ఏ.) : జననము : 22 సెప్టెంబరు 1937 సం.రము. స్వగ్రామము: పెదనందిపాడు-గుంటూరు జిల్లా. గవర్నమెంటు ట్రైనింగు కాలేజి లెక్చరరు. అష్టావధాని. ఆశుకవితా చతురులు.

రచన : జీర్ణశిల (ఖండకావ్యము).

కుటుంబరాయశర్మ - బి. వి. : క్రీ. శ. 18 ఫిబ్రవరి 1912 సం.రము. హైద్రాబాద్ వాసి.

రచనలు : (1) మధుకణములు (2) సౌందర్యలహరి (3) ఆంధ్ర వాఙ్మయచరిత్ర (4) ఆంధ్రచరిత్ర మొ.

కుటుంబరావు - కొడవటిగంటి : జననము : క్రీ. శ. 28 అక్టోబరు 1907 సం. జన్మస్థానము : తెనాలీగ్రామము- గుంటూరు జిల్లా.

రచనలు : (1) కథాసాగరము (2) కాలభైరవుడు (3) కవిరాట్టు (4) నిలవనీరు (5) మొండివాడు (6) వర్షప్రసాదము (7) ఆడజన్మ (8) నీకేం కావాలి? (9) అరుణోదయం (10) చదువు (11) మాఊరి పేర్లు (12) కులంలేనిమనిషి (13) రమ్యన్

కక్షలు (14) ఆరితేరినఘటం (15) అహింసాప్రయోగం (16) దేవుడిచ్చినవరం (17) పానకంలో పీచు (18) దీపావళి రాజకీయాలు మొ.

కుప్పయ్య - వీణ : 19 వ శతాబ్దము : నారాయణగౌళ కుప్పయ్య అను నామాంతరముకలదు. సంగీతపండితుఁడు. మహాగాయకుఁడు.
రచనలు : (1) పల్లవిస్వరకల్పవల్లి (2) సంకీర్తన రత్నావళి మొ.

కుప్పుస్వామి - నాగపూడి : జననము : 1865. మరణము : 1951 సం.రము. తండ్రి : యజ్ఞనారాయణశాస్త్రి. విమర్శకులు. ఆనంద ముద్రాలయమున కధికారి (మద్రాసు). సామశాఖీయ ద్రావిడ బ్రాహ్మణులు. జన్మస్థానము : నాగపూడి - చిత్తూరు మండలము.
రచనలు : (1) భారతసారము (2) భోజరాజీయము (3) కాళహస్తీశ్వర శతకము (4) పారిజాతాపహరణ పరిమళోల్లాసము (5) స్తవరత్నావళి (సంస్కృతము) (6) భాగవత నిర్వచనోత్తర రామాయణాది ప్రాచీన గ్రంథముల పీఠికలు.

కుమారరాఘవశాస్త్రి - పురాణం : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్రాగ్లములు పరిచితములు.
రచనలు : (1) రఘునాథ్ (2) మధుపమంజరి మొ.

కుళ్లప్ప మొదలి - శేనా : జననము : క్రీ.శ. 15 ఫిబ్రవరి 1910 సం. జన్మస్థలము : అత్తిమాంజేరిపేట - చెంగల్పట్టు జిల్లా. సుపరిచిత భాషలు : తెనుఁగు, హిందీ, సంస్కృతములు.
రచనలు : (1) శరణార్థిశతకము (2) సుందరేశ శతకము మొ.

కృత్తివాసతీర్థులు - తల్లావజ్ఝల : జననము : 10 జనవరి 1914 సం. రము. జన్మస్థానము : పిఠాపురము - తూర్పుగోదావరి జిల్లా. నివాసము : ఒంగోలు. సి. యస్. ఆర్. శర్మ కాలేజీలో ఉపన్యాసకులు. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, పాళీ, హిందీ, ఆంగ్లము, బెంగాలీ.

రచనలు : (1) హరిచరణుడు (నవల) (2) భార్యల సమ్మె (వ్యంగ్యచరిత్ర) (3) చైనారోదనం (4) పెక్కు-బాలసాహిత్య గ్రంథాలు (5) హింసాయుగము (6) కథాసరిత్సాగరము (6 భాగములు) (7) దేవదాసు (8) అనుపమాదేవి (9) భారతీయ నాగరికత మొ.

కృష్ణకవి - కొకరపర్తి : జననము : క్రీ. శ. 1820 సం.ర ప్రాంతము. వైదికుడు. తండ్రి : తిరుపతి పాత్రకవి. తల్లి : సీతమ్మ. విశాఖ మండలవాసి. పిండిప్రోలు లక్ష్మణకవి యీతని సమకాలికుడు.

రచనలు : 1) శశిరేఖా పరిణయము (2) ముఖలింగక్షేత్ర మాహాత్మ్యము మొ.

కృష్ణకవి - మంచెళ : జననము : క్రీ. శ. 1850 సం. ప్రాంతము. తండ్రి : పాపయ్య.

రచన : వేంకట నగాధిపతి శతకము (శైలి మనోహరము).

కృష్ణకుమారి - నాయని : జననము : క్రీ. శ. 14 మార్చి 1930 సం. స్వస్థలము : నరసారావుపేట - గుంటూరుజిల్లా. చిరునామా : స్త్రీలకళాశాల ఆంధ్రోపన్యాసకురాలు, హైదరాబాదు.

రచనలు : (1) ఆంధ్రులకథ (2) గౌతమి (నవల). ఇంకను నాటికలు, కథలు వ్రాయువారు.

కృష్ణదాసు - మేడూరి :

రచన : శ్రీహరి శతకము.

కృష్ణప్పనాయనివారు : తుంబిదొయర్ నాయని : జననము : క్రీ. శ. 1 జూలై 1908 సం.రము. జన్మస్థలము : తుంబుకుప్పం. నివాసము : బంగారుపాలెం - చిత్తూరుజిల్లా. ఆంధ్రగీర్వాణములు వీరి పరిచిత భాషలు.

రచనలు : (1) బృందలో వెన్నెలరేయి (2) మొగిలీశ్వర దర్శనము (3) గోనేటిరాయ విలాసవింశతిక మొ.

కృష్ణమాచార్యులు - దాశరథి : చూ. దాశరథి.

కృష్ణమాచార్యులు : ధర్మవరం : "నటకాగ్రేసర" జీవితము : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. నివాసము : బళ్లారి. సుప్రసిద్ధనాటకకర్త. అపూర్వనటనాచతురుడు.

రచనలు : (1) విషాదసారంగధర (2) చిత్రనళీయము (3) పాదుకా పట్టాభిషేకము మొ. సుమారు యిరువది నాటకములు వ్రాసిన కవి.

కృష్ణమాచార్యులు - ప్రతివాది భయంకర : జననము : సర్వజిన్నామ సంవత్సర వైశాఖ బహుళపంచమి. నివాసము : **విజయరాయి**-ప.గో.జిల్లా. వైష్ణవబ్రాహ్మణులు. ఆంధ్రగీర్వాణపండితులు. తల్లి: కృష్ణమ్మ. తండ్రి : అప్పన్నైనారాచార్యులు.

రచనలు : (1) సంస్కృతశబ్ద ప్రవేశము (2) సంస్కృతశబ్ద సుబోధము (3) సావిత్రీ విజయము మొ.

కృష్ణమాచార్య : యన్. సి. హెచ్. : జననము : 15, సెప్టెంబరు 1928 సం.రము. నివాసము : విజయవాడ. తండ్రి : జగన్నాథ తిరువేంకటాచార్యులు.

రచనలు: (1) తెనుఁగులో: శఠకోపచరిత్రము (2) బిడాలమోక్షము (3) త్యాగరాజ చరిత్రము (4) నారాయణశతకము (5) పరకాలయోగి చరిత్రము. సంస్కృతములో: (6) శఠకోప చరితమ్ (7) భూప్రశంస మొ.

కృష్ణమూర్తి - కొరవటిగంటి : జననము : క్రీ. శ. 4 నవంబరు 1914 సం.రం. జన్మస్థానము: తెనాలి-గుంటూరుజిల్లా. నివాసము: బొంబాయి (పార్శీకాలనీ).

రచనలు : (1) మాలోమేము (2) బీరకాయపీచు మొ.

కృష్ణమూర్తి - గొట్టిముక్కల : జననము : క్రీ. శ. 15 ఏప్రిల్ 1924. ఆంధ్రాంగ్లగీర్వాణములు వీరి అభ్యస్తభాషలు. నివాసము : గద్వాల - మహబూబునగరం జిల్లా.

రచనలు : (1) దైన్యాలోకము (2) నాగోడు మొ.

కృష్ణమూర్తి - చిటిప్రోలు : జననము : 26 డిసెంబరు 1932 సం॥రం. నివాసము, జన్మస్థలము : గామాలపాడు - పల్నాడు తాలూకా, గుంటూరుజిల్లా.

రచనలు : (1) ఆంధ్రావతరణము (2) అమరజీవి (3) కైకేయి మొ.

కృష్ణమూర్తి - దంటు : జననము : క్రీ. శ. 14 ఫిబ్రవరి 1929 సం.రము. వీరిస్వస్థానము: రాణ్మహేంద్రవరము. నివాసము: విజయవాడ - కృష్ణాజిల్లా.

రచనలు : (1) బాపూజీ (2) నేతాజీ (3) నెహ్రూ, విశేషలింగము మొ. వారల జీవితచరిత్రలు 10 (11) శివాజీ (12) రుద్రమదేవి (13) మానవుని మాక్కులు మొ.

కృష్ణమూర్తి - పూల : "వీరాజీ" జననము : క్రీ. శ. 27 జూలై 1937. విజయనగరము వీరి జన్మస్థానము. నివాసము: విజయవాడ-వించిపేట.

రచనలు : (1) తొలిమలుపు (2) రాతిమేడ (నవల) మొ.

కృష్ణమూర్తి - పోతాప్రగడ :

అచ్చతెనుఁగు రచనలు : (1) తరిదాల్పు దళసరి (2) వెన్నెల వాక (3) జేజే మేలువాని యింపుపుట్ట (4) తెలుఁగు-పొలుపు (ఖండకావ్యములు) మొ.

కృష్ణమూర్తి - మధుర : జననము : క్రీ. శ. 1915 సం.ర ప్రాంతము. నివాసము : రాజమండ్రి - తూర్పుగోదావరిజిల్లా. రాజమండ్రి జ్యోతిష విజ్ఞాన పత్రికా సంపాదకులు. జ్యోతిషవిద్వాంసులు.

రచన : (1) వాస్తుశాస్త్ర వివేకము (2) జాతకాలంకారము (3) వాస్తు పద్మాకరము.

కృష్ణమూర్తి - మొక్కపాటి : జననం : క్రీ.శ. 25ఫిబ్రవరి1912సం.రం. జన్మస్థానము : వసంతవాడ. నివాసము : ఏలూరు - ప. గో. జిల్లా. ఆంధ్రాంగ్ల గీర్వాణములు అభ్యస్తభాషలు.

కృష్ణమూర్తి - రాంభట్ల : జనము : క్రీ.శ. 24 మార్చి 1920 సం.రం. దినపత్రికా సంపాదకులు. జన్మస్థానము : అనాతవరము - అమలాపురం తాలూకా, తూ. గో. జిల్లా.

రచనలు : (1) జ్వాలాతోరణము (2) శశవిషాణగీతలు (3) గాథామాల (4) చిత్రకల్ప. ఇంకను కథానికలు, గేయములు రచియించినవారు.

కృష్ణమూర్తి - శిష్టు : జననము : క్రీ. శ. 1840. మరణము 1920 సం.రము. నివాసము : గొల్లపాలెము-రామచంద్రపురం తాలూకా. వైదికబ్రాహ్మణులు. సంగీతవిద్వాంసుడు. ఆంధ్రగీర్వాణ పండితుడు. తండ్రి: సర్వశాస్త్రి. ఆశుకవి, పౌరాణికుడు. కాకర్లపూడి జగన్నాథరాజుగారి ఆస్థానపండితుడు. ఇతని సమకాలికుడు, ప్రతిద్వంద్వి పిండిప్రోలు లక్ష్మణకవి.

రచనలు : (1) స్త్రీ నీతిశాస్త్రము (2) వీరారణ్యమాహాత్మ్యము (3) సర్వశామదాపరిణయము (4) వేంకటాచల మాహాత్మ్యము (5) పంచతంత్రము (6) నాటకదీపము (7) వాయుపుత్ర శతకము (8) వసుచరిత్రవ్యాఖ్యానము (9) హరికారికలు (10) పెక్కు-దండకములు, మాలికలు, స్తోత్రములు.

సంస్కృతరచనలు : (11) యతీల్లాసము (12) వల్లవీపల్లవోల్లాసము (13) మదనాభ్యుదయము (14) కంకణబంధము (రామాయణకథ) (15) నీలశైలనాథీయము (16) జగన్నాథక్షేత్రయాత్రాకథనము మొ. గలవు.

కృష్ణమూర్తి-శొంఠి : జననం : క్రీ. శ. 18 అక్టోబరు 1925 సం.రము. జన్మస్థానము : మదిర - ఖమ్మంజిల్లా. ఆంధ్రాంగ్లములు పరిచిత భాషలు.

రచనలు : (1) కృష్ణాంజలి (2) మూగభార్య (నవల) (3) కృష్ణ మూర్తి కథలు (4) కథలురాయడ మెలా? (5) రకరకాల భార్యలు మొ.

కృష్ణమూర్తిశాస్త్రి - శ్రీపాద : "ఆయుర్వేద భూషణ, భిషగ్వర" జననం : క్రీ. శ. 1880 సం.ర ప్రాంతము. నివాసము : రాజమండ్రి. ఆయుర్వేదవైద్యులు. ఆంధ్రగీర్వాణభాషలయందు పరిచయము గలవారు.

రచనలు : (1) ఆంధ్రీకృత చరకము స్థానషట్కము (4 భాగములు) (2) అనుపాన మంజరి వగైరా.

కృష్ణమూర్తిశాస్త్రి - శ్రీపాద : "కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ" జననము: 1866 సం.రము. నిర్యాణము: 1960 సం.రము. జన్మస్థానము: పెద్దగూడెంనద్దనున్న దేవరపల్లి. నివాసము: రాజమహేంద్రవరము. తల్లి : వేంకటసుబ్బసోమిదమ్మ. తండ్రి : వేంకటసోమయాజి. వెలనాటి వైదికబ్రాహ్మణుడు. ఏపు కవిరాజ, మహామహోపాధ్యాయేత్యాది బిరుదాంకితులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాస్థాన విద్వత్కవులుగా నియమితులు. రాజమహేంద్రవర గౌతమీ గ్రంథాలయమున జరిగిన మహాసభలో 1933 లో మహాపండితుల సమక్షమున గండపెండేరముచే సత్కరింపబడినవారు. కళావతి, లలిత మున్నగు ముద్రణాలయములను దాదాపు ఇరువదేండ్లునడపిరి. గౌతమి, వజ్రాయుధము, మానవసేవ, వందేమాతరం మున్నగాఁ గల పత్రికలను బహుజనాదరణీయముగ నడపిన దిట్ట. 1930 సం.లో పాలకొల్లువందు కనకాభిషేకము, 1936 సం.న సాలూరులో గజారోహణమహోత్సవము, 1945 సం.న విజయవాడలో మణికిరీట బహూకృతిని పొందిన మహాకవి శిరోమణి. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రికి గురువులు.

తుల్యా రామేశ్వరము – కాకినాడ తాలూకా. కవిమూర్ధన్య, విద్వత్క-వివశేత్యాది బిరుదాంకితులు. జన్మస్థానము : లక్ష్మీ నరసాపురం.

రచనలు : (1) సదాముక్తి సుధార్ణవము (2) అహల్యా సౌశీల్యము (3) వ్యాజ వ్యవహారము (4) ప్రత్యక్ష మోక్షసాధము (5) సంయుక్తా కల్యాణము (6) కౌశికాభ్యుదయము (7) చంద్రహాసవిలాసము (8) నవరస కల్లోలిని (9) కవి (10) కంచుఢక్క (11) అన్యోక్తిముక్తావళి (12) దివానక్తము (13) లోకావలోకనము (14) అభయసిద్ధి (15) తమోభవనము (16) కష్టావీథి (17) ఆంధ్రరాజ్య పునస్థాపనము (18) గగన గంగ (19) జగద్గురు విజయము మొ.

కృష్ణశాస్త్రి, బి. ఏ. – దేవులపల్లి : "వక్తృత్వ విశారద" జననము : క్రీ. శ. 1897 నవంబరు. జన్మస్థానము: చంద్రమపాలెం గ్రామము-పెద్దాపురం తాలూకా, తూర్పుగోదావరి జిల్లా. నవ్యసాహిత్య పరిషదధ్యక్షులు. ఆంధ్రాభ్యుదయ రచయితల తృతీయ మహాసభకు అధ్యక్షులు. కరుణరస వ్యంజకమగు కవితారచనలో లబ్ధప్రతిష్ఠులు. శబ్దసౌకుమార్యముగల భావ కవి. కాకినాడ పిఠాపురం మహారాజావారి కాలేజిలో తెలుగు లెక్చరరు. పిదప ఆలిండియా రెడియో హైదరాబాదు కేంద్రమున ప్రసంగముల నిర్వాహకుడుగా పనిచేసిరి.

రచనలు : (1) కృష్ణపక్షము (2) ప్రవాసము (3) కన్నీరు (4) ఊర్వశి (5) మహతి (6) కార్తికి (7) ఆడకలి (8) బదరిక అనునవి కావ్యములు. రేడియో వ్యాసములు : (9) శర్మిష్ఠ (10) విద్యావతి (11) దక్షయజ్ఞము (12) కరుణరసము (13) రవీంద్ర మహాకవి (14) నన్నయభట్టు (15) ప్రాక్పశ్చిమ సాహిత్యాలు (16) ఋగ్వీథి మొ.

కృష్ణాచార్యులు - కాశీ : "ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి" జననము : 10 నవంబరు 1878 సం. జన్మస్థలము : బందరు. నివాసము : గుంటూరు. తల్లి : అక్కా పిచ్చమాంబ. తండ్రి : లక్ష్మీ నృసింహాచార్యులు. గురువులు : సంగమేశ్వరశాస్త్రి, మహీశూరు భీమాచార్యులు. అవధానకవి. బిరుదములు : 'మహా మహోపాధ్యాయ' 'అవధాన శిరోమణి'.

రచనలు : (1) బాలబోధిని 3 భాగములు (సంస్కృతము) (2) గోష్ఠీ వన మాహాత్మ్యము (3) అవధాన యాత్ర (4) శాకుంతలవ్యాఖ్య (5) ఉత్తరరామచరితవ్యాఖ్య (6) ఆంధ్ర సంస్కృత నిఘంటువు (7) బందరు శతావధానము (8) శ్రీరామాష్టకము (9) ఆంధ్రీకృత లక్ష్మీనృసింహ కరావలంబన స్తోత్రము (10) దశమీవేధ నిర్ణయము (11) రంగనాయక శతకము (12) వీరమతి (13) శ్రీకృష్ణవేణీదండకము (14) క్రియా దర్పణము (15) వాల్మీకిః (16) సంవాదః మొ.

కృష్ణారావు - జి. వి. (పి. హెచ్. డి.) : జననము : 15 నవంబరు 1914 సం.రము. జన్మస్థానము : కూచిపూడి - గుంటూరుజిల్లా. నివాసము : విజయవాడ. సుప్రసిద్ధ కథానికారచయితలు. నవలా కారులు. ఆధ్యాత్మిక వ్యాసములు వ్రాయువారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రమున ప్రసంగముల నిర్వాహకులు.

రచనలు : (1) కళాపూర్ణోదయము (2) కావ్యజగత్తు (3) చైత్ర రథం (కథలసంపుటి) (4) జేగంటలు (5) ఆదర్శశిఖరాలు (ఏకాంకికల సంపుటి) (6) కీలుబొమ్మలు (నవల) (7) జఘన సుందరి (కథలు) (8) విగ్రహావ్యావర్తని (9) అదర్శరాజ్యము (10) వరూధిని (11) యుగసంధ్య మొ.

కృష్ణారావు - నాళము : 'మధురకవి' జననము : క్రీ. శ.1879 సం.ము వైశ్య కులజులు. భాషాపోషకులు. భాషాభిమానులు. జన్మ స్థానము : రాజమహేంద్రవరము. రాజమహేంద్రవరమందలి

గౌతమీ గ్రంథాలయమునకు ధనమానప్రాణములను ధారపోసిన యుదారులు. సామాన్యసాహిత్య జ్ఞానము.

రచనలు : (1) తేనె చినుకులు (2) పాలతరఁగలు (3) వెన్నెల వెలుఁగులు (4) గోరుముద్దలు (5) వెన్నబుడగలు (6) మొగడ తరకలు (7) విరిదండ (8) దీపావళి (9) పాపాయి (10) ముద్దు మొ.

కృష్ణారావు - భాస్కరభట్ల : జననము: 19 సెప్టెంబరు 1918 సం.రం. నివాసము : హైదరాబాదు. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఆంగ్లము, హిందీ మొ. ఆంధ్రసారస్వత పరిషత్తును సాపించినవారు. తెలంగాణా పునరుజ్జీవన కార్యకర్తలలో నొకరు. అఖిలభారత రేడియో కేంద్రోద్యోగులు. ఒకప్పుడు గోలొఁకొండ పత్రికాసంపాదకీయ వ్యాసరచయితలు. నవ్యసాహిత్య రచనాభిలాషులు. కథానికా రచయితలు.

రచనలు : (1) యుగసంధి (2) వింతప్రణయము (3) చంద్రలోకానికి ప్రయాణం (4) వెల్లువలో పూచికపుల్లలు (5) కృష్ణారావు కథలు మొ.

కేశవతీర్థస్వామి : జననం : క్రీ. శ. 8 అక్టోబరు 1917 సం. జన్మస్థానము : జానపాడు. నివాసము : పిడుగురాల (శ్రీరామతీర్థ సేవాశ్రమం) - గుంటూరుజిల్లా. సుపరిచితభాషలు : తెలుఁగు, ఇంగ్లీషు, హిందీ మొ.

రచనలు : (1) భగవాన్ రామతీర్థ జీవితచరిత్రము (2) శ్రీరామతీర్థ సంపూర్ణ వేదాంత సారస్వతము 8 సంపుటాలు (3) శ్రీరామ చరిత మానసము (ఆంధ్రీకరణము) (4) భక్తియోగము మొ.

కేశవశర్మ - తంగిరాల (బి. ఏ) : జననము : సెప్టెంబరు 1936 సం. రము. నివాసము : హైదరాబాదు.

రచనలు : (1) గంగాస్రవంతి (2) కథాగుచ్ఛము (3) గుప్తనామము (4) భాగీరథి మొ.

కొండభట్టు - చెరుకూరి :
రచన : షడ్భాషాచంద్రిక.

కొండమాచార్య - ముదివర్తి : జననం : 17 జూలై 1923 సం.రము. నివాసము, జన్మస్థానము : గూడూరు - నెల్లూరుజిల్లా. గేయ రచయితలలో ప్రసిద్ధులు.
రచనలు : (1) ధర్మదీక్ష (2) అమరసందేశం (3) వీరమనీడు మొ. కావ్యములు.

కొండయ్య - తటవర్తి : జననము : క్రీ. శ. 1870 సం. ప్రాంతము. దత్తతతండ్రి : రమామనోహర శతకము వ్రాసిన వేంకటమంత్రి.
రచనలు : (1) రామశతకము (2) మల్లేశ్వరశతకము మొ.

కొప్పరపుకవినిరోధరులు : "కవిరత్న, బాలసరస్వతి, అవధాని పంచానన" జననము : క్రీ. శ. 1900 సం. ప్రాంతీయులు. నివాస స్థానము : కొప్పర గ్రామము - నరసారావుపేట తాలూకా, గుంటూరుజిల్లా. తండ్రి : వేంకటరాయుడు. తల్లి : సుబ్బమ్మ. ఆశ్వలాయనసూత్రులు. ఆశుకవి శిరోమణులు. అష్టావధాన శతావధాన నిపుణులు. సభలలో లక్షలకొలది పద్యములు చెప్పినవారు. మార్టేరుసభయందు అరగంటకాలములో మనుచరిత్రము వ్రాసిరట.

కోటినరసింహము - చదలవాడ : జననం : క్రీ.శ. 1907 సం.రము. జన్మస్థానము : ఏలూరు. నివాసము: నందిగామ-కృష్ణాజిల్లా. సుపరిచితభాషలు : తెలుగు, హిందీ మొ.
రచనలు : (1) రాష్ట్రగీత (2) కవిత్వచింతామణి (3) శేషాద్రి వేంకటేశ శతకము (4) తిరుమలేశశతకము మొ.

కోటీశ్వరదీక్షితుడు : జననము : క్రీ. శ. 1850 సం. ప్రాంతము. మిత్రుడు : కందసామి. జన్మస్థానము : కృష్ణానదీ తీరము.
విశ్వలేశ్వర శతకము.

కోదండరామకవి – పిళ్లారిశెట్టి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దమని అంచనా. తండ్రి: వేంకటస్వామి. గురువు : కొండూరి అప్పలాచార్యులు.

రచన : రంగనాయక శతకము.

కోదండరామ నరసింహాచార్యభట్టరు (కౌండిన్యభట్టర్) : జననం: క్రీ. శ. 1 జూలై 1931 సం.రము. జన్మస్థానము, నివాసము : కొండ్రపోలు – నల్లగొండజిల్లా. తెనుగు, హిందీ పరిచితభాషలు.

రచనలు : (1) అగ్నిజ్వాల (2) మదిరాదేవి (నాటికలు) మొ.

కోదండరామయ్య – తిమ్మావజ్ఝుల : జననం : క్రీ. శ. 26 ఫిబ్రవరి 1926 సం.రము. జన్మస్థానము : నెల్లూరు. నివాసము : తిరుపతి-చిత్తూరుజిల్లా. పరిచితభాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : (1) అన్నమాచార్యోదాహరణము (2) పాలవెల్లి (వ్యాసములు) (3) స్వప్నవాసవదత్తము (అనువాదము).

కోదండరామశర్మ–పాపరాజు : జననము: శ్రీముఖ సం.ర వైశాఖ బ. అమావాస్య. నివాసము : యల్లమంద–నరసరావుపేట తాలూకా, గుంటూరుజిల్లా. ఆర్యేలనియోగి.

రచనలు : (1) విజయవిలాసము (నాటకము) (2) రుక్మిణీకల్యాణము (నాటకము) (3) శ్రుతకీర్తి చరిత్రము మొ.

కోదండరామశాస్త్రి – జనస్వామి : జననం : క్రీ. శ. 25 జూన్ 1919 సం.రము. జన్మస్థలము, నివాసము : కొల్లూరు – తెనాలి తాలూకా–గుంటూరుజిల్లా.

రచన : ఆధారములు (కథలు).

కోదండరామశాస్త్రి – జయంతి : జననము : క్రీ. శ. 1890 సం.ర ప్రాంతము.

రచనలు : (1) స్వప్నవాసవదత్తము (ఆంధ్రానువాదము) (2) కళాపూర్ణోదయము (సంస్కృతీకరణము).

కోదండరామశాస్త్రి – ప్రయాగ : జననము : క్రీ. శ. 1916 సం. జూన్. జన్మస్థానము : కొలకలూరుగ్రామము – తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా. 1954 లో మచిలీపట్టణమందలి హిందూకళాశాలలో ఆంధ్రోపాధ్యాయులు. కవి విమర్శకులు.

రచనలు : (1) శివస్తుతి (2) గుండెమంట (3) రాగిణి (గేయాలు) (4) ఇదంజగత్ (చేడియోనాటికలసంపుటి) (5) సాహిత్య వ్యాసములు (6) గోర్కీకథలు (7) పల్లెపట్టు (మొగోవుకథలు) (8) రష్యన్ జానపదగాథలు (9) అలెగ్జీ (10) టాల్‌స్టాయి (అనువాదములు) (11) ప్రియదర్శి (12) ఇటలీకథలు.

ఖాన్ యస్. ఏ. : జననము : క్రీ. శ. 1916 సం. సుపరిచితభాషలు: తెనుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ.

రచనలు : (1) స్వప్నములో ఆంధ్రరాష్ట్రము (2) ఆంధ్రుల స్వర్ణయుగము మొ.

గంగాధరం – నేదునూరి : జననం: క్రీ.శ. 4 జూలై 1904 సం.రము జన్మస్థలము, నివాసము : రాజమండ్రి – తూ. గో. జిల్లా. రజకకుల భూషణులు.

రచనలు : (1) పండుగలు – పరమార్థములు (2) జానపదవాఙ్మయ వ్యాసావళి (3) వ్యవసాయముహూర్త దర్పణం (4) పసిడి పలుకులు (5) గృహవాస్తు దర్పణము (6) స్త్రీలవ్రతకథలు (7) పుట్టుమచ్చలశాస్త్రం (8) కోడిపుంజులశాస్త్రము (9) అంగ సాముద్రికము (10) స్త్రీలజాతకము (11) వేమనపద్యరత్నములు (12) పోతులూరి వీరబ్రహ్మంగారి చరిత్రము మొ.

గంగాధరకవి – చిత్తూరు : క్రీ. శ. 1823 సం. ప్రాంతము. నివాసము : చర్లపల్లి – నల్లగొండజిల్లా.

రచన : (1) కొలిపాక మాహాత్మ్యము (ద్విపద) (2) శృంగార భల్లాణచరిత్రము (3) శృంగార సిరియాళచరిత్రము (4) శుక సప్తతి కథలు (వచనము).

గంగాధరరావు-కొట్టుపాటి : సుపరిచితభాషలు: తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) భవబంధాలు (2) సంక్రాంతి (3) అనార్కలి (4) నిజరూపాలు (5) లోకంపోకడ (6) విషకుంభాలు (7) ప్రార్థన (8) తస్మాజ్జాగ్రత (9) కమలం (10) పరోపకారం (11) తెరలో తెర (12) అందటి ఆనందం (13) అవునా? కాదా? (14) మనసులోనిమథన (15) ఎందఱోమహానుభావులు (16) విధివశం – పవిత్రసంకల్పం (17) విషకన్య (18) శాంతిమయి (19) స్వయంవరం కలత (20) సాహసి (21) పోటీనాటకం (22) తోడుదొంగలు – నిరపరాధులు (23) గులాబీముళ్లు (24) రాగద్వేషాలు (25) మరమనిషి (26) సమ్మతి దే భగవాన్ (27) తనలోతాను (28) కళ్లద్దాలు (29) పిలుపని పరదేశి (30) నాలుగు నాలుగూ నలభై నాలుగు (31) పిల్లలనాటికలు (32) గుడ్డిలోకం (33) కలిసిన మనసులు (34) జైహింద్ (35) పూలదోసిళ్లు (36) మనదేరాజ్యం (37) విక్రాంతి మొ.

గంగాధరరావు – పర్వతనేని : జననం : క్రీ. శ. 16 ఫిబ్రవరి 1929 సం. రము. స్వస్థలం : పునాదిపాడు – కృష్ణాజిల్లా. నివాసము : మందవిల్లిపాకం – మద్రాసు – 28. ఆంధ్రాంగ్ల తమిళభాషలు అభ్యసములు.

రచనలు : (1) అస్తమయం (2) ముద్దైల్ల ముచ్చట మొ.

గణపతిదేవుఁడు – కొలని : క్రీ. శ. 1400 సం. ప్రాంతమువాఁడు. నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : ఆదిమూర్తి. తాత : గణపతి. ముత్తాత : రుద్రదేవుఁడు.

రచన : శివయోగసారము (ఈడూరి నూకనారాధ్యున కంకితము).

గణపతిశాస్త్రి – పిలకా : 'సాహిత్యశిరోమణి' జననము : 24 ఫిబ్రవరి 1911 సం. రము. జన్మస్థానము : కట్టుంగ గ్రామము – రాజోలు తాలూకా, తూర్పుగోదావరిజిల్లా. చిరకాలము వీరేశలింగోన్నత

పాఠశాల (రాజమహేంద్రవరము) నందు ఆంధ్రోపాధ్యాయులు. నేటి నివాసము : మద్రాసు. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, హిందీ, బెంగాలీ, ఫ్రెంచి, ఇంగ్లీషు.

రచనలు : (1) మిూనాంబిక (2) విభ్రాంతామరుకము (3) విశాల నేత్రాలు (4) బ్రహ్మర్షి సూత్రములు (5) రతోత్సహారము (6) గద్యభారతము (7) ప్రాచీనగాథాలహరి (8) మణిదీపిక.

గవర్రాజు – వాడ్రేవు : జననం : క్రీ. శ. 4 మే 1931 సం.రము. జన్మస్థానం : ధవళేశ్వరం – తూ.గో. జిల్లా. నివాసము : కొవ్వూరు – ప. గో. జిల్లా.

రచనలు : (1) కాకినాడ గజదొంగ (2) మాయలాడిపెళ్ళి (3) అనూరాధ (4) మిష్టర్ గ్రహాం మొ.

గిరిధరరావు – మన్నవ (యం. ఏ.) : జననము : క్రీ. శ. 13 జూలై 1930 సం.రము.జన్మస్థానము : మన్నవగ్రామము. నివాసము : గుంటూరు. హిందూకాలేజిలో నుపన్యాసకులు. సాధన మాస పత్రికా సంపాదకులు.

రచనలు : యమ్. యల్. ఏ. ఆత్మకథ, మఱికొన్నిహాస్యరచనలు.

గురవారెడ్డి – బండి : జననం : క్రీ. శ. 1 జూలై 1915. నివాసము : నెల్లూరు. వి. ఆర్. కాలేజి తెలుఁగు లెక్చెరరు.

రచనలు : (1) మనోరమా పరిణయము (2) ఐదు నాటకాలు (నాటక విమర్శ).

గురునాథము – వెండిగంటము : జననము : క్రీ. శ. 1825 సం. ప్రాంతము. ఎవ్వరును పూర్వులు వ్రాయని శతకమును తాను వ్రాయుచున్నట్లు చెప్పుకొన్న కవి.

రచన : సరస్వతీ శతకము.

గురునాథశర్మ – మిన్నికంటి : "విద్యానాథ, కవితామహేశ్వర, వేదాంతపారీణ" జననం: 10 ఏప్రిల్ 1897, స్థ. రము. నివాసస్థ :

ఏరుచూరు – నర్సారావుపేట తాలూకా. ఆర్వేల నియోగిబ్రాహ్మణులు. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : వెంకటలక్ష్మయ్య. గురు విశ్వనాథ కవులను జంటకవులలో నొకరు.

రచనలు : (1) అంబరీషోపాఖ్యానము (2) దశరథరామ శతకము (3) ప్రహ్లాద చరిత్రము (4) చాటుపద్యములు (5) భాగవత మహిమ (6) అడవిపూలు (7) దత్తాత్రేయ శతకము (8) గౌరీ కల్యాణము (9) సూక్తి నిధి మొ.

గురుమూర్తి శాస్త్రి – రావిపాటి : జననము : క్రీ. శ. 1800 సం. ప్రాంతము. నివాసము : మద్రాసు. ఫోర్టుసెంటుజార్జి కళాశాలలో ప్రధానోపాధ్యాయులు.

రచనలు : (1) విక్రమార్కుని కథలు (2) పంచతంత్రకథలు (3) పంచతంత్రము.

గురురాజకవి : జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు అనునవి.

రచనలు : (1) శేషధర్మములు (9 ఆశ్వాసముల గ్రంథము) బళ్లారి మండలమందలి జోహరాపురాధిపతియగు సంజీవరెడ్డికిఁ గృతి యీఁబడెను. (2) పద్మావతీ పరిణయము (నాటకము) (3) రుక్మిణీ పరిణయము (4) రాఘవేంద్రాష్టకము (5) అనిరుద్ధ చరిత్రము (6) భర్తృహరి సుభాషితముల ఆంధ్రీకరణము మొ.

గురుస్వామి – మద్దాల :

రచన : (1) నరసింహ శతకము (2) లక్ష్మీనరసింహ తారావళి మొ.

గోఖలే – మాధవపెద్ది : జననము : 1917 సం.రం. మదరాసు తెలుఁగు క్రైయాచిత్రదర్శకుఁడు.

రచనలు : (1) మూగజీవాలు (2) బల్లకట్టు పాపయ్య మొ.

గోపాలకృష్ణ – త్రిపురనేని : జననం : 7 మార్చి 1917 సం.రము. జన్మస్థానం : గోడూరు – గుంటూరుజిల్లా. కథకులు. చిత్రకారులు. వ్యాసరచయితలు.

రచనలు : (1) మూగజీవాలు (కథలసంపుటి). చిత్రరచనలు : (2) మల్లమదేవి (3) బ్రహ్మన్న (4) జటాయువు.

గోపాలకృష్ణ – దాసంరాజు : జననం : 20 వ శతాబ్దము. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు.

రచనలు : (1) చిల్లరకొట్టు చిట్టెమ్మ (2) చిలకా గోరింక (3) రాగజ్వాల మొ. నాటకములు.

గోపాలకృష్ణ – రెంటాల, బి. ఏ. : జననం: 5 సెప్టెంబరు 1922 సం.రం. జన్మసానం : రెంటాలగ్రామము–పల్నాడు తాలూకా. అభ్యుదయ రచయితల సంఘసభ్యుఁడు.

రచనలు : (1) సర్పయాగం (2) సంఘర్షణ (3) ఆకలిపాటలు (4) రాజ్యశ్రీ (నవల) (5) శిశు (నాటకముల సంపుటి) (6) మన చారిత్రక ప్రదేశాలు (7) మననదులు (8) మన నగరాలు.

గోపాలకృష్ణ ప్రతాపరావు – సమ్మెట : జననం : క్రీ. శ. 26 జూన్ 1925 సం.రము. జన్మస్థానం : మచిలీపట్టణము. సుపరి-చితభాషలు : తెలుఁగు, ఇంగ్లీషు, హిందీ.

రచనలు : (1) ప్రణయిని (2) జవరాలు (3) విజేత (నాటిక) (4) తీర్పు (నాటిక) (5) చావే సాక్ష్యం మొ. నవలలు.

గోపాలకృష్ణమూర్తి – వల్లూరి : "రోహిణి" జననం : క్రీ. శ. 22 జూన్ 1922 సం.రము. జన్మస్థానము : ఏలూరు–ప. గో. జిల్లా. నివాసము : నరసారావుపేట–గుంటూరుజిల్లా.

రచనలు : (1) నాటకశిల్పం (2) అజేయుడైనా (ఏకాంక నాటిక) మొ.

గోపాలకృష్ణమూర్తి – కౌశీనాథుని : 'గోపి' **జననము :** 26 నవంబరు 1930 సం.రము. **జన్మస్థానము :** పాలకొల్లు – పశ్చిమగోదావరిజిల్లా. గద్యపద్యరూపములగు వ్యాసములు, కథలు పత్రికలకు పంపెడు వారు.

రచనలు : (1) అడ్డవీథులు (2) బడిపంతులు (నాటకములు) మొ.

గోపాలకృష్ణమూర్తి – పరాశరం : **జననము :** 22 ఆగష్టు 1932 సం. **జన్మస్థానము :** ఈమని – గుంటూరుజిల్లా. **నివాసస్థానము :** సిద్ధిపేట–మెదకుజిల్లా. **సుపరిచితభాషలు :** హిందీ, ఆంగ్లము, సంస్కృతము, ప్రాకృతము, తెనుఁగు.

రచనలు : (1) యుగళగీతి (2) గద్యపద్యాత్మక వ్యాసములు.

గోపాలకృష్ణమ్మ – కూచిమంచి "యమ్. ఏ. యల్. టి." : **జననం :** క్రీ. శ. 1880 సం. ప్రాంతము. **ప్రాచ్యభాషోపన్యాసకులు.** రాజమండ్రి ప్రభుత్వ కళాశాల, సంస్కృతకళాశాలోపన్యాసకులు, మద్రాసు.

రచనలు : (1) ఆంధ్రమీమాంసా పరిభాష (2) ఆంధ్ర మీమాంసార్థ సారము (3) ఆంధ్రమీమాంసా న్యాయదీపిక.

గోపాలకృష్ణమూర్తి – శ్రీపాద : "యం. ఏ. పి. హెచ్. డి." శాస్త్ర విజ్ఞానమున దిట్ట. కవితావిమర్శనమున అందెవేసిన చేయి. పెక్కు కళాశాలల ప్రిన్సిపాలుగా పనిచేసిరి. **నివాసము :** హైదరాబాదు.

రచనలు : (1) ఏకాంకికలు (సంకలనము) (2) రాకెట్లు (కి) అనేక సారస్వత విమర్శన వ్యాసములు, రేడియో ప్రసంగములు.

గోపాలకృష్ణయ్య – పిల్లలమఱ్ఱి : **జననం :** క్రీ. శ. 20 శతాబ్దారంభము.

రచన : (1) కన్నపుదొంగ (2) పగటిచుక్క (3 భాగములు).

గోపాలకృష్ణయ్య – వడ్లమూడి : **జననము :** 24 అక్టోబరు 1928 సం. **నివాసము :** హైదరాబాదు. గ్రామ్యభాషావాది. భాషాశాస్త్ర

రచయిత. ప్రముఖ వ్యాసరచయిత. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు, హిందీ మొ.

రచనలు : (1) ధ్వని లిపి పరిణామము (2) వ్యావహారికభాషా వ్యాకరణము (3) మానవుఁడు మొ.

గోపాలకృష్ణయ్య – వావిలాల : జననం : క్రీ. శ. 1906 సం.రము. జన్మస్థలము, నివాసము : సత్తెనపల్లి – గుంటూరుజిల్లా.

రచనలు . (1) సంస్థానాలు (2) ఆంధ్రప్రదేశ్ ద్రవ్యస్థితి (3) పరిపాలనా సంస్కరణలు (4) కృష్ణాగోదావరీ జలాలు (5) లక్ష్మణరాయ జీవితచరిత్ర. ఆంగ్లములో వెక్కు గలవు.

గోపాలకృష్ణశర్మ – గంగాపురము : జననము : క్రీ. శ. 1940 సం. రము. జన్మస్థానము : సనత్‌నగర్ – హైదరాబాదు.

రచనలు : (1) మధురిమ (2) అర్ధరాత్రిపువింత (అపరాధపరిశోధక నవల) పత్రికలకు గద్యపద్యాత్మక వ్యాసములు వ్రాయుదురు.

గోపాలకృష్ణశర్మ – ముక్తి నూతులపాటి : జననము : వృష సం. పుష్య బ. చతుర్థి. నివాసము : ముక్తి నూతులపాడు–వంగవోలు తాలూకా. ఆర్షేయ నియోగిబ్రాహ్మణులు. తల్లి : సీతమ్మ. తండ్రి : సీతారామశాస్త్రి. ఒంగోలు ఎ.బి.యమ్. కళాశాలలో ఆంధ్రగీర్వాణ భాషాధ్యాపకులు. వివిధశాస్త్రములు చదివినవారు. సుపరిచితభాషలు: తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు, తమిళము.

రచనలు : (1) హిందూమతాచార రహస్యము (2) భక్తిసుధార్ణవము (3) జాతక భూషణము (4) సిద్ధాంత సంగ్రహము (5) జ్యోతిష కల్పద్రుమము (6) రసస్వరూప నిరూపణము (7) మానసికశాస్త్రము మొ.

గోపాలకృష్ణశాస్త్రి – కనకదండి : జననము: 26 జూన్ 1909 సం.రం. ఆంధ్రగీర్వాణ పండితులు. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, ఆంగ్లము మొ.

రచనలు : (1) ఎలమావి (2) సెలయేఱు మొ.

గోపాలకృష్ణశాస్త్రి – చల్లా : జననం : క్రీ.శ. 1910 సం. స్రాంతము. నివాసము : రాజమహేంద్రవరము. ఆంధ్రగీర్వాణ పండితులు. తర్క–వేదాంత మంత్ర జ్యోతిషాది శాస్త్ర పారంగతులు. చల్లా సూర్యనారాయణశాస్త్రిగారి దత్తపుత్రులు.

రచనలు : (1) ఉపాసనా విధానము (2) శూలినీ దుర్గాతంత్రము (3) నిత్యోత్సవ నిబంధము మొ. పెక్కులు మంత్రశాస్త్ర గ్రంథములు గలవు.

గోపాలకృష్ణారావు–కె. : జననం : క్రీ.శ. 26 ఫిబ్రవరి 1926 సం.రము. జన్మస్థలము : సంగారెడ్డి – మెదకు జిల్లా. సుపరిచిత భాషలు : తెలుఁగు, సంస్కృతము, హిందీ, ఉర్దూ.

రచన : ఉర్దూ తెలుఁగు నిఘంటువు.

గోపాలరావు – కొడాలి : జననము : 20 వ శతాబ్దము. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు.

రచనలు : (1) చైర్‌మన్ (2) వైకుంఠభవనం (3) పేదరైతు (4) దొంగవీరడు (5) అభిమానం (6) చూడబోతే చుట్టాలే (7) ఏరువాక (8) తోడేళ్లు (9) చేసినపాపం కాశికివెళ్ళినా (10) లంకెలబిందెలు (11) రైతుబిడ్డలు (12) తిరుగుబాటు (13) ఆత్మద్రోహులు (14) అల్లుళ్లు – కూతుళ్లు (15) దొంగలున్నారు జాగ్రత్త (16) పెంచినప్రేమ (17) భార్యాభర్తలు (18) జాగృతి (19) కూలి (నాటకములు) మొ.

గోపాలరావు – చౌడూరి : జననము : 13 ఆగష్టు 1933 సం. రము. నివాసము : కొందుర్గు – షాద్‌నగరం తాలూకా. జన్మస్థానము : మహబూబ్‌నగర్. సుపరిచితభాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, హిందీ మొ. పత్రికలకు గద్యపద్యాత్మక వ్యాసములు పంపుచుందురు.

రచనలు : (1) మధుశాల (2) రోహిణి మొ.

గోపాలరెడ్డి – బెజవాడ (డి. లిట్) : జననము : మే 1907 సం.రము. జన్మస్థానము : బుచ్చిరెడ్డిపాలెం–నెల్లూరుజిల్లా. నివాసము: హైద్రాబాదు. సుప్రసిద్ధ రాజకీయవేత్త. స్వాతంత్ర్య సమరవీరుడు. ఆంధ్రప్రదేశ్ ప్రధానిగా నుండినవారు. సాహిత్య అకాడమి తెనుఁగుభాషా సమితులకు అధ్యక్షులు.

రచనలు : (1) చిత్రాంగద (2) విసర్జన (3) ఊర్వశి (4) కాళిదాసు (5) ఆరునాటికలు మొ. రవీంద్రుని రచనల కనువాదములు.

గోపాలస్వామి – వేణు, కూర్మా : జననము : 19 డిసెంబరు 1903 సం.రము. నివాసము : హైదరాబాదు ఆంధ్రయూనివర్సిటి రెజిష్ట్రారుగా నుండిరి.

రచనలు : (1) ఆంధ్రవాఙ్మయ చరిత్ర సంగ్రహము. (2) కథలు, నాటకములు, నాటకవిమర్శనములు, ఏకాంకనాటికలు మొ.

గోపీచంద్ – త్రిపురనేని (బి. ఏ. బి. యల్.) : జననము : క్రీ. శ. 8-9-1910 సం.రము. జన్మస్థానము : తెనాలి. నివాసము : హైద్రాబాదు. సినీమాకథలు వ్రాయువారు. ఆంధ్రప్రభుత్వ ప్రచార శాఖా డైరెక్టరుగ పనిచేసిరి. కొంతకాలము ఆకాశవాణి హైదరాబాదు కేంద్రమున గ్రామీణకార్యక్రమ నిర్వాహకులుగా నుండిరి. సంగీత నాటక అకాడమీసభ్యులు.

రచనలు : (1) భార్యల్లోనేవుంది (2) దేశం ఏమయ్యేట్టు (3) గీతాపారాయణం (4) దేవునిజీవితం (5) తండ్రులు, కొడుకులు (6) అసమర్థుని జీవయాత్ర (7) పరివర్తనము (8) పట్టాభిగారి సోషలిజం – మార్క్సిజం అంటే యేమిటి? (9) సోషలిష్టు ఉద్యమచరిత్ర (10) ప్రజాసాహిత్యం (11) ఉభయకుశలోపరి (12) పోస్టంచెయ్యని ఉత్తరాలు (13) చీకటి గదులు (14) జీమోపహతులు (15) పాతపగలు – కొత్తవగలు

(16) మాంచాల (17) తత్త్వవేత్తలు (18) మెరుపులు – మరకలు (19) పిల్ల తెమ్మెర (20) కూపస్థమండూకం (21) ఇరుగు–పొరుగు మొ.

గోరా (గోపరాజు – రామచంద్రశాస్త్రి) : జననము : క్రీ.శ. 1920 సం. నివాసము : (జీరా) సికింద్రాబాదు. స్వతంత్రపత్రికా సంపాదకులు. ప్రస్తుతము ఆంధ్రభూమి దినపత్రిక సంపాదకులు. నిశితమైన, నిష్పక్షపాతమైన స్వతంత్రాభిప్రాయములను ప్రకటించు ధీరులు. వక్తలు.

రచనలు : (1) శలవుల్లో (2) ఆశాఖరీదు అణా (3) ఆనంద నిలయము (రేడియోనాటకములు) మొ.

గోవిందకవి – పోలూరి :

రచనలు: (1) తాళదశప్రాణప్రదీపిక (2) రాగతాళ చింతామణి.

గోవిందాచార్యులు – ఆత్మకూరి : జననము : 24 మే 1896 సం.రము. జన్మస్థానము : ఏలూరు – పశ్చిమగోదావరిజిల్లా. నివాసము : (సీతారామనిలయం, ఖైరతాబాదు) హైదరాబాదు. సుప్రసిద్ధ చారిత్రకరచయితలు. సత్యాగ్రహసమరవీరులై పెక్కుసార్లు చెరసాల కేగిరి. సత్యాగ్రహి పత్రికా సంపాదకులు. మదరాసు లెజిస్లేటివు కౌన్సిలు సభ్యులు.

రచనలు : (1) గోవిందరామాయణము (2) గాంధీ జీవితము (3) భారతరాజ్యాంగచరిత్ర (4) హిందూదేశపు టార్థికచరిత్ర (5) ఉత్తరరామాయణము మొ.

గౌరీకాంత కవి – కాళ్లకూరి : జననము : క్రీ. శ. 1830 సం.ర ప్రాంతము. నివాసము : గొప్పేట గ్రామము – చీపురుపల్లె తాలూకా, విశాఖజిల్లా. ఆర్వేల నియోగి బ్రాహ్మణుడు. తండ్రి : సూరయ్య. సుపరిచిత భాషలు: తెనుఁగు, ఇంగ్లీషు, సంస్కృతము.

రచనలు : ధర్మనందన విలాసము (3 ఆశ్వాసముల పద్యకావ్యము).

గౌరీపతి శాస్త్రి-రాళ్లపల్లి : "లతిక" జననము: 16 మార్చి 1938 సం.రం. జన్మస్థానము, నివాసము : పార్వతీపురము – శ్రీకాకుళం జిల్లా. కథలు, గేయాలు పత్రికలకు పంపెడువారు.

రచనలు : చిన్నారి లోకం (పిల్లల పాటలు) మొ.

ఘటికొద్రికవి – తుపాకుల : జననము : క్రీ. శ. 1850 సం. ప్రాంతము. తాత : రామయ్య. తండ్రి : నారాయణయ్య. తల్లి : వేంకమాంబ. గురువు : కనుపర్తి వేంకటకవి.

రచన : శతైశ్చరశతకము (పదదోషములు హెచ్చు).

చందూర్ – యస్. ఆర్.: జననం: 20వ శతాబ్దము. సుపరిచితభాషలు: తెనుఁగు, ఇంగ్లీషు, హిందీ. అభ్యుదయ కవి.

రచనలు : (1) భానుమూర్తి భార్య (2) మంగుభూరు మెయిల్ (3) అంతేనా (4) ఆఖరు కోరిక (5) కాఫీ మానెయ్యడం (6) ఎక్కడికి కమలా? (7) అన్యాయం (8) క్రొత్తలోకాలు (9) పూసలమేడ (10) సీతాఫలాలు (11) సీతతో సినీమాకి (12) మహాబలిపురం (13) మనకో ఒక కారు (14) పరిచయం చేసిన పుస్తకాలు (15) నట్టింట దీపం (16) భాష (17) కొన్ని గ్రంథాలు (18) రంభ నవ్వింది (19) కలడో? లేడో? (20) సాంబశివరావు.

చంద్రమౌళి – పాణ్యం : జననము: క్రీ.శ. 22 జూన్ 1941 సం.రము. స్వస్థలం, నివాసం : హిందూపురం – అనంతపురం జిల్లా.

రచనలు : (1) ప్రార్థనగీతములు (2) ప్రియునిచంపిన ప్రేయసి (3) రాజమాంతకుడు మొ.

చంద్రమౌళిశాస్త్రి – బెల్లంకొండ : జననము : క్రీ. శ. 1918 సం.రం. జన్మస్థానము : వేమూరు – ఖమ్మంజిల్లా. కవి, కథకులు, విమర్శకులు, చారిత్రక రచయితలు, రాజకీయనాయకులు.

రచనలు : (1) జ్వాలాతోరణం (2) తరంగాలు (3) కథాకళి (4) వ్యాసపీఠం (5) నవోదయం (19 వ శతాబ్దపు ఆంధ్ర వాఙ్మయచరిత్ర)

చంద్రమౌళి - కల్లూరి : జననము: 15-11-1899 సం. రం. నివాసము : మోపర్రు - తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా. తల్లి : వెంకమాంబ. తండ్రి : సుదర్శనాచార్యులు. సానికపరిపాలనాశాఖామాత్యులు. రామభక్తులు. భద్రాచలరామాలయమునకు ఎక్కువ సేవచేసిన మహాత్ములు. భాషాపోషకులు.

రచనలు : (1) భారతీయప్రతిభ (2) రామాయణ సుధాలహరి (3) వేదామృతము.

చంద్రమౌళిశర్మ - అక్కిరాజు : "కవితాకళానిధి, కవిరాజహంస"

జననము : నవంబరు 1889 సం. రం. జన్మస్థలము : గుత్తికొండపల్నాడు తాలూకా, గుంటూరుజిల్లా. విద్వత్కవి శిరోమణులు.

రచనలు : (1) స్వయంప్రకాశ ప్రబోధము (2) వాసుదేవశతకము (3) లక్ష్మీవిలాసము మొ.

చంద్రశేఖర-హరి : జననము : 29 జూన్ 1939 సం. జన్మస్థానము : చిక్కడపల్లి - హైదరాబాదు. సుపరిచితభాషలు : తెనుంగు, ఇంగ్లీషు, సంస్కృతము మొ.

రచనలు : (1) సుడిగాలి (కథానికల సంకలనము) (2) వినమ్రుఁడు (పద్యగద్య సంకలనము) (3) ఆవృతి (నాటకము) మొ.

చంద్రశేఖరం - వేలూరి : జననం : క్రీ. శ. 1896 సం. జన్మస్థలం, నివాసం : చిరివాడ - కృష్ణాజిల్లా. సుపరిచిత భాషలు : తెలుఁగు, ఇంగ్లీషు, బెంగాలీ మొ.

రచనలు : (1) కాంచనమాల (నాటకం) (2) ది డివైన్ లైఫ్ (3) అచలాయతనం (4) అరవిందదర్శనం మొ. అనువాదాలు.

చంద్రశేఖరరావు - జంపన : జననం : క్రీ. శ. 1900 సం. ప్రాంతము.

రచనలు : (1) ఊర్వశి (2) వేంకటేశ్వర మాహాత్మ్యము.

చంద్రశేఖరశాస్త్రి – సాధుపల్లి : జననం: క్రీ.శ. 19వ శతాబ్దాంతము.
రచనలు : (1) ఆంధ్రీకృతామరుక కావ్యము (2) కన్నడీకృత మనుచరిత్రము మొ.

చక్రపాణి – (ఎ. వి. సుబ్బారావు) : జననం : 5 ఆగష్టు 1908 సం. నివాసము : హైదరాబాదు. సుప్రసిద్ధ వంగనవలానువాదకుఁడు. ప్రముఖ ఛాయాదర్శకుఁడు. ఆంధ్రజ్యోతి పత్రికా సంపాదకుఁడు. చందమామ పత్రికకు ఎడిటరు. ధర్మపత్ని చిత్రమునకు సంభాషణలు, స్వర్గసీమకు కథ వ్రాసిరి. పాతాళభైరవి, పెళ్ళిచేసిచూఁడు, చంద్రహారం, మిస్సమ్మ చిత్రాలను తయారుచేసిరి.
రచనలు : (1) దేవదాసు (2) పల్లీయులు (3)పరిణీత (4) త్రిలోచన కవిరాజు (5) బడదీదీ (6) తోకచుక్క (7) పాతమంగలి (8) పాతాళకథలు మొ.

చక్రవర్తి – శ్రీనివాస : జననం : 13 మార్చి 1911 సం.రం. నివాసం : విజయవాడ. అభ్యుదయ రచయిత. నాట్యకళా సంపాదకుఁడు. ఆంగ్లేయభాషనుండి పెక్కు–నవలలను తర్జుమాచేసిరి.
రచనలు : (1) నటన (2) జైత్రయాత్ర (3) అభినయము మొ.

చలం – (గుడిపాటి వెంకటచలం) : జననము : క్రీ. శ. 1894 సం. తెనాలి తాలూకా, గుంటూరు జిలా వాసి. తిరువణ్ణామలై రమణాశ్రమములో ఆధ్యాత్మిక జీవనము గడుపు చున్నారు. స్త్రీ పురుష మనస్తత్వములను లెస్సగా చిత్రించఁగల దిట్ట. సుపరిచితభాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, హిందీ, సంస్కృతము.
రచనలు : (1) మైదానము (2) శశాంకము (3) జీవితాదర్శము (4) స్త్రీ (5) ప్రేమలేఖలు (6) పద్మరాణి (7) చిత్రాంగి (8) సావిత్రి (9) త్యాగం (10) అమీనా (11) బ్రాహ్మణీకం (12) దైవమిచ్చినభార్య (13) విడాకులు (14) మ్యాజింగ్ను (15) ఆవంధం (16) శశిరేఖ (17) చలంగారి కలం (18) ఆత్మార్పణం (19) గీతాంజలి మొ.

చలమయ్య - ఆకురాతి : జననం : క్రీ. శ. 1900 సం. ప్రాంతము. నివాసము : కాకినాడ - తూ.గో.జిల్లా. ఆంధ్రాంగ్లహిందీ బెంగాలీ భాషలయందు పరిచయము.

రచనలు : (1) మహర్షి దేవేంద్రనాథఠాగూర్ చరిత్రము (2) బుద్ధ జాతకకథలు (3) విద్యార్థి క్రమశిక్షణ (4) విశ్వకవి రవీంద్రుడు (5) సుభాస్‌బోస్ చరిత్ర (6) సుభాస్‌బోస్ లేఖలు - ఉపన్యాసములు.

చలమయ్య - వాడ్రేవు : జననం : క్రీ.శ. 1 జూలై 1900 సం.రము. జన్మస్థలము : పిఠాపురం-తూ.గో.జిల్లా. నివాసము : విశాఖపట్నం.

రచనలు : (1) తేనెవెల్లువలు (2) నృసింహస్తోత్రం (అనువాదం) (3) శ్రీ నృసింహాష్టకము మొ.

చలపతిరావు - నందిరాజు : జననము : క్రీ. శ. 1876 సం.ర ప్రాంతము. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : సుబ్బారాయుడు.

రచనలు : (1) విజ్ఞానదీపము (600 క్రొత్త విజ్ఞానశాస్త్ర విషయముల కూర్పు) (2) ఉపన్యాసదర్పణము (3) రాజకళింగగంగు (నాటకము) (4) చిత్రాంగి (5) నల నాటకము (6) తెనుఁగు భాషానిఘంటువు (7) పరిశ్రమలు మొ.

చిదంబరరావు - చంద్రమౌళి : "అష్టావధాని". జననము : క్రీ. శ. 1879 సం.రము. జన్మస్థలము : యాజలి - రేపల్లెతాలూకా, గుంటూరుజిల్లా. తల్లి : నరసమ్మ. తండ్రి : రామయ్య. న్యాయవాదవృత్తి. సుపరిచితభాషలు: తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు.

రచనలు : (1) చిత్తూరుముట్టడి (చారిత్రకనాటకము) (2) రాయచూరు ముట్టడి (కృష్ణరాయవిజయ నాటకము) (3) వాసవీ విలాసము (పౌరాణిక నాటకము) మొ.

చిదంబరశాస్త్రి - పిఠాపాటి : "శతావధాని, కావ్యకళానిధి" జననం : క్రీ. శ. 1900 సం. ప్రాంతము. నివాసము : పిఠాపురం - తూర్పు

గో. జిల్లా. సూర్యరాయాంధ్ర నిఘంటుకర్తలలో నొకడు. మైసూరు ప్రభువగు కృష్ణభూపతి సభయందు ఆస్థానకవి. అష్టావధాన, శతావధానములు చేసినవాడు.

రచనలు : (1) హైమవతీ విలాసము (2) కపోతకిరాతము (3) భారతీయప్రబోధము (4) కృష్ణసందేశము (5) వీరాంజనేయము (6) పోడశమహారాజ చరిత్రము (7) మహాభారత నీతికథా సంగ్రహము (8) శృంగారభూషణము (9) గోవిందగీతము (10) దుర్వితంతు శాసనము (11) పాదరక్షా ప్రయోగము (12) వేశ్యమాయా విలాసము (13) దత్తాత్రేయ శతకము (14) రాజరాజేశ్వరీ శతకము (15) సీతారామ శతకము (16) పాయకరావుపేట సీతారామ శతకము (17) చారుణ శతకము (18) పీఠికాపుర సంస్థాన శతావధానము (19) గద్వాల సంస్థాన శతావధానము (20) నవాబుపేట సంస్థాన శతావధానము.

చిదానందకవి-నుదురుపాటి : "ఉద్దండకవి" క్రీ. శ. 1850 సం.రం ప్రాంతమువాడు. తండ్రి : మాతృభూతయ్య. తాత : వేంకనార్యుడు.

రచన : చంద్రాననా దండకము (రామచంద్ర తొండమాన్ రాజునకు అంకితము).

చినతాతాచార్యుడు – తిరుమలబుక్కపట్టణము : జననము : క్రీ. శ. 1840 సం. రం. కృష్ణామండలవాసి. తండ్రి : వేంకటాచార్యులు. వైష్ణవకులరత్నము. సుపరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచన : విశ్వగుణాదర్శము (వేంకటాధ్వరికృత సంస్కృతమూలము నకు ఆంధ్రీకరణము) మొ.

చివలింగాచార్యులు – కన్నెగంటి : "అవధానకవి" జననము : క్రీ.శ. 1905 సం.రం. జన్మస్థలము : వేమవరము. నివాసము : నాగులేటి తీరమందలి తక్కెళ్ళపాడు – పలనాడు. విశ్వబ్రాహ్మణులు. తాత : మల్లయ్య. తండ్రి : రాజలింగయ్య. తల్లి : చినకోటమ్మ.

అన్న : ప్రభులింగాచార్యులు. తమ్ముఁడు : వీరభద్రాచార్యులు. వీరు ముప్పురు పలనాటి సోదరకవులని ప్రసిద్ధి. వీరి మేనమామలు, వారి తండ్రులను కవులుగా పేరొందిరి. మేనమామ: కొండా రాజ మల్లాచారి. గురువు : ఉమాకాంత విద్యాశేఖరులు.

రచనలు : (1) శ్రీ వేంకటరమణ శతకము (2) శ్రీ వేంకటరంగ శతకము (3) శ్రీ సూర్యనారాయణ స్తవము (4) శ్రీ వేంక టేశ్వరస్తోత్రం (5) సుప్రత (6) దీర్ఘిక (7) శ్రీకృష్ణవర్ధన జీవితము (8) రత్నమంజరి (9) సంక్షిప్తరామాయణము (10) హైందవ పరాభవము (11) రామరాజ్యము (12) జ్యోతిస్సులు (13) నీలలోహిత శతకము (14) కవిపతంగ శతకము (15) రాజరాజు (16) మట్టపల్లి నృసింహ శతకము (17) బంగారుధార మొ.

చినసీతారామస్వామిశాస్త్రి – వజ్ఝుల : "మహావిమర్శక కరోమణి వ్యాకరణశాస్త్ర పారంగత" జననము : క్రీ. శ. 1878 సం. రం. నివాసము : విశాఖపట్టణము. తల్లి : వేంకటాంబిక. తండ్రి : ముఖలింగేశ్వరుఁడు. ఆరామద్రావిడ శాఖీయుఁడు. విజయనగర సంస్కృతకళాశాలలో ప్రధానాంధ్రాధ్యాపకులు. జగమెఱిగిన జండెము.

రచనలు : (1) చింతామణీ విషయపరిశోధనము (2) వైయాకరణ పారిజాతము (3) స్త్రీ వివాహ వయోనియమనము (4) మార్గోపదేశిక (5) కర్ణచరిత్రము (6) వీరసింహుఁడు (7) బాలసరస్వతీ యాధర్వణకారికావళి (8) హరిశ్చంద్ర నలో పాఖ్యానాది గ్రంథములకు భూమికలు (9) ద్రావిడభాషా పరిశీలనము.

చిన్నకాశిరాజు – మీసరగండ : జననం : క్రీ. శ. 1 జూలై 1933 సం. రము. జన్మస్థానము : సీతారామపురం – నెల్లూరు జిల్లా.

రచనలు : (1) తెలుఁగుబిడ్డ (2) నిరక్షరజీవి (బుర్రకథ) మొ.

చిన్నమాంబ : జననము : 19 వ శతాబ్దము. భర్త : సూర్యరాయ ప్రభువు. నివాసము : పీఠికాపురము – తూర్పుగోదావరి.

రచనలు : (1) రామాయణ సంగ్రహము (2) కొన్ని వచన గ్రంథములు.

చిన్నయసూరి – పరవస్తు : జీవితము : క్రీ. శ. 1806 – 1862 సం. మధ్యకాలము. జన్మస్థానము : పెరంబూరు. చంగల్పట్టుజిల్లా. నివాసము : చెన్నపట్టణము. సాతాని శ్రీవైష్ణవుఁడు. తల్లి : శ్రీనివాసాంబ. తండ్రి : వెంకటరంగయ్య. సంస్కృతము, తెనుఁగు, ద్రవిడ మున్నగు భాషలయందు పండితుఁడు. జగ మెఱిఁగిన జందెము. బహుజనపల్లి సీతారామాచార్యులు, పంచాం గము తిరువేంగళాచార్య మున్నగువారు శిష్యులు. పచ్చయప్ప కళాశాలయందును, రాజధానీ కళాశాలయందును ఆంధ్ర పండి తులుగా పనిచేసినవారు.

రచనలు : (1) చింతామణి వృత్తి (2) సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణము (3) శబ్దలక్షణ సంగ్రహము (4) బాలవ్యాకర ణము (5) ఆంధ్రధాతుమాల (6) ఆంధ్రశబ్దశాసనము (7) ఆదిపర్వవచనము (8) నీతిచంద్రిక (9) నీతిసంగ్రహము (10) ఆంధ్రకాదంబరి (11) అకారాది నిఘంటువు (12) యాదవా భ్యుదయము (13) పచ్చయ్యప్ప నృపయశోమండలము మొ.

చిన్నికృష్ణశర్మ – దేవరకొండ . జననము : 26 అక్టోబరు 1920 సం. చిరునామా : బిషప్ అజ్జరయ్య – బాలికోన్నత పాఠశాల – విజయ వాడ. సుపరిచితభాషలు : తెలుఁగు, సంస్కృతము, ఆంగ్లము.

రచనలు : భక్తత్యాగరాజు (నాటకము) (2) నూటపదార్లు (3) నేతాజీ భారతము (4) భారతి (5) కథాసరిత్సాగరము (6) మహాత్మాగాంధీ (7) దక్షిణ భారతచరిత్రము మొ.

చిరంజీవి – నార్ల (నార్ల) : జననము : 1 మే. 1925 సం. రము. అపూర్వమైన వ్యాసరచన. జన్మస్థానము : కాటూరు – గన్నవరం

తాలూకా – కృష్ణాజిల్లా. అఖిలభారత రేడియో కేంద్రమున స్క్రిప్టు రచయిత.

రచనలు : (1) కీలుబొమ్మ (2) విప్లవాత్మ (3) కోటిరెడ్డి కథ (4) బడిపంతులు (5) జాబిల్లి పాటలు (6) పిల్లల నాటికలు (7) క్రొత్తపాటలు (8) పెద్దలపాఠాలు (9) ఆట పాటలు (10) తెలుఁగుపూలు (11) త్యాగి (12) వేములవాడ భీమకవి (13) మందారమాల (14) పుట్టినరోజు (15) రాజుగారి జాబు (16) పాటకథలు (17) పేను-పెసరచేను (18) వీథిగాయకుఁడు (19) మందిరాలు మొ.

చిరంతనానంద స్వామి : జననము : 20 వ శతాబ్దము. హిందూమత సంబంధమైన గ్రంథములు వ్రాయువారు. మృదుమధుర పదరచనా సిద్ధహస్తులు.

రచనలు : (1) వివేకానంద జీవితచరిత్ర (2) శ్రీ రామకృష్ణ పరమహంస (3) భగవద్గీత (4) శ్రీ రామకృష్ణ పరమహంస నీతి కథారత్నములు (5) శ్రీ రామకృష్ణ బోధామృతము (6) రాజయోగము (7) భక్తియోగము (8) కర్మయోగము (9) శ్రీ వివేకానంద లేఖావళి (10) వివేక సూర్యోదయము (11) నవీన భారతదేశము (12) ప్రబోధ రత్నాకరము (13) శ్రీ శారదాదేవి చరిత్ర (14) శ్రీ శారదా ప్రసంగములు (15) గురూపదేశములు మొ.

చెంగల్వరాయకవి . విజయనగరపు : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దముగా కానోపును. తండ్రి : వేంకటగిరి విభుఁడు.

రచన : మదనగోపాల శతకము (పచ్చిశృంగారము).

చెల్లాయమ్మ – చెలికాని : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. తండ్రి : రావుభావయ్య. తల్లి : చిన్నమ్మ. నివాసము : కరప–కాకినాడ తాలూకా–తూ. గో. జిల్లా.

రచన : (1) పార్థసారథి పద్యములు (2) జానకీ పద్యములు మొ.

జంగయ్యగుప్త - నీల : జననము : క్రీ. శ. 1936 సం. రము. నివాసము : దేవరకొండ - నల్లగొండ జిల్లా.

రచనలు : (1) శ్రీరామ శతకము (2) విప్లవ స్వరాలు (3) బాల గీతాంజలి మొ.

జగన్నాథం - యల్లాపంతుల (బి. ఏ.) : ఉపదేశక, భక్త తిలక'' జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము పరిశోధకులు. నివాసము : ఏలూరు - పశ్చిమ గోదావరి జిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, గీర్వాణము.

రచనలు : (1) అర్చావతారము (మూర్తిపూజ) (2) భక్తజన కంఠహారము (3) ఉపయుక్త విద్య (4) తరణోపాయము మొ. (5) కొన్ని ఆంగ్లములో గూడా వ్రాసిరి.

జగన్నాథకవి - ఓగిరాల : జననము : క్రీ. శ. 1860 సం.ర ప్రాంతము. నివాసము : నీలపల్లి గ్రామము - తూర్పుగోదావరిజిల్లా. తండ్రి : వేంకటేశ్వరుడు. సుధీరంజనీ మాసపత్రికాధిపతి (కాకినాడ). సమకాలికులు: శిష్టుసర్వశాస్త్రి, మాడభూషి నృసింహాచార్యుడు.

రచనలు : సుమనోమనోభిరంజనము మొ.

జగన్నాథకవి - నందివాడ : జన్మస్థానము : సానిగూడెము (స్వామిపురము) ఏలూరు తాలూకా-పశ్చిమగోదావరిజిల్లా. తల్లి : అచ్చమాంబ. తండ్రి : సుబ్బారాయుడు.

రచనలు : (1) భైష్మకీపరిణయము (2) ప్రద్యుమ్న విలాసము (3) శ్రీమద్రామాయణము (4) శ్రీకృష్ణరాయభారము (5) శ్రీసీతాకల్యాణము (6) గయోపాఖ్యానము (7) హైమవతీ పరిణయము (8) కాళియమర్దనము (9) హరిశ్చంద్రోపాఖ్యానము (10) వామనచరిత్రము (11) చిత్రకేతూపాఖ్యానము (12) చంద్రహాసచరిత్రము (13) సత్యవతీ చరిత్రము (14)

సానందోపాఖ్యానము (15) ఇలోపాఖ్యానము (16) వేంకటపతి క్షితిపతీయము (చాటువులు) (17) కపోతలింగ శతకము (18) నందనందన శతకము.

జగన్నాథశర్మ - వేమూరి : జననము : క్రీ.శ. 1900 సం.ర ప్రాంతము. నిడోగి బ్రాహ్మణుడు.

రచనలు : (1) మహావిష్ణు దివ్యావతార కథలు (2) సూర్య పురాణం (3) నారదపురాణం.

జగన్నాథశాస్త్రి - జయంతి : జననము : క్రీ.శ. 1900 సం.రప్రాంతము. నివాసము : రాజమండ్రి - తూర్పుగోదావరిజిల్లా. తండ్రి : బల రామమూర్తి. తల్లి : బాలా త్రిపురసుందరి. భార్య : సీతమ్మ.

రచనలు : (1) బొమ్మల రామాయణం (2) బొమ్మల భాగవతము (3) ఆంధ్రవచన భారత పరిష్కర్తృత్వము (4) నారదుని కథలు (5) మాఘపురాణం (6) మార్కండేయ పురాణము (7) వైశాఖపురాణం (8) విష్ణుపురాణం (9) శివపురాణం మొ.

జగన్మోహనరావు - మహీధర : జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. రాణ్మహేంద్రవాసి.

రచనలు : (1) సూక్తిముక్తావళి (2) లెనిన్ జీవితకథలు (3) కారల్ మార్క్స్ ఉపదేశములు మొ. మెక్కువ గ్రంథములు గలవు.

జగ్గకవి - సన్నిధిరాజు : జననము : క్రీ. శ. 1810 సం.ర ప్రాంతము. తండ్రి : అమ్మయ. తల్లి : పేరమ్మ. నివాసము : ఉప్పాడ - పిఠాపురము.

రచనలు : (1) జీవయెఱుకలకురవంజి (యక్షగానము) (2) రాజ లింగశతకము (పార్వతి విరహము యిందు వర్ణితము).

జగ్గన్నశాస్త్రి - ముదిగంటి : జననము : క్రీ. శ. 5 జనవరి 1896 సం.రము. జన్మస్థానము : తణుకు-పశ్చిమ గో. జిల్లా. అభ్యస్త భాషలు : తెలుగు, హిందీ, ఇంగ్లీషు, సంస్కృతము.

రచనలు : (1) రాజనీతి సారము (2) ప్రాచీనభారత గ్రామపరిపాలన (3) గాంధి నీతిమంజరి (4) నెహ్రూ ఆత్మకథ (5) తిరువళ్లువర్ సూక్తులు (అనువాదము) (6) స్వామి రామతీర్థ బ్రహ్మ జానోద్బోధలు (7) వినాయక సావర్కారు జీవితము మొ.

జగ్గారావు – క్రొవ్విరెడ్డి : జననము : క్రీ. శ. 11 నవంబరు 1932 సం.ర. భారతీయ రచయితల సమితి సెక్రటరీ – హైద్రాబాదు.

రచనలు : (1) ఆహుతి (నాటకము) (2) చేతులు కాలిన తర్వాత (నవల) (3) కథల సంపుటి మొ.

జనార్దనరావు – అక్కిరాజు : జననము : క్రీ. శ. 1935 నివాసము : చిక్కడపల్లి – హైదరాబాదు. ఆంగ్లము – ఉర్దూలనుండి పెక్కు కథలు ఆంధ్రీకరించినవారు.

రచనలు : ఓట్లకోసము మొ.

జనార్దనాచార్య – చిలకూరి : జననము : క్రీ. శ. 1927 సం.రము. వరంగల్లుజిల్లా వాస్తవ్యుడు. సుపరచిత భాషలు : తెనుఁగు, హిందీ, ఆంగ్లము.

రచన : విద్యార్థి విజయము.

జానకిరామయ్య – యగళ్ల : జననము : క్రీ. శ. 19 ఆగష్టు 1878 సం.రము. నివాసము : పాతపెక్కలి – గంజాముజిల్లా. చిత్రకవి, అష్టావధాని. తల్లి : మహాలక్ష్మమ్మ. తండ్రి : బలరామయ్య. సుపరిచితభాషలు : ఓడ్రము, ఆంధ్రము, గీర్వాణము, ఆంగ్లము.

రచనలు : (1)సావిత్రి (2) సీతాకల్యాణము (నాటకము) (3) దీన మందారశతకము (4) శ్రీకృష్ణశతకము (5) రాజరాజేశ్వరీ విజయము (6) జంఝామరుత్పంచాశతి (7) ఈశ్వరాభ్యుదయ తారావళి మొ. గలవు.

జానకిరామశర్మ – ముప్పాళ్ల : జననము : క్రీ. శ. 1915 సం.రము. తల్లి : హనుమాంబిక. జన్మస్థానము : ముప్పాళ్ళ – సత్తెనపల్లి

తాలూకా – గుంటూరుజిల్లా. అష్టావధాన శతావధానములు చేయువారు.

రచనలు : (1) మనోరమ (2) కన్యకాపరమేశ్వరి (నాటకము) (3) వేదాద్రి నృసింహశతకము (4) హనుమచ్ఛతకము (5) రామేశ్వరీయము (6) లక్ష్మీ సహస్రము మొ.

జానకిరామశర్మ – సామవేదం : జననం : క్రీ. శ. 21 ఫిబ్రవరి 1909 సం.రము. జన్మస్థానము : వసంతవాడ – ప. గో. జిల్లా. నివాసము : ఏలూరు. తెనుగు, సంస్కృతము, హిందీ పరిచిత భాషలు.

రచనలు : (1) ప్రవరుడు, (2) కర్ణభారం (అనువాద నాటకం) (3) ధన్యజీవి (4) రత్నావళి (అనువాదము) మొ.

జానకీదేవి – పర్వా : జననము : క్రీ. శ. 1923 సం.రము. నిరాడంబరజీవి. మహిళల అభ్యున్నతి, పీడితసముద్ధరణమే లక్ష్యముగా ఈమె రచనలయందు ద్యోతకమగును. హిందీభాషలో కొద్దిపాటి పరిచయము గలదు. లలితకళలు, గృహపరిశ్రమలు ఈమెకు యితర వ్యాసంగములు.

రచనలు : (1) రసాంజలి (2) నితాపశ్రీ (3) మధురశ్రీ మొ.

జాషువా – గుఱ్ఱం : "కవికోకిల, నవయుగ చక్రవర్తి, కవిదిగ్గజ, మధురశ్రీనాథ" జననము : 28 సెప్టెంబరు 1895 సం.రం. జన్మ స్థానము: వినుకొండ. నివాసము: గుంటూరు. తల్లి : లింగమాంబ. తండ్రి : వీరయ్య. ఉభయభాషా ప్రవీణ, కవితా విశారదత్వాది బిరుదాంకితులు. ఆరితేరిన ఖండకావ్య రచయిత. గండపెండేరము తొడుగుట, ఏనుగు నెక్కించుట, కనకాభిషేకము చేయించుట మున్నుగాగల సత్కారములచే ప్రజానీకము ఈకవివతంసుని గౌరవించినది.

రచనలు : (1) ఫిరదౌసి (2) కాందిశీకుఁడు (3) స్వప్నకథ (4) గబ్బిలము (1,2 భా.) (5) ముంతాజమహాలు (6) బాపూజీ (7) నేతాజీ (8) స్వయంవరము (ఖండకావ్యము) (9) వీరాబాయి (చరిత్రాత్మక నాటకము) (10) తెరచాటు (సాంఘిక నాటకము) (11) ఖండకావ్యములు (5 భాగములు) (12) నాకథ (13) బాపూజీ మొ.

జోగయ్యశర్మ – కె : జననము : 15 జనవరి 1915 సం.రము. ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో పుస్తక ప్రకటనశాఖయందు అధ్యక్షులు.

రచనలు : (1) కుమారవిజయము (2) శ్రీనాథకథావళి (3) ప్రియదర్శిక (4) బాలచంద్రుఁడు (5) నలవిలాసము (6) ఇందిరా మందిర సందర్శనము (7) విజయరాఘవుఁడు (8) మణిమేఖల (9) రఘునాథుఁడు మొ.

జోగారావు – యస్. వి. :(యమ్. ఏ., పిహెచ్. డి.) : జననము : క్రీ. శ. 1925 సం.రము. జన్మస్థానము : పార్వతీపురం–శ్రీకాకుళం జిల్లా. ఆంధ్ర యూనివర్సిటీ ప్రధానాంధ్రోపన్యాసకులు.

రచనలు : (1) పంచకల్యాణి (2) యక్షగానములు (వ్యాసములు) (3) సప్తతంతువు (4) సువర్ణశృంఖల (5) సారస్వత నీరాజనం.

జోగిరాజు – గోపేటి : జననం : క్రీ. శ. 1890 సం. ప్రాంతము. నివాసము : పిఠాపురము.

రచనలు : (1) వ్యవసాయ శాస్త్రము (2 భా.లు) (2) చెఱకు, ఇతర చక్కెర పంటలు, పిష్టద్రవ్యములు (3) కూరదినుసులు (4) చమురుగింజలు (5) జంతుకృషి (6) పండ్లు (7) పారిశ్రామిక సమస్యలు (8) తృణధాన్యములు (9) వ్యవసాయ ఆర్థికములు (10) పశుగ్రాసములు – పచ్చి యెరువులు – వంటచెఱకు వగైరా జాతులు మొ.

జోగిసోమయాజులు – గంటి (యమ్. ఏ. యల్. టి.) "విద్వాన్" జననము : క్రీ. శ. 7 అక్టోబరు 1900 సం.రము. జన్మస్థానము : అనకాపల్లి – విశాఖజిల్లా. భాషాతత్త్వవేత్తలు, ఆంధ్రభాషా శాఖాధ్యక్షులు. ఆంధ్ర విశ్వకళాపరిషదుపన్యాసకులు. తమిళ కన్నడ సంస్కృతములు, ఆంధ్రాంగ్ల హిందీ భాషలు అభ్యసించిన ములు. ఆచార్య బిరుదాంకితులు.

రచనలు : (1) ఆంధ్రభాషా వికాసము (2) ద్రావిడ భాషల స్వభావములు (3) రామచంద్రుని హంపీయాత్ర (4) ధర్మ సామ్రాజ్యము (5) ఆంధ్రభాషా విషయక వ్యాసములు (6) కాళిదాస కృతులు (విమర్శనము) (7) మతోద్ధారకుడు (8) ఆంధ్రభాషా వికాసము (భాషా శాస్త్రము) (9) ప్రాచీన కావ్యమంజరి మొ.

జోసఫ్ – జి. : జననము : 14 మే 1908 సం.రం. నివాసము : గోకన కొండ – వినుకొండ తా. గుంటూరు జిల్లా. ఉపాధ్యాయ వృత్తి.

రచనలు : (1) భక్తవిజయము (2) చంద్రహాస (3) భారవి (4) వసంతకుమారి (5) జానకి (6) భారతీయుడు (7) కథా గుచ్ఛము (8) కస్నిటి కబురు (9) మద్యపాన నిషేధము (10) వేమన (11) తిమ్మరుసు మొ.

జ్ఞానాంబ – (కనకదుర్గా వరప్రసాదిని) : జననము : 1885 సం.రము. తల్లి : శేషమ్మ, తండ్రి : సుబ్బారాయుడు, కనకదుర్గ వరప్రసాదిని, గురుకల్పిత నామము జ్ఞానాంబ.

రచనలు : (1) దేవుడు (2) విజ్ఞానామృతము (3) గార్గి (4) కాళీ ప్రసాదిని (5) రంగావధూత (6) సత్ప్రభు శతకము మొ.

జ్ఞానానందకవి – (సురగాల – తిమోతీ జ్ఞానానందము) : "కవికోకిల, కవితా విశారద" జననము : 16 జూలై 1922 సంవత్సరం. కాకినాడ మెస్లారన్ హైస్కూలు ఉపాధ్యాయులు. అభ్యుదయకవి. తెనుగు, సంస్కృతము. ఇంగ్లీషు పరిచితభాషలు.

రచనలు : (1) తరంగమాల (2) పాంచజన్యము (3) దేశబంధు (4) ప్రభంజనము (5) పర్జన్యము (6) గోలొక్కండ (7) ఆమ్రపాలి (8) ప్రభాతము (9) అమరగీత - గాంధి (10) వసంతగానము.

తత్త్వానందస్వామి (వీరభద్రాచార్యులు - కొండిపర్తి) : జననం : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. ఆంధ్రగీర్వాణపండితులు. వివేకానందస్వామిభక్తులు.

రచనలు : (1) వివేకానందస్వామి బోధనలు (2) గాంధీమహాత్ముని స్త్రీధర్మ ప్రదీపికకు ఆంధ్రానువాదము మొ.

తమ్మయదొర - త్రిపురాన : జననము : క్రీ. శ. 1849 సం. రం. నిర్యాణము : 1890 సం.రము. జన్మస్థానము : సిద్ధాంతగ్రామము-శ్రీకాకుళము తాలూకా, విశాఖజిల్లా. తల్లి : చిట్టెమ్మ. తండ్రి : వెంకటస్వామిదొర. తెలగ వంశీయులు. అభ్యస్తభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఆంగ్లము. మొ.

రచనలు : (1) నీతిశతకము (2) పాండురంగాష్టోత్తర శతకము (3) కామినీ నిర్మోహజనన తారావళి (4) విటవిటనటనార్థమాల (5) ముఖలింగేశ్వర శతకము (6) నిద్రావిజయము (7) దేవీ భాగవతము. మొ.

తమ్మిరాజు - ఏనుఁగు : జననం : క్రీ. శ. 2 ఏప్రిల్ 1897 సం.రం. జన్మస్థలము : తాపేశ్వరం. నివాసము : రాజమండ్రి - ఇన్నీసుపేట.

రచనలు : (1) ముక్తావళి (2) వీరవేంకటసత్యనారాయణ శతకము (3) శ్రీరమణ కవిచరిత్రము (4) కవితావినోదము (5) శ్రీ మహాత్మా శతకము.

తాండవకృష్ణదాసు (ఆసూరి - రామానుజులు) : గురువు : వేంకట కృష్ణభట్టరు. విష్ణుభక్తుడు.

రచన : శ్రీరంగరంగేశ్వర శతకము.

తాయనకవి - కర్నూలు : జననము : రుధిరోద్గారి సం. మాఘ బ. చతుర్దశి. నివాసము : కర్నూలు. తల్లి : ఎల్లమ్మ. తండ్రి : జగ్గయ్య. కలెక్టరు కచ్చేరియందు ఉద్యోగము. అభ్యస్తభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఆంగ్లము మొ.

రచనలు : (1) హరిశ్చంద్రీయము (2) ఏకాదశీమాహాత్మ్యము (3) అజ్ఞాతవాసము (4) కలావతి (5) పార్వతీపరిణయము (6) వాసవకన్యాభ్యుదయము (7) అపవాదసారంగధరము (8) విజయరాఘవము (9) శ్రీ గిరీశ శతకము. మొ.

తాయారమ్మ మాణిక్యం - వేదవల్లి : "ఉభయ భాషా ప్రవీణ" జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. తండ్రి : చదలవాడ గోపీనాథం. ఆధ్యాత్మిక, వేదాంత, జ్యోతిషములు వీరి అభిమాన విద్యలు. ఆంధ్రయువతీ కళాశాలలో అధ్యాపకురాలు.

రచనలు : (1) చైతన్యామృతము (2) రామశతకము (3) ఆంధ్రీకృత బాలరామాయణము (4) అహల్య. మొ.

తిమ్మారెడ్డి - పాటేలు (బి. ఏ.) : జననము : 1937 సం.రము. జన్మస్థానము : అంకంపల్లె. అనంతపురంజిల్లా. వేదాంత వాఙ్మయముపై పెక్కు-వ్యాసములు, పద్యములు వ్రాయువారు.

రచనలు : (1) ప్రసూనమాలిక (2) ప్రేమదర్శనము (3) మదిరావతి (4) మాయూరు (5) తపతీసంవరణము (6) కిశోరగాథా సప్తశతి (7) మాస్వామి (8) గీతాదర్శనము (పద్యకావ్యము) నాటకములు : (9) రత్నావళి (అనువాదము) (10) కలబరిగి పతనము (11) ఆశ్రమత్యాగము (గేయనాటిక) మొ.

తిరునారాయణస్వామిశర్మ - నంబూరి (బి. ఏ.) : జననము : ప్రమోదూత సం. రము. జన్మస్థానము : మేలోకోట- మైసూరు సంస్థానములోనిది. తల్లి : లక్ష్మీదేవమ్మ. తండ్రి : బలరామప్రధాని.

రచనలు : (1) రుక్మాంగద (నాటకము) (2) ప్రణయమహిమ (నవల) (3) దుర్గావతి (నాటకము) మొ.

తిరుపతి వేంకటకవులు : "శతావధానులు" తిరుపతిశాస్త్రి-దివాకర్ల : "శతావధాని" జననము : 1871 సం. నిర్యాణము : 1919 సం. జన్మస్థానము : ఎండగండి-కృష్ణాజిల్లా. వెలనాటివైదికబ్రాహ్మణులు. తల్లి : శేషమ్మ. తండ్రి : వేంకటావధాని. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారును వీరును జంటకవులై యావదాంధ్రదేశమున వందల కొలఁది అష్టావధాన శతావధానములు చేసిరి.

రచనలు : (1) ముద్రారాక్షసము (2) మృచ్ఛకటికము (3) బాల రామాయణము (4) ప్రభావతీ ప్రద్యుమ్నము (5) పాండవ ప్రవాసము (6) పాండవ విజయము (7) పాండవరాజసూయము (8) పాండవాశ్వమేధము (9) పాండవ జననము (10) పాండవోద్యోగము (నాటకములు) (11) బుద్ధచరిత్రము (12) లక్షణా పరిణయము (13) దేవీభాగవతము (14) ఏలామాహాత్మ్యము (15) శ్రీనివాస విలాసము (16) పూర్వహరిశ్చంద్రము (17) శివలీలలు (18) నానారాజసందర్శనము (19) పతివ్రత (20) సుశీల (21) శ్రవణానందము (పద్యకృతులు) (22) విక్రమాంకదేవచరిత్రము (23) హర్షచరిత్రము (24) చంద్రప్రభాచరిత్ర (25) గుంటూరుసీమ (26) పశ్చాంపుశ్చాం (27) పశ్యశబ్ద విచారము (28) శనిగ్రహము (29) గీరతము (30) శృంఖలాతృణీకరణము (31) శతావధానసారము మొ. నవి పెక్కులు కలవు.

తిరుమలాచారి - దూపాటి : జననము : క్రీ.శ. 1860 సం.ర ప్రాంతము. తండ్రి : కొండమార్యుఁడు. తల్లి : రంగమాంబ. గురువు : సింగరార్యుఁడు.

రచనలు : (1) ముకుందశతకము (2) రావిపాటి రామశతకము (షట్కాండలరామకథాభరితము).

తిరువేంగళాచార్యులు - వేదాల : జననము : క్రీ.శ. 1896 సం.రము. జన్మస్థానము : పెద్దవరము. తల్లి : రంగనాయకమ్మ. తండ్రి : నరసింహాచార్యులు. హైదరాబాదు సంస్కృత కళాశాలోపన్యాసకులు. సంస్కృత పండితులు.

రచనలు : (1) అపూర్వార్థభాష్యము (2) ఆంధ్రకావ్యాలంకార సూత్రవృత్తి. (3) ఆంధ్రధ్వన్యాలోకము (4) చండీవిలాస ఖండనము (5) శ్రీభాష్యవరివస్య (6) వైద్యోపాధ్యాయిక (7) చూడని నిజము (8) రామకృష్ణగోష్ఠి (9) తెలుఁగుల తీరు (10) గోపికావల్లభశతకము (11) చతుర్మతతత్త్వము (12) తెలుఁగుపలుకు మొలక మొ.

తులసమ్మ - జూలూరి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. ఈమెకు పుష్పలీలావతి అను నామాంతరము గలదు. గురువు : శ్రీ వీరేశలింగంపంతులుగారు.

రచనలు : (1) పద్మావతీవిజయము (2) సుమతిచరిత్ర (హిందూసుందరి యను పత్రికలో ప్రచురితములు) (3) రాణీభవాని (4) భారతేతిహాసములు (5) ధర్మవిజయము (6) గులేబకావళి (7) ఉపనిషద్ స్త్రీలు (8) గృహలక్ష్మి అను పత్రికయందు యింకను ఈమె రచనలు కనబడుచున్నవి.

తేవప్పెరుమాళ్లయ్య - తంజనగరము : జననము క్రీ.శ. 1872 సం. నిర్యాణము : 1921 సం.రము. నివాసము : చెన్నపట్టణము. తండ్రి : రంగమన్నారు. తల్లి : శ్రీరంగమ్మ. వీరు సూర్యరాయాంధ్ర నిఘంటు సంకలనకర్తలుగా పనిచేసిరి. ఆంధ్ర ఆంగ్ల సంస్కృత భాషలలో సుప్రసిద్ధ పండితులు.

రచనలు : (1) భగవద్గీతవ్యాఖ్య (2) నన్నెచోడుఁడు (జీవితచరిత్ర) (3) వచన భాగవతము (4) వచనభారతము (5) వచన రామాయణము (6) సర్వదర్శన సంగ్రహము (7) కర్ణచరిత్రము (8) మను వసుచరిత్రముల వ్యాఖ్యలు మొ.

త్యాగరాజు - మొదలి : జననము : 1830-1865 సం.ల మధ్యకాలము. ద్రవిడకులజుఁడు. తండ్రి : నారాయణ మొదలారి.
రచనలు : (1) సుబ్రహ్మణ్య విజయము (2) ఛందోదర్పణము. మొ.

త్రిమూర్తి కవి - కట్టా : జననము : క్రీ.శ. 1920 సం.ర ప్రాంతము. జన్మస్థలము : నరసన్నపేట.
రచనలు : (1) లింగసన్నాల (2) శివశ్రీ భజనమాల (3) భీమ శతకము.

దయానంద సరస్వతి : "మహర్షి" జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము.
రచనలు : (1) ఋగ్వేదభాష్యము (2) పురుషసూక్తవ్యాఖ్య (3) వాజసనేయ ఈశోపనిషత్తు (4) వర్ణోచ్చారణశిక్ష వేదాంగం (5) సంస్కృతీ వాక్య ప్రబోధము (6) సత్యధర్మ విచారణ (7) సంస్కారవిధి.

దక్షిణామూర్తి - ఇసుకపల్లి : జననము : క్రీ. శ. ఇరువదియవ శతాబ్దముగా అంచనా. హైదరాబాదు - హిమాయత్ నగర్ పత్రికలకు కథానికలు వ్రాయువారు.
రచన : చెరగని అక్షరాలు.

దక్షిణామూర్తి - పోరంకి : జననము : క్రీ. శ. 24 డిసెంబరు 1935 సం.రము. నివాసము : చిక్కడపల్లి - హైద్రాబాదు.
రచనలు : (1) మంచోడు నావోడు (2) నివేదన (ఇవి నవలలు) (3) మనిషి మమత (నాటకము) (4) పునరపి జననం (కథానికలు).

దామోదరశాస్త్రి - చిట్టూ (యమ్. ఏ.) : జననము : క్రీ. శ. జనవరి 6 1928 సం.రము. గుంటూరు వాసి. గుంటూరు మిషన్ మల్టీపర్పస్ స్కూలు ఉపాధ్యాయులు.

రచనలు : (1) గీతాంజలి (అనువాదము) (2) రఘువంశము (అనువాదము – ఒక శతకము) (3) విమర్శనా వ్యాసము (4) కథానికలు (5) పెక్కు నాటికలు.

దావీదు – మల్లెల : జననము : క్రీ.శ. 6 ఆగష్టు 1890 సం. రము. క్రైస్తవులు. తల్లి : రెక్క-మ్మ. తండ్రి : రెవరెండు ఈసాకు. బాపట్లలోగల మిషన్ ట్రైనింగు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేయుచున్నవారు.

రచనలు : (1) సుహితశతకము (2) సమూయేలుచరితము (3) శ్రీ యేసునామ విజయము (4) మనశ్శతకము (5) యోనా కథావళి (6) డిల్లాన మంజరి మొ. గలవు.

దావూద్ – షేక్ : "విద్వాన్" జన్మస్థానము : చివ్వేలి గ్రామము, కడపజిల్లా. గ్రాంథికవాది. హిందీ పండితులు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుంగు ఉపన్యాసకులు.

రచనలు : (1) దాసీపన్నా (2) సంస్కార ప్రణయము (3) సూఫీ సూక్తులు (4) క్రీడా మర్దీస్వరము (5) సాయీ శతకము (6) సాయి చరిత్ర (7) అశ్రుమాల (8) చంద్రవదన (9) ఆదర్శము (10) దివ్యచరిత్ర (11) అభినవ తిక్క-నయొక్క కవితా సమీక్ష.

దాశరథి : (బి. ఏ.) (కృష్ణమాచార్యులు – దాశరథి) : జననము : క్రీ. శ. 10 జనవరి 1927. తెలంగాణా రచయితల సంఘసంస్థాపకులు, అధ్యక్షులు. జన్మస్థానము : గార్ల.

రచనలు : (1) అగ్నిధార (2) రుద్రవీణ (3) పునర్నవం (4) అమృతాభిషేకం (5) మహోధ్రోదయం (6) మహాబోధి (7) నవమంజరి (8) గాలిబ్ గీతాలు మొ.

దివాకర కవి – చిల్లకూర :

రచన : భరతసార సంగ్రహము (అభినయ శాస్త్రము).

దీక్షితులు – చింతా : జననము : క్రీ. శ. 1891 సం.రము. జన్మస్థలము: దంగేరు గ్రామము – రామచంద్రపురం తాలూకా, తూ.గో. జిల్లా. సుప్రసిద్ధ కథారచయితలు. చిన్నపిల్లల మనస్తత్త్వమును చిత్రీకరించుటలో సాటిలేని మేటి.

రచనలు : (1) శబరి (2) లీలాసుందరి (3) బంగారుపిలక (4) సూరి, సీతి, వెంకి (5) రేణుక (6) శర్మిష్ఠ (7) వరూధిని (నాటకము) (8) వకీలురావు (9) హాస్యకథలు (10) దీక్షితుల కథలు (11) ఏకాదశి (12) శంపాలత (13) లక్కపిడతలు (గేయములు) మొ.

దుర్గయ్య – పల్లా (యమ్. ఏ., పిహెచ్. డి.) : జననము : క్రీ. శ. 1916. జన్మస్థలము : మడికొండ–వరంగల్లు జిల్లా. ఆంధ్ర శాఖా రీడరు, నైజాము కళాశాలలో బోధకులు.

రచనలు : (1) పాలవెల్లి (2) గంగిరెద్దు (3) ప్రణయ పరీక్ష (4) మనుచరిత్ర (ప్రబంధవాఙ్మయవిమర్శ) (5) అకారసంఖ్యాక్రమబద్ధమైన ఆంధ్రనిఘంటువు.

దుర్గాచలం – యస్. డి. : జననము : క్రీ.శ. 13 జూలై 1919 సం.రం. నివాసము : హైద్రాబాదు. రేడియో కేంద్రమునకు నాటికలు, వ్యాసములు వ్రాసి పంపెడివారు.

రచన : పరివర్తన (రంగస్థల ప్రదర్శనయోగ్యమైన నాటకము).

దుర్గా మల్లికార్జునరావు – కోగంటి : జననము : క్రీ. శ. 29 మార్చి 1904. తెలుఁగు పండితులు. అభ్యుదయ రచయితలు. నివాసము: పామఱ్ఱు – గుడివాడ తాలూకా, కృష్ణాజిల్లా.

రచనలు : (1) పుష్పమాల (2) మిత్రశతకము (3) నీతి కథావళి (4) పుష్పవల్లి (5) రత్నమాల (6) ఆధునికకవుల చరిత్ర మొ.

దేవీప్రసాద్ – మాచిరాజు : జననము : 20 వ శతాబ్దము. జన్మస్థానము : సంతరావూరు – బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా. హాస్యరచనలో సిద్ధహస్తులు.

రచనలు : (1) భక్తేశ్వరి (2) కాగితాల పొదుపు (3) తాత విరహము (4) రాజకీయబాధితుఁడు (5) పండుగ బహు మతులు మొ.

దేవులపల్లి సోదరకవులు : చూడు. సుబ్బరాయశాస్త్రి దేవులపల్లి, చూడు. వేంకటకృష్ణశాస్త్రి – దేవులపల్లి.

దేశికాచారి, కె. వి. (యమ్. ఏ. బి. ఇడి.) : జననం : క్రీ. శ. 1900 సం. ప్రాంతము. నివాసము : ఎలమంచిలి – విశాఖజిల్లా. బోర్డుహైస్కూల్ టీచర్. సుపరిచితభాషలు ఆంధ్రాంగ హిందీ గీర్వాణములు.

రచనలు : (1) భారతరాజ్యాంగ ప్రణాళిక (ఆంగ మునుండి ఆంధ్రీకరణము.) (2) ఆంధ్రవ్యాసరచన మొ.

దొడ్డయాచార్యులు – ముద్దుంబ : "ఉభయభాషావిశారద" జననము : క్రోధన సం. శ్రావణ బ. త్రయోదశి. నివాసము : తాళ్ళరేవు – కేశవపుర అగ్రహారము. తల్లి : వేంకటమ్మ. తండ్రి : నరసింహాచార్యులు.

రచనలు : (1) ముకుంద శతకము (2) చాటువులు (3) పాఠ్యగ్రంథములు మొ.

దొరస్వామి శర్మ – రావూరి, (యమ్. ఏ. బి. ఓ. యల్): జననం: క్రీ. శ. 27 సెప్టెంబరు 1919 సం. రము. జన్మస్థలం : పోలింగర్ – ఉత్తర ఆర్కాటుజిల్లా. హిందూహైస్కూలు తెలుఁగు పండితుఁడు. ట్రిప్లికేన్, మద్రాసు – 5. ఆంధ్రాంగ్ల గీర్వాణభాషలు పరిచితములు.

రచనలు : (1) ఘటికాచలమాహాత్మ్యము (2) ఘటికాచల నరసింహ శతకము (3) ఆంధ్రలక్షణ సంగ్రహము (4) మిత్రవాణి భూషణము (5) గోపాలనక్షత్రమాలిక (6) తెలుఁగు భాషలో ఛందోరీతులు మొ.

ధర్మారావు – కొల్లూరి (బి. ఏ) : జననము : 17 ఫిబ్రవరి 1905 సం.రము. జన్మస్థానం : కిండాంఅగ్రహారము – విజయనగరము తాలూకా, విశాఖజిల్లా. వివర్శకుఁడు.

రచనలు : (1) చాకిరేవు (2) విశ్వరూపము (3) ప్రకీర్ణవ్యాస ఖండకావ్య కథానికాదులు.

ధర్మారావు – తాపీ (బి. ఏ.): "ఆంధ్రవిశారద" జ న న ము : 19 సెప్టెంబరు 1888 సం.రము. నివాసము : బరంపురం – గంజాంజిల్లా. మదరాసు సాహితీసమితికి మొదటి అధ్యక్షులు. సుప్రసిద్ధ రచయితలు. పరిశోధకులు. ఆంధ్రరాష్ట్రాభ్యుదయ రచయితల ప్రథమ మహాసభకు అధ్యక్షులు. జనవాణి, కాగడా పత్రికల సంపాదకులు. సినీమాకథల రచయితలు. వేగుచుక్క– గ్రంథమాలా స్థాపకులు.

రచనలు : (1) రాగిడబ్బా (2) భిక్షాపాత్రము (3) ఆంధ్రతేజము (4) ఉషఃకాలము (5) కొవ్వురాళ్లు (6) విలాసార్జునీయము (7) తప్తాశ్రుకణము (8) అవన్నీ నీకళ్లేనా? (9) కొత్తపాళీ (10) ఓనమాలు (11) అడగజాలనినాడు (12) దేవాలయాలమీఁద బూతుబొమ్మ లెందుకు? (13) పెళ్ళి – దాని పుట్టు పూర్వోత్తరాలు (14) ఇనుపకచ్చడాలు (15) పారిజాతాపహరణ భావ ప్రకాశిక (16) విజయ విలాస వ్యాఖ్యానము (17) పాతపాళీ (18) అనాకెర్నినా (టాల్‌స్టాయి నవలకు అనువాదము) (19) సాహిత్య మొరమొరాలు మొ.

నమశ్శివాయ – గూడూరి : జననము : 5 మే 1917 సం.రము. జన్మస్థలము : వడ్లమన్నాడు గ్రామము– బందరు తాలూకా కృష్ణాజిల్లా. తల్లి : బాపమ్మ. తండ్రి : మల్లయ్య. సాహిత్యాభిమాని. రేడియోప్రాసంగికులు. శైవులు.

రచనలు : చారిత్రక వ్యాసములు, కథలు మొ.

నరసకవి – డబ్బీరు : నివాసము : విశాఖపట్టణము. సృష్టికరణకులము.

రచన : కలువాయి శతకము (కృష్ణుని సంబోధించునట్టి శృంగార శతకము).

నరసకవి – వంగూరి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. తండ్రి : అచ్చన్న. నారసింహాభిధానుఁడు.

రచన : ప్రసన్న రాఘవశతకము (200 పద్యముల రామాయణకథ)

నరసరాజు – డి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము.

రచనలు : (1) ఇల్లు అమ్మఁబడును (2) వాపసు (నాటకము) మొ.

నరసింగకవి – వెల్లాల : క్రీ. శ. 1830 సం. ప్రాంతము.

రచన : ఆంధ్రీకృత సుభాషిత త్రిశతి (వెల్లూరి – వేంకటాచల రమణా యను మకుటముతోఁగూడిన కందపద్యములు).

నరసింగరావు – కె. ఆర్. : జననము: 26 మార్చి 1900 సం.రము. నివాసము : కృష్ణనగర్ – విశాఖపట్టణము. పత్రికలకు ఆంగ్లములో వ్యాసములు పంపుదురు. సుపరిచిత భాషలు: తెనుఁగు, ఆంగ్లము, హిందీ మొ.

రచనలు : (1) రాధామోహన్ (నవల) (2) రాఘవశతకము మొ.

నరసింహం – అంతటి (యం. ఏ.) : "హిందీ సాహిత్య విశారద" జననము: 1925 సం.రం. జన్మస్థలము: వెంకటరాజుపల్లె–కడపజిల్లా. రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులు. అస్పృశ్యతా నివారణ, వర్ణాంతరవివాహములు, స్త్రీవిద్య వీరి అభిమాన విషయములు. సుపరిచితభాషలు : ఆంధ్రము, సంస్కృతము, ఆంగ్లము, హిందీ.

రచనలు : (1) ఆదర్శం (2) భావం (3) స్వాగతం (4) ప్రేమభిక్ష (5) శోభాదేవి – నాటకములు : (6) పరిష్కారం (7) భావన విజయం (8) సామరస్యం (9) మానవత్వం (10) సహజీవనం (11) కోట వీరన్న సాహసం (12) మంత్రాల రామన్న మొండి

తనం (13) శంపాలత (14) సంసారం (15) కవిగారి బాల్యం (16) బాలల సాహస గాథలు.

నరసింహం – కొండూరి : "ఉగ్రశ్రీ" జననం : క్రీ. శ. 8 జూన్ 1918 సం.రం. జన్మస్థానం: చెరుకువాడ – (వయా) ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతం, హిందీ.

రచనలు : (1) అరుణ కిరణాలు (2) ఉల్లా – సీదా (3) జైహింద్ (4) తానాజీ (5) కర్మవీరులు మొ.

నరసింహం– జె. ఎమ్. యల్ : జననము : 13 మార్చి 1920 సం.రం. నెల్లూరు వాస్తవ్యులు.

రచనలు : తిరుగుబాటు (2) సమస్య (నాటకములు) మొ.

నరసింహం – అయ్యల సోమయాజులు: జననము: 8 జూన్ 1913 సం. కలువరాయి గ్రామము – బొబ్బిలి తాలూకా, శ్రీకాకుళం జిల్లా. ఆంధ్ర గీర్వాణ భాషలయందు పండితులు. వెదపూడి సాహిత్య పాఠశాలలో అలంకారశాస్త్రాధ్యాపకులు. విజయనగర కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేసినవారు.

రచనలు : (1) సాహిత్యకౌముది (2) వ్యవహార వేదిక (3) వార సత్వము (4) సాహిత్య విమర్శలు మొ.

నరసింహం – కూచి : జననము: 1866 సం. నిర్యాణము: 1940 సం. జన్మస్థానము : కుంచెనపల్లి–కృష్ణాజిల్లా. నివాసము : పిఠాపురము. తల్లి : పుల్లమాంబ. తండ్రి : వెంకనార్యుడు.

రచనలు : (1) రూపలత (2) వనవాసి (3) గారాంగ చరిత్ర (4) తెలుఁగుక్లాన్ తమాషా (5) గ్రాంథికభాష – గ్రామ్యభాష (6) ఆగ్నేయాశుకములు (7) ఆత్మనివేదనము (8) ఆదర్శ సుఖజీవనము (9) రామకృష్ణ పరమహంస చరిత్ర (10) భ్రమ ప్రమాద ప్రహసనము (11) వివేకానందస్వామి పౌరాణికోప న్యాస చతుష్కము మొ.

నరసింహం – మన్నవ : జననము : యువ సం.ర మాఘ బహుళ సప్తమి. నివాసస్థలము : మన్నవ – గుంటూరుమండలము. తల్లి : పున్నమ్మ. తండ్రి : బుచ్చిరాజు.

రచనలు : (1) పఠనీయము (2) సత్యనిరూపణము (3) కవి జనోల్లాసము మొ.

నరసింహం – విశ్వనాథ : (బి. ఏ., బి. ఓ. యల్. బి. ఇడి.) జననం : క్రీ. శ. 1900 సం. ప్రాంతము. పెక్కు – కళాశాలలయందు ఆంధ్రపండితులుగా పనిచేసినవారు. విద్వత్కవులు. చారిత్రక పరిశోధకులు.

రచనలు : (1) సుగుణమణి (2) జన్మభూమి.

నరసింహకవి – కొండముది: "అష్టావధాని" జననము : కాశ్యపస గోత్ర సం.ర మాఘ బ. చతుర్దశి. నివాసము : అప్పికట్ల – గుంటూరు జిల్లా. ఆర్వేలనియోగి బ్రాహ్మణులు. తల్లి : శాయమ్మ. తండ్రి : అక్కయ్య. ఆశుకవులలో పేరెక్కినవారు.

రచనలు : (1) వేంకటేశ్వర శతకము (2) వత్సలనీతి శతకము (3) జగదీశ్వర శతకము (4) దుర్జనభంజని శతకము (5) పాంచాలీ పరిణయము (నాటకము) (6) సైంధవ పరాభవము (నాటకము) (7) భోజ చరిత్రము (8) ఆత్మారామ చరిత్రము (9) కవిచర్య ప్రహసనము మొ.

నరసింహకవి – గండూరు : జననం : క్రీ. శ. 1800 సం. ప్రాంతము. నివాసము : కర్నూలు.

రచన : భాషీయ దండకము (హాస్యము, అపహాస్యము, అశ్లీలములు కలవు).

నరసింహమూర్తి – ఆర్. డి. యల్. : జననము : క్రీ. శ. 1926 సం.రము. నివాసము : మచిలీపట్టణము (గొడుగుపేట). పత్రికలకు కథలు, వ్యాసములు, నాటికలు పంపుచుందురు.

రచనలు : పరిష్కారము మొ.

నరసింహమూర్తి – ఇట్టీంకి : జననం : క్రీ. శ. 9 నవంబరు 1900 సం.రము. జన్మస్థానము : తోలేరు – ప. గో. జిల్లా.
రచనలు : (1) శ్రీమదాంధ్ర భాగవతము (5 సంపుటములు) (2) వేమగీతం మొ.

నరసింహమూర్తి – చీరాల : జననం : క్రీ. శ. 1 జూలై 1922 సం. జన్మస్థానము : గుండుగొలను.
రచనలు : (1) రామగీత (2) రామనామము (3) ఆంధ్రుల చరిత్ర మొ.

నరసింహదాసు – పరశురామ : తల్లి : సుబ్బమ్మ. తండ్రి : కోటీశ్వరుడు. గురువు : కంభాలూరి అప్పయ్య.
రచన : భద్రాద్రి రామశతకము (వేదాంత విషయపూరితము).

నరసింహశర్మ – అంబటిపూడి : "న్యాయ విద్యాప్రవీణ, ఉభయ భాషాప్రవీణ" జననము : క్రీ. శ. 1910 సం.రం. జన్మస్థానము : ఏదుబాడు అగ్రహారము – బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా. వెలనాటి బ్రాహ్మణులు. పుష్పగిరిసంస్థానాస్థాన విద్వాంసులు.
రచనలు : (1) సాకేతము (2) గిరికుమారి (3) కల్యాణరాఘవము (4) దీనమందారము (5) వనవాసి మొ.

నరసింహశాస్త్రి – కౌతా: "విద్వాన్, వ్యాకరణ విద్యాప్రవీణ" జననం: 1 జూలై 1914 సం. ఆంధ్రగీర్వాణములందును, తర్క–మునందును ప్రజ్ఞకలవారు.
రచనలు : (1) ఆంధ్ర నైషధము (గద్యకావ్యము) మొ.

నరసింహశాస్త్రి – కేశవ పంతులి : జననము : 1919 సం. విలాసము : అఖిలభారత రేడియోకేంద్రము – విజయవాడ. ఆధునికోదయ రచయిత, పండితకవి. అభ్యసనములు : ఇంగ్లీషు, ఉర్దూ, ఆంధ్ర గీర్వాణభాషలు.

రచనలు : (1) ప్రబంధపత్రాలు – వాని విమర్శన (2) త్యాగ ధనులు (కథలు) (3) రత్నలక్ష్మి శతకము (4) భారతోప న్యాసములు (5) బాలవీరులు మొ.

నరసింహశాస్త్రి – దేవులపల్లి :

రచన : అచ్చాంధ్ర నిర్దగ్ధనిరోమ్య సారంగధర చరిత్రము.

నరసింహశాస్త్రి – నోరి (బి. ఏ. బి. యల్.) "కవిసామ్రాట్" జననము : 1900 సం.రము. జన్మసానము : గుంటూరు. ప్రస్తుత నివాసము : రేపల్లె. తల్లి : మహాలక్ష్మమ్మ. తండ్రి : హనుమ చ్ఛాస్త్రి. చెన్నపురి తొండమండలము హైస్కూళ్లు పండితులు. జ్యోతిష, వేదాంత, వ్యాకరణములందు దిట్ట. న్యాయవాది. వ్యావహారిక భాషావాదులు.

రచనలు : (1) గీతమాలిక (2) భాగవతావతరణము (3) సోమ నాథ విజయము (నాటకము) (4) వరాగమనము (5) ఆత్మ మృతి (6) తేనెతెట్టి (7) పతంగయాత్ర (8) స్వయంవరము (9) షణ్ణవతి (10) నారాయణభట్టు (11) రుద్రమదేవి (రెండు నవలలు) (12) మల్లారెడ్డి (13) వాఘీరా (14) కర్పూర ద్వీపయాత్ర మొ.

నరసింహశాస్త్రి – మద్దూరి : "యజ్ఞశ్రీ" జననము : క్రీ. శ. 25 అక్టోబరు 1932 సం.ము. జన్మసానము : జుజ్జూరు – కృష్ణా జిల్లా. నివాసము : కొల్లూరు – గుంటూరు జిల్లా.

రచన : ఈ పూవులు వాడవు.

నరసింహశాస్త్రి – మల్లాది : జననం : క్రీ. శ. 15 ఏప్రిల్ 1924 సం. జన్మస్థలం : మచిలీపట్నం. నివాసము : హైదరాబాదు.

రచనలు : (1) మీకు తెలుసా ? (2) పరమాణువు (3) శాస్త్రజ్ఞ డవు కావా ? (4) చక్రార్థాయం. (అనువాదములు) (5) మహామాయ మొ.

నరసింహశాస్త్రి – మొక్కపాటి : జననము : 9 అక్టోబరు 1892 సం. నివాసము : గంజాడేడు గ్రామము – కాకినాడ తాలూకా, తూర్పు గోదావరి జిల్లా. హాస్యరసపూరితరచనము చేయువారు. కథలు, నాటికలు, వ్యాసములు రచించుటలో దిట్ట.

రచనలు : (1) బారిష్టరు పార్వతీశం (2) మొక్కబడి (3) ఏకోదరులు (4) కన్నవి – విన్నవి (హాస్యకథానికల సంపుటి) మొ.

నరసింహశాస్త్రి – సి. : "అమరేంద్ర" జననం : క్రీ. శ. 24 జూలై 1924 సం.రం. పుట్టుక చోటు : చిరివాడ. నివాసము : గుంటూరు. హిందూకాలేజి ఉపన్యాసకులు. అభ్యస్తభాషలు – తెనుగు, హిందీ, బెంగాలి, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) కలకాదుసుమా (2) సమర్పణ (5 సంపుటాలు) (3) ఆశాజ్యోతి (4) కాంచనమాల (5) మూక్‌బెత్ (6) చక్రవర్తి (రేడియో నాటిక) మొ.

నరసింహస్వామి - యస్. (యం. ఏ.) : జననము : 24 డిసెంబరు 1932 సం.రము. నివాసము : పాములపఱు – భీమవరం తాలూకా, పశ్చిమగోదావరి జిల్లా.

రచనలు : (1) ఋతుసంహారము (పద్యకావ్యము) (2) రామకోకిలము (3) పాంథగీత (4) భ్రమరగీత (5) ఋతుసంహారం (6) ఆశ్చర్యచూడామణి మొ.

నరసింహాచార్య – ముండుంది : జననం : క్రీ. శ. 28 ఆగష్టు 1918 సం.రము. జన్మస్థానం : కాకినాడ. నివాసం : మద్రాసు – 17. అభ్యస్తభాషలు : తెనుగు, హిందీ, ఇంగ్లీషు.

రచనలు : (1) పొరుగింటిపిల్ల (2) దయ్యాల లంక (నవల) (3) మోబీడిల్ (ఇంగ్లీషునుండి అనువాదము) (4) స్కార్లెట్ లెటర్ మొ.

నరసింహాచార్యులు – బహుజనపల్లి : జననము : 22 జూన్ 1922 సం. మదరాసు వాస్తవ్యులు. సాహిత్య విమర్శకులు. తమిళమునుండి తెలుఁగులోనికి కొన్ని గ్రంథములు అనువదించిరి.

రచనలు : (1) తరంగాలు (పద్యము) (2) కుమ్మరిమొల్ల (నాటకము) (3) కవిగారింట్లో కల్లోలము మొ.

నరసింహారావు – ఎ. యల్ : జననము : క్రీ.శ. 12 ఫిబ్రవరి 1912 సం.రము. పండితకవి.

రచనలు : (1) ఇందుమతీ వివాహము (2) పాండవరాజసూయము (నాటకము) (4) చిత్తబోధశతకము మొ.

నరసింహారావు – కాకాని (యమ్. ఏ.) : "కవికోకిల, శేఖర, కేసరి" జననము : 24 డిసెంబరు 1903 స.రము. గురువు : పింగళి లక్ష్మీకాంతం. జన్మస్థానము : శేరీదింటకర్లుగ్రామము – గుడివాడ తాలూకా. బందరు సారస్వతమండలికి అధ్యక్షులు. గుడివాడ ఆంధ్రసారస్వత మండలి కార్యదర్శి. ఆంధ్రనలంద ఆస్థానకవి. సరస్వతీ సామ్రాజ్యాచార్యులు గుడివాడ. సరళము, మధురము అయిన కవనము చెప్పఁగలరు.

రచనలు : (1) శ్రీహరిబాల ప్రబోధము (2) కవితోన్మాదము (3) భక్తసంరక్షణ. తిరుపతివేంకటేశ్వర సరస్వతీసామ్రాజ్యము మొ.

నరసింహారావు – కొండూరి : జననము : 26 డిసెంబరు 1912 సం. రము. ప్రభుత్వ ప్రచురణశాఖా సహాయాధికారి. ప్రసిద్ధాంగ్ల పత్రికల సంపాదకులు.

రచన : యౌవనజ్వాల.

నరసింహారావు – నరహరి – యస్. యస్. రావు : జననం : క్రీ. శ. 13 జనవరి 1916 సం.రం జన్మస్థానము, నివాసము : ములూరు : గుంటూరుజిల్లా. ఆంధ్రాంగ్లములు వీరి పరిచితభాషలు.

రచనలు : (1) అమెరికన్ కథలు (2) టాగూరు కథలు (3) స్వేచ్ఛాయుత ప్రజాస్వామికము.

నరసింహారావు - మునిమాణిక్యం : జననము : 1898 సం. రము. గుంటూరుజిల్లా వాస్తవ్యులు. హాస్య కథానికా రచయితలు. అభ్యుదయ రచయితలసంఘ సభ్యులు. బందరు హిందూకళాశాలాంధ్రాధ్యాపకత.

రచనలు : (1) కాంతం కథలు (2) నేను మాకాంతం (3) కాంతం (4) కాంతం కాపురం (5) కాంతం కైపియత్ (6) కాంతం వృద్ధాప్యం (7) కాంతమ్మగారి సీతయ్య (8) దాంపత్యజీవితం (9) దీక్షితులు (10) తగూ నెంబరు త్రి (11) దీక్షితులు (12) హాస్యకథలు (13) మేరీకహాని (14) రుక్కు-తల్లి (15) తిరుమాళి (16) ఉపాధ్యాయుఁడు (17) రాధబాబు (18) వినోద వ్యాసములు (19) శరద్రాత్రులు (20) తల్లిప్రేమ (21) తెలుఁగు హాస్యం (22) వక్రరేఖ (23) అన్నయమంత్రి (24) ఇల్లు - ఇల్లాలు (25) వితండవాదాలు (26) గాలిపిల్లలు (27) మాట నేర్పరితనం (28) గృహప్రవేశం (29) అల్లుళ్లు (30) ప్రణయ కలహం (31) జానకి - శర్మ మొ.

నరసింహారావు-స్థానం (బి ఏ. బి. ఇడి.) : "పద్మశ్రీ" జననము : 1902 సం.రము. అఖిలభారత రేడియో కేంద్రము-హైద్రాబాదు. గొప్ప నటకులు. స్త్రీపాత్ర ధారణము వీరి ప్రత్యేకత. ఢిల్లీలో సంగీత నాటక అకాడమీ సభ్యులు. జన్మస్థానం : బాపట్ల - గుంటూరుజిల్లా.

రచనలు : (1) మోహినీరుక్మాంగద(2)శ్రీకృష్ణదేవరాయలు మొ.

నరసింహారెడ్డి - వేదాంతం · జననము : క్రీ. శ. 1 మే 1911 సం. రము. జన్మస్థానము, నివాసము : తలమెర - పెనుకొండతాలూకా, అనంతపురంజిల్లా.

రచనలు : (1) శ్రీ సాయి స్మరణామృతము (2) ఉదయిని.

నళినీకుమార్ : జననము : 8 మే 1917 సం.రము. మధురకవిత్వ చెప్పఁగలవారు.

రచనలు : (1) ఉత్పల (పద్యకావ్యము) (2) పణవిపణి (గేయ కావ్యము) మొదలగునవి.

నళినీమోహనరావు – మహీధర : జననము: క్రీ.శ. 1933 సం.రము. నివాసము : ఢిల్లీ. సుపరిచితభాషలు : తెలుఁగు, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) వినోదము – విజ్ఞానము (2) ప్రపంచానికి ఆఖరు ఘడియలు (3) మఱో ప్రపంచం.

నాగగోపాలరావు – అద్దేపల్లి : జననము : 27 అక్టోబరు 1913 సం. నివాసము: ఏలూరు – పశ్చిమ గోదావరిజిల్లా. తెనుఁగు, ఇంగ్లీషు భాషలలో రచనలు చేయువారు.

రచనలు : (1) కాదంబరి (2) సమీక్ష (3) ఆరాధన మొ.

నాగదాసు – సందడి : జననము : క్రీ. శ. 19-వ శతాబ్దాంతము. గురువు : వేంకటరామమూర్తి. యోగవిద్యయందు గురువు వేంకయ.

రచనలు : (1) శ్రీపతి శతకము (2) శ్రీ లక్ష్మీనారాయణ శతకం.

నాగభూషణం – చందలూరు : "భూషణ్ బాబు" జననం : క్రీ. శ. 1925 సం.రము. నివాసము : పోతవరంగ్రామము – గుంటూరుజిల్లా.

రచనలు : (1) ధర్మదీక్ష (2) అశాంతి (3) మేలిముసుగు (4) ఉరిత్రాడు (5) ధన్యజీవి (6) స్వతంత్రభేరి మొ.

నాగభూషణం - పాతూరి :– జననము : ఆగష్టు 1907 సం. రము. నివాసము : పడమటలంక – విజయవాడ. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి. గ్రంథాలయ సర్వస్వసంపాదకులు. మడతాసురామ్మ గ్రంథాలయ కమిటీసభ్యులు.

నాగభూషణం – పుల్లేపు : జననము : 1891 సం. రము. కాపురము : ఏలూరు – కృష్ణాజిల్లా. ఆర్యేలనియోగులు. తల్లి : శేషమ్మ. తండ్రి: వెంకటసుబ్బారావు. అభ్యస్తభాషలు: తెలుఁగు, ఇంగ్లీషు, సంస్కృతము.

రచనలు : (1) దాసహోషక శతకము (2) నాగభూషణ శతకము (3) రసభావనాయికాసంప్రదాయము (4) సామాన్యసాంప్రదాయము (5) భక్తియోగరహస్యము (6) విప్రనారాయణచరిత్ర (7) అభినయచూడామణి (8) సీతాకల్యాణము (9) శ్రీయాగోపాఖ్యానము (10) బిల్వాణీయము (11) మార్కండేయ చరిత్ర (12) భరతవృత్తావళి (13) భరతరసకుసుమము (14) బల్లటక్కురురావు ఘార్సు (15) డంబాచారిఘార్సు మొ. పెక్కులుగలవు.

నాగభూషణరావు – కల్లూరి (యమ్. ఏ.) : జననము : 20 జనవరి 1930 సం. రము. సంగీత సాహిత్య పండితులు.

రచనలు : (1) తొలికోడి (2) వీడ్కోలు (3) ధ్రువుఁడు (4) రాజర్షి (5) అగ్నిప్రవేశము (6) స్వప్నసీమ (7) ఆకాంక్ష (8) నాకల (9) యామిని (10) హృదయవీణ మొ.

నాగయకవి – క్రోటమరాజు : జననము : క్రీ. శ. 1850 సం. ప్రాంతము. నివాసము : కృష్ణామండలము. ఆర్యేలనియోగి. తల్లి : శాయమ్మ. తండ్రి : భాస్కరుఁడు. సమకాలికులు : నడకుదుటి రామనకవి, త్యాగరాజ మొదలి మొ. అభ్యస్తభాషలు : తెలుఁగు. సంస్కృతము, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) ఆధ్యాత్మ రామాయణము (2) కాణాదము మొ.

నాగలింగశాస్త్రి – ముదిగొండ : "మహోపాధ్యాయ, యోగిశ్రీ" జననము : క్రీ. శ. 1900 సం. ప్రాంతము. ఆరాధ్యబ్రాహ్మణులు.

రచనలు : (1) శివపంచాక్షరీ మహామంత్రార్థము (2) నల ప్రవాసము (9 అంకముల నాటకము).

రచనలు : (1) అభాగ్యులు (2) తాతయ్యమాట (నాటిక) (3) పల్లెసీమ (బుఱ్ఱకథ).

నారాయణమూర్తి – భాగి : జననము : 1913 సం. రము. నివాసము : విజయవాడ – కృష్ణాజిల్లా. నాటకములు, గేయములు పత్రికలకు పంపెడువారు.

రచనలు : (1) పరీక్ష (2) చదువు (నాటకము) మొ.

నారాయణయ్య : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము కానోపును.

రచన : చిన్ననారాయణ శతకము (వేదాంతవిషయము తేట తెల్లముగా చెప్పినది) స్త్రీల కుపయుక్తము.

నారాయణరావు-కొలకుల (బి. ఏ., బి. యల్): "విద్వాన్, వ్యాకరణ విద్యాప్రవీణ" జననము : క్రీ. శ. 1 మార్చి 1914 సం.రము. నివాసము : అనంతపురము.

రచనలు : (1) మేఘసందేశము (2) ఋతుసంహారము (3) వేంకటేశ ప్రపత్తి (4) వేంకటేశమంగళాశాసనము (5) శ్రీరాముని చరిత్రము (6) కథావళి (7) శ్రీస్తుతి (8) ఆదిత్యహృదయము (9) లక్ష్మీనరసింహస్తోత్రము (10) భజగోవింద స్తోత్రము (11) కనకధారా స్తవము (12) కుమతిశతకము (13) బాలసుమతి శతకము (14) శ్రీ నారాయణ స్తోత్రము (15) ముకుందమాలా స్తవము (16) శ్రీరంగనాథ సుప్రభాతము (17) భాగవతకథలు.

నారాయణరావు-కాళోజీ : జననము : 9 సెప్టెంబరు 1914 సం.రము. నివాసము : హనుమకొండ – వరంగల్లుజిల్లా. సుపరిచితభాషలు : తెనుఁగు, హిందీ, మహారాష్ట్రము, ఉరుదు, ఆంగ్లము.

రచనలు : (1) నా గొడవ (2) కాళోజీకథలు (3) నా భారతదేశ యాత్ర మొ.

నారాయణరావు – కొక్కకూరి : "శతావధాని, సాహిత్యవిశారద" జననము : ప్రజోత్పత్తి సం. వైశాఖ శుద్ధాష్టమి శుక్రవారము.

నియోగిబ్రాహ్మణులు. తల్లి : పూర్ణమ్మ. తండ్రి : బంగారురాజు బిరుదములు : గ్రంథపఠనచతురాస్య, మహాకవి. మొ.

రచనలు : (1) చిత్రాభ్యుదయము (నాటకము) (2) చింతామణి (3) వరవిక్రయం (4) పద్మవ్యూహము (నాటకము). చిత్ర కావ్యములు : (5) బుద్ధిరాజులు (6) రాజసుందరి (7) పెద్దల నాటి ముద్దుకథలు. చారిత్రకగ్రంథములు:(8) ఫిల్లీసామ్రాజ్యము (9) జార్జి రాజసూయము విమర్శక గ్రంథములు: (10) రామాయణ రహస్యము (11) సుదండ విదండ వివాదము (12) ప్రకృతకల్యాణగీతము (13) ప్రహసనములు (14) మనోరంజనీ పత్రికాసంపాదకత్వము మొ.

నారాయణరావు – చిలుకూరి (యమ్. ఏ., పిహెచ్. డి.) : "మహా మహోపాధ్యాయ" జననము : 1890 సం. రము. జన్మస్థానము : ఆనందపురము – విశాఖజిల్లా. నివాసము : అనంతపురము. వ్యావహారిక భాషావాది, భాషాబాజ్మయచరిత్ర పరిశోధకుడు. ఆంధ్ర బెర్నార్డుషా బిరుదాంకితులు.

రచనలు : (1) అధర్వవేదము (2) భగవద్గీత (3) ఆపస్తంబ సూత్రములు (4) గౌతమ ధర్మసూత్రములు (5) త్రిపిటకములు (6) దమ్మపదము (7) అశోకుని ధర్మశాసనములు (8) గౌతమ బుద్ధుని జీవితము (9) బసవేశ్వర చరిత్రము (10) అద్వైత సిద్ధాంతము (11) శైవసిద్ధాంతము (12) జైనమతము (13) కురానుషరీఫ్ (14) బైబిలు (15) సిద్ధాంత కౌముది (16) విక్రమార్కవిజయము మొ. శాస్త్రగ్రంథములు: (17) తర్క సంగ్రహము (18) శిశుమనశ్శాస్త్రము (19) ప్రసవశాస్త్రము చారిత్రకములు: (20) రోమను, రష్యా, గ్రీసు, చీనా, జపాన్, బర్మా చరిత్రలు. జీవితచరిత్రములు: (26) గాంధీ, టాల్‌స్టాయ్ మొ. (28) ఆంధ్రభాషాచరిత్ర 2. భా (29) ఆంధ్రవాజ్మయ చరిత్ర (10 సంపుటములు) (30) నాటకములు : అంబ, అశ్వత్థామ, కాపువలపు, వాడే, తిమ్మరుసు, బొమ్మ పొత్తికలు,

మధురాంతకి, రుబాయత్, తుక్కాంబ, జపానుదేశకవిత. నిఘంటువులు : సంస్కృతాంధ్ర నిఘంటువు, నన్నయ భారత పదకోశము, తెనుఁగు సామెతలు, భాషాస్వయంబోధినులు, కవి జీవితములు మొ. 100 కి పైగా కలవు.

నారాయణరావు - దావులూరి : "మృదంగ విద్వాన్" జననము : క్రీ. శ. 1900 సం. ప్రాంతము. పండితులు. నిరంతరభాషాసేవకులు. రచనలు : దేవీభాగవతమునకు సంబంధించిన హరికథలు.

నారాయణరావు - నండూరి : జననము : 10 జూలై 1916 సం.రము. (నారాయణగుడా) హైదరాబాదు వాస్తవ్యులు. పత్రికలకు రాజకీయ చారిత్రక వ్యాసములు, కథలు పంపెడువారు.
రచనలు : (1) అలంపూర్ (2) దక్షిణవారణాసి మొ.

నారాయణరావు - నూకల : జననము : 13 ఆగష్టు 1935 సం.రము. జన్మభూమి : భీమవరం - ప. గో. జిల్లా. నివాసము : చిక్కడపల్లి-హైదరాబాదు.
రచనలు : (1) సంఘర్షణ (2) అయస్కాంతములు (నవల) (3) పరీక్ష (4) తెరవెనుక.

నారాయణరావు - రూపనగుడి : జననం : క్రీ. శ. 1 జూలై 1885 సం. రము. జన్మభూమి : బళ్ళారి. నివాసము : బొంబాయి - 64. అభ్యస్త భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, కన్నడము.
రచనలు : (1) పరిణయ కథామంజరి (2) విప్రనారాయణ (నాటకము) (3) గౌతమబుద్ధుఁడు (నాటకము) (4) ఆంధ్రవ్యాకరణ దర్పణము (5) కథామణి ప్రవాళ ముక్తావళి.

నారాయణరావు - వెల్చేరు : జననం : క్రీ. శ. 1 ఫిబ్రవరి 1932 సం. జన్మభూమి : అంబఖండి - శ్రీకాకుళంజిల్లా. నివాసం : ఏలూరు - ప. గో. జిల్లా.
రచనలు : (1) చిన్నపిల్లలకు ఎలక్ట్రిసిటీ (2) అణుయుగంలో ప్రపంచశాంతి (3) అమెరికా రాజకీయవ్యవస్థ మొ.

నారాయణరెడ్డి-సి. (యం.ఏ.) : జననము : 15 నవంబరు 1931 సం. రము. జన్మభూమి : హనుమాజీపేట - కరీంనగర్ జిల్లా, హైద్రాబాదు. నిజాంకాలేజి తెలుగుపండిత. పెక్కు ఆధునికాభ్యుదయ సంస్థలలో సభ్యులు. పెక్కుచోట్ల సన్మానములు పొందిన సాహిత్యవిద్వాంసులు.

రచనలు : (1) నాగార్జున సాగరం (2) కర్పూర వసంతరాయలు (3) విశ్వనాథరాయడు (4) నారాయణరెడ్డి గేయాలు (5) దివ్వెల మువ్వలు (6) అజంతాసుందరి (7) రామప్ప (8) నవ్వనిపువ్వు (9) వెన్నెలవాడ (10) ఋతుచిత్రం (11) స్వప్న భంగం (12) విశ్వగీతి (13) జలపాతం (14) రామప్ప మొ.

నారాయణ శాస్త్రి - కాలనాధభట్లు: జననము : 19 వ శతాబ్దము. నివాసము : ఆర్యవటము - కాకినాడ తాలూకా. వైదిక బ్రాహ్మణులు. తండ్రి : వేంకటశాస్త్రి. తాత : వేంకనార్యుడు.

రచనలు : (1) బాణాసుర విజయము (చంపువు) (2) హనుమద్విజయము (3) శ్రీ రామశతకము మొ.

నారాయణశాస్త్రి-ద్వివేది:"బాలసరస్వతి, ఉభయభాషాకవి" జననము : సర్వధారి సం. మాఘశుద్ధఏకాదశి. నివాసము : గోదావరిజిల్లా. ఆరామ ద్రావిడబ్రాహ్మణులు. తల్లి : నాగమ్మ. తండ్రి : వేంకట రామశాస్త్రి. శ్రీ రాజా చెలికాని లచ్చారావుగారి సంస్థానాస్థాన కవి. సంస్కృతరచనలు : (1) శృంగారరసాయనము (బాణము) (2) స్తోత్ర రత్నావళి (3) విక్రమోర్వశీయనాటకము. తెనుగు రచనలు : (4) రత్నావళి (ఆంధ్రీకృతనాటకము) (5) రుక్మిణీ కల్యాణము (అచ్చ తెనుగు) (6) కాళికాపురాణము (ఆంధ్రీకృతము) (7) హాస్యసుధానిధి (8) రసాభాసము (9) మురారి శతకము మొ.

నారాయణశాస్త్రి-చర్ల : జననము : 1881 సం. నిర్యాణము 1932 సం. నివాసము: కాకరపల్లు: తణుకు తాలూకా. తల్లి : వెంకమ్మ. తండ్రి: జనార్దనశాస్త్రి. ఆరామ ద్రావిడులు. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు : (1) వృషభశతకము (2) ఓంకారదీపము (3) భర్తృహరి నిర్వేదము (4) కావ్యాదర్శము (5) నీలకంఠ విజయ చంపువు (6) మహాభారతమీమాంస (7) నారాయణీయాంధ్ర వ్యాకరణము మొ.

నారాయణాచార్యులు – చిలకమర్తి : జననము : క్రీ. శ. 1830 సం.ర ప్రాంతము. నివాసము : కొమరగిరి – పిఠాపురం తాలూకా.

రచనలు : (1) వేణుగోపబాల శతకము (2) గణోదయము (పద్యకావ్యము) (3) భాగవత దశమస్కంధ పూర్వభాగము (యక్షగానము) (సంగీతసాహిత్యములు, వైద్యజ్యోతిషములు, వేదశాస్త్రములు, ఆంధ్రగీర్వాణములు, వీణావాద్యము మున్నగువానియందు ప్రతిభ గలదు.)

నారాయణాచార్యులు – పుట్టపర్తి : "విద్వత్కవి, సరస్వతీపుత్ర" జననము : 28 మార్చి 1914 సం.రము. జన్మస్థానము: రాయలసీమ, తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు, హిందీ మొదలగు 14 భాషలయందు పరిచయము గడించుకొన్నవారు. సంగీత, భరతనాట్యములందు కుశలురు. పెక్కు ఉన్నతపాఠశాలలందు, కళాశాలలందు అధ్యాపకులుగాఁ బనిచేసిరి.

రచనలు : (1) పూజ (2) పెనుగొండ లక్ష్మి (3) పద్యము (4) గాడీవాలా (5) పండరి భాగవతము (6) సాక్షాత్కారము (7) శివసహస్రము (8) ప్రబంధనాయకులు (9) మహాభారత కథావిమర్శనము మొ.

నిత్యకల్యాణమ్మ – ఓలేటి : జననము : 20 వ శతాబ్దము. సుపరిచిత భాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) కవి (2) ఋతుగానము (3) స్వాతంత్ర్య లక్ష్మి (4) శరచ్ఛోభ (5) వర్షర్తువు (6) కల్యాణగీతి మొ. శీర్షికలపై పెక్కు పద్యములు.

రచనలు : (1) భగవద్గీత (2) భారతీయ తత్త్వశాస్త్రము (3) యోగవాసిష్ఠము (అనువాదము) (4) అష్టాదశశ్లోకగీత (5) ప్రపంచ మతములు (6) నాగురుదేవుడు (7) భక్తి తత్త్వము (8) శాండిల్య భక్తిసూత్రములు మొ.

నీలకంఠశాస్త్రి – ఓరుగంటి : "వేదాంత పారీణ, వ్యాకరణ విద్యా ప్రవీణ" జననము : 1910 సం.ర జూలై. జన్మస్థానము : విజయనగరము. పెక్కు-శాస్త్రములు కూలంకషముగా చదివినపండితులు. ఒంటూరు హిందూ పాఠశాలలో ఆంధ్ర పీర్వాణాధ్యాపకులు.

రచనలు : (1) అక్షర సమామ్నాయము (2) లోచనము (అక్షర దర్శనవాఖ్య) (3) కల్యాణలీల మొ.

నృసింహకవి - అక్కెనపల్లి : జననము : 1820 సం.రం. నివాసము: యల్లమండ గ్రామము – కృష్ణామండలము. తండ్రి : జోగయ్య. నియోగి బ్రాహ్మణులు.

రచనలు : (1) ఆదిలక్ష్మీవిలాసము (2) వల్లభాంబాపరిణయము (వినాయకుని పెండ్లి) (3) ఓఘవతీపరిణయము మొ.

నృసింహకవి - మతుకుపల్లి : జననము : 1816 సం.రము. నిర్యాణము : 1873 సం. జన్మస్థానము : తెనాలి-గుంటూరుమండలము. తల్లి : జానకమ్మ. తండ్రి : కనకాద్రిశాస్త్రి. ఆర్వేలనియోగి బ్రాహ్మణుడు.

రచనలు : (1) అజచరిత్రము (2) ఆంధ్రమేఘ సందేశము (3) చెన్నపురీవిలాసము (4) వేంకటాచలయాత్ర (5) శ్రీకృష్ణ జల క్రీడావిలాసము (6) నృసింహ సహస్రనామావళి (7) భరత శాస్త్ర సర్వస్వము (8) సంగీతసారసంగ్రహము (9) ఆంధ్ర సిద్ధాంత కౌముది (10) పుండ్రకళానిధి.

నృసింహాచారి – వంగిపురము : జననము : క్రీ. శ. 1885 సం.ర ప్రాంతము. నివాసము : చెన్నకొత్తపల్లె – ధర్మవరము తాలూకా, బళ్లారిజిల్లా. తల్లి : సీతారామమ్మ. తండ్రి : రామార్యుడు.

రచన : ఆంజనేయశతకము (ఇందు సర్వనామస్తుతి, దశావతార వర్ణన, విశ్వరూపవర్ణనమువంటి విభాగములు గలవు).

నృసింహశర్మ – చొల్లేటి : జననం : క్రీ.శ. 10 సెప్టెంబరు 1905 సం. జన్మభూమి : ఖిలాషాహపురము. నివాసము : హనుమకొండ–వరంగల్లుజిల్లా.

రచనలు : (1) లక్ష్మీనరసాంబ జీవితచరిత్ర (2) బదరీ కేదార యాత్ర (3) కోదండరామ శతకము (4) నా ప్రభూ(శతకము) (5) గేయమాల మొ.

నృసింహాచార్యకవి – ముడుంబ : జననము : 1841 సం. నిర్యాణము : 1927 సం. జన్మస్థానము : అచ్యుతపురి – శ్రీకూర్మము దగ్గఱి వంశధారా నదీతీరస్థము. తండ్రి : వీరరాఘవాచార్యుడు. సుపరిచిత భాషలు : తెనుఁగు. సంస్కృతము మొ.

రచనలు : (1) రంగేశశతకము (2) వ్రీడాశృంగారము (3) ముగ్ధా శృంగారము (4) కామినీదృష్టి శృంగారము (5) అంగ శృంగారము (6) సంకీర్ణ శృంగారము (7) శ్రీకృష్ణ చాటువులు (8) సత్యశతకము (9) గరుడాచల నాటకము (10) ప్రతిపత్తి చింత (11) బ్రహ్మసూత్ర భాష్యము (12) బ్రహ్మసూత్ర రోమంథము (13) ఉజ్జ్వలానందచంపువు (14) వాసవపరాశరీయనాటకము (15) జయసింహాశ్వమేధీయము (16) చిత్సూర్యాలోకము (17) కావ్యసూత్రవృత్తి (18) నృసింహశారీరక భాష్యము (19) ఇంకను పెక్కు–కృతులు, హరికథలు, సంస్కృత గ్రంథములు రచించిరి.

నృసింహాచార్యులు–మాడభూషి : జననము : 1860 సం. సమకాలికులు: శిష్టు సర్వశాస్త్రి, వేదాంతాచార్యులు, ఓగిరాల జగన్నాథకవి, త్యాగరాజు మొ. సుపరిచితభాషలు : తెలుఁగు, సంస్కృతము మొ, రచనలు : పల్లవీ పల్లవోల్లాసము (3 ఆశ్వాసముల ప్రబంధము).

పంచముఖేశ్వరరావు – ఓలేటి : (ఓలేటి సోదర కవులు) జననము : క్రీ. శ. 1924 సం. రము. జన్మభూమి : పురిటిపెంట : విశాఖజిల్లా. సుపరిచితభాషలు : తెలుఁగు, సంస్కృతము, హిందీ.

రచనలు : (1) తారాతోరణము (2) మధుబాల (3) రసికరంజని (4) శశిరేఖ (5) భజనగీతములు మొ.

పంతయమంత్రి – వక్కలంక : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము వాఁడు కానోపును.

రచన : దశరథరామచంద్ర శతకము.

పట్టాభిరామశర్మ – వాడపల్లి : జననము : నలనామ సం. జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి. నివాసము : విజయవాడ – కృష్ణాజిల్లా. ఆర్వేల నియోగులు. తండ్రి : వేంకటరామశర్మ. తల్లి : అన్నపూర్ణమ్మ. అభ్యస్తభాషలు : తెనుఁగు, సంస్కృతము.

రచనలు : (1) సోపాధిక బ్రహ్మవిద్యాదర్పణము (2) బ్రహ్మానంద ద్వాదశమంజరి (3) కృష్ణస్తవపంచకము మొ.

పట్టాభిరామాచార్యులు – నల్లాన్‌చక్రవర్తుల : జననము : కీలక సం. ఆషాఢ శు. పంచమి. జన్మస్థలము : గుండుగొలను. కాపురము : ఏలూరు. శ్రీవైష్ణవులు. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, హిందీ మొ.

రచనలు : (1) సప్తగ్రహకూట చరిత్రము (2) శ్రీ రంగనాథ జనార్దన మాహాత్మ్యము మొ.

పద్మనాభస్వామి – యామిజాల : జననము : 1924 సం.రము. జన్మస్థలం– శివరామపురం : శ్రీకాకుళంజిల్లా. నివాసము : త్యాగరాయనగర్ – మద్రాసు. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, హిందీ, తమిళము, ఆంగ్లము.

రచనలు : (1) విక్రమప్రకృతి (2) కృష్ణదేవరాయలు (3) దక్షిణ నాయకులు మొ. (4) శ్రీకృష్ణస్తవరాజము (5) మద్యపాన నిషేధం మొ.

పద్మరాజు - పాలగుమ్మి : జననము : 23 జూన్ 1915 సం.రము. నివాసము : లక్ష్మీపురం - మద్రాసు. జన్మస్థానము : తిరుపతిపురము-తణుకు తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా. సుప్రసిద్ధ కథకులు. విమర్శకులు. కాకినాడ పి. ఆర్. కళాశాలలో ఆధ్యాపకులు.

రచనలు : (1) పురుటిపాట (2) కూలిజనం (3) సుడిగాలి (4) గాలివాన (ప్రపంచ కథానికలపోటీలో రెండవ బహుమతి గొన్నది.) (5) కథావాహిని (6) బ్రతికినకాలేజి.

పద్మావతీదేవి - కొమ్మూరి : జననం: క్రీ.శ. 7 జూలై 1908 సం.రము. జన్మభూమి : రాజమండ్రి. నివాసము : మదరాసు-7.

రచనలు : పొగడదండ (కథలు).

పరమానందయతి :

రచన : బ్రహ్మవిద్యాసుధార్ణవము (వేదాంతశాస్త్రము).

పరశురామరెడ్డి - తూము : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతమువాడు. నివాసము : మామిడిమడ - మహబూబునగరుజిల్లా.

రచన : అలవేలుమంగా పరిణయము.

పాండురంగశర్మ - తంగెళ్ళ : జననము : జూన్ 1934 సం. రము. జన్మస్థానము : విజయవాడ. నివాసము : పార్కు-రోడ్.

రచనలు : (1) వెన్నముద్దలు (బాలుర కథలు) (2) తొలకరి జీవితము మొ. (3) ఆనంద మందిరము (4) మువ్వురు సోదరులు (5) దానిమ్మగింజలు (6) పిగ్మీలు (7) విచిత్ర భవనం (8) విజయదుందుభి మొ.

పాండురంగశర్మ - కంచర్ల : "మధురకవి, కవిరత్న" జననము : 24 మార్చి 1935 సం.రం. తర్లుపాడు లూథరన్ మిషన్ హైస్కూలు తెలుగుపండితులు. వినుకొండ కవితాసంస్థానస్థాపకులు, అధ్యక్షులు. తల్లి : నాగరత్నమ్మ. తండ్రి : సూర్యనారాయణరావు. సుపరిచిత భాషలు : తెనుగు, సంస్కృతము, ఆంగ్లము మొ.

రచనలు : పద్యకావ్యములు: (1) నయూమయి (2) మధుమాసము (2) రసానందం. గద్యకావ్యములు : (4) గాయకా బ్రహ్మ (5) తెనుఁగు తనయుఁడు (6) కవి బ్రహ్మ (7) బడిపంతులు (8) పరివర్తన (9) రామదాసు మొ.

పాండురంగారావు - మారుటూరు : జననము : 10 సెప్టెంబరు 1934 సం. రము. జన్మస్థానము : వట్టిచెరుకూరు - గుంటూరుజిల్లా. నివాసము : బ్రాడీపేట - గుంటూరు. వీరు పండితులు. కవులు. విమర్శకులు. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు.

రచనలు : (1) శివపంచశతి (2) ఊర్వశి (3) ఉషాదేవి మొ.

పాపయ్య : పైడిపాటి : క్రీ. శ. 1840 సం. ప్రాంతము. తండ్రి : కొండలయ్య.

రచన : రంగనాథ రామాయణము (వచనకావ్యము-వ్యావహారిక భాష).

పాపయ్య : ములుగు : జననం : క్రీ.శ. 1880 సం. ప్రాంతము. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచన : దేవీ భాగవతము. (పై పురాణమును త్రిపురాన తమ్మన, దాసు శ్రీరాములు, తిరుపతి వేంకటకవులును తెనిగించిరి).

పాపయ్యశాస్త్రి - చిలుకూరి : "చరిత్ర పరిశోధక" జననము : 17 జనవరి 1911 సం. నివాసము : కాకినాడ. పి. ఆర్. కాలేజిలో ఆంధ్రోపన్యాసకులు. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, హిందీ, ఆంగ్లము మొ.

రచనలు : (1) ఉదయసుందరి (గద్యము) (2) విజయవిహారము (పద్యము) (3) స్వప్న వాసవదత్త (నాటకము) (4) శ్రీనాథ కవితాసమీక్ష (విమర్శాత్మకము) (5) కుసుమ కుంతలము (6) ఛందోలక్షణ సారము (7) శ్రీనాథకృతి సమీక్ష (8) శివరాత్రిమాహాత్మ్యము (9) ఉదయసుందరి (10) పద్మావతి (11) సుందరకాండము (12) ఆంధ్రలక్షణ సారము మొ.

పాపయ్యశాస్త్రి – జంధ్యాల : "కరుణశ్రీ" : జననము : 4 ఆగష్టు 1912 సం. రము. జన్మస్థానము : కొమ్మూరు – బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లా. అమరావతి హైస్కూలు, గుంటూరు స్టార్ గరల్స్ హైస్కూలు, ఎ. సి. కాలేజీలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసిరి. సుపరిచితభాషలు : తెనుగు, సంస్కృతము, హిందీ, ఆంగ్లము మొ.

రచనలు : (1) విజయశ్రీ (2) కరుణశ్రీ (3) ఉదయశ్రీ (ఖండ కావ్యములు) (4) కల్యాణ కాందబరి (5) స్వప్న వాసవదత్తము (6) తెనుగునీమ (7) తెలుగుబాల (8) అరుణ కిరణాలు (9) ఆనందలహరి (10) కరుణామయి. గద్యకృతులు : (11) భారత ప్రతిభ (12) వీరభారతి మొ. బాలసాహిత్యము : (13) బాలభారతి (14) మహతి (15) ఇంద్రధనుస్సు (16) బంగారు పద్మము (17) గురుదక్షిణ (18) పూజా పుష్పాలు (19) చందమామలో కుందేలు (20) మందారము (21) రేడియో నాటికలు – మిథిల (22) అమరావతి (23) మువ్వ (24) కుంతీకుమారి (25) పుష్పవిలాసము (26) పోతన (27) సాంధ్యశ్రీ (28) తెలుగుతల్లి (29) అంజలి (30) స్వతంత్ర భారతి (31) అద్వైతమూర్తి (32) వసంతసేన (33) శకుంతల (మహాకవి కాళిదాసు సంస్కృత కావ్యమునకు ఆంధ్రానువాదము).

పాపయ్యశాస్త్రి – పాత : క్రీ. శ. 1820 సం. ప్రాంతమువాడు. నివాసము : కోరంట్ల.

రచన : విక్రమార్కీయము.

పాపయ్యశాస్త్రి – బులుసు : జననము : 20 వ శతాబ్దము : నివాస స్థలము : అనకాపల్లి. జన్మస్థానము : వేములపాడు – ఉపమాక. తండ్రి : కామేశ్వరసోమయాజులు. అనకాపల్లి స్థానికోన్నతపాఠశాలయందు ఉపాధ్యాయులు.

రచనలు : (1) భామినీవిలాసము (2) ప్రియదర్శని (3) వసంత యామినీ స్వప్నము (4) తెలుఁగు వ్యాకరణము (5) తెలుఁగు వ్యాకరణ ప్రవేశము (6) భాస్కరవిలాసము మొ.

పావయ్యశాస్త్రి – శ్రీపాద : జననము : 19 వ శతాబ్దము. నివాసము : కోవూరు. వెలనాటివైదికులు. తల్లి : యజ్ఞసోమదేవి. తండ్రి : మందయ్యశాస్త్రి. ఉండూరులో శ్రీ రాజా ఇనుగంటి రాజగోపాల రామ సూర్యప్రకాశరావుగారియొద్ద ఆస్థానపండితులు. సుపరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) దేవకీనందనశతకము (2) సత్యనారాయణ శతకము మొ.

పాపాశాస్త్రి – దీక్షితుల : క్రీ. శ. 1860 సం. ప్రాంతమువాఁడు. నివాసము : అమరచింత – ఆత్మకూరుసంస్థానము.

రచనలు : (1) హనుమచ్ఛతకము (2) చెంచునాటకము.

పార్వతీశము – ఓలేటి : "మధురకవి" జననము : 1882 సం.రము. జన్మస్థానము : కొమరగిరి – పెద్దాపురంతాలూకా, తూర్పుగోదావరి జిల్లా. ఆంధ్రప్రచారిణీగ్రంథమాలా స్థాపకులు. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, బెంగాలీ, ఇంగ్లీషు మొ. సుప్రసిద్ధులగు వేంకట పార్వతీశ్వరకవులలో నొకరు.

రచనలు : నాటకములు : (1) ధనాభిరామము (2) సువర్ణమాల (3) తారాశశాంకము (4) సురస (నవల).

ఇంటకవుల రచనలు : (5) బృందావనము (6) ఏకాంతసేవ (7) కావ్యకుసుమావళి (8) ఆంధ్రీకృతవాల్మీకిరామాయణము (9) కృష్ణకాంతుని మరణశాసనము (10) శకుంతల (11) శ్యామల (12) నీలాంబరి (13) ప్రణయకోపము (14) నీరద మొ. నవలలు. పెక్కు బెంగాలీనవలలకు అనువాదములు కలవు.

పార్వతీశము - పల్లి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. నివాసము : గుత్తికొండ - పల్నాడుతాలూకా. యాచకుఁడు. తిట్టుకవి. తండ్రి : నరసింహము.

రచనలు : (1) రామరాఘవశతకము (2) కొన్ని అష్టకములు.

పార్వతీశ్వరశాస్త్రి - మండపాక : జననము : 1833 సం. నిర్యాణము : 1897 సం. జన్మస్థానము : పాలతేరు - విశాఖజిల్లా. తండ్రి : కామకవి. తల్లి : జోగమ్మ. వెలనాటి వైదికబ్రాహ్మణులు. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము మొ.

రచనలు : శతకములు : (1) బ్రహ్మేశ్వరశతకము (2) చిత్రశతి (3) వేంకటశైలనాయ ద్విశతి (4) విశ్వనాయశతకము (5) విశ్వనాథస్వామి శతకము (6) కాశీవిశ్వనాథ శతకము (7) పార్థివలింగశతకము (8) పరమశివశతకము (9) సూర్యనారాయణశతకము (10) బాలశశాంకమౌళి శతకము (11) చంద్రఖండకలాపశతకము (12) కలిపురుషశతకము (13) సీతారామదర్థిశతకము (14) జనార్దనశతకము (15) పార్వతీశ్వరశతకము (16) వేంకటరమణశతకము (17) వరాహనరసింహశతకము (18) ఆంజనేయశతకము (19) రామలక్ష్మణశతకము (20) గణపతిశతకము (21) హరిహరేశ్వరశతకము (22) గోపాలకృష్ణశతకము మొ. శతకములు, మాలికాకృతులు, దండకములు మఱికొన్నిగలవు. (23) మృత్యుంజయస్తవము. కావ్యములు : (24) శ్రీ రాధాకృష్ణసంవాదము (25) అమరుకము (26) యాత్రాచరిత్ర (27) గురుచిత్రకథ (28) లఘుచిత్రకథ (29) అతుర మాలికాఖ్యనిఘంటువు (30) కాంచీమహాత్మ్యము (31) బొబ్బిలి మహారాజ వంశావళి (32) ఉమాసంహిత (33) నాగేశ్వరోదాహరణము. సంస్కృతకృతులు : (34) గుణశ్లోకాది చిత్రరచన (35) కవితావినోదకోశము (36) సీతానేత్రస్థితి (37) కాశీస్వరాష్టకము (38) మంగళాష్టక చతుష్టయము (39) వేంకట్రావు మొ.

పిచ్చయ్య - చదలవాడ : క్రీ.శ. 6 జూన్ 1911 సం.రం. జన్మభూమి : పెదపూడి : గుంటూరుజిల్లా. నివాసము : గాంధీనగరము - విజయవాడ.

రచనలు : (1) ప్రతీక్ష (2) పర్యవసానం (3) అంతిమవిజయం మనదే (4) ఇదేనా విముక్తి (5) ప్రజాస్వామికము - కమ్యూనిస్టులు.

పిచ్చయ్య - పురాణం : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) అజ్ఞాతవాసం (2) మైరావణచరిత్ర (3) పాండవ వనవాసం (4) అభిమన్యుయుద్ధము.

పిచ్చయ్య - మండే : జననము : క్రీ. శ. 1 జూలై 1928 సం.రము. జన్మభూమి : గూడవల్లి. నివాసము : ఇసుకపల్లి-గుంటూరుజిల్లా. రచన : వ్యవసాయ కూలీ (నవల).

పిచ్చయ్యశాస్త్రి - దీపాల : జననము : 29 మే 1894 సం. రము. జన్మస్థానము : బొమ్మరాజు పల్లె - వినుకొండతాలూకా, నెల్లూరు జిల్లా వాస్తవ్యులు. ఆంధ్రగీర్వాణములయందు సునిశితపాండిత్యము. విమర్శకులు.

రచనలు : (1) ప్రణయకుసుమము (2) ద్రోణప్రశస్తి (3) నెల్లూరు గాలివాన (4) మేఘదూతము (5) మధ్యమవ్యాయోగము (6) దూతఘటోత్కచము (7) సాహిత్యసమీక్ష (8) భక్తకల్పద్రుమము (9) సారంగధరచరిత్ర (10) రఘువంశము (2 భాగ) (11) భారతి (12) కాలము (13) సువర్ణమేఖల (14) ఓదార్పు (15) దశావతారస్తవవ్యాఖ్య (16) కర్ణభారము (17) పాంచరాత్రము (18) చాటుపద్యరత్నాకరము మొ.

పిచ్చేశ్వరరావు - అట్లూరి : జననము : 20 వ శతాబ్దము. తెనుఁగు, సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు వీరికి పరిచితములు. సాహిత్య

విమర్శకులు. పత్రికలలో గద్య పద్యాత్మక వ్యాసములు పంపెడువారు.

రచన : గోదాన్ (నవల – అనువాదము).

పుండరీకాక్షుడు - దామరాజు : (బి. ఏ., బి. యల్.) జననము : 20 వ శతాబ్దము. న్యాయవాదవృత్తి. నివాసము : పాటిబండ్ల గ్రామము – సత్తెనపల్లితాలూకా, గుంటూరుజిల్లా. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, హిందీ.

రచనలు : (1) గాంధీమహోదయము (2) గాంధీవిజయము (3) పంజాబు దురంతములు (4) కలియుగప్రహ్లాద (5) గుంటూరు గొప్ప (6) సంస్కారిణి (7) స్వరాజ్యమహాసభ (8) ఓట్ల ప్రహసనము (9) భగవాన్ నారద (10) కుంభరాణా (11) తారాశశాంకము (12) శ్రీనాథ (13) పోతన మొ.

పురుషోత్తము : జటావల్లభుల : (యమ్. ఏ.) "ఆర్ష విద్యాభూషణ" జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. ఆంధ్రాంగ్లసంస్కృత భాషాకోవిదులు. ఆంధ్రరాష్ట్ర బ్రాహ్మణ మహాసభాస్థాపకులు. బ్రాహ్మణధర్మోద్ధారకులు. ధర్మశాస్త్ర విద్యాలయ నిర్వాహకులు. పెక్కు కళాశాలలందు ఉపన్యాసకులుగా, ప్రిన్సిపాలుగా పని చేసినవారు.

రచనలు : (1) హిందూమతము (2) భగవద్గీతా ప్రవేశము (3) చిత్రశతకము (4) ధర్మమంజరి (5) భారతీయ వైభవము (6) భారతీయవిజ్ఞానము (7) వేదకాలపుస్త్రీలు (8) స్మృతికాలపు స్త్రీలు మొ.

పురుషోత్తం – వెంపటి : జననము : క్రీ. శ. 16 అక్టోబరు 1899 సం. రము. జన్మభూమి : విజయవాడ – సత్యనారాయణపురం, కృష్ణాజిల్లా.

రచనలు : (1) దేశకథామంజరి (2) ఆవు – పులి మొ.

పురుషోత్తమ కవి – కొసుల : జననము : 19 వ శతాబ్దము. సుప్ర రిచితభాషలు : తెనుఁగు, సంస్కృతములు.

రచనలు : (1) ఆంధ్రనాయక శతకము (2) హంసలదీవిశతకము (3) మానసబోధశతకము (4) భక్త కల్పద్రుమము మొ.

పురుషోత్తమకవి – నాదెళ్ల : జననము : 1863 సం.ము. నిర్యాణము: 1938 సం. తల్లి : సుబ్బమ్మ. జన్మస్థానము : సీతారామపురాగ్రహా రము – కృష్ణాతీరము. బుధవిధేయినీ పత్రికాసంపాదకులు. హిందీ నాటకరచయిత. సుపరిచితభాషలు : తెలుఁగు, సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు మొ.

రచనలు (1) అద్భుతోత్తర రామాయణము (2) గురుభక్తిప్రభా వము (3) మహేంద్రపురాణము (4) కృష్ణానదీ మాహాత్మ్యము (5) యాదవాద్రీశోపాఖ్యానము. (6) యామినీవినోదము (7) రంగదాసీయము (8) బభ్రువాహనచరిత్ర (9) చతుర్ముఖ కంద పద్యరామాయణము (10) సారంగధర (11) పారిజాతాప హరణము (నాటకము) (12) హరిశ్చంద్ర (నాటకము) (13) అహల్యా సంక్రందనము (14) సీతారామశతకము (15) మల్లి కారునశతకము (16) పూర్వకర్మశతకము. ఇంకను స్తోత్ర ములు, కీర్తనలు, నిఘంటువులు, శాస్త్రగ్రంథములు, హిందీ నాటకములు మొ 112 గ్రంథములు.

పురుషోత్తమరావు-పోతరాజు : జననము : 27 జనవరి 1915 సం.రము. నివాసము : గుంటూరు-హిందూకళాశాలోన్నత పాఠశాలయందు ఆంధ్రోపాధ్యాయులు. తల్లి : మహాలక్ష్మమ్మ. తండ్రి : లక్ష్మీనర సింహకవి. ఆంధ్రగీర్వాణపండితులు.

రచనలు :- (1) ఉపనిషత్సారము (2) మణిరత్నమాల (3) పురు షోత్తమ చరిత్ర.

పురుషోత్తమరావు-అయ్యదేవర : జననం : క్రీ. శ. 30 జూన్ 1933 సం.రము. జన్మభూమి : ఎఱ్ఱుపాలెం – ఖమ్మంజిల్లా. నివాసము : హైద్రాబాదు (విద్యానగర్).

రచన : మరదలు (నవల).

పులియప్పరేడు-ముగ్గిశెట్టి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము కావచ్చును. తాత : వీరన్న. తండ్రి : రామన్నశెట్టి, తల్లి : రాచమదేవి. గురువు : శరభయ్యదేవర.

రచనలు : (1) మల్లెల రామలింగ శతకము (2) శైవచరిత్రము (3) కేదారవ్రతకథ మొ.

పుల్లకవి-ద్విభాష్యం : జననము: ఆంగీరస సం. భాద్రపదశుద్ధ పంచమి. నివాసము : దుర్గాడ-పిఠాపురం తాలూకా, తూర్పుగోదావరిజిల్లా. ఆరామద్రావిడ బ్రాహ్మణులు. తల్లి: వెంకమ్మ. తండ్రి : జగన్నాథము. సుపరిచిత భాషలు : తెలుఁగు, సంస్కృతము.

రచనలు : (1) శృంగారరసము (2) సూర్యరాయవిలాసము (3) నీతిగీతశతకము (4) బభ్రువాహనవిజయము (5) చాటు పద్యముక్తావళి (6) వేణీకలాపము (7) దండకమండలములు (8) శ్రీకృష్ణగోపీజలక్రీడ (9) భజనకీర్తనలు మొ.

పూర్ణచంద్రరావు-తుమ్మల : "బాలశ్రీ" జననం : క్రీ. శ. 20 మార్చి 1935 సం.రము. జన్మస్థానము : మల్లవోలు-కృష్ణాజిల్లా.

రచన : పెళ్ళికోసం (హాస్యనాటిక).

పూర్ణప్రజ్ఞాచార్యులు-పళ్ళె : "విద్వత్కవి, అవధానకవి, కవిశేఖర" జననము : 15 జూన్ 1897 సం. రము. స్వగ్రామం : సంగం-నెల్లూరుజిల్లా. గురుకులవాసముచే పూర్ణప్రజ్ఞగడించిన విద్వాంసులు. మహోపాధ్యాయ బిరుదాంకితులు. పరిచితసుభాషలు : తెనుఁగు, సంస్కృతము మొ.

రచనలు : (1) కావ్యలోకము (2) శ్రీరామకల్యాణము (3) కైకేయీ సౌశీల్యము (4) శతలక్షణి (5) ఆంధ్రకాదంబరి మొ.

పూ. భ. (రంగడు వెంకటరమణమూర్తి) : జననము : 10 ఆగష్టు 1924 సం.రము. జన్మస్థానము: సుభద్రాపురము – శ్రీకాకుళము జిల్లా. నివాసము : గుంటూరు. అభ్యుదయరచయిత. వీరి రచనలలో హాస్యదూషణములు వ్యంగ్యముగా బోధయగును. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు మొ.

రచనలు: (1) సంధ్యాదీపము (2) సంధ్యాప్రణయము (3) మణిమకుటము (సంకలనము) పెక్కు–నాటికలు మొ.

పెంచలరెడ్డి – వాకాటి : జననము : 21 ఫిబ్రవరి 1922 సం. రము. జన్మస్థానము, నివాసము : ఇసుకపాలెము – కోవూరు తాలూకా, నెల్లూరుజిల్లా. సుపరిచిత భాషలు : తెలుఁగు, ఇంగ్లీషు.

రచనలు : (1) శ్రీరామదండకము (2) ప్రహ్లాదచరిత్ర (గద్యము) (3) బాలనీతి శతకము (4) చిఱుకానుక. పత్రికలకు సారస్వత వ్యాసములు, గేయములు, విమర్శకవ్యాసములు పంపెడివారు.

పెద్దన్న – దేవాదుల : విశ్వకర్మ. శివభక్తుఁడు,

రచన : ఉమామహేశ్వరశతకము (ఉత్సాహవృత్తము).

పెన్నరంగాచార్యులు–నల్లాని చక్రవర్తుల : జననం: క్రీ.శ. 8 నవంబరు 1908 సం.రము. జన్మభూమి : కల్లూరు. నివాసము : ఎర్రబోయిన పల్లి – ఖమ్మంజిల్లా.

రచనలు : (1) జానకీపరిణయం (2) పాటలు – భజన కీర్తనలు (3) నందికొండపాట మొ.

పేరయ కవి – తిమ్మరాజు : జననం : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. జన్మగలనాటి కన్నడవంశీయుఁడు. తండ్రి : పాపయ్య.

రచనలు . (1) శ్రీరఘురామ శతకము (2) ఆత్మారామ శతకము.

పేరయ్య - మండపాక : జననం : క్రీ. శ. 19 వ శతాబ్దము. సుపరిచితభాషలు. ఆంధ్ర గీర్వాణములు.

రచనలు : (1) కుముద్వతీ పరిణయము (2) ఇందుమతీ పరిణయము (3) నిరోష్ఠ్య దాశరథీ శతకము మొ.

ప్రకాశం-బేతపూడి : జననం : పరీధావి సం. ఆశ్వయుజ బ.పంచమి. నివాసము : బేతపూడి - రేపల్లెతాలూకా, గుంటూరు జిల్లా. తల్లి : మహాలక్ష్మి. తండ్రి : మల్లయ్య. ఆశ్వల నియోగులు. గురువు : రామడుగు సూర్యనారాయణశాస్త్రి. బందరు హిందూ హైస్కూలున ఆంధ్రోపాధ్యాయులు. సంగీత సాహిత్యములందు అసమాన ప్రజ్ఞావంతులు.

రచనలు : (1) భరతప్రకాశిక (ఆంధ్రీకరణము) (2) కొన్ని హరి కథలు (3) నాటకములు (4) కొన్ని చాటువులు మొ.

ప్రకాశంపంతులు - టంగుటూరి : "ఆంధ్రకేసరి" జననం : క్రీ. శ. 1870 సం. ప్రాంతము. అస్తమయము : 20 మే 1957 సం. రము. నివాసము : రాజమండ్రి - తూ. గో. జిల్లా. తండ్రి : గోపాల కృష్ణయ్య. తల్లి : సుబ్బమ్మ. ప్రసిద్ధనటకుడుగా, బారిష్టరుగా పేరు పొందిన వ్యక్తి. స్వతంత్రుడు. పత్రికానిర్వాహకుడు. ప్రసిద్ధ ప్రజానాయకుడు. తెల్లదొరల తుపాకికి గుండెచూపినమహాధీరుడు. ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి.

రచన : నాజీవితయాత్ర (సంకల్పబలమేబలమను సందేశముగలది).

ప్రతాపరెడ్డి - సురవరము (బి. ఏ., బి. యల్.) : జననం : క్రీ. శ. 1896 సం.రము. జన్మస్థానము : ఇటికలపాడు - కర్నూలుజిల్లా. నివాసం : బోరవెల్లి - గద్వాలసంస్థానము. తల్లి : రంగమ్మ. తండ్రి : నారాయణరెడ్డి. హైద్రాబాదువందు న్యాయవాదవృత్తి. ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణ పారశీభాషలయందు అధికపరిచయము.

రచనలు: (1) ఆంధ్రుల సాంఘికచరిత్ర (2) హైందవ ధర్మవీరులు (3) రామాయణ విశేషములు (4) హిందువుల పండుగలు (5) ప్రజాధికారములు (6) ఉచ్ఛ్వాలవిషాదము (7) తుకారాము నాటకము (8) యువజన విజ్ఞానము (9) మొగలాయి కథలు మొ.

ప్రభాకర ఉమామహేశ్వర పండిట్ : జననం : 1895 సం.ప్రాంతము. నివాసము : విజయవాడ. హిందూమత గ్రంథమాలా స్థాపకులు. హిందూమత ప్రచారకులు.

రచనలు : (1) గృహరాజ్యము (2) హిందూరాజ్యము (3) ధర్మ రాజ్యము (4) దేవరాజ్యము (5) బ్రాహ్మణేతర జపము (6) ద్రౌపదికి భర్త ఒక్కడే (7) హిందువులపై దాడి (8) జాతులపై దాడి (9) విష్ణుభగవాన్ (10) బ్రహ్మదేవ్ (11) శివదేవ్ (12) హిందూమతము 2 భాగములు మొ.

ప్రభాకరశాస్త్రి – కూచిభొట్ల : జననం : క్రీ.శ. 1908 సం.రము. జన్మస్థానం : కొల్లూరు–గుంటూరుజిల్లా. తల్లి : త్రిపురాంబ. తండ్రి : నాగభూషణశాస్త్రి, గురువులు : పిడుపర్తివారు, చివుకుల వేంకట్రమణశాస్త్రి. తిరుపతి వేంకటకవులు. పరిచితభాషలు : ఆంధ్ర గీర్వాణములు.

రచనలు : (1) విద్యాశంకర విజయము (2) కృష్ణమహత్తు (3) వైశాఖపురాణము (4) ఆశ్వినమాహాత్మ్యము (5) గాథాసప్తశతి (6) ఆంధ్రప్రతిభ (7) కుందమాల (8) రత్నావళి (9) ప్రియదర్శిక (10) తెనుఁగు జాతీయములు (11) సంస్కృత న్యాయములు.

ప్రభాకరామాత్యుఁడు – వెల్దండ : జననం : క్రీ. శ. 4 జూలై 1924 సం.రము. జన్మభూమి : మహబూబునగర్. నివాసము : మల్లెపల్లి–హైదరాబాదు. ఆంధ్రాంగ్ల గీర్వాణ పండితులు. అఖిల భారత భాషాసమితికి అధ్యక్షులు.

రచనలు : (1) ఆముక్తమాల్యద పర్యాలోకనము (విమర్శ) (2) ప్రేమసీమ (ఆంగ్లమునకు అనువాదము) (3) మురారి ఆంగ్లమున విమర్శ మొ.

ప్రభాకరశాస్త్రి – వేటూరి : జననము : 1883 సం.రము. నివాసము : తిరుపతి. తల్లి : శేషమ్మ. తండ్రి : సుందరశాస్త్రి. వైదిక బ్రాహ్మణులు. ఆంగ్ల, ద్రావిడ భాషలందును చక్కనిపరిచయము గడించినవారు. చెన్నపురి ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో చిరకాలము పరిశోధకులుగా నుండిరి.

రచనలు : (1) నీతినిధి (వచనము) (2) విశ్వాసము (3) మూన్నాళ్ల ముచ్చట (4) కపోతకథ (5) కడుపుతీపి (6) మధ్యమ వ్యాయోగము (7) కర్ణభారము (8) ప్రతిమానాటకము (భాస కృతులకు అనువాదము) (9) భగవదజ్జుకము (10) శృంగార శ్రీనాథము (11) కనకాభిషేకము (12) తంజావూరు ఆంధ్ర రాజుల చరిత్రము (13) తెలుఁగు మెఱుగులు (14) ప్రబంధ రత్నావళి (15) చాటుపద్యమంజరి.

ప్రసాదరావు – వి. డి. : జననము : 20 వ శతాబ్దము. నివాసము : విజయవాడ – కృష్ణాజిల్లా. ఆంధ్రప్రభ కార్యాలయములో నుద్యోగము. పత్రికలకు నవలలు, కథలు, వ్యాసములు వ్రాయుదురు.
రచనలు : (1) నాకబలి (2) బికారి (నవల) మొ.

ప్రేమయ్య – గేరా : జననము : క్రీ.శ. 15 జూలై 1907 సం.రము. జన్మభూమి : వేమవరం. నివాసము : తెనాలి – గుంటూరుజిల్లా.
రచనలు : (1) దశకన్యాప్రబోధము (నాటకము) (2) వయోజన విద్య (నాటకము) (3) యోసఫ్ చరిత్ర (4) శాంసన్ జెలీల (5) పొట్టి శ్రీరాములు మొ.

బంగారమ్మ – చావలి : జననము : 1897 సం.రము. నవ్యాంధ్ర సాహిత్యమున తొలిసువములు వెలయించిన గౌరవమునందుకొన్న సాధ్వి. నివాసము : మోడేకుర్రు – కొత్తపేట తాలూకా.

రచనలు : (1) కప్పతల్లి పెండ్లి (2) ఆ కొండ (3) కార్తిక పూర్ణిమ (4) తమస్సు మొ.

బంగార య్య – నండూరి (బి. ఏ., బి. యల్.) : జననము : 20 నవంబరు 1903 సం.రము. జన్మస్థానము : చెల్లూరు – రామచంద్రపురం తాలూకా, తూ. గో. జిలా. నివాసము : రాజమండ్రి. నన్నయ భట్టారక సమాజము, గౌతమీ సాహిత్య సమ్మేళనము అను సంస్థల సాపకులు.

రచనలు : (1) అభిజ్ఞాన శాకుంతలము (2) మహాభారతము మున్నగువాని విమర్శనలు (3) రాజ్యలక్ష్మి (4) ఆంధ్రతేజము (5) ఖడ్గ తిక్కన (నాటకము) మొ.

బలరామకృష్ణయ్య – దుగ్గిరాల : "బౌద్ధవాజ్మయ బ్రహ్మ" జననం : 10 జూలై 1905 సం.రము. నివాసము : విజయవాడ – కృష్ణాజిల్లా. సత్యాగ్రహ సమరశూరులు. పెక్కుపర్యాయములు చెరసాల కేగి. 1946-47 లో ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభకు అధ్యక్షులు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి.

రచనలు : (1) పంజాబు దురంతాలు (14 న ఏటనేవ్రాసి ప్రదర్శింపఁ జేసిన ఈ నాటకము కారణముగా బంధింపఁబడినారు) (2) గౌతమ బుద్ధ (పురాణము) (3) మానవ జీవితములు (4) తెలుఁగుసీమ (5) గాంధిగీత.

బలరామమూర్తి – ఏటుకూరు : జననము : క్రీ. శ. 23 జూలై 1917 సం.రము. జన్మభూమి : ఏటుకూరు – గుంటూరుజిల్లా. నివాసము : విజయవాడ. విశాలాంధ్ర సబ్ ఎడిటరు.

రచనలు : (1) భారతీయ తత్త్వశాస్త్రము (2) ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర (3) చారిత్రక భౌతికవాదం (4) ఆంధ్రుల సంక్షిప్త చరిత్రకు రష్యన్ అనువాదము (5) చారిత్రక వ్యాసాలు మొ.

బలరామాచార్య-మడిపడిగ : జననము : 11 ఆగస్టు, 1926 వ సం.రము. నివాసము : జనరల్ బజారు – సికింద్రాబాద్. సుపరిచిత భాషలు : తెలుఁగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) మేనకా విశ్వామిత్రము (2) అమరశతకాలు (3) గుడిగంటలు (4) ఏడుకొండలు (5) పాంచజన్యము (6) శ్రీశైలము మొ.

బసవలింగ కవి – భృంగిరిట : జననము : క్రీ. శ. 1870 సం. రము. విశ్వకర్మకులము.

రచన : వీరభద్ర శతకము.

బసవలింగ దేవర – కంభాళమఠము : జననము : 1922 సం. రము. జన్మభూమి : మాచర్ల – గుంటూరుజిల్లా.

రచనలు : (1) పల్నాటియుద్ధం (నాటకం) (2) వీరభూమి బుర్రకథ. మొ.

బాపనకవి – పెనుపల్లె : జననము : 19 వ శతాబ్దారంభము. నియోగి. తండ్రి : కోనయ్య. సమకాలికులు : చదువుల సోమలింగయ్య, కరాలపాటి రంగయ్య, పైడిపాటి వేంకట నృసింహాకవి మొ.

రచన : సీతా విజయము (పద్యకావ్యము).

బాపనమ్మ – బండి : జననము : క్రీ. శ. 1825 సం.ర ప్రాంతము.

రచనలు : మీనాక్షీ శతకము (మధుర మీనాక్షీదేవి గుఱించి వ్రాయబడెను).

బాపనయ్య – సోంపల్లె : "స్వర్ణశ్రీ" జననము : 20 వ శతాబ్దము : నివాసము : దుగ్గిరాల – గుంటూరుజిల్లా. జన్మభూమి : నూతక్కి. పత్రికలకు వ్యాసములు, గీతములు, నాటకములు వ్రాయువారు. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) మధురగీతి (పద్యసంకలనం) (2) ఆత్మజ్యోతి (నాటిక) మొ.

బాపన్న – మేకా : జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. నివాసము : ఆచంట – నరసాపూర్ తాలూకా. కమ్మకులజుడు. తండ్రి : నాకయ్య. తల్లి : చెల్లమ్మ.

రచనలు : (1) ఆచంట రామేశ్వర శతకము (2) మదనగోపాల శతకము మొ.

బాపినీడు – మాగంటి (యమ్. యస్. సి.) : జననము : 14 ఆగష్టు 1895 సం.రము. నివాసము : చామర్లకోట–తూర్పుగోదావరిజిల్లా. అసహాయోద్యమమున పాల్గొన్నధీరులు. సంఘ సంస్కర్తలు. ఆంధ్రదేశ హరిజనసేవకసంఘ కార్యదర్శి. ప్రచురణశాఖామంత్రిక పార్లమెంటరీ కార్యదర్శి. సుపరిచితభాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, సంస్కృతము మొ.

రచనలు : (1) తెనుఁగుతల్లి (2) పిల్లల బొమ్మలభారతము (3) ఆంధ్రసర్వస్వము (4) బాపూజీ చిత్రజీవితము (5) ఆంధ్ర వీరాంగనలు మొ.

బాపిరాజు – అడవి (బి. ఏ., బి. యల్.) : 'కులపతి' జననము : 1895 సం. జన్మస్థానము : సరిపెల్ల – భీమవరంతాలూకా. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : కృష్ణయ్య. కొంతకాలము భీమవరములో న్యాయవాది. బందరు ఆంధ్రజాతీయకళాశాలలో 4 సం. ఉద్యోగము. చెన్నపురిలో చలనచిత్రములలో చిత్రకళాదర్శకత్వము కొంతకాలము. చిత్రకళానైపుణ్యము వీరిసొమ్ము. లలితకళలయందు వీరికిఁగలకౌశలము మఱొకఆంధ్రున కుండెనో లేదో యనిపించును. కవిత, శిల్పము, చిత్రకళ, సంగీతము, నాట్యము అనువానియందు ప్రజ్ఞ అపారము.

రచనలు : నవలలు : (1) నారాయణరావు (2) హిమబిందు (3) కోనంగి (4) తుపాను (5) గోన గన్నారెడ్డి (6) శాంతిశ్రీ (7) మధురవాణి (8) అంశుమతి (9) శశికళ (10) బాజిమల్లి (11) వరుఁడు. పాటలు : (12) గోపూళి (13) హారతి

(14) తొలకరి. కథలు : (15) తరంగిణి (16) రాగమాలిక (17) అంజలి (18) బాపిరాజు కథలు. రేడియోనాటికలు : (19) ఉషాసుందరి (20) ఆంధ్రసాహ్రాజ్ఞి (21) కృతిసమర్పణం (22) దుక్కి-పెద్దులు (23) భగీరథీలోయ (24) తీర్థయాత్ర (వ్యాససంపుటి) (25) తూలికానృత్యం (26) అంజలి (27) వింధ్యాచలం మొ.

బాపిరాజు - బొడ్డు : జననము : జనవరి 1912 సం.రము. జన్మస్థానము : ఏలూరు - పశ్చిమగోదావరిజిల్లా. ఏలూరు సాహిత్యమండలి ఉపాధ్యక్షులు. సంస్కృతము, ఆంధ్రము, హిందీ, బెంగాలీ భాషలలో పండితులు.

రచనలు : (1) విపంచి (2) కాత్యాయని (ఖండకావ్యము) (3) కవిక (కథలు) (4) కాకవిలాసం (5) కొన్నికథలు మొ.

బాలకృష్ణ - పి : జననము : 1918 సం. జన్మస్థానము : భీమడోలు - పశ్చిమగోదావరిజిల్లా. స్వాతంత్ర్య సమరశూరులు. పరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము.

రచనలు : (1) భాగయరెడ్డి (నాటకము) (2) హరిజనోద్యమము (గద్యము) (3) మజో ప్రణాళిక (గేయములు) మొ.

బాలకృష్ణకవి : జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. తల్లి : లక్ష్మమమ్మ. తండ్రి : బాలయ్య.

రచన : వరదరాజశతకము (భక్తిజ్ఞాన నీతి శృంగారవిషయములు విభాగమొనర్చి వ్రాయఁబడినవి).

బాలభాస్కరుఁడు - అడిదము : జీవితము : 1808-1874 సం. ర మధ్యకాలము. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. తాత : భాస్కరామాత్యుఁడు. తండ్రి : సూరన. నివాసము : రెల్లివలస - విజయనగరము తాలూకా. శ్రీకృష్ణభూపతిచే సత్కరింపఁబడిన మహాపండితకవి. సమకాలికుఁడు : శిష్ట కృష్ణమూర్తిశాస్త్రి.

రచనలు : (1) శ్రీ వేంకటేశ్వరశతకము (2) సింహాద్రినృసింహ శతకము (3) భోగలింగశతకము (4) జానకీరామశతకము (5) శ్రీకృష్ణభూపతితారావళి (6) చాటువులు మొ.

బాలసుందరం – గాలి : జననము : 20 వ శతాబ్దము. జన్మస్థానము: పెదఆవుటపల్లి – కృష్ణాజిల్లా. నివాసము: మద్రాసు. పత్రికలకు కథలు, నాటికలు, వ్యాసములు వ్రాసి పంపుచుందురు. సుపరిచిత భాషలు : తెనుఁగు. ఇంగ్లీషు మొ.

రచనలు : (1) అపోహా (2) సత్యాగ్రహి (నాటకములు) మొ.

బాలకోటేశ్వరరావు-శిష్ట్లా : జననం : క్రీ.శ. 7 జూలై 1940 సం.రము.

జన్మభూమి, నివాసము : బోడసకుర్రు – తూ.గో. జిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : తిక్కనచరిత్ర.

బాలబ్రహ్మాచార్యులు – కోట్ల : జననము : క్రీ. శ. 1930 సం. ప్రాతము. జన్మభూమి : డోకూరు. సుపరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : రంగనాథ శతకము.

బాలరాజు – రత్నాకర : జననం : క్రీ. శ. 10 సెప్టెంబరు 1930 సం. జన్మభూమి : కాళసముద్రం – కదిరి తాలూకా, అనంతపురంజిల్లా.

రచనలు : (1) బౌద్ధయుగం (2) శ్రీరామానందలహరి మొ.

బాలసుందరం-వన్నెకూటి : జననం : క్రీ.శ. 15 సెప్టెంబరు 1911 సం. జన్మభూమి : వీరవల్లి – కృష్ణాజిల్లా. నివాసము : విజయవాడ.

రచనలు : (1) బలిదానము (2) వీరపడుచు (3) ఆదర్శభార్య (4) నవయుగము మొ.

బుచ్చయ్యలింగశాస్త్రి – ముదిగొండ : జననం : క్రీ. శ. 19 శతాబ్దము. ఆరాధ్యబ్రాహ్మణులు. శైవులు.

రచన : శ్రీ శివభక్తవిజయము (దాదాపు 40 శివభక్తుల చరిత్రము).

బుచ్చయ్యశాస్త్రి – బొగ్గవరపు : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసము : రాజమండ్రి – తూ. గో. జిల్లా.

రచన : శివమహాపురాణము (ఆంధ్రీవ్యాఖ్యానము – 7 భాగములు).

బుచ్చిరామయ్య-కొర్లానపురి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దమని అంచనా.

రచన : నృసింహశతకము.

బుచ్చిపాత్రకవి-కాకరపర్తి : జననము : 1840 సం. ప్రాంతము. వైదిక బ్రాహ్మణులు. తండ్రి : కృష్ణకవి. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము మొ.

రచన : సత్యవతీపరిణయము (శ్రీ మహారాజా గోడే నారాయణ గజపతిరాయనింగారికి అంకితము చేయబడినది).

బుచ్చిబాబు – (వేంకటసుబ్బారావు – శివరాజు) (ఎమ్.ఏ.) : జననము: 1920 సం. విలాసము. హైద్రాబాదు కాలేజీలో ఆంగ్లభాషోపన్యాసకులు. సుప్రసిద్ధ కథానికారచయిత. ప్రసిద్ధ నవలారచయిత. చిత్రకారులలో మేటి.

రచన : (1) చివరకు మిగిలేది (2) ఆశాప్రియ (3) కలలో కన్నీరు (4) చైతన్యస్రవంతి (5) దారినపోయేదానయ్య (6) ఆత్మవంచన (7) ఎల్లోర మొ. వీరు ఆంగ్లమునందును కథలు వ్రాయుదురు.

బుచ్చిరాజు-పెనుమచ్చ : జననము : 1870 సం. ర ప్రాంతము. నివాసము : కర్లపాలెము. క్షత్రియకులము. తండ్రి: వెంకటపతిరాజు. సమకాలికులు : మాడభూషి వేంకటాచార్యకవి, గోపీనాథము వేంకటాచార్యకవి మొ.

రచన : పరతత్త్వ ప్రకాశిక (కపిలదేవహూతీసంవాదము).

బుచ్చి వేంకట్రాయుడు – అడిదము : జననము : క్రీ. శ. 1820 సం. ప్రాంతము. తాత : సూరకవి. తండ్రి: బాలభాస్కరకవి. నివాసము : విజయనగరము – అన్నమరాజుపేట. రెవెన్యూ ఇన్స్పెక్టరు పదవి.

రచన : శంకరశతకము (128 పద్యములు).

బుచ్చి సుందరరామశాస్త్రి – మాదవపెద్ది : జననము : 20 వ శతాబ్దము. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) ఉమర్ ఖయ్యాం (2) పంచవటి (3) సుభాషితము (4) బృందావనం (5) మృత్యుంజయం (6) శబరి (7)శృంగార చాటువులు మొ.

బుజ్జాయి-(శాస్త్రి. డి. యస్) : జననము : 1932 సం. ర. నివాసము : హైద్రాబాదు. విమర్శాత్మకములగు చిత్రములు పత్రికలకు పంపెదువారు.

రచనలు : (1) బొనిసపిల్ల (2) పద్మిని (3) పిల్లలు–పువ్వులు మొ.

బైరాగి చౌదరి – ఆలూరి : "బైరాగి" జననము : 1925 సం.రము. జన్మస్థానము : అయితానగరము – తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా. చందమామ ప్రచురణల సహాయసంపాదకులు. సుపరిచిత భాషలు : తెలుఁగు, హిందీ మొ.

రచనలు : (1) దివ్యభవనము (కథలసంపుటి) (2) కవిత (3) చీకటి నీడలు (4) నూతిలో గొంతుకలు (5) త్రిశంకు స్వర్గం (6) బదలీకీ రాత్ (హిందీఖండకావ్యము) (7) ఇదా నాగరికత మొ.

బ్రహ్మన్న – పంతుల : జననము : 19 వ శతాబ్దము. సుపరిచిత భాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) ఇందుమతీ పరిణయము (ప్రబంధము) (2) భాగవత కలాపము (శృంగారగీతములు – దరువులు) (3) ధనంజయ మహారాజ శతకము మొ.

బ్రహ్మయ్యశాస్త్రి – కాశీభట్ల : "విమర్శకాగ్రేసర" జననము : 1863 సం.రము. నిర్యాణము : 1940 సం. జన్మస్థానము : పలివెల గ్రామము – తూర్పుగోదావరిజిల్లా. నివాసము : కాకినాడ. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : బ్రహ్మావధాని. తెలంగాణ్య బ్రాహ్మణుడు.

రచనలు : (1) సంస్కారవిషయక వ్యాసములు 24 (2) ఆధ్యాత్మ విషయక వ్యాసములు 16 (3) ప్రకృతిశాస్త్ర విషయక వ్యాసములు 11 (4) మతధర్మవిషయక వ్యాసములు 43 (5) కవిత్వ విషయక వ్యాసములు 16 (6) సాహిత్య విషయక వ్యాసములు 60 (7) సైంధవవధ (8) మంగతాయి (9) నన్నయభట్టారక చరిత్రము (10) కురుపాండవదాయభాగ నిర్ణయము (నాటకము) (11) ఉపన్యాసపయోనిధి (12) తారకతారావళి (13) పర్వత సందర్శనము (14) భాస్కరోదంతము (15) మనువసు ప్రకాశిక (16) పెద్దాపురసంస్థాన చరిత్రము (17) ప్రాయశ్చిత్త పశు నిర్ణయము మొ.

భక్తవత్సలం – నేలటూరి (ఎమ్. ఏ.) : "విద్వాన్" జననము : 8 ఆగష్టు 1914 సం. స్వగ్రామము నెల్లూరు. మదరాసు వివేకానంద కళాశాలలో తెలుఁగుశాఖయందు ప్రధానాచార్యులు. శ్రీరామ కృష్ణప్రభ యనెడు మాసపత్రికకు సంపాదకులు. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఆంగ్లము మొ.

రచనలు : (1) హిందూదేశచరిత్ర సంగ్రహము (2) దండి వ్రాసిన సంస్కృత దశకుమారచరిత్రకు ఆంగ్లానువాదము (3) శ్రీరామకృష్ణసూక్తిసుధ (4) భారతీయ మహిళ మొ.

భక్తవత్సలుఁడు - గుఱ్ఱంకొండ : జననము : క్రీ. శ. 1860 సం. ప్రాంతము. శ్రీరామానుజాచార్యుని కరుణచే తానొక శతకమ వ్రాయగల్గితినని కవి చెప్పుకొనెను.

రచన : సుబుద్ధి శతకము.

భద్రాద్రి రామశాస్త్రి - శొంఠి : జననము : 1856 సం. నిర్యాణం: 1915 సం. జన్మస్థానము: కొమరగిరి. వెలనాటి వైదిక బ్రాహ్మణులు, తల్లి : కామాంబ. తండ్రి : గంగరామయ్య. ఉర్లాముసంస్థాన పండితులు, పిఠాపురసంస్థానాస్థాన పండితులు. ఉభయభాషాకవి.

రచనలు : (1) కాళిందీపరిణయము (2) శంతనోపాఖ్యానము (ఆంధ్రప్రబంధములు) (3) చిత్రసీమ (కల్పితకథా కావ్యము) (4) శంబరాసురవిజయము (5) ముక్తావళి (సం) (6) అహోబల పండితీయ వ్యాఖ్య (7) లఘుకౌముది (ఆంధ్రటీక) (8) జగన్నాథక్షేత్రమాహాత్మ్యము (సం) (9) శ్రావణ మహోత్సవ తారావళి (సం) (10) మల్లిక (నవల) (11) శివరామశతకము (12) శ్రీరామవిజయము మొ.

భరతముని : (భావరాగతాళసమ్మేళన పండితుఁడు).

రచనలు : (1) నాట్యశాస్త్రము (నాట్యవేదము) (2) లక్ష్మీస్వయంవరము (నాటకము).

భరద్వాజ - రావూరు : జననము : 1926 సం. రము. నివాసము : హైద్రాబాదు. జన్మస్థానము : మోగులూరు. సుప్రసిద్ధకథానికా రచయిత.

రచనలు : (1) జీవనది (2) కల్పన (3) చిత్రగ్రహము (4) అనూరాధ (5) నర (క) లోకం (6) ఉన్నది - ఊహించేది (7) జయంతి (8) అపశ్రుతులు (9) పుత్రకామేష్టి మొ. పెక్కు నాటికలు, కథలు. హిందీ, కన్నడ, తమిళ, ఇంగ్లీషు భాషలలో ప్రకటింపఁబడినవి.

భానుమూర్తి-వేమరాజు : జననము : 25 డిసెంబరు 1923 సం. రము. నివాసము : మద్రాసు-మైలాపూర్. సుపరిచితభాషలు : తెలుఁగు, ఇంగ్లీషు, తమిళము మొ.

రచనలు : (1) సైన్సుకథ (2) శబ్ద ప్రపంచము (3) జీవవికాసము (4) తొలి మానవులు (5) అణువులు-పరమాణులు (6) సుందర ప్రకృతి (7) విజ్ఞానమంటే? (8) రైలు కథ (9) అంతరిక్షంలో ప్రయాణం (10) వెలుగు (11) ప్రసిద్ధవిజ్ఞానులు (అనువాదం).

భారతీదేవి - దేశిరాజు : జననము : 20 వ శతాబ్దము. నివాసము : బాపట్ల. తల్లి : అన్నపూర్ణమ్మ. తండ్రి : చంద్రమౌళి చిదంబర రావు. భర్త : రామచంద్రరావు. బాపట్ల మహిళాసంఘ కార్యదర్శిని.

రచనలు : (1) కాంతాశతకము (2) ముక్తాంబ (నాటిక) (3) దేశసేవ, ఖాదీధారణ, కవితాభ్యాసము అను శీర్షికలపై ఖండ కావ్యములు (4) ముద్దుకృష్ణ గోవిందకృష్ణ అను శతకము మొ.

భారతీరత్నాకరాంబ - నేమాని : జననము : 20 వ శతాబ్దము. జన్మస్థానము : బెల్లంపూడిగ్రామము - రాజోలుతాలూకా, తూర్పు గోదావరిజిల్లా. తల్లి : సీతమ్మ. తండ్రి : ఖండవిల్లి సూర్యనారాయణ. భర్త : సుబ్బారావు, బి. ఏ. వితంతువు. ఆంధ్రోపాధ్యాయిని.

రచనలు : (1) నిర్మల (As you like it అను కావ్యమునకు అనువాదము) (2) భారతీ నక్షత్రమాలిక (3) రుద్రమదేవి (4) విజయదశమి (5) ఖడ్గతిక్కన మొ.

భార్గవ విద్యాదేవ - కులపతి (యమ్.ఏ.) : జననము : 20 వ శతాబ్దము. గుంటూరు హిందూకళాశాలలో ఆంధ్రాచార్యులు.

రచనలు : (1) శివసాహస్రి (2) అంబికాసాహస్రి (3) ఇందిరా సాహస్రి (4) రసవాహిని మొ.

భావయ్య చౌదరి - క్రొత్త : జననము : 2 జూన్ 1897 సం. రము. నివాసము, జన్మభూమి : సంగం - జాగర్లమూడి, గుంటూరుజిల్లా. సుప్రసిద్ధపరిశోధకులు. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు.

రచనలు : (1) వ్యామోహము (2) సగర పట్టాభిషేకము (3) గోపాల శకటము (4) కమ్మవారి చరిత్ర (3 సంపుటాలు) (5) దేవరహస్యాలు (6) సంగభూపాలీయం (7) కల్పవల్లి మొ.

భాస్కరరాజు - దింటకుర్తి : జననం : క్రీ. శ. 12 సెప్టెంబరు 1903 సం. రము. జన్మభూమి : కపిలేశ్వరపురం - కృష్ణాజిల్లా. అభ్యస్త భాషలు : తెలుఁగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు.

రచనలు : (1) భారతీయము (2) కిరణావళి (3) శుష్క-వేదాంత గజకేసరి (4) తారావళి మొ.

భాస్కరరావు - కొల్లిపర : "ఆచార్య బోధిభాస్కర" జననం : క్రీ. శ. 10 నవంబరు 1922 సం. రము. జన్మభూమి : కొల్లిపర. అభ్యస్తభాషలు : తెలుఁగు, సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు.

రచనలు : (1) ధర్మచక్రప్రవర్తనం (పద్యాలు) (2) శంకరాచార్యుఁడు ప్రచ్ఛన్న బౌద్ధుఁడేకాదు - ప్రత్యక్ష బౌద్ధుఁడు (3) బుద్ధశతకము (4) గీతోపనిషత్తు (5) బుద్ధిష్టు ప్రణాళిక (6) జాత్యహంకారము (7) భోగము మొ.

భాస్కరరావు - టి. (యమ్. ఏ.) : "సూర్తి శ్రీ" జననము: 1930 సం.రము. పుట్టుక చోటు : కాకినాడ. నివాసము : గుంటూరు. ఎ. సి. కళాశాలలో ఆంధ్రాధ్యాపకులు. సుపరిచితభాషలు : తెలుఁగు, సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) జీవయాని (2) కస్నిటిజాలు (3) అహల్య (4) శేషకవిత (5) మహాశ్వేత (6) శకుంతల (7) ఆనందమఠం నవలలు) (8) పరిణతి (9) మాటలతో

భాస్కరరావు – వాసిరెడ్డి : జననము : 2 సెప్టెంబరు 1914 సం.రము. జన్మస్థలం : వీసలపాడు – నందిగామ తాలూకా, కృష్ణాజిల్లా. అఖిలభారతాభ్యుదయ రచయితల సంఘకార్యనిర్వాహక సభ్యులు.

రచనలు : (1) పోతుగడ్డ (2) సమాధి (3) సాహిత్యం – సమాజం (4) ముందడుగు (5) అపనింద (6) మా భూమి మొ. నాటకములు.

భీమన్న – బోయి : జననము : 1912 సం. రము. జన్మస్థానము : మామిడికుదురు – రాజోలు తాలూకా, తూర్పుగోదావరిజిల్లా. పండితకవి. తూర్పుగోదావరి జిల్లాబోర్డు ఉద్యోగము. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) మధుబాల (2) రాగోదయము (3) దీపసభ (4) పైరుపాట (5) రాగవాశిష్ఠము (6) జానపదుని జాబులు (7) పాలేరు (8) కూలిరాజు మొ.

భుజంగరావు – ఆలూరు : జననం : క్రీ.శ. 10 జూలై 1930 సం.రం. జన్మస్థలం : పొనూరు – గుంటూరుజిల్లా. నివాసము : కొలిమిగుండ్ల – కర్నూలుజిల్లా.

రచనలు : (1) అంతాగమ్మత్తు (2) పరాజయం (3) గబన్ (4) వాయుగుండం (అనువాదములు).

భుజంగరావు – మంత్రిప్రగడ : "కవిరాజు, దర్శనాచార్య" జననము : 1876 సం. నిర్యాణము : 1940 సం.రము. జన్మస్థానము : ఏలూరు. దత్తత తల్లి : విజయలక్ష్మమ్మ. తండ్రి : మల్లికార్జున ప్రసాదరావు. ఆంధ్రాంగ్ల సంస్కృతములందు విశేషపరిశ్రమ చేసినవారు. అవధానకవి. మంజువాణీపత్రికా ప్రచురణకర్తలు. లక్కవరము జమీందార్లు. హేలాపుర ప్రధాని.

రచనలు : (1) దిలీపచరిత్రము (2) మార్కండేయేశ్వర చరిత్రము (3) గోఖలే చరిత్రము (4) ఉత్తరరామచరిత్రము (5)

హరిశ్చంద్ర (నాటకము) (6) మైరావణుఁడు (7) మోహ లేఖావళి (8) మాల్కి- సువార్త (9) పదార్థవిజ్ఞానశాస్త్రము (10) పాండవాజ్ఞాతవాసము (11) పరమపురుషాన్వేషణము (12) చిత్రహరిశ్చంద్రనాటకము (13) చారుమతీ పరిణయము (14) విజయాంక సాహసము (15) అభిజ్ఞానశాకుంతలము (16 నచనసైషధము (17) వాసంతిక (18) వ్యవసాయము (19) ఆంధ్ర కథా సరిత్సాగరము (20) రాజహంస (21) మార్కండేయ శతకము (22) మధుప విహారము (23) లూకాసువార్త (24) దీనరత్నమణి శతకము (25) అగ్నిరాముని మరణావేదనము (26) తత్వమీమాంస (27) ఉత్తర రామ చరిత్రము (28) ఆధునిక జీవితములు (29) కలియుగ నటనామృతము (30) వసంత కుసుమము (31) వారకాంత (32) శివగీతలు (33) సుశీల (34) సర్వమంగళా శతకము (35) నీతివాక్య రత్నావళి (36) శివపురాణము (37) కస్తూరి తిలకము (38) కవుల చరిత్ర మొ.

భోగరాజు - పోడూరి : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) రాధ (పద్యకావ్యము) (2) లేచినవేళ (హాస్య నాటిక) (3) వెలుఁగునీడలు (ఖండకావ్యము) మొ.

మద్దయ్య - కొప్పెర్ల (బి. ఏ.) : జననము : 1 జూలై 1937 సం.రము. నివాసము : నూనెపల్లె-నంద్యాలతాలూకా, కర్నూలుజిల్లా. తల్లి : బాలమ్మ. తండ్రి : సుబ్బయ్య. తెలుఁగువిశారద, హిందీ రాష్ట్ర భాష పరీక్షలలో ఉత్తీర్ణులు. అభ్యుదయ సాహిత్యము. నవ్యాంధ్ర సాహిత్యరంగమున కృషిచేయుచున్నవారు. హైద్రాబాదు నవ్య సాహితీసమితి సభ్యులు. నంద్యాల నవ్యకళామండలి సహాయ కార్యదర్శులు.

రచనలు : (1) బంగారుతీఁగలు (గేయములు) (2) ఖండకావ్య ములు (3) సాహిత్యవ్యాసములు.

మనోహరరావు - డి : జననం : క్రీ.శ. 8 డిసెంబరు 1937 సం.రము. జన్మభూమి : నంద్యాల - కర్నూలుజిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల, హిందీ భాషలు.

రచనలు : (1) వైదేహి (2) హత్యలు - అనర్థాలు (3) ఊర్వశి (4) ప్రాణప్రియ (5) ఊహాకందని ఊర్మిళ మొ.

మలయాళస్వామి : జననము : క్రీ. శ. 1880 సం.ర ప్రాంతము. ఆంధ్ర గీర్వాణ భాషలయందు సాటిలేని పండితశిఖామణి. నివాసము : వ్యాసాశ్రమము - యేర్పేడు - చిత్తూరుజిల్లా.

రచనలు : (1) బ్రహ్మవిద్య (2) సన్న్యాసయోగము (3) యజ్ఞము (4) శ్రీ వేంకటేశాది పూజాపంచరత్నమాల (5) స్తోత్రమంజరి (6) భగవద్గీత (7) మహావాక్యచతుష్టయము (8) బ్రహ్మను సంధానము (9) సూర్యనమస్కారములు (10) శుష్క-వేదాంత తమోభాస్కరము (11) స్వబోధసుధాకరము (12) ఓంకారము (13) ధర్మసేతువు (14) ఉపదేశామృతము (15) గీతాశయము (16) ఓంకారసత్రయాగము (17) లోకోద్ధారకము (18) బాల యోగిని (19) బ్రహ్మవిద్య (20) యథార్థభారతి (21) జ్ఞానామృతము (22) ధ్యానామృతము (23) ప్రశ్నోత్తర మాణిక్యమాల (24) పాతంజల యోగశాస్త్రము (25) ఈశ్వరకృప (26) సుప్రబోధము (27) సాంఖ్యయోగము మొ. పెక్కులు గలవు.

మల్లపరాజు - ఎట్టమిల్లి : జననం : 20 వ శతాబ్దము. పశ్చిమ గోదావరిజిల్లా వాస్తవ్యులు.

రచన : గిరిజాపరిణయము (ప్రబంధము).

మల్లియ్యశాస్త్రి - పురాణపండ : జననము : 1858 సం. నిర్యాణము : 1926 సం. జన్మస్థానము : పెదతాడేపల్లి. నివాసము : ఖండవిల్లి, పిఠాపురం, రాజమహేంద్రవరము. తల్లి : రామమ్మ. తండ్రి : భద్రయ్యశాస్త్రి. ఆరామ ద్రావిడబ్రాహ్మణులు.

రచనలు : (1) ఉపనిషత్కథలు (2) లోకనీతిసారము (3) ప్రభావతీ ప్రద్యుమ్నవ్యాఖ్య (4) సుభద్రాపరిణయవ్యాఖ్య (5) ఆంధ్రీకృత బ్రహ్మసూత్ర భాష్యము (4 సంపుటములు) మొ.

మల్లికార్జునకవి – భట్టారం : జననం : 30 నవంబరు 1932 సం.రము. నివాసము : నెల్లూరు. వ్యాసరచయిత.

రచనలు : (1) నందినీకావ్యము (2) ఆంధ్రీకృత పుష్పబాణ విలాసము (3) సుధర్మ (4) లవంగీజగన్మోహనము మొ.

మల్లికార్జున పండితారాధ్యులు : జననము : 19 వ శతాబ్దము.

రచనలు : (1) అగస్తేశ్వర శతకము (2) శ్యామలాంబ శతకము.

మల్లికార్జునరావు – యరసూరి : జననం : క్రీ. శ. నవంబరు 1908. జన్మభూమి : శ్రీకాకుళం – కృష్ణాజిల్లా. నివాసము : రాజమండ్రి. ప్రైవేట్ ప్రిన్సిపాల్, సంస్కృత కళాశాల.

రచనలు : (1) మాళవికాగ్నిమిత్రము (ఆంధ్రీకరణము) (2) రత్నావళి (ఆంధ్రీకరణము) (3) కళాపూర్ణోదయము (సంస్కృతీకరణము – గద్య) మొ.

మల్లికార్జునశాస్త్రికవి – మిక్కిలి : జననము : క్రీ. శ. 1850 సం. ప్రాంతము. జన్మస్థానము : దంగేరు – తూ. గో. జిల్లా. నివాసము : పెద్దాడ – కాకినాడ తాలూకా. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) నాచికేతూపాఖ్యానము (2) రామచంద్ర చరిత్రము (3) విక్రమార్క చరిత్రము (4) భేతాళపంచవింశతి (5) భగవద్గీత (6) రాఘవశతకము (7) సద్గురుస్తవరాజము.

మల్లికార్జున సిద్ధాంతి : జననము : 22 మార్చి 1923 సం. రము. నివాసము : నెల్లూరు. జన్మస్థానము : కావలి. కథానికారచయితలు.

రచనలు : (1) ఎవరెస్టు శిఖరారోహణం (2) బొమ్మలపెళ్లి (పిల్లల పాటలు) (3) ఎవరెస్టుశిఖరారోహణ విజయం.

మహాశంకర్ - జంధ్యాల : జననము : 1935 సం.ర ప్రాంతము. గుంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాలాధ్యాపకులు.

రచనలు : (1) సాహిత్య సమాలోచనము (2) ఆంధ్రమహాభారతావతరణము (3) విశ్వకవి రవీంద్రుడు (4) నవ్యకావ్యములు (5) ప్రపంచమంతా నాటకరంగం (6) మహాకవి జాన్ కీట్సు (గేయములు) (7) ప్రణయరాత్రి అభాగ్యురాలు మొ.

మహమ్మద్ - హుస్సేన్ : జననము : 20 వ శతాబ్దము. నివాసము: దొరసానిపాడు - పశ్చిమగోదావరిజిల్లా. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఉర్దూ, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) భక్తకల్పద్రుమశతకము (2) సుమాంజలి మొ.

మహాదేవశాస్త్రి - ముసునూరి : జననము : 15 అక్టోబరు 1931 సం. జన్మస్థానము : రాజమహేంద్రనరము. తల్లి : సూరమ్మ. తండ్రి : వేంకటశాస్త్రి. తాత : మహాదేవశాస్త్రి. నివాసము : నల్లగొండ జిల్లా. సుపరిచితభాషలు : తెనుఁగు, హిందీ, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) ఆదర్శవిద్యార్థులు (కథలు) (2) కొంచెకిష్టయ్య (నాటిక) (3) స్వార్థపరులు (నాటకము) (4) భిక్షుకుడు (5) బాలశతకము (6) గణపతి, కీరసందేశము, గ్రామీణోపాధ్యాయుడు, గ్రామము మున్నగుశీర్షికలపై పద్యములు. వీనిలో భిక్షుకుడు అను శీర్షికతప్ప మిగిలినవన్నియు అముద్రితములు.

మహాదేవుఁడు-బుద్ధవరపు (బి.ఏ.బి.యల్.) : జననము: 1890 సం.రం. తండ్రి : సోమసుందరం. అన్న : సాంబశివరావు. నివాసము : రామచంద్రపురం - తూర్పుగోదావరిజిల్లా. న్యాయవాదవృత్తి.

రచనలు : (1) రామాయణచంపువు (ఆంధ్రీకరణము) (2) సూత సంహిత (3) కువలయానందము (4) మాఘకావ్యము (అనువాదములు) ఇంకను ఆంగ్లమునుండియు వెక్కు- అనువాదములు కలవు.

మహాలక్ష్మమ్మ - వాజపేయాజుల : జననము : 19 వ శతాబ్దము. భర్త : శ్రీరామసుబ్బరాయశాస్త్రివర్యులు. నివాసము : జటప్రోలు.
రచనలు : (1) పోతన భక్తివైరాగ్యములు (2) భారతసీతలు (3) కొన్ని కావ్యములు.

మహాలక్ష్మీసుందరమ్మ - కొళ్లకూరి (యమ్.ఏ.) : జననము : 1914 సం. నిర్యాణము: 1945 సం. జన్మస్థానము : మద్రాసు. తల్లి : బాలాంత్రపు శేషమ్మ. తండ్రి : సుందరయ్య. భర్త : కా. శేషయ్య. మద్రాసు క్వీన్ మేరీ కళాశాలలో ఆంధ్రోపన్యాసకురాలు.
రచనలు : (1) ప్రబోధసుధాకరము (2) హంసవిజయము (సంస్కృతీకరణము) (3) మహిళామర్యాద (4) కొన్ని ఆంగ్లరచనలు మొ.

మహాస్వామి శ్రీకుమార ఆదివరాహాచార్యులు - తిరుక్కోవలూరు: జననం : క్రీ. శ. 1895 సం.రము. జన్మభూమి : చీరాల. ఆంధ్ర గీర్వాణభాషాకోవిదులు.
రచనలు : (1) శ్రీ రామానుజ చరిత్రము (2) విశుద్ధపరకాలము (3) శ్రీ ప్రసన్నమార్కండేయము (4) శ్రీ మన్మంత్రత్రయార్థ వివరణము (5) స్తోత్రరత్నము మొ.

మహీధర్ - దండమూడి : జననము : 15 జనవరి 1930 సం.రము. విలాసము - అఖిలభారత రేడియో కేంద్రము : హైద్రాబాదు. హిందీనుండి పెక్కుకథలను తెనుఁగుచేసినవారు. సుపరిచితభాషలు : తెనుఁగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు మొ.
రచనలు : (1) మహీధర కథలు (2) మేడిపండు మొ.

మాణిక్యశర్మ - చక్రావధానుల : జననము : క్రీ.శ. 1900 ప్రాంతము.
రచనలు : (1) సంపూర్ణ భారతం (2) సంపూర్ణ రామాయణం (3) శ్రీకృష్ణ రాయబారం (4) పద్మవ్యూహం (5) కనక తార (6) సంగీత కృష్ణలీల (7) లవకుశ మొ.

మాణిక్యాంబ – గ్రంథి : జననము : 19 వ శతాబ్దము. తండ్రి : పందిరి వీరన్న. : భర్త : గ్రంథి నాగరాజు. శైవమతస్థురాలు. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము మొ.

రచన : గురుపూజా శతకము మొ.

మాధవరాయ శర్మ-జమ్మలమడక : "భాషాప్రవీణ, సాహిత్యవిద్యా ప్రవీణ" జననము : 17 ఏప్రిల్ 1907 సం.రము. జన్మస్థానము : తాటిపట్టు – తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా. తెనాలి, నెల్లూరు, గుంటూరు కళాశాలలలో ఆంధ్ర నిర్వాణ భాషాధ్యాపకులు. ఆంధ్ర సాహిత్య అకాడమీ సభ్యులు. బిరుదములు : దర్శనాచార్య, మహోపాధ్యాయ, లాక్షణిక శిరోమణి, సాహిత్యాచార్య, శాస్త్ర విశారద మొ.

రచనలు : (1) నవరస గంగాధరము (2) నాట్యవేదము (3) ధ్వని సారము (4) కావ్యప్రకాశము (5) ఆంధ్ర ప్రతాపరుద్రీయము (6) గీతాసూత్రనవతి (7) భక్తితంత్రము (8) శ్రీ మంత్ర శాస్త్రము మొ.

మాధవరావు – విన్నకోట : "సవ్యసాచి" జననము : 15 ఏప్రిల్ 1899 సం. రము. జన్మస్థానము : గుడివాడ (సత్యనారాయణ పురము) – కృష్ణాజిల్లా. ఆంధ్ర నలంద సంస్థాపకులు. పత్రికలకు తమ బిరుదనామముతో పద్య గద్యాత్మక వ్యాసములు పంపెడు వారు. సుపరిచిత భాషలు : తెనుఁగు, సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) రసోదయము (2) కావ్యాలోకనము (3) విజయ నగర సామ్రాజ్య – సాహిత్యవికాసం మొ.

మాధవశర్మ – పాటిబండ : జననము : 26 ఏప్రిల్ 1910 సం. రము. పండితకవి. భావకవిత్వముపై పరిశోధకవ్యాసములు వ్రాయువారు. ఉమ, వీణ మొ. పత్రికల సంపాదకులు.

రచనలు : (1) చారుణి (2) [illegible]గానందము (3) గిరికపెండ్లి (4) రాజశిల్పి (ఆంధ్ర విశ్వ విద్యాలయము ద్వారా మొదటి బహుమానము గొన్న పుస్తకము) మొ.

మారుతిరావు - గొల్లపూడి : జననం : క్రీ. శ. 1920 సం. ప్రాంతము.

రచనలు : (1) అనురాగాలూ - అంతఃకరణలూ (2) రజనీకాంత్ (3) చీఁకటిలో చీలికలు మొ.

మార్కండేయశాస్త్రి-పిల్లల మఱ్ఱి : "విద్వాన్" నివాసము : గురివెంద గుంట అగ్రహారము - కృష్ణాజిల్లా. తల్లి : మహాలక్ష్మి. తండ్రి : వేంకట సుబ్బయ్య. సమస్తశాస్త్రములు చదివిన మహామేధావి.

రచన : కల్లోలము (బెల్లంకొండ రామారావుగారి సిద్ధాంతసింధువు నకు ఆంధ్రానువాదము).

మాలకొండారెడ్డి-ఉందేల : జననము : 23 ఆగష్టు 1932 సం.రము. జన్మస్థానము : నెల్లూరు. విలాసము : ఉస్మానియా సివిల్ ఇంజనీరింగ్ కళాశాలోపన్యాసకులు - హైద్రాబాదు.

రచనలు : (1) కాంతి చక్రాలు (పద్యసంకలనం) (2) వివేకానందుఁడు (పద్యము) 3) నేతాజీ చరిత్ర మొ.

మిత్రశ్రీ : జననము : 28 జూన్ 1928 సం. రము. జన్మస్థానము : పత్తికొండ.

రచనలు : (1) అనార్కల్ (నాటకము) (2) శారద (సాంఘికనవల) (3) పెక్కు అపరాధపరిశోధక నవలలు.

ముత్యంరెడి-ఐ. : జననము : 1934 సం.రము. నివాసము : అనంతగిరి. సిరిసిల్ల తాలూకా - కరీంనగర్ జిల్లా. సుపరిచితభాషలు : తెలుఁగు, ఇంగ్లీషు, ఉరూ, హిందీ మొ.

రచన : చదువరి (పద్యసంకలనం) మొ.

ముద్దుకృష్ణ - సోమినేని : జననము : 7-2-1899 సం. జన్మస్థలం : రాజమండ్రి. నివాసము : మద్రాసు. నాటకరచయిత. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) అశోకం (2) టీ కప్పులో తుపాను (3) భీష్మా విలాపంలో భామాసలాపం అనే నాటికలు (4) అనార్క్-లి (5) ఆడవాళ్ళ తెల్వి (6) ఎక్కడికి? (కథలు) మొ.

మునినాథకవి - పరవస్తు : క్రీ. శ. 1900 సం. ప్రాంతమువాఁడు. నివాసము : కేశవపురము - హైదరాబాదు రాష్ట్రము.

రచనలు : (1) లలితా శతకము (2) లక్ష్మీశతకము.

మునిరామయ్య - ఎ : జననము : క్రీ. శ. 5 అక్టో. 1939 సం. జన్మ భూమి : తిరుపతి - చిత్తూరుజిల్లా. సుపరిచితభాషలు : తెలుఁగు, ఇంగ్లీషు.

రచనలు : (1) అదృష్టవాసులు (2) వేంకటేశ్వర భజనకీర్తనలు మొ.

మునిస్వామి - మీసరగండ : జననము : క్రీ. శ. 19 వ శతాబ్ది మధ్య కాలము. విశ్వకర్మకులము. నివాసము : వడమాలపేట - తిరుపతి ప్రాంతము.

రచన : రఘురామ శతకము.

మురళీకృష్ణ : కప్పగంతుల : జననం : క్రీ. శ. 1915 సం. ప్రాంతము.

రచనలు (1) నిరుద్యోగి (2) యుగధర్మం (3) పడగలెత్తిన కాలం (4) నిరీక్ష (5) భారతనాయకులు (బాలసాహిత్యం) (6) నెహ్రూ పంచశీల (7) చరితార్థులు (8) మహామంత్రియుక్తి (9) మాకేలోకం (10) మన రాష్ట్రపతి (11) గోపీచదువు (12) భారతవీరులు మొ.

మురళీధర్ – అడవికొలను : జననము : 1925 సం.ర ప్రాంతము. విలాసము : ఉస్మానియా యూనివర్సిటి–హైద్రాబాదు. పత్రికలకు గద్యపద్యాత్మకములగు కథలు, కావ్యాలు, నాటికలు వ్రాయువారు. రచనలు : (1) మహోగిరీశం (2) సుడిగాలి – జడివాన (ఏకాంకిక నాటికలు) (3) గీతాంజలి (రవీంద్రనాథటాకూరు మూలమున కనువాదము) మొ.

మూర్తి – యమ్. యస్. : జననము : 27 జూలై 1913 సం.రము. నివాసము : కాకినాడ – తూర్పుగోదావరిజిల్లా. సుపరిచితభాషలు : తెనుఁగు, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) ఆంధ్రశ్రీ (2) రాజనర్తకి (నాటకములు) (3) పాంచాలిపాత్ర పరిశీలనము మొ.

మూర్తిరాజు – నండూరి (బి. ఏ.) : జననము : 1884 సం.రము. నివాసము : పాలతోడు – రామచంద్రపురం తాలూకా, తూర్పు గోదావరిజిల్లా. ఆర్వేల నియోగిబ్రాహ్మణులు. పెక్కు ఆంగ్ల గ్రంథములకు ఆంధ్రానువాదము చేసినవారు.

రచనలు : (1) వివేకానందోపన్యాసములు (2) జపానుచరిత్ర (3) భక్తియోగము (4) కర్మయోగము (5) సనాతన ధర్మములు (6) శక్తిమతి (7) హేమ్లెట్ నాటకము (తెనుఁగు సేత) (8) రామానందము మొ.

మృత్యుంజయకవి – క్రొత్తలంక : జననము : 19 వ శతాబ్దము. శైవబ్రాహ్మణులు. నివాసము : కొమరగిరి – గోదావరిమండలము. తండ్రి : విశ్వనాథము. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) ధరాత్మజాపరిణయము (ద్వ్యర్థికావ్యము. దీనికే సీతా పార్వతీ కళ్యాణమని నామాంతరము) (2) నిరోష్ఠ్య నల చరిత్రము (5 ఆశ్వాసముల పద్యకావ్యము) (3) బృహన్నారదీయము (ఆఱు ఆశ్వాసముల ప్రబంధము) మొ.

మృత్యుంజయరావు - అక్కిరాజు : జననము : 29 జనవరి 1938 సం. రము. జన్మస్థానము : గుత్తికొండ. సుపరిచితభాషలు : తెలుఁగు, సంస్కృతము, ఇంగ్లీషు మొ.

రచనలు : (1) శ్రీనాథునిదేశము (విమర్శనము) (2) పదవారణాలు ఆంధ్రులం (3) కల్పలత (విమర్శ) (4) వేదాంతి (వ్యాసావళి) (5) కథానికాగుచ్ఛము (6) గేయసంపుటి (7) ఖండకావ్యము (8) కాలేజి విద్యార్థి (సాంఘిక నాటిక) (9) కల్పవల్లిక (నవల) మొ.

మేధాదక్షిణామూర్తి - నాదెళ్ల (యమ్. ఏ.) : జననము : 26 జనవరి 1894 సం.రము. తండ్రి : పురుషోత్తమకవి.

తెలుఁగు రచనలు : (1) ముక్తికాంతామణీ శతకము (2) పితృ చరిత్రము (3) ఉత్తమనీతిభాస్కరము (4) ఉత్తమజీవయాత్ర (5) పరమహంస ప్రబోధము (6) శ్రీ వేమనయోగీయము (7) శ్రీమద్భక్తపురాణము (8) శ్రీ గురుదత్తసరస్వతీయము (9) శ్రీదత్తభావసుధారసము (10) ఆంధ్రకవిప్రశంస (11) ఉత్తమ యోగి వృత్తము (12) హాలికప్రశంస (13) యశోవిహారము (14) దశమగ్రహతారావళి (15) శ్రీకృష్ణసందేశము (16) సీతారామతారావళి (17) శ్రీసీతారామసుప్రభాతము (18) ఆంధ్రీకృత వేదాంత డిండిమము. సంస్కృతరచనలు : (19) అష్టకమాల (20) ప్రార్థనశ్లోకావళి (21) ఆత్రేయ శ్లోత్రానందము. మొ.

మోపెస్ - డి : (యమ్. ఏ.) : జననము : 5 సెప్టెంబరు 1895 సం. రము. విశ్రాంతిపొందిన తెలుఁగు ఉపన్యాసకులు. పత్రికలకు గద్య పద్యాత్మక వ్యాసములు పంపుచుందురు. ఆంగ్లభాషనుండి తెక్కు- ఆంధ్రానువాదములు చేసినవారు.

రచన : పల్నాటి వీరభారతము మొ.

మౌళి - వి. సి : జననము : 20 వ శతాబ్దము. కావలి కళాశాలలో ఆంధ్రాధ్యాపకులు.

రచనలు : (1) ఛిన్నయవనిక (2) ఆణిముత్యాలు (3) ఇంకను ఖండికలు, కథానికలు, వ్యాసములు, విమర్శలు వ్రాయుదురు.

యజ్ఞనారాయణశాస్త్రి - గబ్బిట : "గానవిద్యాప్రవీణ" జననము ఆంగీరస సం. నివాసము : రామారావుగూడెం అగ్రహారము - ఏలూరుతాలూకా. తల్లి : అన్నపూర్ణమ్మ. తండ్రి : సూర్య నారాయణ.

రచనలు : (1) వేంకటేశ్వర శతకము (2) భద్రాచల సీతారామ శతకము (3) కృతులు, జావళులు, భజనకీర్తనలుగల పుస్తకము (4) చాటుపద్యములు మొ.

యజ్ఞన్నశాస్త్రి - సోమంచి : జననము : 3 నవంబరు 1913 సం.రము. జన్మభూమి : ఏలూరు - ప.గో.జిల్లా. కమీషనరు. బొంబాయి మ్యునిసిపల్ కార్పొరేషను.

రచనలు : (1) లంచంపట్టిన ఆఫీసరు (2) లాభంచేసిన గొల్లది (3) కల్యాణి (4) మహానుభావులు (5) విశ్వంపెళ్లి (6) పెద్దమనుష్యులు మొ.

యజ్ఞమహాలక్ష్మి - తాడేపల్లి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. భక్తురాలు. సుపరిచితభాషలు: తెనుఁగు, సంస్కృతములు. నివాసము : నల్లూరు - రేపల్లెతాలూకా, గుంటూరుజిల్లా.

రచనలు : (1) శ్రీకృష్ణధ్యాన కీర్తనలు (2) పాండురంగ భజన కీర్తనలు (3) శ్రీలక్ష్మి నృసింహధ్యాన కీర్తనలు (4) శ్రీ రామాష్టకము (5) శ్రీ మల్లికార్జునాష్టకము (6) శ్రీ ఉమా మహేశ్వరాష్టకము (7) శ్రీ సరస్వత్యష్టకము (8) శ్రీకృష్ణుని బాల్యక్రీడలు మొ.

యోగానందకవి – చిల్లరిగె : జననము : 1880 సం. రము. తల్లి : శేషగిరమ్మ. తండ్రి : నరసింహారావు పంతులు. మధ్వబ్రాహ్మణులు. నివాసము : అంగలూరు – గుడివాడ తాలూకా.

రచనలు : (1) జ్ఞానవాణి (2) కనకవల్లి (3) దేవయానా వివాహము.

రంగకవి : జననము క్రీ. శ. 1930 సం. రము. జన్మభూమి : కరవది. నివాసము : తెనాలి – గుంటూరుజిల్లా.

రచనలు : (1) దీక్ష (2) నిష్కలవజ్వాల (3) అటో – ఇటో (4) శోభనపురాణము (5) ఆధునికలోకము మొదలగునవి గలవు.

రంగ కృష్ణమూర్యాలు – యస్. : జననము : క్రీ.శ. 1933 నవంబరు 12 వ తేదీ. జన్మభూమి : అందోలు – మెదక్ జిల్లా. ఆంధ్రాంగ్ల గీర్వాణభాషా పరిజ్ఞాతలు.

రచనలు : (1) గురుభక్తి (2) పశ్చాత్తాపము (అనువాదము) మొదలగునవి.

రంగధామకవి – అల్లమరాజు : జననము : 1880 సం. రము. విజయనగర ప్రభువులు శ్రీ నారాయణ గణపతి మహారాజులుంగారివై ఎనిమిదర్థములు వచ్చునట్లు పద్యములు చెప్పిన దిట్టకవి.

రచన : నారాయణాచలము మొ.

రంగనాథరావు – పణ్యాల : జననము : 1 జూన్ 1919 సం. రము. జన్మస్థానము : బరంపురం – గంజాంజిల్లా. ఆలిండియా రేడియో తెలుఁగుశాఖకు కొంతకాలము సంపాదకులు.

రచనలు : (1) ప్రేమలత (2) అశ్రుగీతి (3) ఆద్యంతము (4) అనూరాధ (5) నీకోసం (6) పణ్యాల కథలు మొ.

రంగనాయకా మాత్యర్షి – పూసపాటి : జననము : క్రీ.శ. 1885 సం. జన్మభూమి : పేరాల – చీరాల. నివాసం : గుంటూరుజిల్లా.

రచనలు : (1) శ్రీ మదాంధ్ర చంపూ రామాయణము (2) శ్రీ గాయత్రీ స్తోత్రాష్టోత్తర శతకము (3) బ్రహ్మగాయత్రీ సంధ్యావందనము (4) శ్రీ గాయత్రీ భజన గీతామృతలహరి (5) అవిశాకములు మొ.

రంగనాయకులు - ఇలింద్ర : జననము : క్రీ. శ. 1 మే 1912 సం. జన్మస్థలము : ఒంగోలు. నివాసము : నరసారావుపేట - గుంటూరు జిల్లా. యస్. యన్. యన్. కళాశాలకు ప్రిన్సిపాల్.

రచనలు : (1) మల్లిక (నవల) (2) స్వర్ణలత (నవల) (3) రమణ మూర్తి (4) చతుర్థి మొ.

రంగనాయకులు - గోగినేని (ఎన్. జి. రంగా) : జననము : క్రీ. శ. 7 నవంబరు 1900 సం. రము. నివాసము : నిడుబ్రోలు - గుంటూరు జిల్లా. వీరు రాజకీయ నాయకులు.

రచనలు : (1) ఆధునిక రాజ్యాంగ సంస్థలు (2) హరిజన నాయకుడు (3) ఇంకను పెక్కు ఇంగ్లీషు రచనలు గలవు.

రంగనాథకవి : ఓగిరాల : జననము : క్రీ. శ. 1810 సం. ప్రాంతము. ఆర్వేల నియోగి. నివాసము : నీలపల్లి - గోదావరిజిల్లా.

రచనలు : (1) నవీనకల్యాణ కల్పవల్లిక (2) ద్వ్యక్షరవర్ణ దర్పణము.

రంగయ్య : జననము క్రీ. శ. 7 నవంబరు 1900 సం. రము. తల్లి : సుబ్బమ్మ. ఆంధ్ర గీర్వాణపండితులు.

రచన : వసుదేవనందన శతకము.

రంగయ్య - చంద్ర : జననము : 6 ఏప్రిల్ 1937 సం. రము. నివాసము : కమ్మవారిపాలెం - నర్సారావుపేటతాలూకా, గుంటూరు జిల్లా. సుపరిచితభాషలు : తెనుగు, ఇంగ్లీషు.

రచనలు : (1) జ్వాలాతోరణం కథానికలు, పాటలు, గేయాలు.

రంగయ్యకవి – కరాలపాటి : జీవితము : 1814–1863 సం. ర మధ్య కాలము. వైశ్యకులజులు. నిర్దుష్ట కవనము, వైష్ణవులు. తండ్రి : రామయకవి. సమకాలికులు : కాకరపర్తి కృష్ణకవి, అక్కెనపల్లి నృసింహకవి మొ.

రచనలు : (1) భూతపురీమాహాత్మ్యము (2) కవిజనమనోహరము మొ.

రంగశాయకవి – అల్లమరాజు (రంగధామకవి) : జననము : 1860 సం. అస్తమయం. 1936 సం. జన్మస్థానము : చేబ్రోలు – పిఠాపురము తాలూకా. తల్లి: చిన్నమాంబ. తండ్రి : సుబ్రహ్మణ్యకవి. ఆరామ ద్రావిడబ్రాహ్మణులు. సుపరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) కవిమానసరంజని (2) నారాయణానందలహరి (3) దైవ స్తోత్రరత్నావళి (సంస్కృత గ్రంథము) (4) గోపాలస్వామి శతకము (5) మల్లికార్జున శతకము (6) మాధవ శతకము (7) కుక్కుటలింగ శతకము (8) గోవింద శతకము (9) రఘురామ శతకము (10) పరమాత్మ శతకము (11) సర్వేశ్వర శతకము (12) లక్ష్మీశతకము (13) రామాయణచంపువు (ఆంధ్రీకృతము) (14) శ్రీమదాంధ్ర చంపూభారతము (15) నారాయణాచల మాహాత్మ్యము (పద్యకావ్యము).

రంగశ్రీ : జననం : క్రీ. శ. 6 జూన్ 1936 సం.రము. జన్మభూమి : మాజేరు. నివాసము : అడ్డాడ – కృష్ణాజిల్లా. జిల్లాపరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు.

రచనలు : (1) చదువు (2) కెరటాలు (3) ఆదర్శాలు మొ. గేయములు, కథలు, నాటికలు వ్రాయుదురు.

రంగస్వామి – చక్రవర్తి : జననము : 1923 సం.రము. విలాసము : హిమాయత్ నగర్ – హైద్రాబాదు. కథలపోటీలలో బహుమతి గొన్నవారు.

రచనలు : నిజమైన మనుష్యులు (చిన్నకథలు) మొ.

రంగాచార్య – దాశరథి : జననము : 12 మార్చి 1930 సం. రము. విలాసము : నెహ్రూనగర్ – సికింద్రాబాదు. గద్య పద్యాత్మక వ్యాసములు పత్రికలకు పంపుచుండును.

రచనలు : (1) మిణుగురులు (2) శ్రీమద్రామాయణము (3) దేవుని పేరిట (4) పృథ్వీరాజు (5) శకుంతల (6) మాళవికాగ్ని మిత్రము (7) ఊర్వశి – విక్రమముడు (8) వివేకానందుడు (9) మానవునికథ మొ.

రంగాచార్యులు – అగ్నిహోత్రం : జననం : క్రీ. శ. 1910 సం. ప్రాంతము.

రచనలు : (1) సువర్ణసుందరి (2) దోమకథ (3) ఈగకథ (4) పట్టుకథ మొ.

రంగాచార్యులు – కిళాంబి (యం. ఏ.) : జననము : 22 జనవరి 1895 సం.రము. కలకత్తా విశ్వవిద్యాలయాంధ్రోపన్యాసకులు. కొన్ని గ్రంథములకు పాళీనుండి ఆంధ్రానువాదము.

రచనలు : (1) జాతకకథలు (2) ధమ్మపథము (3) అంబద్ధ సుత్తము (4) చిన్నకథలు (5) కొండు భట్టీయము (6) నాగార్జున చరిత్రము (7) నాగపంచమీకథ (8) బోధాయన అర్థ శాస్త్రము (9) మాటా – మంతి (10) గురజాడ ముత్యాల సరములు మొ.

రంగాచార్యులు – చెలమచెర్ల : జననము : 8 జనవరి 1912 సం.రము. విలాసం : ఉస్మానియా యూనివర్సిటీ ఆంధ్రోపన్యాసకులు – హైద్రాబాదు. ఆంధ్ర ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపాల్. విజ్ఞాన వర్ధనీ పరిషదధ్యక్షులు. సంస్కృతభాషాప్రచార సభాకార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ అకాడమీ సభ్యులు. సుపరిచితభాషలు : తెలుగు, హిందీ, సంస్కృతము, ఉర్దూ, ఇంగ్లీషు.

రచనలు : (1) అలంకారవసంతము (2) ఆంధ్రలక్షణసారము (3) ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణము (4) హాలికుఁడు (నాటకము) (5) ఆంధ్రముకుందమాల (6) ఔచిత్య విచార చర్చ (7) కాళిదాస కావ్యోద్యానము (8) భక్తభూషణ చంపువు (9) జీర్ణతరుః (సంస్కృతము) (10) ఆంధ్రలక్ష్మీ యుదాహరణము (11) రామానుజోదాహరణము (12) ఆంధ్ర శబ్ద రత్నాకరము (బృహన్నిఘంటువు).

రంగాచార్యులు – శ్రీమత్తిరుమల పెద్దింటి : జననము : క్రీ.శ. 19 జనవరి 1905 సం.రము. జన్మభూమి : ముస్తఫ్ఫా. నివాసము : పిప్పర-పశ్చిమగోదావరిజిల్లా. అభ్యస్తములు : ఆంధ్రాంగ్ల, హిందీ, సీర్వాణములు.

రచన : పంచవటి (మైథిలీశరణగుప్తయొక్క– హిందీ రచనకు ఆంధ్రానువాదము).

రంగారావు – ఎ. వి. : జననము : 11 డిసెంబరు 1904. నివాసము : విజయనగరం – విశాఖజిల్లా.

రచనలు : (1) నీలివంక (2) ఇంద్రచాపము మొ.

రంగారావు – క్రొత్తపల్లి : జననము: క్రీ. శ. 28 జనవరి 1920 సం.రము జన్మభూమి : అమృతలూరు – తెనాలితాలూకా – గుంటూరు జిల్లా. సుపరిచితభాషలు: ఆంధ్రాంగ్ల, హిందీ, సీర్వాణములు.

రచనలు : (1) మేలొక్కలుపు (2) టాన్యా (బుర్రకథ) (3) బ్రతుకు బాటలు (గేయాలు) (4) భాషాశాస్త్ర మూలసూత్రాలు (5) కమ్యూనిసు సాహిత్యము మొ.

రంగారావు – మాదిరాజు : జననము : 7 ఫిబ్రవరి 1937 సం. రము. ఖమ్మంమెట్టు వాస్తవ్యుఁడు. యువకకవి. సుపరిచితభాషలు: తెనుఁగు, హిందీ, ఇంగ్లీషు, ఫ్రెంచి, సంస్కృతము మొ.

రచనలు : (1) కిర్మీరము (2) మేలొక్కన్న ఆకాశం (3) మనో భూమికలు (4) పృథ్వీగీతం (5) మఱో ఉదయం (6) అభ్యుదయ పథం (7) అద్దంలో నీడలు.

రంషా-దర్భా: జననము : 30 జూన్ 1924 సం.రము. జన్మభూమి : సామర్లకోట – తూ.గో. జిల్లా.

రచనలు : (1) కామేశ్వరికథ (2) ఉరితీసిన ఉంగరం (3) మీనాక్షి ముద్దు (4) అనుకోని హత్య (5) లక్ష్మీపతిగారమ్మాయి (6) దయ్యంపట్టిన మనిషి (7) చెత్తకథ మొ.

రఘునాథరావు – కె. : జననము : 1 జూలై 1892 సం. రము. జన్మ భూమి : గుంటూరు. నివాసము : మద్రాసు.

రచనలు : (1) పద్యరత్నమాల (2) విద్యున్మాల (3) చంద్ర హాసుడు (4) చంద్రిక (5) భగ్నమందిరం (6) సరస్వతి మొ.

రఘురామ యాజ్ఞవల్క్య – మునిమాణిక్యం : జననము : 1940 సం.రము. నివాసము : ఫీల్ఖాన – హైద్రాబాదు. కథారచయిత, నవలారచయిత.

రచనలు : (1) సంకల్ప వికల్పాలు (2) దొండువ్వడు – మాండువ్వడు (పద్యము).

రజనీకాంతరావు – బొలాంత్రపు : జననము : 1920. నివాసము : అఖిలభారత రేడియో కేంద్రము – విజయవాడ.

రచనలు : (1) శతపత్రసుందరి (2) ఆంధ్రవాగ్గేయకార చరిత్రము (3) జేజిమామయ్య పాటలు మొ.

రత్నం – గాలి : జననము : 25 మే 1896 సం.రము. జన్మస్థలము : కొత్తపేట – గుంటూరు జిల్లా.

రచనలు : (1) సృష్టిచరిత్ర (2) ఆరోగ్యము – వైద్యము అను శీర్షికలపై వ్యాసములు మొ. గలవు.

రత్నం.పి.వి. : జననము : 1932 సం. జన్మస్థలము : కేలంగి – పశ్చిమ గోదావరి జిల్లా. నిమగ్నాత్మక వ్యాసరచయితలు.

రచనలు : (1) తరంగాలు (2) వెలుఁగు నీడలు (3) చీఁకటి మొ.

రత్నమాంబ – పెనుగోళ్ల : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. నివాసము : రూప్ఖానుపేట. మామ : హేమభూపతి. భర్త : అనంతభూపతి.

రచన : శ్రీవేంకటరమణ శతకము.

రత్నావళి – టి.వి. : జననం : క్రీ. శ. 28 ఆగష్టు 1925 సం.రము. జన్మభూమి : ఏలూరు – ప. గో.జిల్లా.

రచనలు : (1) మధురక్షణాలు (2) మృగతృష్ణ (3) ఏరుదాటిన తెప్ప మొ.

రమణమూర్తి – వి. గిడుగు: జననము : 15 జూలై 1918 సం. రము. నివాసము : హైద్రాబాదు– దక్షిణభారతప్రెస్. సుపరిచితభాషలు : తెనుఁగు, ఇంగ్లీషుఁ ఉర్దూ మొ.

రచనలు : (1) కనఁబడని శత్రువులు (ఆరోగ్యాత్మకము) (2) బాలుర కుపయుక్తములగు కథలు, నవలలు వగైరా.

రమణయ్య – గంగా : జననం క్రీ. శ. 9 నవంబరు 1925 సం. రము. జన్మభూమి : వాసిలి – నెల్లూరుజిల్లా.

రచనలు : (1) ప్రాజెక్టు – ప్రజలు (2) ప్రభుత్వపు బంజర్లు (3) పేదలు – అన్నీ మొ.

రమణారావు– బి. వి : జననము : 9 అక్టోబరు 1913 సం. విలాసము : బర్కత్‌పుర – హైద్రాబాదు.

రచనలు : (1) వైజ్ఞానికుల జీవితాలు (2) భారతదేశపు జంతువులు (3) అనువంశకము – వాహకులు మొ.

రమణారావు – భావరాజు : జననము : 1 అక్టోబరు 1927 సం.రము. నివాసము : విద్యానగర్ – హైద్రాబాదు.

రచనలు : కథావినోదము (కథలు – వినోదములు) మొ.

రమణారెడ్డి – కె. వి. : జననము : 26 మార్చి 1928 సం॥రము. జన్మస్థానము : కేభాల – కోవూరు తాలూకా, నెల్లూరుజిల్లా. డి. యస్. ఆర్. కాలేజిలో ఆంధ్రోపన్యాసకులు.

రచనలు: (1) అడవి (కావ్యసంపుటి) (2) భువనమోహన (3) అంగార వల్లరి (4) గజ్జెలు – గంటలు (5) హంగరీ పూర్వ ప్రస్తుతాలు మొ. ఇంకను కొన్ని ఖండకృతులు.

రమాదేవి – చుండూరు : జననము : 1918 సం.రం. భర్త : వేంకటేశ్వర్లు. సుప్రసిద్ధహోమియో వైద్యులు. నివాసము : ఏలూరు – పశ్చిమగోదావరిజిల్లా. తండ్రి : మార్కండేయుడు. తల్లి : సీతారామమ్మ. గద్య పద్యాత్మకవ్యాసములు పత్రికలకు పంపెడువారు.

రచనలు : (1) రాఘవేశ్వర శతకము (2) విరులు – తరులు (3) దాంపత్యము మొ.

రమాదేవి – వి. యస్. : జననము : 24 ఫిబ్రవరి 1935 సం. రము.

రచనలు : (1) నా కరిగిపోయిన కలాలు (2) పెక్కు–వ్యాసములు, కథలు, పత్రికలకు పంపెడువారు.

రమాపతిరావు – అక్కిరాజు : "మంజుశ్రీ" నివాసము : నరసారావు పేట – గుంటూరుజిల్లా.

రచనలు : (1) జారుడుమెట్లు (2) పరాజితులు (3) కొత్తబాట (4) మైథిలి (5) మంచుకురిసిన రాత్రి (6) జీవితవలయాలు (7) ఋణానుబంధం మొ.

రాఘవ అయ్యంగారు – శేట్లలూరి : జననము : విక్రతి సం. కార్తీక బ. అష్టమి. నివాసము : నరసాపురము – గోదావరీ తీరము. తల్లి :

వెంకటనరసమ్మ. తండ్రి : వేంకటాచార్యులు. సామవేదమందును, పూర్వోత్తర మీమాంసా శాస్త్రములందును అసమాన పాండిత్యము గడించిన దిట్ట.

రచనలు : (1) సుశీల (2) సత్యవతి (3) నృసింహనిర్యాణము (4) కొన్ని చాటువులు మొ.

రాఘవయ్య – యేర్ల గడ్డ : జననం : క్రీ.శ. 1 జనవరి 1910 సం.రము. జన్మభూమి : సింగుపాలెం – రేపల్లెతాలూకా – గుంటూరుజిల్లా.

రచనలు : (1) ప్రసూనాంజలి (2) శ్రీ సీతారామ తారావళి (3) భ్రమరాంబా మల్లేశ్వర తారావళి మొ.

రాఘవరావు – యస్. : జననము : 1905 సం.రము. విలాసము : అఖిల భారత రేడియో కేంద్రము–హైద్రాబాదు. బాలల పత్రికాస్థాపకులు. ఆంధ్రబాలానంద స్థాపకులు.

రచన : బడిగంట. (ప్రభుత్వ బహుమతిపొందినది.)

రాఘవాచారి – బళ్లారి : "రసతపస్వి" "నటశ్రేష్ఠ" జీవితము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము. నాటక కళోద్ధరణకై భువికి దిగివచ్చిన గంధర్వుడు. న్యాయవాది.

రచన : తప్పెవరిది ?

రాఘవాచారి – శంఖవరం : "సంపత్" జననము : 20 అక్టోబరు 1917 సం. జన్మనామము : అప్పుకుగ్రామము–బనగానపల్లి తాలూకా, కర్నూలుజిల్లా. కవిసంపత్ అనేపేరుతో రచనలు వెలువరిస్తూంటారు. కాకినాడ, అనంతపురం, రాజమహేంద్రవరం కళాశాలలలో కొంతకాలం అధ్యాపకత్వము. పిమ్మట చిన్నకథలు, వ్యాసములు పత్రికలకు పంపెడువారు.

రచనలు : (1) శమంతపంచకము (2) అనంతము (3) మేఘసందేశము (4) వాల్మీకి మొ.

రాజకవి - వల్లూరి : జననము : 1860 - 1900 సం. మధ్యకాలము. జన్మస్థలము : యల్లమంద - గుంటూరుజిల్లా. ఆర్వేలనియోగి. తల్లి : రాజ్యలక్ష్మి. తండ్రి : నృసింహకవి.

రచనలు : (1) శివమాహాత్మ్యము (2) ధర్మాంగచరిత్రము (3) త్రికూటాచల మాహాత్మ్యము (4) సేతుపథ నీసార్థచతుర్వింశతి (5) గోపాలరాయశతకము (6) పద్మవ్యూహము మొ.

రాజగోపాలకృష్ణయ్య - ఉన్నవ : జననం : క్రీ. శ. 1 జూలై 1904 సం. రము. జన్మభూమి : విజయవాడ.

రచనలు : (1) హిందీకా ఇతిహాస్ (హిందీలో) (2) గీతాబోధ (గాంధీజీ హిందీమూలము) (3) మంగళప్రభాత్ మొ.

రాజన్న - యస్ : జననం : క్రీ. శ. 1 జూలై 1931 సం.రము. జన్మభూమి : ప్రొద్దుటూరు - కడపజిల్లా. ఆంధ్ర గీర్వాణ భాషలందు పరిచయము.

రచనలు : (1) గాంధీజీ (2) రాజశ్రీ (3) ప్రత్యూషము (4) త్యాగరాజీయము మొ.

రాజమన్నారు - కార్యమపూడి : "ఉభయభాషాకోవిద" జననము: 1880 సం. జన్మస్థలము : పేరాల - బాపట్లతాలూకా. పద్మశాలి వంశజులు. తల్లి : లక్ష్మమ్మ. తండ్రి : వీరన్న. అవధానకవి.

రచనలు : (1) వనపర్తి సంస్థాన రాజవంశ రత్నావళి (2) గద్వాల సంస్థాన చెన్నకేశవ విజయము (3) విజయనగర సంస్థాన సమస్యాశతకము (4) హేలాపురి కన్యకాపరమేశ్వరీ దండకము (5) కారెముచేటి మాధవస్వామిశతకము మొ.

రాజమన్నారు-పి. వి. (బి. ఏ., బి. యల్.) : జననము : 10 మే 1901 సం. నివాసము : (ఎగ్మూరు) మదరాసు. పండితకవి. ప్రధానన్యాయమూర్తి, కళావేత్త, విమర్శకుడు, కళ పత్రికా సంపాదకుడు.

రచనలు : (1) ఏం మగవాళ్లు (2) మనోరమ (3) పెక్కు-నాటికలు మొ.

రాజరత్నము - కూచిపూడి : జననము : 1888 సం.రం. కాపురము : కూచిపూడి - తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా. తల్లి : వాన్నమ్మ. తండ్రి : సమయేలు.

రచనలు : (1) క్రిస్తమసు కీర్తనలు (2) క్రీస్తు జన్మవిలాసము (3) ద్రాక్షతోట (4) ఉపనూన విలాసము (5) యాత్రికుని ప్రయాణము (6) పూలగంప చరిత్ర (7) బడిపాటలు (8) నలుగుపాటలు మొ.

రాజశేఖరకవి - దుర్భాక : "కావ్యకళానిధి, కవిసార్వభౌమ" : జననము : 1888 సం. జన్మస్థానము : జమ్ములమడుగు. నివాసము : ప్రొద్దుటూరు - కడపజిల్లా. తండ్రి : వెంకట్రామయ్య. తల్లి : సుబ్బమ్మ. ముతకినాటి బ్రాహ్మణులు. కవిసింహ, అవధాని పంచానన, అభినవ తిక్కన మొదలగు బిరుదములు పొందినవారు. గడియారము వేంకటశేషశాస్త్రిగారితో గలసి రాజశేఖర వేంకట శేష కవులు అను జంటకవులుగా ప్రసిద్ధిపొందినవారు. ప్రొద్దుటూరు మ్యునిసిపల్ సంఘోపాధ్యక్షులు. ప్రొద్దుటూరు తాలూకాబోర్డు ఉపాధ్యక్షులు. మదరాసు సెనేటుసభ్యులు.

రచనలు : (1) వీరమతీచరిత్ర (2) చండనృపాలచరిత్ర (3) రాణా ప్రతాపచరిత్ర (పద్యకావ్యము) (4) పద్మావతీ విజయము (5) సీతాకల్యాణము (6) సీతాపహరణము (నాటకములు) (7) విలయ మాధుర్యము (8) వృద్ధిమూల సంవాదము (9) అవధానసారము (10) ఆర్యావర్త వీరనారీమణులు (ఆంగ్ల భాషా వచన గ్రంథము) (11) శరన్నవరాత్రులు (పద్యావళి) (12) రాజసింహ (13) స్తోత్రమాల.

రాజశేఖరరావు-సత్యవోలు : జననము : క్రీ.శ. 20వ శతాబ్దారంభము. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు.

రచనలు : (1) హాతింతాయి (2) సిందుబాదు సాహసిక వీరగాథలు (3) పిల్లల చిట్టికథలు.

రాజశేషగిరిరావు – కర్రి : జననం : క్రీ. శ. 12 ఏప్రిల్ 1927 సం.రము. జన్మభూమి: జాండ్రపేట–గుంటూరుజిల్లా. నివాసము: విజయవాడ.

రచనలు : (1) కావ్యసమీక్ష (2) భారతీయ దార్శనిక వేత్తలు మొ.

రాజాంబ : జననము: 19 వ శతాబ్దము. సుపరిచితభాషలు : తెనుగు, సంస్కృతము, కరాటము మొ.

రచనలు : (1) చంద్రమౌళి (సంస్కృత గద్యపద్యాత్మకము) (2) చంపకమాలిని (తెనుగు నవల) మొ.

రాజారాం – మధురాంతకము : జననము : 5 అక్టోబరు 1930 సం.రము. జన్మస్థానము : మొగరాల గ్రామము – చిత్తూరు జిల్లా. కథానికా రచయితలు. గేయకవులు.

రచనలు : (1) వనభోజనము (2) అందాలపాప (3) సుమాంజలి (4) పిల్లల టాగూరు మొ.

రాజా–పి. ఆర్. జననము : 9 డిసెంబరు 1928 సం. రము. నివాసము: హైద్రాబాదు. చిత్రకారులు. ప్రభుత్వ వ్యవసాయ శాఖోద్యోగులు.

రచనలు : చిత్రకళ మొ.

రాజేంద్రకవి – తోట : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము కానోపును. నివాసము : పురుషోత్తమ పట్టణము : కుండిన దేశము (గుంటూరని కొందఱి మతము).

రచన : (1) పరశురామ శతకము (2) గజేంద్ర శతకము (3) కోవెలపాటలు (4) వేదాంత కీర్తనలు.

రాజ్యలక్ష్మమ్మ – బసవరాజు : "సౌదామని" జననము : 1904 సం.రము. నివాసము : పటమట–కృష్ణాజిల్లా. భర్త : బసవరాజు అప్పారాయ కవి. భర్త మరణానంతరము దేశసేవచే జీవితము గడపిన సాధ్వి.

రచన : దురదృష్టము మొ.

రాధా ఆశీర్వాదకవి – గాదెలవ్వ : "మధురశ్రీ" జననము : క్రీ. శ. 15 ఏప్రిల్ 1939 సం.రము. జన్మభూమి : చినగాదెలపర్రు–తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా.

రచనలు : (1) బాలనుడులు (2) దీనాలాపము మొ.

రాధాకృష్ణన్ – సర్వేపల్లి (అఖిలభారతాధ్యక్షులు) : "డాక్టర్" జననము : 5 సెప్టెంబరు 1888 సం. రము. నివాసము : కింగ్ ఎడ్వర్డురోడ్ – న్యూఢిల్లీ. మదరాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వేదాంతాచార్యులు. కాశీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్. ఆక్సఫర్డ్ యూనివర్సిటీలో స్పాల్డింగ్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్టరన్ రెలిజియన్స్. బ్రిటిష్ అకాడమీ సభ్యులు. రష్యాలో ఇండియా రాయబారి మొ.

రచనలు : (1) భారతీయ తత్త్వశాస్త్రము (2) భగవద్గీత.

రాధాకృష్ణమూర్తి – పాతూరి : "అభినయ జయదేవ" జననము : 1911 సం. రము. గురువు : చల్లా పిచ్చయ్యశాస్త్రి, సహజకవి.

రచనలు : (1) శివానుభూతి (2) శివమహిమానుభూతి (3) మృత్యుంజయము (4) ప్రబోధము మొ.

రాధాకృష్ణ–మల్లెగుంట : జననము: క్రీ.శ. 12 ఫిబ్రవరి 1935 సం.రము. జన్మభూమి : తెనాలి – గుంటూరు జిల్లా. నివాసం : బెంగుళూరు ప్రజామత పత్రికాసహాయ సంపాదకులు. సుపరి-చితభాషలు . ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) బడిపిల్లలు (2) విమానవీరుడు (3) హిమాలయ వీరులు.

రాధాకృష్ణమూర్తి - పురాణపండ : "రాష్ట్రభాషా విశారద" జననము : క్రీ. శ. జూలై 1 వ తేదీ 1937 సం.రము. జన్మస్థలము: కాకరపట్టు - పశ్చిమ గోదావరి జిల్లా. ఆధ్యాత్మ ప్రచారక సంఘకార్యదర్శి, నివాసము : రాజమండ్రి - 1. తండ్రి : రామమూర్తి.

రచనలు : (1) మహాదాతకర్ణ (2) సత్య-భామంజరి (10 భాగములు) (3) కుమార సంభవము (4) విదురనీతి (5) శ్రీ రామ స్తవ రత్నాకరము (6) హింసా సంస్కృతి (7) శివపురాణ మాహాత్మ్యం (8) శ్రీకృష్ణ జననము (9) హనుమచ్చరిత (10) భాగవత మాహాత్మ్యము (11) శంకరాచార్య (12) మార్కండేయ మహాపురాణము (రహస్యోద్ఘాటనీ వ్యాఖ్యాన సమేతము) (13) బ్రహ్మచర్య విజ్ఞానము.

రాధాకృష్ణమూర్తి - భమిడిపాటి : జననం : క్రీ. శ. 14 నవంబరు 1931 సం.రం. నివాసం : దానవాయిపేట - రాజమండ్రి. తండ్రి : కామేశ్వరరావు.

రచనలు : (1) మన స్తత్వాలు (2) దంత వేదాంతం (3) ఇదేమిటి (నాటకం) (4) భజంత్రీలు (5) కీర్తి శేషులు (6) దైవశాసనం (7) పెళ్ళి పందాలు - పేకెంటు మందులు 8) అద్దెకొంప 9) నాటక శిల్పం - రోహిణి (10) అంతా-ఇంతే (11) పిల్లల నాటికలు మొ.

రామకవి - చీదెళ్ల : జననము: 19 వ శతాబ్దము

రచన : కృష్ణగురు శతకము (వేదాంత ప్రతిపాదకమగు కందపద్య శతకము).

రాధాకృష్ణ శర్మ - చల్లా : జననం : క్రీ. శ. 6 జనవరి 1929 సం.రం. జన్మభూమి : గుడివాడ-కృష్ణాజిల్లా. నివాసం : మద్రాసు. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల తమిళములు.

రచనలు : (1) అనగా అనగా (2) బెకబెకలు (3) దళవాయి (4) తమిళ పంచకావ్యములు (5) వ్యాసమంజూష (6) సుబ్రహ్మణ్య భారతి మొ.

రామం – సోమంచి : "శాంతిశ్రీ" జననము : క్రీ. శ. 26 డిసెంబరు 1934 సం.రము. జన్మభూమి : నరసాపురం – ప. గో. జిల్లా. రచన : పరీక్ష (పిల్లల నాటిక).

రామకవి – పోతరాజు : జననము : 1838 సం.రము. నివాసము : ఏరుచూరు – నరసారావుపేట తాలూకా, గుంటూరుజిల్లా. ఆశ్వేల నియోగి బ్రాహ్మణులు. తల్లి : పుల్లమ్మ. తండ్రి : వరదరాజు. పరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) కుచేలోపాఖ్యానము (2) సావిత్రీచరిత్రము (3) నరసింహదండకము (4) నీలకంఠశతకము (5) నృకేసరీశతకము (6) సుకవితోదయము (7) కాశీరామేశ్వరక్షేత్ర వర్ణనము.

రామకవి – చి : జననము : క్రీ. శ. 22 డిసెంబరు 1929 సం. రము.

రచనలు : (1) నీతిమాల (2) కృష్ణకథావిహంచి(పద్యం) (3) సాయి శతకం మొ.

రామకృష్ణకవి – అల్లమరాజు : జననం : 1830 సం.ర ప్రాంతము. నివాసం: చేబ్రోలు–విశాఖపురం తాలూకా. తండ్రి: రంగనాథుడు. ఆరామ ద్రావిడ బ్రాహ్మణుడు.

రచనలు: (1) కవి చకోర చంద్రోదయము (2) మదాలసాపరిణయము (3) శంతను విలాసము (4) ఆధ్యాత్మరామాయణము. (5) అచ్చతెనుగు భాగవతము (6) వైనతేయ విజయము (7) సత్యభామా విలాసము.

రామకృష్ణకవి – బండరుపల్లి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. జన్మస్థలము : సికిందరాబాదు – నైజాము మండలము. నివాసం : కృష్ణానదీతీరము. తండ్రి : హనుమన్నమంత్రి. కాళికోపాసకుడు. రచన : శ్రీ సికిందరాగశేశ్వర శతకము.

రామకృష్ణకవి – మందపాటి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు. మందపురి యను దివ్యక్షేత్రమున వెలసియున్న సీతారామస్వామి భక్తుడు.

రచన : శ్రీరామశతకము (ఏకప్రాస కందశతకము).

రామకవి – అడిదము : క్రీ. శ. 18 వ శతాబ్దము చివరనుండిన వాడు. సూరకవి వంశీయుడు.

రచనలు : (1) పంచచామరములు ("సరోజనేత్ర రామతీర్థ జానకీ మనోహరా" అను మకుటముగలవి) (2) చెఱుపుమీది పద్యములు (కదలు మిటమాని దివిజగంగా భవాని అను మకుటముతో జెప్పినవి).

రామకవి – ధర్మవరము : జననము : క్రీ. శ. 18 వ శతాబ్దాంతము. నివాసము : గద్వాల. ఆ యూరు ప్రభువగు సోమభూపాలుని యాశ్రితుడు.

రచన : ముకుంద విలాసము.

రామకవి – క్రొవ్విడి : జననము : విభవ సం. శ్రీరామజయంతి. నివాసము : ఆరేడు-భీమవరం తాలూకా. తల్లి : నాగమ్మ. తండ్రి: లక్ష్మీనారాయణ.

రచనలు : (1) ఇళోపాఖ్యానము (2) దేవాసురనాటకము. (3) చిత్రరాఘవము (4) సత్యభామావిలాసము (5) అభినవ మోహిని (6) పరశురామనాటకము (7) ప్రహ్లాదనాటకము (8) గాంగేయోపాఖ్యానము (9) దురోదరోపాఖ్యానము మొ.

రామకృష్ణమాచార్య – నండూరి (పి హెచ్. డి.) : జననము : 29 ఏప్రిల్ 1921 సం.రము. నివాసం : అనంతపురం. జన్మస్థానము : గోపవరం అగ్రహారం-పశ్చిమగోదావరిజిల్లా – సుపరిచితభాషలు : ఆంధ్రాగ్లసంస్కృతములు.

రచనలు : (1) తారాతోరణము (2) కవిత్రయము (3) ఛత్రపతి శివాజి (4) ధర్మచక్రము (5) దక్షిణభారతదేశ చరిత్ర (6) శ్రీకృష్ణదేవరాయలు (7) విక్రమోర్వశీయము (ఆంధ్రీకృతము) (8) పెక్కు-ఏకాంకికలు (9) తెలుఁగుదళవాయి మొ.

రామకృష్ణమాచార్యులు – ధర్మవరం : (బి. ఏ., బి. యల్.) "ఆంధ్ర నాటక పితామహ" జననము : 1855 సం.రము. అస్తమయము : 1912 సం.రము. జన్మస్థానము : ధర్మపురిఅగ్రహారం : తాడిపత్రి తాలూకా – అనంతపురంజిల్లా. నివాసము : బళ్ళారి. తల్లి : లక్ష్మమ్మ. తండ్రి : కృష్ణమాచార్యులు. వైష్ణవులు. ప్రభుత్వ న్యాయవాది. నటకశిరోమణి. గద్వాలమహారాజుచే రత్నస్థగిత పతకముతోఁబాటు ఆంధ్రనాటకపితామహ బిరుద మివ్వఁబడెను. అష్టావధాని, శతావధాని.

రచనలు : నాటకములు : (1) చిత్రనళీయము (2) పాదుకాపట్టాభిషేకము (3) సావిత్రీ చిత్రాశ్వము (4) విషాద సారంగధరము (5) ప్రహ్లాద (6) మోహినీరుక్మాంగద (7) పాంచాలీస్వయంవరము (8) ప్రమీలార్జునీయము (9) బృహన్నల (10) ముక్తావళి (11) చిరకారి (12) రోషనార (13) శివాజి (14) వరూధిని (15) ఉషాపరిణయము (16) అజామిళ (17) భూపయాత్ర (18) రాజ్యాభిషేకము (19) సుగ్రీవపట్టాభిషేకము (20) విభీషణపట్టాభిషేకము (21) హరిశ్చంద్ర (22) (కన్నడము) వామనచరిత్ర (ఉపేంద్రవిజయము) (23) స్వప్ననిరుద్ధ (కన్నడము) (24) మదనవిలాసము (25) సీతాస్వయంవరము (26) ఉన్మాద రామప్రేక్షణికనాటకము (27) సుశీలాజయపాలీయము (28) యుధిష్ఠిర యౌవరాజ్యము మొ.

రామకృష్ణ – జనమంచి : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము.

రచన : (1) అతిధోరణి (2) రాగద్వేషాలు (3) నీడ – అద్దము (4) అడగండి చెబుతాను (5) ధర్మదేవత (6) పన్నీటి కన్నీరు మొ.

రామకృష్ణయ్య – కోరాడ (యమ్. ఏ.) జననము : 2 అక్టోబరు 1891 సం.రము. జన్మస్థానము : మచిలీపట్టణము. సంస్కృతాంధ్రభాషాపండితులు. భాషాతత్త్వవేత్తలు. విజయనగరము, మదరాసు విశ్వవిద్యాలయ ప్రాచ్యశాఖా ప్రధానాధ్యాపకులు. సారస్వత వ్యాసరచయితలు.

రచనలు : (1) ఆంధ్రభారత కవితావిమర్శనము (2) కాళిదాసుని కవితాప్రతిభలు (3) భాషోత్పత్తిక్రమము (4) సారస్వత వ్యాసములు (5) సంధి (6) ద్రావిడభాషాపదచరిత్రము. (7) భాషాచారిత్రకవ్యాసములు (8) దక్షిణదేశ భాషాసారస్వతము.

రామకృష్ణయ్య – నటరాజ : జననము : 20వ శతాబ్దము. నివాసము : చిక్కడపల్లి – హైద్రాబాదు. నృత్యనికేతన్ డైరెక్టరు. సుప్రసిద్ధ నర్తకులు. సుపరిచితములు : ఆంధ్రము, ఇంగ్లీషు, హిందీ భాషలు.

రచనలు : (1) నృత్యాంజలి (2) నర్తనబాల (3) ఆంధ్రుల నృత్యములు.

రామకృష్ణయ్య – పూండ్ల : జననము : 1860 సం.రం. నిర్యాణము : 1904 సం.రం. జన్మస్థానము : దువ్వూరు – నెల్లూరు మండలము. ఆర్వేలనియోగిబ్రాహ్మణులు. మహావిమర్శకులు. అముద్రితగ్రంథ చింతామణి పత్రికయందు వీరి విమర్శలు కాననగును.

రచనలు : (1) అముద్రిత గ్రంథచింతామణి (2) మండపాకపార్వతీశ్వరశాస్త్రిగారి జీవితసంగ్రహము.

రామకృష్ణయ్య – మిరియాల : జననము : 1934 సం.రము. జన్మస్థానము : కోనవరము – భద్రాచలం తాలూకా. సుపరిచిత భాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) సారాదాయనము (2) త్రిలింగమురళి (3) స్వర్గారోహణము మొ.

రామకృష్ణయ్య – మోచర్ల : "కవిశేఖర" జననము : 27 మే 1904 సం.రము. గురువు : దుర్భా సుబ్రహ్మణ్యశర్మ. ఇంకను సరసకవి, ప్రసన్నమధురకవి, సాహిత్యరత్న బిరుదాంకితులు. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు: (1) మారుతి (2) గంగాలహరి (3) రమణానందలహరి (4) గిరిజాకల్యాణము (5) ఆత్మబోధము (6) హంస సందేశము (7) అమృతకలశము (8) అనర్ఘశైభార్గవము (9) అభిజ్ఞానశాకుంతలము (10) ప్రచండభార్గవము (11) ప్రేమచిహ్నము (12) కామశుద్ధి (13) అమరగౌరవము (14) గురుదేవ చరిత్రము (15) ధ్రువ రూపకము (16) ఛత్రపతి శివాజి (17) ప్రేమలీల (18) గురు శిష్యులు (19) స్వాత్మార్పణము (20) శారదాప్రసాదము (సంస్కృ) మొ.

రామకృష్ణశాస్త్రి – కేతవరపు : జననం : క్రీ.శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) భీషణప్రతిహింస (2) ఘోరప్రతిక్రియ (3) బలవంతరావు (4) నరాధమ (5) మరణమందిరం (6) జగద్గురు శంకరాచార్య (7) పరమభక్త నామదేవుడు (8) భక్తరత్నగోస్వామి తులసీదాసు (9) శ్రీజ్ఞానేశ్వరులు (10) మీరాబాయి (11) కబీరుదాసు (12) సాధుతుకారామ్ (13) కంచర్ల గోపకవి (14) శివభక్తనందనార్ (15) శ్రీరామతీర్థస్వామి (16) సాధ్వీసకుబాయి (17) త్యాగరాజస్వామి.

రామకృష్ణశాస్త్రి – చింతలపల్లి

రచన : శుద్ధాంధ్ర ఋతుసంహారము.

రామకృష్ణశాస్త్రి – మల్లాది : జననము : 15 జూన్ 1905 సం.రము. బహుభాషాకోవిదులు. కథానికారచయితలు. సుపరిచితభాషలు. ఆంధ్రాంగ్లగీర్వాణములు

రచనలు : (1) కొత్త పోకడలు (2) కవి మిత్రులు (3) తెలుగు నటులు (విమర్శనాపూర్వకవ్యాసములు) (4) అల్లోనేరేడు

(5) రంగవల్లి (6) మునిగోరింట (7) కామని పున్నమి (8) మత్తగోకిల మొ.

రామకృష్ణశాస్త్రి - శిష్ట్లా (యమ్. ఏ.) : జననం : క్రీ. శ. 1910 సం. జన్మభూమి : మచిలీపట్టణము. నివాసము: మద్రాసు. తెలుగులెక్చెరరు – మద్రాసు విశ్వవిద్యాలయము.

రచనలు : (1) విమర్శకవ్యాసములు (2) నాటకవిమర్శ (3) ఆంధ్రవాఙ్మయ చరిత్ర సర్వస్వము (1 వ భాగము) (4) వీర శైవాంధ్రవాఙ్మయము మొ.

రామకృష్ణారావు – అబ్బూరి : జననము : 1906 సం. రము. మధుర పదగుంఫిత కవనము.

రచనలు : (1) మల్లికాంబ (2) నదీసుందరి (3) సూర్యరాజుకథ (4) ఊహాగానము (5) పూర్వప్రేమ మొ.

రామకృష్ణారావు – గోవిందరాజు : జననము : క్రీ. శ. 14 నవంబరు 1929 సం. జన్మభూమి : అవనిగడ్డ – కృష్ణాజిల్లా. నివాసము : మొలకపేట, హైద్రాబాదు. కథానికా రచయితలు, విమర్శకులు.

రచనలు: (1) ధర్మదేవత (2) వికటకవి కథలు (3) వజ్రాల ఉంగరాలు మొ.

రామకృష్ణారావు – చిట్టా (బి. ఏ.) "విద్వాన్-కవిభూషణ". జననం : 1 జూలై 1912 సం.రం. విలాసము : మచిలీపట్టణము.

రచనలు : (1) శ్రీకృష్ణదేవరాయలు (2) విశ్వకథ (3) ఆంధ్ర సాహిత్య చరిత్రము (4) బాపూజీ (5) పురమందిరము (6) నాటికాగుచ్ఛము (7) నిర్దోషి (8) ప్రేమజ్యోతి (9) అక్షమాల (10) ఇష్టాగోష్ఠి (11) పుష్పాంజలి (12) గోరుముద్దలు (13) విశ్వకథ (14) జ్యోతిర్మాల (15) భాగవత విమర్శ (16) కథానిధి (17) మణిమాల (18) సంఘము (19) గీతాసుధ (20) భద్రమదేవి మొ.

రామకృష్ణారావు-బూర్ల (బి. ఏ., యల్. యల్. బి.): "డాక్టర్ ఆఫ్ లిటరేచర్ – డాక్టర్ ఆఫ్ లా" జననము : 13 ఏప్రిల్ 1899 సం. జన్మస్థానము : పడకల్లు – కల్వకుర్తి తాలూకా, మహబూబునగర్ జిల్లా. నివాసము : హైద్రాబాదు. రాజకీయనాయకులు. తెలంగాణా ముఖ్యమంత్రి. కేరళ, మధ్యప్రదేశ్ రాష్ట్రములకు గవర్నరు. ఆంధ్రాంగ్ల, కేరళ, కెనడా, పర్షియన్, మరాటీ, అరేబిక్, సంస్కృత భాషలలో పండితులు.

రచనలు : (1) కృష్ణశతకము (2) వేంకటేశ్వర సుప్రభాతము (3) పండితరాజ పంచామృతము (4) సారస్వత వ్యాసముక్తావళి (5) పెక్కు ఖండకావ్యములు మొ.

రామకృష్ణారావు – సర్వా : జననము : 2 అక్టోబరు 1932 సం. రము. విలాసము : తిమ్మాజిపేట – మహబూబునగర్ జిల్లా. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, ఉర్దు.

రచనలు : (1) మన ఉపాధ్యాయుఁడు (నవల) మొ.

రామగోపాలకృష్ణమూర్తి – కంభంపాటి : జననం : క్రీ. శ. 2 జూలై 1928 సం. జన్మభూమి : ముక్కామల. ప.గో. జిల్లా. నివాసము : విజయవాడ. సుపరిచితములు : ఆంధ్రాంగ్లహిందీగీర్వాణభాషలు.

రచనలు (1) మనపండుగలు (2) గురుదక్షిణ (3) ప్రాస్తావిక విలాసము (4) మంజువాణి (5) ఆచార్య నాగార్జునుఁడు (6) సప్తమహర్షులు.

రామగోపాలరావు – కె. : జననము : 23 జూలై 1913 సం. రము. విలాసము : అఖిలభారత రేడియో కేంద్రము – హైద్రాబాదు. ఆంధ్రాంగ్లములలో రచయితలు. సహకారపద్ధతులపై స్టూడియో కేంద్రమును నిర్మించినవారు. సుప్రసిద్ధరచయిత. నటకుఁడు.

రచనలు : (1) సాధన (2) అవతారము (3) పురానాఖిల్లా (4) నాదేవి (5) మహాపరిణామము మొ.

రామచంద్ర ఆప్పారావు : జననం : క్రీ. శ. 8 సెప్టెంబరు 1009 సం. జన్మభూమి : నూజీవీడు – కృష్ణాజిల్లా. నివాసము : వెంకటగిరి – నెల్లూరుజిల్లా.

రచనలు : (1) వసంతగీత (2) నీలిరత్నాలు (3) తరణము (4) వాలుజడ (5) ఉపాసన మొ.

రామచంద్ర కౌండిన్య (రామచంద్రయ్య – ఓరుగంటి) : పిహెచ్. డి. (యమ్. ఏ. ఆనర్సు) జననము : 16 జూన్ 1912 సం. రము. నివాసము : కావలి – నెల్లూరుజిల్లా. ఆంధ్రసాహిత్య అకాడమీ సభ్యులు.

రచనలు : (1) కృష్ణదేవరాయ (2) రమణలహరి (3) ఆంధ్రశ్రీ (4) తెలుఁగు మీరా (5) ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము (6) ఆంధ్రీకృత గంగాలహరి (7) హరిహర (8) రాగరోచి (9) శ్రీ వివేకానంద పద్యమంజరి (10) ఆంధ్రాది (చారిత్రకవ్యాసములు).

రామచంద్ర రాజకవి – కొడవలూరు : జననము : క్రీ. శ. 17 అక్టోబరు 1877 సం. రం. జన్మభూమి : శ్రీముక్తి రామేశ్వరము. పరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) చాతుర్మాస్య దీక్షా ప్రబంధము (2) మహా సీనోదయము (3) ఆంధ్రపంచీకరణ పద్యకావ్యము (4) శ్రీ ముక్తి రామేశ్వరక్షేత్ర మాహాత్మ్యము (5) శ్రీ ముక్తి రామేశ్వర రుక్మాంగద నాటకము మొ.

రామచంద్రరావు – గుత్తిభాస్కర : జననము : 20 శతాబ్దము. నివాసము : గుత్తి – అనంతపురంజిల్లా. తల్లి : వేంకటలక్ష్మమ్మ. తండ్రి : రామకృష్ణమాచార్యులు. స్మార్త బ్రాహ్మణులు. పెదతండ్రి : మృత్యుంజయుఁడు. ఆంధ్ర గీర్వాణ కన్నడ భాషలందు పండితులు, కవులు.

రచనలు : (1) ప్రకృతిశతకము (2) మాలతి (3) ప్రఫుల్లాష్టాభిషేకము మొ.

రామచంద్రరావు – జేకుపల్లి – (బి. ఏ. బి. యల్.) : జననము : 16 అక్టోబరు 1905 సం. రం. నివాసము : బందరు – కృష్ణాజిల్లా. ఆంధ్రగ్రంథాలయ సేవక మహాసంఘ ప్రధానకార్యదర్శి. జనపద కళాశాలా నిర్వాహకులు. అకాడమి ఆఫ్ కల్చర్ అధ్యక్షులు.

రచనలు : (1) తుమార్పణము (2) వీరయువకులు (3) ప్రణయ చాంచల్యము (నవలలు) (4) కనకదాసు (నాటకము) (5) ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమ చరిత్ర (6) ఆంగ్లదేశ గ్రంథాలయోద్యమ చరిత్ర (7) మధుర (8) చెట్టు – చేమ (9) భూదేవి (10) కెరటాలు (11) శుభలేఖ (12) శలవుల్లో రాము మొ.

రామచంద్రరావు – వెమలికొంతి : జననము : 11 మే 1923 సం. రం. నివాసము : వివేకనగర్ – హైదరాబాదు. కథానికారచయితలు – విమర్శకులు. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) సహజము (2) ప్రతీకారము మొ.

రామచంద్ర వెంకట కృష్ణారావు – కొచ్చర్లకోట (బి. ఏ.) : జననం : 1871 సం.రం. అస్తమయం : 1919 సం.రం. జన్మస్థానము: పోలవరము – గోదావరిమండలము. దత్తతతల్లి : కామాయమ్మ. తండ్రి : వెంకట జగన్నాథరావు. ఆర్వేలనియోగి. సంస్కృతాంధ్రాంగ్లములందు పట్టభద్రులు. పోలవరప్రభువు. సరస్వతీ మాసపత్రికా సంపాదకులు.

రచనలు : (1) రాజ తరంగిణి (2) అపవాద తరంగిణి (3) సాహసిక కథార్ణవము (4) ప్రభు విశ్వాసము మొ.

రామచంద్ర శర్మ – వంగులూరి : జననం : సిద్ధార్థి సం.ర కార్తీక శు. పూర్ణిమ. నివాసము : వంగులూరు – వంగోలు తాలూకా, గుంటూరు జిల్లా. ఆర్వేల నియోగులు. తల్లి సీతమ్మ. తండ్రి : నరసయ్య. ఆంధ్రనిర్వాణ కోవిదులు.

రచనలు : (1) ప్రద్యుమ్న విజయము (2) విచిత్ర రాఘవము (3) ఆంధ్రీకృతోత్తర రామ చరిత్రము (4) దధిమథన విలాసము మొ.

రామచంద్ర - తిరుమల (యమ్. ఏ.) : జననము : 17 జూన్ 1914 సం. జన్మస్థానము : కమలాపురము - హోస్పేట తాలూకా, బళ్లారి జిల్లా. తండ్రి : తిరుమల తాడిమర్రి శేషాచార్యులు. గురువులు : శ్రీమాన్ వెంబారు అంబాళం రా మా చా ర్యు లు. భాషాపరిశోధకులు. మద్రాసు ఓరియంటల్ ప్రాతప్రతుల గ్రంథాలయములో పండితోద్యోగము. తంజావూరు విశ్వవిద్యాలయములో కొంతకాలము పండితోద్యోగము.

రచనలు : (1) భారత విజయము (2) సుమతీ శతకము (3) బొబ్బిలి కథ (4) రంగనాథ రామాయణము (5) నన్నెచోడుని కుమార సంభవము (6) నుడి - నానుడి (7) మన స్త్రీవాచక శబ్దాలు (8) ఆంధ్ర ఛందోవిశేషాలు (9) గాథాసప్తశతిలో తెలుఁగు పదాలు (10) హిందువుల పండుగలు - పర్వములు (11) నవకథావళి (12) చెప్పుడు మాటలు.

రామచంద్ర శాస్త్రి - కోరాడ : జననం : 1816 సం. అస్తమయం : 1900 సం. జన్మస్థానం : కేశనకుర్రు - అమలాపురం తాలూకా - తూర్పుగోదావరి జిల్లా. నివాసము : మచిలీపట్టణము. తండ్రి : లక్ష్మణశాస్త్రి. వేగినాటి బ్రాహ్మణుడు. గురువు : శిష్టు కృష్ణ మూర్తిశాస్త్రి.

రచనలు : (1) ఉన్మత్త రాఘవము (2) నయప్రదీపము (3) రథాంగ దూతము (4) మంజరీ మధుకరీయ నాటిక (5) కుమారోదయ చంపువు (6) దేవీ విజయ చంపువు (7) శృంగార సుధార్ణవము (8) ఉషమాలిక (9) శాకుంతలము (10) వేణీ సంహారము (11) ముద్రారాక్షసము (12) ఉత్తర రామ చరిత్రము (13) పరశురామ విజయము (గద్య) (14) మృత్యుంజయ విజయము (15) ఉత్తర రా మా య ణ ము

(16) ధీసౌధము (17) ఘనవృత్తము (18) పుష్పశేవధి కావ్యము (19) కనకానంద భాణము (20) రామచంద్రవిజయ వ్యాయోగము (21) త్రిపురాసుర విజయడిండిమము (22) మంజరీసౌరభము.

రామ జోగారావు – బంకుపల్లి : జననం : క్రీ. శ. 26 అక్టోబరు 1920 సం.రము. జన్మభూమి : వావాడ – శ్రీకాకుళం జిల్లా.
రచనలు : (1) గురు శతకము (2) ఆరామము. మొ.

రామచంద్ర శాస్త్రి – గడిశాస్త్రుల : జననం : క్రీ. శ. 1900 సం. ప్రాంతము. నివాసము : రాయపర్తి – వరంగల్లు సమీపము.
రచన : సగరపురాణము.

రామదాసు – బెల్లంకొండ : జననము : క్రీ. శ. 23 ఆగష్టు 1923 సం. జన్మస్థలము : పమిడిపాడు – నర్సారావుపేట, గుంటూరు జిల్లా. నయాగరా కవులలోవారు. అభ్యుదయ రచయితల సంఘసభ్యులు. ఆంగ్లమునుండి పెక్కు–నవలలు తెనిగించిరి. ప్రసిద్ధనాటక రచయిత.
రచనలు : (1) అతిథి (2) పునర్జన్మ (3) నాగీతం (4) నయాగరా (5) నానా (6) కన్నీరు (7) భయదస్థుడు (8) నాగార్జునకొండ యాత్ర (9) గలివరు నౌకాయాత్ర.

రామదాసు – రేమెళ్ల : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. నియోగి. తల్లి : వెంకమ్మ. తండ్రి : అప్పయ. గురువు : ప్రతివాది భయంకరార్య సింగరాచార్యులు. నాల్గవ పుత్రుడు. నివాసము : దుగ్గుదుర్తి – పిఠాపురం తాలూకా.
రచన : మహిజా మనోహర శతకము.

రామనకవి – నడకుమటి : జీవితము : 1821–1887 సం.రము మధ్య కాలము. తండ్రి : బుచ్చన్న. నివాసము : శఠాపుర గ్రామము – రామచంద్రపురం తాలూకా, గోదావరి మండలము. ఆంధ్రాంగ్ల గీర్వాణములు పరిచితములు.

రచనలు: (1) హరివిూడే స్తవము (2) ప్రభులింగలీల (3) ఆత్మానాత్మ చూడామణి – (ఆంధ్రీకరణములు) మొ.

రామనరసింగరావు-కూరెళ్ల : జననము: క్రీ.శ. 29 మార్చి 1906 సం. జన్మభూమి : విశాఖపట్నము.

రచన : రాఘవశతకము.

రామనరసింహం – కాకర్ల : జననము : 25 అక్టోబరు 1914 సం. రము. విమర్శ శిరోమణులు. కవిశేఖరులు. జన్మస్థానము : సీతానగరము–శ్రీకాకుళం జిల్లా.

రచనలు : (1) కనకాభిషేకం (చారిత్రక నవల) (2) రఘునాథ రాయలు (నవల) (3) ఉషారాగము (ఖండకావ్యము) (4) సుజాత (కావ్యము) (5) దక్షిణాంధ్ర వాఙ్మయచరిత్ర మొ. పెక్కులు గలవు.

రామన్న సాహెబురాణ (సా హె బు రా ణ) : (బిరుదునామముఁ గావచ్చును). జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. తండ్రి : వీరన్న. తల్లి : రాజమ్మ. మాధ్వుఁడు.

రచన : సీతాపతి శతకము (కడు మనోహరఁ గల్పనలు గలది).

రామనాథశాస్త్రి – ఓలేటి : (ఓలేటి సోదరకవులలో నొకరు) జననము : క్రీ. శ. 1930. జన్మభూమి : పురిటివెంట విశాఖజిల్లా. ఆంధ్రాంగ్ల ములు పరిచితములు.

రచనలు : (1) తారాతోరణము (2) శశిరేఖ (3) మధుబాల (4) రసికరంజని మొ. 10 గ్రంథములు. శ్రీ పంచ ముఖేశ్వరరావుగారితో కలసి వ్రాసినారు.

రామనాథశాస్త్రి – ధారా (యమ్. ఏ) జననము : 11 జూన్ 1932. గుంటూరు మద్రాసు కళాశాలాంధ్రోపన్యాసకులు. చతుర్విధాభినయ నిర్వహణపూర్వకమైన నాట్యావధానముచేయు దిట్ట.

రచనలు : (1) అస్పృశ్యులు (2) విశ్వవీణ (3) రత్నగర్భ (4) కోటిదీపాలు (5) తపోభంగం (6) కంచుగోడలు (7) పృథ్వీపతి (8) నారాయణం (9) రసలోకంలో తూర్పు పడమరలు (10) నాట్యప్రగతి (11) కథలు, వ్యాసములు, విమర్శనలు మొ.

రామనాథశాస్త్రి – వెంపటి : జననము : రుధిరోద్గారి సంవత్సర ఆశ్వయుజ బ. షష్ఠి. వెల్నాటి వైదికులు. తల్లి : రామలక్ష్మి. తండ్రి : సుబ్బాభట్టు. పాఠశాలా పండితులు. నివాసము : వెంకటగిరి.

రచనలు : (1) దశావతార చరిత్రము (2) కృష్ణచరిత్రము (సంస్కృతము) మొ. గలవు.

రామన్న – చెన్నూరు : క్రీ. శ. 1840 సం. రము ప్రాంతము. నివాసము : యాదవాకిళ్ల – హుజూరునగరు తాలూకా.

రచన : ఆంధ్రీకృత రామాయణము (చిలకలూరి శ్రీరామస్వామికి అంకితము).

రామబ్రహ్మం – పోలవరపు (బి. ఏ., బి. యల్.) : జననం : క్రీ.శ. 1902. జన్మస్థానం : రేపల్లె – గుంటూరుజిల్లా.

రచనలు : (1) భారవీభాస్కరము (2) లీలాకుమారి (3) రవీంద్ర – కవీంద్ర (4) జీవనప్రభాతం (5) ఇంటా – బయట మొ.

రామభద్రరావు-కందుకూరి (బి. ఏ., బి. ఇడి.) : జననము : 31 జనవరి 1905. జన్మస్థానం : అమలాపురం – తూ. గో. జిల్లా. నివాసం : రాజవరము – కొత్తపేటతాలూకా. ఆంగ్లరచయిత కూడాను.

రచనలు : (1) లేమొగ్గ (2) నివేదనము (3) తరంగిణి (4) జయపతాక (5) వేదన (6) గేయమంజరి.

రామభద్రశాస్త్రి-చిలుకూరి : "సాహిత్య విద్యాప్రవీణ, ఉభయభాషా ప్రవీణ" జననం : క్రీ.శ. 1918. నివాసం : రాజమండ్రి. అష్టావధానులు.

రచనలు : (1) మాఘకావ్యము (2) శిశుపాలవధము (3) నన్నయ భట్టు (4) కమల (5) గణపతివిలాసము (6) వాల్మీకిహృదయము (7) గురుభక్తి (8) గౌతమీ మాహాత్మ్యము (9) వంచనా ఫలము (ప్రహసనము) మొ. పెక్కు-లు గలవు.

రామమూర్తి-కంచిభొట్ల "శ్రీసాయిశ్రీ" : జననము : క్రీ.శ. 8, సెప్టెంబరు 1932. జన్మభూమి : కారుమంచి-గుంటూరుజిల్లా. నివాసం : మద్రాసు. పరిచితములు : ఆంధ్రాంగ్ల, హిందీభాషలు.

రచనలు : (1) నెంబరులేని మోటారుకారు (2) క్రీడావిలాసిని మొ.

రామమూర్తి-దివాకర్ల (యమ్. ఏ., విద్వాన్ : జననం : క్రీ. శ. 20వ శతాబ్దం. తల్లి : వేంకటలక్ష్మి. డాక్టరు దివాకర్ల వేంకటావధాని ఈయన సోదరుఁడు. పినతండ్రి : తిరుపతిశాస్త్రి. (తిరుపతి వేంకట కవులలోవారు).

రచనలు : (1) శ్రీవిశ్వనాథకంఠాభరణము (2) గీతవాద్యము (3) అజ్ఞాతకర్మ (పద్యకావ్యము) (4) కథలు-గాథలు (5) మన శాస్త్రజ్ఞులు (6) ఆంధ్రశౌర్యము (నవల) (7) వైజ్ఞానికులు (8) రాయలసీమ (9) విమర్శ వ్యాసములు (10) అమృతోదయము (11) స్వాతంత్ర్యరథము (12) తెలుఁగులోకము.

రామమూర్తి-రఘుపతుల : జననం : క్రీ.శ. 1875 సం. ప్రాంతము. తండ్రి : పాపయ్య. గురువు : కొండలరాయ చిదానందయోగి. ఆధ్యాత్మికచింతగల కవి.

రచన : భావబోధ రసాయనశతకము.

రామమూర్తినాయఁడు – అల్లాడ : జననం : క్రీ.శ. 28 జూన్ 1904. జన్మభూమి : జటిన్ని – పూరిజిల్లా (ఒరిస్సా).

రచన : రామయోగి రామాయణం.

రామమూర్తిశాస్త్రి – ఆకొండి : "కవిరాజు" జననము : క్రీ.శ.1875 సం.రం. జన్మస్థానము : కేశనకుర్రు – పోలవరం. తల్లి : లచ్చమ్మ. తండ్రి : రామస్వామి. ఆరామద్రావిడులు. నిశ్శంకుల కృష్ణమూర్తి గారితోఁగూడి రామకృష్ణకవులుగా పేరొందిరి. ఆయుర్వేద వైద్య నిపుణులు.

రచనలు : (1) స్వప్నానసూయ (కావ్యము) (2) దేవీభాగవతము (3) జీవానందన నాటకము మొ.

రామయోగి – యరగుడిపాటి : జననం : క్రీ.శ. 2 మే 1904 సం. రము. జన్మభూమి : నెల్లూరు.

రచనలు : (1) పానపిశాచవిమోచనము (2) జైహింద్ (3) చంద్ర నగరము మొ.

రామమోహనరావు – మహీధర : జననము : 16 నవంబరు 1909 సం. ఆంధ్ర గీర్వాణములు, ఆంగ్లము, రష్యన్, బెంగాలీ భాషలలో పండితులు. దక్షిణాఫ్రికాసాహిత్యమును ఆంధ్రీకరించినవారు.

రచనలు : (1) అదెకొంప (2) నేడు – నాడు (3) మబ్బు తెర (4) రథచక్రాలు (5) దవానలము (6) ఉమ్మడికొంప (7) నూతేళ్లక్రితం మొ.

రామభట్టు – జయంతి : నివాసము : భద్రాద్రి సమీపము. వైదిక బ్రాహ్మణుఁడు. తండ్రి : కృష్ణభట్టారకుఁడు. తల్లి : సుభద్రమ్మ.

రచన : ఉత్తరరామాయణమునందలి తుదియాశ్వాసము.

రామమూర్తి – పురాణపండ : "ఉపన్యాస సార్వభౌమ" జననం : క్రీ. శ. 3 జూన్ 1906 సం. రం. జన్మస్థానము : కాకరపట్లు –

ప. గో. జిల్లా. నివాసము : రాజమండ్రి . సంస్థాపకులు : ఆధ్యాత్మిక ప్రచారక సంఘము. తండ్రి : బుల్లి సూరయ్య. ఆంధ్రగీర్వాణ భాషాకోవిదులు.

రచనలు : (1) ఆంధ్రమహాభారతము (7 సంపుటములు. మూల శ్లోకములతో-ఆంధ్రవ్యాఖ్యానముతో) (2) అధ్యాత్మ రామాయణము (2 భాగములు. మూలశ్లోకములు – విపుల వ్యాఖ్యానముతో) (3) శ్రీమద్భాగవతము (7 స్కంధములు. మూలముతో – ఆంధ్ర వ్యాఖ్యానముతోసహా) (4) శ్రీమద్భగవద్గీత (ఆంధ్రతాత్పర్యముతో) (5) కల్యాణపథము (పరమానంద సరస్వతీస్వాముల మూలమునకు అనువాదము) మొ.

రామయ్య – పిట్టల : జననము : క్రీ.శ. 19 వ శతాబ్దము కానోపును. తండ్రి : కృష్ణయ్య. గురువు : జామయ్యమహాకవి.
రచన : సనాధనాయక శతకము మొ.

రామయ్యపంతులు – జయంతి : జననము : 1860 సం.రము. నిర్యాణము : 1941 సం.రము. తల్లి : సోమమ్మ. తండ్రి : రామయ్య. వెలనాటి బ్రాహ్మణుడు. ఆంధ్రాంగ్ల సంస్కృత భాషలందు పండితులు.

రచనలు : (1) ముక్తీశ్వరశతకము (2) ఉత్తరరామ చరిత్రము (3) అమరుకము (4) ఆంధ్రవాఙ్మయవికాసవైఖరి (5) ఆంధ్ర చంపూరామాయణము (6) శాసనపద్యమంజరి (2 భాగములు) (7) బాలరామాయణము (8) ఎపిగ్రాఫియా ఇండికాలో కొన్ని వ్యాసములు (9) కృష్ణరాయలు (50 వ్యాసములు) (10) సర్వేశ్వరశతకము (11) కవిజనాశ్రయము (12) విప్రనారాయణ చరిత్రము (13) మన్నారుదాస విలాసము (14) రాయ వాచకమునకు ఉపోద్ఘాతము.

రామరాజు – బి. (యమ్. ఏ., పిహెచ్. డి.) : జననము : 15 ఏప్రిల్ 1925 సం. రము. ఉస్మానియా తెలుగుశాఖాధ్యక్షులు. ఆంధ్ర

రచయితల సంఘ కార్యదర్శి. విమర్శకుడు. స్వస్థానం : దూవె నూరు : వరంగల్ జిల్లా.

రచనలు : (1) తెనుఁగు జానపద గేయసాహిత్యము (2) వీరగాథలు (3) తెనుఁగువీరుఁడు (4) మఱుగుఁపడినమాణిక్యాలు (5) ఆంధ్ర దేశపు సంస్కృతికవులు మొ.

రామలింగకవి – కొమట్లాజు : జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. తాత : శంకరుఁడు. తండ్రి : నాగలింగయ్య. తల్లి : చుక్కమ్మ. లింగధారులగు ఆర్వేల నియోగిబ్రాహ్మణులు. ఉద్భటారాధ్యవంశ్యుఁడగు వీరభద్రయోగి కవి గురువు.

రచనలు : (1) శ్రీగిరిమల్లేశశతకము (2) వీరభద్రశతకము. ఇంకనుఁ బెక్కు చాటుకృతులు గలవు.

రామలింగస్వామి – అనంతపఁతుల : జననము : 1 ఆగష్టు 1890 సం.రము. జన్మస్థానము : పార్వతీపురము. అభ్యస్తభాషలు : ఆంధ్ర గీర్వాణములు.

రచనలు : (1) శుక్లపక్షము (2) భువనవిజయము (3) హితబోధ (4) భార్గవ రామాయణము మొ.

రామలింగారెడ్డి – కట్టమంచి (యమ్. ఏ.) : జననము : 1880 సం.రము. జన్మస్థానము : కట్టమంచి. నివాసము : చిత్తూరు. తండ్రి : సుబ్రహ్మణ్యారెడ్డి. పాకనాటి రెడ్డీయుఁడు. జాతీయనాయకుఁడు. అంతర్జాతీయ రాజకీయవేత్త, ఆంగ్లభాషాకోవిదులు. ప్రభుత్వ బహుమాన వేతనముపై ఇంగ్లాండుననుండి పాశ్చాత్యశాస్త్రతత్వమును ఆకళించిన విజ్ఞానవేత్త. మహావిమర్శకులు. ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు.

రచనలు : (1) కవిత్వతత్వవిచారము (2) వ్యాసమంజరి (3) మునలమ్మ మరణం (4) నవ యామిని (ఖండకావ్యములు) మొ.

రామలింగేశ్వరరావు – తుమ్మలపల్లి : జననము : 1921 సం. రము. జన్మస్థానము : మునిరావు వీధి – కడపజిల్లా. పరిచితభాషలు: ఆంధ్రాంగ్లములు, సంస్కృతము, హిందూస్థానీ.

రచనలు : (1) శివానుగ్రహము (2) పితృయజ్ఞము (3) మేళరాగ స్వరతాళకృతులు.

రామశాస్త్రి – గోవిందు : జననము : 3 అక్టోబరు 1918 సం. రము. జన్మస్థానము : తురుమాళ్ అను ఉత్కళ గ్రామము : కోరాపుట్టి జిల్లా.

రచనలు : దూరతీరాలు (నాటిక) (2) శలవుల్లో మొ.

రామశాస్త్రి – దుర్గా (రామ్‌షా) : జననము : 30 జూలై 1924 సం. జన్మస్థానము : వేటపాలెము – కాకినాడ తాలూకా, తూర్పు గోదావరిజిల్లా. విమర్శకులు. రచయితల సంఘసభ్యులు. పరిచిత భాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : (1) కళలు (2) కథలు (3) మన స్త్రీత్వాలు (కథలు) (4) కళాసాహిత్యాల సమస్యలు (5) దయ్యం పట్టినమనిషి (6) ఉదయగీతాలు (7) కామేశ్వరి కథ మొ.

రామశాస్త్రి – పారనంది : జననము : పరీధావి సం. శ్రావణ శు. నవమి. నివాసము : పర్లాకిమిడి. కాసలనాటి వైదికులు. తల్లి : రామ లక్ష్మమ్మ. తండ్రి : ముఖలింగేశ్వరుడు. ఆంధ్రగీర్వాణ వ్యాకరణ కోవిదులు.

తెనుగు రచనలు : (1) భగవద్గీతార్థ విచారము (2) ఆంధ్ర మహాభారత విమర్శనము (3) స్త్రీ పునర్వివాహ ఖండనము (4) స్త్రీ పునర్వివాహ విధి విచారము.

సంస్కృత రచనలు : (5) మధుకేశ్వరీయ నాటకము (6) శ్రీ శంకరాశయాదర్శము (భగవద్గీతా వ్యాఖ్య) (7) సంక్రాంతి పుణ్యకాల వివేచనము మొ.

రామసుబ్బయ్య – నల్లపెద్ది : జననం: క్రీ.శ. 17 ఏప్రిల్ 1917 సం.రం.
జన్మభూమి : కాపులూరు – నెల్లూరుజిల్లా.
రచన : త్యాగరాజీయము మొ.

రామసోమయాజులు–భమిడిపాటి : "కవిశేఖర, కళానిధి" :.జననము : 19 నవంబరు 1899 సం.రము. జన్మస్థానము : చోడవరము – విశాఖపట్టణము జిల్లా. ఆంధ్ర గీర్వాణవిద్వాంసులు.
రచనలు : (1) తరంగిణి (పద్య సంకలనము) (2) శివాజీ (ప్రబంధము) (3) కుచేలోపాఖ్యానము (4) విశ్వలీల (5) జానకి (6) లక్ష్మి మొ.

రామస్వామి చౌదరి – శరణు : జననం: క్రీ.శ. 12 సెప్టెం. 1900 సం.
జన్మభూమి, నివాసము : అమృతలూరు – తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా. సుపరిచితభాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ, తమిళము.
రచనలు : (1) కేథరిన్ (2) గారిబాల్డీ జీవితము మొ.

రామస్వామి – రాయవరపు : జననము: క్రీ.శ. 21 అక్టోబరు 1922 సం.
జన్మభూమి : లక్ష్మీదేవిపేట – తూర్పుగోదావరిజిల్లా. నివాసము : దొర్లపూడి – విశాఖజిల్లా.
రచన (1) రామలింగశతకము (2) శ్రీ దుర్గామాహాత్మ్యము మొ.

రామస్వామికవి – మండ : జీవితము : క్రీ. శ. 19-వ శతాబ్దము కానోపును.
రచన : శ్రీరామజోగరాయశతకము(రామజోగారావను వక్కలంక జమీందారునిపై జెప్పినది).

రామస్వామిశాస్త్రి – మండపాక : జననము : క్రీ. శ. 1850 సం.రము.
తాత : పేరయ్యకవి. తండ్రి : కామకవి. తమ్ముఁడు : పార్వతీశ్వర శాస్త్రి.
రచనలు : (1) అవధూతానుభూతి (2) గీతాశాస్త్రము మొ.

రామాచార్యులు – బెడుదూరి : జననము : 19 వ శతాబ్ది ప్రారంభము.
రచనలు : బయలు నాటకములు (నటన కనుకూలించు వీథి నాటకములు.

రామాజెట్టి : రచన : బాలచక్రవేమశతకము (వేమనశతకము).

రామస్వామిశాస్త్రి – పాటూరి : జననము : క్రీ. శ. 1820 సం.రం. ప్రాంతము. పోర్టు సెంటుజార్జికళాశాల పండితుఁడు.
రచన : శుకసప్తతి (వచనకావ్యము).

రామస్వామిశాస్త్రి – వావిళ్ల : క్రీ. శ. 19 వ శతాబ్దము. జన్మస్థానము : అల్లూరు – నెల్లూరుజిల్లా. నివాసము : మదరాసు. వావిళ్ల పుస్తకసంస్థకు స్థాపకులు. ఈయన పుత్త్రులు వేంకటేశ్వర శాస్త్రి. ద్రావిడశాఖకుఁ జెందిన వైదికబ్రాహ్మణులు.
రచనలు : మనుచరిత్రము, ఆముక్తమాల్యద మొదలగు పెక్కు-గ్రంథములకు వ్యాఖ్యానములు.

రామానుజరావు – పండరి : క్రీ. శ. 1830 సం.రము. నివాసము : రామాయమ్మపేట – పిర్దిపేట తాలూకా.
రచన : (1) గాంగేయచరిత్ర (యక్షగానము) (2) హనుమదవతారమండలి (3) అహల్యాసంక్రందన విలాసము మొ.

రామానుజయ్య – తిరువాయిపాటి : జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. సోదరుఁడు : వేంకట రామానుజుఁడు.
రచన: చూడికుడుత శతకము (ఆముక్తమాల్యద కథానాయికయగు చూడికుడుత్త యనుపేరుగల రంగనాయకి నుద్దేశించి చెప్పిన శతకము).

రామానుజరావు–దేవులపల్లి : జననము : 28 ఆగష్టు 1917 సం.రము. జన్మస్థలము, నివాసము : వరంగల్. ఆంధ్రసారస్వత పరిమదుపా

స్థితులు హైద్రాబాదు. సాహిత్యఅకాడమీ కార్యదర్శి. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, హిందీ, గీర్వాణము మొ.

రచనలు : (1) పచ్చతోరణాలు (2) సారస్వతనవనీతము (3) నవ్య కవితా నీరాజనము (4) వ్యాసమంజూష (5) సంస్కృత పునరుజ్జీవనము.

రామానుజాచార్య – యన్. సి. : 'విరించి' జననము : క్రీ. శ. 14 ఫిబ్రవరి 1935 సం.రము. జన్మభూమి : విజయవాడ–కృష్ణాజిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, హిందీ.

రచనలు : (1) నరపశువు (2) అనంతయాత్ర (3) అంతరాత్మ (4) బంగారుపాప మొ. అన్నియు అనువాదములు.

రామానుజాచార్యులు – నారాయణం (విద్వత్కవిశేఖర) : జననము : 23 జూన్ 1897 సం. రము. జన్మస్థలము : ఉల్లిపాలెం. ఆంధ్ర గీర్వాణ పండితులు. తల్లి : లక్ష్మీనరసమ్మ. తండ్రి : శ్రీరామ దేశికులు.

తెన్గురచనలు (1) శ్రీనివాస శతకము (2) శ్రీరాజ్ఞికుమారీ శతకము (3) చెన్నకేశవ శతకము (4) శ్రీకృష్ణ శతకము (5) రాఘవాభ్యుదయము (ప్రబంధము) (6) విజయబభ్రువాహనము (నాటకము) (7) మాయావతి (నాటకము) (8) సుచంద్రీయము (నాటకము).

సంస్కృత రచనలు : (9) శ్రీసూత్రకారప్రపత్తి (10) శ్రీవిఖనస మతాచార్య ప్రభావ ప్రశంసనము (11) మునిరాజస్తుతి (12) సాంప్రదాయికాచార్య స్తోత్రకావ్యము (13) శరణాగతి (14) లక్ష్మీనారాయణస్తుతి (15) రామానందలహరి (16) ధన్వంతరీ సుప్రభాతము మొ.

రామానుజులరెడ్డి – బూదూరు : జననము : 5 జూన్ 1899 సం.రం. జన్మస్థానము : తిరుత్తని – చెంగల్పట్టు జిల్లా.

రచనలు : (1) రత్నాబాయి (2) మోహన (3) రాణి దుర్గ (4) సాహిత్య ముక్తావళి (5) వీరగాంధర్వము (6) రంతిదేవుడు (7) పూలగుత్తి మొ.

రామారావు – అడిదము : జననం : 1881 సం.రం. జన్మస్థానము : పూసపాటిరేగ – విశాఖజిల్లా. ఆర్యేలనియోగి. విజయనగరం కళాశాలలో ఆంధ్రాధ్యాపకులు. ఆంధ్రాంగ్ల సంస్కృతభాష లందు సమర్థులు.

రచనలు : (1) మణిహారము (2) విస్మృత కళింగాంధ్ర కవులు (3) సంస్కృతచాటువుల కనువాదము (4) ఢిల్లీదర్బారు (5) అడిదము సూరకవి జీవితము మొ.

రామారావు – కొశీపట్నము : జననం : క్రీ. శ. 15 జూన్ 1924 సం. జన్మభూమి : మరవాక – శ్రీకాకుళం జిల్లా. నివాసము : విశాఖపట్టణము. సుపరిచితములు : ఆంధ్రాంగ్లములు.

రచన : రాగమయి (నవల).

రామారావు – చుండుపట్ల : జననం : క్రీ. శ. 20 జూలై 1906 సం. జన్మభూమి : మేడపాడు : తూ.గో. జిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణములు.

రచనలు : భగవద్గీత (నాటకము) (2) మెహర్ బాబా కిన్నెర కథ. మొదలగునవి.

రామారావు – తులసిల : జననం : క్రీ. శ. అక్టోబరు 1919 సం. జన్మ భూమి : నందమూరు – కృష్ణాజిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్లములు.

రచన : మహాసాహసోపదేశము మొ.

రామారావు – తాడూరి : జననం : క్రీ. శ. 16 జనవరి 1887 సం.రము. జన్మభూమి : తాడేపల్లిగూడెం : ప. గో. జిల్లా.

రచనలు : (1) శ్రీ విచిత్రమాలికా కథావళి (2) ఆనందసుధా తరంగిణి మొ.

రామారావు-మూరేమండ (డాక్టరు) : జననము : క్రీ. శ. 28 నవంబరు 1906 సం. జన్మభూమి : రాజమండ్రి. విలాసము : హైదరాబాదు. నైజాము కాలేజీ. చారిత్రక శాఖా ప్రధానోపన్యాసకులు.

రచనలు : (1) ఆంధ్రదేశమున బౌద్ధమత వ్యాప్తి (2) భారతీయ విద్యా చరిత్రము (3) కాకతీయసంచిక (4) కాకతీయ సామ్రాజ్యము (5) తెలుఁగు వెలుఁగు (6) శాతవాహన సామ్రాజ్యము (7) ఆంధ్రదేశ చరిత్ర (8) నాట్యము – నృత్త రత్నావళి.

రామారెడ్డి - ముకురాల : జననము : 1929 సం.రం. నివాసము : కల్వకుర్తి. మహబూబునగర్ జిల్లా. జిల్లా పరిషత్తు హైస్కూళ్లు అధ్యాపకులు.

రచనలు : (1) జేవరకొండ దుర్గము (2) మనుమఁడు చూపిన మంచిబాట (3) వీర పూజ మొ.

రామిరెడ్డి - దువ్వూరి : "కవి కోకిల" జననము : 1895 సం.రం. నిర్యాణము : 1947 సం. జన్మస్థలము : పెమ్మారెడ్డి పాలెము – నెల్లూరు మండలము. రెడ్డి వంశీయులు. ఆంగ్ల, పారసీక, సంస్కృ తాంధ్రములందు ప్రజ్ఞ కలవాఁడు.

రచనలు : (1) పానశాల (2) కృషీవలుఁడు (3) కుంభరాణా (4) వనకుమారి (5) సీతా వనవాసము (6) నలజారమ్మ అగ్ని ప్రవేశము (7) పతితోద్ధరణము (8) యువక స్వప్నము (9) నైవేద్యము (10) నక్షత్రము (11) గులాబి తోట (12) పండ్ల తోట (13) జలదాంగన (14) కడపటి వీడ్కోలు-పెక్కు ఆంగ్ల గ్రంథములు మొ.

రామిరెడ్డి – నారపరెడ్డి : జననము : 1918 సం. నివాసము : కోవూరు – నెల్లూరు జిల్లా. అభ్యుదయ రచయితల సంఘసభ్యులు, ఆంధ్రాంగ్లములు పరిచిత భాషలు.

రచనలు : (1) నా వీణ (2) అశ్రుమాల (3) మధువనం (4) మధుశాల మొ.

రామేశ్వరరావు – వెలుదండ : జననము : 27జూలై 1935 సం.రం. జన్మస్థానము, విలాసము : మంగునూరు – మహబూబునగర్ జిల్లా. పరిచిత భాషలు : హిందీ ఆంధ్రాంగ్ల సంస్కృతములు.

రచనలు : (1) శ్రీ రామభూవర శతకము (2) విద్యుత్సందేశము (3) ఆంధ్రనారదభక్తి సూత్రములు మొ.

రుక్మిణమ్మ – స్థానాపతి : జననం : 1915 సం. రము. జన్మస్థానము : నిడుదవోలు. తల్లి : గరుడమ్మ. తండ్రి : పురుషోత్తం. భర్త : సత్యనారాయణ. నివాసం : విశాఖజిల్లా.

రచనలు : (1) పూలమాల (2) దేవుడు (3) వత్సరాజు (4) దూత ఘటోత్కచము (5) దమయ్యలు (6) ప్రతిజ్ఞ (7) పూర్వదానం (8) ఛాయ (9) ఊర్మిళ (10) ప్రార్థన (11) లీల (12) చారుదత్తం (13) కాదంబిని (14) దేవీ భాగవతం.

రుక్మిణీనాథశాస్త్రి – జలసూత్రం : జననము : 7 సెప్టెంబరు 1914 సం.రము. జన్మస్థానం : హైద్రాబాదు. పండితకవి. విమర్శకుడు. రచయితల సంఘకార్యదర్శి. తేలప్రోలు ఉదయభారతి ఆంధ్రోపన్యాసకులు.

రచనలు : (1) అక్షింతలు (2) ఎట్టచీకటి (3) శబరి (4) తనలో తాను (5) దేవయ్య స్వీయచరిత్ర.

లక్ష్మణ – బొల్ల : జననము : క్రీ. శ. 28 జూలై 1917 సం. రము. జన్మభూమి : సికింద్రాబాదు.

రచనలు : (1) విజయదశమి కానుక (2) స్వార్థము.

లక్ష్మణకవి – పిండిప్రోలు : జననం : 1820. నివాసం : కుయ్యేరు రామచంద్రపురం తాలూకా. గ్రామకరణం. నియోగి. తండ్రి

గోపాలం. తిట్టుకవియని ప్రసిద్ధి. సమకాలికులు : కాకరపర్తి కృష్ణకవి, కొటికలపూడి కృష్ణకవి మొ.

రచన : లంకావిజయము (రావణదమ్మ్నాయము).

లక్ష్మణదాసు - దామరాజు : జననం : 19 వ శతాబ్దాంతం. నివాసం: మల్కాపురం. నియోగి. ఆంధ్రగీర్వాణములు పరిచితములు.

రచన : సీతారామ శతకము.

లక్ష్మణదేశికుడు - బృందావనము : జననం : 19 వ శతాబ్ది మధ్యమము. నివాసం : కర్ణపట్నం. గురువు : శ్రీరామవర దేశికుడు.

రచన : రాజకంఠీరవ శతకము (రామాయణ కథాపూరితము).

లక్ష్మణరావు-ఆవంచ : "సాహిత్య శిరోమణి" జననం : 21 సెప్టెంబరు 1929 సం.రము. విలాసం : హైద్రాబాదు.

రచనలు : (1) వీరరాఘవులు (చిన్నపిల్లల నవల) (2) చిలుకమ్మ చుట్టాలు మొ.

లక్ష్మణశాస్త్రి - గుండు : జననం : క్రీ.శ. 19 వ శతాబ్దం. నివాసం: వేళంగి - కాకినాడ తాలూకా, తూ. గో. జిల్లా. ఆంధ్ర గీర్వాణ భాషాకోవిదులు.

రచన : శ్రీరామచంద్ర విలాసము.

లక్ష్మణస్వామి - కాళహస్తి : జననము : క్రీ. శ. 4 అక్టోబరు 1927. జన్మభూమి : రాజమండ్రి రామచంద్రపురం తాలూకా.

రచనలు : (1) గాంధీజీ అడుగుజాడల్లో (2) హిందీ - తెలుగు కోష.

లక్ష్మణస్వామి - దాసరి : జననం : 1890 ప్రాంతము. నివాసం : పిఠాపురం - తూ. గో. జిల్లా. పీఠికాపుర ప్రభువుల ఆశ్రితులు.

రచనలు : (1) విజయవిలాస నాటకం (2) భర్తృహరి (3) వేశ్యా సహవాస ఫలితం (4) దీనపోషక శతకం (5) భక్తజన మనోరంజనము మొ.

లక్ష్మణశాస్త్రి - కప్పగంతుల : "శిరోమణి" జననం : 5 డిసెంబరు 1917 సం.రము. విలాసం : హైద్రాబాదు. ప్రభుత్వ సమాచార పౌరసంబంధముల శాఖా అసిస్టెంటు డైరెక్టరు. పరిచితములు : 7, 8 భాషలు.

రచనలు : (1) ఆంధ్రవ్యాకరణ వివరణం (2) కర్ణసుందరి (3) ఆంధ్రీకృతవిక్రమాంక దేవచరితము (4) జానకీహరణకావ్యము (5) మణిమంజూష (6) వనపర్తి సంస్థానచరిత్ర మొ.

లక్ష్మణసింగు : క్రీ. శ. 1890 సం. ప్రాంతము. నివాసము : నేలకొండ పల్లె - హైద్రాబాదు ప్రాంతము.

రచన : కేశవ శతకము.

లక్ష్మయ్య - అమ్మిసెట్టి : "ప్రౌఢకవి, ఉభయభాషా ప్రవీణ" జననము : క్రీ. శ. 1910 సం. రము. ప్రాంతము. నివాసము : తణుకు - పశ్చిమగోదావరి జిల్లా. తణుకు బోర్డు హైస్కూలు తెలుగు పండితులు.

రచనలు : (1) దక్షిణ వీరభారతము (2) చంద్రగిరి దుర్గము (3) హంపీరాజ్యము (4) భాగవతాంధ్రీకరణము మొ.

లక్ష్మయ్య - పైడి : జననము : 1 జూలై 1904 సం. రము. విలాసము : అచ్చంపల్లి - అనంతపురం జిల్లా.

రచనలు : (1) మార్కండేయ (2) సాయిలీల (3) సింగనరాయ జీవితము మొ.

లక్ష్మీరావు - ఆవంచ : జననము : క్రీ.శ. 21 సెప్టెంబరు 1929 సం.రము. జన్మభూమి : చర్లపల్లి : నల్గొండజిల్లా. నివాసము - హైదరాబాదు. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము, ఉర్దూ, హిందీ.

రచనలు : (1) వీరరాఘవులు (2) చిలుకమ్మ చుట్టాలు (3) గుట్ట మీది గుడిసె (4) చిట్టికథలు (5) పల్లెటూరి ప్రయాణం మొ.

లక్ష్మీకాంతకవి – నారపరాజు : జననము : ప్రమాదీచ సం. రము. నివాసము : ఇంకొల్లు గ్రామము–బాపట్లతాలూకా. తల్లి : వెంకమ్మ. తండ్రి : శ్రీరాములు. తాత : వేంకటామాత్యుడు.

రచనలు : (1) కవిజన చకోర చంద్రోదయము (2) మహాకవి కాళిదాసము (3) రాఘవజననము (4) ప్రతిజ్ఞావిజయము మొ.

లక్ష్మీకాంతకవి – మేడేపల్లి : జననము: క్రీ. శ. 1909 సం. రము. నివాసము : హైదరాబాదు.

రచనలు : (1) భక్తజనాబాయి (నాటకము) (2) సౌందర్య విలాసము (3) నాకవనము.

లక్ష్మీకాంతకవి – గుంటూరు : జననము : క్రీ.శ. 25 జన. 1900 సం. రము. నిర్యాణము : 4 ఫిబ్రవరి 66. జన్మస్థానము : యలమంచిలి–విశాఖజిల్లా. గురువు : శ్రీ కావ్యకంఠ గుణపతిశాస్త్రి. నివాసము : శ్రీ రమణమహర్షి ఆశ్రమము. కవి. తత్త్వవిదుడు. పండితుడు. ప్రముఖ రచయిత.

రచనలు: (1) నాయన (శ్రీ కావ్యకంఠ గణపతిముని జీవితచరిత్రము) (2) తత్త్వశాస్త్రము (3) మంత్రశాస్త్రము (4) ఖగోళ శాస్త్రము (5) గురువుల సంస్కృత రచనలకు అనువాదములు మొ.

లక్ష్మీకాంతము – దంటు : జననము : 28 ఏప్రిల్ 1860 సం. రము. నివాసము : సిద్ధపల్లె – గుంటూరుజిల్లా. తెలుగాణి బ్రాహ్మణులు. తండ్రి : సుబ్బారాయుడు. తాత : ఆంజనేయాలయ ప్రతిష్ఠాపకులగు దేవయ్య, మాతామహుడు : భోనగిరి సుబ్బయ్య. తల్లి : మహాలక్ష్మమ్మ. ఆంధ్ర గీర్వాణ భాషలు పరిచితములు.

రచనలు : (1) పార్థసారథి శతకము (2) కృష్ణవేణీ విలాసము మొ

లక్ష్మీకాంతము – పింగళి (యమ్. ఏ.) : జననము : 10 జనవరి 1894 సం. రము. జన్మస్థానము : చిట్టూర్పు–చల్లపల్లి తాలూకా పింగళి.

కాటూరి కవులలో నొకరు. నివాసము : మచిలీపట్టణము. ఆంధ్ర విశ్వవిద్యాలయమున ప్రధానాంధ్రాచార్యులు.

రచనలు : (1) మధురపండిత రాజము (2) ద్విపద భారతము (3) రంగనాథ రామాయణము (4) గంగాలహరి (5) గౌతమ వ్యాసములు (6) సౌందరనందము (కాటూరివారితో కలిసిన రచన) (7) పౌలస్త్య హృదయము (జంటకవుల రచనము) (8) తొలకరి (జంటకవుల కర్ణకము) మొ.

లక్ష్మీకాంత మోహన్ : జననము : 1 జూలై 1922 సం. విలాసము : మల్కాజగిరి – సికింద్రాబాదు. జన్మస్థానము : వెల్లటూరు–రేపల్లె తాలూకా, గుంటూరుజిల్లా.

రచనలు : (1) రామరాజ్యము (2) సింహగర్జన (3) వేదరాసి పెద్దమ్మ కథలు (4) ఆత్మబలీయము (5) సమ్మోహిలుపు (6) కూలి – కొలుదారు (7) ఆంటొని – క్లియోపాత్ర (8) జూలియస్ సీజరు (9) రోమియోజూలియట్ (10) ఒథెలో (11) మాక్బెత్ (12) తుఫాన్ (13) వెన్నిస్ వర్తకుడు (14) లియర్ రాజు (15) కొరియలానస్ మొ.

లక్ష్మీకాంతమ్మ – ఓటుకూరి (కృష్ణకుమారి) : "ఉభయభాషా ప్రవీణ" జననము : 18 డిసెంబరు 1917 సం.రము. విలాసము : బాపట్ల – గుంటూరుజిల్లా. తండ్రి : నాళం కృష్ణారావు. తల్లి : సుశీల. ఆంధ్రప్రదేశ్ అకాడమీసభ్యురాలు. విద్వత్కవయిత్రి, ఆంధ్ర విదుషీకుమారి, తెలుగుమొలక, కవయిత్రితిలక, ఆంధ్రసరస్వతి మొ. బిరుదములు గలవు.

రచన : (1) ఆంధ్రకవయిత్రులు (మద్రాసు ప్రభుత్వముచే బహు మతిగొన్న గ్రంథము) (2) భారతచరిత్ర (కొన్నిగుణపాఠములు).

లక్ష్మీకాంతమ్మ – భువనగిరి : జననము : 20 వ శతాబ్దము. నివాసము : రాజమహేంద్రవరము. ఆంధ్రయువతీ కళాశాలయందు

ఆంధ్రాధ్యాపకురాలు. తండ్రి : కందర్ప తిమ్మరాజు. ఆంధ్రగీర్వాణములు అభ్యసించినది.

రచనలు : (1) భీష్మస్తవరాజము (2) భారత కృష్ణశతకము (3) భగవద్గీతానువాదము మొ.

లక్ష్మీకాంతయ్య – గడికిపాటి : జననము : 12 జూలై 1900 సం.రము. విలాసము : విద్యానగర్–హైద్రాబాదు. పండితులు. విమర్శకులు.

రచనలు : (1) కీరసందేశము (2) హరిస్తుతి మొ.

లక్ష్మీనరసింహకవి – పోతరాజు : "కవిశేఖర, అవధానిభూషణ" జననము : సర్వధారి సం.ర ఆషాఢ శు. పాడ్యమి. నివాసము : వీర్ఛూరు : నరసారావుపేట తాలూకా, ఆర్వేలనియోగి. తండ్రి : రామకవి. తల్లి : సంజీవమ్మ.

రచనలు : (1) సుమతీచరిత్రము (2) ఋతుధ్వజవిలాసము (3) దేవీపురాణము (4) ప్రసంగోచితచాటుపద్యమంజరి (5) మాఘపురాణము.

లక్ష్మీనరసింహం – చిలకమర్తి : "కళాప్రపూర్ణ" జననము : 1867 సం.రము. నిర్యాణము 1946 సం.రము. జన్మస్థానము : ఖండవల్లి. నివాసము : రాణ్మహేంద్రవరము. తల్లి : రత్నమ్మ. తండ్రి : వెంకయ్య. ఆరామద్రావిడులు. అంధులు. మహోపన్యాసకులు.

రచనలు : (1) రఘుకులచరిత్ర (2) స్వప్నవాసవదత్త (3) నందచరిత్ర (4) గౌతమబుద్ధ (5) రామకృష్ణపరమహంస (6) సౌందర్యతిలక (7) హేమలత (8) భారతకథామంజరి (9) కృష్ణవేణి (10) సుధాశరచ్చంద్రము (11) అహల్యాబాయి (12) మణిమంజరి (13) సువర్ణగుళ్ళెడు (14) ప్రచ్ఛన్నపాండవము (15) పారిజాతాపహరణము (16) ప్రసన్నయాదవము (17) పార్వతీనాటకము (18) గురునానక్ చరిత్ర (19) వినోదములు (20) చమత్కారమంజరి (21) రాజరత్నము (22) ప్రహసనమంజరి (23) నందచరిత్ర (24) రామచంద్రవిజయము (25)

రాజస్థాన కథావళి (26) సర్వశాస్త్రార సంగ్రహము (27) కర్పూరమంజరి (28) వాల్మీకి రామాయణసంగ్రహము (29) గయోపాఖ్యానము (30) గణపతి (31) శ్రీకుపురాణకథలు (32) మహాపురుషుల జీవితములు (33) మధ్యమవ్యాయోగము (34) వేమనకవి (35) రాజారామమోహనరాయ్ (36) స్వీయ చరిత్రము (37) కృష్ణవేణి (38) సమర్థరామదాసు (39) నవ్వుల గని (40) విష్ణువర్ధనుడు (41) చిత్రకథాగుచ్ఛము (42) కృపాంభోనిధి (పద్యకావ్యము) మొ.

లక్ష్మీనరసింహరాయకవి – తాడూరి : జననము : 1856 సం.రము. నిర్యాణము : 1936 సం. జన్మస్థానము : రాజమహేంద్రవరము. తల్లి : సీతమ్మ. తండ్రి : రామారావు.

రచనలు : నాటకములు : (1) శృంగారభూషణము (2) ఉన్మత్త రాఘవము (3) రుక్మిణీ స్వయంవరము (4) భగవద్గీత (ఆంధ్రీకృతి) (5) రసమంజరి (6) ఉద్యోగపర్వము (ఆంధ్రీకరణము) (7) దైవప్రార్థన (8) మేఘసందేశము (9) చంద్రాలోకము (10) లక్ష్మీసంవాదము (11) భోజకుమారము (12) శృంగారతిలకము (13) ఋతుసంహారము (14) జానోదయము (15) సనత్సుజాతీయము (16) నీతికథానిధి (17) చమత్కార చంద్రిక (18) బాలనీతి (19) పండితరాయ శతకము మొ.

లక్ష్మీనరసింహశర్మ – మంకొల : జననం : క్రీ. శ. 24 డిసెంబరు 1925 సం.రం. జన్మభూమి : నగరగిరి – మైసూరు. నివాసము : గుత్తి – అనంతపురం జిల్లా.

రచనలు : (1) పురందరదాస్ (2) పాంచాల (నాటకము) మొ.

లక్ష్మీనరసింహారావు – కె. : జననం : 20-వ శతాబ్దము. జన్మస్థానం: రేపాల – కృష్ణాజిల్లా.

రచనలు : (1) ఒకరోజు (2) కొత్తబడి (3) అడుగుజాడలు (4) గెలుపునీది (నాటకములు) మొ.

లక్ష్మీనరసింహారావు - పానుగంటి : జననము : 1865 సం.రము. నిర్యాణము : 1940 సం.రం. నివాసము : రాజమహేంద్రవరము, పిఠాపురం. తల్లి : రత్నమ్మ. తండ్రి : రమణాచార్యులు. మాధ్వమతస్థులు. ఆంధ్రాంగ్ల సంస్కృతములందు కూలంకష ప్రజ్ఞగలవారు. ఆనెగొంది, ఉర్లాము, లక్ష్మీనరసాపురము వగైరా సంస్థానములందు మంత్రిగా పనిచేసినవారు. హాస్యరసపూరిత రచనలు వీరి ఆశయము.

రచనలు : (1) సారంగధర చరిత్ర (2) వృద్ధ వివాహము (3) రాధాకృష్ణ (4) దుష్టప్రభాని (5) మోసము (6) జలజ (7) కోకిల (8) వీరమతి (9) పతనము (10) పూర్ణిమ (11) సరస్వతి (12) ఆనందనాథ (13) కల్యాణరాఘవము (14) విజయరాఘవము (15) విప్రనారాయణ చరిత్ర (16) కంఠాభరణము (17) విచిత్రసమావేశము (18) విచిత్రమరణము (19) ప్రచండ చాణక్యము (20) హాస్యవల్లరి (21) మంజువాణి (22) సాటీ (6 భాగములు) (23) నర్మదా పురుకుత్సీయము (24) బుద్ధ బోధసుధ (25) జగన్నాథమూర్తి మొ.

లక్ష్మీనరసమాంబ - పులుగుర్త : జననము : 1878 సం.రము. జన్మస్థానము : కాకినాడ. తండ్రి : చింతలపూడి నీలాచలము. తల్లి : అగ్గమాంబ. భర్త : వేంకటరత్నం పంతులు. పెలనాటి నిరోగి. అభ్యస్తభాషలు : హిందీ, తెలుగు, వంగభాషలు.సావిత్రీ పత్రికా స్థాపకురాలు.

రచనలు : (1) రోగీశ్వరి (2 భా.) (2) అన్నపూర్ణ (2 భాగ) (3) వామనపురాణము (4) మహిళాకళాబోధిని (5) మంగళ హారతుల శతకము (6) సుభద్ర (7) చైతన్యస్వామి (8) నళ్ళ థావల్లరి (9) అమరవిజయము (10) కమలాకుమారి (11) కామమంజరి (12) లోకభాంధవి (13) స్త్రీ నీతిగీతములు (14 సతీధర్మములు (15) నీతిపద్యములు (16) మధుపద్యాయము (17

సుజ్ఞాననవరత్నములు (18) సరస్వతీ పరిదేవనము (పద్య కావ్య సంపుటి) మొ.

లక్ష్మీనరసింహశర్మ – మున్నంగి : జననము : స్వభాను సం.రము పుష్య శు. అష్టమి. నివాసము : ఏలూరు – పశ్చిమగోదావరిజిల్లా. తల్లి : తిరుమలమ్మ. తండ్రి : వేంకట కృష్ణశర్మ. నియోగి వైష్ణవులు.

రచన : మాధవర్మ. హితకారిణీ పత్రికానిర్వాహకులు.

లక్ష్మీనరసింహశాస్త్రి – ఘట్టి : "కవితావతంస, కావ్యతీర్థ" జననము : 1911 సం.రము. జన్మస్థానము : కొల్లూరు – గుంటూరుజిల్లా. తల్లి : త్రిపురాంబ. తండ్రి : నాగభూషణశాస్త్రి. సోదరుడు : ప్రభాకరశాస్త్రి. గురువు : జొన్నలగడ్డ విశ్వనాథశాస్త్రి. విద్వత్కవి. ఆశుకవి. అవధానకవి. సోదరులు జంటకవులు.

రచనలు : (1) పద్మశంకరవిజయము (పద్య కావ్యము) (2) శ్రీకృష్ణ మహత్తు (3) ఆశ్వినమాహాత్మ్యము (4) వైశాఖపురాణము (5) ఆంధ్రప్రతిభ (6) గాథాసప్తశతి (7) కుందమాల (ఆంధ్రీకృత నాటకము) (8) రత్నావళి (ఆంధ్రీకరణము) (9) ఝాన్సీ రాణి (10) భారతవిమర్శ (11) తెనుఁగు జాతీయములు (12) సంస్కృత న్యాయములు (వ్యాఖ్య) మొ.

లక్ష్మీనరసింహశాస్త్రి – ఉసుకపల్లి : జననం : క్రీ.శ. 14 డిసెం. 1926 సం.రము. జన్మభూమి : రేపల్లె – గుంటూరుజిల్లా. సుపరిచిత భాషలు : తెలుఁగు, ఇంగ్లీషు, హిందీ మొ.

రచనలు : (1) మిథ్యాబ్రతుకులు (2) కచటతపలు మొ.

లక్ష్మీనరసింహశాస్త్రి : **మల్లాది** : "పండిత" జననము : క్రీ. శ. 1890 స.రము ప్రాంతము. ఉభయభాషాకోవిదులు.

రచనలు : (1) ఆచార్యకృపలాని (2) పట్టాభి (3) మౌలానా ఆజాద్ (4) విజయలక్ష్మీపండిట్ (5) సాయిబాబా (6) రామకృష్ణ

పరమహంస (7) రవీంద్రనాథటాగూరు (8) చెన్నపట్నము తెనుగువారిదే (9) కాళీక్షేత్రమాహాత్మ్యము (10) పరమానందయ్య శిష్యుల కథలు (11) భేతాళపంచవింశతి కథలు మొ. (12) సంస్కృతనాటక కథలు.

లక్ష్మీనరసింహారావు-వావిలికొలను : "మధుర మధురాలు" జననము : 15 మే 1920 సం.రము. జన్మస్థానము : ఏర్పూరు. నివాసము : వినుకొండ – గుంటూరుజిల్లా. పండితకుటుంబములోనివారు.

రచనలు : (1) రామరాజ్యము (2) రాజసింహ (3) విపంచి (4) లీలామృత్యుంజయము (ఖండికలు) (6) జలంధర (7) భూకైలాస్ (8) కన్యకాపరమేశ్వరి (9) గ్రామరాజ్యము (10) పాతాళభైరవి (నాటకములు) (11) ప్రేమజ్యోతి (12) రాణా ప్రతాప్ (బుఱ్ఱకథ) (13) విజయదశమి (14) కోదండరామ శతకము (15) బాలశతకము మొ.

లక్ష్మీనరసింహారావు – అక్కిరాజు : జననము : 1887 సం. నివాసము : వంగోలు. నియోగి బ్రాహ్మణులు. తల్లి : చెంచులక్ష్మమ్మ. తండ్రి : రామకృష్ణయ్య. పి. వి. ఆర్. హిందూ సెకండరీ పాఠశాలోపాధ్యాయులు.

రచనలు : (1) రుక్మిణీ పరిణయము (2) రామచంద్ర విజయము (3) ధర్మాంగద చరిత్రము (4) రంభారావణ సంవాదము (5) శ్రీరామతీర్థస్వామి జీవితము మొ.

లక్ష్మీనారాయణ – ఉన్నవ : జననము : 1878 సం. రం. జన్మస్థానము : వేములూరు – గుంటూరుజిల్లా. నవలలు, వ్యాసములు వ్రాయుటలో నేర్పరులు. గుంటూరు క్రిస్టియన్ కళాశాలోపాధ్యాయులు.

రచనలు : (1) సంగీతనాపసాని (2) నాయకురాలు (3) మాలపల్లి (4) తిక్కన కవితా శిల్పనైపుణ్యము మొ.

లక్ష్మీనారాయణ - కారంశెట్టి : జననము : 1 జూలై 1935 సం. రం. విలాసము : గొర్లముదివేడు – చుండుపల్లి, కడపజిల్లా. ఆంధ్ర గీర్వాణభాషలయందు పరిచయము.

రచనలు : (1) శ్రీరామశతకము (2) కుసుమవల్లరి మొ.

లక్ష్మీనారాయణ - కొడాలి : జననము : మోపల్టు – తెనాలితాలూకా, గుంటూరుజిల్లా. చిత్రకారులు. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల, హిందీగీర్వాణములు.

రచనలు : (1) ఆంధ్రగ్రామములచరిత్ర (2) వాల్మీకి రామాయణ విమర్శనము (3) మహాభారత విమర్శనము (4) ప్రాచీన గ్రంథాలయచరిత్ర మొ. 17 గ్రంథములు వ్రాసిరి.

లక్ష్మీనారాయణ - చర్ల : జననము : 6 ఫిబ్రవరి 1936 సం. రం. జన్మభూమి : కాకరపట్టు – తణుకు తాలూకా, పశ్చిమగోదావరి జిల్లా.

రచనలు : (1) భరతమాత (దండకము) (2) ఈశ్వరస్తోత్రము.

లక్ష్మీనారాయణ - దామరాజు : జననము : 1830 సం. రం. నివాసము : ఏలూరు పట్టణము–పశ్చిమగోదావరిజిల్లా. ఆర్వేలనియోగి. తండ్రి : శివరామయ్య.

రచన : బృందావన విహారము (మల్కాపుర సీతారామస్వామికి అంకితమివ్వఁబడిన 3 ఆశ్వాసముల పద్యకావ్యము.)

లక్ష్మీనారాయణకవి - బొడ్డు : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. కమ్మ కులముకాని, వడ్రంగి కులముకాని కావచ్చును. తండ్రి : నరసింహుఁడు. గురువు : తిరువేంగళాచార్యులు. ఆంధ్రగీర్వాణ భాషలయందు పరిచయము.

రచన : హేలాపురి శతకము (ఏలూరిపురమున వేంచేసియున్న వేణుగోపాలస్వామిని నుతించుచుఁ జెప్పినది).

లక్ష్మీనారాయణ – రావిపాటి : "కవితాకోవిద, చిత్రకవిశేఖర" జననము : క్రీ. శ. 3 ఆగష్టు 1909 సం. జన్మస్థానము : రావిపాడు – నర్సారావుపేట తాలూకా, గుంటూరు జిల్లా. ఆర్వేలనియోగి బ్రాహ్మణులు.

రచనలు : (1) భారతగర్భరామాయణము (2) మాచర్ల చెన్న కేశవ శతకము (3) సర్వేశ్వరశతకము (4) గురజాల ఇష్ట కామేశ్వరి శతకము (5) పలనాటి చరిత్ర (గద్యము) (6) నాగార్జునకొండ చరిత్ర (గద్యము) మొ.

లక్ష్మీనారాయణరావు – వెల్లటూరు : జననము : క్రీ. శ. 20 మే 1930 సం. రము. విలాసము : పామర్రు – నెల్లూరుజిల్లా. సారస్వత విమర్శకులు.

రచనలు : (1) విపంచి (బాలసాహిత్యము) (2) శరజ్జ్యోత్స్న (3) బాలసాహితి (4) త్యాగశ్రీ మొ.

లక్ష్మీనారాయణశాస్త్రి – జంధ్యాల : "సుధాంశువు". జననము : క్రీ. శ. 4 ఫిబ్రవరి 1934 సం. అనంతపురం ప్రభుత్వ కళాశాలలో ఆంధ్రాధ్యాపకులు.

రచనలు : వైజయంతి (అలంకారగ్రంథము) (2) ప్రతిమ (భాస నాటకానువాదము) మొ.

లక్ష్మీనారాయణశాస్త్రి – పంతుల : "సాహిత్యవిద్యా ప్రవీణ, ఉభయ భాషాప్రవీణ" జననము : 1-7-1909 సం. జన్మస్థానము: చిట్టాయ వలస అగ్రహారము-విజయనగరము తాలూకా, విశాఖజిల్లా. కవి శేఖర, వేదాంతవిమర్శన విశారద, సాహిత్యాచార్య బిరుదాంకితులు. ఆంధ్రగీర్వాణవిద్వాంసులు.

రచనలు : (1) అంజలి (పద్యము) (2) కఠోపనిషత్తు (వేదాంతము) (3) ఆంధ్రధ్వన్యాలోకము (4) భామతి (5) గీతాసుధాంజలి (6) ఉమాసహస్రము (7) వేదాంత డిండిమము మొ.

లక్ష్మీనారాయణశాస్త్రి – మంత్రి : జననము : క్రీ.శ. 20 వ శతాబ్దము.

రచనలు : (1) వచన మహాభారతము (2) వేదాంత పంచదశిలోని మూలశ్లోకములకు ఆంధ్రవ్యాఖ్యానము.

లక్ష్మీనారాయణశాస్త్రి – రాంభట్ల (యమ్. ఏ.) : "ఉభయ భాషా ప్రవీణ". నివాసము : విశాఖపట్టణము. ఎ. వి. యన్. కళాశాల తెలుగుపండితులు. హిందీరాష్ట్రభాషా ప్రవీణ పట్టభద్రులు.

రచనలు : (1) శంకరవిజయము (2) అహోబల పండితీయవ్యాఖ్య (3) వ్యాసములు మొ.

లక్ష్మీనారాయణశాస్త్రి – స్వయంపాకులి : జననం : సర్వజిత్సంవత్సర మాఘ శుద్ధ చతుర్దశి. నివాసము : దత్తిరామము – రామచంద్ర పురం తాలూకా, తూర్పు గోదావరిజిల్లా. తెలుగాణ్య వైదికులు. తల్లి : అన్నపూర్ణమ్మ. తండ్రి : సూర్యప్రకాశం. ఆంధ్ర గీర్వాణ పండితులు. కవులు. పీఠికాపురవాస్తవ్యులు.

రచనలు : (1) భీమేశ్వర శతకము (2) సర్వశూన్య శతకము (3) కలియుగము (4) కొన్ని అష్టకములు (సంస్కృతము) మొ.

లక్ష్మీనృసింహకవి – పాలూరి : జననము : క్రీ. శ. 1850 సం. ర ప్రాంతము. నివాసము : నెల్లూరు ప్రాంతము. తండ్రి : దేవరాజు. పరిచితభాషలు : ఆంధ్ర గీర్వాణములు.

రచన : లక్ష్మీ నృసింహశతకము.

లక్ష్మీపతి – ధూర్జటి : క్రీ. శ. 1840 సం. ర ప్రాంతము.

రచన : హంసవింశతి (వచన కావ్యము. దీనికి మూలము అయ్యల రాజు నారాయణకవి యొక్క పద్యకావ్యము).

లక్ష్మీపతి – పెమ్మరాజు : జననము : క్రీ.శ. 1 జూన్ 1899 సం. రము. నిర్యాణము: 1 సెప్టెంబరు 1943 సం.రము. నివాసం : పెనుమదము–పశ్చిమగోదావరి జిల్లా.

రచనలు : (1) గ్రీష్మము (2) ప్రణయార్పణము (3) తొలకరి (4) బలి (5) హోలి (6) చెల్లమాంబ (7) వసంతము మొ.

లక్ష్మీపతిశాస్త్రి – చిలుకూరి : జననము : క్రీ. శ. 1 అక్టో. 1925 సం. రము. జన్మభూమి : మూర్కొండపాడు – ప.గో. జిల్లా. నివాసము : రాజమండ్రి (దానవాయిపేట.) సుపరిచిత భాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు. పుస్తకవ్యాపారము.

రచనలు : (1) జయవర్ధనుఁడు (2) ధన్యజీవి (ఖండకావ్యము) మొ.

లక్ష్మీపతిశాస్త్రి – శ్రీపాద : జననము : క్రీ. శ. 1880 సం.రము ప్రాంతము. నివాసము : కొవ్వూరు : గోదావరీతీరము. వెలనాటి వైదికులు. తల్లి : యజ్ఞ సోమిదమ్మ. తండ్రి : మందయ్యశాస్త్రి. ఆంధ్రగీర్వాణ కవిపండితులు. రామచంద్రపురము హైస్కూలు నందు సంస్కృతపండితులు.

రచనలు : (1) వధూవరవివాహకాలము (విమర్శక గ్రంథము) (2) వాసవవిజయము (ఈహామృగరూపకము) మొ.

లక్ష్మీబాయమ్మ – ద్రోణంరాజు (కనకమ్మ – పొణకా గార్లు) : జననము : క్రీ. శ. 1904 సం. రము. నివాసము : ముత్యాలపల్లి – పశ్చిమగోదావరిజిల్లా. తండ్రి : చెన్నాప్రగడ సుందరరామయ్య. తల్లి : సీతారామమ్మ. భర్త : శేషగిరిరావు (ఇంజనీర్). ఈమె జాతీయవాదిని. జిల్లాకాంగ్రెస్ సంఘకార్యదర్శిని. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మహిళాసంఘాధ్యక్షురాలు మొ. పెక్కు పదవులను నిర్వహించిన విదుషీమణి. నెల్లూరు కస్తూరీదేవి విద్యానిలయమున భాషాసేవ చేసిరి. కనకమ్మయు, ఈమెయు జంటకవయిత్రులుగా పేరొందిరి. కనకమ్మగారి జననము : 1892 సం. రము. నెల్లూరు మండలము. తల్లి : రామమ్మ. తండ్రి : కురుపూరు కొండారెడ్డి. భర్త : పొణకా సుబ్బరామరెడ్డి. ఆలిండియా రాష్ట్రకాంగ్రెస్

తొలి తెలుఁగు ఉపాధ్యక్షురాలు. నెల్లూరు కస్తూరి విద్యాలయ సాపకురాలు.

రచనలు : (1) జ్ఞానక్షేత్రము (2) ఆరాధన (3) నైవేద్యము (4) రమణగీత మొ.

లక్ష్మీరంజనము - ఖండవల్లి : "ఉభయభాషాప్రవీణ" జననము : క్రీ. శ. 1 మార్చి 1908 సం.రము. జన్మస్థానము : బెల్లంపూడి-తూ. గో. జిల్లా. నివాసము : విద్యానగర్ - హైద్రాబాదు - 7. ఉస్మానియా విశ్వవిద్యాలయమున ఆంధ్రశాఖయందు ప్రధానాచార్యులు. వాఙ్మయ విమర్శకులు. నిరాడంబర పురుషులు. ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణ పండితులు.

రచనలు : (1) తెలుఁగుదుక్కి- (వ్యాససంకలనము) (2) ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము (3) ఆంధ్రులచరిత్ర-సంస్కృతి (4) సిద్ధేశ్వరచరిత్ర (ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమున ప్రముఖపాత్ర నైకొనుచున్నవారు).

లక్ష్మీరఘురాం - కొత్త : జననము : క్రీ. శ. 18 జూన్ 1920 సం.రం. జన్మస్థలం : దుగ్గిరాల. నివాసము : అశోకవీథి - క్రొత్తపల్లి. ఆంధ్ర మహిళాపత్రికకు సంపాదకురాలు.

రచనలు : (1) ఆంధ్రనారి (2) మనలోమనమాట (3) దారి-తెన్నూ (4) మొగలిపొట్లము (5) సింగినాదము మొ.

లక్ష్మీరామదాసు - రామారి : (ఆంధ్రగీర్వాణ పండితులు).

రచన : శ్యామలాంబాశతకము.

లచ్చనకవి - క్రొత్తపల్లి : క్రీ. శ. 1850 సం. రము ప్రాంతము వాఁడు.

రచనలు : సూర్యశతకము (దుమ్మ-రప్రాసములగల కందపద్యములతోఁ గూడినది).

లక్ష్మీవేంకటచలపతిరావు – అగస్త్యరాజు (బి. ఏ.,) : "విద్వాన్" జననము : క్రీ. శ. 27 ఏప్రిల్ 1912 సం.రము. జన్మస్థలము : కపిలేశ్వరపురము – కృష్ణాజిల్లా. ఆంధ్రనియోగి బ్రాహ్మణులు. గుంటూరు హిందూకళాశాలలో ఆంధ్రోపాధ్యాయులు.

రచనలు : (1) సతీసులోచన (పద్యకావ్యము) (2) విధివిలాసము (నవల) (3) సప్తపది (ఖండకావ్యము) (4) గౌతమబుద్ధ విజయము (నాటకము) (5) కథాకౌముది (కథలసంపుటి) (6) శివ స్తోత్రమాల (సంస్కృతము) మొ.

లలిత – క్రొత్తపల్లి : జననము : క్రీ. శ. 17 ఆగష్టు 1932 సం.రము. ఢిల్లీ విశ్వవిద్యాలయమున ఉద్యోగము. కథానికలు, ఏకాంకికలు, వ్యాసములు, పద్యములు వ్రాయుదురు.

రచనలు : ఆంధ్రకవయిత్రులు మొ.

లింగన్న – కాణిపాకం : "విశ్వామిత్ర" జననం : క్రీ. శ. 16 జూలై 1935 సం.రము. జన్మభూమి : దిగువ తణతర–చిత్తూరుజిల్లా. సుపరిచితభాషలు : తెలుఁగు, హిందీ మొ.

రచనలు : బాలభారతి (బాలసాహిత్యము) మొ.

లింగన్న – తక్కెళ్ళపాటి : "మధురకవి" జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. తండ్రి : వేంకటపతి. తల్లి : సూరమ్మ. తాత : చిట్టెయ్య. నియోగిబ్రాహ్మణులు.

రచనలు : (1) మదనమోహినీవిలాసము (2) సూర్యతనయా పరిణయము (3) ఉత్తరహరిశ్చంద్ర (4) విద్యుల్లతాభా విలాసము (యక్షగానము).

లింగన్న సోమయాజి – రాయప్రోలు : జననం : క్రీ. శ. 1883 సం. రము. నివాసము : కొరిటెపాడు – గుంటూరుజిల్లా.

రచనలు : (1) వేదాంతము – వేదాంతపంచదశి (3 భాగ.) (2) ఉపనిషచ్చంద్రిక (6 భాగ.) (3) కల్యాణకౌముది (శంకర భాష్యానువాదము) (4) కల్యాణ వివరణ (5) కల్యాణ పీయూషము.

లింగమూర్తి – ముదిగొండ : జననం : క్రీ. శ. 10 అక్టోబరు 1908 సం. రము. జన్మభూమి : తెనాలి.

రచనలు : (1) పెళ్లిపిల్లు (2) వెంకన్న కాపురం (3) త్యాగం మొ.

లింగమూర్తి – సింగరాజు : "జిజ్ఞాసువు". జననము : క్రీ. శ. 8 అక్టోబరు 1922 సం. రము. విలాసము : హైద్రాబాదు.

రచనలు : (1) సాలెగూడు (2) చిఱుతరగలు (బాలసాహిత్యము).

లింగయ్య – తోలేటి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము కానోపును. పరిచితములు : ఆంధ్రగీర్వాణభాషలు.

రచన : తోలేటి కేశవశతకము.

లింగరాజు – క్రొవ్విడి : జననము : క్రీ. శ. 1 నవంబరు 1904 సం.రము. నివాసము : (దానవాయిపేట) రాజమహేంద్రవరము. స్వాతంత్ర్యసమర వీరులు. ఉపన్యాసశూరులు.

రచనలు : అనువాదములు : (1) అమ్మ (2) మాగ్జిమ్‌గోర్కి (3) డిస్కవరీ ఆఫ్ ఇండియా (4) గొప్పోళ్లన్యాయము (5) టంగుటూరి ప్రకాశం పంతులుగారి జీవిత చరిత్ర (6) భారతదర్శన్ (7) లోకమాన్యతిలక్ మొ.

వరదరాజకవి – సున్నం : "కవిరత్న". జననము : క్రీ. శ. 1904 సం.రము. విలాసము : కవితావిలాసమితి – విశాఖపట్టణము. సుపరిచిత భాషలు : ఆంధ్రాంగ్లగీర్వాణములు.

రచనలు : (1) మహాత్మాజీ అస్తమయం (2) శ్రీ బాలయోగి (3) మహేశశతకము (4) ఝూన్సీరాణి (5) యజ్ఞప్రవాసము మొ.

వరదాచార్యులు – వానమామలై : "అభినవపోతన". నివాసము : చెన్నూరు – ఆదిలాబాదుజిల్లా. సుపరిచితభాషలు : తెనుఁగు, సంస్కృతము, ఉర్దూ మొ.

రచనలు : (1) ఆహ్వానము (2) పోతన చరిత్రము (కావ్యము) మొ.

వరలక్ష్మమ్మ – కసుపర్తి : జననము : క్రీ.శ. 6 అక్టోబరు 1896 సం. రము. నివాసము : బొప్పట్లు. తండ్రి : పాలపర్తి శేషయ్య. తల్లి : హనుమాయమ్మ. భర్త : హనుమంతరావు. శ్రీ కేసరిగారిచే శారదాలేఖ రచనమునకు స్వర్ణకంకణము బహూకరింపఁబడెను.

రచనలు : (1) అపరాధిని (2) నసుమతి (3) వరదరాజేశ్వరి (నవలలు) (4) ద్రౌపదీమానసంరక్షణము (5) సత్యద్రౌపదీ సంవాదము (ద్విపదకావ్యములు) (6) పద్మ (నాటకము) (7) ఓటుపురాణము (8) మహిళాసభలు (బుర్రకథ) (9) పెన్షన్ పుచ్చుకొన్ననాటిరాత్రి (కథలు) (10) శారదలేఖలు (11) బాలనీతికథావళి (12) ఆరోగ్యనాటిక – జ్యోతి (13) కన్యాశ్రమము (14) ఒట్టు (15) ప్రణయలేఖలు మొ. ఇంకను పెక్కుకథలు, ప్రహసనములు వ్యాసములు, గలవు.

వల్లభరాయకవి – కోవూరు : క్రీ. శ. 1890 సం. రము ప్రాంతము. నివాసము : పసువులగ్రామము – మహబూబునగరుజిల్లా.

రచన : ఉత్సవమహోత్త్యము.

వసంతం – పులిచర్ల : జననము : క్రీ.శ. 1 జూలై 1938 సం.రము. నివాసము : తిరువూరు – కృష్ణాజిల్లా. అభ్యస్తభాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : (1) కౌర్జన్య (నాటకము) (2) మేమ సందేశము (అంధీకృతము).

వసంతకుమారీదేవి – పిండిప్రోలు : "కవయిత్రీ తిలక". జననము : క్రీ. శ. 1932 సం.రము. విలాసము : సాహితీసమితి – ఒంగోలు. సుప్రసిద్ధరచయిత్రి. తెనుఁగు, హిందీ, బెంగాలీ, జర్మనీ భాషల యందు అభినివేశముగల విదుషీమణి.

రచనలు : (1) హృదయాంజలి (2) ఆరాధన (3) అశ్రుగీతి (4) నిరుపమ (5) నిర్మల (నవల) (6) తోలిపూలు (7) సమగ్ర ము మొ.

వాసుదేవరావు-గోపేటి : జననం : క్రీ.శ. 10 మార్చి 1942 సం.రము. జన్మభూమి : కాజ – పాలకొల్లు, ప. గో. జిల్లా. సుపరిచితభాషలు: ఆంధ్రాంగ్లములు.

రచన : అరుణ (నవల) మొ.

వాసుదేవశాస్త్రి – గొల్లాపిన్ని : జననము : క్రీ. శ. 17 ఫిబ్రవరి 1917 సం.రము. నివాసము : కళ్యాణదుర్గము – చిన్నముష్టూరు, అనంతపురం జిల్లా. ఆంధ్రగీర్వాణభాషా కోవిదులు.

రచనలు : (1) అమరుక శతకము (2) జ్యోతిష సర్వస్వము (3) భూగర్భజలజాన శాస్త్రము (ఆంధ్రీకరణము) మొ.

వాసుదేవశాస్త్రి – పళ్లపాటి : జననము : క్రీ. శ. 9 ఫిబ్రవరి 1909 సం. రము. జన్మస్థానం : గుత్తికొండ – గుంటూరు జిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) ప్రార్థనాంజలి (శ్రీరామస్తుతి) (2) అభయదానము (3) గీతగోవిందము (ఆంధ్రీకరణము) (4) ద్విపదభగవద్గీత (5) గుత్తికొండ బిలమాహాత్మ్యము (రగడ కావ్యము) (6) వానుమన్నతి (శతకము) మొ.

వాసుదేవశాస్త్రి – వావిలాల : జననము : క్రీ. శ. 1851 సం. రము నిర్యాణము : 1897 సం.రము. జన్మస్థలము : కారుమోరు–తెనాలి

శాలూకా. నివాసము : రాజమహేంద్రవరము. తండ్రి : అప్పయ్య శాస్త్రి. తెలుగాణ్యశాఖీయులు. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) ఆరోగ్యసర్వస్వము (2) ముముక్షుతారకము (3) జూలియస్ సీజర్ (4) ఆంధ్రరఘువంశము (5) మాతృస్వరూప స్మృతి (6) ఉత్తర రామచరిత్రము (7) మృచ్ఛకటికము (8) నందకరాజ్యము (9) గరుడాచలము మొ.

విక్రమదేవవర్మ : జననము : క్రీ. శ. 28 జూన్ 1869 సం. రము. జయపురసంస్థాన ప్రభువు. తల్లి : రేఖాదేవి. తండ్రి : శ్రీకృష్ణ చంద్రదేవ మహారాజు.

రచనలు : (1) శృంగార గీత వ్రాతము (2) మానవతీ చరిత్ర (3) శ్రీనివాస కల్యాణము (నాటకము) (4) కృష్ణార్జున చరిత్ర (5) రాధామాధవము (ఉత్కలభాషనుండి ఆంధ్రీకృతమగు నాటకము) (6) మానవతీ చరితము (నాటకము) మొ.

విజయభాస్కరరెడ్డి - అన్నవరెడ్డి : జననము : క్రీ. శ. 1940 సం.రం. గుంటూరు యువరచయితలసమితి కార్యవర్గ సభ్యులు. జ్వాల పత్రిక సహాయసంపాదకులు.

రచనలు : (1) చైతన్య విపంచి (2) తెలుఁగు వెలుఁగు (3) తెలుఁగు శిల్పి మొ.

విజయరాఘవకవి - తోట : జననము : క్రీ. శ. 1820 సం. ప్రాంతము. నివాసము : తిరువళ్ళిక్కేణి. హిందూబాలికాంధ్రద్రవిడ పాఠశాలో పాధ్యాయుఁడు. గురువు : కోడూరి కృష్ణమాచార్యులు.

రచనలు : (1) పార్థసారథి శతకము (ఏకప్రాసకంద శతకము) (2) నాయకీనాయక శతకము మొ.

విజయరాఘవాచారి : తాత : వనమాలి. తండ్రి : రామాచారి. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచన : కృష్ణశతకము మొ.

విజయరామయ్య - భువనగిరి (బి. ఏ.) : "కవితాకళానిధి, ప్రతిభారవి" జననం. : క్రీ. శ. 30 జనవరి 1885 సం.రము. జన్మస్థానము : గుంటూరు.

రచనలు : అనువాదములు : (1) కిరాతార్జునీయము (2) శ్రీమద్భగవద్గీత (3) మేఘసందేశము (4) అభిజ్ఞానశాకుంతలము (5) సౌందర్యలహరి (6) అనర్ఘ రాఘవము మొ. నాటకములు. (7) భీమసేనవిజయము. శతకములు : (8) సోదరోపదేశము (9) మల్లికార్జున శతకము (10) శతకకదంబము (11) వేంకటేశ్వర శతకము. చరిత్రలు : (12) గణేశ్వరీయము (13) భారవి జీవితము (14) లోకకల్యాణము మొ.

విజయరామశాస్త్రి - భువనగిరి : జననం : తారణసంవత్సర మాఘ శు. పౌర్ణమి. నివాసం : గుంటూరు. వైదిక బ్రాహ్మణులు. తల్లి : బ్రహ్మేశ్వరమ్మ. తండ్రి : పట్టాభిరామసోమయాజులు. ఆంధ్ర గీర్వాణ విద్వాంసులు.

రచనలు : (1) భీష్మచరిత్ర (2) జీవయాత్ర (3) మతవైచిత్ర్యము (4) హరిహరనాథ శతకము మొ.

విజయాత్రేయ - కలుగొట్ల : జననం : క్రీ. శ. 21 జూలై 1935 సం. నివాసం: గనిగ్రామం-కరీంనగరుజిల్లా. ఆంధ్రాంగ్ల భాషా పండితులు.

రచనలు : (1) సోపానసందేశం (2) మణికంకణం (3) జవరాలి సవాలు (4) రణదుర్గ (5) కవి సమ్రాట్టు.

వివేకనందాదేవి - అద్దేవల్లి (బి. ఏ.) : జననం : క్రీ. శ. 27 సెప్టెంబరు 1922 సం. రము. జన్మభూమి, నివాసము : రాజమండ్రి. భర్త : నాగేశ్వరరావు. ఆంధ్రాంగ్ల హిందీ భాషలందు పరిచయము.

రచనలు : (1) వెలుగునీడలు (2) అగ్నిగుండాలు (3) వంటింటి సౌభాగ్యం (4) భారతజనాభా - కుటుంబనియంత్రణ (5) మన

శరీరనిర్మాణం (6) చేతిపనులు (7) నాల్గు నాటికలు (అనువాదము) మొ.

విశాలాక్షమ్మ-కల్లూరి : జననము : క్రీ. శ. 1901 సం.రము. తండ్రి : కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు. నివాసము : నెల్లూరు. భర్త : సుబ్బారాయుడు.

రచనలు : (1) చంద్రమతి (చరిత్ర) (2) దమయంతి (3) స్వరాజ్య లక్ష్మీ పరిణయము (4) భారతకథామృతము మొ.

విశాలాక్షి - వట్టికొండ : జననము : 20 శతాబ్దము. గేయరచయిత్రి.

రచనలు : స్వాగతము, జలదమా ! భృంగమా ! వగైరా శీర్షికలపై గృహలక్ష్మిలో గద్యపద్యాత్మక వ్యాసములు ప్రకటితములు.

విశ్వం - అరిపిరాల (యమ్. ఏ.) : జననం : క్రీ. శ. 1936 సం. జ లం : నడకుదురు - కృష్ణాజిల్లా. తండ్రి : లక్ష్మీనారాయణ శాస్త్రి. హైదరాబాదు న్యూసైన్సు కళాశాలలో ఆంధ్రాధ్యాపకులు.

రచనలు : (1) భిక్షుపాత్ర నవ్వింది (నవల) (2) వక్రరేఖలు (3) అశ్వఘోషుడు (నాటకం) (4) నిదురకన్నెలు (కావ్యము) (5) వాసంతి (6) అభ్యుదయ కవిత్వం తర్వాత (వ్యాససంపుటి) (7) మంజు (8) పరిధానం (9) మైథిలీవల్లభ శతకము మొ.

విశ్వం : "విద్వాన్" జననం : క్రీ. శ. 21 అక్టోబరు 1915 సం.రము. జన్మస్థలము : తరిమెల-అనంతపురంజిల్లా. పండితకవి. విమర్శకుడు. తెనుగు, సంస్కృతము, ప్రాకృతము, పాళీ, కన్నడము, హిందీ, బెంగాళీ, ఇంగ్లీషు భాషలందు సముచిత పరిజ్ఞానముగల వ్యక్తి.

రచనలు : (1) విరికన్నె (2) పాఠం (3) నా హృదయం మొ. [illegible] (4) భారతీయ కవితాశిల్పం (5) అభ్యాసారం (6) అబద్ధాలు (7) మహాశిల్పి (8) దురాక్రమణ (9) మానవుడు (10) ప్రథమప్రేమ (11) రాతలు - గీతలు

(12) ప్రొద్దుతిరిగింది (13) ఆంధ్రీకృత కాదంబరి (14) ఇబ్బన్ (15) గోర్కి (16) చకోపుకథలు (17) రోమా రోలా (18) వెన్నెటిపాట (19) భూమి (20) ఒకనాడు మొ. వెక్కు రచనలు.

విశ్వనాథం : తెన్నేటి (యమ్. ఏ., బి. యల్.) జననం : క్రీ. శ. 1895 సం. రము. నివాసం : లకమాం – చోడవరం తాలూకా. ప్రజాపక్షనాయకులు. నిశితవిమర్శకులు. ఆంధ్రదేశమంత్రివర్గ ప్రతిపక్షనాయకులు.

రచనలు : (1) నవజీవనము (నాటకము) (2) కలువరింతలు (ఖండకావ్యసంపుటి) (3) వేశ్యారక్షణసంఘం (వ్యంగ్య రచన) (4) జాతీయగీతములు మొ.

విశ్వనాథం – ముద్దా : జననము : క్రీ. శ. 1920 సం. ప్రాంతము. కథానికారచయితలు. జన్మస్థానం : పిఠాపురం. తండ్రి : సోమప్ప శాస్త్రి. ఆంధ్రసేవకు, వాణికి, ప్రజామిత్రకు, చందమామకు ఉపసంపాదకులు.

రచనలు : (1) ఆత్మజ్యోతి (2) జన్మభూమి (3) ప్రేమాంజలి (4) తూలిక (5) శుభోదయము (6) ఛాయ (7) చిత్రసీమ (8) దేవదూత (9) మాయలోకం మొ.

విశ్వనాథకవి – పోతరాజు : జననము : విళంబి సం. శ్రావణశుద్ధ త్రయోదశి. నివాసము : ఏరుచూరు – నరసారావుపేట. ఆశ్వీల నియోగులు. తల్లి : సంజీవమ్మ. తండ్రి : రామకవి. గురు విశ్వ నాథకవులలో నొకరు.

రచనలు : (1) సోమసేన విజయము (2) హనుమచ్ఛతకము (3) చాటుపద్యములు మొ.

విశ్వనాథశాస్త్రి – రాచకొండ : జనవం : క్రీ. శ. 30 జూలై 1922 సం.రము. జన్మభూమి : శ్రీకాకుళం. నివాసము : విశాఖపట్ట ణము (మహారాణిపేట). ఆంధ్రాంగ్లములు పరిచితభాషలు.

రచనలు : (1) గళ్లచీర (2) అల్పజీవి (3) కథాసాగరం (4) వచ్చేకాలం.

విశ్వసుందరమ్మ – తల్లాప్రగడ : జననము : క్రీ. శ. 1900 సం.రము. భర్త : నరసింహం పంతులు. నివాసము : చాగల్లుగ్రామము–పశ్చిమ గోదావరిజిల్లా. భావకవయిత్రి.

రచనలు : (1) కుపితవిధి (2) ప్రేమికలపాట్లు మొ.

విశ్వేశ్వరరావు – మల్లవరపు : జననము : క్రీ. శ. 15 జూలై 1904 సం.రము. జన్మభూమి : ఉండి – ప.గో.జిల్లా. నివాసము : హైదరాబాదు (అమృతనగరకాలనీ). సుపరిచితభాషలు : బెంగాలీ ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) మధుకీల (2) కల్యాణకింకిణి (3) చిత్రాంగద (4) రవీంద్రనాథటాగూరు రచనలకు కొన్ని అనువాదములు మొ.

వీరన్న – పోచిరాజు : "ప్రౌఢకవి" జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. తండ్రి : వీరభద్రుడు. తల్లి : మూర్తిమాంబ. నివాసం : కొలకలూరు–కృష్ణాజిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితుడు.

రచనలు : (1) ఆనందలహరి (2) సౌందర్యలహరి (3) భర్తృహరి సుభాషితములు (4) మరువంశ పురాణము (5) భల్లాణ చరిత్రము (6) కృష్ణార్జున సంవాదము (7) ముక్తదేవుడు (8) మార్కండేయపురాణము (9) పంచకావ్యములు (ఆంధ్రీకరణములు) మొ.

వీరనాగేశ్వరరావు – కర్ణ : జననము : క్రీ. శ. 22 అక్టోబరు 1906 సం. రము. జన్మభూమి : జాండ్రపేట. నివాసము : వేటపాలెం–బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లా.

రచనలు : (1) కథాచతుష్టయము (2) మోతీలాల్జీ నిర్యాణము (3) అస్పృశ్యుల విజ్ఞప్తి (4) కథామంజరి (5) వాణీనిబంధమణిమాల (6) సాహిత్యసౌరభ్ (ఆంధ్రీకరణము).

వీరపరాజు-పూసపాటి : జననం : క్రీ. శ. 19 వ శతాబ్దపూర్వభాగము. నివాసం : ప్రాక్పూరి – విశాఖజిల్లా. అన్న : పెదమల్లపరాజు. రచన : చిఱుతవజీరు శతకము (బాలుర యుపయోగార్థము).

వీరబ్రహ్మకవి – శ్రీరామ్ : జననం : క్రీ. శ. 23 ఆగష్టు 1884 సం. రము. జన్మభూమి : మచిలీపట్టణము.
రచనలు : (1) చంద్రకాంత (నాటకం) (2) తుఫూరామ్ (కావ్యం) (3) ప్రియదర్శిక (4) మార్కండేయ విలాసము (5) నానా రాజన్య చరిత్ర మొ.

వీరభద్రకవి - అయ్యగారి : ఆంధ్ర గీర్వాణ పండితులు.
రచన : రాఘవ యాదవ పాండవీయము (త్ర్యర్థికావ్యము).

వీరభద్రమూర్తి - ముదిగొండ : జననము : 8 ఆగష్టు 1908 సం.రము. జన్మభూమి : మాదలగ్రామము-సత్తెనపల్లి తాలూకా, గుంటూరు జిల్లా. ఆరాధ్య బ్రాహ్మణులు. నివాసము : మామిళ్లగూడెం - ఖమ్మంమెట్టు జిల్లా. తండ్రి : మల్లికార్జునశాస్త్రి.
రచనలు : (1) ఆంధ్రకేసరి (2) మార్కండేయము (3) కామాక్షీ పంచశతి (4) వాసవదత్త (అనువాదము) (5) వేణుగోపాల శతకము (6) మల్లికార్జున పండితవిజయము (7) శ్రీగిరి మల్లికారున శతకము (8) శివపంచస్తవి (9) స్వర్ణధార (ఖండ కావ్యము) మొ.

వీరభద్రరావు - క్రొత్తపల్లి : (యం. ఏ., పిహెచ్. డి. డాక్టరు) జననం : క్రీ. శ. 19 మే 1924 సం. రము. జన్మస్థానం : రాజమండ్రి. ఢిల్లీ విశ్వవిద్యాలయాంధ్రశాఖకు ప్రధానాచార్యులు.
రచనలు : (1) తత్త్వమసి (2) నవ్యాంధ్ర సాహిత్యము (3) తెలుఁగుభాషపై ఆంగ్లప్రభావము. (మొదటి గ్రంథమునకు ఆలిండియా రేడియో బహుమతి వచ్చినది.)

వీరభద్రరావు – చియకూరి : "ఆంధ్రచరిత్ర చతురాసన". జననము : క్రీ. శ. 1872 సం.రము. అస్తమయం : 1933. నివాసము : కేలంగి–తణుకుతాలూకా. నియోగి. ఆంధ్రచరిత్ర పరిశోధక ప్రముఖుడు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణని ఆధ్వర్యమున జరిగిన మహాసభలో బిరుదు మొసంగబడెను. సంఘసంస్కారమున్నవాడు. ఆంధ్రకేసరి, విబుధరంజని పత్రికలను స్థాపించి నిర్వహించెను.

రచనలు : (1) ఆంధ్రుల చరిత్ర (2) జీర్ణకర్ణాటచరిత్ర (3) శివాజీ చరిత్ర (4) రాణ్మహేంద్రవర చరిత్ర (5) తిక్కన సోమయాజి (6) తిమ్మరుసు (7) శ్రీనాథకవి (8) అళియరామరాయలు (9) హాస్యతరంగిణి (10) హిందూ గృహము (11) హిందూ సంస్కారము (12) వరలక్ష్మినిలాసము (13) కర్ణసామ్రాజ్యము (14) నవరసిక మనోల్లాసిని (15) స్వయం సహాయము (16) నాయకురాలి దర్పము (17) సుమిత్ర మొ.

వీరభద్రరావు – మాదల : జననం : క్రీ. శ. 1917 సం.రము. జన్మస్థానము : మాదల – సత్తెనపల్లి తాలూకా, గుంటూరు జిల్లా.

రచనలు : (1) హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు (2) ఆంధ్ర ప్రాజెక్టులు– వివిధ రాష్ట్రాల వ్యవసాయ సంస్కరణలు.

వీరభద్రాచార్యులు–కన్నెకంటి : జననము : పరీధావి సం.రం. చైత్ర శుద్ధ ఏకాదశి శుక్రవారం. నివాసం : మోర్జంపాడు – పల్నాటి తాలూకా, గుంటూరుజిల్లా. వీరు పల్నాటి సోదరకవులలో ఒకరు.

రచనలు : (1) నవభారతము (4000 పద్యములు) (2) పార్వతి (3) ఆపన్న (4) బాటసారి (5) లోకబాంధవులు (6) భువన జ్యోతి (7) అటుకుల మూట (8) సువర్ణాంజలి (9) అన్న మొ.

వీరమల్లయారాధ్యులు – కాశీనాథుని : జననము : విక్రమ సం.రం. శ్రావణ బ. విదియ. నివాసం : ఎలకుట్లు – కృష్ణాజిల్లా. తల్లి : కాంతమ్మ. తండ్రి : లింగయ్య.

రచనలు : (1) హరిశ్చంద్ర (2) ఉషాపరిణయము (3) తారా చంద్రీయము (4) కన్యకాపరమేశ్వరివిలాసము (5) గయో పాఖ్యానము (6) కుశలవ పట్టాభిషేకము (7) లంకాదహనము (8) మేనకా కౌశిక సంవాదము (9) తెనాలి రామలింగకవి (10) సీతామనోహర ప్రహసనము మొ.

వీరయ్యగుప్త – పినిశెట్టి : జననము : క్రీ. శ. 1912 సం. రము. విలాసము : జనగామ – వరంగల్లుజిల్లా.

రచనలు (1) జ్ఞానబోధిని (2) పాండురంగ భక్తమాల (3) కన్యకా పరమేశ్వరి (దండకము) (4) పాండురంగస్తోత్రము (5) జీవ ప్రబోధతారావళి మొ.

వీరరాఘవగుప్త – గజ్జె : "వ్యాయామ కళోద్ధారక, ఆచార్య". జననము : 20 వ శతాబ్దము. గుంటూరు – వ్యాయామకళపత్రికా సంపాదకులు, వ్యాయామకళగ్రంథమాలా నిర్వాహకులు.

రచనలు : (1) సూర్యనమస్కారములు (2) దోర్గక్రియలు మొ.

వీరరాఘవశాస్త్రి – దేవులపల్లి : "సంగీతరసాభినయశాస్త్రప్రవీణ" జననము : క్రీ. శ. 1890 సం.ర ప్రాంతము. ఆంధ్ర గీర్వాణ భాషా కోవిదులు. అలంకార, సంగీత శాస్త్రములు వీరి అభిమానవిద్యలు.

రచన : అభినయస్వయంబోధిని మొ.

వీరరాఘవాచార్యకవి – వింజమూరి : జననము : పరీధావి సం.ర ఆశ్వయుజమాసమున జన్మించిరి. నివాసము : దొంతవరము–తణుకు తాలూకా. దాక్షిణాత్య ద్రవిడ వైష్ణవులు. నూజీవీడుసంస్థాన విద్వాంసులు. విజయవాడ మిషన్ హైస్కూలు సంస్కృతోపాధ్యాయులు.

రచనలు : సంస్కృతములో : (1) మానస సందేశము (2) హనుమత్సందేశము (4) స్వకీయ చరిత్రము (4) రఘువీర గద్య వ్యాఖ్యానము (5) శ్రీరామానుజ త్రిశ్లోకి చతుశ్లోకి

వ్యాఖ్యలు (6) విశ్వామిత్ర సూత్రవ్యాఖ్యానము. తెనుఁగు రచనలు : (7) శ్రీ పానక నృసింహస్తోత్రము (8) విశ్వరూప సందర్శనము (9) సత్యభామా పరిణయము (10) విష్ణుక్రమము (11) వివేక ప్రదాయిని (12) భ్రమర గీతా తత్త్వసారము ఇంకను పెక్కులు గలవు.

వీరరాఘవాచార్యులు – కొండూరు : జననము : 26 సెప్టెంబరు 1912 సం. రము. నివాసం, జన్మభూమి : తెనాలి – గుంటూరుజిల్లా. వెలనాటి వైదిక బ్రాహ్మణులు. సుపరిచిత భాషలు : తెలుఁగు, హిందీ, సంస్కృతము.

రచనలు : (1) ఆత్మదర్శనము (మతము) (2) శిల్పదర్శనము (3) ఆసియాజ్యోతులు (4) తోరణం (5) విశ్వకర్మాష్టకము (6) శిల్పకళాక్షేత్రాలు మొ.

వీరరాఘవాచార్యులు – కొటికలపూడి : జననము : 19 వ శతాబ్దము. గద్వాలసంస్థానకవి.

రచన : భారతోద్యోగ పర్వము (ఎనిమిదాశ్వాసముల ప్రబంధము).

వీరశేఖరశాస్త్రి – బి. : జననము : క్రీ. శ. (శార్వరి – భాద్రపదం) 1899 సం.రము. జన్మభూమి : వాంచెరువు – నెల్లూరుజిల్లా. నివాసము : బళ్లారి. ఆంధ్ర గీర్వాణములు సుపరిచితములు.

రచన : విజ్ఞానశతకము మొ.

వీరాంజనేయశర్మ – కోట : జననము : క్రీ. శ. 18 అక్టోబరు 1913 సం. రము. నివాసము : గుడివాడ. వైదిక బ్రాహ్మణులు. అవధాన కవి. ఆశుకవితయందు దిట్ట.

రచనలు : ప్రబంధములు : (1) చిత్రాశ్వీయము (2) త్యాగమూర్తి (3) సువర్ణయుగము (4) మాధురీ సుధాకరము మొ. నాటకములు : (5) ఆర్యాచారుదత్త (6) శకుంతల (7)

చిరంజీవి (8) అశోకవనము (9) సీతాకల్యాణము మొ. ఖండ కావ్యములు : (10) మంజీరము (11) ప్రణతి మొ.

వీరాస్వామినాయుఁడు – సాధన : జననము :1 జూలై 1919 సం.రము. జన్మభూమి : సాధనవారి పాళెయము. నివాసం : తిరుపతి. యస్. వి. కళాశాల తెలుఁగు లెక్చరరు. తెలుఁగు, హిందీ, ఇంగ్లీషు, అరవము వీరి సుపరిచితభాషలు.

రచనలు : (1) ప్రతాపరుద్రుఁడు (2) కవిరాజు (నవలలు) (3) వీర శాపము (4) కాలచక్రము (పద్యగ్రంథము).

వీరేశలింగకవి – కందుకూరి : "గద్యబ్రహ్మ, యుగస్థాపకుఁడు." జననం: క్రీ. శ. 1848 సం.రము. నిర్యాణం : 1919 సం.రము. జన్మస్థానం: రాజమండ్రి. తల్లి : పున్నమ్మ. తండ్రి: సుబ్బారాయుఁడు. ఆర్యేల నియోగి. తొలినాటక రచయిత. పెక్కు ప్రహసనములు, నవలలు మున్నగు నవ్యసృష్టిరచనా ధురంధరులు. సంస్కర్త. వివేక వర్ధనీ పత్రికా సంపాదకులు. భాషాసేవకులు.

రచనలు : (1) ప్రబోధచంద్రోదయము (2) మూలతీమఘుకరము (3) మాళవికాగ్నిమిత్రము (4) అభిజ్ఞానశాకుంతలము (5) రత్నావళి (6) హరిశ్చంద్ర (7) సత్యరాజా పూర్వదేశయాత్రలు (8) రాగమంజరి (9) వెన్నెలువర్తకుఁడు (10) రాజశేఖరచరిత్ర (11) నీతిచంద్రిక (12) ఆంధ్రకవులచరిత్ర (13) స్వీయ చరిత్రము (14) శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము (15) శుద్ధాంధ్ర భారతము మొ. ప్రహసనములు వగైరాలు సుమారు 60 గ్రంథములవఱకు వ్రాసెను.

వీరేశ్వరశర్మ – మల్లంపల్లి : జననము : 5 అక్టోబరు 1916 సం.రము. జన్మస్థలము : బందరు – కృష్ణాజిల్లా. తండ్రి : మల్లికార్జునారాధ్యులు. వీరు ఆరుగురు అన్నదమ్ములు. ప్రబంధకవులు. ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ ఎకాడమిక్ కౌన్సిలు సభ్యులు.

రచనలు : తెనుఁగు : (1) రఘువంశము (2) కౌత్సుఁడు (3) శ్రీ రఘుజైత్రయాత్ర (4) కాళిదాస రామాయణము (5) నందిని (6) ఇందుమతి (7) కుముద్వతి (8) కాంచీఖండము (9) ఉత్తర నైషధము (10) కణ్వాశ్వవనము (11) శంకరారాధ్యచరిత్ర (12) వీరభద్రోదాహరణము (13) మృత్యుంజయశతకము మొ. సంస్కృత రచనలు : (14) దుర్గాత్రిశతి (15) మల్లికార్జున సుప్రభాతము (16) శివమణి దర్పణము మొ.

వీఱ్ఱాజు : "మధుర శ్రీ" : జననము : 28 వ తేదీ ఆగష్టు మాసము 1922 వ సం. రము. సూపరింటెండెంట్ : ఆరోగ్య శాఖ - హైద్రాబాదు. స్వస్థానం : రాజమహేంద్రవరము. ఆంధ్రాగ్లములు సుపరిచితములు.

రచనలు : (1) కష్టజీవులు (2) అపరాధి (3) అలెగ్జాండరు అను నాటకము.

వీఱ్ఱాజు - వడ్డాది : "జ్యోతిష విశారద". జననము : 14 డిసెంబరు 1914 సం. రము. జన్మభూమి : మధురపూడి. నివాసము : రాజమహేంద్రవరము - తూ. గో. జిల్లా.

రచనలు : (1) వాత్స్యాయన కామసూత్రములు (2) హస్తరేఖా శాస్త్రము (3) సంఖ్యాశాస్త్రము (4) మెస్మరిజం (5) గోచార రత్నాకరము (6) పంచపక్షి కేరళశాస్త్రము (7) పుట్టుమచ్చల శాస్త్రము (8) హస్తసాముద్రికము మొ. 30 కృతులు గలవు.

వెంకమ్మ - తరిగొండ : జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. నివాసము : తరిగొండ - కడపజిల్లా. తండ్రి : కృష్ణయ్య. నందవరీక బ్రాహ్మణస్త్రీ. ఆంధ్ర గీర్వాణములు సుపరిచితములు. ప్రబంధ, ద్విపద, శతక, యక్షగాన శాఖలలో అగ్రతాంబూలము గైకొన్న కవయిత్రీరత్నము.

రచనలు : (1) కృష్ణమంజరి (2) రాజయోగసారము (3) వేంకటాచల మాహాత్మ్యము (4) శివవిలాసము (5) భాగవత ద్వాదశస్కంధము (ద్విపద).

వెంకయ్య – మండవేముల : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము కానోపును. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచన : సచ్చిదానందరామ శతకము (భక్తి జ్ఞానములు బోధించెడి గీతపద్య శతకము).

వెంకయ్య – వాడ్రేవు : జననము : క్రీ. శ. 1847 సం. ర ప్రాంతము,

రచన : బత్తీసుపుత్తికథలు (దీనికి సంస్కృతమూలము సింహాసన ద్వాత్రింశిక).

వెంపో : జననము : క్రీ. శ. 1927 సం. రము. నివాసం : నల్లగొండ. సుప్రసిద్ధ రచయితలు. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, హిందీ, ఉర్దూ.

రచనలు : (1) లోకంపోకడ (2) ఆంధ్రజ్యోతి మొ.

వేంకట అప్పారావు – గురజాడ (బి. ఏ.) : "మహాకవి" జననము : క్రీ. శ. 30 నవంబరు 1861 సం. నిర్యాణము : 1915 సం. రము. జన్మస్థానము : రాయవరం – సర్వసిద్ధితాలూకా. నివాసం : విజయనగరము. నియోగి బ్రాహ్మణుడు. వ్యావహారిక భాషావాదమున గిడుగు రామమూర్తి పంతులుగారికి కుడిభుజము. విజయనగరము కళాశాలాధ్యాపకులు. శ్రీమదానంద గజపతి మహారాజుగారి ఆంతరంగిక మిత్రులు.

రచనలు : (1) కన్యాశుల్కం (నాటకము) (2) బిల్హణీయము (3) కొండుభట్టీయము (4) ముత్యాలసరములు (5) నీలగిరి పాటలు (6) మాటా – మంతీ (7) చిన్నకథలు (8) సుభద్రా పరిణయము (9) వ్యాసచంద్రిక (10) మహాకవి డైరీలు (11) ఆణిముత్యాలు (12) లేఖలు మొ.

వేంకట అప్పారావు – బసవరాజు (బి. ఏ., బి. యల్.) : జననము : క్రీ. శ. 13 డిసెంబరు 1894 సం. రము. మరణము : 10 జూన్ 1933. జన్మస్థానము : పట్టమట్ట – విజయవాడ తాలూకా, కృష్ణాజిల్లా.

రచనలు : (1) ఆంధ్రకవిత్వ చరిత్ర (2) సెలయేటి గానం (3) అప్పారావు గీతాలు మొ.

వేంకటకవి – ఆకొండి : జననము: క్రీ. శ. 1820 సం.ర ప్రాంతము. జన్మస్థానము : గజరాయనివలస – విశాఖజిల్లా. తల్లి: అచ్చమాంబ. తండ్రి : జగన్నాథశాస్త్రి. ఆరామద్రావిడులు. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు : తత్త్వసంగ్రహ రామాయణము మొ.

వేంకటకవి – ఇంద్రకంటి : జననము : క్రీ. శ. 1862 సం. రము. నివాసము : ఉపమాకపురము – విశాఖపట్టణముజిల్లా. శివభక్తాగ్రేసరుఁడు. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచన : వేంకటాచలరమణ శతకము.

వేంకటకవి – కొప్పరపు : "అష్టావధాని" జననము : క్రీ. శ. నందన జ్యేష్ఠ శు షష్ఠి. నివాసము : కొప్పరము – నరసారావుపేట తాలూకా, గుంటూరుజిల్లా. తల్లి : తిరుమలమ్మ. తండ్రి : నరసింహం.

రచనలు : (1) శాంభవీ శతకము (2) రామదండకము (3) చాటు పద్యములు.

వేంకటకవి – తిరువాయిపాటి : క్రీ. శ. 1890 సం. ర ప్రాంతీయుఁడు. చాత్తాదవైష్ణవుఁడు. నివాసము : కొలనుపాక.

రచనలు : (1) యాదగిరీంద్రశతకము (2) యాదగిరి నృసింహ శతకము.

వేంకటకవి – కొండవీటి (యమ్. ఏ.) : జననము : క్రీ. శ. 25 జనవరి 1918 సం. రము. తల్లి : శేషమ్మ. తండ్రి : నారాయణయ్య. జన్మస్థానము : విప్పర్ల – సత్తెనపల్లి తాలూకా. శ్రీ భావనారాయణస్వామివారి కళాశాలలో ఆంధ్రోపన్యాసకులు – కవి హృదయాంగమము.

రచనలు : (1) నెల్లూరుచరిత్ర (2) దివ్యస్మృతులు (3) త్రిశతి మొ.

వేంకటకవి – గోపీనాథము : జననము: క్రీ.శ. 1820 సం.ర ప్రాంతము. కాపురము : లక్ష్మీపురము – నెల్లూరుజిల్లా. తండ్రి : పద్మనాభ సూరి. తల్లి : వేంకటలక్ష్మి. వైదికబ్రాహ్మణులు. వేంకటగిరి సంస్థాన ఆస్థానకవి. ఆంధ్ర గీర్వాణ పండితుడు. కళ్ళేపల్లి వేంకట నరసింహమూర్తి సమకాలికుడు.

రచనలు : (1) శ్రీ వాల్మీకిరామాయణము (2) శ్రీకృష్ణజన్మ ఖండము (3) శిశుపాలవధ (ఆంధ్రీకరణము) (4) శ్రీ భగవద్గీతాశాస్త్రము (5) బ్రహ్మానంద శతకము (6) రాధికా పరిణయము.

వేంకటకవి – మచ్చ: జననం :క్రీ.శ. 1856 సం. నిర్యాణం: 1903 సం. నివాసం : జాల్నా – నైజాము. తెలగాకులజులు.

రచనలు : (1) వైదర్భీపరిణయము (2) చెన్న కేశవ రామాయణం (3) ఛాయా పుత్ర శతకము (శని స్తవము) (4) రుక్మిణీనాటకం (5) ద్రౌపదీవస్త్రాపహరణం (6) అంబరీషోపాఖ్యానము (7) మయూరధ్వజోపాఖ్యానము (8) ముఖలింగేశ్వరోదాహరణం (9) శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచన కుశలచరిత్రము (10) జావళీలు, హరిభజనకృతులు మొ.

వేంకటకవి – వంకాయలపాటి : జననము : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతము. నియోగి. నివాసము : కోలంక – గోదావరిమండలము. తండ్రి : వెంకయ్య. తల్లి : కామమ్మ. గురువు : గుండు వేంకట రాముడు. పంచాక్షరీమంత్రసిద్ధుడు. ఆంధ్రగీర్వాణపండితుడు.

రచన : మదనగోపాలశతకము (వేణుగోపాల శతకముపలె నిందాగర్భకావ్యము).

వేంకటకవి – వేల్పూరి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. నివాసం : రావివలస – విజయనగరము, విశాఖజిల్లా.

రచనలు : (1) శ్రీరామలీల (2) గోవ్యాఘ్రచరిత్రము (3) విచిత్ర రామాయణము (4) కందతారావళి (5) జానకీరామశతకము (6) గౌరీశంకరవిలాసము (నాట్యప్రబంధము) మొ.

వేంకటకృష్ణ – చంద్రమౌళి : "భరణి" జననము : క్రీ. శ. 1931 సం. రము. రచనలు "భరణి" అనుపేరున వెలువడును.

రచనలు : (1) ఉపాధ్యాయ (2) భగ్నజీవి మొ.

వేంకటకృష్ణకవి – కొటికలపూడి : జననం : క్రీ. శ. 1820 సం.ర ప్రాంతము. బొబ్బిలిసంస్థానాస్థానకవి. తండ్రి : వేంకటరామయ్య. కాకరపర్తి కృష్ణకవి సమకాలికుడు. వెలనాటి వైదికబ్రాహ్మణుడు.

రచనలు : (1) శ్వేతాచలమాహాత్మ్యము (బొబ్బిలిప్రభువు రాయణప్ప రంగరాజునకు ఇయ్యది అంకితము). (2) మేఘసందేశము (3) దిలీపచరిత్రము.

వేంకటకృష్ణమాచార్యుడు – ముడుంబై : జననము : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతము. తండ్రి : లక్ష్మణాచార్యుడు. తల్లి : వేంకటరమణాంబ. నివాసము : అగరగ్రామము – తిరుత్తనితాలూకా, చిత్తూరుజిల్లా.

రచనలు : (1) అధ్యాత్మరామాయణము (2) పోలేరమ్మ దండకము (3) ద్విపదోత్తర రామాయణము (4) దీనరక్షామణీ శతకము (5) శ్రీరామస్తవచూర్ణిక.

వేంకటకృష్ణయ్య – ఓరుగంటి : జననము : క్రీ. శ. 19 సెప్టెంబరు 1904 సం.రము. జన్మస్థలము : కావలి – నెల్లూరుజిల్లా. తల్లి : (శ్రీ) మహాలక్ష్మి. తండ్రి : వేంకట సుబ్బయ్య.

రచనలు : (1) నందనారు చరిత్రము (2) శ్రీరమణలీల (3) ప్రియ విలాపము (పద్యము) (4) ఈశ్వరశతకము (5) పునఃప్రాప్తి (6) లీలాశుకము (7) భగ్నప్రేమ (8) బిల్వమంగళము (9) గురుమంత్రభాష్యము (10) త్రిపురరహస్యము (11) అన సూయా రామాయణము (12) కింకరి (13) మహర్షి (14) అరుణాచలపంచక వ్యాఖ్య. అముద్రితములు : (15) గీత గోవిందము (16) మానసబోధ (17) దేవసన్నిధి (18) చాటు వులు (19) అమృతబిందువులు మొ. పెక్కులు గలవు.

వేంకటకృష్ణయ్య చదువరి – మాలెంపాటి : జననము : క్రీ. శ. 16 సెప్టెంబరు 1896 సం.రము. జన్మభూమి : చల్లపల్లి – కృష్ణాజిల్లా. సుపరిచితభాషలు : తెలుగు, సంస్కృతము, హిందీ మొ.

రచనలు : (1) భావకుసుమాంజలి (2 భాగ.) భావకెరటాలు (3) గీతా వేంకటకృష్ణీయము (భగవద్గీత ఆంధ్రీకరణము).

వేంకటకృష్ణయ్య – దాసరి : జననము : 6 మార్చి 1933 సం.రము. జన్మభూమి : గుంటూరు.

రచనలు : (1) కాంత – కనకం (నాటకము) (2) అప్పిచ్చువాడు వైద్యుడు.

వేంకటకృష్ణరాయశర్మ-పాపరాజు : జననము : క్రీ.శ. 1885 సం.రం. నివాసం : ఎల్లమంద-నర్సారావుపేట. ఆర్వేల నిదోగులు. తండ్రి: వేంకట్రావు. తల్లి : భద్రమ్మ.

రచనలు : (1) కోటిలింగశతకం (2) శ్రీ జనార్దన శతకము మొ.

వేంకటకృష్ణరావు – కోటగిరి : జననం : క్రీ. శ. 1890 సం.రము. జన్మస్థలం : నూజ్వీడు. దత్తతతల్లి : సుబ్బాయమ్మ. తండ్రి : జగన్నాథరాయలుంగారు. గంపలగూడెం జమీందారు. కవిపోష కులు. భాషాభిమానులు.

రచనలు : (1) శృంగార తిలకము (2) యూ వ ననిగ ర్హ్ణ ము (3) మా తృ దేశ ము (4) శ్రీకృష్ణరాయలు (5) వీథి (6) ఘోషావ్యాస ఖండనము (7) దేవదాసిని మొ.

వేంకటకృష్ణశాస్త్రి – దేవులపల్లి (బి. ఏ.) : జననము : క్రీ. శ. 1897 సం.రము. జన్మస్థానము : చంద్రపాలెం. నివాసం : పీఠికాపురం. ప్రముఖ భావకవులు. సంఘ, భాషాసంస్కారములు వీరి ప్రధానాశయము.

రచనలు : (1) కనీనిక (2) ప్రవాసము (3) ఊర్వశి (4) కృష్ణపక్షము (5) ఋగ్వీథి (6) మహతి (7) ఆకలి (8) కార్తీక (9) బదరిక (10) సుప్రియ (11) నయనోల్లాసము (12) యతిరాజ విజయము (13) రావువంశముక్తావళి (14) సకలేశ్వర శతకము మొ.

వేంకటకృష్ణశాస్త్రి – లక్కావజ్ఝుల : "మహాకవి" జననము : సర్వజిత్ సంవత్సర జ్యేష్ఠశుద్ధము. జన్మస్థానం : కురుమద్దాలి – గుడివాడ తాలూకా. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : సుబ్రహ్మణ్య సిద్ధాంతి.

రచనలు : (1) స్తోత్రకదంబము (2) శ్రీరామస్తవమాల (3) కథామంజరి (4) ప్రశ్నకల్పతరు (5) విఖనసమీమాంస (6) అద్భుత రామాయణము (6 భాగ.) మొ.

వేంకటకృష్ణాజెట్టి – కనకాజెట్టి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్ది మధ్యకాలము. శివాజీమహారాజునాస్థాన పండితుడు.

రచన : శివపారిజాతము (నాటకము).

వేంకటకృష్ణారావు – గవను : జననము : క్రీ. శ. 15 నవంబరు 1915 సం.రము. జన్మస్థానము : కూచిపూడి – తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా. తత్త్వశాస్త్ర ప్రాముఖ్యముగల రచనలు.

రచనలు : (1) వరూధిని (2) శివరాత్రి (3) యుగసంధ్య (4) కావ్యజగత్తు (5) జేగంటలు (6) సునీధ (7) ఆదర్శాలు - శిరాలు (8) తోలుబొమ్మలు (9) కీలుబొమ్మలు మొ.

వేంకటకృష్ణారావు - తడకమళ్ల : జననం : క్రీ. శ. 19 వ శతాబ్ది మధ్యకాలము. తల్లి : కనకమ్మ. నివాసము : తిరువల్లిక్కేణి - మద్రాసు. వెక్కు-భాషలలో దిట్ట.

రచనలు : (1) కంబుకంధర చరిత్రము (2) రామావతార కాలనిర్ణయము (3) కామరూపకథ (4) చిత్రకథా వివరణము (5) లీలావతీ గణితము (ఆంధ్రీకరణము) (6) తెలుఁగు వెలుగు ముగుదకత (7) కామందకశాస్త్రము.

వేంకటకృష్ణారావు - దేవరాజు : జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. ప్రసిద్ధనవలా రచయిత.

రచనలు : (1) వాడేవీడు (1 వ భా.) (2) నేనే (2 వ భా.) (3) కాలూరాయి (4) క్రొవ్వురాళ్లు.

వేంకటకృష్ణారావు - రాచర్ల : జననము : క్రీ. శ. 24 నవంబరు 1894 సం.రము. కాపురస్థలము : కూటాలగ్రామము - గోదావరి జిల్లా. తల్లి : నరసమ్మ. తండ్రి : వేంకటరత్నము. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, గీర్వాణము.

రచనలు : (1) ప్రచండరాఘవము (2) శ్రీకృష్ణరాయభారము మొ.

వేంకటకృష్ణారావు - తరిగొప్పుల : జననము : క్రీ. శ. 1895సం.రము. జన్మభూమి : వేంకటాపురాగ్రహారము. నివాసం : చీపురుపల్లె తాలూకా - శ్రీకాకుళంజిల్లా. తెలుఁగు, సంస్కృతము, హిందీ పరిచితములు.

రచనలు : (1) భగవత్తత్త్వము (2) భగవద్గీతా తత్త్వవివేకము (3) గీతారత్నమాల (గేయము) (4) గోపూజా ప్రతికల్పము (5) శ్రీరామశతకము మొ.

వేంకటకృష్ణారావు-రేమిడిచెర్ల : జననము : క్రీ. శ. 1911 సం.రము. జన్మభూమి : రేమిడిచెర్ల – ఖమ్మంమెట్టు జిల్లా.

రచనలు : (1) విజయభేరి (2) నైజాంగోడు (3) వీరవిజయం మొ.

వేంకటగోవిందరావు – క్రొత్త : జననము : క్రీ. శ. 1 జూలై 1928 సం.రము. జన్మభూమి : ముప్పాళ – గుంటూరుజిల్లా. నివాసము : మదరాసు.

రచనలు : (1) బాపూజీగీతాలు (2) దూరపు కొండలు (3) రేవ నింగు కథలు (4) మెరిసేకళ్ళు (5) మురళి (అనువాదం) (6) మనుషులు – మనసులు మొ.

వేంకటదాసకవి – మున్నంగి : జననము: క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. ఆశ్వలనియోగి. కవి. తండ్రి : సుబ్బయ్య. ఆంధ్రగీర్వాణ భాషలయందు పరిచయము.

రచన : శ్రీ వేణుగోపాల శతకము (భక్తిరస ప్రధానము),

వేంకటదాసు – కొండూరి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. వైదిక బ్రాహ్మణులు. ఆంధ్రగీర్వాణముల రసవంతము అయిన కవిత్వము (రసవత్కవి).

రచనలు : (1) భార్గవపురాణము (2) దీనచింతామణి శతకము మొ.

వేంకటదాసు – పసుపులేటి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దాంత ముగా కావచ్చునని అంచనా.

రచన : చంబకూరిపురి హరిశతకము.

వేంకట దీక్షితులు – తెన్నేటి : జననం : క్రీ. శ. 15 నవంబరు 1888 సం.రము. జన్మభూమి : ఇరగవరం – ప. గో. జిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) లీలావతి (నాటకం) (2) మన్మథపరామర్శ (కామ శాస్త్రం) (3) గోదావరి మాహాత్మ్యము (4) గోశతకము (5) వ్యాసాలు (6) ఆర్యోక్తి మంజరి మొ.

వేంకటనరసయ్య – ఏటుకూరి : "కవిబ్రహ్మ" జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము.

రచనలు : (1) పల్నాటిభారతము (2) నాయకురాలు (3) అలరాజు రాయబారము (4) క్షేత్రలక్ష్మి మొ.

వేంకటనరసయ్య-జాస్తి : జననము : క్రీ.శ. 2 ఆగష్టు 1910 సం.రము. నివాసము : చిలకలూరుపేట – గుంటూరుజిల్లా. హైస్కూలు పండితులు. ప్రఖ్యాతవ్యాస రచయిత.

రచనలు : (1) వ్యాసవాణి (2) ఖండకృతి (పద్యము) (3) ఉత్తమ కథలు (4) కాంగ్రెసు విజయము (5) ప్రజారాజ్యం (6) ఉపాధ్యాయుడు (7) చలోఢిల్లీ (8) వయోజనవిద్య (9) నవ గీతాలు మొ.

వేంకటనరసయ్య – ఫక్కి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. తండ్రి : నారాయణమంత్రి. ఆంధ్రోపాధ్యాయుడు. క్రైస్తవోన్నత పాఠశాల – విశాఖపట్టణము.

రచనలు : (1) శకుంతలా పరిణయము (2) అమరకల్పద్రుమము (3) నారాయణ స్తవము (4) మదనసాయక పరిణయము (5) కవిదర్పణచ్ఛందము (6) నారాయణ శతకము (7) కుమారీ శతకము మొ.

వేంకటనరసయ్య పాకయాజి – కుందుర్తి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము. జన్మస్థలము : బుద్దాం–యాజలి పోష్టు. మోక్ష సాధని పత్రికా సంపాదకులు. శ్రీరామనామక్షేత్రము–గుంటూరు1.

రచనలు : (1) పరమార్థ తత్త్వము (2) ప్రణవ ప్రభావము మొ.

వేంకట నరసింగరావు – కొఱ్ఱూరి (బి. ఏ., బి. యల్.) : జననము : క్రీ. శ. 1 సెప్టెంబరు 1905 సం. రము. నివాసము : గూడెం – విజయనగరం తాలూకా.

రచనలు : (1) వనవాసి (2) కల్పలత (ఖండకావ్యములు).

వేంకట నరసింహకవి – పైడిపాటి : జననము : క్రీ. శ. 19వ శతాబ్దము. నివాసము : పైడిపాడు – నెల్లూరుజిల్లా. ఆర్వేలనియోగి. తల్లి : వెంకమ్మ. తండ్రి : లక్ష్మీపతి. సమకాలికులు : చదువుల సోమలింగయ్య, కరాలపాటి రంగయ్య మొ.

రచన : నృసింహవిలాసము మొ.

వేంకట నరసింహ ప్రసాదరావు–మతుకుపల్లి : "హితశ్రీ". జననం: క్రీ.శ. జనవరి 1926 సం.రము. జన్మభూమి : తెనాలి – గుంటూరు జిల్లా.

రచనలు : (1) ప్రాగ్జ్యోతి (నాటికలు) (2) కథాసాగరం (కథలు) (3) అంతర్వాహిని (నవల) మొ.

వేంకట నరసింహమూర్తి – కల్లేపల్లి : జననం : క్రీ. శ. 1864–1911 సం. రము. నివాసము : కల్లేపల్లి – గంజాంజిల్లా. సృష్టికరణము. ఉత్కళదేశ గౌడ నియోగిబ్రాహ్మణుడు. తాత : నీలాచలము. తండ్రి : వరాహ నారసింహుడు. తల్లి : వెంకమ్మ.

రచనలు : (1) విచిత్ర రామాయణము (2) శ్రీరంగ శతకము (3) భీమేశ శతకము (4) నారసింహ శతకము (5) వరాహ చరిత్రము (6) సిద్ధివినాయక చరిత్రము మొ.

వేంకట నరసింహాచార్య – కత్తి : "కన్నసామి". జననం: క్రీ. శ. 14 నవంబరు 1936 సం.రము. జన్మస్థలం : రామతీర్థం. నివాసం : విజయనగరం – విశాఖజిల్లా.

రచన : మహారుద్రీయం (నాటకం).

వేంకట నరసింహాచార్యులు – నేనాధిపత్యం : జననం : యువ సం.ర శ్రావణ శు విదియ. నివాసము : ఖాశింకోట. తండ్రి : శేషాచార్యులు. వైష్ణవ బ్రాహ్మణులు.

రచన : జానకీపతి శతకము మొ.

వేంకటనారాయణ - వెంపటి : జననం : ఈశ్వరనామ సం. రము. జన్మస్థలం : కూచిపూడి. వెలనాటి వైదికులు. తల్లి : గంగమ్మ. తండ్రి : నాగేశ్వరుడు. ప్రఖ్యాత నటకులు.

రచనలు : నాటకములు : (1) చంద్రకాంత (2) గోపీచంద్ (3) జయంత జయపాలము (4) హరిశ్చంద్ర (5) సుగ్రీవ పట్టాభి షేకము (6) లంకాదహనము మొ.

వేంకటనీలాద్రిరాజు - వత్సవాయి : "కవిరాజు". జననం : క్రీ. శ. 1881 సం.రము. నిర్యాణము : 1939 సం.రము. తండ్రి : వెంకట సీతారామరాజు. రాజవంశము. జన్మస్థానము : మూడేకుళ్ళు-తూ.గో. జిల్లా. నివాసము : తుని - తూ.గో.జిల్లా.

రచనలు : (1) ఆంధ్రచక్రవర్తియులు (2) అభిజ్ఞాన శాకుంతలము (3) ఆంధ్రమేఘసందేశము.

వేంకటనృసింహకవి : తోట : జననం : క్రీ. శ. 19 వ శతాబ్దము కానోపును. నివాసము : కుల్లూరు. తండ్రి : నరసింహము. తల్లి : ఎఱుకలమ్మ.

రచన : రామరామ శతకము (గేయకావ్యము. పిండోత్పత్తి, జీవి సంసారమున పరిభ్రమించుట, మహాభూతోత్పత్తి మొదలగు ఆధ్యాత్మిక విషయములు వర్ణితములు).

వేంకటపద్మనాభరావు - కొజ : జననం : క్రీ. శ. 11 ఫిబ్రవరి 1912 సం.రము. జన్మభూమి : తెనాలి. నివాసం : విజయవాడ. ఆంధ్రాంగ్లములు సుపరిచితభాషలు.

రచనలు : (1) ఆ రాత్రి (2) బ్రహ్మవాక్కు మొ.

వేంకటపార్వతీశ్వరకవులు : "కవిరాజహంస, కవికులాలంకార"

(1) బాలాంత్రపు వేంకటరావు : జననం : క్రీ. శ. 1880 సం.రము. తల్లి : సూరమ్మ. తండ్రి : వేంకటనరసింహం. జన్మస్థలము : పిఠాపురప్రాంతము.

(2) ఓలేటి పార్వతీశం : జననం : 1882 సం.రము. తండ్రి : అచ్యుత రామయ్య. తల్లి : వెంకమ్మ. జన్మస్థలము : కొమరగిరి – పిఠాపుర ప్రాంతము.

రచనలు : (1) ఇందిర (2) నీరద (3) అరణ్యక (4) ఉన్మాదిని (5) శ్యామల (6) శకుంతల (7) ప్రమదావనము (8) ప్రభావతి (9) రాజహంస (10) చందమామ (11) వసుమతీ వసంతము (12) వీరపూజ (13) వంగవిజేత (14) లక్షరూపాయలు (15) మనోరమ (16) మాతృమందిరము (17) మాయాగవి (18) మాయావిని (19) హారావళి (20) రజని (21) సాధన (22) కృష్ణకాంతుని మరణశాసనము (23) పరిమళ (24) సంతాపకుడు (25) చిత్రకథాసుధాలహరి (26) సీతారామము (27) ప్రణయకోపము (28) నీలాంబరి (29) సీతాదేవి వన వాసము (30) ప్రతిజ్ఞాపాలనము (31) తారాశశాంకము (32) సువర్ణమాల (33) ఆంధ్రవాల్మీకి రామాయణము (34) దశాభిరామము (35) కావ్యకుసుమావళి (2 భా.) (36) బృందావనము (37) ఏకాంతసేవ మొ.

వేంకటప్పయ్య - వెలగా : జననం : క్రీ. శ. 3 జూన్ 1932 సం.రము. జన్మభూమి : తెనాలి – గుంటూరుజిల్లా. ఆంధ్రాంగ్లములు పరిచితభాషలు.

రచనలు : (1) బంగారు బొమ్మ (2) రేడియో (3) టెలిఫోన్ (4) టెలివిజన్ (5) ఆంధ్రవాఙ్మయ సూచిక మొ.

వేంకటప్పయ్య - మాటూరి : క్రీ. శ. 1860 సం.ర ప్రాంతము. నివాసము : మాటూరు – మధిరప్రాంతము, హైద్రాబాదు రాష్ట్రము. రచన : భూరిగుణజాల శతకము, పాటలు, పదములు.

వేంకటప్పారావుపంతులు – నందగిరి : జననం : క్రీ.శ. 1868 సం.రము. నివాసం : అంగలూరు – గుడివాడ తాలూకా, కృష్ణాజిల్లా. మాధ్వబ్రాహ్మణులు. ఆంధ్రగీర్వాణములు సుపరిచితభాషలు.

రచనలు : ఆంధ్ర రామాయణాద్భుతోత్తర కాండము (2) శుద్ధాంధ్ర భీమసేన విజయము (3) ఆంధ్రీకృత మేఘసందేశము.

వేంకట బొట్టయ్య - కావలి : క్రీ. శ. 19 వ శతాబ్దారంభమువాడు. చరిత్రరచయితయగు కర్నల్ కాలిన్ మెకంజీ దొరకు గురువువంటి వాడు.

రచన : కాంచీపురమాహాత్మ్యము,

వేంకటమంత్రి - తటవర్తి : జననం : క్రీ. శ. 19 వ శతాబ్ది మధ్యము. నివాసం : మల్లేశ్వరము - తణుకు తాలూకా, ప. గో. జిల్లా. పండితకుటుంబము. తల్లి : వియ్యమ్మ. తండ్రి : కృష్ణమంత్రి.

రచన : రమామనోహరశతకము.

వేంకట మహీపతి - గంగాధరరామారావు : జననం : క్రీ. శ. 21 అక్టో 1910 సం. జన్మభూమి : పిఠాపురము. నివాసము : మద్రాసు. ఆంధ్రాంగ్లములు సుపరిచితభాషలు.

రచనలు : (1) తరంగములు (2) నామరహితము (3) చినుకుల చిందులు (4)స్వార్థత్యాగము (5) వరూధినీ ప్రవరాఖ్యము మొ.

వేంకట యజ్ఞేశ్వరశాస్త్రి : "అరుణశ్రీ" జననము : క్రీ. శ. 15 జూలై 1930 సం.రము. జన్మభూమి : కోమానపల్లె - తూ.గో.జిల్లా.

రచన : అరుణోదయము మొ.

వేంకట రంగకవి - శతఘంటము : క్రీ.శ. 1920 సం.ర. ప్రాంతము. ఆంధ్ర గీర్వాణ విద్వాంసులు.

రచన : ఆంధ్రమహాభాగవతము (వచనము) ద్వాదశస్కంధములు.

వేంకటరంగయ్య - తూములూరి :

రచన : మీనాక్షీ కల్యాణశతకము.

వేంకట రంగయ్య - మామిడిపూడి : జననం : క్రీ. శ. 8 జనవరి 1899 సం.రము. నివాసము : సికింద్రాబాదు. సుప్రసిద్ధ రాజకీయ వేత్త. చారిత్రక పరిశోధకులు.

రచనలు : (1) కౌటిల్యుని అర్థశాస్త్రము (అనువాదం) (2) మన రాజకీయాలు (3) మన శాసనసభలు (4) మన పరిపాలకులు (5) మన భారత రాజ్యాంగము (6) మన వైదేశిక విధానము (7) పాశ్చాత్యరాజ్యాంగ తంత్రము (8) హిందూదేశ చరిత్రము మొ.

వేంకట రంగాచార్యులు - కోటభట్టరు : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసము : హైద్రాబాదు - చిక్కడపల్లి.

రచనలు : (1) మేనక (2) జటాయువు (3) సుధామంజరి (4) వేంకటాద్రీశ్వరశతకము మొ.

వేంకట రంగాచార్యులు - పరవస్తు : "మహామహోపాధ్యాయ" జననము : క్రీ. శ. 1822 సం.రము. నిర్యాణము : 1900 సం.రము. నివాసము : విశాఖపట్టణము. తండ్రి : శ్రీ నివాసాచార్యులు. వైష్ణవ బ్రాహ్మణులు. మహోపన్యాసకులు. మహా శాస్త్ర పండితులు.

రచనలు : (1) లఘు వ్యాకరణము (2) ప్రపత్తివాదము (3) శబ్దార్థ సర్వస్వము (నిఘంటువు) (4) దశోపనిషత్తులు (పద్యానువాదము) (5) మంజులనైషధము (6) కుంభకర్ణవిజయము (7) ఆంధ్రీకృతశాకుంతలము (8) కమలినీ కలహంసము మొ.

వేంకటరంగారావు - అవంత్స : (బి. ఏ., బి. ఇడి.) "కవికోకిల" జననము : క్రీ. శ. 10 డిసెంబరు 1904 సం. రము. విజయనగర వాస్తవ్యులు.

రచనలు : (1) నెలవంక (2) ఇంద్రచాపము మొ. (కొన్ని తెనుగు గీతాలు ఆంగ్లములోనికి అనువదింపబడినవి).

వేంకటరత్నం - అంబటిపూడి : జననము : క్రీ. శ. 15 జూలై 1908 సం. రము. జన్మస్థానము : ఏదుపాడు - అన్నంభొట్లువారిపాలెం, గుంటూరుజిల్లా. పండితులు. భాషావిమర్శకులు.

రచనలు : (1) వత్సలుఁడు (పద్యము) (2) కృష్ణకథ (గద్యము) (3) దక్షిణ (నాటకము) (4) కథావళి (5) ప్రణయవాహిని (6) ఇంద్రధనువు (7) వీరాంజలి (కథలు) (8) కౌమోదకి మొ.

వేంకటరత్నం – కొనకళ్ల (బి. ఏ.) : జననము : క్రీ. శ. 2 సెప్టెంబరు 1909 సం. రము. జన్మస్థానము : వెంటపాడు – పశ్చిమ గోదావరి జిల్లా. నివాసము : ఏలూరు – ప. గో. జిల్లా.

రచనలు : (1) కథావళి (కథల సంపుటి) (2) ప్రతోళి (గీతముల సంపుటి) (3) ప్రొద్దుతిరుగుడు పూలు (4) బంగారుమామ పాటలు మొ.

వేంకటరత్నం – మహావాది : జననము . క్రీ. శ. ఫిబ్రవరి 1909 సం. రము. ఆంధ్రాంగ్ల సంస్కృత పండితులు. ఎ. సి. కాలేజి తెలుఁగు అధ్యాపకులు.

రచనలు : (1) నాగరాజు (2) బాటసారి (3) హరిదాసు (4) విజయ ధ్వజము (5) శబరి (6) ముక్తావళి (7) విక్రమాదిత్యము (8) ఆంధ్రవచన భారతము (9) జయభారతి (10) అమూరాధ (11) నవభారతి (12) జాగృతి.

వేంకట రత్నమాచార్యులు – నల్లూరి : "ఉభయభాషా ప్రవీణ" జననము : క్రీ. శ. 11 జూన్ 1926 సం. రము. జన్మభూమి : ముత్తుపల్లి అగ్రహారం. నివాసం : నూరేపల్లి – గుంటూరుజిల్లా. తెలుఁగుపండితులు. ఆంధ్రాంగ్లములు పరిచితభాషలు.

రచనలు : (1) తెలుఁగుభాషలు (2) తెలుఁగుబిడ్డ (3) కబీరు సూక్తులు (4) కువలయానందం (సంస్కృతమూలమునుండి).

వేంకటరత్నశర్మ – కొక్కొండ : "మహామహోపాధ్యాయ" జీవితము : క్రీ. శ. 1842 – 1910 మధ్యకాలము. నియోగి బ్రాహ్మణులు. నివాసము : వినుకొండ – గుంటూరు మండలము. వెక్కు కళాశాలలందు ఆంధ్రోపన్యాసకులు. కవిబ్రహ్మ, అక్షర సంఖ్యాచార్యులు వీరి యితర బిరుదములు.

రచనలు : (1) బిల్వేశ్వరీయము (2) సింహాచలయాత్ర (3) కొకొండ మాహాత్మ్యము (4) ఆంధ్రవిజయధ్వజము (5) ఘటికాచలక్షేత్ర మాహాత్మ్యము (6) మంగళగిరిక్షేత్ర మాహాత్మ్యము (7) భగవద్గీత (8) ప్రసన్నరాఘవము (9) బిల్వనాథేశ్వర శతకము (10) పెక్కు సంస్కృత గ్రంథములు (11) పంచతంత్రము (12) కుమారనృసింహము (13) ధనంజయ విజయ వ్యాయోగము (14) నరకాసుర విజయ వ్యాయోగము (15) కోరుకొండ మాహాత్మ్యము (16) గోదావరీ వర్ణనము (17) గోవింపమంజరి (18) దీక్షిత చరిత్రము (19) యుగరాజు పర్యటనము (20) శంకర విజయధ్వజము మొ.

వేంకటరత్నశాస్త్రి – కొండమూరి : జననము : ప్రమాది సం.రము. జన్మభూమి : కొండమూరు – ఒంగోలు తాలూకా, గుంటూరు జిల్లా. నియోగిబ్రాహ్మణులు. ఆంధ్రగీర్వాణ పండితులు. ఆధ్యాత్మిక చింత కలవారు.

రచనలు : (1) వేదాంత చంద్రిక (2) జీవప్రశంస (3) గౌడపాద కారికలు (తెనుఁగు టీక) (4) కర్మయోగము (5) దేహాదేహి భావనిర్మూలనము మొ.

వేంకటరత్నశాస్త్రి – చించినాడ : "అష్టావధాని" జననము : క్రీ. శ. 1888 సం.రము. నివాసము : బందరు–చింతగుంటపాలెం. వెలనాటి వైదికులు. తల్లి : రామమ్మ. తండ్రి : లింగయ్య. పెక్కు సంస్థానములందు సత్కారము లందినవారు.

రచనలు : (1) రాఘవాశ్వమేధనాటకము (2) దుర్గాశతకము (3) నాగేశ్వరశతకము (4) ఆంధ్రీకృతసప్తశతి (5) సుశ్యామ (నవల) మొ.

వేంకటరమణ – కృష్ణగిరి : జననము : క్రీ. శ. 1875 సం. ర ప్రాంతము. నివాసము : ధర్మపురి.

రచనలు : (1) వాశిష్ఠరామాయణము (2) ఆధ్యాత్మరామాయణము (3) గయోపాఖ్యానము (కన్నడగ్రంథము).

వేంకటరమణ - తాళ్లపూడి : జననం : క్రీ. శ. 1 ఆగష్టు 1934 సం. రము. జన్మభూమి, నివాసము : పార్వతీపురం - శ్రీకాకుళంజిల్లా. రచన : గుజనగూళ్లు (గేయసంపుటి).

వేంకటరమణప్ప - గాజుల : జననం : క్రీ. శ. 9 నవంబరు 1917 సం.రము. జన్మభూమి, నివాసము : కొత్తచెరువు - పెనుగొండ తాలూకా. అనంతపురంజిల్లా. ఆంధ్రాంగ్లహిందీ భాషలు అభ్యస్తములు.

రచనలు : (1) జ్ఞానసంజీవని (2) భావోదయము (ఖండకావ్యం).

వేంకటరమణమూర్తి - తోలేటి : జననము : క్రీ. శ. 6 మే 1932 సం.రము. జన్మస్థానము : చిట్టివలస. విశాఖజిల్లా - సుప్రసిద్ధ రచయితలు. ఆంధ్రగీర్వాణములు పరిచితములు.

రచనలు : (1) ప్రజావిజయము (2) యోగ్యత మొ.

వేంకటరమణమూర్తి - రంగుడు : "పూ. భా" జననం : క్రీ. శ. 10 ఆగష్టు 1924 సం. రము. జన్మస్థలం : సుభద్రాపురము - శ్రీకాకుళంజిల్లా.

రచనలు : (1) సంజదీపం (2) సంజప్రణయం (3) నవ్యసాహితి మొ.

వేంకటరమణమూర్తి - విరివింటి : జననం : క్రీ.శ. ఫిబ్రవరి 1923 సం. జన్మభూమి : గనిగ్రామము - కర్నూలు జిల్లా. ఆంధ్రాంగ్ల గీర్వాణములు సుపరిచిత భాషలు.

రచన : తులసీమాల మొ.

వేంకటరమణమ్మ - కళ్లేపల్లి : జననము : యువ సం. ర భాద్రపద శు. నవమి. నివాసము : బరంపురము-గంజాంజిల్లా. తల్లి: కామనమ్మ. తండ్రి : కురవి రామశాస్త్రి. భర్త : శివరామయ్య పంతులు.

బలగన్నాటి కరణకమ్మ వైదికులు. ఆంధ్ర గీర్వాణ సాహిత్యము, సంగీతము, వేదాంతము అనువానియందు ప్రవేశమును గలదు. ఇంకను ఉత్కలాంగ్లేయ విద్యాపరిచయమును గలదు.

రచనలు : (1) వరలక్ష్మి పూజావిధానము (2) వరలక్ష్మి శతకము (3) దుర్గేశనందిని (నవలా విమర్శనము).

వేంకటరమణయ్య - నేలటూరి : (పి. హెచ్.డి.) జననము : క్రీ.శ. 20 వ శతాబ్దము. ఆంధ్రాంగ్ల సంస్కృతములందు సమర్థులు.

రచనలు : (1) ఆంధ్రుల చరిత్ర (2) చరిత్రరచన మొ.

వేంకటరమణయ్య - పిన్నమరాజు : జననము : ఈశ్వర సం. రము. మార్గశిర శు. షష్ఠి. కాపురము : హేలాపురము. జనకతండ్రి : నల్లగొండ జానకిరామయ్య. జనకతల్లి : సుబ్బమ్మ. ఆంధ్రాంగ్ల భాషలలో ప్రజ్ఞావంతులు. మల్లవిద్యాప్రవీణులు. మల్లవిద్యా గురువులు ద్రోణంరాజు రామారావు.

రచనలు : (1) సీతాచరిత్రము (2) రామశతకము (3) సైంధవ వధ (4) మల్లవిద్యా విధానము మొ.

వేంకటరమణయ్య - పిళుపాటి : జననము : క్రీ. శ. 1896 సం. రము. హైదరాబాదు - సుల్తానుబజారు. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, ఉరూ మొ.

రచనలు : (1) నాయనమ్మ కథలు (హాస్యకథలు) (2) అక్షరకణాలు (పద్యము) మొ.

వేంకట రమణయ్య - పీసపాటి : జననము : విరోధి సం.ర. చైత్ర శు. సప్తమి. నివాసము : మునికూడలి. రాజమహేంద్రవర సమీపము. తల్లి : అచ్చమాంబ. తండ్రి : సుబ్బావధాని. కొవ్వూరునందు సబుమేజస్ట్రేటు. వెలనాటి వైదికులు.

రచనలు : (1) జయసేనము (2) ప్రద్యుమ్నోన్మాద పాఖ్యానము (3) సావిత్రీ విజయనాటకము మొ.

వేంకట రమణయ్య – పూడిపెద్ది : జననము : క్రీ. శ. 1892 సం. రము. నిర్యాణము : 10 డిసెంబరు 1937 సం. రము. జన్మస్థానము : విశాఖపట్టణము. సుపరిచిత భాషలు : ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) రాధిక (2) ముత్యాలు.

వేంకటరమణయ్య – బులుసు : "ఉభయభాషా ప్రవీణ, సాహిత్య విద్యాప్రవీణ" జననము : క్రీ. శ. 24 డిసెంబరు 1907 సం. రము. చెన్నపురి టిల్లెట్ పాఠశాలలో ప్రధానాంధ్రాధ్యాపకులు. కొంత కాలము కాశీవిశ్వవిద్యాలయమున అలంకారశాస్త్ర పరిశోధకులు. ఉత్తమశ్రేణికిచెందిన విద్వాంసులు.

రచనలు : (1) విజయవిలాసము (2) మనుచరిత్రము (3) పాండు రంగమాహాత్మ్యము (4) ప్రౌఢవ్యాకరణము (5) నరసభూపాలీయము (6) బాలవ్యాకరణము, ఆంధ్రమహాభాగవతములకు లఘుటీక వ్రాసిరి. (7) నిర్మలానంద (నాటకము) (8) చిత్తూరు దుర్గము (9) పదహారురాత్రులు (కథలు) (10) ఇనుప యెడ్లు (11) పొగడదండ (12) కళింగ దేశము (13) మాయలోకం (14) కుంజరయూథము, మొక్కు– పరిశోధన వ్యాసములు.

వేంకట రమణారావు – కొపుగంటి : జననం : క్రీ. శ. 1 మే 1933 సం. రము. జన్మభూమి : రాజమహేంద్రవరము. నివాసము : మదరాసు.

రచనలు : (1) రాగరేఖ (2) హోటల్ రీటా మొ.

వేంకటరమణరావు – కోవెల్లి : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము. ఆంధ్రాంగ్లభాషాపరిచితులు.

రచనలు : (1) ఓన్లీ డాటర్ (2) పెట్టమారి మగడు (3) భాగ్యరేఖ (4) బలేపెళ్ళిళ్ళు (5) గరల్ వైఫ్ (6) క్లాస్‌మేట్స్ (7) గర్భవతి (8) వెన్నెల (9) శ్రీలక్ష్మి (నాటకములు) మొ.

వేంకట రమణారావు – భావరాజు : జననం : క్రీ. శ. 1 అక్టోబరు 1927 సం.రము. జన్మభూమి : కాకినాడ. నివాసము : హైదరాబాదు (సుల్తాన్ బజారు).

రచన : కథావినోదం (కథలు).

వేంకటరమణశాస్త్రి – దువ్వూరి : జననము : క్రీ. శ. 20 మే 1898 సం. రము. జన్మస్థానము : మసకపల్లి–రామచంద్రపురంతాలూకా, తూర్పుగోదావరిజిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితశ్రేష్ఠులు. వైయాకరణ శిరోమణులు. వారు తేరు ఆంధ్రవిశ్వవిద్యాలయమున ప్రధానాంధ్రాధ్యాపకులు.

రచనలు : (1) కలభాషిణి (2) సవిమర్శవ్యాకరణము (3) న్యాయదర్శనము (4) సారస్వతవ్యాసములు మొ.

వేంకటరమణాచార్యులు – మేడేపల్లి : జననము : క్రీ. శ. 1862 సం. రము. నిర్యాణము : 1943 సం. రము, నివాసము : విజయనగరము–విశాఖజిల్లా. తండ్రి : రఘునాథాచార్యులు. తల్లి : లచ్చమ్మ. విజయనగర సంస్థానాస్థానకవులు. గురువు : ముడుంబై నరసింహాచార్యస్వామి. గోలొకొండవ్యాపారి వైష్ణవులు.

సంస్కృతరచనలు : (1) శతగోపసహస్రము (2) షేక్స్పియర్ నాటక కథామంజరి (3) సంస్కృతకవి జీవితములు (4) ఆర్య భాషా చరిత్రము (5) సేతుబంధ మహాకావ్యము (6) షేక్స్పియరు నాటకకథలకు సంస్కృతీకరణము (7) ద్రావిడగాథా సహస్రమునకు సంస్కృతీకరణము. ఆంధ్రరచనలు : (8) సత్యవ్రతచరిత్రము (9) పార్థసారథిశతకము (10) అలంకారశాస్త్ర చరిత్రము (11) హర్ష చరిత్రము (12) లౌకికన్యాయ వివరణము మొ.

వేంకట రామవాచార్యులు – మరింగంటి : క్రీ. శ. 1880 సం.ర ప్రాంతము. నివాసము : కవగల్లు – నల్లగొండ జిల్లా.

రచనలు : (1) కేశవస్వామి శతకము (2) తిరుపావింశతి.

వేంకటరాజమన్నారు-పాకాల : జననము : క్రీ. శ. 10 మే 1901 సం. జన్మస్థానము : రాజమండ్రి. 1954 సం.రమున ప్రధాన న్యాయ మూర్తి. నివాసము : మద్రాసు.

రచనలు : (1) ఏమిమగవాళ్ళు ? (2) వృథాయాసం (3) తప్పెవరిది ? (4) దయ్యాలలంక (5) మనోరమ (6) నాటికాగుచ్ఛము మొ.

వేంకటరాధాకృష్ణమూర్తి – బొన్నలగడ్డ : జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము.

రచనలు : (1) హాతింతాయి (2) ఆనందభవనం (3) శకుంతల బి.ఏ. (4) అర్ధరాత్రి వింత (5) ఇరువురు మిత్రులు (6) రివాల్వరు (7) అయిదులక్షలు (8) పన్నెండు రాజుల కథలు (9) శ్రీనాథ కవి చరిత్ర (10) కృష్ణదేవరాయలు మొ.

వేంకట రాధారమణగుప్త – బొండాడ : జననం : క్రీ. శ. సెప్టెంబరు 1934 సం.రము. జన్మభూమి : పాలకొల్లు – ప. గో. జిల్లా.

రచనలు : (1) ప్రేమబాణం (నవల) (2) బాల మాంత్రికుడు (బాలసాహిత్యం).

వేంకటరామ కవి – కావూరి : జననము : క్రీ.శ. 19వ శతాబ్దాంతము. నివాసం : అశ్వారావుపేట. ఆర్యోక్తులు. గురువు : కొండపల్లి వేంకట శివార్యులు.

రచన : నిమిషాంబా శతకము మొ.

వేంకటరామకవి – పోతుల : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. నివాసం : చెన్నపట్టణము. తాత : రామమంత్రి. తండ్రి : వేంకటాచలం.

రచనలు : (1) శ్రీకృష్ణనాటకము (2) మల్లికార్జున నాటకము (3) ఉషానాటకము (4) శ్రీ వేంకటేశ్వరకృతులు (5) కుక్కుటేశ్వర శతకము మొ.

వేంకటరామకవులు : "అష్టావధానులు".

(1) వేంకటేశ్వర్లు – ప్రతాప : జననం : నందన సం. ర శ్రావణ శు నవమి. వెలనాటి వైదికులు. నివాసం : మన్నవ-బాపట్లతాలూకా. తల్లి: మహాలక్ష్మమ్మ. తండ్రి : కోటయ్యశాస్త్రి.

(2) శ్రీరాములు - రావూరి : జననం : వికృతి సం.ర ఫాల్గుణ శు షష్ఠి. నివాసం : పెదనందిపాడు – బాపట్ల తాలూకా. ఆంధ్ర గీర్వాణ పండితులు.

ఉమ్మడి రచనలు : (1) హనుమన్నక్షత్రమాల (2) సారంగధర (3) వేణుగోపాల తారావళి మొ.

వేంకటరామకృష్ణ కవులు : (1) వేంకట రామశాస్త్రి – ఓలేటి. జననం : క్రీ. శ. 1883 సం.రము. అస్తమయం: 1939. జన్మస్థానం: పల్లెపాలెం – కాకినాడ తా. తల్లి : కామేశ్వరమ్మ. తండ్రి : నారాయణశాస్త్రి. (2) రామకృష్ణశాస్త్రి : వేదుల. జననము : క్రీ. శ. 1889 సం.రము. నిర్యాణము : 1918 సం.రము. జన్మస్థానం : కాకరపట్లు – తణుకుతాలూకా – ప. గో. జిల్లా. తల్లి : సూరమ్మ. తండ్రి : రామచంద్రశాస్త్రి. వీరు జంటకవులు. మేనత్తమేనమామ బిడ్డలు. నివాసం : పిఠాపురం. అష్టావధాన శతావధానములందు అందెవేసిన చేతులు.

ఉమ్మడి రచనలు : (1) వ్యాసాభ్యుదయము (2) విశ్వగుణాదర్శము (3) ఉత్తరరామచరిత్రము (4) కాత్యాయని (5) భోజచరిత్ర (6) పరాస్తపాశుపతము (7) రామకృష్ణ మహాభారతము (8) దమయంతీ కల్యాణము (9) కవికంఠాభరణము (10) సువృత్తితిలకము (11) పాణిగృహీత (12) కొండవీటి దండయాత్ర (13) అట్టహాసం (14) ఆంధ్రకథాసరిత్సాగరము (15) మదాలస (16) ఇందిరాదేవి (17) శకుంతల (18) సుభద్ర (19) దమయంతి (20) శతఘ్ని (21) అత్యద్భుత శతావధానము మొ.

వేంకటరామచంద్రమూర్తి – పాలంకి : జననం : క్రీ. శ. 8 మార్చి 1910 సం. రము. నివాసము : హైదరాబాదు. ప్రసిద్ధ హాస్య రచయిత. జన్మభూమి : అమలాపురం – తూ. గో. జిల్లా.

రచనలు : (1) చిత్రకథామంజరి (2) కథాసాగరము (3) నేతి రొట్టెలు (4) వింతబీరువాలు (5) పండుగబట్టలు మొ.

వేంకటరామదుర్గాప్రసాదరావు – వడ్లపట్ల : జననం : క్రీ. శ. 5 అక్టోబరు 1911 సం.రము. జన్మభూమి : ఏలూరు– ప.గో.జిల్లా. నివాసం : చిత్తూరు. పరిచితభాషలు : ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) బికారి (2) నాకబలి (3) మినువాక (నవలలు) (4) రత్నమాణిక్యాలు (5) కష్టజీవులు (6) అల్లిబిల్లిలోకంలో అమ్మాయికథ (అనువాదములు).

వేంకటరామనరసింహం – కాకర్ల : జననము : క్రీ. శ. 25 అక్టోబరు 1914 సం.రము. జన్మస్థలం : సీతానగరం – బొబ్బిలి తాలూకా, శ్రీకాకుళంజిల్లా. ఆంధ్రకళాపరిషదాంధ్ర శాఖాధ్యాపకులు.

రచనలు : (1) కనకాభిషేకం (2) రఘునాథరాయలు (3) పెర్లళ్ల మార్కెట్టు (4) వంచకులు (5) సుజాత (6) ఉషారాగము– తద్విరాసము (విమర్శనము).

వేంకటరామ నృసింహాచార్యులు–ముడుంబై : జననం : క్రీ. శ. 19 వ శతాబ్దము. శ్రీవైష్ణవుడు. నివాసము : అచ్యుతపురి. వంశధారా నదీతీరము. శ్రీకూర్మ ప్రాంతము.

రచన : రంగేశకృష్ణశతకము మొ.

వేంకట రామప్రధాని – వెలిచేటి : జననం : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము.

రచనలు : (1) కృష్ణార్జున విజయము (2) విజయ లక్ష్మీనృసింహ విలాసము (3) వియన్నతీ పరిణయము (4) బాణాసుర యుద్ధము (5) 25 శతకములు మొ.

వేంకటరామమూర్తి – తోలేటి : జననం : క్రీ. శ. 1933 సం.రము. నివాసము : విశాఖపట్టణము. ఆంధ్రాంగ్లభాషలందు పరిచయము.

రచనలు (1) ప్రజావిజయము (2) సందేవెన్నెల మొ.

వేంకటరామమూర్తి పంతులు – గిడుగు : "రావు బహద్దర్" జననం : క్రీ.శ. 1863 సం. నిర్యాణము : 1940 సం. జన్మస్థానము: పర్వతాలపేట–ఉత్తర విశాఖజిల్లా. నివాసము : పర్లాకిమిడి – రాజమంద్రి. తండ్రి : వీర్రాజు. వ్యావహారికభాషావాది. నవ్యసాహిత్య పరిషన్నిర్వాహకులు. పురావస్తుశాస్త్ర పరిశీలకులు. సవరవ్యాకరణ కర్త. శబరభాషా వాగనుశాసనులు. పర్లాకిమిడిరాజావారి కళాశాలయందు రాజకీయ చారిత్రకాధ్యాపకులు.

రచనలు : (1) సవర వ్యాకరణము (2) వ్యాససంగ్రహము (3) వ్యాసావళి (4) బాలకవి శరణ్యము (5) ఆంధ్ర పండితభిక్షుల భాషాభేషజము (6) గద్యచింతామణి (7) పరాజితుడు మొ.

వేంకటరామయ్య : చెఱుకుపల్లి : జననం : తారణ సం. చైత్ర బ. చతుర్దశి. నివాసము : పీఠికాపురము–తూ. గో. జిల్లా. తెలుగాణ్య వైదికబ్రాహ్మణులు. తల్లి : సోమమ్మ, తండ్రి : కృష్ణయ్య. ఆంధ్రాంగ్ల గీర్వాణములు పరిచితభాషలు. ఏలూరు (ఎ.వి.హైచ్. యల్. యస్.) పాఠశాలయందు పండితులు.

రచనలు : (1) కాంతామతి (2) ఇంద్రవిజయము (3) ద్రౌపదీ వస్త్రాపహరణము (నాటకము) (4) బాలనీతి మొ.

వేంకటరామయ్య – చెఱుకువాడ : జననం : క్రీ. శ. 1885 సం.రము. జన్మస్థానము : చెఱుకువాడ–ప. గో. జిల్లా. తండ్రి: వెంకటరత్నం. తల్లి : పేరమ్మ.

రచనలు : (1) చెఱుకుతునకలు (2) లబ్ధనాశము మొ.

వేంకట రామబ్రహ్మశాస్త్రి-భైరవభట్ల : జననము : క్రీ. శ. 13 ఏప్రిల్ 1930 సం. రము. జన్మభూమి : గుంటూరు. ఆంధ్రాంగ్ల జర్మన్ భాషలయందు పరిచయము.

రచన : సుభాషిత రత్నమాల మొ.

వేంకటరామయ్య – జనమంచి : జననము : క్రీ. శ. 1872 సం.రము. నిర్యాణము : 1933 సం.రము. నివాసము : రాజమహేంద్రవరము. తల్లి : మహాలక్ష్మి. తండ్రి : బ్రహ్మావధాని. రాజమండ్రి మ్యునిసిపల్ హైస్కూలులో సహాధ్యోపాధ్యాయులు.

రచనలు : (1) నవ కుసుమాంజలి (ఖండకావ్య సంపుటము) (2) మాలతీ మాధవము (3) విద్వత్సాలభంజిక (4) సుప్రభాతము (5) ఉత్తర రామచరితము (6) మేఘదూత మొ.

వేంకటరామయ్య – తుమ్మల : జననము : క్రీ. శ. అక్టోబరు 1915 సం.రం. జన్మస్థానము : కొల్లూరు–తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా. రచయిత. అభ్యుదయ రచయితల కార్యదర్శి. సుపరిచిత భాషలు : తెనుఁగు, ఇంగ్లీషు, ఉర్దూ, రష్యన్ మొ.

రచనలు : (1) ఎట్టజెండా పాటలు (2 గోర్కి (అనువాద నవల) (3) మన లెనిన్ (4) సోవియట్ కమ్యూనిష్టుపారీ చరిత్ర మొ.

వేంకటరామలక్ష్మీనారాయణశర్మ – కొత్తపల్లి : జననము : క్రీ. శ. 29 జూలై 1901 సం.రము. జన్మస్థలం : ఏలూరు. నివాసము : బాహుబలేంద్రునిగూడెం – కృష్ణాజిల్లా.

రచన : విధురవీణ.

వేంకటరామలింగశర్మ – వల్లూరి : "అష్టావధాని, శతావధాని" జననం : క్రీ. శ. 1887 సం. రము. నివాసము : యల్లమంద – నర్సారావుపేట తాలూకా. ఆర్వేలనియోగిబ్రాహ్మణులు. తండ్రి : వేంకటలక్ష్మణకవి. తల్లి : మహాలక్ష్మి. (వీరరాఘవశర్మ పాపరాజు సాయమున గ్రంథరచనము చేసిరి.)

రచనలు : (1) శ్రీ కోటీశ్వరశతకము (2) వసుమతీ వసంతము (3) జయశీల (4) కాంతామణి అను నాటకములు (5) భస్మాసుకో పాఖ్యానము మొ.

వేంకటరామశర్మ - పుల్లాపంతుల : "ఉభయభాషా ప్రవీణ" జననం: క్రీ. శ. 13 జనవరి 1915 సం.రము. జన్మభూమి : కర్నూలు. మ్యునిసిపల్ హైస్కూల్‌లు పండితులు. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) నిరాకృత శకుంతల (2) భారత శ్రీనాథీయము (3) రామలింగేశ్వర శతకము (4) శనిమహిమ (5) విచారార్జునీయము మొ.

వేంకటరామశాస్త్రి - కలూరి : జననము : క్రీ. శ. 1857 సం.రము. నిర్యాణము : 1928 సం.రము. జన్మస్థానము : ముగ్గుళ్ళ - గోదావరి మండలము. నివాసము : రాజమహేంద్రవరము. తల్లి : కామ సోమదేవి. తండ్రి : వేంకట శాస్త్రి.

రచనలు : (1) కోటిలింగేశ్వర శతకము (2) బాలవ్యాకరణ గుప్తార్థ ప్రకాశిక (3) వంశముక్తావళి (4) హాస్యకుముదాకరము (5) మేఘ సందేశము మొ.

వేంకటరామశాస్త్రి-ముదిగొండ : "ధర్మస్థాపక, బ్రహ్మవిద్యాచార్య, విద్యాభాస్కర, మహా మహోపాధ్యాయ, వేదాంత విద్యారత్న, తర్క-వేదాంతవిశారద, ధర్మోపన్యాసకేసరి, బ్రహ్మవిద్యాలంకార" జననము : శార్వరి సం. శ్రావణ బ విదియ. నివాసము : చౌట పాపాయిపాలెం - సత్తెనపల్లి తాలూకా, గుంటూరు జిల్లా. అఖిల భారతవర్షీయ ఓంకార భారతీనిలయ స్థాపకులు. బ్రహ్మవిద్యా ప్రచారకులు.

రచనలు : సంస్కృతాంధ్ర భాషలలో 60 ప్రబంధముల నిర్మాణము.

వేంకటరామశాస్త్రి - మెరత్తూరు : క్రీ. శ. 1807-60 నడుమ నున్న కవి. నివాసము : మెరత్తూరు. వైదిక బ్రాహ్మణుడు.

రచనలు : (1) మార్క-ండేయ చరిత్ర (2) ప్రహ్లాద చరిత్ర (3) హరిశ్చంద్ర (4) రుక్మిణీ కల్యాణము (5) సత్సంగరాజము (6) సీతాకల్యాణము (7) జగన్మోహన విలాసము (8) అసత్సంగ రాజము (9) శివరాత్రి (10) ఉషాపరిణయము మొ. యక్షగాన నాటకములు 12 కలవట.

వేంకటరామశాస్త్రి - వీటూరి : జననము : క్రీ. శ. భావ సం. ర ఆషాఢ శు పూర్ణిమ. నివాసము : కారుప్రోలు - యలమంచిలి తాలూకా. తల్లి : పద్మాంబ. తండ్రి : నాగేశ్వరశాస్త్రి. తెలుగాణ్య వైదికులు. ఆంధ్ర గీర్వాణ పండితులు. పౌరాణికులు. ఊర్లాముపట్టా తీసికొన్న వేదపండితులు. జ్యోతిషపండితులు.

తెలుఁగు రచనలు : (1) సీతాస్వయంవరము (2) రామాయణ శతకము (3) హరిహరస్తోత్రము (సంస్కృతము) మొ. పెక్కులు కలవు.

వేంకటరామసిద్ధాంతి : తోపల్లి : జననము : శా. శ. 1778 సం.రము. నల సం. రము. పుష్య బ. ద్వాదశి. నివాసము : ఖాశింకోట. వైదిక బ్రాహ్మణులు. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : వెంకన్న. శ్రీ ఖాశింకోట జమీందారులగు మారెళ్ళ వేంకటాచలంపంతులు గారి యాస్థాన సిద్ధాంతులు. వివిధశాస్త్ర పండితులు.

రచనలు : (1) తిథికల్పవల్లికి మంజరీవ్యాఖ్య (సౌరసిద్ధాంతము) (2) కరణరత్నము (దృక్సిద్ధసమ్మతము) (3) వైశ్యవేదోక్త క్రియావిచార వ్యవస్థాఖండనము మొ.

వేంకటరామాచార్యులు - దురిశేటి : జననం : క్రీ. శ. 22 డిసెంబరు 1917 సం.రము. జన్మభూమి, నివాసము : నూజీవీడు-కృష్ణాజిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) అనార్కలి (2) అథర్వణాచార్యుఁడు మొ.

వేంకటరామారావు - గరిమెళ్ల : "పారిజాత" జననము : క్రీ. శ. 15 మార్చి 1932 సం. రము. జన్మభూమి : పెనుమదం - ప.గో.

జిల్లా. విలాసము : దోమలగూడ – హైదరాబాదు. పిల్లల వినోదార్థము, కథలు, వ్యాసములు వ్రాయుదురు.

రచనలు : (1) వింతప్రశ్నలు (2) చిత్రవిచిత్రాలకథ (3) పెక్కు బాలసాహిత్య గ్రంథములు.

వేంకటరామానుజశర్మ : చిలకపాటి : జననం : క్రీ. శ. 1900 సం.ర. ప్రాంతము.

రచన : బ్రహ్మవైవర్తపురాణము (వచనము).

వేంకటరామారావు – దిగుమర్తి : జననం : క్రీ. శ. 18 నవంబరు 1910 సం.రము. జన్మభూమి : బరంపురం (ఒరిస్సా).

రచనలు : (1) సీత – రాధమ్మ (2) భామ (కథలు) (3) లేండ్ రిపారంస్.

వేంకటరామారావు – బోయినపల్లి : జననం : కౌండ్రి సం. రము. జన్మభూమి : తోటపల్లి. నివాసము : కరీంనగర్.

రచన : కరీంనగరంజిల్లా సాహితోద్యమ చరిత్ర మొ.

వేంకటరాముఁడు – శృంగారకవి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. కాపురము : వింజరము. బ్రాహ్మణుఁడు. తండ్రి : పళ్ళయ్య.

రచన : మాధవశతకము.

వేంకటరాయకవి – పోలిపెద్ది : క్రీ. శ. 1800 – 75 సం. నడుమను న్న వాఁడు. శ్రీ వేణుగోపాలస్వామి భక్తుఁడు. వైదిక బ్రాహ్మణుఁడు.

రచనలు : (1) వేణుగోపాలస్వామి శతకము (2) లావణ్య శతకము (3) తిట్ల దండకము.

వేంకటరాయకవి – తేమెళ్ల : జననము : క్రీ. శ. 1820 సం. రము. నిర్యాణము : 1847 సం.రము. జన్మస్థానము : దుగ్గదుట్టు–

తూర్పుగోదావరిజిల్లా. తల్లి : రామమ్మ. తండ్రి : భావయ్య. వెలమకులజులు. జ్యోతిషపండితులు.

రచన : ఉత్తరాపరిణయము మొ.

వేంకటరాయశర్మ - కోన : జననము : 6 ఆగష్టు 1897 సం.రము. పండితశేఖరులు. నివాసము : భాపట్ల - హైద్రాబాదు. ఆంధ్ర సారస్వత పరిషత్కార్యదర్శి. విమర్శకాగ్రగణ్యులు. ఆంధ్రభాషా సేవకులు.

రచనలు : (1) సచివోత్తములు (2) మహాపురుషులు (3) దుర్గాధిపతులు (4) చరిత్రపరిశోధకులు మొ.

వేంకటరాయ సాంఖ్యాయనశర్మ-ఆచంట: "మహామహోపాధ్యాయ" జననము : క్రీ. శ. 1864 సం. రము. నిర్యాణము : 1933 సం.రము. జన్మస్థానము : ఆచంట - గోదావరి మండలము. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు. తల్లి : నరసమ్మ. తండ్రి : భాపిరాజు. ఆంధ్ర భీష్మలు. పత్రికాసంపాదకులుగా, విమర్శకులుగా, ఉపన్యాసకులుగా ప్రసిద్ధులు. సుజనప్రమోదిని, కల్పలత అను పత్రికలు స్థాపించినవారు.

రచనలు : (1) సుధానిధి (2) మనోరమ (3) అవదాత కలభకము (4) పార్థపరాజయ నాటకము (5) ఆంధ్రీకృతోత్తర రామ చరిత్రము (6) విక్రమోర్వశీయము (అనువాదము) (7) ఆంధ్ర పద్యావళి (8) రహస్యదర్పణము మొ.

వేంకటరాయశాస్త్రి - వేదం : "పండితరాజ, సనాతన ధర్మరక్షాకర, సర్వతంత్ర స్వతంత్ర, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయ" జననము : క్రీ. శ: 1853 సం. రము. నిర్యాణము : 1929 సం. రము. జన్మస్థానము : మల్లయపాలెము : కావలి తాలూకా - నెల్లూరు జిల్లా. తల్లి : లక్ష్మమ్మ. తండ్రి : వెంకటరమణశాస్త్రి. ద్రావిడ బ్రాహ్మణులు. జనవినోదినీ పత్రికా నిర్వాహకులు. హాస్యోక్తి ప్రియులు.

రచనలు : (1) ప్రక్రియాఛందస్సు (2) అలంకార సారసంగ్రహము (3) ఆంధ్రాభిజ్ఞాన శాకుంతలము (4) నాగానందము (5) ఆంధ్రకథా సరిత్సాగరము (6) ప్రతాపరుద్రీయ నాటకము (7) బొబ్బిలియుద్ధ నాటకము (8) ఉషానాటకము (9) ఆంధ్ర ప్రసన్న రాఘవనాటక వినుర్మనము (10) మాళవికాగ్ని మిత్రము (11) ఉత్తర రామ చరిత్రము (12) విక్రమోర్వ శీయము (13) రత్నావళి (14) సాహిత్యదర్పణము (15) ఆముక్త మాల్యద వ్యాఖ్య (16) శారదాంబిక (17) శృంగార నైషధము (18) రఘువంశము (19) విజయ విలాసము (20) కుమార సంభవము (21) అమరుకము (22) సారంగధర (23) కావ్యాలంకార చూడామణి (24) మేఘదూతము (25) విసంధి వివేకము మొదలగువాని టీకలు వ్రాయబడెను.

వేంకటరావు – ఈరంకి : జననము : క్రీ. శ. 23 సెప్టెంబరు 1925 సం. రము. జన్మభూమి : తుని – తూర్పుగోదావరి జిల్లా. వెలనాటి వైదికులు.

రచన : అప్పగింత.

వేంకటరావు - ఉప్పల : జననము : క్రీ. శ. 8 జనవరి 1904 సం. రము. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : (1) పరమాత్మ (2) ధర్మగీత మొ.

వేంకటరావు - కవికొండల (బి. ఏ., బి. యల్.) : జననము : క్రీ. శ. 20 జూలై 1892 సం. రము. జన్మస్థానము : శ్రీరంగపట్టణము – రాజమహేంద్రవరము తాలూకా, తూర్పుగోదావరి జిల్లా. న్యాయవాది.

రచనలు : (1) శివరాత్రిప్రభ (2) వార్త (3) ఆశయము (4) ప్రతిదినము (5) కూలియన్నల కుతుకము (6) నీలబలుడు (7) ప్రకృతి చందనము (8) విలాసినీ వైనతేయము (9) వివిధ కుసుమావళి (10) భావమురళి (11) సుమనోహ్లాదిని (12)

తోలుబొమ్మలు (13) బ్యూటీ & డ్యూటీ (14) మట్టెల రవళి (15) కథకుడులో కథ (16) దేవునియెదుట (17) ప్రపంచ పౌరుడు (18) కల-కళ్లు. పెక్కు-కథానికలు, గేయములు మొ.

వేంకటరావు - నిడదవోలు : "విద్యారత్న, పరిశోధన పరమేశ్వర" జననము : క్రీ. శ. 10 జనవరి 1904 సం. రము. జన్మస్థానము : విజయనగరము - విశాఖజిల్లా. మదరాసు విశ్వవిద్యాలయాంధ్ర శాఖాధ్యక్షులు. అఖిలభారత భాషాసమితి సభ్యులు. విమర్శకాగ్రేసరులు.

రచనలు : (1) ఉదాహరణ వాఙ్మయము (2) ఆంధ్రవచన వాఙ్మయచరితము (3) తెనుఁగు కవులచరిత్ర (4) త్రిపురాంత కోదాహరణము (5) దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయము (6) సాటిసామెతలు.

వేంకటరావు - బాలాంత్రపు : జననము : క్రీ. శ. 1880 సం. రము. జన్మస్థానము : మల్లాముగ్రామము - పెద్దాపురం తాలూకా, తూర్పుగోదావరిజిల్లా. వేంకట పార్వతీశ్వర కవులలో నొకరు. ఆంధ్రప్రచారిణీ గ్రంథమాలా స్థాపకులు.

రచనలు : చూడు. వేంకట పార్వతీశ్వరకవులు.

వేంకటరావు - బోడేపూడి : జననము : క్రీ.శ. 18 ఆగష్టు 1900 సం. రము. జన్మభూమి : జిల్లేపల్లి. నివాసము : రేపల్లె - గుంటూరు జిల్లా. ఆంధ్రాంగ్లగీర్వాణ పండితులు.

రచనలు : (1) ఆంధ్రతేజము (2) వరదరాజేశ్వరి మొ.

వేంకటరావు - మోటూరి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసము : పూల్ బాగ్ వీధి - విజయనగరము. సుప్రసిద్ధకథానికా రచయితలు. ఆంధ్రాంగ్లభాషలయందు పరిశ్రమచేసినవారు.

రచనలు : (1) మృగతృష్ణ (పద్యము) (2) హిమగాలము (3) సింహబలి (4) మేనక (నాటకము) మొ.

వేంకటరావు - వసంతరావు (యమ్. యస్. సి.) : జననము : క్రీ. శ. 21 ఫిబ్రవరి 1909 సం.రము. ప్రిన్సిపాల్ మహారాజావారి కళాశాల విజయనగరము. బి. ఏ., యమ్. ఏ. లకు విజ్ఞానశాస్త్ర పాఠ్య గ్రంథ రచయితలు.

రచనలు: (1) మానే లోకం (2) ఆధునిక విజ్ఞానం (3) సూర్యుడు (4) గాలిగ్రహాలు (5) ఎలక్ట్రాను ఆత్మకథ (6) విజ్ఞానచర్య (7) జగత్తు – జీవము (8) ద్రవ్యము – శక్తి (9) విశ్వరహస్యం (10) చంద్రునికథ (11) పరమాణుచరిత్ర (12) విశ్వము (13) విద్యుద్విశ్లేషము (14) ఆకాశవక్రత్వము – గురుత్వాకర్షణము మొ. పెక్కు-లు కలవు.

వేంకట లక్ష్మణరావు – కొమర్రాజు (యమ్. ఏ) : జననము : క్రీ.శ. 1877 సం. రము. నిర్యాణము : 1923 సం. రము. జన్మస్థానము : వెనుగంచిప్రోలు – కృష్ణాజిల్లా. తండ్రి : వెంకటప్పయ్య. లింగధారినియోగి. ఆంధ్రచరిత్రోద్ధారకులలో ప్రముఖవ్యక్తి. ఉత్తమశ్రేణికిఁజెందిన పరిశోధకులు. మునగాలరాజా (శ్రీనాయని వెంకటరంగారావు బహద్దరు) గారి యొద్ద దివాను. ఆంతరంగిక కార్యదర్శి.

రచనలు : (1) ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము (2 సంపుటములు) (2) శివాజీచరిత్ర (3) హిందూదేశకథాసంగ్రహము (4) మహారాష్ట్ర విజృంభణము (5) లక్ష్మణరాయ వ్యాసావళి (6) హిందూ మహమ్మదీయ యుగములు మొ.

వేంకట లక్ష్మీనరసింహ విద్యాసాగరశర్మ – గుత్తప్పడీయ : జననము : క్రీ. శ. 1932 సం.రము. తల్లి : వరలక్ష్మమ్మ. తండ్రి : ఆంజనేయశాస్త్రి. జన్మస్థలము : గుంటూరు. జ్యోత్స్నసమితి సహాయకార్యదర్శి. కల్చరల్ అసోసియేషన్ సహాయకార్యదర్శి. విద్యాపరిషత్ప్రధానకార్యదర్శి. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల శాస్త్రాణములు. వివర్శకులు.

రచనలు: (1) కల్యాణి (2) రాగిణి (3) ఆత్మార్పణ (4) పెద్ద మనిషి (5) దాగుడుమూతలు (6) పూలబాట (7) గోపికా గీతాలు (8) ప్రణయకలహం (9) కలువ బాల (10) గౌతమ బుద్ధ మొ.

వేంకట లక్ష్మీనరసింహారావు - పి: జననము: 25 డిసెంబరు 1931 సం.రము. నివాసము: అనంతపురము. పౌరసంబంధ శాఖాధికారి.

రచనలు: (1) వరుడు కావలెను (2) తలుపులు తెరచిన కిటికీ (3) హైద్రాబాదునగర మార్గదర్శిని (4) చివరకు మిగిలింది (5) విజయశ్రీ (6) పిచ్చిపుల్లయ్య (7) భావస్వరాలు (నాటిక) మొ.

వేంకట లక్ష్మీనృసింహారావు - మంగు: జననము: ఆనంద సం. ర ఫాల్గుణ శు నవమి. కాపురము: పొలమూరు - తణుకుతాలూకా. గోల్కొండ వ్యాపార వైష్ణవులు. తల్లి: వేంకటరత్నమ్మ. తండ్రి: భవనాశిరావుపంతులు. సుపరిచితభాషలు: ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు: (1) కేశవశతకము (2) సూర్యశతకము (3) శ్రీకృష్ణ విలాసము (4) శశికళాపరిణయము (5) శ్యామంతకోపాఖ్యానము (6) శ్రీకృష్ణ భక్తసంవాదము (7) శ్రీలక్ష్మీవిజయము మొ.

వేంకటలక్ష్మీనృసింహశాస్త్రి - భమిటిపాటి: జననము: క్రీ. శ. క్రోధన కార్తీక బ. నవమి. సుపరిచితభాషలు: ఆంధ్రగీర్వాణములు.

రచనలు: (1) విధిఘటన (2) ప్రణయానుబంధము (3) మారుతీ ప్రభ (4) నవోదయ (5) దుర్గాంబికాశతకము మొ.

వేంకట వీరరాఘవాచార్యులు - ఈయుణ్ణి: జననం: క్రీ. శ. 1900 సం. ర ప్రాంతము. పెక్కుకళాశాలలయందు ఆంధ్రాధ్యాపకులు.

రచనలు: (1) సాహిత్యరత్నాకరము (2) నాకామందరము (3) నిఘంటుచరిత్ర.

వేంకటశాస్త్రి – ఆకెళ్ల : జననం : క్రీ.శ. 1900 సం.రము. నివాసము: గోపాలపురము. జ్యోతిషపండితులు.

రచనలు : (1) జ్యోతిష ప్రథమబోధిని (2) జాతకమార్తాండము (3 భాగ.) (3) జ్యోతిషవిద్యాప్రకాశిక (4 భాగ.) మొ.

వేంకటశాస్త్రి – ఆకొండి : "విద్వత్కవి" జననము : క్రీ. శ. 1885 సం. రము. నివాసము : గజరాయనివలస అగ్రహారము – బొబ్బిలి తాలూకా. విజయనగర మహారాజావారి సంస్కృతకళాశాల అధ్యాపకులు.

రచనలు : (1) శ్రీవిలాసము (2) ఆంధ్రవచన మహాభారతము (18 పర్వములు) (3) మంజులనైషధము (నాటకము) (4) తెరువరి (పద్యకావ్యము) (5) మానవబోధామృతము (6) కౌటిల్యుని అర్థశాస్త్రము (7) తిలకమంజరి (8) బుద్ధుని పూర్వజన్మలు (9) జానకీప్రియశతకము మొ.

వేంకటశాస్త్రి – ఉప్పల : "శతావధాని" జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసము : ముడివేముల – మార్కాపురం తాలూకా, కర్నూలుజిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) విశ్వజ్యోతి (2) కుమారవిజయము (3) పెక్కు కావ్యములు, నాటకములు గలవు.

వేంకటశాస్త్రి – కేతవరపు : జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము.

రచనలు : (1) పూర్ణానందం (2) ఇచ్ఛినీ కుమారి (3) భక్త త్యాగరాజస్వామి మొ.

వేంకటశాస్త్రి – చెళ్లపిళ్ల : "శతావధాని" జననము : క్రీ. శ. 1870 సం. రము. నిర్యాణము : 1950 సం. రము. జన్మస్థానము : ఏనాము – పెంచివారిది. నివాసము : కడియము గ్రామము. ఆరామ వాసులు. తండ్రి : కామయ్య. తల్లి : చంద్రమ్మ. తొలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవి. తిరుపతిశాస్త్రితో గలసి

జంటకవులై అష్టావధాన శతావధానములు వందలకొలది ప్రదర్శించిన కవిశిరోమణులు.

రచనలు : చూడు తిరుపతి వేంకటకవులు.

వేంకటశాస్త్రి - దర్భా : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్రగీర్వాణ విద్వత్కవులు - మహాభక్త శిరోమణి. నివాసము : గొల్లలకోడేరు.

రచనలు : (1) శ్రీరామభక్తి సుధాకరరాజము (కీర్తనలు) (2) భద్రగిరీశ్వర శతకము (3) జానకీపతి శతకము (4) శ్రీ ఉమా మహేశ్వర శతకము మొ.

వేంకటశాస్త్రి - నెమలూరి : "శతావధాని" జననము : క్రీ. శ. 1872 సం. రము. వైదికబ్రాహ్మణులు. తండ్రి : పుల్లయ్య. తల్లి : సత్తెమ్మ. విద్వత్కవి. ఆంధ్రగీర్వాణ పండితులు. నివాసము: రుమళ్ళ పోలవరం - అమలాపురం తాలూకా, తూ.గో.జిల్లా.

రచనలు : అహల్యా చరిత్రము మొ.

వేంకటశాస్త్రి - నరసింహాదేవర : జననము : క్రీ.శ. 1828 సం.రము. నిర్యాణము : 1915 సం.రము. జన్మస్థానము : తాడేపల్లిగూడెము-పశ్చిమగోదావరిజిల్లా. నివాసము : వెలగతుట్లు. తండ్రి : ఉమా మహేశ్వరశాస్త్రి. తల్లి : సీతమ్మ.

రచనలు : (1) గౌరీ శతకము (2) వేంకటేశ్వర శతకము (3) విచిత్ర రామాయణము (4) విరాగ సుమతీ సంవాదము (వాగికథ) మొ.

వేంకటశాస్త్రి - ముక్కామల : జననము : క్రీ. శ. 21 ఫిబ్రవరి 1904 సం. రము. జన్మభూమి : విజయవాడ. ఆంధ్రగీర్వాణ భాషలు వీరికి సుపరిచితములు. వెలనాటి వైదికులు.

రచనలు : (1) భావప్రకాశ (2) శరీర విజ్ఞానము (ఆయుర్వేదము) మొ.

వేంకటశాస్త్రి – ముసునూరి : "విద్వాన్, సాహిత్యశిరోమణి" జననము: 15 అక్టోబరు 1906 సం.రము. జన్మస్థానము : యనమదలగ్రామము–రామచంద్రపురం తాలూకా, తూ. గో. జిల్లా. నివాసము : రాజమహేంద్రవరము – తూ.గో. జిల్లా. తండ్రి : మహాదేవశాస్త్రి (కాశీపండితులు). తల్లి : పార్వతమ్మ. తాత : వేంకటశాస్త్రి. పండితకుటుంబము. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్లగీర్వాణములు.

రచనలు : (1) లఘు శబ్దార్థదీపిక (తెలుఁగు నిఘంటువు)–పోకెట్ డిక్షనరీ) (2) శబ్దార్థదీపిక (3) విద్యార్థికల్పతరువు (2 భాగ.) (4) హితాత్యాగాంభీర్యము (5) శర్మిష్ఠ (నవలలు) (6) యయాతి చరిత్ర (7) సూర్యవంశమణి (8) సంక్రాంతిమాహాత్మ్యము (9) గౌతమీపుష్కర మాహాత్మ్యము (10) సుభాషిత రత్నాకరము (11) దినచర్య (12) తెనుఁగుసామెతల కథలు (13) తెనుఁగుజాతీయముల కథలు (14) కోవిష్ఠుల కథలు (15) న్యాయముక్తావళి – జాతీయమంజరి (16) పైసా (17) ఆదర్శ వ్యాసమంజరి (2 సంపుటములు) (18) తెనుఁగు లోకోక్తులు మొ.

వేంకటశివరావు – దిగవల్లి (బి. ఏ., బి. యల్.) : జననము : క్రీ. శ. 14 ఫిబ్రవరి 1898 సం.రము. జన్మభూమి: కాకినాడ–తూ.గో.జిల్లా. నివాసము : విజయవాడ.

రచనలు : (1) పోతనల వేమనల యుగము (2) వ్యవహారకోశము (3) నీలాపనింద (4) హిందూధర్మశాస్త్ర సంగ్రహము (5) భారతదేశమున బ్రిటిష్‌రాజ్య తంత్రము (6) గాంధీజీరచనలు (7) అంకుల్‌టామ్ కథలు (8) కథలు – గాథలు మొ.

వేంకట శివుఁడు – కొమర్రాజు : (వేంకటప్పయ్య) : జననము : క్రీ.శ. 19 వ శతాబ్దము. నివాసము : పెనుగంచిప్రోలు – వందిగామ తాలూకా, కృష్ణాజిల్లా. శైవుఁడు, ఆర్వేలనియోగి. గురువు : ఉద్భటారాధ్య శేఖరుఁడగు వీరభద్రుఁడు. మునగాలజమీందారిణి

యగు శ్రీరాజానాయని లచ్చమ్మారావుగారి మంత్రి.ఆంధ్రగీర్వాణ పండితులు.

రచన : రేపాలరాజలింగశతకము.

వేంకటశేషకవి – అనుముల : జననము : క్రీ. శ. 8 ఆగష్టు 1907 సం.రము. విలాసము : ఆంధ్రజాతీయ గ్రంథమాల – నంద్యాల. దక్షిణ హిందూదేశభాషలతోబాటు హిందీ, ఆంగ్లము, సంస్కృతము ఆదిగాగలభాషలు లెస్సగా ఆకళించుకొన్న ధీమూర్తి.

రచనలు : (1) చింతదేవి (పద్యము) (2) సువర్ణరేఖలు (కథలు) మొ.

వేంకటశేషకవి – నందివాడ : జననము : తారణ సం. ర ఆశ్వయుజ బ చతుర్దశి. నివాసము : సానెగూడెం–ఏలూరు తాలూకా, ప.గో.జిల్లా. తల్లి : అచ్చమ్మ. తండ్రి : సుబ్బారాయడు. గురువు : దాసు శ్రీరామకవి. సుపరిచితభాషలు : ఆంధ్రము, గీర్వాణములు.

రచనలు : (1) రామశతకము (2) బాలశతకము (3) శివశతకము (4) నీతితారావళి (5) భజనకీర్తనలు (6) చాటుపద్యములు.

వేంకటశేషగిరిరావు – కొండపల్లి : జననము : క్రీ. శ. 28 అక్టోబరు 1930 సం.రము. జన్మభూమి : అనంతగిరి – నల్గొండ జిల్లా.

రచన : చీకటి వెలుగులు (నవల).

వేంకటశేషన్న – రాచర్ల : జననము : క్రీ. శ 2 సెప్టెంబరు 1920 సం.రము. జన్మభూమి : జమ్మలమడుగు – కడపజిల్లా.

రచనలు : (1) మా కాశీయాత్ర (2) కన్నప్రేమ (నాటకము).

వేంకటశేషయ్య – సర్వా : జననము : క్రీ. శ. 1 జూలై 1901 సం.రము. జన్మభూమి : మచిలీపట్టణము. ఆంధ్రము, ఆంగ్లము, హిందీ, గీర్వాణము మొ. భాషలు పరిచితములు.

రచనలు : (1) వారివిజయము (2) పంచతంత్ర హితోపదేశ కథామంజరి (3) పుణ్యశ్లోకులు (4) రత్నప్రభ (5) త్రివేణి మొ.

వేంకట శేషశాస్త్రి-గడియారం : "విద్వాన్, మహాకవి, అవధానకవి" జననము : క్రీ. శ. 1897 సం. రం. జన్మస్థానం : నెమళ్లదిన్నె - జంబులమడుగు తాలూకా, కడప జిల్లా. నివాసము : ప్రొద్దుటూరు. తండ్రి : రామయ్య. ముతకినాటి బ్రాహ్మణులు. ప్రొద్దుటూరు మ్యునిసిపల్ హైస్కూల్ పండితులు.

రచనలు : (1) శ్రీ శివభారతము (2) శివాజీ (3) మురారి (4) పుష్పబాణవిలాసము (5) వాస్తుజంత్రి (6) తిక్కన కవితా శిల్పము (7) వాల్మీకి (8) మల్లికామారుతం (అసమగ్రములు) (9) శ్రీకృష్ణదేవరాయలు (10) శ్రీనాథుని కవితా సామ్రాజ్యము మొ.

వేంకట శేషాచార్యులు-కిళాంబి : జననము : ప్రభవ సం. చైత్రము. నివాసము : విజయవాడ. శ్రీవైష్ణవులు. తల్లి : రాఘవమ్మ. తండ్రి : వరదాచార్యులు. విజయవాడ మిషన్ హైస్కూల్ ప్రధానాంధ్రోపాధ్యాయులు. ఆంధ్రాంగ్లగీర్వాణములలో కవిత చెప్పగల ధీమూర్తులు.

రచనలు : (1) ఉత్తరాంధ్ర మహాభారతము (2) మతత్రయదీపిక (3) కొండపల్లెచరిత్రము (4) సత్యా ద్రౌపదీ సంవాదము.

వేంకట సీతాపతి - గిడుగు (యమ్. ఏ., పిహెచ్. డి.,) : "డాక్టర్ ఆఫ్ లెటర్స్, కళాప్రపూర్ణ" జననము : క్రీ. శ. 28 జనవరి 1885 సంవత్సరము. జన్మభూమి : భీమ్లిపట్టణము. నివాసము : హైద్రాబాద్ (ఖైరతాబాద్). తండ్రి : రామమూర్తి పంతులు. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమునకు ప్రధాన సంపాదకులు. పర్లాకిమిడి కళాశాలలో కొంతకాలము లెక్చరరుపదవి. వీరు చలనచిత్రనటులు. ఆంధ్రాంగ్ల గీర్వాణ భాషాకోవిదులు. వీరు భారతి మాసపత్రికకు సహాయ సంపాదకులు. సూర్యరాయాంధ్ర నిఘంటు రచనమున సహాయ కర్తలు.

రచనలు : తెలుఁగులో : (1) భారతీ శతకం (2) బాలానందం (3) కువలయావళి (అనువాదము) (4) ఛందోరీతులు (ఆంధ్ర సాహిత్య అకాడమీ రెండువేలరూపాయలు బహుమానము) (5) సింగభూపాలుని "రత్నపాంచాలిక" ఆంధ్రానువాదం.

సంస్కృతములో : (1) ప్రసిద్ధాంధ్ర పద్యములకు సంస్కృతీకరణము (2) క్షేత్రయ్య మువ్వగోపాల పదములకు సంస్కృత గేయములు (3) భారతదేశ ప్రశంస (4) కాళిదాస ప్రశంస.

ఆంగ్లములో : (1) రవీంద్రుని సందేశములు (2) ఆంధ్రసాహిత్య చరిత్ర (3) వ్యాసములు (4) సవరపాటలు (5) గేయరచన (ఆంగ్లానువాదము) మొ.

వేంకట సుబ్బకవి – ఝంఝామారుతము : జననము : క్రీ. శ. 1850 సం. ర ప్రాంతము.

రచన : శ్రీ సూర్యనారాయణ శతకము (మయూరకవి వ్రాసిన సూర్యశతకములోనిది).

వేంకట సుబ్బదాసు – తాతరాజు : జననము : క్రీ. శ. 1850 సం. ర ప్రాంతము. తండ్రి : చలమయ్య. (మంత్రతత్త్వ జ్ఞాన మహిమ వేత్తనని కవి చెప్పుకొన్నాఁడు.)

రచన : చక్రపాణిశతకము.

వేంకట సుబ్బమ్మ – రావూరు : "ఉభయభాషాప్రవీణ" జననము : క్రీ. శ. 1900 సం. ర ప్రాంతము. మేనమామ : శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులుగారు. తల్లి : అచ్చమాంబ. జనకులు : మధునాపంతుల రామస్వామి. మద్రాసు క్వీన్స్‌మేరీ కళాశాలయందు, రాజమహేంద్రవరమున బాలికోన్నత పాఠశాలయందును యీమె తెనుఁగుఅధ్యాపకురాలుగ పనిజేసెను.

రచనలు : (1) కర్పూరమంజరి (నాటకము) (2) ఉదారపాండవము (3) బాణకృత హర్షచరిత్రకు ఆంధ్రీకరణము మొ.

వేంకట సుబ్బయ్య - కామర్షి : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచన : వివేక చూడామణి (ఆంధ్రతాత్పర్య వివరణ సాహిత్యము).

వేంకట సుబ్బయ్య - గొట్టిపాటి : జననము : క్రీ. శ. 1 జూన్ 1898. జన్మస్థానం : ఘంటసాల - దివి తాలూకా, కృష్ణాజిల్లా. తెనుగు, హిందీ, బెంగాలీ ఆదిగాగల భాషలలో పరిచయము గలదు. అభ్యుదయ రచయితల సంఘసభ్యులు.

రచనలు : (1) అక్షరాభిషేకము (2) భట్టుమూర్తి రామరాజ భూషణుఁడా ? (3) సరోజినీదేవి (4) ఘంటసాల చరిత్రము (5) హంపీపిలుపు (6) శరత్ బాబు (7) చలం (8) మన రైతుబిడ్డ (9) ప్రజానాయకుడు ప్రకాశం (10) గీతా భూమిక మొ.

వేంకట సుబ్బయ్య - పాలా : జననము : క్రీ. శ. 11 నవంబరు 1913 సం.రము. నివాసము : నాగరాజుపేట - కడపజిల్లా. గద్య పద్యాత్మక వ్యాసరచయితలు.

రచనలు : (1) అమరజీవి (2) బాపూజీ (3) పిపాసి (4) శాంతి దూత మొ.

వేంకట సుబ్బయ్య- శిష్టా : "కవిభూషణ - శేఖర" జననము : క్రీ. శ. 1900 సం. ర ప్రాంతము. నివాసము : నర్సాపురం హైలరున్నత పాఠశాలా ప్రధానాంధ్రోపాధ్యాయులు.

రచనలు : (1) దూర్వాసరామాయణము (2) శివానందలహరి (అనువాదము) (3) సుబ్బకవీయము (ఇందు నీతిలహరి, శృంగారలహరి, వైరాగ్యలహరి) మొ. పెక్కులు రచించిరి.

వేంకట సుబ్బారావు- ఆలపర్తి : జననము : క్రీ. శ. 15 మే 1934 సం. రము. జన్మభూమి : అంగలకుదురు - తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా.

రచనలు : (1) చిట్టికథలు (2) పిల్లనగ్రోవి (3) ఇందిర అలుక మానింది (4) వీరబల్ వినోదాలు (5) చివరకు మిగిలేది (నాటకము).

వేంకట సుబ్బారావు- కలగ : జననము : క్రీ. శ. 19 డిసెంబరు 1927 సం.రము. నివాసము : మహబూబాబాద్ – వరంగల్లుజిల్లా. ఆంధ్రము, ఆంగ్లము, హిందీ మొదలుగాగల భాషలు పరిచయములు.

రచనలు : (1) ఆశాసౌధము (నాటకము) (2) కలాలు – కల్లలు (3) గులాబీ (గేయము) మొ.

వేంకట సుబ్బారావు – కేశిరాజు : జననము : క్రీ. శ. 1850 సం.ర ప్రాంతము. కుమారులు : సత్యనారాయణ కె. ట్రైనింగుకళాశాలా ప్రిన్సిపాల్. రాజమండ్రి – తూ. గో. జిల్లా. ఆంధ్రము, సంస్కృతము మొ. భాషలలో కోవిదులు.

రచనలు : (1) భద్రాద్రిరామాయణము (2) వేంకటేశ్వర తారావళి (3) ఏకాదశీ మహిమాసర్వస్వము (4) రామదాసు (నాటకము) (5) సర్వేశ్వరశతకము (6) వేంకటరమణశతకము (7) చోరచరిత్ర (8) దశావతార స్తవము మొ.

వేంకట సుబ్బారావు-కృత్తివెంటి (యమ్. ఏ.) : "మహోపాధ్యాయ" జననము : క్రీ. శ. 15 జూలై 1907 సం. రము. జన్మస్థానము : ఏలూరు. విలాసము : విజయవాడ ప్రభుత్వకళాశాలలో ఆంధ్రోపన్యాసకులు. కవి (భూషణ, చంద్ర, రాజ) మొదలుగాగల బిరుదాంకితులు.

రచనలు : (1) నెలపొడుపు (2) ఉపన్యాసములు (3) స్నేహలత (4) సరస్వతీ స్తవము (5) కవి ప్రభావము (6) తారకశతకము (7) భోగీశ్వరతారావళి మొ.

వేంకట సుబ్బారావు – జనమంచి : జననము : క్రీ.శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) కాత్యాయని (2) లోకభయంకరుఁడు (3) ఆనంద బాబు.

వేంకట సుబ్బారావు – దామరాజు : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) పంజాబ్ మెయిల్ (2) సినిమాగరల్ (నాటకం).

వేంకట సుబ్బారావు- పింగళి : జననము : క్రీ. శ. 1896 సం.రము. జన్మస్థానము : ఆస్కా – గంజాంజిల్లా. ఆంధ్రాంగ్లములు సుపరిచితములు.

రచనలు : (1) రూపమతి (2) కొన్ని ఖండకావ్యములు.

వేంకట సుబ్బారావు- పైడిమర్రి : జననము : క్రీ. శ. 10 జూన్ 1916 సం.రము. నివాసం: నల్లగొండ – నల్లగొండజిల్లా. గద్య పద్యాత్మకమైన వ్యాసములు వ్రాయువారు. ఆంధ్రము, ఆంగ్లము, గీర్వాణము మొ. భాషలు పరిచితములు.

రచనలు : (1) దైవభక్తి (2) గీతామీమాంస (3) ఫిరదౌసి (4) మీమాంసాత్రయము మొ.

వేంకట సుబ్బారావు-భాగవతుల : "విద్వాన్" జననము : క్రీ. శ. 1 జూలై 1914 సం. రము. ఆంధ్రము, ఆంగ్లము, గీర్వాణము ఆదిగాగల భాషలు పరిచితములు.

రచనలు : (1) రెడ్డిరాజులు (2) బ్రహ్మన్న విజయము (3) ప్రబోధము (4) త్రికూటాచల మాహాత్మ్యము (5) త్రికూటేశ్వర శతకము (6) శ్రీరఘురామ శతకము మొ.

వేంకట సుబ్బారావు-మల్లాది : జననము : క్రీ. శ. 25 డిసెంబరు 1894 సం. రము. నివాసము : ధవళేశ్వరము – తూ.గో.జిల్లా. వెల్నాటి వైదికబ్రాహ్మణులు. తల్లి : సుభద్రమ్మ. తండ్రి : సీతారామయ్య. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) చంద్రహాసచరిత్ర (2) మాయావతి (3) అగస్త్యేశ్వరశతకము.

వేంకట సుబ్రహ్మణ్యం-ధూళిపాళ : జననము : క్రీ. శ. 15 అక్టోబరు 1912 సం.రము. విలాసం : చిలకలూరుపేట – గుంటూరుజిల్లా.

రచనలు : (1) అనుభవ దర్పణము (గాంధీ చరిత్రము) (2) నశేం ద్రుడు (3) అహల్య (నాటకము) (4) విశ్వనాథ శతకము (5) అన్వేషణ (6) వెన్నెల కుప్పలు.

వేంకట సుబ్బారావు – శివరాజు : "బుచ్చిబాబు" జననము : క్రీ.శ. జూన్ 1916 సం. రము. జన్మసానము – ఏలూరు : పశ్చిమ గోదావరిజిల్లా. ఆంధ్రాంగ్లములు వీరి సుపరిచితభాషలు.

రచనలు : (1) బుచ్చిబాబు కథలు (2) అడవికాచిన వెన్నెల (3) మేడమెట్లు (కథానికలు) (4) ఆత్మవంచన (5) దారిన పోయే దానయ్య (6) చివరకు మిగిలేది (నవల) మొ.

వేంకట సుబ్రహ్మణ్యం-ముక్తా (బి.ఏ., బి.యల్.) : జననము : క్రీ.శ. 1910 సం. రము. విలాసము : న్యాయవాది – హైద్రాబాదు. సమర్థులగు భాషావిమర్శకులు. త్రివేణిపత్రికా సంపాదకులు.

రచనలు : (1) జేబురుమాలు (చిన్నకథలు) (2) విజయ మొ.

వేంకట సుబ్రహ్మణ్యం – భమిడిపాటి : జననము : వికారినామ సం. ర శ్రావణ బ. పంచమి. ఆంధ్రాంగ్ల గీర్వాణ భాషలు సుపరిచితములు.

రచనలు : (1) కూర్మపురాణము (2) ప్రసన్న రాఘవము (3) శంకర విజయము (4) శివానందలహరి (5) సౌందర్యలహరి (6) కామాక్షీస్తుతి మొ.

వేంకట సుబ్రహ్మణ్యదీక్షితులు – కల్లూరి : జననము : క్రీ. శ. 18 సెప్టెంబరు 1908. జన్మభూమి : ప్రక్కిలంక-ప.గో.జిల్లా. నివాసము : విజయవాడ. మ్యునిసిపల్ హైస్కూళ్లలు పండితులు. ఆంధ్రాంగ్ల శాస్త్రీయభాషలయందు పరిచయము.

రచనలు : (1) కవి కల్పలత (దేవేశ్వరకృతమున కాంధ్రీకరణము) (2) నారాయణీయము (అనువాదము) (3) ఆంధ్ర వచన స్కాందము (4) సంస్కృత పురాణమునకు తెనుఁగుసేత (5) బ్రహ్మ, విష్ణు, శివ పురాణములు (6) భాగవత, వామన, మార్కండేయ, కూర్మ, వరాహ, నారద, భవిష్య పురాణములు మొ.

వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి-మద్దులపల్లి : జననము : క్రీ. శ. 23 ఆగష్టు 1900 సం.రము. జన్మస్థలము : నంద్యాల – కర్నూలుజిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) దైవప్రార్థన (2) సత్యనారాయణ మాహాత్మ్యము (3) కుక్కలమొఱ (4) కవితారచన (5) దక్షిణామూర్తి స్తోత్రం (6) అమృతసందేశం మొ.

వేంకట సుబ్బకవి – దేవకి : మధురాపాలకులగు నాయకరాజుల కాలమువాఁడు. నివాసము : మధురానగరము. తండ్రి: అళగరయ్య.

రచన : రామాయణము (ఆంధ్రీకరణము).

వేంకటాచలకవి – వెన్నెలకంటి : జననము : క్రీ.శ. 1600-1650 సం. నడుమనున్న కవి. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి : జగ్గన్న. గురువు : ములుగు గురులింగమూర్తి.

రచన : కృష్ణవిలాసము.

వేంకటాచలపతికవి – ఋగ్వేదకవి : జననము : క్రీ. శ. 1714 సం. ప్రాంతము. తండ్రి : వేంగళార్యుఁడు. గురువు : తిరువేంగళార్యుఁడు.

రచన : చంపూరామాయణము (ఆంధ్రీకరణము).

వేంకటాద్రి – వెనుమచ్చ : జననము : క్రీ. శ. 1500 సం. ప్రాంతము. క్షత్రియుఁడు. తండ్రి : పద్మరాజు. తల్లి : గన్నమాంబ.

రచన : ఇందుమతీకల్యాణము (పద్యకావ్యము).

వేంకటార్యుడు – రేవణూరి : జననము : క్రీ. శ. 16 వ శతాబ్దారంభము. నియోగిబ్రాహ్మణుడు. తండ్రి : తిరుమల కొండయ్య. తల్లి : తిరుమలమ్మ. తాత : తాళ్లపాక అన్నమాచార్యుడు.

రచనలు : (1) శకుంతలాపరిణయము (శృంగారప్రబంధము) (2) రామచంద్రోపాఖ్యానము.

వేంకటాచలకవి : కుందుర్తి : జననము : క్రీ. శ. 1690–1717 సం.ర మధ్యకాలము. తండ్రి : రామయ్య. తాత : గోవిందామాత్యుడు. సమకాలికులు : వేంకటాచార్యుడు, వేంకటాచలకవి మొ. వారు.

రచనలు : (1) మిత్రవిందాపరిణయము (2) కార్తికమాహాత్మ్యము (3) భారతభాగవత రామాయణములు (వచనకావ్యములు).

వేంకటాచలకవి – కోడూరి : "బాలసరస్వతి" జననము : క్రీ. శ. 1700 సం.ర ప్రాంతము. ఆశ్వలనియోగి. తండ్రి : శంకరామాత్యుడు. నివాసము : బళ్ళారిమండలము. సమకాలికులు : వేంకటాచార్యుడు, రొసనూరి వేంకటపతి మొ.

రచన : శివరహస్యఖండము (స్కాందపురాణాంతర్గతము).

వేంకటాచార్యుడు : జననము : క్రీ. శ. 1700 సం.ర ప్రాంతము. వైష్ణవబ్రాహ్మణుడు. తండ్రి : పెరుమాళ్ళాచార్యుడు. రాణ్మహేంద్రపురవాసి. సమకాలికులు : లింగకవి, గంగకవి, కోడూరి వేంకటాచలకవి మొ. వారలు.

రచన : ముక్తిచింతామణి (జగన్నాథ మాహాత్మ్యము).

వేంకటాచార్యుడు – వీవూరి :

రచన : విశ్వకర్మ పురాణము.

వేంకటాచార్యుడు – తిరుమలబుక్కపట్టణపు : "తర్కాలంకార వాగీశ్వర" జననము : క్రీ.శ. 1790 సం. ర ప్రాంతము. నివాసము: తిరుమల బుక్కపట్టణము. వైష్ణవకవిగ్రామణి. తండ్రి : శ్రీనివాసాచార్యులు. సమకాలికుడు : మలపాక బుచ్చన్నశాస్త్రి.

రచనలు : (1) అచలాత్మజా పరిణయము (మూడాశ్వాసముల ద్వ్యర్థికావ్యము) (2) గజసూత్రవాదము (3) శృంగారలహరి. మూ. సంస్కృతకవులు.

వేంకటాచార్యుఁడు – రేవునూరి : క్రీ. శ. 1740 సం. ర ప్రాంతము. వైదికబ్రాహ్మణుఁడు. తండ్రి : తిరుమల కొండలాచార్యుఁడు. గురు శాలికులు : రేచర్లమాధవరాయకవి. కాకునూరి కృష్ణయ్య మొ. వారలు.

రచనలు : (శకుంతలా పరిణయము (వేంకటేశ్వరస్వామి కంకితము) (2) రామచంద్రోపాఖ్యానము.

వేంకటాచార్యుఁడు – సింహాద్రి : జననము : క్రీ. శ. 1630 సం.ర ప్రాంతీయుఁడు. శ్రీవైష్ణవుఁడు. తండ్రి : తిరుమలాచార్యుఁడు. గోదావరిమండలవాసి.

రచన : చమత్కారమంజరి (మూడాశ్వాసముల ప్రబంధము – వైష్ణవ మతోద్ధారకుఁడైన రామానుజాచార్యులకుఁ గృతిగా యివ్వఁబడెను).

వేంకనార్యుఁడు – కోటి : 1740 సం.ర ప్రాంతీయుఁడు. నియోగి బ్రాహ్మణుఁడు.

రచన : ఆంధ్రభాషార్ణవము (అచ్చు తెనుఁగు పద్యరూపనిఘంటువు – ఇయ్యది శ్రీ రఘునాథరాజునకు అంకిత మివ్వబడినది).

వేంకట సూర్యగోపాలకవి – సాలెపు : జననము : క్రీ. శ. 1808 సం.. ప్రాంతము. గోదావరిజిల్లా. ఆశ్వలనియోగి బ్రాహ్మణుఁడు. తండ్రి : లక్ష్మీనృసింహము.

రచనలు : (1) శౌరినామాంకిత కందపద్య శతకము (2) వల్లూరి గోపబాల శతకము.

వేంకట సూర్యప్రసాదరాయకవి – త్రిపురాన : "కవిభూషణ, కళా ప్రపూర్ణ" జననం : క్రీ. శ. 31 అక్టోబరు 1889 సం. నిర్యాణము.

1945 సం. జన్మస్థానం : సిద్ధాంతం – శ్రీకాకుళం తాలూకా. తండ్రి: తమ్మయదొర. తల్లి : నారాయణమ్మ. తెలగవంశీయులు.

రచనలు : (1) రఘూదయము (2) రతివిలాపం (3) నిర్వచన కుమార సంభవం (4) మొయిలు రాయబారము (5)ఇందుమతీ మందారం.

వేంకట సూర్యనారాయణమూర్తి- పాలంకి : జననం : క్రీ. శ. 10 నవంబరు 1904 సం. జన్మభూమి : అమలాపురం. నివాసము: కాకినాడ – తూ. గో. జిల్లా.

రచన : చిత్రకథా మంజరి (కథలు).

వేంకట సోమాచార్యులు. అరిపిరాల : జననం : క్రీ. శ. 8 అక్టోబరు 1911 సం. జన్మభూమి, నివాసము : కొవ్వూరు – ప. గో. జిల్లా.

రచన : చెన్న కేశవ స్తవము మొ.

వేంకటస్వామి – శ్రీధరమల్లె : జననం : 1810 సం. ర ప్రాంతము. తండ్రి : అయ్యనాచార్యుడు. బడగలనాటి కన్నడవంశజులు.

రచనలు : బ్రహ్మోత్తర ఖండము (ఐదాశ్వాసముల పద్య కావ్యము – అంబాపురమునన్న శ్రీ పార్థివేశ్వరస్వామికి అంకితము.)

వేంకట హనుమంతరావు- పిల్లలమఱ్ఱి (యమ్. ఏ.) : "సాహిత్యాచార్య" ఆంధ్ర ఆర్కాల్డు, జననము : క్రీ. శ. 31 డిసెంబరు 1918 సం. రము. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, సీర్వాణము. జన్మభూమి : బ్రాహ్మణకోడూరు–బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లా. నటుడు, కవి, కథకుడు. తండ్రి : సుబ్రహ్మణ్యం. తల్లి : పుణ్యవతి. నాటికాకారుడు. పత్రికాసంపాదకుడు. చారిత్రక విమర్శకుడు. పెక్కు–పరిషత్తులందు సభ్యత్వము, కార్యదర్శిత్వము, సభాపతిత్వము కలవారు.

రచనలు : (1) మధుకణములు (2) వెలుఁగునీడలు (3) సాహిత్య సమీక్ష (4) నవ్యాంధ్ర సాహిత్యవీథులు (5) భూపదీపాలు (6) వత్సల (నాటిక) (7) పద్యభాణం (8) అంబరీష (9) దీప కళిక (10) మాధురీమహిమ (11) శారదావిలాసము (12) రాగరేఖలు (13) ఇంకను రవీంద్రుని నాటికలకు అనువాదములు.

వేంకట స్వామి – సారెళ్ల : జననము : క్రీ. శ. 1 నవంబరు 1918 సం.రము. నివాసము : ముంగండ – తూ. గో. జిల్లా.

రచనలు : (1) మందారము (2) దురన్యాయము (3) ఆది ఆంధ్ర విద్యాప్రబోధము మొ.

వేంకటాచలకవి – పరిమి : జననము : క్రీ. శ. 19-వ శతాబ్దము. ప్రథమశాఖనియోగి. నివాసము : జాగర్లమూడి – తుంగభద్ర సమీపము.

రచన : సంగమేశ్వర శతకము.

వేంకటాచలశాస్త్రి – చివుకుల : జననము : క్రీ. శ. సర్వజిన్నామ సం.ర చైత్ర బ ప్రతిపత్తు. జన్మస్థానం : ఒంగోలు తాలూకా. నివాసం: సికింద్రాబాదు. వెలనాటి వైదిక బ్రాహ్మణులు. తండ్రి : పురుషోత్తమ సిద్ధాంతి.

రచనలు : (1) మిత్రశతకము (2) చంద్రకళాశారదీ ప్రకరణము.

వేంకటాచలం – కోట : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దం.

రచనలు : (1) కలిశక విజ్ఞానం (2) ధ్రువనివాస ఖండనం (3) భారతీయ శకములు (4) అగ్నివంశపు రాజులు (5) కలియుగ రాజవంశములు (6) అశోకుని కాలము (7) గుప్తరాజు లెవరు ? (8) ఆంధ్రుల పుట్టుపూర్వోత్తరాలు మొ.

వేంకటాచార్యులు – యస్. వి. యస్. : చూ. శ్రీనివాస సోదరులు.

వేంకటాచార్యకవి-మాడభూషి : "విద్వాన్, అభినవ పండిత రాయలు" జననం : క్రీ. శ. 1835 సం. నిర్యాణం : 1895 సం. రం. నివాసము : పెంటపాడు. తల్లి : అలివేలమ్మ. తండ్రి : నరసింహాచార్యులు. వైష్ణవ బ్రాహ్మణులు. శతావధాని.

రచనలు : (1) భారతాభ్యుదయము (2) వామననాటకము (3) పుష్పబాణ విలాసము (ఆంధ్రీకరణము) (4) హంస సందేశము (5) మదనమోహన చరిత్రము (6) బృహద్వైద్యరత్నాకరము (7) రామావధూటీ నక్షత్రమాల మొ.

వేంకటాచార్యుడు - అద్దంకి : ఆంధ్ర గీర్వాణ భాషాకోవిదులు.

రచనలు : (1) నీరజాక్ష శతకము (2) విరహిణి శతకము మొ.

వేంకటాచార్యులు - డింగరభట్టరు : జననం : సర్వజిత్ సం. భాద్రపద శు నవమి శనివారం. జ్యోతిశ్శాస్త్ర పారంగతులు. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) సౌరసిద్ధాంత దర్పణము (2) జ్యోతిష బాలబోధ.

వేంకటాచార్యులు - ముడుంబై : జననం : క్రీ. శ. 1810 సం. రం. గోదావరిమండలవాసి. తండ్రి : వేదాంతాచార్యులు. శ్రీవైష్ణవులు.

రచన : రసప్రదీపిక (మూడాశ్వాసముల వైద్యగ్రంథము).

వేంకటాచార్యులు - ధనకుధరం : జననము : క్రీ. శ. 1923 సం.రం. ఆంధ్రాంగ్ల గీర్వాణ సాహిత్య పండితులు.

రచనలు : (1) ఉక్కు-పాదం (2) మంజూష (3) జాగృతి (4) గడుగ్గాయ (5) రామాయణం (6) భల్లటశతకం.

వేంకటార్యులు - మామిడి : "పండితరాయ, బాలామర, సాహిత్య చక్రవర్తి" జనం : క్రీ. శ. 1764 మార్చి. అస్తమయం 1834 జన్మస్థానము : పాలకొల్లు - ప. గో. జిల్లా. తల్లి : విజయశ్రీ.

తండ్రి : వేంకనార్యుడు. వివిధశాస్త్ర పండితులు. బగళాముఖి ఉపాసకులు. భార్య : వరలక్ష్మి. వీరు, వీరి పుత్త్రులు, మనుమలు సంస్కృతాంధ్రాంగ్ల భాషలయందు నిపుణులు. అష్టావధాన శతావధాన దక్షులు. నివాసము : మచిలీపట్టణము.

రచనలు : (1) శబ్దార్థకల్పతరువు (సంస్కృతాంధ్ర నిఘంటువు, ఆద్యంతాక్షర నియమముగల ప్రముఖకోశము) (2) ఆంధ్ర దీపిక (3) ఆంధ్రలక్షణము (4) పర్యాయ రత్నమాల (5) శకటశేఫ లక్షణము (6) వేంకయార్య వ్యాకరణము (7) సశేషామర కోశము (8) ఆచార సుధామణి మొ.

వేంకటానందం-జి. : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) జయప్రకాశ నారాయణ (2) భూలాభాయిదేశాయి (3) హిట్లరు దురంతములు.

వేంకటానందరావు - గొట్టూరు (బి. ఏ.) : జ్యోతిశ్శాస్త్రకోవిదులు. జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్రాంగ్ల గీర్వాణభాషలే గాక పెక్కు-శాస్త్రములయందు జ్ఞానముగడించిన వ్యక్తులు.

రచన : నక్షత్రములు (ఖగోళ రహస్యబోధని).

వేంకటావధాని - దివాకర్ల (బి. ఏ. ఆనర్సు - పి.హెచ్. డి.) : జననము : క్రీ. శ. 29 జూన్ 1913. నివాసం : యండగండి - భీమవరం తాలూకా, పశ్చిమగోదావరిజిల్లా. సుప్రసిద్ధ వక్తలు. రచయితలు. హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయమున ఆంధ్రోపన్యాసకులు.

రచనలు : (1) వ్యాసావళి (2) ఆంధ్రాంగ్లసంస్కృతనాటక విమర్శనము (3) ఆంధ్రమహాభారత పర్యాలోచనవ్యాఖ్య (4) ఆంధ్ర నాటక పితామహ (5) పరివర్తనము (6) వేమన (7) తెనుగు వాఙ్మయ చరిత్రము (8) పాఱ్ఱన్నయయుగము (9) రాజ సందర్శనము (10) నాగానందము (11) కౌముదీ మహోత్సవము

(12) కాదంబరి వచనము (13) గురుశిష్యులు (14) మార్గదర్శకులు (15) నన్నెచోడపదకోశము (16) విజ్ఞానకోశము (17) భాషాసారస్వత సంపుటము మొ.

వేంకటేశ్వరకవి - అక్కిరాజు : "సాహిత్యశిరోమణి, విద్వాన్" జననము : క్రీ. శ. 7 సెప్టెంబరు 1925 సం.రము. ఆంధ్రక్రైస్తవ కళాశాలాధ్యాపకులు. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము, గీర్వాణములు.

రచనలు : (1) శృగారతరంగిణి (2) రఘువంశము (3) మధ్యమ వ్యాయోగము (3 ను అనువాదములు) (4) భావవిపంచి ఖండకావ్యసంపుటి.

వేంకటేశ్వరకవి - చిల్లర : "అవధానకవి" జననము: క్రీ. శ. 14 డిసెంబరు 1889 సం. రము. కాపురం : వెల్లూరు-గుంటూరుజిల్లా. ఆర్వేలనియోగి. తల్లి : పిచ్చమ్మ. తండ్రి : సుబ్బయ్య. పెక్కు అవధానములు చేసిరి.

రచనలు : (1) శ్రీకృష్ణవిజయము (2) హరిశ్చంద్ర చరిత్ర (3) విచిత్రపురూరవం.

వేంకటేశ్వరకవి - నిమిషకవి : జననము : క్రీ. శ. 1850 సం. ర ప్రాంతము. ఆంధ్రగీర్వాణ పండితులు. తాత : తాతయ్య. తండ్రి : వేంకట్రావు. తల్లి : చెల్లయమ్మ.

రచన : జగన్నాథయోగి శతకము.

వేంకటేశ్వరకవి-వారణాసి : జననము : క్రీ.శ. 1820 సం. ర ప్రాంతము. వెల్నాటివైదికులు. జన్మస్థానము : క్రొత్తయిసుకపల్లి - తూర్పు గోదావరి జిల్లా. పిఠాపురప్రాంతము. తల్లి : లచ్చమాంబ. తండ్రి : కోమయార్యుడు. ఆంధ్రగీర్వాణములు సుపరిచితములు.

రచన : రామచంద్రోపాఖ్యానము (ఆఱాశ్వాసముల పద్యకావ్యం).

వేంకటేశ్వరకవి – వేలూరి : జననము : క్రీ. శ. 1830 సం. రప్రాంతము. నివాసము : రావివలస – విశాఖజిల్లా : నియోగి బ్రాహ్మణులు. తండ్రి : బ్రహ్మన్న.

రచనలు : (1) గోవ్యాఘ్రము చరిత్రము (2) విచిత్ర రామాయణము (3) జానకీరామ శతకము.

వేంకటేశ్వరగుప్త – బచ్చు (బి. ఏ., బి. యల్.) : జననము : క్రీ. శ. 1903 సం.రము. జన్మభూమి : సదాశివపేట–మెదక్ జిల్లా. ఆంధ్రాంగ్లములు పరిచితములు.

రచనలు : (1) ఆంధ్రభాషా పోషణము (2) జీర్ణోద్ధారము (3) అమృతబిందువులు (4) భగవద్గీతా విశేషములు మొ.

వేంకటేశ్వరరావు – కనకమేడల : జననము: క్రీ. శ. 10 మే 1931 సం. జన్మభూమి : యలకుఱ్ఱు–కృష్ణాజిల్లా. తెలుఁగు, హిందీ, ఇంగ్లీషు భాషలు అభ్యస్తములు.

రచనలు : (1) అంధుఁడు (2) మనుస్మృతి (3) పరిత్యాగం (నాటకం) (4) ప్రేమకోసం (5) రాగద్వేషాలు (నవలలు) (6) ఉమర్ ఖయ్యాం పాటలు (7) గీతాంజలి (8) రవీంద్రుని ఆంగ్లమునకు అనువాదములు.

వేంకటేశ్వరరావు–కలపాల : "నవకుమార్" జననము : మే 1928 సం.రము. జన్మభూమి:కలవపాముల–కృష్ణాజిల్లా. తెలుఁగు, హిందీ, ఇంగ్లీషు భాషలు అభ్యస్తములు.

రచనలు : (1) నాగకన్య (2) ప్రజావిజయం (3) మాయగరిటె (నాటకం)(4) లోకయ్య (5) భూమికథ (6) హేమాంగిని (7) నేరము–శిక్ష మొ. 40 వఱకుఁ గలవు.

వేంకటేశ్వరరావు – కె : జననము : క్రీ. శ. 30 మే 1923 సం.రము. జన్మస్థలము : గన్నవరం – కృష్ణాజిల్లా.

రచనలు : (1) ఎవరంటావేమోయ్ (2) హృదయానందం.

వేంకటేశ్వరరావు – కొటూరి : జననము : క్రీ.శ. 15 అక్టోబరు 1895 సం.రము. జన్మస్థానము : కాటూరు. నివాసం : మచిలీపట్టణము – కృష్ణాజిల్లా. పింగళి కాటూరికవులలో నొకరు. స్వాతంత్ర్యసమర యోధులై శ్రీకృష్ణజన్మస్థానము అలంకరించిరి. కొంతకాలము కృష్ణాపత్రికకు సంపాదకులు.

రచనలు : (1) పెక్కు భాసనాటకానువాదములు (2) తొలకరి (3) గుడిగంటలు (4) సౌందరనందము 5) ప్రతిజ్ఞాయౌగంధరాయణము (6) స్వప్నవాసవదత్త (7) పౌలస్త్యహృదయము మఱికొన్ని సాహిత్యవిమర్శలు మొ. గలవు.

వేంకటేశ్వరరావు – గంగినేని : జననము : క్రీ. శ. డిసెంబరు 1929 సం. రము. నివాసము : గురప్పనాయుడు పాలెం – వినుకొండ తాలూకా – గుంటూరుజిల్లా.

రచనలు : (1) ఉదయిని (కావ్యం) (2) ఆదర్శకుటుంబాలు (3) ఎఱ్ఱజెండాలు.

వేంకటేశ్వరరావు – గుమ్మళ్ల (బి. ఏ.) : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము, హిందీ మొ.

రచనలు : (1) కవితాకింకిణి (2) గృహసీమ (కథానికా సంపుటి) (3) ఆనందనామశతకము (4) పాండవసౌజన్యము (ఖండకావ్యము) (5) ఆంధ్రయాత్ర).

వేంకటేశ్వరరావు – త్రిపురనేని : జననము : క్రీ. శ. 7 సెప్టెంబరు 1919 సం. రము. జన్మభూమి : అంగలూరు. నివాసం : గుడివాడ–కృష్ణాజిల్లా. వైద్యులు. కవిరాజ చికిత్సాలయము. ఆంధ్రము, ఆంగ్లము మీరి పరిచితభాషలు.

రచనలు : (1) అభ్యుదయము (2) నీవు–నీ కుటుంబము (3) నీవు – నీ శరీరము (4) అంటువ్యాధులు (5) హోలియో మొ.

వేంకటేశ్వరరావు-నార్ల (బి. ఏ.,) : జననము : క్రీ.శ. 11 డిసెంబరు 1908 సం. రము. జన్మస్థానము : విజయవాడ - కృష్ణాజిల్లా. వీరు ప్రముఖ వ్యాసరచయితలు. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి వగైరా పత్రికలకు సంపాదకులు.

రచనలు : (1) కొత్తగడ్డ (2) మాటా - మంతి (3) స్వదేశ సంస్థానాలు (4) నేటి రష్యా (5) ఆస్ట్రియా ఆక్రమణ (6) రష్యన్ కథలు (7) పాలస్తీనా (8) జగన్నాటకం (9) నార్లవారి మాట (10) పిచ్చాపాటి (11) పెక్కు రాజకీయ గ్రంథాలయములు మొ.

వేంకటేశ్వరరావు - నెల్లూట్ల (యమ్.ఏ.,) : జననము : 7 అక్టో. 1919 నివాసం: వరంగల్లు. ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలాంధ్రాధ్యాపకులు. సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, హిందీ, సంస్కృతము.

రచనలు : (1) ఆత్మప్రదర్శనము (2) స్వతంత్రుడు(3)రవీంద్రుడు.

వేంకటేశ్వరరావు - పొట్లూరి : జననము : క్రీ.శ. 18 అక్టో. 1931 సం. జన్మభూమి : ఉంగుటూరు - కృష్ణాజిల్లా. నివాసము : ఆకివీడు-పశ్చిమగోదావరిజిల్లా.

రచనలు : (1) నౌకరు (2) తోడుదొంగలు (3) తేలుకుట్టిన దొంగ (4) కీర్తికాంక్ష (5) పంచశీల (6) అజంతా (నవల) (7) సోమదేవుని సాహిత్యమాల (14 భాగ.)

వేంకటేశ్వరరావు - మంచికంటి : జననము : క్రీ. శ. 1908 సం.రము. ఆంధ్ర, సంస్కృత భాషలలో కోవిదులు.

రచనలు : (1) రుక్మిణీసందేశము (2) సావిత్రి (3) వివాహవిచ్ఛేదము (4) ప్రేమలీల (5) శ్రీకృష్ణ మనశ్శాంతము (6) వేంకటేశ్వర మాహాత్మ్యము (7) మీరాబాయి (8) సతీ సుగుణ (2 నాటకములు) (9) జీవసమాధి (10) నేతాజీ భారతము (11) పురూరవ (12) రుద్రమదేవి (13) పృథ్వీరాజు (14) నటీ లోకము మొ.

వేంకటేశ్వరరావు – ముదిగల్లు : జననము : క్రీ. శ. 1 జూలై 1926 సం. రము. జన్మభూమి : ముదిగల్లు. నివాసము : ఎనుమలదొడ్డి – అనంతపురంజిల్లా.

రచనలు : (1) కాఫీవిలాసము (2) అభిమాని (3) ఉదయరాగిణి (4) విజయదశమి (5) ఉపమావిజయము (ప్రహసన).

వేంకటేశ్వరరావు – సీతంరాజు : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్రాంగ్లభాషలలో పరిచయము.

రచనలు : (1) దోపిడి (2) పెళ్లి (3) పెళ్లిపెద్దలు (4) నిరపరాధి (5) దేవదాసు (6) రూమ్‌నెంబరు ఫోర్ (7) నేరస్థుడు (8) కోటివిద్యలు కూటికొఱకే (9) నేను చెప్పాలా? (నాటకములు).

వేంకటేశ్వరరావు – సుంకర : జననము : క్రీ. శ. 6 మే 1902. సం. జన్మభూమి, నివాసము : దుమ్ముగూడెం – భద్రాచలం తాలూకా, ఖమ్మంజిల్లా. ఆంధ్ర సంస్కృత భాషలయందు పండితుడు.

రచనలు : (1) గొల్లకృష్ణుడు (2) అగ్నిపరీక్ష (3) శాంతి (4) బాపూజీ (5) మేఘసందేశం (అనువాదం) మొ.

వేంకటేశ్వరశర్మ – ఇంద్రగంటి : జననం : 16 అక్టోబరు 1900 సం.రము. జన్మభూమి, నివాసము : విజయవాడ. ఆంధ్ర గీర్వాణములు పరిచితములు.

రచనలు : (1) ఔషధవిజ్ఞానము (2) వనౌషధి విజ్ఞానము (3) రసౌషధి విజ్ఞానము (ఆయుర్వేదగ్రంథములు).

వేంకటేశ్వరశర్మ – నందివెలుగు : "కవి కోకిల – తిలక – భూషణ" జననం : క్రీ. శ. 1916. నివాసం : మైలవరం. ఉపాధ్యాయవృత్తి. ఆంధ్రాంగ్ల గీర్వాణములు పరిచితములు.

రచనలు : (1) పార్వతీ స్తవము (2) గణపతిహారావళి (3) దుర్గాస్తవము (4) శ్రీకంఠవిజయం (5) నీతిమాలిక (6) వేమనస్తుతి (7)

శివమతి బుఱుమాల (8) ఉపాధ్యాయుఁడు (9) బోధానంద విజయము (10) భక్తలీల (11) గాంధీరత్నమాల (12) తెలుఁగు వాఁడా ? (13) గణపతి కల్యాణము (14) వేదాంతపండితుఁడు (15) శివాద్వైతము (16) ఆదిశైవ ప్రభావము (17) శ్రీతిరుపతి వేంకటేశ్వర తారావళి (18) బాలగోటేశ తారావళి మొ.

వేంకటేశ్వరశాస్త్రి – వావిలాల : "విద్యాప్రవీణ, భాషాప్రవీణ" జనము: క్రీ.శ. 1912 సం. నివాసం: ఒంగోలు. పురపాలక సంఘోన్నత పాఠశాలయందుఆంధ్రగీర్వాణపండితులు. సన్మానితులు. వేదశాస్త్ర పండిత శిరోమణులు.

రచన : సర్వదర్శన సంగ్రహము (విద్యారణ్యకృతమున కను వాదము).

వేంకటేశ్వరశాస్త్రి–మూర్తి : జననం : రుధిరోద్గారి భాద్రపదబహుళ శి జన్మభూమి : కన్నెవీడు – కృష్ణాజిల్లా. ఆంధ్ర గీర్వాణ భాషల యందు పరిచయము గలదు.

రచనలు : (1) కర్మాబాయిచరిత్ర (2) సీతాకల్యాణం (హరికథ).

వేంకటేశ్వర్లు – పుల్లాభొట్ల (యం. ఏ.) : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్రాంగ్లభాషలందు ప్రజ్ఞగలవారు.

రచనలు : (1) మా ఘంటం (2) పుల్లాభొట్లకథలు (3) గాడితప్పిన జీవితాలు (కథలసంపుటి) (4) సముద్ర ఘోషలు (నవల) (5) విశ్వనాథవారి బహుముఖకవితా కళాప్రతిభలు.

వేంకటేశ్వర్లు – బులుసు (యమ్. ఏ.) : "విద్వాన్" జననము : క్రీ. శ. 1910 సం. ర ప్రాంతము. నివాసము : కాకినాడ – రామారావుపేట, పి. ఆర్. కాలేజి ప్రధానాంధ్రోధ్యాపకులు. ఆంధ్రాంగ్లగీర్వాణభాషలయందు నిరుపమానపాండిత్యము గడించిన ధీమణి.

రచనలు : (1) భారతీయత త్వశాస్త్రము (డాక్టర్ రాధాకృష్ణుని రచనకు తెనుఁగుసేత) (2) ప్రాచీన భారత వర్షమహర్షుల చరిత్రలు (8 సంపుటములలో శ్రీమహర్షి జీవితకథామృతము) (3) భారతీవ్యాసములు (4) శ్రీ వేణుగోపాలద్విపదశతకము (5) వివేకానందస్వామి చరిత్రము మొ.

వేంకటేశ్వర్లు - వజ్ఝల (బి. ఏ., బి. ఇడి.) : జననము : క్రీ. శ. 1 అక్టోబరు 1908 సం.రము. జన్మస్థానము : బొబ్బిలి. విలాసము : ఒరిస్సా - జయపూర్. స్వగ్రామము: పాలతేరు - శ్రీకాకుళంజిల్లా. తండ్రి : స్వర్గతబుచ్చికవి. తల్లి : వేంకటలక్ష్మిచెల్లమ్మ.

రచనలు : (1) అమరవీణ (2) సంధ్యాగీతము (3) నౌకాభంగము (4) కమలావిలాసము (వజ్ఝల కాళిదాసుగారితోఁగూడి) (5) నళిని (6) నివాళి (నీరాజనము) (7) బాష్పబిందువు (8) మాతృవందనము) (9) ఆంధ్రవ్యాకరణ సంస్కరణము, పెక్కు ఖండకావ్యములు మొ.

వేంకటేశ్వర్లు - వారణాసి (యమ్. ఏ) : జననము : క్రీ. శ. జూలై 1909 సం.రము. నర్సారావుపేట - యన్. యస్. యస్. కాలేజిలో ఆంధ్రాధ్యాపకులు. ఆంధ్రాంగ్లగీర్వాణములయందు వీరు చెప్పుకోఁదగ్గవారు.

రచనలు : సాహిత్యకుటీరము (10 సంపుటములు. ఇందు నాటికలు, కథలు, గీతికలు, కథానికలు పెక్కులు గలవు. (11) గీతాకథాంజలి (12) గద్యపద్యాత్మక కృతులు సుమారు ఇరువది యైదు.

వేంకటేశ్వర్లు - విశ్వనాథ : "ఉభయభాషా ప్రవీణ" జననము : క్రీ.శ. 5 మార్చి 1901 సం. జన్మస్థలము : నందమూరు-గన్నవరం తాలూకా. నివాసము : విజయవాడ (గవర్నరుపేట)-కృష్ణాజిల్లా. రచనలు : (1) దక్షిణేశ్వరమునిని (రామకృష్ణ పరమహంస చరిత్రము) (2) కాశీంది పరిణయము (3) రామచంద్రప్రభు శతకము (4)

మాహేశ్వరీ శతకము (5) నారాయణశతకము (6) విశ్వేశ్వర శతకము (7) సత్యవతి (8) సేతుబంధనము (9) పెక్కు ఖండ కావ్యములు మొ.

వేంకట్రామారావు-రావెళ్ల : "జయశ్రీ" జననము : క్రీ. శ. జనవరి 1931 సం.రము. గోకినేపల్లి వీరి జన్మభూమి.

రచనలు : (1) జీవనరాగం (2) రాగజ్యోతులు మొ.

వేంకట్రాయకవి – పోలిపెద్ది : మాకరాజు, వేంకట పెరుమాళ్రాజు ప్రోత్సాహమున యీ శతకమును వ్రాసెను.

రచనలు : (1) లావణ్యశతకము (2) వేణుగోపాల శతకమను నిందాగర్భ ప్రసిద్ధ శతకమునుగూడ యీ కవియే వ్రాసెనని కొందఱు అభిప్రాయం బడుచున్నారు.

వేణుగోపాలశాస్త్రి (బి. ఏ. ఆనర్సు) : జననము : క్రీ. శ. 1931 సం. రము. జన్మస్థలము : రాణ్మహేంద్రవరము. నివాసము : హైద్రాబాదు (విజయనగర్ కాలనీ).

రచనలు : (1) కలం కలలు (2) ఆనందం జీవనది (3) పెక్కుకథలు, రేడియోనాటకములు వ్రాయువారు.

వేణుగోపాలరావు – కొమ్మూరి : జననము : క్రీ. శ. 4 సెప్టెంబరు 1938 సం. రము. జన్మభూమి : విజయవాడ – కృష్ణాజిల్లా.

రచనలు : (1) పిల్లదొంగ (2) పెంకుటిల్లు (3) జాలిలేని జాబిలి (4) చిన్నక్క (5) ఆత్మజ్యోతి (6) సంకెళ్లు (7) మేడలో నీడలు (8) శారద (9) గోరింటాకు (10) వివవలయం మొ.

వేదాంతకవి : జననము : కొవ్వూరు-పశ్చిమగోదావరిజిల్లా. ప్రస్తుత నివాసము : హైద్రాబాదు. తల్లి : అన్నపూర్ణమ్మ. తండ్రి : వేదాంతం శంభుశాస్త్రి. తిరుపతివేంకటకవుల శిష్యుడు. కనకాభిషేక, గజారోహణాది సన్మానము లొందినవాడు.

రచనలు : నాటకములు : (1) యుద్ధభూమి (2) తెనుఁగుతల్లి (3) ఆకలిమంట (4) కష్టకాలం (5) మహారథికర్ణ (6) ఛలో హైదరాబాదు (7) సరోదయము (8) సోషలిజం (9) తంతులు (10) గండపెండెరము. కావ్యములు : (11) అభిజ్ఞాన శాకుంతలము (12) మహాగీత (13) కల్పతరువు (14) మహావాక్యాలు (15) కవితాసంస్థానము (16) భగవన్మతభాష్యము (17) రసమురళి (18) పట్టాభిషేకము (19) ప్రభుత్వము (20) జగజ్జనని (21) మా యిలవేల్పు (22) పావురాలు (23) కిలారెట్. ఖండకావ్యాలు : (24) దండయాత్ర (25) గడుగ్గాయి (26) నాయకులు (27) కెరటాలు (28) పంజాదెబ్బ (29) ప్రపంచ విషయాలు (30) తెలుఁగుమామిళ్ళు (31) కిరణాలు (32) కవితారాజధాని. పాటలు : (33) భావమేఘాలు (34) వేదాంత కృతులు (35) క్రొత్తపాటలు. నవలలు : (36) చిరాకులు (37) వరదలు (38) వచ్చే పోయే రైళ్ళు (39) అవ్వాయి చువ్వాయి (40) చిన రసాలు (41) ఒకనాఁడు మొ. పెక్కులు గలవు

వేమన్న : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము. నివాసం : పంగిడిగూడెం – గోదావరి జిల్లా. సమాజాభ్యుదయ సాహితీసమితి. గద్యపద్యాత్మక వ్యాసములు వ్రాయుదురు.
రచనలు : (1) కర్ణ (2) పల్నాడు మొ.

వ్యాసమూర్తి – కాశూరి : జననము : క్రీ. శ. 1904 సం.ర ప్రాంతము. నివాసము : విజయనగరము (గౌతమాశ్రమము).
రచనలు : (1) తిక్కన కళాసామ్రాజ్యం (విరాటపర్వము) (2) కవిత్వతత్త్వ విచారవిమర్శ, వాల్మీకికృత శ్రీమద్రామాయణ విమర్శ.

వ్యాసమూర్తికాస్త్రి – ఆకొండి : జననము: క్రీ. శ. 1860 సం.రము. నిర్యాణము : 1916 సం. రము. జన్మస్థానము : ఖండవిల్లి. నివా

సము : కాకరపట్లు. రాణ్మహేంద్రవర కళాశాలోపాధ్యాయులు. తల్లి : వేంకటమ్మ. తండ్రి : వేంకటశాస్త్రి. ఆరామ ద్రావిడులు. ఆంధ్రగీర్వాణ కవి పండిత శిరోమణులు.

రచనలు : (1) మహాభారత నవనీతము (2) ఆధ్యాత్మరామాయణము (3) భామినీ విలాసము (4) అనర్ఘరాఘవము (5) ప్రబోధచంద్రోదయము (6) గంగాలహరి (7) శుద్ధాంధ్ర ఋతుసంహారము (8) సూర్యశతకము (మయూరకవి సంస్కృతమునకు ఆంధ్రీకరణము) (9) భారత ఫక్కి (10) పరాశరస్మృతి (11) కృష్ణాపుష్కర మాహాత్మ్యము.

శంకరకవి – మోదుకూరి : జననము : క్రీ. శ. 1840 సం.రాంతము. ఆంధ్ర గీర్వాణ భాషాకోవిదులు.

రచన : ధీరధీశతకము.

శంకరశాస్త్రి – భాగవతుల : ఆరుద్ర చూడుము.

శంకరశాస్త్రి – ముదిగొండ : "సాహిత్యశిరోమణి" జననము : క్రీ. శ. 1900 సం.రాంతము. ఆరాధ్యగురు పరంపరలోని వారు. నివాసము : వరంగల్.

రచనలు : (1) జాతీయ ప్రగతిగీతములు (2) శివజ్ఞాన చింతామణి మొ.

శంకరాచార్యులు – ముదిగొండ : జననము : క్రీ. శ. 1850 సం.రము. నిర్యాణము : 1919 సం. రము. నివాసము : మట్టెవాడ – వాసుమాకొండ. తండ్రి : భోగలింగార్యుడు. విరాగి. ఆరాధ్యనాయకుడు.

రచనలు : (1) భావలింగశతకము (2) మానస పూజా ద్విపద (3) మల్లికార్జునలింగశతకము (4) శివభజన కీర్తనలు (5) తటస్థ గ్రామపంచరత్నములు మొ.

శతకోపాచార్యులు – కొమాండూరి (యమ్. ఏ., బి. యల్.) : జననము : 20 వ శతాబ్దము. కాకినాడవాసి. వకీలు. ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణ భాషలు సుపరిచితములు.

రచనలు : (1) గాంధీచరిత్రము (2) నెహ్రూచరిత్రము (3) మూలానా ఆజాదు (4) నిర్మాణకార్యక్రమము (5) భారతీయ నాగరికత – అహింసాతత్వము (6) జమీందారీకమిటీ రిపోర్టు (7) జగత్కథ మొ.

శర్మ – అబ్బరాజు (యమ్.ఏ.) : జననము : క్రీ. శ. 3 ఏప్రిల్ 1927 సం.రము. హైద్రాబాదు తెలుఁగులెక్చరరు. ఆధునికాభ్యుదయ రచయితలు.

రచనలు : (1) ఛలోఢిల్లీ (2) మాఖ్వా (నవల) (3) పల్లెటూరు (గీతములు) మొ.

శశాంక – వోలేటి : జననము : క్రీ. శ. 3 ఏప్రిల్ 1929 సం. రము. నివాసము : కాకినాడ – (గాంధీనగర్) తూర్పుగోదావరిజిల్లా. ఆంధ్రాంగ్ల గీర్వాణ భాషలందు కృషిచేసినవారు. ఆధునికాభ్యుదయ రచయితలు.

రచనలు : (1) నయాజమానా (2) రాగవల్లరి (3) పూలవంతెన మొ.

శామ్యూయల్ జి. జె. : జననము : క్రీ. శ. 9 జనవరి 1891 సం. రము. జన్మభూమి : కాకినాడ.

రచనలు : (1) మేరీజోన్సు (అనువాదము) (2) బృహత్కార్యము (మతము).

శాయిరెడ్డి – గంగుల : జననము : క్రీ.శ. 1895 సం. జన్మభూమి: జీడికల్లు. ఆంధ్రాంగ్లములు పరిచయములు.

రచనలు : (1) కాపుబిడ్డ (2) తెలుఁగు పలుకు (3) మావూరు (4) వర్షయోగము (5) మద్యపాన నిషేధము.

శారదాంబ-వేమూరి : జననము: క్రీ.శ. 1891 సం. రము. జన్మస్థానము: అట్లూరి – గుడివాడ తాలూకా, కృష్ణాజిల్లా. తండ్రి : దాసు శ్రీరాములు. నివాసము: బొప్పట్లతాలూకా, గుంటూరు మండలము.

రచనలు : (1) [illegible] స్వయంవరము (2) మాధవశతకము (3) జానపదులు – పాటలు మొ.

శారదాలక్ష్మీకాంతమ్మలు : (జంటకవయిత్రులు)

(1) శారదాదేవి – [illegible] : భర్త : సత్యనారాయణ. (యమ్. ఏ., యల్. టి., బి. యల్. టి.)

(2) లక్ష్మీకాంతమ్మ – గిడుగు : జననము : క్రీ.శ. 1903 సం. రము. తండ్రి : గవర్తాజు. తల్లి : చెల్లాయమ్మ.

రచనలు : (1) లక్ష్మీశారదా గీతములు (2) లక్ష్మీశారదా సుభాషితములు (3) లక్ష్మీశారదా శతకములు (4) కుమారనీతి (5) లేఖదూత (6) పితృస్మృతి (7) మానస సామ్రాజ్యము (8) రామచంద్ర శతకము (9) తిరుపతి వేంకటేశ్వర శతకము (10) ఆరోగ్య సామ్రాజ్యము (11) కన్నీరు (9, 10, 11 అముద్రితములు).

శాస్త్రి – వి. ఆర్. జననము : క్రీ. శ. 1 ఏప్రిల్ 1901 సం. రము. జన్మభూమి, నివాసం ఏలూరు – ప. గో. జిల్లా. ఆంధ్రాంగ్లములు వీరి సుపరిచితభాషలు.

రచనలు : (1) నీవు – నీ పుట్టుక (2) నీవు – నీ పరిణయము (3) విచిత్ర ప్రకృతి (4) మానవ జయము (5) జీవన సమరము (అనువాదము).

ప్రసాద్ – ముదిగొండ (యమ్. ఏ.) : జననము : 28 డిసెంబరు 1940 సం. రము. తాడిగొండ – గుంటూరుజిల్లా. తండ్రి : మల్లికార్జునరావు. ఆంధ్రాంగ్ల కోవిదులు.

రచనలు : (1) జ్యోతిర్మయి (2) ప్రాక్పశ్చిమాలు (3) మహా మల్లీయం (4) వీరశ్రీ (5) వీరశైవ విజ్ఞాన సర్వస్వము మొ.

శివరామకృష్ణ – ఓగేటి : జననము : 15 సెప్టెంబరు 1931 సం: జన్మభూమి నివాసము : తాడేపల్లిగూడెము – పశ్చిమగోదావరిజిల్లా. ఆంధ్రాంగ్ల ములు వీరి పరిచితభాషలు.

రచనలు : (1) ఓగేటికథలు (2) మఱిది (3) కామాక్షి (నవల) (4) తాళిబొట్టు (5) త్యాగి (నవల) మొ.

శివరామారెడ్డి – ఇర్గమరెడ్డి : "శివశ్రీ" జననం : క్రీ. శ. 15 జూలై 1936 సం. రము. జన్మభూమి : తేళ్లూరు–తుమ్మలపల్లి. నివాసము : ముద్దనూరు – కడపజిల్లా. తెలుగుపండితులు – జిల్లాపరిషత్ ముద్దనూరుహైస్కూల్.

రచనలు : (1) శ్రీ వరలక్ష్మీవిద్యాదర్శిని (2) కబీరుగీతాంజలి మొ.

శివరామదాసు – కొరుపల్లి : "కీర్తనరత్నాకర, విద్యానిధి, తత్త్వ భూషణ" జననం : క్రీ. శ. 20 వ శతాబ్దప్రారంభము. విలాసము : కెలమంగలం – శేలంజిల్లా. గీతాప్రచారకులు.

రచనలు : (1) స్వతంత్రజీవనము (పరిశ్రమలు) (2) స్వయంప్రభా వ్యాఖ్యానసహిత భగవద్గీత మొ.

శివరామయ్య – దామరాజు ; జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. జ్యోతిషశాస్త్రపండితులు.

రచనలు : (1) సకలశుభఫల అదృష్టదీపిక (2) సంఖ్యాశాస్త్రము (3) మెస్మరిజం (4) హిప్నాటిజం (5) స్పిరిట్యుయాలిజం మొ.

శివశంకరకవి – కస్తూరి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. నివాసము : నరసాపురము. ఆర్వేలనియోగి. తల్లి : వెంకమ్మ. తండ్రి : సుబ్బారాయుడు. ఉభయభాషాకవులు. వైద్య సంగీత శాస్త్ర పరిజ్ఞాతలు.

రచనలు : (1) బలజాసౌభద్రీయము (2) మాధవీమధుకరము (నాటకములు) (3) శంకరరామాయణము (4) నవసాహసాంకము (5) తమోవిదారిణి (అముద్రితము) (6) ఉపమాన శంకరశతకము (7) మానవసర్వస్వము (8) జ్యోతిష ఫల ప్రదర్శిని మొ.

శివరామయ్య – గరిమెళ్ళ : జననము : ఈశ్వరనామ సం. రము. నివాసము : చెల్లూరు. వెలనాటి వైదికబ్రాహ్మణులు. తండ్రి : గౌరీపతిసిద్ధాంతి. తల్లి : పేరమ్మ.

రచనలు : (1) హరికథేతిహాసమంజరి (2) జనరంజనీ టప్పాలు (3) భగవన్నామ సమ్మేళన ప్రసంగాలు (4) రైలు కీర్తనలు (5) పడవ పాటలు (6) సముద్రమథన నాటకము (7) రైలు నాటకము (8) శిశుతరగతి భాషణము మొ.

శివరామశాస్త్రి – వేలూరి : "శతావధాని" జననము : క్రీ. శ. 1892 సం.రము. జన్మస్థానము : చిరివాడ – కృష్ణాజిల్లా. పెక్కు–నవలలు, కథలు, అనువాదములు వ్రాసిరి. గురువు : చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి.

కృతులు : (1) ముక్తాలత (2) సోముఁడు (ఉత్తరహరివంశ విమర్శనము) (3) ఏకావళి మొ.

శివరామారావు – వింజమూరి : జననము : క్రీ. శ. 15 మే 1909 సం.రము. జన్మభూమి : కాకినాడ – తూర్పుగోదావరిజిల్లా. నివాసము : విజయవాడ. ఆంధ్రాంగ్లగీర్వాణ పండితులు.

రచనలు : (1) కళోపాసన (2) అమరుకము (అనువాదము) (3) విజయపతాక (4) రజకలక్ష్మి (5) రజమంజరి (6) గోర్కీ–కథలు (అనువాదము) (7) విద్యుల్లేఖ (8) విశ్వామిత్ర (9) శ్రీకృష్ణదేవరాయలు (నాటికలు) (10) కల్పవల్లి (11) మహాసాకథలు (12) గోర్కీ–కథలు మొ. పెక్కు– ఖండ కావ్యములు.

శివశంకరశాస్త్రి – తల్లావజ్ఝుల : "కవిసార్వభౌమ, సాహిత్యసమ్రాట్, మహోపాధ్యాయ" జననము : క్రీ.శ. 12 సెప్టెంబరు 1892 సం.రం. జన్మస్థానము : కాజగ్రామము – మంగళగిరిక్షేత్ర సమీపము, గుంటూరు మండలము. తల్లి : లక్ష్మీదేవమ్మ. తండ్రి : కృష్ణ శాస్త్రి. వెలనాటి వైదికబ్రాహ్మణులు. సుపరిచిత భాషలు : హిందీ, పాళీ, గ్రీకు, లాటిన్, జర్మన్, బెంగాలీ, మహారాష్ట్ర ములు. ప్రాచ్య పాశ్చాత్య శిల్ప చిత్ర కళలతో వీరికిగల పరిచయ మును ఖండాంతరవాసులుసైతము గుర్తించిరి. పద్యము గ్రాంథిక భాషయందు, గద్యము వాడుకభాషయందు, గేయము మిశ్రిత భాషయందు వ్రాయదగునని వీరి అభిప్రాయము.

రచనలు : (1) కావ్యావళి (2 భాగ.) (2) హృదయేశ్వరి (3) పద్మావతీ చరణచారణ చక్రవర్తి (పద్యనాటిక) (4) రాజ జామాత (5) సహజయానపంథి (6) సోణకభార్య (7) వరపరీక్ష (8) వకుళమాల (గీతికాస్వగతము) (9) రత్నాకరము (10) ఆవేదన (11) కవిప్రియ (12) యక్షరాత్రి (13) సాధకుడు (14) కవిరాజు (15) మహారాష్ట్రజీవన ప్రభాతము (16) జీవన సంధ్య (17) మాధవీ కంకణము (18) రమాసుందరి (19) కాంచనమాల (20) కుంకుమబరణి (21) వ్యాకరణ దర్శన చరిత్ర (22) రాజపుత్ర తేజసింగ్ (23) రఘునాథజీ (24) దీక్షితదుహిత (25) శ్రీమదానందరామాయణము మొ.

శివాజీ – మొక్కపాటి : జననం : క్రీ. శ. 1 అక్టోబరు 1924 సం. జన్మభూమి, నివాసము : హైదరాబాదు.

రచనలు : (1) భారతీయైక్యత (2) ఆంగ్లంలో పెక్కు–రచనలు.

శివాజీ మహారాజు : క్రీ. శ. 1833 – 55 సం. నడుమ తంజావూరు రాజ్యమును పాలించెను. తండ్రి : రెండవ శరభోజి.

రచన : అన్నపూర్ణా పరిణయము.

శేషగిరిరాయకవి – చామర్తి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దాంతము. తాత : పాదయాత్యుడు. తండ్రి : వేంకటమంత్రి. యాచకుడు. నివాసము : కొండపల్లి – విజయవాడప్రాంతము.

రచనలు : (1) కాళిందీ పరిణయము (2) రామకథా సుధాలహరి (3) నమశ్శివాయ శతకము మొ.

శేషగిరిరావు – కంచి : జననము : క్రీ.శ. 1920 సం.రం. నివాసము : మచిలీపట్టణము – కృష్ణాజిల్లా. పత్రికలలో నాటికలు, వైజ్ఞానిక వ్యాసములు వ్రాసి వెల్లడించువారు.

రచనలు : (1) ఖగోళశాస్త్రము (తెలుఁగుభాషాసమితిచే బహూకృతము) (2) మానవ్వంశావళి (3) ఆంధ్రాయూనివర్సిటీచే సత్కృతము.

శేషమ్మ – పి. : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసము : ఏలూరు – పశ్చిమగోదావరిజిల్లా.

రచనలు : (1) బుద్ధుఁడు (2) స్నేహితుఁడు (3) బలిదానం (ఏకాంకిక) (4) ఇంకను పత్రికలకు గద్యపద్యాత్మక వ్యాసములు పంపుచుందురు.

శేషగిరిరావు – ఆంధ్ర (బి. ఏ.) : "ఆంధ్రపుత్రుఁడు, రైవతుఁడు" జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. నివాసము : ముక్కామల – తణుకు తాలూకా, పశ్చిమగోదావరిజిల్లా. ఆంధ్రభూమి, ఆరోగ్యసుధ, ప్రజామిత్ర, ఆనందవాణి, ఆంధ్రవాణి పత్రికానిర్వాహకులు.

రచనలు : (1) ఆంధ్రరమణీమణులు (2 భాగ.) (2) ఆంధ్రవిదుషీమణులు (2 భాగ.) (3) ఆంధ్రరాజ భక్తులు (4) ఆంధ్రవీర యువకులు (5) ఆంధ్రసారస్వతవ్యాసావళి (6) ఆంధ్రుల పండుగలు (7) ఆంధ్రకవుల అద్భుతమహిమలు (8) వెన్న – నేయి మొ. పెక్కులు.

శేషగిరిరావు - చిరువోలు : జననము : క్రీ. శ. 1 జూలై 1897 సం.రము. వ్యాసరచయితలు. ఆంధ్ర గీర్వాణ భాషాకోవిదులు. రచన : అంబికా శతకము మొ.

శేషగిరిరావు - దిగవల్లి : జననము : క్రీ. శ. 11 ఫిబ్రవరి 1916 సం. రము. జన్మభూమి : మచిలీపట్నం. నివాసం : విజయవాడ-కృష్ణాజిల్లా. సుపరిచితములు : ఆంధ్రాంగ్ల హిందీ భాషలు.

రచనలు : (1) యోగసాధన (మతము) (2) బ్రహ్మచర్యము (3) విజయ (4) ముక్తిమార్గము (5) జపయోగములు.

శేషగిరిరావు - నందగిరి : "శతావధాని" జననము : క్రీ. శ. 1880 సం.రము. తల్లి : తులసమ్మ. తండ్రి : రామచంద్రరావు. మాధ్వ బ్రాహ్మణుడు. అంగలూరులో ఆంధ్రవాణీ రత్నమాల యను గ్రంథమాలను నెలకొల్పినవారు.

రచనలు : (1) అవధాన దర్పణము (2) దివ్యచిత్తీయము (3) చంద్రిక మొ.

శేషగిరిరావు - పువ్వాడ (యమ్. ఏ.) : జననము : 12 జూలై 1906 సం. రము. జన్మస్థానము : మొవ్వ - దివి తాలూకా, కృష్ణాజిల్లా. మచిలీపట్టణమందలి హిందూకళాశాలలో ప్రధానాంధ్రోపన్యాసకులు. నాటకసాహిత్యమున విమర్శనలు, అభ్యుదయ సాహిత్యముపై వ్యాసములు వ్రాయుదురు.

రచనలు : (1) తాజమహల్ (2) గోవత్సము (3) ఏఱువాక (4) ఆంధ్రతేజము (5) జీరా (నవలలు) (6) పరశురాముడు (7) ఏరువాక మొ.

శేషగిరిరావు - రాయసం : జననము : క్రీ. శ. 1909 సం. రము. నివాసము : నంద్యాల - కర్నూలుజిల్లా. ఆంధ్ర గీర్వాణ భాషలయందు సునిశిత పాండిత్యము.

రచనలు : (1) కల్యాణమంజరి (నాటకము) (2) నాదేశ్వరి (పద్య కావ్యము) (3) జ్యోతిశ్శాస్త్రము మొ.

శేషాచలగుప్త - మణికొండ : జననము : క్రీ. శ. 1875 సం. ర ప్రాంతము. నివాసము : మైలవరము - కృష్ణాజిల్లా. వైశ్యులు. తల్లి : మాణిక్యమ్మ, తండ్రి : బాపయ్య. వృత్తి : వర్తకము. మైలవరం యూనియన్ చైర్‌మన్.

రచనలు : (1) అక్రూరోపాఖ్యానము (2) అనంతపద్మనాభోపాఖ్యానము (3) నృగమహారాజు చరిత్ర (4) భల్లాణరాజు చరిత్ర (5) వామన చరిత్ర మొ.

శేషశర్మ - కుంటిమద్ది : "సాహిత్య శిరోమణి, విద్వాన్" జననం : 16 డిసెంబరు 1916 సం. జన్మభూమి : కుంటిమద్ది. తెలుగు పండితులు. అనంతపురంజిల్లా, పెనుకొండ వాస్తవ్యులు.

రచనలు : (1) సుధాబిందువులు (2) తెలుగుతల్లి (3) అలంకార విచారము (పరిశోధన గ్రంథము) (4) సుమతీశతకము (సంస్కృతీకరణము) (5) బాష్ప బిందువులు మొ.

శేషాచార్యులు - నండూరు : జననం : వికృతి సం. నిజ భాద్రపద శుద్ధ దశమి. నివాసము : కానుమోలు - శ్రీవైష్ణవులు. తల్లి : లక్ష్మమ్మ, తండ్రి : నరసింహాచార్యులు. సంగీత విద్వాంసులు. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు : రుక్మిణీపరిణయము మొదలగునవి.

శేషాద్రి శర్మ - జనమంచి : "కావ్యతీర్థ" జననము : క్రీ. శ. 1882 సం. రము. జన్మస్థానము : కలువాయపురము - నెల్లూరు మండలము. నివాసము : కడప. తండ్రి : సుబ్రహ్మణ్యశర్మ. తల్లి : కామాక్షి. కడప హైస్కూల్‌లో ఆంధ్రపండితులు. జ్యోతిషశాస్త్ర పండితులు. పరమ భాగవతోత్తములు.

రచనలు : (1) బ్రహ్మాండ పురాణము (2) బ్రహ్మపురాణము (3) కామారికాఖండము (4) లలితోపాఖ్యానము (5) హాలాస్య మాహాత్మ్యము (6) సర్వమంగళాపరిణయము (7) శ్రీమద్రామాయణము (8) సంగ్రహరామాయణము (9) సీతా స్వయంవరము (10) పాండవాజ్ఞాతవాసము (11) విచిత్రపాదుకా పట్టాభిషేకము (12) వైవజ్ఞ సార్వభౌమ విజయము (13) శ్రీ రామావతార తత్త్వము (14) శ్రీ కృష్ణావతార తత్త్వము (15) యతిధర్మ ప్రదీపిక (16) కేదారారుణాచల ఖండములు (17) హృదయానందము (18) కవివిలాసము (19) శ్రీ శంకరగురువర చరితము (20) సువ్రత (21) కీరవాణి (22) సతీతిలక (23) మనోరంజని (24) కడపమండలచరిత్ర (25) ఉదయగిరి ముట్టడి మొ.

శోభనాచలము – దామరాజు : జననము : క్రీ. శ. 25 మే 1861 సం. రము. నివాసము : జాలిపూడి – ఏలూరు సమీపము. కృష్ణా గౌతమీ మధ్యప్రదేశము. తల్లి : వెంకమాంబ. తండ్రి : వెంకట్రామయ్య. ఆశ్వేల నియోగి.

రచనలు : (1) సుందరీ విలాసము (ప్రబంధము) (2) బాణేశలింగ శతకము (3) రాజయోగసారము (ప్రతిపద టీకా తాత్పర్య సహితము) మొ.

శోభనాద్రి నరసింహాచార్యులు – ఆరవిల్లి : "ఉభయభాషాప్రవీణ" జననం : క్రీ. శ. 16 ఆగష్టు 1934 సం. జన్మభూమి : పాలకొల్లు–ప. గో. జిల్లా. నివాసము : బళ్లారి – సెయింట్ జాన్ హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు. ఆంధ్రాంగ్ల హిందీ సంస్కృత భాషలయందు సముచితపరిచయము.

రచనలు : (1) పెండ్లికి వాగ్దానం (2) ప్రేమజీవులు (3) కాబూలీ వెలా మొదలగునవి.

శౌనక కృష్ణయార్యుడు : జననము వగైరా వివరములు తెలియవు.
తండ్రి : రామప్పకవి.
రచన : శ్రీ రాజరాజేశ్వరీ శతకము.

శ్రీదేవి - పెమ్మరాజు : జననము : క్రీ. శ. 21 సెప్టెంబరు 1929 సం. రము. నివాసము : సికిందరాబాదు (జీరా). స్వతంత్ర పత్రికా సంపాదకురాలు.
రచనలు : (1) ఉరుములు - మెరుపులు (కథలు) (2) కళాతీత వ్యక్తులు మొ.

శ్రీనాథ వేంకట సోమయాజులు - నోరి : జననము : క్రీ. శ. 13 డిసెంబరు 1922 సం. రం. జన్మభూమి : తోట్ల వల్లూరు. నివాసము: మేడూరు - కృష్ణాజిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితులు.
రచనలు : (1) శుభోదయము (2) తుక్కాంబ (3) మధుమయి (4) రఘునాథ విలాసము (5) పూర్వాంధ్రకవులు మొ.

శ్రీనివాసకవి : జననము : క్రీ.శ. 19 వ శతాబ్దము. ఆంధ్ర గీర్వాణ భాషాకోవిదులు.
రచన : త్రిపురసుందరీ శతకము మొ.

శ్రీనివాసచక్రవర్తి : జననము : క్రీ.శ. 13 మార్చి 1911 సం. రము. జన్మస్థానము : హనుమంతపురము - గన్నవరం తాలూకా - కృష్ణా జిల్లా. కథానికా రచయిత. విమర్శకుడు. ఆంధ్రాంగ్లములు పరిచితభాషలు.
రచనలు : (1) నాట్యశాల (2) నటన (3) అనాథబాలుడు (4) మేకమేడలు (5) నీటికాకి (6) స్వామి - స్నేహితులు. టర్జనీవ్, గోర్కీ, చెకోవ్ రచనలకు అనువాదములు.

శ్రీనివాసమూర్తి - బెళ్లారి : "ఉభయభాషాప్రవీణ మధురకవి" జననము : క్రీ.శ. 4 ఫిబ్రవరి 1910 సం.రము. జన్మభూమి: తలమర్ల - నివాసము : కల్యాణదుర్గము - అనంతపురం జిల్లా. జిల్లా పరిషత్

హైయ్యర్ సెకండరీస్కూల్ తెలుగుపండితులు. గీతావాణి పత్రికా సంపాదకులు.

రచనలు : (1) తపోవనము (2) అమృతాభిషేకం (3) కావ్యగంగ కొన్ని గద్యపద్యాత్మక వ్యాసములు మొ.

శ్రీనివాసరంగేశ్వర శర్మ - పెళ్లూరు : "అష్టావధాని, శతావధాని" జననము : క్రీ.శ. 1891 సం. రము. నివాసము : బాపట్ల. ఆర్వేల నియోగులు. తండ్రి : శేషయ్య. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు : (1) కుముదవల్లీ విజయము (2) భావన భద్రావతీయము (3) వంగవోలు రాజులచరిత్ర మొ.

శ్రీనివాసరావు - దాకోజు : జననం : క్రీ. శ..18 మే 1930 సం.రం. జన్మభూమి : తుళ్లూరు - గుంటూరుజిల్లా. ఆంధ్రగీర్వాణహిందీ భాషలు - పరిచితములు.

రచనలు : (1) బి. ఏ. అల్లుడు (2) మాయాపిశాచి (3) తుపాకి దెబ్బ (నవలలు).

శ్రీనివాసరావు - నంబూరి : జననము : క్రీ. శ. 1914 సం.రము. నివాసము : ఏలూరు - పశ్చిమగోదావరిజిల్లా. సత్యాగ్రహసమర శూరులు. నటకులు. నర్తకులు.

రచనలు : (1) జయపతాక (2) అలలు (3) కాంగ్రెసు నిర్మాణ సమస్యలు (4) గొట్టిపాటి బ్రహ్మయ్యగారి జీవితము(బుర్రకథ).

శ్రీనివాసరావు - శ్రీరంగం : "శ్రీ. శ్రీ" జననము : క్రీ. శ. 2 జనవరి 1910 సం.రము. ఆధునికాంధ్రకవితలో పేర్కొంచిన మహా కవి. కథలు, గేయాలు, విమర్శలు చేసినవారు.

రచనలు : (1) ప్రభవ (2) వారంవారం (3) ఖడ్గసృష్టి (4) మాఊమ్మోతలు (రేడియోనాటికలు) (5) మహాప్రస్థానం (కవితాసంపుటి) (6) మరోప్రపంచం(7)చరమరాత్రి (8)అమ్మ

శ్రీనివాసరావు - కోలాచలం : జననము : క్రీ. శ. 1854 సం.రము. నిర్యాణము : 1919 సం. రము. జన్మస్థానము : కమలాపురము - హంపీవిరూపాక్షక్షేత్రసమీపము. ప్రఖ్యాత నాటకరచయిత. నటకుడు. న్యాయవాది. జ్యోతిష పండితుడు.

రచనలు : (1) సునందినీ పరిణయము (2) మదాలసాపరిణయము (3) శ్రీరామ జననము (4) పాదుకాపట్టాభిషేకము (5) లంకా దహనము (6)కీచకవధ (7) హరిశ్చంద్ర (8) రుక్మాంగద (9) చంద్రహాస (10) శిలాదిత్య (11) కాళిదాసు (12) ప్రహ్లాద (13) చాందుబీబీ (14) హాస్యమంజూష (15) ద్రౌపదీవస్త్రాపహరణము (16) బభ్రువాహన నాటకము (17) ప్రతాపగర్వ్యము (18) కుశలవ (19) అగస్త్య బాలభారత శతకము (20) విజయనగర పతనము మొ.

శ్రీనివాస శిరోమణి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసము : మద్రాసు. ప్రసిద్ధ కథానికారచయిత. ఆంధ్రగీర్వాణ పండితులు. రచన : ఆంధ్రీకృత రామాయణము మొ.

శ్రీనివాస సోదరులు : "శతావధానులు" జంటకవులు. 1. పార్థసారథి, యన్. సి. యస్. జననము : క్రీ. శ. 24 డిసెంబరు 1914 సం. 2. వేంకటాచార్యులు, యన్. సి. యస్. జననము : 23 అక్టోబరు 1916 సం. ఆంధ్రాంగ్ల గీర్వాణ పండితులు. సుప్రసిద్ధకవులు. పరమసాత్వికమూర్తులు.

రచనలు : (1) విచిత్రరాఘవము (నాటకము) (2) పీరుగల్లుకోట (పద్యము) (3) శబరి (పద్యము) (4) ఆంధ్రరాష్ట్రము (పద్యము) (5) ఉపహారము (పద్యము) (6) భామినీవిలాసము (పద్యము) (7) భర్తృహరి నిర్వేదము (అముద్రితనాటకము) (8) శబ్దసిద్ధి (సంస్కృత వ్యాకరణము).

పార్థసారథిగారు విడిగా (1) దాదాభాయి నౌరోజి (2) బాలగంగాధర తిలక్ (3) మహాత్మాగాంధి (4) లాల్ బహా

దూర్ శాస్త్రి (5) మౌలానా అబుల్‌కలాం ఆజాద్ (6) కొలంబస్ అను జీవితచరిత్రలను రచించిరి.

వేంకటాచార్యులుగారు విడిగా (1) సంస్కృత వ్యాకరణ వాఙ్మయము (2) సారస్వత వ్యాకరణము (తెలుఁగు వృత్తి) (3) కాతన్త్ర వ్యాకరణము (తెలుఁగువృత్తి) రచించిరి.

శ్రీనివాసాచార్యులు - బొమ్మకంటి : జననం : క్రీ. శ. 20 జూలై 1920 సం. జన్మభూమి : ద్వారకాతిరుమల - ప. గో. జిల్లా. నివాసము : మద్రాసు. తెలుఁగు విజ్ఞాన సర్వస్వ స హా య సంగ్రాహకులు. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణములు.

రచనలు : (2) పిల్లల బొమ్మలరామాయణము (2) మనిషి-దేవుఁడు (3) రత్నావళి (అనువాదము) (4) ఎమర్సన్ వ్యాసావళి (ఆంధ్రీకరణము).

శ్రీనివాసులు - పంచాగ్నుల : జననం : క్రీ.శ. 27 జూన్ 1901 సం. జన్మభూమి : కొత్తచెరువు - అనంతపురంజిల్లా.

రచనలు : (1) లోకబాంధవా (2) వేంకటేశ్వరా (3) ఆత్మ జ్ఞానము (4) ఆదర్శ బాపూజీ మొ.

శ్రీపతిశాస్త్రి - కొంతి : "సత్య-విహంస" జననము : క్రీ. శ. 5 మే 1900 సం. నివాసము : కొమరగిరి-పిఠాపురంతాలూకా, తూ.గో. జిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు.

రచనలు : (1) శ్రీపదములు (2) నెచ్చెలి (3) మార్క-ండేయ విజయము (4) శ్రీభగవద్గీత మొ.

శ్రీరామ అప్పారావు - పోణంగి : జననం : క్రీ. శ. 21 జూలై 1923 సం. జన్మభూమి : బందపురం-ప. గో. జిల్లా. నివాసము : హైదరాబాదు. పాఠ్యపుస్తక ప్రత్యేక నిర్ణయాధికారి. ఆంధ్ర గీర్వాణ భాషాపరిచితులు.

రచనలు : (1) తాజ్‌మహల్ (నాటిక) (2) విశ్వభారతి (నవల) (3) వేణువు (వచనము) (4) నాట్యశాస్త్రము (5) సభారంజని మొ.

శ్రీరామకవి - దాసు (బి. ఏ., బి. యల్.) : జననము : క్రీ.శ. 1864 సం.రము. మరణము : 1909 సం.రము జన్మభూమి : కూరాడ - కృష్ణాజిల్లా. తల్లి : కామాంబ. తండ్రి : కన్నయ్య మంత్రి. ఆర్వేల నియోగిబ్రాహ్మణుడు. కల్పవల్లి పత్రికాస్థాపకులు.

రచనలు : (1) ఆచారనిరూక్తి (2) అభినయదర్పణము (3) ఆంధ్ర పీఠి (4) అభినవగద్య ప్రబంధము (5) అభిజ్ఞాన శాకుంతలము (6) ఉత్తరరామ చరితము (7) ఆంధ్రదేవీ భాగవతము (8) కురంగగౌరీ శంకరము (9) జానకీపరిణయ నాటకము (10) తర్క-కౌముది (11) తెలుఁగునాడు (12) భృంగరాజ మహిమ (13) మనోలక్ష్మీవిలాసనాటకము (14) మాళవికాగ్నిమిత్రము (15) మహావీర చరితము (16) ముద్రారాక్షసము (17) మంజరీ మధుకరీయము (18) దురాశాపిశాచ మంజరి (19) సంగీతరస తరంగిణి (20) రత్నావళి (21) సూర్యశతకము (22) సాత్రాజితీ విలాసము (23) వైశ్యధర్మ ప్రదీపిక (24) లక్షణావిలాసము (25) స్వరజతులు మొ.

శ్రీరామకృష్ణ : "నటరాజ" జననం : క్రీ. శ. 1910 సం. ర ప్రాంతము. భరతనాట్యాచార్యులు - నివాసము : హైద్రాబాదు.

రచనలు : (1) నర్తనబాల (2) నృత్యరేఖ (3) నృత్యాంజలి మొ.

శ్రీరామమూర్తి - కొర్లపాటి (యమ్. ఏ.) : జననము : క్రీ. శ. 17 అక్టోబరు 1927 సం.రం. జన్మస్థానము : కొర్లపాటివారిపాలెం - తూర్పుగోదావరిజిల్లా. నివాసము : విశాఖపట్టణము. ఆంధ్ర విశ్వ విద్యాలయమున ఆంధ్రశాఖాధ్యాపకులు.

రచనలు : (1) చిత్రశాల (2) గుడిగోపురము (కథలసంపుటి) (3) వీణ (4) కావ్యసంపుటి (5) సమత (నాటకము) (6) నటన (నాటకము) (7) తెనుఁగువచనము (వ్యాససంపుటి) మొ.

శ్రీ రామమూర్తి - గురజాడ : జననము : క్రీ. శ. 1851 సం. రము. నిర్యాణం : 1899 సం.రము. తండ్రి : దుర్గాప్రసాదరావు. నియోగి బ్రాహ్మణులు. నివాసము : కాకినాడ - విజయనగరము. రాజ యోగి పత్రికా సంపాదకులు.

రచనలు : (1) చిత్రరత్నాకరము (2) కలభాషిణి (3) కళాపూర్ణో దయము (4) తెనాలి రామకృష్ణుని కథలు (5) అప్పయ దీక్షితచరిత్ర (6) తిమ్మరుసు చరిత్ర (7) ఆంధ్రకవి జీవిత ములు మొ.

శ్రీ రామమూర్తి - ధూళిపాళ : జననము : క్రీ. శ. 1915 సం. రము. నివాసము : కరీంనగర్. కళాశాలాంధ్రోపన్యాసకులు. సుప్రసిద్ధ రచయితలు. పండితులు. విమర్శకులు.

రచనలు : (1)మల్లికార్జున శతకము (2)భువన విజయము(3)సౌందర నందము (4) గృహరాజు మేడ.

శ్రీ రామమూర్తి - పినిశెట్టి : జననము : 1921 సం. రము. నివాసము: మదరాసు. కథానికలు, నవలలు, నాటికలు వ్రాయుదురు.

రచనలు : (1) దత్తత (2) కులంలేని పిల్ల (3) పల్లెపడుచు (4) అన్నాచెల్లెలు (5) పంజరంలో పక్షులు (6) ఆడది.

శ్రీ రామమూర్తి - ప్రఖ్య : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము.

రచనలు : (1) మనిషిలో మనిషి (2) ఫణి (3) ముళ్లగులాబి (4) కాళరాత్రి (5) దయ్యం (6) సుడిగుండం మొ.

శ్రీ రామమూర్తి - మద్దూరి : జననము : క్రీ. శ. 1900 సం. రము. ప్రాంతము. నివాసము : కాకినాడ - తూ.గో.జిల్లా. ఆంధ్రాంగ్ల గీర్వాణములు సుపరిచితములు.

రచనలు : (1) నీవేనా (2) రక్తవాహిని (3) ఇంద్రజాలము (4) బమ్మెరపోతన (5) గులేబకావళి కథలు (6) పదునాఱురాజుల కథలు (7) మహాపతివ్రతల కథలు (8) భోజకాళిదాసు కథలు (9) కాశీరామేశ్వర మజిలీకథలు (10) దశావతారములు (11) సంగీత జయంత జయపాల (12) రామదాసు (13) కాలామృతము (14) ముహూర్త దర్పణము (15) జ్యోతిషఫల ప్రదర్శిని (16) అదృష్టదీపిక (17) గోపాలరత్నాకరము మొ. నాటకములు, నవలలు, కథలు, టీకాగ్రంథములు గలవు.

శ్రీరామశర్మ – బొగ్గవరపు : జననం : విరోధికృతనామ సం.ర చైత్ర బ. 30. నివాసం : చిఱాపురం అగ్రహారం – వినుకొండ తాలూకా, గుంటూరుజిల్లా. ఆశ్వలాయనసోగసులు. తల్లి : సీతమ్మ. తండ్రి : సుబ్బరాయకవి.

రచన : రామవిభుశతకము మొ.

శ్రీరామశాస్త్రి – మొక్కపాటి : జననము : క్రీ. శ. 23 ఏప్రిల్ 1915 సం.రము. జన్మభూమి : తీగలవంచనరసాపురం : నివాసము : ద్వారకాతిరుమల–ప. గో. జిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణములు.

రచనలు : (1) కృష్ణానదీదండకము (2) శ్రీ ద్వారకాతిరుమల క్షేత్రమాహాత్మ్యము (4) సుమాంజలి (గాంధిశతకం) పై గ్రంథములు మహమ్మద్ హుస్సేన్ కవితోఁ గలసి వ్రాసినవి.

శ్రీరామశాస్త్రి – వేమూరి : "అష్టావధాని" జననం : 15 సెప్టెంబరు 1870 సం. ర ప్రాంతము. నివాసము : జువ్విగుంట – కందుకూరు తాలూకా, నెల్లూరుజిల్లా. వెలనాటి వైదికబ్రాహ్మణుఁడు. తల్లి : కోటమ్మ. తండ్రి : రామజోగిసోమయాజులు. విద్వత్కవి. ఆంధ్రము, గీర్వాణము, ఆంగ్లము, కన్నడము, మహారాష్ట్రము, కేరళము, పాళీ, ప్రాకృతము మొదలగు 14 భాషలయందు పాండిత్యము గడించినవారు.

రచనలు : (1) ఆంధ్రసంగీతరత్నాకరము (2) దేశభాషాకదంబము (3) అవధానవిధానము (4) నూతనోద్యానము మొ.

శ్రీ రామారావు - గోపేటి : జననం : క్రీ. శ. 7 మార్చి 1933 సం.ము. జన్మభూమి : పాలకొల్లు - ప. గో. జిల్లా. నివాసము : మద్రాసు. మధురవాణీ పత్రికాసంపాదకులు.

రచనలు : (1) శ్రీమతి (కథలు) (2) అరుంధతి (3) అనూరాధ ఆత్మకథ (4) భారతి (పిల్లలపాటలు) (5) బాలకథలు మొ.

శ్రీరామారావు - శంకర : జననం : క్రీ.శ. 19 జూన్ 1908 సం.రము. జన్మభూమి : ఏలూరు - పశ్చిమగోదావరిజిల్లా. ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణభాషలు పరిచితములు. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : సుబ్బారావు. ఆర్యేలనియోగులు.

రచనలు : (1) గీతాహృదయం (2) కృతులు, గేయములు (3) కళాయోగి (నాటిక) (4) పూలమాల (5) కుటుంబ సమస్య (6) కబీరు సూక్తిముక్తావళి (అనువాదము).

శ్రీరామారావు నాయుడు - కోకా : జననము : ఆంగీరస సం. ర చైత్ర శు. నవమి. జన్మభూమి : మచిలీపట్టణము. ఆదివెలమలు. తల్లి : తాయారమ్మ. తండ్రి : పండితాళ్వారు రాయుడు.

రచనలు : (1) హరిశ్చంద్ర (2) కీచకవధ (3) దశరథ నిర్యాణము (4) ఆదిమచక్రవర్తి (హరిశ్చంద్ర కథ) (5) మనుచరిత్ర కథా సంగ్రహము (6) ఆంధ్రకవి కుసుమమాలిక (7) ఆనంద సాగరము (8) విద్వద్దర్పణము (9) రామాయణ సారము మొ.

శ్రీ రాములు - మతి : క్రీ. శ. 15 సెప్టెంబరు 1935 సం. రము. జన్మభూమి : పంగులూరు - గుంటూరుజిల్లా.

రచన : మూడు కత్తిపోట్లు (అపరాధ పరిశోధక నవల).

శ్రీరాములరెడ్డి – పూతలపట్టు : జననం : క్రీ. శ. 15 ఏప్రిల్ 1893 సం. రము. జన్మభూమి : పూతలపట్టు. ఆంధ్రము, తమిళము, సంస్కృతము – పరిచితభాషలు.

రచనలు : (1) తెలుఁగు సందేశము (2) నీటిగుచ్చము (3) కంబ రామాయణము (4) అందియకత (5) కుమారసంభవము (6) ప్రశ్నోత్తర రత్నావళి (7) త్రివర్గము (8) శీలప్రాధికారం (9) అభయరాగము (10) సౌభ్రాతరాఘవము. మొ.

శ్రీ శ్రీ : చూడు – శ్రీనివాసరావు – శ్రీరంగం.

శ్రీహరిశాస్త్రి – బాచిమంచి : జననము : క్రీ. శ. 6 అక్టోబరు 1923 సం. రము. జన్మభూమి : కోడేరు – బాచిమంచివారి అగ్రహారం, కృష్ణాజిల్లా. ఆంధ్రము, సంస్కృతము, హిందీ – సుపరిచితభాషలు.

రచనలు : (1) మధురశ్రీ (2) శ్రీ రామామృతము మొ.

షణ్ముఖరావు – శివటూరి : జననము : క్రీ. శ. 30 జూన్ 1903 సం. రము. జన్మభూమి : తెనాలి – గుంటూరు జిల్లా.

రచనలు : (1) జాతకఫలమంజరి (2) హస్తరేఖా శాస్త్రం (సాముద్రికము) మొ.

షేక్ అలీ మహమ్మద్ : జననం : క్రీ. శ. 2, డిసెంబరు 1934 సం. రము. జన్మభూమి : కావూరు. నివాసము : బాపూపాడు – గుంటూరు జిల్లా.

రచన : మానసప్రబోధము మొ.

షేక్ మహమ్మద్ – హుస్సేన్ : జననం : క్రీ. శ. 8 ఆగష్టు 1919 సం. రం. జన్మభూమి : దొరసానిపాడు – ప. గో. జిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రాంగ్లములు, హిందీ మొ.

రచనలు : (1) భక్తకల్పద్రుమము (శతకము) (2) సుమాంజలి మొ.

సంజీవరాయశాస్త్రికవి - ఎనమచింతల : జననం : క్రీ. శ. 19 వ శతాబ్దము. ఆంధ్రగీర్వాణభాషాకోవిదులు.

రచన : దశకుమార చరిత్రము మొ.

సత్యం - మిరియప్పల్లి : జననం : క్రీ. శ. 1 జూలై 1914 సం. జన్మభూమి : పోలాకి - శ్రీకాకుళంజిల్లా. పరిమత్తు హైస్కూలు నందు ప్రధానాంధ్రోపాధ్యాయుడు.

రచనలు : (1) కాపుకుల ప్రబోధము (2) శ్రీ రాఘవతార హారావళి (3) విద్యార్థి హితబోధ మొ.

సత్యకవి - ద్వివేది : జననం : క్రీ. శ. 11 జూలై 1915 సం. రం. జన్మభూమి : కాకినాడ - తూ. గో. జిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : (1) భావలహరి (ఖండకావ్యము) (2) ఆంధ్ర ప్రతిష్ఠ (3) శాంతి సమరము (4) స్వారాజ్య సమరము (5) మహాకవి కాళిదాసు మొ.

సత్యనారాయణ - అద్దేపల్లి : జననం : క్రీ. శ. 6 మార్చి 1900 సం. జన్మభూమి : మండవిల్లి - కృష్ణాజిల్లా. సుపరిచితములు : ఆంధ్ర, గీర్వాణ, కన్నడ, హిందీ భాషలు మొ.

రచనలు : (1) బ్రాహ్మణ వేదోక్త క్రియా విచారవ్యవస్థ (2) పరమేశ్వరీ ప్రభావము (3) భక్తవీర చరిత్ర (4) ప్రపంచ యుద్ధము (5) వేంకటార్యప్రభ మొ.

సత్యనారాయణ - కప్పగంతుల : జననం : క్రీ. శ. 20 జూలై 1916 సం. నివాసము : మద్రాసు (మైలాపూర్). ప్రపంచదర్శిని సంపాదకులు.

రచనలు : (1) మాణిక్యం (2) ఎవరికి వారేనా ? (3) తెల్లవారు జాము పాటలు (4) ఋణవిముక్తి (5) రూజ్వెల్టు (6) మన మతములు - ప్రవక్తలు మొ.

సత్యనారాయణ – తుమురాడ : "భరద్వాజ" జననం : క్రీ. శ. 18 మే 1923 సం. నివాసము : విజయనగరము – విశాఖజిల్లా. విమర్శకులు. పరిచితభాషలు : ఆంధ్రాంగ్ల గీర్వాణములు.

రచనలు : (1) సాహిత్య విప్లవము (2) మన తెలుఁగు మొ.

సత్యనారాయణ – విశ్వనాథ : "కవిసమ్రాట్" జననం : క్రీ. శ. 10 అక్టోబరు 1895 సం. జన్మస్థానము : నందమూరు–కృష్ణాజిల్లా. నివాసము : (మారుతీ నగర్) విజయవాడ. ఆంధ్రాంగ్ల గీర్వాణ భాషలయందు కడుంగడు సమర్థులు. గజారోహణోత్సవము పొందిన ఘనులు. పెక్కు– కళాశాలలయందు ప్రధానోపన్యాసకులు గను, ప్రిన్సిపాల్‌గను పనిచేసినవారు.

రచనలు :—నవలలు : (1) వేయిపడగలు (2) చెలియలికట్ట (3) జేబుదొంగలు (4) మాబాబు (5) ఏకవీర (6) హాహాహూహూ (7) ధర్మచక్రము (8) స్వర్గానికి నిచ్చెనమెట్లు (9) తెరచిరాజు (10) బద్దన్నసేనాని (11) వీలవల్లడు మొ. నాటకములు : (12) నర్తనశాల (13) అనార్కలి (14) వేనరాజు (15) సోప్తిక ప్రళయము (16) త్రిశూలము (17) కళింగరాజ్యము (18) కుమారాభ్యుదయము మొ. పద్యకావ్యములు : (19) ఆంధ్రపౌరుషము (20) ఆంధ్రప్రశస్తి (21) ఝాన్సీరాణి (22) గిరికుమారుని ప్రేమగీతాలు (23) వరలక్ష్మీవ్రతశతి (24) విశ్వేశ్వర శతకము (25) శృంగారవీథి (26) శశిదూతము (27) ఋతుసంహారము (28) శ్రీమద్రామాయణ కల్పవృక్షము మొ. గేయములు : (29) కిన్నెరసాని పాటలు (30) కోకిలమ్మపెండ్లి (31) పాము పాట (32) మా స్వామి మొ. వచనములు : (33) విష్ణుశర్మ (34) ఇంగ్లీషు చదువు (35) నా స్త్రీకథామము (36) గోపాలోదాహరణము మొ. ఇవిగాక పెక్కు– ఖండకావ్యములు, కథలు, వ్యాసములు గలవు.

సత్యనారాయణ - సుంకర : జననం : క్రీ. శ. 1909 సం. రము. నివాసము : ఈడుపుగల్లు - కృష్ణాజిల్లా.

రచనలు : (1) ప్రతిఫలం (2) వీరకుంకుమ (3) కష్టజీవి (4) వీరేశలింగం (5) రైతువిజయం (6) సీతారామరాజు (7) రైతురక్షణయాత్ర (8) స్టాలిన్‌గ్రాడ్ విజయము (9) అపనింద (10) మూభూమి (11) ముందడుగు మొ.

సత్యనారాయణచౌదరి - క్రొత్త : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము. వేదవిద్యావిశారదులు.

రచనలు : (1) వైదిక వాఙ్మయచరిత్ర (2) బృహత్కథ (3) మాయాభిక్షువు (4) స్వారాజ్యకథ (5) కలిపురాణము (6) నైషధము (7) చాణక్యము (8) దివ్యమూర్తులు (9) ప్రతాపసింహము మొ.

సత్యనారాయణమూర్తి - అరిపిరాల : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము. సంగీతకళాకోవిదులు.

రచనలు : (1) గానశాస్త్రము (2) సంగీతకళాప్రదర్శిని (3) సంగీతశబార్థచంద్రిక మొ.

సత్యనారాయణమూర్తి - జొన్నలగడ్డ (యం. ఏ., బి. యల్.) : "సాహిత్యభూషణ, భారతీతీర్థ, విద్యాసాగర, ఆధ్యాత్మికరత్న, యోగవేదాంత" జననం : క్రీ. శ. 1875 సం.ర ప్రాంతము. ఆంధ్రాంగ్ల వంగ పాళీ గీర్వాణ భాషాకోవిదులు. జన్మస్థానము : పేరవరము. గురువు : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. యన్. ఆర్. ఆర్. సి. వి.ఆర్. కళాశాలలో ఆంధ్రశాఖాధ్యక్షులు. మహోపన్యాసకులు.

రచనలు : (1) ఒథెల్లో (2) రాణాప్రతాప్ (3) మీవారుపతనము (4) షాజహాను (5) దుర్గాదాసు (6) నూర్జహాను (7) చంద్రగుప్త (అనువాదనాటకములు. అపరాధపరిశోధకనవలలు :

సత్యనారాయణరాజు-యన్ : జననము : క్రీ. శ. 30 సెప్టెంబరు 1900 సం. రము. నివాసము : అంబాజీపేట – తూర్పుగోదావరి జిల్లా.

రచనలు : సత్యనిరతి మొ.

సత్యనారాయణరాజు – పెనుమత్స : "పండిత, కవితావిశారద" జననము : క్రీ. శ. 20 డిసెంబరు 1899 సం.రము. జన్మభూమి : కాకరపర్రు. ఆంధ్ర గీర్వాణ భాషాకోవిదులు.

రచనలు : (1) రామకృష్ణ జీవితము (2) ఆరాధనము (3) జానాంజలి (4) విజయశ్రీ (5) కవిత్రయావేదన (6) చంపక మాలినీ పరిణయము (7) పండిత రాజచాటువులు (8) రసాలము (9) భీమేశ్వరశతకము (10) విక్రమదేవశతకము (11) పతిభక్తి (12) రాజానందము (13) హరికారికావళి (14) కీచకవధ (15) కరుణకము (16) శ్రీమదుత్తరరామాయణము (వచనము) (17) గోరువంక (18) మొగలిరేకు (19) గాంధీశీలము (20) నవకథావళి (21) తపోభూమి (22) మనస్విని (23) తెలుఁగు రాజు (స్వీయచరిత్ర) మొ.

సత్యనారాయణరావు – డొంకుకూరు : జననము : క్రీ.శ. 1905 సం. జన్మభూమి : ఆర్లపాడు – తిరువూరు తాలూకా, కృష్ణాజిల్లా. సుపరిచితభాషలు : తెలుఁగు, హిందీ, ఉర్దూ మొ.

రచనలు : (1) ఛత్రపతి శివాజీ (2) వీరాభిమన్యు (3) అహల్య (పాషాణి) (4) అనార్కలి (5) వసంతసేన (6) ద్రౌపది మొ. నాటకములు.

సత్యనారాయణరావు – యండమూరి : "శ్రీవాత్సవ" జననము : క్రీ. శ. 21 మే 1913 సం. రము. జన్మభూమి : పసలపూడి : రామచంద్రపురం తాలూకా –తూ.గో.జిల్లా. విలాసము:ఆలిండియా రేడియో – విజయవాడ. భాషావిమర్శకులు. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల హిందీ బెంగాలీ తమిళములు.

రచనలు : (1) సైరంధ్రి (నవల) (2) బుద్ధభగవానుడు (జీవిత చరిత్రము) (3) కమలాభాస్కరము (4) జల్తారుజాబిల్లి (5) సాహిత్యచరిత్ర (6) భగవద్గీత (7) నాగరికత (8) సంసార సాగరము (9) గాంధీసూక్తులు (10) రత్నాలనవ్వు మొ.

సత్యనారాయణరావు – అన్నంరాజు : జననం : క్రీ. శ. 1916 సం. రము. నివాసము : గుంటూరు – హిందూ కళాశాలోన్నత పాఠశాలయందు ఉపాధ్యాయులు. రంగస్థలానుభవము కలవారు. ఆంధ్రాంగ్లగీర్వాణభాషాపరిచితులు.

రచనలు : (1) సత్యనారాయణ స్తవము (2) వివాహం (3) కిరణాలు (4) భాషావిపంచి (5) పెక్కు బాలవాఙ్మయరచనలు (6) కన్యాకుమారి (సాంఘికనవల) (7) పూలపాలకి (8) ఆంధ్ర శౌర్యం (9) హైతువిజయం (10) విరాళం (ఈ మూడు నాటకాలు).

సత్యనారాయణవర్మ – కామబుషి : జననం : క్రీ. శ. 6 సెప్టెంబరు 1914 సం. జన్మస్థలం : కాకినాడ – తూర్పుగోదావరిజిల్లా. సుపరిచిత భాషలు : ఆంధ్రగీర్వాణములు. కళలు, చరిత్రలు అభిమాన విషయములు. ఆయుర్వేదవ్యాస రచయితలు.

రచనలు : (1) కుటీరపరిశ్రమలు–విజ్ఞానయాత్ర (భారత ప్రభుత్వ విద్యాశాఖవారి బహుమతివందుకొన్నది) (2) ఆంధ్రదేశ చరిత్ర మొ.

సత్యనారాయణశర్మ – ఈశ్వర : జననం : వ్యయ సం. ఆశ్వయుజ శు. షష్ఠి. జన్మభూమి : చోడవరము. నివాసము : శ్రీకాకుళం. వెలనాటి వైదికబ్రాహ్మణులు. తల్లి : కామేశ్వరమ్మ. తండ్రి : సీతారామయ్య.

రచనలు : (1) సత్యదేవచరిత్రము (2) శ్రీ కూర్మక్షేత్ర మాహాత్మ్యము (3) రఘుదేవరాజీయము (4) జానకీశ్వర

శతకము (5) హర్ష (అరుస)వల్లీ క్షేత్రమాహాత్మ్యము (6) వైద్యపద నిఘంటువు (7) హారీతసంహిత (8) భాస్కర నక్షత్రమాల.

సత్యనారాయణశాస్త్రి – కూచి : జననం : తారణ సం. భాద్రపద బహుళాష్టమి. నివాసము : దంగేరు గ్రామము – రామచంద్రపురం తాలూకా, తూ. గో. జిల్లా. తల్లి : శేషాంబిక. తండ్రి : రామ శాస్త్రి.

రచనలు : (1) వరూధినీ విలాసము (2) యుక్తరాఘవము (నాటకము) (3) పార్వతీ పరిణయము (4) సద్గురు స్తవరాజము (ప్రబంధము).

సత్యనారాయణశాస్త్రి – మూకల : జననం : క్రీ. శ. 12 ఏప్రిల్ 1902 సం. రము. జన్మభూమి : ఆదుర్రు – తూ.గో. జిల్లా. నివాసము : హైద్రాబాదు (నాంపల్లి). సుపరిచితభాషలు : ఆంధ్రగీర్వాణములు హిందీ మహారాష్ట్రములు.

రచనలు : (1) ఓంకార శతకము (2) రెండు ఏకాంకికలు (3) వేద సూక్తులు (4) నాటికలపేటిక (5) బేసిక్ ప్రార్థనలు మొ.

సత్యనారాయణశాస్త్రి – మధునాపంతుల : జననం : క్రీ. శ. 5 మార్చి 1920 సం. జన్మభూమి : పల్లెపాలెం. నివాసం : రాజమండ్రి. వీరేశలింగం హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు. ఆంధ్ర గీర్వాణ విద్వాంసులు.

రచనలు : (1) ఆంధ్రరచయితలు (2) ఆంధ్ర పురాణము (3) రత్నావళి (అనువాదం) (4) స్వప్నానసూయ (5) రత్న పాంచాలిక (6) స్వప్నవాసవదత్త (7) షడ్దర్శన సంగ్రహము మొ.

సత్యనారాయణశాస్త్రి – మానికొండ : జననము : 7 జూలై 1895 సం. రము. జన్మభూమి : ఉరుటూరు – కృష్ణాజిల్లా. ఆంధ్రాంగ్లములు పరిచితములు.

రచనలు : (1) వేదకాల నిర్ణయము (2) వైదికనిలయము (3) మానికొండ రామాయణము (4) యతిప్రాసలులేని పద్యములు (5) బ్రిటిష్ మహాయుగము.

సత్యనారాయణశాస్త్రి – వేదుల : "గౌతమీకోకిల – మధురకవి" జననము : క్రీ. శ. 22 మార్చి 1900 సం. రము. జన్మభూమి : భద్రాచలము. తల్లి : గురవమ్మ. తండ్రి : కృష్ణయ్య. ద్రావిడ బ్రాహ్మణులు. పెక్కు–పాఠశాలలలో ఆంధ్రోపాధ్యాయులు. శతావధానులు. ఉభయభాషాకోవిదులు.

రచనలు : (1) దీపావళి (2) మాతల్లి (3) ముక్తావళి (4) విముక్తి (5) ఆరాధన (6) ధర్మపాలుడు (7) అపరాధిని (8) రంగ మహల్ (9) రాణా ప్రతాప్ వగైరా నాటకములు, నవలలు, వ్యాసములు వ్రాసిరి.

సత్యనారాయణ సిద్ధాంతి–వానపల్లి : జననము : క్రీ. శ. 1900 సం. రప్రాంతము.

రచనలు : (1) శల్యవాస్తు (2) వాస్తు రత్నాకరము (3) మయవాస్తు మొ.

సత్యనారాయణాచారి : జననము : 3 మార్చి 1911 సం. రము. జన్మభూమి : పోలవరము – పశ్చిమగోదావరిజిల్లా. ఆంధ్రాంగ్ల భాషాపరిచితులు.

రచనలు : (1) సాయిబాబా శతకము (2) విముక్తి (నాటకము) మొ.

సత్యనారాయణాచార్య – ఉత్పల : జననము : క్రీ. శ. 1928 సం. రము. జన్మభూమి : యాజలి. నివాసము : సీతాపురమడి. ఆంధ్ర గీర్వాణ హిందీ వంగ భాషలు అభ్యస్తములు.

రచనలు : (1) ఉత్పలిని (2) తపతి (3) గంగావతరణం (4) విషబిందు (5) శరణాగతి (6) గాంధారి (7) కుచుని వీడ్కోల (8) శమంతకమణి (9) క్షీరసాగర మథనము మొ. గలవు.

సత్యవతీదేవి – సీమకుర్తి : జననము : క్రీ. శ. 1895 సం. రము. తండ్రి : ఆత్మూరి రామమోహనరావు. తల్లి : అన్నపూర్ణమ్మ. భర్త : సీమకుర్తి బసవయ్య.

రచనలు : (1) భక్తిరసామృతము (2) చందమామ (3) వేణు గోపాలుడు (4) భగవన్నుతి మొ.

సన్యాసికవి-అమలాపురపు : జననము : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతము. అస్తమయం : 1860 సం. రము. నివాసము : పాలతేరు – జొబ్బిలి తాలూకా, శ్రీకాకుళం జిల్లా. గురువు : కట్టమూరి కామేశ్వరకవి.

రచనలు : (1) శివశతకము (2) పంచముఖేశ శతకము (3) పంచముఖేశ్వరప్రభు శతకము (4) శ్రీముఖలింగ శతకము (5) పంచముఖేశ లింగ ద్వాత్రింశతి (6) విశ్వనాథ శతకము.

సన్యాసిరాజు – దేవగుప్త : జననము : రాక్షసనామ సం. ర శ్రావణ బహుళాష్టమి. నివాసము : కశింకోట. తండ్రి : సుందర రామ మంత్రి.

రచనలు : (1) మాతృదేవతాస్మృతి (2) ఆంధ్ర భగవద్గీత (3) హరిభక్తి సుధారసము (4) భక్తవత్సల సతీమణి శతకము.

సరస్వతీదేవి – ఇల్లిందల : జననము : క్రీ. శ. 27 జూలై 1915 సం. రము. జన్మభూమి : హైదరాబాదు (అంబరుపేట).

రచనలు : (1) పండుగబహుమానము (2) జాతిరత్నాలు (3) బాల వీరులు (4) గాంధీజీ జీవితము (ఆంగ్లమునుండి అనువాదము) (5) ముత్యాల మనసు (6) అక్కరకు వచ్చిన చుట్టము మొ.

సరస్వతీదేవి-చేబ్రోలు : "కవికలహంసి" నివాసము : నూజీవీడు. తండ్రి : రాజగోపాలనాయుడు. భర్త : రాజగోపాలనాయుడు. ఆంధ్రాంగ్ల గీర్వాణభాషలయందు ప్రజ్ఞావతి.

రచనలు : (1) సరస్వతీరామాయణము (2) సరస్వతీశతకము (3) సత్యనారాయణ వ్రతకల్పము (4) ఆత్మోపదేశము (5) పతివ్రతా శతకము.

సర్వేశ్వరశాస్త్రి – పొరనంది : జననము : క్రీ. శ. 1820 సం. రప్రాంతము. వైదికబ్రాహ్మణుడు. నివాసము : బ్రహ్మపురము–గంజాముజిల్లా.

రచన : బ్రహ్మపురి వేంకటేశ్వరశతకము.

సహజానందం – వేలూరి : "సహజ" జననము : క్రీ. శ. 7 వ తేదీ అక్టోబరు మాసము 1920 సం. రము. జన్మభూమి : చిరివాడ – కృష్ణాజిల్లా. నివాసము : హైద్రాబాదు. ఆంధ్రాంగ్లభాషలు వీరి సుపరిచితభాషలు. వీరు పెక్కు–అనువాదములు చేసిరి. "సహజ" అనువది వీరి బిరుదనామము.

రచనలు (1) శ్రీమద్భగవద్గీత (2) విద్య – జీవితార్థము మొ.

సాంబమూర్తి – వి : జననము : క్రీ. శ. 1932 సం.రము. ఆంధ్రము, ఆంగ్లముల యందు వీరికి కొద్దిపాటి పరిచయము గలదు.

రచనలు : (1) పెక్కు–నాటకములు (2) అక్రందన (పద్యము) మొ. గలవు.

సదానంద – వేలూరి : జననము : క్రీ. శ. 30 సెప్టెంబరు 1918 సం. నివాసము : మద్రాసు (మౌంటురోడ్డు) – భాషాశాస్త్రమువై వ్యాసములు వ్రాయుదురు. ప్రకాశకులు.

రచనలు : (1) స్వరాజ్యసభ (2) కాంగ్రెసు వాచకము మొ.

సర్వశాస్త్రి – శిష్టు : "అవధానకవి" జననము : క్రీ. శ. 1830 సం. రము. వైదికబ్రాహ్మణులు. తండ్రి : కృష్ణమూర్తి, తాత : సర్వ

శాస్త్రి. సమకాలికులు : మాడభూమి నృసింహాచార్యుడు, ఓగిరాల జగన్నాథకవి మొ.

రచనలు: (1) అమరుక శతకము (సంస్కృతమునకు సరియగు ఆంధ్రీకరణము) (2) లలితాంబాస్తోత్రము (3) జ్ఞాన ప్రసూనాంబికా స్తోత్రము (4) అచ్చిగాని తారావళి మొ.

సర్వరాయకవి – శృంగారకవి : జననము : క్రీ. శ. 1864 సం. అస్త మయం : 1939 సం. జన్మభూమి : ఇంజరగ్రామము – గోదావరి జిల్లా. తల్లి : రామమ్మ. తండ్రి : మల్లపరాజు. ఆర్వేలనియోగి. విద్వత్కవి.

రచనలు : (1) లక్ష్మణాపరిణయము (2) సుభద్రాపరిణయము (3) కాత్యాయనీ పరిణయము (4) శివానందలహరి (5) మల్లే శ్వర శతకము (6) ముకుంద శతకము (7) శ్రీవేంకటేశ్వర శతకము (8) మానస శతకము (9) ఈశ్వర శతకము (10) మహిమ్న స్తవము (11) స్త్రీనీతి దర్పణము (12) దేవీదండకము (13) ఇందుముఖి వివాహము (14) రామజననము (15) చాటుముక్తావళి (16) బాలదీపిక (17) వివేకదీపిక (18) వినోద వల్లి (19) చంద్రిక (20) నీతికథావళి (21) విదుల (22) సునీతి చంపువు (23) ప్రసంగ రత్నావళి (24) సుమావిజయము (25) కర్ణచరితము (26) ఛందోలక్షణము (27) నాటక లక్షణము (28) శబ్దలక్షణము (29) కావ్యలక్షణము (30) గుణప్రకాశిక (31) దివ్యభాగవతగీత (32) రూపకమాల (33) కళోపనిషత్తు (34) పురాణమంజరి (35) గుసుకుమారచరిత (36) సీమరాణి (37) బాలవాచకము (38) పురాణకథలు (39) ప్రవాసనమాల (40) సూక్తిముక్తావళి (41) షోడశరాజచరిత్ర (42) సుగుణప్రకాశిక (43) దైవస్తుతి (44) ఆంధ్రజ్యోత్స్న (45) నవతారచరిత్ర (46) స్తుతికదంబము (47) గీతతారావళి మొదలగునవి.

సాంబశివరావు – కాళ్లకూరి : జననము : క్రీ. శ. 1870 సం.ర ప్రాంతము. జన్మస్థలము : బొండాడ – భీమవరము తాలూకా, ప. గో. జిల్లా. నివాసము : కాకినాడ. తల్లి : పాపమ్మ, తండ్రి : భోగరాజు.

రచనలు : (1) కన్యకాంబా విలాసము (2) ఆంధ్రవచన రచనా పద్ధతి (3) రంగరాయ కదనసమవాకారము (4) అప్పరాయ విజయము మొ.

సాంబశివ రఘురామస్వామి – కన్నేపల్లి : "ఆ శు క వి" జననం : విరోధి సం. ఫాల్గుణ బ. చతుర్దశి. నివాసము : ప్రియాగ్రహారము–గంజాంజిల్లా. వెలనాటిబ్రాహ్మణులు. తల్లి : కామేశ్వరమ్మ. తండ్రి : లక్ష్మీనరసయ్య. ఆంధ్రనిఘంటువు పండితులు.

రచనలు : (1) పద్మినీప్రభాకరము (2) స్త్రీ సాహసము (3) విఘ్నేశ్వర జననము మొ.

సాంబశివ కవి – నుచురుపాటి : క్రీ. శ. 19 వ శతాబ్దారంభమున నున్నవాడు. తండ్రి : వేంకనార్యుడు. వైదికబ్రాహ్మణుడు.

రచనలు : (1) బిల్వనీయము (ఆంధ్రీకరణము) (2) చంద్రానన దండకము (తొండమాన్ వంశప్రతాపమాలిక).

సాంబశివరావు . పోతుకూచి : జననం : క్రీ. శ. 27 జనవరి 1929 సం. రం. జన్మభూమి : గోదావరిజిల్లా ఆంధ్రాంగ్ల హిందీ భాషలు పరిచితములు. నివాసము : సికింద్రాబాదు.

రచనలు : (1) సాంబశివరావు కథలు (2) ఉదయకిరణాలు (3) ఇదీతంతు (4) అన్వేషణ (5) క్రొత్తవిలువల బ్రతుకు (6) ఏడు రోజుల మజిలీ మొ.

సాంబశివరావు బాబ్జీ – వెలివెల : జననము : క్రీ. శ. 1 ఫిబ్రవరి 1931 సం. రం. జన్మభూమి : నరసాపురం. నివాసము : ఏలూరు–ప. గో. జిల్లా.

రచనలు : (1) గీతాలత (2) పుష్పం (నవల) మొ.

సాంబశివరావు బాజ్జీ - సూరిశెట్టి : జననం : క్రీ. శ. 1 జూలై 1925 సం.రం. జన్మభూమి : అనకాపల్లి. నివాసం : ఏలూరు - ప. గో. జిల్లా. ఆంధ్రాంగ్ల హిందీ తమిళ కర్నాటకభాషలు పరిచితములు.

రచనలు : (1) జైహింద్ (2) రాజహంస (3) హాతింతాయికథలు (4) బెంగుళూరు భయంకరహత్య (5) కాశీనాథ్ (శరత్ నవల) (6) నళిని (7) రష్యాదేశపు జానపద కథలు మొ.

సాంబశివశర్మ-అడవి : జననం : క్రీ.శ. 1864 సం.రము. నివాసము : బొమ్మినంపాడు - కయికలూరు తాలూకా. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు. తల్లి : సీతమ్మ. తండ్రి : పాపయ్య. ఆంధ్ర గీర్వాణపండితులు.

రచనలు : (1) ఆంధ్ర మత్స్యపురాణము (2) శుద్ధాంధ్ర మేఘసందేశము (3) బిల్వనాథీయము (4) సాత్రాజితీ పరిణయము.

సింహాచలము నాయుడు - ఏళ్ళ : జననం : క్రీ. శ. 10 ఫిబ్రవరి 1903 సం. రము. జన్మభూమి : బందలుప్పి.

రచన : శంకర శతకము.

సిద్ధయ్య - చేకూరు : జననము : క్రీ.శ. 19 వ శతాబ్ద మధ్యకాలము. నివాసము : ఎల్లమాంబాపురము.

రచనలు : (1) విష్ణుపురాణము (2) వేణుగోపాల శతకము మొ.

సీతమ్మ - కొటికలపూడి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. గురువు : వీరేశలింగము పంతులుగారు. భర్త : రామారావు. నివాసము : రాజమహేంద్రవరము.

రచనలు : (1) సాధురక్షణ శతకము (2) సతీధర్మములు (3) భక్తిమార్గములు (4) అహల్యాబాయి (5) లేడి జాన్ గ్రే మొ.

సీతమ్మ - చోరగుడి : జననం : క్రీ. శ. 19 వ శతాబ్దము. తండ్రి : దక్షిణాయనమూర్తి - వెలగపూడి. సోదరుడు : సుబ్బారావు. భర్త : వేంకటాద్రి - చోరగుడి.

రచనలు : (1) ప్రభావతీ ప్రద్యుమ్నము (2) మనుచరిత్రము మొ. వచనకావ్యములు.

సీతమ్మ - తెలికిచర్లకందాడై : జననము : క్రీ. శ. 1907 – ప్లవంగ సం.ర ఆశ్వయుజ బ. ౧౮ లు. జన్మభూమి : జగ్గయ్యపేట. శ్రీవైష్ణవులు. జనకులు : నల్లాన్ చక్రవర్తి వేంకట్రామనరసింహాచార్యులుగారు. సోదరులు : శ్రీ శ్రీనివాస సోదరులు – శతావధానులు. భర్త : వెంకటజగన్నాథాచార్యులుగారు. నివాసము : పవరుపేట – ఏలూరు – ప. గోదావరిజిల్లా – భగవత్సేవాపరాయణురాలు. శ్రీ ఆండాళ్ సేవామహిళా సమితి నిర్మాతలు. సుపరిచిత భాషలు : సంస్కృతాంధ్ర హిందీ తమిళములు.

రచనలు : (1) శ్రీ ఆండాళ్ చరిత్ర – బుఱ్ఱకథ (2) తిరుప్పావై కీర్తనలు (తమిళగాథలకు అనువాదము) (3) శ్రీకృష్ణసంకీర్తనావళి (4) శ్రీగోదా సంకీర్తనావళి (5) భగవద్రామానుజ సంకీర్తనావళి (6) శ్రీముదలాళ్వార్ల చరిత్ర (గేయము) (7) శ్రీకృష్ణతులాభారము–హరికథ. నాటికలు : (8) శ్రీ పాదమహిమ (9) శ్రీరామానుజ ఢిల్లీవిజయము (10)భరిణమాన్యము మొ.

సీతారాం – మూరంపూడి : "సీతారాం" జననం : క్రీ. శ. 10 జనవరి 1923 సం. రము. జన్మభూమి : అత్తిలి – పశ్చిమగోదావరిజిల్లా.

రచనలు : (1) ఘంటారావం (2) కౌంట్ ఆఫ్ మాంటిక్రిష్టో.

సీతారామమూర్తిచౌదరి – తుమ్మల : "అభినవతిక్కన" జననం 25 డిసెంబరు 1901 సం. జన్మస్థానం : కావూరు–రేపల్లెతాలూకా, గుంటూరుమండలము. కమ్మకులము. ఉభయభాషాప్రవీణపట్టము నందుకొన్నవారు. బాపట్ల, అవ్వికట్ల ఉన్నతపాఠశాలలలో పండిత పదవి.

రచనలు : (1) రాష్ట్రగానము (2) శబరి (3) పజిగపంట (4) ఆత్మార్పణము (5) ఉదయగానము (6) ధర్మజ్యోతి (7) బాపూజీ ఆత్మకథ (ఆంధ్రీకరణము) (8) పెద్దకాపు (9) మహేంద్ర జననము (10) సర్వోదయగానము (11) అమరజ్యోతి (12) రామశతకము (13) గాంధీతారావళి (14) రామలింగేశ్వర శతకము మొ.

సీతారామయ్య – కేశనపల్లి : "కామధేను" జననం : క్రీ. శ. 24 ఫిబ్రవరి 1916 సం. రము. జన్మభూమి : కులశేఖరనల్లూర్.

రచనలు : (1) కామధేనుగానామృతం (2) కామధేను ఇన్సైవెళ్ళెం (తమిళరచన).

సీతారామయ్య – లింగంగుంట : జననము : 10 ఏప్రిల్ 1910 సం. రము. జన్మభూమి : పోతుకట్ల – గుంటూరుజిల్లా.

రచనలు : (1) పొగాకు సందేశం (2) కాలామృతం (3) గండకి (4) సతీసులోచన.

సీతారామయ్య – వెలువోలు : జననం : క్రీ.శ. 24 డిసెంబరు 1907 సం. జన్మభూమి : అమృతలూరు. ఆంధ్ర గీర్వాణ హిందీ భాషలందు ప్రజ్ఞావంతులు. పండితకుటుంబము.

రచన : ప్రేమ (అనువాదము).

సీతారామశాస్త్రి – బులుసు : "భాషాప్రవీణ" జననము : 1912 సం.ర ప్రాంతము. నివాసం : రాజమండ్రి – తూ. గో. జిల్లా. వీరేశలింగ పాఠశాల ఆంధ్రాధ్యాపకత, ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) కృతజ్ఞత (2) నవీననీతిచంద్రిక (3) సంస్కృతనాటకములు (ఆంధ్రీకరణం).

సీతారామశాస్త్రి – లంక : "ఉభయభాషాప్రవీణ, వేదాంతశిరోమణి, విద్వత్తవిభూషణ, సాహిత్యవిద్యాప్రవీణ" మొ. బిరుదాంకితులు. జననము : 17 ఆగష్టు, 1912 సం.రము.

రచనలు : తెనుఁగులో : (1) హనుమన్నామమాల (2) దూర్వాసో గర్వనిర్వాపణము (3) సుకన్య (4) నీతి సీతారామశతకము (5) బ్రహ్మన్న విజయము (6) బృహత్కథా సంగ్రహము (7) కొండవీటిరెడ్డిరాజులు (8) ఆంధ్రలక్షణచంద్రిక. సంస్కృతములో : (9) త్యాగరాజ చరితామృతము (10) గీర్వాణ వ్యాకరణము (11) శ్రీ సీతారామాయణము (వ్యాఖ్యానము) (12) హనుమత్పూజావిధానము (14) పాండురంగసుప్రభాతము (15) హరిహర తారతమ్యము మొ.

సీతారామశాస్త్రి – చదలవాడ : క్రీ. శ. 19 వ శతాబ్దారంభము. వైదికబ్రాహ్మణుఁడు.

రచనలు : (1) 6 సంస్కృతనాటకములకు వచనరూపమైన ఆంధ్రీకరణము (2) ప్రాచీనకథలు.

సీతాంబ – చిలకపాటి : "కవిరాణి" జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. జన్మభూమి : కల్కి–వాయి – నెల్లూరుజిల్లా. నివాసం : ఆదూరుపల్లె – రావూరు తాలూకా. భర్త : వేంకట నరసింహాచార్యులు.

రచనలు : (1) పద్మినీపరిణయము (2) క్షీరసాగరమథనము (నాటకము) (3) దిలీప (ఏకాంకిక) (4) అరవింద (నవల) (5) శూర్పణఖ (ఏకాంకిక) (6) పద్యరత్నావళి మొ.

సీతాదేవి : వాసిరెడ్డి : జననము : క్రీ. శ. 15 డిసెంబరు 1931 సం. నివాసం : హైద్రాబాదు– హిమ్మాత్ నగర్. ప్రసిద్ధకథానికారచయిత్రి.

రచనలు : (1) ప్రేమచంద్ జీవితచరిత్రము (2) కావ్యకల్పలతా (అనువాదం) (3) అడవిమల్లె మొ.

సీతారామకవి – భమిడిపల్లి (బి. ఏ.) :"అవధానకవి" జననం : క్రీ. శ. 10 ఏప్రిల్ 1882. జన్మభూమి : ఆత్రేయపురం. తూ. గో. జిల్లా. కాసలనాటి బ్రాహ్మణులు. తల్లి : కనకమ్మ. తండ్రి : సుబ్బా రాయుడు. ఆంధ్రాంగ్లగీర్వాణ పండితులు.

రచనలు : (1) అష్టకములు (సంస్కృ) (2) వేంకటరమణ శతకము (3) ఆంధ్రభూసురసందేశము (4) పంచకాఖ్యానము (5) ఆంధ్రయశోల్లాసము (6) త్రాయియుద్ధము మొ.

సీతారామదీక్షితులు – గుంటూరు : "కావ్యకళాకోవిద" జననము : క్రీ.శ. 1889 సం.రము. వెలనాటివైదికులు. ముత్తాత : సుబ్రహ్మణ్య పండితుడు. తాత : సీతారామదీక్షితులు. తండ్రి : లక్ష్మణశాస్త్రి. తల్లి : వెంకసోదెమ్మ. గురువు : మానేపల్లి రామచంద్రకవి.

రచన : శ్రీమద్వానర పురాణము (స్వర్ణఖండము).

సీతారామమ్మ – సామవేదం : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఖండకావ్యరచనా చతుర.

రచనలు : (1) భిక్షువు (2) జానకీనిర్వేదము (ఖండకావ్యములు).

సీతారామశర్మ – గంగాపురం : జననము : క్రీ. శ. 1936 సం.రము. నివాసము : సనత్నగర్ – హైద్రాబాదు. పత్రికలలో గద్య పద్యాత్మక వ్యాసములు, కథలు ప్రచురించెడివారు.

రచనలు : (1) తుపాను (2) సంసారం – సుఖం (నవలలు) మొ.

సీతారామస్వామి – దిగుమర్తి (యమ్. ఏ.) : జననము : క్రీ. శ. 13 మే 1915 సం. రము. జన్మభూమి : బొబ్బిలి – విశాఖజిల్లా. నివాసము : భీమవరము – శ్రీరామపురము–పశ్చిమగోదావరిజిల్లా. భీమవరము కళాశాలలో ప్రధానాంధ్రాధ్యాపకులు. ఆంధ్రాంగ్ల గీర్వాణములు వీరి సుపరిచితములు.

రచనలు : (1) సప్తశతి సారము (2) ఋక్కుసంహారము (ఈరెండును సంస్కృతమునకు ఆంధ్రీకరణములు) (3) భావదీపిక (4)

తాంబూలద్వయము (5) తెలుఁగు నీడలు (6) హేమంత (7) సుహృల్లేఖ (8) స్నేహమోగి (9) నాదాశంసి (10) ఆమని చినుకులు (11) హేమంతకావ్యము మొ.

సీతారామాచార్యులు – కోగంటి : జననం : క్రీ. శ. 11 డిసెంబరు 1927 సం. రము. జన్మభూమి : ముక్తేపల్లి అగ్రహారం. నివాసము : రేపల్లె – గుంటూరు జిల్లా. ఆంధ్రగీర్వాణములు పరిచితభాషలు.

రచనలు : (1) ఉషోరేఖలు (2) విచిత్రగాథలు (3) భీముఁడు (4) కవితోద్యానము (5) కావ్యవీథి (6) రామానందలహరి (7) ఋతుసంహారం చూడు సంస్కృతకవులు.

సీతారామాచార్యులు - బహుజనపల్లి : జననము : క్రీ. శ. 1827 సం. నిర్యాణము: 1891 సం. రము. జన్మభూమి : నాగపట్టణము. నివాసము : చెన్నపట్టణము. ద్రావిడ వైష్ణవులు. రాజధానీకళాశాలలో ప్రధానాంధ్ర పండితులు.

రచనలు : (1) సౌందర్యరాజస్వామి శతకము (2) వైకృతదీపిక (3) (సంస్కృ తాంధ్ర ద్రవిడ హూణ భాషా సహితమైన) పదార్థనామకోశము (4) బాలచంద్రోదయము (5) లఘు కౌముది (6) నీతిమాల (7) సతీధర్మసంగ్రహము (8) ప్రసన్న పారిజాతము (9) ఆంధ్రశబ్దమంజరి (10) ఉపాధ్యాయబోధిని (11) వినాయక శతకము (12) త్రిలింగలక్షణ శేషము (13) శబ్దరత్నాకరము మొ.

సుందరరామయ్య – క్రొత్తపల్లి : "శ్లేషకవి" జననము : యువ సం.రం. జన్మభూమి : చెందుర్తి – పిఠాపురప్రాంతము. తెలుగాణి వైదికులు. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : రామన్న. నివాసము : ఏలూరు.

రచనలు : (1) వసుస్వారోచిషోపాఖ్యానము (2) మాళవికాగ్ని మిత్రము (3) రామదాసు (4) ప్రహ్లాద (5) కుచేల (నాటకములు) (6) రామలక్ష్మణ దేశయాత్ర (7) రసమంజూష (8) హాస్యలాఘవము (9) దంతశోధని (10) వ్రణచికిత్స (11) క్రొత్త

కోడలు (12) మేనఱికము (13) నిజమైన మహాత్మురడి (14) తిక్క శంకరయ్య (15) చాణక్యనీతి (16) హిత్రోపదేశము (17) నీతిప్రకాశిక (18) నిర్భాగ్య చరిత్రము (19) దైవశతకము (20) మడ్భాషానిఘంటువు (21) స్త్రీ వర్ణన మొ.

సుందరరామశర్మ - కోట : జననం : క్రీ. శ. 3 ఆగష్టు 1916 సం. జన్మభూమి : ఏలూరు - ప. గో. జిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రము, సంస్కృతము, హిందీ మొ.

రచనలు : (1) శ్రీ హర్షరాజశ్రీ (2) ప్రద్యుమ్నాభ్యుదయము (3) ఆదర్శజీవనియా ? (హిందీలో) మొ.

సుదర్శనం - ఆర్. యస్. (యమ్. ఏ.) "సుదర్శన" : జననం : క్రీ. శ. 13 డిసెంబరు 1927 సం. జన్మభూమి : మదనపల్లి - చిత్తూరు జిల్లా. నివాసము : అనంతపురం. ప్రభుత్వ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులు. ఆంధ్రాంగ్లభాషాకోవిదులు.

రచనలు : (1) అనుబంధాలు (2) మల్లీవసంతం (నవల) మొ.

సుదర్శన వేణుగోపాలమూర్తి - కేశవభొట్ల : "కవితాకళానిధి - సరసకవి" జననం : క్రీ. శ. 1908 సం.ర జన్మభూమి : మూలము. పాలెం. నివాసము : గుంటూరు. హిందూకళాశాలలో ఆంధ్రోపన్యాసకులు.

రచనలు : (1) కృష్ణాభ్యుదయము (2) పరమశివానంద లీలలు (3) ఉత్తరలీలలు (4) ప్రతిష్ఠాసౌష్ఠవము (5) ఆంధ్రవిష్ణువు (6) పేదలమొఱ (7) స్మృతికావ్యము (8) రాసరామాయణము (9) శివాజీ, రామరాజ్యము (రూపకములు) (11) చిరంజీవి (12) పరశురామ (13) తెరమఱుగు (14) ఊర్వశీధనంజయము (15) జీవితభారము (16) భూతసారథి (17) విజయరాఘవము (18) తథాగతుడు (19) సహధర్మచారిణి మొ.

సుదర్శనాచార్యులు – మంచెళ్ల : జననం : క్రీ. శ. 1 ఆగష్టు 1913 సం.రము. జన్మభూమి : వల్లభి. ఆంధ్రము, ఆంగ్లము, ఉర్దూ మొ. భాషలయందు ప్రజ్ఞగడించినవారు.

రచనలు : (1) చుక్కాని (2) భారతస్త్రీ (3) తొలిరేఖలు (4) రామాయణ సంగ్రహము (5) గాంధీమహాత్ముడు (6) వ్యూస్ అండ్ విజన్సు (ఆంగ్ల).

సుప్రసన్నాచార్యులు – కోవెల (యమ్. ఏ.) : "సుప్రసన్న" జననం: క్రీ. శ. 17 మార్చి 1936 సం.రము. జన్మభూమి : వరంగల్లు. నివాసము : హైదరాబాదు. ఉస్మానియా విశ్వవిద్యాలయమున భట్టుమూర్తి కృతులపై పరిశోధన చేసినవారు.

రచనలు : (1) హృద్గీత (2) ఆనందలహరి (3) అవధులు (4) తేజశ్చక్రము. ఇంకను గద్య పద్య గేయాత్మకవ్యాసములు పత్రికలకు పంపుచుందురు.

సుబ్బకవి – నూతులపాటి : జన్మస్థానము తెలియదు. జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. తాత : దోసపాటి సర్వయ్య. తండ్రి : వేంకటాచలము.

రచన : భద్రాద్రి రామశతకము.

సుబ్బకవి – టంగుటూరి : ఆశ్వలనియోగి. జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము. తాత : నరసింహకవి. తండ్రి : కొండమంత్రి.

రచన : కోదండరామ శతకము.

సుబ్బన్నదీక్షితులు – మధుర : "ఉభయభాషాకవి" జననము: క్రీ.శ. విభవ సం.ర మార్గశిర శు. ద్వితీయ. జన్మస్థలము : తాళ్లపూడి. తూ.గో.జిల్లా. వెలనాటివైదికులు. తల్లి : సోమిదేవమ్మ. తండ్రి కొండయ్య. గురువులు : ఇవటూరి నాగలింగశాస్త్రి. నివాసము : రాజమండ్రి.

రచనలు : (1) గౌతమీ మాహాత్మ్యము (2) సప్తసాగర సంగమ మాహాత్మ్యము (3) భద్రాద్రి రామచరిత్రము (4) గౌతమీపుష్కర మాహాత్మ్యము (5) ఆంధ్రీకృతకాదంబరి (6) కాశీమజిలీకథలు (12 భాగములు) (7) శంకరాచార్య చరిత్రము (8) నారదచరిత్రము (9) రసికానందము మొ.

సుబ్బయ్య దీక్షితులు-కొత్తూరి : "బాలపరాశరి" జననము : 20 వ శతాబ్దము. జన్మభూమి : పోతవరము – అమలాపురం తాలూకా. కోనసీమ ద్రావిడులు. తల్లి : సోడెమ్మ. తండ్రి : రామయ్య. ఆంధ్రగీర్వాణ పండితులు. జ్యోతిశ్శాస్త్రవిశారదులు. విమర్శకులు.

రచనలు : (1) ఆదిత్యవిజయము (ప్రబంధము) (2) కుసుమావతి (నాటకము) (3) సౌభాగ్యసుందరి (నవల) మొ.

సుబ్బరామప్ప – కె. (యమ్. ఏ.) : జననము : 23 సెప్టెంబరు 1913 సం. రము. జన్మభూమి : మేడాపురం – అనంతపురంజిల్లా. నివాసము : మైసూరు. మహారాజావారి విశ్వవిద్యాలయమందు తెలుఁగుశాఖాధిపతులు.

రచనలు : తెలుఁగు పాఠగళు (కవితాసంకలనము).

సుబ్బరామశాస్త్రి – పై డిపాటి (యమ్. ఏ.) : జననము : క్రీ. శ. 22 ఫిబ్రవరి1918 సం.రం. జన్మభూమి: శాయపురం-కృష్ణాజిల్లా. నివాసము : మాచవరం – విజయవాడ (3) ఆంధ్రాంగ్లగీర్వాణభాషా పండితులు. ఓరియంటల్ కళాశాలోపన్యాసకులు.

రచనలు : (1) జాతీయభారతి (2) జయభారతి (3) శతపత్రము (4) మధుర సంక్రాంతి (5) అంకితం (6) ఉషాసుందరి (7) అభిషేకము (8) ఆంధ్రశ్రీ (9) దేశం (10) తూణీరం (11) ఆంధ్రభారతి (12) దివ్వటీలు (13) పైడిసంక్రాంతి (14) ఋతు ప్రబంధం (15) విజయభారతి (16) మధురభారతి (17) బాల భారతి (18) నృత్యభారతి (19) వరదకృష్ణమ్మ.

సుబ్బరామశాస్త్రి – సరస్వతుల : జననము : క్రీ.శ. 20 వ శతాబ్దము. నివాసము : మద్రాసు. పచ్చయ్యప్ప కళాశాల తెలుగుపండితులు.

రచనలు : (1) ఆంధ్రవచన వాల్మీకి రామాయణము. (ఉత్తర కాండము సహా 7 సంపుటములు) (2) ఆంధ్రవాఙ్మయచరిత్ర సంగ్రహము మొ.

సుబ్బరాయశాస్త్రి – దంతుర్తి : "ఉభయభాషా ప్రవీణ" జననము : క్రీ. శ. దుందుభి సం.ర శ్రావణ శు పంచమి. జన్మస్థానము : పవ్వెల – రాజోలు తాలూకా. వైదిక బ్రాహ్మణులు. నివాసము: పెద్దాపురము. మిషనుహైస్కూలు తెలుగుపండితులు. ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణ భాషలయందు పాండిత్యము కలవారు.

రచనలు : (1) భావశతకము (ఆంధ్రీకరణము) (2) పరమహంస విలాసము (3) ఆత్మరక్షణము మొ.

సుబ్బరాయశాస్త్రి – దేవులపల్లి : జననము : క్రీ. శ. 1856 సం. రము. నిర్యాణము : 1909 సం. రము. నివాసము : చంద్రమపాలెం – గోదావరిజిల్లా. తెలగాణ్య వైదిక బ్రాహ్మణులు. తండ్రి : వేంకటకృష్ణశాస్త్రి. సోదరులు : వేంకటకృష్ణశాస్త్రి.

రచనలు : (1) మహేంద్రవిజయము (2) రావువంశ ముక్తావళి (3) మల్లాణస్తవము (4) రామరాయ విలాసము (5) రామ పంచాశత్తు మొ.

సుబ్బలక్ష్మమ్మ – కవిత్రి : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. జన్మస్థానము : శేషమాంబాపురము – కడపజిల్లా. తల్లి : కృష్ణవేణమ్మ. భర్త : రామశర్మ. గురువు : నాగపూడి కుప్పుస్వామి. నివాసము : తిరుపతి – కాళహస్తి.

రచన : చంద్రకళా విలాసము (పద్యకావ్యము).

సుబ్బారాయఁడు – గొట్టిపాటి : జననము : క్రీ. శ. 19 నవంబరు 1919 సం. రము. జన్మభూమి : కోనాపురం – అనంతపురం జిల్లా. నివాసము : హైదరాబాదు. పంచాయతిపత్రికా సంపాదకులు.

రచనలు : (1) గాంధీగీత (2) వైతురాజ్యము (3) ప్రజాసాహిత్యం (4) వికాస భారతం (5) రాయలసీమ మొ.

సుబ్బరాయకవి – అనంతరాజు : క్రీ. శ. 1825–1884 సం. రము నడుమ నుండినవాఁడు. కార్వేటినగరప్రభువగు శ్రీ కుమార వేంకట పెరుమాళ్భరాజుయొక్క ఆస్థానకవి.

రచన : సదాశివ శతకము (అన్నియు సీసపద్యములే).

సుబ్బారాయకవి – వడ్డాది : జననము : 30 జూలై 1854 సం. రము. అస్తమయం : 1938 సం. రము. జన్మస్థానము : పాసెర్ల పూడి – నగరం తాలూకా. నివాసము : రాజమండ్రి. తల్లి : లచ్చమ్మ. తండ్రి : సూరపరాజు. రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు. నియోగిబ్రాహ్మణులు.

రచనలు : (1) ప్రబోధ చంద్రోదయము (2) ఆంధ్రవేణీ సంహారము (3) అభిజ్ఞాన శాకుంతలము (4) మల్లికామారుతము (5) విక్రమోర్వశీయము (6) చండకౌశిక నాటకము (7) నృసింహ విశ్వరూపము (8) భక్త చింతామణి (9) ఆర్త రక్షామణి (10) మేఘసందేశము (11) సతీస్మృతి (12) నంద నందన శతకము (13) సుతస్మృతి (14) సుగుణ ప్రదర్శనము (15) శ్రీ సూక్తివసు ప్రకాశిక (16) వసురాయ చాటూక్తి ముక్తావళి (17) ఆపదుద్ధారక శతకము (18) సూర్యశతకము మొ.

సుబ్బారాయకవి – మహాకాళి : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. ఆంధ్రాంగ్ల గీర్వాణ భాషాపండితులు.

రచనలు : (1) శబ్దార్థచంద్రిక (తెనుఁగు నిఘంటువు) (2) కొన్ని వాచకములు వగైరా.

సుబ్బారాయుడు – ఓలేటి : జననము : క్రీ. శ. 1900 సం. ర ప్రాంతము. నివాసము : కాకినాడ – తూ. గో. జిల్లా. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచన : సహజ లింగాష్టోత్తర సప్తశతకము. (శ్రీ విద్యారణ్య మహాగురుకృత వేదాంత పంచదశీ సారసంగ్రహరూపము.)

సుబ్బారావు – అనిసెట్టి : జననము : క్రీ. శ. 23 అక్టోబరు 1922 సం. జన్మభూమి : నర్సారావుపేట. నివాసము : మద్రాసు. ఆంధ్రాంగ్ల భాషా పరిచితులు.

రచనలు : (1) అగ్నివీణ (2) శాంతి (3) గాలిమేడలు (4) అనిసెట్టి కథలు (5) అనిసెట్టివారి నాటికలు (6) రక్తాక్షరాలు (ఆంగ్లము నుండి అనువాదము).

సుబ్బారావు – అప్పిచర్ల : జననం : క్రీ. శ. 4 మే 1931 సం.రం. నివాసము : చెన్నపట్టణము – పటేలువీథి. కథలు గద్యపద్యాత్మక వ్యాసములు పత్రికకు పంపువారు.

రచనలు : (1) మొదటి భార్య (2) క్రొంచి కథలు.

సుబ్బారావు – కొడాలి : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) అశ్రువర్షము (2) సుజాత మొ.

సుబ్బారావు – కొప్పరపు : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము. విమర్శకులు. ఆంధ్రాంగ్ల గీర్వాణ భాషాపరిచితులు.

రచనలు : (1) తారాశశాంకము (2) అల్లీముతా (3) రోమనార (4) నేటి నటుడు మొ.

సుబ్బారావు – కొమరవోలు : జననం : క్రీ. శ. 1914 సం. రం. మిలిటరీ ఉద్యోగము. ఆంధ్రాంగ్ల గీర్వాణములు పరిచితభాషలు.

రచనలు : (1) అనుచరిత్ర (2) మృత్యులగ్నము (3) ప్రత్యూషము మొ.

సుబ్బారావు – నర్రావుల : జననం : క్రీ. శ. 29 మే 1938 సం.రం. జన్మభూమి : బుర్రపాలెం – గుంటూరుజిల్లా. ఆంధ్రాంగ్లములు సుపరిచితభాషలు.

రచనలు : (1) జర్నలిజం (2) ఆంటికిన్ ఆఫ్ ది కాంగ్రెస్ హైకమాండ్ (ఆంగ్లమునకు తెనుఁగుసేఁత).

సుబ్బారావు – నాయని (బి. ఏ., బి. ఇడి.) : జననము : క్రీ. శ. 29 అక్టోబరు 1899 సం. రము. జన్మస్థానము : పొదిలె – నెల్లూరు జిల్లా. నవ్యాంధ్రకవులలో విశిష్టవ్యక్తులు.

రచనలు : (1) ఫలశ్రుతి (2) మాతృగీతాలు (3) సౌభద్రుని ప్రణయయాత్ర (4) సౌందర్యలహరి మొ.

సుబ్బారావు – పోతుల (బి. ఏ., బి. యల్.) : జననము : క్రీ. శ. 25 ఆగష్టు 1930 సం.రము. జన్మభూమి : పోలెకపర్రు. నివాసము: కాకినాడ – తూ. గో. జిల్లా. ఆంధ్రాంగ్ల హిందీభాషా పరిచితులు.

రచనలు : (1) కమలనాథ్ (నవల) (2) తెలియని లోతులు మొ.

సుబ్బారావు – బొమ్మకంటి : జననము : 14 జూన్ 1924. సం. జన్మభూమి : విజయవాడ – కృష్ణాజిల్లా. నివాసము : మద్రాసు. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము.

రచన : ప్రపంచక్రీడా సంగ్రహచరిత్ర.

సుబ్బారావు – రాయప్రోలు : "ఆచార్య, కవిభూషణ, నవ్యసాహిత్య స్థాపక" జననము : 8 మార్చి 1892 సం. జన్మభూమి : గార్లపాడు – బాపట్ల తాలూకా – గుంటూరుజిల్లా. నివాసము : సికింద్రాబాదు, తిరుపతి. (నవ్యాంధ్ర కవితా పితామహులు.)

సుపరిచిత భాషలు : ఆంధ్రము, ఆంగ్లము, సంస్కృతము, హిందీ, ఉర్దూ, బెంగాలీ.

రచనలు : (1) తృణకంకణము (2) కష్టకమల (3) స్నేహాలత (4) లలిత (5) తెనుఁగుతోట (6) కవితామంజరి (7) స్వప్న కుమారము (8) జడకుచ్చులు (9) మధుకశలము (10) రమ్యా లోకము (11) మధురయాత్ర (12) మాధురీ దర్శనము (13) వనమాల (14) ఆంధ్రావళి (15) దూతమత్తేభము (6) రూప నవనీతము (17) ఉమర్ ఖయ్యాం అనువాదము (18) పెనిసన్ డోణ (అనువాదము) (19) మిశ్రమంజరి (సాహిత్య అకాడమీ బహుమతి గొన్నది).

సుబ్బారావు - రేవూరు : జననము : క్రీ. శ. 25 నవంబరు 1907 సం.రము. జన్మభూమి : నెల్లూరు.

రచన : శ్రీకృష్ణలీలాభ్యుదయము (పద్యకావ్యము).

సుబ్బారావు - వంగూరు : "పండిత" జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. కమటకుటీరమును స్థాపించినవారు. ఆంధ్రాంగ్ల గీర్వాణములు సుపరిచితభాషలు : భార్య : శేషమాంబ.

రచనలు : (1) ఆంధ్రక్షత్రియులు (2) ఆంధ్రవాజ్మయ చరిత్ర (3) వేమన చరిత్ర (4) శతకకవుల చరిత్ర (5) వసంతలేఖలు.

సుబ్బారావు - వావిలికొలను : జననము : క్రీ. శ. 1863 సం.రము. నిర్యాణము : 1939 సం.రము. జన్మస్థానము : కడప (మోచంపేట) తల్లి : కనకమ్మ. తండ్రి : రామచంద్రుడు. చెన్నపురి సర్వకళాశాలయందు ప్రధానాంధ్రాధ్యాపకులు. ఆంధ్రాంగ్ల గీర్వాణములయందు ప్రజ్ఞావంతులు.

రచనలు : (1) శకుంతల చరిత్ర (2) నలచరిత్ర (3) హరిశ్చంద్ర చరిత్ర (4) కుమారాభ్యుదయము (5) కృష్ణలీలామృతము (7) సతీహిత చర్య (8) ఆర్యకథానిధి (9) ఆంధ్రవాల్మీకి రామాయణము (10) సులభవ్యాకరణము (11) గర్భిణీహిత చర్య (12) కుమారహిత చర్య (13) హనుమంత చరిత్ర (14)

భవతారకలీల (15) కృష్ణావతార తత్త్వము (16) బాలక హిత చర్య (17) భగవద్గీత (18) సుభద్రావిజయము (19) నారీ ధర్మములు (20) కోదండరామ మాహాత్మ్యము మొ.

సుబ్బారాయశాస్త్రి – పిళ్లా : జననము : క్రీ. శ. 14 నవంబరు 1941 సం.రము. జన్మభూమి : విజయవాడ.

రచనలు : (1) నాగులు (నాటకము) (2) ధర్మశీల (నాటిక) (3) మహా పతివ్రతల కథలు (4) గోపీకోపము (5) బొమ్మల వీరవనితలు మొ.

సుబ్బారావు – యస్. వి. : జననము : క్రీ. శ. 1914 సం. రము. జన్మస్థలం : సంగంజాగర్లమూడి – గుంటూరుజిల్లా. ఆంధ్రాంగ్ల భాషాపరిచితులు.

రచనలు (1) వర్ణభేదము (2) నవ్యగేయాలు.

సుబ్రహ్మణ్యం – ఆకుల : జననము : క్రీ.శ. 6 ఏప్రియల్ 1929 సం. నివాసము : నెల్లూరు (ఆనకట్టువీధి) ఆంధ్రాంగ్లభాషా పరిచితులు.

రచనలు : (1) తొలిపంట (కథల సంపుటి) (2) అల్లూరి సీతారామ రాజు (నాటకము).

సుబ్రహ్మణ్యం – చిలర : జననం : 20 వ శతాబ్దము. నివాసం : హైదరాబాదు. ఆంధ్రాంగ్లగీర్వాణ భాషాకోవిదులు.

రచనలు : (1) శారదాశతకము (2) పరబ్రహ్మస్వరూప మనసేమి? (ఆంగ్లరచన).

సుబ్రహ్మణ్యం – వారణాసి : "వాసు" జననము : క్రీ. శ. 26 ఆగష్టు 1919 సం.రము. జన్మస్థానం : బందరు. నివాసం : హైదరాబాదు.

రచన : భంతు వ్యవహారము.

జిల్లా. దత్తతతల్లి : లక్ష్మదేవమ్మ. తండ్రి : వేంకటప్పయ్య. గురువు : చెళ్లపిళ్ల వేంటశాస్త్రి. ఆశుకవితలో అందెవేసినచేయి. ఆశుకవనమున కొప్పరపు సోదరకవులను అవలీలగా జయించిన మహాకవి. మా తండ్రిగారివద్ద (ముసునూరి మహాదేవశాస్త్రిగారి వద్ద) తర్కశాస్త్ర మభ్యసించినవారు. నిరాడంబరులు. కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాలయమునందు అలంకారశాస్త్రములు చెప్పుచువచ్చిన మద్గురువర్యులు.

రచనలు : (1) జీవన్ముక్తి – విదేహముక్తి (2) ఆంధ్రధ్వన్యాలోకము (ధ్వన్యాలోకమున కనువాదము) (3) తెనుగు కావ్యాదర్శనము (4) కావ్యనాటకాది పరిశీలనము (5) దైవబలము (6) సగుణ నిర్గుణోపాసనలు (7) మేఘుము మొ.

సుబ్రహ్మణ్యశాస్త్రి – ఏలేశ్వరపు : "అష్టావధాని, నేత్రావధాని" జననము : క్రీ. శ. 1893 సం. రము. వెలనాటి వైదికులు. ఆశుకవి. తల్లి : లక్ష్మమ్మ. తండ్రి : సాయిమూర్తి. గురువు : శృంగార కవి సర్వరాయకవి. దమయంతీ స్వయంవరము ఆశువుగాఁ జెప్పినటువంటి కవిశేఖరుఁడు.

రచనలు : (1) రామదయాసారము (2) మల్లికావసంతము (కల్పిత కావ్యము) (3) దమయంతీ స్వయంవరము (4) యామినీపూర్ణతిలక (నాటకము) (5) ధర్మార్థసిద్ధి (రూపకము) (6) రాధారాణి (నాటకము) (7) రామకథా సుధానిధి (8) ప్రశ్నోత్తర రత్నమాల (9) శాంకరీ సహస్రము (10) వేదాంతడిండిమము (11) కేశవశతకము (12) ద్విపదరామాయణము మొ.

సుబ్రహ్మణ్యశాస్త్రి – కె. : "పండిత" జననం : క్రీ. శ. 20 వ శతాబ్దారంభము.

రచనలు : (1) లవకుశ (2) భక్త కుచేల (3) మేవాడు శౌర్యాగ్ని (4) లంకాదహనం (5) సామ్రాజ్య పట్టాభిషేకము (రామ రావణ యుద్ధము) (6) ద్రౌపదీ వస్త్రాపహరణము మొ.

పాశం (13) బొబ్బిలియుద్ధం (14) నిగళబంధనము (15) ఊరు భంగము (16) ఆత్మబలి (17) కలంపోటు (18) శ్రీమద్రామాయణము (వచనం – 7 సంపుటములు) (19) చాణుక్యుని నీతి దర్పణము (20) పురాణగాథలు మొ.

సుభద్రమ్మ : జననము : క్రీ. శ. 1820 సం. రము. శ్రీ రాజా గోడే నారాయణ గజపతిగారి మేనత్త. ఆంధ్ర గీర్వాణ భాషలలో ప్రజ్ఞావతి.

రచనలు : (1) శ్రీరామదండకము (2) రఘునాయక శతకము (3) కేశవశతకము (4) కృష్ణశతకము (5) రాఘవరామశతకము మొ.

సుభద్రమ్మ – మామిడన్న : జననము : 1900 సం. ర ప్రాంతము. నివాసము. సోదరుడు : అయ్యగారి రామమూర్తి పంతులు.

రచన : అధ్యాత్మ రామాయణము (ద్విపదకావ్యము).

సుభద్రాంబ – సీరము : జననము : ధాతనామ సం. రము. అస్త మయం : 1947 సం.రము. సోదరుడు : సెట్టి లక్ష్మీనరసింహకవి.

రచనలు : (1) సురుచీవిజయము (2) ఉత్తరరామ చరిత్రము (3) సుభద్రా రామాయణము (4) వ్యాసగుచ్ఛము (5) శుక జనక సంవాదము (6) ఉత్తరా విలాపము (7) రుక్మిణీసందేశం (8) గృహలక్ష్మి (9) శికోమణి (10) శ్రీరామ శతకము (11) వేంకటేశ్వర శతకము (12) శ్రీ ఆంజనేయస్తోత్రాష్టకము మొ.

సులోచనారాణి – యద్దనపూడి : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము.

రచనలు : (1) సెక్రెటరీ (2) బహుమతి (3) జ్యోతికథలు (4) మనుషులు – మమతలు మొ.

సుశీల – పిల్లలమర్రి : జననం : 26 అక్టోబరు 1926 సం. తండ్రి : కురు గంటి సీతారామ భట్టాచార్యులు. భర్త : పిల్లలమర్రి వేంకట సూర్యనారాయణ. తెనుగు, హిందీ, ఆంగ్లము పరిచితములు. సంగీత

సాహిత్యములు వెన్నతోబెట్టిన విద్య. గుంటూరు – భట్టిప్రోలు స్త్రీల సంఘమునకు కార్యదర్శిని. ఫిడేలు, ఫ్లూటు [illegible] చేయఁగలవారు.

రచనలు : (1) పూజాపుష్పాలు (2) కథలు – ప్రసంగాలు.

సుశీలమ్మ – నామం : జననం : 1889 సం.రం. జన్మస్థానం : ఏలూరు. నివాసం : రాజమండ్రి. భర్త : కృష్ణారావు. తల్లి : రామమ్మ. తండ్రి : మోతే కృష్ణయ్య.

రచనలు : (1) డోలోత్సవము (2) మాతృవియోగము (పద్యాత్మక వ్యాసములు).

సూరమాంబ – బుర్రా : జననము : క్రీ. శ. 19 వ శతాబ్దము. నివాసం : శ్రీకాకుళము. తండ్రి : సోమంచి భీమశంకరం. భర్త : దేవేంద్రనాథుఁడు. విద్వాంసురాలు.

రచనలు : (1) భారతీస్తవ స్తబకము (2) హరినాథ నందనార శతకము (3) ప్రహ్లాద (నాటకము) (4) సావిత్రి విజయము (5) శ్రీకృష్ణబోధామృతము మొ.

సూరయ్య – చెఱుకువాడ : జీవితము : క్రీ. శ. 1800 – 1850 సం. మధ్యకాలము. ఆర్వేల నియోగిబ్రాహ్మణులు. నివాసము : చెఱుకువాడగ్రామము – పశ్చిమ గోదావరిజిల్లా.

రచన : జగన్నాథమాహాత్మ్యము మొ.

సూరి–బి. యన్. : జననము : క్రీ.శ. 18 జూన్ 1930 సం.రము. జన్మభూమి, నివాసము : గుడివాడ – కృష్ణాజిల్లా. ఆంధ్రాంగ్లములు పరిచితభాషలు.

రచనలు : నాటకములు: (1) కూలిపిల్ల (2) చైతుభూమి (3) పల్లెజీవి (4) సమాధి (5) కన్నబిడ్డ (6) ఆంపపితూరి (అల్లూరి సీతారామరాజు) (7) మాయల మరాటి మొ.

సూరి – మద్దిపట్ల : జననము : క్రీ. శ. 7 జూలై 1920 సం.రము. జన్మభూమి: అమృతలూరు. నివాసము : మదరాసు (త్యాగరాయ నగర్). ఆంధ్రాంగ్ల హిందీ బెంగాలీ గీర్వాణములు సుపరిచిత భాషలు.

రచనలు : (1) స్వయంసిద్ధ (అనువాదము) (2) జీవనలీల (3) పథేర్ పాంచాలీ (బెంగాలీనవలల కనువాదములు) (4) పాపి కొండలు (కథల సంపుటి).

సూర్యనారాయణ – దువ్వూరి : జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. నివాసము : గోరస – పిఠాపురం తాలూకా, తూ.గో. జిల్లా. వెలనాటి వైదిక బ్రాహ్మణులు. తల్లి : అంతమ్మ. తండ్రి : సుబ్బన్న. ఆంధ్ర గీర్వాణ పండితులు.

రచనలు : (1) సుమతీ చరిత్రము (2) సుదర్శన నాటకము మొ.

సూర్యనారాయణ – పోతుకూచి : జననము : క్రీ. శ. 21 జనవరి 1929 సం.రము. జన్మభూమి : ఆలమూరు. నివాసం : రాజమండ్రి (ఇన్నిసుపేట), తూ. గో.జిల్లా. ఆంధ్రాంగ్ల భాషలలో పరిచయము.

రచనలు: (1) బుద్ధుని ప్రవచనములు (మతము) (2) హిందూవార సత్వచట్టము (3) ఆంధ్రకౌలుదారీచట్టము (4) హిందూదత్తత (5) మనోవృత్తిచట్టము (పై గ్రంథములు న్యాయశాస్త్రమునకు సంబంధించిన అనువాదములు).

సూర్యనారాయణ –మంగళంపల్లి (యమ్. యస్ సి.) : జననము : క్రీ. శ. 5 అక్టోబరు 1928 సం. రము. జన్మభూమి : అంతర్వేది పాలెం. నివాసము : భీమవరము – ప. గో. జిల్లా. భీమవరం కళాశాలలో కెమిస్ట్రీ డిమాన్స్ట్రేటర్.

రచన : నతిశతి.

సూర్యనారాయణ – మల్లాది : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. సుచితభాషలు : ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) నా భూమి (2) నెత్తురుకూడు (3) నాబిడ్డ (4) ఉక్కు-సంకెళ్లు (5) పగపట్టిన పాము (6) లోగుట్టు (7) పెండ్లి తాంబూలం మొ.

సూర్యనారాయణ – విష్ణుభొట్ల (బి.ఏ., బి.యల్.) : జననము : క్రీ.శ. 31 మార్చి 1890 సం.రము. జన్మభూమి: గుంటూరు (బ్రాడీపేట). ఆంధ్రాంగ్లగీర్వాణములందు ప్రజ్ఞావంతులు.

రచనలు : (1) శ్రీకృష్ణదేవరాయలు (జీవితచరిత్ర) (2) ఐవన్హో (ఆంగ్లనవలకు ఆంధ్రీకరణము) మొ.

సూర్యనారాయణ – వెంపటి : "డాక్టరు" జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము. నివాసము : తెనాలి – గుంటూరుజిల్లా.

రచనలు : (1) గీతా ప్రవచనములు (ఆచార్య వినోబాభావేగారి మూలమునకు ఆంధ్రానువాదము) (2) నిత్యప్రార్థన (ఈశావాస్యోపనిషత్తు).

సూర్యనారాయణ దీక్షితులు – పెద్దింటి : "కవికథకరత్న" జననము : క్రీ.శ. 1900 సం.ర ప్రాంతము. గోదావరిజిల్లావాసి. మహాభక్తులు, శతాధిక గ్రంథకర్తలు.

రచనలు : (1) భారతహారికథలు (2) అల్లూరి సీతారామరాజు (3) సత్యసాయిబాబా మొ.

సూర్యనారాయణమూర్తి – ఆచంట : జననం : క్రీ.శ. 3 జనవరి 1918 సం.రం. విలాసం : హైద్రాబాదు (అఖిలభారత రేడియో కేంద్రం). రేడియోనాటక రచయిత. వేదాంత వ్యాసరచనా నిపుణులు.

రచనలు : (1) రూపరాగం (2) సంధ్యారాగం (3) ధర్మశాల మొ.

సూర్యనారాయణమూర్తి . గన్నవరపు : జననం : 1900 సం. ర ప్రాంతము. జన్మస్థలం : లింగాలవలస – విశాఖ జిల్లా. నివాసం : బరంపురం.

రచనలు : (1) ప్రపంచ విజయము (2) దుర్గాదాసు (3) ఆర్త రక్షామణి (4) రుక్మిణీ పరిణయము (5) శ్రీరామచంద్రప్రభు శతకము మొ.

సూర్యనారాయణమూర్తి - దశిక : జననము : క్రీ.శ. 3 జనవరి 1923 సం.రం. జన్మస్థలము : రాజమండ్రి - తూ. గో. జిల్లా. నివాసం : సిద్ధాంతం. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము.

రచన : శ్రీకృష్ణ రాయబారము (పద్యకావ్యము) మొ.

సూర్యనారాయణమూర్తి - బయ్యా : జననము : క్రీ.శ. 29 అక్టోబరు 1906 సం.రం. జన్మస్థలము : నగరం - తూ. గో. జిల్లా. నివాసం : న్యూఢిల్లీ. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము.

రచనలు : (1) ఆంధ్రవీరకుమార శతకము (2) ఆరుగోట్ల తిరుగుబాటు (3) ఆవేదన (4) భారత దర్శనము.

సూర్యనారాయణమూర్తి - మామిళ్లపల్లి : జననము : సర్వధారినామ సం.రము. నివాసము : ధర్మవరం - పెద్దాపురం తాలూకా. తల్లి: వెంకటరమణమ్మ, తండ్రి: నారాయణ. ఆంధ్రగీర్వాణ పండితులు.

రచనలు : (1) హరిహర స్తుతివారణమాల (2) జానకీ పరిణయము.

సూర్యనారాయణమూర్తి - మైలవరపు : జననం : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసం : కృష్ణంపాలెం - ప. గో. జిల్లా. తండ్రి : రామమూర్తి.

రచనలు : (1) జానకీజాని శతకము (2) ఆంధ్ర తులసీ రామాయణము మొ.

సూర్యనారాయణమూర్తి - వాడ్రేవు (విద్వాన్-బి. ఏ.) : జ్యోతిష పండితులు. జననము : క్రీ. శ. 1900 సం.ర ప్రాంతము.

రచనలు : (1) జాతక నారాయణీయము (2) ముహూర్తసింధువు (3) వాస్తుశాస్త్రము (4) షడ్వర్గబలం (5) ఆంధ్ర జాతకతత్త్వ సూత్రములు (6) గర్గసంహిత (7) బృహత్పరాశర సంహిత (8) అనుభవ జాతకతరంగిణి (9) పూర్వపారాశరి.

సూర్యనారాయణమూర్తి – సోమంచి : జననం : క్రీ. శ. 1905 సం. జన్మభూమి : జమీందారీ భావ్వరం-తూ.గో. జిల్లా. నివాసం . కాకినాడ – తూ. గో. జిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రము, ఆంగ్లము, గీర్వాణములు.

రచనలు : (1) స్వర్ణకుమారి (2) ఆంధ్రముకుందమాల(అనువాదం).

సూర్యనారాయణరావు – వల్లూరి (బి. ఏ., బి. యల్) : జననము : క్రీ. శ. 1900 సం. ర. ప్రాంతము. నివాసము : కొవ్వూరు – ప. గో. జిల్లా. ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠ పాలకసంఘ కార్యదర్శి.

రచనలు : (1) వర్ణాశ్రమ ధర్మ పరిణామము (2) అంతర్జాతీయ ధర్మశాస్త్రము (3) మన స్వాతంత్ర్యము (4) సూర్యనారాయణీయము (స్వీయచరిత్ర).

సూర్యనారాయణరావు – ఉపాధ్యాయుల : జననము : క్రీ. శ. 8 ఆగష్టు 1923 సం. రము. జన్మభూమి : విజయనగరం – విశాఖజిల్లా. పత్రికారచయిత. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల భాషలు.

రచన : పంకజాక్షి (నాటకము).

సూర్యనారాయణరావు – పాటిబండ : "అష్టావధాని" జననము : క్రీ. శ. 1880 సం. రము. ప్రాంతము. జన్మస్థానము : పాటిబండ – సత్తెనపల్లి తాలూకా, గుంటూరుజిల్లా. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : వేంకటప్పయ్య. న్యాయవాదవృత్తి.

రచనలు : (1) నానా దేవదేవీ సందర్శనము (2) కాశీయాత్ర (3) ఈశ్వరశతకము (4) కలిమాహాత్మ్యము (5) పండిత లక్షణము (6) ఆంధ్రనియోగి జనోన్నత్యము మొ.

సూర్యనారాయణశర్మ – గాడేపల్లి : జననము : విక్రతినామ సం. ర. ఫాల్గుణ బహుళ సప్తమి. కాపురము : పీఠికాపురము – తూ. గో. జిల్లా. తండ్రి : వేంకటశాస్త్రి.

రచనలు : (1) పాశుపతార్జునము (2) సైంధవార్జునము (3) లీలావతి (4) దురాశా విలాసము మొ. నాటకములు. (5) మానిని (6) మానసింహ (నవలలు) మొ.

సూర్యనారాయణశర్మ – వేదుల : జననము : క్రీ. శ. 4 ఫిబ్రవరి 1911 సం. రము. జన్మస్థలం : కాకరపర్రు. నివాసము : తణుకు – ప. గో. జిల్లా. ఆంధ్రాంగ్ల పాళీ గీర్వాణ భాషలయందు పరిశ్రమ చేసినవారు.

రచనలు : (1) బుద్ధగీత (2) నరేంద్రుడు (3) శృంగార నళీయం (4) విద్యార్థి (బుర్రకథ) (5) ఆచార్య చాణక్యుడు మొ.

సూర్యనారాయణశాస్త్రి-కురుగంటి : జననము క్రీ. శ. 1860 సం. రము. నివాసము : కైకలూరు – కృష్ణాజిల్లా. వెలనాటి వైదికులు. ఆంధ్ర గీర్వాణ భాషాకోవిదులు. పెక్కు హైస్కూళ్లయందు ప్రధానాంధ్రోపాధ్యాయులుగా పనిచేసినవారు.

రచనలు : (1) హంసవంశము (2) హరిశ్చంద్ర చంపువు (3) సుబ్రహ్మణ్య విజయము (4) అనువాదములు – కాదంబరి (5) అనర్ఘరాఘవము (6) దక్షయజ్ఞ ధ్వంసము (7) కామ దహనము (8) కుమార సంభవము (నాటకములు) (9) దేవసేనా పరిణయము (10) దశావతార చరిత్ర (11) కవి చరిత్ర (12) నియోగ వైదికాభేద నిర్ణయము మొ. పెక్కులు గలవు.

సూర్యనారాయణశాస్త్రి – చంద్రభట్ల : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. నివాసము : చిట్టిగూడూరు. నారసింహ సంస్కృత కళాశాలా పండితులు.

రచన : వరదరాజ కృతము (లఘుసిద్ధాంత కౌముదికి ఆంధ్రీకరణము. పంచాంగము వేంకట నరసింహాచార్యులుగారి సహాయముతో).

సూర్యనారాయణశాస్త్రి-వేరి ('పి. ఒ. యల్') : "వ్యాకరణ విద్యా ప్రవీణ, సాహిత్య విద్యాప్రవీణ, ఉభయభాషా ప్రవీణ" జననము : క్రీ.శ. 10 ఆగష్టు 1910 సం. రము. నివాసము : పెదసందిపల్లి అగ్రహారం – చోడవరం తాలూకా, విశాఖజిల్లా. తల్లి : వేరి సోమిదేవమ్మ. తండ్రి : సర్వేశం. గురుముఖమున శబ్దాలంకార న్యాయ వేదాంతములు అభ్యసించిన దిట్ట. విజయనగరం మహా రాజావారి సంస్కృత కళాశాలలో వ్యాకరణశాస్త్రాధ్యాపకులు.

రచనలు : (1) స్ఫోటవాదము (2) ఆఖ్యాతార్థ నిర్ణయము (3) వైయాకరణ సిద్ధాంత లఘు మంజూషకర వ్యాఖ్యానము మొ.

సూర్యనారాయణశాస్త్రి-మల్లాది : జననము : క్రీ. శ. 1880 సం.రము. జన్మస్థలం : కడియపులంక. నివాసము : ధవళేశ్వరము. వెలనాటి వైదికబ్రాహ్మణులు. తల్లి : వెంకమాంబ. తండ్రి : శ్రీరామావధానులు. ఉభయభాషా కోవిదులు. పెక్కు-కళాశాలలందు ఆంధ్రాధ్యాపకులుగా పనిచేసినవారు. పెక్కు-సంస్థానములందు ఆస్థాన కవులుగా నుండిరి. ఆంధ్రవిశ్వకళాపరిషత్తున సభ్యులు.

రచనలు : (1) సంస్కృతవాఙ్మయ చరిత్ర (2 భా.) (2) ఆంధ్ర భాషానుశాసనము (2 భా.) (3) ఆంధ్రదశరూపకము (4) భాస నాటక కథలు (2 భా. వచనము) (5) ప్రేమతత్త్వము (పద్యకావ్యము) (6) ఆంధ్రభవిష్యపర్వము (7) ఉత్తరరామ చరిత్ర (ఆంధ్రీకరణము) (8) భీష్మప్రతిజ్ఞ (నాటకము) (9)

భవభూతి నాటకవచనము (10) మహాభారత విమర్శనము (11) కవి విడంబనము (12) సత్యకీర్తి (నాటిక) (13) స్త్రీ ధర్మ బోధిని (14)విదురనీతి (15)సత్యకీర్తి సందేశము (16)సంస్కృత కవి జీవితము (17) మాలతీమాధవము (ఆంధ్రీకరణము) (18) సంస్కృతభాష (19) రజోఽనంతర వివాహము (20) బ్రహ్మ సూత్రార్థదీపిక మున్నగునవి పెక్కులు గలవు.

సూర్యనారాయణశాస్త్రి – వెంపరాల : "విద్వత్కవిశేఖర, కవిసింహ, కవితాభూషణ" జననము : క్రీ. శ. 1896 సం.రము. స్వస్థానము : కోమనాపల్లి – అమలాపురం తాలూకా, తూ. గో. జిల్లా. ఆంధ్రగీర్వాణ విద్వాంసులు. తల్లి : మణికర్ణికా సోమిదేవి. తండ్రి: వేంకటచయనులు. పెక్కు హైస్కూళ్లలో ప్రధానాంధ్రాధ్యాపకులుగా పనిచేసినవారు. సూర్యరాయాంధ్ర నిఘంటు రచనమున పనిచేసినవారిలో నొకరు.

రచనలు : (1) మదాలసా విలాసము (2) శ్రీశంకర విజయము (3) విద్యారణ్య విజయము (4) కవి (5) శబరి (6) మునిత్రయము (7) వేంకటేశ్వర శతకము (8) ప్రభావతీ ప్రద్యుమ్న వ్యాఖ్య.

సూర్యనారాయణశాస్త్రి – సన్నిధానము : జననము : క్రీ. శ. 10 ఫిబ్రవరి 1897 సం.రము. నివాసము : (జీరా) సికింద్రాబాదు. మహబూబు కాలేజీ హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు.

రచనలు : (1) కావ్యాలంకార సంగ్రహవివరణము (2) తత్సమ చంద్రిక (3) జాతక కథాగుచ్ఛము (4) ప్రబంధకథలు (5) కీరసందేశము (6) ఖడ్గతిక్కన (7) కథాకదంబము (8) వ్యాస పారిజాతము (సాహిత్యవ్యాసములు) (9) గోవర్ధనాచార్య సప్తశతీసారము (సంస్కృతమునుండి) (10) రేణుకా విజయము మొ.

సూర్యప్రకాశకవి – యెట్టమెల్లి : క్రీ. శ. 1800 సం.ర ప్రాంతము వాడు. ఆర్వేలనియోగి. నివాసము : అమలాపురము – తూ. గో. జిల్లా.

రచన : హనుమచ్ఛతకము (వాడేవు కృష్ణప్రభువున కంకితము).

సూర్యప్రకాశకవి – మంత్రిప్రగడ : జననం: క్రీ. శ. 1808 సం.రము. మరణము : 1873 సం. రము. జన్మస్థానము : తిమ్మాపురము – తూర్పుగోదావరిజిల్లా: తల్లి : సీతమ్మ. తండ్రి : శరభరాజు. ఆర్వేలనియోగిబ్రాహ్మణులు.

రచనలు : (1) సీతారామచరిత్రము (6 ఆశ్వాసముల కావ్యము) (2) కృష్ణార్జున చరిత్రము (ద్వ్యర్థికావ్యము) (3) భీమలింగ శతకము మొ.

సూర్యప్రకాశరావు – చింతా : జననం : క్రీ. శ. 6 ఆగష్టు 1914 సం. రము. స్వస్థలం : అంతర్వేదిపాలెం – తూ. గో. జిల్లా. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్లములు.

రచనలు : (1) ఫోర్ రాస్కెల్స్ (2) సంస్కారం (3) బాల నాగమ్మ (నాటకాలు).

సూర్యప్రకాశరావు – పురాణం : జననం : క్రీ. శ. 15 మే 1934 సం.రం. జన్మస్థానము : విజయవాడ – కృష్ణాజిల్లా. ఆంధ్రాంగ్ల భాషాపరిచయము.

రచన : (1) జీవనగంగ (నవల) (2) మారేమనుష్యులు మొ.

సూర్యప్రకాశరావు – సహదేవ : జననం : క్రీ. శ. 10 జూలై 1908 సం. రము. జన్మస్థలం : రాజమండ్రి. పురపాలక సంఘోన్నత పాఠశాలయందు ప్రధానాంధ్రాధ్యాపకులు. ఆంధ్రాంగ్లభాషా పరిచితులు.

రచనలు : (1) ఆరాధన (కథలు) (2) మునిమాపు (పద్యము) (3) చతురిక (నవల) (4) సరోజిని (నాటకం) (5) వకుళమాల

(6) అరక్షణీయ (శరశ్చంద్రుని నవల) (7) ఆద్యంతాలు (నాటిక) (8) తా నొకటితలిస్తే (9) ప్రతీకారము (చారిత్రక నాటకము).

సూర్యప్రకాశశర్మ – అయిలావఝుల (బి. ఏ., విద్వాన్) : జననం : క్రీ. శ. 15 సెప్టెంబరు 1905 సం. రము. స్వస్థలం : రాజమండ్రి. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల హిందీ బెంగాలీ గీర్వాణములు.

రచనలు : (1) తాన్‌సేన్ (2) చరణదాస్ (3) దీవార్ (4) జివాజీ (5) వేమన (6) చదువుకొన్నభార్య మొ. పెక్కు–లు గలవు.

సూర్యప్రకాశశాస్త్రి – బులుసు : జననము : క్రీ. శ. 1909 సం.ర ప్రాంతము. నివాసము : తెనాలి. సాధనగ్రంథమండలి సంపాదకులు. ఆంధ్ర గీర్వాణభాషలందు నిరుపమాన ప్రతిభాశాలి. ఆధ్యాత్మిక చింతనాసక్తులు.

రచనలు : (1) పరమసాధన (2) భగవత్ప్రాప్తి – ఉపాయములు (3) సప్తమహావ్రతములు (4) బదరీయాత్ర (5) మానవ ధర్మము మొ.

సూర్యారావు – అంగర : జననం : క్రీ. శ. 4 జూలై 1928 సం.రము. జన్మభూమి : మండపేట – తూ. గో. జిల్లా. నివాసము : విశాఖ పట్టణము.

రచనలు : (1) కళోద్ధారకులు (నాటికల సంపుటి) (2) శ్రీమతులు, శ్రీయుతులు (3) పాపిష్ఠిడబ్బు (4) నీలితెరలు మొ.

సూర్యారావు – అవసరాల – జననం : క్రీ. శ. 1923 సం. రము. జన్మస్థానము : పండూరు – కాకినాడ తాలూకా, తూ.గో. జిల్లా. ఆంధ్రాంగ్లములు సుపరిచితభాషలు.

రచనలు : (1) ఆకాశదీపాలు (2) మహాకవి గురజాడ డైరీలు – లేఖలు, ఎడిటింగు వగైరా.

సూర్యారావు – క్రొత్తపల్లి : జననం : శ్రీముఖ సం. ర చైత్ర బ. ద్వాదశి. నివాసము : చెందుర్తి–తూ.గో. జిల్లా. తల్లి : సుబ్బమ్మ. తండ్రి : రామన్న. తెలుగు, ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ, సంస్కృతము మొదలగు భాషలయందు పరిచయము గడించిన వారు. చెన్నపురి ఆంధ్రసాహిత్య కార్యాలయ నిర్వాహకులు.

రచనలు : (1) సంస్కృతనాటక కథాసారము (2) దుర్యోధనాభిమానము (3) కపిలగోవు (4) ఫసానే అజాయబ్ (5) గుణమంజరి (6) జపానుదేశచరిత్ర (7) కన్యకాపరమేశ్వరి నాటకము (8) ఆనందసాగరము (9) సత్యవాక్యము (10) శాంత (11) వీరస్త్రీలు (12) నైవేద్యము (13) త్రిలోకసుందరి (14) గుణమంజరి (15) శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుచేలచరిత్ర (16) హరిశ్చంద్రచరిత్ర మొ. 40 గ్రంథములు వ్రాసిన దిట్ట.

సూర్యారావు – మచ్చ : జననం : క్రీ. శ. 1885 సం.రము ప్రాంతము. నివాసము : జలుమూరు – గంజాంజిల్లా. తెలగావంశము. తండ్రి : వేంకటకవి. తల్లి : వేంకటరత్నమ్మ. కృష్ణాజిల్లా–పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు. ఆంధ్రాంగ్ల గీర్వాణభాషా కోవిదులు.

రచనలు : (1) శ్రీశంకరస్తోత్ర రత్నావళి (2) ధ్వన్యిశ్లేష సహిత చంపకమాల (3) సరోజినీ పరిణయము మొ.

సేమ్యూల్ – జి. జె. : జననం : క్రీ.శ. 1891 సం.రము. నివాసము : కాకినాడ (గాంధినగరము) – తూ.గో. జిల్లా. క్రైస్తవవాణి పత్రికా సంపాదకులు.

రచన : మేరీజోన్సు బైబిలు (అనువాదము).

సోమకవి – అల్లమరాజు : జననం : చిత్రభాను సం. ర భాద్రపద బహుళము. నివాసము : చేబ్రోలు : పిఠాపురం తాలూకా. తూ. గో. జిల్లా. తల్లి : చిన్నమ్మ. తండ్రి : సుబ్రహ్మణ్యకవి. ఆంధ్ర గీర్వాణభాషా కోవిదులు.

రచనలు : (1) భద్రవతీ పరిణయము (ప్రబంధము) (2) రాధా కృష్ణ శతకము (3) ముకుంద శతకము మొ.

సోమనాథరావు – ఆదిపూడి : జననము : 19వ శతాబ్దం. జన్మస్థానం : బెంగుళూరు – చిత్తూరుజిల్లా. ఆర్వేల నియోగి.

రచనలు : (1) జపాను (2) దయానందుల చరిత్ర (3) కృష్ణదేవ రాయలు (4) విజయేంద్ర విజయము (5) ఆంధ్రరఘువంశము (6) లోకపావన శతకము (7) గీతాంజలి (8) రామమోహన నాటకము.

సోమయాజులు – వావిలాల (బి. ఏ.): "మనుకవి, సాహిత్యాచార్య, కుమారధూర్జటి". జననము : 19 జనవరి 1918. జన్మస్థలం: విప్రుల పల్లె – గుంటూరు. తల్లి : మాణిక్యాంబ. తండ్రి : సింగరాయావధాని. "ప్రతిభ"కు సహాయసంపాదకులు. గుంటూరు హిందూ కళాశాలలో ఆంధ్రపండితులు.

నాటక రచనలు : (1) చైతన్యం (2) నాయకురాలు (3) వసంతసేన. అనువాదనాటకములు: (4) జూలియస్ సీజరు (5) ఆంటొని (6) మేక్బెత్ (7)వధూవర (8)ధర్మఘంటిక (9)మణిప్రవాళము (10) శాస్త్రము – వాత్స్యాయన కామసూత్రములు (11) ఏకశిల (12) కామదహనము (14) శబ్దము (15) పండుగలు (16) వివాహము – సమస్యలు (17) సంవత్సరము (18) రేడియో మొ. నాటికలు.

సోమయాజులు – చాగంటి : జననము : క్రీ. శ. 30 జనవరి 1915 సం. జన్మస్థలం : శ్రీకాకుళంజిల్లా. ఆంధ్రాంగ్ల గీర్వాణ భాషా పండితులు.

రచనలు : (1) అన్నం పరబ్రహ్మము (2) రథయాత్ర (3) చిన్నాజీ మొదలైనవి.

సోమరాజు-రంధి: జననం: 16 మార్చి 1927. స్వస్థలము: రాజమండ్రి-తూ. గో. జిల్లా. ఆంధ్రాంగ్ల భాషాపరిచితములు.

రచనలు: (1) దేవుడైన మానవుడు (2) నేనేమిచేశాను? (3) ఉన్నతాశయాలు. (పైవన్నియు కథలసంపుటము.లు) (4) రత నాల తండ్రి (గేయనాటిక) మొ.

సోమలింగయ్య - చదువుల: జననము: క్రీ. శ. 19 శతాబ్దారంభము. వైదికబ్రాహ్మణులు. తల్లి: అన్నపూర్ణమ్మ. తండ్రి: వేంకట చలమయ్య. సమకాలికులు: కరాలపాటి రంగయ్యకవి మొ.

రచన: మదనసాయక విలాసము (శ్రీశైల మల్లికార్జునస్వామికి అంకితము).

సోమశేఖరకవి - ఓరుగంటి: జననము: 1810 సం.ర ప్రాంతము. వైదికబ్రాహ్మణులు. సమకాలికులు: ముమ్మంబి వేంకటాచార్యుడు, శ్రీధరమల్లె వేంకటస్వామి మొ.

:రచన (1) రామకృష్ణార్జున రూప నారాయణీయము (త్ర్యర్థి కావ్యము. శ్రీ పూసపాటి నారాయణరాజు గారికి ఇయ్యది అంకితము ఇవ్వబడెను).

సోమశేఖరశర్మ - మల్లంపల్లి: "చరిత్రపరిశోధక శిరోమణి" జననం: క్రీ. శ. 1891 సం. జన్మస్థానము: మినుమించిలిపాడు. నివాసము: మద్రాసు, విశాఖపట్టణము. లిపిశాస్త్రపారంగతులు. చిలకమర్తి వారి దేశమాత పత్రికా సంపాదకులు. ఆంధ్రాభ్యుదయ గ్రంథ మాలా స్థాపకులు. ఆంధ్రాంగ్ల, హిందీ గీర్వాణ భాషా కోవిదులు.

రచనలు: (1) తెలుఁగులిపి పరిణామము (2) ఆంధ్ర వీరులు (3) ఆంధ్రదేశ చరిత్ర సంగ్రహము (4) అమరావతీ స్తూపము (5) చారిత్రక వ్యాసములు (6) రోహిణీ చంద్రగుప్తము (7) ది హిస్టరీ ఆఫ్ రెడ్డి కింగ్డమ్స్ (ఆంగ్లము) (8) వ్యాసములు, శాసనములు, పెక్కు-పీఠికలు.

సోమసుందర్ - ఆవంత్స : జననం : క్రీ. శ. 18 నవంబరు 1924 సం. నివాసము : శంఖవరము - పెద్దాపురం తాలూకా, తూ. గో. జిల్లా. కళానికేతన గ్రంథమాలా స్థాపకులు.

రచనలు : (1) గోదావరి జల ప్రళయం (2) వజ్రాయుధం (3) కావాళి (4) బానిసలదేశం (కథలు) (5) రక్తాక్షి (6) మేఘరంజిని (7) మందీ - మనిషి (గేయనాటిక) (8) కొన్ని సాహిత్య విమర్శలు.

సోమసుందరరావు - సత్యవోలు : జననం : పరీధావి కార్తీక శు. విదియ. జన్మస్థలం : ఉప్పాడ కొత్తపల్లి - పిఠాపురం తాలూకా, తూ. గో. జిల్లా. తల్లి : రామమ్మ. తండ్రి : వేంకట్రాయుడు. తాత : సోమరాజు. ఆంధ్రగీర్వాణ సాహిత్యపండితులు. శ్రీరాజా రావు వేంకటజగ్గారాయనింగారి యాస్థానకవి.

రచనలు : (1) వామన చరిత్ర (2) మాహేంద్ర నాటకము (3) ముచికుందో పాఖ్యానము (4) జగదంబా నారద ప్రసంగము (5) లోకోక్తి ముక్తావళి (6)సూక్తిముక్తావళి (7) శ్రీరుక్మిణీ పరిణయము (8) రాధా మాధవ విలాసము (9) శ్రీ వరలక్ష్మీ శతకము (10) శ్రీ సర్వమంగళా శతకము (11) శ్రీ రాజ శేఖర శతకము (12) ఆంధ్రీకృత కాదంబరి.

సోమసుందరశర్మ-పద్దర్శనం : "విద్వాన్" జననము : క్రీ. శ. 5 సెప్టెంబరు 1920 సం. రము. కోనసీమ ద్రావిడ బ్రాహ్మణులు. నివాసము : ఎఱ్ఱగుంట్లపల్లి అగ్రహారం. ప్రొద్దుటూరు తాలూకా. ప్రొద్దుటూరు హైస్కూలు పండితులు. వేద వేదాంగ నిష్ణాతులు. తల్లి : అమ్మణమ్మ. తండ్రి : సుబ్రహ్మణ్యశర్మ.

రచనలు : (1) సాయనవేద భాష్యపరిశీలనము (2) గాయత్రీ మంత్రార్థ రహస్యము (3) జ్యోతిర్విద్యావివేకము (4) మంత్ర శాస్త్ర వివరణము (5) వ్యాసతరంగిణి (6) ఉపన్యాస తరంగిణి

(7) గ్రహాస్త్రీరాణి (8) గీతాతాత్పర్యబోధిని (9) ధర్మశాస్త్ర పరిశీలనము మొ.

సోమసుందరుడు – కూచిమంచి : జననం : క్రీ. శ. 1850 సం. ర ప్రాంతము. జన్మస్థానము : పలివెల – గో. జిల్లా. ఆంధ్రగీర్వాణ భాషలందు సునిశితపరిచయము.

రచనలు : (1) కొప్పలింగేశ్వర శతకము (2) భక్త చింతామణి శతకము మొ.

సోమిరెడ్డి – దేవరింటి : జననం : క్రీ. శ. 20–వ శతాబ్దం. నివాసం : ఆకుమళ్లపురము. తండ్రి : సంగిరెడ్డి.

రచన : చెన్నకేశవ శతకము మొ.

సోమేశ్వర శర్మ – కొంపెల్ల : జననం : క్రీ. శ. 21 అక్టోబరు 1927 సం.రం. నివాసం : పెద్దాపురము-తూ. గో. జిల్లా. వెలనాటి వైదిక బ్రాహ్మణులు. ఆంధ్రాంగ్ల హిందీ భాషలందు సముచిత పరిచయము.

రచన : పూలతోట మొ. నవలలు.

స్వామి శివానంద సరస్వతి : జననం : క్రీ.శ. 1875 సం. ప్రాంతము. మకాం : శివానంద సేవాశ్రమం, పాములపాడు-కర్నూలు జిల్లా. హిందూమత ప్రచారకులు.

రచనలు: (1) ఆధ్యాత్మిక నాటకములు వ్యాసములు : (2) హిమాలయవాణి (3) ఆనందగీత (4) మహామంత్ర ప్రభావము (5) యోగశాస్త్రము (6) జ్ఞానబోధక కథలు (7)దివ్యసందేశములు.

హనుమంతరాయశర్మ – గోపాలుని : "అష్టావధాని" జననం : క్రీ.శ. సర్వధారి సం. మార్గశిర శు. దశమి. నివాసము : ముప్పాళ్ల–వినుకొండ తాలూకా, గుంటూరు జిల్లా. ఆశ్వేల నియోగి బ్రాహ్మణులు. తల్లి: వేంకటరమణమ్మ, తండ్రి : శ్రీరామశాస్త్రి–ఉపాధ్యాయ వృత్తి.

రచనలు : (1) నృగచరిత్ర (2) సానందోపాఖ్యానము (3) సత్య హరిశ్చంద్ర (4) చంద్రకాంత మొ.

హనుమంతరావు – అబ్బరాజు : జననము : క్రీ. శ. 1883 సం.రం. నివాసము : వేలూరు–నరసారావుపేట తాలూకా. తండ్రి : శేషాచలం. మైలవరం పరిషత్తు పాఠశాలా ప్రధానోపాధ్యాయులు.

రచనలు : (1) వాణీశతకము (2) హరిహరనాథశతకము (3) నృగ చరిత్రము (4) కవికర్ణపేయము (5) సుగ్రీవ పట్టాభిషేకము (6) అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్దంత్య దాశరథి చరిత్రము (7 అంబరీష చరిత్రము (8) నిరోష్ఠ్య పితృశతకము మొ.

హనుమంతరావు – జూలూరి : జననం : క్రీ. శ. 1 జూలై 1930 సం. నివాసము : మాలూరు గ్రామము – తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా. బాలసాహిత్య రచయితలు.

రచనలు : (1) పార్వతీ పరిణయము (ఆంధ్రీకరణము) (2) ఉన్మత్త రాఘవము (అనువాదము) (3) కళాజ్యోత్స్న (4) ఆంధ్ర విష్ణువు (ద్విపద కావ్యము) మొ.

హనుమంతరావు – దాసరి : "భాషాప్రవీణ" జననము : క్రీ. శ. 1939 సం. రము. నివాసము : గుంటూరు – లాలాపేట.

రచనలు : (1) శివానందలహరి (తెనుఁగుసేత) (2) దేవీస్తోత్రమాలిక (3) గిరిజా కల్యాణము (4) పాండురంగ శతకము (5) మృత్యుంజయ శతకము మొ.

హనుమంతరావు – ధనికొండ (బి. ఏ.): జననము : క్రీ.శ. 4 మార్చి 1919 సం.రము. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్లములు. కథానికా రచయితలు.

రచనలు : (1) లోకచరిత్ర (2) జాని (3) గర్వభంగం (4) ఇల వేల్పు (5) ఎర్రబుట్టలు (6) పవిత్రులు (7) తీర్పు (8) బుద్ధిశాలి (9) కుక్కతోక (10) ప్రియురాలు (11) సంజీవి (12) పరిశోధన (13) కామకి (14) ప్రణయాన్వేషి (15) దేవకన్య (16) అనాథ (17) అపనింద (18) చక్రి (19) స్వార్థపరులు (20) యుద్ధఖైది (21) గొడ్రాలు (22) సేవిక (23) శిక్ష (24) మధురకల్యాణం (25) మగువ మనస్సు (26) ప్రమాదాలు (27) జాశేకాళ్లు.

హనుమంతరావు – పొన్నెకంటి (యం. ఏ.) : జననము : 31 జనవరి 1931 సం. రము. నివాసము : గుంటూరు. హిందూకళాశాలా ధ్యాపకులు. గేయరచయితలు. సాంఘికవ్యాస రచయితలు.

రచనలు : (1) వేంకటేశ్వర శతకము (2) గీత (3) రవీంద్రకళలు (4) జైహింద్ (గద్యకృతి) మొ.

హనుమంతరావు మాడపాటి : "డాక్టర్, పద్మభూషణ్, ఆంధ్ర పితామహ" జననము : క్రీ. శ. 1885. సం. రము. కథానికా రచయితలు. తెలంగాణా ఆంధ్రరాష్ట్రోద్యమమును లేవదీసినవారు. తెలంగాణా గ్రంథాలయోద్యమ స్థాపకులు. హైద్రాబాద్ మొదటి మేయరు.

రచనలు : (1) మల్లికాగుచ్ఛము (2) మాలతీగుచ్ఛము (3) ప్రేమ చంద్ కథలు. (4) తెలంగాణా ఆంధ్రోద్యమచరిత్ర (5) ఆనంద మఠం (6) గారిబాల్డీ జీవితచరిత్ర (7) ఔత్రకాలపు హిందూ ర్యులు (8) మహాభారత సమీక్ష (9) రోమకసామ్రాజ్య చరిత్రము (10) పెక్కుకథానికలు మొ.

హనుమంతరావు – మైనముపాటి : జననం : విజయనామ సం.ర చైత్ర బ. త్రయోదశి. నివాసము : మైనముపాడు – ఒంగోలు తాలూకా. తల్లి : పుల్లమ్మ. తండ్రి : సీతారామయ్య.

రచనలు : (1) రంగనాయక తారావళి (2) తానీషా (నాటకము).

హనుమంతరావు – మోచెర్ల : జననము : క్రీ. శ. 11 జనవరి 1891 సం.రము. తల్లి : సీతమ్మ. తండ్రి: రామచంద్రరావు. నివాసము : కాకినాడ – తూర్పుగోదావరి జిల్లా.

రచనలు : (1) చంద్రహాస (2) ఘోషయాత్ర (3) పరమానంద చరిత్రము (4) చంద్రావదన (5) ప్రభావతీ ప్రద్యుమ్నము (6) మదాలస చరిత్ర.

హనుమంతరావు – వడ్డెంపూడి : జననము : క్రీ. శ. 20 డిసెంబరు 1932 సం. రము. జన్మస్థలము : గణపవరము – గుంటూరుజిల్లా. ఆంధ్రాంగ్ల పండితులు.

రచనలు : (1) విశాలాంధ్ర (నాటిక) (2) వేరు పురుగులు (3) అంతఃపుర రహస్యము మొ.

హనుమచ్ఛాస్త్రి – ఇంద్రకంటి : "ఉభయభాషాప్రవీణ" జననము : 29 ఆగష్టు 1911 సం. రము. రామచంద్రపురవాసి-కవి. జన్మస్థానము : మాడగులు – వీరవల్లి తాలూకా, విశాఖజిల్లా. విమర్శకులు. సుపరిచితభాషలు : ఆంధ్రాంగ్ల హిందీ గీర్వాణ భాషలు.

రచనలు : (1) పాటలమంజరి (2) వ్యాసావళి (విమర్శలు) (3) విజయదశమి (కథలసంపుటి) (4) వాసవదత్త (5) ప్రతిమా నాటకము (6) వసంతసేన (7) దశరథరామము (8) హనుమచ్ఛాస్త్రి.

హనుమచ్ఛేషమ్మ-చోరగుడి (యమ్. ఓ. యల్): "భాషాప్రవీణ" జననము : క్రీ. శ. 1921 సం. రము. చిలకలూరుపేట వాస్తవ్యులు. తల్లి : వెంకటనరసమ్మ. తండ్రి: పాలూరి నారాయణరావు. భర్త : రామారావు.

రచనలు : (1) విమల (2) ఊర్మిళ (3) మేలుకొలుపు (4) జ్ఞాన సుందరి (5) సంయుక్త సందేశం (6) చంద్రావతి లేఖ (7) భూంచాల హృదయము (8) కుంతీ పరివేదనాభరము (9)

జానకీసందేశము (10) మండోదరి హితము (11) ద్రౌపదీ పరివేదనము మొ.

హరిచౌదరి భాగవతార్ – రావి : జననము : క్రీ. శ. 2 ఫిబ్రవరి 1929 సం. రము. స్వస్థలము : పమిడిపాడు – గుంటూరుజిల్లా – ఆంధ్ర నిర్వాణ భాషాకోవిదులు.

రచనలు : (1) శకుంతలా కల్యాణము (2) మహాదేవుని విశ్వరూప దర్శనము (3) శక్తిమాహాత్మ్యము (4) గణపతి రాయబారము మొ.

హనుమాయమ్మ – దొలతాబాదా : జననము : క్రీ. శ. 20 వ శతాబ్దము. ఆంధ్రాంగ్లనిర్వాణభాషా పరిచితురాలు. నివాసము : కాకినాడ – తూ. గో. జిల్లా.

రచన : మన్వంతరములు (నాట్యకళావిజ్ఞాన గ్రంథమండలిచతుర్థ కుసుమము) మొ.

హసేన్‌దాసు – గంగనపల్లి : నివాసము : పుల్లంపేటతాలూకా– కడపజిల్లా. తండ్రి : సయ్యదు నబీసాహేబు. వేమన్నవలె నీతి వైరాగ్యములు చెప్పినకవి.

రచనలు : (1) హుసేన్‌దాసు శతకము (2) కుమతి శతకము మొ.

హృషీకేశవరావు – మానేపల్లి : "సుధ" జననము : క్రీ. శ. 15 మే 1939 సం.రము. స్వస్థలము : బందరు – కృష్ణాజిల్లా. నివాసము : హైదరాబాదు. ఆంధ్రాంగ్లములు పరిచితములు.

రచన : ఉదయించని పూలు మొ.

హేమలతాదేవి – తెన్నేటి : "లత" జననము : క్రీ. శ. 15 సెప్టెంబరు 1932 సం.రము. విలాసము : అఖిలభారత రేడియో కేంద్రము. విజయవాడ – కృష్ణాజిల్లా.

రచనలు : (1) ఎడారిపూలు (2) మోహనవంశి (3) రాత్రుల కోసం రక్తము (4) దీపకళిక (5) మిగిలిందేమిటి ? (6) నీలి నీడలు (7) జీవనస్రవంతి (8) రాగజలధి (నవలాసాహిత్యము) (9) వనకిన్నెర (10) సప్తస్వరాలు (11) సీహారిక (12) ఆది మధ్యాంతాలలో (13) ఆలేఖ్య (14) పదవిహీన (15) వారిజ (16) చరిత్రశేషులు (17) కాలం కఱచిన కడపట (18) తిరగ బడిన దేవతలు (19) మహాయాత్ర (20) అంతరంగ చిత్రం (21) ఊహాగానం (22) భగవంతుడి పంచాయతీ (23) రక్త పంకం (24) గాలిపడగలు – నీటిబుడగలు (25) ప్రేమరాహిత్యంలో స్త్రీ (26) పిచ్చివాళ్ల స్వర్గం (27) ఆదర్శవాది – పీతాంబరపకేల్ (28) ఉమర్ ఖయ్యాం (29) లతవ్యాసాలు (30) లత నాటికలు (31)లత కథానికలు (32) శ్రీచరణాలు మొ.

ఆధునికాంధ్ర రచయితలు

1801 — 1950 వరకు

అచ్చమాంబ - గుండు 703
అచ్చమాంబ - బండారు 703
అచ్యుతరామశాస్త్రి - జూలూరి 703
అచ్యుతరామశాస్త్రి - మల్లాది 704
అచ్యుతరామశాస్త్రి - వోగేటి 704
అనంతకృష్ణశర్మ - రాళ్లపల్లి 704
అనంతమ్మ - మదమంచి 704
అనంతశయనం అయ్యంగార్ - మాడభూషి 705
అననూయ దేవి - దొప్పలపూడి 705
అన్నపూర్ణమ్మ - ఆత్మూరి 705
అన్నపూర్ణ దేవి - అమృతకవి 705
అన్నాజీశర్మ - ఫీలుఖానా 705
అన్నెకేశవార్యశాస్త్రి - 706
అప్పన్నశాస్త్రి బులుసు 706
అప్పయ్యశాస్త్రి - అల్లంశెట్టి 706
అప్పయ్యశాస్త్రి - చివుకుల 706
అప్పయ్యశాస్త్రి - జూలూరి 706
అప్పలనరసు - ఫక్కి 707
అప్పలస్వామి - పురిపండా 707
అప్పలస్వామి - రోణంకి 707
అప్పారావు - పి. యస్. ఆర్. 707
అప్పారావు - రాపాక 707
అప్పారావు - విస్సా (యం. ఏ., ఎల్. టి.) 708
అప్పారావు - వేంకటాద్రి, మేకా 708
అప్పారావు - సత్యవోలు 708
అప్పారావు మొదలి - మాత్తూరి 709
అబ్దుల్ రహిమాన్ - యస్ 709
అబ్రహ్మం - నూతక్కి 709
అమరేంద్ర 709
అమర్ సుందర్ - కడియాల 709
అయ్యవారు - టి. బి. యం (బి. ఏ ఆనర్సు) 710
అరుణాచలం - మెరటూరి 710
అవధాని - మల్లాది 710
అవధాని - వి. యస్. 710
అశ్వత్థరావు - కరణం 711
అహోబలరావు - కల్లూరు 711
ఆంజనేయ ప్రసాద్ - పోతరాజు 711
ఆంజనేయ ప్రసాద్ - పోలూరి 711
ఆంజనేయమూర్తి - మేడిచర్ల 712
ఆంజనేయ శర్మ - ఊటుకూరు 712
ఆంజనేయ శర్మ - ఘట్టి 712
ఆంజనేయశాస్త్రి - పి. యస్ ఆర్. 712
ఆంజనేయులు - కుందుర్తి - బి ఏ. 713
ఆంజనేయులు - కొడాలి 713
ఆంజనేయులు - బిట్రా 713
ఆచార్య - ఆత్రేయ 713
ఆచార్య - డి. వి. ఏ. 714
ఆదిలక్ష్మి 714
ఆదిశేషకవి - గాదె 714
ఆదిశేషభూషణాంబ - బండ్ల 714

ఆనందమూర్తి - వేటూరి 714
ఆయత్ర-భాగవతులశంకరశాస్త్రి) 715
ఆళ్వారుకవి 715
ఆళ్వార్ స్వామి - వట్టికోట 715
ఇందిరాభారతులు - ఆయితం 715
ఇందుమతీదేవి - గుడిపూడి 715
ఇందుమతీదేవి - సోమరాజు 716
ఈశ్వర - ఆదవాని 716
ఈశ్వరదత్తు - కుందూరి 716
ఈశ్వరరావు - శెట్టి 716
ఉదయశంకర్ 717
ఊపేంద్రశర్మ-మందలపర్తి(యం.ఏ.) 717
ఉమర్ ఆలీషాకవి 717
ఉమామహేశ్వరశాస్త్రి-అయ్యగారి 718
ఎజ్రా - పిడుపర్తి 718
ఎల్లన - చింతలపల్లి 718
ఎల్లయ్య 718
ఏలియా - బి. 718
కద్రకవి 719
కనకమ్మ - పుట్టపర్తి 719
కనకరాజు - బుద్ధిరాజు 719
కనకాంబ - కాంచనపల్లి 719
కన్నయ - కింకరు 720
కమలాదేవి - పులపర్తి 720
కమలాదేవి - బుట్టా 720
కవిరాజమూర్తి 720
కళానిధి - తలమర్ల 720
కాంతారావు - బలివాడ 721
కామరాజు - కొప్పరపు 721
కామేశ్వరకవి 721
కామేశ్వరకవి - జయంతి 721
కామేశ్వరరావు - టేకుమళ్ళ 721
కామేశ్వరరావు - భమిడిపాటి 721
కామేశ్వరరావు - యేడిద 722
కామేశ్వరి - న్యా(యు)పతి 723
కామేశ్వరరావు - బచ్చెళ్ళపాటి 723
కాశిరాజు - పేకేటి 723
కాశీనాథశాస్త్రి - పెగి 723
కాళహస్తీశ్వరశర్మ - చెరుకూరి 724
కాళిదాసు - వజ్ఝల 724
కాళేశ్వరరావు - అయ్యదేవర 724
కాళోజీ 725
కుక్కుటేశ్వరరావు - గాదేపల్లి 725
కుటుంబరాయశర్మ బి. వి. 725
కుటుంబరావు - కొడవటిగంటి 725
కుప్పయ్య - వీణ 726
కుప్పుస్వామి - నాగపూడి 726
కుమారరాఘవశాస్త్రి - పురాణం 726
కుళ్ళప్పమొదలి - శేనా 726
కృత్తివాసతీర్థులు - తల్లావజ్ఝల 726
కృష్ణకవి - కాకరపర్తి 727
కృష్ణకవి - మంచెళ 727
కృష్ణకుమారి - నాయని 727
కృష్ణదాసు - మేడూరి 727
కృష్ణప్పనాయనివారు 727
కృష్ణమాచార్యులు - దాశరథి 728
కృష్ణమాచార్యులు - ధర్మవరం 728
కృష్ణమాచార్యులు - ప్రతివాది భయంకర 728
కృష్ణమాచార్య-యన్. సి. హెచ్. 728
కృష్ణమూర్తి - కొడవటిగంటి 728
కృష్ణమూర్తి - గొట్టిముక్కల 729
కృష్ణమూర్తి - చిటిప్రోలు 729
కృష్ణమూర్తి - దంటు 729
కృష్ణమూర్తి - పూల 729
కృష్ణమూర్తి - పోతాప్రగడ 729
కృష్ణమూర్తి - మధుర 729
కృష్ణమూర్తి - మొక్కపాటి 730
కృష్ణమూర్తి - రాంభట 730
కృష్ణమూర్తి - శిష్టు 730

కృష్ణమూర్తి - శోంఠి 731
కృష్ణమూర్తి శాస్త్రి - శ్రీపాద 731
కృష్ణమూర్తి శాస్త్రి - శ్రీపాద 731
కృష్ణమూర్త్యాచార్యులు 732
కృష్ణయ్య 733
కృష్ణయ్య 733
కృష్ణయ్య - ఆమూరి 733
కృష్ణరావు - కరణం 733
కృష్ణవేణమ్మ - గంటి 733
కృష్ణశాస్త్రి - ఉ. 733
కృష్ణశాస్త్రి - కాకిరపర్తి 733
కృష్ణశాస్త్రి - దేవులపల్లి బి. ఏ. 734
కృష్ణాచార్యులు - కాశీ 735
కృష్ణారావు - జి. వి. 735
కృష్ణారావు - నాళం 735
కృష్ణారావు - భాస్కరభట్ల 736
కేశవతీర్థస్వామి 736
కేశవశర్మ - తంగిరాల (బి. ఏ.) 736
కొండభట్టు - చెరుకూరి 737
కొండమాచార్య - ముదివర్తి 737
కొండయ్య - తటవర్తి 737
కొప్పరపు కవిసోదరులు 737
కోటినరసింహము - చదలవాడ 737
కోటేశ్వర దీక్షితుడు 737
కోదండరామకవి - పిళ్లారిశెట్టి 738
కోదండ రామనరసింహాచార్యభట్టరు 738
కోదండరామయ్య - తిమ్మావజ్ఝల 738
కోదండరామశర్మ - పాపరాజు 738
కోదండరామశాస్త్రి - జనస్వామి 738
కోదండరామశాస్త్రి - జయంతి 738
కోదండరామశాస్త్రి - ప్రయాగ 739
ఖాన్ యం. ఏ. 739
గంగాధరం - నేదునూరి 739
గంగాధరకవి - చిత్తారు 739
గంగాధరరావు - కొఱ్ఱపాటి 740
గంగాధరరావు-పర్వతనేని 740
గణపతిదేవుడు - గొలని 740
గణపతిశాస్త్రి - పిలకా 740
గవర్రాజు - వాద్రేవు 741
గిరిధరరావు - మన్నవ 741
గురవారెడ్డి - బండి 741
గురునాథరావు - వెండిగంటము 741
గురునాథశర్మ - మిన్నికంటి 741
గురుమూర్తిశాస్త్రి - రావిపాటి 742
గురురాజకవి 742
గురుస్వామి - మద్దాల 742
గోఖలే - మాధవపెద్ది 742
గోపాలకృష్ణ - త్రివురనేని 743
గోపాలకృష్ణ - దాసంరాజు 743
గోపాలకృష్ణ-గొంటాల 743
గోపాలకృష్ణప్రతాపరావు-సమ్మెట 743
గోపాలకృష్ణమూర్తి-వల్లూరి 743
గోపాలకృష్ణమూర్తి-కాశీనాథుని 744
గోపాలకృష్ణమూర్తి-పరాశరం 744
గోపాలకృష్ణమ్మ-కూచిమంచి 744
గోపాలకృష్ణమూర్తి-శ్రీపాద 744
గోపాలకృష్ణయ్య-పిల్లలమఱ్ఱి 744
గోపాలకృష్ణయ్య-వడ్లమూడి 744
గోపాలకృష్ణయ్య-వావిలాల 745
గోపాలకృష్ణశర్మ - గంగావురము 745
గోపాలకృష్ణశర్మ- ముక్తినూతులపాటి 745
గోపాలకృష్ణశాస్త్రి - కనకదండి 745
గోపాలకృష్ణశాస్త్రి - చల్లా 746
గోపాలకృష్ణారావు - కె. 746
గోపాలరావు - కొడాలి 746
గోపాలరావు - చౌడూరి 746
గోపాలరెడ్డి-బెజవాడ (డి. లిట్.) 747
గోపాలస్వామి - వేణు, కూర్మా 747
గోపీచంద్ - త్రివురనేని 747
గోరా-(గోపరాజురామచంద్రశాస్త్రి) 748
గోవిందకవి - పోలూరి 748
గోవిందాచార్యులు - అత్మకూరి 748

గౌరీకాంతకవి - కాళ్లకూరి 748
గౌరీపతిశాస్త్రి - రాళ్లపల్లి 749
ఘటికాద్రికవి - తుపాకుల 749
చందూర్ - యస్. ఆర్. 749
చంద్రమౌళి - పాణ్యం 749
చంద్రమౌళిశాస్త్రి - బెల్లంకొండ 749
చంద్రమౌళి - కల్లూరి 750
చంద్రమౌళిశర్మ - అక్కిరాజు 750
చంద్రశేఖర - హరి 750
చంద్రశేఖరం - వేలూరి 750
చంద్రశేఖరరావు - జంపన 750
చంద్రశేఖరశాస్త్రి - సాధుపల్లి 751
చక్రపాణి - (ఎ. వి. సుబ్బారావు) 751
చక్రవర్తి - శ్రీనివాస 751
చలం - (గుడిపాటి వెంకటచలం) 751
చలమయ్య - ఆకురాతి 752
చలమయ్య - వాడ్రేవు 752
చలపతిరావు - నందిరాజు 752
చిదంబరరావు - చంద్రమౌళి 752
చిదంబరశాస్త్రి - పిశుపాటి 752
చిదానందకవి - నుదురుపాటి 753
చినతాతాచార్యుఁడు - తిరుమల బుక్కపట్టణము 753
చినలింగాచార్యులు - కన్నెగంటి 753
చినసీతారామస్వామి శాస్త్రి-వజ్ఝల 754
చిన్నకాశిరాజు - మీసరగండ 754
చిన్నమాంబ 755.
చిన్నయసూరి - పరవస్తు 755
చిన్నికృష్ణశర్మ - దేవరకొండ 755
చిరంజీవి - నార్ల 755
చిరంతనానందస్వామి 756
చెంగల్వరాయకవి - విజయనగరపు 756
చెల్లాయమ్మ - చెలికాని 756
జంగయ్యగుప్త - నీలా 757
జగన్నాథం - యల్లాపంతుల 757
జగన్నాథకవి - ఓగిరాల 757
జగన్నాథకవి - నందివాడ 757
జగన్నాథశర్మ - వేమూరి 758
జగన్నాథశాస్త్రి - జయంతి 758
జగన్మోహనరావు - మహీధర 758
జగ్గకవి - సన్నిధిరాజు 758
జగన్నశాస్త్రి - ముదిగంటి 758
జగ్గారావు - క్రొవ్విరెడ్డి 759
జనార్దనరావు - అక్కిరాజు 759
జనార్దనాచార్య - చిలుకూరి 759
జానకిరామయ్య - యగళ్ల 759
జానకిరామశర్మ - ముప్పాళ్ల 759
జానకిరామశర్మ - సామవేదం 760
జానకీదేవి - పర్సా 760
జాషువా - గుఱ్ఱం 760
జోగయ్యశర్మ - కె. 761
జోగారావు - యస్. వి. 761
జోగిరాజు - గోటేటి 761
జోగిసోమయాజులు - గంటి 762
జోసఫ్ - జి. 762
జ్ఞానాంబ - (కనకదుర్గావరప్రసాదిని) 762
జ్ఞానానందకవి - (సురగాల-తీమోతీజ్ఞానానందము) 762
తత్త్వానందస్వామి -(వీరభద్రాచార్యులు-కొండిపర్తి) 763
తమ్మయ్యదొర - త్రివురాన 763
తమ్మిరాజు - ఏనుగు 763
తాండవకృష్ణదాసు - (ఆసూరి రామానుజులు) 763
తాయనికవి - కర్నూలు 764
తాయారమ్మ మాణిక్యం - వేదవల్లి 764
తిమ్మారెడ్డి - పాటీలు 764
తిరునారాయణస్వామిశర్మ - నంబూరి 764
తిరుపతి వేంకటకవులు 765
తిరుమలాచారి - దూపాటి 765
తిరువేంగళాచార్యులు - వేదాల 765

తులసమ్మ - జూలూరి 766
తేవప్పెరుమాళ్లయ్య-తంజనగరము 766
త్యాగరాజు - మొందలి 767
త్రిమూర్తికవి - కట్టా 767
దయానంద సరస్వతి 767
దక్షిణామూర్తి - ఇసుకపల్లి 767
దక్షిణామూర్తి - పోరంకి 767
దామోదరశాస్త్రి - చిట్టా 767
దావీదు - మల్లెల 768
దావూద్ - షేక్ 768
దాశరథి 768
దివాకరకవి - చిల్లకూర 768
దీక్షితులు - చింతా 769
దుర్గయ్య - పల్లా 769
దుర్గాచలం - యస్. డి. 769
దుర్గామల్లికార్జునరావు - కోగంటి 769
దేవీప్రసాద్ - మాచిరాజు 769
దేవులపల్లిసోదరకవులు 770
దేశికాచారి - కె. వి. 770
దొడ్డయాచార్యులు - ముడుంబ 770
దొరస్వామిశర్మ - రావూరి 770
ధర్మారావు - కొల్లూరి 771
ధర్మారావు - తాపీ 771
నమశ్శివాయ - గూడూరి 771
నరసకవి - డబ్బీరు 772
నరసకవి - వంగూరి 772
నరసరాజు - డి. 772
నరసింగకవి - వెల్లాల 772
నరశింగరావు - కె. ఆర్. 772
నరసింహం - అంతటి 772
నరసింహం - కొండూరి 773
నరసింహం - జె. యం. యల్. 773
నరసింహం - అయ్యలసోమయాజులు 773
నరశింహం - కూచి 773
నరసింహం - మన్నవ 774
నరసింహం - విశ్వనాథ 774
నరసింహకవి - కొండముది 774
నరసింహకవి - గండూరు 774
నరసింహమూర్తి - ఆర్. డి. యల్. 774
నరసింహమూర్తి - ఇఱ్ఱింకి 775
నరసింహమూర్తి - చీరాల 775
నరసింహదాసు - పరశురామ 775
నరసింహశర్మ - అంబటిపూడి 775
నరసింహశాస్త్రి - కాతా 775
నరసింహశాస్త్రి - కేశవపంతుల 775
నరసింహశాస్త్రి - దేవులపల్లి 776
నరసింహశాస్త్రి - నోరి 776
నరసింహశాస్త్రి - మద్దూరి 776
నరసింహశాస్త్రి - మల్లాది 776
నరసింహశాస్త్రి - మొక్కపాటి 777
నరసింహశాస్త్రి - సి. 777
నరసింహస్వామి - యస్. 777
నరసింహాచార్య - ముడుంబ 717
నరసింహాచార్యులు - బహుజనపల్లి 778
నరసింహారావు - ఎ. యల్. 778
నరసింహారావు - కాకాని 778
నరసింహారావు - కొండూరి 778
నరసింహారావు - నరహరి 778
నరసింహారావు - మునిమాణిక్యం 779
నరసింహారావు - స్థానం 779
నరసింహారెడ్డి - వేదాంతం 779
నళినీ కుమార్ 780
నళినీమోహనరావు - మహీధర 780
నాగగోపాలరావు - అడ్డేపల్ల 780
నాగదాసు - సందడి 780
నాగభూషణం - చందలూరు 780
నాగభూషణం - పాతూరి 780
నాగభూషణం - పుట్రేవు 781
నాగభూషణరావు - కల్లూరి 781
నాగయకవి - కోటమరాజు 781
నాగలింగశాస్త్రి - ముదిగొండ 781
నాగేశ్వరరావు - సి. 782

నాయనప్ప - కానుకొలను 782
నారాయణకవి - అయ్యలరాజు 782
నారాయణకవి - కైవరపు 782
నారాయణదాసు - ఆదిభట్ల 782
నారాయణబాబు - శ్రీరంగం 783
నారాయణమూర్తి - ఉస్మాక 783
నారాయణమూర్తి - సట్నాయకుని 783
నారాయణమూర్తి - భాగి 784
నారాయణయ్య 784
నారాయణరావు - కొలకుల 784
నారాయణరావు - కాళోజీ 784
నారాయణరావు - కాళ్ళకూరి 784
నారాయణరావు - చిలుకూరి 785
నారాయణరావు - దావులూరి 786
నారాయణరావు - నండూరి 786
నారాయణరావు - నూకల 786
నారాయణరావు - రూపనగుడి 786
నారాయణరావు - వెల్చేరు 786
నారాయణరెడ్డి - సి 787
నారాయణశాస్త్రి - కాలనాథభట్టు 787
నారాయణశాస్త్రి - ద్వివేది 787
నారాయణశాస్త్రి - చర్ల 787
నారాయణాచార్యులు - చిలకమఱ్ఱి 788
నారాయణాచార్యులు - పుట్టపర్తి 788
నిత్యకల్యాణమ్మ - ఓలేటి 788
నిరంజనశాస్త్రి - వడ్డెపాటి 789
నిరీక్షణరావు - గోవాడ 789
నిర్మల & నాగరత్నము - చదలవాడ 789
నిర్వికల్పానందస్వామి 789
నీలకంఠశాస్త్రి - ఓరుగంటి 790
నృసింహకవి - అక్కినపల్లి 790
నృసింహకవి - మతుకుపల్లి 790
నృసింహాచారి - వంగిపురము 790
నృసింహశర్మ - చాల్లేటి 791
నృసింహాచార్యకవి - ముడుంబ 791
నృసింహాచార్యులు - మాడభూషి 791
పంచముఖేశ్వరరావు - ఓలేటి 792
పంతయమంత్రి - వక్కలంక 792
పట్టాభిరామశర్మ - వాడపల్లి 792
పట్టాభిరామాచార్యులు - నల్లాన్ చక్రవర్తుల 792
పద్మనాభస్వామి - యామిజాల 792
పద్మరాజు - సాలగుమ్మి 793
పద్మావతీదేవి - కొమ్మూరి 793
పరమానందయతి 793
పరశురామరెడ్డి - తూము 793
పాండురంగశర్మ - తంగెళ్ల 793
పాండురంగశర్మ - కంచర్ల 793
పాండురంగారావు - మారుటూరు 794
పాపయ్య - పైడిపాటి 794
పాపయ్య - ములుగు 794
పాపయ్యశాస్త్రి - చిలుకూరి 794
పాపయ్యశాస్త్రి - జుధ్యాల 795
పాపయ్యశాస్త్రి - సాత 795
పాపయ్యశాస్త్రి - బులుసు 795
పాపయ్యశాస్త్రి - శ్రీపాద 796
పాపాశాస్త్రి - దీక్షితుల 796
పార్వతీశము - ఓలేటి 796
పార్వతీశము - పల్లి 797
పార్వతీశ్వరశాస్త్రి - మండపాక 797
పిచ్చయ్య - చదలవాడ 798
పిచ్చయ్య - పురాణం 798
పిచ్చయ్య - మండే 798
పిచ్చయ్యశాస్త్రి - దీపాల 798
పిచ్చేశ్వరరావు - అట్లూరి 798
పుండరీకాక్షుడు - దామరాజు 799
పురుషోత్తము - జటావల్లభుల 799
పురుషోత్తము - వెంపటి 799
పురుషోత్తమకవి - కానుల 800
పురుషోత్తమకవి - నాదెళ్ల 800

పురుషోత్తమరావు - పోతరాజు 800
పురుషోత్తమరావు - అయ్యదేవర 801
పులియప్పరేడు - ముగ్గిశెట్టి 801
పుల్లకవి - ద్విభాష్యం 801
పూర్ణచంద్రరావు - తుమ్మల 801
పూర్ణప్రజ్ఞాచార్యులు - పళ్ళె 801
పూ. భ. (రంగడు
వెంకట్రమణమూర్తి) 802
పెంచలరెడ్డి - వాకాటి 802
పెద్దన్న - దేవాదుల 802
పెన్నరంగాచార్యులు -
నల్లానిచక్రవర్తుల 802
పేరయకవి - తిమ్మరాజు 802
పేరయ్య - మండపాక 803
ప్రకాశం - బేతపూడి 803
ప్రకాశంపంతులు - టంగుటూరి 803
ప్రతాపరెడ్డి - సురవరము 803
ప్రభాకర ఉమామహేశ్వర
పండిట్ 804
ప్రభాకరశాస్త్రి - కూచిభొట్ల 804
ప్రభాకరామాత్యుఁడు - వెల్దండ 804
ప్రభాకరశాస్త్రి - వేటూరి 805
ప్రసాదరావు - వి. డి. 805
ప్రేమయ్య - గేరా 805
బంగారమ్మ - చావలి 805
బంగారయ్య - నండూరి 806
బలరామకృష్ణయ్య - దుగ్గిరాల 806
బలరామమూర్తి - ఏటుకూరు 806
బలరామాచార్య - మడిపడిగ 807
బసవలింగ కవి - భృంగిరిట 807
బసవలింగదేవర - కంభాళమఠము 807
బాపనకవి - పెనుపల్లె 807
బాపనమ్మ - బండి 807
బాపనయ్య - సోంపల్లె 807
బాపన్న - మేకా 808
బాపినీడు - మాగంటి 808
బాపిరాజు - అడవి 808
బాపిరాజు - బొడ్డు 809
బాలకృష్ణ - పి. 809
బాలకృష్ణ కవి 809
బాలభాస్కరుఁడు - అడిదము 809
బాలసుందరం - గాలి 810
బాలకోటేశ్వరరావు - శిష్ట్లా 810
బాలబ్రహ్మాచార్యులు - కోట్ల 810
బాలరాజు - రత్నాకర 810
బాలసుందరం - వన్నెకూటి 810
బుచ్చయ్యలింగశాస్త్రి-ముదిగొండ 810
బుచ్చయ్యశాస్త్రి - బొగ్గవరపు 811
బుచ్చిరామయ్య - కొర్లావపురి 811
బుచ్చిపాత్రకవి - కాకరపర్తి 811
బుచ్చిబాబు - (వేంకట సుబ్బారావు -
శివరాజు) 811
బుచ్చిరాజు - పెనుమచ్చ 811
బుచ్చివేంకట్రాయఁడు - అడిదము 812
బుచ్చి సుందరరామ శాస్త్రి -
మాధవపెద్ది 812
బుజ్జాయి - (శాస్త్రి డి. ఎస్.) 812
బైరాగి చౌదరి - ఆలూరి 812
బ్రహ్మన్న - పంతుల 812
బ్రహ్మయ్యశాస్త్రి - కాశీభట్ల 813
భక్తవత్సలం - నేలటూరి 813
భక్తవత్సలుఁడు - గుఱ్ఱంకొండ 814
భద్రాద్రిరామశాస్త్రి - కొంతి 814
భరతముని 814
భరద్వాజ - రావూరు 814
భానుమూర్తి - వేమరాజు 815
భారతీదేవి - దేశిరాజు 815
భారతీరత్నాకరాంబ - సేమాని 815
భార్గవ విద్యాదేవ - కులపతి 815
భావయ్య చౌదరి - క్రొత్త 816
భాస్కర రాజు - దింటకుర్తి 816

భాస్కరరావు - కొల్లిపర 816
భాస్కరరావు - టి. 816
భాస్కరరావు - వాసిరెడ్డి 817
భీమన్న - బోయి 817
భుజంగరావు - ఆలూరు 817
భుజంగరావు - మంత్రిప్రగడ 817
భోగరాజు - పోడూరి 818
మద్దయ్య - కొప్పెర్ల 818
మనోహరరావు - డి. 819
మలయాళస్వామి 819
మల్లపరాజు - ఎఱ్ఱమిల్లి 819
మల్లయ్యశాస్త్రి - పురాణపండ 819
మల్లికార్జునకవి - భట్టారం 820
మల్లికార్జున - పండితారాధ్యులు 820
మల్లికార్జునరావు - యరసూరి 820
మల్లికార్జునశాస్త్రికవి - మిక్కిలి 820
మల్లికార్జున సిద్ధాంతి 820
మహతీశంకర్ - జంధ్యాల 821
మహమ్మద్ - హుస్సేన్ 821
మహదేవశాస్త్రి - మునుమూరి 821
మహాదేవుఁడు - బుద్ధవరపు 821
మహాలక్ష్మమ్మ - వాజపేయాజుల 822
మహాలక్ష్మీసుందరమ్మ - కాళ్లకూరి 822
మహాస్వామి శ్రీకుమార ఆదివరహా
చార్యులు - తిరుక్కోవలూరు 822
మహీధర్ - దండమూడి 822
మాణిక్యశర్మ - చక్రావధానుల 822
మాణిక్యాంబ - గ్రంధి 823
మాధవరాయశర్మ -
జమ్మలమడక 823
మాధవరావు - విన్నకోట 823
మాధవశర్మ - పాటిబండ 823
మారుతీరావు - గొల్లపూడి 824
మార్కండేయశాస్త్రి - పిల్లలమఱ్ఱి 824
మాలకొండారెడ్డి - ఉందేల 824
మిత్రశ్రీ 824
ముత్యంరెడ్డి - ఐ. 824
ముద్దుకృష్ణ - సామినేని 825
మునినాథకవి - సరవస్తు 825
మునిరామయ్య - ఎ. 825
మునిస్వామి - మీసరగండ 825
మురళీకృష్ణ - కప్పగంతుల 825
మురళీధర్ - అడవిరాంతు 825
మూర్తి - యమ్. యస్. 825
మూర్తిరాజు - నండూరి 825
మృత్యుంజయకవి - క్రొత్తలంక 826
మృత్యుంజయరావు - అక్కిరాజు 827
మేధాదక్షిణామూర్తి - నాదెళ్ళ 827
మోసెస్ - డి. 827
మౌళి - వి. సి. 828
యజ్ఞనారాయణశాస్త్రి - గబ్బిట 828
యజ్ఞన్నశాస్త్రి - సోమంచి 828
యజ్ఞమహాలక్ష్మి - తాడేపల్లి 828
యోగానందకవి - చిల్లరిగె 829
రంగకవి - 829
రంగకృష్ణమాచార్యులు - యమ్. 829
రంగధామకవి - అల్లమరాజు 829
రంగనాథరావు - పణ్యాల 829
రంగనాయకామాత్యర్షి - పూసపాటి 829
రంగనాయకులు - ఇలింద్ర 830
రంగనాయకులు - గోగినేని 830
రంగనాథకవి - ఓగిరాల 830
రంగయ్య 830
రంగయ్య - చంద్ర 830
రంగయ్యకవి - కరాలపాటి 831
రంగశాయకవి - అల్లమరాజు 831
రంగశ్రీ 831
రంగస్వామి - చక్రవర్తి 831
రంగాచార్య - దాశరథి 832
రంగాచార్యులు - అగ్నిహోత్రం 832
రంగాచార్యులు - కిళాంబి 832
రంగాచార్యులు - చలమచర్ల 832

రంగాచార్యులు –
శ్రీమత్తిరుమల వెడ్డింటి 833
రంగారావు – ఎ. వి. 833
రంగారావు – క్రొత్తపల్లి 833
రంగారావు – మాచిరాజు 833
రంపా – దరా 834
రఘునాథరావు – కె. 834
రఘురాము యాజ్ఞవల్క్య –
మునిమాణిక్యం 834
రజనీకాంతారావు – బాలాంత్రపు 834
రత్నం – గాలి 834
రత్నం – పి. వి. 835
రత్నమాంబ – వెలుగోళ్ల 835
రత్నావళి – టి. ని. 835
రమణమూర్తి – వి. గిడుగు 835
రమణయ్య – గంగా 835
రమణారావు – బి. వి. 835
రమణారావు – భావరాజు 836
రమణారెడ్డి – కె. వి. 836
రమాజీవి – చుండూరు 836
రమాజీవి – వి. యస్. 836
రమాపతిరావు – అక్కిరాజు 836
రాఘవఅయ్యంగారు – శేట్టలూరి 836
రాఘవయ్య – యేర్లగడ్డ 837
రాఘవరావు – యస్. 837
రాఘవాచారి – బళ్లారి 837
రాఘవాచారి – శంఖవరం 837
రాజకవి – వల్లూరి 838
రాజగోపాలకృష్ణయ్య – ఊన్నవ 838
రాజన్న – యస్. 838
రాజమన్నారు – కార్యమపూడి 838
రాజమన్నారు – పి. వి. 838
రాజరత్నము – కూచిపూడి 839
రాజశేఖరకవి – దుర్భాక 839
రాజాంబ 840
రాజారాం – ముఘరాంతకము 840
రాజు – పి. ఆర్. 840
రాజేంద్రకవి – [illegible]ట 840
రాజ్యలక్ష్మమ్మ – బసవరాజు 841
రాధాఆశీర్వాదకవి – గాజులపల్లి 841
రాధాకృష్ణన్ – సర్వేపల్లి 841
రాధాకృష్ణమూర్తి – పాతూరి 841
రాధాకృష్ణ – ముట్టెంటి 841
రాధాకృష్ణమూర్తి – పురాణపండ 842
రాధాకృష్ణమూర్తి – భమిడిపాటి 842
రామకవి – చీదెళ్ల 842
రాధాకృష్ణశర్మ – చల్లా 842
రామం – సోమంచి 843
రామకవి – పోడరాజు 843
రామకవి – చి. 843
రామకృష్ణకవి – అల్లమరాజు 843
రామకృష్ణకవి – బండరుకృష్ణ 843
రామకృష్ణకవి – మందపాటి 844
రామకవి – అడిదము 844
రామకవి – ధర్మవరము 844
రామకవి – క్రొవ్విడి 844
రామకృష్ణమాచార్య – నందూరి 844
రామకృష్ణమాచార్యులు–ధర్మవరం 845
రామకృష్ణ – జవమంచి 845
రామకృష్ణయ్య – కోరాడ 846
రామకృష్ణయ్య – నటరాజ 846
రామకృష్ణయ్య – పూండ్ల 846
రామకృష్ణయ్య – మిరియాల 846
రామకృష్ణయ్య – మోచర్ల 847
రామకృష్ణశాస్త్రి – కేతవరపు 847
రామకృష్ణశాస్త్రి – చింతలపల్లి 847
రామకృష్ణశాస్త్రి – మల్లాది 847
రామకృష్ణశాస్త్రి – రేపాక 848

రామారావు – చుండుపట్ల 864
రామారావు – తుంబసిల 864
రామారావు – తాడూరి 864
రామారావు – మాశేటుండ 865
రామారెడ్డి – ముకురాల 865
రామిరెడ్డి – దువ్వూరి 865
రామిరెడ్డి – నారపరెడ్డి 865
రామేశ్వరరావు – వేలుదండ 866
రుక్మిణమ్మ – సేనాపతి 866
రుక్మిణీనాథశాస్త్రి – జలనూత్రం 866
లక్ష్మణ – బొల్ల 866
లక్ష్మణకవి – పిండిప్రోలు 866
లక్ష్మణబాను – దామరాజు 867
లక్ష్మణభోక్తుడు – బృందావనము 867
లక్ష్మణరావు – ఆవంచ 867
లక్ష్మణశాస్త్రి – గుండు 867
లక్ష్మణస్వామి – కాళహస్తి 867
లక్ష్మణస్వామి – దాసరి 867
లక్ష్మణశాస్త్రి – కప్పగంతుల 868
లక్ష్మణ సింగు 868
లక్ష్మయ్య – ఆమ్మిశెట్టి 868
లక్ష్మయ్య – పైడి 868
లక్ష్మారావు – ఆవంచ 868
లక్ష్మీకాంతకవి – నారపరాజు 869
లక్ష్మీకాంతకవి – మేజేపల్లి 869
లక్ష్మీకాంతకవి – గుంటూరు 869
లక్ష్మీకాంతము – దంటు 869
లక్ష్మీకాంతము – పింగళి 869
లక్ష్మీకాంతమోహన్ 870
లక్ష్మీకాంతమ్మ – ఓటుకూరి 870
లక్ష్మీకాంతమ్మ – భువనగిరి 870
లక్ష్మీకాంతయ్య – గరికిపాటి 871
లక్ష్మీనరసింహకవి – పోతరాజు 871
లక్ష్మీనరసింహం – చిలకమర్తి 871
లక్ష్మీనరసింహారావు – కె. 872
లక్ష్మీనరసింహారావు – పానుగంటి 873
లక్ష్మీనరసమాంబ – పులుగుర్త 873
లక్ష్మీనరసింహశర్మ – తూన్నంగి 874
లక్ష్మీనరసింహశాస్త్రి – ఘట్టి 874
లక్ష్మీనరసింహశాస్త్రి – ఇనుకపల్లి 874
లక్ష్మీనరసింహశాస్త్రి – మల్లాది 874
లక్ష్మీనరసింహారావు–వావిలికొలను 875
లక్ష్మీనరసింహారావు – ఆక్కిరాజు 875
లక్ష్మీనారాయణ – ఉన్నవ 875
లక్ష్మీనారాయణ – కొరంశెట్టి 876
లక్ష్మీనారాయణ – కొడాలి 876
లక్ష్మీనారాయణ – చర్ల 876
లక్ష్మీనారాయణ – దామరాజు 876
లక్ష్మీనారాయణకవి – బొడ్డు 876
లక్ష్మీనారాయణ – రావిపాటి 877
లక్ష్మీనారాయణరావు – వెల్లటూరు 877
లక్ష్మీనారాయణశాస్త్రి – జంధ్యాల 877
లక్ష్మీనారాయణశాస్త్రి – పంతుల 877
లక్ష్మీనారాయణశాస్త్రి – మంత్రి 878
లక్ష్మీనారాయణశాస్త్రి – రాంభట్ల 878
లక్ష్మీనారాయణ శాస్త్రి – స్వయం పాకుల 878
లక్ష్మీనృసింహకవి – పాలూరి 878
లక్ష్మీపతి – ధూర్జటి 878
లక్ష్మీపతి – వెమ్మరాజు 878
లక్ష్మీపతిశాస్త్రి – చిలుకూరి 879
లక్ష్మీపతిశాస్త్రి – శ్రీపాద 879
లక్ష్మీబాయమ్మ – ద్రోణంరాజు 879
లక్ష్మీరంజనము – ఖండవల్లి 880
లక్ష్మీరఘురాం – కొత్త 880
లక్ష్మీరామదాను – రాచూరి 880
లచ్చనకవి – క్రొత్తపల్లి 880
లక్ష్మీవేంకట చంపతిరావు – అగస్త్య

వేంకట రమణమూర్తి – రంగుడు 912
వేంకట రమణమూర్తి – విరివింటి 912
వేంకట రమణమ్మ – కశ్శేపల్లి 912
వేంకట రమణయ్య – వేలటూరి 913
వేంకట రమణయ్య – పిన్నమరాజు 913
వేంకట రమణయ్య – పిశుపాటి 913
వేంకట రమణయ్య – పీసపాటి 913
వేంకట రమణయ్య – వూడిపెద్ది 914
వేంకట రమణయ్య – బుఱ్ఱను 914
వేంకట రమణారావు – కొప్పుగంటి 914
వేంకట రమణారావు – కోపల్లి 914
వేంకట రమణారావు – భావరాజు 915
వేంకట రమణశాస్త్రి – దువ్వూరి 915
వేంకట రమణాచార్యులు – పిడిపల్లి 915
వేంకట రాఘవాచార్యులు – మరింగంటి 915
వేంకట రాజమన్నారు – పాకాల 916
వేంకట రాధాకృష్ణమూర్తి – జొన్నలగడ్డ 916
వేంకట రాధారమణగుప్త – బొడ్డాడ 916
వేంకట రామకవి – కొవ్వూరి 916
వేంకటరామకవి – పోతుల 916
వేంకట రామకవులు :
(1) వేంకటేశ్వర్లు – ప్రతాప 917
(2) శ్రీరాములు – రావూరి
వేంకట రామకృష్ణ కవులు :
(1) వేంకటరామశాస్త్రి – ఓలేటి
(2) రామకృష్ణశాస్త్రి – వేదుల
వేంకట రామచంద్రమూర్తి – పాలంకి 918
వేంకట రామజగన్నాథప్రసాదరావు – వడ్లపట్ల 918
వేంకట రామనరసింహం – కాకర్ల 918
వేంకట రామనృసింహాచార్యులు – ముదుంబై 918
వేంకట రామప్రధాని – వెలిచేటి 918
వేంకట రామమూర్తి – ఓలేటి 919
వేంకట రామమూర్తిపంతులు – గిడుగు 919
వేంకట రామయ్య – చెఱుకుపల్లి 919
వేంకటరామయ్య – చెఱుకువాడ 919
వేంకటరామబ్రహ్మశాస్త్రి – భైరవ భట్ల 910
వేంకట్రామయ్య – జనమంచి 910
వేంకట్రామయ్య – ముమ్మల 920
వేంకట్రామ లక్ష్మీనారాయణశర్మ – కొత్తపల్లి 920
వేంకట రామలింగశర్మ – వల్లూరి 920
వేంకట రామశర్మ – పుల్లాపంతుల 921
వేంకటరామశాస్త్రి – కిల్లూరి 921
వేంకట రామశాస్త్రి – ముదిగొండ 921
వేంకటరామశాస్త్రి – మెరక్తూరు 921
వేంకటరామశాస్త్రి – వీటూరి 922
వేంకటరామసిద్ధాంతి – తోపల్లి 922
వేంకట రామాచార్యులు – గురిజేటి 922
వేంకటరామారావు – గరిమెళ్ల 923
వేంకటరామానుజశర్మ – చిలకపాటి 923
వేంకటరామారావు – దగుమర్తి 923
వేంకటరామారావు – బోయిపల్లి 923
వేంకటరాముడు – శృంగారకవి 923
వేంకటరాయకవి – బొలిపెద్ది 923
వేంకటరాయకవి – శేమెళ్ల 923
వేంకటరాయశర్మ – కోన 924
వేంకటరాయసాంఖ్యాయనశర్మ – అచంట 924
వేంకటరాయశాస్త్రి, వేదం 924
వేంకటరావు – ఈరంకి 925
వేంకటరావు – ఉప్పల 925
వేంకటరావు – కవికొండల 925
వేంకటరావు – నిడదవోలు 926
వేంకట్రావు – బాలాంత్రపు 926
వేంకటరావు – బోజేవుడి 926
వేంకటరావు – మోటూరి 926
వేంకటరావు – వసంతరావు 927

వేంకట లక్ష్మణరావు – కొమర్తాజు 927
వేంకట లక్ష్మీనరసింహ విద్యాసాగరకర్మ– గుఱ్ఱప్పడియ 927
వేంకట లక్ష్మీనరసింహారావు – పి. 928
వేంకట లక్ష్మీనరసింహారావు– మంగ 928
వేంకట లక్ష్మీనారాయణ శాస్త్రి – భమిడిపాటి 928
వేంకట వీరరాఘవాచార్యులు – తూర్పుణ్ణి 928
వేంకట శాస్త్రి – ఆకెళ్ళ 929
వేంకట శాస్త్రి – అకొండి 929
వేంకట శాస్త్రి – ఉప్పల 929
వేంకట శాస్త్రి – కేతవరపు 929
వేంకట శాస్త్రి – చెళ్ళపిళ్ళ 929
వేంకట శాస్త్రి – దర్భా 930
వేంకట శాస్త్రి – పైమలూరి 930
వేంకట శాస్త్రి – నరసింహ దేవర 930
వేంకట శాస్త్రి – నూకొక్కొనుల 930
వేంకట శాస్త్రి – నూసునూరి 931
వేంకట శివరావు – దిగవల్లి 931
వేంకట శిన్నఁడు – కొమర్తాజు 931
వేంకట శేషకవి – అనుముల 932
వేంకట శేషకవి – నండివాడ 932
వేంకట శేషగిరిరావు – కొండపల్లి 932
వేంకట శేషన్న – రాచర్ల 932
వేంకట శేషయ్య – సర్వా 932
వేంకట శేషశాస్త్రి – గడియారం 933
వేంకట శేషాచార్యులు – తిరుపాంచి 933
వేంకట సీతాపతి – గిడుగు 933
వేంకట సుబ్బకవి – రఘురామాభ్యుదయము 934
వేంకట సుబ్బదాసు – తాతరాజు 934
వేంకట సుబ్బమ్మ – రావూరు 934
వేంకట సుబ్బయ్య – కామర్షి 935
వేంకట సుబ్బయ్య – గొల్లపాటి 935
వేంకట సుబ్బయ్య – పాలా 935
వేంకట సుబ్బయ్య – పిట్ట 935
వేంకట సుబ్బారావు – ఆలపర్తి 935
వేంకట సుబ్బారావు – కలగ 936
వేంకట సుబ్బారావు – కోరాడ 936
వేంకట సుబ్బారావు – కొత్తపల్లి వాసి 936
వేంకట సుబ్బారావు – జనమంచి 936
వేంకట సుబ్బారావు – చామరాజు 937
వేంకట సుబ్బారావు – పింగళి 937
వేంకట సుబ్బారావు – వైడిమర్రి 937
వేంకట సుబ్బారావు – భోగవల్లుల 937
వేంకట సుబ్బారావు – మల్లాది 937
వేంకట సుబ్రహ్మణ్యం – ధూళిపాళ 938
వేంకట సుబ్బారావు – శివరాజు 938
వేంకట సుబ్రహ్మణ్యం – బుట్టా 938
వేంకట సుబ్రహ్మణ్యం – భమిడిపాటి 938
వేంకట సుబ్రహ్మణ్యదీక్షితులు – కల్లూరి 938
వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి – మద్దులపల్లి 939
వేంకట సుబ్బకవి – దేవరకొ 939
వేంకటాచలకవి – వెన్నెలకంటి 939
వేంకటాచలపతికవి – బుగ్గేదరపు 939
వేంకటాద్రి – పెనుమచ్చ 939
వేంకటార్యుఁడు – కేవణూరి 940
వేంకటాచలకవి – తుండుర్తి 940
వేంకటాచలకవి – కోడూరి 940
వేంకటాచార్యుఁడు 940
వేంకటాచార్యుఁడు – పేరూరి 940
వేంకటాచార్యుఁడు – తిరుమల బుక్కపట్టణపు 940
వేంకటాచార్యుఁడు – కేపునూరి 941
వేంకటాచార్యుఁడు – సింహాద్రి 941
వేంకటార్యుఁడు – కోటి 941
వేంకట సూర్యగోపాలకవి–సాకేవు 941
వేంకట సూర్య ప్రసాదరాయకవి – త్రిపురాన 941

వేంకట సూర్యనారాయణమూర్తి - పాలకి 942
వేంకటసోమాచార్యులు-ఆరిపిరాల 942
వేంకటస్వామి - శ్రీధరమల్లె 942
వేంకటహనుమంతరావు - పిల్లలమఱ్ఱి 942
వేంకటస్వామి - సారెళ్ల 943
వేంకటానలకవి - పరిమి 943
వేంకటాచలశాస్త్రి - చివుకుల 943
వేంకటాచలం - కోట 943
వేంకటాచార్యులు - యస్.సి.యస్. 943
వేంకటాచార్యకవి - మాడభూషి 944
వేంకటాచార్యుడు - అద్దంకి 944
వేంకటాచార్యులు - డింగరుభట్టరు 944
వేంకటాచార్యులు - ముంబై 944
వేంకటాచార్యులు - ధనుష్కోటి 944
వేంకటార్యులు - మామిడి 944
వేంకటానందం - జి. 945
వేంకటానందరావు - గొబ్బూరు 945
వేంకటావధాని - దివాకర్ల 945
వేంకటేశ్వరకవి - అక్కిరాజు 946
వేంకటేశ్వరకవి - చిల్లర 946
వేంకటేశ్వరకవి - నిమిషకవి 946
వేంకటేశ్వర కవి - వారణాసి 946
వేంకటేశ్వర కవి - వేల్పూరి 947
వేంకటేశ్వరగుప్త - బచ్చు 947
వేంకటేశ్వరరావు - కనకమేడల 947
వేంకటేశ్వరరావు - కవిపాల 947
వేంకటేశ్వరరావు-కె. 947
వేంకటేశ్వరరావు - కోటూరి 948
వేంకటేశ్వరరావు - గంగిసేని 948
వేంకటేశ్వరరావు - గుమ్మళ్ల. 948
వేంకటేశ్వరరావు - త్రివురాసేని 948
వేంకటేశ్వరరావు - నార్ల 949
వేంకటేశ్వరరావు - పెల్లుట్ల 949
వేంకటేశ్వరరావు - పొట్లూరి 949
వేంకటేశ్వరరావు - మంచికంటి 949
వేంకటేశ్వరరావు - ముసిగల్లు 950
వేంకటేశ్వరరావు - సీతంరాజు 950
వేంకటేశ్వరరావు - సుంకర 950
వేంకటేశ్వర శర్మ - ఇంద్రగంటి 950
వేంకటేశ్వర శర్మ - నందివెలుగు 950
వేంకటేశ్వర శాస్త్రి - పావిలాల 951
వేంకటేశ్వర శాస్త్రి - మూర్తి 951
వేంకటేశ్వర్లు - పుల్లాభొట్ల 951
వేంకటేశ్వర్లు - పుల్లాభొట్ల 951
వేంకటేశ్వర్లు - బులుసు 951
వేంకటేశ్వర్లు - వజ్ఝల 952
వేంకటేశ్వర్లు - వారణాసి 952
వేంకటేశ్వర్లు - విశ్వనాథ 952
వేంకట్రామారావు - రావెళ్ళ 958
వేంకట్రాయకవి - బోలిశెట్టి 958
వేణుగోపాల శాస్త్రి - 958
వేణుగోపాలరావు - కొమ్మూరి 958
వేదాంత కవి - 958
వేమన్న 954
వ్యాసమూర్తి - కాళూరి 954
వ్యాసమూర్తి శాస్త్రి - ఆకొండి 954
శంకర కవి - మోదుకూరి 955
శంకర శాస్త్రి - భోగవల్లుల 955
శంకర శాస్త్రి - ముదిగొండ 955
శంకరారాధ్యులు - ముదిగొండ 955
శతకోపాచార్యులు - కొమాండూరి 956
శర్మ - అబ్బరాజు 956
శశాంక - వోలేటి 956
శామ్యూయల్ - జి. జె. 956
శాయిరెడ్డి - గంగుల 956
శారదాంబ - వేమూరి 957
శారదాశక్తీకాంతమ్మలు :
(1) శారదాదేవి - జొన్నలగడ్డ 957
(2) లక్ష్మీకాంతమ్మ - గిడుగు 957
శాస్త్రి - వి. ఆర్. 957
శివప్రసాద్ - ముదిగొండ 957

శివరామకృష్ణ – ఓగేటి 958
శివరామిరెడ్డి – ఇర్రమగిడ్డి 958
శివరామదాసు – పోరుపల్లి 958
శివరామమూర్తి – దామరాజు 958
శివశంకర కవి – గిన్తూరి 958
శివరామయ్య – గరిమెళ్ల 959
శివరామశాస్త్రి – వేలూరి 959
శివరామారావు – వింజమూరి 959
శివశంకరశాస్త్రి – తల్లావజ్ఝల 960
శివాజీ – మొక్కపాటి 960
శివాజీ మహారాజు 960
శేషగిరిరాయకవి – చామర్తి 961
శేషగిరిరావు – కంచి 961
శేషమ్మ – పి. 961
శేషగిరిరావు – ఆండ్ర 961
శేషగిరిరావు – చిరుకోలు 962
శేషగిరిరావు – దిగవల్లి 962
శేషగిరిరావు – నండగిరి 962
శేషగిరిరావు – వువ్వాడ 962
శేషగిరిరావు – రాయసం 962
శేషాచలగుప్త – మణికొండ 963
శేషశర్మ – తుంటిమద్ది 963
శేషాచార్యులు – నండూరు 963
శేషాద్రి శర్మ – జనమంచి 963
శోభనాచలం – దామరాజు 964
శోభనాద్రి నరసింహాచార్యులు – ఆరవిల్లి 964
శౌనక కృష్ణయాయ్యుడు 965
శ్రీదేవి – పెమ్మరాజు 965
శ్రీనాథ వేంకటసోమయాజులు–నోరి 965
శ్రీనివాస కవి 965
శ్రీనివాస చక్రవర్తి 965
శ్రీనివాసమూర్తి – బెల్లూరి 965
శ్రీనివాస రంగేశ్వరశర్మ–పెద్దూరు 966
శ్రీనివాసరావు – దాకోజు 966
శ్రీనివాసరావు – నంబూరి 966
శ్రీనివాసరావు – శ్రీరంగం 966
శ్రీనివాసరావు – కోలాచలం 967
శ్రీనివాస శిరోమణి 967
శ్రీనివాస సోదరులు :
(1) పార్థసారథి – యస్. సి. యస్. 967
(2) వేంకటాచార్యులు, యస్.సి.యస్.967
శ్రీనివాసాచార్యులు – బొమ్మకంటి 968
శ్రీనివాసులు – పంచాగ్నుల 968
శ్రీపతిశాస్త్రి – కోటి 968
శ్రీరామ అప్పారావు – పోణంగి 968
శ్రీరామ కవి – దాసు 969
శ్రీరామకృష్ణ 969
శ్రీరామమూర్తి – కొర్లపాటి 969
శ్రీరామమూర్తి గురజాడ 970
శ్రీరామమూర్తి – ఘంటిపాళ 970
శ్రీరామమూర్తి – పినిశెట్టి 970
శ్రీరామమూర్తి – ప్రభ్యు 970
శ్రీరామమూర్తి – ముద్దురి 970
శ్రీరామశర్మ – బొగ్గవరపు 971
శ్రీరామశాస్త్రి – మొక్కపాటి 971
శ్రీరామశాస్త్రి – వేమూరి 971
శ్రీరామారావు – గోపేటి 972
శ్రీరామారావు – శంకర 972
శ్రీరామారావునాయుడు–కోకా 972
శ్రీరాములు – మట్టే 972
శ్రీరాములురెడ్డి – పూతలపట్టు 973
శ్రీశ్రీ 973
శ్రీహరిశాస్త్రి – బాచిమంచి 973
షణ్ముఖరావు – ఇనటూరి 973
షేక్ అలీ మహమ్మద్ 973
షేక్ మహమ్మద్ – హుస్సేన్ 973
సంజీవరాయశాస్త్రి కవి–ఎనమచింతల 974
సత్యం – మిరియప్పల్లి 974
సత్యకవి – ద్వివేది 974
సత్యనారాయణ – ఆద్దేపల్లి 974
సత్యనారాయణ – కప్పగంతుల 974

సత్యనారాయణ - తుమురాడ 975
సత్యనారాయణ - విశ్వనాథ 975
సత్యనారాయణ - సుంకర 976
సత్యనారాయణచౌదరి - క్రొత్త 976
సత్యనారాయణమూర్తి - అరిపిరాల 976
సత్యనారాయణమూర్తి -
జొన్నలగడ్డ 976
సత్యనారాయణమూర్తి-నాగనాపజ్ఞుల 977
సత్యనారాయణమూర్తి-వారణాసి 977
సత్యనారాయణరాజు - అల్లూరి 977
సత్యనారాయణరాజు - ఇందుకూరి 977
సత్యనారాయణరాజు - యన్. 978
సత్యనారాయణరాజు - పెనుమత్స 978
సత్యనారాయణరావు-ఊటుకూరు 978
సత్యనారాయణరావు-యండమూరి 978
సత్యనారాయణరావు-అన్నంరాజు 979
సత్యనారాయణవర్మ - కౌమఋషి 979
సత్యనారాయణశర్మ - ఈశ్వర 979
సత్యనారాయణశాస్త్రి - కూచి 980
సత్యనారాయణశాస్త్రి - నూకల 980
సత్యనారాయణశాస్త్రి -
మధునాపంతుల 980
సత్యనారాయణశాస్త్రి -
మానికొండ 981
సత్యనారాయణశాస్త్రి - వేదుల 981
సత్యనారాయణ సిద్ధాంతి -
వానపల్లి 981
సత్యనారాయణాచారి 981
సత్యనారాయణాచార్య - ఉత్పల 981
సత్యవతీదేవి - సీమకుర్తి 982
సన్యాసికవి - అమలాపురపు 982
సన్యాసిరాజు - దేవగుప్త 982
సరస్వతీదేవి - ఇల్లిందల 982
సరస్వతీదేవి - చేబ్రోలు 983
సర్వేశ్వరశాస్త్రి - పారనంది 983
సహజానందం - వేలూరి 983
సాంబమూర్తి - వి. 983
సదానంద - వేలూరి 983
సర్వశాస్త్రి - శిష్ట 983
సర్వాయకవి - శృంగారకవి 984
సాంబశివరావు - శోళ్ళకూరి 985
సాంబశివ రఘురామస్వామి -
కన్నేపల్లి 985
సాంబశివకవి - నుదురుపాటి 985
సాంబశివరావు - గోతుకూచి 985
సాంబశివరావు బాబ్జీ - వెలివెల 985
సాంబశివరావు బాబ్జీ - సూరిసెట్టి 986
సాంబశివశర్మ - అడవి 986
సింహాచలము నాయుండు - ఏళ్ళ 986
సిద్ధయ్య - చేకూరు 986
సీతమ్మ - కొటికెలపూడి 986
సీతమ్మ - చోరగుడి 986
సీతమ్మ - తెలికిచర్ల కందాడై 987
సీతారాం - సూరంపూడి 987
సీతారామమూర్తి చౌదరి -
తుమ్మల 987
సీతారామయ్య - కేళనపల్లి 988
సీతారామయ్య - లింగంగుంట 988
సీతారామయ్య - వెలువోలు 988
సీతారామశాస్త్రి - బులుసు 988
సీతారామశాస్త్రి - లంక 989
సీతారామశాస్త్రి - చదలవాడ 989
సీతాంబ - చిలకపాటి 989
సీతాదేవి - వాసిరెడ్డి 989
సీతారామ కవి - భమిడిపల్లి 990
సీతారామ దీక్షితులు - గుంటూరు 990
సీతారామమ్మ - సామవేదం 990
సీతారామశర్మ - గంగావురం 990
సీతారామస్వామి - దిగుమర్తి 990
సీతారామాచార్యులు - కోగంటి 991
సీతారామాచార్యులు -
బహుజనపల్లి 991

సుందరరామయ్య – క్రొత్తపల్లి 991
సుందరరామశర్మ – కోట 992
సుదర్శనం – ఎర్. యస్. 992
సుదర్శన వేణుగోపాలమూర్తి – కేశవభొట్ల 992
సుధాకాచార్యులు – మంచెళ్ల 993
సుప్రసన్నాచార్యులు – కోవెల 993
సుబ్బకవి – సూతుల పాటి 993
సుబ్బకవి – టంగుటూరి 993
సుబ్బన్న దీక్షితులు – మధుర 993
సుబ్బయ్య దీక్షితులు – కొత్తూరి 994
సుబ్బరామప్ప – కె. 994
సుబ్బరామశాస్త్రి – పైడిపాటి 994
సుబ్బరామశాస్త్రి – సరస్వతుల 995
సుబ్బరాయశాస్త్రి – దంతుర్తి 995
సుబ్బరాయశాస్త్రి – దేవులపల్లి 995
సుబ్బలక్ష్మమ్మ – కక్కెర 995
సుబ్బారాయుడు – గొట్టిపాటి 996
సుబ్బరాయుకవి – ఆనంతరాజు 996
సుబ్బారాయకవి – వడ్డాది 996
సుబ్బారాయకవి – మహాకాళి 996
సుబ్బారాయుడు – ఓలేటి 997
సుబ్బారావు – అనిసెట్టి 997
సుబ్బారావు – ఆప్పిచర్ల 997
సుబ్బారావు – కొడాలి 997
సుబ్బారావు – కొప్పరపు 997
సుబ్బారావు – కొమరవోలు 997
సుబ్బారావు – నర్రావుల 998
సుబ్బారావు – నాయని 998
సుబ్బారావు – పోతుల 998
సుబ్బారావు – బొమ్మకంటి 998
సుబ్బారావు – రాయప్రోలు 998
సుబ్బారావు – శేవూరు 999
సుబ్బారావు – వంగూరు 999
సుబ్బారావు – వానిలింగాలను 999
సుబ్బారాయశాస్త్రి – పిళ్ళా 1000
సుబ్బారావు – యస్. వి. 1000
సుబ్రహ్మణ్యం – ఆకుల 1000
సుబ్రహ్మణ్యం – చిల్లర 1000
సుబ్రహ్మణ్యం – చారణాసి 1000
సుబ్రహ్మణ్యం – నూగాబత్తుల 1001
సుబ్రహ్మణ్యకవి – ఆల్లమరాజు 1001
సుబ్రహ్మణ్యకవి – గరుడాద్రి 1001
సుబ్రహ్మణ్యశర్మ – ఓంటి 1001
సుబ్రహ్మణ్యశాస్త్రి – ఆవ్వారి 1001
సుబ్రహ్మణ్యశాస్త్రి – ఏలేశ్వరపు 1002
సుబ్రహ్మణ్యశాస్త్రి – కె. 1002
సుబ్రహ్మణ్యశాస్త్రి – తాండ్ర 1003
సుబ్రహ్మణ్యశాస్త్రి – పోతుకూచి 1003
సుబ్రహ్మణ్యశాస్త్రి – చారణాసి 1003
సుబ్రహ్మణ్యశాస్త్రి – శ్రీపాద 1003
సుభద్రమ్మ – 1004
సుభద్రమ్మ – మామిడన్న 1004
సుభద్రాంబ – సీరపు 1004
సులోచనారాణి – యెద్దనపూడి 1004
సుశీల – పిల్లలమర్రి 1004
సుశీలమ్మ – నాళం 1005
సూరమాంబ – బుర్రా 1005
సూర్యం – చెఱుకువాడ 1005
సూరి – బి. యస్. 1005
సూరి – మద్దిపట్ల 1006
సూర్యనారాయణ – గుప్తా 1006
సూర్యనారాయణ – పోతుకూచి 1006
సూర్యనారాయణ – మంగళంపల్లి 1006
సూర్యనారాయణ – మల్లాది 1006
సూర్యనారాయణ – విష్ణుభొట్ల 1007
సూర్యనారాయణ – వెంపటి 1007
సూర్యనారాయణదీక్షితులు – పెద్దింటి 1007
సూర్యనారాయణమూర్తి – ఆచంట 1007
సూర్యనారాయణమూర్తి – గన్నవరపు 1007
సూర్యనారాయణమూర్తి – చక్క 1008
సూర్యనారాయణమూర్తి – చదలవాడ 1008

సూర్యనారాయణ మూర్తి - మామిళ్లపల్లి 1008
సూర్యనారాయణమూర్తి-మైలవరపు 1008
సూర్యనారాయణమూర్తి - వాడ్రేవు1008
సూర్యనారాయణమూర్తి- సోమంచి 1009
సూర్యనారాయణరావు - కల్లూరి 1009
సూర్యనారాయణరావు - ఉపాధ్యాయుల 1009
సూర్యనారాయణరావు పాటిబండ 1009
సూర్యనారాయణశర్మ - ఈడేపల్లి 1010
సూర్యనారాయణశర్మ - వేదుల 1010
సూర్యనారాయణశాస్త్రి - కురుగంటి 1010
సూర్యనారాయణశాస్త్రి - చంద్రభట్ల1011
సూర్యనారాయణశాస్త్రి - పేరి 1011
సూర్యనారాయణశాస్త్రి - మల్లాది 1011
సూర్యనారాయణశాస్త్రి - వెంపరాల 1012
సూర్యనారాయణశాస్త్రి - సన్నిధానం1012
సూర్యప్రకాశ కవి - యెల్లమిల్లి 1013
సూర్యప్రకాశ కవి - మాత్రిప్రగడ 1013
సూర్యప్రకాశరావు - చింతా 1013
సూర్యప్రకాశరావు - పురాణం 1013
సూర్యప్రకాశరావు - సమాదేవ 1013
సూర్యప్రకాశశర్మ-అయిలావరపుల 1014
సూర్యప్రకాశశాస్త్రి - బులుసు 1014
సూర్యారావు - అంగర 1014
సూర్యారావు - అవసరాల 1014
సూర్యారావు - క్రొత్తపల్లి 1015
సూర్యారావు - మచ్చ 1015
సేమ్యూల్ - జి. జె. 1015
సోమకవి - అల్లమరాజు 1015
సోమనాథరావు - ఆదిపూడి 1016
సోమయాజులు - వావిలాల 1016
సోమయాజులు - చాగంటి 1016
సోమరాజు - రంధి 1017
సోమలింగయ్య - చదుపుల 1017
సోమశేఖరకవి - ఓరుగంటి 1017
సోమశేఖరశర్మ - ముల్లంపల్లి 1017
సోమసుందర్ - అవంత్స 1018
సోమసుందరరావు - సత్యవోలు 1018
సోమసుందరశర్మ - షడ్దర్శనం 1018
సోమసుందరుడు - కూచిమంచి 1019
సోమిరెడ్డి - దేవరింటి 1019
సోమేశ్వరశర్మ - కొంపెల్ల 1019
స్వామికవీనానంద సరస్వతి 1019
హనుమంతరాయశర్మ - గోపాలుని 1019
హనుమంతరావు - అబ్బరాజు 1020
హనుమంతరావు - జూలూరి 1020
హనుమంతరావు - దాసరి 1020
హనుమంతరావు - ధనికొండ 1020
హనుమంతరావు - పొన్నెకంటి 1021
హనుమంతరావు - మోడపాటి 1021
హనుమంతరావు - మైనముపాటి 1021
హనుమంతరావు - మోచర్ల 1022
హనుమంతరావు - వడ్డెంపూడి 1022
హనుమచ్ఛాస్త్రి - ఇంద్రకంటి 1022
హనుమచ్ఛేమ్మ - చోరగుడి 1022
హరిచౌదరిభాగవతార్ - రావి 1023
హనుమాయమ్మ - దొలకొబాబా 1023
హుసేన్‌దాను - గంగనపల్లి 1023
హృషీకేశవరావు - మోపేల్లి 1023
హేమలతాదేవి - చెన్నేటి 1023